ఈనాడు అల్లూరి సీతారామరాజు

'పది' పరీక్ష ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు నవంబరు 13వ తేదీ నుంచి 25వ తేదీలోగా ఫీజు చెల్లించాలని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 26 నుంచి డిసెంబర్ 3లోగా రూ.50 అపరాధ రుసుముతో, డిసెంబరు 10 వరకు రూ.200తో, డిసెంబరు 15 వరకు రూ.500 అపరాధ రుసుంతో చెల్లించవచ్చన్నారు. ఈ మేరకు అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సమాచారం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మన్యంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

దట్టంగా కురుస్తున్న పొగమంచు

చెరువులవేనంలో మంచు సోయగాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. వర్షాలు తగ్గడంతో చలి ప్రభావం పెరుగుతోంది. పొగమంచు దట్టంగా కురుస్తోంది. చింతపల్లిలో సోమవారం 15.0 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, జి.మాడుగులలో అత్యల్పంగా 12.0 డిగ్రీలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. ముంచంగిపుట్టులో 12.8, పెదబయలులో 13.8, డుంబ్రిగుడ, అరకులోయలలో 14.1, పాడేరులో 14.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు.

బురదలో మోకాళ్లపై నిరసన

రహదారి నిర్మాణం చేపట్టాలని గిరిజనులు బురద దారిలో సోమవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. విజయనగరం జిల్లా బొండపల్లి మండలం చిన్నగూడెం, ఎర్రవానిపాలెం, అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గూడెం గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ఇదొక్కటే మార్గం. చిత్తడి దారిలో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు జిల్లాల అధికారులు దృష్టిసారించి తారురోడ్డు నిర్మించాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కొండపల్లి పంచాయతీ వార్డు సభ్యుడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, అనంతగిరి

జీలుగ బెల్లం రుచే వేరప్పా!

రంపచోడవరం, న్యూస్‌టుడే

- సీఎం చంద్రబాబు సంతృప్తి
- 50 యూనిట్ల ఏర్పాటుకు పచ్చజెండా



ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. జీలుగ కల్లు నుంచి బెల్లం, నీరా తయారీ, విక్రయాల ద్వారా ఆదాయం పొందేలా పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం (హెచ్ఆర్ఎస్) అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పీసీ వెంగయ్య కార్యాచరణ రూపొందించారు.

★ దసరా సందర్భంగా గత నెలలో విజయవాడలో జరిగిన ఎగ్జిబిషన్‌లో జీలుగు కల్లుతో బెల్లం, నీరా తయారు చేసే విధానంపై పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం స్టాల్ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ స్టాల్‌ను చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త వెంగయ్యను అమరావతిలోని తన కార్యాలయానికి రావాలని ఆహ్వానం పంపారు. జీలుగ కల్లుతో తయారు చేసిన బెల్లం, నీరాను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. వెంటనే ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించడంతో ఇటీవల నివేదించారు.

★ రంపచోడవరం డివిజన్‌లో పది లక్షల జీలుగ చెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఏజెన్సీ వ్యాప్తంగా 50 గ్రామాల్లో 50 మంది రైతులను గుర్తించి వారితో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు రూ.50 వేల చొప్పున రూ.25 లక్షలతో రైతులకు శిక్షణ, యూనిట్ల నిర్వహణకు అదనంగా రూ.25 లక్షలు అవసరమని ప్రతిపాదనలు సిద్ధంగా చేసి నివేదించగా ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

★ పది లీటర్ల జీలుగ కల్లు నుంచి కేజీ బెల్లం తయారవుతుంది. కేజీ రూ.400 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. లీటరు కల్లు విక్రయిస్తే రూ.30 మాత్రమే ఆదాయం వస్తుంది. కల్లుతో తయారు చేసిన 200 ఎంఎల్ నీరా బాటిల్‌ను రూ.30 చొప్పున విక్రయించవచ్చు. ఒక చెట్టు నుంచి రోజుకు 50 లీటర్ల కల్లు వస్తుంది. దీంతో ఐదు కేజీల బెల్లం తయారు చేయవచ్చు. విక్రయించడం ద్వారా రూ.రెండు వేల వరకు ఆదాయం వస్తుంది.

పరిశోధన స్థానంలో నర్సరీ

ఏజెన్సీలో బెల్లం, నీరా తయారీతో గిరిజన రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు చర్యలు చేపట్టాం. పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం వ్యవసాయ క్షేత్రంలో ఇప్పటికే జీలుగ చెట్ల నర్సరీని ఏర్పాటు చేశాం. మొక్కలను రైతులకు పంపిణీ చేస్తున్నాం.

– డాక్టర్ వెంగయ్య, ఉద్యాన పరిశోధన స్థానం, పందిరిమామిడి

జనవరిలో అరకు చలి ఉత్సవాలు

పాడేరు, న్యూస్‌టుడే: అరకు చలి ఉత్సవాలు జనవరి 3, 4 తేదీల్లో జరగనున్నాయి. జిల్లా స్థాయి అధికారుల సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. గతేడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. ఈసారి అంతే ఉత్సాహంతో ఘనంగా నిర్వహిద్దామన్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మొదటి రోజు ఉత్సవాలు మారథాన్ రన్‌తో ప్రారంభమవుతాయి. స్టాల్స్ ప్రారంభోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, జూనియర్, సీనియర్ విభాగాల్లో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తారు.

« రెండో రోజు సైక్లింగ్, ట్రెకింగ్, పైరిస్ట్, గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్నివాల్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయి. దేశం నలుమూలల నుంచి కళాకారులను ఆహ్వానించాలని, రాష్ట్రంలోని ఐటీడీఏల నుంచి స్టాల్స్ ఏర్పాటయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

« సైక్లింగ్ కోసం గ్రామీణ రహదారిని పరిశీలించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఉపాధి శ్రామికులకు అదనపు లబ్ధి

- పని దినాల పెంపుపై సర్వత్రా హర్షం
- ఈకేవైసీలో రాష్ట్రంలోనే ప్రథమం

కూనవరం, న్యూస్‌టుడే

కష్టజీవులకు కూటమి ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. ఉపాధి శ్రామికులు నిరుత్సాహ పడకుండా అదనపు పనిదినాలు కల్పించి అండగా నిలిచింది. ఐదేళ్ల పాటు పని దినాలు అందుబాటులో లేక పస్తులుండాల్సిన పరిస్థితి లేకుండా చేపడుతున్న చర్యలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

★ జిల్లాలో 2.35 లక్షల జాబ్‌కార్డులున్నాయి. వీటి ద్వారా 4.32 లక్షల మంది శ్రామికులు పనులు చేస్తున్నారు. ఇప్పటివరకు సగటున 98.27 లక్షల పనిదినాలు కల్పించారు. ప్రతి కుటుంబానికి సరాసరి 49 పనిదినాలు చూపారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కుటుంబానికి సగటున 74 పని దినాలు లభించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంకా నాలుగున్నర నెలల సమయం ఉండటంతో పని దినాలు సరిపోవని ఆందోళనలో ఉన్న శ్రామికులకు అదనపు పని దినాలు కల్పించారు.

జిల్లాకు అదనంగా 22 లక్షల పని దినాలు అందుబాటులోకి రానున్నాయి. ఇవి పూర్తి చేస్తే మరికొన్ని అదనంగా కల్పిస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు సరాసరి వేతనం కూలీలకు రూ.293 అందింది. ఈ ఏడాది ఇప్పటివరకు వేతనాల రూపంలో రూ.286 కోట్లు చెల్లించారు. గతేడాది వేతనాలకు రూ.423 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఏడాది ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

★ అవినీతి రహితంగా పనులు జరగాలన్న సంకల్పంతో ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ తప్పనిసరి చేశారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా ఈకేవైసీ నమోదు కొనసాగుతోంది. ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో జాబ్‌కార్డుల్లోని కూలీలను కలిసి ఈకేవైసీ చేస్తున్నారు. ఇప్పటివరకు 83.57 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో 48,48,085 మందికి గాను 40,52,007 మందికి ఈకేవైసీ పూర్తయింది. మిగిలిన వారిలో చదువుల నిమిత్తం వెళ్లిన విద్యార్థులు, బతుకుదెరువు కోసం వలస వెళ్లిన వారు, చనిపోయిన వారుండటంతో ఈ ప్రక్రియ కొంత నెమ్మదించిందని చింతూరు ఐటీడీఏ ఏపీడీ శ్రీకాంత్ పేర్కొన్నారు.

ఇరుకిరుకు గదుల్లో పాఠాలు.. అర్థంకాక అవస్థలు

జూనియర్ కళాశాలకు సమకూరని భవనాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నా.. పూర్తి స్థాయిలో వసతులు సమకూరడం లేదు. పాఠశాల స్థాయిలో అరకొర సదుపాయాల మధ్య చదువులు పూర్తి చేసి ఇంటర్మీడియట్‌లో చేరేందుకు కళాశాలలకు వచ్చిన విద్యార్థులకు వసతి సమస్య వెంటాడుతోంది. చాలీచాలని తరగతి గదుల్లో ఇరుకుగా కూర్చోవాల్సి వస్తోంది.

ఒకే గదిలో ఇరుకుగా కూర్చుని పాఠాలు వింటున్న విద్యార్థులు

★ ముంచంగిపుట్టు మండలంలో 25 ఏళ్ల కిందట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైంది. నాటి నుంచి ఇప్పటివరకు పూర్తి స్థాయిలో భవనాలు సమకూరలేదు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో 332 మంది, రెండో సంవత్సరంలో 248 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఒక్కో కోర్సులో కనిష్ఠంగా 55 మంది, గరిష్ఠంగా వంద మంది వరకు ఉన్నారు. తెలుగు, ఇంగ్లిష్ తరగతుల్లో అన్ని గ్రూపుల విద్యార్థులు కలిసి కూర్చోవాల్సి రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధ్యాపకులు చెప్పే పాఠాలు సరిగా వినిపించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

★ కళాశాలలో తరగతుల నిర్వహణకు చేపట్టిన భవన నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పదేళ్ల కిందట పునాదులు వేసిన భవనాలకు గత ప్రభుత్వం నాడు-నేడు కింద నిధులు మంజూరు చేసినా నిర్మాణాలు పూర్తి చేయకుండా వదిలేసింది. మరుగుదొడ్ల నిర్మాణాలది ఇదే పరిస్థితి.

★ ఒక గ్రూపులో 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా తరగతికి వందకు మించి ఉన్నారు. సబ్జెక్టుల వారీగా బోధనకు 40 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకులు ఉండేలా సెక్షన్లు ఏర్పాటు చేసి అతిథి అధ్యాపకులను నియమించాల్సిన అవసరముంది.

కాళ్లు పీకుతున్నా.. 'ఓపీ'గ్గా

రేషన్ కోసమో, యూరియా కోసమో వీరంతా బారులు తీరలేదు. చింతపల్లి సామాజిక ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చి ఓపీ చీటీ కోసం సోమవారం ఎండలో నిలబడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలతో మన్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికంగా ఉంది. కొద్ది రోజులుగా ఆసుపత్రులకు వచ్చే జ్వరపీడితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. చాలా మంది ఇంటి వద్దే ఆర్ఎంపీలు ఇచ్చే మందులు వేసుకుంటున్నారు. రోజులు గడుస్తున్నా జ్వరం తగ్గకపోతే ఆసుపత్రులకు వస్తున్నారు. వైద్యారోగ్య శాఖ అధికారులు గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చింతపల్లి గ్రామీణం

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: సమస్యలపై గిరిజనులు అందించిన వినతులను సంబంధిత అధికారులు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ ఆదేశించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆర్డీవో అంబేడ్కర్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ శ్రీనివాసరావుతో కలిసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల నుంచి వివిధ సమస్యలపై 90 వినతులు వచ్చాయి. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతమైన గుర్తేడు పీహెచ్‌సీలో వైద్య సిబ్బందిని నియమించాలని పెసా కమిటీ ఉపాధ్యక్షుడు గొర్లె దొరబాబు వినతిపత్రం అందజేశారు. దేవీపట్నం మండలం చినరమణయ్యపేట పంచాయతీని మరో పంచాయతీలో విలీనం చేయవద్దని ఎంపీపీ మురళి, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణవేణి, సర్పంచి దుర్గ తదితరులు వినతిపత్రం ఇచ్చారు. పాముగండి పంచాయతీ దొనలంక నుంచి పెద్దనూతులు వరకు, దొనలంక నుంచి చొప్పకొండ, గంగవరం మీదుగా పెద్దనూతుల వరకు పది కిలోమీటర్ల దూరం రోడ్డు మంజూరు చేయాలని సర్పంచి శివారెడ్డి, చిన్నబ్బాయిరెడ్డి తదితరులు విన్నవించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మాండయ్య, ఏడీఎంహెచ్‌వో సరిత, డీపీఆర్‌వో కోటేశ్వరరావు, డ్వామా ఏపీడీ శ్రీనివాస విశ్వనాథ్, జిల్లా మలేరియా అధికారిణి జ్ఞానశ్రీ, వెలుగు ఏపీడీ డేవిడ్రాజు, ఏటీడబ్ల్యూవో తులసీదాసు, సబ్ రిజిస్ట్రార్ ఉపేంద్ర పాల్గొన్నారు.

వినతులు తీసుకుంటున్న పీవో స్మరణ్‌రాజ్

280 గ్రామాలకు ఎల్ఈడీ దీపాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో అరకు ఎంపీ తనూజారాణి, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర సోమవారం ఎల్ఈడీ వీధి దీపాలు పంపిణీ చేశారు. పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు వీటిని అందించారు. ఎంపీ నిధుల కింద రూ.14 లక్షలు వెచ్చించి 280 గ్రామాలకు ఈ దీపాలు అందిస్తున్నామని ఎంపీ తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలో విద్యుత్తు సదుపాయం లేని గ్రామం లేదని ఛైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీఓ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ దీపాలు అందజేస్తున్న ఎంపీ తనూజారాణి, ఎమ్మెల్యే మత్స్యలింగం తదితరులు

సంప్రదాయం ఉట్టిపడేలా..

గిరిజన సంప్రదాయ వ్యవహారాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రకృతి అందాలు, జలపాతాలతోపాటు గిరిజన సంప్రదాయ వస్త్రధారణకు పర్యాటకులు మంత్రముగ్ధులవుతున్నారు. చాపరాయి జలవిహారిలో గిరిజన మహిళలు పర్యాటకులను తమ సంప్రదాయం ఉట్టిపడేలా అలంకరిస్తున్నారు.

– న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

పాడేరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులోని సెయింటాన్స్ పాఠశాలలో సోమవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఎంపీలుగా ఎన్నికైన వారు పార్లమెంట్‌లో సమస్యలను ఎలా ప్రస్తావిస్తారో.. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలు, మంత్రుల వివరణలు, స్పీకర్ సభను నడించే తీరును కళ్లకు కట్టినట్లు చూపారు. దేశంలో అమలయ్యే చట్టాల రూపకల్పనలో సభ్యుల పాత్ర ఎలా ఉంటుందో అర్థమయ్యేలా వివరించారు. ప్రిన్సిపల్ మరియానా, ఉపాధ్యాయులు అన్నా మేరీ, శశిభూషణ్, మాణిక్యం, గ్రేస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్న విద్యార్థులు..

విద్యార్థి దశ నుంచే రాజ్యాంగంపై అవగాహన

అడ్డతీగల, న్యూస్‌టుడే: రాజ్యాంగంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే శిరీషాదేవి సూచించారు. అమరావతిలో ఈ నెల 26న నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవానికి అడ్డతీగల జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థిని జె.సాయి రమ్య ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సాయిరమ్యను ఎమ్మెల్యే సన్మానించారు. శాసనసభలో ఎలా వ్యవహరించాలో సాయి రమ్యకు ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థులందరిపై దృష్టిసారించాలని, పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా కమిటీ ఛైర్మన్లు ఇందిరమ్మ, రాజు, భాజపా రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, ఎంపీడీవో కుమార్, ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్ఎం వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దారు కరిముల్లా, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో అసెంబ్లీకి ఎంపికైన రమ్యను అభినందిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

ముందస్తు సమాచారం ఇవ్వండి

హుకుంపేట, న్యూస్‌టుడే: పంచాయతీలో అభివృద్ధి పనులు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా చేయడం సరికాదని జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర పేర్కొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి పనులకు సంబంధించి స్థానిక నాయకులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా చేపట్టడం సరికాదని అధికారులకు సూచించారు. ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో రమాదేవి, ఏవో సన్యాసిరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

పవర్ కెనాల్‌కు నీటి విడుదల

సీలేరు, న్యూస్‌టుడే: డొంకరాయి పవర్ కెనాల్‌కు సోమవారం ఉదయం దశలవారీగా నీటిని విడుదల చేశారు. సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు రాజారావు మాట్లాడుతూ.. కెనాల్ మొదటి రీచ్‌లో ఆదివారం ఉదయం బురద నీరు అధికంగా రావడంతో ముందుజాగ్రత్త చర్యగా ఎల్‌సీ తీసుకుని సీఫేజ్ వచ్చిన చోట కాంక్రీట్ వేయించామన్నారు. సోమవారం ఉదయం పవర్ కెనాల్‌కు నీటి విడుదల ప్రారంభించినట్లు చెప్పారు. దశలవారీగా విడుదల చేస్తూ కెనాల్ వెంబడి పెట్రోలింగ్ నిర్వహించామన్నారు. డొంకరాయి జలవిద్యుత్కేంద్రంలో విద్యుదుత్పత్తిని పునరుద్ధరించామని, 10 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. మరోసారి సమీక్షించి డొంకరాయిలో విద్యుదుత్పత్తి పెంచడంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. పొల్లూరుకు అవసరమైతే స్లూయిస్ ద్వారా మంగళవారం అదనంగా నీటిని విడుదల చేస్తామన్నారు.

పవర్ కెనాల్, స్లూయిస్ గేట్లు ద్వారా విడుదలవుతున్న నీరు

ఇంటికొస్తాం.. కొనుగోలు చేస్తాం

అటవీ ఉత్పత్తులకు జీసీసీ గిట్టుబాటు ధర

చింతపల్లి, న్యూస్‌టుడే

అల్లూరి జిల్లా పేరు చెప్పగానే సహజసిద్ధంగా లభించే అటవీ ఉత్పత్తులే గుర్తుకొస్తాయి. అడవి తేనె, అడ్డాకులు, కరక్కాయలు, ఉసిరికాయలు, నల్లజీడి గింజలు, నరమామిడి ఇలా సుమారు 40 రకాలకుపైగా అటవీ ఉత్పత్తులు విరివిగా లభించేవి. కాలంతో పని లేకుండా ఏడాది పొడవునా గిరిజనులు అడవులపై ఆధారపడి అటవీ ఉత్పత్తులను సేకరిస్తుంటారు. వాటిని వారపు సంతలకు తీసుకువచ్చి వ్యాపారులకు, జీసీసీ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తుంటారు. ఆ సొమ్ముతో పంటల సాగుకు పెట్టుబడి పెట్టేవారు. ఉపాధి హామీ పథకం వచ్చాక మన్యంలో అటవీ ఉత్పత్తుల సేకరణకు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. కొద్దిమంది మినహా ఎక్కువ మంది ఉపాధి, ఇతరత్రా పనులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫలితంగా అటవీ ఉత్పత్తుల కొనుగోళ్ల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటైన గిరిజన సహకార సంస్థ మనుగడ కోసం పోరాడుతోంది.

ఉసిరికాయల సేకరణలో గిరిరైతు

★ అటవీ ఉత్పత్తుల దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో జీసీసీ ఇతర ఆదాయ మార్గాలపై దృష్టిసారించింది. డీఆర్ డిపోల నిర్వహణతోపాటు పెట్రోల్ బంకులు, గ్యాస్ సరఫరా, వసతిగృహాలకు నిత్యవసరాల పంపిణీ, కాఫీ కొనుగోళ్లు చేపడుతోంది. జీసీసీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎండీ కల్పనాకుమారి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ గిరిజనుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ధరల పెంపుతో అటవీ ఉత్పత్తుల సంరక్షణతోపాటు వాటి సేకరణకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది.

కలిసొస్తున్న రవాణా ఖర్చులు

జీసీసీ గతంలో అటవీ ఉత్పత్తుల కొనుగోళ్లను వారపు సంతలకే పరిమితం చేసేది. ఇప్పుడు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతుల ఇళ్ల వద్దే కొనుగోలు చేస్తోంది. ఫలితంగా రైతులకు రవాణా ఖర్చులు కలిసొస్తున్నాయి. వ్యవసాయ, అటవీ ఉత్పత్తులు ఉన్నాయన్న సమాచారం తెలియగానే గ్రామాలకు వెళ్లి రైతులను కలుస్తున్నారు. ఈ విధానంలో సరకు చేతులు మారడం, దళారుల ప్రమేయం లేకపోవడంతో రైతులకు మేలు జరుగుతుందని జీసీసీ చింతపల్లి మేనేజరు వెంకటేష్ చెప్పారు.

అటవీ ఉత్పత్తుల ధరలిలా.. (కేజీకి)

రకం	ధర (రూ.)
అడవి తేనె	150
పుట్టతేనె	300
చింతపండు (పిక్కతో)	36
చింతపండు (పిక్కతీసి)	67
కరక్కాయలు	20
నల్లజీడి పిక్కలు	32
నరమామిడి చెక్క	20
కానుగ పిక్కలు	25
ఉసిరిపప్పు	80
శీకాయ	40
కుంకుడుకాయలు	25
రాగులు	35
రాజ్‌మా రెడ్	100
పసుపు	115

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

చంద్రబాబుతో సోమ కుటుంబసభ్యుల భేటీ

అరకులోయ, న్యూస్‌టుడే: అరకు నియోజకవర్గంలో తెదేపా బలోపేతానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారని ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్వ సభ్యుడు సీవేరి అబ్రహం తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి విజయవాడలో సోమవారం సీఎంను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. సోదరుడు సురేష్‌కుమార్‌కు గ్రూప్- 2 ఉద్యోగం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. గతంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడకుండా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడాన్ని చంద్రబాబు తప్పుబట్టారన్నారు. గతంలో చేసిన తప్పు పునరావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికారన్నారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారన్నారు. సోమ కుమారుడు సురేష్ కుమార్, సతీమణి ఇచ్ఛావతి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సీవేరి అబ్రహం కుటుంబసభ్యులు, మంత్రి సంధ్యారాణి

పెదబయలు క్రీడాకారుల ప్రతిభ

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు జడ్పీ పాఠశాల నుంచి అండర్-17 విభాగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఇద్దరు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం చిన్నయ్య, పీఈటీ పద్మావతి తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్)లో అండర్-17లో ఈ పాఠశాలకు చెందిన పాంగిరాముడు రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సీదరి సింహాద్రి అండర్-17 లాంగ్‌జంప్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులతో హెచ్ఎం చిన్నయ్య

అధికాదాయాన్నిచ్చే పంటలపై దృష్టిపెట్టాలి: కలెక్టర్

పాడేరు, న్యూస్‌టుడే: తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరగకుండా రైతులకు అధిక ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ, డీఆర్‌డీఏ, కాఫీ, డ్వామా, ఆగ్రో కార్పస్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కాఫీ, నల్ల మిరియాల నాణ్యత తగ్గకుండా వాటిలో పోషకాలు పెరిగేలా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్ నంద్, డీఆర్‌డీఏ పీడీ మురళి, డ్వామా ఇన్‌ఛార్జి పీడీ సీతయ్య, కాఫీ విస్తరణ అధికారి రమేష్, ఆగ్రో కార్పస్ మేనేజర్ రజియా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు, న్యూస్‌టుడే: తెలుగు భాషా పరిశోధనలో సుస్థిరమైన మార్గం వేసిన మహనీయుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. మాతృభాష తెలుగును ఎవరూ మరువద్దన్నారు. బ్రౌన్ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. డీఆర్వో పద్మలత, చీఫ్ ప్లానింగ్ అధికారి ఎల్ లక్ష్మీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలు ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గిరిజన యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి వారిలో ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని ఏపీ ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎం) డైరెక్టర్ ఎ.రాణి అన్నారు. గిరిజన మెడికల్ కళాశాల ప్రాంగణంలో 'జన జాతీయ గౌరవ దివస్(జేజీడీ)-2025'లో భాగంగా సోమవారం టీసీఆర్ అండ్ టీఎం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన యువతీ, యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి వివిధ రంగాల్లో ముందుకెళ్లాలని సూచించారు. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, కేఆర్‌పురం, చింతూరు, శ్రీశైలం, నెల్లూరు తదితర ఐటీడీఏల పరిధికి సంబంధించిన క్రీడల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, విలువిద్య తదితర పోటీల్లో ప్రతిభ చాటారు. సంప్రదాయ గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ రాణి తదితరులు

ఘనంగా జాతీయ గౌరవ దివస్

విశాఖపట్నం: బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో సోమవారం సాయంత్రం గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. జాతీయ గౌరవ దివస్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టి.సి.ఆర్. అండ్ టి.ఎం.) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణి మంద ప్రారంభించారు. అనంతరం రంపచోడవరం, పాడేరు బాలికలు థింసా నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. రంపచోడవరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా గిరిజన ఉత్పత్తులతో సంత ఏర్పాటు చేశారు. నగర వాసులు అధిక సంఖ్యలో సంతను సందర్శించారు.

థింసా నృత్యం చేస్తున్న పాడేరు బాలికలు

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.ఎస్.నాయుడు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో దాఖలయ్యే అన్ని క్రిమినల్ కేసుల్లో ప్రభుత్వం తరపున ఆయన వాదిస్తారు. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందిస్తున్నారు. గతంలో ఇదే న్యాయస్థానానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్‌గా సేవలందించారు. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, సభ్యులు కె.రామజోగేశ్వరరావు, పి.నరసింగరావు, భాజపా అరుణ్‌కుమార్ సహా పలువురు న్యాయవాదులు హర్షం ప్రకటించారు.

రైతేరాజు

బెల్లం ధరల్లో వృద్ధి

రకం	గత వారం	ఈ వారం
రంగులు	4,650	5,320
మధ్య	4,390	4,485
నాసి	3,630	4,200

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా రంగు, నాసి రకం బెల్లం ధరలు భారీగా పెరిగాయి. రంగులు వంద కేజీలకు రూ.670, నాసి రకాలు రూ.570 ధరలు పెరిగాయి. మధ్య రకాలు సైతం రూ.95 దర పెరిగింది.

సుగంధ ద్రవ్యాల సాగులో సమస్యలా.. ఫోన్ చేయండి

ఈనాడు మీతోడు

అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు వ్యవసాయాధారిత ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. ఇక్కడ వాణిజ్య పంటలతోపాటు ఇటీవల, సుగంధ ద్రవ్య పంటలను సాగుచేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో పరిమితంగా సాగుతున్నా.. మన్యంలో పసుపు, అల్లం, మిరియాలు, పిప్పిలి వంటి సుగంధ ద్రవ్య పంటలకు అక్కడి వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఏటేటా సాగు విస్తీర్ణం పెరుగుతోంది. అకాల వర్షాలు, భిన్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ పంటలను పలు రకాల తెగుళ్లు ఆశిస్తున్నాయి. పసుపు, అల్లంలో దుంపకుళ్లు, మిరియాల్లో మొదలు కుళ్లు రైతులను నష్టపరుస్తున్నాయి. సూచనలు సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడం, తెగుళ్ల నిర్మూలనపై అవగాహన లేకపోవడంతో దిగుబడులు తగ్గుతున్నాయి. వీటి సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర సుగంధ ద్రవ్యాలబోర్డు, ఉద్యాన శాఖలు రైతులకు పలు రాయితీలు ఇస్తున్నాయి. సుగంధ ద్రవ్య పంటల సాగులో సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నివారణ మార్గాలపై 'ఈనాడు - మీతోడు' మంగళవారం ఫోన్ ఇన్ నిర్వహిస్తోంది. చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి, శాస్త్రవేత్త శెట్టి బిందు సమాధానాలిస్తారు. మరెందుకు ఆలస్యం.. వెంటనే ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోండి. - న్యూస్‌టుడే, చింతపల్లి

తేదీ: 11.11.2025, మంగళవారం

సమయం:	ఫోన్ నంబర్లు:
ఉదయం 11 నుంచి	94926 78733
12 గంటల వరకు	75694 56989

తమలపాకు పండాలంటే..

న్యూస్‌టుడే, పాయకరావుపేట

మొంథా తుపాను దాటికి తమలపాకు తోటలకు నష్టం వాటిల్లింది. వర్షాలకు తోటల్లో నీరు చేరింది. ప్రస్తుతం చలిగాలులు వీచే సమయమిది. పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో వేలాది ఎకరాల్లో తమలపాకు సాగవుతోంది. తుపాను, అధిక వర్షాల నుంచి తోటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యానాధికారిణి సాయిప్రియ సూచిస్తున్నారు.


రంగు మారుతున్న ఆకులు

● తోటల్లో మడులు భూమికి కాస్త ఎత్తుగా ఉండేట్లు చూసుకోవాలి. తద్వారా నీరు నిల్వ ఉండకుండా ఉంటుంది. వర్షపు నీరు ఉంటే బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేయాలి. ఆకుమచ్చ, వేరుకుళ్లు నివారణకు బ్లైటాక్స్ 3 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మొదళ్లలో బ్లైటాక్స్ ద్రావణం వేస్తే తోటలకు మేలు జరుగుతుంది.

● వర్షపు నీరు తోటల్లో నిల్వ ఉంటే వేరు కుళ్లు తెగులు ఆశిస్తుంది. గాలులకు వేర్ల వ్యవస్థ దెబ్బతింటుంది. ఫంగస్ కారణంగా ఆకుల నాణ్యత దెబ్బతినే ఆస్కారముంది. ఆకులు పసుపు రంగులోకి మారతాయి. నల్లటి మచ్చలు వస్తాయి. వేరు కుళ్లుతో తమలపాకు పాదు పూర్తిగా ఎండిపోతుంది. ఆకుల సైజు తగ్గి మార్కెట్‌లో ధర పలకదు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కువగా ముదురు తోటలకు నష్టం వాటిల్లింది.

డిసెంబరు వరకు చోడి వేసుకోవచ్చు

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సలహా

? చోడి పంట ఇప్పుడు వేసుకోవచ్చా.
– పచ్చారుపు గోవింద, అచ్యుతాపురం

✔: డిసెంబరు వరకు నాట్లు వేసుకోవచ్చు. నారు పెంచితే ఎకరాకు రెండు కేజీలు, వెదజల్లే విధానంలో అయితే మూడు కేజీల విత్తనం అవసరం.

? రబీలో రెండు ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయాలనుకుంటున్నాం. ఏ రకం అనుకూలం. – భీశెట్టి నాయుడు, మునగపాక

✔: విజేత, కాటన్‌దొర సన్నాలు, పుష్కల, శ్రీసత్య రకాలు అనుకూలం. ఇవన్నీ 110 నుంచి 120 రోజుల్లో కోతకు వస్తాయి. దిగుబడులు ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్లు రావొచ్చు.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **దాడి ఉమామహేశ్వరరావు** సమాధానాలు ఇచ్చారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి

రబీలో ఆరుతడి పంటలు మేలు

న్యూస్‌టుడే, అనకాపల్లి

రబీలో వరికి బదులు తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు వేసుకోవడం మేలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు సూచిస్తున్నారు. బావులు, చెరువుల్లో నీరున్నా.. వరి పంట పొట్ట, పూత, గింజ దశలో సరిపోదన్నారు. ఎకరా విస్తీర్ణంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు నుంచి ఐదు ఎకరాల్లో ఆరుతడి పంటలు పండించవచ్చన్నారు.

★ తక్కువ వ్యవధిలో స్వల్ప పెట్టుబడితో అధిక రాబడి పొందేందుకు ఉత్తర కోస్తా జిల్లాల్లో వరికి బదులు మొక్కజొన్న, నువ్వులు, మినుము, పెసర, చోడి తదితర పంటలను సాగు చేయవచ్చు. మొక్కజొన్న, నువ్వులు జనవరి వరకు విత్తుకోవచ్చు. మిగిలిన పంటలు ఈ నెలాఖరులోగా వేసుకోవాలి.

★ మొక్కజొన్నలో డీహెచ్ఎం 103, 105, 107, 109, త్రిశూల రకాలు అనుకూలం. ఎకరాకు 2.5 నుంచి 3 టన్నుల వరకు దిగుబడి రావచ్చు. వేరుశనగలో టీఎంఈవీ-2, తిరుపతి, వేమన, కదిరి-3 అనువైన రకాలు. కేజీ విత్తనంలో 3 గ్రాముల థైరాం మందు కలిపి విత్తనశుద్ధి చేయాలి. నాటిన 21 రోజులకు ఒక తడి, పూత, ఊడలు దిగే దశ, గింజకట్టే దశలో నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ఎకరాకు 200 కేజీల జిప్సం పొడి నాటిన 30 నుంచి 50 రోజుల మధ్యలో మొక్కల మొదళ్లకు ఐదు సెంమీ. దగ్గరగా వేసి మట్టి ఎగదోయాలి.

★ నువ్వుల్లో రాజేశ్వరి, గౌరి, మాధవి, వైఎల్ఎం 11, 17, 21 రకాలు వేసుకోవచ్చు. పూత, కాయ కట్టే, గింజలు ఏర్పడే దశలో నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ఎకరాకు 250 నుంచి 350 కేజీల దిగుబడి రావచ్చు. మినుములో ఎల్‌బీజీ-17, 402, 611, 22, 648, 685 బుట్ట మినుములో ఎల్‌బీజీ-20 రకాలు బాగుంటాయి. మూడు నెలల్లో కోతకొస్తాయి.

★ పెసర 75 రోజుకు కోతకు వస్తుంది. ఎల్ఎం-2, పీయూయస్‌ఏ-105, పీడీఎం-54, ఎల్‌జీజీ-407, 410 అనుకూల రకాలు. చోడి వంద నుంచి 110 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రావచ్చు. రత్నగిరి, కల్యాణి, మారుతి రకాలను ఎంచుకోవచ్చు.

హైడ్రో ప్రాజెక్టు రద్దుకు తీర్మానం చేయాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం చేసి అధికారులకు అందజేయాలని ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ నాయకులు కృష్ణంరాజు, కృష్ణారావు డిమాండు చేశారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో ఆందోళన చేపట్టిన ఎంపీపీ రాజుబాబుకు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. హైడ్రో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. గిరిజనుల మనుగడ విఘాతం కలిగించే ఏ ప్రాజెక్టుకు మద్దతిచ్చేది లేదన్నారు. పోరాట కమిటీ నాయకులు లక్ష్మణ్‌రావు, పరుశురామ్, రామకృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద నాయకులు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

రాజవొమ్మంగిలో అటవీ అధికారులు, సిబ్బంది ర్యాలీ

పాడేరు, న్యూస్‌టుడే: మావన మనుగడకు ప్రాణాధారమైన అడవుల సంరక్షణ, అభివృద్ధికి ప్రాణాలు సైతం అర్పించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని డీఎఫ్ఓ సందీప్ రెడ్డి అన్నారు. అటవీ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ఆయన అమరవీరుల చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. పాడేరు రేంజ్ ప్రేమ మాట్లాడుతూ సమాజానికి, ప్రకృతికి మేలు చేకూర్చే అటవీ సంపదను రక్షించేందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యాలయం నుంచి పాతబస్టాండు అంబేడ్కర్ కూడలి ర్యాలీ నిర్వహించారు. ముంచింగిపుట్టు, జి.మాడుగుల రేంజ్, ఎఫ్ఎస్ఓలు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం: అటవీశాఖ డివిజనల్ కార్యాలయం వద్ద డీఎఫ్‌వో నరసింహారావు ఆధ్వర్యంలో అటవీశాఖకు చెందిన అమరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రేంజ్ అధికారులు అప్పారావు, ప్రశాంతి, వెంకటరావు, సింహాచలం పడాల్, డిప్యూటీ రేంజ్ అధికారి వెంకటరాజు, ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సింహాచలం పాల్గొన్నారు.

రంపచోడవరం: అటవీ రేంజ్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు అటవీ రేంజ్ అధికారి ఫిరోజ్, అధికారులు, సిబ్బంది ర్యాలీ చేశారు. అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

రాజవొమ్మంగి: కలప స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి పందిళ్లపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి రాజవొమ్మంగి రేంజర్ కార్యాలయంలో అటవీశాఖాధికారులు పూలమాలవేసి నివాళి అర్పించారు. అల్లూరి కూడలి వరకు ర్యాలీ చేసి మానవహారంగా ఏర్పడ్డారు. స్థానిక అటవీక్షేత్రాధికారి జి.ఉషారాణి, ఎఫ్ఎస్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిలో అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న డీఎఫ్‌వో నరసింహారావు

పెదబయలులో...

పెదబయల: అమరులైన వారి చిత్రపటాలకు అటవీరేంజ్ అధికారి రవిబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సెక్షన్ అధికారి సుజనశ్రీ, బీటు అధికారులు రుక్మిణి, అనూష పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ

రాజవొమ్మంగి, కొయ్యూరు, న్యూస్‌టుడే: మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పరీక్షల విభాగం సహాయ కమిషనర్ శశికుమార్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత, బాలుర ఆశ్రమోన్నత, సింగంపల్లి, జడ్డంగి బాలికల ఆశ్రమ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. పది పరీక్షలు నిర్వహించే తరగతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు ఇంకా నాలుగు నెలలు సమయం ఉన్నందున విద్యార్థులను ఇప్పటి నుంచే సంసిద్ధం చేయాలన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యంపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికా ప్రకారం చదవాలన్నారు. వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎంఈవో-2 సూరయ్యరెడ్డి, ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత, సీఏహెచ్, గురుకులం, రాజేంద్రపాలెం పాఠశాలలను శశికుమార్ పరిశీలించారు. తరగతి గదులు, పరీక్ష నిర్వహణకు కావాల్సిన సౌకర్యాలను చూశారు. ఎంఈవో -2 ప్రసాద్ తోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి పరీక్ష కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ఆరా తీస్తున్న సహాయ కమిషనర్

వాహనాల రికార్డులు తప్పనిసరి

హుకుంపేట, న్యూస్‌టుడే: వాహనాల్లో తప్పనిసరిగా రికార్డులు ఉండాలని అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సాయి రమేష్ పేర్కొన్నారు. ఏఎంవీఐగా ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీధర్ బదిలీపై విశాఖపట్నం వెళ్లారు. ఈయన స్థానంలో సాయి రమేష్ సోమవారం హుకుంపేటలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో చాలా మందికి లైసెన్స్‌లు, వాహనాలకు రికార్డులు లేవని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆటోలు, జీపులు చోదకులు లైసెన్స్ లేకుండానే అతి వేగంగా నడుపుతున్నారని తెలుస్తోందన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉంటామని ప్రజలు సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం వాహనాల రికార్డులు తనిఖీ చేస్తున్నామని, మొదటి హెచ్చరికగా ప్రస్తుతం ఎవరిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. అయితే ప్రతి వాహనదారుడు తప్పకుండా రికార్డులు తీసుకోవాలని ఏఎంవీఐ స్పష్టం చేశారు.

బాధ్యతలు స్వీకరించిన ఏఎంవీఐ సాయి రమేష్

కుంతర్లను గోమంగిలో కలిపితే ఉద్యమిస్తాం

పెదబయలు గ్రామీణం,న్యూస్‌టుడే: పెదబయలు మండల కుంతర్ల పంచాయతీని గోమంగిలో కలిపితే ఉద్యమిస్తామని సోమవారం కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఎంపీటీసీ సభ్యులు కోరాబు జ్యోతి, సర్పంచి వంతాల కాసులమ్మ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ తమ పంచాయతీని 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోమంగిలో కలపాలని గోమంగి సాధన కమిటీ వినతులు అందించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎటువంటి అభిప్రాయసేకరణ చేయకుండా, పంచాయతీ తీర్మానం లేకుండా ఈ చర్యలు సరికాదన్నారు. గోమంగిలో కలిపితే రాకపోకలకు అవస్థలు పడాల్సిన పరిస్థితిని వస్తుందని పంచాయతీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కొండపల్లి రాంబాబు, భాజపా మండల అధ్యక్షులు కోరాబు కృష్ణం పడాల్, వంతల చిన్నారావు, మణుగూరు బాబూజీ, అనిల్ బాబు వంతల భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సర్పంచు, ఎంపీటీసీ సభ్యులు

జడ్పీటీసీ సభ్యుడి హత్య కేసులో మరొకరి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు హత్యకేసులో మరొకరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎం.కె.పట్నం శివారు ఛటర్జీపురంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న భూవివాదంలో గత నెల 20న నూకరాజు హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా పరారీలో ఉన్న మారా నూకరాజును సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్సై రామకృష్ణారావు చెప్పారు.

కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడిగా జోగులు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు మోస్యా జోగులను ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సుదీర్ఘకాలంగా ఈయన తెదేపాలో సేవలందిస్తున్నారు. ఈయన నియామకంపై మండల తెదేపా అధ్యక్షుడు బుజ్జిబాబు, నేతలు ఆనంద్, రంజిత్ నర్సింహమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రత్యేక అవసరాల పిల్లలు యుద్ధనౌకల సందర్శన

విశాఖపట్నం, న్యూస్‌టుడే : భారతీయ నౌకాదళ దినోత్సవం సందర్భంగా దేశ సముద్ర తీర ప్రాంతాల్లో ముఖ్యమైన నేవల్ బేస్‌ల వద్ద ఉన్న యుద్ధ నౌకలపై ప్రత్యేక అవసరాల పిల్లలకు సందర్శనకు అనుమతిచ్చారు. ముందుగా ఎంపిక చేసిన పిల్లలను ఉపాధ్యాయుల సహాయంతో సదరన్ నేవల్ కమాండ్ (కొచ్చి) ఆధ్వర్యంలో ఈ సందర్శన జరిగినట్టు నేవీ వర్గాలు వెల్లడించాయి.

షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

ఎటపాక, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో రెండు తాటాకిళ్లు దగ్ధమైన ఘటన నల్లకుంటలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం... నల్లకుంట గ్రామానికి చెందిన తెల్లం సత్యరాజు, తెల్లం శ్రీను తండ్రి కొడుకులు. ఈ రెండు కుటుంబాల వారు పక్క ప్రక్కనే తాటాకు ఇళ్లు కట్టుకున్నారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో తెల్లం శ్రీను ఇంట్లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నాయి. అదే సమయంలో ఇంటిలో ఉన్న గ్యాస్ బండ పేలటంతో పక్కన ఉన్న శ్రీను తండ్రి సత్యరాజు ఇంటికి కూడా మంటలు వ్యాపించి అంటుకొన్నాయి. మంటలు వ్యాపించే సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులంతా ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక వాహనం వచ్చేలోగా రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఇంటిలో ఉన్న అయిదు కాసుల బంగారం, 10 తులాల వెండి, 10 బస్తాలు వడ్లు, పత్తి, రూ. 30 వేల నగదు కాలిపోయిందని బాధితులు తెలిపారు.

నల్లకుంటలో కాలిపోతున్న తాటాకిళ్లు

ప్రజా భాగస్వామ్యంతో మాడగడ వ్యూపాయింటు అభివృద్ధి

అరకులోయ /పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయలోని మాడగడ వ్యూపాయింటుని స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ అన్నారు. మాడగడ వ్యూపాయింటుకి సంబంధించి అటవీశాఖ, స్థానిక గిరిజనుల మధ్య సాగుతున్న వివాదంపై సోమవారం మాడగడలో సర్పంచి పాడిబారికి జ్యోతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ ప్రాంతం అటవీశాఖకు సంబంధంలేదని సర్పంచి అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికుల వినతులను పీవో స్వీకరించారు. వ్యూపాయింటుకి సంబంధించి అటవీ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికను అందజేయాలని ఆమె ఆదేశించారు. పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఆదాయంలో పంచాయతీకి వాటా ఇచ్చేలా చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్థానికుల జీవనోపాధికి ఇబ్బంది కలుగుతోందని గిరిజనులు పీవోకి విన్నవించారు. స్థానికులు అభివృద్ధి చేస్తే ఇప్పుడు అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటే ఎలా అని వారు ప్రశ్నించారు. డీఎఫ్‌వో సందీప్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఎంపీడీవో లవరాజు తదితరులు పాల్గొన్నారు.

మాడగడ గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

గ్రామాల్లో పాలనపై శిక్షణ ఐఏఎస్‌ల ఆరా

వై. రామవరం, న్యూస్‌టుడే: శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పలువురు అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, పరిపాలన వివరాలను వారికి వివరించారు. శిక్షణ ఐఏఎస్‌లు పలు ప్రశ్నలు వేసి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. అనంతరం దాలిపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి వెల్‌నెస్ కేంద్రాన్ని పరిశీలించారు. సంపద కేంద్రానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యార్లగడ్డ పంచాయతీలో పర్యటించారు. ఈ గ్రామంలో శిక్షణ అధికారులకు డప్పులతో స్థానికులు స్వాగతం పలికారు. వై. రామవరంలో నిర్వహిస్తున్న సంతను పరిశీలించి అక్కడ దొరికే వస్తువులు, వాటి కోసం ఎంత దూరం నుంచి గిరిజనులు వస్తున్నారో తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీడీవో బాపన్నదొర, తహసీల్దార్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యార్లపాడులో పరిస్థితులను ఐఏఎస్ అధికారులకు వివరిస్తున్న ఎంపీడీఓ బాపన్నదొర

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్‌డ్	196	220
స్కిన్‌లెస్	223	230

(c) eenadu

సెల్ సిగ్నల్స్ లేక తప్పని అవస్థలు

వంతాలలో సక్రమంగా పని చేయని బీఎస్ఎన్ఎల్ టవర్

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మండలంలోని మారుమూల పంచాయతీలో సిగ్నల్స్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో సచివాలయ, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంకేతాలు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆన్‌లైన్ పనులు ముందుకు సాగడంలేదు. సచివాలయ సిబ్బందికి అవస్థలు తప్పడంలేదు. సమీప పంచాయతీ సొలభం వద్దకు వెళ్లి ఆన్‌లైన్ పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

★ జి.మాడుగుల మండలం వంతాలలో బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్ కొన్ని నెలలుగా సక్రమంగా పనిచేయడం లేదు. ఉపాధ్యాయులు హాజరు నమోదుకు అష్టకష్టాలు పడుతున్నారు. సిగ్నల్ వ్యవస్థను సరిచేసి పునరుద్ధరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వంతాలలో సిబ్బందిని పంపించి బాగుచేయిస్తామని పాడేరు బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ శ్రీనివాస్ చెప్పి, రోజులు గడుస్తున్న మరమ్మతులకు నోచుకోవడం లేదు. సెల్ సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

పూత దశకు ఖరీఫ్ సాగు

ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం ఇలా.. (హెక్టార్లలో..)

పంట	గతేడాది	ఈ ఏడాది
వరి	55715	53110
రాగి	14334	14912
చిరు ధాన్యాలు	2910	2348
మొక్కజొన్న	1823	2124
వేరు శెనగ	1720	2376
ప్రత్తి	2007	1997
రాజ్‌మా	-	5200
పసుపు	-	10200
అల్లం	-	5400

గింజ దశకు చేరుకున్న వరి పంట

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురవడం ఖరీఫ్ పంటలకు మేలు జరిగిందని వ్యవసాయ పరిశీలకులు భావిస్తున్నారు. ఖరీఫ్‌లో ప్రధాన పంటలైన వరి, రాజ్‌మా, రాగులు వంటి ఇతర పంటలు పూత దశకు కొచ్చాయి. ఈ ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 1.53 లక్షల హెక్టార్లలో సాగుబడి జరిగినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే మరి కొద్ది రోజుల్లో పంట చేతికందే పుష్కలంగా ఉన్నాయి.

★ ఖరీఫ్ సీజన్ మొదలైన నాటి నుంచి ఈసారి వరుస తుపాన్ల కారణంగా సాధారణ వర్షపాతం కంటే ఎక్కువే నమోదు కావడంతో జూన్ మొదటి వారం నుంచే రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. ప్రభుత్వం ముందుగానే రాయితీపై విత్తనాలతోపాటు ఎరువులు సరఫరా చేయడం కలిసొచ్చింది. జూన్, జులై నాటికి సగానికిపైగా వరి నాట్లు పడ్డాయి. ప్రస్తుతం వరి పంట గింజ కట్టే దశలో ఉంది. గతానికి భిన్నంగా ఈసారి సంక్రాంతికి ముందు డిసెంబర్ మొదటి వారంలోనే కోతలు పూర్తయ్యే అవకాశముందని రైతులు చెబుతున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజినీరింగ్ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వాలన్నారు. గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శిలు 15 రోజులకు ఒకసారైనా వారి యోగక్షేమాలు తెలుసుకుని సాయం చేయాలన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

అ వీ ఇ వీ

సీఐగా సుధాకర్

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బొడ్డేపల్లి సుధాకర్‌ను నియమిస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న వరప్రసాద్‌ను విశాఖ నగరానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయనగరం డీసీఆర్బీ సీఐగా పనిచేస్తున్న జీకేవీధి సర్కిల్‌కు నియమించారు. రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు స్థానిక పోలీసు వర్గాలు తెలిపాయి. ఈయన గతంలో పాడేరు సీఐగా పనిచేశారు.

పాడేరులో రక్తదాన శిబిరం రేపు

పాడేరు, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాడేరు శాఖ ఆధ్వర్యాన రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు, ఔత్సాహికులు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాతలంతా అపోహలు వీడి ఆపదలో ప్రాణాపాయంలో ఉన్న వారిని రక్షించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.

ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌పై వర్క్‌షాపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మహిళా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం పైథాన్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌పై అయిదు రోజుల వర్క్‌షాపును పాడేరు డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ చిట్టిబ్బాయి సోమవారం ప్రారంభించారు. ఈ వర్క్‌షాపుని విద్యార్థినులంతా సద్వినియోగం చేసుకోలని మహిళ కళాశాల ప్రిన్సిపల్ కె.సుధ అన్నారు. కోఆర్డినేటర్ డి.రాజుబాబు, కామర్స్ అధ్యాపకులు బి.శేఖర్, కంప్యూటర్ ట్రైనర్ పి. కార్తీక్‌రెడ్డి పలు అంశాలను వివరించారు.

జిల్లాకు కొత్త బస్సులు ఇవ్వండి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జిల్లాలో ఘాట్ రోడ్లు అధికంగా ఉన్నాయని, ఇలాంటి ప్రాంతాలకు ఆర్టీసీ కొత్త బస్సులు నడపాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు. స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడారు. పాడేరు డిపో నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు పాతవి కావడంతో తరచూ ఆగిపోతున్నాయని తెలిపారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రికి లేఖ రాస్తున్నట్లు బాలరాజు పేర్కొన్నారు.

పేదలకు ఇళ్లు మంజూరుచేయరూ..

వై.రామవరం, న్యూస్‌టుడే: మండలంలోని గిరిజనులకు ఇళ్లు మంజూరు చేయాలని మండల భాజపా అధ్యక్షుడు ఆదివిష్ణు సంబంధిత అధికారులను కోరారు. గృహ నిర్మాణ సంస్థ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టరు నాగార్జునలను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో గృహాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఇళ్లు మంజూరు చేసినా అవి నిర్మాణానికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు వితరణ

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. సీతంపేటలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణయ్య కుటుంబాలకు దుస్తులు, చెరో, రూ. రెండు వేలు నగదును విక్కీ సింగ్ దంపతులు అందించారు. గుర్తింపు ధ్రువ పత్రాలు కాలిపోయాయని, అధికారులు వీరికి కొత్తపత్రాలు అందించి ఆదుకోవాలని కోరారు.

తాగునీటి బోరు మంజూరు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మండలంలోని కరకమానువీధిలో తాగునీటి సమస్య తీర్చేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. పెదవలస పంచాయతీ పరిధిలోని ఈ గ్రామంలో నీటి పథకం కోసం ఏర్పాటు చేసిన బోరు నుంచి బురదనీరు రావడంతో తాగలేని పరిస్థితి. ఈ విషయంపై మే 8న 'తాగునీరు.. తాగలేరు' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్ గ్రామానికి వెళ్లి పరిశీలించారు. మరో బోరు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. తాజాగా అనుమతులు రావడంతో సోమవారం స్థానిక సర్పంచి కృష్ణవంశీ బోరు ఏర్పాటు పనులను ప్రారంభించారు. 'ఈనాడు'లో వార్త ప్రచురించడం ద్వారానే తమ సమస్యకు పరిష్కారం లభించిందని స్థానిక యువకుడు ఆనంద్ పేర్కొన్నారు.

బోరు పనులు ప్రారంభిస్తున్న సర్పంచి కృష్ణవంశీ, ఇతరులు

చర్చలు విఫలం.. కాఫీ కార్మికుల సమ్మె కొనసాగింపు

ఏపీఎఫ్‌డీసీ డీఎంలతో చర్చలు జరుపుతున్న సీఐటీయూ, కాఫీ కార్మిక సంఘాల నాయకులు

చింతపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ)కు చెందిన కాఫీతోటల్లో కార్మికుల సమ్మె యథావిధిగా కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. సంస్థకు చెందిన డివిజన్ మేనేజర్లతో సోమవారం చింతపల్లిలో సీఐటీయూ నాయకులు, కాఫీ కార్మికులు జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెను యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించారు. చింతపల్లి ఏపీఎఫ్‌డీసీ డివిజన్ కార్యాలయంలో సాయంత్రం వరకు సీఐటీయూ నాయకులు, కాఫీ కార్మిక సంఘాల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. యాజమాన్యం తరపున డీఎంలు, రత్నదీపిక, కృష్ణబాబు, సత్యం, త్రిమూర్తులు, పూర్వ డీఎం మహేష్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. కాఫీ పండ్ల సేకరణ, రోజుకూలీ ధరల పెంపుతోపాటు ఇతర సమస్యల పరిష్కారంపై అధికారుల తరపున స్పష్టమైన హామీ లభించనందున సమ్మెను యథావిధిగా కొనసాగిస్తామని కాఫీకార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. సీఐటీయూ, కాఫీ కార్మికసంఘాల నాయకులు సుందరరావు, సత్యనారాయణ, వెంకటగిరి, రాజారావు, ఆర్ముగం, కనకవల్లి కాంతమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల ఆరు నుంచి కాఫీ కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

ఆలయాల్లో మార్మోగిన శివనామ స్మరణ

సీలేరులో మహిళల కుంకుమ పూజలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం శివాలయాల్లో శివ నామస్మరణ మార్మోగింది. మోతుగూడెం లక్ష్మీగణపతి, పొల్లూరు దుర్గ మల్లేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు వేకువజామునే చేరుకుని పూజలు, అభిషేకాలు చేశారు. సీలేరు నదిలో పుణ్య స్నానాలు చేసి, నదిలో అరటి డొప్పల్లో దీపాలు వదిలారు.

వరరామచంద్రాపురం: వడ్డిగూడెం శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం గోదావరి ఒడ్డున పూజలు చేసి, దీపాలను నదిలో వదిలారు. శివాలయ ఆవరణలో ధ్వజస్తంభం, రావి, ఉసిరి వృక్షాల వద్ద దీపాలను వెలిగించి పూజలు చేశారు.

మధ్యాహ్నం రాము దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సీలేరు: సీలేరులో లక్షబిల్వార్చన కార్యక్రమం కనులపండువగా జరిగింది. స్థానిక శివాలయంలో ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కుంకుమ పూజలు నిర్వహించారు..

చింతపల్లి గ్రామీణం: కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా కిటముల పంచాయతీ బౌడ శివాలయంలో భక్తులు లయ పూజారి ఈమని నాగేష్‌కుమారశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక

పొల్లూరు శివాలయంలో...

పూజలు చేశారు. అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనంతగిరి, న్యూస్‌టుడే: కాశీపట్నం ఉమారామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఎస్సై శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

దేవీపట్నం, రాజవొమ్మంగి: ఇందుకూరు ఆర్ అండ్ఆర్ పునరావాస కాలనీలో తోట పల్లమ్మ అమ్మవారి సన్నిధిలో సోమవారం కార్తిక వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవీపట్నం సర్పంచి కుంజం రాజామణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు. రాజవొమ్మంగి మండలం ముల్లిమెట్లలో వన సమారాధన నిర్వహించారు. మహిళలు చెట్లను అందంగా అలంకరించారు.

పెదబయలు: పెదబయలులోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం పథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

పేరుకే పథకం... ఊటనీరే ఆధారం

ఊటనీటిని సేకరిస్తున్న దిగువీధి మహిళలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: పెదవలస దిగువీధిలో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇక్కడ నీటి పథకం కోసం ట్యాంకు ఏర్పాటు చేసినా నీటి సరఫరా జరగడం లేదు. దీంతో స్థానిక గిరిజనులు ఊటనీటనే వినియోగించాల్సిన పరిస్థితి. అందుకు గ్రామంలో సుమారు కిలోమీటరు దూరంలోని పంటపొలాలపై బిందెలు తలపై పెట్టుకుని నడుచుకుంటూ వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన వస్తోందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గోంగుడలో శంకుస్థాపన చేస్తున్న ఉప ఎంపీపీ ఆనందరావు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సీసీరోడ్లతో అభివృద్ధి సాధ్యమని ఉప ఎంపీపీ ఆనందరావు అన్నారు. మండలంలోని కంద్రుం పంచాయతీ గోంగుడ గ్రామంలో మండల పరిషత్తు నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచి హరితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో శాశ్వత రహదారులతో పాటు వీధి రోడ్లు, మౌలిక సౌకర్యాలకు తోడ్పాటు ఇస్తున్నామన్నారు. ఎంపీటీసీ సభ్యుడు పాపారావు, నాయకులు సింహాచలం, దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఏనుగురాయి పంచాయతీలోని బొండా పుట్టు గ్రామానికి వెళ్లే రహదారి ఛిద్రమైంది. రాళ్లరోడ్డుపై రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. తారురోడ్డు నిర్మించాలని కోరుతున్నాము. – మోహన్‌రావు, బొండాపుట్టు, ✓: పాడేరు ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి బొండా పుట్టు వరకు తారురోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించాం. – మురళీకృష్ణ, ఏఈ

సమస్య: అరకులోయలోని పోర్ట్ అతిథిగృహం నుంచి వెళ్లే మార్గంలో చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – సావిత్రి, అరకులోయ, ✓: చెత్తాచెదారాలు తొలగించే పనులు చేపడతాం. – సత్యనారాయణ, ఈవోపీఆర్డీ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరుకు పంచాయతీ కేంద్రంలోని కొండ వీధిలో ఇళ్లకెదురుగా చెత్తతో దుర్వాసనతో దోమలు బెడద పెరిగిపోయింది. – రాజ్‌కుమార్, స్థానికుడు, ✓: స్థానికులకు ఇబ్బంది లేకుండా మూడు రోజుల్లో చెత్త తొలగిస్తాం. – గుణలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి

గంజాయికి దూరంగా ఉండాలి

కళాశాలలో విద్యార్థులు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎన్‌డీపీఎస్ సీఐ రవికుమార్ అన్నారు. సోమవారం అనంతగిరి కళాశాలలో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఈగల్ సీఐ రమేష్ రుద్రాతో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడటానికి గల కారణాలను వివరించారు. అనంతరం కాలేజీలో గంజాయి, డ్రగ్స్ వద్దు-భవిష్యత్ ముద్దు అంటు నినాదాలు చేశారు. ఏఎస్ఐ రాజంనాయుడు, ప్రిన్స్‌పల్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అందరం కలిసి సమష్టిగా గంజాయి సాగుని అరికడదామని జీకేవీధి ఎస్సై సురేష్ సూచించారు. జీకేవీధిలో సోమవారం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి సాగుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అన్ని శాఖల సిబ్బంది గంజాయి సాగు, రవాణాపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల సహకారంతో పూర్తిస్థాయిలో గంజాయి కట్టడి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీనియర్ న్యాయవాది కన్నుమూత

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది చీమలపాటి శ్రీరామమూర్తి (94) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు జస్టిస్ రవి ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండో కుమారుడు శేఖర్ నగరంలోనే సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆరున్నర దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగిన శ్రీరామమూర్తి మృతి చాలా దురదృష్టకరమని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం. కె. శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషిచేయండి

మండలస్థాయి సమావేశంలో తెదేపా నాయకులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగభవనంలో సోమవారం తెదేపా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, భవనాలు తదితర సమస్యలు వివరించారు. సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇటీవల మరణించిన తెదేపా సీనియర్ నాయకురాలు బేతా నూకరత్నం మృతికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, రీమల ఆనంద్, బేరా సత్యనారాయణ, సేవా ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిపుట్టులో ప్రమాణ స్వీకారం రేపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: తెదేపా క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్, గ్రామ కమిటీ కన్వినర్లు, అనుబంధ సంఘాల సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం పాడేరులోని కుమ్మరిపుట్టులో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొరబాబు తెలిపారు. తెదేపా నేతలు బి.లక్ష్మణ్, కె.చంద్రరావు, పి.అర్జున్, బాలరాజులతో కలిసి సోమవారం ఆయన ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని పార్టీ నేతలంతా విధిగా హాజరుకావాలన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

చింతూరు, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలి డిమాండ్ చేస్తూ నారకొండలో పెసా కమిటీ తీర్మానం చేసింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సమావేశంలో కమిటీ ఉపాధ్యాక్షుడు సీతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పోడు భూముల సర్వే చేపట్టి గిరిజనులకు పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మన్యంలో ఉద్యోగాలను ఆదివాసీలతో భర్తీ చేసేలా చేపట్టిన సత్యాగ్రహ యాత్రలో ఆదివాసీలు పాల్గొన్నారు. నాయకులు శ్రీను, పొద్దయ్య, రాఘవ, సురేశ్, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జనగణనకు సహకారం అవసరం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జనగణనకు ప్రజలు సహకరించాలని జీకేవీధి తహసిల్దార్ అన్నాజిరావు కోరారు. దామనాపల్లి పంచాయతీ మాడెం గ్రామంలో జరుగుతున్న జనగణన ప్రోటెస్ట్ సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం అందించాలన్నారు. సమర్థంగా సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

పోడు భూములు పట్టాలివ్వాలని నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

ఉచితంగా తీర్థయాత్రకు..

దేవరాపల్లి, న్యూస్‌టుడే : కార్తికమాసంలో పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలన్న ఎం.అలమండలోని కొంత మంది పేద మహిళా భక్తులకు ఉచితబస్సు సౌకర్యాన్ని అదే గ్రామానికి చెందిన పోతల నాయుడు దంపతులు సమకూర్చారు. శ్రీశైలం తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకునే విధంగా 3రోజులు పాటు ఈ తీర్థయాత్ర సాగించే విధంగా రెండు బస్సుల్ని సమకూర్చారు. యాత్రను నాయుడు దంపతులతో పాటు సర్పంచి దాడి జగన్ సోమవారం ఉదయం ప్రారంభించారు.

రహదారి భద్రతా నియమాలు పాటించండి

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీఐ గౌరీశంకర్ పేర్కొన్నారు. జడ్డంగిలో సోమవారం సీఐ గౌరీశంకర్, ఎస్సై చినబాబు వాహనాలను తనిఖీ చేశారు. జడ్డంగి మీదుగా రాజవొమ్మంగి, ఏలేశ్వరం, జగ్గంపేట, అడ్డతీగల, రంపచోడవరం తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. శిరస్త్రాణం ధరించాలని, దస్త్రాలను కలిగి ఉండాలని, మద్యం తాగి విపరీత ధ్వనులు చేస్తూ వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన పలువురికి అపరాధ రుసుము విధించారు.

హౌసింగ్ బకాయిలు చెల్లించాలని వినతి

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న గిరిజనులు

ముంచంగిపుట్టు, హుకుంపేట: న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పీఎం జన్‌మన్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బకాయిలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయం రూ.లక్ష తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంఘం నాయకులు త్రినాథ్, శ్రీను, నర్సయ్య డిమాండు చేశారు. హుకుంపేటలో గిరిజన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారావు, సోమన్న తదితరులు స్థానిక గిరిజన సంఘ కార్యాలయం వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

జి.మాడుగుల, కొయ్యూరు,: హౌసింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మన్నడాల్ కోరారు. జి.మాడుగులలో గిరిజన సంఘం ఆధ్వర్యాన తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గిరిజన సంఘం నాయకులు నాగేశ్వరరావు, చిన్నారావు పాల్గొన్నారు. ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొయ్యూరులో తహసీల్దార్ ఎస్ఎల్‌వీ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

అరకులోయ పట్టణం: హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం నాయకులు బాలదేవ్, చిన్నబాబు అన్నారు. గిరిజనసంఘం ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎటుట ధర్నా నిర్వహించారు. లబ్ధిదారులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

గర్భిణులకు పోషకాహార కిట్ల పంపిణీ

కిట్లు పంపిణీ చేస్తున్న రామకృష్ణ మిషన్ ప్రతినిధులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరానికి చెందిన రామకృష్ణ మిషన్ ఆధ్వర్యాన ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆర్థికసాయంతో సోమవారం గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు పిల్లలకు దాదాపు 200 మందికి పోషకాహార కిట్లు, మందులను అందజేశామని రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద జీ మహారాజ్, మిషన్ డిస్పెనరీ ఇన్‌ఛార్జి స్వామి లోకమయానందాజీ మహారాజ, స్వామి అర్చనానంద జీ తెలిపారు. వైద్యాధికారులు గర్భిణులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు టి.డేవిడ్, చదలవాడ నాగార్జున, సిబ్బంది సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్‌దొర, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాల నివారణకు చర్యలు తీసుకోండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో మాతా, శిశు మరణాలను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో వరస మరణాలపై సమగ్ర విచారణచేసి బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. మాతా, శిశు మరణాలకు కారకులైన ఏరియా ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక ఐటీడీఏ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో నాలుగు నెలల్లో నలుగురు గర్భిణులు మృతి చెందారని ఆరోపించారు. పోలీసుల అనుమతితో ఆందోళనకారుల్లో కొంతమంది పీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ నేతలు నూకరాజు, ప్రదీప్‌కుమార్‌దొర, అరుణకుమారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఎదుట ఆందోళన చేస్తున్న ఆదివాసీలు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మురళి గంగాధరరావు

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులంతా తప్పనిసరిగా చట్టాలను తెలుసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.ఎం మురళి గంగాధరరావు పిలుపునిచ్చారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, కార్మిక, పోక్సో తదితర చట్టాలపై విద్యార్థులకు మెజిస్ట్రేట్ అవగాహన కల్పించారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు

చింతపల్లి ఏరియా ఆసుపత్రి వద్ద గర్భిణులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ నీలవేణి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ, పోషకాహారం తీసుకోవాలని డీసీహెచ్‌ఎస్, చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద సోమవారం ప్రధానమంత్రి సురక్ష మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 110 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రసవ సమయానికి పది రోజుల ముందుగా చింతపల్లి వసతిగృహంలో చేరాలని, ఆసుపత్రిలో ప్రసవం పొందడం వలన మాతా, శిశుమరణాలను నియంత్రించవచ్చునన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సీఆర్డీఏ బృందం

రాజధాని అమరావతిలో పెట్టుబడుల అవకాశాలపై ప్రదర్శన

తుళ్లూరు, న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా ఈ నెల 14న జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు (సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025)లో ఏపీ సీఆర్డీఏ బృందం పాల్గొననుంది. అమరావతిలో పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రముఖ సంస్థల సీఈవోలు, డెవలపర్లు, విద్యా, వైద్య, ఎలక్ట్రానిక్స్, మౌలిక వసతుల సంస్థల ప్రతినిధులకు అధికారులు వివరిస్తారని సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మిట్ ద్వారా పట్టణాభివృద్ధి, లాజిస్టిక్, మౌలిక వసతుల రంగాల్లో విశ్వసనీయమైన సుస్థిర పెట్టుబడి అవకాశాలపై ఆసక్తి చూపిన సంస్థలతో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమాలు ఇలా.. ☛ పెట్టుబడిదారులతో వ్యక్తిగత సమావేశాలు ☛ అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రదర్శనలు, విధానపరమైన వివరణలు. ☛ దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలతో సమన్వయ కార్యక్రమాలు. ☛ క్షేత్రస్థాయి సందర్శనలకు షెడ్యూల్ రూపకల్పన.

ఏమేం వివరిస్తారంటే: మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి, లాజిస్టిక్స్, మొబిలిటీ, హరిత ఇంధనం, నీటి నిర్వహణ, గృహ నిర్మాణం, స్మార్ట్ సిటీ, పురపాలక సేవల్లో సాంకేతిక వినియోగం వంటి విభాగాల వారీగా అభివృద్ధి, పెట్టుబడిదారుల కోసం పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో రూపొందించిన ప్రాజెక్ట్ నమూనాలు, థీమ్ సెషన్స్.

చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై అసభ్య పోస్టులు - ఒకరి అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్‌పై అసభ్యకర పోస్టులు పెడుతున్న తుపాకుల సతీష్‌కుమార్ అనే వ్యక్తిని సోమవారం పాతగుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ అజీజ్ వివరాలు వెల్లడించారు. సతీష్‌కుమార్ సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ ఫొటోలను మార్ఫింగ్ చేసి వారిపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నట్లు పాతగుంటూరు సుద్దపల్లిడొంకరోడ్డుకు చెందిన గాలి సతీష్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సీఐ వెంకటప్రసాద్ కేసు దర్యాప్తు చేసి.. తెలంగాణ రాష్ట్రం రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల గ్రామానికి చెందిన తుపాకుల సతీష్‌కుమార్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచనున్నారు. మరో ఇద్దరిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీఎస్పీ అజీజ్ వెల్లడించారు.

తలలే కాదు.. స్థలాలూ మారిపోతాయ్!

చనిపోయినవారిని బతికున్నట్టు చూపించడం.. మనుషులను మార్చేయడం.. తప్పుడు పత్రాలు సృష్టించడం..

గుంటూరు నగరంలో భూ క్రయవిక్రయాల్లో తరచూ బయటపడుతున్న దారుణాలివి. ఇక్కడ స్థలాల విలువ గణనీయంగా పెరగడంతో అదే స్థాయిలో మోసాలు, దందాలు పెరిగిపోతున్నాయి. వ్యవస్థలోని లొసుగులను ఆసరాగా చేసుకుంటున్న కొంతమంది నకిలీ పత్రాలు సృష్టించి కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. అంతా అయ్యాక అసలు హక్కుదారులు తెరపైకి వస్తుండటంతో వివాదాలు తలెత్తుతున్నాయి. నల్లపాడు, అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ తరహా మోసాలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

- నకిలీ మనుషులు, పత్రాలతో కనికట్టు
- లొసుగుల ఆధారంగా రియల్ మోసాలు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-పట్టాభిపురం

ఎన్నారై కాలనీకి చెందిన ఓ వ్యక్తి భార్య పేరిట గోరంట్ల రెవెన్యూ పరిధిలో భూమి ఉంది. ఆమె అనారోగ్యంతో మృతి చెందారు. ఆ స్థలానికి కాపలా ఉన్న వ్యక్తి ఈపూరు మండలానికి చెందిన కొంత మందితో చేతులు కలిపి భూమికి సంబంధించిన పూర్తి సమాచారం వారికి చేరవేశారు. అసలు యజమానురాలి స్థానంలో మరో మహిళను ప్రవేశపెట్టి నరసరావుపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1.83 ఎకరాలను రూ.8 కోట్లకు కొనుగోలు చేసినట్టు 18 దస్తావేజులు సృష్టించి జీపీఏ చేయించారు. ఇందుకోసం నకిలీ మహిళకు ఆధార్ కార్డు సృష్టించారు. ఎన్నారై విజ్ఞానంతో గుంటూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు పొందేలా చేశారు. రికార్డుల పరంగా అంతా పక్కాగా నడిపించారు. కొంత మంది అధికారులు సైతం సహకారం అందించారు. ఈ వ్యవహారంలో 17 మందిపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

☛ గోరంట్లకు చెందిన ఓ వ్యక్తి రెండు దశాబ్దాలుగా స్థిరాస్తి పేరుతో ఎంతోమందిని మోసం చేశారు. నిబంధనల్లో ఉన్న లొసుగుల ఆధారంగా.. జీవించి ఉన్నవారి స్థానంలో మరొకరిని పెట్టి నకిలీ పత్రాలు సృష్టించి గోరంట్ల పరిధిలో ఉన్న స్థలాలను కొనుగోలు చేయడం, అమ్మడం ఆయనకు అలవాటు. జీపీఏలు పుట్టించడంలో ఆరితేరారు. తాజాగా ఇద్దరు కొనుగోలుదారులను మోసం చేయడంతో ఆయన అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. రికార్డులపరంగా ఎక్కడా ఆయన పేరు లేకుండా ఇతరులను ఇరికించడంలో దిట్ట. గోరంట్ల ప్రాంతంలో రియల్ మోసాలపై నల్లపాడు పోలీసులు కేసులు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

☛ అరండల్‌పేటలో నివాసం ఉంటున్న ఓ దివ్యాంగురాలి పేరిట గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఉన్న ఆస్తులను బంధువుల్లో కొందరు నకిలీ పత్రాలు సృష్టించి కాజేసేందుకు ప్రయత్నించారు. ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.లక్షల నగదు బలవంతంగా తీసుకువెళ్లారు. దివ్యాంగురాలి సోదరి కుమారుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి కొందరిని అరెస్టు చేశారు.

మీ డబ్బు.. మీ హక్కు..

- జిల్లాలో ఎవరూ క్లెయిమ్ చేయని మొత్తం రూ.149 కోట్లు
- అందజేసేందుకు యంత్రాంగం చర్యలు

న్యూస్‌టుడే-కలెక్టరేట్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, చిత్రంలో ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, డీఆర్ఓ ఖాజావలి

అక్షరాలా రూ.149.05 కోట్లు..

ఎవరూ క్లెయిమ్ చేయకపోవడంతో బ్యాంకుల్లో పేరుకుపోయిన నగదు మొత్తమిది. కేవలం వ్యక్తిగత ఖాతాదారులకు చెందిన మొత్తమే రూ. 120 కోట్ల వరకు ఉంది. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును తిరిగి తీసుకోకపోవడంతో ఇలా భారీగా నిల్వలు పేరుకుపోయాయి. వీటిపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. కేంద్ర ఆర్థిక శాఖ 'మీ డబ్బు.. మీ హక్కు' పేరుతో ప్రచారం చేస్తున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పోస్టర్లు ఆవిష్కరించారు. ఖాతాల్లో ఉన్న నగదు నిల్వలను ఖాతాదారులకు అందించేందుకు ఆర్‌బీఐ సూచనల మేరకు యంత్రాంగం చర్యలు చేపడుతోంది.

జిల్లాలో వివిధ ఖాతాల్లో క్లెయిమ్ చేయకపోవడంతో ఏళ్ల తరబడి ఉన్న నగదు నిల్వలు..

డిపాజిట్ మోడల్	ఖాతాలు	రూ.కోట్లలో
వ్యక్తిగత	7,18,055	120.00
సంస్థలు	24,221	22.02
ప్రభుత్వ	6,672	7.03

వ్యక్తిగత ఖాతాల్లోనే అధికం

జిల్లాలో 40 బ్యాంకుల పరిధిలో 534 శాఖలున్నాయి. వీటన్నింటిలోనూ క్లెయిమ్‌లు చేయని ఖాతాలున్నట్టు తెలుస్తోంది. వ్యక్తిగత ఖాతాల్లోనే అధికంగా నగదు ఉన్నట్లుగా గుర్తించారు. ఖాతాదారులు ఆయా బ్యాంకులకు దరఖాస్తు చేసుకుంటే వారి ఖాతాల్లో ఉన్న సొమ్మును పొందటానికి అవకాశం ఉంటుందని ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి తెలిపారు.

గ్రామాల్లో ఆహ్లాద వాతావరణానికి ప్రాధాన్యం

వెంగళాయపాలెంలో చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, కమిషనర్ కృష్ణతేజ, తదితరులు

వెంగళాయపాలెం(కాకుమాను), కలెక్టరేట్: గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పేందుకు ప్రభుత్వ, ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. వాటర్ షెడ్ మహోత్సవ్‌లో భాగంగా అమృత్ సరోవర్ పథకం కింద ఆధునికీకరిస్తున్న వెంగళాయపాలెం ఊర చెరువును సోమవారం పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజతో కలసి పరిశీలించారు. రూ. 1.20 కోట్లతో చెరువుకు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ చెరువును మంగళవారం ఉదయం 9 గంటలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు పలువురు ప్రతినిధులు పరిశీలించనున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతి బసు, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. సోమవారం రాత్రికే కేంద్రమంత్రి చౌహాన్ గుంటూరు చేరుకున్నారు. మంగళవారం ఊర చెరువు పరిశీలించాక లయోలా పబ్లిక్ స్కూల్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

నగరంపాలెంలో వాహన సోదాలో ఎస్పీ వకుల్ జిందాల్, బస్టాండు సెంటర్లో..

అంతటా అప్రమత్తం

జిల్లావ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

గుంటూరు నేరవార్తలు, నెహ్రూనగర్, పట్నంబజారు, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో సోమవారం పేలుడు ఘటన నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రాత్రి జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ వద్ద జనం రద్దీ ఎక్కువగా ఉన్నచోట, ప్రధాన కూడళ్లలో విస్తృతస్థాయిలో సోదాలు చేశారు. వాహనాలను తనిఖీ చేశారు. నగరంపాలెంలోని ఎస్‌బీఐ కూడలిలో ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. అర్ధరాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. .

☛ గుంటూరు రైల్వేస్టేషన్‌లో డీఎస్పీ అక్కేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐలు అంజిబాబు, వీరయ్య సిబ్బందితో ప్రయాణికుల లగేజ్ బ్యాగ్‌లు తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలిపెట్టారు.

☛ తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో లాలాపేట, పాతగుంటూరు పోలీసులు పొన్నూరు రోడ్డు, బస్టాండ్ సెంటరు, ఎత్తురోడ్డు సెంటరు, పల్నాడు బస్టాండు సెంటర్లలో వాహనాలను సోదాలు చేశారు. పాతగుంటూరు, లాలాపేట సీఐలు వెంకటప్రసాద్, శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

జల సంరక్షణ వేదికగా.. గుంటూరు

ప్రారంభమైన జాతీయ సదస్సు

బృంద చర్చలో మాట్లాడుతున్న లాంఫాం శాస్త్రవేత్త డాక్టర్ సాంబయ్య

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: దేశంలో భూగర్భ జలాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాటర్ షెడ్ మహోత్సవానికి గుంటూరు వేదికగా నిలిచింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో డబ్ల్యూడీసీ-పీఎంకేఎస్‌వై-2.0 పథకాల అమలుపై జాతీయ స్థాయి సదస్సు గుంటూరులోని ఐటీసీ వెల్‌కమ్ హోటల్‌లో సోమవారం ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఉన్నతాధికారులు, నీటి వనరుల పెంపునకు కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. వాటర్‌షెడ్ పథకంలో భాగంగా గ్రామీణ గుంటూరు మండలం వెంగళాయపాలెంలోని 21 ఎకరాల్లోని ఊర చెరువును అభివృద్ధి చేస్తున్నారు. గుంటూరు కేంద్రంగా సదస్సు రెండు రోజులు నిర్వహిస్తుండడంతో జిల్లాలో నీటి వనరుల పెంపునకు స్ఫూర్తిగా నిలవనుంది.

☛ రాష్ట్ర రాజధాని అమరావతిని జిల్లాలో ఏర్పాటు చేయడంతో గుంటూరు కేంద్రంగా ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తన శాఖకు సంబంధించి సదస్సులు, కార్యక్రమాలను గుంటూరులో నిర్వహించేందుకు చొరవ తీసుకొన్నారు. స్థానికంగా గుంటూరు చరిత్ర, సంస్కృతిని పరిచయం చేస్తున్నారు. మొదటి రోజు సదస్సుకు పలు రాష్ట్రాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థానికంగా నీటి వనరుల పెంపునకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళలు కూడా హాజరవడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నిధులు ఖర్చు చేయడంలో వెనుకబడి ఉండడంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి భూవనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి ప్రశ్నించారు. ఆ రాష్ట్ర ప్రతినిధిగా హాజరైన ఎన్ఆర్ఐఎం ఎస్‌టీఈ డి.శ్యామల మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన రూ.22 కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.44 కోట్లు విడుదల చేస్తే నీటి వనరుల పెంపు కార్యక్రమాలు కొనసాగిస్తామని వివరించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం శాస్త్రవేత్త డాక్టర్ సాంబయ్య వర్సిటీ పరిధిలో నీటి సంరక్షణ ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. ఆంగ్రూ పరిధిలో చేస్తున్న కార్యక్రమాలను వివరించగా.. ఇతర రాష్ట్రాల అధికారులు మెచ్చుకున్నారు. మొదటి రోజు సమావేశాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హాజరుకాలేదు. మంగళవారం కూడా ఐటీసీ హోటల్‌లో జాతీయ సదస్సు కొనసాగనుంది.

కవిబ్రహ్మ జ్ఞాపకం..
పెంచేను విజ్ఞానం

తిక్కన కాంస్య విగ్రహం

కవిబ్రహ్మ తిక్కన 13వ శతాబ్దంలో గుంటూరులోని పాతగుంటూరు ప్రాంతంలో జన్మించారని, ఇక్కడే పెరిగి పెద్దయి నెల్లూరు మనుమసిద్ధి మహారాజు వద్ద మంత్రిగా ఉన్న కాలంలోనే మహాభారతాన్ని ఆంధ్రీకరించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఆయనకు గుర్తుగా చిన్నతనంలో తిక్కన నివసించిన పాతగుంటూరు ప్రాంతంలో 1911లో తిక్కన గ్రంథాలయాన్ని స్థాపించారు. వేలాది పుస్తకాలతో అప్పటి నుంచి ఇప్పటి వరకు నగరవాసులకు జ్ఞానాన్ని, కవిబ్రహ్మ జ్ఞాపకాలను అందిస్తోంది గ్రంథాలయం. ఇక్కడ ఆయనను స్మరించుకుంటూ.. పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని, ఆనందాన్ని పొందుతున్నారు పుస్తక ప్రియులు.

పుస్తక భాండాగారం

- ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

పట్టాభిపురం, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

వినిపిస్తాయంతే.. కనిపించవంతే..

గుంటూరు నగరంలో ఇదో విచిత్రం

గుంటూరు నగరంలో కొన్ని కూడళ్లు ఎప్పటి నుంచో ప్రాచుర్యంలో ఉన్నా.. కాలగమనంలో వస్తున్న మార్పుల్లో భాగంగా అవి కనుమరుగైనా అదే పేర్లతో ఇప్పటికీ పిలుస్తున్నారు. ప్రస్తుతం బస్సులు, ఆటోల్లో వెళ్తున్నప్పుడు ఆ కూడళ్ల పేర్లు వినిపిస్తున్నా.. అక్కడ వాటికి సంబంధించిన గుర్తులు మాత్రం కనిపించవు. ఇవేమిటో తెలుసుకొందామా..

హనుమయ్య కంపెనీ: స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ అంటే గుంటూరులో తెలియనివారుండరు అప్పట్లో. ఇక్కడ పొగాకు కొనుగోలు చేసి గ్రేడింగ్ చేసి ప్యాకింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేవారు. సుమారు 1000 మంది ఉపాధి పొందేవారు. చుట్టూ నివాస ప్రాంతాలు పెరగడంతో యాజమాన్యం కంపెనీని వేరే ప్రాంతానికి తరలించింది. ఇప్పటికీ ఈ ప్రాంతాన్ని హనుమయ్య కంపెనీ కూడలిగానే పిలుస్తున్నారు.

పెరుగు చెట్టు సెంటర్: స్తంభాలగరువులోనే కొన్నాళ్ల క్రితం ఒక భారీ చింత చెట్టు ఉండేది. దాని చుట్టూ ఉండే అరుగుపై స్తంభాలగరువుతో పాటు సమీపంలోని మల్లవరం, పలకలూరు, బండారుపల్లి, పేరేచర్ల తదితర ప్రాంతాల పాడి రైతులు పెరుగు, వెన్న, నెయ్యి, పాలు తెచ్చుకుని నగరవాసులకు విక్రయించేవారు. నిత్యం 500 లీటర్ల వరకు పెరుగు అమ్ముడయ్యేది. దీంతో ఈ ప్రాంతాన్ని పెరుగు చెట్టు సెంటర్‌గా పిలిచేవారు. రహదారి విస్తరణలో చెట్టును పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం ఆ చెట్టు కనిపించకున్నా ఆప్రాంతాన్ని పెరుగు చెట్టు కూడలిగా పిలుస్తుంటారు.

స్వామి థియేటర్ కూడలి: అప్పట్లో సినిమానే అతిపెద్ద వినోదం. గుంటూరు పశ్చిమలో గుజ్జనగుండ్ల నుంచి పట్టాభిపురం, గార్డెన్, విద్యానగర్, ఎస్వీఎన్ కాలనీ, ఏటీ అగ్రహారం తదితర ప్రాంతాలకు చేరువలో ఉండేది స్వామి థియేటర్. కొత్త సినిమా రిలీజ్ అయిందంటే ఇక్కడ సందడి ఉండేది. దీంతో ఆ ప్రాంతానికి స్వామిథియేటర్ కూడలిగా పేరొచ్చింది. వ్యాపార కారణాలతో మూసివేశారు. తర్వాత భవనాన్ని కూల్చివేయడంతో ఖాళీ స్థలమే ఉంది. అయినా స్వామి థియేటర్ సెంటర్ అని పిలుస్తున్నారు.

మంగా డీలక్స్: జీఎంసీ స్థలం లీజుకు తీసుకుని నిర్మించిన మంగా డీలక్స్ పలు కొత్త చిత్రాలతో నగరవాసులను అలరించింది. ఆ ప్రాంతానికి మంగా థియేటర్ కూడలిగా పిలిచేవారు. లీజు పూర్తి కావడంతో జీఎంసీ ఆ స్థలం స్వాధీనం చేసుకుని పూర్తిగా తొలగించింది. అయితే పేరు మాత్రం అలాగే ఉంది.

☛ త్వరలో ఇదే కోవలోకి జూట్‌మిట్లు సెంటర్, శంకర్‌విలాస్ కూడలి వచ్చే అవకాశముంది.

హైహై నాయకా.. వస్తోంది ఎన్నిక!

- ✦ జీఎంసీలో పనులకు భారీగా ప్రతిపాదనలు
- ✦ స్టాండింగ్ కౌన్సిల్‌లో రూ.66 కోట్లకు ఆమోదం

ఈనాడు - అమరావతి, నగరపాలక సంస్థ (గుంటూరు)

సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయి. త్వరలోనే ప్రస్తుత పాలకవర్గాల గడువు ముగియబోతోంది. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు చేపట్టేందుకు యంత్రాంగాలు ప్రయత్నిస్తున్నాయి. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే రూ.500 కోట్ల విలువైన పనులకు ఆమోద ముద్ర పడగా.. సోమవారంనాటి స్థాయీ సంఘ సమావేశంలో మరో రూ.66కోట్ల పనులను ఆమోదించారు.

జీఎంసీలో గత ఐదు నెలలుగా వివిధ పనుల ప్రతిపాదనలపై కదలిక వచ్చింది. గతంలో మంజూరైనా ఏళ్ల తరబడి పట్టాలెక్కనివాటిపై అధికారులు దృష్టి పెట్టారు. పురోగతి లేనివాటిని రద్దు చేసి.. కొత్తగా టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అలా వంద పనులను గుర్తించి సదరు గుత్తేదారులకు తాఖీదులు జారీ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నందున.. గతంలో మంజూరైన పనులను రద్దు చేస్తే ప్రజలకు సమాధానం చెప్పడం కష్టమవుతుందని గత కౌన్సిల్ సమావేశంలో కొంతమంది కార్పొరేటర్లు ప్రస్తావించారు. అదనంగా మరికొన్నింటిని మంజూరు చేయాలని కోరారు.

173 పనులకు పచ్చజెండా : సోమవారం నిర్వహించిన జీఎంసీ స్థాయీ సంఘ సమావేశంలో రూ.66 కోట్ల విలువైన 173 పనులకు పచ్చజెండా ఊపడం గమనార్హం. అత్యధికంగా సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రతిపాదనలున్నాయి. గతంలో రూ.500 కోట్ల విలువైన పనుల్లోనూ ఈ రెండు అంశాలకే ప్రాధాన్యం ఇచ్చారు. ఈసారి జీఎంసీలో పట్టు బిగించేందుకు అధికారపక్షం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో తాజా ప్రతిపాదనలు, ఆమోదాలు కీలకంగా మారాయి.

నీరే కారణమా?

ఈనాడు, అమరావతి: అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థుల అస్వస్థతకు తాగునీరు కూడా కారణమని తెలుస్తోంది. కలెక్టర్ నియమించిన ఆరుగురు సభ్యుల బృందం అన్ని కోణాల్లోనూ విచారణ పూర్తి చేసి.. వర్సిటీ ప్రాంగణం, మెస్‌ల నుంచి సేకరించిన నీరు, ఆహార నమూనాలను గుంటూరు, హైదరాబాద్‌లోని ప్రయోగశాలలకు పంపించిన సంగతి తెలిసిందే. వాటిలో కొన్నింటి ఫలితాలు సోమవారం అధికారులకు అందినట్టు సమాచారం. నీటిలో కాలుష్యం ఆనవాళ్లు గుర్తించినట్టు తెలిసింది. కొన్ని సోర్సుల్లో ఉండాల్సిన విలువలతో పోలిస్తే వ్యత్యాసం ఉన్నట్టు చెబుతున్నారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా వరద పోటెత్తడం, అన్ని జలవనరుల్లోనూ నీరు రంగు మారిన నేపథ్యంలో ఈ నివేదిక కీలకంగా మారింది. విద్యార్థులు సైతం తాగునీరు కలుషితమైందని అనేక చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.

జీజీహెచ్‌కు మూత్ర గండం

ఈనాడు - అమరావతి

డయాలసిస్ యూనిట్

గుంటూరు జీజీహెచ్‌లో నెఫ్రాలజిస్టుల కొరతతో కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలో ముగ్గురు సేవలందించగా.. కొంతకాలంగా ఒక్కరే అందుబాటులో ఉండడంతో రోగులకు ఇబ్బందికరంగా ఉంది. నిత్యం ఇక్కడికి దాదాపు 60 మంది వరకు రోగులు వస్తున్నారు. వారికి వెయిటింగ్ జాబితా ప్రకారం డయాలసిస్ చేస్తుంటారు. ఈ ప్రక్రియలో నెఫ్రాలజిస్టుల పాత్ర కీలకం. ఉన్న ముగ్గురిలో ఒకరు ఏడాది క్రితం బదిలీపై వెళ్లిపోయారు. మరొకరు ఇటీవల వెళ్లారు. అదే విజయవాడలో నలుగురు వైద్యులు అందుబాటులో ఉన్నారు.

నిర్వహణలో చిక్కులెన్నో.. : కిడ్నీ సంబంధిత బాధితుల సంఖ్య పెరుగుతుండడంతో జీజీహెచ్‌లోని డయాలసిస్ యూనిట్‌పై ఒత్తిడి పెరుగుతోంది. పాము కాటు, పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినవారిని సైతం ఇక్కడికే తీసుకొస్తున్నారు. ఈ కేసుల్లో చికిత్స అందించడానికి నెఫ్రాలజిస్టుల పాత్ర కీలకంగా ఉంటోంది.

రోగుల్లోనూ విముఖత: జీజీహెచ్‌లో డయాలసిస్ సరిగా జరగడం లేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. లచ్చన్నగుడిపూడికి చెందిన కిడ్నీ బాధితులు గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రుల్లోనే ఏళ్ల తరబడి చికిత్స చేయించుకుంటుండడమే దీనికి ఉదాహరణ. వీరు జీజీహెచ్‌కు ఎందుకు రావడం లేదో ఆరా తీయగా... అనేక సమస్యలు ప్రస్తావించారు. తురకపాలెం సహా మరికొన్ని గ్రామాల బాధితులదీ అదే మాట. ప్రజాప్రతినిధులు స్పందించి డయాలసిస్ యూనిట్ సమస్యలను పరిష్కరించి, పూర్తిస్థాయిలో వైద్యులుండేలా చూడాల్సిన అవసరం ఉంది. జీజీహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణతో 'ఈనాడు' మాట్లాడగా.. ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.

ఈకేవైసీ చేయించారా..!

ఐదేళ్లకోసారి రేషన్ కార్డుదారులు నవీకరించుకోవాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

రేషన్ కార్డుదారులు.. వారి వివరాలను ఐదేళ్లకోసారి నవీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే మొదటి నుంచే ఈకేవైసీ చేయించుకోవాలని సూచించిన ప్రభుత్వం నవీకరణకు చర్యలు చేపట్టింది. ఎక్కువ మంది ఈకేవైసీ చేయించుకున్నా ఇంకా కొంతమంది ముందుకు రాలేదు.

జిల్లాలో రేషన్‌కార్డులు	5,88,693
కార్డులోని కుటుంబ సభ్యుల సంఖ్య	16,69,681
ఈకేవైసీ పూర్తయినవారు	16,16,761
పెండింగ్	52,920

☛ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల లబ్ధి పొందాలంటే.. రేషన్ కార్డు కొలమానం. ఈ క్రమంలో కనీసం ఐదేళ్లకోసారి కార్డులోని సభ్యులంతా ఈకేవైసీ చేయించుకుని, వారి వివరాలను నవీకరించుకోవాలి. తద్వారా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తే వారికి అందుతాయి.

☛ కార్డులో చిన్నపిల్లలుంటే.. వారి వేలిముద్రలను నమోదు చేసుకోవాలి.

☛ సభ్యులు ఎవరైనా చనిపోతే.. వారి పేర్లు తొలగించడం తప్పనిసరి.

☛ ఈకేవైసీ పూర్తయితేనే పథకాలు ఎంతమందికి అందించాలో తెలుస్తోంది. దీని ప్రకారమే ఇండెంట్ పెడతారు.

☛ ఈకేవైసీతో వివరాలను ఆన్‌లైన్‌లో నవీకరిస్తే.. పథకాల అమలులో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు ఉండవు.

☛ ప్రభుత్వం నేరుగా చెప్పకున్నా ఈకేవైసీ చేయించుకోకపోతే భవిష్యత్తులో రేషన్ కార్డు నిలుపుదల చేసే అవకాశాలున్నాయంటున్నారు.

☛ చేయించకపోతే భవిష్యత్తులో పథకాలు నిలిచే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

కేవీల ఏర్పాటు.. కదలని అడుగు

ఒక్కదానికే స్థలం కేటాయింపు

ఈనాడు - అమరావతి

కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటు ముందుకు కదలడం లేదు. కేంద్రం.. అవసరమైన అనుమతులు, నిధులు ఇచ్చినా.. రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నా.. క్షేత్రస్థాయిలో వేగం కానరావడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెండేళ్లలో మూడు మంజూరైతే కేవలం ఒక్కదానికే స్థలం ఖరారైంది. ఉన్నతస్థాయి విద్యా ప్రమాణాలు, చక్కని బోధన అందించే కేంద్రీయ విద్యాలయాలు ఉమ్మడి రాష్ట్రంలో 35 వరకు ఉన్నాయి. ఇందులో ఉమ్మడి జిల్లాలో ఉన్నవి 5.

☛ 2024లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని తాళ్లపల్లి, నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్లలో, ఈ ఏడాది గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం శాఖమూరు వద్ద ఒక విద్యాలయం ఏర్పాటుకు కేంద్రం అనుమతులిచ్చింది.

☛ పల్నాడు కలెక్టర్‌గా కృతికా శుక్లా బాధ్యతలు తీసుకున్నాక తర్జనభర్జనల అనంతరం తాళ్లపల్లి విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక, శాశ్వత భవనాల తంతు కొలిక్కి వచ్చింది. మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల వెనుక వైపు శాశ్వత భవన నిర్మాణానికి 4.56 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. స్థానిక రైల్వేస్టేషన్‌కు 2 కిలోమీటర్ల దూరంలోనే దీన్ని నెలకొల్పనున్నారు. తాత్కాలిక తరగతుల నిర్వహణకు మాచర్లలోని పీడబ్ల్యూడీ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల భవనాల్లో 13 గదులను కేటాయించారు.

☛ పల్నాడు జిల్లాలో రెండుచోట్ల 12 ఎకరాలకుపై స్థలాన్ని పరిశీలించిన అధికారులు మట్టి పరీక్షలు నిర్వహించగా నిర్మాణానికి అనువుగా లేవని ఫలితాలొచ్చాయి. నరసరావుపేట మండలం కేసానుపల్లి సమీపంలో స్థలం చూసినా.. అది చిలకలూరిపేట కేంద్రీయ విద్యాలయానికి దగ్గరగా ఉండడంతో వద్దనుకున్నారు.

☛ మిగిలిన రెండింటికీ అవసరమైన స్థలాలు, తాత్కాలికంగా తరగతుల నిర్వహణకు అనువైన భవనాల గుర్తింపు యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: వచ్చే మార్చిలో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 13 నుంచి 25 లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో రేణుక ఒక ప్రకటనలో కోరారు. రూ.50 అపరాధ రుసుముతో ఈ నెల 26 నుంచి డిసెంబరు 3 వరకు; రూ.200 అపరాధ రుసుముతో డిసెంబరు 4 నుంచి 10 వరకు; రూ.500 అపరాధ రుసుముతో డిసెంబరు 11 నుంచి 15 వరకు చెల్లించవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు.. పాఠశాల లాగిన్ ద్వారా https:///bse.ap.gov.in. వెబ్‌సైట్‌లో పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

(c) eenadu

అర్జీదారుల సంతృప్తి స్థాయి మెరుగుపడాలి

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అర్జీదారుల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 261 అర్జీలు నమోదయ్యాయి. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ప్రజల నుంచి వినతులు స్వీకరించి ఆయా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా విచారించి పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ప్రత్యేక ఉప కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలకు హెచ్ఆర్ పాలసీ అమలేదీ?

వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఒప్పంద రెండో ఏఎన్ఎంల సంఘం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలకు హెచ్ఆర్ పాలసీ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుకూలంగా ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. క్షేత్ర స్థాయిలో ఉండే ఏఎన్ఎంలను ఎఫ్ఆర్ఎస్ యాప్ నుంచి మినహాయించాలన్నారు. సంఘ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.సంధ్యారాణి, అధ్యక్షురాలు లింగమ్మ, బి.పరిమళ, సుజాత, రోజారాణి, చిన్నకోటమ్మ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ప్రదర్శన

పంచాయతీలో అక్రమాలపై విచారించండి

తాడికొండ మండలం లాం గ్రామ పంచాయతీలో అవకతవకలపై విచారించి నిందితులను శిక్షించాలని షేక్ నసీబ్‌మియా పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గ్రామంలో అధికారులు ఒకే పనికి రెండు బిల్లులు పెట్టుకుని పంచాయతీ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పంచాయతీ కార్యకలాపాల్లో ఓ ప్రైవేటు వ్యక్తి అజమాయిషీ ఎక్కువైందని, నియంత్రించాలన్నారు.

ఇంటి స్థలం పొలంగా మార్చి ఆక్రమణకు యత్నం

ఏళ్ల కిందట ఇల్లు వేసుకుని నివసిస్తున్న స్థలాన్ని వ్యవసాయ భూమిగా అధికారులు ఆన్‌లైన్‌లో మార్పులు చేసి.. ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నవారికి పెదకాకాని రెవెన్యూ అధికారులు అండగా ఉన్నారని తక్కెళ్లపాడుకు చెందిన కె.స్వర్ణకుమారి వాపోయారు. 2008 నుంచి ఇల్లుగా ఉంటే.. ఇప్పుడు అడంగల్‌లో వ్యవసాయ భూమిగా ఉందంటున్నారని, న్యాయం చేయాలని ఆమె కోరారు.

గుంటూరు సాహితీ సమాఖ్య ఉగాది పురస్కార సభలో ప్రసంగిస్తున్న అందెశ్రీ (పాతచిత్రం)

మూగబోయిన జనగళం

అందెశ్రీకి సాహితీప్రియుల ఘన నివాళి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మానవతకు భాష్యం చెప్పి.. సమాజానికి తన కవిత్వం ద్వారా దిశానిర్దేశం చేసిన సుప్రసిద్ధ కవి, గాయకుడు అందెశ్రీ అకాల మరణాన్ని ఉభయ రాష్ట్రాల సాహితీప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారు. స్నేహానికి విలువనిస్తూ.. మానవీయ అంశాలపై కవిత్వం రాస్తూ అందెశ్రీ అందరితోనూ కలివిడిగా ఉండేవారు. అన్ని వర్గాల సాహిత్యాభిమానులకు ఆనందాన్నిచ్చే కవిత్వం పంచారాయన. సంప్రదాయ ధోరణిలోని కవిత్వమైనా.. వామపక్ష భావజాల కవిత్వమైనా.. సమాజానికి ఏం కావాలో.. ఎంత వరకు కావాలో.. అంతే కొలతగా మంచి తనాన్నిచ్చిన మహామనిషి. ఆయన రాసిన ఒక్క 'మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు' అనే పాటలో మానవత్వపు విలువలను అక్షరబద్ధం చేసి అకాలంగా ఆయనే మాయమైపోయాడంటూ నగర సాహితీలోకం సోమవారం కంటతడి పెట్టింది. ఆయనకు ఇక్కడ ఎంతో మంది ఆత్మీయులున్నారు. వారంతా దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఎప్పుడు ఈ ప్రాంతానికి వచ్చినా గుంటూరు సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్వీఎస్ లక్ష్మీనారాయణను కలిసి ఆయన ఇంట ఆతిథ్యం స్వీకరించక మానరు. సాహితీ సమాఖ్య 2008లో సర్వధారి నామ ఉగాది పురస్కారాన్నిచ్చి సత్కరించింది. ఇక్కడున్న ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ తదితర సభ్యులు, మిత్రులతో ఆయనదొక నిరంతర కవిత్వానుబంధం.

దుఃఖం ఆగడం లేదు: ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సాహితీ సమాఖ్య

ఆంధ్ర సాహిత్యం, సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక అంశాలపై ఎంతో లోతైన అవగాహన ఉందాయనకు. అంతటి మనీషి కనుమరుగయ్యాడంటే దుఃఖం ఆగడం లేదు. నాలుగు రోజులకోసారైనా.. ఆయనో, నేనో ఫోన్‌లో మాట్లాడుకోవడం పరిపాటి.

ప్రాంగణ ఎంపికల్లో ఆర్వీఆర్‌జేసీ విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

చౌడవరం (కాకుమాను), న్యూస్‌టుడే: చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 114 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను అభినందించారు. ప్రముఖ ఆటోమొబైల్ భాగాల తయారీ సంస్థ 'డెల్ఫీ టీవీఎస్' కంపెనీలో ఉద్యోగాలు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. వారందరికి ఆకర్షణీయమైన జీతంతో పాటు ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ. 18 వేలు చొప్పున ఇస్తారని చెప్పారు. నూతన ఆవిష్కరణలే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 62 మంది ఈసీఈ విద్యార్థులు, 33 మంది ఈఈఈ, 19 మంది మెకానికల్ విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు మురళీ మోహన్, జగదీష్, ట్రెజరర్ కృష్ణప్రసాద్, డైరెక్టర్లు రవీంద్ర, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి స్వాగతం

శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వాటర్ షెడ్ మహోత్సవంలో పాల్గొనేందుకు గుంటూరు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వాగతం పలికారు. విజయవాడ విమానాశ్రయంలో సోమవారం రాత్రి దిగిన కేంద్ర మంత్రి చౌహాన్‌కు పెమ్మసానితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో కేంద్ర మంత్రి గుంటూరులోని ఐటీసీ హోటల్‌కు చేరుకున్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతించారు. శివరాజ్‌సింగ్‌కు భాజపా నాయకులు కూడా స్వాగతం పలికారు.

ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణ

మాట్లాడుతున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వేదికపై డీపీఎం రాజకుమారి, డీఏవో గోపీచంద్ తదితరులు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్రంలో ఆదరణ పెరుగుతుందని 'రైతు నేస్తం' ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని ఆ సంస్థ ఆవరణలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంలో అవలంబించే 9 సార్వత్రిక సూత్రాలు, మెలకువలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజకుమారి, డీఏవో గోపీచంద్ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రాధాన్యాన్ని ప్రసంగించారు.

కొనసాగుతున్న ఎయిమ్స్ కార్మికుల నిరసన

మంగళగిరి, న్యూస్‌టుడే: ఎయిమ్స్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన నిరసన ఏడో రోజుకు చేరింది. హైదరాబాద్ లేబర్ కోర్టు కార్మికుల బకాయిలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ బకాయిలు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. సోమవారం ఆయన కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. గతంలో పని చేసిన సెక్యూరిటీ గార్డులు, వర్కర్లకు రూ. 69 లక్షల బకాయిలు చెల్లించాలని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వేముల దుర్గారావు, కాజ వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు బుజ్జిబాబు, రవి, సతీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రి పూర్తి చేస్తాం

పనులు పరిశీలిస్తున్న ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ శ్రీనివాసరావు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ చొరవతో రూపుదిద్దుకుంటున్న చినకాకాని వద్ద వంద పడకల వైద్యశాలను వైద్య ఆరోగ్యశాఖ ఏడాదిలోపు పూర్తి చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్న నిర్మాణం కొనసాగిస్తున్నట్లు ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం వైద్యశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ ప్రజలకు అధిక మాట ప్రకారం మంత్రి లోకేశ్ నేతృత్వంలో వైద్యశాలను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనులు వేగంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రైఫిల్ షూటింగ్‌లో సత్తా

నగరపాలక సంస్థ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులో నిర్వహించిన అండర్- 17 రైఫిల్ షూటింగ్‌లో నగరానికి చెందిన పులివర్తి కార్తికేయ విశిష్ట ప్రతిభ కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. డిసెంబరులో భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు కార్తికేయ చెప్పింది.

ధర్మం గెలిచింది : ఎమ్మెల్యే ధూళిపాళ్ల

❖ పెదకాకాని ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, పక్కన మురళీకృష్ణ, మోహన్, శ్రీనివాసరావు

పెదకాకాని, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో అధికారం అండగా ఆరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతి, బెదిరింపులకు పాల్పడిన పెదకాకాని ఎంపీపీ తుమ్మలపల్లి శ్రీనివాసరావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఎంపీటీసీలు నెగ్గించి ధర్మాన్ని గెలిపించారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ పదవిని, నియంతృత్వ ధోరణితోనే తేదేపా, వైకాపాలకు చెందిన ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు చెప్పారు. మండలంలో వైఎస్సార్ జలకళలో బోర్ల వద్ద గుత్తేదారుకు అధిక మొత్తంలో కమీషన్లు అడగడంతో అతను పని వదిలేసినట్లు చెప్పారు. దీంతో ఉప్పలపాడు వైకాపా నాయకుడి భార్య పేరుపై 8 కంపెనీ పెట్టి ఈ టెండరు తీసుకుని నిబంధనలు పాటించకుండా బోర్లు తవ్వి అవినీతికి పాల్పడలేదా అని ప్రశ్నించారు. దీన్ని నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. అనుమతులు లేకుండా దళితుల భూ వివాదం హైకోర్టులో ఉంటే ఐదువందలకు పైచిలుకు ఇళ్ల స్థలాలు ఇప్పటి ఎమ్మెల్యే రోశయ్య బినామీలకు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయడంలో అతని హస్తం ఉన్నట్లు చెప్పారు. ఆటో నగర్‌లో జరిగిన ఎన్నికల ఓటు లెక్కింపులో గోడ కూలిని సమయంలో తెదేపాకు చెందిన అభ్యర్థి 10 ఓట్ల మెజారిటీతో గెలిస్తే కరెంటు తీయించి అధికారులను బెదిరించి, వైకాపా సానుభూతిపరుడిని గెలిపించారని ఆరోపించారు. బలంగా ఉన్నందుకే ఎంపీటీసీలు అవిశ్వాసం పెడితే దానికి పార్టీల రంగు పులమడం దారుణమన్నారు. వైకాపా హయాంలో ఎంపీడీవో అధికారులపై దాడులకు పాల్పడి గ్రామాలను గుప్పెట్లో పెట్టుకున్నారు. ఆత్రంగా పక్షంలోని వ్యక్తిగత అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో టీడీపీ వైద్య కళాశాల హోదా పెండింగులో ఉంది. పెదకాకాని ఎంపీపీ పదవి టీడీపీ వ్యక్తికే వస్తుందని స్పష్టం చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు పరిచేటి మురళీకృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మోహన్, ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, డ్రెస్డ్ విత్ స్కిన్ - 196, విత్ అవుట్ స్కిన్ - 223. స్నేహ/ విజయ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106, రిటైల్ ధర 133, విత్ స్కిన్ - 193, విత్ అవుట్ స్కిన్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లైవ్ ధర - 121, 129, 140, విత్ స్కిన్ - 228, విత్ అవుట్ స్కిన్ - 238.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర: గుడ్డు ఫారం వద్ద 100 గుడ్లు రూ. 600 (చిల్లరగా రూ.6).

సిట్ నివేదికపై సమాధానం చెప్పగలరా?

మాట్లాడుతున్న మన్నవ మోహనకృష్ణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'తిరుమల లడ్డూలో వాడిన కల్తీ నెయ్యి వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. ఆ నాటి తితిదే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారని విచారణలో తేటతెల్లమైంది. సిట్ నివేదికపై సమాధానం చెప్పే ధైర్యం వైకాపా నేతలకు ఉందా?'.. అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సవాల్ విసిరారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నా కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇవ్వడం దుర్మార్గం. 2019-24 మధ్య భోలే బాబా ఆర్గానిక్ డెయిరీ 68 లక్షల కేజీల నెయ్యి సరఫరా చేసింది. ఈ సంస్థ పాలు, వెన్న ఎక్కడ నుంచి సేకరించలేదని విషయం విచారణలో తేలింది. అసలు పాలు, వెన్న లేకుండా నెయ్యి సరఫరా చేయడం వింతగా ఉంది. పవిత్రమైన తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేయడం మహా పాపం. కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైకాపా నేతలు సిగ్గు లేకుండా సమర్థించుకుంటున్నారు. వై.వి.సుబ్బారెడ్డికి పెద్ద ఎత్తున కమీషన్లు ముట్టడం వల్లే కాంట్రాక్టును కొనసాగించారు. సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే బ్యాంకు ఖాతా లావాదేవీల వివరాలు ఇవ్వమని సిట్ అధికారులు అడిగితే కోర్టుకు ఎందుకు వెళ్లారు. తప్పుడు పనులు చేసిన వారికి శిక్ష తప్పదు'.. అని ఆయన హెచ్చరించారు.

యూకో బ్యాంక్ మిడ్ కార్పొరేట్ బ్రాంచి, 9/1, అరండల్‌పేట, గుంటూరు -522002. ఫోన్ : 9230500223, E-mail : guntur@ucobank.co.in

సవరణ

ది. 09-11-2025న ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన ఈ- వేలము విక్రయ ప్రకటనలో కొన్ని విషయములు తప్పుగా ప్రచురించడమైనది. సదరు తప్పును క్రింది విధంగా చదువుకొనగలరు.
1) ఋణగ్రహీత : మెస్సర్స్ ఫ్యావరేట్ ఎంటర్‌ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి రిజర్వుధర : రూ.1,62,56,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఆరు వేల రూపాయలు మాత్రమే)కు బదులుగా రిజర్వుధర : రూ.1,62,55,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఐదు వేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
2) ఋణగ్రహీత : మెస్సర్స్ మోక్ష అమృత ఎంటర్‌ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
3) ఋణగ్రహీత : మెస్సర్స్ మిట్టపల్లి రమేష్‌బాబు యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బయానా : రూ.74,40,000/- (అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల ఏడు వందల రూపాయలు మాత్రమే) కు బదులుగా రూ.74,40,000/-(అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
4) ఋణగ్రహీత : మెస్సర్స్ వెంకటేశ్వర కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
5) ఋణగ్రహీత : మెస్సర్స్ ఎవిఎన్ఆర్‌కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని మరియు వేలం ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో బదులుగా వేలం ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అని, నోటీసు తేది : 08-11-2025 కు బదులుగా నోటీసు తేది : 07-11-2025 అని చదువుకొనగలరు. మిగిలిన నియమనిబంధనలతో ఎటువంటి మార్పులేదు.
ప్రదేశం : గుంటూరు, తేది : 07-11-2025 సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

కారు బీభత్సం

❖ టైరు పేలి రెండు బైక్‌లను ఢీకొన్న వైనం ❖ ఇద్దరికి తీవ్ర గాయాలు

108 వాహనంలో క్షతగాత్రుల తరలింపు

మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: దుగ్గిరాల మండలం మోరంపూడి వద్ద కారు టైరు పేలి రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి నుంచి తెనాలి వెళుతున్న కారు మోరంపూడి వద్దకు రాగానే ముందు టైరు పేలి అదుపుతప్పింది. కారు నడుపుతున్న మహిళ ప్రయత్నించినా వాహనం ఆగలేదు. పూర్తిగా కుడివైపునకు వచ్చేసి మంగళగిరి వెళుతున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. ఒక వాహనంపై అమ్మతూరుకు చెందిన బధిర దంపతులు శిరీష, ఆమె భర్త వెళుతున్నారు. ప్రమాదంలో శిరీష కాలికి తీవ్ర గాయం కాగా.. ఆమె భర్తకు స్వల్పగాయాలు అయ్యాయి. మరో వాహనంపై వెళుతున్న బేతపూడికి చెందిన కర్నాటి సేవా ట్రస్ట్ కుటుంబ వివరించారు. బాధితులు దుగ్గిరాల 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారు అక్కడ చికిత్స పొందుతున్నారు.

పిల్లల డబ్బు ఇవ్వడం లేదని ఫిర్యాదు

కల్లూరి నాగేశ్వరి, ఆమె కుమార్తె లావణ్య

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బ్యాంకులో దాచుకున్న డబ్బును తన బావ తీసేసుకుని ఇవ్వడం లేదని, అడుగుతుంటే దాడి చేశాడంటూ ప్రత్తిపాడుకు చెందిన కల్లూరి నాగేశ్వరి తన కుమార్తెతో కలిసి సోమవారం ఎస్పీ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో పుట్టింటివారు చెరో రూ.50 వేల చొప్పున ఇచ్చారన్నారు. మేనమామ వసంతరావును నామినీగా పెట్టి పెద్దపాప పేరుతో చైతన్య గోదావరి బ్యాంకులో రూ.50 వేలు జమ చేశామన్నారు. మరో రూ.50 వేలను తన పేరుమీద బ్యాంకులో వేస్తానని, పిల్లల డబ్బుకు తనది హామీ అని బావ నమ్మించి అదే బ్యాంకులో ఆయన పేరుమీద డిపాజిట్ చేశారని చెప్పారు. ఆ డబ్బును అతను తీసేసుకుని సొంతానికి వాడుకున్నారని తెలిపారు. ఇవ్వమని అడిగితే కొట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. జగనన్న కాలనీలోని ఇంటి స్థలం పట్టాలు, పిల్లల ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు అతని వద్దే ఉంచుకుని ఇవ్వడంలేదని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
MSME బ్రాంచ్-21228, 3/265, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్‌వియస్ రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ : 524002
అధీకృత అధికారి వివరములు : శ్రీ కుంచి అమర్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. : 99498 65463

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చర & స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ పవన్ ఆటోమోటివ్స్ మరియు లాజిస్టిక్స్, 1. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి : ఎం.వెంకటేష్, 2. ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జిపిఎ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి : ఎం.వసంత కుమార్, రిజిష్టర్డు కమ్ బిజినెస్ అడ్రస్: ఆర్.యస్.నెం.346-బి, 346-సి, 347-బి, కాకుటూరు గ్రామం, వెంకటాచలం మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ కోడ్-524001. హామీదారు/లు: 1. శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి: ఎం.వెంకటేష్, ఫ్లాట్ నెం.101, అస్సెంట్ అపార్ట్‌మెంట్స్, కాపూరి హిల్స్, కాకతీయ హిల్స్, మాదాపూర్, తెలంగాణ. పిన్ కోడ్-500081. 2. శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జిపిఎ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి: ఎమ్.వసంత కుమార్, డోర్ నెం.1-98-9-12/ఎ1, ఫ్లాట్ నెం.402, జూబ్లీ సైబర్ గ్రాండ్, మాధాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500081
A/c. No/s. 41462469801 (Cash Credit), 41462508739 (Term Loan), and 42649761557 (EDFS)

డిమాండు నోటీసు తేది: తేది.16.05.2025 — డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2025 నాటికి రూ.5,16,09,015/- + తేది.17.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (తదుపరి జమలు ఉన్నచో తేదివేయబడును)

స్థిరాస్తి వివరములు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పండరీపురం ఏరియా, గుంటూరు గ్రామంలోని డోర్ నెం.30, మున్సిపల్ పాత వార్డు నెం.2, క్రొత్త వార్డు నెం.5, బ్లాకు నెం.1, టి.యస్.నెం.23/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.5-16117 చ.అ.లలోని 447 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి డోర్ నెం.5-78-31/2, అసెస్‌మెంట్ నెం.1021018076 లతో గల ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు). హద్దులు: తూర్పు: రాపూరి శ్రీనివాసాయి గణపల్ల గారికి చెందిన ఆస్తి-75 అడుగులు, పడమర: దేసిరాజు సాంబశివరావు గారికి చెందిన స్థలము-75 అడుగులు, ఉత్తరం: పులిపాక శేషమ్మ గారికి చెందిన గోడ ఆస్తి-63 అడుగులు, దక్షిణం : 24 అడుగులు వెడల్పు రోడ్డు-51-6 అడుగులు.
ఈ హద్దుల మధ్య 477 చ.గ.లు (లేదా) 411-65 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు), సదరు ఆస్తి డాక్యుమెంట్ నెం.9227/2022, తేది.22-07-2022. ప్రకారం శ్రీమతి గాయత్రి, తండ్రి ఎమ్.వెంకటేశ్ గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.3,26,00,000/- ధరావత్తు : రూ.32,60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేది : 12-12-2025 సమయం : మ॥ 03.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.11-11-2025 నుండి 11-12-2025, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరముల కొరకు 1) శ్రీమతి వి.సత్యలక్ష్మి, మేనేజర్, మొబైల్ నెం. : 89778 31648, 2) శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336
తేది : 10-11-2025, ప్రదేశం: నెల్లూరు — సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఔట్లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్లు క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

అనధికార లేఔట్లపై సీఆర్డీఏ కొరడా

లాం వద్ద అనధికార లేఔట్‌ను తొలగిస్తున్న అధికారులు

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	44,605
అమ్మకాలు:	42,823
నిల్వలు:	8,346

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-16,200
నంబర్ 5	10,000-14,300
273	10,500-14,200
341	10,000-16,800

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,700
దేవనూరు డీలక్స్	10,000-15,700
ఆర్మూర్	10,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,000
నంబర్ 5	10,000-14,600
341	10,000-17,000
4884	11,000-14,500
సూపర్ 10	11,000-13,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,000-16,500
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,300-8,800

\- న్యూస్‌టుడే, మిర్చియార్డు

గల్లంతైన యువకుల్లో ఒకరి మృతదేహం గుర్తింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం రాయపూడి సమీపంలోని కృష్ణానదిలో ఆదివారం స్నానం చేయటానికి దిగి గల్లంతైన యువకుల్లో బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన పవన్ (24) మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. తుళ్లూరు పోలీసు, రెవెన్యూ విభాగాల సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్ బృందం నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన దినేష్ (23) ఆచూకీ తెలియాల్సి ఉంది. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Gadde. Madhu Sudhana Rao S/o Gadde Prabhakara rao R/o. Guntur (Pattabi Puram) have lost my Passport No: A3608406 while Going to get Xerox (Passport) at Krishna Nagar main Road. If Found Pls Call: 91776 91237.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No:6-11-39, 1st Floor Backside Office/Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

ఆర్మీ శ్రీను బ్యాటరీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన హెల్పర్స్ (5) మరియు సేల్‌పర్సన్స్ (5) కావలెను. ✆ 62814 94701, 73820 30370.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST & TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

గుంటూరులోని శానిటరీషాపులో కంప్యూటర్ బిల్స్‌చేయుటకు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) కావలెను. వ|| 30సం||లోపు, జీ||12k-15k. ✆ 9493656892.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్: 94907 06437.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

మంగళగిరిలో ఈ నెల 9న నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా తైక్వాండో పోటీల్లో తమ విద్యార్థులు చరణ్‌తేజ్, యశ్వంత్‌కుమార్, రుషిల్, రుషికేష్‌లు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెనాలి యూనిట్ తైక్వాండో అకాడమీ గురువు నాగరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

20 అర్జీల స్వీకరణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ అంశాలపై 20 అర్జీలు వచ్చాయని సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. అర్జీదారులతో మాట్లాడి ప్రతి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఏడు అర్జీలు స్వీకరించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:	1200
అత్యల్పం:	800
సగటు:	1000

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ గాంధీ ఇర్విన్ పార్కు వెంబడి చెట్లకొమ్మలు, ఇతర వ్యర్థాలు చాలా రోజులుగా పడి ఉన్నాయి. - స్థానికులు, పార్కు రోడ్డు ✔ సత్వరం తొలగిస్తాం. ? తెనాలి పట్టణ నాలుగు వరుసల రోడ్డులో విభాగిని మధ్య ఉన్న ప్రధాన దీపాలు వెలగడం లేదు. - అప్పారావు, మున్సిఫ్, తెనాలి ✔ వెంటనే మరమ్మతులు చేయిస్తాం. - రామలక్ష్మణనాయుడు, మున్సిపల్ కమిషనర్ ? పొన్నూరు పట్టణ పరిధిలోని 25వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. - షేక్ జానీ, 25వ వార్డు ✔ పాడైపోయిన వీధి దీపానికి మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, సహాయ ఇంజినీరు ? పొన్నూరు పట్టణ పరిధిలోని 20వ వార్డు శివారులో చెత్త పేరుకుంది. - నాగబాబు, 20వ వార్డు ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి.

స్పందనకు వందనం

★ తెనాలి పట్టణ రామలింగేశ్వరపేటలో విద్యుత్తు తీగలను చెట్లకొమ్మలు చుట్టేయడంతో తరచూ విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. చెట్లకొమ్మలను తొలగించి సమస్య పరిష్కరించారు. ★ పొన్నూరు పట్టణ పరిధి 18వ వార్డులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో వ్యర్థాలను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్, పొన్నూరు

అందుబాటులో ఉంటాం.. సమస్యలు పరిష్కరిస్తాం..

ఈనాడు ఫోన్ ఇన్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఈనాడు మీతోడు

సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నపూర్ణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

ఆసుపత్రుల భవనాలు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తేందుకు.. వైద్యులు, సిబ్బంది కొరత తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెనాలి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఈదరగుంట అన్నపూర్ణ తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. డివిజన్ పరిధిలోని ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.

ప్రశ్న: పట్టణ, గ్రామాల పరిధిలోని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ భవనాలను సకాలంలో గుత్తేదారులు పూర్తి చేసి అప్పగించక తాత్కాలిక భవనాల్లో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. - శ్రీనివాసరావు సీబీఎన్ కాలనీ, సురేష్ శేకూరు

సమాధానం: రెండు యూపీహెచ్‌సీ భవనాల నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడును కోరాం. దుగ్గిరాలకు కొత్త భవనం మంజూరైంది. వేజండ్లలో భవనం తుది పనులు పూర్తి చేసి అప్పగించాల్సి ఉంది.

? తెనాలి ప్రాంతంలో కారణాలు చెప్పకుండా టీటీ ఇంజెక్షన్లు వేయడం లేదు. రోగికి బీపీ చూడటం లేదు. లేదని వారికి ఇంటికి మందులు ఇప్పించాలి. - చంద్రశేఖర్ సంగంజాగర్లమూడి, మల్లేశ్వరరావు మారీసుపేట, మోహనరావు బుర్రిపాలెం

✔ వైద్యులు, సిబ్బందిని విచారించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం.

? కాన్పు జరిగిందని, బిడ్డ పుట్టడని ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన ధ్రువపత్రాలు వేస్తేయగా ఉన్నాయని మున్సిపల్ ఆరోగ్య విభాగ అధికారులు తిరస్కరించారు. దీంతో దరఖాస్తు చెల్లించని చలానా రుసుము వృథా అయింది. ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులందరూ ఒకేరకంగా ధ్రువపత్రం ఇచ్చేలా మార్గదర్శకాలు ఇవ్వండి. - శ్రీనివాసరావు, బుర్రిపాలెం

✔ మున్సిపల్ ఎంహెచ్‌వోతో మాట్లాడి సమస్య పరిష్కారం చూపుతాం.

? దంత వైద్యుడు పరికరాలు లేవని పంటి నొప్పి బాధితుడికి పన్ను తీయడం లేదు. - బ్రహ్మం, సంగంజాగర్లమూడి

✔ పరికరాలు సమకూర్చలేదు. సమీపంలోని జిల్లా ఆసుపత్రికి వెళితే పరీక్షించి అవసరమైతే తొలగిస్తారు.

? వేజండ్ల, మున్నంగి పీహెచ్‌సీల్లో ఒక్కో వైద్యుడే ఉన్నారు. ఈ ప్రభావం సంచార చికిత్సపై పడింది. - మహేష్, వేజండ్ల

✔ వీటిలోని వైద్యులను, డాక్టర్లు లేని యూపీహెచ్‌సీల్లో తాత్కాలికంగా సర్దుబాటు చేశాం. త్వరలో ప్రభుత్వం వైద్యుల ఖాళీలు భర్తీ చేయనుంది.

? జిల్లా ఆసుపత్రి అత్యవసర కేంద్రంలో రాత్రి వేళల్లో వైద్యులు ఉండకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రికి వెళ్లిన పేద రోగులను సొంత ఆసుపత్రికి రావాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచిస్తున్నారు. - కరీమ్, తెనాలి

✔ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి దృష్టికి సమస్య తీసుకెళ్తాం.

జగన్మాతను దర్శించుకున్న మంత్రి నాదెండ్ల

మంత్రి మనోహర్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా రవికాంత్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా తెనాలికి చెందిన బండారు రవికాంత్ నియమితులయ్యారు. జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉన్న రవికాంత్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. ఫిజియోథెరపిస్ట్ అయిన రవికాంత్.. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎన్నికలకు ముందు నిర్వహించిన వారాహి యాత్రలో ఉన్న వైద్యుల బృందంలో సభ్యునిగా ఉన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోండి

అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో నూతనంగా చేరిన పీజీ విద్యార్థులకు గ్రంథాలయంపై సోమవారం అవగాహన కల్పించారు. గ్రంథాలయంలో ఉన్న సౌకర్యాలను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలను ఆచార్య వెంకట్రావు విద్యార్థులకు వివరించారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని.. వాటిని నిత్యం అధ్యయనం చేయాలన్నారు. అపుడే విజయాన్ని సాధిస్తారని చెప్పారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారానే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని చెప్పారు. విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని.. పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్ఫూర్తితో పుస్తకపఠనం ద్వారా జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంసీబీపీ స్కిల్ సెంటర్ సందర్శన

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం పెదపరిమిలోని ముప్వ చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం, వృద్ధాశ్రమం (ఎంసీబీపీ)ను ఏఎన్‌యూలోని సోషియాలజీ, సోషల్‌వర్క్ విద్యార్థులు సోమవారం సందర్శించారు. అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా ఈ యాత్ర చేపట్టినట్లు విభాగాధిపతి ఆచార్య త్రిమూర్తిరావు చెప్పారు. యాత్రలో భాగంగా ట్రస్ట్ కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధిలో భాగంగా నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వారికి అందుతున్న సేవలు, సౌకర్యాలు, ఇతర వివరాలను విద్యార్థులు సేకరించారు. అధ్యాపకులు ధనలక్ష్మి, రాజశేఖర్, రాజ్‌కుమార్, ట్రస్ట్ అధికారులు సూర్యనారాయణ, శివకృష్ణ, పరిశోధకులు చరణ్‌గుప్తా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన యాత్రలో విద్యార్థులు, అధ్యాపకులు

కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి

తాడేపల్లి, మంగళగిరి: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఈ మేరకు కౌలు రైతులతో కలిసి మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని కాజ సచివాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. యజమాని సంతకంతో పని లేకుండా పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.

నటనలో మాస్టార్లు

ఉపాధ్యాయ కళాకారులను సత్కరించిన తోటి ఉపాధ్యాయులు, అతిథులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కళల కాణాచిగా ప్రఖ్యాతి పొందిన తెనాలిలో ఉపాధ్యాయులు మేము సైతం అంటూ కళా వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. పల్నాడు జిల్లా నర్సరావుపేటలో ఈ నెల 9న ఆదివారం నిర్వహించిన ఉపాధ్యాయుల రాష్ట్ర సాంస్కృతిక పోటీల్లో తెనాలి ఉపాధ్యాయుల నాటిక ప్రథమ బహుమతి అందుకుంది. తెనాలి పురపాలక పాఠశాలల ఉపాధ్యాయులు, చదువు లేకుంటే కలిగే నష్టాలను వివరిస్తూ ప్రదర్శించిన 'రేపింది' నాటిక అందరినీ ఆలోచింపజేసి ఈ గౌరవాన్ని దక్కించుకుంది. దివాకర్‌బాబు ఈ నాటికను రచించారు. బెల్లంకొండ వెంకట్ దర్శకత్వం వహించడంతో పాటు కీలక భూమిక పోషించగా.. వెలగా సుభాష్ చంద్రబోస్, పాలపర్తి శ్రీనివాసరావు, సోమరౌతు శ్రీనివాసరావులతో పాటు 7వ తరగతి విద్యార్థి తన్నీరు విష్ణువర్ధన్ తమ నటనలతో అతిథులు, ప్రేక్షకులను మెప్పించారు. రాష్ట్ర బహుమతి సాధించిన బృందాన్ని తెనాలి గంగానమ్మపేటలోని తోటకూర సుబ్బారావు పురపాలక ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా సత్కరించారు. స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్కరాజు సాయి ముఖ్య అతిథిగా హాజరుకాగా ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరి, కరిముల్లా, ఉపాధ్యాయులు చక్రవర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని ఎంపీపీపై సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గినట్లు ఆర్డీవో కె.శ్రీనివాసులు తెలిపారు. అక్టోబరులో 13 మంది ఎంపీటీసీలు ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు సంతకాలు చేసి తనకు ఇచ్చినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో తాను సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో 21 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 14 మంది అనుకూలంగా ఓటు వేయటంతో అవిశ్వాసం నెగ్గినట్లు వివరించారు. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. తెదేపాకు చెందిన మోపర్తి శ్రీనివాసరావు, కొమ్మూరి మహేష్‌బాబు, కట్టా రాధారాణి, పెండ్యాల మాధవి, రెడ్డి కిరణ్‌బాబు, డి.శిరీష, వైకాపాకు చెందిన కామినేని శ్రీనివాసరావు, కుంచాల కోటిరెడ్డి, షేక్.గుల్జార్, బంగారు మరియమ్మ, మాతంగి నిర్మల, మేడూరి గోపి, దాసరి నాగేశ్వరరావు, వల్లభాపురపు విజయ్‌కుమార్ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా వ్యవహరించారు.

మల్లన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.తుహిన్‌కుమార్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రదక్షిణల అనంతరం వారు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు న్యాయమూర్తి దంపతులను సత్కరించి స్వామివారి చిత్రపటం అందించారు.



న్యాయమూర్తి జస్టిస్ తుహిన్‌కుమార్ దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న వేద పండితులు

కీలక రోడ్డు.. సమస్యలకు నెలవు

గుంటూరు-హనుమాన్‌పాలెం ఆర్ అండ్‌బీ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న అంగలకుదురు-గుడివాడ రోడ్డు ప్రమాదకరంగా మారింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4.5 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ రోడ్డు ప్రస్తుతం పలు చోట్ల కిందకు కుంగింది. మరో వంక కల్వర్టుల వద్ద గుంతలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఆ గుంతల్లో పడి వాహన చోదకులు తరచూ గాయపడుతున్నారు. ఈ ప్రధాన రోడ్డులో కొమ్మమూరు కెనాల్ అప్రోచ్ వద్ద మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఎలాంటి రక్షణ ఏర్పాట్లు, ఫెన్సింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సత్వరం మరమ్మతులు చేయించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

కంకర ఇలా.. వెళ్లేదెలా..?

తెనాలి బుర్రిపాలెం పరుచూరి వారి వీధి చివరన రోడ్డు మరమ్మతుల నిమిత్తం ఆరు నెలల కిందట కంకర పోశారు. రోజులు గడుస్తున్నా అటు మరమ్మతులూ కాలేదు.. ఇటు కంకర తొలగించలేదు. ఇరుకైన వీధిని సగానికి పైగా కంకర ఆక్రమించడంతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని.. పిల్లలు ఆడుకుంటూ కంకరను పరిసరాల్లోని ఇళ్ల మీదకు విసురుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సత్వరం మరమ్మతులు పూర్తి చేయాలని.. లేదంటే కంకరను తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

పగలే వెలుగులు

తెనాలి పట్టణ ఐతానగర్ కాకుమాను వారి వీధిలో గత వారం రోజులుగా వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. అనవసర వెలుగు వల్ల విద్యుత్తు వృథా అవుతుందని.. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

అంచు దిగితే ప్రమాదమే..

పొన్నూరు పట్టణ పరిధి 10వ వార్డు ఎస్టీ కాలనీకి వెళ్లే మార్గంలో రహదారికి అంచులు ఏర్పాటు చేయలేదు. వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి అంచులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పొన్నూరు,

29న ఏపీ ఎన్జీవో సంఘ ఎన్నికలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 29న ఏపీ ఎన్జీవో సంఘ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెనాలి యూనిట్ ప్రతినిధులు సోమవారం తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశామని, కార్యాలయ నోటీసు బోర్డులో సమగ్ర వివరాలతో సమాచారం ఉందని చెప్పారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

పెదకాకాని మల్లేశ్వరస్వామి

పొన్నూరు: శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

కొత్తపేట: పూజలందుకుంటున్న స్వామి అమ్మవార్లు

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకానిలోని మల్లేశ్వరస్వామి దేవస్థానానికి కార్తిక మాసం మూడో సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. క్యూలైన్లు నిండిపోయి ప్రాంగణంలో భక్తులు బారులుదీరడంతో కాసేపు అభిషేక పూజలు నిలిపేశారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. సీఐ నారాయణస్వామి ఆధ్వర్యంలోని పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తెనాలి(కొత్తపేట): కార్తిక మాసం సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు, దంపతులు ఆలయాల ఆవరణలో ప్రత్యేక దీపారాధనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక క్యూలైన్లలో వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ★ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 15న నిర్వహించే హిందూ మహిళా దీపోత్సవం గోడ పత్రికను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఆలయం నుంచి పాత శివాలయం వరకు దీపోత్సవ ప్రదర్శన ఉంటుందన్నారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా పొన్నూరులోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే మూలవిరాట్‌లకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. దేవాలయాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యవాదులందరూ సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని.. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో ఈ నెల 16న నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ కోరారు. ఈ మేరకు తెనాలి మండలం తేలప్రోలులో సోమవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. దయాకర్, శ్రీనివాసరావు, ప్రసాద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

కవి అందెశ్రీ మృతి తీరని లోటు

తాడేపల్లి, న్యూస్‌టుడే: సినీగేయ రచయిత అందెశ్రీ మృతి సాహిత్య లోకానికి తీరని లోటని మంగళగిరి సాహితీ వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. సమాజాన్ని మేల్కొలిపే గీతాలను రచించి ప్రజల మనసును గెలుచుకున్న అందెశ్రీ ధన్యజీవి అని పేర్కొన్నారు. ఆయన మృతికి సాహితీ వేదిక సభ్యులు సంతాపం ప్రకటించారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

పెదకాకాని: పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం తక్కెళ్లపాడు శివారులో చోటుచేసుకుంది. నూతక్కి గ్రామానికి చెందిన అద్దేపల్లి లక్ష్మి(48) ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలో తక్కెళ్లపాడు జాతీయ రహదారి పక్కన ఉన్న ఎన్‌డీఆర్ గోదాముల వద్ద పురుగుల మందు తాగి పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పుల బాధలో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలిసిందని ఎస్సై మిరాజ్ చెప్పారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా మురళీకృష్ణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తెనాలికి చెందిన పసుపులేటి మురళీకృష్ణ నియమితులయ్యారు. జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్న మురళీకృష్ణ తొలి నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ వెంటే ఉన్నారు. ఆయనకు సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. డైరెక్టర్‌గా ఎంపికవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

అందని ద్రాక్షలా వైద్య విద్య

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారనుందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన స్థానిక 34 వార్డులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

భావితరాల ఉజ్వల భవితకు అవగాహన సదస్సులు

మారౌతు సీతారామయ్యను సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థి లోకం చరవాణులతో సమయం వృథా చేసుకుంటున్న తరుణంలో బాలలను సందర్భించి వైతిక, ఆధ్యాత్మిక, జాతీయ సమైక్యత, విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతలను వివరిస్తూ భావితరాల సదస్సులు నిర్వహించాలని జేసీస్ బ్యాంకు మాజీ ఛైర్మన్ మారౌతు సీతారామయ్య సూచించారు. తెనాలి మండలం పెదరావూరులో సోమవారం నిర్వహించిన 'ది తెనాలి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్' సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సూచన చేశారు. సభ్యులందరూ ఆమోదిస్తూ తీర్మానం చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మడి వెంకటనారాయణరావు, కావూరి నాగేశ్వరరావు, పూర్వకేశ్వరరావు, పొన్నూరు రామయ్య, రావినూతల భుజంగరావు, పర్చూరు మల్లికార్జునరావు, యలవర్తి సుభాష్‌చంద్రబోస్, శఖమూరి మల్లికార్జునరావు, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి-గుంటూరు ప్రధాన మార్గంలో అంగలకుదురు వద్ద రోడ్డుపై ఉన్న గుంతలో ట్రైలర్ పడడంతో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రధాన మార్గంలో రోడ్డుపై ఉన్న గుంత వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు, చోదకులు ఆవేదన వ్యక్తం చేశారు.

గుంటూరు ఛానల్ ఆధునికీకరణ చేపట్టండి

సీఎంకు వినతిపత్రం ఇస్తున్న మురళీకృష్ణ, పక్కన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్‌ను ఆధునికీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌తో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెదేపా మండల అధ్యక్షుడు పరుచూరి మురళీకృష్ణ సోమవారం చెప్పారు. సీతారామపురం నుంచి ప్రత్తిపాడు మండలంలోని గారపాడు వరకు 47 కి.మీ. పొడవునా గుంటూరు ఛానల్ ప్రవహిస్తుంది. 30 గ్రామాల ప్రజలు ఈ నీటిని తాగేందుకు, సాగుకు ఉపయోగిస్తారు. 40 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాంటి కాలువను 2014-19 మధ్యలో ఆధునికీకరించేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.352 కోట్ల నిధులు కేటాయించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా భారీ వర్షాలు కురిసినప్పుడు ఎత్తులో ఉన్న కాలువ గట్ల పైనుంచి వరద నీరు ఆయా గ్రామాల్లోకి చేరుతుంది' అని వినతిపత్రంలో పేర్కొన్నట్లు మురళీకృష్ణ తెలిపారు.

సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం చేయండి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని రేపల్లె, విజయవాడ రహదారి మార్గంలోని వైకుంటపురం నుంచి వీఎస్ఆర్, ఎన్‌వీఆర్ కళాశాల వరకు నిర్వహిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ రామఅప్పలనాయుడు అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం ఫ్లైఓవర్ పార్కు, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. పార్కులో నిర్దేశించిన ప్రదేశంలో వివిధ రకాల పరికరాలు బిగించాలని పేర్కొన్నారు. ★ వీధి దీపం బిగించాలని, కుళాయి తొలగించాలని, కాలువ నిర్మించాలని తదితర సమస్యలపై కమిషనర్ రామఅప్పలనాయుడికి పలువురు పట్టణ వాసులు అర్జీలు అందజేశారు. ఆయన సోమవారం పురపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.

రైతాంగ ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న శివశంకర్, పక్కన సాంబిరెడ్డి సీపీఐ నాయకులు బాబూప్రసాద్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకంతో వ్యవసాయం, అనుబంధ రంగాలను నమ్ముకున్న రైతులు, కౌలు రైతులు, కూలీలు నష్టాల్లో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఆ సంఘం తెనాలి డివిజన్ మహాసభలో వారు మాట్లాడారు. పాలకులు గద్దెనెక్కిన నాటి నుంచి వ్యవసాయ అనుబంధ రంగాలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోలు.. పంట నష్టం అంచనా తయారీలో ప్రభుత్వం చెప్పిందొకటి చేస్తుంది మరొకటి అని విమర్శించారు. దుగ్గిరాలలో రూ.100 కోట్ల పసుపు దగ్ధం ఘటనలో రైతులకు ఇస్తామని చెప్పిన పరిహారం ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. రైతాంగ ఉద్యమాలతోనే ప్రభుత్వాల దిగి వచ్చి సమస్యలు పరిష్కారిస్తాయని దృష్టిసారించాలని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు శివశంకర్, సాంబిరెడ్డి, సీపీఐ నాయకులు బాబూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పు

కిక్కిరిసిన ఆలయాలు

కొత్తపేట శివాలయంలో...

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా నగరంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. దేవాదాయశాఖకు చెందిన కొత్తపేట శివాలయంతోపాటు చేనేతకాలనీ, మంగళదాస్‌నగర్, బుచ్చయ్యతోట, నెహ్రూనగర్, వసంతరాయపురం, రైలుపేట, శ్రీనగర్, పొట్టి శ్రీరాములునగర్, ఆర్టీసీ కాలనీ, పరమయ్యకుంట పరిసర ప్రాంతాల్లోని ఆలయాలకు వేకువజాము నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూపాయల్లో) టమాట 26, వంగ 48, బెండ 40, పచ్చిమిర్చి 25, కాకర 33, క్యారెట్ 72, క్యాబేజీ 28, బీర 30, దొండ 48, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 54, దోస 23, పొట్ల 38, చామదుంప 26, మునగ 8, గోంగూర 10, తోటకూర 20, చుక్కకూర 19, కొత్తిమీర 30, బీట్‌రూట్ 44, కీర 34, క్యాప్సికం 64, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 74, సొర 28, అరటి 7.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ వెంకట్రావుపేట ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు కిరణ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించారు.

☛ తారకరామనగర్ 2వలైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు శేఖర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

స్పందనకు వందనం

అంతా చెత్తమయం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

బొంగరాలబీడు పీహెచ్‌సీ పక్క వీధిలో తోపుడుబండ్లలోనే చెత్త, వ్యర్థాలు

ఇటీవల వర్షాల తర్వాత నగరంలో అపరిశుద్ధ్యం రాజ్యమేలుతోంది. జీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత కోసం కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రచారం చేయడమేగానీ.. క్షేత్రస్థాయిలో ప్రధాన వీధులు మినహా డివిజన్లలోని అంతర్గత రహదారుల్లో చెత్త పాయింట్ల (బ్లాక్‌స్పాట్‌లు) వద్ద వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయి కనిపిస్తున్నాయి. నగరంలో బ్లాక్‌స్పాట్‌లను పూర్తిగా తొలగించి ఎక్కడా చెత్త కనిపించకుండా చేయాలని అధికారులు చేసిన యత్నం ఫలించలేదు. చెత్త పాయింట్లు తొలగించక ముందే ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలను వేయకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు ట్రాక్టర్లతో తరలించేందుకు కార్యాచరణ అమలు చేయాల్సి ఉంది. కానీ సేకరిస్తున్న చెత్త తిరిగి బ్లాక్‌స్పాట్‌లకే చేరుతోంది. గతంలో డంపర్‌బిన్‌లు, కాంపాక్టర్ బిన్‌లు వంటివి ఉండగా వీటిలో వ్యర్థాలను నింపి వాహనం వచ్చే వరకు ఉంచేవారు. ప్రస్తుతం బిన్‌లను చాలా ప్రాంతాల్లో తొలగించడంతో సమస్య తీవ్రత మరింతగా పెరిగింది. చెత్త కుప్పలుగా వేయడంతో గాలికి ఎగిరి రహదారులపై పడుతున్నాయి. వీధులు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి.

డివిజన్‌లు: 57
వార్డు సచివాలయాలు: 206
గృహాలు: 2.2 లక్షలు
జనాభా: 10 లక్షలకుపైగా
నిత్యం వచ్చే చెత్త: 450 మెట్రిక్ టన్నులు
పారిశుద్ధ్య కార్మికులు: 2,600 మంది

క్షేత్రస్థాయి సిబ్బందిపై కొరవడిన పర్యవేక్షణ

గతంలో 22 శానిటరీ డివిజన్‌లు ఉండగా స్వచ్ఛత మెరుగు కోసం వీటిని 57కు పెంచారు. వాటికి ఒక్కొక్కరు చొప్పున శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించారు. రెగ్యులర్, ఒప్పంద కార్మికులకు తోడుగా రోజువారీ వేతనంపై పని చేసేందుకు కూడా కార్మికులను వినియోగించుకుంటున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసమే జీఎంసీ నెలకు రూ.4 కోట్లకుపైగానే ఖర్చు చేస్తున్నా ఆ మేరకు ఫలితాలు కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు సచివాలయం పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు పనుల తీరును పరిశీలించి లోపాలుంటే పరిష్కరించాల్సి ఉన్నా అవేం జరగడం లేదు. సీఎంవోహెచ్ డాక్టర్ పి.శాంతికళ, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ ఇటీవలే వచ్చారు. వీరికి ఇంకా నగరంపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం, శానిటరీ సూపర్‌వైజర్లు అధికారుల సూచనలు పట్టించుకోకపోవడంతో పర్యవేక్షణ పడకేసింది.

నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే బిల్లుల చెల్లింపు

సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పూర్తయిన అభివృద్ధి పనుల వివరాలు నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన వారికి బిల్లుల చెల్లింపు ఉంటుందని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. గత ఐదు నెలల కాలంలో సుమారు రూ.40 కోట్లకుపైగానే బిల్లులు గుత్తేదారులకు చెల్లించామన్నారు. పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే చెల్లింపులు క్లియర్ చేస్తామన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మంగళ, బుధవారాల్లో ఏఈల వారీగా పూర్తయిన పనుల బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇప్పటి వరకు 280 పనుల అగ్రిమెంట్లకు ఆమోదం తెలిపామని, 115 పనులను నేరుగా పరిశీలన చేశామని తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

బస్టాండులోని స్టాల్స్‌పై కేసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులోని స్టాల్స్‌లో సోమవారం తూనికలు, కొలతలశాఖ అధికారులు తనిఖీలు చేశారు. శీతల పానీయాలను ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తున్న ఆరుగురు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ జీఎస్ సునీల్‌రాజు మాట్లాడుతూ శీతలపానీయాలు, ఆహార పదార్థాలను గరిష్ఠ చిల్లర ధరకు మించి విక్రయించకూడదన్నారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. బస్టాండులోని కొందరు స్టాల్స్ నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఒకసారి కేసు నమోదయ్యాక కూడా తీరు మార్చుకోకపోతే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. తనిఖీల్లో తూనికలు, కొలతలశాఖ సిబ్బందితోపాటు, విజిలెన్స్ కమిటీ సభ్యుడు చదలవాడ హరిబాబు పాల్గొన్నారు.

తెదేపాను బలోపేతం చేద్దాం

తెదేపా నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన తెదేపా నేతలతో సమావేశమయ్యారు. ఈ నెల 12న ముఖ్యులతో సన్నాహక సమావేశం, 13న తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

కేంద్ర బృంద పర్యటనకు ఏర్పాట్లు

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, ఏఎస్పీ హనుమంతు, డీఎస్పీలు, సీఐలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వెంగళాయపాలెంలో మంచినీటి చెరువు వద్ద జాతీయ వాటర్‌షెడ్, అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతినిధుల బృందం రానుంది. బందోబస్తు ఏర్పాట్లను సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్దేశిత సంఖ్యలో ప్రజలను అనుమతించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డీఎస్పీలు భానోదయ, బెల్లం శ్రీనివాసరావు, సీఐల వంశీధర్, అళహరి శ్రీనివాసరావు, సింగయ్య ఇతర అధికారులు ఉన్నారు

అటవీ అమరవీరులకు నివాళి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ బంగ్లా రోడ్డులోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో అటవీ అమరవీరుల సభ సోమవారం జరిగింది. కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కాశీ విశ్వనాథరాజు, అటవీ శాఖ అధికారి హిమశైలజ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాన్ని, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో సంఘం నగర అధ్యక్షుడిగా సూరి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘం గుంటూరు నగర అధ్యక్షుడిగా ఎస్.వి.ఎస్.సూరి, కార్యదర్శిగా ఎస్.కె.కల్యాణ్ కుమార్, కోశాధికారిగా కోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షురాలుగా డాక్టర్ వి.విజేత, ఉపాధ్యక్షులుగా కె.చిన్నారావు, బి.సాంబశివరావు, ఎస్.రామకృష్ణ, పి.వి.భావనారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి.విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్.రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, డి.వి.మురళీకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి జిల్లా సంఘం అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అభినందించారు.

ఎన్నికైన కొత్త కార్యవర్గ సభ్యులు

ఉర్దూ మీడియం మెటీరియల్ పంపిణీ

విద్యార్థినులకు మెటీరియల్ అందజేస్తున్న ఎంఈవో ఖుద్దూస్, ఉర్దూ డీఐ ఖాసిం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎంఈవో అబ్దుల్‌ఖుద్దూస్ చెప్పారు. సోమవారం చౌత్రా కూడలిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినులకు సెంటర్ ఫర్ మైనారిటీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన ఉపాధ్యాయులు తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ డీఐ ఖాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యాభివృద్ధికి సీపీ బ్రౌన్ విశేష కృషి

మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

గోరంట్ల, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన్ నిరులా మహిళా కళాశాలలో సీపీ బ్రౌన్ జయంతి సభ సోమవారం జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రాధిక తదితరులు పాల్గొన్నారు. తొలుత సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బస్టాండులో కార్తిక రద్దీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం కారణంగా ఆర్టీసీ బస్టాండులో రద్దీ ఏర్పడింది. పుణ్యక్షేత్రాల్ని దర్శించుకొనే వారితోపాటు, వన భోజనాలకు వెళ్లే వారితో బస్టాండు ప్రాంగణమంతా కిక్కిరిసింది. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు ఉచితంగా ప్రయాణించి బాపట్ల, సూర్యలంక, మోపిదేవి, కోటప్పకొండల్లోని పుణ్యక్షేత్రాల్ని దర్శించుకున్నారు. పెదకాకానిలోని శివాలయం, మంగళగిరిలోని పానకాలస్వామి దేవస్థానం, విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలులోని లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి దేవస్థానాల మార్గాలకు రద్దీ పెరిగింది. దీనికి తగ్గట్టుగా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సుల్ని ఏర్పాటు చేశారు. వచ్చే కార్తిక సోమవారం కూడా ఆయా మార్గాల్లో బస్సుల సంఖ్యను పెంచుతామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

చెత్త తీసేదెప్పుడు?

కొత్తపేటలోని హెడ్ పోస్టాఫీసుకు వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దాదాపు వారం రోజుల నుంచి వ్యర్థాలను తొలగించటం లేదు. డస్ట్‌బిన్ నిండిపోయి చెత్తంతా రోడ్డుమీదకొస్తోంది. పాదచారులు ముక్కులు మూసుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

పొంచి ఉన్న ప్రమాదం

నందివెలుగురోడ్డు నుంచి చిన్నేరుగుంట సెంటర్‌కు వెళ్లే రోడ్డులో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. ఇటీవల డ్రైనేజీకి మరమ్మతులు చేశాక మ్యాన్‌హోల్ సక్రమంగా ఏర్పాటు చేయలేదు. దీంతో కొంతమంది అందులో పడి గాయాలపాలయ్యారు. రాత్రి వేళల్లో మ్యాన్‌హోల్ కనిపించడం లేదు.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

కంకర రాళ్లను దాటేదెలా?

ఆర్టీసీ కాలనీ మొదటి లైను ప్రమాదాలకు నిలయంగా మారింది. కొంతమంది రోడ్లపై కంకర, ఇటుకలు నిల్వ ఉంచుతున్నారు. రాళ్లు చెల్లాచెదురై రహదారిపైకి వచ్చేయడంతో ద్విచక్రవాహనాలు జారి పడుతున్నాయి. నెల రోజుల నుంచి ఇదే పరిస్థితి.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మార్టిన్ లూథర్‌కు నివాళి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆంధ్ర సౌవార్థిక లూథరన్ సంఘం ఆధ్వర్యంలో మార్టిన్ లూథర్ జయంతి సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు సినడ్ బిషప్ డాక్టర్ రైట్ రెవరెండ్ ఎస్.జోహాన్‌బాబురావు, డిప్యూటీ బిషప్ దేగల రత్నం, ఏఈఎల్‌సీ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మధుమేహ పీడితులు అప్రమత్తం కావాలి

మాట్లాడుతున్న డాక్టర్ వరలక్ష్మీదేవి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మధుమేహ బాధితులు కిడ్నీల్లో వచ్చే అసాధారణ మార్పులను తొలి దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే వ్యాధుల బారి నుంచి రక్షణ పొందొచ్చని కిడ్నీ వ్యాధుల వైద్యనిపుణులు డాక్టర్ బి.వరలక్ష్మీదేవి అన్నారు. సోమవారం బ్రాడీపేట 2/1 ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో ఎస్‌హెచ్‌వో హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మధుమేహం ఉన్నవారిలో రక్తంలో షుగర్ శాతం హెచ్చు, తగ్గులు అత్యధిక స్థాయిలో ఉండటం వల్ల కిడ్నీలలో అనేక మార్పులు వస్తాయని తెలిపారు. మాంసాహారం తగ్గించడం మంచిదని తెలిపారు. సభకు డాక్టర్ టి.సేవకుమార్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మానవతా సంస్థ మెడికల్ క్యాంప్స్ ఛైర్మన్ ధనంజయరెడ్డి, ఛైర్మన్ డాక్టర్ పావులూరి రమేష్, చావా శివాజీ, మేకల రామారావు, ఎన్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మొర వినండి.. న్యాయం చేయండి

అర్జీలు స్వీకరిస్తున్న ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు అరవింద్, శ్రీనివాసరెడ్డి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు అరవింద్, శ్రీనివాసరెడ్డి, అర్జీలు ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆదేశించారు.

రూ.7.48 లక్షలు స్వాహా చేశారు

కొలగానివారిపాలెంలో ఓ వ్యక్తి ఎకరం పొలం రూ.19 లక్షలకు విక్రయిస్తానని చెప్పి ముందస్తుగా రూ.7.48 లక్షలు తీసుకున్నారు. పొలం నాకు అమ్మకుండా వేరే వారికి రిజిస్ట్రేషన్ చేశారు. డబ్బులు తిరిగివ్వమంటే ఏడాదిగా ఇబ్బంది పెడుతున్నారు.

- రాణాప్రతాప్, అరండల్‌పేట

అసభ్యపోస్టులతో వేధిస్తున్నారు

గత కొన్ని నెలలుగా మా బంధువులతో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. వారికి చెందిన ఓ వ్యక్తి విదేశాల్లో ఉంటూ అక్కడి నుంచి సామాజిక మాధ్యమాల్లో మాపట్ల అసభ్యకర పోస్టులు పెడుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్నాడు. **-ఓ మహిళ, ఫిరంగిపురం**

చోరీ చేశానని కేసు పెట్టారు

విద్యానగర్‌లోని ఓ ఇంట్లో మూడేళ్లుగా పని చేస్తున్నా. ఆ ఇంట్లో రూ.8 లక్షలను నేను దొంగతనం చేశానని నాపై పోలీసులు కేసు పెట్టారు. రెండు నెలలుగా పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతున్నా. దొంగతనం చేసినవారిని కనిపెట్టి నాకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నా.

- ఓ మహిళ, కొరిటెపాడు

అపార్ట్‌మెంట్ పైనుంచి పడి పెయింటర్ మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడి పెయింటర్ మృతి చెందిన ఘటన సీతయ్య డొంకలో జరిగింది. అడవితక్కెళ్లపాడుకు చెందిన రిషీ అలియాస్ సాయి పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఆయన నెహ్రూనగర్‌కు చెందిన మేస్త్రి అశోక్ వద్ద పని చేస్తున్నాడు. సీతయ్య డొంకలో నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌కు రంగులు వేస్తున్న క్రమంలో పైనుంచి జారి కింద పడ్డాడు. తోటి కార్మికులు రిషీని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య మేరి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

గోరంట్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను పరిషత్తు రాష్ట్ర ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆవిష్కరించారు. అరండల్‌పేటలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పౌర గ్రంథాలయ సంచాలకుడు ఎ.కృష్ణమోహన్, ఉప సంచాలకుడు పీర్ అహ్మద్, సభ్యులు సోమశేఖరరావు, రామమూర్తి, పద్మజా, రూషాని, సంస్థ కార్యదర్శి సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ లీగ్ పోటీలు 24న

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సింథటిక్ ట్రాక్‌లో జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. బీఆర్ స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-14, 16 బాలికల విభాగంలో పోటీలు జరుగుతాయని, ప్రవేశ రుసుం లేదన్నారు. ఈనెల 21 లోపు ఎంట్రీలను యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, లేకపోతే 24వ తేదీ ఉదయం ఏఎన్‌యులో నేరుగా సమోదు చేసుకోవచ్చారు. వివరాలకు 96666 35296 నంబర్‌లో సంప్రదించాలని కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో పూర్వ అథ్లెట్ కృష్ణమోహన్, జాతీయ క్రీడాకారుడు వెంకటేశ్వర్లు, సభ్యులు ఆంజనేయులు, శాప్ కోచ్‌లు శివారెడ్డి, వెంకటేశ్వరరావు, కోచ్ రవి, మన్సూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరించిన అఫ్రోజ్‌ఖాన్, జీవీఎస్ ప్రసాద్

ఎక్కడి వ్యర్థాలు అక్కడే..

గుంటూరు సర్వజనాసుపత్రి, రైల్వేస్టేషన్ రహదారులు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. ఇక్కడ దాతలు అల్పాహారం, భోజనాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వాటిని ఆరగించాక... ప్లాస్టిక్ ప్లేట్లు, ఇతర వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. అధికారులు స్పందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

ప్రజాఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు వివిధ మార్గాల ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి విభాగాధిపతులు, కింది స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ క్రమంలో ప్రజాఫిర్యాదులు స్వీకరించారు. వాటిని ఆయా విభాగాల అధికారులకు పంపి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి నేరుగా అర్జీలు తీసుకుని విభాగాల అధికారులకు పంపారు. 26 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీ బి.శ్రీనివాసరావు, ఉపాసెల్ పీవో సింహాచలం, మేనేజరు బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆయన నాయీబ్రాహ్మణకాలనీ, ఎస్‌వీఎన్ కాలనీ, స్వర్ణభారత్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయకుంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పనులు పూర్తయిన వెంటనే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారులే తొలగించాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్, డీఈఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

☛ ఆర్టీవో కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు.

జీఎంసీ ఎదుట నిరసన ప్రదర్శన

అక్రమ కట్టడాలు కూల్చేయాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి వెంట అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలని కొల్లి శారద మార్కెట్ నూతన లీజుదారులు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం జీఎంసీ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

రైలుపట్టాలపై మృతదేహం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మంగళగిరి-నంబూరు రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలపై ఓ వ్యక్తి మృతదేహం ఉందని సోమవారం జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ అంజిబాబు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతుడి వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండొచ్చని చెప్పారు. వివరాలు తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు సత్కారం

విద్యార్థినిని అభినందిస్తున్న మొహియిద్దీన్, డాక్టర్ నాగూర్‌బాషా తదితరులు

నగరంపాలెం, న్యూస్‌టుడే: 2025-26 నీట్ ఫలితాల్లో బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ విద్యార్థులు 9 మంది వైద్య సీట్లు సాధించడం అభినందనీయమని జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్‌బాషా అన్నారు. పొన్నూరు రోడ్డులోని బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ కార్యాలయంలో సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభ సోమవారం జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ ఎంకేఎస్ మొహియిద్దీన్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అవకాశాలు అదించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ నీట్ శిక్షణ అందించిందన్నారు. తర్ఫీదు ఇచ్చిన ప్రిన్సిపల్ అలివేణి, అధ్యాపకులు గురవారెడ్డి, అమరలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ షేక్ అన్సారీబాబు, అకడమిక్ పర్యవేక్షకులు షేక్ మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఆబిద్‌బాషా, అదనపు కార్యదర్శులు సౌదాగర్ బాబావలి, కౌసర్‌బాషా, ఎస్ఏకే జిలానీ, షేక్ హుస్సేన్, డాక్టర్ ఆరీఫా, షేక్ సిరాజ్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

నచ్చిన పండగ.. చిత్రంలో చక్కగా..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కృష్ణవేణి, విష్ణువర్ధన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని సరస్వతి నికేతన్ సీబీఎస్‌ఈ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు అనూహ్య స్పందన లభించింది. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై ఈ పోటీల్లో విద్యార్థులు తమకు నచ్చిన పండగ గురించి చూడముచ్చటగా చిత్రాలు రూపొందించి రంగులద్దారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ప్రణతి ప్రథమ, మౌనిక ద్వితీయ, భవ్యతన్యయి తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? బ్రాడీపేట 1/13 ప్రాంతంలో ప్రధాన కాలువల్లో మురుగు, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధంతో పాటు దోమల వ్యాప్తి అధికంగా ఉంది. రహదారి వెంట ఇసుక గుట్టలుగా పోయడంతో అటుగా రాకపోకలు నిలిచిపోయాయి. నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. **- స్థానికులు**

✔ పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిస్తాం. గృహ యజమానితో మాట్లాడి ఇసుకను తొలగింపజేస్తాం. **- మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కాలువల్లో మురుగు తొలగింపు: కన్నావారితోట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

స్పందనకు వందనం

అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి

నగరపాలక సంస్థ: నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆయన నాయుడుపేట, శ్యామలానగర్, ఎస్వీఎన్ కాలనీ, స్వర్ణభారతినగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయకుంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పనులు పూర్తయిన వెంటనే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారులే తొలగించాలన్నారు.

బాలుడి టిఫిన్ బండి కథ మళ్లీ మొదటికి..!

కలెక్టరేట్‌కు వచ్చిన రాధిక, కుమారుడు యశ్వంత్

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: తల్లికి టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశమివ్వాలని మూడు నెలల క్రితం బాలుడు కలెక్టరేట్‌కు వచ్చి అధికారులకు వినతిపత్రం అందించడం సర్వత్రా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అప్పట్లో పాలనాధికారి స్పందించడం.. రాష్ట్ర మంత్రి లోకేశ్ చొరవతో స్వచ్ఛంద సంస్థ బండిని కూడా అందించి.. వారు కోరుకున్న చోటే టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే, సోమవారం తల్లి రాధిక, కుమారుడు యశ్వంత్ మరోసారి కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు వచ్చారు. గతంలో ఉన్న అధికారి మారిపోయారని, అందువల్ల తనను నెల రోజులుగా బండి పెట్టుకోనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని రాధిక వాపోయారు. అధికారి మారిపోయినందున, టిఫిన్ బండి తీసేయాలని స్థానిక తోపుడు బండ్ల వాళ్లు, నగరపాలక సంస్థ అధికారులు సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ మేరకు సోమవారం కుమారుడు యశ్వంత్‌తో కలిసి కలెక్టరేట్‌కు వచ్చి అధికారులకు వినతిపత్రం అందించారు. టిఫిన్ బండి పెట్టుకునేందుకు తనకు అవకాశం ఇవ్వాలని అధికారులకు వినతిపత్రం అందించారు.

ధరవరలు

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 23, వంగ 73, బెండ 39, పచ్చిమిర్చి 39, కాకర 56, బీర 54, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజీ 30, క్యారెట్ 73, దొండ 53, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 63, దోస 25, సొర 40, పొట్ల 36, అరటికాయ 7, పెద్దచిక్కుడు 80, చామదుంప 29, మునగ 10, బీట్‌రూట్ 44, కీరదోసకాయ 29, బీన్స్ 64, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

పని పూర్తయ్యే వరకైనా ఊడిపోకండే..!

☛ డివైడర్ల సుందరీకరణ పనుల్లోనూ కక్కుర్తి

రవాణా శాఖ కార్యాలయం రోడ్డులోని డివైడర్లలో అంటిస్తున్న నాసిరకం టైల్స్ ఊడిపోతున్నాయిలా..

నగరపాలకసంస్థ, పట్టాభిపురం, న్యూస్‌టుడే

విషయం: అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పాతర.

ఎక్కడెక్కడ: రవాణా శాఖ కార్యాలయం రహదారితో పాటు చుట్టుగుంట వద్ద డివైడర్లలో.

ఏం చేస్తున్నారు: డివైడర్ల సుందరీకరణ పనుల్లో భాగంగా గుత్తేదారులు ఇష్టారాజ్యంగా నాసిరకం టైల్స్ అంటిస్తున్నారు. మొక్కలు పెంచేందుకు డివైడర్లను ఎర్ర మట్టితో నింపకుండా నాసిరకం గ్రావెల్ పోసేస్తున్నారు.

అధికారులు తెలియదా: పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

ఓవైపు అంటిస్తుంటే.. మరోవైపు విరిగిపోతూ..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయి. కొన్ని పనుల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించకపోవడంతో ఎంత కాలం మన్నికగా ఉంటాయో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. రవాణా శాఖ రహదారి, జీటీ రోడ్డు, చుట్టుగుంట నుంచి ఐటీసీ వైపు రహదారిలో డివైడర్ల పనుల్లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికారులు పర్యవేక్షించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. డివైడర్ల నిర్మాణాలు 90 శాతం పూర్తి అయ్యాయి. సుందరీకరణ పనులు సాగుతున్నాయి.

❖ జీజీహెచ్ కూడలి రోడ్డులో డివైడర్‌కు టైల్స్ అంటిస్తున్నారు. నాసిరకం టైల్స్ వాడుతున్నారు. నిర్మాణ సమయంలోనే అవి విరిగిపోతున్నాయి. ఓవైపు అంటిస్తుంటే.. మరోవైపు ఊడిపోతున్నాయి. గుత్తేదారులు పనులు నాసిరకంగా చేస్తున్నా పర్యవేక్షించాల్సిన అధికారులు మిన్నకుండిపోతున్నారు.

డివైడర్లలో నింపుతున్న నాసిరకం మట్టి

నాసిరకం గ్రావెల్ వాడేస్తూ..

❖ చుట్టుగుంట వద్ద డివైడర్లలో మొక్కలు పెంచేందుకు మట్టి నింపుతున్నారు. మొక్కలు పెట్టేందుకు నాణ్యమైన ఎర్రమట్టిని వినియోగించాల్సి ఉంది. గుత్తేదారు మాత్రం ఫౌండేషన్‌కు వాడే గ్రావెల్ మట్టితో నింపుతున్నారు. ఈ మట్టిలో మొక్కలు నాటినా సరిగా ఎదిగే పరిస్థితి లేదని ఉద్యాన శాఖ సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

కమిషనర్ హెచ్చరిస్తున్నా ఖాతరు చేయరే..

అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు ఉంటే బిల్లులు ఇచ్చేది లేదని కమిషనర్ శ్రీనివాసులు పదేపదే హెచ్చరిస్తున్నారు. గుత్తేదారులు మాత్రం తమకు ఇష్టం వచ్చినట్లే వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. కేవలం బిల్లుల కోసం ఇష్టానుసారం పనులు చేసే గుత్తేదారులు వెళ్లిపోతే తర్వాత ఈ పనులు ఎంత కాలం మన్నుతాయో అనుమానమే. పనులు పూర్తయినా మూడు, నాలుగేళ్లకు మించి ఈ నిర్మాణాలు ఉండే పరిస్థితి లేదని పలువురు పేర్కొంటున్నారు. ప్రజాధనం వెచ్చించి చేపట్టిన పనులు నాణ్యత, ప్రమాణాలతో చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

బస్టాండులోని స్టాళ్లలో తనిఖీలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులోని స్టాళ్లలో సోమవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. శీతల పానీయాలను ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ జీఎస్ సునీల్‌రాజ్ మాట్లాడుతూ శీతలపానీయాలు, ఆహార పదార్థాలను గరిష్ఠ చిల్లర ధరకు మించి విక్రయం చేయరాదన్నారు. నిబంధనలు పాటించని విక్రయదారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. బస్టాండులోని కొందరు స్టాల్స్ నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఒకసారి కేసు నమోదయ్యాక కూడా తీరు మార్చుకోకపోతే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. తనిఖీల్లో తూనికలు, కొలతలశాఖ సిబ్బందితోపాటు, విజిలెన్స్ కమిటీ సభ్యుడు చలవాది హరిబాబు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

గోరంట్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను పరిషత్ రాష్ట్ర ప్రెసిడెంట్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆవిష్కరించారు. అరండల్‌పేటలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పౌర గ్రంథాలయ సంచాలకుడు ఎ.కృష్ణమోహన్, ఉప సంచాలకుడు పీర్ అహ్మద్, సభ్యులు సోమశేఖరరావు, రామమూర్తి, పద్మజా, రూషాని, సంస్థ కార్యదర్శి సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థకు వివిధ మార్గాల ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి విభాగాధిపతులు, కింది స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ క్రమంలో ప్రజాఫిర్యాదులు స్వీకరించారు. 26 అర్జీలు వచ్చినట్టు తెలిపారు.

ప్రతిభావంతులకు సత్కారం


విద్యార్థినిని అభినందిస్తున్న మొహియిద్దీన్, డాక్టర్ నాగూర్‌బాషా తదితరులు

నగరంపాలెం, న్యూస్‌టుడే: 2025-26 నీట్ ఫలితాల్లో బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ విద్యార్థులు 9 మంది వైద్య సీట్లు సాధించడం అభినందనీయమని జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంటరాజిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా అన్నారు. పొన్నూరు రోడ్డులోని బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ కార్యాలయంలో సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభ సోమవారం జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ ఎంకేఎస్ మొహియిద్దీన్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అవకాశాలు అదించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ నీట్ శిక్షణ అందించిందన్నారు. తర్ఫీదు ఇచ్చిన ప్రిన్సిపల్ అలివేణి, అధ్యాపకులు గురవారెడ్డి, అమరలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ షేక్ అన్సారీబాబు, అకడమిక్ పర్యవేక్షకులు షేక్ మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఆబిద్‌బాషా, అదనపు కార్యదర్శులు సౌధాగర్ బాబావలి, కౌసర్ బాషా, ఎస్ఏకే జిలానీ, షేక్ హుస్సేన్, డాక్టర్ ఆరీఫా, షేక్ సిరాజ్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటనకు ఏర్పాట్లు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వెంగళాయపాలెంలో మంచి నీటి చెరువు వద్ద జాతీయ వాటర్‌షెడ్, అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధుల బృందం రానుంది. బందోబస్తు ఏర్పాట్లను సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్దేశిత సంఖ్యలో ప్రజలను అనుమతించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డీఎస్పీలు భానోదయ, బెల్లం శ్రీనివాసరావు, సీఐల వంశీధర్, అళహరి శ్రీనివాసరావు, సింగయ్య ఇతర అధికారులు ఉన్నారు

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ అషుతోష్ శ్రీవాస్తవ, ఏఎస్పీ హనుమంతు, డీఎస్పీలు, సీఐలు

పేదలకు అండగా సీఎం సహాయనిధి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే 337 మంది లబ్ధిదారులకు రూ.4.63 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసినట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె 72 మందికి రూ.71 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయుకలు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాధవి

పన్నులు కట్టినా.. వెతలు పట్టవా..

సదాశివనగర్‌లో ప్రజల పాట్లు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

నగరంలోని పన్నులు అధికంగా చెల్లించే ప్రాంతాల్లో అదొకటి. అయినా ఆ ప్రాంత ప్రజల సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదు. వర్షాలకు ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపిస్తూ.. నీరు నిలిచిపోయి అధ్వానంగా తయారయ్యాయి. పరిసర ప్రాంతాల్లో సెల్లార్లలో నీరు వస్తోంది. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. అదే విద్యానగర్ 3వ లైన్ ఎక్స్‌టెన్షన్ సదాశివనగర్ 5వ లైన్‌లో నివాసం ఉంటున్న వేల మంది పడుతున్న వెతలు.

సదాశివనగర్ 5వ లైన్‌లో ఖాళీ స్థలంలో నీరు

కుటుంబాలు	: 400 కుటుంబాలు
జనాభా	: సుమారు 3 వేలు
కట్టే పన్నులు	: సుమారు రూ.50 లక్షలు

ఇవే సమస్యలు..

★ సదాశివనగర్ ఐదో లైన్‌లో ఖాళీ స్థలాలు లోతట్టుగా ఉండడంతో ఇటీవల కురిసిన వర్షంతో పెద్ద ఎత్తున వరదనీరు చేరింది. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా మారి చిట్టడవిని తపిస్తున్నాయి. దుర్వాసన, దోమలతోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

★ వరద నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండడంతో దగ్గరలోని ఎంజీ మేనర్ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి చేరుతున్నాయి. దీంతో సెల్లార్ మొత్తం నీటి మడుగును తలపిస్తోంది. అపార్ట్‌మెంట్ వాసులే మోటార్లు పెట్టి నీటిని తోడించుకుంటున్నారు. వెంటనే అధికారులు ఆయా ఖాళీ స్థలాల యజమానులకు నోటీలు ఇచ్చి మెరక చేయించి శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇక్కడి వారు కోరుతున్నారు. లేకపోతే తాము రోగాల బారిన పడాల్సి వస్తోందని వాపోతున్నారు.

★ ఇక్కడ రహదారిపై నిత్యం విద్యాసంస్థల బస్సులను నిలిపి ఉంచడంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ★ వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ★ ఆకతాయిలు, పోకిరీలు గుంపులుగా చేరి అల్లరి చేయడంతో కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ★ జీఎంసీ అధికారులు సదాశివనగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సి ఉంది.

జిల్లా అథ్లెటిక్స్ లీగ్ పోటీలు 24న

పోస్టర్లు ఆవిష్కరించిన అఫ్రోజ్‌ఖాన్, జీవీఎస్ ప్రసాద్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సింథటిక్ ట్రాక్‌లో జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. బీఆర్ స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్ సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-14, 16 బాలికల విభాగంలో పోటీలు జరుగుతాయని, ప్రవేశ రుసుం లేదన్నారు. ఈనెల 21 లోపు ఎంట్రీలను యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, లేకపోతే 24వ తేదీ ఉదయం ఏఎన్‌యులో నేరుగా సమోదు చేసుకోవచ్చారు. వివరాలకు 96666 35296 నంబర్‌లో సంప్రదించాలని కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో పూర్వ అథ్లెట్ కృష్ణమోహన్, జాతీయ క్రీడాకారుడు వెంకటేశ్వర్లు, సభ్యులు ఆంజనేయులు, శాప్ కోచ్‌లు శివారెడ్డి, వెంకటేశ్వరరావు, కోచ్ రవి, మన్సూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

16న కవిప్రతిభా పురస్కార ప్రదాన సభ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరావతి సాహితీ మిత్రులు సంస్థ ప్రతి వారం ఫేస్‌బుక్ అమరావతి సాహితీ మిత్రులు గ్రూపులో నిర్వహిస్తున్న కార్యశాలలో సెప్టెంబరు నెలకు ఉత్తమ కవిగా మేడిశెట్టి సుభద్రాకృష్ణ, అక్టోబరు నెలకు ధనుంజయరెడ్డిలు ఈ నెల కవి ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ఉదయం బ్రాడీపేట 2/1లోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో నిర్వహించే అమరావతి సాహితీ మిత్రులు సభలో వీరిని సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఇదే కార్యక్రమంలో సంబరాజు రమణి నిర్వహణలో చిన్న పిల్లల పాటలు, పద్యాలాపనలు ఉంటాయన్నారు. నిక్కచ్చి కవిత పోటీకి అరటి తొక్క అంశంపై కవులెవరైనా పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

అపార్ట్‌మెంట్ పైనుంచి పడి పెయింటర్ మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడి పెయింటర్ మృతి చెందిన ఘటన సీతయ్య డొంకలో జరిగింది. అడవితక్కెళ్లపాడుకు చెందిన రిషీ అలియాస్ సాయి పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఆయన నెహ్రూనగర్‌కు చెందిన మేస్త్రి అశోక్ వద్ద పని చేస్తున్నాడు. సీతయ్య డొంకలో నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌కు రంగులు వేస్తున్న క్రమంలో పైనుంచి జారి కింద పడ్డాడు. తోటి కార్మికులు రిషీని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య మేరి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అటవీ అమరవీరులకు నివాళి

నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ బంగ్లా రోడ్డులోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో అటవీ అమరవీరుల సభ సోమవారం జరిగింది. కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కాశీ విశ్వనాథరాజు, అటవీ శాఖ అధికారి హిమశైలజ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాన్ని, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా గురువులకు సత్కారం

సత్కారం అందుకుంటున్న గురువులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై గురువులకు సోమవారం రాత్రి సత్కార కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, విశ్రాంత అధ్యాపకుడు నూతలపాటి తిరుపతయ్య జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు విశ్వపావని అధ్యక్షత వహించారు. డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి, బెండపూడి లక్ష్మీకుమారి, డాక్టర్ గిరిజాశేషమాంబ, పాటిబండ్ల జానకి, పసుమర్తి పద్మజకుమారి పాల్గొన్నారు. యిమ్మడి అంజనీదేవి బృందం గురువులను సత్కరించారు. అతిథులు, వక్తలు యిమ్మడి అంజనీదేవి బృందం సంగీతానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమాలను యిమ్మడి మల్లికార్జునరావు పర్యవేక్షించారు.

నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే బిల్లుల చెల్లింపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పూర్తయిన అభివృద్ధి పనుల వివరాలు నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన వారికి బిల్లుల చెల్లింపు ఉంటుందని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. గత ఐదు నెలల కాలంలో సుమారు రూ.40 కోట్లకుపైగానే బిల్లులు గుత్తేదారులకు చెల్లించామన్నారు. పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే చెల్లింపులు క్లియర్ చేస్తామన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మంగళ, బుధవారాల్లో ఏఈల వారీగా పూర్తయిన పనుల బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇప్పటి వరకు 280 పనుల అగ్రిమెంట్లకు ఆమోదం తెలిపామని, 115 పనులను నేరుగా పరిశీలన చేశామని తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వ్యాధితో బాధ పడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్వర్ణభారతినగర్‌కు చెందిన నాగరాజు కొంత కాలంగా టీబీ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స పొందుతున్నా తగ్గడం లేదు. మద్యానికి బానిసయ్యాడు. ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోదరి అర్చన గమనించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు

పోటీల విజేతలతో నిర్వాహకులు, అతిథులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బాలానంద కేంద్రం, రుద్ర కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి బాల కళాప్రభ సాంస్కృతిక ఉత్సవాలు, పోటీల ముగింపు వేడుకలు సోమవారం కృష్ణనగర్ లోటస్ ఆద్య పాఠశాలలో జరిగాయి. ముఖ్య అతిథిగా భారతీయ విద్యాభవన్ కార్యదర్శి పెన్మత్స రామచంద్రరాజు పాల్గొని విజేతలైన బాలలను అభినందించి బహుమతులు అందించారు. సభకు బాలానంద కేంద్రం అధ్యక్షుడు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బాలానంద కేంద్రం కార్యదర్శి నడింపల్లి వెంకట గురుదత్, రుద్ర కళాక్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు మాచిరాజు రాజేష్, పీఎస్ఎన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌పీలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం

నమూనాలను వివరిస్తున్న విద్యార్థులు

నవభారత్‌నగర్, గోరంట్ల, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సోమవారం నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోలార్ ఎనర్జీ, చంద్రయాన్-3 వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రత్తయ్య, అకడమిక్ సమన్వయకర్త బి.శైలజ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యాభివృద్ధికి సీపీ బ్రౌన్ విశేష కృషి

మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

గోరంట్ల: తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన్ నిరులా మహిళా కళాశాలలో సీపీ బ్రౌన్ జయంతి సభ సోమవారం జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రాధిక పాల్గొన్నారు. తొలుత సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏపీఎన్జీఓ సంఘం నగర అధ్యక్షుడిగా సూరి

ఎన్నికైన కొత్త కార్యవర్గ సభ్యులు వీరే..

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీఓ సంఘం గుంటూరు నగర అధ్యక్షుడిగా ఎస్.పి.ఎస్.సూరి, కార్యదర్శిగా సీహెచ్.కల్యాణ్ కుమార్, కోశాధికారిగా కోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ వి.విజేత, ఉపాధ్యక్షులుగా కె.చిన్నారావు, బి.సాంబశివరావు, ఎస్.రామకృష్ణ, పి.వి.భావనారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి.విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్.రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, డి.వి.మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి జిల్లా సంఘం అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అభినందించారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

సంపత్‌నగర్ 8వ లైను రామాలయంలో కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం**

అధ్వాన రోడ్లతో అవస్థలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని హోసన్నా మందిరం సమీపంలోని రోడ్లన్నీ గుంతలుగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించినా ఏమాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. గుంతల రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా మారిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

తెలుగు భాషకు వెలుగు నింపిన మహనీయుడు బ్రౌన్


నివాళులర్పిస్తున్న లక్ష్మీనారాయణ, లక్ష్మణరెడ్డి తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: తెలుగు భాషకు నిఘంటువు అందించి వెలుగు నింపిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన సీపీ బ్రౌన్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. 1820లో అప్పటి గవర్నర్ కోరిక మేరకు సీపీ బ్రౌన్ తెలుగు భాషను అధ్యయనం చేసి అనేక ప్రాచీన గ్రంథాలను వెలుగులోకి తెచ్చారన్నారు. పదవీ విరమణ అనంతరం లండన్‌లో తెలుగు భాషా బోధనలను కొనసాగించారన్నారు. డాక్టర్ శివశంకర్, లక్ష్మణరెడ్డి, ధనుంజయరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి సాధ్యం

మంత్రి సవితకు బుద్ధుడి ప్రతిమ బహూకరిస్తున్న ప్రతినిధులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి సాధ్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా నాయకులు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆమెను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి సవిత మాట్లాడుతూ ఆదరణ 3.0లో కురుమ వర్గీయులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రతినిధులను అభినందించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణ

మాట్లాడుతున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వేదికపై డీపీఎం రాజకుమారి, డీఏవో గోపీచంద్ తదితరులు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్రంలో ఆదరణ పెరుగుతుందని 'రైతు నేస్తం' ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని ఆ సంస్థ ఆవరణలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అయిదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి సాగులో అవలంబించే 9 సార్వత్రిక సూత్రాలు, మెలకువలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజకుమారి, డీఏవో గోపీచంద్‌లు ప్రకృతి వ్యవసాయ ఉప ఉత్పత్తుల ప్రాధాన్యంపై ప్రసంగించారు.

ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేస్తాం

పనులు పరిశీలిస్తున్న ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ శ్రీనివాసరావు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ చొరవతో రూపుదిద్దుకుంటున్న చినకాకాని వద్ద వంద పడకల వైద్యశాలను వైద్య ఆరోగ్యశాఖ ఏడాదిలోపు పూర్తి చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకుని నిర్మాణం కొనసాగిస్తున్నట్లు ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం వైద్యశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి లోకేశ్ నేతృత్వంలో వైద్యశాలను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనులు వేగంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కేఎల్‌రావు కాలనీ నివాసితులతో సమావేశం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని కేఎల్‌రావు కాలనీలోని పలువురు నివాసితులతో నగర పాలక అధికారులు సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు. రాజధాని అమరావతి నుంచి తాడేపల్లిలోని పాత జాతీయ రహదారిని కలుపుతూ ఈ-3 రోడ్డు నిర్మాణంలో భాగంగా కొండవీటివాగు ఎత్తిపోతల వద్ద డెల్టా కాలువపై స్టీల్ వంతెన నిర్మాణం చేపట్టారు. దీనికి అనధికారికంగా కేఎల్‌రావు కాలనీలో అనధికారికంగా నిర్మించిన గృహాలు అడ్డంకిగా మారాయి. ఈ నేపథ్యంలో సుమారు 90 మంది నివాసితులను తాడేపల్లిలోని జోనల్ కార్యాలయంలో సమావేశపరిచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని నివాసితులు కోరారు. ప్రస్తుతం ఉన్న ఇంటికి నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా అంశాలను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు అధికారులు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తోపాటు నగరపాలక ప్రణాళికా విభాగం అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎయిమ్స్ కార్మికుల నిరసన

మంగళగిరి, న్యూస్‌టుడే: ఎయిమ్స్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన నిరసన ఏడో రోజుకు చేరింది. హైదరాబాద్ లేబర్ కోర్టు కార్మికుల బకాయిలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ అమలు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. సోమవారం ఆయన కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. గతంలో పని చేసిన సెక్యూరిటీ గార్డులకు, వర్కర్లకు రూ.69 లక్షలు బకాయిలు చెల్లించాలని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వేముల దుర్గారావు, కాజ వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు బుజ్జిబాబు, రవి, సతీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్ఎంఎస్‌ను వినియోగించుకోండి

మంగళగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మంగళగిరి గ్రామీణ ప్రాంతాల ప్రజలు చోరీలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. సోమవారం 'మీ ఇంటి భద్రత.. మా బాధ్యత' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఊర్లు వెళ్లే వారు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే ఎల్‌హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ద్వారా నిఘా పెడతామని చెప్పారు. ఇళ్ల ముందు నిలిపిన బైక్‌లకు విధిగా తాళం వేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వైభవంగా వనసమారాధన

ముట్లూరు అద్దంకమ్మ ఆలయంలో దీపోత్సవం

పెదనందిపాడు: ఎల్ఎం పాఠశాలలో..

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు గ్రామంలో అద్దంకమ్మ, తాళ్లమ్మల దేవాలయాల ప్రాంగణంలో మహిళల సామూహిక వనసమారాధన కార్యక్రమం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు అమ్మవార్లకు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు యర్రగుంట్ల కళావతి, సర్పంచులు పాతూరి శివపార్వతి, జటావత్ దేవి, ఎంపీటీసీ సభ్యులు గోగినేని కల్యాణ చక్రవర్తి, ఏఎంసీ డైరెక్టర్ పులికొండ నాగమణి తదితరులు హాజరయ్యారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం, పునర్వసు నక్షత్రం సందర్భంగా స్థానిక కోదండ రామాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఏకాహ భజన చేశారు. నంగినేని శంకరరావు సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎల్ఎం పాఠశాల, శ్రీనివాస పాఠశాలలో పూజలు చేసి దీపోత్సవం నిర్వహించారు.

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌వీఆర్‌జేసీ విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన వారితో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

చౌడవరం (కాకుమాను), న్యూస్‌టుడే: చౌడవరంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 114 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను అభినందించారు. ప్రముఖ ఆటోమొబైల్ భాగాల తయారీ సంస్థ 'డెల్ఫీ టీవీఎస్' కంపెనీలో ఉద్యోగాలు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. వారందరికి ఆకర్షణీయమైన జీతంతోపాటు ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ. 18 వేలు చొప్పున ఇస్తారని చెప్పారు. నూతన ఆవిష్కరణలే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 62 మంది ఈసీఈ విద్యార్థులు, 33 మంది ఈఈఈ, 19 మంది మెకానికల్ విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు మురళీ మోహన్, జగదీష్, ట్రెజరర్ కృష్ణప్రసాద్, డైరెక్టర్లు రవీంద్ర, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు మజూరీ 40 శాతం పెంచాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో చేనేత కార్మికులకు మజూరీ 40 శాతం పెంపుపై చేనేత కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన సోమవారం పాత మంగళగిరి చేనేత వాడల్లో కార్మికులకు అవగాహన కల్పించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు మజూరీలు పెంచాలని మాస్టర్ వీవర్స్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ నెల 12న చేపట్టిన మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. గత రెండేళ్ల క్రితం పెంచిన మజూరీల పెంపు కాల పరిమితి ఈ నెల 19వ తేదీతో ముగుస్తున్నందున తిరిగి వేతనాలు పెంచుకునేందుకు జరిగే ఉద్యమంలో కార్మికులంతా భాగస్వాములు కావాలని కోరారు. ఐక్యవేదిక ప్రతినిధులు పిల్లలమర్రి బాలకృష్ణ, గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, జంజనం వెంకట సుబ్బారావు, రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ప్రత్తిపాడు(కాకుమాను): ప్రత్తిపాడు అక్షయ పాఠశాల విద్యార్థులు ఇటీవల మంగళగిరిలో నిర్వహించిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీలలో సత్తా చాటారని ఛైర్మన్ వెలగా రాఘవయ్య చౌదరి తెలిపారు. 11 మంది విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారన్నారు. నాగ ప్రణవ్, శ్రీధ్వని, ఆసియాలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

ఏపీ ఇవీ

వృద్ధులకు దుప్పట్ల అందజేత

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శివాలయ ప్రాంతంలో చలికి వణికిపోతున్న వృద్ధులను గమనించిన ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సోమవారం వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. చలికి వారు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆయన ఈ సాయం అందించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కండ్రిక గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. అమెరికా ఫోర్ ప్రింట్ ఛారిటీ, వెంకటసాయి ఫౌండేషన్(న్యూ దిల్లీ), విజయవాడకు చెందిన సిద్ధార్థ మెడికల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా కళ్లు, దంతం వంటి వివిధ రకాల పరీక్షలు చేశారు. మొత్తం 250 మంది దాకా రోగులు వినియోగించుకున్నారు. ఆయా సంస్థల ప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు నల్లమడ వాగు కట్ట వద్ద 30 ఏళ్ల నుంచి పాకలలో నివాసం ఉంటున్న తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సోమవారం స్థానికులు ఉప తహసీల్దార్ కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు. వర్షాలు కురిసినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు.. కోర్టులో హాజరు

ముట్లూరు(వట్టిచెరుకూరు): స్నేహితులతో కలిసి గంజాయి విక్రయిస్తున్న కేసులో ముట్లూరుకు చెందిన బాలాజీ నిందితుడిగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం అతడిని అరెస్ట్ చేసి గుంటూరులోని ప్రత్యేక కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ రామానాయక్ తెలిపారు.

బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంటరి మహిళను బెదిరిస్తున్న గుర్తుతెలియని వ్యక్తిపై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నవులూరు గ్రామంలో నివసిస్తున్న ఒంటరి మహిళ అన్న ఓ కేసులో జైలు ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి తనకు ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతోపాటు అసభ్యకర వాయిస్ మెసేజ్‌లు పంపిస్తున్నాడని ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బైక్ అడ్డుపెట్టాడని రాడ్డుతో దాడి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : కంకిపాడులో ఓ ద్విచక్రవాహనదాడిపై ఓ వ్యక్తి రాడ్డుతో దాడి చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. దుగ్గిరాల మండలం పెదకొండూరుకు చెందిన మద్దాలి శ్రీకాంత్ పెయింటర్. సోమవారం అతను ఉయ్యూరులోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతూ కంకిపాడులో అల్పాహారం చేసేందుకు విజయలక్ష్మి సినిమాహాల్ వద్ద హోటల్ పక్కన తన ద్విచక్ర వాహనాన్ని నిలిపాడు. ఈ క్రమంలో హోటల్ వెనుకనున్న అపార్టుమెంట్‌లో నివసించే కొండేటి రవి కారులో బయటకు వస్తూ శ్రీకాంత్ ద్విచక్ర వాహనం అడ్డు ఉందని అతనితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో కారులోని రాడ్డు తీసి శ్రీకాంత్‌ను విచక్షణారహితంగా కొట్టగా తలకు తీవ్రగాయమైంది. స్థానికులు రవిని పట్టుకుని.. కంకిపాడు పోలీసులకు అప్పగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

కారు, ఆటో ఢీ.. చోదకులకు తీవ్ర గాయాలు

ఫిరంగిపురం (గ్రామీణం, న్యూస్‌టుడే: వేములూరిపాడు మాల్కాజ్‌గిరి చెరువు వద్ద సోమవారం మధ్యాహ్నం ఎదురెదురుగా వస్తున్న కారు, సరకు రవాణా ఆటో ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ఘటనలో చోదకులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పల్నాడు జిల్లా సాతులూరుకు చెందిన ఒక రైస్ మిల్లు నుంచి ఆటోలో బియ్యం బస్తాలు గుంటూరు తరలిస్తున్నారు. మండలంలోని మాల్కాజ్‌గిరి చెరువు వద్దకు ఆటో వెళ్లింది. అదే సమయంలో గుంటూరు నుంచి కారు నరసరావుపేట వెళ్తుంది. ఈ క్రమంలో రెండూ ఢీ కొట్టుకున్నాయి. ఆటో రోడ్డు పక్కకు దూసుకుపోయి పల్టీ కొట్టింది. ఆయా వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ జాన్‌ఖాన్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వాహనాలు పక్కకు తీయించి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

కాలువలో యువకుడి గల్లంతు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి కాలనీ సమీపంలోని గుంటూరు కాలువలో సోమవారం ఓ యువకుడు గల్లంతయ్యాడు. మంగళగిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడేపల్లికి చెందిన ఇరువురు భవానీ భక్తులు కుంచాల ఏసుబాబు(22) మరో యువకుడు కలసి ఆ ప్రాంతంలో భవన నిర్మాణ పనులకు వచ్చారు. ఇరువురు స్నానం చేసేందుకు కాలువలోకి దిగారు. ఈ క్రమంలో ఏసుబాబు నీటిలో జారిపోయి గల్లంతయ్యాడు. అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ నాయక్ తెలిపారు.

కారు బీభత్సం
- టైరు పేలి రెండు బైక్‌లను ఢీకొన్న వైనం
- ఇద్దరికి తీవ్ర గాయాలు

108 వాహనంలో క్షతగాత్రుల తరలింపు

మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: దుగ్గిరాల మండలం మోరంపూడి వద్ద కారు టైరు పేలి రెండు ద్విచక్రవాహనాలను ఢీ కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి నుంచి తెనాలి వెళుతున్న కారు మోరంపూడి వద్దకు రాగానే ముందు టైరు పేలి అదుపుతప్పింది. కారు నడుపుతున్న మహిళ ప్రయత్నించినా వాహనం ఆగలేదు. పూర్తిగా కుడివైపుకు వచ్చేసి మంగళగిరి వెళుతున్న రెండు ద్విచక్రవాహనాలను ఢీ కొట్టింది. ఒక వాహనంపై అమృతలూరుకు చెందిన బధిర దంపతులు శిరీష, ఆమె భర్త వెళుతున్నారు. ప్రమాదంలో శిరీష కాలికి తీవ్ర గాయం కాగా.. ఆమె భర్తకు స్వల్పగాయాలు అయ్యాయి. మరో వాహనంపై వెళుతున్న బేతపూడికి చెందిన కర్నాటి వెంకట్రావ్ కుడికాలు విరిగింది. బాధితుల్ని దుగ్గిరాల 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారు అక్కడ చికిత్స పొందుతున్నారు.

యూకో బ్యాంక్

రూ.2,00,000/- అని,
5) ఋణగ్రహీత : మెస్సర్స్ ఎవన్‌ఆర్‌కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని మరియు వేలం ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో బదులుగా వేలం ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అని, నోటీసు తేది : 08-11-2025 కు బదులుగా నోటీసు తేది : 07-11-2025 అని చదువుకొనగలరు. మిగిలిన నియమనిబంధనలతో ఎటువంటి మార్పులేదు.
ప్రదేశం : గుంటూరు
తేది : 07-11-2025
సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, గుంటూరు.

రైలుపట్టాలపై మృతదేహం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మంగళగిరి-నంబూరు రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలపై ఓ వ్యక్తి మృతదేహం ఉందని సోమవారం జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ అంజిబాబు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతుడి వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండొచ్చని చెప్పారు. వివరాలు తెలిసినవారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలన్నారు.

పిల్లల డబ్బు ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు

కల్లూరి నాగేశ్వరి, ఆమె కుమార్తె లావణ్య

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బ్యాంకులో దాచుకున్న డబ్బును తన బావ తీసేసుకుని ఇవ్వడం లేదని, అడుగుతుంటే దాడి చేశాడంటూ ప్రత్తిపాడుకు చెందిన కల్లూరి నాగేశ్వరి తన కుమార్తెతో కలిసి సోమవారం ఎస్పీ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో పుట్టింటివారు చెరో రూ.50 వేల చొప్పున ఇచ్చారన్నారు. మేనమామ వసంతరావును నామినీగా పెట్టి పెద్దపాప పేరుతో చైతన్య గోదావరి బ్యాంకులో రూ.50 వేలు జమ చేశామన్నారు. మరో రూ.50 వేలను తన పేరుమీద బ్యాంకులో వేస్తానని, పిల్లల డబ్బుకు తనది హామీ అన్ని బావ నమ్మించి అదే బ్యాంకులో ఆయన పేరుమీద డిపాజిట్ చేశారని చెప్పారు. ఆ డబ్బును అతను తీసేసుకుని సొంతానికి వాడుకున్నారని తెలిపారు. ఇవ్వమని అడిగితే కొట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. జగనన్న కాలనీలోని ఇంటి స్థలం పట్టాలు, పిల్లల ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు అతని వద్దే ఉంచుకుని ఇవ్వడంలేదని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
MSME బ్రాంచ్-21228, 3/265, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్‌వియస్ రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ : 524002
అధీకృత అధికారి వివరములు : శ్రీ కుంచి అమర్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. : 99498 65463

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చర & స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ పవన్ ఆటోమోటివ్స్ మరియు లాజిస్టిక్స్, 1. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి : ఎం.వెంకటేష్ 2. ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జిపిఏ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి : ఎం.వసంత కుమార్,
రిజిష్టర్డు కమ్ బిజినెస్ అడ్రస్: ఆర్.యస్.నెం.346-బి, 346-సి, 347-బి, కాకుటూరు గ్రామం, వెంకటాచలం మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా. పిన్ కోడ్-524001.
హామీదారు/లు: 1. శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి: ఎం.వెంకటేష్, ఫ్లాట్ నెం.101, అస్సెంట్ అపార్ట్‌మెంట్స్, కావూరి హిల్స్, కాకతీయ హిల్స్, మాదాపూర్, తెలంగాణ. పిన్ కోడ్-500081. 2. శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జిపిఏ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి: ఎమ్.వసంత కుమార్, డోర్ నెం.1-98-9-12/ఏ1, ఫ్లాట్ నెం.402, జూబ్లీ సైబర్ గ్రాండ్, మాధాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500081
A/c. No/s. 41462469801 (Cash Credit), 41462508739 (Term Loan), and 42649761557 (EDFS)

డిమాండు నోటీసు తేది: తేది.16.05.2025 | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2025 నాటికి రూ.5,16,09,015/- + తేది.17.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును)

స్థిరాస్తి వివరములు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పండరీపురం ఏరియా, గుంటూరు గ్రామంలోని డోర్ నెం.30, మున్సిపల్ పాత వార్డు నెం.2, క్రొత్త వార్డు నెం.5, బ్లాకు నెం.1, టి.యస్.నెం.23/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.5-16117 చ.అ.లలోని 447 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి డోర్ నెం.5-78-31/2, అసెస్‌మెంట్ నెం.1021018076 లతో గల ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు). హద్దులు: తూర్పు: రావూరి శ్రీనివాసాయ గణపల్ల గారికి చెందిన ఆస్తి-75 అడుగులు, పడమర: దేసిరాజు సాంబశివరావు గారికి చెందిన స్థలము-75 అడుగులు, ఉత్తరం: పులిపాక శేషమ్మ గారికి చెందిన గోడ ఆస్తి-63 అడుగులు, దక్షిణం : 24 అడుగులు వెడల్పు రోడ్డు-51-6 అడుగులు.
ఈ హద్దుల మధ్య 477 చ.గ.లు (లేదా) 411-65 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు), సదరు ఆస్తి డాక్యుమెంట్ నెం.9227/2022, తేది.22-07-2022. ప్రకారం శ్రీమతి గాయత్రి, తండ్రి ఎమ్.వెంకటేశ్ గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.3,26,00,000/- | ధరావత్తు : రూ.32,60,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 12-12-2025 | సమయం : మ॥ 03.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.11-11-2025 నుండి 11-12-2025, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరముల కొరకు 1) శ్రీమతి వి.సత్యలక్ష్మి, మేనేజర్, మొబైల్ నెం. : 89778 31648, 2) శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336
తేది : 10-11-2025, ప్రదేశం: నెల్లూరు | సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుండాలపాడుకు చెందిన బ్రహ్మం ఫిరంగిపురం నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా.. నుదురుపాడు శివారు ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో గాయపడిన బ్రహ్మంను ఆ సమయంలో అటుగా వెళ్తున్న నుదురుపాడుకు చెందిన వైకాపా నేత గొట్టం చౌడయ్య తన కారులో నరసరావుపేట ఆసుపత్రి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

సంతకాల సేకరణ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైకాపా నాయకుడు ఆలోకం సురేష్, కార్యకర్తలు సోమవారం తుళ్లూరులో విద్యార్థులు, గృహస్థుల నుంచి సంతకాలు స్వీకరించారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

అనధికార లేఅవుట్లపై సీఆర్డీఏ కొరడా

లాం వద్ద అనధికార లేఅవుట్‌ను తొలగిస్తున్న అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్‌లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్లు క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

గల్లంతైన యువకుల్లో ఒకరి మృతదేహం గుర్తింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం రాయపూడి సమీపంలోని కృష్ణానదిలో ఆదివారం స్నానం చేయటానికి దిగి గల్లంతైన యువకుల్లో బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన పవన్ (24) మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. తుళ్లూరు పోలీసు, రెవెన్యూ విభాగాల సమాచారంతో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన దినేష్ (23) ఆచూకీ తెలియాల్సి ఉంది. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Gadde. Madhu Sudhana Rao S/o Gadde Prabhakara rao R/o. Guntur (Pattabi Puram) have lost my Passport No: A3608406 while Going to get Xerox (Passport) at Krishna Nagar main Road. If Found Pls Call: 91776 91237.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూప్, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబికేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No:6-11-39, 1st Floor Backside Office/Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

ఆర్మీ శ్రీను బ్యాటరీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన హెల్పర్స్ (5) మరియు సేల్‌పర్సన్స్ (5) కావలెను. ✆ 62814 94701, 73820 30370.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST & TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

గుంటూరులోని శానిటరీషాపులో కంప్యూటర్ బిల్స్‌చేయుటకు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) కావలెను. వ॥ 30సం॥లోపు, జీ॥12k-15k. ✆ 9493656892.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్: 94907 06437.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

శ్రీనివాసరావు

ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియామకం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో ఏపీ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మంగళగిరికి చెందిన చిన్నకోట శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం కార్పొరేషన్ జాబితాను ప్రకటించింది. ఇందులో 14 మంది సభ్యులను నియమించగా మంగళగిరి నియోజకవర్గానికి ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఈ మేరకు కౌలు రైతులతో కలిసి మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని కాజ సచివాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. యజమాని సంతకంతో పని లేకుండా పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని కోరారు. ఆ సంఘం నాయకులు అప్పికట్ల ప్రకాశరావు, ఆర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఏసిపిసి, 28-1-52, కన్నావారితోట, గుంటూరు-522 004. ఫోన్: 0863-2337730.
ఇ-మెయిల్: sbi.05256@sbi.co.in సెల్: 98665 17989

(నిబంధన 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) తేది: 05-11-25

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (నెం.3/2002) క్రింద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఏసిపిసి, కన్నావారితోట, గుంటూరు, గుంటూరుజిల్లావారు దిగువ సంతకందారును ఆథరైజ్డ్ ఆఫీసర్‌గా నియమించడమైనది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 3వ నిబంధనతో చదివే 13(12) విభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదినుండి 60 రోజుల్లోగా అనగా 06-09-2025 నాటికి రూ.17,56,498/- (పదిహేడులక్షల యాభైఆరువేల నాలుగువందల తొంభైఎనిమిది రూపాయలు మాత్రమే), నోటీసులో తెలిపిన ప్రకారం 07-09-25 నుండి భవిష్యవడ్డీ మరియు వాటిపై తదనంతర వడ్డీ మరియు ఖర్చులతో కలిపి తిరిగి చెల్లించవల్సిందిగా బకాయిదారులైన శ్రీమతి తోటకూర జ్యోతి w/o తోటకూర వీరబాబు మరియు హామీదారు శ్రీ తోటకూర వీరబాబు s/o శ్రీ జి.వీరయ్య, వీరందరూ ఫ్లాట్ నెం.102, పల్లవినగర్ రెసిడెన్సీ, ఎన్‌హెచ్-5, ఇన్నర్‌రింగ్‌రోడ్, గుంటూరు-522 006, గుంటూరుజిల్లా (ఏపి) వారిని కోరుతూ రిజిస్టర్డ్ పోస్టుద్వారా 06-09-2025న ఒక డిమాండ్‌నోటీసు జారీచేయడమైనది.

పైన తెలిపిన మొత్తం తిరిగి చెల్లించడంలో బకాయిదారు/తనఖాదారులు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదివే చట్టంలోని 13వ విభాగపు (4)వ ఉపవిభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని 2025 నవంబరు 05వ తేదిన దిగువ సంతకందారుచే స్వాధీనం చేసుకోవడమైనదని బకాయిదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరపరాదని, ఏవేని లావాదేవీలు జరిపినపక్షంలో అవి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జ్‌కి అనగా 06-09-2025 నాటికి గల బకాయిమొత్తం రూ.17,56,498/- (పదిహేడులక్షల యాభైఆరువేల నాలుగువందల తొంభైఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వాటిపై భవిష్యవడ్డీ, ఖర్చులు మొ॥ వాటికి లోబడి వుంటాయని బకాయిదారు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీ ఆస్తుల్ని విడిపించుకునేందుకు, లభించిన గడువుకు సంబంధించి, చట్టంలోని 13వ విభాగపు 8వ ఉపవిభాగంలోని నిబంధనలను గమనించవల్సిందిగా హామీదారులు/తనఖాదారులను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ : శ్రీమతి తోటకూర జ్యోతి w/o శ్రీ తోటకూర వీరబాబు చెందిన స్థిరాస్తియొక్క వివరణ : షెడ్యూలు-ఎ (భూమి): గుంటూరుజిల్లా రిజిస్ట్రర్ - నల్లపాడు సబ్‌రిజిస్ట్రార్ - నల్లపాడు గ్రామం డి.నెం.747, 748 - 2477 చ.గజాల లేదా 2071.01 చ.మీటర్లు విస్తీర్ణం. 2/2008/GNT ప్రకారం, లేఅవుట్ అప్రూవ్డ్ ప్లాన్‌ప్రకారం స్థలంలోని ప్లాట్ నెం.1 మరియు ఇందులో నిర్మించబడిన "పల్లవి సుధ హైట్స్" అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: జి.శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి మరియు వారి పొలంలోకి 197.50 అడుగులు, దక్షిణం: ఇతరులకు చెందిన భూమి 131.90 అడుగులు, తిరిగి తూర్పు: వాకర్స్ నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన భూమి 17.60 అడుగులు, పడమర : 40 అడుగుల వెడల్పు రోడ్డు 47.90 అడుగులు, ఉత్తరం : శారదాదేవి ఆదికంపెనీకు చెందిన ప్లాట్ నెం.2 - 60.00 అడుగులు, తిరిగి పడమర : ప్లాట్ నెం.2 - 34.00 అడుగులు, ప్లాట్ నెం.3 - 34 అడుగులు, ప్లాట్‌నెం.4 - 34 అడుగులు, ప్లాట్ నెం.5 - 34 అడుగులు, ప్లాట్ నెం.6 - 902 అడుగులు (మొత్తం 145.20 అడుగులు) - 145.20 అడుగుల విస్తీర్ణం గల ఇతరులకు చెందిన భూమి 63.80 అడుగులు.

షెడ్యూలు-బి (ఫ్లాట్): స్వాయంభవమైన మరియు అన్ని ఉపకరణాలు మొదలైనవి హక్కులతోపాటు అన్ని సాధారణ సదుపాయాలతో "పల్లవి సుధ హైట్స్" లోని (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో సహా) మొదటిఅంతస్తులో 1000 చ.అడుగుల విస్తీర్ణంలో (గ్రౌండ్‌ఫ్లోర్‌లో గల నెం.102 (బాదిరిస్తా) ఫ్లాట్‌నెంబరు మరియు పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తిలోని 37.65 చ.మీటర్లు లేదా 45.04 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్యపు మరియు నిర్దిష్టపర్చబడిన వాటా స్థలం. ఇది 16-12-2020 తేదినాటి రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 8166/2020 ద్వారా శ్రీమతి తోటకూర జ్యోతి పేరున రిజిస్టర్ కాబడినది. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : కామన్ కారిడార్, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ఓపెన్ టుస్కై మరియు మెట్లగది.

ప్రదేశం: గుంటూరు
తేది: 05-11-2025
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున
ఆథరైజ్డ్ ఆఫీసర్ (ఆర్ఏసిపిసి) (05256), గుంటూరు-522004.

అందని జలం.. అల్లాడుతున్న జనం

తాడికొండ, తుళ్లూరు, న్యూస్‌టుడే: తాడికొండ నియోజకవర్గ పరిధిలో పలు పల్లెల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. తాడికొండ మండలం గరికపాడు గ్రామంలో 2010లో తాగునీటి ట్యాంక్ నిర్మించారు. చెరువు కట్టపై మోటారు గది ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు ట్యాంకును ఉపయోగించిన దాఖలాలు లేవు. చెరువు అందుబాటులో ఉన్నా తమకు కష్టాలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరిన ఈ ట్యాంకుకు తూతూమంత్రంగా మరమ్మతు చేసి వదిలేశారు. నీటి నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. గ్రామంలో 10 వార్డులు.. 5,674 మంది జనాభా ఉన్నారు. నీటి సరఫరా చేసేందుకు వీలులేకపోవడంతో పైప్‌లైన్లు వేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు. దీంతో ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్‌పై ఆధారపడ్డారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, నిధులు మంజూరుకాగానే సమస్యను పరిష్కరిస్తామని ఈవోపీఆర్డీ రమణ తెలిపారు.

టిడ్కో గృహాల్లో ఇదీ పరిస్థితి..

తుళ్లూరు మండలంలో సీఆర్డీఏ నిర్మించిన టిడ్కో గృహాలను తాగు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. దొండపాడు, అనంతవరంలో టిడ్కో గృహ సముదాయాలకు హరిశ్చంద్రపురం రక్షిత తాగు నీటి పథకం నుంచి తాగు నీరు అందిస్తున్నారు. కృష్ణానదిలో వరద ఉద్ధృతి పెరిగిన సమయంలో కొన్ని రోజులు తాగు నీటి సరఫరా నిలిచిపోతుంది. ఆ సమయంలో గ్రామంలోకి వెళ్లి డబ్బాల్లో మంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ✤ ఐనవోలు గ్రామంలో నిర్మించిన టిడ్కో గృహాలకు గ్రామంలోని మంచి నీటి చెరువు నుంచి తాగు నీరు అందిస్తున్నారు. ఫిల్టర్ బెడ్ లేకపోవటంతో తరచూ మంచి నీరు రంగు మారి వస్తుంది. ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గరికపాడులో నిరుపయోగంగా ట్యాంక్

బావులే ఆధారం..

గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించి 15 ఏళ్లు దాటింది. ఇప్పటి వరకు ఏ ఇంటికీ చుక్క నీరు అందింది లేదు. గ్రామంలో ఉన్న రెండు బావులే ఆధారం. -ఎం.నాగేశ్వరరావు, స్థానికుడు

పేరుకే మంచి నీటి చెరువు...

పేరుకే గ్రామంలో మంచినీటి చెరువు ఉంది. దాని నిర్వహణ లేకపోవడంతో చుట్టూ వ్యర్థాలు చేరాయి. ఆర్థిక భారమైనప్పటికీ మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నాం. -జి.గోపీకృష్ణ, స్థానికుడు

లాం పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

తాడికొండ: లాం గ్రామ పంచాయతీలో 2021-22 నుంచి 2025 వరకు నిధుల దుర్వినియోగం జరిగిందని 13వ వార్డు మెంబర్ షేక్ సుభానీ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజారోగ్యం, పీడబ్ల్యూఎస్, విద్యుత్తు సామగ్రి కొనుగోలు, పెట్రోల్, డీజిల్ కొనుగోలు, కార్యాలయ ఖర్చులు, 14, 15 ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులతో వేసిన సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రెయిన్స్, గ్రావెల్ రోడ్డు పనుల లెక్కల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచి దురుసుగా మాట్లాడుతూ, ఇద్దరు రాజకీయ నాయకులను ఉసిగొల్పి బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. పుట్ట మణికుమార్ అనే వ్యక్తి నిత్యం పంచాయతీ కార్యాలయంలో ఉంటూ కార్యదర్శి గది తాళాలు తన వద్దనే ఉంచుకుని పెత్తనం చెలాయిస్తున్నారని పేర్కొన్నారు.

29, 30 తేదీల్లో బాలోత్సవ్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న బాలోత్సవానికి సంబంధించిన మూడో బాలల పండగ ఆహ్వాన పత్రికలను ఆహ్వాన కమిటీ ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. నిడమర్రు రోడ్డులోని అరవింద మోడల్ స్కూల్‌లో ఈ ఉత్సవం రెండు రోజులు జరుగుతుందని ప్రకటించారు. 37 రకాల అకడమిక్ కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలబాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు దీన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కమిటీ గౌరవ అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శాంతి రెడ్డి, పైగెడ రాజశేఖర్, వీవీ ప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో అందెశ్రీకి సుస్థిర స్థానం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: అభ్యుదయ కవిగా తెలుగు ప్రజల హృదయాల్లో అందెశ్రీ సుస్థిర స్థానం సంపాదించారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డాక్టర్ పాపినేని శివ శంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణలు అన్నారు. గుంటూరు గ్రామీణం పరిధిలోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం జరిగిన అందెశ్రీ సంతాప సభలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, విశ్రాంత ఆచార్యులు కృపాచారి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి, న్యూస్‌టుడే: సినీగేయ రచయిత అందెశ్రీ మృతి సాహిత్య లోకానికి తీరని లోటని మంగళగిరి సాహితీ వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. సమాజాన్ని మేల్కొలిపే గీతాలను రచించి ప్రజల మనసును గెలుచుకున్న అందెశ్రీ ధన్యజీవి అని పేర్కొన్నారు. ఆయన మృతికి సాహితీ వేదిక సభ్యులు సంతాపం ప్రకటించారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఏసిపిసి, 28-1-52, కన్నావారితోట, గుంటూరు-522 004. ఫోన్: 0863-2337730.
ఇ-మెయిల్: sbi.05256@sbi.co.in సెల్: 98665 17989

(నిబంధన 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) తేది: 06-11-25

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3/2002) క్రింద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఏసిపిసి, కన్నావారితోట, గుంటూరు, గుంటూరుజిల్లావారు దిగువ సంతకందారును ఆథరైజ్డ్ ఆఫీసర్‌గా నియమించడమైనది. సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 3వ నిబంధనతో చదివే 13(12) విభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదినుండి 60 రోజుల్లోగా అనగా 22-08-2025 నాటికి రూ. 20,66,284/- (ఇరవైలక్షల అరవైఆరువేల రెండువందల ఎనభైనాలుగురూపాయలు మాత్రమే), నోటీసులో తెలిపిన ప్రకారం 23-08-25 నుండి భవిష్యవడ్డీ మరియు వాటిపై తదనంతర వడ్డీ మరియు ఖర్చులతో కలిపి తిరిగి చెల్లించవల్సిందిగా హామీదారులైన 1. శ్రీమతి చల్లా అనంతలక్ష్మి (ఋణగ్రహీత) w/o లేట్ శ్రీ చల్లా ఆంజనేయులు, 2.శ్రీమతి చల్లా అనంతలక్ష్మి (భార్య మరియు మరణించిన చల్లా ఆంజనేయులు యొక్క చట్టబద్ధవారసులు), 3.శ్రీ చల్లా అనంతలక్ష్మి (మరణించిన చల్లా ఆంజనేయులుయొక్క చట్టబద్ధవారసులు మరియు BMNG ఆఫ్ చల్లా మహేంద్రనాథ్) మరియు 4.శ్రీ చల్లా రాధాచరణ్ (మరణించిన చల్లా ఆంజనేయులుయొక్క కుమారుడు మరియు చట్టబద్ధవారసులు), వీరందరూ ఫ్లాట్ నెం. 1ఎ, లక్ష్మీవిట్టల్ అపార్ట్‌మెంట్, 4వలైను, ఎస్‌విఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్, గుంటూరు-522 007, గుంటూరుజిల్లా (ఏపి)వాస్తవ్యులను కోరుతూ రిజిస్టర్డ్ పోస్టుద్వారా 22-08-2025న ఒక డిమాండ్‌నోటీసు జారీచేయడమైనది.

పైన తెలిపిన ప్రకారం 22-08-2025 తేదినాటి నోటీసు మీకు అందజేయబడలేదు/మీచే స్వీకరించబడలేదు. కావున 07-09-2025 నాటి ఈనాడు తెలుగు దినపత్రిక మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంగ్ల దినపత్రికల్లోనూ ఇది ప్రచురించబడినది.

ఋణగ్రహీతలు/చట్టబద్ధవారసులు ఈ బకాయిమొత్తం తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని 8వ నిబంధనతో చదివే చట్టంలోని 13వ విభాగంలోని 4వ ఉపవిభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారుచే 2025 నవంబరు 06వ తేదిన స్వాధీనం చేసుకోవడమైందని బకాయిదారు/చట్టవారసులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరపరాదని, ఏవేని లావాదేవీలు జరిపినపక్షంలో అవి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జ్‌కి అనగా 22-08-2025 నాటికి గల బకాయిమొత్తం రూ.20,66,284/- (ఇరవైలక్షల అరవైఆరువేల రెండువందల ఎనభైనాలుగు రూపాయలు మాత్రమే) మరియు వాటిపై భవిష్యవడ్డీ, ఖర్చులు మొ॥ వాటికి లోబడి వుంటాయని ఋణగ్రహీత/చట్టబద్ధవారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీ ఆస్తుల్ని విడిపించుకునేందుకు, లభించిన గడువుకు సంబంధించి, చట్టంలోని 13వ విభాగపు 8వ ఉపవిభాగంలోని నిబంధనలు గమనించ వల్సిందిగా ఋణగ్రహీత/ చట్టబద్ధవారసులను కోరడమైనది.

స్థిరాస్తియొక్క వివరణ : షెడ్యూలు-ఎ (భూమి): దిగువ తెలిపిన హద్దులకు లోబడి వీటి స్వేచ్ఛాయుత ఉపకరణాలతోసహా శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌గా నిర్మించబడిన, యనమదలగ్రామం, ఎల్‌పి నెం. 12/2017, సర్వే డి.నెం. 765/సి, యనమదల గ్రామంవద్ద గల నివాసయోగ్యమైన స్థలంలోని 2224.07 చ.మీటర్లు లేదా 2660.06 చ.గజాల విస్తీర్ణం - ప్రత్తిపాడు సబ్‌జిల్లా - గుంటూరుజిల్లా రిజిస్ట్రేషన్.

తూర్పు: ప్లాట్‌నెం. 7యొక్క మిగులు స్థలం 41.76 మీటర్లు, **దక్షిణం :** గట్టు నరసింహారావుకు చెందిన ఆస్తి 54.20 మీటర్లు, **పడమర :** ప్లాట్‌నెం. 5 యొక్క మిగులుస్థలం 40.00 మీటర్లు, **ఉత్తరం :** 60 అడుగుల వెడల్పురోడ్డు 54.63 మీటర్లు.

షెడ్యూలు-బి (ఫ్లాట్): గుంటూరు, యనమదల గ్రామంవద్ద, అన్ని కామన్ సౌకర్యాలపై హక్కులతోసహా స్టిల్ట్‌ఫ్లోర్‌లో కామన్ పార్కింగ్, కామన్‌ఏరియాతో సహా శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్ లోని మొదటి అంతస్తులోని 1054 చ.అడుగుల ప్లింత్‌ఏరియాతో ఒక ఫినిష్‌డ్ టూబెడ్‌రూమ్ ఫ్లాట్‌నెం.212తో సహా 2224.07 చ.మీటర్ల స్థలం (అనగా షెడ్యూలు ఎ)లేదా 2660.06 చ.గజాల మొత్తం స్థలంలో 36.78 చ.మీటర్ల స్థలం లేదా 44.00 చ.గజాల విస్తీర్ణపు కొలతలతో స్థలం యొక్క అవిభాజ్యపు మరియు నిర్దిష్టపర్చబడని వాటా. ఇది శ్రీమతి చల్లా అనంతలక్ష్మి మరియు శ్రీ చల్లా ఆంజనేయులు పేర్లమీద ఉమ్మడిగా 06-05-2019 తేదిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1306/2019 ద్వారా ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ -గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ వద్ద రిజిస్టర్ కాబడినది. **హద్దులు : తూర్పు:** ఓపెన్ టుస్కై, **దక్షిణం :** ఓపెన్ టుస్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టుస్కై.

ప్రదేశం: గుంటూరు
తేది: 06-11-2025
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున
ఆథరైజ్డ్ ఆఫీసర్ (ఆర్ఏసిపిసి) (05256), గుంటూరు-522004.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC మంగళగిరి (బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (2002 సందు నెం.3) యొక్క 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను & హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది. ఋణగ్రహీతలు & హామీదారులు బకాయి సొమ్మును సదరు సమయములోపు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 సందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తులను తేది 04.11.2025 న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారుల మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్తుల వివరాలు

1. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పదవల నాగలక్ష్మి, భర్త : పి. లక్ష్మి నారాయణ, హెచ్ నెం.5-165/A126, ఇందిరా నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40596436618
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.3,48,565/- (అక్షరాల మూడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెం.39/4(పాత సర్వే నెం.39/3) యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B31, దక్షిణం : బ్లాక్ నెం.B22, తూర్పు : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు. షెడ్యూల్-బి : మంగళగిరి, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ వద్ద రాజీవ్ గృహకల్ప కాలనీ యొక్క సర్వే నెం.39/4(పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B32లోని ఫ్లాట్ నెం.6 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.6 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-7, పడమర : బ్లాక్ నెం.B1, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-5, తూర్పు : ఫ్లాట్ నెం.SF-3.

2. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి నాగిశెట్టి కుమారి, భర్త : సుబ్రహ్మణ్యం, హెచ్ నెం.8-293, రామాలయం దగ్గర, యర్రబాలెం, మంగళగిరి (M), గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40597952610
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,82,493/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెంలు.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.C1, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C3. షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెంలు.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C2లోని ఫ్లాట్ నెం.GF-2 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.GF-2 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.GF-1, పడమర : ఫ్లాట్ నెం.GF-7, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-3, తూర్పు : బ్లాక్ నెం.C3.

3. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి చింతా ఉషా రాణి, భర్త : జగన్మోహనరావు, హెచ్.నెం.9-437, శివాలయం దగ్గర, యర్రబాలెం, మంగళగిరి (M), గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40698515053
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,13,896/- (అక్షరాల నాలుగు లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, సర్వే నెం. నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 11.50 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం ఎకరా 3.475 సెంట్లు భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-5, తూర్పు : ఫ్లాట్ నెం.SF-3. షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 5 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B7లోని ఫ్లాట్ నెం.SF-6 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-6 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-7, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-5, తూర్పు : ఫ్లాట్ నెం.SF-3.

4. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి షేక్ బాజీ బీ, భర్త : కరీముల్లా, హెచ్ నెం.3-37, రాయపూడి, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522237. హోమ్ లోన్ అకౌంట్ నెం.40698549220
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,94,634/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, సర్వే నెం. నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 11.50 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం ఎకరా 3.475 సెంట్లు భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-5, తూర్పు : ఫ్లాట్ నెం.SF-3. షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 5 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C19లోని ఫ్లాట్ నెం.FF-1 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-1 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నెం.FF-8, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-2, తూర్పు : ఓపెన్ టు స్కై.

5. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పోనం అంజనా దేవి, భర్త : నాగరాజు, హెచ్.నెం.1-128, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522237. హోమ్ లోన్ అకౌంట్ నెం.40792000475
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,57,816/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, సర్వే నెం. నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 11.50 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం ఎకరా 5.476 సెంట్లు భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C9. షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 5 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8లోని ఫ్లాట్ నెం.FF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-4, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-2, తూర్పు : ఫ్లాట్ నెం.FF-6.

6. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి ముక్కాల శివ లీల, భర్త : ఎమ్. చెన్నకేశవరావు, హెచ్ నెం.10-258, తిరుపీదుల వారి వీధి, హాస్పేన్ కట్ట, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.41264027551
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,11,405/- (అక్షరాల నాలుగు లక్షల పదకొండు వేల నాలుగు వందల ఐదు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెం.39/4(పాత సర్వే నెం.39/3) యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B31, దక్షిణం : బ్లాక్ నెం.B22, తూర్పు : 9 మీ॥ల వెడల్పు రోడ్డు. షెడ్యూల్-బి : మంగళగిరి, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ వద్ద రాజీవ్ గృహకల్ప కాలనీ యొక్క సర్వే నెం.39/4(పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B32లోని ఫ్లాట్ నెం.4 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-3, పడమర : ఫ్లాట్ నెం.FF-5, దక్షిణం : బ్లాక్ నెం.B22, తూర్పు : 9 మీ॥ల వెడల్పు రోడ్డు.

7. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పెరికల లక్ష్మీకాంత కుమారి, భర్త : రవి కుమార్, హెచ్ నెం.2-105, నేలపాడు, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522203. హోమ్ లోన్ అకౌంట్ నెం.40643963224.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,26,089/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఆరు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5,138 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.A1, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.B2. షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B1లోని ఫ్లాట్ నెం.GF-6 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.GF-6 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.GF-7, పడమర : బ్లాక్ నెం.A1, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-5, తూర్పు : ఫ్లాట్ నెం.GF-3.

8. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి నల్లక ఉషా రాణి, భర్త : ఎన్. వీర వెంకయ్య, హెచ్.నెం.8-295, పెనుమాక రోడ్, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40596436618.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,29,503/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్లూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, పిచుకలపాలెం 2 సర్వే నెం నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 11.50 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం ఎకరా 3.475 సెంట్లు భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C9. షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 5 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B-7 లోని ఫ్లాట్ నెం.SF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-2, పడమర : ఫ్లాట్ నెం.SF-6, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-4, తూర్పు : బ్లాక్ నెం.B-8.

9. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి ధనిసిరి లక్ష్మీ కుమారి, భర్త : శ్రీనివాసరావు, హెచ్.నెం.3-170, మోదుగలంక పాలెం, లింగయ్య పాలెం, తుళ్లూరు(M.D), గుంటూరు జిల్లా-522237. హోమ్ లోన్ అకౌంట్ నెం.40626787102.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,82,369/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్లూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, పిచుకలపాలెం 2 సర్వే నెం నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.476 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, పడమర : బ్లాక్ నెం.C9, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C11. షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 2 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C10 లోని ఫ్లాట్ నెం.FF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-4, పడమర : బ్లాక్ నెం.C9, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-2, తూర్పు : ఫ్లాట్ నెం.FF-6.

10 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పొండి వెంకటేశ్వరమ్మ, భర్త : పి. వెంకట నారాయణ, హెచ్ నెం.1-69, మల్కాపురం, తుళ్లూరు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40605116998.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,04,132/- (అక్షరాల నాలుగు లక్షల నాలుగు వేల నూట ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5,138 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.A1, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.B2. షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B1లోని ఫ్లాట్ నెం.GF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.GF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.GF-2, పడమర : ఫ్లాట్ నెం.GF-2, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-4, తూర్పు : బ్లాక్ నెం.B2.

11 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి కలిసేటి శిరీష, భర్త : కుమార్, హెచ్ నెం.7-66/5, బ్యాంక్ స్ట్రీట్, మందడం, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40643973606
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,20,122/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై వేల నూట ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మందడం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, మందడం ఏరియా, సర్వే నెం.190, 191, 193 & 196 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 3.75 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : ఓపెన్ స్పేస్. షెడ్యూల్-బి : అమరావతి, మందడం, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.190, 191, 193 & 196 నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B1లోని ఫ్లాట్ నెం.SF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-7 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-8, పడమర : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-6, తూర్పు : ఫ్లాట్ నెం.SF-2.

12 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి ఇందనం భవానీ, భర్త : శంకరరావు, హెచ్ నెం.15-165-B46, ఇందిరా నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.41019908289
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,11,056/- (అక్షరాల నాలుగు లక్షల పదకొండు వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి యొక్క పరిధి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, మంగళగిరి యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.37, దక్షిణం : ఫ్లాట్ నెం.TF-7, తూర్పు : ఫ్లాట్ నెం.TF-1. షెడ్యూల్-బి : రాజీవ్ గృహకల్ప కాలనీ వద్ద PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ మంగళగిరి యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B38 లోని ఫ్లాట్ నెం.8 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-8 యొక్క హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.37, దక్షిణం : ఫ్లాట్ నెం.TF-7, తూర్పు : ఫ్లాట్ నెం.TF-1

13 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పదాల పద్మావతి, భర్త : అనిల్ కుమార్, హెచ్ నెం.5-138E, మైలార్ నగర్, జండా చెట్టు సెంటర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40794834749
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,21,200/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి యొక్క పరిధి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, మంగళగిరి యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.B10, పడమర : బ్లాక్ నెం.B1, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.B3. షెడ్యూల్-బి : రాజీవ్ గృహకల్ప కాలనీ వద్ద PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ మంగళగిరి యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19.00 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B2 లోని ఫ్లాట్ నెం.4 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.4 యొక్క హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.B10, పడమర : బ్లాక్ నెం.B1, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-3, తూర్పు : ఫ్లాట్ నెం.GF-5.

14 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి తాళ్లూరి అరుణ కుమారి, భర్త : ఇస్సాకు, ఇంటి నెం.3-378A, మక్కేవారి పేట, నవులూరు, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.41777679967
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.3,90,316/- (అక్షరాల మూడు లక్షల తొంభై వేల మూడు వందల పదహారు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నిడమర్రు ఏరియా, సర్వే నెం.217 & 218 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 3.95 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.A-4, పడమర : బ్లాక్ నెం.B-4, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : పార్కింగ్ స్థలం. షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.217 & 218 నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19.00 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B5 లోని ఫ్లాట్ నెం.SF-5 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-5 యొక్క హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.A-4, పడమర : ఫ్లాట్ నెం.SF-4, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-6, తూర్పు : ఓపెన్ టు స్కై.

15 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ షేక్ అబ్దుల్ రహీమ్, తండ్రి : షేక్ మస్తాన్, హెచ్.నెం.5-1/1, 5వ వార్డు, మసీద్ బజార్, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40805322437.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,16,996/- (అక్షరాల నాలుగు లక్షల పదహారు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 11.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5,138 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B-4, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.B-6. షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19.00 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B5లోని ఫ్లాట్ నెం.FF-6 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-6 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-7, పడమర : బ్లాక్ నెం.B-4, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-5, తూర్పు : ఫ్లాట్ నెం.FF-3.

16 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి జగన్నాధం శివమ్మ, భర్త : శ్రీను, హెచ్ నెం.3-181, వెంకటపాలెం, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40644018655.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.07.2025 నాటికి రూ.4,23,441/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.04.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 14.07.2025 స్వాధీనత నోటీసు తేది : 04.11.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5,138 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B-2, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.B-4. షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3లోని ఫ్లాట్ నెం.FF-8 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-8 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, పడమర : బ్లాక్ నెం.B2, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-7, తూర్పు : ఫ్లాట్ నెం.FF-1.

తేది: 04.11.2025, ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
అమరావతి
కృష్ణా
మంగళవారం నవంబరు 11, 2025

దిల్లీలో పేలుళ్లతో యంత్రాంగం అప్రమత్తం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : దేశ రాజధాని దిల్లీలో పేలుళ్ల ఘటనతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు చర్యల్లో భాగంగా అన్నిచోట్ల ముమ్మర తనిఖీలు చేస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలోనూ ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో పోలీసులు రద్దీ ప్రదేశాలు.. విజయవాడ విమానాశ్రయం, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, లాడ్జీలు, హోటళ్లు.. వాహనాలు ఇలా అన్ని ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. పలుచోట్ల డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు.. వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 100కి

బందరు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

ఫోన్ చేయాలని.. లేదా సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ప్రకాశం బ్యారేజీ వద్ద..

విమానాశ్రయంలో ...

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: దిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతా తనిఖీలను సోమవారం ముమ్మరం చేశారు. సీఐఎస్‌ఎఫ్, ఎస్పీఎఫ్ భద్రతా బృందాలతో విమానాశ్రయ పరిసరాల్లో కదలికలపై అప్రమత్తం చేశారు. ప్రయాణికులు, సిబ్బందిని ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా తనిఖీ చేసి విమానాశ్రయంలోనికి పంపిస్తున్నారు.

కరకట్ట రోడ్డును ఆనుకొని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలు

ఆలోచన వినూత్నం.. ఫలించిన ప్రయత్నం

కృష్ణా జిల్లా యనమలకుదురు నుంచి అవనిగడ్డ కరకట్ట వెంట కాలువ పొడవునా చెత్త పేరుకుని అధ్వానంగా ఉండేది. చుట్టుపక్కల నుంచి వ్యర్థాలు, కళేబరాలను ఇక్కడ పడేసేవారు. దీంతో అటుగా వెళ్లాలంటే దుర్గంధభరితంగా ఉండేది. ప్రస్తుతం కట్ట వెంట నివాసాలు విస్తరించడంతో గ్రామ పెద్దలంతా కలిసి దీనికో పరిష్కారం ఆలోచించారు. కట్ట వెంట కొంత స్థలాన్ని శుభ్రం చేసి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ చెత్త వేయడం మానేశారు. ఇంకొన్నిచోట్ల ఇక్కడ చెత్త వేయరాదని బోర్డులు ఏర్పాటు చేయడంతో ఆ ప్రదేశమంతా పరిశుభ్రంగా తయారైంది. - ఈనాడు, కృష్ణా

కొండంత వేదన.. కోరుతోంది సాంత్వన

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే గన్నవరం, కంకిపాడు రూరల్

జిల్లాలో తుపాను నష్టాలు పరిశీలించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అంతర మంత్రిత్వ కేంద్ర అధికారుల బృందం సోమవారం జిల్లాలో పలు పంటలను పరిశీలించింది. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. కె.పొన్నుసామి నేతృత్వంలో జల్‌శక్తి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ శ్రీనివాసు భైరి, విద్యుత్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్, గ్రామాణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా కంకిపాడు మండలం పునాదిపాడులో కౌలు రైతుల పొలాన్ని పరిశీలించారు.

పంట నష్ట పరిహారం పెంచాలి.. 'ధాన్యం మొలకెత్తినా.. రంగు మారినా.. ప్రభుత్వమే కొనాలి. నష్ట పరిహారం వరికి ఎకరాకు రూ.25 వేలు, ఉద్యాన పంటలకు రూ.50 వేలు చెల్లించాలి. కౌలు రైతులకూ పరిహారాన్ని అందించాలి' అని రైతు, కౌలు రైతుల సంఘాల నాయకులు కేంద్ర బృందానికి వినతి

జిల్లాలో తుపానుతో ఏర్పడిన నష్టాన్ని కేంద్ర బృందానికి చిత్రాల్లో వివరిస్తున్న కలెక్టర్ బాలాజీ

పత్రాలు అందించారు. స్థానిక కౌలు రైతులు తమ గోడును వెలిబుచ్చారు.

★ నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కేంద్ర బృందాన్ని కోరినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు.

పునాదిపాడులో మొలకలు వచ్చిన వరి

★ కేంద్ర బృందం వెంట జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్... వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నిలిచిన వాహనాలు... కలెక్టర్ ఆగ్రహం.. కేంద్ర బృందం పునాదిపాడులో రైతుల పొలాన్ని పరిశీలించేందుకు వస్తున్న క్రమంలో పలు వాహనాలు రోడ్డుపై నిలిచాయి. ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీసులెవరూ అక్కడ కనిపించ పోవడంతో పోలీసు అధికారులకు ఫోన్ చేసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వెంటనే వచ్చి రద్దీని తొలగించారు.

తాలు ఎక్కువగా ఉంది

- కొడాలి మృత్యుంజయరావు, కౌలురైతు

ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టి 25 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాను. పంట చేతికి వచ్చే సమయానికి తుపాను ప్రభావంతో పంట నేలవాలి అడుగున ఉండే కంకులు, పైరంతా కుళ్లింది. నిలబడిన దాంట్లో కూడా తాలు ఎక్కువగా ఉంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలని కేంద్రానికి సమస్యను వివరించాం.

ప్రతి సమస్యను అర్థమయ్యేలా వివరించాం

- కలెక్టర్ బాలాజీ

అంతర మంత్రిత్వ కేంద్ర బృందానికి జిల్లాలో తుపాను కారణంగా జరిగిన ప్రతి నష్టాన్ని అర్థమయ్యేలా వివరించాం. పంటలు.. ఆక్వా.. విద్యుత్తు.. తదితర అన్ని ఆస్తి నష్టాలను చిత్రాల ద్వారా సమగ్రంగా వివరించాం. బృందం సైతం రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుంది. నిబంధనల ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని కేంద్ర బృందం తెలిపింది.

వెస్ట్ బైపాస్‌లో... హై టెన్షన్!

- నున్న విద్యుత్తు టవర్ల విషయంలో తెరపైకి కొత్త వివాదం
- కోర్టు తీర్పు రాకుండానే హడావుడిగా టవర్ నిర్మాణం

ఈనాడు, అమరావతి

"వెస్ట్ బైపాస్‌పై ల్యాంకో టవర్ల వివాదం కొలిక్కి వస్తున్న నేపథ్యంలో ఎన్‌హెచ్, ఏపీ ట్రాన్స్‌కో కొత్త వివాదానికి తెరదీశాయి. నున్న టవర్ల వ్యవహారంపై కోర్టులో స్పష్టత రాకముందే కొత్త ఎలైన్‌మెంట్‌లో టవర్ నిర్మాణం చేపట్టడంతో దుమారం లేచింది. ఈ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు."

ఇదెక్కడి చోద్యం?

పశ్చిమ బైపాస్‌పై రాకపోకలకు జక్కంపూడి, నున్నలో 8 ల్యాంకో విద్యుత్తు టవర్లు ప్రతిబంధకంగా ఉన్నాయి. గతంలో ఎన్‌హెచ్ అధికారులు కొత్త ఎలైన్‌మెంట్‌లో టవర్లు నిర్మించాలని ప్రయత్నించగా.. కొత్త టవర్లు నిర్మించకుండా పాత టవర్ల ఎత్తు పెంచాలని రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజాగా జక్కంపూడిలో 5 టవర్ల విషయంలో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. సోమవారం కోర్టు దీనిపై దాఖలైన 8 పిటిషన్లను సైతం కొట్టేసింది. నున్న టవర్లపై విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే మరోవైపు ఎన్‌హెచ్, ట్రాన్స్‌కో కలిసి ఏకంగా కొత్త ఎలైన్‌మెంట్‌లో అదీ ఓ ప్రైవేటు లేఔట్ పంచాయతీకి దాఖలు చేసిన 80 అడుగుల దారిలో టవర్ నిర్మాణం చేపట్టారు.

కొత్తగా నిర్మిస్తున్న టవర్

ముడుపుల ముచ్చటే కారణమా.?

అక్రమంగా టవర్ నిర్మిస్తున్నారని రైతులు, స్థానికులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. కనీసం పంచాయతీలో తీర్మానించకుండా టవర్ ఎలా నిర్మిస్తారని స్థానికులు ప్రశ్నించారు. అవసరమైతే ఆర్టీఐలో అడగండని అధికారులు నిర్లక్ష్యంగా బదులిచ్చారు. పనులకు ఆటంకం కలిగిస్తున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు రైతులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుత టవర్లను మారిస్తే ఆ భూముల ధర భారీగా పెరుగుతుందని.. టవర్లు మార్చేస్తామని కొందరు ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది రైతుల నుంచి భారీగా ముడుపులు వసూలు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకే కోర్టు తీర్పు వచ్చేదాక ఆగకుండా కొత్త టవర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

అంతా మా ఇష్టం..

వారం కిందట ఇదే రహదారి, ఇదే తరహా టవర్ల వ్యవహారంలో పాత ఎలైన్‌మెంట్‌లోనే టవర్ల ఎత్తు పెంచాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ టవర్ల విషయంలోనూ మరో వారంలో దాదాపు అదే తీర్పు రానుంది. ఇంతలోనే కొత్త టవర్ల నిర్మాణం చేపట్టడంపై అనుమానాలు వస్తున్నాయి. జక్కంపూడి తరహాలోనే తీర్పు వస్తే కొత్త టవర్ నిర్మాణానికి పెట్టిన సొమ్ము వృథా అయి.. మళ్లీ పాత ఎలైన్‌మెంట్ లోనే ఎత్తు పెంచాల్సిందే. ఇదంతా పట్టించుకోకుండా కొత్త టవర్ నిర్మిస్తున్నారు.

విజయవాడ కంటే బందరే పెద్దది!

అప్పట్లో పోర్టుకు సంబంధించిన రేఖాచిత్రం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా ప్రసిద్ధమైన ప్రదేశం..ప్రాచీన, మధ్యయుగ చరిత్రలో ప్రత్యేక స్థానం..ఆంగ్లేయులు, పోర్చుగీసు, డచ్ దేశస్థులకు అధికార కేంద్రం..సాంఘిక సంస్కరణోద్యమాలు..జాతీయోద్యమంలో ప్రథమ స్థానం.. సాంస్కృతిక రాజధానిగా గుర్తింపు ఇలా బందరు ప్రత్యేకత చెప్పాలంటే ఎంతో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని మసులీపటాం అని బ్రౌన్‌దొర వర్ణించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆనాటి రోమ్, పర్షియా, అరబ్, చైనా దేశాలకు బందరు ఓడరేవు నుంచి వస్త్రాలు ఎగుమతి చేశారు. ఆ రోజుల్లోనే విద్య, వాణిజ్య, సంస్కృతి రంగాల్లో ముందంజలో ఉంటూ గుర్తింపు పొందింది. అలాంటి మసులాపటాం కాలక్రమంలో మచిలీపట్నంగా రూపాంతరం చెందినా ఇప్పటికీ తన ప్రత్యేకత చాటుకుంటోంది.

నగర చరిత్ర ఇది..

దేశంలోనే మచిలీపట్నం మున్సిపాలిటీ మూడవది. రాష్ట్రంలో రెండోది. 1865వ సంవత్సరం దిటౌన్ ఇంప్రూవ్‌మెంట్స్ చట్ట ప్రకారం మసులీపటాం మున్సిపాలిటీగా ప్రకటించారు. 1866లో పురపాలక సంఘంగా ఏర్పడి మచిలీపట్నం ఖ్యాతిని ఆర్జించింది. ఆనాడు మున్సిపాలిటీకి కలెక్టర్ అధ్యక్షుడిగా ఉండేవారు. బందరు పట్టణం, కంటోన్మెంట్ ప్రాంతం, సర్కారుతోట, మాచవరం, చిలకలపూడితో కలిపి 19.46 చదరపు మైళ్ల వైశాల్యంతో మున్సిపాలిటీ ఏర్పాటు అయ్యింది. 1925లో ఏ గ్రేడ్ పురపాలక సంఘంగా గుర్తింపు పొంది అన్ని రంగాల్లో ముందంజలో ఉండి తనదైన ముద్ర వేసుకుంది. అందుకే వ్యాపారానికి అన్ని వసతులు ఉన్న ప్రాంతంగా భావించి ఎంతో మంది ఇతర దేశస్థులు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. 1864లో మచిలీపట్నానికి ఉప్పెన వచ్చినప్పుడు 30 వేల మంది మృతి చెందారు. అప్పుడు విజయవాడ జనాభా 9,336 మంది అంటే బందరు ఎంత పెద్ద పట్టణమో అర్థమవుతోంది.

దేశంలోనే మొదట.. బందరు సాయిబాబేనట



దేశవ్యాప్తంగా అనేక సాయిబాబా దేవాలయాలు ఉన్నాయి. కానీ మచిలీపట్నంలోని బాబా అందరి కంటే ప్రత్యేకం. 54 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పులో ఫణీంద్రుని పడగనీడలో సింహాసనంపై కూర్చున్న బాబా విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే ఇంత పెద్ద విగ్రహం దేశంలో మొదటిగా నిర్మించింది బందరులోనే. బాబా భక్తుడైన విఠల్‌రావు 1994లో చిన్నపాకలో బాబా విగ్రహాన్ని నెలకొల్పారు. తర్వాత 2007లో ఈ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు దీన్ని పరిశీలించి దేశంలోనే ఎత్తయిన విగ్రహంగా 2011లో ప్రకటించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో ఇంతకంటే ఎత్తైనవి నిర్మించారు. ఇక్కడి సాయిబాబా విగ్రహాన్ని చూడాలంటే రెండు కళ్లు చాలవు. శిర్డీలో మాదిరిగానే ఇక్కడ సేవలు నిర్వహిస్తారు. ప్రతి గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వివిధ మత ప్రబోధకుల ప్రతిమలు కూడా ఈ ఆలయంలో కొలువుదీరి ఆలయ ప్రత్యేకతను చాటి చెబుతున్నాయి.

-న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

ఆమె ఆరోగ్యమే.. భవితకు వెలుగు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజంలో వెలుగులు నిండుగా ఉంటాయి. అందుకే ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం 'సఖి సురక్ష' కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి, వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే ప్రాధాన్యంగా తీసుకుంది. సఖి సురక్ష కింద జిల్లాలో మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న 35 ఏళ్లు నిండిన మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేస్తోంది. సుమారు 60 వేల మంది అబలల కోసం ఈ నెల 11 నుంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. తొలి దశలో మచిలీపట్నంలో 1,460 మందికి, గుడివాడ పరిధిలో 1,100 మందికి పరీక్షలు చేయనున్నారు. నిర్ణయించిన తేదీల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు ఉంటాయి.

ఈ ప్రాంతాల్లో... 11న గుడివాడలోని కైకాల కల్యాణ మండపం, 13న మచిలీపట్నం కౌన్సిల్ భవనం, 14, 15న మచిలీపట్నం ఇంగ్లిషుపాలెంలోని షాదీఖానాలో మెప్మా విభాగం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తోంది.

ఈ పరీక్షలు చేస్తారు.. దీర్ఘకాలిక వ్యాధులు, రక్తపోటు, చక్కెర వ్యాధి, థైరాయిడ్, కొలెస్ట్రాల్, హృదయ సంబంధిత వ్యాధులు, రక్తహీనత, విటమిన్ లోపం, క్యాన్సర్ పరీక్షలు, మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ ఇస్తారు. అవసరమైతే ల్యాబ్‌లో పరీక్షలు చేస్తారు. వైద్యానికి తగు చర్యలు చేపడతారు.

ప్రయోజనాలివీ.. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఆరోగ్య కార్డు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, 4 సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు, వైద్య సేవలకు ఆయా ఆసుపత్రులకు సిఫార్సు చేస్తారు.

వంతెనకు ఇరువైపులా ప్రమాదకరంగా రెయిలింగ్

అటైనా.. ఇటైనా.. కాలువలోకే..

కృష్ణా జిల్లా ఉప్పులూరు-కేసరపల్లి మధ్య బుడమేరు కాలువపై ఉన్న ఉప్పులూరు వంతెన దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. రెయిలింగ్ దెబ్బతిని ఆరు నెలలు దాటుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కంకిపాడు మండలం పునాదిపాడు నుంచి కేసరపల్లి, గన్నవరం వెళ్లే ఈ ప్రధాన రహదారి రద్దీగా ఉంటుంది. ప్రమాదం జరగకముందే కొత్త రెయిలింగ్ ఏర్పాటు చేయాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, అమరావతి

కాల్వలకు 9,462 క్యూసెక్కులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం సోమవారం మరింత తగ్గింది. ఉదయం 6 గంటలకు 36,250 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేశారు. తర్వాత క్రమేపీ తగ్గింది. సాయంత్రం ఆరు గంటలకు 25 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. మిగతా 45 గేట్లను మూసివేశారు. 18,125 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 9,462 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 3,709, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 5,527, గుంటూరు ఛానల్‌కు 226 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ 1,705, ఏలూరు 1,204, కేఈబీ 500, బందరు కాల్వలకు 300 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

ప్రజల అర్జీలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చే అర్జీలకు సంతృప్తికర పరిష్కారాలు చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. స్థానిక నిర్మలా కాన్వెంట్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి తాను అయ్యప్ప మాల వేసుకున్నానని, అందుకు సంబంధించిన నలుపు రంగు దుస్తులతో తనను క్లాస్‌లోకి అనుమతించలేదని ఫిర్యాదు చేయడంతో డీఆర్వో విచారించాలని సూచించారు. ఈ అంశంపై కాన్వెంట్ ప్రిన్సిపల్ సమాధానమిస్తూ మాల వేసుకున్న విద్యార్థులు యూనిఫాంతో పాటు నల్లతుండు వేసుకొచ్చినా అనుమతిస్తున్నామని, తాజాగా విద్యార్థి ఫిర్యాదు నేపథ్యంలో ఇకపై యూనిఫాంతో సంబంధం లేకుండా మాలధారణ డ్రెస్‌తో వచ్చినా అనుమతిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ శ్మశాన వాటికలకు కనీస సదుపాయాలు లేవని, తక్షణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు మోహన్‌త్రినాథ్, హేమసుందర్ తదితరులు వినతిపత్రం అందజేశారు. టిడ్కో గృహ సముదాయాల్లో అవసరమైన వసతులు కల్పించడంతో పాటు గృహ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని ఐద్వా మచిలీపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన దరఖాస్తు ఇచ్చారు.

దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న డీఆర్వో చంద్రశేఖరరావు, ఇతర అధికారులు

బడి గంట.. మూడు గ్రామాల్లో ప్రతిధ్వని

నూరేళ్లకు పైగా చరిత్ర ఉన్న తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గతంలో బడి గంట మోగితే తాడంకి, మంటాడ, గురజాడ గ్రామాల్లో ప్రతిధ్వనించేదని వృద్ధులైన పాఠశాల పూర్వ విద్యార్థులు చెబుతున్నారు. ఉదయం మొదటి గంట వినబడగానే పరుగున పాఠశాలకు చేరేవారమని నాటి కబుర్లను గుర్తు చేస్తున్నారు. ఆ గంట, దాని ఏర్పాటుకు నిర్మించిన సుమారు 25 అడుగుల ఆర్చి తాము చదువుకునే నాటికే ఉండేవన్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం ఆ గంట పగిలిపోగా ఓ పూర్వ విద్యార్థి మరో దాన్ని ఏర్పాటు చేశారు. అది ఏమైందోనని ఇటీవల జరిగిన పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో పూర్వ విద్యార్థుల మధ్య చర్చకొచ్చింది.

గుర్తుగా మిగిలిన గంట స్తంభం

-న్యూస్‌టుడే, పమిడిముక్కల

పారని ఎత్తు.. దాగని మత్తు

- వ్యసనాల బారినపడి.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారిన మ్యాడీ
- మూడు నెలలుగా పరారీ.. బెంగళూరులో పట్టివేత...

ఈనాడు, అమరావతి

నిందితుడు మధుసూదన్‌రెడ్డి

ఇంజినీరింగ్‌లో చేరాడు.. చదువుపై ఆసక్తి లేక సబ్జెక్టులు తప్పాడు.. అవి పూర్తి చేయలేక ఉపాధి కోసం బెంగళూరు వెళ్లి, వ్యసనాలకు బానిసయ్యాడు. ర్యాపిడో డ్రైవర్‌గా పని చేస్తూ.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారి, సరఫరా చేస్తున్నాడు.. మూడు నెలలుగా మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ కోసం వెతుకుతున్న విజయవాడ పోలీసులకు ఎట్టకేలకు పట్టుబడ్డాడు. నిందితుడిని టాస్క్‌ఫోర్స్, మాచవరం పోలీసుల బృందం ఆదివారం రాత్రి బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు.

ఇదీ కేసు నేపథ్యం...

గత ఆగస్టులో బెంగళూరులో ఎండీఎంఏ కొని.. విశాఖ తీసుకెళ్తూ 19.1 గ్రాములతో శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. దీనిపై మాచవరం ఠాణాలో కేసు నమోదవగా ఇప్పటికి ముగ్గురు అరెస్టయ్యారు. నాటి నుంచి స్వరూప్‌రాజ్, మధుసూదన్‌రెడ్డిల కోసం పోలీసులు అన్వేషించగా.. తాజాగా మధుసూదన్‌రెడ్డి దొరికాడు.

ర్యాపిడో డ్రైవర్‌గా మారి...

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం కంబాలపల్లివాసి మధుసూదన్‌రెడ్డి.. 2022లో చెన్నైలో ఇంజినీరింగ్ చదివినా.. పలు సబ్జెక్టులు తప్పడంతో పట్టా చేతికి రాలేదు. తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. చెల్లెలు ఇంజినీరింగ్ చదివి బెంగళూరులో ఉద్యోగం చేస్తోంది. ఇతను ఉపాధి కోసం బెంగళూరు వెళ్లాడు. అక్కడ ఓ ఫైనాన్స్ కంపెనీ, కాల్ సెంటర్ తదితర చోట్ల ఉద్యోగాలు చేశాడు. ఎక్కడా నిలకడలేదు. ప్రస్తుతం ర్యాపిడోలో ద్విచక్ర వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోరిన వారికి ఎండీఎంఏ సరఫరా చేసేందుకు దీనిని సాధనంగా ఎంచుకున్నాడు.

మద్యం మత్తులో దొరికి..

మూడు నెలలుగా విజయవాడ పోలీసులు నిందితుడి ఫోన్‌పై నిఘా పెట్టారు. కేసు నమోదైన ప్పటి నుంచి ఫోన్ స్విచాఫ్ చేశాడు. ఇటీవల ఆన్ చేయగా పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం రాత్రి విజయవాడ నుంచి ప్రత్యేక బృందం బెంగళూరు వెళ్లింది. ఆదివారం ఉదయం నుంచి మ్యాడీ ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమించారు. ర్యాపిడో డ్రైవర్ కావడంతో నిందితుడి సెల్ లొకేషన్ పలు ప్రాంతాల్లో చూపించింది. ఆదివారం రాత్రికి బెంగళూరులో అతను ఉండే హాస్టల్‌కు చేరుకుని.. మద్యం తాగాడు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకుని కారులో విజయవాడ తరలించారు.

నైజీరియన్ల నుంచి ఎండీఎంఏ కొనుగోలు..

బెంగళూరులో పనిచేసేటప్పుడు హైదరాబాద్‌వాసి గురుప్రసాద్ పరిచయం అయ్యాడు. అతని ద్వారా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. అల్తాఫ్ ద్వారా ఎండీఎంఏ తెప్పిస్తున్నట్లు గురుప్రసాద్ చెప్పాడు. అప్పటి నుంచి ఎండీఎంఏ కొని కొంత వాడి.. మిగిలింది అమ్మేవాడు. రాబడి వస్తుండడంతో పెడ్లర్‌గా మారాడు. ఈక్రమంలో అల్తాఫ్.. డాన్, అమన్, ఫ్లిన్‌జీ, తదితరుల నుంచి కొనేవారు. వీరిలో ఇద్దరు నైజీరియన్లు.

68 రోజులు జైలులో ఉండి..

నిరుడు మార్చిలో ఎండీఎంఏ తీసుకుని.. గురుప్రసాద్, సంతోష్‌లతో కలసి హైదరాబాద్ వెళ్లాడు. కూకట్‌పల్లిలో ఓ హోటల్‌లో దిగాడు. ముందస్తు సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. సుమారు 68 రోజులు జైలులో ఉన్నాడు. తర్వాత బెయిల్‌పై విడుదలై బెంగళూరు వచ్చి డ్రగ్స్ సరఫరా ప్రారంభించాడు.

లింకుల శోధన..

మ్యాడీ మొబైల్‌లో పలువురి యూపీఐ ఖాతాలకు లావాదేవీలను పోలీసులు గుర్తించారు. విజయవాడలో పట్టుబడిన హవీలా నుంచి మధుసూదన్‌రెడ్డికి రూ.4,700 బదిలీని గుర్తించారు. ఇతని కాల్ డేటా విశ్లేషిస్తున్నారు. ఇంకా ఎవరితో లింకులు ఉన్నాయి? ఏ ప్రాంతాలకు సరఫరా చేశాడని విశ్లేషిస్తున్నారు. బెంగళూరు, విశాఖ, హైదరాబాద్‌కు సరఫరా చేసేవాడని ప్రాథమికంగా గుర్తించారు.

Attn: Intermediate/11th & 12th Std. students
THINK BEYOND ENGINEERING
Join Online / Classroom Coaching for
CLAT 2026/27
Also includes preparation for SLAT (Symbiosis), AILET (NLU Delhi), LNAT & other Law Entrance tests
IPM/BBA 2026/27
Batches starting on 13th Nov.
✆: 2488211 / 7013009677
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
CLAT PREP Law Entrance Experts A venture of T.I.M.E.
Syam Nagar, Tikkel Road, Venkateswara Puram, Vijayawada

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

రామలింగేశ్వరుడికి సామూహిక హారతులు సమర్పిస్తున్న భక్తులు

నవ హారతులతో పులకించిన కృష్ణాతీరం

నాగాయలంక, న్యూస్‌టుడే: కార్తిక మాసం సోమవారం సాయంత్రం శివనామ స్మరణతో నాగాయలంక శ్రీరామపాద క్షేత్రం పుష్కర ఘాట్ మార్మోగింది. రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, నవ జ్యోతులను సమర్పించారు. 108 కేజీల విభూదితో భస్మాభిషేకం చేశారు. మహిళలు, బాలికల కోలాట నృత్యాలు అలరించాయి. పుణ్య స్నానాలకు భక్తులు పోటెత్తారు.

ఏడాదిన్నరగా ఇన్‌ఛార్జిలే దిక్కు

ముఖ్యమైన ఎంపీడీవో, తహసీల్దార్ పోస్టులూ ఖాళీ

మండలంలో గాడి తప్పిన పరిపాలన

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే

అన్ని విభాగాల్లో అధికార సిబ్బంది ఉంటేనే పాలన సక్రమంగా జరుగుతుంది. ఆయా శాఖల నిర్వహణలో బాధ్యత, జవాబుదారీతనం ఉంటుంది. కానీ.. గుడ్లవల్లేరు మండలంలో ముఖ్యమైన అధికారులతో సహా శాఖాధికారులు కూడా లేకపోవడంతో ఇన్‌ఛార్జిలతోనే కాలం గడిపేస్తున్నారు. బదిలీల అనంతరం గుడ్లవల్లేరు మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్‌తో సహా ఎన్నో ముఖ్య శాఖలకు అధికారులు లేరు.

☛ గుడివాడ నియోజకవర్గంలో గుడ్లవల్లేరు మండలానికో ప్రత్యేకత ఉంది. ముఖ్యమైన రెవెన్యూ విభాగంలో మండల తహసీల్దార్ 2024 ఆగస్టులో పదవీ విరమణ చేయగా ఇంత వరకూ నియామకం చేయలేదు. డీటీలే ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా వ్యవహరిస్తున్నారు. రాజకీయ కోణంలో.. ఇన్‌ఛార్జులు తమకు అనుకూలంగా ఉంటారన్న కారణంతో ఇక్కడ తహసీల్దార్ పోస్టును భర్తీ చేయడానికి నాయకులు ఇష్టపడటం లేదని, ఎవరినీ రానీయడం లేదనే ప్రచారం జరుగుతోంది. ఇక చిన గొన్నూరు, పురిటిపాడు, పెంజెంద్ర గ్రామాలలో వీఆర్వో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ పరంగా మండల స్థాయిలో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుంటుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం

☛ పాలనపరంగా కీలకమైన ఎంపీడీవో పోస్టు గత ఏడాదిన్నరగా ఖాళీ. 2024 జూన్‌లో పట్టుమని రెండు నెలలు ఉద్యోగం చేయకుండానే గత ఎంపీడీవోను రాజకీయ ప్రాబల్యంతో పంపించేశారు. ఈవోపీఆర్డీనే ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఉండి, ఈ ఏడాది జూన్‌లో పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి మళ్లీ కార్యాలయ అధికారి(ఏవో) ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబరులో పదోన్నతిపై ఒక మహిళా అధికారి ఎంపీడీవోగా రాగా కేవలం ఒక రోజే బాధ్యతలు నిర్వహించారు. తర్వాత ఆమె అనూహ్యంగా డిప్యుటేషన్‌పై డీపీఆర్సీలోకి వెళ్లిపోయారు. ఈ పోస్టు విషయంలో ఏమి జరిగిందో ఎవరికీ తెలియని పరిస్థితి. ఇక ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బదిలీపై వెళ్లిపోగా ఏడాదిన్నరగా ఖాళీ. హౌసింగ్ ఏఈఈ పోస్టు ఏడాదిన్నరగా ఖాళీ, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జి. ఏడాదిన్నరగా శేరిదగ్గుమిల్లి, విన్నకోట, పోలిమెట్ల, పెంజెంద్ర, డోకిపర్రు, గాదేపూడి గ్రామాలకు కార్యదర్శిలు లేరు. కౌతవరం కార్యదర్శి విదేశీ పర్యటనలో ఉండటంతో పక్క గ్రామ, మండలాల కార్యదర్శులే దిక్కు. ఇలా మండలంలో ప్రధాన అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

గన్నవరం సీహెచ్‌సీ అభివృద్ధికి చర్యలు

ఆసుపత్రిని సందర్శిస్తున్న కలెక్టర్ బాలాజీ, పక్కన ప్రభుత్వ విప్

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆసుపత్రిని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి సీఎస్‌ఆర్ నిధులు రూ.2.25 కోట్లు మంజూరయ్యాయని.. అవసరమైన వైద్య పరికరాలు, అత్యవసర విభాగం, ఇతర భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ డా.శ్రీదేవి, తహసీల్దార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మైలవరాల జల్లు

ఎంఎస్‌ఎంఈ పార్కుకు శంకుస్థాపన నేడు

మైలవరం, న్యూస్‌టుడే

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, పరిశ్రమలను ప్రోత్సహించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం మైలవరానికి వరం కానుంది. విశాలమైన నిరుపయోగ భూభాగం ఉన్నా, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేయూతనందక ఆగిన పారిశ్రామికీకరణ గాడిన పడనుంది. నూతన ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు కార్యాచరణ దాల్చడానికి మరో అడుగు దూరంలో ఉంది. త్వరలో వైజాగ్‌లో నిర్వహించనున్న భాగస్వామ్య సమ్మిట్‌లో ప్రదర్శనలో భాగంగా, శంకుస్థాపన సిద్ధమవడం, పరిశ్రమల పార్కు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించడంతో నియోజకవర్గానికి మంచి కాలం రానున్నది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

జిల్లాలోనే ప్రథమంగా..

కూటమి ప్రభుత్వ ఆలోచనల్లో ఒకటిగా ఉన్న నియోజకవర్గానికో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మైలవరం మండలం చంద్రగూడెంలో నిరుపయోగంగా ఉన్న రెవెన్యూ పోరంబోకు భూమిలో పరిశ్రమ పార్కుల ఏర్పాటుకు నేడు ముఖ్యమంత్రి లాంఛనంగా వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. గతంలో గుట్ట పోరంబోకుగా ఉన్న భూమిని 2020లో గత ప్రభుత్వం సేకరించినా, ప్రయోజనకర కార్యాచరణ రూపొందించలేదు. సుమారు 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు అనుకూలంగా ఉంది. చంద్రగూడెం రిజర్వాయర్ చెరువుకు అనుకుని, గ్రామం నుంచి నేరుగా వెళ్లేందుకు అవకాశం ఉంది. రవాణా సౌకర్యం కొంత మెరుగుపరిస్తే జాతీయ రహదారికి అతి సమీపంలోకి రానున్నది. జిల్లాలోనే ప్రథమంగా శంకుస్థాపన చేసిన ఎంఎస్‌ఎంఈ కానుంది.

ఏపీఐఐసీకి బదలాయించిన భూమి

రూ.14.50 కోట్ల కేటాయింపు

గత ప్రభుత్వ హయాంలో పేదలకు నివేశన స్థలాలను కేటాయించే నిమిత్తం ప్రయత్నాలు చేయగా, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తదనంతరం పరిశ్రమలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా, కనీస కార్యాచరణ లేకపోవడంతో ఇదేళ్లుగా ఆ భూమి నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతక అనుగుణంగా అధికారులు నివేదికను తయారు చేశారు. రెవెన్యూ నుంచి ఆ భూమిని ఇప్పటికే ఏపీఐఐసీకి బదలాయించారు. మంగళవారం ఆ పార్కులకు సంబంధించి ముఖ్యమంత్రి ఫౌండేషన్ వేయనున్న నేపథ్యంలో అందుబాటులోకి రానుంది. ఈ నెలలో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు ద్వారా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించి, పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అవసరాలను సమకూర్చేందుకు ప్రభుత్వం రూ.14.50 కోట్లను కేటాయించింది.

అపార్ ఐడీతో మెరుగైన సేవలు

ప్రసంగిస్తున్న ఆచార్య రాంజీ, వేదికపై ఇతర అధికారులు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : విద్యార్థులకు అపార్ ఐడీ ద్వారా సులభంగా మెరుగైన సేవలు పొందవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాంజీ చెప్పారు. విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ గురించి యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన కార్యశాలలో పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. ఏపీ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ కె.రత్నషీలా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు విద్యా వ్యవస్థ మొత్తాన్ని డిజిటలైజ్ చేసే క్రమంలో ఆధార్ తరహాలో వన్ నేషన్.. వన్ స్టూడెంట్ ఐడీ పేరుతో అపార్ ఐడీ రూపొందిస్తారన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఉష, రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారిక లాంఛనాలతో ఎస్సై అంత్యక్రియలు

పోతేపల్లి(మచిలీపట్నం రూరల్): విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందిన చిలకలపూడి ఎస్సై రేపల్లె రంగనాథరావు అంత్యక్రియలు అధికారిక లాంఛనాల నడుమ సోమవారం జరిగాయి. తొలుత మంత్రి కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులు పోతేపల్లిలో రంగనాథరావు భౌతికకాయానికి నివాళులర్పించారు. పోతేపల్లి నుంచి అంతిమయాత్ర ప్రారంభమై శ్మశానవాటికకు చేరుకోగా పోలీసులు గార్డ్ ఆఫ్ ఆనర్ నిర్వహించారు. తెదేపా నాయకులు లోగిశెట్టి వెంకట స్వామి, కాటం మధుసూదనరావు, ఇలియాస్ పాషా, చిలకలపూడి సీఐ నబీ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

రంగనాథరావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి రవీంద్ర

అనధికార లేవుట్‌లపై సీఆర్డీఏ కొరడా

లాం వద్ద అనధికార లేఅవుట్‌ను తొలగిస్తున్న అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్‌లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్ల క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

ఉచితంగా అత్యాధునిక దంత వైద్య సేవలు

ఈనెల 17 నుంచి చిన్నఅవుటపల్లిలో ప్రారంభం

చిన్నఅవుటపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవం సందర్భంగా చిన్నఅవుటపల్లిలోని డా.సుధా, నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాలలో అత్యాధునిక దంత వైద్య సేవలు ఉచితంగా

కరపత్రం ఆవిష్కరిస్తున్న కళాశాల కన్వీనర్ సాయి, ప్రిన్సిపల్ రామోజీరావు, ఏవో తదితరులు

అందించనున్నట్లు కళాశాల కన్వీనర్ పాలడుగు సాయి తెలిపారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ డా.రామోజీరావు, ఏవో మధుసూదనరావుతో కలిసి ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన చదువు, సమాజ సేవే లక్ష్యంగా ఇరవై విద్యా సంస్థలతో సిద్ధార్థ అకాడమీ పని చేస్తోందన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు అన్ని సేవలను ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. ఫిక్స్‌డ్ పళ్లు, క్యాప్‌లపై యాభై శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్య బృందం అజయ్‌బెనర్జీ, సురేష్‌బాబు, కాళేశ్వరరావు, రాంబాబు, కిరణ్, రవిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేయాలి

మచిలీపట్నం కార్పొరేషన్: సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి యుగంధర్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఎంపీహెచ్‌ఈవోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది భాగస్వామ్యం కావాలని కోరారు. జ్వర పీడితులను గుర్తించే సర్వే నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా మలేరియా అధికారి బి.రామారావు పాల్గొన్నారు.

భాజపా జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా షేక్ చిన్నా

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ఈడుపుగల్లు గ్రామానికి చెందిన నూర్‌బాషా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన షేక్ చిన్నాను భాజపా జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు. సోమవారం కంకిపాడులో జరిగిన పెనమలూరు నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ చిన్నాకు నియామక పత్రాన్ని అందజేశారు.

శ్రీరామ్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న చిన్నా

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

భర్త ఆగడాల నుంచి రక్షణ కల్పించండి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కోడూరు ప్రాంతానికి చెందిన రాఘవయ్య అనే రైతు తన పొలానికి సాగునీరు రానీయకుండా అడ్డుపడుతున్న సోదరుడు తనపై తరచూ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, రక్షణ కల్పించాలని కోరారు. తోట్లవల్లూరు ప్రాంతానికి చెందిన వివాహిత తనకు మూడేళ్ల కిందట వివాహమైందని, దుర్వ్యసనాలకు బానిసైన భర్త ఆగడాలు భరించలేక రెండు నెలలుగా పుట్టింటి వద్దే ఉంటున్న తన వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ తన పరువు తీస్తున్నాడని.. అతడిని అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. బంటుమిల్లి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు తాము సాగు చేసిన చేపలను ఆరు నెలల కిందట కొనుగోలు చేసిన వ్యక్తి నగదు ఇవ్వకుండా మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. వివిధ వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ చట్టపరిధిలోనివి విచారించి తగు న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), వి.సత్యవతి (అనకాపల్లి), డి.అన్నపూర్ణ (నెల్లూరు), పి.ధనశ్రీ (కృష్ణా), జి.అమరావతి (శ్రీకాకుళం), ఎం.శివాని (మన్యం), కె.కల్పన (ప్రకాశం), ఎస్.పద్మ (విశాఖ), ఎం.నాగమణి (అనంతపురం) ఎన్నికయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

జూదరుల అరెస్టు: రూ.26 వేలు స్వాధీనం

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఒక లాడ్జిలో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో గుడివాడ వన్‌టౌన్ పోలీసులు సోమవారం రాత్రి దాడి చేసి 7 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. సీఐ కొండపల్లి శ్రీనివాస్ కథనం ప్రకారం ఏలూరు రోడ్డులో గల ఫంక్షన్ హాలు లాడ్జిలో 6 గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రాగా సీఐ సిబ్బందితో దాడి చేసి వారిని అరెస్టు చేశారు. వారినుంచి రూ.26 వేల నగదు, ఒక మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. జూదరులు 6 గురితో పాటు, లాడ్జి సూపర్‌వైజరును కూడా అరెస్టు చేశారు. ఈమేరకు వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ జూదంలో రాజకీయ ప్రముఖులు పాల్గొన్నట్లు ఊహాగానాలు వినిపిస్తుండగా అది వాస్తవం కాదని సీఐ స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనం అడ్డు పెట్టాడని వ్యక్తిపై రాడ్డుతో దాడి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : కంకిపాడు విజయలక్ష్మి సినిమాహాల్ కూడలిలో కారుకు ద్విచక్ర వాహనం అడ్డు వచ్చిందని ఆగ్రహించిన వ్యక్తి ద్విచక్ర వాహనదారుడితో గొడవకు దిగి కారులోని రాడ్డు తీసి విచక్షణారహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామానికి చెందిన మద్దాలి శ్రీకాంత్ పెయింటర్. సోమవారం అతను ఉయ్యూరులోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతూ కంకిపాడులో అల్పాహారం చేసేందుకు విజయలక్ష్మి సినిమాహాల్ వద్ద హోటల్ పక్కన తన ద్విచక్ర వాహనాన్ని నిలిపాడు. ఈ క్రమంలో హోటల్ వెనుకనున్న అపార్టుమెంట్‌లో నివసించే కొండేటి రవి కారులో బయటకు వస్తూ శ్రీకాంత్ ద్విచక్ర వాహనం అడ్డు ఉందని అతనితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో కారులోని రాడ్డు తీసి అతన్ని విచక్షణారహితంగా కొట్టాడు. బాధితుడు పలుమార్లు బతిమాలినా వినకుండా దాడి చేయడంతో తలకు తీవ్రగాయమైంది. తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడిని ఆసుపత్రికి వస్తావా? ఇక్కడే చస్తావా? అని బెదిరించి.. దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అప్పటి వరకు వీరి మధ్య పాత గొడవలున్నాయేమోనని చూస్తూ ఉన్న స్థానికులకు విషయం అర్థమై రవిని పట్టుకుని.. కంకిపాడు పోలీసులకు అప్పగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు స్థానికులతో కూడా దురుసుగా ప్రవర్తించినట్లు చెబుతున్నారు.

గాయపడిన శ్రీకాంత్‌ను పరామర్శిస్తున్న స్థానికులు

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam – 530020.

Government Of India

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/389/2018 — 25.09.2025

Union Bank of India (e-Corporation Bank), Eluru Branch, Krishna District.
Versus
Smt. A.V.N Lakshmi & another

To,
(CD-1) **Smt. A.V.N Lakshmi,** W/o Sri. M Vara Prasad, D.No. 2/185, 2nd Ward, Kakarla Veedhi, Gudivada, Krishna District.
(CD-2) **Sri. M Vara Prasad,** S/o Satyanarayana, D.No. 2/185, 2nd Ward, Kakarla Veedhi, Gudivada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in **OA/117/2012** an amount of **Rs. 9,56,523/-** (Rupees nine lakhs fifty six thousand five hundred and twenty three only) along with pendentellite and future interest **@ 18.25%** p.a compounded with quarterly rests from the date of application **i.e. 30.04.2012** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention in invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 25th September 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

వంశీ బెయిల్ షరతుల సడలింపు పిటిషన్‌పై తీర్పు వాయిదా

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసుకున్న బెయిల్ షరతులు సడలింపు పిటిషన్‌పై తీర్పు ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది. గత వారం ఈ పిటిషన్‌పై వాదనలు ముగిసిన విషయం తెలిసిందే. ఇదే కేసులో పరారీలో ఉన్న నిందితులు తేలప్రోలు రాము, యర్రంశెట్టి రామాంజనేయులు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ ఈనెల 13వ తేదీకి వాయిదా పడింది. మరో నిందితుడు వజ్రకుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కౌంటరు దాఖలు కోసం ఈనెల 13వ తేదీకి వాయిదా పడింది.

జోగి రమేష్ కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణ

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్ బెయిల్ పిటిషన్, సిట్ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని జోగి రమేష్ వేసిన పిటిషన్‌పై విచారణను ఈనెల 12వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కుట్ర కోణం గురించి మాజీ మంత్రిని లోతుగా విచారించాలని సిట్ అధికారులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ కూడా ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది.

విజయభాస్కర్‌రెడ్డి కస్టడీ పిటిషన్..

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం: మహిళలు.. కూటమి నేతలు.. న్యాయమూర్తులు.. వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా సామాజిక మాధ్యమాల్లో అనుచిత, అసభ్య పోస్టులు పెట్టిన విజయభాస్కర్‌రెడ్డి కేసు వ్యవహారంలో లోతైన విచారణ చేసేందుకు అతడిని కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ మంగళవారానికి వాయిదా పడింది. తన తండ్రి పెదకర్మకు వెళ్లేందుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు విజయభాస్కర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ సైతం వాయిదా పడింది. ఈ రెండు పిటిషన్లపై వాదనలు జరగనున్నాయి.

చెవిరెడ్డి వెన్నునొప్పి చికిత్సపై..

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన వెన్నునొప్పి చికిత్స పిటిషన్‌పై విచారణ 12వ తేదీకి వాయిదా పడింది. ఉండవల్లిలోని మంతెన ఆశ్రమంలో వెన్నునొప్పికి చికిత్స చేయించుకునేందుకు అనుమతించాలని గత వారం చెవిరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

91.9 FM Vijayawada (Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

రూ.75 లక్షల నగదు స్వాధీనం

పటమట, న్యూస్‌టుడే : దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో సోమవారం రాత్రి సెంట్రల్ ఏసీపీ దామోదర్ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని మదర్ థెరెసా విగ్రహం వద్ద రూ.75 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొగల్రాజపురం నుంచి సిద్ధార్థ కళాశాల వైపు వెళుతున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా రూ.75 లక్షల నగదు లభ్యమైంది. ఆధారాలు చూపక పోవడంతో కారు, నగదును సీజ్ చేసి మాచవరం స్టేషన్‌కు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

LAND FOR SALE

విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకా, గడసాం విలేజ్‌లో 7.19 ఎకరాలు మామిడితోట ఎకరం 35 లక్షలకు అమ్మబడును. ✆ 9346304680.

PLOT FOR SALE

కంకిపాడు- ఉయ్యూరు CRDA గ|| 10,000, Non- CRDA గ|| 5700/- కంచికచర్లలో గ|| 4500, 6499, CRDA 9499/- ✆ 72073 17577.

TO LET

SLV ప్రైడ్, కేసరపల్లి, పూర్తిగా ఫర్నిష్ చేయబడిన & కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు 45000/- per month. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 94923 59627

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama (Freshers) & Car Drivers. Contact: 94324 54545.

డెంటల్ డాక్టర్లు కావలెను. త్వరలో ప్రారంభం కాబోతున్న డెంటల్ క్లినిక్ గ్రూప్‌నకు MDS (Endodontist), BDS, ఫ్రెషర్స్ 20 Nos కావలెను. ✆ 83090 87864.

విజయవాడ భవానీపురం ఐరన్ కాంప్లెక్స్ షాపు నందు క్లర్క్‌లు, గుమస్తాలు కావలెను. వ: 25-30 సం||లోపు వారు. Q: ఇంటర్/ డిగ్రీ. ✆ 98493 55009.

Wanted Experienced Godown Incharge for Medical Agencies @ Srinivasa Drugs, Bhavani puram, VJA. Ph: 9704071271.

Wanted Experienced Managers for a Reputed Restaurant at Vijayawada. Ph: 81215 77789.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

విజయవాడ Keys Lite హోటల్‌కి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ HK బాయ్స్ ★ వెయిటర్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

DTP ఆపరేటర్స్ (F) కావలెను. పేజిమేకర్ / అడోబ్ ఇన్‌డిజైన్ / కోరల్‌డ్రాలో బుక్‌వర్క్ చేయగల వారికి ప్రాధాన్యత. ✆ 77028 02426, 98484 07654.

క్రాస్‌రోడ్స్ స్వీట్స్ & రెస్టారెంట్, జమ్మిచెట్టుసెంటర్, మొగల్రాజపురం, విజయవాడ. ★ క్యాషియర్స్ కావలెను. ఈరోజు, రేపు 12P.M to 3P.M బయోడేటాతో సంప్రదించండి.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తాగునీటి సమస్య పరిష్కారం

పామర్రు గ్రామీణం: పసుమర్రు శివారు వీరాంజనేయపురంలో తాగునీటి సమస్య పరిష్కారంగా బోరు ఏర్పాటు పనులను నిర్వహించామని ఎంపీపీ దాసం అశోక్ కుమార్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.4.60లక్షలు వెచ్చించి బోరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచి నాగేంద్రం పనులను పర్యవేక్షించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : విద్యుత్తు 11 కేవీ లైన్ నిర్వహణ కారణంగా మండలంలోని కృత్తివెన్ను, లక్ష్మీపురం ఉప విద్యుత్తు కేంద్రాల పరిధిలో మంగళవారం ఉదయం 8.30 నుంచి 11.30 వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏఈ జి.గోవిందరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతనపల్లి, ఒంటిల్లు, మాట్లం, పాశ్చాపురం, చినపాండ్రాక, ఇంతేరు తదితర గ్రామాల ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెదన

ధరవరలు

టమాట 29, వంగ 64, బెండ 40, పచ్చిమిర్చి 38, కాకర 48, క్యాబేజీ 30, క్యారెట్ 78, దొండ 50, బంగాళాదుంప 31, ఉల్లిపాయలు 24, గోరు చిక్కుడు 54, దోస 27, సొర 35/30, అరటికాయ 5/6, చిక్కుళ్లు 80, బీర 48, చామదుంప 30, మునగ 10/08, కంద 48, బీట్‌రూట్ 48, కీరదోస 38, బీన్స్ 80, క్యాప్సికం 68, అలసందలు 60, చిలకడదుంప 44, కొత్తిమీర 30/15, పుదీనా 20/5 మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఇవే ధరలు వర్తిస్తాయి. ఏవైనా సమస్యలు ఉంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తిని ఫోన్ నంబరు: 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : జటాధర
మహేశ్వరి : కృష్ణలీల, సిరికృష్ణ : ది గర్ల్‌ఫ్రెండ్, సిరివెంకట్ : మాస్ జాతర
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

• మచిలీపట్నం సుకర్లాబాద పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించడం లేదని స్థానికులు సమస్యను 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తీయించారు.

? నగరంలోని లేడీయాంప్లిల్ కళాశాల సమీపంలో రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకున్నాయి. - స్థానికులు

✓ సిబ్బందిని పంపి వెంటనే తొలగింపజేస్తాం. - బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్

- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

వైద్యుడితో మాట్లాడుతున్న గరుడ ప్రసాద్

రోగులను ప్రేమతో చూడండి

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండటం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమతో చూడాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు సాయి సందీప్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అల్లంత దూరాన ఆహ్లాదం..!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరంలోని ఉద్యానవనాల గురించి వైకాపా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో క్రమేపీ అధ్వానంగా మారాయి. వీటికి కేటాయించిన స్థలాలు మురుగు తటాకాలుగా తయారయ్యాయి. దీనికి తోడు తెదేపా హయాంలో అభివృద్ధి చేసిన వాటిల్లో కూడా క్రీడా పరికరాలు పాడైపోతూ ఆహ్లాదం కనిపించని పరిస్థితి నెలకొంది. మచిలీపట్నం నగర వ్యాప్తంగా 80కి పైగా పార్కులున్నాయని అధికారిక గణాంకాలు చెప్పడమే గానీ క్షేత్రస్థాయిలో ఆహ్లాదం పంచేవి పదిలోపే ఉంటాయి. వినియోగంలో ఉన్న వాటిల్లో కనీస వసతులు లేక అలంకారంగా మారాయి.

✦ నాయర్‌బడ్డీ సెంటరులోని ఉద్యావనంలో బల్లలు, ఆట వస్తువులు పాడైపోయాయి. దీంతో ఇటీవల వరకు ఆ ప్రాంతవాసులు దాన్ని వాహనాలు నిలిపేందుకు వినియోగించారు. పలువురి నుంచి విమర్శలు రావడంతో పార్కు గేటుకు మరమ్మతులు చేశారు.

✦ బచ్చుపేటలో ఉన్నది అలాగే తయారయ్యింది. శిడింబి అగ్రహారం, పరాసుపేట కేవీఆర్ పార్కుల్లో క్రీడా పరికరాలు విరిగిపోయాయి.

శ్రీనివాస నగర్ కాలనీలో మురుగు తటాకంలా పార్కు స్థలం

భాస్కరపురంలో కూడా ఇదే పరిస్థితి. దాన్ని అభివృద్ధి చేయకపోవడంతో కొంతకాలంగా క్రీడా ప్రాంగణంగా వినియోగించుకున్నారు. చుట్టూ ఉన్న రక్షణ కూడా దెబ్బతింది.

✦ శ్రీనివాసనగర్ కాలనీలోని ఉద్యానవనం స్థలంలో మురుగు చేరి తటాకంలా కనిపిస్తోంది. దీని నుంచి వస్తున్న దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని, కనీసం మెరక అయినా చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

✦ సర్కారుతోటలో పార్కు స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్ తుప్పుపట్టాయి. పెడన పట్టణంలో ఉన్న రెండు ఉద్యానవనాలు పాడైపోవడంతో కొన్నేళ్లుగా అలంకారంగా మారాయి.

మంత్రి ఆదేశాలతో నివేదిక..

కూటమి ప్రభుత్వం నగరంలోని పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా బ్రహ్మపురం, రైల్వేస్టేషన్ వద్ద ఫైలాన్ ఉద్యానవనాల్లో పనులు చేపట్టారు. దాతల సహకారంతో ప్రధాన పార్కులో అనేక వసతులు కల్పించారు. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో నగరంలో ఎన్ని పార్కులు ఉన్నాయి... ఏ స్థితిలో ఉన్నాయి...ఎన్నింటిని త్వరితగతిన అభివృద్ధి చేయగలం? ఇలా వివిధ అంశాలపై నివేదిక సిద్ధం చేశారు. వినియోగంలో ఉండి వసతులు లేని వాటిని గుర్తించి గ్రీనరీతో పాటు వ్యాయామశాల, క్రీడా పరికరాలు, వాకింగ్‌ట్రాక్ తదితర వసతులు కల్పించాలని నిర్ణయించారు. పార్కులకు ఎక్కడెక్కడ స్థలాలు కేటాయించారు, ప్రస్తుతం అవి ఎలా ఉన్నాయి ఇలా తదితరాలపై ఇప్పటికే నివేదించడం జరిగింది.

గోపాల్‌కు చెక్కు ఇస్తున్న బాబాప్రసాద్, పుప్పాల ప్రసాద్, సుధాకర్

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్థానిక 16వ డివిజన్‌కు చెందిన కె. గోపాల్ గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకోగా కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్ ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి రవీంద్ర ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేశారు. రూ.42,200లు మంజూరు కాగా ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో గోపాల్‌కు సోమవారం అందజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో పంటగా దాళ్వాకు కృషి

మచిలీపట్నం (కోనేరుసెంటర్), బంటుమిల్లి, న్యూస్‌టుడే : పెడన నియోజకవర్గంలో రెండో పంటగా దాళ్వా సాగు చేసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ డిప్యూటీ స్పీకర్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. సోమవారం మచిలీపట్నంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సముద్ర తీర ప్రాంత భూమి ఎక్కువగా ఉందన్నారు. క్షారస్వభావ భూములు కావడంతో ఉవరాలు పండే అవకాశం తక్కువన్నారు. ప్రధానంగా బంటుమిల్లి కాల్వ కింద సాగులో ఉండే కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల పరిధిలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రెండో పంట దాళ్వాకు అనుమతి ఇచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.

మాట్లాడుతున్న బూరగడ్డ వేదవ్యాస్

నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటాం

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. సోమవారం మచిలీపట్నం మండలం చినయాదరలో ఆయన పర్యటించి అన్నదాతలతో మాట్లాడారు. కొందరు ధాన్యాన్ని నూర్పి సంచుల్లో సిద్ధం చేయగా వారిని దిగుబడుల గురించి ఆరా తీశారు. జనసేన మండల అధ్యక్షుడు గళ్లా తిమోతి, పట్టణ అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు పాల్గొన్నారు.

రైతు సమస్య వింటున్న రామకృష్ణ, పక్కన నాయకులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడును, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంచుకుంటే ఉపాధి అవకాశాలు మెండు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. నగరంలోని కృష్ణవేణి ఐటీఐ కళాశాలలో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ కొత్తగుండు రమేష్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పీవీ ఫణికుమార్, గోపీచంద్‌లను సత్కరించారు. ప్రిన్సిపల్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ ఫణికుమార్‌ను సన్మానించి అభినందించారు.

ప్రసంగిస్తున్న గోపీచంద్, వేదికపై ఫణికుమార్ తదితరులు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డీఆర్వో, అధికారులు

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తుల వివరాలు తెలపండి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తుల వివరాలు తెలిపితే ఆసుపత్రిలో చేర్పించేలా సంస్థలు కృషి చేయడం ప్రశంసనీయమని డీఆర్వో కె.చంద్రశేఖరరావు అన్నారు. మహేంద్ర ఫౌండేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమ గోడపత్రికలను ఆయన సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి భవిరి శంకర్‌నాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా మానసిక వైకల్యంతో బాధపడుతూ రోడ్ల వెంట తిరిగే వ్యక్తులు కనిపిస్తే 92465 63738కు సమాచారం ఇవ్వాలని కోరారు. పలువురు అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

పెడన, న్యూస్‌టుడే : నియోజకవర్గ కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని ఆ ఉద్యోగుల సంఘం సభ్యులు తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం తహసీల్దార్‌ను కలిసిన వీరు విశ్రాంత ఉద్యోగుల సమావేశాల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయనకు చెప్పారు. స్థలం కేటాయిస్తే నిధులు సమీకరించుకుని భవనం నిర్మించుకుంటామన్నారు. మట్టా రాధాకృష్ణమూర్తి, సువర్ణరాజు, కొత్త ఫణిభూషణరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్ అనిల్ కుమార్‌కు విజ్ఞప్తి చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

పాక్షికంగా హాజరైన అధికారులు

పరిష్కార వేదికకు అధికారుల గైర్హాజరు

పెడన, న్యూస్‌టుడే : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు పాక్షికంగా హాజరయ్యారు. మొత్తం 11 శాఖలకు చెందిన వారు దీనికి విచ్చేసి ప్రజావినతులు పరిష్కరించాల్సి ఉండగా కేవలం మూడు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. విద్య, వైద్యారోగ్య శాఖలకు చెందిన వారు విచ్చేసినప్పటికీ కేవలం పది నిమిషాలు కూర్చొని వెళ్లిపోయారు.

అందెశ్రీ మరణం సాహిత్య రంగానికి తీరని లోటు

అవనిగడ్డ: సుప్రసిద్ధ కవి అందెశ్రీ (అందె ఎల్లయ్య) మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చదువు లేకపోయినా అందెశ్రీకి సహజ కవితనం అబ్బి 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' లాంటి ఎన్నో అజరామరమైన గీతాలను రచించారన్నారు. విజయభాస్కర్ రచించిన సృష్టిగర్భ కావ్య ఆవిష్కరణ సభలో ఆయనను కలవగా తనపై అభిమానం చూపారన్నారు.

పోస్టులు భర్తీ చేయరు.. పట్టించుకోరు

స్తంభించిన పెదన పురపాలన

పెడన, న్యూస్‌టుడే

పెడనలో పురపాలన స్తంభించింది. మున్సిపల్ కార్యాలయంలోని ప్రధాన పోస్టులన్నీ ఖాళీ అవడంతో పౌర సేవలు ఎక్కడికక్కడ నిలిచాయి. గత నెల 31న కమిషనర్ ఉద్యోగ విరమణ చేయగా ఇప్పటి వరకు ఆ పోస్టులో ఎవరిని నియమించ లేదు. తాత్కాలికంగా ఏఈకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినా పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) ప్రభుత్వం నుంచి రాలేదు. ప్రధానంగా జనన, మరణ ధ్రువపత్రాలు, ట్రేడ్ లైసెన్సులు, ఆస్తి పన్నులు, భవన నిర్మాణాలకు అనుమతులు, అకౌంట్స్ విభాగంలో బిల్లుల చెల్లింపులు ఆగిపోయాయి. కమిషనర్ లేక పర్యవేక్షణ లోపించి కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగులు నామమాత్రంగా విధులకు హాజరవుతున్నారు. సచివాలయాల్లోనూ ఇదే పరిస్థితి. శానిటేషన్‌ను పట్టించుకునే వారు లేక పట్టణంలో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి.

విముఖత చూపించి..

టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారి(టీపీవో), సూపర్‌వైజర్(టీపీఎస్), అసిస్టెంట్(టీపీఏ), టీపీబీవో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత నెలలో సచివాలయ ప్లానింగ్ కార్యదర్శికి టీపీవో ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఇక శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టు దాదాపు అయిదేళ్లుగా ఖాళీగా ఉంది. దీన్ని సచివాలయ శానిటరీ కార్యదర్శి నిర్వర్తిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన సాధారణ బదిలీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించినా ఆయన విముఖత చూపించి ముడా ఏవోగా వెళ్లారు. పర్యావరణ ఇంజినీర్ పోస్టు మూడేళ్లుగా ఖాళీగా ఉంది. పట్టణంలో చెత్త నుంచి సంపద సేకరణ తదితర అంశాలు పూర్తిగా గాడితప్పాయి. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆస్తి పన్నుల విధింపునకు..

మున్సిపల్ రెవెన్యూ విభాగం పనితీరు పూర్తిగా గాడితప్పింది. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ విరమణతో అయిదు నెలల కిందట జూనియర్ అసిస్టెంట్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. ఆస్తి పన్నుల విధింపునకు ముడుపులు వసూలు చేయడం, నిరాకరిస్తే అధికంగా పన్నులు వేయడం లేదా ఆ ఫైల్‌ను పెండింగ్‌లో పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విభాగంలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు పెత్తనం చెలాయించడం చర్చనీయాంశమైంది. ప్రధాన పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తపసిపూడి: నాగేశ్వర స్వామి

బంటుమిల్లి : చంద్రమౌళేశ్వర స్వామి

పెదతుమ్మిడిలో..

బచ్చుపేటలో..

మచిలీపట్నం: భక్తులతో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

ఎస్.ఎన్.గొల్లపాలెంలో స్వామిని దర్శించుకుంటూ..

శివ శంకరా... పాహిమాం

పరమశివునికి ప్రీతిపాత్రమైన కార్తిక సోమవారం నాడు మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ నేపథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బందరులోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి విభూది అభిషేకం జరిపించగా మంత్రి కొల్లు రవీంద్ర, పలువురు ప్రముఖులు పూజల్లో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బృందం

కృత్తివెన్ను గుడిదిబ్బ: నాగేశ్వరస్వామి ఆలయంలో..

పెడనలో సామూహిక పూజలు

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

గూడూరు, న్యూస్‌టుడే : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేలా కూటమి ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి అన్నారు. మండల పరిధి మల్లవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కూటమి నాయకులు బాసంశెట్టి శ్రీను, ముద్దినేని కొండ, అల్లు నరసింహ, గోపి నాగబాబు, ఎన్ఏబేగ్, బత్తిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే : పెడన మండలంలో అధికారులు 18 చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 1899 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. 24 మంది రైతులకు రూ.27.07 లక్షలను చెల్లించారు. రైతులు ధాన్యం నమూనాలతో కేంద్రాలకు వెళ్లి విక్రయించాలని తహసీల్దార్ అనిల్ కుమార్, మండల ఏవో సజ్జా జెన్నీ తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఫిర్యాదులుంటే 98499 03978 నంబరుకు ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ సూచించారు.

పెడన : ధాన్యం బస్తాలు పరిశీలిస్తున్న తహసీల్దార్.పక్కన ఆర్ఐ

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : మండల పరిధి అరిసేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు వన్నెంరెడ్డి శ్రీనివాస్ రవికుమార్ సోమవారం ప్రారంభించారు. దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పొందాలని సూచించారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు అమ్మిరెడ్డి శివయ్య, పీఏసీఎస్ సభ్యులు దిడ్డి రాజు, గోవాడ వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌ఛార్జి బొప్పూడి చంటి తదితరులు పాల్గొన్నారు.

మల్లవోలులో పోతన స్వామి, పక్కన నాయకులు

అరిసేపల్లిలో ధ్యానం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవికుమార్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

'ముస్లింల సంక్షేమం పట్టని ప్రభుత్వాలు'

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమాన్ని విస్మరించాయని ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర అధికార ప్రతినిధి సద్రుద్దీన్ ఖురేషి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మైనార్టీ కళాశాలల పేరుతో నిర్వహిస్తున్న ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలల్లో మైనార్టీ విద్యార్థులకు ఎక్కువ సీట్లు కేటాయించాలన్నారు. ఇమామ్, మౌజన్‌ల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

మారని తీరు.. పట్టించుకోవాలి మీరు

మచిలీపట్నం సర్వజనాసుపత్రిలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో పలువురు వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేస్తున్నారు. దీంతో ఇక్కడికి వచ్చే వారందరూ తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ సమస్యను గతంలో పలుమార్లు రోగులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'ఈనాడు'లో చిత్ర కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ క్రమంలో అధికారులు స్పందించి అక్కడ వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకున్నారు. కానీ కొంత కాలానికే సమస్య షరామామూలే అన్నట్లుగా తయారయ్యింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పార్కింగ్ ప్రదేశం కేటాయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

అరుదైన శస్త్రచికిత్స

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఎంసీహెచ్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రి (యూపీహెచ్‌సీ)లో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాకు చెందిన నరేష్ భార్య స్వర్ణలత (28) గర్భిణి. కాన్పు నిమిత్తం కోదాడలోని పుట్టింటికి వచ్చింది. కడుపులో రెండు మాయల మధ్య శిశువు ఉండటాన్ని గమనించి వైద్యం కోసం నగరానికి సిఫార్సు చేశారు. ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సకు ఎక్కువ అడగటంతో యూపీహెచ్‌సీని సంప్రదించారు. సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్, గైనిక్ సర్జన్ డా. ద్రాక్షాయని స్వర్ణలతకు గంటన్నర సేపు శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. గతంలోనూ కడుపులోని బిడ్డ మెడకు బొడ్డు పేగు ఆరు చుట్లు చుట్టుకున్న కేసులోనూ శస్త్ర చికిత్స నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

విజయ డెయిరీ అభివృద్ధి ప్రదాత మండవ

పామర్రు, న్యూస్‌టుడే: ఆంధ్రా కురియన్, విజయ డెయిరీ అభివృద్ధి ప్రదాత మండవ జానకి రామయ్య అని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. సోమవారం మచిలీపట్నం రోడ్డులోని పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో నిర్వహించిన జానకి రామయ్య సంస్మరణ సభలో మాట్లాడారు. మేనేజర్ కృష్ణగోపీనాథ్, ట్రస్టుబోర్డు సభ్యులు సాయి, కృష్ణారెడ్డి, బల్లిపర్రు సర్పంచి సుధాకర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ ఆంజనేయులు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ సేవలు అభినందనీయమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. సోమవారం ఎలకుర్రు పాలకేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు కోడె ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, సాయివెంకటరమణ, దామోదర కృష్ణ గోపీనాథ్ పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.18/2024 IN O.S. No. 179/2016
Between:
చిర్ల నాగమణి..... D.Hr/వాది
మరియు
నారగాని విజయలక్ష్మి... J.Dr/ప్రతివాది

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 24.11.2025న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, మచిలీపట్నం, డ్రైవర్స్ కాలనీ చ.గ. 211లలోని డోర్ నెం. 15/456-45-18రు గల ఇంటికి హద్దులు: తూర్పు : మహమ్మద్ అహమద్, దక్షిణం: మదనబోయిన కుటుంబరావు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు.

D.Hr విలువ:	Rs.6,00,000/-
అమీనా విలువ:	Rs.25,00,000/-
మార్కెట్ విలువ:	Rs.16,88,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేదీ. 24-11-2025
సోడిశెట్టి బాలాజీరావు
D.Hr తరపున అడ్వకేట్, మచిలీపట్నం.

స్పందించండి.. దీపాలు వెలిగించండి

మొంథా తుపాను తీవ్రతకు తపసిపూడి గ్రామంలో చెట్టు విరిగి విద్యుత్తు తీగలపై పడడంతో రెండు స్తంభాలు వాలిపోయాయి. నాటి నుంచి వాటిని సరి చేయకపోవడంతో గ్రామంలో వీధి దీపాలకు సరఫరా పునరుద్ధరణ కాలేదు. పొలాల మధ్య గ్రామం ఉండటంతో పాముల బెడద ఉంటుందని, దీపాలు లేకుంటే వీధుల్లో సంచరించడానికి భయంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం రూరల్

రోడ్డుపై పారుతున్న మురుగు

నగరంలోని రామానాయుడు పేట సెంటరు నుంచి సర్వజనాసుపత్రికి వెళ్లే దారిలో డ్రెయిన్ పొంగి మురుగు రోడ్డుపై చేరింది. కొంతకాలంగా ఇలాగే ఉంటున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. దీంతో రాకపోకలకు స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగాలి

మాట్లాడుతున్న నరసయ్య, పక్కన జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్టుడే: గన్నవరం నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు(నరసయ్య) తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ నాలుగు మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ సిబ్బందితో జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. రైతులకు గోనె సంచులను ముందుగానే అందుబాటులోనే ఉంచాలని.. నమూనాల సేకరణ, ఇతర విషయాల్లో వివాదాలకు తావు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు కొండేటి వెంకటేశ్వరరావు, డీటీ బి. అంకాలు, కార్యదర్శి కిశోర్ పాల్గొన్నారు.

లోకేశ్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు

నున్న, న్యూస్టుడే: లోకేశ్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ తెలిపారు. సోమవారం నున్న గ్రామంలో పీఏసీఎస్‌లో రూ.1.10 కోట్లతో చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నున్న గ్రామంలో ప్రధాన రహదారులను విస్తరించాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కల్యాణ మండపాన్ని ఏసీ మండపంగా అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, పీఏసీఎస్ ఛైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ యార్లగడ్డ, కేడీసీసీ ఛైర్మన్ రఘురామ్ తదితరులు

అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి

కంకిపాడు గ్రామీణం, న్యూస్టుడే : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని మారేడుమాక బీసీకాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కాలువ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇందుకు 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.10 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి గత ప్రభుత్వ హయాంలో రూపాయి కూడా గ్రామ అభివృద్ధికి కేటాయించలేదని, వైకాపా ప్రభుత్వం పతనమైందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎంపీటీసీ సభ్యురాలు రాజ్యలక్ష్మి, సర్పంచి ఆదర్శకుమార్, తెదేపా గ్రామ అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

మహిళ ప్రాణాలు కాపాడిన డ్రైవర్‌కు సత్కారం

కంకిపాడు మండలం ఉప్పలూరు రైవస్ కాలువలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ప్రాణాలను కాపాడిన గన్నవరం ఆర్టీసీ డిపోనకు చెందిన డ్రైవర్, నేషనల్ మజ్దూర్ యూనియన్ సంఘ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావును డిపో మేనేజర్ పి.శివాజీ, ఉద్యోగ సంఘ నాయకులు సోమవారం సత్కరించారు. విధుల్లో ఉండగా సదరు మహిళను గమనించిన శ్రీనివాసరావు.. కాలువలో దూకి కాపాడటం గొప్ప విషయమని మేనేజర్ తెలిపారు. సిబ్బంది, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి మధు, గ్యారేజీ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, ఉద్యోగ సంఘ నాయకులు నాగిరెడ్డి తదితరులు అభినందించారు. **- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే**

మాతృభాషలో సాంకేతిక విద్యతో మెరుగైన ఫలితాలు

కానూరు, న్యూస్‌టుడే : మాతృభాషలో సాంకేతిక విద్యను అందించటం వల్ల మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశముందని హైదరాబాద్ సెంట్రల్ విశ్వ విద్యాలయం ఆచార్యుడు సల్మాన్ అబ్దుల్ మొయిజ్ అన్నారు. సోమవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో 'సైబర్ సెక్యూరిటీ ఫర్ ఏఐ సిస్టం' అనే అంశంపై నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ వాణి పథకం ద్వారా ఏఐసీటీఈ ఆమోదించిన సంస్థలకు 22 భారతీయ భాషల్లో సాంకేతిక విద్యారంగంలోని తాజా అంశాలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. తద్వారా రానున్న రోజుల్లో ప్రాంతీయ భాషల్లో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ భాషలను, కంపైలర్లను, ఎన్ఎల్‌పీ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని సూచించారు. సిప్రోసాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఎండీ చైతన్యరాణి, స్క్రమ్ సంస్థ మేనేజర్ ప్రశాంత్ సాహూ, టీసీఎస్ డెలివరీ మేనేజర్ ప్రతాప్‌కొల్లా, ప్రో వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, డీన్ డి.వెంకట్రావు, మన్నే సునీత, సీతాకుమారి, అనురాధ పాల్గొన్నారు.

సల్మాన్ అబ్దుల్ మొయిజ్‌ను సన్మానిస్తున్న ప్రో వైస్ ఛాన్సలర్ రత్నప్రసాదు, వెంకట్రావు, సునీత తదితరులు

వ్యాపారం చేయాలంటే అవగాహన తప్పనిసరి

సదస్సులో పాల్గొన్న సీటీఐడీ ట్రైనింగ్ అధికారి చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శివాజీబాబు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సీటీఐడీ ట్రైనింగ్ అధికారి పి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ సహకారంతో 5 రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలో అవగాహన ఉండాలని, వచ్చే సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. మరో వక్త గుమ్మడి నారాయణ మాట్లాడుతూ వ్యాపారమనేది ఓ ధైర్యమైన అడుగు అని, సమస్యలను పరిష్కరించుకుంటూ విజయవంతంగా నిలిచేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ కె.శివాజీబాబు, ఎంబీఏ విభాగాధిపతి పి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పతకాలు

పెనమలూరు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో యనమలకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. పటమట కేబీసీ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని మీర్ ముత్తేహార్ బేగం, ఎనిమిదో తరగతి విద్యార్థిని సజ్జా దివ్యతేజ ఉత్తమ ప్రతిభను చాటి పతకాలు సాధించి.. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. వీరితో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయుడు ఆకుల రాజశేఖర్‌ను ప్రధానోపాధ్యాయిని కె.శిరీష, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థినులతో పీడీ రాజశేఖర్

17న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 17న దిల్లీలో జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నరసింగరావు మాదిగ తెలిపారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసే యత్నం ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మీద జరిగిన దాడిగా గుర్తించాలని ఎమ్మార్పీఎస్ నేతలు పేర్కొన్నారు. దిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందా వేణుమాదిగ, నాయకులు సోమవారం కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

యువతి అదృశ్యం

పెనమలూరు : పెనమలూరుకు చెందిన ఓ యువతి (21) అదృశ్యమైంది. ఈమె ఇంటర్ వరకు చదివి ఇంట్లో ఉండేది. రెండ్రోజుల క్రితం ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా ఈమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.

ఆటంకాలు తొలగాలి.. మైదానం మురవాలి

దుస్థితిలో పాఠశాలల క్రీడా స్థలాలు
ప్రభుత్వం చొరవ చూపితే ఉపయుక్తం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

నియోజకవర్గంలోని మూడు ప్రధాన మండలాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మైదానాలు వర్షం వస్తే చెరువుల్ని తలపించేలా, ఎత్తు పల్లాలు, గడ్డిమేటతో ఆటలకు అనువుగా లేవు. దాదాపుగా అన్ని ఉన్నత పాఠశాలల్లో ఆరేళ్లుగా ఇదే పరిస్థితి. దాతల సాయంతో అక్కడక్కడా కొంతమేర రూపుదిద్దుకున్న కోర్టులు మినహా, అన్ని పాఠశాలల్లో సవ్యంగా ఉన్నది ఒక్కటీ లేదు. పలు చోట్ల చిన్నపాటి అడవులను తలపించేలా ఇవి తయారయ్యాయి.

మండలాలు	3
పాఠశాలలు	25
విద్యార్థులు	7,700

రామన్నగూడెం మైదానంలో ప్రైవేటు వ్యక్తుల నిర్మాణ సామగ్రి

కాస్త మెరుగు : గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో చేసిన ఆర్భాటం మినహా ఎలాంటి చేయూత ఇవ్వక విద్యార్థులు, వ్యాయామోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి కొంత మెరుగైంది. వ్యాయామోపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడంతో అన్ని హైస్కూళ్లలో క్రీడా శిక్షణకు అవకాశం లభించింది. ఇటీవలే క్లస్టర్ల వారిగా అన్ని పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కొత్తగా హైస్కూల్ హోదా పొందిన ప్రాథమికోన్నత పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయుల్ని నియమించాల్సి ఉంది.

❖ దాదాపుగా అన్ని హైస్కూళ్లలో క్రీడా కోర్టులు అధ్వానంగా ఉన్నాయి. గడ్డిమేట వేసింది. వరస వర్షాలకు అవి చిత్తడిగా తయారయ్యాయి. వీటి నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు లేక అరకొర వసతుల నడుమ రోజులు గడపాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం క్రీడా మైదానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సి ఉంది. గతంలో మాదిరి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించి క్రీడా కోర్టుల్ని అభివృద్ధి చేసుకోవాలి. ఆట స్థలాన్ని చదును, మెరక చేయించడం, అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలి. నడక మార్గం (వాకింగ్ ట్రాక్)ను కూడా రూపొందించుకునే అవకాశం కల్పిస్తే ఉపయుక్తంగా ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.

ఆలయాలకు కార్తిక శోభ

తాడిగడప : కార్తిక దీపోత్సవం

పెరికీడులో ప్రత్యేక అలంకారం

బాపులపాడులో..

తాడిగడప, యనమలకుదురు: తాడిగడప శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాసం సోమవారం పురస్కరించుకుని కార్తిక దీపోత్సవం నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించారు. యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పురస్కరించుకుని స్వామికి అభిషేకాలు నిర్వహించారు, అలంకరించారు. భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయ అభివృద్ధి దాత సంగా నరసింహారావు, ఈవో భవానీ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా అన్ని శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయాలు కిటకిటలాడాయి. పలు చోట్ల మహిళలు భారీగా తరలివచ్చి దీపారాధన చేశారు.

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని గన్నవరం మండలం బుద్ధవరం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద లక్ష దీపోత్సవం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప, భవానీ, శివ స్వాములతో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీపాల వెలుగులతో దేదీప్యమానంగా పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ చోటు చేసుకుంది. కార్యక్రమానికి హాజరైన భక్తులకు కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బుద్ధవరంలో లక్ష దీపోత్సవం

హనుమాన్ జంక్షన్ వాసవీ మాత ఆలయంలో..

యనమలకుదురులో..

రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

నున్న, న్యూస్‌టుడే: నున్న గ్రామ పంచాయతీ పరిధిలో పశ్చిమ బైపాస్‌కు సమీపంలో ఏపీ ట్రాన్స్‌కో అధికారులు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను జక్కంపూడి కాలనీకి చెందిన నలుగురు రైతులు అడ్డుకున్నారు. సోమవారం రైతులు నిర్మాణ ప్రాంతం వద్దకు వచ్చి పనులు ఆపాలని ఆందోళన చేశారు. ఈ ప్రాంతంలో రోడ్డు సమానంగా నిర్మించాలని పోలీసులు, కలెక్టర్ ఇప్పటికే పలుమార్లు సూచించారని, ప్రమాదాలు జరిగే స్థలం కావడంతో రోడ్డును సమం చేస్తున్నామని అధికారులు వారికి తెలిపారు. నున్న రైతులు ఎవ్వరూ లేరని, తప్పుడు సమాచారంతో జక్కంపూడి ప్రాంతానికి చెందిన నలుగురు రైతులు ఇక్కడికి వచ్చారని అధికారులు వెల్లడించారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటాం

పోరంకి, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలక సంఘ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో ఆగస్టు 31 తర్వాత నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘ కమిషనర్ షేక్ నజీర్ ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు నిర్మించిన అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. పట్టణ ప్రణాళిక అధికారులు గుర్తించిన అక్రమ కట్టడాలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని, బిల్డర్లు సహకరించి పురపాలిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఉయ్యూరు : ఈ ఏడాది ఆగస్టు 31 తర్వాత పట్టణంలో నిర్మించిన అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోనున్నట్లు ఉయ్యూరు పురపాలక సంఘం కమిషనర్ జె.రామారావు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆ తేదీ తర్వాత నిర్మించిన కట్టడాలను పట్టణ ప్రణాళికా విభాగం గుర్తించి కూల్చివేస్తుందని చెప్పారు. ఇలాంటి అనధికార నిర్మాణాలపై ముందస్తు హెచ్చరిక, సమాచారం లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ప్రజలు నిర్మాణాల విషయంలో నియమావళి పాటించాలని కోరారు.

ఉయ్యూరులో విస్తృత తనిఖీలు

ఉయ్యూరు బస్టాండ్‌లో తనిఖీలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : దేశ రాజధాని దిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో ఉయ్యూరు పట్టణంలోని బస్టాండ్, పలు ప్రాంతాల్లో పట్టణ సీఐ టి.వి.వి.రామారావు నేతృత్వంలో పోలీసులు తనిఖీలు చేశారు. బస్టాండ్‌లోని పార్సిల్ సర్వీసులోని సామాన్లు పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణం కలియతిరిగి పరిశీలించారు. ఆర్టీసీ బస్సుల్లో సీఐ రామారావు తనిఖీలు నిర్వహించారు. అనుమానితులు, అనుమానాస్పద వస్తువులు, ఎవరు తీసుకెళ్లని బ్యాగులు, పార్సిళ్లు గుర్తిస్తే పోలీస్ కంట్రోల్ నంబరు 112కు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

సామాజిక భవనం నిర్మించరూ

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : పునాదిపాడు ఎస్సీకాలనీలో సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కాలనివాసులు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం తెదేపా గ్రామ అధ్యక్షుడు కాసరనేని కరుణతో కలసి కాలనీవాసులు పలువురు ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం ఇచ్చారు.

అవీ ఇవీ

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

కానూరు, న్యూస్‌టుడే : పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. సోమవారం కానూరులోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మురుగు నిలిచిన చోట పూడికతీత పనులు చేయించారు. వర్షాకాలం కావడంతో మురుగు నిల్వ ఉండకుండా అన్ని ప్రాంతాల్లో సిబ్బంది చర్యలు చేపట్టాలని చెప్పారు. అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్, కూటమి నేతలు పాల్గొన్నారు.

నగర ఉప్పర వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వీరాస్వామి



యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురుకు చెందిన తెదేపా నాయకుడు తాడిశెట్టి వీరాస్వామి నగర ఉప్పర డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. గతంలో ఆయన యనమలకుదురు తెదేపా ఉపాధ్యక్షుడిగా పని చేశారు. తన సేవలు గుర్తించి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేశ్ సవిత, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

చోడవరం రైతుకు జాతీయ అవార్డు

జాతీయ పురస్కారంతో ప్రభుకుమార్

పెనమలూరు, కంకిపాడు, న్యూస్‌టుడే : సేంద్రియ పద్ధతుల్లో చేపట్టిన సాగు.. యువ రైతుకు జాతీయ స్థాయి పురస్కారాన్ని కట్టబెట్టింది. పసుపు, నల్లవరిలను సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసి.. ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు కంకిపాడు మండలం కాసర్నేనివారిపాలెం గ్రామానికి చెందిన రైతు కాసర్నేని ప్రభుకుమార్. ఇతనికి చోడవరంలో 15 ఎకరాల భూమి ఉంది. 6 నుంచి 9 వరకు బెంగళూరు వ్యవసాయ విశ్వ విద్యాలయంలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో అవార్డును అతనికి ప్రకటించి.. అందజేశారు.

డంపింగ్ యార్డు తొలగించండి

నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామం మధ్యలో ఉన్న డంపింగ్ యార్డు వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని.. సత్వరమే దానిని తొలగించాలని సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం నిరసన చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలో పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, భీమవరపు సుబ్బారెడ్డి, ఇతర నాయకులు.. డంపింగ్‌యార్డును ప్రత్యామ్నాయ స్థలానికి మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు.

ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠ

కల్యాణోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులో కొలువైన భ్రమరంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ మొదటి వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా సాగింది. తెల్లవారుజాము నుంచే శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించి, 11.43 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం కనుల పండువగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. విగ్రహ దాతలు వీరమాచనేని నాగయ్య, శమంతకమణి దంపతులు, ఆలయ నిర్వాహకులు గూడవల్లి చిన్నా, కొల్లి వెంకట్రావు, తమిరి రమేష్, గొట్టిపాటి రాంబాబు, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్గొన్నారు.

డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రశంసలు

కో- ఆర్డినేటర్లకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపల్ రెడ్డి

పెనమలూరు, న్యూస్‌టుడే : ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల, ద్రోణాచార్య టెక్ హబ్ ఆధ్వర్యాన సోమవారం హైదరాబాద్ గండిపేట ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన డ్రోన్ సాంకేతిక ప్రదర్శనలు ప్రసంశలు అందుకున్నాయి. ఈ స్కూల్‌కు నారా భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు. ప్రదర్శనలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్ విడిభాగాలు ప్రదర్శించడంతో పాటు డ్రోన్ కోడింగ్, ఆపరేషన్, భద్రత, అవసరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డ్రోన్లు ఏఐ రంగాలకు విస్తరించనున్నది కళాశాల ఫ్యాకల్టీ కో- ఆర్డినేటర్ కోదాటి శ్యామ్‌కుమార్, ఇతర కో- ఆర్డినేటర్లు తన్వీర్ మోహ్మద్, ఫర్హతుల్లా, జైనుల్ అబ్దిన్ విశదీకరించారు. వారిని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ సీఈవో రాజేంద్రకుమార్, ప్రిన్సిపల్ ఎస్‌జేరెడ్డి, డీన్ ఎంవీ రామారావు, డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు అభినందించి ప్రసంసా పత్రాలు అందజేశారు.

ఆండ్రాయిడ్ యాప్‌పై శిక్షణ

నున్న, న్యూస్‌టుడే: స్థానిక వికాస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సోమవారం ప్రభుత్వ సంస్థ ఎంఎస్ఎంఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ యాప్‌పై శిక్షణ తరగతులను నిర్వహించారు. పీఎంఐ టూలింగ్ సంస్థ అధినేత ఇంజినీర్ గాలి భానుప్రసాద్ మాట్లాడుతూ.. ఫ్లట్టర్ అనే ప్రోగ్రామింగ్ టెక్నాలజీ ద్వారా మొబైల్ యాప్‌లను సులభంగా రూపొందించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో స్టార్టప్ కంపెనీలు ప్రారంభించడానికి ఇవి ఎంతో దోహదపడతాయని వివరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ నర్సిరెడ్డి, ప్రిన్సిపల్ పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న నర్సిరెడ్డి, భానుప్రసాద్ తదితరులు

పిల్లల్లో సామర్థ్యాలను గుర్తించాలి

కార్యక్రమంలో అధికారులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో గన్నవరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. శిబిరంలో 90 మంది బాల, బాలికలు పాల్గొన్నారు. సహిత విద్యా సమన్వయకర్త ఏడుకొండలు, ఎంఈవో-2 కమల మాట్లాడారు. దివ్యాంగుల తల్లిదండ్రులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల్లో సామర్థ్యాలను గుర్తించాలని వెలికితీసేందుకు కృషి చేయాలని సూచించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT :: AT: KUKATPALLY
O.S.No. 352 of 2024.
Between:
M/s. My Home Industries Private Limited ...Plaintiff.
And
M/s.Radha Krishna Automobiles Private Limited & anr. ...Defendants.
To
1) M/s.Radha Krishna Automobiles Private Limited, Rep. by its Managing Director, Mr.Maganti Subrahmanyam, Regd. Off: No.5-110, NH-5, Prasadampadu, Vijayawada, Krishna District, Andhra Pradesh-521108.
2) Mr.Maganti Subrahmanyam, Managing Director of M/s.Radha Krishna Automobiles Private Limited,
3) Mr.Maganti Venkata Srinivas, Director of M/s.Radha Krishna Auto mobiles Private Limited, Both At: D.No.7-2-A-5, Near Sanath Nagar Police Station, Sanath Nagar, Hyderabad-500018, Telangana. ...Defendants.
Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of the suit amount and the matter stands posted to 18-11-2025 for your appearance. You are, therefore hereby directed to appear before this Hon'ble Court on the above date either in person or through your Counsel at 10:30 A.M and take necessary stand, failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE HON"BLE COURT//
P. KISHORE KUMAR
P.SRINIVASA KUMARI
Advocates, Flat No.202, Suseela Sadan, Anandnagar Colony, Khairatabad, Hyderabad-500004.
Cell No: 9440040799

శ్రీరస్తు శుభమస్తు జైజై శ్రీరామ్ అవిఘ్నమస్తు
5వ వార్షికోత్సవ ఆహ్వానము
శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం, పోరంకి
పోరంకిలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ది. 11-11-2025న 5వ వార్షికోత్సవము శుభసందర్భంగా మంగళవారం ఉదయం 6 గంటలకు విశేషార్చన, లోక కళ్యాణార్థం ధర్మప్రతిష్ఠాపనార్థం ఉ. 7 గంటలకు పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యములు, ఫలరసాలతో అభిషేకం. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాభివృద్ధి, కుటుంబ శ్రేయస్సు, తేజస్సు మేధస్సు ఆరోగ్యాభివృద్ధినందుతుంది. ఉ.8 గంటలకు గంధ సింధూరంతో స్వామివారికి పూజ - మహిళలకు సౌభాగ్యం, ఆరోగ్యం, విశేషంగా తమలపాకులతో అర్చన - నాగవల్లీదళార్చన. వ్యాపారాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ లాభం. కావున యావన్మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.
ఆలయ అభివృద్ధి కమిటీ, పోరంకి

అందెశ్రీ మరణం తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ కవి అందెశ్రీ (అందె యెల్లయ్య) మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చదువు లేకపోయినా అందెశ్రీకి సహజ కవితనం అబ్బి 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' లాంటి ఎన్నో అజరామరమైన గీతాలను రచించారన్నారు. విజయభాస్కర్ రచించిన సృష్టిగర్భ కావ్య ఆవిష్కరణ సభలో ఆయనను కలవగా తనపై అభిమానం చూపారన్నారు. అందెశ్రీ మృతికి తన ప్రగాఢ సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కుంతీదేవి సంబరాలు

పామర్రు గ్రామీణం: పెదమద్దాలిలో కుంతీదేవి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అమ్మవారిని దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామంలో ఇద్దరికి సీఎం ఆర్‌ఆఫ్ చెక్కులను అందించారు.

ఆహారపు అలవాట్లతో ఉత్తమ ఆరోగ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: గ్రామాలలో ప్రజలు ఆహారంపై శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటారని హోమియో ప్రాంతీయ పరిశోధనా సంస్థ వైద్యులు కేఎన్.సాయి కిరణ్, ఎం.సుమశ్రీ పేర్కొన్నారు. మండలంలోని బిళ్లపాడు గ్రామంలో కేటీఆర్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రత్యేక క్యాంపులో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి పి.నాగాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

బిళ్లపాడులో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న హోమియో వైద్యులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడివాడ చౌదరిపేటలోని ఐటీఐ కళాశాల సమీపంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఇంట్లో వస్తువులను పాడు చేస్తున్నాయి. బడికి వెళ్లే పిల్లలపై పడుతున్నాయి. **- రాంబాబు, చౌదరిపేట.**

✔ సిబ్బందిని పంపి పరిశీలించి కోతులు ఉంటే తగు చర్యలు తీసుకుంటాము. **- సింహాద్రి మనోహర్, పురపాలక కమిషనర్.**

? పట్టణంలోని కోర్టు భవనాల సముదాయం నిర్మాణం జరుగుతుండగా వాడుక నీరు ఆఫీసర్స్ క్లబ్ రోడ్డులోకి వచ్చి రహదారులు పాడవుతున్నాయి. గతంలో కూడా ఇలా చేస్తే కమిషనర్ మనోహర్ చర్యలు తీసుకున్నారు. **- దుగ్గిరాల శివ చంద్, గుడివాడ.**

✔ కాంట్రాక్టరుకు కోర్టు పక్కన డ్రెయిను నిర్మాణం చేయాలని సూచించాము. కూలీలు వాడిన నీటిని రాకుండా చర్యలు తీసుకుంటాము. **- ఏఎస్ఎన్.ప్రసాద్, పురపాలక ఇంజినీరు**

– గుడివాడ, న్యూస్‌టుడే

ఇలా.. చదువులు సాగేదెలా?

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల అలసత్వంతో చిన్నారులు చదువుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించకపోవడంతో స్వగ్రామాల్లో చదువులకు విద్యార్థులు దూరమవుతున్నారు. దీంతో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతుండగా సౌకర్యాలు సమకూర్చితే తమ పిల్లల్ని స్థానిక పాఠశాలలోనే చేర్పించేవారమంటూ తల్లిదండ్రులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...

శిథిలావస్థలో ఉన్న అంకమ్మగుంట ప్రాథమిక పాఠశాల

పామర్రు మండలం రిమ్మనపూడి శివారు అంకమ్మగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడేది. దాదాపు 12 ఏళ్ల క్రితం సదరు పాఠశాల శిథిలావస్థకు చేరగా విద్యాశాఖ పట్టించుకోకపోవడంతో నూతన భవన నిర్మాణానికి నోచుకోలేదు. దీంతో క్రమేపీ విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. దీంతో పంచాయతీ ప్రస్తుత సర్పంచి చొరవ తీసుకుని విద్యకు ప్రాధాన్యత ఇస్తూ స్థానికంగా ఉన్న బస్సు షెల్టర్‌ని సొంత సొమ్ము వెచ్చించి రీమోడలింగ్ చేయించి పాఠశాల నిర్వహణకు అనువుగా మరల్చి ఇచ్చారు. దీంతో కొంత కాలంపాటు కొనసాగగా ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా ఈ బడిలో చదివేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని మండల విద్యాశాఖ డిప్యుటేషన్‌పై వేరే పాఠశాలకు బదలాయించి అంకమ్మగుంట పాఠశాలను మూసేశారు. వాస్తవానికి ఐదో తరగతి లోపు బడి ఈడు గల బాలబాలికలు 11 మంది ఉన్నారు. ఈ ప్రాంతంలో విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు సరైన సదుపాయం లేమి కారణంతో తల్లిదండ్రులు ప్రైవేటు, ఇతర పాఠశాలలకు పిల్లలను పంపుతున్నారు.

డీపీగూడెంలో అంగన్‌వాడీయే గతి

అంగన్‌వాడీ కేంద్రంలో కొనసాగుతున్న డీపీ గూడెం ప్రాథమిక పాఠశాల

ఇదే మండలం కొండిపర్రు శివారు డీపీగూడెం ప్రాథమిక పాఠశాల పచ్చటి పంట పొలాల పక్కన చెరువు గట్టు ఒడ్డున చక్కటి వాతావరణంలో విద్యార్థులతో కళకళలాడే పాఠశాల. ఇది దాదాపు 13 ఏళ్ల క్రితం శిథిలావస్థకు చేరింది. ఆపై కొన్నాళ్లు అక్కడే కొనసాగగా భవన సదుపాయం మరీ ప్రమాదకరంగా మారడంతో పదేళ్ల క్రితం స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి మార్చారు. అక్కడ చిన్నారులు ఎక్కువగానే ఉండటంతో అంగన్‌వాడీ వరండాలో తలదాచుకుని పాఠశాల కొనసాగించారు. దీంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి స్థానికులు ప్రైవేటు, ఇతర ప్రాంతాల్లోని పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తుండటంతో ప్రస్తుత విద్యా సంవత్సరం ఇద్దరు విద్యార్థులే మిగిలారు. వారు అంగన్‌వాడీ సెంటరు లోపల ఓ మూల కూర్చుని చదువులను కొనసాగిస్తుండగా అదే గదిలో ఒకవైపు అంగన్‌వాడీ పిల్లలు పూర్వ ప్రాథమిక విద్యను అభ్యశిస్తున్నారు. రానున్న విద్యా సంవత్సరం ఇక్కడ ఉన్న ఇద్దరు విద్యార్థులు ఇతర బడులకు తరలిపోతే ఈ బడి కూడా మూతపడటం ఖాయం. అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో అన్ని వసతులతో పాఠశాలలు నిర్మింపజేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలేవీ?

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన రూ.6484 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సమరం తదితరులు

భవన్‌లో సోమవారం మండల ఎస్ఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సభలో సమరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు జీవో నెంబరు 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తామన్నా చర్యలు లేవన్నారు. వైద్య విద్యను పేదలకు దూరం చేసేందుకు ప్రైవేటీకరణ చేయడానికి సన్నాహాలు చేయడం దారుణం అన్నారు.

❖ **ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఇదే..** ఎస్ఎఫ్ఐ గుడివాడ శాఖ నూతన అధ్యక్షుడిగా జగన్, కార్యదర్శిగా నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, సిద్ధార్థ, సుధీర్, సహాయ కార్యదర్శులుగా సాత్విక్, అరుణ్ కుమార్, విజయ్ కుమార్, మరో 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు మెమో

ఈనాడు కథనానికి స్పందన

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని సంతమార్కెట్‌లో ఉన్న నాగాయలంక-1 అంగన్‌వాడీ కేంద్రం శనివారం ఉదయం 9.30 గంటలైనా తెరుచుకోకపోవడం, పోషణ కిట్లు అందించడంలో అలస్యంపై ఆదివారం ఈనాడులో 'అంగన్‌వాడీ కేంద్రమా.. అనాథ శరణాలయమా?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అవనిగడ్డ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.డి.షెహనాజ్ బేగం స్పందించారు. నాగాయలంక-1 అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలికి మెమో ఇచ్చారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్తు మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఉయ్యూరు డీఏఈ సుధాకర్ తెలిపారు. గ్రామాలలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా వంటి అభివృద్ధి పనులకు గాను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు ఏఈ పి.రవి కుమార్ పేర్కొన్నారు. శ్రీకాకుళం, తెలుగురావుపాలెం, పాపవినాశనం, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి, వేములపల్లి గ్రామాలలో ఉదయం సరఫరా ఉండదన్నారు.

13న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

ఘంటసాల: ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి.సుబ్బారావు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలని పేర్కొన్నారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పుష్పావతి

చినగొన్నూరు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని చినగొన్నూరుకు చెందిన జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్‌గా నియమిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి చిత్తశుద్ధితో వ్యవహరించే నీటి సంఘాధ్యక్షులు శాయన సూర్యప్రసాదరావు భార్య పుష్పావతి. ఆమె ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యదర్శిగానూ వ్యవహరిస్తున్నారు. ఆమె ఈ పదవికి ఎంపిక కావడం పట్ల మండలంలోని పార్టీ శ్రేణులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

పరిశ్రమలలో కార్మికుల సంక్షేమమే ప్రధానం

గుడివాడ, న్యూస్‌టుడే: పరిశ్రమలలో కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని చట్టం చెబుతోందని, దీన్ని యజమానులు తప్పక పాటించాలని క్వాలిటీ ఫీడ్స్ హెచ్‌ఆర్ మేనేజర్ టి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎంబీఏ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో 'పరిశ్రమలు.. వాటి చట్టాలు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా రామకృష్ణ పరిశ్రమలలో అమలు చేయాల్సిన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సెక్రటరీ కేవీఎస్ అప్పారావు, పాలకవర్గ అధ్యక్షుడు ఎల్‌ఆర్‌కే.ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుడార అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

పెదపూడి(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం పెదపూడిలో తాతావారి ఇలవేల్పు అయిన గుడార అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, తాతా కుటుంబీకులు ప్రభాకరరావు, శివసత్యనారాయణ, శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో విధులకు హాజరు కావాలి

నాగాయలంక: మండలంలోని 16 సచివాయాలలో ఉన్న సిబ్బంది విధులకు సకాలంలో హాజరవ్వాలని ఎంపీడీవో కె.చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం భావదేవరపల్లి, కమ్మనమోలు, నంగేగడ్డ, మర్రిపాలెం సచివాలయాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పలు ఫైళ్లను తనిఖీ చేసి సూచనలు చేశారు.

'ఒకే ఎల్పీ నెంబర్లో ఉంటే పథకాలు రావు'

ప్రసంగిస్తున్న డీటీ రజనీకాంత్

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో భాగంగా ఒకే ఎల్పీ నెంబర్లో ఒకరి కంటే ఎక్కువ రైతులు ఉంటే వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కావని పామర్రు డీటీ బి.రజనీకాంత్ అన్నారు. సోమవారం రైతుల గ్రామసభలో మాట్లాడారు. మండల పరిధిలో 23 రెవెన్యూ గ్రామాలు ఉండగా 429 ఎల్పీ నెంబర్లు ఉన్నాయన్నారు. సర్వేయర్ రామకృష్ణ, సర్పంచి కస్తూరి, కార్యదర్శి సలీమ్, రైతులు పాల్గొన్నారు.

వారధిపై అదుపుతప్పిన చిన్నకారు

ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు

చిన్నకారు ముందుభాగం నుజ్జునుజ్జుగా..

పులిగడ్డ (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డ-పెనుమూడి వారిధిపై ఆదివారం అర్ధరాత్రి చిన్న కారు అదుపు తప్పి రెయిలింగ్స్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు ఎస్సై శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. రేపల్లె నుంచి 7గురు ప్రయాణికులతో పులిగడ్డ వైపు వస్తున్న చిన్నకారు వారధిపై అదుపుతప్పింది. అతివేగంగా రెయిలింగ్స్‌ను ఢీకొట్టి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయని, దీనిపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు.

పెదకళ్లేపల్లిలో ఉచిత వైద్యశిబిరానికి స్పందన

వైద్య పరీక్షల్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మండలి, లయన్స్‌క్లబ్ గవర్నర్ ఆంజనేయులు

పెదకళ్లేపల్లి (మోపిదేవి): తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే దివిసీమ తిరిగి కోలుకునే శక్తియుక్తులను కూడగట్టి, సమీకరించే సాయుధ సంపత్తి మండలి వెంకట కృష్ణారావు వెంట ఉండేదని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు. కృష్ణారావు శతజయంతి సందర్భాన్ని పురస్కరించి పెదకళ్లేపల్లిలో లయన్స్‌క్లబ్ నిర్వహణలో ఉచిత వైద్యశిబిరాన్ని సోమవారం నిర్వహించారు. దీన్ని ఎమ్మెల్యే, లయన్స్‌క్లబ్ గవర్నర్ ఆంజనేయులు ప్రారంభించారు. క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు జరిపారు. కృష్ణారావు కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. మండలి వెంకటరామ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గొర్రెపాటి రమేష్, సర్పంచ్ అరజా సంధ్యారాణి, ఉప ఎంపీపీ సీతారామాంజనేయులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

తోట్లవల్లూరు: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని సర్పంచ్ పెనుమత్స రాధిక అన్నారు. తోట్లవల్లూరు గ్రామంలో పంచాయతీ నిధులతో పలు చోట్ల 17 నూతన స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు బిగించామని తెలిపారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు

పామర్రు గ్రామీణం: పసుమర్రు శివారు వీరాబత్తినపురంలో తాగునీటి సమస్యకు పరిష్కారంగా బోరు ఏర్పాటు పనులను నిర్వహించామని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.4.60లక్షలు వెచ్చించి బోరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచి కాకి నాగేంద్రం, ఎంపీటీసీ సభ్యుడు బి.అశోక్‌లతో కలిసి పనులను పర్యవేక్షించారు.

ధాన్యంలో తేమ శాతం మించకుండా జాగ్రత్త పడండి

రైతులకు సూచనలిస్తున్న ఆర్డీఓ హేలాషారోన్

కపిలేశ్వరపురం (పమిడిముక్కల), న్యూస్‌టుడే: కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యం శుభ్రంగా ఉండి తేమశాతం 17 మించకుండా రైతులు చూసుకోవాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఉయ్యూరు ఆర్డీఓ హేలాషారోన్ అన్నారు. కపిలేశ్వరపురంలో సోమవారం ఆర్డీఓ ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. వ్యవసాయాధికారి ఎస్. గణేష్‌రెడ్డి, తహసిల్దారు కె.నవీన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. భట్లపెనుమర్రులో సోమవారం 80 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశారు.

పెదప్రోలు (మోపిదేవి), న్యూస్‌టుడే: ధాన్యం అమ్మిన రైతు ఖాతాలో 24గంటల్లో నగదు జమ అవుతుందని, ఇది కూటమి ప్రభుత్వ గొప్ప నిర్ణయమని పెదప్రోలు సహకార సంఘ ఛైర్‌పర్సన్ నాదెళ్ల శరశ్చంద్రబాబు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, ఏవో హెప్సిబారాణి, డిప్యూటీ తహసీల్దార్ వాణి, సంఘ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అపోహలొద్దు.. అందరినీ ఆదుకుంటాం

వరి గింజలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నష్టపోయిన ప్రతి రైతుని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని దీనిపై అపోహలను విడనాడాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా భరోసా ఇచ్చారు. సోమవారం ఎలకుర్రులో పొలాలను పరిశీలించారు. పలువురు రైతులు తుపానుకు వరి పైరు దెబ్బతిందన్నారు. కోడే ఉమామహేశ్వరరావు, తదితర రైతులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న శ్రీనివాసరావు

చల్లపల్లి, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు. చల్లపలి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన నిడమానూరి గోపీకృష్ణ అనే రైతు పోస్టాఫీసులో రూ.799లు చెల్లించి రూ.15లక్షల ప్రమాదబీమా పాలసీ తీసుకొన్నారు. జూన్‌లో పొలానికి వెళ్లినప్పుడు పాముకాటుకు గురికావడంతో మృతిచెందాడు. పాలసీ క్లెయిమ్ రూ.15లక్షలను మృతుని భార్య శివకుమారికి సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఏఎస్‌పీ టి.నాగరాజు, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ కె.వి.అనుదీప్, మేనేజర్ ఎల్.సాయితేజ, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను కాపాడిన మహానుభావుడు సీపీ బ్రౌన్

సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్, తదితరులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగు భాషా సాహిత్యాలు కొడిగట్టిపోకుండా చేతులు అడ్డుపెట్టి కాపాడిన మహానుభావుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సి.పి.బ్రౌన్) అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రౌన్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పించారు. బ్రౌన్ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు తెలుగు వారంతా నడుం కట్టాలని పిలుపు ఇచ్చారు. జనసేన నాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెదేపా మండలపార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, డీసీ వైస్‌ఛైర్మన్ బచ్చు రఘునాథ్, మల్లాయి చిట్టూరు సర్పంచ్ ఆవుల రేవతి, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ, న్యూస్‌టుడే: భాషాభివృద్ధికి సీపీ బ్రౌన్ కృషి మరువలేనిదని గుడివాడ మండలం చౌటపల్లిలోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయ నిర్వాహకుడు గుడివాడ రత్నచంద్ర పేర్కొన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులకు బ్రౌన్ జీవిత చరిత్రను వివరించారు.

విజయ డెయిరీ అభివృద్ధి ప్రదాత మండవ

మాట్లాడుతున్న ఛైర్మన్ ఆంజనేయులు

పామర్రు, న్యూస్‌టుడే: ఆంధ్రా కురియన్, విజయ డెయిరీ అభివృద్ధి ప్రదాత మండవ జానకి రామయ్య అని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. సోమవారం మచిలీపట్నం రోడ్డులోని పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో నిర్వహించిన జానకి రామయ్య సంస్మరణ సభలో మాట్లాడారు. మేనేజర్ కృష్ణగోపీనాథ్, ట్రస్టుబోర్డు సభ్యులు సాయి, కృష్ణారెడ్డి, బల్లిపర్రు సర్పంచి సుధాకర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

కృష్ణామిల్క్ యూనియన్ సేవలు అభినందనీయం

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ సేవలు అభినందనీయమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. సోమవారం ఎలకుర్రు పాలకేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు కోడె ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, జిల్లా పాలకవర్గ సభ్యులు వేమూరి సాయివెంకటరమణ, పామర్రు మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

18న సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు

మాట్లాడుతున్న కె.వి.వి.ప్రసాద్, అడ్డాడ ప్రసాద్‌బాబు

చల్లపల్లి, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళనలు చేయాలన్న సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.వి.ప్రసాద్ తెలిపారు. సోమవారం చల్లపల్లిలోని చండ్ర రాజేశ్వరరావు విజ్ఞాన కేంద్రంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల కాలంలో ఎస్సీ, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోయాయని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్ పరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం, దేశపరిపాలన సాగుతుందన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, పెనుమత్స రాజారావు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు రోడ్, గుడివాడ
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
నేటితో 106 సంవత్సరాలు పూర్తిచేసుకుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందిస్తున్న బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ కాటం వెంకట్రావు గార్కి, బ్రాంచి మేనేజరు శ్రీ మూడెడ్ల వెంకట దుర్గా ప్రసాద్ గార్కి మరియు సిబ్బందికి మా హార్దిక శుభాకాంక్షలు.
తుమ్మల గోపీచంద్ బిల్డర్ సెల్: 98480 42165
ప్రొ॥ బాలాజీ కన్‌స్ట్రక్షన్స్, గుడివాడ

107వ వార్షికోత్సవ శుభాకాంక్షలు 107
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-గుడివాడ
ఏలూరురోడ్, గుడివాడ బ్రాంచి
యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ.. నేటికి 106 సం॥లు పూర్తిచేసుకున్న సందర్భంగా మచిలీపట్నం రీజనల్ మేనేజర్ శ్రీ కాటం వెంకట్రావు గార్కి, గుడివాడ బ్రాంచి మేనేజర్ మూడెడ్ల వెంకట దుర్గాప్రసాద్ గారికి మరియు బ్రాంచి సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ రామ జ్యూయలర్స్ వెండి, బంగారు నగల వ్యాపారం గుడివాడ. సెల్: 92904 39583
ప్రొ॥ రాసంశెట్టి రాంబాబు, గోల్డ్ అప్రయిజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు రోడ్, గుడివాడ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ... నేటితో 106 సం॥ పూర్తిచేసుకున్న సందర్భంగా
రీజనల్ మేనేజర్: శ్రీ కాటం వెంకట్రావు గార్కి,
బ్రాంచి మేనేజరు : శ్రీ మూడెడ్ల వెంకట దుర్గా ప్రసాద్ గార్కి
మరియు సిబ్బందికి మా హార్దిక శుభాకాంక్షలు
Salient Features: IIT Foundation & NEET; Communicative English Programme
Recognised by Govt. of Andhra Pradesh
విద్యాలయ హైస్కూల్ Estd.:2007 18
★ ప్లేస్కూల్ ★ LKG నుండి X క్లాస్ వరకు ★ ఇంగ్లీషు మీడియం ★ డే & రెసిడెన్షియల్
న్యూ మీడియా టెక్ స్కూల్
రాజేంద్రనగర్, గుడివాడ-521 301. సెల్ : 92473 08987
First in Discipline - Best in Education

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడివాడ బ్రాంచి ఏలూరు రోడ్
107వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు, ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ... నేటితో 106 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రీజనల్ మేనేజర్ శ్రీ కాటం వెంకట్రావు గార్కి, గుడివాడ బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ మూడెడ్ల దుర్గాప్రసాద్ గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
M/s భావన బయోటెక్
M/s రూట్స్ బయోటెక్
నాగవరప్పాడు, ఏలూరు రోడ్డు, గుడివాడ
ఆలమూరి మురళీకృష్ణ
డైరెక్టర్, గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ
92939 55777, 94403 52353

Union Bank of India
107వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గుడివాడ బ్రాంచి, ఏలూరురోడ్డు, గుడివాడ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు, ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ... నేటితో 106 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రీజనల్ మేనేజర్
శ్రీ కాటం వెంకట్రావు గార్కి
గుడివాడ బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ మూడెడ్ల దుర్గాప్రసాద్ గార్కి
మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
రైట్ సెట్ ఇండస్ట్రీస్ ప్రొ: చలసాని గణేష్, పామర్రురోడ్, గుడివాడ. సెల్: 99633 54944
MLVS కుటుంబరావు సివిల్ ఇంజనీర్, గుడివాడ. సెల్: 98499 95327
కోస్టల్ పెస్టిసైడ్స్ ప్రొ: పోలవరపు వెంకట నాగ శాంతిబాబు, ఏలూరురోడ్, గుడివాడ. సెల్: 94401 33922
పోలవరపు రాంబాబు గుడివాడ 98857 98339
అన్నే శ్రీనివాస్ బిస్లరీ డిస్ట్రిబ్యూటర్ గుడివాడ
శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్ విజయవాడ రోడ్, గుడివాడ. సెల్: 92900 16660

(c) eenadu

దేశంలోనే మొదట.. బందరు సాయిబాబేనట

దేశవ్యాప్తంగా అనేక సాయిబాబా దేవాలయాలు ఉన్నాయి. కానీ మచిలీపట్నంలోని బాబా అందరి కంటే ప్రత్యేకం. 54 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పులో ఫణీంద్రుని పడగనీడలో సింహాసనంపై కూర్చున్న బాబా విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే ఇంత పెద్ద విగ్రహం దేశంలో మొదటిగా నిర్మించింది బందరులోనే. బాబా భక్తుడైన విఠల్‌రావు 1994లో చిన్నపాకలో బాబా విగ్రహాన్ని నెలకొల్పారు. తర్వాత 2007లో ఈ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు దీన్ని పరిశీలించి దేశంలోనే ఎత్తయిన విగ్రహంగా 2011లో ప్రకటించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో ఇంతకంటే ఎత్తైనవి నిర్మించారు. ఇక్కడి సాయిబాబా విగ్రహాన్ని చూడాలంటే రెండు కళ్లు చాలవు. శిర్డీలో మాదిరిగానే ఇక్కడ సేవలు నిర్వహిస్తారు. ప్రతి గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వివిధ మత ప్రబోధకుల ప్రతిమలు కూడా ఈ ఆలయంలో కొలువుదీరి ఆలయ ప్రత్యేకతను చాటి చెబుతున్నాయి.

–న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

నగరంలో రెడ్ అలర్ట్

25 ప్రత్యేక బృందాల ఏర్పాటు

దేశ రాజధాని దిల్లీలో సోమవారం రాత్రి కారు బాంబు పేలుడు ఘటనతో విజయవాడ నగరంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నగరవ్యాప్తంగా రెడ్ ఎలర్ట్ ప్రకటించారు. సీపీ రాజశేఖరబాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో అధికారులకు బందోబస్తుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైల్వే స్టేషన్, బస్టేషన్లను జల్లెడ పట్టారు. ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారిధి, దుర్గగుడి, బీసెంట్ రోడ్డు, వన్ టౌన్‌ల్లో తనిఖీలు విస్తృతం చేశారు.

అంతా అప్రమత్తం.. దేశంలోనే అతి ముఖ్య రైల్వే కూడళ్లలో విజయవాడ రైల్వేస్టేషన్ ఒకటి. పండిట్ నెహ్రూబస్టేషన్ రాష్ట్రంలోనే అతి పెద్దది. నిత్యం మూడు లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. పేలుడు నేపథ్యంలో ఈ రెండు ప్రాంతాల్లో నిఘాను పటిష్ఠం చేశారు. కృష్ణలంక సీఐ నాగరాజు సిబ్బందితో బస్టేషన్‌లో తనిఖీలు చేశారు.

అనుమానమా.. చెప్పండి.. నగరవ్యాప్తంగా లాడ్జిల తనిఖీలకు 15 బృందాలు, వాహన తనిఖీలకు మరో 10 ప్రత్యేక బృందాలను నియమించారు. అనుమానాస్పద వస్తువులు, వాహనాల సమాచారం తక్షణమే పోలీసులకు తెలపాలన్నారు. లాడ్జిల్లో దిగిన వారి వివరాలు, వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు.

ప్రకాశం బ్యారేజీ వద్ద పోలీసుల తనిఖీలు

బస్‌స్టేషన్‌లో బ్యాగులు పరిశీలిస్తూ...

సీఎం పర్యటనపై ఉత్కంఠ.. సీఎం చంద్రబాబు సోమవారం రాత్రి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తుండడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఆయన రాకపోకలు సాగించే మార్గంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీలు, ఏడీసీపీ, ఏసీపీల నేతృత్వంలో కళాక్షేత్రం నుంచి ఉండవల్లికి వెళ్లే మార్గంలో పూర్తి తనిఖీలు నిర్వహించారు. ★ పశ్చిమ ఏసీపీ దుర్గారావు నేతృత్వంలో వన్ టౌన్ పోలీసులు ప్రకాశం బ్యారేజీ వద్ద ఆకస్మిక తనిఖీలు సోమవారం చేపట్టారు. సీఐ గురుప్రకాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విమానాశ్రయంలో గాలింపు

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతా తనిఖీలను సోమవారం ముమ్మరం చేశారు. సీఐఎస్ఎఫ్, ఎస్పీఎఫ్ భద్రతా బృందాలతో విమానాశ్రయ పరిసరాల్లో కదలికలపై అప్రమత్తం చేశారు. ప్రయాణికులు, సిబ్బందిని ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

– విజయవాడ నేరవార్తలు, విజయవాడ బస్టేషన్, గన్నవరం గ్రామీణం, విద్యాధరపురం, కృష్ణలంక, చిట్టినగర్

మరింత తగ్గిన వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం సోమవారం మరింత తగ్గింది. సాయంత్రం ఆరు గంటలకు 25 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. 18,125 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 9,462 క్యూసెక్కులు విడుదల చేశారు.

సలహా ఇవ్వొచ్చు.. సాయం పొందొచ్చు

ఈనాడు, అమరావతి

గ్రామీణాభివృద్ధి శిబిరంలో అవగాహన

ఇగ్నైట్ సెల్.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మొదలు.. అభివృద్ధి కార్యక్రమాల వరకు ఎక్కడైనా లోపాలు ఉంటే.. మార్పులు చేయడానికి వేదిక. మీ ఉద్యోగ, వ్యాపార, ఉపాధి అవసరాలకు చేయూతనిచ్చే మార్గదర్శిగా భరోసా. మీ వినూత్న, సృజనాత్మక ఉత్పత్తులకు పెట్టుబడి నుంచి మార్కెటింగ్ వరకు బాసట. కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరెక్కడా లేని వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.

అసలేంటీ సెల్...

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కొద్ది రోజుల కిందట ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, వైద్య, డీఆర్‌డీఏ, డ్వామా ఇలా అన్ని ప్రధాన శాఖలు రోజుకో శాఖ చొప్పున ఈ సెల్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తోంది. ఏ రోజు ఏ శాఖ శిబిరం ఏర్పాటు చేయాలో కాల పట్టిక రూపొందిస్తున్నారు.
- ఉదాహరణకు వ్యవసాయ శాఖ శిబిరం ఏర్పాటు చేస్తే ప్రజలకు గ్రామస్థాయి వరకు వివిధ మార్గాల్లో సమాచారం అందిస్తారు. అధికారులు, శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారు. ఆ రోజు వచ్చిన ప్రజలకు సాగు పద్ధతులు, ధాన్యం అమ్మకాల వేళ జాగ్రత్తలు, ప్రకృతి సాగులో మెలకువలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, దరఖాస్తు చేసుకునే తీరుపై అవగాహన కల్పిస్తారు.
- ప్రకృతి సేద్యంతో అద్భుతాలు చేస్తున్న రైతులను తీసుకొచ్చి వారి విజయ ప్రస్థానం గురించి చెప్పిస్తారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచుతారు. ఇలా ప్రతీ శాఖ చేయాల్సిందే.

ప్రత్యేక యాప్‌తో పర్యవేక్షణ...

- ఇగ్నైట్ సెల్‌ను సందర్శించి సమాచారం పొందినా, సలహాలు ఇచ్చినా.. ఉద్యోగం, ఉపాధి అవసరమన్నా వారి వివరాల నమోదుకు ఇగ్నైట్ యాప్ రూపొందించారు. కలెక్టర్ లక్ష్మీశనే నేరుగా ఆ యాప్ ద్వారా కార్యక్రమ పురోగతి పర్యవేక్షిస్తున్నారు.
- ఇప్పటి వరకు 5,000 మంది ఈ యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అందులో ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్న 1,000 మందికి శిక్షణ ఇస్తున్నారు.
- కొద్ది రోజుల కిందట ధాన్యం కొనుగోలు చేసినా రైతుల బ్యాంకు ఖాతాల్లో సాంకేతిక సమస్యలతో నగదు జమకావడం లేదని పరిష్కరించాలని నమోదు చేశారు. ధాన్యం కొనుగోలు సిబ్బందితో ఖాతాల్లో సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో అవగాహన కల్పించగా.. రైతులకు ఉపకరించింది.
- వన్ ఫ్యామిలీ.. వన్ ఆంధ్ర ప్రెన్యూర్, విజన్-2047 వంటి ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకునేందుకు ఇగ్నైట్ సెల్‌ను సోపానంగా నిలుస్తోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

చిలకలబోడు.. చివరకు గోడు!

"విజయవాడ గ్రామీణంలో కొత్తూరు రిజర్వు ఫారెస్టులో వైకాపా జమానాలో.. మట్టి అక్రమ తవ్వకాలు, అటవీ భూముల ఆక్రమణ విచ్చలవిడిగా జరిగింది. వీటిపై ఆధారాలతో లోకాయుక్తకు ఫిర్యాదులు వెళ్లాయి. అడవినెక్కలం బీట్, పాతపాడు పరిధి అటవీ భూముల్లో భారీగా మట్టి తవ్వకాలు చేపట్టారు. అడవి హద్దురాళ్లు(కేరిన్స్) పీకేసి మరీ తవ్వేశారు."

"310, 311 హద్దురాళ్లను పీకేసి.. ఏకంగా 70-80 అడుగుల లోతులో భూమిని తొలిచేసి మట్టిని తరలించి రూ.కోట్లు తినేశారు. దీనిపై ఫారెస్ట్ విజిలెన్స్ ఆధ్వర్యంలో ఇప్పటికే విచారణ చేపట్టి నివేదించారు. తాజాగా ఫిర్యాదుదారును.. వ్యక్తిగతంగా విచారణకు హాజరై.. ఈ అక్రమాలపై ఎంతవరకూ చర్యలు చేపట్టారనేది తెలియజేయాలని లోకాయుక్త సూచించింది.'

- లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో విచారణ
- బాధ్యులపై ఇంతవరకూ ఏ చర్యలూ లేవు..

ఈనాడు – అమరావతి

కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్, అడవినెక్కలం ఫారెస్ట్ బీట్ ప్రాంతాలపై రెవెన్యూ, అటవీశాఖలు సంయుక్త సర్వే చేసి.. సరిహద్దు పిల్లర్లను వేయాలని విజిలెన్స్ నివేదికలో సూచించినా.. ఎలాంటి సర్వే చేయలేదు. ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని.. బాధ్యులపై కేసులు పెట్టమని సూచించినా.. అదీ జరగలేదు. డీఎఫ్‌వో విజయవాడ, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు.. స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే వారిపై వ్యక్తిగత బాధ్యతగా చర్యలు తీసుకుంటామని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) కూడా హెచ్చరించారు.

అడిగేదెవరు తవ్వేయ్....

పాతపాడు డంపింగ్‌యార్డు వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో విచ్చలవిడిగా తవ్వకాలు జరిగాయి. ఇక్కడి గ్యాస్ కంపెనీ వెనుక కూడా భారీగా తవ్వేశారు. ❖ వేమవరం పరిధిలో అటవీ భూములను ఆనుకుని తవ్వకాలు జరిగాయి. ❖ వెలగలేరు ఆంజనేయస్వామి గుడి సమీపంలోనూ హద్దు రాళ్లను జరిపేసి తవ్వేశారు. అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టి. . దర్జాగా మామిడి మొక్కలు వేశారు. ❖ జి.కొండూరు మండలం వెలటూరులో విలువైన వృక్ష సంపదను కొట్టేసి అమ్మేశారు. ❖ జామాయిల్, మామిడి సహా వందల వృక్షాలను కొట్టేశారు. ❖ వెలగలేరు, పాతపాడుల్లో అటవీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు వెళ్లాయి.

చిలకలబోడు కొండ సమీపంలో అటవీ ప్రాంతంలో తవ్వేశారిలా..

లోకాయుక్త ఆదేశాలతో...

సామాజిక కార్యకర్త మెండెం జమలయ్య ఆధ్వర్యంలో లోకాయుక్తకు అక్రమాలపై ఫిర్యాదు చేశారు. వీటిపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(పీసీసీఎఫ్)కు లోకాయుక్త సూచించింది. ఫారెస్ట్ విజిలెన్స్-02 ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. చాలాచోట్ల అటవీ భూముల్లో మట్టి తవ్వకాలపై అనుమానాలు ఉన్నాయనీ, అటవీ భూములూ ఆక్రమించారని గుర్తించారు. ❖ విజయవాడ రేంజ్ అటవీ సిబ్బంది నిర్లక్ష్యం ఉందనీ, అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని విజిలెన్స్ నివేదించింది. ❖ ఓ డీఆర్వో, గార్డు మీద చర్యలు చేపట్టినా ఉన్నతాధికారులపై చర్యలు లేవు. అక్రమార్కుల మీద నామమాత్ర కేసులతో సరిపెట్టారు.

బడి గంట.. మూడు గ్రామాల్లో ప్రతిధ్వని

గుర్తుగా మిగిలిన గంట స్తంభం

నూరేళ్లకు పైగా చరిత్ర ఉన్న తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గతంలో బడి గంట మోగితే తాడంకి, మంటాడ, గురజాడ గ్రామాల్లో ప్రతిధ్వనించేదని వృద్ధులైన పాఠశాల పూర్వ విద్యార్థులు చెబుతున్నారు. ఉదయం మొదటి గంట వినబడగానే పరుగున పాఠశాలకు చేరేవారమని నాటి కబుర్లను గుర్తు చేస్తున్నారు. ఆ గంట, దాని ఏర్పాటుకు నిర్మించిన సుమారు 25 అడుగుల ఆర్చి తాము చదువుకునే నాటికే ఉండేవన్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం ఆ గంట పగిలిపోగా ఓ పూర్వ విద్యార్థి మరో దాన్ని ఏర్పాటు చేశారు. అది ఏమైందోనని ఇటీవల జరిగిన పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో పూర్వ విద్యార్థుల మధ్య చర్చకొచ్చింది.

–న్యూస్‌టుడే, పమిడిముక్కల

వెస్ట్ బైపాస్‌లో... హై టెన్షన్!

- నున్న విద్యుత్తు టవర్ల విషయంలో తెరపైకి కొత్త వివాదం
- కోర్టు తీర్పు రాకుండానే హడావుడిగా టవర్ నిర్మాణం

ఈనాడు, అమరావతి

"వెస్ట్ బైపాస్‌పై ల్యాంకో టవర్ల వివాదం కొలిక్కి వస్తున్న నేపథ్యంలో ఎన్‌హెచ్, ఏపీ ట్రాన్స్‌కో కొత్త వివాదానికి తెరదీశాయి. నున్న టవర్ల వ్యవహారంపై కోర్టులో స్పష్టత రాక ముందే కొత్త ఎలైన్‌మెంట్‌లో టవర్ నిర్మాణం చేపట్టడంతో దుమారం లేచింది. ఈ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు."

ఇదెక్కడి చోద్యం?

పశ్చిమ బైపాస్‌పై రాకపోకలకు జక్కంపూడి, నున్నలో 8 ల్యాంకో విద్యుత్తు టవర్లు ప్రతిబంధకంగా ఉన్నాయి. గతంలో ఎన్‌హెచ్ అధికారులు కొత్త ఎలైన్‌మెంట్‌లో టవర్లు నిర్మించాలని ప్రయత్నించగా.. కొత్త టవర్లు నిర్మించకుండా పాత టవర్ల ఎత్తు పెంచాలని రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజాగా జక్కంపూడిలో 5 టవర్ల విషయంలో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. సోమవారం కోర్టు దీనిపై దాఖలైన 8 పిటిషన్లను సైతం కొట్టేసింది. నున్న టవర్లపై విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే మరోవైపు ఎన్‌హెచ్, ట్రాన్స్‌కో కలిసి ఏకంగా కొత్త ఎలైన్‌మెంట్‌లో అదీ ఓ ప్రైవేటు లేఔట్ పంచాయతీకి దాఖలు చేసిన 80 అడుగుల దారిలో టవర్ నిర్మాణం చేపట్టారు.

కొత్తగా నిర్మిస్తున్న టవర్

అక్రమంగా టవర్ నిర్మిస్తున్నారని రైతులు, స్థానికులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. కనీసం పంచాయతీలో తీర్మానించకుండా టవర్ ఎలా నిర్మిస్తారని స్థానికులు ప్రశ్నించారు. అవసరమైతే ఆర్టీఐలో అడగండని అధికారులు నిర్లక్ష్యంగా బదులిచ్చారు. పనులకు ఆటంకం కలిగిస్తున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు రైతులను ఆదుపులోకి తీసుకున్నారు.

ముడుపుల ముచ్చటే కారణమా.?

ప్రస్తుత టవర్లను మారిస్తే ఆ భూముల ధర భారీగా పెరుగుతుందని.. టవర్లు మార్చేస్తామని కొందరు ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది రైతుల నుంచి భారీగా ముడుపులు వసూలు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకే కోర్టు తీర్పు వచ్చేదాక ఆగకుండా కొత్త టవర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

అంతా మా ఇష్టం..

వారం కిందట ఇదే రహదారి, ఇదే తరహా టవర్ల వ్యవహారంలో పాత ఎలైన్‌మెంట్‌లోనే టవర్ల ఎత్తు పెంచాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ టవర్ల విషయంలోనూ మరో వారంలో దాదాపు అదే తీర్పు రానుంది. ఇంతలోనే కొత్త టవర్ల నిర్మాణం చేపట్టడంపై అనుమానాలు వస్తున్నాయి. జక్కంపూడి తరహాలోనే తీర్పు వస్తే కొత్త టవర్ నిర్మాణానికి పెట్టిన సొమ్ము వృథా అయి.. మళ్లీ పాత ఎలైన్‌మెంట్‌లోనే ఎత్తు పెంచాల్సిందే. ఇదంతా పట్టించుకోకుండా కొత్త టవర్ నిర్మిస్తున్నారు.

విజయవాడ కంటే బందరే పెద్దది!



అప్పట్లో పోర్టుకు సంబంధించిన రేఖాచిత్రం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా ప్రసిద్ధమైన ప్రదేశం..ప్రాచీన, మధ్యయుగ చరిత్రలో ప్రత్యేక స్థానం..ఆంగ్లేయులు, పోర్చుగీసు, డచ్ దేశస్థులకు అధికార కేంద్రం..సాంఘీక సంస్కరణోద్యమాలు..జాతీయోద్యమంలో ప్రథమ స్థానం.. సాంస్కృతిక రాజధానిగా గుర్తింపు ఇలా బందరు ప్రత్యేకత చెప్పాలంటే ఎంతో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని మసులీపటాం అని బ్రౌన్‌దొర వర్ణించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆనాటి రోమ్, పర్షియా, అరబ్, చైనా దేశాలకు బందరు ఓడరేవు నుంచి వస్త్రాలు ఎగుమతి చేశారు. ఆ రోజుల్లోనే విద్య, వాణిజ్య, సంస్కృతి రంగాల్లో ముందంజలో ఉంటూ గుర్తింపు పొందింది. అలాంటి మసులాపటాం కాలక్రమంలో మచిలీపట్నంగా రూపాంతరం చెందినా ఇప్పటికీ తన ప్రత్యేకత చాటుకుంటోంది.

నగర చరిత్ర ఇది..

దేశంలోనే మచిలీపట్నం మున్సిపాలిటీ మూడవది. రాష్ట్రంలో రెండోది. 1865వ సంవత్సరం దిటౌన్ ఇంప్రూవ్‌మెంట్స్ చట్ట ప్రకారం మసులీపటాం మున్సిపాలిటీగా ప్రకటించారు. 1866లో పురపాలక సంఘంగా ఏర్పడి మచిలీపట్నం ఖ్యాతిని ఆర్జించింది. ఆనాడు మున్సిపాలిటీకి కలెక్టర్ అధ్యక్షుడిగా ఉండేవారు. బందరు పట్టణం, కంటోన్మెంట్ ప్రాంతం, సర్కారుతోట, మాచవరం, చిలకలపూడితో కలిపి 19.46 చదరపు మైళ్ల వైశాల్యంతో మున్సిపాలిటీ ఏర్పాటు అయ్యింది. 1925లో ఏ గ్రేడ్ పురపాలక సంఘంగా గుర్తింపు పొంది అన్ని రంగాల్లో ముందంజలో ఉండి తనదైన ముద్ర వేసుకుంది. అందుకే వ్యాపారానికి అన్ని వసతులు ఉన్న ప్రాంతంగా భావించి ఎంతో మంది ఇతర దేశస్థులు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. 1864లో మచిలీపట్నానికి ఉప్పెన వచ్చినప్పుడు 30 వేల మంది మృతి చెందారు. అప్పుడు విజయవాడ జనాభా 9,336 మంది అంటే బందరు ఎంత పెద్ద పట్టణమో అర్థమవుతోంది.

వైద్యులకు.. తర్ఫీదునిచ్చే బస్సు

సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలకు చేరుకున్న వాహనం

ఈనాడు, అమరావతి

వైద్యులకు అధునాతన శస్త్రచికిత్సలపై తర్ఫీదు ఇచ్చేందుకు 'జేఅండ్‌జే ఇనిస్టిట్యూట్ ఆన్ వీల్స్' బస్సు విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలకు సోమవారం చేరుకుంది. ఆధునిక శస్త్రచికిత్సలను ల్యాప్రోస్కోపిక్ విధానంలో ఎలా చేయాలనే దానిపై.. సంపూర్ణ అవగాహన, శిక్షణను ఈ బస్సు ద్వారా అందిస్తారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఉండే ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులకు స్కిల్ ల్యాబ్ పేరుతో శిక్షణను ఇవ్వనున్నారు. జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ సామాజిక బాధ్యతగా ఈ బస్సును వైద్య కళాశాలల్లోని విద్యార్థులకు శిక్షణ అందించేందుకు అందజేసింది. రాష్ట్రంలో ఒక్కో బోధనాసుపత్రి వద్ద రెండు మూడు రోజులు ఈ బస్సును ఉంచి శిక్షణ ఇస్తారు. నాణ్యమైన వైద్య చికిత్సను రోగులకు అందించేందుకు.. కళాశాల స్థాయిలోనే విద్యార్థులు సామర్థ్యం పెంచుకునేందుకే ఈ శిక్షణను ఇస్తున్నారు. డిసెంబర్ 11 వరకు రాష్ట్రంలోని పలు బోధనా వైద్య కళాశాలల వద్ద ఈ బస్సును అందుబాటులో ఉంచుతారు. అదనపు డీఎంఈ డాక్టర్ వెంకటేష్ ఈ బస్సును సిద్ధార్థ కళాశాల వద్ద సోమవారం ప్రారంభించారు.

ఆధునిక పరిజ్ఞానంతో తయారీ

ఈ బస్సును వైద్య విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఆధునిక పరిజ్ఞానంతో తయారు చేశారు. జనరల్ సర్జరీ, యూరాలజీ, పిడియాట్రిక్, ఆంకాలజీకి సంబంధించిన.. శస్త్రచికిత్సలపై పూర్తి స్థాయి అవగాహనను వైద్య విద్యార్థులకు కల్పిస్తుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాసుపత్రుల వద్ద 22 రోజులు.. 1300 మందికి శిక్షణ అందించబోతోంది.

అధునాతన శస్త్రచికిత్సలపై అవగాహన పెంచుకుంటున్న వైద్యులు

పారని ఎత్తు.. దాగని మత్తు

ఈనాడు – అమరావతి

- వ్యసనాల బారినపడి.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారిన మ్యాడీ
- మూడు నెలలుగా పరారీ.. బెంగళూరులో పట్టివేత...

ఇంజినీరింగ్‌లో చేరాడు.. చదువుపై ఆసక్తి లేక సబ్జెక్టులు తప్పాడు.. అవి పూర్తి చేయలేక ఉపాధి కోసం బెంగళూరు వెళ్లి, వ్యసనాలకు బానిసయ్యాడు. ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తూ.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారి, సరఫరా చేస్తున్నాడు.. మూడు నెలలుగా మధుసూదన్‌రెడ్డి అలియాస్ మ్యాడీ కోసం వెతుకుతున్న విజయవాడ పోలీసులకు ఎట్టకేలకు పట్టుబడ్డాడు. నిందితుడిని టాస్క్‌ఫోర్స్, మాచవరం పోలీసుల బృందం ఆదివారం రాత్రి బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు.

ఇదీ కేసు నేపథ్యం...

గత ఆగస్టులో బెంగళూరులో ఎండీఎంఏ కొని.. విశాఖ తీసుకెళ్తూ 19.1 గ్రాములతో శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. దీనిపై మాచవరం ఠాణాలో కేసు నమోదవగా ఇప్పటికి ముగ్గురు అరెస్టయ్యారు. నాటి నుంచి స్వరూప్‌రాజ్, మధుసూదన్‌రెడ్డిల కోసం పోలీసులు అన్వేషించగా.. తాజాగా మధుసూదన్‌రెడ్డి దొరికాడు.

ర్యాపిడో డ్రైవర్‌గా మారి...

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం కంబాలపల్లివాసి మధుసూదన్ రెడ్డి.. 2022లో చెన్నైలో ఇంజినీరింగ్ చదివినా.. పలు సబ్జెక్టులు తప్పడంతో పట్టా చేతికి రాలేదు. తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. చెల్లెలు ఇంజినీరింగ్ చదివి బెంగళూరులో ఉద్యోగం చేస్తోంది. ఇతను ఉపాధి కోసం బెంగళూరు వెళ్లాడు. అక్కడ ఓ ఫైనాన్స్ కంపెనీ, కాల్ సెంటర్ తదితర చోట్ల ఉద్యోగాలు చేశాడు. ఎక్కడా నిలకడలేదు. ప్రస్తుతం ర్యాపిడోలో ద్విచక్ర వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోరిన వారికి ఎండీఎంఏ సరఫరా చేసేందుకు దీనిని సాధనంగా ఎంచుకున్నాడు.

నిందితుడు మధుసూదన్‌రెడ్డి

మద్యం మత్తులో దొరికి..

మూడు నెలలుగా విజయవాడ పోలీసులు నిందితుడి ఫోన్‌పై నిఘా పెట్టారు. కేసు నమోదైనప్పటి నుంచి ఫోన్ స్విచాఫ్ చేశాడు. ఇటీవల ఆన్ చేయగా పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం రాత్రి విజయవాడ నుంచి ప్రత్యేక బృందం బెంగళూరు వెళ్లింది. ఆదివారం ఉదయం నుంచి మ్యాడీ ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమించారు. ర్యాపిడో డ్రైవర్ కావడంతో నిందితుడి సెల్ లొకేషన్ పలు ప్రాంతాల్లో చూపించింది. ఆదివారం రాత్రికి బెంగళూరులో అతను ఉండే హాస్టల్‌కు చేరుకుని.. మద్యం తాగాడు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకుని కారులో విజయవాడ తరలించారు.

నైజీరియన్ల నుంచి ఎండీఎంఏ కొనుగోలు..

బెంగళూరులో పనిచేసేటప్పుడు హైదరాబాద్‌వాసి గురుప్రసాద్ పరిచయం అయ్యాడు. అతని ద్వారా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. అల్తాఫ్ ద్వారా ఎండీఎంఏ తెప్పిస్తున్నట్లు గురుప్రసాద్ చెప్పాడు. అప్పటి నుంచి ఎండీఎంఏ కొని కొంత వాడి.. మిగిలింది అమ్మేవాడు. రాబడి వస్తుండడంతో పెడ్లర్‌గా మారాడు. ఈక్రమంలో అల్తాఫ్.. డాన్, అమన్, ఫ్లిన్‌జీ, తదితరుల నుంచి కొనేవారు. వీరిలో ఇద్దరు నైజీరియన్లు.

68 రోజులు జైలులో ఉండి..

నిరుడు మార్చిలో ఎండీఎంఏ తీసుకుని.. గురుప్రసాద్, సంతోష్‌లతో కలిసి హైదరాబాద్ వెళ్లాడు. కూకట్‌పల్లిలో ఓ హోటల్‌లో దిగాడు. ముందస్తు సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. సుమారు 68 రోజులు జైలులో ఉన్నాడు. తర్వాత బెయిల్‌పై విడుదలై బెంగళూరు వచ్చి డ్రగ్స్ సరఫరా ప్రారంభించాడు.

లింకుల శోధన..

మ్యాడీ మొబైల్‌లో పలువురి యూపీఐ ఖాతాలకు లావాదేవీలను పోలీసులు గుర్తించారు. విజయవాడలో పట్టుబడిన హవీలా నుంచి మధుసూదన్‌రెడ్డికి రూ.4,700 బదిలీని గుర్తించారు. ఇతని కాల్ డేటా విశ్లేషిస్తున్నారు. ఇంకా ఎవరితో లింకులు ఉన్నాయి? ఏ ప్రాంతాలకు సరఫరా చేశాడని విశ్లేషిస్తున్నారు. బెంగళూరు, విశాఖ, హైదరాబాద్‌కు సరఫరా చేసేవాడని ప్రాథమికంగా గుర్తించారు.

కరకట్ట రోడ్డును ఆనుకొని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలు

ఆలోచన వినూత్నం.. ఫలించిన ప్రయత్నం

కృష్ణా జిల్లా యనమలకుదురు నుంచి అవనిగడ్డ కరకట్ట వెంట కాలువ పొడవునా చెత్త పేరుకుని అధ్వానంగా ఉండేది. చుట్టుపక్కల నుంచి వ్యర్థాలు, కళేబరాలను ఇక్కడ పడేసేవారు. దీంతో అటుగా వెళ్లాలంటే దుర్గంధభరితంగా ఉండేది. ప్రస్తుతం కట్ట వెంట నివాసాలు విస్తరించడంతో గ్రామ పెద్దలంతా కలిసి దీనికో పరిష్కారం ఆలోచించారు. కట్ట వెంట కొంత స్థలాన్ని శుభ్రం చేసి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ చెత్త వేయడం మానేశారు. ఇంకొన్నిచోట్ల ఇక్కడ చెత్త వేయరాదని బోర్డులు ఏర్పాటు చేయడంతో ఆ ప్రదేశమంతా పరిశుభ్రంగా తయారైంది. - ఈనాడు, కృష్ణా

ఉరుసు ఉత్సవాలపై సమీక్ష

పాయకాపురం: కొండపల్లిలోని సుప్రసిద్ధ హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు మహోత్సవాలు డిసెంబరు 29, 30, 31న జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వసంతలతో సమీక్షించారు. మౌలిక వసతులు, భద్రత తదితరాలపై చర్చించారు. ఆస్థాన పీఠాధిపతులు, సూఫీ అల్తాఫ్ బాబాతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

Attn: Intermediate/11th & 12th Std. students
THINK BEYOND ENGINEERING
Join Online / Classroom Coaching for
CLAT 2026/27
Also includes preparation for SLAT (Symbiosis), AILET (NLU Delhi), LNAT & other Law Entrance tests
IPM/BBA 2026/27
☛ Batches starting on 13th Nov.
✆: 2488211 / 7013009677
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
CLAT PREP Law Entrance Experts A venture of T.I.M.E.
Syam Nagar, Tikkel Road, Venkateswara Puram, Vijayawada

(c) eenadu

మైలవరాల జల్లు

ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన నేడు

మైలవరం, న్యూస్‌టుడే

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, పరిశ్రమలను ప్రోత్సహించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం మైలవరానికి వరం కానుంది. విశాలమైన నిరుపయోగ భూభాగం ఉన్నా, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చేయడంతో ఆగిన పారిశ్రామికీకరణ గాడిన పడనుంది. నూతన ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు కార్యరూపం దాల్చడానికి మరో అడుగు దూరంలో ఉంది. త్వరలో వైజాగ్‌లో నిర్వహించనున్న భాగస్వామ్య సమ్మిట్‌లో ప్రదర్శనలో భాగంగా, శంకుస్థాపనకు సిద్ధమవడం, పరిశ్రమల పార్కు ఏర్పాటునకు కార్యాచరణ రూపొందించడంతో నియోజకవర్గానికి మంచి కాలం రానున్నది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుందని భావిస్తున్నారు.

జిల్లాలోనే ప్రథమంగా..

కూటమి ప్రభుత్వ ఆలోచనల్లో ఒకటిగా ఉన్న నియోజకవర్గానికో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మైలవరం మండలం చంద్రగూడెంలో నిరుపయోగంగా ఉన్న రెవెన్యూ పోరంబోకు భూమిలో పరిశ్రమ పార్కుల ఏర్పాటునకు నేడు ముఖ్యమంత్రి లాంఛనంగా వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. గతంలో గుట్ట పోరంబోకుగా ఉన్న భూమిని 2020లో గత ప్రభుత్వం సేకరించినా, ప్రయోజనకర కార్యాచరణ రూపొందించలేదు. సుమారు 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో ఎంఎస్ఎంఈల ఏర్పాటు అనుకూలంగా ఉంది. చంద్రగూడెం రిజర్వాయర్ చెరువుకు అనుకుని, గ్రామం నుంచి నేరుగా వెళ్లేందుకు అవకాశం ఉంది. రవాణా సౌకర్యం కొంత మెరుగుపరిస్తే జాతీయ రహదారికి అతి సమీపంలోకి రానున్నది. జిల్లాలోనే ప్రథమంగా శంకుస్థాపన చేసిన ఎంఎస్ఎంఈ కానుంది.

ఏపీఐఐసీకి బదలాయించిన భూమి

రూ.14.50 కోట్ల కేటాయింపు

గత ప్రభుత్వ హయాంలో పేదలకు నివేశన స్థలాలను కేటాయించే నిమిత్తం ప్రయత్నాలు చేయగా, స్థానికులు అక్కడకు వెళ్లేందుకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తదనంతరం పరిశ్రమలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా, కనీస కార్యాచరణ లేకపోవడంతో ఐదేళ్లుగా ఆ భూమి నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా అధికారులు నివేదికను తయారు చేశారు. రెవెన్యూ నుంచి ఆ భూమిని ఇప్పటికే ఏపీఐఐసీకి బదలాయించారు. మంగళవారం ఆ పార్కునకు సంబంధించి ముఖ్యమంత్రి ఫౌండేషన్ వేయనున్న నేపథ్యంలో అందుబాటులోకి రానుంది. ఈ నెలలో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు ద్వారా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించి, పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అవసరాలను సమకూర్చేందుకు ప్రభుత్వం రూ.14.50 కోట్లను కేటాయించింది.

పర్యాటక పెట్టుబడులు తీసుకురండి

ఆర్థిక ప్రగతి, ఉపాధి అవకాశాలు కల్పించాలనేది లక్ష్యం

ఆర్.వి. స్వామికి నియామక పత్రాన్ని అందజేస్తున్న మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : పర్యాటక పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తే ప్రభుత్వం తరఫున భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టూరిజం స్టేక్ హోల్డర్స్‌తో చర్చావేదిక గుణదలలోని ఓ హోటల్లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, రాష్ట్రానికి ప్రాచుర్యం కల్పించడమే లక్ష్యంగా కలిసి దేశ, విదేశాల్లో పర్యటిద్దామని.. తద్వారా పర్యాటక పెట్టుబడులు సాధించి ఆకాశమే హద్దుగా పర్యాటకాభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, పర్యాటక ఎండీ ఆమ్రపాలి, కలెక్టర్ లక్ష్మీశ, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి రావూరి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు బి.రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.స్వామి, పలువురు పర్యాటక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీ ఛాంబర్స్ పర్యాటక ఛైర్మన్‌గా ఆర్.వి.స్వామి.. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్‌కు అనుబంధంగా పర్యాటక శాఖ ప్రత్యేక విభాగాన్ని నియమించింది. ఛైర్మన్‌గా ఆర్.వి.స్వామి, ఉపాధ్యక్షుడిగా పి.వి.నరసింహారావు, కో-ఆర్డినేటర్లుగా మూర్తి చిట్టూరి, జి.వెంకటకృష్ణ, ఎక్స్ అఫీషియో సభ్యులుగా తేజస్వి పొడపాటితో పాటు పలువురు సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరికి మంత్రి నియామక పత్రాలు అందజేశారు.

ఈ నెల 15 నుంచి విజయవాడ- సింగపూర్ విమాన సర్వీస్‌లు.. కార్యక్రమంలో భాగంగా 15న విజయవాడ నుంచి సింగపూర్ ఇండిగో నాన్‌స్టాప్ విమానానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ ఈనెల 15న 6ఈ 1029 నంబరు విమాన సర్వీస్ ఉదయం 10.05కు విజయవాడలో బయలుదేరి, అదే రోజు సాయంత్రం 4.40 గంటలకు సింగపూర్ చేరుతుందన్నారు. అదే రోజు 6ఈ1030 నంబరు గల మరో విమాన సర్వీస్ సింగపూర్ నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఉదయం 6.10కు బయలుదేరి 7.45కు విజయవాడ చేరుతుందని చెప్పారు.

సమస్యల పరిష్కారం పక్కాగా ఉండాలి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

పాయకాపురం, న్యూస్‌టుడే : అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలని, మెరుగైన, సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అర్జీల పరిష్కారంలో విధానపరమైన లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ఫిర్యాదుల ఆడిటింగ్‌ను నిక్కచ్చిగా చేయాలని పేర్కొన్నారు. కీలక ప్రగతి సూచికలు, నియోజకవర్గం విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కోరారు. మొత్తం 155 అర్జీలు ప్రజల నుంచి వచ్చాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖవే 51ఉన్నాయి. పోలీసు 23, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలకు 20 చొప్పున అందాయి. పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ, దేవాదాయశాఖ, గృహ నిర్మాణం, విద్యాశాఖ, జలవనరులశాఖ, సర్వేశాఖలకు సంబంధించిన వినతులు వచ్చాయి.

యువ మేధకు చుక్కాని... ఆర్‌టీఐహెచ్

పాయకాపురం, న్యూస్‌టుడే : యువ మేధస్సుకు చుక్కాని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) అని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. పారిశ్రామికవేత్తలను చేయిపట్టి నడిపించేందుకు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఈ హబ్ స్పోక్ ద్వారా సరికొత్త చొరవ చూపడం జరుగుతుందని చెప్పారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్‌టీఐహెచ్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఐదు స్టార్టప్‌ల వ్యాపార నమూనాలు ప్రదర్శించగా.. వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... కొత్త ఆవిష్కరణల రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్‌లు విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జేసీ ఇలక్కియా తదితరులు పాల్గొన్నారు.

త్వరలో చిత్రకళా సంత

పటమట, న్యూస్‌టుడే : రాష్ట్ర కల్చర్ అండ్ క్రియేటివిటీ కమిషన్ విభాగం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో తెలుగు వరల్డ్ ఆర్టిస్ట్స్ ఆర్ట్ సొసైటీ (టి.డబ్ల్యు.ఎ.ఎ.ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే 4వ చిత్రకళా సంత గోడప్రతులను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ శివనాథ్‌కు టి.డబ్ల్యు.ఎ.ఎ.ఎస్. జనరల్ కార్యదర్శి బాలాజీతో పాటు సొసైటీ సభ్యులు కలిశారు. చిత్రకళాకారులను ప్రోత్సహంతో పాటు మార్కెట్ కల్పించడానికి చిత్రకళ సంతను ఈనెల 14న బందర్ రోడ్డులోని దూరదర్శన్ అండ్ తితిదే కల్యాణ మండపం రోడ్డులో నిర్వహిస్తున్నట్లు ఎంపీకి తెలిపారు. సామాన్యుల ఇంటిలో కూడా ఒక పెయింటింగ్ ఉండాలనే ధ్యేయంతో చిత్ర కళాకారులు తక్కువ ధరలకే పెయింటింగ్స్ విక్రయాలను చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టి.డబ్ల్యు.ఎ.ఎ.ఎస్ ఉపాధ్యక్షుడు టి.వెంకటరావు, ఎ.రాము, జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ, కన్వీనర్ మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంతజయ్ వర్మ పాల్గొన్నారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

సీపీ రాజశేఖరబాబు, డీసీపీ షిరీన్‌బేగంలకు చెక్కు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సురక్ష-360 కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.5లక్షల విరాళం అందించింది. ఆ సంస్థ ప్రతినిధులు ఎం.వెంకటేశ్వరరావు, బి.గోపాలరావు, సయ్యద్ ఉస్మాన్, జె.రత్నకుమార్ తదితరులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ రాజశేఖరబాబును కలిసి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో రూ.5లక్షలు ఇచ్చిన సంస్థను అభినందించారు. 1,211 చ.కిలోమీటర్ల పరిధిలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలుండాలన్న లక్ష్యంతో సురక్ష-360 అనే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అదుపు చేయొచ్చని, తక్కువ సమయంలో నేరస్థులను గుర్తించి అరెస్టు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం, ఏసీపీలు వంశీధర్‌గౌడ్, శ్రీరామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీ కార్యాలయంలో 88 ఫిర్యాదులు

వృద్ధుడి సమస్య వింటున్న డీసీపీ ఉదయరాణి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 88 ఫిర్యాదులు వచ్చాయి. డీసీపీ ఉదయరాణి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన 88 ఫిర్యాదుల్లో ఆస్తి, భూ, నగదు లావాదేవీలపై 44, మహిళా సంబంధ నేరాలు 9, దొంగతనాలు 7, కుటుంబ కలహాలు 5, కొట్లాటలు 4, రోడ్డు ప్రమాదాలు 3, ఇతర వివాదాలు 16 చొప్పున వచ్చాయి. వీటిని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పంపి, సత్వరమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా వెంకట రమణి

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా భవానీపురం 42వ డివిజన్‌కు చెందిన రమణిని నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో 42వ డివిజన్ తరఫున తెదేపా అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె భర్త యేదుపాటి రామయ్య గతంలో కార్పొరేటర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనాచౌదరిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వేద పాఠశాలను అభివృద్ధి చేస్తాం

పాఠశాలను పరిశీలిస్తున్న దేవస్థానం ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం స్మార్త, వేద పాఠశాలను సమగ్రాభివృద్ధి చేస్తామని దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ పేర్కొన్నారు. పోరంకిలోని దుర్గగుడి స్మార్త, వేద పాఠశాలను సోమవారం వారిద్దరూ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్, తలుపులకు మరమ్మతులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ పాఠశాలను తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఈఈ రాంబాబు, ఏఈవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో నదీ స్నానాలు

కార్తిక సోమవారం సందర్భంగా దుర్గాఘాట్ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి జల్లు స్నానాలు చేశారు. మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. **- ఈనాడు అమరావతి**

విజయభాస్కర్‌రెడ్డి కస్టడీ పిటిషన్ నేటికి వాయిదా

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం: మహిళలు.. కూటమి నేతలు.. న్యాయమూర్తులు.. వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా సామాజిక మాధ్యమాల్లో అనుచిత, అసభ్య పోస్టులు పెట్టిన విజయభాస్కర్‌రెడ్డి కేసు వ్యవహారంలో లోతైన విచారణ చేసేందుకు అతడిని కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ మంగళవారానికి వాయిదా పడింది. తన తండ్రి పెదకర్మకు వెళ్లేందుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు విజయభాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ సైతం వాయిదా పడింది. ఈ రెండు పిటిషన్లపై వాదనలు జరగనున్నాయి.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

చెవిరెడ్డి వెన్నునొప్పి చికిత్స కోసం..

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన వెన్నునొప్పి చికిత్స పిటిషన్‌పై విచారణ 12వ తేదీకి వాయిదా పడింది. ఉండవల్లిలోని మంతెన ఆశ్రమంలో వెన్నునొప్పికి చికిత్స చేయించుకునేందుకు అనుమతించాలని గత వారం చెవిరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

వంశీకి షరతుల సడలింపుపై..

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసుకున్న బెయిల్ షరతులు సడలింపు పిటిషన్‌పై తీర్పు ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది. గత వారం ఈ పిటిషన్‌పై వాదనలు ముగిసిన విషయం తెలిసిందే. ఇదే కేసులో పరారీలో ఉన్న నిందితులు తేలప్రోలు రాము, యర్రంశెట్టి రామాంజనేయులు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ ఈనెల 13వ తేదీకి వాయిదా పడింది. మరో నిందితుడు వజ్రకుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కౌంటరు దాఖలు కోసం ఈనెల 13వ తేదీకి వాయిదా పడింది.

నకిలీ మద్యం కేసులో జోగి రమేష్..

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్ బెయిల్ పిటిషన్, సిట్ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని జోగి రమేష్ వేసిన పిటిషన్‌పై విచారణను ఈనెల 12వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కుట్ర కోణం గురించి మాజీ మంత్రిని లోతుగా విచారించాలని సిట్ అధికారులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ కూడా ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది.

నిడిగుంట అరుణ..

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌ను మంగళవారానికి వాయిదా వేశారు. విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు గత నెల 13న నిడిగుంట అరుణపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పీటీ వారెంట్ వేసి.. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్న అరుణను విజయవాడ న్యాయస్థానంలో హాజరుపరిచారు. మరింత సమాచారం కోసం ఆమెను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సూర్యారావుపేట పోలీసులు నగరంలోని 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 4న పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై 10వ తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయాలని డిఫెన్స్ న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసు సోమవారం న్యాయస్థానంలో విచారణకు రాగా.. మరింత గడువు కావాలని డిఫెన్స్ న్యాయవాది కోరడంతో మంగళవారానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ విజేత కృష్ణా

కృష్ణా జట్టుతో ప్రజాప్రతినిధులు, అధికారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ స్కూల్ మైదానంలో మూడు రోజులు నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి అండర్- 17 బాలికల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కృష్ణా జట్టు విన్నర్ ట్రోఫీ సాధించింది. అండర్- 17 బాల, బాలికల నెట్‌బాల్ పోటీల్లో విశాఖ, పశ్చిమ గోదావరి జట్లు విజయకేతనం ఎగురవేశాయి. సోమవారం జరిగిన తుది, తృతీయ స్థానం కోసం పోటీలు ఉత్కంఠగా సాగాయి. బాలికల హ్యాండ్‌బాల్‌లో శ్రీకాకుళం ద్వితీయ, విజయనగరం తృతీయ స్థానాలు సాధించాయి.

☛ నెట్‌బాల్ బాలుర విభాగంలో పశ్చిమ గోదావరి ద్వితీయ, కృష్ణా తృతీయ, బాలికల విభాగంలో విశాఖపట్నం ద్వితీయ, కృష్ణా తృతీయ స్థానాల్లో నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా, ఏఎస్పీడీ ప్రసన్నకుమార్ గౌరవ అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా.. పాఠశాల ఇన్‌ఛార్జి ఆర్.రామారావు, ఏఎంసీ ఛైర్మన్ పైజున్నీసా, టోర్నీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, పీఈటీ ఎస్.రమేష్, హ్యాండ్‌బాల్ పోటీల పరిశీలకురాలు ఝూన్సీ లక్ష్మి, నెట్‌బాల్ పోటీల పరిశీలకుడు విజయ్‌కుమార్, ఎస్‌ఏ పీఈ సంఘ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సవరణ

ది. 05-11-2025న పబ్లిష్ చేయబడిన ప్రకటన నందు నా క్లయింట్, వారి తండ్రిగారైన శ్రీ దాసరి కృష్ణమూర్తి, తండ్రి చిన్నంనాయుడు గారిచే ది. 21-11-2002న నెం. 483/2022రుగా సబ్ రిజిస్ట్రీ, విజయవాడగా వ్రాసి రిజిస్ట్రీ చేయబడిన వీలునామా నెం.483/2022కి బదులుగా నెం. 483/2002గా చదువుకొనవలసినదిగా తెలియచేయడమైనది.
K. VENKATARAMULU, S. VIJAYA LAKSHMI
Advocates, Door No.11-267/10, Beeruvala Street, Polakampadu Village, Tadepalli Mandal, Guntur District-522 501, Cell No.63025 04564
విజయవాడ, తేది. 10-11-2025

ప్రకటన

నా క్లయింటు, మెస్సర్స్ సాయి మాధవ్ ఇన్‌ఫ్రా, భాగస్వామ్య సంస్థ, విజయవాడ వారి తరపున మేనేజింగ్ పార్టనర్స్ శ్రీ బయ్యారపు రాజక్రాంతి మాధవ్, తండ్రి రమేష్ మరియు శ్రీ చింతపల్లి నాగసాయి, తండ్రి సత్యనారాయణ, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా,
నా క్లయింటు, ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని సదరు స్థిరాస్తి యజమాని అయిన శ్రీ సూర్యదేవర రమేష్, తండ్రి వెంకటేశ్వరరావు, గుంటూరు వాస్తవ్యుల నుండి నా క్లయింటు క్రయం పొందుటకు నిశ్చయించుకొని వారికి కొంత సొమ్మును బయానాగా చెల్లించి వారి నుండి ది. 08-10-2025న విక్రయ ఒప్పందను పొందియున్నారు. షెడ్యూలు దాఖలా స్థిరాస్తి, శ్రీమతి అడుసుమిల్లి సక్కుబాయి, భర్త సత్యనారాయణ గారి నుండి ది. 20-04-1989న క్రయ దస్తావేజు నెం. 3260/1989, సబ్ రిజిస్ట్రీ, విజయవాడగా శ్రీమతి నాదెళ్ళ ఉష, భర్త రామచంద్రరావు క్రయం పొందియున్న దరిమిలా, వారి నుండి ది. 07-07-2006న క్రయ దస్తావేజు నెం. 2159/2006, సబ్ రిజిస్ట్రీ, గుణదలగా తాను క్రయం పొంది తన పేరిటనే మునిసిపల్ పన్నులు చెల్లించుచున్న తన సర్వ స్వాధీన యాజమాన్య హక్కు, భుక్తములలోయున్న ఎటువంటి తనఖాలు గాని, కోర్టు గ్రంథములు గాని, మనోవర్తి దావాలు గాని మరి యే యితరమైన అన్యాక్రాంతములు లేని నిర్వివాదమైన ఆస్తియని శ్రీ సూర్యదేవర రమేష్ నా క్లయింటుతో నమ్మబలికి విక్రయ ఒప్పందను చేసియున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిములు గానీ, మరి యే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి పది రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిములు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి తన విక్రయదారులకు మిగిలిన క్రయ ప్రతిఫలమును చెల్లించి తన పేరిట గాని, లేక తాము కోరిన వారి పేరిట గాని రిజిస్ట్రీ చేసుకొనగలరు. తదుపరి వచ్చు క్లెయిములు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగానూ బైండు చేయజాలవు.
షెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ నగరపాలక సంస్థ ఏరియాలో చేరినటువంటిన్నీ, విజయవాడ, గుణదలలో గల ఆస్తికి రీ. సర్వే నెం. 453/4బి రు దాఖలా పాత డోరు నెం. 54-14/8-57రు, కొత్త డోరు నెం. 54-14/8-5రు, అసెస్మెంట్ నెం. 40601, ప్రస్తుత అసెస్మెంట్ నెం. 275577రు దాఖలా చ॥గ॥ 432.7/9లు లేక చ॥మీ॥ 361.208ర్లు నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** కె.సోమిరెడ్డి గారి ఆస్తి - అ. 66.06లు, **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు - అ. 58.06లు, **పడమర:** అడుసుమిల్లి జితేంద్ర గారి ఆస్తి - అ. 67.00లు, **ఉత్తరం:** కోనేరు హుస్సేన్‌రావు మరియు ఇతరుల ఆస్తి- అ. 58.05లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 432.7/9లు లేక చ.మీ. 361.208ర్లు నివేశన స్థలము మరియు అందలి రివాజుగా గల హక్కులతో సహాయున్నూ.
Dr. ధారా సత్యనారాయణ, Advocate, డోర్ నెం. 36-12-13/3, డా. కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్రాజపురం, విజయవాడ- 520 010,
Cell No. 94403 20435, Phone No. 0866-2573736.
విజయవాడ, ది. 10.11.2025



శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలు (గ్రా & మం), NTR జిల్లా.

కొటేషన్స్ స్వీకరణ ప్రకటన

NIT No. REV-61/PRIN/1/2022 Dated: 10-11-2025

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు 2026 సంవత్సరం నందు వివిధ మెయింటెనెన్స్ పనులకు అవసరం అగు సిమెంట్, స్టీల్, పెయింట్లు, S&W మెటీరియల్స్, టైల్స్, హార్డ్‌వేర్ సామానులు, ఎలక్ట్రికల్ మెటీరియల్స్ వగైరాలను సప్లయి చేయుటకు గాను మరియు **పెద్ద తిరునాళ్ళు, చిన్న తిరునాళ్ళు-2026** సందర్భంగా వివిధ ఏర్పాట్ల & నిర్వహణ పనులు చేయుటకు గాను అవసరం అగు టెంట్ సామానులు, మినరల్ వాటర్ పాకెట్స్, Electrical సామానులు, JCB, Tractors, Water Tankers, Dozers, 6 seater cars, రోడ్డు రోలర్స్, లారీలు మరియు టెంపరరీ టాయిలెట్లు కొరకు కొటేషన్స్ **ది. 11-11-2025** నుండి స్వీకరించబడును. వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
బిహెచ్.వి.యస్.యన్.కిషోర్ కుమార్, డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

పిన్నమనేని పేరుతో పురస్కారాలు గర్వకారణం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్. వేదికపై వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, శాసన సభ్యుడిగా మూడు దశాబ్దాల పాటు కృష్ణా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దివంగత పిన్నమనేని కోటేశ్వరరావు పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేయడం గర్వకారణమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ, జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధ్యాయులకు విశేష సేవలు అందించి, ఉపాధ్యాయ బంధుగా కోటేశ్వరరావు పేరు పొందారని కొనియాడారు. పిన్నమనేని కోటేశ్వరరావు కుమారుడు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లా, మండల పరిషత్ ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించే విధానాన్ని తమ తండ్రి కోటేశ్వరరావు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. గుడివాడ అర్బన్ బ్యాంకు మాజీ అధ్యక్షుడు పిన్నమనేని పూర్ణ వీరయ్య మాట్లాడుతూ.. విలువలతో కూడిన రాజకీయాలను నడిపిన మహోన్నత నేత కోటేశ్వరరావు అని కొనియాడారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 2025 సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించిన 142 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, జీవీఎస్ పెరుమాళ్ల, పి.నాగరాజు, కోట సుందరరావు, ఎ.శ్రీనివాస్, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రూ.75 లక్షల నగదు స్వాధీనం

తనిఖీ చేస్తున్న ఏసీపీ దామోదర్

పటమట, న్యూస్‌టుడే : దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో సోమవారం రాత్రి సెంట్రల్ ఏసీపీ దామోదర్ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని మదర్ థెరెసా విగ్రహం వద్ద రూ.75 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొగల్రాజపురం నుంచి సిద్ధార్థ కళాశాల వైపు వెళుతున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా రూ.75 లక్షల నగదు లభ్యమైంది. ఆధారాలు చూపక పోవడంతో కారు, నగదును సీజ్ చేసి మాచవరం స్టేషన్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ దామోదర్ తెలిపారు. మాచవరం సీఐ ప్రకాష్, ఎస్సై శంకర్ పాల్గొన్నారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

LAND FOR SALE

విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకా, గడసాం విలేజ్‌లో 7.19 ఎకరాలు మామిడితోట ఎకరం 35 లక్షలకు అమ్మబడును. ✆ 9346304680.

PLOT FOR SALE

కంకిపాడు- ఉయ్యూరు CRDA గ॥ 10,000, Non- CRDA గ॥ 5700/- కంచికచర్లలో గ॥ 4500, 6499, CRDA 9499/- ✆ 72073 17577.

TO LET

SLV ప్రైడ్, కేసరపల్లి, పూర్తిగా ఫర్నిష్ చేయబడిన & కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు 45000/- per month. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 94923 59627

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama (Freshers) & Car Drivers. Contact: 94324 54545.

డెంటల్ డాక్టర్లు కావలెను. త్వరలో ప్రారంభం కాబోతున్న డెంటల్ క్లినిక్ గ్రూప్‌నకు MDS (Endodontist), BDS, ఫ్రెషర్స్ 20 Nos కావలెను. ✆ 83090 87864.

విజయవాడ భవానీపురం ఐరన్ కాంప్లెక్స్ షాపు నందు క్లర్కులు, గుమస్తాలు కావలెను. వ: 25-30 సం॥లోపు వారు. Q: ఇంటర్/ డిగ్రీ. ✆ 98493 55009.

Wanted Experienced Godown Incharge for Medical Agencies @ Srinivasa Drugs, Bhavani puram, VJA. Ph: 9704071271.

Wanted Experienced Managers for a Reputed Restaurant at Vijayawada. Ph: 81215 77789.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

విజయవాడ Keys Lite హోటల్‌కి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ HK బాయ్స్ ★ వెయిటర్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

DTP ఆపరేటర్స్ (F) కావలెను. పేజిమేకర్ / అడోబ్ ఇన్‌డిజైన్ / కొరల్‌డ్రాలో బుక్‌వర్క్ చేయగల వారికి ప్రాధాన్యత. ✆ 77028 02426, 98484 07654.

క్రాస్‌రోడ్స్ స్వీట్స్ & రెస్టారెంట్, జమ్మిచెట్టుసెంటర్, మొగల్‌రాజపురం, విజయవాడ. ★ క్యాషియర్స్ కావలెను. ఈరోజు, రేపు 12P.M to 3P.M బయోడేటాతో సంప్రదించండి.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

మైలవరం: 80085 74705 జి.కొండూరు: 9063144762

? జాతీయ రహదారి (65) గుంటుపల్లి, తుమ్మలపాలెం వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాటి వల్ల వాహనాల వేగం తగ్గుతుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆ ప్రాంతాల్లో అధిక లోడుతో వెళుతున్న కంకర లారీల నుంచి కంకర జారిపడుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - **నాగరాజు, ఇబ్రహీంపట్నం**

✔ వేగ నియంత్రణకే వాటిని ఏర్పాటు చేశాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **లక్ష్మణరావు, ట్రాఫిక్ ఎస్సై**, - **న్యూస్‌టుడే, కొండపల్లి**

? వెల్లటూరు గ్రామ శివారు మాలపల్లిలో కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారక అవస్థలు పడుతున్నాం. - **వై సురేష్, గ్రామస్థుడు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించి మురుగు పారేందుకు చర్యలు చేపడతాం. - **మురళి, పంచాయతీ కార్యదర్శి**

స్పందనకు వందనం

◆ స్థానిక ఉన్నత పాఠశాల రోడ్డులో కాలువల్లో పూడిక పేరుకుపోయి దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించి దోమల నివారణకు బ్లీచింగ్ చల్లించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. - **న్యూస్‌టుడే, కొండూరు**

◆ నరసాపురం ఎస్టీకాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని మేమున్నాం మీకు తోడుగా ద్వారా నివాసితులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురాగా ఈవో జి.స్వామి స్పందించి ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. కాలనీ నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. - **న్యూస్‌టుడే, విస్సన్నపేట**

◆ పట్టణంలోని 3వ వార్డులోని డ్రెయినేజీని శుభ్రం చేయక పోవడంతో మురుగు పారడంలేదని స్థానికుడు అబ్దుల్ రెహ్మాన్ చేసిన ఫిర్యాదును శానిటరీ అధికారి సంతోష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

◆ పట్టణంలోని 1వ వార్డులోని కాలువల్లో మట్టి, బురద పేరుకుపోవడంతో మురుగు సక్రమంగా పారడంలేదని స్థానికుడు దినేష్ మేమున్నాం మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. కార్మికులను పంపి శుభ్రం చేయించారు. - **న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

15న జాబ్‌మేళా

మైలవరం, న్యూస్‌టుడే: ఆకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15న జిల్లా ఉపాధి కల్పన శాఖ, కళాశాల జేకేసీ, డీఆర్డీఏ, సీడాప్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇళ్ల రవి తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు 99660 90377, 99591 08829, 95027 57755 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కొనసాగుతున్న సాగర్ జలాల సరఫరా

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు సోమవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కుప్పెనకుంట్ల వద్ద 72వ కి.మీ నియంత్రిక నుంచి 625 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 29వ కి.మీ వద్దకు 371 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ వారీగా గంపలగూడెం 20, ఊటుకూరు-1కి 45, పెదకొమెర 30, మధిర 30, నిడానుపురం 50 క్యూసెక్కుల సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

జూదరుల అరెస్టు

గంపలగూడెం: తునికిపాడు సమీపంలో ఆదివారం రాత్రి నిర్వహించిన దాడిలో జూదమాడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. వారి నుంచి రూ.5,200 స్వాధీనం చేసుకున్నారు.

కట్లేరుపై వంతెన నిర్మాణానికి వినతి

గంపలగూడెం, న్యూస్‌టుడే: తోటమూల సమీప కట్లేరుపై వంతెన నిర్మించాలని కోరుతూ ప్రజా సంఘాల ప్రతినిధులు సోమవారం తహసీల్దార్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఉదయం కట్లేరు వంతెన వద్ద నిరసన తెలిపారు. ఎం. దానియేలు, కె.దాసు తదితరులు పాల్గొన్నారు.

◆ మొంథా తుపాను సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించి సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్న తహసీల్దార్‌ను ఎస్సీ సామాజిక వర్గీయులు సత్కరించారు.

12న ప్రవచనకర్త చాగంటి రాక

తిరువూరు, న్యూస్‌టుడే: ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు 12, 13 తేదీల్లో తిరువూరులో పర్యటిస్తారని కార్యక్రమం పర్యవేక్షకుడు, పట్టణానికి చెందిన కంచి కిషోర్ సోమవారం తెలిపారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు తిరువూరు బాలికోన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనం చేయనున్నారు. గురువారం ఉదయం పట్టణంలోని శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావనపై ప్రవచనం చేస్తారని వివరించారు.

రేషన్ దుకాణంలో తనిఖీ

అధికంగా ఉన్న చౌక బియ్యం వద్ద విజిలెన్స్ అధికారులు

దుందిరాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని దుందిరాలపాడులో 14వ నంబరు రేషన్ దుకాణంలో విజిలెన్స్ ఎస్సై కృష్ణసాయి, ఏడీ పద్మకుమార్ సోమవారం తనిఖీ చేశారు. దుకాణంలో 27 క్వింటాళ్ల చౌక బియ్యం అధికంగా నిల్వ ఉన్నట్లు గుర్తించామన్నారు. సదరు రేషన్ డీలర్ రెబ్బమ్మపై చర్యలు నిమిత్తం పౌరసరఫరాల అధికారులకు సమాచారం ఇచ్చారు. తనిఖీలో వీఆర్వో రాజీ పాల్గొన్నారు.

కాబోయే అమ్మకు.. రాబోయే భరోసా

గర్భిణులు, బాలింతలకు కూటమి ఆర్థిక సాయం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే: గర్భిణుల ప్రసవ ఖర్చుల పోషణకు ప్రధానమంత్రి మాతృత్వ యోజన(పీఎంఎంవీవై) పథకం అండగా నిలుస్తోంది. అర్హులైన లబ్ధిదారులు పేర్లను నమోదు చేసుకుంటే వారికి ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. గర్భిణులకు మొదటి కాన్పులో రూ.5 వేలు, రెండో కాన్పులో ఆడబిడ్డ అయితే రూ.6 వేలు అందిస్తారు. ఆర్థిక సాయంతో పాటు వీరికి పోషకాహారం, వివిధ పథకాల లబ్ధి అందనుంది.

పోషకాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

అంగన్‌వాడీలదే బాధ్యత

గతంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలయ్యేది. గర్భిణుల నమోదులో ఆరోగ్య, వైద్య కార్యకర్తలు అలసత్వంతో అర్హులైన వారికి ఈ పథకం దూరమవుతూ వచ్చింది. దీంతో ఇటీవల పథకం అమలు బాధ్యతను అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించారు. ప్రతి కేంద్రంలో గర్భిణుల పేర్లను నమోదు చేస్తారు. అంగన్‌వాడీ కార్యకర్త లాగిన్ నుంచి పర్యవేక్షకురాలికి పంపిస్తారు. అక్కడ అవసరమైన మార్పులు చేసి ప్రాజెక్టు అధికారికి నివేదిస్తారు. జిల్లా అధికారులకు సమాచారం వెళ్లిన తర్వాత పరిశీలించి పథకం మంజూరు.. తదుపరి చర్యలు తీసుకుంటారు.

మైలవరం నియోజకవర్గ పరిధిలో వివరాలు	
అంగన్‌వాడీ కేంద్రాలు	273
గర్భిణులు	1,745
బాలింతలు	1,655
ఆరు నెలల్లోపు శిశువులు	12,009
ఏళ్లలోపు చిన్నారులు	25,412

ఈ విధంగా అమలు

గర్భిణులకు, బాలింతలకు ప్రధాన మంత్రి మాతృత్వ యోజన పథకం వరిస్తుంది. గతంలో రూ.5 వేలు మూడు విడతలుగా అందించేవారు. ప్రస్తుతం రెండు విడతలుగా అందిస్తున్నారు. గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేసుకుంటే రూ.3 వేలు, ప్రసవం అనంతరం మూడు టీకాలు పూర్తయిన తర్వాత మిగిలిన రూ.2 వేలు ఇస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే మూడు టీకాలు వేసుకున్న అనంతరం ఒకేసారి రూ.6 వేలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో సీఎంఎంవీవై నమోదు ప్రక్రియ జరుగుతోంది. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ప్రాజెక్టు సీడీపీవో పుష్పలత సూచించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ. 3,00,001 విరాళాలు సోమవారం అందజేశారు. గుంటూరుకు చెందిన సి.హెచ్. సూర్యతేజ రూ.లక్ష, విజయవాడ పటమటకు చెందిన మునగాల సూరిబాబు రూ. 1,00,001, ఇబ్రహీంపట్నానికి చెందిన గరిమెళ్ల వెంకటేశ్వరరావు రూ. లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ జగదీష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జగన్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత గరిమెళ్ల వెంకటేశ్వరరావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్ జగన్

సౌకర్యాలు మెరుగు పరచాలి

చంద్రగూడెం(మైలవరం), న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈ పార్కు కింద ఎంపికైన చంద్రగూడెంలోని ప్రభుత్వ భూమిలో కావాల్సిన మేరకు సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు సంబంధించి మంగళవారం ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో చంద్రగూడెంలో ఏపీఐఐసీకి కేటాయించిన భూమిని స్థానిక అధికారులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. భూ విస్తీర్ణం, రవాణా సౌకర్యం తదితర అంశాలపై తహసీల్దార్ అబ్దుల్ దరియాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామం నుంచి ఆ ప్రాంతానికి వచ్చే రహదారిని, శంకుస్థాపన ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుతో చాలా ప్రయోజనాలు దక్కుతాయని స్థానికులకు వివరించారు. ఆయన వెంట ఏపీఐఐసీ ఏఈ, గుత్తేదారు, స్థానిక రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో శంకుస్థాపనకు కావాల్సిన పనులను నిర్వహించారు.

చంద్రగూడెంలో భూమి వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

త్వరలో సమస్యలన్నీ తీరుస్తాం..

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: తిరువూరు మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కె.నిర్మల అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. పట్టణ అభివృద్ధి పనులు, వీధి దీపాలు, మొంథా తుపాను దెబ్బతిన్న అంతర్గత రోడ్లు వంటి 55 అంశాలతో సమావేశం సాగింది. వైకాపా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డుపై ఉన్న సెంట్రల్ లైటింగ్ సమస్యను లేవనెత్తారు. ఇందుకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. అన్ని వార్డులకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం 18వ వార్డు కౌన్సిలర్ దారా పద్మనీలిమ కౌన్సిలర్ సభ్యత్వానికి రాజీనామా పత్రాన్ని కమిషనర్ కె.మనోజకు అందజేశారు. వ్యక్తిగత కారణాలతో పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా తెదేపా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. రాబోయే రెండు, మూడు నెలల్లో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి జరుగుతుందని, మరో వారం రోజుల్లో రూ.5 కోట్లతో బీపీఎస్ పనులు మొదలుపెట్టడానికి 55 అంశాలతో కూడిన తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.

పాల్గొన్న కౌన్సిలర్లు

మరమ్మతులు చేపట్టండి సారూ..

జి.కొండూరు నుంచి పినపాక వెళ్లే రహదారిలో కప్పలవాగుపై చప్టా పాక్షికంగా ధ్వంసమై రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. చప్టా మధ్య భాగంలో గుంత ఏర్పడి చువ్వలు బయట పడడంతో ప్రయాణానికి అవస్థలు పడుతున్నామని వాహనదారులు మండిపడుతున్నారు. గతంలో పలుమార్లు పత్రికల్లో సమస్యను ప్రచురించడంతో చప్టాకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన చోట మరలా గుంత ఏర్పడి సమస్య పునరావృతమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చప్టాకు శాశ్వత మరమ్మతులు చేపట్టి వాహనదారుల అవస్థలు తొలగించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, జి.కొండూరు**

పినపాక వెళ్లే రోడ్డులో కప్పలవాగుపై చప్టా దుస్థితి

ఎక్కడివో తెస్తారు.. ఇక్కడే వదిలేస్తారు..

వానరాల సైన్యంతో పురవాసులు బెంబేలెత్తుతున్నారు. ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. గతంలో కొండ, దిగువ ప్రాంతాలకే పరిమితమైన వానరాలు ఇప్పుడు పురపాలిక వ్యాప్తంగా సంచరిస్తున్నాయి. ఉదయం వేళల్లో చిన్న పిల్లలు, మహిళలు బయటకు వెళ్లలేని పరిస్థితి. వానరాల దాడులకు తట్టుకోలేక ప్రతి ఇంటికీ రక్షణ ఐరన్ మెష్‌లు ఏర్పాటు చేసుకొంటున్నారు. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కోతులను కొండపల్లి అడవుల్లో వదలడం పరిపాటిగా మారింది. అడవిలో గతంలోలా ఆహారం లేకపోవడంతో అవి అడవి పరిధిని ఆనుకొని ఉన్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం, జూపూడి ప్రాంతాల్లోకి వచ్చేస్తున్నాయి. - **న్యూస్‌టుడే, కొండపల్లి**

కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపం వీధిలో ఇలా

ఏళ్లుగా ఇంతే.. అవస్థ తీర్చరంతే

కొండపర్వలో రహదారులు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక అస్తవ్యస్తంగా మారాయి. ప్రధానమైన కొండపర్వ రహదారి, కొండపర్వ నుంచి నూజివీడు వెళ్లే మట్టి రోడ్డు గోతులమయమై ప్రజలు అల్లాడుతున్నారు. ఆ గుంతల్లోనే సోమవారం ఓ లారీ కూరుకుపోవడం.. అదే సమయంలో ఓ పాఠశాల బస్సు ఎదురు రావడంతో గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు టింబర్ వ్యాపారులు, గుత్తేదారులు ఇష్టానుసారంగా రహదారిపై అడ్డంగా కలపను వదిలేస్తున్నారు. చిత్తపూరు, కొండపర్వ, తుమ్మగూడెం, ఆరుగొలనుపేట, జనార్ధనవరం, చాత్రాయి తదితర గ్రామాల నుంచి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణానికి ఆటంకాలు కలుగుతున్నా రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.

-న్యూస్‌టుడే, విస్సన్నపేట

గుంతల్లో ఇరుక్కుపోయిన లారీ.. నిలిచిన ట్రాఫిక్

రోడ్డుకు అడ్డంగా కలప వదిలేశారిలా...

వైభవంగా ప్రతిష్ఠోత్సవాలు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు మండలం రోలుపడి కోదండ రామాలయంలో ధ్వజస్తంభం, గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి, నాభిశిల ప్రతిష్ఠోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు, దాతల ఆర్థిక సౌజన్యంతో ముత్యాలమ్మ గుడి నిర్మాణం, విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. గ్రామ పురోహితులు జక్కేపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రతిష్ఠా మహోత్సవం, శాంతిహోమం, కల్యాణం నిర్వహించగా, గ్రామస్థులు బోనాలు సమర్పించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా రోలుపడిలో పండగ వాతావరణం నెలకొంది. ఎస్సై కె.సత్యనారాయణ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న భక్తులు

కొత్తపల్లి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లి సమీప కట్లేరు ఒడ్డున ఉన్న ఉమాగౌరీశంకరుని ఆలయంలో సోమవారం మహాగణపతి, కాలభైరవుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు అర్చకులు ఎ. అప్పయ్యశాస్త్రి, పి.కోటేశ్వరశర్మ తెలిపారు.

షెడ్డు కూలగొట్టారని ఫిర్యాదు

గొల్లపూడి, న్యూస్‌టుడే: అకారణంగా తనకు సంబంధించిన షెడ్డును కూలగొట్టడంతో రూ.30 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు భవానీపురం స్టేషన్ పోలీసులకు ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. భవానీపురం మాజేటివారి వీధిలో సిరిగిరి వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను గొల్లపూడి నల్లకుంట సెంటర్ సమీపంలోని మన్నె చిలకమ్మకు చెందిన ఎకరం 25 సెంట్లు ఖాళీ స్థలాన్ని 15 ఏళ్లకు లీజుకు తీసుకుని షెడ్డు ఏర్పాటు చేసుకుని అందులో నాలుగేళ్లుగా ఫొటోఫ్రేమ్ కంపెనీ నడిపిస్తున్నారు. స్థల యజమాని మన్నె చిలకమ్మకు స్థలం వెంబడి ఉన్న బొమ్మసాని బుల్లికోటయ్యకు మధ్య స్థల వివాదం కొన్నాళ్లుగా నడుస్తోంది. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో బొమ్మసాని బుల్లికోటయ్య, అతని కుమారుడు సాంబశివరావు, మరికొందరు కలిసి తన రేకుల షెడ్డును జేసీబీతో ధ్వంసం చేశారని.. అక్కడ ఉన్న వాచ్‌మెన్‌ను కొట్టడంతో ఫోన్ చేయగా షెడ్డు వద్దకు వెళ్లగా అక్కడ ఎవరూలేరని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అస్తవ్యస్తంగా సామగ్రి

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఊటుకూరు (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయం నుంచి ఇద్దరు బాలికలు ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సీహెచ్.కృష్ణారావు సోమవారం తెలిపారు. గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14, అండర్-17లో ఎం.ఉమాశ్రీ, ఎస్‌కే.ఫజియాఆలీ సత్తా చాటినట్లు చెప్పారు. విద్యాలయం ఛైర్మన్ జె.వీరబాబు, పీఈటీ బి.చందు సదరు బాలికలను అభినందించారు.

బాలికలతో ఛైర్మన్ వీరబాబు

రెడ్డిగూడెం: అప్సా డెమొక్రటిక్ మైలవరం నియోజకవర్గ స్థాయిలో శని, ఆదివారాల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో రెడ్డిగూడెం గీతాంజలి పాఠశాల విద్యార్థులు 120 జ్ఞాపికలు సాధించి నియోజకవర్గ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ జి.మల్లికార్జునరెడ్డి, కరస్పాండెంట్ జి.కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రెడ్డిగూడెం: గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

పనుల నిర్వహణపై నివేదిక ఇవ్వండి

మైలవరం: ఎన్నెస్పీ ఎడమ కాలువ మూడో జోన్ పరిధిలో గల మైలవరం బ్రాంచి కాలువ, అనుబంధ కాలువల పరిస్థితిపై ఆ శాఖ ఎస్ఈ మొహిద్దీన్, ఈఈ రాందాసులు సోమవారం పరిశీలించారు. బ్రాంచి కాలువ 25.795 కి.మీ. వద్ద ఎస్కేప్ షట్టరు, కుడివైపు గోడ దెబ్బతినడంపై పరిశీలించారు. 22.507 వద్ద యూటీకి పడిన రంధ్రాన్ని పరిశీలించి, డీఈ ప్రభు, చెవుటూరు డీసీ ఛైర్మన్ ఉమ్మడి వెంకటస్వామిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో శ్లాబు 10 మీటర్ల మేరకు కొట్టుకుపోయినట్లు గుర్తించారు. ఆయా పనుల నిర్వహణపై నివేదిక ఇవ్వాలని సూచించారు.

కాలువల వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

భూసార పరీక్షపై అవగాహన తప్పనిసరి

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : భూసార పరీక్షలపై విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారిణి సువర్ణ కుమారి సూచించారు. సోమవారం తిరువూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత, అంబేడ్కర్ రెసిడెన్సియల్ పాఠశాలలోని విద్యార్థులకు భూమిలోని పోషకాలు, లోపాలు, పంటలకు అవసరమైన ఎరువుల వినియోగం, మట్టి నమూనా సేకరణ విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ద్వారా రైతులు తమ ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ, వ్యవసాయ అధికారి సురేష్, కావ్య, సింధు, రైతు సేవా సహాయకురాలు భాగ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వివరిస్తున్న సువర్ణ కుమారి

బాలోత్సవ్‌లో బహుమతులు

తిరువూరు, గంపలగూడెం: జాతీయ స్థాయిలో నంబూరులో నిర్వహించిన బాలోత్సవ్‌లో తిరువూరు శ్రీనిధి విద్యాలయం విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు కరస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.వి.నారాయణ తెలిపారు. సంప్రదాయ వేషధారణ సబ్‌జూనియర్స్ విభాగంలో సుతారి దీప్తి ద్వితీయ, ఏకపాత్రాభినయంలో నామా అవినాష్ తృతీయ బహుమతి సాధించినట్లు చెప్పారు. వారిని సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.

రూ.74 లక్షలకు ఐపీ

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ ప్రాంతంలో నివసిస్తున్న షేక్ మదార్‌సాహెబ్ రూ.74 లక్షలకు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం ఐపీ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 20మంది రుణదాతలను ప్రతివాదులుగా చేర్చారు. కేసు వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జమ్మువరం బోడవాడకు చెందిన పిటిషనర్ మదార్‌సాహెబ్ పదేళ్లుగా సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు, విక్రయాలు చేస్తున్నారు. ఈ వ్యాపారం కోసం ప్రతివాదుల వద్ద అప్పులు తీసుకున్నారు. వివిధ కారణాలతో వ్యాపారంలో నష్టాలు రావటంతో బాకీలు తీర్చే పరిస్థితి లేదని, తనను దివాలాదారుగా ప్రకటించాలని కోరుతూ న్యాయవాది నేరెళ్ల శ్రీనివాసరావు ద్వారా కోర్టులో ఐపీ దాఖలు చేశారు.

అందెశ్రీ మరణం బాధాకరం

గొల్లపూడి: ప్రజాకవి అందెశ్రీ మరణం బాధాకరమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్యలు ఓ ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన పాటలు రాసిన అందెశ్రీ మన మధ్య లేకపోవడం విచారకరమని, ఆయన పాటలు సమాజహితం కోరే విధంగా ఉంటాయని కొనియాడారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

త్రిశూలధారి.. నమఃశివాయ

తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా శివాలయాల్లో మహిళలు దీపోత్సవాలు నిర్వహించారు. అర్చకులు శివలింగాలకు అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేయగా భక్తులు దర్శించుకున్నారు.

ఎన్టీటీపీఎస్ కాలనీలో సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు

రామలింగేశ్వరస్వామి..

నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ ఆలయంలో..

గంపలగూడెంలో దీపోత్సవం

తిరువూరు చంద్రమౌళీశ్వరస్వామి..

(c) eenadu

విజయవాడ తూర్పు

వందేమాతరం ర్యాలీ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్నర్‌వీల్ క్లబ్ విజయవాడ అధ్యక్షురాలు ఎల్.గంగ హాజరయ్యారు. సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ, మహిళలు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

అలరించిన విద్యార్థినుల నృత్యం

విద్యతోనే ఉన్నత స్థానం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించేది, జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లేది విద్య మాత్రమే అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల యువజన మహోత్సవాలను ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కళాశాలకు సొంత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కృష్ణా విశ్వ విద్యాలయం రెక్టార్ ఆచార్య ఎం.వి.బసవేశ్వరరావు, డాక్టర్ జి.హిమబిందు, ప్రిన్సిపల్ నీరజ తదితరులు పాల్గొన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో బీఎస్సీ, బీకాం కోర్సుల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. తెలుగు విద్యార్థినులు నిర్వహించిన నృత్య, కోలాటం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

'ఆటోడ్రైవర్లకు అండగా ఉంటా'

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఆటోడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కనకదుర్గమ్మ వారధి వద్ద ఉన్న ఆటోస్టాండ్ యూనియన్ వార్షికోత్సవంలో సోమవారం ఆయన పాల్గొని కేకు కోసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని గమ్యస్థానాలకు సురక్షితంగా తీసుకెళ్లేది ఆటోడ్రైవర్లే అని, వారికి తాను అధిక ప్రాధాన్యం ఇస్తూ అండగా ఉంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం వల్ల ఆటోడ్రైవర్లకు కలిగే నష్టం భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాయవరపు అశోక్, మొకర ఆదిబాబు, మోటేపల్లి చిన్నా, ముని కృష్ణ, వేముల శ్రీను, ఆదాం, చిన్నా, శ్రీను, కల్యాణ్ పాల్గొన్నారు.

నాణ్యతకు పాతర.. అవినీతికి ఆసరా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కాలుష్య రహిత రహదారుల నిర్మాణాల పేరిట పాలకులు రూ.కోట్ల నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. ఎండ్ టూ ఎండ్ పేవర్ బ్లాక్సు అమరికకు అడ్డగోలు అంచనాలతో ఆర్థిక సంఘ నిధులను ఖర్చు చేశారు. పేవర్ బ్లాక్సు నిర్మాణాలు చాలాచోట్ల ధ్వంసం కాగా, సాధారణ నిధులతో ప్రస్తుతం అంతర్గత రహదారుల వెంట వాటిని నిర్మిస్తున్నారు.

★ పర్యావరణ హిత రహదారుల్లో (డస్ట్ ఫ్రీ)తో కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్రం 2022లో రూ.28.79 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో 31 ప్రధాన రహదారుల వెంట పేవర్ బ్లాక్సు అమర్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయగా, కొందరు అనుకూలంగా మార్చుకున్నారు. ఎంపిక చేసిన గుత్తేదారు సంస్థలకు పనులు వెళ్లేలా చేసి, ఉపయోగం లేని రహదారుల వెంట నాణ్యత లేని పనులు చేశారు. కొద్దికాలానికే అవి ధ్వంసం కాగా, సాధారణ నిధులతో ప్రస్తుతం అంతర్గత రహదార్ల వెంట పేవర్ బ్లాక్సు నిర్మిస్తున్నారు.

ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో ధ్వంసమైన పేవర్ బ్లాక్సు

★ విద్యాధరపురం ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డును రూ.3 కోట్ల వ్యయంతో పునర్నిర్మించి, పేవర్ బ్లాక్సు వేసేందుకు 2022లో

రహదారుల వెంట నాసిరకం పేవర్ బ్లాక్సుల ఏర్పాటు

అడ్డగోలు అంచనాలతో నష్టం

నాటి పురపాలక మంత్రి శంకుస్థాపన చేయగా, 2023లో పనులు పూర్తయ్యాయి. కానీ నేడు అవి ధ్వంసమయ్యాయి. రెండేళ్లు నిర్వహించాల్సిన గుత్తేదారు సంస్థ బిల్లులు చేసుకుని వెళ్లిపోయింది.

★ పాతబస్టాండ్ కేటీరోడ్డును రూ.2 కోట్లతో పునర్నిర్మించి పేవర్ బ్లాక్సు వేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయగా, పాలకులు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రత్యామ్నాయంగా రూ.3 కోట్లతో సితార జంక్షన్ నుంచి బైపాస్ రోడ్డు వెంట వేసేలా ప్రతిపాదించి భారీగా కమీషన్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

★ 2024లో రూ.1.50 కోట్లతో కార్పొరేషన్‌కు సంబంధం లేని గొల్లపూడి పంచాయతీలోని ఆర్‌అండ్‌బీ రహదారి వెంట పేవర్ బ్లాక్సు అమర్చి రూ.కోట్లు దుర్వినియోగం చేయగా ప్రస్తుతం ధ్వంసమయ్యాయి. దీంతో నిధులు వృథా అయ్యాయి.

★ కొత్తగా పేవర్ బ్లాక్సు నిర్మాణానికి నిధులు అవసరం అంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా, అనుమతి రాలేదు. దీంతో రూ.4.50 కోట్ల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో 18 ప్రాంతాల్లో అంతర్గత రహదారుల వెంట పనులు మొదలుపెట్టారు.

తాగునీటి పైపునకు మరమ్మతులు

స్పందనకు సంతసం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మూడో డివిజన్ కరెన్సీనగర్ శాఖమూరి శివయ్య వీధిలో తాగునీటి పైపు లీకేజీ అవుతోందని 'గుంత పూడ్చరే...' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మరమ్మతులు చేపట్టారు. పైపు లీకేజీని కట్టడి చేసి కొత్త పైపు ఏర్పాటు చేశారు. సాయంత్రం నీటి సరఫరా పరిశీలించి గుంత పూడ్చారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే జరిమానా

మాట్లాడుతున్న ఈఈ రవీంద్రబాబు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నిబంధనలను అతిక్రమించి విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వారిపై జరిమానా విధిస్తామని ఈఈ పి.రవీంద్రబాబు హెచ్చరించారు. మొగల్రాజపురం సెక్షన్ పరిధిలో సోమవారం విద్యుత్తు తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్థానిక విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈఈ మాట్లాడుతూ 42 బృందాలు 3,561 సర్వీసులు తనిఖీ చేశాయని, 133 చోట్ల అదనపు లోడు వినియోగించిన వారిపై కేసులు నమోదు చేసి రూ.7.20 లక్షల జరిమానా విధించామని తెలిపారు. గృహ విద్యుత్తు వినియోగదారులకు అదనపు లోడు పెంచుకునేందుకు పథకం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజిలెన్స్ డీఈఈ పి.నాగేశ్వరరావు, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వినతులు పరిశీలించి.. పరిష్కరించాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అశ్రద్ధ చూపొద్దని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ సూచించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి పలు డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అందించే ప్రతి వినతిని బాధ్యులైన అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలాల ఆక్రమణలు, టీడీఆర్ బాండ్ల జారీ, ఆస్తి సరిహద్దుల నిర్ణయం, ఆస్తిపన్ను సమస్య వంటి సమస్యలపై 19 వినతులు అందాయి. అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, శ్రీనివాసరెడ్డి, లత, ఏ.శ్రీధర్, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా డి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ ధ్యానచంద్ర విదేశీ పర్యటన నిమిత్తం సోమవారం నుంచి సెలవు పెట్టడంతో చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు.

ఆకతాయిల సమాచారం ఇవ్వండి

మహిళలతో మాట్లాడుతున్న సీఐ పవన్ కిశోర్

పటమట, న్యూస్‌టుడే: ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టామని పటమట సీఐ వల్లభనేని పవన్ కిశోర్ అన్నారు. సోమవారం అంబేడ్కర్ నగర్, చిన్న వంతెన, డొంక రోడ్డు ప్రాంతాల్లో పటమట పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. పటమట సీఐ వల్లభనేని పవన్ కిషోర్‌తో ఎస్సైలు శ్రీకృష్ణవర్మ, హరికృష్ణ, సీతారామ్, భారతి, సిబ్బందితో పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లర్లు జరుగుతున్న సమయాల్లో తమకెందుకు అని భావించకుండా పోలీసులకు సమాచారం ఇస్తే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని చెప్పారు.

కాళీమాత ఆలయంలో మహా లింగార్చన

ఎండు ఫలాలతో ప్రత్యేక అలంకరణ

కృష్ణలంక, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని పీఎన్‌బీఎస్ సమీపంలోని కాళీమాత ఆలయంలో మహా లింగార్చన వైభవంగా నిర్వహించారు. ఎండు ఫలాలతో లింగాన్ని అలంకరించి అభిషేకం చేసి.. విశేష హారతులు సమర్పించారు. మార్తి సూర్య ప్రకాష్ శర్మ, ఆధ్యాత్మిక సలహాదారు విజయ కిరణ్, కార్యదర్శి కె.జగదీష్ కుమార్ పర్యవేక్షణలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

సూరిబాబు కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ.3,00,001 విరాళాలు సోమవారం అందజేశారు. గుంటూరుకు చెందిన సిహెచ్ సూర్యతేజ రూ.లక్ష, విజయవాడ పటమటకు చెందిన మునగాల సూరిబాబు రూ.1,00,001, ఇబ్రహీంపట్నానికి చెందిన గరిమెళ్ల వెంకటేశ్వరరావు రూ.లక్ష విరాళాలను అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా నంబూరులో ఇటీవల నిర్వహించిన వీవీఐటీ బాలోత్సవ్‌లో వివిధ పోటీల్లో మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి.. బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. డిజిటల్ చిత్రలేఖనంలో వి.మౌనిక (ప్రథమ), సంస్కృత శ్లోకపఠనం, వాయిద్య సంగీతం, తెలుగు కవిత పఠనం విభాగాల్లో కె.నిశిక్ (ప్రథమ), పేపర్ క్రాఫ్ట్‌లో కె.రిత్విక్ (ప్రథమ), విద్యాజైన్ (ద్వితీయ), డిజిటల్ చిత్రలేఖనంలో నిహార్ (ప్రథమ), పేపర్ క్రాఫ్ట్ జూనియర్ విభాగంలో (ద్వితీయ), పేపర్ క్రాఫ్ట్‌లో పృత్యమజైన్ (ద్వితీయ) జానపద నృత్యంలో శ్రీమాహి (ద్వితీయ) స్థానాల్లో నిలిచారని తెలిపారు.

ప్రతిభ చూపిన వారితో ప్రిన్సిపల్ సీతారామయ్య

విష ప్రాణుల భయం.. వణుకుతున్న జనం

చెత్త, ముురుగుతో క్వారీ ప్రాంతం

రెండో డివిజన్ మాచవరం యారం వారి వీధిలో క్వారీలో విష పురుగుల సంచారం ఎక్కువగా ఉంది. ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వస్తున్నాయని మహిళలు తెలిపారు. రంగుమారిన నీటితో పాటు దుర్వాసన వస్తోందని, చెత్తా చెదారం తొలగించాలని, మందులు చల్లాలని స్థానికులు కోరుతున్నారు. విష పురుగుల సంచారాన్ని నిలువరించాలని కోరుతున్నారు.

–కరెన్సీనగర్, న్యూస్‌టుడే

అక్రమ కట్టడాలపై కొరడా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అక్రమ కట్టడాలను తొలగించేందుకు కార్పొరేషన్ ప్రణాళికా విభాగం అధికారులు సోమవారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంత్రి నారాయణ ఆదేశాలతో 3 నియోజకవర్గాల్లో 9 అక్రమ నిర్మాణాలు మొదటిరోజు గుర్తించి కూల్చగా, ఇకపై నిత్యం గుర్తించి కూల్చివేసేందుకు నిర్ణయించారు. రోజుకు 5 చొప్పున కూల్చి, వివరాలను ప్రభుత్వానికి పంపనున్నారు.

కూల్చివేతకు ప్రత్యేక డ్రైవ్..

వైకాపా పాలకపక్షం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి లెక్కకు మించి అక్రమ కట్టడాలు నిర్మించారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలుకు ప్రభుత్వం తాజాగా గెజిట్ విడుదల చేసింది. త్వరలో బీపీఎస్ అమలు ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఈలోపు అనేక ప్రాంతాల్లో అనుమతి లేని కట్టడాలు, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు దళారులు, అవినీతి అధికారులు కాసులు దండుకుని వీటిని ప్రోత్సహిస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి నగరంలో ఇటీవల నిర్మించిన అక్రమ కట్టడాలు గుర్తించి తొలగించాలని ఆదేశించారు. అధికారుల లెక్కల ప్రకారం 2 నెలల్లో దాదాపు 120 అక్రమ నిర్మాణాలు, కట్టడాలు నిర్మించారు. ప్లాన్లు లేని ఆర్‌సీసీ కట్టడాలు, రేకుల షెడ్లు వంటివి మరిన్ని సాగాయి. వాటిని కూల్చివేసి, వాటి వివరాల జాబితాను ప్రభుత్వం, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు పంపుతున్నారు.

తూర్పులో కూల్చివేసిన అక్రమ కట్టడం

పశ్చిమంలో తొలగించిన అనుమతి లేని పెంట్‌హౌస్

మూడు నియోజకవర్గాల్లో..

తూర్పులోని క్రీస్తురాజుపురం, గురునానక్ రోడ్డు, రామలింగేశ్వరనగర్ ప్రాంతంలో ప్రణాళికాధికారి వసీంబేగ్ ఆధ్వర్యంలో నాలుగు అక్రమ నిర్మాణాలను సోమవారం తొలగించారు. మధ్య నియోజకవర్గంలోని మొగల్రాజపురం, కస్తూరిబాయిపేట ప్రాంతంలోని ప్రణాళికా విభాగం ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ ఆధ్వర్యంలో రెండు కూల్చారు. పశ్చిమ నియోజకవర్గం రోటరీనగర్, కబేళా ప్రాంతాల్లోని ప్రణాళికాధికారి కృష్ణనాయక్ ఆధ్వర్యంలో 3 తొలగించారు.

ప్రయోజనం లేని పనులు.. కరిగిన నిధులు

రివిట్‌మెంట్ దిగువన ఆక్రమణలు

రాళ్ల సందుల్లో మొలిచిన పిచ్చి మొక్కలు

నెహ్రూనగర్ (కృష్ణలంక), న్యూస్‌టుడే

పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి.. ప్రభుత్వ విభాగాలు చేపట్టే పనులు దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడాలి. అందుకు భిన్నంగా చేస్తున్నారు. వీఎంసీ పరిధిలోని 20వ డివిజన్‌కు ఆనుకుని జాతీయ రహదారి ఉండటంతో కనకదుర్గమ్మ వారధి నిర్మాణ సమయంలో ఎన్‌హెచ్ విభాగం రహదారి పటిష్ఠతకు కట్ట నిర్మించారు. ఇది డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ డొంకరోడ్డుకు అనుసంధానంగా ఉంటుంది. కట్టలో అధిక భాగం ఆక్రమణలకు లోనవగా కట్ట రక్షణ నిమిత్తం రివిట్‌మెంట్, రక్షణ గోడ అప్పట్లో నిర్మించలేదు. దీంతో భారీ వర్షాలు కురిసినపుడు కట్ట కరిగి మట్టి రోడ్డు మీదకు వస్తుండటంతో ఇక్కడి ప్రజలు ఆందోళనకు లోనయ్యేవారు. ఈక్రమంలో 2022లో వీఎంసీ కట్ట దిగువన 130 మీటర్ల (సుమారు 390 అడుగులు) మేర గోడ నిర్మాణాన్ని తలపెట్టి సుమారు రూ.20 లక్షలు కేటాయించింది. అయితే పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించకుండా పనులు పూర్తి చేశారు.

★ ఇది ఇలా ఉండగా 2024లో ఎన్‌హెచ్ విభాగం ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించకుండా, ప్రణాళికాబద్ధంగా కాకుండా రివిట్‌మెంట్ చేపట్టి పూర్తి చేసింది.

రాళ్లను పేర్చి రివిట్‌మెంట్ పూర్తి చేశారు. పనుల్లో భాగంగా పేర్చిన రాళ్ల మధ్య ప్లాస్టింగ్ చేయకుండా పూర్తి చేశారు. దీంతో రాళ్ల సందుల్లో పెద్ద సంఖ్యలో పిచ్చి మొక్కలు మొలిచాయి. మొక్కల పెరుగుదలతో రాళ్ల మధ్య ఖాళీలు ఏర్పడుతున్నాయి. పటిష్ఠమైన ప్లాస్టింగ్ లేకుండా పేర్చిన రాళ్లు వర్షాలపుడు దొర్లిపడే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా నిధులు దుర్వినియోగం అయ్యాయి. సంబంధిత విభాగాలు స్పందించి ఆక్రమణలను, పిచ్చి మొక్కలు తొలగించి రివిట్‌మెంట్‌ను పటిష్ఠ పరచాలని కోరుతున్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థి

శివసాయితో విజయకుమార్

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇటీవల విశాఖపట్నంలో సీబీఎస్ఈ నిర్వహించిన ప్రాంతీయ స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో నలంద విద్యానికేతన్‌లో పదో తరగతి చదువుతున్న శివసాయి శ్రీధన్ మహంతి రూపొందించిన రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్స్ అనే సబ్ థీమ్‌తో తయారు చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ మాదల పద్మజ తెలిపారు. విద్యార్థులకు గణితంపై ఆసక్తి పెంపొందించేలా, సులభంగా అర్థం చేసుకునేలా ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శివసాయిని, సైన్స్ ఉపాధ్యాయుడు జి.విజయకుమార్‌ను అభినందించినట్లు ఆమె పేర్కొన్నారు.

క్రిస్మస్ కేకు మిక్సింగ్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: క్రిస్మస్ పురస్కరించుకుని ఎంజీరోడ్డులోని ఫార్చ్యూన్ మురళీపార్క్ హోటల్‌లో కేకు మిక్సింగ్ నిర్వహించారు. హోటల్ చెఫ్‌లు, సిబ్బంది, హోటల్ జనరల్ మేనేజర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

పూడిక తీస్తున్న సిబ్బంది

★ మూడో డివిజన్ గుణదల చిన్న రైస్ మిల్లు వంతెన రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి కనకదుర్గ 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బంది సాయంతో పూడిక తీయించారు. ★ మూడో డివిజన్ కరెన్సీనగర్, శ్రీరామచంద్రనగర్ పరిసరాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి శారద దేవి మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావుకు తెలిపారు. ఆయన సిబ్బందితో దోమల మందులు, పొగ పెట్టించారు. ★ 3వ డివిజన్ కరెన్సీనగర్ 3-14/27 విద్యుత్తు స్తంభానికున్న వీధి దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రాజారావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. -న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అనధికార లేవుట్లపై సీఆర్డీఏ కొరడా

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్‌లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఫైనల్‌లోకి ఆంధ్రా అండర్- 19 మహిళా జట్టు

విజయానందంలో జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రా అండర్- 19 మహిళా టీ 20 జట్టు ఫైనల్‌లో ప్రవేశించింది. కోల్‌కత్తాలో జరుగుతున్న బీసీసీఐ అండర్- 19 మహిళా క్రికెట్ టోర్నీలో సోమవారం జరిగిన సెమీ ఫైనల్‌లో ఆంధ్రా జట్టు అయిదు వికెట్ల తేడాతో బెంగాల్ జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 90 పరుగులకే పరిమితమైంది. ప్రత్యర్థి బౌలర్లు తమన్నా మూడు, దీప్తి రెండు వికెట్లు కూల్చగా.. అంజుం, రిషికా చెరో వికెట్ చొప్పున పడగొట్టారు. బదులుగా 91 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా జట్టు 17.4 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో సేతు సాయి 33, గ్రీష్మ షైనీ 27 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో తమన్నా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైందని ఆంధ్రా జట్టు మేనేజర్ మౌనిక వెంకటదుర్గ తెలిపారు. బుధవారం ఆంధ్రా జట్టు ఫైనల్‌లో కర్ణాటక జట్టుతో తలపడనుంది.

ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం

మహిళకు కరపత్రం అందజేస్తున్న చంద్రశేఖర్, బాలకనకదుర్గ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబ వ్యవస్థను కాపాడటం, సంస్కృతిని పరిరక్షించుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని భాజపా ఓబీసీ మోర్చా మాజీ నగర అధ్యక్షుడు దార్న చంద్రశేఖరరావు అన్నారు. ఆర్.ఎస్.ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) స్థాపనకు 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 'పంచ పరివర్తన' కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని 12వ డివిజన్ అయ్యప్పనగర్ ప్రాంతంలో సామాజిక సమరసత, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన, స్వదేశీ జీవన విధానం, పౌర విధులు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్వయం సేవకులు బాల కనకదుర్గ, కృష్ణప్రసాద్, సత్యనారాయణ, రవికుమార్, జయంత్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్‌లో విద్యార్థికి పతకాలు



రామ్ మణికంఠతో ప్రిన్సిపల్ వరలక్ష్మి, రాజేశ్వరి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కృష్ణలంక బాలాజీనగర్‌లోని మహిత ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి ముద్దాడ రామ్ మణికంఠ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మూడు పసిడి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ డి.వరలక్ష్మి తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్- 14 స్విమ్మింగ్ పోటీల్లో రామ్ మణికంఠ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి 100 మీటర్లు, 200 మీటర్ల బటర్‌ఫ్లై, 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లెలో పసిడి పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. సోమవారం మణికంఠను స్కూల్ ఛైర్మన్ జె.సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయిని జి.రాజేశ్వరి అభినందించారు.

రాష్ట్ర స్థాయి మల్లకంబ్ పోటీల్లో ప్రతిభ



చంద్రకళను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు

విజయవాడ క్రీడలు, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని బీఎస్‌ఆర్‌కే వీఎంసీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ మల్లకంబ్ పోటీల్లో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి పలు పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు తెలిపారు. 8వ తరగతి విద్యార్థిని ఎస్.భావనారెడ్డి రజతం, 9వ తరగతి విద్యార్థిని కె.అలేఖ్య కాంస్య పతకాలు, అండర్- 19 విభాగంలో వి.చంద్రకళ పసిడి పతకం సాధించినట్లు చెప్పారు. సోమవారం విద్యార్థినులను, వ్యాయామోపాధ్యాయుడు ఎం.రాజ్‌కుమార్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

క్రీడాకారునికి అభినందనలు

ఎస్‌కే ఇర్ఫాన్‌ను అభినందిస్తున్న చుండి వెంకటేశ్వర్లు, చిత్రంలో మార్కండేయులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్‌కే ఇర్ఫాన్ జాతీయ స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపల్ చుండి వెంకటేశ్వర్లు తెలిపారు. 3 నుంచి 5 వరకు శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఇర్ఫాన్ మెరుగైన ప్రతిభ చూపి.. రాష్ట్ర జట్టులో స్థానం సాధించాడని పేర్కొన్నారు. వచ్చే నెల 5 నుంచి 9 వరకు రోహతక్ (హరియాణ)లో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ అండర్- 19 క్రికెట్ టోర్నీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని వివరించారు. ఇర్ఫాన్‌ను, కళాశాల పీడీ కె.మార్కండేయులును కళాశాల కన్వీనర్ ఎన్.లలిత ప్రసాద్, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు ఎం.రాజయ్య, కార్యదర్శి పి.లక్ష్మణరావు, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు అభినందించారు.

ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పతకాలు

సాధించిన పతకాలతో రవీంద్రరావు, సుబ్బలక్ష్మి, మల్లికార్జునరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ముగ్గురు మాస్టర్ అథ్లెట్లు అంతర్జాతీయ వేదికపై సత్తా చాటి పలు పతకాలు సాధించినట్లు జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ అధ్యక్షుడు జ్యోతి ప్రకాష్, కార్యదర్శి ఎం.హరగోపాల్ తెలిపారు. చెన్నైలో ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగిన 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఏవీ సుబ్బలక్ష్మి మూడు పసిడి, ఒక కాంస్యం, కనగాల మల్లికార్జునరావు రెండు రజత, లింగం రవీంద్రరావు ఒక పసిడి పతకం సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. వీరంతా వచ్చే ఏడాది ఆగస్టు నెలలో దక్షిణ కొరియాలో జరిగే వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారని వివరించారు. మాస్టర్ అథ్లెట్లను పలువురు అభినందించారు.

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

టెట్ పరీక్ష నుంచి మినహాయింపునివ్వాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీయూ అధ్యక్షుడు సాయిశ్రీనివాస్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్టీయూ 79వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు సోమవారం స్థానిక ఉక్కుకళావేదికలో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించినా అది నెరవేరే వరకు తమ సంఘం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, ఉద్యోగ పరమైన ప్రయోజనాలు, ఓపీఎస్ వంటి డిమాండ్లపై ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు వేముల భిక్షమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడే కోటేశ్వరరావు, పరిశీలకుడు రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుగ్రహప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణకిషోర్, రాష్ట్ర కార్యదర్శి బసవయ్య, జిల్లా ప్రతినిధులు శ్రీహరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

★ పట్టణంలోని 25వ వార్డులో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావుకు తెలుపగా ఆయన స్పందించి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

★ పట్టణంలోని విలియంపేటలో మురుగు కాలువలు పూడికతో నిండి దుర్గంధం వస్తున్నాయని స్థానికులు.. కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందించి సిబ్బందితో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

అర్జీదారుడితో మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ

నందిగామ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్థానిక ఆర్డీవో కె.బాలకృష్ణ కోరారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు ఐదు, విద్యుత్తు రెండు, ఎక్సైజ్, వ్యవసాయ, సర్వే శాఖకు ఒక్కొక్కటి చొప్పున వినతులు వచ్చాయి. ఆర్డీవో మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

వేములపల్లి: ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే సౌమ్య, నెట్టెం రఘురాం

వేములపల్లి (కంచికచర్ల), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగం అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాంతో కలిసి వేములపల్లి పీఏసీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో సోమవారం ఆమె పాల్గొన్నారు. కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ గత వైకాపా పాలనలో సహకార సంఘాలు నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. పీఏసీఎస్ ఛైర్మన్‌గా ఎన్నికైన ముక్కపాటి నరసింహారావును, కమిటీ సభ్యులను అభినందించారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: దాములూరు శివారు కూడలి పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి దేవాలయ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం రాత్రి నిర్వహించారు. ఛైర్మన్‌గా గింజుపల్లి శ్రీనివాసరావు, సభ్యులుగా రోజారాణి, శివరామకృష్ణ, సంధ్య, కమల, లక్ష్మి, నరసింహారావు, రాజేశ్వరి, మంగపతి ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సన్మానించారు. సంగమేశ్వరస్వామి, చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సర్పంచి వెంకటరామారావు, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, చల్లా తులసారావు, వెంకటనర్సయ్య, జవ్వాజి భాస్కరరావు, చెరుకూరు సాంబశివరావు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పవన్‌కల్యాణ్, ఈవో నరసింహమూర్తి, ఏటిపట్టు గ్రామాల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోరేం?

బాధ్యులను గుర్తించినా మారని అధికారుల తీరు

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామ పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాల జోరుకు అడ్డు లేకుండాపోయింది. గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన అక్రమ నిర్మాణాలపై లోకాయుక్త ఆదేశాల మేరకు నందిగామలో మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లపై(ఎల్‌టీపీ) కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన శాఖ చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అప్పటి మున్సిపల్ కమిషనర్ జయరాం, ఇతర సిబ్బంది 16 మందిపై శాఖాపరమైన చర్యలు చేపట్టారు. ముగ్గురు ఎల్‌టీపీల లైసెన్స్ రద్దు చేయాలని కోరుతూ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు స్థానిక మున్సిపల్ కమిషనర్ లోవరాజు నివేదిక పంపించారు. ఇంత జరిగినా అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడలేదు. రెండంతస్తుల గృహాల నిర్మాణాలకు మున్సిపాలిటీ నుంచి అనుమతులు తీసుకుంటూ దీనికి విరుద్ధంగా ఐదారు అంతస్తులు నిర్మిస్తున్నారు. దీనివెనక డబ్బులు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

లోకాయుక్తకు ఫిర్యాదుతో చర్యలు

గత వైకాపా ప్రభుత్వంలో పట్టణంలో జరిగిన అక్రమ నిర్మాణాలపై సామాజికవేత్త కె.హనుమంతురావు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ జయరాం హయాంలో అనధికారికంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. బిల్డర్ల నుంచి భారీ ఎత్తున మామూళ్లు వసూలు చేశారని ఫిర్యాదు చేశారు. అనంతరం ఏసీబీ అధికారులు అనధికార నిర్మాణాలను పరిశీలించారు. దీనిపై సీడీఎంఏ పునః పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అక్రమ నిర్మాణాలకు బాధ్యులైన అప్పటి మున్సిపల్ కమిషనర్ జయరాం, పట్టణ ప్రణాళిక అధికారులు, ఇతర సిబ్బందిపై చర్యలకు రంగం సిద్ధం చేశారు. నందిగామలో జరిగిన అక్రమ నిర్మాణాలను ప్రస్తావిస్తూ లోకయుక్తా ఇచ్చిన ఉత్తర్వులు మేరకు ఇకపై నిబంధనలు పాటించలేలా చూడాలని రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాల ఎల్‌టీపీలకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం నందిగామలో బాధ్యులైన ముగ్గురు ఎల్‌టీపీలకు మున్సిపల్ కమిషనర్ లోవరాజు నోటీసులు జారీ చేశారు. అనంతరం వారి లైసెన్స్‌లు రద్దు చేయాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులకు నివేదిక పంపించారు. దీనిపై కమిషనర్ లోవరాజును వివరణ కోరగా బాధ్యులపై అప్పటి అధికారులు, సిబ్బంది వివరాలను ఉన్నతాధికారులకు పంపించామని, ఛార్జిషీట్లు సిద్ధం చేశామన్నారు. గతంలో 33 అక్రమ నిర్మాణాలపై కోర్టులో కేసులు వేశారని చెప్పారు. తాను బాధ్యతలు తీసుకున్న తరువాత కొత్తగా పది అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చామని త్వరలో కోర్టులో వేస్తామని తెలిపారు.

సత్యమ్మతల్లి దేవాలయానికి రూ.7.25 లక్షల ఆదాయం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేట సత్యమ్మతల్లి దేవాలయంలో సోమవారం పూజా సామగ్రి విక్రయాలకు వేలంపాటలు నిర్వహించారు. దేవాదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కల్యాణ్, ఈవో సీతారావమ్మ, ఛైర్మన్ మంచాల మాధవ్ సమక్షంలో కొబ్బరికాయలు, నిమ్మకాయలు విక్రయించుకునే పాటను బాలసాని సురేష్ రూ.4.20 లక్షలకు దక్కించుకున్నారు. చీరలు, జాకెట్ ముక్కలు విక్రయించే హక్కును దర్శి సత్యనారాయణ రూ.2.25 లక్షలకు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే పాటను దర్శి సత్యనారాయణ రూ.80 వేలకు దక్కించుకున్నారు. మొత్తం దేవాలయానికి రూ.7.25 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. ధర్మకర్తలి మండలి సభ్యులు, అర్చకులు నందిగామ వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి

నందిగామ, జగ్గయ్యపేట: స్థానిక గ్రంథాలయంలో సీపీ బ్రౌన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ★ గండ్రాయి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రారంభం

నందిగామ గ్రామీణం: మండలంలోని అడవిరావులపాడులో సోమవారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రారంభించారు. గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడు శేఖర్ సొంత ఇల్లులేని నిరుపేదలను గుర్తించడానికి సర్వే చేశారు.

ఏఐ.. క్వాంటమ్ కంప్యూటింగ్‌లదే భవిష్యత్తు

కంచికచర్ల: మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు సకాలంలో అందజేసే బాధ్యత ప్రతి అధ్యాపకుడిపై ఉందని రాష్ట్ర విజ్ఞాన, సాంకేతిక అభివృద్ధి మండలి (ఏపీసీవోఎస్టీ) సీఈవో ప్రొ.శరత్‌కుమార్ అన్నారు. మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన 'ఏఐ మీట్స్ క్వాంటమ్ కంప్యూటింగ్, ట్రాన్స్‌ఫార్మింగ్ అకడమిక్ పారడైమ్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఏఐసీటీఈ-అటల్ అధ్యాపక శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శిక్షణ ఐఏఎస్‌ల సందర్శన

శిక్షణ ఐఏఎస్‌లు వేసిన గ్రామ పటం

చందర్లపాడు, న్యూస్‌టుడే: ఆరుగురు శిక్షణ ఐఏఎస్‌లు సోమవారం ముప్పాళ్లలో పర్యటించారు. నివాస గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ భవనాలు ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. గ్రామస్థులతో ముచ్చటించారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన పలు వస్తువులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో తాము పరిశీలించిన అంశాలను చిత్రం రూపంలో ప్రదర్శించారు. సహకార సంఘ అధ్యక్షులు నల్లాని రవికుమార్, ఎంఈవో శ్యాంబాబు, పంచాయతీ కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: మండలంలోని ముచ్చింతాలలో సోమవారం శిక్షణ ఐఏఎస్‌లు పర్యటించారు. మూడు రోజులు గ్రామంలో పరిశీలన చేయనున్నారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను, పంచాయతీరాజ్, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

చందర్లపాడు, న్యూస్‌టుడే: ఏటూరులో సిద్ధి బుద్ధి వినాయక స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచి మామిడి వెంకటేశ్వరరావు, ఉన్నం నరసింహారావు, అనుముల కిషోర్, హరీష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గర్భిణులకు పరీక్షలు

చందర్లపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృ సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సోమవారం వైద్యాధికారిణి సుమనిరూత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రసవ సమయంలో ప్రభుత్వ వైద్యశాలకు రావాలని సూచించారు. రక్తహీనతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏంపీహెచ్‌ఈవో యలమందయ్య, సూపర్‌వైజర్ భీమ, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

పల్లగిరి శివాలయంలో కోటిలింగేశ్వరస్వామి

గోళ్లమూడిలో శంభులింగేశ్వరస్వామి


పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

అడవిరావులపాడులో విద్యుత్తు వెలుగులో..

మార్మోగిన శివనామస్మరణ

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట: చంద్రమౌళీశ్వరాలయంలో..

కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి. నందిగామలో రామలింగేశ్వరస్వామి దర్శనానికి భక్తులు క్యూకట్టారు. రైతుపేటడౌన్, పల్లగిరి, రాఘవాపురం, గోళ్లమూడి, రామాలయం, మాగల్లు శివాలయం, అడవిరావులపాడు, లింగాలపాడు శైవక్షేత్రాలు దయం నుంచే భక్తులతో పోటెత్తాయి. **- న్యూస్‌టుడే బృందం**

చోరీ కేసు నిందితురాలు పొరిగింటి మహిళే

వీరులపాడు, న్యూస్‌టుడే: జయంతిలో జరిగిన చోరీ కేసును పోలీసులు రెండు రోజుల్లో ఛేదించారు. ఈ నెల 8న గ్రామానికి చెందిన రావుల అయ్యప్పరెడ్డి ఇంట్లో పట్టపగలే 164 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి, రూ.20 వేల నగదు చోరీకి గురైంది. పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడి ఇంటి సమీపంలో ఉండే సయ్యద్ బేగం ఈ చోరీకి పాల్పడినట్లుగా గుర్తించారు. ఎస్సై అభిమన్యు కథనం ప్రకారం.. నిందితురాలు.. ఫిర్యాదుదారు భార్యతో చనువుగా ఉంటూ వారి ఇంటికి తరుచూ వచ్చి వెళ్తూ ఉండేది. ఈ క్రమంలోనే బంగారు ఆభరణాలు భద్రపరిచే చోటును గమనించి ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగతనానికి పాల్పడింది. పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించగా సయ్యద్ బేగం ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. చోరీ సొత్తు రికవరీ చేసి ఆమెను కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించారు. రెండు రోజుల్లో కేసును ఛేదించిన ఎస్సై అభిమన్యు, శిక్షణ ఎస్సై కిరణ్, కానిస్టేబుల్ శివను.. రూరల్ సీఐ చవాన్ అభినందించారు.

రూ.74 లక్షలకు ఐపీ

ఖమ్మం న్యాయవిభాగం: ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ ప్రాంతంలో నివసిస్తున్న షేక్ మదార్‌సాహెబ్ రూ.74 లక్షలకు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం ఐపీ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 20మంది రుణదాతలను ప్రతివాదులుగా చేర్చారు. కేసు వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జమ్మవరం బోడవాడకు చెందిన పిటిషనర్ మదార్‌సాహెబ్ పదేళ్లుగా సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు, విక్రయాలు చేస్తున్నారు. ఈ వ్యాపారం కోసం ప్రతివాదుల వద్ద అప్పులు తీసుకున్నారు. వివిధ కారణాలతో వ్యాపారంలో నష్టాలు రావటంతో బాకీలు తీర్చే పరిస్థితి లేదని, తనను దివాలాదారుగా ప్రకటించాలని కోరుతూ న్యాయవాది నేరెళ్ల శ్రీనివాసరావు ద్వారా కోర్టులో ఐపీ దాఖలు చేశారు.

ద్విచక్ర వాహన చోదకుడి మృతి

ముదిగొండ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ముదిగొండ మండలం వల్లభి- బాణాపురం గ్రామాల మధ్య సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన కుమార్(34) ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి అదుపుతప్పి కింద పడి మృతిచెందాడు. గుండెపోటుతో మృతిచెందాడా? గాయపడి మృతి చెందాడా? అన్నది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

వ్యక్తి అస్థిపంజరం లభ్యం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో పొలాల వద్ద ఉన్న కంపచెట్లలో ఆరు నెలల కిందట మృతి చెందిన ఓ వ్యక్తి అస్థిపంజరాన్ని గుర్తించినట్లు చిల్లకల్లు పోలీసులు తెలిపారు. వీఆర్‌వో వెంకటరత్నం ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి అస్థిపంజరాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి

నందిగామ, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతా నిబంధనలను పాటించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్థానిక ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలిపారు. నందిగామలో సోమవారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు కేటాయించరూ..

మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం ఇస్తున్న తెదేపా నాయకులు, పక్కన మాజీ మంత్రి వసంత

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని కొణకంచిలోని ముస్లిం శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ తెదేపా నాయకులు.. మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్‌ను కోరారు. సోమవారం వెలగపూడిలోని సచివాలయంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుతో మంత్రిని వినతి పత్రం అందజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సిఫార్సు లేఖను మంత్రికి అందజేశారు. సానుకూలంగా స్పందించి మంత్రి వెంటనే నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మాజీ వైస్ ఎంపీపీ కాకుమాను నరేష్(కన్నయ్య), మైనార్టీ సెల్ నాయకుడు షేక్ కలామ్‌సాహెబ్, తెదేపా నాయకులు కసుకుర్తి దశరథరామారావు, మాదల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవ్ పోటీల్లో ప్రతిభ

నందిగామ గ్రామీణం: నంబూరు వీవీఐటీ కళాశాల బాలోత్సవ్ పోటీల్లో కాకతీయ అపోలో ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు అంశాల్లో ప్రతిభ చూపారని పాఠశాల అధినేత కాపా రవీంద్రనాథ్ సోమవారం తెలిపారు. జూనియర్స్ జానపద నృత్యంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారని చెప్పారు. జానపద గీతాలు, సంస్కృత శ్లోకాలు, లఘు చిత్రాలు, కథా రచన విభాగాల్లో ప్రతిభ చాటి బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ భారతి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక

జయంతి(వీరులపాడు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అండర్-17 విభాగంలో మండల పరిధి జయంతి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి నందిగం రవితేజ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని సీత తెలిపారు. ఈ నెల 7న కృష్ణా జిల్లా గూడూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రవితేజ ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 22వ తేదీన కర్నూలులో నిర్వహిస్తారు. రవితేజకు పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఫ్లోరోసిస్‌పై సర్వే

కంచికచర్ల: ఫ్లోరోసిస్ వ్యాధి వ్యాప్తి కారకాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఫ్లోరోసిస్ సర్వే చేపట్టారు. మండలంలోని కునికినపాడు, కంచికచర్లలో పర్యటించిన వైద్య సిబ్బంది తాగునీటి నమూనాలను సేకరించారు. వ్యాధిపై స్థానికులకు అవగాహన కల్పించారు.

సూర్యఘర్ పథకం వినియోగదారులకు వరం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం వినియోగదారులకు వరమని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. జగ్గయ్యపేటలో ఆనందసాయి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన టాటా సౌర విద్యుత్తు వారి అర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంటును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రీజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సంస్థ ఛైర్మన్ గోపు కిరణ్‌కుమార్, సీఈవో గోపు కేతన్, డైరెక్టర్ సమీర్, శ్రీరాంచినబాబు, శ్రీరాంసాయి, నూకల కుమారరాజ తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లపై సీఆర్డీఏ కొరడా

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్‌లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్లు క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

పునరుత్థానమును జీవనమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును - యోహాను 11:25

12వ వర్ధంతి

కీ॥శే॥ కస్తాల మరియమ్మ గారు రిటైర్డ్ PHN

మీ చేతి స్పర్శ, మీరు నేర్పిన నడవడిక, మీ ప్రేమ వాత్సల్యం, సామాజిక బాధ్యతతో
పెంచిన ఆలోచనలు, సేవా భావం నింపిన తీరులో మీరెప్పుడూ మాతోనే ఉన్నారమ్మా..
మీ జ్ఞాపకాలు ఎప్పుడూ మాతో పదిలం.

కుమారులు - కోడళ్ళు

డా॥ మొండితోక జగన్‌మోహనరావు - డా॥ రమాదేవి
మాజీ శాసనసభ్యులు, నందిగామ - గైనకాలజిస్ట్

డా॥ మొండితోక కృష్ణప్రసాద్ Ph.D - డా॥ జ్యోతి Ph.D.
ప్రిన్సిపల్: GMR ఇనిస్టిట్యూషన్స్ - Asst. ప్రొఫెసర్, గీతమ్ యూనివర్సిటీ

డా॥ మొండితోక అరుణకుమార్ Ph.D - శశికళ MBA
శాసనమండలి సభ్యులు, కృష్ణా జిల్లా - మేనేజింగ్ డైరెక్టర్, శరణ్ ఇన్‌ఫ్రా

కుమార్తె
డా॥ కె.సుజనికుమారి
గైనకాలజిస్ట్

అల్లుడు
డా॥ కె.జయప్రకాష్ M.D.
గైనకాలజిస్ట్

మనుమలు: శివసాయి కృష్ణ, కృష్ణసమీర్, భార్గవరామ్, శరత్‌సిద్ధార్థ్, శ్రేయాన్
మనుమరాండ్రు: సాహిత్యప్రకాష్, శ్రేయాభిత, ప్రియాభిత

(c) eenadu

విజయవాడ పశ్చిమ

జగన్మాత సేవలో మంత్రి నాదెండ్ల

మంత్రి మనోహర్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి అమ్మవారికి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి

సర్కిల్-1 కార్యాలయం వద్ద ధర్నా

చిట్టినగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అర్హులైన పేదల అందరికీ పింఛన్లు ఇవ్వాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. చిట్టినగర్ సమీపంలోని కలరా ఆసుపత్రి సెంటర్, సర్కిల్-1 కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కొత్తగా పింఛన్లు ఇవ్వాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి స్వీకరించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.సూరిబాబు, దుర్గారావు, వీర్రాజు, నగేష్, వరలక్ష్మి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

ఊర్మిళానగర్ ఏడో లైన్‌లో చెత్త కుప్పలు సిబ్బంది తరలించడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? చిట్టినగర్ విమలాబేకరీ పక్కవీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **దుర్గారావు, స్థానికుడు** ✔ పరిశీలించి వాటిని పడతాం. - **ఆనంద్‌కృపాల్, స్థానిక శానిటరీ అధికారి**

? పాతరాజరాజేశ్వరీపేట బీరువాల కంపెనీ రోడ్డులో మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతుంది. - **రాజేష్, స్థానికుడు.** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **రంగారావు, స్థానిక శానిటరీ అధికారి** ? పంజాసెంటర్ ఉర్దూ పాఠశాల ఆవరణలో చెత్త కుప్పలు పేరుకున్నాయి. - **ఇక్బాల్, స్థానికుడు** ✔ పరిశీలించి వాటిని తరలిస్తాం. - **దుర్గారావు, స్థానిక శానిటరీ అధికారి.** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

అనకాపల్లి: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు.

నాణ్యతకు పాతర.. అవినీతికి ఆసరా

రహదారుల వెంట నాసిరకం పేవర్ బ్లాక్కుల ఏర్పాటు
అడ్డగోలు అంచనాలతో నష్టం

విజయవాడ నగరపాలక సంస్థ, విద్యాధరపురం, న్యూస్‌టుడే

కాలుష్య రహిత రహదారుల నిర్మాణాల పేరిట పాలకులు రూ.కోట్ల నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. ఎండ్ టూ ఎండ్ పేవర్ బ్లాక్కు అమరికకు అడ్డగోలు అంచనాలతో ఆర్థిక సంఘ నిధులను ఖర్చు చేశారు. పేవర్ బ్లాక్కు నిర్మాణాలు చాలాచోట్ల ధ్వంసం కాగా, సాధారణ నిధులతో ప్రస్తుతం అంతర్గత రహదారుల వెంట వాటిని నిర్మిస్తున్నారు.

ఆర్టీసీ వర్కుషాపు రోడ్డు వెంట ధ్వంసమైన పేవర్ బ్లాక్కులు

★ పర్యావరణ హిత రహదారుల్లో (డస్ట్ ఫ్రీ)తో కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్రం 2022లో రూ.28.79 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో 31 ప్రధాన రహదారుల వెంట ప్లేవర్ బ్లాక్స్ అమర్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయగా, కొందరు అనుకూలంగా మార్చుకున్నారు. ఎంపిక చేసిన గుత్తేదారు సంస్థలకు పనులు వెళ్లేలా చేసి, ఉపయోగం లేని రహదారుల వెంట నాణ్యత లేని పనులు చేశారు. కొద్దికాలానికే అవి ధ్వంసం కాగా, సాధారణ నిధులతో ప్రస్తుతం అంతర్గత రహదార్ల వెంట పేవర్ బ్లాక్కు నిర్మిస్తున్నారు.

★ విద్యాధరపురం ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డును రూ.3 కోట్ల వ్యయంతో పునర్నిర్మించి, పేవర్ బ్లాక్కు వేసేందుకు 2022లో నాటి పురపాలక మంత్రి శంకుస్థాపన చేయగా, 2023లో పనులు పూర్తయ్యాయి. కానీ నేడు అవి ధ్వంసమయ్యాయి. రెండేళ్లు నిర్వహించాల్సిన గుత్తేదారు సంస్థ బిల్లులు చేసుకుని వెళ్లిపోయింది.

★ పాతబస్తీ కేటీరోడ్డును రూ.2 కోట్లతో పునర్నిర్మించి పేవర్ బ్లాక్కు వేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయగా, పాలకులు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రత్యామ్నాయంగా రూ.3 కోట్లతో సితార జంక్షన్ నుంచి బైపార్ రోడ్డు వెంట వేసేలా ప్రతిపాదనలతో కమీషన్లు దండుకున్నట్లుఆరోపణలు ఉన్నాయి.

★ 2024లో రూ.1.50 కోట్లతో కార్పొరేషన్‌కు సంబంధం లేని గొల్లపూడి పంచాయతీలోని ఆర్‌అండ్‌బీ రహదారి వెంట పేవర్ బ్లాక్కు అమర్చి రూ.కోట్లు దుర్వినియోగం చేయగా ప్రస్తుతం ధ్వంసమయ్యాయి. దీంతో నిధులు వృథా అయ్యాయి.

★ కొత్తగా పేవర్ బ్లాక్కు నిర్మాణానికి నిధులు అవసరం అంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా, అనుమతి రాలేదు. దీంతో రూ.4.50 కోట్ల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో 18 ప్రాంతాల్లో అంతర్గత రహదారుల వెంట పనులు మొదలుపెట్టారు.

‘స్మార్ట్ మీటర్ల రద్దుకు డిమాండ్’

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటరు బిగిస్తే అడ్డుకుంటామని 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు హెచ్చరించారు. బంకా రామరాజువీధిలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని సోమవారం నిరసిస్తూ వినియోగదారులు అడ్డుకోగా వారికి సీపీఎం నాయకులు మద్దతు నిలిచారు. బిగించిన మీటర్లను తీయించినట్లు వివరించారు. 2025 కేంద్రప్రభుత్వ సవరణలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించి విద్యుత్తు రంగం అదానీ కంపెనీల చేతిలో వెళ్లకుండా అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా డి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ ధ్యానచంద్ర విదేశీ పర్యటన నిమిత్తం సోమవారం నుంచి సెలవు పెట్టడంతో చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు.

వినతులు పరిశీలించి.. పరిష్కరించాలి


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అశ్రద్ధ చూపొద్దని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ సూచించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి పలు డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అందించే ప్రతి వినతిని బాధ్యులైన అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలాల ఆక్రమణలు, టీడీఆర్ బాండ్లు జారీ, ఆస్తి సరిహద్దుల నిర్ణయం, ఆస్తిపన్ను సమస్య వంటి సమస్యలపై19 వినతులు అందాయి. అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, శ్రీనివాస రెడ్డి, లత, ఏ.శ్రీధర్, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

దాతలు సీహెచ్ సూర్యతేజ, సూరిబాబు కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ జగదీష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ.3,00,001 విరాళాలు సోమవారం అందజేశారు. గుంటూరుకు చెందిన సిహెచ్ సూర్యతేజ రూ.లక్ష, విజయవాడ పటమటకు చెందిన మునగాల సూరిబాబు రూ.1,00,001, ఇబ్రహీంపట్నానికి చెందిన గరిమెళ్ల వెంకటేశ్వరరావు రూ.లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ జగదీష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జగన్ వారికి విరాళం రసీదు తోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత వెంకటేశ్వరరావుకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఆలయ అధికారి జగన్

ఈత పోటీల్లో సత్తా

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఈత పోటీల్లో సత్తా చాటి బహుమతులు సాధించినట్లు కేఎల్‌రావు స్విమ్మింగ్ పూల్ శిక్షకుడు మహ్మద్ రఫీ తెలిపారు. ఈనెల 9న గాంధీనగర్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో 6వ మాస్టర్ (పెద్దలు)ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ ఈత పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. పోటీల్లో 25 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు వివిధ కేటగిరిలో ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్ విభాగాల్లో ప్రతిభ చాటారు. పిట్ట రవిచన్‌రెడ్డి, మహ్మద్ షమీ, ధర్మవరపు శ్రీనివాసరావు, కూర్మ కిశోర్, రాగుల సుధాకర్‌రెడ్డి, సిఖ కొల్లి గణేష్‌కుమార్, అనుపోజు వెంకట అర్జున్, వెంకట దుర్గా గోపాలకృష్ణరెడ్డి, మహ్మద్ తౌసిఫ్ నిసార్, షేక్ ఇర్షాద్ తదితరులు బంగారం, రజత, కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలను నగరపాలక సంస్థ స్పోర్ట్ విభాగం, స్విమ్మింగ్ పూల్ సంఘం సభ్యులు అభినందించారు.

ధ్రువపత్రాలతో విజేతలు

మౌలిక వసతుల కల్పనపై చర్చ

సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన విషయమై చర్చించేందుకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆదేశాల మేరకు భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, విశ్రాంత ఈఈలు ఎ.ఉదయ్‌కుమార్, నారాయణమూర్తి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, నగరపాలక సంస్థ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో కల్వర్టులు, భూగర్భ డ్రెయినేజీ, పైపులైన్ల నిర్మాణ పనులు, తాగునీరు, పారిశుద్ధ్యం, వర్షపు నీటి కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైకాపా

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ పేరుతో రాజకీయాలు చేస్తే వైకాపాకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని జనసేన నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. సితార సెంటరు సమీపంలోని జనసేన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనూష మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అంబేద్కర్ స్మృతి వనం అంశాన్ని ప్రస్తావిస్తున్నారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వ హయంలోనే స్మృతి వనం నిర్మాణానికి సంబంధించి బిల్లులు చెల్లించక గుత్తేదార్లను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని వైకాపా నాయకులు మరచి పోయారని ఎద్దేవా చేశారు.

మాట్లాడుతున్న జనసేన నాయకురాలు అనూష

విశేష అలంకారంలో రామలింగేశ్వరస్వామి

చిట్టినగర్ ఆలయంలో..

పాత శివాలయంలో భ్రమరాంబదేవి

ఆంజనేయవాగులో స్వామికి హారతి

హరహర శంకర.. శివశివ శంకర

ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ ఆలయాల్లో కార్తిక పూజలు చేశారు. విజయదుర్గా రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకటసుబ్రహ్మణ్యం, పవన్‌కుమార్‌శర్మ తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో దేవతా మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విన్నకోట శ్రీనివాసరావుశర్మ ప్రత్యేక అలంకరణ చేయగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో వైసీతారామయ్య తెలిపారు. ★ కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాల వద్ద క్యూలైన్లలో బారులు తీరారు. ఇంద్రకీలాద్రి మల్లేశ్వర స్వామికి సహస్రలింగార, లక్షబిళ్వార్చన, సహస్రదీపాలంకృత స్టాండ్‌లో ఆదిదంపతులకు దీపార్చన కార్యక్రమాలను భక్తుల సమక్షంలో రుత్వికులు నిర్వహించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ, వేద పండితులు శ్రీనివాసశాస్త్రి, వెంకన్న పాల్గొన్నారు. ★ శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం(పాత శివాలయం) లో అమ్మవారిని చాముండేశ్వరి దేవిగా అలంకరించారు. అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక కుంకుమార్చన చేశారు.

పాత శివాలయంలో రద్దీ

దీపోత్సవంలో భక్తులు

లింగార్చన సేవలో ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

మల్లేశ్వరాలయ మార్గంలో..

భక్తులకు తప్పని ఇబ్బందులు

మేడపై దీపాలు వెలిగిస్తున్న మహిళలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా పాతబస్తీ శివాలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసిన శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అయ్యప్ప, సత్యనారాయణ స్వామి ఉపాలయాల్లో భక్తులు పూజలు చేశారు. ★ ప్రతి ఏడాది ఆలయ ఆవరణలో భక్తులు కార్తిక దీపాలు వెలిగించేవారు. కాని ఈ ఏడాది నుంచి దీపాలను ఆలయ ఆవరణలో కాకుండా మేడపై వెలిగించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో గాలికి ఆ దీపాలు ఆరిపోతున్నాయని, మేడపై సౌకర్యం కల్పించారు కాని షెడ్డు ఏర్పాటు చేయలేదని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ధరించేందుకు బొట్టు కూడా లేదని వాపోతున్నారు.

ఆదమరిస్తే అంతే..

పాతబస్తీ చిత్తూరి కాంప్లెక్స్ ప్రాంతానికి ప్రతి రోజు వేల మంది నగర వాసులు కొనుగోలు నిమిత్తం వస్తుంటారు. కాంప్లెక్స్ ఆవరణ రోడ్డు అంతా బురదమయంగా దర్శనమిస్తుంది. రోడ్డుపై చెత్త అంతా ఆ కాంప్లెక్స్ ఆవరణలో పేరుకుపోయి, భవనం నుంచి లీకవుతున్న నీటితో కలిసి చిత్తడిగా మారింది. పలుమార్లు స్థానిక పారిశుద్ధ్య అధికారులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేదని వ్యాపారులు వాపోతున్నారు. కొనుగోలుదారులు కాలు జారి పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

చట్టబద్ధ దత్తత శ్రేయస్కరం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ నెలలో దత్తతకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి చట్టబద్ధ దత్తత అవగాహన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని, చట్టపరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలను సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానాబేగం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

సిబ్బందితో మాట్లాడుతున్న ఏడీసీపీ రామకృష్ణ, పక్కన సీఐ చినకొండరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కేసులు సత్వరమే పరిష్కారం చేసే దిశగా దృష్టి సారించాలని అదనపు పోలీసు కమిషనర్ రామకృష్ణ అధికారులకు, సిబ్బందికి సూచించారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు తనిఖీ చేశారు. దర్యాప్తులో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెంచాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత వరకు త్వరితగతిన పూర్తి చేయాలని, కేసులను తగ్గించాలని ఎస్సైలకు సూచించారు. విధి నిర్వాహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి గస్తీలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ చిన కొండలరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

షెడ్డు కూలగొట్టారని ఫిర్యాదు

గొల్లపూడి, న్యూస్‌టుడే: అకారణంగా తనకు సంబంధించిన షెడ్డును కూలగొట్టడంతో రూ.30లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు భవానీపురం స్టేషన్ పోలీసులకు ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు..భవానీపురం మాజేటివారి వీధిలో సిరిగిరి వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను గొల్లపూడి నల్లకుంట సెంటర్ సమీపంలోని మన్నె చిలకమ్మకు చెందిన ఎకరం 25 సెంట్లు ఖాళీ స్థలాన్ని 15 ఏళ్లకు లీజుకు తీసుకుని షెడ్డు ఏర్పాటు చేసుకుని అందులో నాలుగేళ్లుగా ఫొటోఫ్రేమ్ కంపెనీ నడిపిస్తున్నారు. స్థల యజమాని మన్నె చిలకమ్మకు స్థలం వెంబడి ఉన్న బొమ్మసాని బుల్లికోటయ్యకు మధ్య స్థల వివాదం కొన్నాళ్లుగా నడుస్తోంది. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో బొమ్మసాని బుల్లికోటయ్య, అతని కుమారుడు సాంబశివరావు, మరికొందరు కలిసి తన రేకుల షెడ్డును జేసీబీతో ధ్వంసం చేశారని..అక్కడ ఉన్న వాచ్‌మెన్‌ను కొట్టడంతో ఫోన్ చేయగా షెడ్డు వద్దకు వెళ్లగా అక్కడ ఎవరూలేరని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సినిమాలు

◆ **ది గర్ల్ ఫ్రెండ్, జటాధర, డ్యూడ్:** జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **జటాధర:** అలంకార్. ◆ **ది గర్ల్ ఫ్రెండ్, జటాధర:** మిరాజ్. ◆ **ఆర్యన్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **ప్రేమిస్తున్నా:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ◆ **కె-ర్యాంప్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **మాస్ జాతర:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు).

- **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

అక్రమ కట్టడాలపై కొరడా

కూల్చివేతకు ప్రత్యేక డ్రైవ్..

విజయవాడ నగరపాలక సంస్థ, భవానీపురం, న్యూస్‌టుడే

అక్రమ కట్టడాలను తొలగించేందుకు కార్పొరేషన్ ప్రణాళికా విభాగం అధికారులు సోమవారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంత్రి నారాయణ ఆదేశాలతో 3 నియోజకవర్గాల్లో 9 అక్రమ నిర్మాణాలు మొదటిరోజు గుర్తించి కూల్చగా, ఇకపై నిత్యం గుర్తించి కూల్చివేసేందుకు నిర్ణయించారు. రోజుకు 5 చొప్పున కూల్చి, వివరాలను ప్రభుత్వానికి పంపనున్నారు. వైకాపా పాలకపక్షం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి లెక్కకు మించి అక్రమ కట్టడాలు నిర్మించారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలుకు ప్రభుత్వం తాజాగా గెజిట్ విడుదల చేసింది. త్వరలో బీపీఎస్ అమలు ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఈలోపు అనేక ప్రాంతాల్లో అనుమతి లేని కట్టడాలు, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు దళారులు, అవినీతి అధికారులు కాసులు దండుకుని వీటిని ప్రోత్సహిస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి నగరంలో ఇటీవల నిర్మించిన అక్రమ కట్టడాలు గుర్తించి తొలగించాలని ఆదేశించారు. అధికారుల లెక్కల ప్రకారం 2 నెలల్లో దాదాపు 120 అక్రమ నిర్మాణాలు, కట్టడాలు నిర్మించారు. ప్లాన్లు లేని ఆర్‌సీసీ కట్టడాలు, రేకుల షెడ్లు వంటివి మరిన్ని సాగాయి. వాటిని కూల్చివేసి, వాటి వివరాల జాబితాను ప్రభుత్వం, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు పంపుతున్నారు.

పశ్చిమలో తొలగించిన అనుమతి లేని భవనం

మూడు నియోజకవర్గాల్లో..

తూర్పులోని క్రీస్తురాజుపురం, గురునానక్ రోడ్డు, రామలింగేశ్వరనగర్ ప్రాంతంలో ప్రణాళికాధికారి వసీంబేగ్ ఆధ్వర్యంలో నాలుగు అక్రమ నిర్మాణాలను సోమవారం తొలగించారు. మధ్య నియోజకవర్గంలోని మొగల్రాజపురం, కస్తూరి బాయిపేట ప్రాంతంలోని ప్రణాళికా విభాగం ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ ఆధ్వర్యంలో రెండు కూల్చారు. పశ్చిమ నియోజకవర్గం రోటరీనగర్, కబేళా ప్రాంతాల్లోని ప్రణాళికాధికారి కృష్ణనాయక్ ఆధ్వర్యంలో 3 తొలగించారు.

IN THE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
EA. 144/2025 IN, EP. 1/2025 in OS 1914/2014

Between:
Nagisetty Ramadevi
... Petitioner / Objector
and
1. Sambangi Bharath Kumar and another
2. Nandipati Sudhakar Reddy
S/o Srinadha Reddy, R/o Door No. 3-1-229/21B, Midhila Nagar, Vijayawada. **...2nd Respondent**

మీరు పై పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయివున్నారు. పై క్లయిమ్ పిటిషన్ మీ హాజరు కొరకై ది. 21-11-2025 వాయిదా అయివున్నది. మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో హాజరు కావలెను. లేని యెడల పై పిటిషన్లు మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేదీ: ది. 21–11–2025
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పోపూరి లక్ష్మీకాంత్, ఐ.విజయదుర్గ
న్యాయవాదులు, విజయవాడ–12,
సెల్: 92920 06073, 81215 41631.
విజయవాడ, తేది: 10-11-2025

(c) eenadu

విజయవాడ మధ్య

ధర వరలు

వంకాయలు-50/60/64, టమాటా-28, బెండ-40, పచ్చిమిర్చి-38, కాకర-48, బీర-48/50, క్యాలీ ఫ్లవర్-20/25, క్యాబేజీ-30, క్యారెట్-50/78, దొండ-48, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుడు-54, దోస-26, సొర-35/30, పొట్ల-28/30, అరటికాయ-5/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-4/10, కంద-48, బీట్ రూట్-48, కీరదోస-38, ఫ్రెన్స్-80/70, క్యాప్సికమ్-68, చింతకాయలు-70, నిమ్మ (డజను)-24/28, క్యాబ్బీరా-14/28, పుదీనా-5/20, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/15 (సగ్గబడి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

స్పందనకు వందనం

పాయకాపురం: రాధానగర్‌లో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన మంచినీటి విభాగం అధికారులు.. ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహించారు. కాచిన నీటిని తాగాలని ప్రజలకు సూచించారు.

❖ అజిత్‌సింగ్‌నగర్ అయ్యప్పస్వామి ఆలయం వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వారు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా.. 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో చెత్త సేకరించారు.

? కృష్ణహోటల్ సెంటర్, ఆరోగ్య కేంద్రం వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. - కృష్ణప్రసాద్, స్థానికుడు

✓ పరిశీలించి సిబ్బందితో చెత్త సేకరిస్తాం. - బాబా శ్రీనివాస్, ఏఎంవోహెచ్, సర్కిల్-2. - న్యూస్‌టుడే, పాయకాపురం

నడక మార్గం ఏర్పాటు చేయరూ!

మధురానగర్‌వాసుల దశాబ్దాల నాటి కల

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ ఏలూరు కాలువ గట్టుపై నడకమార్గం ఏర్పాటు చేయాలన్న స్థానికుల కల అడుగు దూరంలో ఆగిపోయింది. పుష్కరాలను పురస్కరించుకుని ఆక్రమణల చెరలో ఉన్న కాలువ గట్టును గత ఏడాది నగరపాలక సంస్థ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణలు తొలగించి రక్షణ గోడ కట్టారు. గట్టుపై ఉన్న పిచ్చిమొక్కలను అప్పుడు తొలగించారు. పూర్తి స్థాయిలో శుభ్రం చేయకపోవడంతో.. మళ్లీ పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయి.

ఆక్రమణలను తొలగించి ఖాళీగా వదిలేసిన ఏలూరు కాలువ గట్టు

విషపు పురుగులకు నిలయంగా మారి..

ఏలూరు కాలువ గట్టుపై పేరుకుపోతున్న చెత్తపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అది విషపు పురుగులకు కేంద్రంగా మారుతోంది. మరో వైపు తుక్కు వ్యాపారులు రక్షణ గోడ దాటుకుని చెత్తను కుప్పలుగా పోస్తున్నారు. దీనిపై పలు ఫిర్యాదులు రావడంతో అధికారులు జరిమానాలు విధించారు. అయినప్పటికీ వారి తీరులో మార్పు రావడం లేదు. తరచూ చెత్త వేస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎంత మందికి ఉపయోగం
డివిజన్ నంబరు : 29, 30, 31
వాకింగ్ ట్రాక్ సమీప జనాభా : 3,000 మంది
నిత్యం సందర్శకులు : సుమారు 300 మంది

అదే సరైన పరిష్కారం

ఇక్కడ పూర్తి స్థాయిలో నడక మార్గం ఏర్పాటు చేస్తే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని స్థానికులు అంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు. నడక మార్గం ఏర్పాటు చేసేందుకు సుమారుగా రూ.10లక్షలు వరకు అవుతుందని అంచనా. వాకింగ్ ట్రాక్ నిర్మాణం పూర్తి చేస్తే.. దాని నిర్వహణను పర్యవేక్షించేందుకు స్థానికులు సిద్ధంగా ఉన్నారు. అధికారులు జోక్యం చేసుకుని పిచ్చిమొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టబద్ధ దత్తత శ్రేయస్కరం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ నెలలో దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి చట్టబద్ధ దత్తత అవగాహన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని, చట్టపరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానాబేగం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని, డీసీపీవోలు రాజేశ్వరరావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సుకు ప్రాధాన్యం

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : 27వ డివిజన్ చెందిన 16 మందికి రూ.14.31 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా దాదాపు 140 రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు దాసరి జయరాజు, ప్రధాన కార్యదర్శి మల్లంపల్లి సురేష్, మద్దాల రత్నజి తదితరులు పాల్గొన్నారు.

'జ్ఞానజ్యోతి' పురస్కారానికి ఎంపిక

వేణుగోపాల్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగు సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్‌ను ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రతిష్ఠాత్మకంగా అందించే 'జ్ఞానజ్యోతి' పురస్కారానికి ప్రకటించింది. ఈ నెల 15న మహాత్మాగాంధీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. సైన్స్ విజ్ఞానం, మీడియా, జాతీయ నాయకుల చరిత్రలపై పరిశోధనాత్మక రచనలు చేసిన వేణుగోపాల్‌ను సంఘం ఎంపిక చేసింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షురాలు సి.భవానీదేవి అధ్యక్షత వహించనున్నారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు.

విజయవాడ పోస్ట్‌మాస్టర్ జనరల్ బదిలీ

గాంధీనగర్, న్యూస్‌టుడే : విజయవాడ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డి.ఎస్.వి.ఆర్.మూర్తి పదోన్నతిపై బదిలీ అయ్యారు. జమ్ము కశ్మీర్ సర్కిల్‌కు సీపీఎంజీగా నియమితులయ్యారు. పోస్టల్ విభాగంలో ప్రివెంటివ్ విజిలెన్స్ ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన విశిష్ట ఆలోచనలు విజయవంతమై.. కేంద్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నాయి. దీన్ని అన్ని సర్కిళ్లలో అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మూర్తి చేసిన కృషిని సిబ్బంది ప్రశంసించారు. పోస్టాఫీసు భవనాల పునరుద్ధరణ, పీఎంజీగా పని చేసిన మూడేళ్లలో తపాలా జీవిత బీమా, సేవింగ్స్ బ్యాంకు, ఇండియా పోస్ట్ పేమెంట్, పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు తదితర క్యాటగిరీల్లో మెరుగైన పనితీరు కనబరిచారని కొనియాడారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ డీసీపీ షరీన్‌బేగం పేర్కొన్నారు. నగర సీపీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సోమవారం సంగీత కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై

మాట్లాడుతున్న డీసీపీ షరీన్‌బేగం, పక్కన సీఐ కిషోర్‌బాబు

అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని చెప్పారు. జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. అధిక వేగంతో ఆటోలు నడపడం చాలా ప్రమాదకరమని, ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు ఆధ్వర్యంలో ఫుడ్ జంక్షన్‌లో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వాహన చోదకులకు గులాబీలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై జీవీఎన్ కుమార్, కిషోర్, నారాయణ, రాజేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్టు సేవలకు విశేష గుర్తింపు

గద్దె అనురాధకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, చిత్రంలో బాలస్వామి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రజాసేవలో ఎన్టీఆర్ ట్రస్టుకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ట్రస్ట్ నారా భువనేశ్వరికి లండన్‌లో విశిష్ట ఫెలోషిప్, గోల్డెన్ పీకాక్ అవార్డు రావడం దీనికి నిదర్శనమని జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. నారా భువనేశ్వరికి అవార్డులు వచ్చిన నేపథ్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అనురాధ మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్టు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక ఆసుపత్రి నిర్మాణం, అనాథ, పేద పిల్లలకు ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్స్ ద్వారా ఉచిత విద్య అందిస్తున్నారని తెలిపారు. తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ.. ప్రజలకు నిస్వార్థంగా అందిస్తున్న సేవలతోనే ట్రస్టుకు ప్రపంచ గుర్తింపు లభించిందన్నారు. అవార్డులతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మోతుకూరి వెంకటేశ్వరరావు, వేమూరి బాబూరావు, డాక్టర్ జి.వి.మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే జరిమానా

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): నిబంధనలు అతిక్రమించి విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వారిపై జరిమానా విధిస్తామని ఈఈ పి.రవీంద్రబాబు హెచ్చరించారు. మొగల్రాజపురం సెక్షన్ పరిధిలో సోమవారం విద్యుత్తు తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్థానిక విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈఈ మాట్లాడుతూ 42 బృందాలు 3,561 సర్వీసులు తనిఖీ చేశాయని, 133 చోట్ల అదనపు లోడు వినియోగించిన వారిపై కేసులు నమోదు చేసి రూ.7.20 లక్షల జరిమానా విధించామని తెలిపారు. విజిలెన్స్ డీఈఈ పి.నాగేశ్వరరావు, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన భక్తిభావం

గవర్నర్‌పేట శివాలయంలో కాశీ విశ్వేశ్వరుడు

లెనిన్‌కూడలిలో అన్నప్రసాద వితరణ చేస్తున్న సుధాస్వామి

గవర్నర్‌పేట: కార్తిక సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గవర్నర్‌పేటలోని శ్రీకాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. అభిషేకాలు నిర్వహించారు. ఈవో సీతారామయ్య నేతృత్వంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద కార్తిక దీపాలు వెలిగించారు.

❖ లెనిన్ కూడలిలోని శిరిడీ సాయిబాబా నాగమసాయిదేవి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. మందిర అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.

బుడమేరు కాల్వలో పూడికతీత

సన్‌సిటీ కాలనీలోని బుడమేరులో సోమవారం వీఎంసీ సిబ్బంది పూడిక తీయించారు. గుర్రపు డెక్కలు, పిచ్చి మొక్కలను తొలగించారు. నీరు సక్రమంగా ముందుకు పారేలా ఈ చర్యలు తీసుకున్నారు.
- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

అక్రమ కట్టడాలపై కొరడా

కూల్చివేతకు ప్రత్యేక డ్రైవ్..

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్, న్యూస్‌టుడే

అక్రమ కట్టడాలను తొలగించేందుకు కార్పొరేషన్ ప్రణాళికా విభాగం అధికారులు సోమవారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంత్రి నారాయణ ఆదేశాలతో 3 నియోజకవర్గాల్లో 9 అక్రమ నిర్మాణాలు మొదటిరోజు గుర్తించి కూల్చగా, ఇకపై నిత్యం గుర్తించి కూల్చివేసేందుకు నిర్ణయించారు. రోజుకు 5 చొప్పున కూల్చి, వివరాలను ప్రభుత్వానికి పంపనున్నారు. వైకాపా పాలకపక్షం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి లెక్కకు మించి అక్రమ కట్టడాలు నిర్మించారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలుకు ప్రభుత్వం తాజాగా గెజిట్ విడుదల చేసింది. త్వరలో బీపీఎస్ అమలు ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఈలోపు అనేక ప్రాంతాల్లో అనుమతి లేని కట్టడాలు, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు దళారులు, అవినీతి అధికారులు కాసులు దండుకుని వీటిని ప్రోత్సహిస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి నగరంలో ఇటీవల నిర్మించిన అక్రమ కట్టడాలు గుర్తించి తొలగించాలని ఆదేశించారు. అధికారుల లెక్కల ప్రకారం 2 నెలల్లో దాదాపు 120 అక్రమ నిర్మాణాలు, కట్టడాలు నిర్మించారు. ప్లాన్లు లేని ఆర్‌సీసీ కట్టడాలు, రేకుల షెడ్లు వంటివి మరిన్ని సాగాయి. వాటిని కూల్చివేసి, వాటి వివరాల జాబితాను ప్రభుత్వం, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు పంపుతున్నారు.

పశ్చిమలో తొలగించిన అనుమతి లేని భవనం

మూడు నియోజకవర్గాల్లో..

తూర్పులోని క్రీస్తురాజుపురం, గురునానక్ రోడ్డు, రామలింగేశ్వనగర్ ప్రాంతంలో ప్రణాళికాధికారి వసీంబేగ్ ఆధ్వర్యంలో నాలుగు అక్రమ నిర్మాణాలను సోమవారం తొలగించారు. మధ్య నియోజకవర్గంలోని మొగల్రాజపురం, కస్తూరి బాయి పేట ప్రాంతలోని ప్రణాళికా విభాగం ముఖ్య అధికారి సంజయ్ రత్నకుమార్ ఆధ్వర్యంలో రెండు కూల్చారు. పశ్చిమ నియోజకవర్గం రోటరీనగర్, కబేళా ప్రాంతాల్లోని ప్రణాళికాధికారి కృష్ణనాయక్ ఆధ్వర్యంలో 3 తొలగించారు.

తోపుడు బళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా, నాయకులు

చిరు వ్యాపారులకు పూర్వ వైభవం

మొగల్రాజపురం (చుట్టుగుంట), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన తర్వాత పేద వర్గాలకు, చిరు వ్యాపారులకు పూర్వ వైభవం వచ్చిందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని ఆయన నివాసం వద్ద సోమవారం 24వ డివిజన్ కస్తూరిబాయి పేటకు చెందిన వై.దుర్గ, డి.నరసమ్మ, జె.కవితలకు పీ4 పథకంలో భాగంగా మూడు తోపుడు బండ్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ఉన్నతవర్గాల వారు మార్గదర్శకులుగా ముందుకువచ్చి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారని వివరించారు. పేదలకు సహాయం అందించే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. తన సొంత నిధులతో 9 డివిజన్లలో నివసిస్తున్న పేదల పెళ్లిళ్లు, చదువులు వంటి వాటికి సాయం చేస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో గొర్తి శ్రీనివాస చక్రవర్తి, బత్తుల అప్పారావు, గుడేటి మురళి, గాజుల రాజు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వినతులు పరిశీలించి.. పరిష్కరించాలి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అశ్రద్ధ చూపొద్దని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ సూచించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి పలు డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అందించే ప్రతి వినతిని బాధ్యులైన అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలాల ఆక్రమణలు, టీడీఆర్ బాండ్ల జారీ, ఆస్తి సరిహద్దుల నిర్ణయం, ఆస్తిపన్ను సమస్య వంటి సమస్యలపై 19 వినతులు అందాయి. అధికారులు ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, శ్రీనివాసరెడ్డి, లత, ఏ.శ్రీధర్, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా చంద్రశేఖర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా డి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ ధ్యానచంద్ర విదేశీ పర్యటన నిమిత్తం సోమవారం నుంచి సెలవు పెట్టడంతో చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు.

అన్ని పండగలకు తోడ్పాటు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని మతాల పండగల కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం అజిత్‌సింగ్‌నగర్, వాంబేకాలనీలోని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని మహా శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ దేవాలయ నిర్మాణం స్థానిక భక్తుల చిరకాల వాంఛ అని చెప్పారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే పనులు ప్రారంభించి, పూర్తి సహకారం అందించామని గుర్తు చేశారు. పవిత్రమైన కార్తిక మాసంలో సోమవారం.. పరమశివుడి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ.. వారి సంప్రదాయాల ప్రకారం అన్ని విధాలా సహకరిస్తున్నామని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి కంచి ధన శేఖర్ మాట్లాడుతూ.. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు.

అనధికార లేఔట్లపై సీఆర్డీఏ చర్యలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఔట్లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్లు క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బీబీఏ న్యాయవాది గౌతంరెడ్డి, తిరుపతి న్యాయవాది ఎ.రాజశేఖర్‌పై జరిగిన దాడులను ఖండిస్తూ సోమవారం బీబీఏ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డీసీపీ ఉదయరాణిని కలిసి దీనిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్టోబరు 12న గౌతంరెడ్డి కారును గుర్తు తెలియని వ్యక్తి తగలబెట్టారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా నేతృత్వంలో న్యాయవాదులు ఆమెకు వినతిపత్రం సమర్పించారు. నిందితుడిని పట్టుకుని న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

'కులాల మధ్య చిచ్చుపెట్టడం తగదు'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి జగన్ కులాల మధ్య చిచ్చుపెట్టడం మానుకోవాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సురేంద్రబాబు హితవుపలికారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కుటిల రాజకీయాల కోసం జగన్.. అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని వాడుకోవడం విచారకరమన్నారు. తనను ఓడించారని ప్రజలపై కక్ష తీర్చుకునేందుకే కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులు ఇప్పటికీ 50శాతం పెండింగ్‌లో ఉన్నాయని, అప్పటి ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టిన గుత్తేదారులు ఉద్దేశపూర్వకంగానే పనులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. దీనిని కూటమి ప్రభుత్వంపై నెట్టడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

రోలర్ డెర్బీలో ప్రతిభ

మణిశ్రీ సాయిని అభినందిస్తున్న శ్రీధర్‌రెడ్డి, తల్లి శారద

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక 26వ డివిజన్ మారుతీనగర్‌లోని నోబుల్ కిడ్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ విద్యార్థి సిరివెళ్ల డూండీ మణిశ్రీ సాయి రాష్ట్ర స్థాయి రోలర్ డెర్బీలో ప్రతిభ చాటింది. ఇందులో రజత పతకం కైవసం చేసుకున్నాడని ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 7, 8వ తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ డెర్బీ ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా సబ్ జూనియర్ (అండర్-14)జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. జట్టు రన్నరప్ ట్రోఫీ కైవసం చేసుకోవడానికి విద్యార్థి దోహదపడ్డాడని పేర్కొన్నారు. సోమవారం పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పతకం సాధించిన క్రీడాకారుడిని అభినందించారు.

జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న తదితరుల నివాళి.. హాజరైన విద్యార్థులు

భాషాభివృద్ధికి సీపీ బ్రౌన్ కృషి

మాచవరం, న్యూస్‌టుడే : ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంగ్లేయుడైన బ్రౌన్.. తెలుగు భాషపై పట్టు సాధించి, డిక్షనరీ రచించారని కొనియాడారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.

వెటరన్ ఈత పోటీలకు ఎంపిక

యుగంధర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డి.యుగంధర్ జాతీయ వెటరన్ ఈత పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 9వ తేదీన గాంధీనగర్‌లోని సర్ విజ్జి వీఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో రాష్ట్ర ఆమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో 6వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల వెటరన్ ఈత పోటీలు నిర్వహించారు. 55-59 వయసు కేటగిరీలో యుగంధర్ తలపడి నాలుగు పసిడి పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌లో జరిగే జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. సోమవారం ఆయన్ని కళాశాలలో అధ్యాపకులు సన్మానించారు.

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), వి.సత్యవతి (అనకాపల్లి), డి.అన్నపూర్ణ (నెల్లూరు), పి.ధనశ్రీ (కృష్ణా), జి.అమరావతి (శ్రీకాకుళం), ఎం.శివాని (మన్యం), కె.కల్పన (ప్రకాశం), ఎస్.పద్మ (విశాఖ), ఎం.నాగమణి (అనంతపురం) ఎన్నికయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

చెట్ల కొమ్మలు వదిలేశారు

అజిత్‌సింగ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీ గీతా మందిరం సమీప రహదారిలో చెట్టు కొమ్మలు అడ్డుగా ఉన్నాయి. ఇటీవల మొంథా తుపాను సందర్భంగా నగర పాలక సంస్థ సిబ్బంది చెట్ల కొమ్మలు తొలగించారు. కానీ వాటిని ఇక్కడి నుంచి తరలించలేదు. రోజులు గడిచినా పట్టించుకున్న వారే కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ల ముందు కొమ్మలు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

కార్తీక మాసం మూడో సోమవారం శైవక్షేత్రాల్ని శివనామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. నాగులాపల్లిలో సాంబమూర్తి ఆలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఉత్తరాంధ్ర జనసేన నాయకుడు సతీష్ కుమార్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర తదితరులు పూజలు చేశారు. - న్యూస్‌టుడే, మునగపాక

నర్సీపట్నంలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి రథయాత్ర వైభవంగా సాగింది. కేరళ సంప్రదాయ వాయిద్యాలు, కాంతులీనే గొడుగులతో వందలాది మంది అయ్యప్ప భక్తులు ఊరేగింపుగా ముందుకు కదిలారు. అబీద్ కూడలిలోని ఆలయం నుంచి పోలీస్ స్టేషన్, ఐదురోడ్ల కూడలి మీదుగా ఆలయానికి చేరింది. - న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

అనకాపల్లి చినరాజుపేటలోని శ్రీచోడేశ్వర సాంబశివ దేవాలయంలో సోమవారం రాత్రి కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. భాగవతుల శిరీషా రాణి శిష్య బృందంలో బాల నృత్యకారులు తమ ప్రదర్శనలతో ఆహూతుల్ని అలరించారు. - న్యూస్‌టుడే, కొత్తూరు (అనకాపల్లి)

స్మార్ట్ కార్డు తీసుకున్నారా?

30 తర్వాత అవకాశం ఉండదిక!

పాయకరావుపేట, న్యూస్‌టుడే

రేషన్ దుకాణాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా కొత్తగా స్మార్ట్ కార్డులను మూడు నెలల కిందట అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటి పంపిణీ బాధ్యతను గ్రామ సచివాలయాల సిబ్బందికి, రేషన్ డీలర్లకు అప్పగించారు. మూడు నెలలు దాటుతున్నా.. ఇప్పటికీ వేల సంఖ్యలో కార్డులు ఉండిపోయాయి. వీటిని తీసుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రాలేదు. వలస వెళ్లిన వారు కార్డులు తీసుకోవడం ఇబ్బందిగా మారుతోంది.

- 24 మండలాలు
- 5,32,346 స్మార్ట్ కార్డులు
- 5,02,362 పంపిణీ
- 29,984 మిగిలినవి

● అనకాపల్లి మండల పరిధిలో అత్యధికంగా 4,220 మంది లబ్ధిదారులు కార్డులు తీసుకోలేదు. అచ్యుతాపురంలో 2,168, ఎలమంచిలిలో 1,740, చోడవరంలో 1,632, నర్సీపట్నంలో 1,466, పాయకరావుపేటలో 1,302, మాడుగులలో 1,228, రావికమతంలో 1,117, బుచ్చెయ్యపేటలో 1,112, పరవాడలో 1,092, రాంబిల్లిలో 1,073, కోటవురట్లలో 1,053, గొలుగొండలో 1,015, కశింకోటలో 1,004, నాతవరంలో 996, నక్కపల్లిలో 935, కె.కోటపాడులో 883, ఎస్.రాయవరంలో 813, రోలుగుంటలో 701, చీడికాడలో 655, దేవరాపల్లిలో 544, మునగపాకలో 443 మంది నేటికీ కార్డులు తీసుకోలేదు. కార్డుదారులు ఉన్నారా.. లేరా అని అధికారులు ఆరా తీస్తున్నారు.

● కార్డులు తీసుకోవాలంటే లబ్ధిదారుల్లో ఎవరైనా ఒకరు వచ్చి బయోమెట్రిక్ వేసి ఓటీపీ చెప్పాలి. తద్వారా బోగస్ కార్డులుంటే బయటపడుతుంది. పంపిణీ కాకుండా ఉండిపోయిన కార్డులను తహసీల్దారు కార్యాలయాల్లో అందజేయాలన్న ఆదేశాలు వచ్చాయి. నెలాఖరులోగా తీసుకోకుంటే వెనక్కు పంపేస్తామని పౌరసరఫరాల జిల్లా అధికారి మూర్తి చెప్పారు.

రైఫిల్ షూటింగ్‌లో రామారెడ్డికి స్వర్ణం

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో చోడవరం పట్టణానికి చెందిన నల్లమిల్లి సుందర రామారెడ్డి బంగారు పతకం సాధించాడు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో జరుగుతున్న ఈ పోటీల్లో సత్తా చాటాడు. స్థానిక లయన్స్ క్లబ్, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్, ఫోరం ఫర్ బెటర్ చోడవరం ప్రతినిధులు రామారెడ్డిని అభినందించారు.

రారండోయ్.. వేడుక చూసొద్దాం

రాంబిల్లి, న్యూస్‌టుడే

దిమిలి గ్రామంలో దల్లమాంబ, బురదమాంబ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండేళ్లకోసారి నిర్వహించే ఈ ఉత్సవాలు ఏటా కార్తిక మాసంలో జరుగుతాయి. దల్లమాంబ జాతర మంగళవారం జరగనుంది. నాలుగు వేలకుపైగా వెదురు కర్రలను సిద్ధం చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే పండగ సాయంత్రం వరకు సాగుతుంది. యువకులు, పెద్దవాళ్లు వెదురుకర్రలతో కొట్టుకోవడం ప్రత్యేక ఆకర్షణ. ఈ ఉత్సవాన్ని చూసేందుకు జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివస్తారు. పంటపొలాల్లో ఉన్న అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ పండగ మరుసటి రోజు బురదమాంబ జాతర నిర్వహిస్తారు. వేపకొమ్మలు పట్టుకుని బురదను పులుముతూ వయసుతో సంబంధం లేకుండా ఉత్సవంలో పాల్గొంటారు.

చెత్త గుట్టలిక మాయం!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

పురపాలక సంఘాల్లో కొన్నేళ్లుగా టన్నుల కొద్దీ పేరుకుపోయిన వ్యర్థాల గుట్టలు కనుమరుగు కానున్నాయి. నర్సీపట్నంలో దబ్బు కాలంలో నిల్వ ఉన్న 6,300 మెట్రిక్ టన్నుల చెత్తను సాంకేతిక విధానాలను అనుసరిస్తూ కరిగిస్తున్నారు. ప్రభుత్వం నియమించిన ఓ ప్రైవేట్ కంపెనీ ఈ పనులు చేస్తోంది. ప్రజారోగ్య శాఖ విభాగం ఈఈ దక్షిణామూర్తి, డీఈఈ మహేష్ పర్యవేక్షిస్తున్నారు.

✦ జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు మన వ్యర్థాల నిర్వహణ సంపూర్ణంగా జరగాలి. పోగయ్యే చెత్తను ఏ రోజుకారోజే తడి, పొడిగా వేరుచేసే సేంద్రియ ఎరువు తయారీ, పునర్వినియోగానికి పనికి వచ్చే వస్తువులను వేరు చేయాలి. 75 వేల జనాభా ఉన్న నర్సీపట్నంలో రోజుకు 16 మెట్రిక్ టన్నుల తడి, 14 మెట్రిక్ టన్నుల పొడిచెత్త పోగవుతోంది.

✦ పునర్వినియోగానికి పనికొచ్చే వస్తువులను యంత్రాల ద్వారా వేరు చేస్తున్నారు. పనికిరాని వ్యర్థాలను పొడిగా మార్చేసి లోతట్టు ప్రాంతాలను కప్పి పైన మట్టి వేసి చదును చేయనున్నారు. రెండు నెలల్లో చెత్త గుట్టను కరిగించేసి ఆ స్థలాన్ని పురపాలక సంఘానికి అప్పగించనున్నారు.

✦ బ్యాబయో ఎనర్జీ కంపెనీ ప్రతినిధులు రోజూ ఎనిమిది మెట్రిక్ టన్నుల తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మారుస్తున్నారు. 14 మెట్రిక్ టన్నుల నుంచి ప్లాస్టిక్, గాజు, తోలు తదితర వస్తువులను వేరు చేస్తున్నారు. రెండు రోజులకోసారి పది మెట్రిక్ టన్నుల వ్యర్థాలను విశాఖలోని విద్యుదుత్పత్తి కేంద్రానికి కాంపాక్టర్ ద్వారా మున్సిపాలిటీ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది తరలిస్తున్నారు.

✦ ఎలమంచిలిలో కొద్ది నెలల కిందట డంపింగ్ యార్డులో సుమారు 8,700 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తరుణి అసోసియేట్ కంపెనీ శాస్త్రీయ విధానంలో పూర్తిగా తొలగించింది. మరో యార్డులోని వేల టన్నుల వ్యర్థాలను తొలగించాల్సి ఉంది. ఎంత నిల్వ ఉందో అంచనా వేశాక తొలగించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టనున్నారు. నర్సీపట్నంలో పనులు పూర్తి కాగానే ఎలమంచిలిలో శ్రీకారం చుడతామని అక్కడి కమిషనర్ పేర్కొన్నారు.

చెత్తను వేరు చేసే యంత్రం

మరో కాంపాక్టర్‌కు ప్రతిపాదన... నర్సీపట్నం నుంచి రోజూ కాంపాక్టర్ ద్వారా కాపులుప్పాడలోని విద్యుదుత్పత్తి కేంద్రానికి పొడి చెత్త పంపిస్తున్నాం. బ్యాటరీలతో నడిచే కొత్త కాంపాక్టర్ కావాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ను కోరుతున్నాం. ప్రస్తుతం రెండు రోజులకోసారి తరలిస్తున్నాం. వరాహ నది ఒడ్డున డంపింగ్ యార్డు రక్షణ గోడ ఎత్తు పెంచేందుకు రూ.16 లక్షలు ఖర్చు చేయనున్నాం. టెండరు ఖరారైంది. త్వరలోనే పనులు చేపడతాం. - సురేంద్ర, మున్సిపల్ కమిషనర్, నర్సీపట్నం

జీలుగ బెల్లం రుచే వేరప్పా!

- ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి
- 50 యూనిట్ల ఏర్పాటుకు పచ్చజెండా

రంపచోడవరం, న్యూస్‌టుడే

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. జీలుగ కల్లు నుంచి బెల్లం, నీరా తయారీ, విక్రయాల ద్వారా ఆదాయం పొందేలా పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం (హెచ్‌ఆర్‌ఎస్) అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వీసీ వెంగయ్య కార్యాచరణ రూపొందించారు.

★ దసరా సందర్భంగా గత నెలలో విజయవాడలో జరిగిన ఎగ్జిబిషన్‌లో జీలుగ కల్లుతో బెల్లం, నీరా తయారు చేసే విధానంపై పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం స్టాల్ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ స్టాల్‌ను చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త వెంగయ్యను అమరావతిలోని తన కార్యాలయానికి రావాలని ఆహ్వానం పంపారు. జీలుగ కల్లుతో తయారు చేసిన బెల్లం, నీరాను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. వెంటనే ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించడంతో ఇటీవల నివేదించారు.

★ రంపచోడవరం డివిజన్‌లో పది లక్షల జీలుగ చెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఏజెన్సీ వ్యాప్తంగా 50 గ్రామాల్లో 50 మంది రైతులను గుర్తించి వారితో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు రూ. 50 వేల చొప్పున రూ. 25 లక్షలతో రైతులకు శిక్షణ, యూనిట్ల నిర్వహణకు అవసరం రూ.25 లక్షలు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదించగా ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.



రుచి చూస్తున్న సీఎం

★ పది లీటర్ల జీలుగ కల్లు నుంచి కేజీ బెల్లం తయారవుతుంది. కేజీ రూ. 400 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. లీటరు కల్లు విక్రయిస్తే రూ.30 మాత్రమే ఆదాయం వస్తుంది. కల్లుతో తయారు చేసిన 200 ఎంఎల్ నీరా బాటిల్‌ను రూ.30 చొప్పున విక్రయించవచ్చు. ఒక చెట్టు నుంచి రోజుకు 50 లీటర్ల కల్లు వస్తుంది. దీంతో ఐదు కేజీల బెల్లం తయారు చేయవచ్చు. విక్రయించడం ద్వారా రూ. రెండు వేల వరకు ఆదాయం వస్తుందని పందిరిమామిడి ఉద్యాన పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంగయ్య చెప్పారు.

అందొచ్చిన కొడుకు అందని లోకాలకు..

తనయుడికి తలకొరివి పెట్టిన తల్లి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అందొచ్చిన కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇతనిపైనే ఆధారపడి జీవిస్తున్న తల్లి పరిస్థితి దయనీయంగా మారింది. కన్నకొడుక్కి తల్లే తలకొరివి పెట్టాల్సి రావడం చూపరులను కలచివేసింది. ఎలమంచిలి భూలోకమాంబ ఉత్సవాల్లో జరిగిన దాడిలో నెట్టి శివ మృతి చెందడం ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. నాగేశ్వరరావు, కనకమ్మ దంపతులకు శివ, సంతోషి ఇద్దరు పిల్లలు. నాగేశ్వరరావు అనారోగ్యంతో రెండేళ్ల కిందట చనిపోయాడు. ఈ కుటుంబాన్ని శివ భుజాన వేసుకుని ఆటో నడుపుతూ తల్లిని, చెల్లిని పోషిస్తున్నాడు. ఇటీవల చెల్లికి వివాహం చేశాడు. ఇంతలోనే మృత్యువు కబళించింది. మిత్రులతో జాతరకు వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ఇంటిని నడిపించే కొడుకును కోల్పోయిన తల్లి బోరున విలపిస్తోంది. కేజీహెచ్ నుంచి సోమవారం రాత్రి మృతదేహం ఎలమంచిలి చేరుకుంది. కన్నతల్లే కొడుకుకు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. తల్లి వెంట చెల్లి ఉంది. తనను చూసుకునేందుకు ఎవరున్నారంటూ తల్లి బోరున విలపించింది.

మృతుడు శివ (పాత చిత్రం)

నలుగురి అరెస్టు...

భూలోకమాంబ అమ్మవారి జాతరలో జరిగిన దాడిలో గాయపడిన యువకుడు నెట్టి శివ (33) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సీఐ ధనుంజయరావు కథనం ప్రకారం.. ఎలమంచిలి రాంనగర్ సమీపంలో టిడ్కో కాలనీకి చెందిన శివ ఆటో డ్రైవర్. మిత్రులతో కలిసి గత నెల 25న భూలోకమాంబ జాతరకు వచ్చి రాత్రి పది గంటల సమయంలో తిరిగి వెళ్తుండగా శివ భుజం ఎదురుగా వస్తున్న నలుగురు యువకుల్లో ఒకరికి తగిలింది. మద్యం మత్తులో ఉన్న ఆ నలుగురు శివపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడ్ని మిత్రులు ఇంటికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని అనకాపల్లికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కి తరలించారు. తలకు బలమైన గాయం కావడంతో కేజీహెచ్ వైద్యులు 26వ తేదీన శస్త్రచికిత్స చేశారు. అప్పట్నుంచి చికిత్స పొందుతున్న శివ ఆదివారం మృతి చెందాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఎలమంచిలికి చెందిన వెదుళ్ల మోహన్, కశింకోట గురువులు, గున్నాబత్తుల విఘ్నేష్, కొత్తూరు రవితేజపై హత్య కేసు నమోదు చేసి సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు.

కొడుకు మృతితో విలపిస్తున్న కుటుంబసభ్యులు

గురుతర బాధ్యత మరవొద్దు?

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యార్థులకు దిశానిర్దేశం చేయాల్సిన సామాజిక బాధ్యతను కొంతమంది గురువులు విస్మరిస్తున్నారు. అవగాహన కల్పించాల్సిన వారే విద్యార్థుల జీవితాలతో ఆడుకోవాలని యత్నించడం విస్మయపరుస్తోంది. నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుడి వేధింపులు వెలుగులోకి రావడం, విద్యార్థి సంఘాల నాయకులు నిలదీయడంతో ఆ అధ్యాపకుడు రాజీనామా లేఖ వెళ్లిపోవడం తెలిసిందే. ఈ ఘటనపై శక్తి బృందాల సభ్యులు విద్యార్థినులతో మాట్లాడగా.. తమకూ వేధింపులు ఎదురయ్యాయని, ఎవరికీ చెప్పుకోలేకపోయామని కొందరు వెల్లడించారు.

« చదువుకునేందుకు విద్యాలయాలకు వచ్చే యువతులకు ఏదో ఒక రూపంలో వేధింపులు ఎదురవుతూనే ఉన్నాయి. కొందరు మౌనంగా భరిస్తున్నారు. మరికొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతున్నారు. మంచి స్పర్శ, చెడు స్పర్శపై ఎంతగా ప్రచారం చేస్తున్నా, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నా నయవంచకులను చట్టానికి అప్పగించేందుకు ధైర్యంగా ముందుకు రావడం లేదు.

« పట్టణ పోలీసులు పలువురు విద్యార్థినులు, ప్రిన్సిపల్, అధ్యాపకులతో మాట్లాడి వివరాలు నమోదు చేశారు. వేధింపుల ఘటన పోలీసుల దృష్టికి రాకుండా స్వీయ నిర్ణయంతో అతిథి అధ్యాపకుడి నుంచి రాజీనామా లేఖ ఎలా తీసుకుంటారని పోలీసులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు.

« ఈ ఏడాది జనవరిలో కృష్ణదేవిపేట పోలీసుస్టేషన్ పరిధిలోనూ ఓ యువతిని వ్యాయామోపాధ్యాయుడు వేధించినట్లు కేసు నమోదైంది. క్రీడల కోసం ఇతర ప్రాంతానికి తీసుకెళ్లి అనుచితంగా ప్రవర్తించినట్లు బాధిత విద్యార్థిని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

« తల్లిదండ్రులు ఎవరి పనులపై వారు వెళ్లిపోతున్నారు. పిల్లలు చదువులు ఎలా సాగుతున్నాయి. సమస్యలు ఎదుర్కొంటున్నారా అన్నది పట్టించుకోవడం లేదు.

« ఉన్నత పాఠశాలలు మొదలు డిగ్రీ కళాశాలల వరకు ప్రతి తరగతికి ఐదుగురితో శక్తి టీంలు ఉన్నాయి. చాలాచోట్ల ఇవి కాగితాలకే పరిమితమయ్యాయి. ఈ బృందాలు క్రియాశీలకంగా పని చేసేలా చూడాలి. ప్రతిచోటా ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేయాలి.

ధైర్యంగా ఫిర్యాదు చేయండి... ఎవరైనా వేధింపులకు పాల్పడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. డయల్ 100 / 112కి ఫోన్ చేసి సమాచారం ఇస్తే బాధితులకు రక్షణ కల్పిస్తాం. తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులకు/శక్తి బృందాలకు తెలియజేయాలి. చట్టాలు రక్షణ కల్పిస్తాయి.
- ఎల్.రేవతమ్మ, గ్రామీణ సీఐ

లక్ష్యంపై దృష్టిసారించండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: స్వామి వివేకానంద సూచనలను ఆదర్శంగా తీసుకుంటే ఉన్నత లక్ష్యాలపై దృష్టిసారించాలని కలెక్టర్ విజయకృష్ణన్ విద్యార్థులు, యువతకు సూచించారు. ఏఎంఏఎల్ కళాశాలలో సోమవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యోగా, ధ్యానం, వ్యాయామం, గ్రంథ పఠనం దిన చర్యలో భాగం చేసుకోవాలన్నారు. మీరు చేసే పనుల ద్వారా మీ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. సంకల్ప బలముంటే లక్ష్యం చేరుకోవడం కష్టమేమీ కాదన్నారు. కష్టపడి కాకుండా ఇష్టంగా చదివితే విజేతలుగా నిలుస్తారని చెప్పారు. చదువుతోపాటు వ్యాయామం, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలన్నారు. వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పించి యువజనోత్సవాలను ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జానపద నృత్యాలు, గీతాలు, కథా రచన, పెయింటింగ్, కవిత్వం, ఆవిష్కరణ రంగాల్లో పోటీలు జరిగాయి. ఎంపిక చేసిన 350 మంది విజేతలకు బహుమతులు, పతకాలు, ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువజన సర్వీసుల శాఖ జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి కవిత, డీఈవో అప్పారావునాయుడు, ఇంటర్ బోర్డు అధికారి వినోద్‌బాబు, పర్యవేక్షకుడు సుధాకర్, కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పీవీ రామారావు, ప్రిన్సిపల్ జయబాబు పాల్గొన్నారు.

విద్యార్థినుల థింసా నృత్య ప్రదర్శన

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), వి.సత్యవతి (అనకాపల్లి), డి.అన్నపూర్ణ (నెల్లూరు), పి.ధనశ్రీ (కృష్ణా), జి.అమరావతి (శ్రీకాకుళం), ఎం.శివాని (మన్యం), కె.కల్పన (ప్రకాశం), ఎస్.పద్మ (విశాఖ), ఎం.నాగమణి (అనంతపురం) ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు.

రమణకుమారి

వద్దన్నా వినరే..

తాండవలో గ్రావెల్ డంపింగ్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తాండవ నది ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. పోలవరం కాలువ తవ్వకాల్లో వచ్చిన గ్రావెల్ తీసుకొచ్చి నది ఒడ్డున గుట్టలుగా వేస్తున్నారు. అయిదేళ్ల క్రితం ఎడమ కాలువ తవ్వకంలో భాగంగా గ్రావెల్‌ను తీసుకొచ్చి పట్టణంలోని తాండవ చక్కెర కర్మాగారం సమీపంలోని భూమి ఆనకట్టకు కొద్దిదూరంలోనే నదిలో గ్రావెల్‌ను గుట్టలుగా వేశారు. దీంతో ఆనకట్ట ముందు భాగంలో నీటి నిల్వ సామర్థ్యం బాగా తగ్గింది. భూమి కాలువలోకి నీరు సకాలంలో చేరడం లేదు. నది వెడల్పు బాగా తగ్గిపోయింది. కొన్నేళ్ల నుంచి ఇదే సమస్య రైతులను వేధిస్తోంది. ఇటీవలే హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి రైతులు, జల వనరుల శాఖ అధికారులు తీసుకువెళ్లారు. దీనిపై ఆమె భూమి ఆనకట్ట వద్ద గ్రావెల్ తొలగించాలని, భవిష్యత్తులో ఇక్కడ గ్రావెల్ వేయవద్దని పోలవరం గుత్తేదారులకు ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఏమాత్రం మార్పు రాలేదు. తాజాగా కొన్ని రోజుల నుంచి కొండలను తవ్వగా వచ్చిన గ్రావెల్‌ను లారీలపై తీసుకొచ్చి ఇక్కడే వేస్తున్నారు. దీంతో నదిలో మరింత పూడిక పెరిగే అవకాశముందని అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. భూమి ఆనకట్ట ఎగువభాగం పూర్తిగా పూడికతో నిండిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీనిపై జల వనరుల శాఖ డీఈ ఎంవీ సురేష్‌కుమార్‌ను వివరణ కోరగా గ్రావెల్ నది ఒడ్డున వేయకుండా చూస్తామని పేర్కొన్నారు.

తాండవ నది ఒడ్డున వేస్తున్న గ్రావెల్

మారేడిపూడిలో ఆగని దందా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారేడిపూడిలో గ్రావెల్ దందాకు అడ్డుకట్ట పడలేదు. సర్వే నంబరు 353లోని గెడ్డ పోరంబోకు స్థలంలో ఉన్న గ్రావెల్‌ను కొద్దిరోజులుగా రాత్రివేళల్లో ఇష్టానుసారంగా యంత్రాలతో తవ్వేస్తున్నారు. కొంతమంది ముఠాగా ఏర్పడి చీకటిపడగానే యంత్రాలు, వాహనాలతో వాలిపోతున్నారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు గ్రావెల్ తవ్వేసి తరలించేస్తున్నారు. గ్రామస్థులు పలుమార్లు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. వీఆర్వోకు సమాచారం ఇస్తే చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో రాత్రి గస్తీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

యూరియా నిల్వల్లేక తోపులాట

మునగపాక, న్యూస్‌టుడే: పొట్ట దశలో ఉన్న వరి కోతకు రాకముందు యూరియా వేసేందుకు మునగపాక సచివాలయానికి సోమవారం వందలాది మంది రైతులు వచ్చారు. నిల్వలు తక్కువ ఉండటంతో వారంతా వ్యవసాయ సిబ్బందిని చుట్టుముట్టారు. ఈ దశలో తోపులాట చోటుచేసుకుంది. నెల రోజులుగా రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే.. ఈ నెల 8న 220 బస్తాల నిల్వలు వచ్చాయి. సోమవారం నుంచి సరఫరా చేస్తారన్న సమాచారంతో వారంతా ఉదయం ఏడు గంటలకే సచివాలయం వద్దకు వచ్చారు. ఈకేవైసీ చేయించుకుని గతంలో ఒక్క బస్తా కూడా తీసుకోని వారికే ఇప్పుడు ఇస్తామని వ్యవసాయ సిబ్బంది చెప్పడంతో రైతులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తూ తలుపులను నెట్టుకుంటూ లోపలకు వచ్చారు. ఆందోళనకు గురైన వ్యవసాయ సహాయకురాలు బల్లపైకెక్కి రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. రైతు సంఘాలు, కూటమి నాయకులు సముదాయించడంతో శాంతించారు. ఆ తర్వాత స్లిప్పులున్న వారిని క్యూలో రమ్మని యూరియా బస్తాలు పంపిణీ చేశారు.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా రైతులు

(c) eenadu

ఉత్సాహంగా కేక్ మిక్సింగ్

కార్యక్రమంలో దార్లిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సూర్యాబాగ్ వద్ద గల హోటల్ దార్లిన్‌లో సోమవారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఇందుకోసం 16 రకాల డ్రైఫ్రూట్స్, డ్రైనట్స్‌ను 250 కిలోల సిద్ధం చేసి వైన్‌తో మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా దార్లిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ మిక్సింగ్ చేసిన కేకును నెల రోజుల పాటు నిల్వ ఉంచి ప్లమ్ కేక్ తయారు చేస్తామన్నారు. తర్వాత హోటల్‌కు వచ్చే అతిథులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందిస్తామని పేర్కొన్నారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ డి.వి.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో జిల్లా జట్టు ఎంపిక

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర పోటీల్లో పాల్గొనే జిల్లా తైక్వాండో జట్టును ఎంపిక చేసినట్లు కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.మురళీకృష్ణ తెలిపారు. అనకాపల్లిలో సోమవారం ముందుగా ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అనకాపల్లి పట్టణ సీఐ సాయి కొండబాబు, లక్ష్మీనారాయణరావు, కాళీశ్వరరావు, కౌన్సిలర్ ఇసుకపట్ల బాలసు బ్రహ్మణం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, వీరిలో 90 మందిని ఎంపిక చేశామన్నారు. వీరందరికీ శిక్షణ ఇచ్చి ఈ నెల 14 నుంచి 16 వరకు కాకినాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలను అందజేశారు.

విజేతలతో అతిథులు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట జడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. బంగారు పతకాన్ని ఏ. దినష్ (హోదరం), రజత పతకాన్ని జయంత్ (అనకాపల్లి), కాంస్య పతకాలు చార్య ప్రతాప్ (విశాఖ)లకు అందజేస్తున్నామని ప్రకటించారు. అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం నాగభూషణం చెప్పారు. జి.శ్రీలవిష్ణువర్ధన్, ఎం.సూరిబాబు, ఆర్.సాత్విక ఇటీవల మాకవరపాలెంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. ఉపాధ్యాయులతో కలిసి సోమవారం వారిని అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

దిల్లీ పేలుళ్లతో పోలీసులు అప్రమత్తం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశాలతో సోమవారం రాత్రి అనకాపల్లిలోని జాతీయ రహదారిలో వాహన తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నంలోని సమ్మిట్ అవుతున్న నేపథ్యంలో ముమ్మర తనిఖీలు చేయాలని ఆదేశాలు రావడంతో అనకాపల్లి ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ సిబ్బందితో తనిఖీలు చేశారు. ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించారు.

అనకాపల్లిలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ

'పది' పరీక్ష ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు నవంబరు 13వ తేదీ నుంచి 25వ తేదీలోగా ఫీజు చెల్లించాలని డీఈఓ ఎన్.ప్రేమ కుమార్ తెలిపారు. నవంబరు 26 నుంచి డిసెంబర్ 3లోగా రూ.50 అపరాధ రుసుముతో, డిసెంబరు 10 వరకు రూ.200తో, డిసెంబరు 15 వరకు రూ.500 అపరాధ రుసుంతో చెల్లించవచ్చన్నారు. ఈ మేరకు అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సమాచారం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.ఎస్.నాయుడు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్.పార్థసారథి నాయుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్ హర్షం ప్రకటించారు. ఈయన తెదేపా లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల నిర్మాణం చేపడితే వసతులు కల్పిస్తాం

శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

నక్కపల్లి, న్యూస్‌టుడే: పేదలందరికీ గృహం పథకం కింద నీలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తే వసతులు కల్పిస్తామని కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. మూలపర్ర గ్రామస్థులకు కేటాయించిన పునరావాస కాలనీలో ఇళ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. పలువురికి పట్టాలు పంపిణీ చేసి స్థలాలను కేటాయించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నీరు, విద్యుత్తు సదుపాయం ఉచితంగా కల్పిస్తామన్నారు. మిగతా గ్రామాల వారిని త్వరగా తరలించేలా ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవో వీవీ రమణ, తహసీల్దారు నరసింహమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, పెదపూడి శంకరరావు, వైద్యుల రమణ, సూరకాసుల గోవిందు, గంటా నరసింగరావు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం డోర్ నెం.26-15-150,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792 / 2537782, మొబైల్ నెంబర్: 93245 17291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX - IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనముగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది: 28.11.2025 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీ చేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీతలు: (1) M/s.శ్రీజ మెటల్ శ్యాండ్ యల్‌యల్‌పి, 15-7-8, Balaji Castle, ఫ్లాట్ నెం.503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్ హాస్టల్ ఎదురు, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణ నగర్, విశాఖపట్నం-530002. (2) శ్రీ పిల్లా వెంకట రమణ బాబు (డిజిగ్నేటెడ్ పార్టనర్) తండ్రి: సూర్య జనార్ధనరావు, డి.నెం.15-12-34/1, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002. (3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు (డిజిగ్నేటెడ్ పార్టనర్) తండ్రి: లేటు పెదమట్టయ్య నాయుడు, డి.నెం.15-12-34/2, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002. (4) శ్రీ పిల్లా వీర శివ కిషోర్ (పార్టనర్) తండ్రి: పిల్లా సూర్య జనార్ధనరావు, డి.నెం.15-12-34/2, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002. (5) శ్రీమతి కర్రి లలితా శివజ్యోతి, భర్త: అప్పారావు (పార్టనర్), ఫ్లాట్ నెం.310, శోభా పావనీ అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ హాస్పిటల్ ఎదురు, విద్యానగర్, హైదరాబాద్-500044. (6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, (పార్టనర్), భర్త: జయకృష్ణ, డి.నెం.11-4-7/4, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్ట్ ఎదురు, వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం (పార్టనర్). హామీదారులు: (1) శ్రీమతి పిల్లా రామలక్ష్మి, భర్త: శ్రీ పిల్లా వెంకట రమణబాబు, డి.నెం.15-12-34/1, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (హామీదారు). (2) శ్రీ పిల్లా వెంకట రమణ బాబు, తండ్రి: సూర్య జనార్ధనరావు, డి.నెం.15-12-34/1, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి- 531002 (డిజిగ్నేటెడ్ పార్టనర్). (3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి: లేటు పెదమట్టయ్య నాయుడు, డి.నెం.15-12-34/2, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్). (4) శ్రీ పిల్లా వీర శివ కిషోర్, తండ్రి: పిల్లా సూర్య జనార్ధనరావు, డి.నెం.15-12-34/2, నిడమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్). (5) శ్రీమతి కర్రి లలితా శివజ్యోతి, భర్త: అప్పారావు, ఫ్లాట్ నెం.310, శోభా పావనీ అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ హాస్పిటల్ ఎదురు, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్టనర్). (6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త: జయకృష్ణ, డి.నెం.11-4-7/4, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్ట్ ఎదురు, వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం (పార్టనర్).
బకాయిమొత్తం: తేది.28.11.2025 నాటికి రూ.16,68,84,249.02 (అక్షరాల పదహారు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

విశాఖపట్నం జిల్లా, ఇప్పుడు అనకాపల్లి జిల్లా, గవరపాలెం, సాతకంపట్టు, 21వ వార్డు, డి.నెం.18-1-35, యస్.నెం.466 పార్ట్ నందు i) శ్రీ పిల్లా వెంకట రమణ బాబు మరియు ii) శ్రీమతి పిల్లా రామలక్ష్మిలకు ఉమ్మడిగా చెందిన 62.66 చ॥గ॥ విస్తీర్ణము నందు 4 అంతస్తులు కలిగిన ఆర్‌సిసి భవనము (జిఎఫ్+3 అంతస్తులు)కు సంబంధించిన యావదాస్తి. (రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.6288/2007, తేది.16.10.2007). ఆస్తికి హద్దులు: తూర్పు: పీలా నూకరాజు యొక్క ఇంటితో ఉమ్మడిగోడ; పడమర: రివాజీ గంత, ఉత్తరం: సాతకంపట్టు రోడ్డు, దక్షిణం: 5' వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: రూ.30,25,000/- ధరావత్తు సొమ్ము: రూ.3,02,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.31,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది: 06.11.2025, ప్రదేశము: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతేరాజు

బెల్లం ధరల్లో వృద్ధి

రకం	గత వారం	ఈ వారం
రంగులు	4,650	5,320
మధ్య	4,390	4,485
నాసి	3,630	4,200

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా రంగు, నాసి రకం బెల్లం ధరలు భారీగా పెరిగాయి. రంగుల రకం వంద కేజీలకు రూ.670, నాసి రకాలు రూ.570 ధరలు పెరిగాయి. మధ్య రకాలు సైతం రూ.95 ధర పెరిగింది.

తమలపాకు పండాలంటే..

న్యూస్‌టుడే, పాయకరావుపేట

మొంథా తుపాను దాటికి తమలపాకు తోటలకు నష్టం వాటిల్లింది. వర్షాలకు తోటల్లో నీరు చేరింది. ప్రస్తుతం చలిగాలులు వీచే సమయమిది. పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో వేలాది ఎకరాల్లో తమలపాకు సాగవుతోంది. తుపాను, అధిక వర్షాల నుంచి తోటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యానాధికారిణి సాయిప్రియ సూచిస్తున్నారు.

రంగు మారుతున్న ఆకులు

● తోటల్లో మడులు భూమికి కాస్త ఎత్తుగా ఉండేట్లు చూసుకోవాలి. తద్వారా నీరు నిల్వ ఉండకుండా ఉంటుంది. వర్షపు నీరు ఉంటే బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేయాలి. ఆకుమచ్చ, వేరుకుళ్లు నివారణకు బైటాక్స్ 3 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మొదళ్లలో బైటాక్స్ ద్రావణం పోసే తోటలకు మేలు జరుగుతుంది.

● వర్షపు నీరు తోటల్లో నిల్వ ఉంటే వేరు కుళ్లు తెగులు ఆశిస్తుంది. గాలులకు వేర్ల వ్యవస్థ దెబ్బతింటుంది. ఫంగస్ కారణంగా ఆకుల నాణ్యత దెబ్బతినే ఆస్కారముంది. ఆకులు పసుపు రంగులోకి మారతాయి. నల్లటి మచ్చలు వస్తాయి. వేరు కుళ్లుతో తమలపాకు పాదు పూర్తిగా ఎండిపోతుంది. ఆకుల సైజు తగ్గి మార్కెట్లో ధర పలకదు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కువగా ముదురు తోటలకు నష్టం వాటిల్లింది.

రబీలో ఆరుతడి పంటలు మేలు

న్యూస్‌టుడే, అనకాపల్లి

రబీలో వరికి బదులు తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు వేసుకోవడం మేలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు సూచిస్తున్నారు. బావులు, చెరువుల్లో నీరున్నా.. వరి పంట పొట్ట, పూత, గింజ దశలో సరిపోదన్నారు. ఎకరా విస్తీర్ణంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు నుంచి ఐదు ఎకరాల్లో ఆరుతడి పంటలు పండించవచ్చన్నారు.

★ తక్కువ వ్యవధిలో స్వల్ప పెట్టుబడితో అధిక రాబడి పొందేందుకు ఉత్తర కోస్తా జిల్లాల్లో వరికి బదులు మొక్కజొన్న, నువ్వులు, మినుము, పెసర, చోడి తదితర పంటలను సాగు చేయవచ్చు. మొక్కజొన్న, నువ్వులు జనవరి వరకు విత్తుకోవచ్చు. మిగిలిన పంటలు ఈ నెలాఖరులోగా వేసుకోవాలి.

★ మొక్కజొన్నలో డీహెచ్ఎం 103, 105, 107, 109, త్రిశూల రకాలు అనుకూలం. ఎకరాకు 2.5 నుంచి 3 టన్నుల వరకు దిగుబడి రావచ్చు. వేరుశనగలో టీఎంఈవీ-2, తిరుపతి, వేమన, కదిరి-3 అనువైన రకాలు. కేజీ విత్తనంలో 3 గ్రాముల థైరాం మందు కలిపి విత్తనశుద్ధి చేయాలి. నాటిన 21 రోజులకు ఒక తడి, పూత, ఊడలు దిగే దశ, గింజకట్టే దశలో నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ఎకరాకు 200 కేజీల జిప్సం పొడి నాటిన 30 నుంచి 50 రోజుల మధ్యలో మొక్కల మొదళ్లకు ఐదు సెంమీ. దగ్గరగా వేసి మట్టి ఎగదోయాలి.

★ నువ్వుల్లో రాజేశ్వరి, గౌరి, మాధవి, వైఎల్ఎం 11, 17, 21 రకాలు వేసుకోవచ్చు. పూత, కాయ కట్టే, గింజలు ఏర్పడే దశలో నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ఎకరాకు 250 నుంచి 350 కేజీల దిగుబడి రావచ్చు. మినుములో ఎల్‌బీజీ-17, 402, 611, 22, 648, 685 బుట్ట మినుములో ఎల్‌బీజీ-20 రకాలు బాగుంటాయి. మూడు నెలల్లో కోతకొస్తాయి.

★ పెసర 75 రోజులకు కోతకు వస్తుంది. ఎల్ఎం-2, పీయూయస్‌పి-105, పీడీఎం-54, ఎల్‌జీజీ-407, 410 అనుకూల రకాలు. చోడి వంద నుంచి 110 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రావచ్చు. రత్నగిరి, కల్యాణి, మారుతి రకాలను ఎంచుకోవచ్చు.

సుగంధ ద్రవ్యాల సాగులో సమస్యలా.. ఫోన్ చేయండి

ఈనాడు - మీతోడు

అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు వ్యవసాయాధారిత ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. ఆహార, వాణిజ్య పంటలతోపాటు ఉద్యాన, సుగంధ ద్రవ్య పంటలు సాగవుతున్నాయి. అనకాపల్లి జిల్లాలో అరటితోటలు సాగవుతున్నాయి. మన్యంలో పసుపు, అల్లం, మిరియాలు, పిప్పలి వంటి సుగంధ ద్రవ్య పంటలకు అత్యధిక వాతావరణం అనుకూలంగా ఉండటంతో గిరిజనులు సాగు విస్తీర్ణం పెరుగుతోంది. అకాల వర్షాలు, తీవ్ర వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ పంటలను పలు రకాల తెగుళ్లు ఆశిస్తున్నాయి. పసుపు, అల్లంలో దుంపకుళ్లు, మిరియాల్లో మొదలు కుళ్లు రైతులను నష్టపరుస్తున్నాయి. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడం, తెగుళ్ల నిర్ధారణలో అవగాహన లోపించడంతో దిగుబడులు తగ్గుతున్నాయి. వీటి సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, భారత సుగంధ ద్రవ్యాల బోర్డు ఉద్యాన శాఖల ద్వారా రైతులకు పలు రాయితీలు ఇస్తున్నాయి. సుగంధ ద్రవ్య పంటల సాగులో సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నివారణ చర్యలపై 'ఈనాడు - మీతోడు' మంగళవారం ఫోన్ ఇన్ నిర్వహిస్తోంది. చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి, శాస్త్రవేత్త బిందు సమాధానమిస్తారు. మరెందుకు ఆలస్యం. వెంటనే ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోండి. - న్యూస్‌టుడే, చింతపల్లి

తేది: 11.11.2025, మంగళవారం	
సమయం:	ఫోన్ నంబర్లు:
ఉదయం 11 నుంచి 12 గంటల వరకు	94926 78733 75694 56989

డిసెంబరు వరకు చోడి వేసుకోవచ్చు

రైతు ప్రశ్న - శాస్త్రవేత్త సలహా

? చోడి పంట ఇప్పుడు వేసుకోవచ్చా?
- పర్వారపు గోవింద, అచ్యుతాపురం

✓ డిసెంబరు వరకు నాట్లు వేసుకోవచ్చు. నారు పెంచితే ఎకరాకు రెండు కేజీలు, వెద జల్లే విధానంలో అయితే మూడు కేజీల విత్తనం అవసరం.

? రబీలో రెండు ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయాలనుకుంటున్నాను. ఏ రకం అనుకూలం.
- ఏటికొప్పాక నాయుడు, మునగపాక

✓ విజేత, కాటన్‌దొర సన్నాలు, పుష్యమి, శ్రీనత్య రకాలు అనుకూలం. ఇవన్నీ 110 నుంచి 120 రోజుల్లో కోతకు వస్తాయి. దిగుబడులు ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్లు రావొచ్చు.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వరరావు సమాధానాలు ఇచ్చారు. - న్యూస్‌టుడే, అనకాపల్లి

పరిష్కారం కాని వినతులపై సమీక్ష

వినతులు చదువుతున్న జేసీ జాహ్నవి, ప్రత్యేక ఉప కలెక్టర్ సుబ్బలక్ష్మి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జేసీ జాహ్నవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు భారీగా అర్జీదారులు తరలివచ్చారు. ఇన్‌ఛార్జి డీఆర్వో సుబ్బలక్ష్మితో కలిసి జేసీ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అర్జీల పరిష్కార స్థితిని ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. పరిష్కారం కాని అర్జీలపై సమీక్ష చేపట్టారు. చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. 1100 నంబరుకు ఫోన్ చేసి అర్జీల స్థితిగతులను తెలుసుకోవచ్చన్నారు. వివిధ సమస్యలపై 239 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూ 103, పంచాయతీరాజ్ 29, పోలీసు 15, సర్వే 16 అర్జీలు ఉన్నాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. కలెక్టరేట్‌లో సోమవారం సి.పి.బ్రౌన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

చట్టపరమైన చర్యలతో ఫిర్యాదుల పరిష్కారం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: చట్టపరమైన చర్యలతో ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశించారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 50 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ మోహనరావు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

ఇటుకల తయారీపై అవగాహన

మునగపాక, న్యూస్‌టుడే: చదువుతోపాటు సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఏయూ ఫ్యాకల్టీ బి.రమేష్‌బాబు విద్యార్థులకు సూచించారు. ఆర్కిటెక్ కోర్సులో శిక్షణ పొందుతున్న 48 మంది విద్యార్థులు సోమవారం మునగపాకలో బ్రిక్ ఇండస్ట్రీని సందర్శించారు. పాల్జీ బ్రిక్ తయారీ, వినియోగం, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు.

ఇటుక తయారీ పరిశ్రమలో విద్యార్థులు

సాంస్కృతిక పోటీల్లో ఉపాధ్యాయుడి ప్రతిభ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయులు సాంస్కృతిక పోటీల్లో సోమలింగపాలెం పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎలిశెట్టి రామారావు దేశభక్తి గేయాల విభాగంలో ప్రథమ, పద్యాలాపనలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. తెలుగుభాష గొప్పతనం నేటి తరానికి తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

బహుమతి అందుకుంటున్న రామారావు

AUTO

AUTO FINANCE

కార్ లోన్స్ 2014 నుండి ఏ ప్రైవేట్ & టాక్సీబోర్డ్ అయినా వేరే ఫైనాన్స్ నుండి టేకోవర్ కేవలం రెండు రోజులలో తక్కువ వడ్డీతో, వివరాలకు: 9059572277.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

EENADU eClassifieds

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకా, గడసాం విలేజ్‌లో 7.19 ఎకరాలు మామిడితోట ఎకరం 35 లక్షలకు అమ్మబడును. ✆ 9346304680.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం NH-16కి 400మీ॥లో భూమి & ఎర్రచందనం మొక్కలు రెండింటి మీద ఆదాయం సంపాదించుకొనే గొప్ప అవకాశం తక్కువ ధరలో. 8374373299.

TO LET

COMMERCIAL

GENERAL

Looking for a individual House of 2000 Sft around Yendada for a Play School of Educational Institution. ✆ 8143143750.

JOBS

Wanted Urgently STP Operator (Tech Skills) : 15K, Marketing Executive (comm. Skills reqd) : 10K. Contact: 79935 30802

WALK IN INTERVIEW ON TUESDAY & WEDNESDAY
A well estd. Org., successfully completed 2 decades and opened New Branches in Vizag. wanted the below candidates.
❖CHIEF MANAGERS
Qlf: Retd. / VRS - Banking / Insurance Sector. Monthly Package: 1.20 - 1.5 Lkhs (Negotiable)
❖BACKEND MANAGERS (Only Female)
Age: 30+, Any Degree with 1 year exp in and sector. Monthly Package: 50K to 80K (Negotiable)
Interviews on 11th & 12th Nov. 25
Cont: C. RAMAKRISHNA (DGM) SEETHAMMADHARA, VIZAG
9676811666

ఫ్యాబ్రికేటర్-1 & డ్రాయింగ్ ఫిట్టర్-1, 4-6 సం అనుభవం కలిగిన వారు కావలెను సంప్రదించండి ఫోన్: 9963198351, 9515917372

విశాఖపట్నం డిపోలో మెకానిక్స్‌గా పనిచేయుటకు ఐటిఐ చదివి 1,2 సం॥ అనుభవంగల అభ్యర్థులు కావలెను. 15000/- జీతం PF, ESI. ✆ 98480 78290.

శ్రీతిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. వర్క్ లొకేషన్: పాయకరావుపేట. Ph: 9100960677.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లాభాల పేరుతో సైబర్ మోసం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నచ్చిన వస్తువులపై పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాల వస్తాయని ఆశ చూపించి అనకాపల్లిలోని ఓ వ్యక్తి నుంచి రూ.2 లక్షల వరకు సైబర్ నేరగాళ్లు కాజేశారు. దీనికి సంబంధించి అనకాపల్లి పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ కథనం ప్రకారం.. చినబాబుకాలనీకి చెందిన మడికి శివకుమార్‌కు గత ఏడాది నవంబరులో వాట్సాప్‌లో లింక్ వచ్చింది. ఓపెన్ చేయగా గ్రూపులో 378 మంది ఉన్నారని ఇక్కడ ఉన్న వస్తువులపై పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో శివకుమార్ ఈ ఏడాది మార్చి 3 వరకు రూ. 2.58 లక్షల వరకు పెట్టుబడి నగదు పంపించాడు. తిరిగి రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీనిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జడ్పీటీసీ సభ్యుడి హత్య కేసులో మరొకరి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు హత్య కేసులో మరొకరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎం.కె.పట్నం శివారు ఛటర్జీపురంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న భూవివాదంలో గత నెల 20న నూకరాజు హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా పరారీలో ఉన్న మారా నూకరాజును సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్సై రామకృష్ణారావు చెప్పారు.

ఏటికొప్పాకలో అర్చకుడిపై యువకుల దాడి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఏటికొప్పాకలో ఆదివారం రాత్రి జరిగిన బండిమాంబ జాతరలో శివాలయం అర్చకుడు మణికంఠ సుబ్రమణ్యశర్మపై గ్రామానికి చెందిన కొందరు యువకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. జాతరకు వచ్చిన కొందరి తీరుపై ఆయన అభ్యంతరం చెప్పడంతో తాగి ఉన్న ఆ యువకులు శర్మపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇతనిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా ఆ యువకులు దారి కాసి మళ్లీ కొట్టారు. విషయం పోలీసులకు తెలియడంతో డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐ ధనుంజయరావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డీఎస్పీ తన వాహనంలో శర్మను ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. శివాలయంలో అర్చకుడిపై దాడికి నిరసనగా మంగళవారం ఏటికొప్పాకలోని అన్ని దేవాలయాలు మూసి నిరసన తెలియజేస్తామని అర్చకులు తెలిపారు. జాతరకు వచ్చిన వారు అర్చకులపై దాడికి పాల్పడటం అన్యాయమన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లాడిన తర్వాత ఆరు నెలల గర్భిణిగా ఉన్న భార్యను వదిలించుకోవడానికి ప్రయత్నిస్తున్న యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సీపట్నంలోని గంగాధర థియేటర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు (23) ప్రేమపేరుతో ఓ బాలిక (17)ను నమ్మించి పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం ఆమె ఆరు నెలల గర్భిణి. బాలిక ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, బాల్య వివాహం, పోక్సో కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ గోవిందరావు చెప్పారు.

తాగుతున్నాడని మందలించడంతో భర్త అదృశ్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గవరపాలెంలోని దిబ్బవీధికి చెందిన బి.నర్సింగరావు ఈనెల 5 నుంచి కనిపించడం లేదని భార్య సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పనికి వెళ్లకుండా మద్యం తాగుతున్నాడని మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పి.నూకరాజు తెలిపారు.

ఎంత పనిచేశావ్ శ్యామలా..

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వరకట్న వేధింపులకు తాళలేక ఏడాది తిరగక ముందే ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చోడవరం మండలం, గోవాడ పంచాయతీకి చెందిన వేపాడ దిలీప్ శివకుమార్‌తో గతేడాది డిసెంబరు 6న అచ్యుతాపురానికి చెందిన బి.విజయశ్యామల(25)కు వివాహమైంది. కట్నకానుకలు భారీగానే ఇచ్చారు. ఉద్యోగ రీత్యా గత కొన్ని నెలల నుంచి జీవీఎంసీ 91వ వార్డు రామకృష్ణనగర్‌లో వీరు ఉంటున్నారు. అయితే దిలీప్ గత కొద్ది నెలలుగా అదనపు కట్నం కోసం ఆమెను వేధిస్తున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్యామల భర్త లేని సమయం చూసి ఆదివారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పశ్చిమ ఏసీపీ పృథ్వీతేజ్, స్థానిక సీఐ లెంక సన్యాసినాయుడు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహం పక్కన ఆమె రాసిన ఆత్మహత్య లేఖతో పాటే చిన్నారి చిత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి ముఖంపై గాయాలు ఉన్నాయని.. తన కుమార్తెను చంపేసి ఆత్మహత్యగా అల్లుడు చిత్రీకరించాడని తల్లిదండ్రులు ఆరోపించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. 'ఎంత పనిచేశావ్ శ్యామలా..' అంటూ తల్లి రోజారమణి రోదిస్తున్న తీరు అందర్నీ కలిచివేసింది.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం గ్రామాలకు బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చోడిపల్లిలో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు పనుల కోసం సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్క్రీన్2: **బేడ్‌లాండ్స్,** పర్తిసాయి: **కృష్ణలీల,** షిర్డిసాయి: **గర్ల్ ఫ్రెండ్,** రామచంద్ర: **ప్రేమిస్తున్నా,** సత్య నారాయణ స్క్రీన్1: **జటాధర,** వెంకటేశ్వర: **ఆర్యన్,** **అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **జటాధర,** స్క్రీన్-2: **గర్ల్‌ఫ్రెండ్**

పెంట్‌హౌస్ తొలగింపు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను జీవీఎంసీ ప్రణాళికా విభాగం అధికారులు సోమవారం తొలగించారు. స్థానిక గాంధీనగరం, కుంచావారివీధిల్లో రెండు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. వీటిపై అనధికారికంగా పెంట్‌హౌస్‌ను నిర్మిస్తున్న విషయం తెలుసుకున్న ప్రణాళికా విభాగం అధికారి వరప్రసాద్ సిబ్బందితో వెళ్లి తొలగించారు.

తొలగింపు పనుల్లో సిబ్బంది

₹16.84 కోట్లతో ప్రతిపాదనలు

శ్రీరాంపురం వద్ద శిథిలావస్థకు చేరిన స్లూయిస్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట నియోజకవర్గంలో సాగునీటి రంగానికి జవజీవాలు తెచ్చేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల పరిధిలో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొంథా తుపాను ధాటికి నాలుగు మండలాల పరిధిలో పంట కాలువలు, స్లూయిస్‌లు కొంత మేర దెబ్బతిన్నాయి. ఎస్.రాయవరం మండలం సోముదేవుపల్లి, వమ్మవరం, పెద ఉప్పలం, నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు, సైతారుపేటల్లో చెరువులు, కర్రివానిపాలెం, పిట్లపాలెం తదితర తొమ్మిది చోట్ల సాగునీటి వనరులకు నష్టం వాటిల్లింది. వీటి మరమ్మతుకు రూ.31 లక్షలు వ్యయం అవుతుందని ప్రతిపాదనలు రూపొందించారు. దీంతోపాటు దీర్ఘకాలికంగా మరమ్మతులకు నోచుకోని చెరువులు, పోర్లుకట్టలు, స్లూయిస్‌లు, గ్రోయిన్లకు శాశ్వతంగా కొత్తరూపు తీసుకువచ్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కొత్తగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనిలోభాగంగా నాలుగు మండలాల్లోనూ 41 పనులు చేపట్టేందుకు రూ.16.84 కోట్లు నిధులు కావాల్సి ఉందని అంచనాలు రూపొందించారు. పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల మండలాల్లో పంట భూములకు తాండవ, వరహా నదులే ఆధారం. నదుల్లో వచ్చిన నీరు పంట భూములకు చేరడం లేదు.

నిధులు మంజూరైతే...: ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వచ్చి నిధులు మంజూరు చేస్తే తక్షణమే పనులు ప్రారంభిస్తాం. సాగునీటికి ఇబ్బందులు రాకుండా తాత్కాలికంగా ఏర్పాట్లు చేస్తున్నాం. – ఎం.వి.సురేష్‌కుమార్, డీఈ, జల వనరుల శాఖ

శునకాల బెడదకు త్వరలో చెక్!

అనకాపల్లి, న్యూస్‌టుడే

వీధికుక్కల వ్యవహారాన్ని అత్యున్నత న్యాయస్థానం సీరియస్‌గా తీసుకోవడంతో అనకాపల్లిలో ఎన్ని కుక్కలు ఉన్నాయనే లెక్కలు తీసే పనిలో జీవీఎంసీ అధికారులు నిమగ్నమయ్యారు. సచివాలయాల వారీగా లెక్కలు తేల్చాలని జోనల్ కమిషనర్ చక్రవర్తి పారిశుద్ధ్య విభాగం అధికారులకు సూచించారు. ఆసుపత్రులు, పాఠశాలలు, బస్సు స్టేషన్, రైల్వేస్టేషన్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్ని ఉన్నాయో లెక్కలు తీస్తున్నారు. పట్టణంలో రెండు వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిని ఏమి చేయాలనే అంశం నిర్ణయిం తీసుకోవచ్చని భావిస్తున్నారు.

మూడు రోజులకే మూత..: గతంలో ఇక్కడ కుక్కలను పట్టుకొని విశాఖ తీసుకువెళ్లి అక్కడ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసి తిరిగి ఇక్కడికి తీసుకువచ్చేవారు. కుక్కలకు ఆపరేషన్ చేసే సౌకర్యం విశాఖలోనే ఉండేది. దీంతో నెలకు ఒకసారి కూడా కుక్కలను పట్టుకొని తీసుకువెళ్లడం సాధ్యం అయ్యేది కాదు. ఇటీవల పట్టణంలో వీటి బెడద ఎక్కువగా ఉంది. వాటిని పట్టుకోవాలని పట్టణంలోని ఏదో ఒక ప్రాంతం నుంచి జోనల్ అధికారులకు ఫోన్లు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు సైతం కుక్కలను పట్టుకోవల్సిందిగా తరచూ అధికారులకు సూచిస్తున్నారు. ఇటీవల వేల్పులవీధిలో దాదాపు 12 మందిని కుక్క కాటు వేసింది. దీంతో ఇక్కడే కు.ని శస్త్ర చికిత్సలు చేయాలని జీవీఎంసీ అధికారులు నిర్ణయించారు. ఇంత కాలం నిరుపయోగంగా ఉన్న స్లాటర్ హౌస్‌ను సిద్ధం చేస్తున్నారు. వాస్తవానికి ఏడేళ్ల క్రితమే విశాఖ రహదారిలో మేకలు, గొర్రెలను వధించేందుకు దీనిని నిర్మించిన ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాలేదు. కుక్కలకు కు.ని ఆపరేషన్లు చేసేందుకు అనువుగా గత జూన్‌లో మార్పులు చేసి వినియోగంలోకి తెచ్చారు. రోజుకో ప్రాంతంలో కుక్కలను పట్టుకొని ఇక్కడకు తీసుకువచ్చి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. వీటి కోసం పది బోన్లు ఏర్పాటు చేశారు. విశాఖ నుంచి రెండు రోజులకు ఒకసారి ఆపరేషన్లు చేసే బృందం వస్తుందని అధికారులు తెలిపారు.

గవరపాలెంలో..

చర్యలు తీసుకుంటాం..: కుక్కలు ఎక్కువగా ఉన్నాయని తరచూ ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. కుక్కలకు కు.ని. శస్త్రచికిత్సలు చేయించేందుకు ఏర్పాట్లు చేశాం. ఇక్కడ వైద్యులు లేని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చాం. వారి సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి

శారదనది గట్టు బలోపేతం చేయండి

తహసీల్దార్‌కు సమస్య వివరిస్తున్న రైతులు

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట వద్ద శారదానది గట్టును పటిష్ఠం చేయాలని, అర్హులైన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. కశింకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రైతుల వినతులను ఉన్నతాధికారులకు సమర్పించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు సీహెచ్ తిరుమలరావు హామీ ఇచ్చారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, ఆర్‌ఐ రమేష్, ఏఓ స్వప్న పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చిన వినతులకు తక్షణమే పరిష్కరిస్తామని తహసీల్దారు మహేశ్వరరావు తెలిపారు. సోమవారం సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ-2 రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: సమస్యలపై వినతులు ఇచ్చేందుకు మండల కార్యాలయంలో కనీసం అర్జీ తీసుకొనేవారు లేరని సీపీఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, కాండ్రేగుల రాము తదితరులు ఈఓఆర్‌డీ సోమరాజును నిలదీశారు. అధికారులు గైర్హాజరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

అ వీ ఇ వీ

నేడు హోంమంత్రి పర్యటన

నక్కపల్లి, న్యూస్‌టుడే: హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం నక్కపల్లి మండలంలో పర్యటించనున్నారు. నల్లమట్టిపాలెంలో వరాహా ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి మధ్యాహ్నం 3 గంటలకు శంకుస్థాపన చేస్తారని మంత్రి పీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు.

డిప్యుటేషన్లు వేయొద్దు

కోటవురట్ల, న్యూస్‌టుడే: మండలంలో పనిచేస్తున్న సీఆర్పీలను వేరో ప్రాంతానికి డిప్యూటేషన్లు పంపవద్దని ఎంఈఓ రామారావును కోరారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం సీఆర్పీలు ఎంఈఓను కలిశారు. సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. తక్కువ వేతనాలతో పని చేస్తున్న తమను మరో మండలానికి డిప్యూటేషన్ వేయవద్దని కోరారు. సీఆర్పీలు సురేఖ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: చిన దొడ్డిగల్లు గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక అధికారి కలగా జనార్దన్ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం పాఠశాలలకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు వెల్లడించారు. ముగింపు రోజున బహుమతులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నునపర్తిలో సమస్యలపై ఆరా!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నునపర్తి ఎంపీటీసీ సభ్యుడు పల్లి వెంకటరావు తన పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. సామాజిక అంశాలపైనా అర్జీలను స్వీకరించి ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. ఆయన చేస్తున్న ప్రయత్నాన్ని అందరూ అభినందిస్తున్నారు.

త్వరలో భవన నిర్మాణం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి క్షత్రియ సేవా సమితికి త్వరలోనే భవనాన్ని నిర్మిస్తామని ఆ సంఘ అధ్యక్షుడు దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. అనకాపల్లిలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 21న వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యదర్శి కిశోర్‌రాజు, కోశాధికారి నీలావతి, ఉపాధ్యక్షులు భూపతిరాజు వర్మ, చేకూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల దత్తతపై అవగాహన తప్పనిసరి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పిల్లలను దత్తత తీసుకోవడంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ మేరీ సువార్త తెలిపారు. పట్టణంలోని జూనియర్ కళాశాలలో జాతీయ దత్తత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా బాలల రక్షణ అధికారి మనోహర్, శిశు గృహ మేనేజర్ పి.శ్రీదేవి పాల్గొన్నారు.

భాజపా నేత మృతికి సంతాపం

కశింకోట, న్యూస్‌టుడే: భాజపా మండల మాజీ అధ్యక్షులు కరక సత్యనారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, మండల అధ్యక్షులు అప్పికొండ అప్పారావు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

యూరియాకు రైతుల పాట్లు

రైతు సేవా కేంద్రం ముందు రైతులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: నెల రోజులు తరువాత యూరియా రైతుసేవా కేంద్రాలకు వచ్చింది. సోమలింగపాలెం, షేకిళ్లపాలెం, పులపర్తి రైతుసేవా కేంద్రాలకు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. వ్యవసాయాధికారి మోహనరావు మాట్లాడుతూ రైతులందరికీ యూరియా అందించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.

హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆర్టీసీలో ఉన్న అన్ని సదుపాయాలతో అందజేస్తున్న హెవీ వాహనాల డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి ప్రవీణ కోరారు. అనకాపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఎంపికైన 16 మందికి శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ధ్రువపత్రాన్ని, రవాణా శాఖ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేస్తామన్నారు. డిపో మేనేజర్ హనుమశ్రీ, సహాయ మేనేజర్ గౌరి, శిక్షణ కేంద్రం బాధ్యుడు బాపునాయుడు పాల్గొన్నారు.

శిక్షణ ప్రారంభోత్సవంలో డీపీటీఓ ప్రవీణ

ప్రతిభను గుర్తించడమే విజయ రహస్యం

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయ కుమార్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రతిభను గుర్తించడంలోనే విజయ రహస్యం దాగి ఉంటుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. 'రోలుగుంట సూరి' పేరుతో నిర్మించిన సినిమా గోడపత్రికను సోమవారం అచ్యుతాపురంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సినిమాను దర్శకుడు అనిల్‌కుమార్ పల్లా అద్భుతంగా తెరకెక్కించారని ఆయన అభినందించారు.

హరహర మహాదేవా!

ఎలమంచిలి శివాలయంలో పూజలు

గౌరీ పరమేశ్వరుల కల్యాణం

అనకాపల్లి, నెహ్రూచౌక్, కొత్తూరు, గ్రామీణం, కశింకోట, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం పురస్కరించుకుని శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పట్టణంలోని సిద్ధి లింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. కశింకోటలో త్రిపురాంతకస్వామి ఆలయంలో కె.కృత్తిక ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. హేమగిరి సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు చేశారు. గవరపాలెం గౌరీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది.

ఎలమంచిలి/ గ్రామీణం, అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో కొత్తపేట శివాలయం, వీరభద్రస్వామి ఆలయాల్లో మహిళలు దీపారాధన చేశారు. కొక్కిరాపల్లి, సోమలింగపాలెం శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. హరిపాలెంలో గౌరీ పరమేశ్వరులకు సారె ఊరేగింపు నిర్వహించారు. పంచదార్ల పుణ్యక్షేత్రంలో పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు బారులుదీరారు. వద్ద ధ్వజ స్తంభానికి భక్తులు దీపారాధనలు నిర్వహించి పూజలు చేశారు.

ఎస్.రాయవరం, కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. రాజుపేట, పాములవాకలో అన్న సమారాధన చేశారు. ఉపమాక, గొడిచర్ల, వేంపాడు, పాటిమీద తదితర ఆలయాల్లో ఉదయం నుంచి దర్శనాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. పెదఉప్పలం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

బ్రహ్మలింగేశ్వరస్వామి

గెడ్డపాలెం శివాలయంలో..

పుణ్యస్నానాలకు వరుసలో వస్తున్న భక్తులు

సిద్ధిలింగేశ్వర ఆలయంలో..

హేమగిరిపై సామూహిక వ్రతాలు

కొక్కిరాపల్లిలో..

హరిపాలెంలో అమ్మవారి సారె ఊరేగింపు

వైభవంగా శూలాల ఉత్సవం

మునగపాక, న్యూస్‌టుడే: సాంబమూర్తిదేవుని శూలాల మహోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. నాగులాపల్లిలో వందలాది మంది భక్తులు బుగ్గ, నాలుకకు శూలాలు ధరించి మొక్కులు తీర్చుకున్నారు. 350 మంది వరకు శూలాలు ధరించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. శరీరంపై వంద నుంచి 501 శూలాలు ధరించి దేవుని గుమ్మటం ఎదుట నృత్య ప్రదర్శనలు చేశారు. ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది తరలివచ్చారు. భక్తులతో వీధులన్నీ కిటకిటలాడాయి. గ్రామం అంతా భారీఎత్తున విద్యుత్తు అలంకరణ చేశారు. ప్రధాన కూడళ్లలో వేదికలు నెలకొల్పి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

శూలాలు ధరించిన మహిళాభక్తులు

కాపు కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా తెదేపా మండల శాఖ మాజీ అధ్యక్షుడు **పెదిరెడ్డి చిట్టిబాబు** నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన తెదేపా తుని నియోజకవర్గ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. చిట్టిబాబుకు హోంమంత్రి వంగలపూడి అనిత సహా పలువురు కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. పదవి కేటాయించినందుకు హోంమంత్రి వంగలపూడి అనితకు చిట్టిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

అనకాపల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర కాపు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లగా అనకాపల్లి మండలం కూండ్రం మాజీ సర్పంచి శానపతి స్వరూప, అచ్యుతాపురం మండలం చీమలాపల్లి మాజీ సర్పంచి **మామిడి శివఅప్పారావు** నియమితులయ్యారు.

అర్చకుడి కుటుంబానికి రూ.4 లక్షల సాయం

వినయ్‌శర్మకు నగదు అందజేస్తున్న గ్రామపెద్దలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం బుర్రేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వేపులపల్లి బుర్రేశ్వర శర్మ కుటుంబానికి గ్రామస్థులు రూ. 4 లక్షలు ఆర్థికసాయం అందించారు. బుర్రేశ్వర శర్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎస్.రాయవరంతో పరిసర గ్రామాల నుంచి నగదు సేకరించారు. ఈ మొత్తాన్ని సోమవారం ఉప ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ పులి సత్తిబాబు తదితరులు వినయ్‌శర్మకు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే జాతీయ రహదారి నుంచి గవరపాలెం వచ్చే రహదారిలో మురుగు నిలిచిపోతోంది. – **ఆడారి జగన్నాథరావు, అనకాపల్లి,** ✓: కాలువ పనులు చేపడతాం. – **కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, బర్మాకాలనీలో వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రివేళలో అంధకారంగా ఉంటోంది. – **ప్రవీణ్, అనకాపల్లి,** ✓: మరమ్మతులు చేపట్టి లైట్లు వెలిగిస్తాం. – **శివ బ్రహ్మాజీ, ఏఈ**

ఎలమంచిలి, న్యూస్‌టుడే ఎలమంచిలి పాత వీధిలో కాలువల్లో పూడికలు తీయకపోవడం వల్ల నీరు కిందికి ప్రవహించడంలేదు. దోమలు పెరిగిపోయాయి. – **వి.ప్రణీత, ఎలమంచిలి,** ✓: కాలువల్లో పూడిక తొలగించి శుభ్రం చేయిస్తాం. – **ప్రసాద రాజు, కమిషనర్**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే కొండకర్ల ఆవ వద్ద మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. – **సతీష్ చంద్ర, కొండకర్ల,** పంచాయతీ నిధులతో మరుగుదొడ్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం. – **నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి**

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

కూలిన పైకప్పు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తిమ్మరాజుపేటలో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఈ గ్రామానికి చెందిన శీరం పెదదేముడు ఇంటికి చెందిన సన్‌సైడ్ దీనికి కింద ఉన్న మరుగుదొడ్డిపై సోమవారం ఉదయం కూలిపోయింది. దీంతో మరుగుదొడ్డి మొత్తం కూలిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మునగపాక, న్యూస్‌టుడే: నాగులాపల్లి సమీపంలో జగన్నాథస్వామి ఇంద్రద్యుమ్న హాలు వద్ద సోమవారం మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న దివ్యాంగుడిని వెనుకగా వస్తున్న బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పి ఆయనకు ఎలాంటి గాయాలవ్వలేదు. గమనించిన ప్రయాణికులు డ్రైవరును నిలదీశారు. దీంతో ఈ రోడ్డులో పలు వాహనాలు నిలిచిపోయాయి.

పారదర్శకంగా ఖాతాల నిర్వహణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెదతీనార్లలో సోమవారం వెలుగు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. 'మన డబ్బు మన లెక్కలు' కార్యక్రమంలో భాగంగా దీన్ని చేపట్టారు. వెలుగు సిబ్బంది గ్రూపు సభ్యులకు యాప్ డౌన్ లోడ్ చేశారు. తద్వారా పొదుపు సంఘాల ఖాతాల నిర్వహణ పారదర్శకంగా ఉంటుందని ఎంపీటీసీ సభ్యుడు మేరుగు నాగేశ్వరరావు వెల్లడించారు. యాప్ ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలని కోరారు.

పెదతీనార్లలో ర్యాలీ

వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ రోడ్, అనకాపల్లి.
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బందికి 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
ముప్పన షాపింగ్ మాల్
మెయిన్ రోడ్, అనకాపల్లి.
సీనియర్ బ్రాంచ్ మేనేజర్

107వ వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UBI 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురం BM గారు, సిబ్బందికి శుభాకాంక్షలు
రాజాన రాజు
Ex ఉపసర్పంచ్ : చిప్పాడ, అచ్యుతాపురం మం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ M. SRAVAN KUMAR గారు బ్రాంచ్ మేనేజర్
సిలపరశెట్టి రాము
S/o చిన అప్పన్న
క్లాస్ IV కాంట్రాక్టర్, మునగపాక

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ M. SRAVAN KUMAR గారు బ్రాంచ్ మేనేజర్
P. దుర్గాప్రసాద్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ M. SRAVAN KUMAR గారు బ్రాంచ్ మేనేజర్
9949948762, 8985181106

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UBI - ఉడ్‌పేట శాఖ
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ మరియు సిబ్బందికి 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ ఆడారి గోవిందరావు గారు బ్రాంచ్ మేనేజర్
ధనలక్ష్మి పేపర్స్, అనకాపల్లి
Raw Material Supplies to Paper Mills

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆడారి గోవిందరావు గారు బ్రాంచ్ మేనేజర్
ప్రొప్రయిటర్: ఎన్. సుధాకర్
మోడరన్ బెంగుళూరు అయ్యంగార్ బేకరి
రాజా థియేటర్ ప్రక్కన, మెయిన్‌రోడ్, అనకాపల్లి

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

ప్రత్యేక శ్రద్ధతో సాధ్యమే

మాడుగుల గ్రామీణం: విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధపెడితే అనుకున్న రంగంలో రాణించగలుగుతారని మండల విద్యాశాఖ అధికారిణి దేముడమ్మ అన్నారు. మండలంలోని కింతలి జడ్పీ పాఠశాల నుంచి కొటారి లిఖిత ఢిల్లీలో నిర్వహించిన ఇండో రష్యన్ స్పేస్ కొలాబరేషన్ జాతీయస్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గ్రామపెద్దలు సోమవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచి, ఎంపీటీసీ సభ్యులు మైచర్ల భవాని, సన్యాసిరావు, సత్యంనాయుడు, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, సాయిరెడ్డి, కోన భీమేశ్వరరావు, పల్లా రాము పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక

రోలుగుంట, న్యూస్‌టుడే: సంయుక్త భారతి ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 17 వరకు భూటాన్‌లో జరగనున్న అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు రోలుగుంట జడ్పీ పాఠశాల ఉపాధ్యాయిని పీవీఎం నాగజ్యోతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు నర్సీపట్నంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు సోమవారం అభినందనలు తెలిపారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** డియస్ ఈరే బాహుబలి,ఆర్యన్ **ఆడి 2:** మాస్ జాతర, **ఆడి 3:** ది గర్ల్ ఫ్రెండ్ **ఆడి 4:** ప్రిడేటర్: బ్యాడ్ ల్యాండ్స్, జటాధార, **బంగార్రాజు:** మాస్ జాతర **రాజు:** ది గర్ల్ ఫ్రెండ్ **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: కె. ర్యాంప్ సాయిలక్ష్మి: బాహుబలి, పూర్ణ: జటాధర

ఉన్నది కూల్చారు.. కొత్తది మరిచారు

రోలుగుంట, న్యూస్‌టుడే: మెరుగైన వైద్యాన్ని అందిస్తామని ప్రకటనలు చేసిన గతపాలకులు క్షేత్రస్థాయిలో అమలు చేయలేక చేతులెత్తేశారు. దీనికి శరభవరంలోని ఆరోగ్య ఉప కేంద్ర భవనమే నిదర్శనం. రోలుగుంట పీహెచ్‌సీకి అనుబంధంగా మండల వ్యాప్తంగా పది ఉపకేంద్రాలున్నాయి. వీటిలో గిరిజన ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని గత పాలకులు ప్రగల్భాలు పలికి శరభవరంలో నిక్షేపంగా ఉండే భవనాన్ని కూల్చేశారు. కొత్తదాని నిర్మాణానికి సుమారు రూ. లక్షల్లో నిధులు కేటాయిస్తామని ప్రకటించి పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటికే బోలెడు బిల్లులు పెండింగులో ఉండిపోవడంతో పనులను మధ్యలోనే వదిలేసి చేతులెత్తేశారు.

పునాదుల స్థాయిలో వదిలేసిన నిర్మాణం

ఇదేం చెత్త నిర్వహణ..

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామాల్లో చెత్త సమస్యకు పరిష్కారం చూపడంతోపాటు పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి సంపద కేంద్రాలు ఏర్పాటు చేసింది. తదనంతర కాలంలో అధికారులు వీటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో లక్ష్యం నీరుగారింది. సేకరించిన చెత్తను తరలించాల్సిన వాహనాలు సైతం మూలకుచేరి తుప్పు పడుతున్నాయి.

★ ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో ఫలితం కనిపించడం లేదు. మాడుగుల నియోజకవర్గంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో చాలాచోట్ల సంపదకేంద్రాలు వినియోగంలో లేకపోవడంతోనే ఈ సమస్య తలెత్తింది.

రోడ్డు పక్కనే చెత్త

ఇదీ పరిస్థితి.. గ్రామాల్లో ప్రతిరోజు చెత్త సేకరణకు నియమించిన పంచాయతీ సిబ్బందితో పాటు, గ్రీన్ అంబాసిడర్లు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సి ఉంటుంది. దాన్ని ప్రత్యేక పద్ధతుల్లో వర్మీ కంపోస్టుగా మార్చి రైతులకు విక్రయించాలి. దీనివల్ల పంచాయతీకి కొంత మొత్తంలో ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం ఇలాంటిది ఎక్కడా కనిపించట్లేదు. ఈ సేవలు మళ్లీ ప్రారంభించి గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో పరిష్కరిస్తాం..

మండలంలో 29పంచాయతీలు, 28 సంపద కేంద్రాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన సమస్యను త్వరలో పరిష్కరిస్తాం. చెత్త సేకరణ ఎప్పటి కప్పుడు చేపడుతున్నాం. ఎరువులు తయారుచేసినా దాన్ని తీసుకోడానికి రైతులు ముందుకు రావట్లేదు. కొన్నిచోట్ల నిరుపయోగంగా ఉన్న మాటవాస్తవమే. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. – కొంకి అప్పారావు, ఎంపీడీఓ

కుస్తీ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులిద్దరు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనకాపల్లిలో ఇటీవల నిర్వహించిన జిల్లా పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో విజయవాడలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు షేక్ అబ్దుల్ రజాక్, సీహెచ్ కిరణ్‌లు 71 కిలోల విభాగంలో పోటీ పడ్డారు. వీరిద్దరు ద్వితీయ స్థానాల్లో గెలుపొంది రజతపతకాలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, పీఈటీ వినోద్ ప్రత్యేకంగా అభినందించారు.

విజేతలతో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, పీఈటీ వినోద్

పర్యావరణ సమతుల్యత పాటిద్దాం

బహుమతులను అందజేస్తున్న కరస్పాండెంట్ గోవిందు

చోడవరం, న్యూస్‌టుడే: సహజ వనరులు కాపాడుకుంటూ ప్రకృతి అందాలను పెంపొందించాలని చక్కటి చిత్రాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. సోమవారం పట్టణంలోని శ్రీవిజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ప్రకృతి అందాలు అంశంపై జరిగిన పోటీల్లో చిన్నారులు సత్తాచాటారు. పి. సువర్ణ, కె.చిన్నయి, ఎ.రేష్మ విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులు, ప్రశంసా పత్రాలను కళాశాల కరస్పాండెంట్ గోవిందు అందజేశారు. డైరెక్టర్లు రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు, న్యాయనిర్ణేతగా దామోదరం వ్యవహరించారు.

← చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

కల్వర్టు లేక నిత్యం కష్టాలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలోని పెదబొడ్డేపల్లి పదోవార్డులో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. వీధిలోకి వెళ్లే మార్గంలో మట్టికాలువ తవ్వేసి చిన్న కల్వర్టు కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాకపోకలు సాగించడానికి అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. మహిళలు నీరు తెచ్చుకొనేటప్పుడు జారిపడి గాయాలపాలవుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఏఈ రవి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కల్వర్టు నిర్మించాల్సిన ప్రదేశం

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొండనాయుడు

కొండనాయుడుని సత్కరిస్తున్న తెదేపా శ్రేణులు

రావికమతం, న్యూస్‌టుడే: రాష్ట్ర కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా రావికమతం మండలం టి.అర్జాపురానికి చెందిన రాజాన కొండనాయుడు నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం సోమవారం రాష్ట్రంలోని మరోపది కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను నియమించింది. తెదేపా కోటాలో చోడవరం నియోజకవర్గం నుంచి కొండనాయుడుకు కాపు కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. గతంలో ఆయన టి.అర్జాపురం గ్రామ సర్పంచిగా, మండల తెదేపా అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈయన భార్య రాజాన శ్రీవాణి జడ్పీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. రావికమతం పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఉప్పులూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, యువకులు అభినందనలు ఆయనకు తెలిపారు.

భూ కబ్జాపై చర్యలకు వినతి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో కబ్జాకు గురవుతున్న 80సెంట్లు ప్రభుత్వస్థలం విషయంలో తక్షణం చర్యలు తీసుకోవాలని నీలంపేటకు చెందిన తెదేపా అధ్యక్షుడు బోళెం వెంకునాయుడు తదితరులు ఇక్కడి సబ్‌కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. సోమవారం చేపట్టిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు 18 అర్జీలు వచ్చాయి. నాతవరం మండలంలోని చమ్మచింతలోని తన భూమి అభివృద్ధికి సొసైటీ ద్వారా మార్టిగేజ్‌లోన్ను ఇప్పించాల్సిందిగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకుడు నేతల నాగేశ్వరరావు కోరారు.

వినతులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టరేట్ ఇన్‌ఛార్జి ఏఓ సత్యనారాయణ

తెదేపా మండలశాఖ అధ్యక్షుడిగా మత్స్యరాజు

చోడవరం, న్యూస్‌టుడే: తెదేపా చోడవరం మండల శాఖ, గ్రామ శాఖలను పార్టీ ప్రకటించింది. మండల శాఖ అధ్యక్షుడుగా కనిశెట్టి సన్యాసిరావు(మత్స్యరాజు) నియమితులయ్యారు. గతంలో జడ్పీటీసీ సభ్యునిగా పనిచేశారు. భార్య, తండ్రి గ్రామ సర్పంచులుగా వ్యవహరించారు. ఉపాధ్యక్షుడిగా శిరిసోళ్ల చిన్నంనాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అట్టా రమణ, నిమ్మలకంటి జగదీష్ కుమార్, నిమ్మల బోర్రాయ్య, కార్యదర్శులుగా మజ్జి నాయుడు, దాడి లక్ష్మి, బోయిన అప్పారావు, కోశాధికారిగా నీలం శంకరరావులను నియమించారు.

సీపీబ్రౌన్ సేవలు ఎనలేనివి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలుగు విభాగం, చరిత్ర విభాగం సంయుక్తంగా రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సీవీఎస్ ఎస్ శాస్త్రి మాట్లాడుతూ తెలుగుభాషకు బ్రౌన్ చేసిన సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపన్యాసకులు, విద్యార్థులు

కార్మికులకు ఆరోగ్య వస్తువులు ఇవ్వండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే : గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్యం పనులు చేసే కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని సీఐటీయూ నేత ఈరెల్లి చిరంజీవి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయం ఎదుట సోమవారం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై చిరంజీవి చర్చించారు. సబ్బులు, నూనె కూడా అందించడం మానేశారన్నారు. జీతాలు పెంచడంతో ఇతర భత్యాలు అందించాలని డిమాండ్ చేసి ఎంపీడీఓ ఛాయాసుధకు వినతిపత్రం అందించారు. కార్మికుల యూనియన్ నాయకులు కృష్ణ, కిట్టయ్య, నూకరాజు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

వైభవంగా సామూహిక వ్రతాలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం చీడిపల్లి పంచాయతీ నీలంపేటలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భగవాన్ సత్యసాయి శతవర్ష జయంతి సందర్భంగా సత్యసాయి దత్తత గ్రామమైన నీలంపేటలో రామాలయం ప్రాంగణంలో సత్యసాయి సత్యనారాయణ సామూహిక వ్రతాలను ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త జక్కన సూర్యనారాయణ వ్రతాన్ని జరిపించారు. పూర్వ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు భక్తులకు సత్యసాయి తపోవచనం పుస్తకాలను వితరణ చేశారు. సంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు, సీహెచ్.వి.రవిశంకర్, సుధాకర్ మౌళి, బొడ్డు లోవరాజు, చిటికెల సూర్యనారాయణ, లెక్కల గౌరీశంకర్, కురచా లక్ష్మణనాయుడు, చీడిపల్లి సర్పంచి కశిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తజనం

పార్టీ నాయకుల ప్రమాణ స్వీకారం నేడు

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గం పార్టీ బాధ్యతలు చేపట్టిన రథసారధుల ప్రమాణ స్వీకారం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చెప్పారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలో కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయ పరిసరాల్లో ప్రమాణ స్వీకారం సభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు ఎడ్లబళ్ల పోటీలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వేములపూడి వేమాలమ్మ పండగని పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం ఉత్తరాంధ్ర ఎడ్ల బండ్ల పోటీలు ఏర్పాటయ్యాయి. రాత్రి మహిళల తీన్ మార్, డాన్స్ ప్రోగ్రాంలు, 'ముద్దుల కూతురు' సాంఘిక నాటకం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. సోమవారం రాత్రి పెద్ద జాగారం ఘనంగా జరిగింది.

యాప్‌తో లావాదేవీలు సుగమం

నాతవరం, న్యూస్‌టుడే: స్వయం సంఘాలకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు రాజాన సూర్యచంద్ర పేర్కొన్నారు. సోమవారం చెర్లోపాలెంలో నిర్వహించిన మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ సభ్యులు బ్యాంకులతో సక్రమ లావాదేవీలు చేసుకునేలా ప్రభుత్వం యాప్‌ను వినియోగంలోకి తెచ్చిందన్నారు. వెలుగు సీసీ తల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా శ్రీనివాసరావుకు పూర్తి బాధ్యతలు

గొలుగొండ, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి మండల పరిషత్తు అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. జడ్పీ సీఈఓ నుంచి ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి. సోమవారం ఆయనకు వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక ప్రతినిధులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి అందరితో కలిసి సమన్వయంతో పనిచేసేందుకు కృషి చేస్తానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కార్తిక దీప కాంతుల్లో శివాలయాలు

బ్రహ్మలింగేశ్వరస్వామికి అర్చకుల అభిషేకం

కె.కోటపాడు, దేవరాపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మూడో సోమవారం సందర్భంగా శివాలయాలు కిటకిటలాడాయి. చౌడువాడ, గొండుపాలెం, మేడిచర్ల, కె.కోటపాడు, చంద్రయ్యపేట, ఆర్లి, ఎ.కోడూరు, ఆనందపురం, లంకవానిపాలెం ఆలయాల్లో తెల్లవారు 3 నుంచి రాత్రి వరకు భక్తులు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్ ఆర్లి స్వయంభూలింగేశ్వరుని దర్శించుకుని అన్న సమారాధనలో పాల్గొన్నారు.

చోడవరం పట్టణం, బుచ్చెయ్యపేట : చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి దేవాలయం భక్తులతో రద్దీగా మారింది. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి గౌరీపార్వతులను దర్శించుకున్నారు. బంగారుమెట్ట, వడ్డాది, విజయరామరాజుపేట, దిబ్బిడి, రాజాం, సీతయ్యపేట గ్రామాల్లో శివాలయాలకు అధికసంఖ్యలో భక్తులు పోటెత్తారు.

మాడుగుల గ్రామీణం, నర్సీపట్నం అర్బన్ రోలుగుంట : మాడుగుల లోబీమలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బలిఘట్టంలోని పురాతన బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి అభిషేకాలు నిర్వహించారు. నిండుగొండ గ్రామ మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కాశీవిశ్వేశ్వర మృత్యుంజయ ఆలయంతోపాటు నిండుగొండ మల్లికార్జున స్వామి ఆలయం, బుచ్చెంపేటలోని మినీకైలాసగిరి కొండలు దీపాల అలకరణ కనులపండువగా జరిగింది.

ఉమామహేశ్వరీ దేవిని దర్శించుకుంటున్న భక్తులు

చౌడువాడ శివాలయం వద్ద ఆకట్టుకున్న దీపారాధన

బాధిత కుటుంబానికి చేయూత

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోటలోని స్నేహాంజలి ఆర్గనైజేషన్ ద్వారా రైలుప్రమాద బాధితుడికి రూ.10వేల ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు. రోలుగుంట మండలం కంచుగుమ్మల గ్రామానికి చెందిన రావాడ లోవరాజు ఇటీవల రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కాకినాడలో దాదాపు వారం రోజులు వైద్యం చేయించాక మెరుగైన వైద్యంకోసం కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో సోమవారం రూ.10వేల ఆర్థికసాయాన్ని సంస్థ ప్రతినిధులు గాంధీ, పూడి నల్లయ్య, కె.శివ అందజేశారు.

ఉచితంగా తీర్థయాత్రకు..

దేవరాపల్లి, న్యూస్‌టుడే : కార్తికమాసంలో పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలన్న ఎం.అలమండలోని కొంత మంది పేద మహిళా భక్తులకు ఉచితబస్సు సౌకర్యాన్ని అదే గ్రామానికి చెందిన పోతల నాయుడు దంపతులు సమకూర్చారు. శ్రీశైలం తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకునే విధంగా 3రోజులు పాటు ఈ తీర్థయాత్ర సాగించే విధంగా రెండు బస్సుల్ని సమకూర్చారు. యాత్రను నాయుడు దంపతులతో పాటు సర్పంచి దాడి జగన్ సోమవారం ఉదయం ప్రారంభించారు.

అటవీ అమరవీరులకు ఘననివాళి

కృష్ణదేవిపేట: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరవీరులకు సోమవారం అటవీ ఉన్నతాధికారులు, దిగువస్థాయి సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అటవీ అమరవీరులు సంస్మరణ దినోత్సవం పురష్కరించుకుని కృష్ణదవిపేట అటవీ రేంజ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అడవులు పరిరక్షణలో భాగంగా విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ సునీల్‌కుమార్ ముఖ్యఅధితిగా హాజరై నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ అధికారి శ్రీనివాస్, డి.ఆర్.ఓ సత్యనారాయణ, గొలుగొండ, కృష్ణదేవిపేట సెక్షన్ల అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అమరులైన అటవీశాఖ అమర వీరులకు చోడవరం కార్యాలయంలో నివాళులర్పించారు. అమరులైన 24 మంది ఉద్యోగులను గుర్తుచేసుకొని వారికి సెల్యూట్ చేశారు. వారి సేవలను అటవీ అధికారి వర్మ ప్రశంసించారు.

కృష్ణదేవిపేటలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

23న కృష్ణారాయుడిపేట కల్వర్టు శంకుస్థాపన

దేవరాపల్లి, న్యూస్‌టుడే : కుంగిన కృష్ణారాయుడిపేట కల్వర్టు నిర్మాణానికి ఈ నెల 23న శంకుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లలో జీవీఎంసీ కమిషనర్, మేయర్ నిమగ్నమవడంతో శంకుస్థాపన కార్యక్రమం కాస్త ఆలస్యమవుతుందన్నారు. మండలంలోని బోయిలకింతాడలో దుర్గాదేవి ఆలయంలో జరిగిన పూజ, అన్నసమారాధన కార్యక్రమం సోమవారం జరిగింది. తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు తదితరులు హాజరయ్యారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కొమార బాబూరావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి డి.డి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పీవీజీ కుమార్ తదితరులు

149 మద్యం సీసాల పట్టివేత

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండలం గొంపలో అనధికారిక మద్యం విక్రయాలపై స్పెషల్ బ్రాంచి పోలీసులు సోమవారం సాయంత్రం దాడులు చేసి 149 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి విక్రయిస్తున్న పాన్ షాప్ నిర్వాహకుడిపై రావికమతం పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు సీఐ బాల సూర్యారావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రావికమతం, న్యూస్‌టుడే:రావికమతం-కింతలి మార్గంలో పారమ్మ చెరువు దగ్గర కొండగెడ్డపై కట్టిన కల్వర్టుకు భారీ రంధ్రం పడింది. మరమ్మతులు చేపట్టాలి. –కె. వరహాలరావు, చినపాచిల ✓: మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. – సాయి శ్రీనివాస్, ఆర్.అండ్.బి. జెఈ, వి.మాడుగుల.

కె.కోటపాడు, న్యూస్‌టుడే:కె.కోటపాడు నుంచి కొత్తవలస రోడ్డులో పాతవలస సమీపంలో ఉన్న వాగుపై కాజ్‌వే నిర్మించాలి. – మణికంఠ, ప్రయాణికుడు, చౌడువాడ ✓: ఇక్కడ మదుము నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.– శ్రీనివాసరావు, ఏఈ, రో.భ.శా, కె.కోటపాడు

పరిసరాలు పరిశుభ్రం

స్పందనకు వందనం

మాకవరపాలెం : పొగతో ఉక్కిరిబిక్కిరి అనే శీర్షికతో ఆదివారం ఈనాడు దినపత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. గ్రామ వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ప్రైవేటు కార్మికులతో తొలగించి శుభ్రం చేశారు. చెత్తను పారిశుద్ధ్య బండిలో మాత్రమే వేయాలని పంచాయతీ కార్యదర్శి బాలదొర కోరారు.

దాహం తీరింది..

కె.కోటపాడు : చౌడువాడ ఇందిరమ్మ కాలనీ వాసులకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న వైనాన్ని వివరిస్తూ ఈనెల 10న 'ఆగని దాహం కేకలు' అనే శీర్షికన ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ స్పందించారు. వేరే పథకం సంప్ నుంచి కాలనీ వాసులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

గర్భిణులకు ఉచితంగా పోషకాహారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలోని గర్భిణులకు సత్యసాయి భక్తులు సోమవారం ఉచితంగా పోషకాహారాన్ని అందజేశారు. మొత్తం 75 మందికి సమితి ప్రతినిధులు ఆదినారాయణ, దేవి ప్రియకుమారి దంపతులు వీటిని పంపిణీ చేశారు. స్థానిక సత్యసాయి మందిరంలో సాయిబాబా శతవర్ష వేడుకల్లో భాగంగా వేద పండితులు రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఇందులో ప్రతినిధులు సాయిరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేస్తున్న భక్తుడు

బోర్డులైనా ఏర్పాటు చేయండి

చోడవరం: గుంతలుపడిన రహదారులపై ప్రమాదాన్ని తెలిపేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలంటూ ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో రహదారులను మెరుగుపరచాలని చేపట్టిన దీక్షలు సోమవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆప్ సమన్వయకర్త కొణతాల హరినాథ్, అల్లూరి జిల్లా సమన్వయకర్త ఎస్.గంగరాజు, వేగి మహాలక్ష్మీనాయుడు, కొండమ్మ, కొర్ర ఈశ్వరి దీక్షలో చేరారు.

అందెశ్రీ ఆదర్శనీయుడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: డాక్టర్ అందెశ్రీ సోమవారం హైదరాబాద్‌లో కనుమూసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నన్నయ యూనివర్సిటీ మాజీఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు నివాళులర్పించి, ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గతంలో విశ్వవిద్యాలయంలో వర్క్‌షాప్‌కు అందెశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, అధ్యాపకుల్లో స్ఫూర్తి నింపారని అన్నారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 మాస్ జాతర

స్క్రీన్-2 ది గర్ల్‌ఫ్రెండ్

నిత్యావసరాల వితరణ

పిట్టవానిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అండిబోయిన రాజు కుటుంబానికి స్థానిక నాయకుడు బట్టు పైడిరెడ్డి తన సొంత నిధులు వెచ్చించి నిత్యావసరాలను పంపిణీ చేశారు. బియ్యం, నూనె, పప్పులు తదితర వస్తువులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పలరెడ్డి, తాతారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పట్టినారాయణపురంలో పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ సమీపంలోని కాలువ శుభ్రతకు నోచుకోలేదు. -రామారావు ✓: సిబ్బందితో కాలువ శుభ్రం చేయిస్తాం. - ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: అమృతపురం టీసీ కాలనీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. -జి.అప్పలనాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్‌డీ, సబ్బవరం

?: సబ్బవరం బుడగ జంగాల కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి.దేముడు బాబు ✓: చెత్త తొలగింపు చర్యలు చేపడతాం. - వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గ్రామంలో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. వాహన దారులను వెంబడిస్తున్నాయి. - గోపి ✓: నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

ప్రహరీ నిర్మించక.. ఆక్రమణలు ఆగక

❑ పాఠశాల ప్రాంగణాల్లో పెరుగుతున్న అనధికార నిర్మాణాలు ❑ పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: పాఠశాలల ప్రాంగణాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. చుట్టూ ప్రహరీలు నిర్మించకపోవడంతో ఆక్రమణలకు గురవుతున్నాయి. చిన్నారుల చదువుకు, క్రీడలకు అనుకూలంగా అప్పట్లో భారీ స్థలాల్లో పాఠశాలలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం భూముల ధరలకు రెక్కలు రావడంతో ఆయా పాఠశాలలకు చుట్టుపక్కల వారు తమ స్థలాల్లో పాఠశాల ప్రాంగణాలను కలిపేసుకుంటున్నారు. కొందరు రాజకీయ పలుకుబడితో పాఠశాల స్థలాల్లో ఇళ్లను సైతం నిర్మించేస్తున్నారు. పాఠశాలల స్థలాలను కాపాడేందుకు ప్రత్యేక సర్వే చేయించి ప్రహరీ నిర్మాణానికి విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

■ **పలు పాఠశాలల పరిస్థితి..:** చీమలాపల్లి మండల పరిషత్ పాఠశాలకు 30 ఏళ్ల క్రితం సర్వే నెంబర్ 50లో సుమారు 80 సెంట్ల నుంచి ఎకరా స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. పాఠశాల భవనం ఒక్కటే ఉంది.. చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడంతో ఆక్రమణలకు గురి కాలేదు. రానురాను భూములకు ధరలు పెరగడంతో పాఠశాల స్థలంలో కొందరు పాకలు, రేకుల షెడ్లు వేసుకున్నారు. గతంలో ఈ పాఠశాలకు ప్రహరీ నిర్మించేందుకు పలువురు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. కానీ ప్రహరీ నిర్మాణానికి మాత్రం నోచుకోలేదు. దీంతో చాలా వరకు పాఠశాల స్థలం ఆక్రమణకు గురైంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తే సమస్య ఇంకా తీవ్రమై పాఠశాల ప్రాంగణం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అప్పన్నపాలెం, గంగిరెడ్డికాలనీ పాఠశాలల పరిస్థితి ఇలాగే ఉంది. పుల్లెస్తేయిలో ప్రహరీలు లేకపోవడంతో స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్వే చేసి పాఠశాల ప్రాంగణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

చీమలాపల్లి పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన పాకలు

■ **పరిశీలించి చర్యలు తీసుకుంటాం:** పరిశీలించి ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. విద్యాశాఖ, జీవీఎంసీ, జిల్లాపరిషత్ అధికారులతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుని ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తాం. చీమలాపల్లి పాఠశాల ప్రహరీ నిర్మాణంలో ఎక్కడ జాప్యం జరిగిందో విచారణ చేపడతాం. ప్రహరీ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటాం. - పంచకర్ల రమేశ్‌బాబు, పెందుర్తి ఎమ్మెల్యే

బాలికలకు ఎమ్మెల్యే అభినందన

ప్రదర్శనలో పాల్గొన్న బాలికలతో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా జీవీఎంసీ 77వ వార్డు అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం వద్ద సంప్రదాయ భరతనాట్యం, పలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి సుమారు 50మందికి పైగా బాలికలు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో చేసిన భరతనాట్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బాలికలను అభినందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, నాయకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

అర్జీలను స్వీకరిస్తున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని అధికారులతో కలిసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫార్మా కాలుష్యం, రెవెన్యూ, రోడ్లు, ఉపాధి హామీ తదితర సమస్యలపై 20 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, నాయకులు కన్నూరు వెంకటరమణ, వియ్యపు చిన్నా, అధికారులు పాల్గొన్నారు.

చీమలాపల్లిలో పరిశుభ్రతపై అవగాహన

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలాపల్లి కాలనీల్లో ఆదిత్య కళాశాల విద్యార్థులు సోమవారం పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి చెత్త వాహనాల్లో తరలించారు. అనంతరం ఆయా కాలనీల్లోని నివాసితులకు అపరిశుభ్రంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి గణపతిరావు, కూటమి నాయకులు ఎర్రిబాబు, ప్రకాశ్, రాపర్తి కిశోర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మొగలిపురంలో.. : సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి గండి అరుణ, కూటమి నేతలు తమరాన బంగారునాయుడు, సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి రజని, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

చెత్తను తొలగిస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జోనల్ కార్యాలయం వెనుక సూర్యచంద్రనగర్ కాలనీలో ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్ శంకర్రావు సోమవారం పర్యటించారు. ఈ మేరకు స్థానిక సమస్యలను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గాలికి పడిపోయిన భారీ వృక్షాన్ని తొలగించి దాని స్థానంలో కొండవాలు ప్రాంత ప్రజలు వాహనాలను నిలుపుదల చేసుకొనేలా పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. కాలువల అడుగు భాగాలు పూర్తిగా పాడైపోయి పునాదుల లోపలికి నీరు వెళ్లిపోతుందని.. కల్వర్టులు ఎత్తు లేకపోవడంతో చెత్త పేరుకుపోయి కాలువలను దాటి చెత్త, మురుగు పొంగిపొర్లుతుందని తెలిపారు. ఈ మేరకు ఆయన స్పందిస్తూ కాలనీలోని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

నిర్మాణాన్ని అడ్డుకోవద్దంటూ వ్యక్తి హల్‌చల్

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే : ప్రహ్లాదపురంలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు వచ్చిన పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, అధికారుల ముందు నిర్మాణదారుడు బ్లేడుతో హల్‌చల్ చేశాడు. నిర్మాణ పనులను అడ్డుకోవద్దంటూ చేతిపై కోసుకొని భయాందోళన సృష్టించాడు. దీంతో సిబ్బంది, అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలుసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిర్మాణదారుడి నుంచి వివరాలు సేకరించారు. గతంలో రేకుల షెడ్డు ఉండేదని.. అది పాడైపోవడంతో శాశ్వత ఇల్లు నిర్మించుకునేందుకు జీవీఎంసీ అనుమతి కోరినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇంటి ప్లానింగ్‌కు కొంత సొమ్ము చెల్లించినట్లు పోలీసులకు తెలిపారు. సాంకేతిక సమస్య కారణంగా అనుమతుల్లో జాప్యం ఏర్పడిందన్నారు. దీంతో అప్పుచేసి తెచ్చుకున్న నిర్మాణ సామగ్రి పాడైపోతుందని.. అందుకే పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కొంత మంది కావాలనే తనపై తప్పుగా ఫిర్యాదు చేయడంతో జీవీఎంసీ అధికారులు నిర్మాణాన్ని తొలగించేందుకు సిద్ధపడ్డారని వాపోయారు. అనుమతులు వచ్చేంత వరకు నిర్మాణ పనులు కొనసాగించవద్దని నిర్మాణదారుడుకి పోలీసులు సూచించారు.

వివాదం జరుగుతున్న ప్రాంతంలో పోలీసులు, జీవీఎంసీ అధికారులు

అందెశ్రీ మరణం తీరనిలోటు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీగా పేరొందిన అందె ఎల్లయ్య మృతి సమాజానికి తీరని లోటని జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు పేర్కొన్నారు. అందెశ్రీ మృతి నేపథ్యంలో ఆయనతో ఉన్న పరిచయాన్ని నారాయణరావు స్మరించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్ల నియామకం

ఈనాడు-విశాఖపట్నం: పలు కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందులో విశాఖ జిల్లాకు చెందిన పలువురికి అవకాశం దక్కింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో నీలపు విజయానందరెడ్డి (భాజపా), ముగడ రాజారావు (తెదేపా); ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి/ కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలెప్‌మెంట్ బోర్డులో పొట్నూరి అప్పారావు (భాజపా), కోరాడ శ్రీనివాసరావు(తెదేపా), తంగుడు సంతోష్‌కుమార్ (తెదేపా); దాసరి వెల్ఫేర్ అండ్ డెవలెప్‌మెంట్ సొసైటీలో పడాల రామకృష్ణ (తెదేపా); ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్‌లో గాడు అప్పలనాయుడు (తెదేపా), గాడు సన్యాసినాయుడు(తెదేపా) అప్పికొండ అనంతకుమార్ (జనసేన), డి.రమణ (తెదేపా), ఎస్.సత్యవరప్రసాద్; ఉప్పర/సగర కార్పొరేషన్‌కు గంటా సత్యనారాయణ (భాజపా), గుర్రం నూకరాజు (తెదేపా) నియమితులయ్యారు.

ఆలయ సముదాయానికి బల్లల పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలోని శ్రీరామలింగేశ్వర స్వామి, రామాలయం, సాయిబాబా ఆలయాల సముదాయానికి సబ్బవరం శ్రీ దుర్గా స్టీల్, అల్యూమినియం వర్క్స్‌కు చెందిన సంద్రాన అప్పారావు, బలిరెడ్డి అప్పారావు సోదరులు రూ.12వేల విలువ చేసే మూడు స్టీల్ బల్లలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బర్ల రమణ, దంగేటి ప్రకాశ్, కోరాడ శ్రీనివాసరావు, గెడ్డ కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు బల్లలు అందిస్తున్న దాతలు

ఐఐపీఈలో గృహ ప్రవేశం

కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, డైరెక్టర్ శాలివాన్

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలిలో నిర్మించిన ఐఐపీఈలో (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో ఎనర్జీ) సోమవారం గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ శాలివాన్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో రిజిస్ట్రార్ రాంపాల్ ద్వివేది దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ ఐఐపీఈ ఇంజినీర్ శివకుమార్, కేపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పునీత్‌కుమార్, జనరల్ మేనేజర్ రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలో ఉపాధ్యాయుడి ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: పల్నాడు బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాల్లో పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాపర్తి ప్రసాద్ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు. ముఖాభినయం అంశంపై రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

జ్ఞాపిక అందుకుంటున్న ఉపాధ్యాయుడు రాపర్తి ప్రసాద్

21 నుంచి మార్గశిర మాసోత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెంలోని తన కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈనెల 21 నుంచి డిసెంబరు 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీల్లో గురువారాలు వచ్చాయని, ఆయా రోజుల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఈఓ శోభారాణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో కొత్తగా ఎలాంటి పద్ధతులు ప్రవేశపెట్టవద్దని, స్థానికులు, భక్తుల మనోభావాలకు తగ్గట్టు పాత సంప్రదాయాలను మాత్రమే కొనసాగించి ఈ వేడుకలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈఈ సీహెచ్.వి.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, డీఈఈ హరిరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ నరసింహనాయుడు పొన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తినగర్‌లో..

నరవలోని స్వయంభూదేవాలయంలో..

సబ్బవరం రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

లింగాలతిరుగుడులో..

దేవీపురం దక్షవాటిలో..

పార్వతీ సమేత.. హరహర మహాదేవ

పెందుర్తి, వేపగుంట, సబ్బవరం, పరవాడ న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడవ వారాన్ని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గంలోని శివ క్షేత్రాలు భక్తజన కోలాహలంగా మారాయి. అర్చకులు విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. పలు దేవాలయాల్లో అన్న సమారాధనలు ఘనంగా జరిగాయి. ★ జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రుద్రాభిషేకాలు, పూజలు చేశారు. ★ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కేదారేశ్వర స్వామికి విశేష పంచామృతాభిషేకం జరిగింది. ★ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని స్వయంభూ లింగాల మల్లికార్జున స్వామి దేవాలయంలో వేకువజాము నుంచే మహిళలు ఆలయ ప్రాంగణంలో పూజలు మొదలుపెట్టారు. ★ పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలోని స్వయంభూమల్లీశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన జరిగింది. పినగాడి చోడేశ్వర స్వామి, దువ్వపాలెం భీమేశ్వర స్వామి, పాత పెందుర్తి శివాలయాల్లో పూజలు ఘనంగా జరిగాయి.

తాడి గ్రామంలో...

వేపగుంటలో... శివాలయం మెట్టపై ఉన్న ముత్యమాంబ ఆలయంలో, ప్రహ్లాదపురం, వెంకటసాయినగర్, కృష్ణానగర్, పురుషోత్తపురం, కృష్ణరాయపురం, చీమలాపల్లి, చింతలగ్రహారం, నరవ పరిసర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. నరవ ఉమానాగలింగేశ్వరస్వామి స్వయంభూదేవాలయంలో ఆలయ కార్యనిర్వాహకులు గండ్రెడ్డి మహాలక్ష్మీనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

సబ్బవరం మండలంలో.... దేవీపురంలో స్పటికలింగానికి భక్తులు స్వహస్తాలతో పూజలు చేసుకున్నారు. దక్షవాటిలో పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించారు. పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో అన్న సంతర్పణ జరిగింది. లింగాలతిరుగుడు సోమలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పరవాడలో.. పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామిని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పరవాడ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద జరిగిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి ప్రారంభించారు. తాడి ఉమానీలకంఠేశ్వరస్వామి, స్వయంభూవరం స్వయంభూలింగేశ్వరస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి, భరణికం సోమేశ్వరస్వామి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.

అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం వద్ద భోజనాలు వడ్డిసున్న ఎమ్మెల్యే పంచకర్ల

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

కృష్ణానగర్ ఆలయంలో..

శానాతివానిపాలెంలో..

పరవాడలోని మల్లికార్జునస్వామి

దేశపాత్రునిపాలెంలో..

స్వయంభూవరంలో..

అయ్యప్ప స్వామి నిత్య పారాయణ పుస్తకావిష్కరణ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌లోని శ్రీపూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం 'శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి' నిత్య పారాయణ పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి రచించిన ఈ గ్రంథాన్ని తొలుత విశాఖ విమానాశ్రయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సుజాతనగర్‌లోని ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. అయ్యప్ప దీక్షాపరులు మండల దీక్షలో నిత్య పారాయణంకు ఉపయోగపడేలా రూపొందించిన ఈ పుస్తకాన్ని రచించిన చంద్రశేఖర్‌రెడ్డిని అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 97వ వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు, 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, పైలా ఆదిమోహన్ రెడ్డి, శబరిమల మేల్‌శాంతి రేజ్‌కుమార్ నంబూద్రి, ఉత్తరాంధ్ర శబరిమల మేల్‌శాంతి ప్రవీణ్ నంబూద్రి, భక్తులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ చేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తదితరులు

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో పూజలందుకున్న అయ్యప్పస్వామి

పూజలో పాల్గొన్న దీక్షధారులు

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో విశేష పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో సోమవారం రాత్రి విశేష పూజలు జరిగాయి. గురుస్వామి రాముస్వామి ఆధ్వర్యంలో ఆలయంలోని పీఠంలో మణికంఠుడికి విశేష ఆరాధనలు చేశారు. శోడషోపచార పూజలు చేసి అష్టోత్తర శతనామార్చన జరిపారు. దీక్షధారులు శరణుఘోషతో అయ్యప్పను కీర్తించారు. భజనలు చేసి, విశేష హారతులిచ్చారు. పూజల అనంతరం భక్తులకు అల్పాహారం వితరణ జరిగింది.

13వ వర్ధంతి

దివికేగిన పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉంటాయి. శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ కిల్లి చినదేముడు గారు
జననం: 01-07-1959 మరణం: 11-11-2012

భార్య: వరలక్ష్మి

కుమారులు / కోడళ్లు
నిదేష్ కుమార్ MDS, Associate Professor, Pediatric Dentistry — మాధవి
మురళికృష్ణ Ph.D. Professor Maharaja College — సాయి
హరికృష్ణ, Masters UK — -

కుమార్తె: యూన్ని అల్లుడు: రాము మనుమడు: లవిత్ కార్తికేయ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గార్కి మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ APPALARAJU ROUTU గారు
సీనియర్ మేనేజర్
UBI, దేశపాత్రునిపాలెం
పరవాడ (మం)
మేఘన ఫ్యాబ్రికేషన్ వర్క్స్
పరవాడ
Ph: 9492986717
ప్రొ: వి. శ్రీను

స్టేడియం పునర్నిర్మాణ పనుల్లో జాప్యంపై ఆగ్రహం

పనులను పరిశీలిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విశాఖ వేదికగా గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు జరగడమే కాకుండా ఎంతో మంది క్రీడాకారులు విశాఖ నగరానికి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అందుకే ఈ స్టేడియాన్ని సుమారు రూ. 10కోట్లతో నవీకరిస్తున్నట్లు చెప్పారు. అయితే పనులు నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేడియాన్ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్ గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
అనంతపురం
మంగళవారం నవంబరు 11, 2025 5

కైలాసవాస.. కరుణించవయ్యా

తాడిపత్రి, న్యూస్‌టుడే: పెన్నానది ఒడ్డున వెలిసిన బుగ్గరామలింగేశ్వరుడి ఆలయానికి కార్తిక మాస మూడో సోమవారం భక్తులు పోటెత్తారు. అర్చకులు స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారిని విశేషంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. రాత్రి స్వామివారి సన్నిధిని కైలాసంగా తీర్చిదిద్ది భక్తులకు నేత్రానందాన్ని పంచారు. మహిళా భక్తులు ఆలయ ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లు నియమిస్తూ.. ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా వెంకటనారాయణ (రాప్తాడు), మైనార్టీ కమిషన్ డైరెక్టర్‌గా షఫీవుల్లా (హిందూపురం), కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా నారపరెడ్డి (పుట్టపర్తి), దాసరి సంక్షేమం, అభివృద్ధి సొసైటీ డైరెక్టర్‌గా ఆనందకృష్ణ (మడకశిర), సగర/ఉప్పర సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఆనందరాజు (రాయదుర్గం), మణిప్రియ (హిందూపురం) నియమించారు. కూటమి ప్రభుత్వానికి ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలకు పాతరేసి..

ఈనాడు, అనంతపురం: ధనార్జనే ధ్యేయంగా జిల్లాలోని పలు క్వారీల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పేలుడు పదార్థమైన అమ్మోనియం నైట్రేట్‌ను అత్యంత ప్రమాదకర రీతిలో అక్రమ రవాణా చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా రసాయనాన్ని ఎక్కడికక్కడ నిల్వ ఉంచుతున్నారు. చౌకగా క్వారీల్లో పేలుళ్లు చేపట్టడానికి నిర్వాహకులు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా హైదరాబాద్ నుంచి జాతీయ రహదారిపై టన్నుల కొద్దీ అమ్మోనియం నైట్రేట్‌ను బొలేరో వాహనాల్లో తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో ఏమాత్రం ప్రమాదం జరిగినా ప్రాణనష్టం సంభవిస్తుంది. పామిడి మండలంలోని ఓ కంకర క్రషర్‌లో నిల్వ ఉంచిన 5 టన్నుల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. బాధ్యులను అదుపులోకి తీసుకుని విచారించగా జిల్లాలోని చాలా క్వారీలకు అక్కడి నుంచే పేలుడు పదార్థాన్ని సరఫరా చేస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

➠ అమ్మోనియం నైట్రేట్ అక్రమ రవాణా ➠ క్వారీల్లో పేలుళ్లకు వినియోగం

ప్రమాదాలకు తెరతీసి!

తమిళనాడు కంపెనీ పేరుతో..

పట్టుబడిన అమ్మోనియం నైట్రేట్

★ అమ్మోనియం నైట్రేట్‌ను వినియోగించాలంటే ముందుగా పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నుంచి అనుమతులు తీసుకోవాలి. లైసెన్సు ఉన్న వాళ్లు మాత్రమే విక్రయించాలి. అనుమతులు ఉన్న తమిళనాడు కంపెనీ పేరుతో అమ్మోనియం నైట్రేట్‌ను కొనుగోలు చేసి జిల్లాలో నిల్వ చేస్తున్నారు. ఇందుకుగాను సదరు కంపెనీకి పెద్దమొత్తంలో కమీషన్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

★ తాడిపత్రికి చెందిన ఓ క్వారీ నిర్వాహకుడు తెలంగాణ నుంచి అమ్మోనియం నైట్రేట్‌ను తీసుకొస్తున్నారు. పామిడిలో నిల్వ చేసి రాత్రి వేళల్లో ఇతర క్వారీలకు సరఫరా చేస్తున్నారు.

★ లైసెన్సు ఉండి అనుభవం ఉన్న వ్యక్తుల ఆధ్వర్యంలో కంట్రోల్ బ్లాస్టింగ్ చేయాల్సి ఉంటుంది. కొందరు క్వారీల నిర్వాహకులు వంద అడుగుల వరకు రంధ్రాలు చేయించి.. అందులో అమ్మోనియం నైట్రేట్‌ను నింపి పేలుళ్లకు పాల్పడుతున్నారు. దీనివల్ల చుట్టుపక్కల భూమి కంపించడంతో పాటు వాయు కాలుష్యానికి దారి తీస్తోందని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆంక్షలు ఉన్నా..

సాధారణంగా అమ్మోనియం నైట్రేట్‌ను ఎరువుల తయారీలో ఉపయోగిస్తారు. అలాగే మైనింగ్, భవన నిర్మాణ రంగాల్లో పేలుళ్ల కోసం వాడతారు. కొనుగోలు, రవాణా, వినియోగంపై కఠిన ఆంక్షలున్నాయి. తయారీకి పలు అనుమతులు కావాలి. జనావాసాల్లో నిల్వ చేయకూడదు. ఇతర రసాయనాలతో కలిస్తే చాలా ప్రమాదకరం. జిల్లాలోని పామిడి, వజ్రకరూరు, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లోని పలు కంకర క్వారీల్లో పేలుళ్ల కోసం భారీగా ఉపయోగిస్తున్నారు.

నగర శివారులోని బళ్లారి రోడ్డులో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

దిల్లీ పేలుడుతో అనంతలో అప్రమత్తం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: దిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన భారీ పేలుడు నేపథ్యంలో జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. దీంతో పోలీసు, ఇంటెలిజెన్స్ శాఖలు అప్రమత్తమయ్యాయి. ప్రధాన పట్టణాల్లోని జాతీయ, ఇతర ప్రధాన రహదారులపై పోలీసులు తనిఖీలు చేశారు. అనుమానాస్పద వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. అపరిచిత వ్యక్తులపై నిఘా పెట్టారు. తనిఖీలు మంగళవారం సైతం కొనసాగనున్నాయి. ముఖ్యంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ధర్మవరం ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్న ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది.

అందుబాటులో ఆంత్రాక్స్ టీకాలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల్లో ఆంత్రాక్స్ వ్యాధి పట్ల ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్థకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమచంద్, పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ రవిబాబు కాపర్లకు సూచించారు. కూడేరు, బొమ్మనహాళ్, ఆత్మకూరు, విడపనకల్లు, తాడిపత్రి మండలాల్లో అనుమానంతో గొర్రెలు, మేకల రక్త నమూనాలు సేకరించి, విజయవాడ ల్యాబ్‌కు పంపామన్నారు. రక్తం గడ్డలు కట్టకుండా ఆకస్మికంగా గొర్రెలు, మేకలు మృతి చెందితే పశువైద్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 35,470 డోసులు ఆంత్రాక్స్ టీకాలు జీవాలకు వేశామన్నారు. వ్యాధి సోకిన పశువైద్యాధికారులకు తెలియజేస్తే 5 కిలో మీటర్ల పరిధిలో ఉన్న జీవాలకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 1.60 లక్షల డోసులు తెప్పించి సిద్ధంగా ఉంచామన్నారు.

ఆలయ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

కుందుర్పి, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ, ఆలయాలకు సంబంధించిన స్థలాలు ఏవైనా అనుమతులు, తీర్మానాలు లేకుండా చదును చేసినా.. ఆక్రమించినా కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ ఓబులేశు హెచ్చరించారు. 'వైకాపా నాయకుడి దుశ్చర్య' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తహసీల్దార్ క్షేత్రస్థాయికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. చదునుకు సంబంధించిన పంచాయతీ తీర్మానం ఉంటే ప్రతులు అందజేయాలని కార్యదర్శి యల్లక్కను ఆదేశించగా.. అనుమతులు లేవని సమాధానం ఇచ్చారు. దీంతో అక్కడే ఉన్న వైకాపా నాయకులు కలుగజేసుకుకోగా.. తహసీల్దారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై సమగ్ర నివేదికను కలెక్టర్‌కు పంపి.. తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈక్రమంలో ఓ వైకాపా నాయకుడు 'న్యూస్‌టుడే' విలేకరిపై దురుసుగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న కొందరు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా ఆయన తీరు మారలేదు.

ఆసుపత్రులు.. కొన్ని గంటలే సేవలు!

➤ ఓపీ చూసుకొని వెళ్తున్న వైద్యులు ➤ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిస్థితి

న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

హమాలీకాలనీలో ఉదయం 10.40 కు వైద్యురాలు రాకపోవటంతో ఖాళీగా కుర్చీ

నగరంలో కేంద్రాల సంఖ్య : 10

రోజు వారీగా ఓపీకి వస్తున్నవారు: 40 నుంచి 80

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (యూపీహెచ్‌సీ) కొందరు వైద్యులు కొన్ని గంటల మాత్రమే విధులు నిర్వహించి వెళ్తున్నారు. కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పని చేయాల్సి ఉంది. కొన్నిచోట్ల ఉదయం 10, 11 గంటలైనా రావటం లేదు. మరికొందరు 9 గంటలకు వచ్చినా రెండు లేదా మూడు గంటలు ఉండి ఓపీకి వచ్చిన రోగులను చూసి వెళ్లిపోతున్నారు. ఇదే తీరుగా సిబ్బంది సైతం వెళ్తున్నారని రోగులు వాపోయారు. సోమవారం 'న్యూస్‌టుడే' అనంత నగరంలోని కొన్ని కేంద్రాలను పరిశీలించగా ఈ పరిస్థితి నెలకొంది. ఆయా కేంద్రాల్లో వివిధ పరీక్షలు నిర్వహించే కిట్లు, వారికి అందజేసే మందులు అందుబాటులో లేకపోవటం గమనార్హం.

★ అనంతపురంలోని నాయక్‌నగర్ యూపీహెచ్‌సీలో వైద్యురాలు ఉదయం 10.30 గంటలైనా రాలేదు. హమాలీకాలనీలోని కేంద్రంలో ఉదయం 10.40 గంటలకు వచ్చారు. అక్కడి సిబ్బంది రోగులతో మాట్లాడి వారి సమస్యలను బట్టి ఔషధాలు ఇవ్వడం కనిపించింది.

★ కొన్ని కేంద్రాల్లో వైద్యులు రాలేదని ఆరా తీస్తే డీఎంహెచ్‌వో కార్యాలయానికి, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారని సిబ్బంది చెప్పడం గమనార్హం. చాలా కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉంది.

★ దివ్యాంగులు, వృద్ధులకు చక్రాల కుర్చీలు అందుబాటులో లేవు. కొన్నిచోట్ల కొత్తవి వచ్చినా మూలకు ఉంచారు.

ఇవి అందుబాటులో ఉండాలి

కేంద్రాల్లో 63 రకాల పరీక్షలు చేయాలి. రోగులకు అవసరమయ్యే 174 రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలి.

★ కొన్ని చోట్ల రక్తపోటు నియంత్రణ మందులు అందుబాటులో లేవు.

★ కామెర్ల పరీక్ష చేసేందుకు అవసరమైన కిట్లు ఉండకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

నాయక్‌నగర్‌లోని కేంద్రంలో కొత్త చక్రాల కుర్చీకి ముసుగు

విచారించి.. చర్యలు తీసుకుంటాం

- డాక్టర్ ఈ.బి.దేవి, డీఎంహెచ్‌వో

వైద్యులు, సిబ్బంది విధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండాలి. సమాచారం లేకుండా కేంద్రాల్లో లేకపోతే చర్యలు తప్పవు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుటాం.

మనసున్న పోలీసు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాంబాబు మంచి మనసు చాటుకున్నారు. జిల్లాలో ఇటీవల రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరిగింది. నగరంలో కాలిబాటలు, వంతెనల కింద ఆశ్రయం పొందుతున్న వారు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఎస్సై దుప్పట్లు పంపిణీ చేయాలనుకున్నారు. తాటిచెర్లకు చెందిన యువత సహకారంతో సుమారు వంద మందికి దుప్పట్లు సమకూర్చారు. నగరంలోని అమరావతి ఆసుపత్రి వద్ద ఫ్లైఓవర్ కింద, జడ్పీ వద్ద కాలిబాటల మీద, తపోవనం, పాతూరు చెరువుకట్ట మీద ఉన్న నిరాశ్రయులకు ఎస్సై నేరుగా వెళ్లి దుప్పట్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఎస్సై చొరవకు నగరవాసులు అభినందించారు.

రాయల రాజధానిలో.. రాముడు

ఒక చేతిలో ధనుస్సు.. మరో చేతిలో బాణంతో శ్రీరాముడు నడిచి వస్తున్నట్లు ఉంది కదూ.. సుమారు 45 అడుగుల ఎత్తు ఉన్న ఈ విగ్రహం శ్రీకృష్ణదేవరాయలు రెండో రాజధానిగా పాలించిన పెనుకొండలోని మిట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ఉంది. మాజీ సర్పంచి శ్రీనివాసులు పట్టణవాసులతో కలిసి ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగానే 2015లో రాముడి విగ్రహాన్ని నిర్మించారు. ఈ విగ్రహం పక్కనే శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన కోట బురుజు ఉంది. దీనిపై ఆజాదీకా అమృతోత్సవంలో భాగంగా అధికారులు జాతీయ జెండాను పాతారు. ఆలయానికి వచ్చే భక్తులకు రాముడి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది.

- ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, పెనుకొండ

సత్యసాయి పాలియేటివ్ కేర్, క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రార్థించే పెదవుల కన్నా.. సేవ చేసే చేతులు పవిత్రమైనవన్న సత్యసాయి సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని సాయి పూర్వ విద్యార్థులు నిబద్ధతతో పని చేస్తున్నారని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయి పాలియేటివ్ కేర్, క్యాన్సర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ప్రశాంతి నిలయం పడమర రహదారిలో నూతనంగా 24 పడకల ఆసుపత్రి నిర్మించారు. మూడున్నరేళ్ల కిందట పది పడకల పాలియేటివ్ కేర్ యూనిట్‌గా ప్రారంభమై.. ఈ విభాగం నేడు మెడికల్, సర్జికల్ ఆంకాలజీ సేవలను అందించే సమగ్ర పాలియేటివ్, క్యాన్సర్ కేర్ సెంటర్‌గా వికసించిందని రత్నాకర్ అన్నారు. రోగుల ఇంటికే వెళ్లి ప్రేమతో వైద్యం అందిస్తారని తెలిపారు. బెంగళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య మెడికల్ కళాశాల సహకారంతో నెలవారీగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

హొన్నూరుస్వామికి పూజలు

ప్రత్యేక అలంకరణలో దర్గాహొన్నూరుస్వామి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దర్గాల్లో ఒక్కటైన దర్గాహొన్నూరు స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం దర్గా హొన్నూరు స్వామికి ప్రత్యేక పూజలు, చక్కెర చదివింపులు సాగాయి. దీంతో దర్గా ఆవరణలో భక్తుల సందడి నెలకొంది. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరవడంతో దర్గా భక్తులతో కిటకిటలాడింది. దర్గా హొన్నూరుస్వామి ఉరుసును హిందూ, ముస్లింలు ఐక్యంగా జరుపుకోవడం ఇక్కడ విశేషం. కోర్కెలు తీర్చాలని భక్తులు చక్కెర చదివింపులు చేయగా, మరికొందరు పొట్టేళ్లను బలి ఇచ్చి కందూరు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున హొన్నళ్లి గ్రామంలోని మాజీ ఎంపీటీసీ కేపీ వన్నూరప్ప ఇంటి నుంచి దేవుడి గుర్రంను ఊరేగింపుగా దర్గాకు తీసుకురావడంతో సవారీ ప్రారంభం కానున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

రైలుబండి.. కష్టాలేనండి

● గుంతకల్లు-తిరుపతి రైళ్లలో ప్రయాణం నరకమే

గుంతకల్లులో ప్రయాణికుల రద్దీ

గుంతకల్లు, న్యూస్‌టుడే: గేజ్‌మార్పిడి పనుల కారణంగా రద్దు చేసిన రైళ్లను తిరిగి పట్టాలెక్కించలేదు. దీంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. గుంతకల్లు నుంచి అనంతపురం, ధర్మవరం మీదుగా తిరుపతికి వెళ్లే భక్తులు సీట్లు చాలక అవస్థలు పడుతున్నారు. చాలా మంది నిలబడి, మరుగుదొడ్ల వద్ద నిల్చొని అతికష్టమ్మీద ప్రయాణం సాగిస్తున్నారు. రద్దీ అధికంగా ఉన్నా అధికారులు అదనంగా రైళ్లను నడపడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

రద్దయినవి ఇవే..: మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా కన్వర్షన్ చేయక ముందు తిరుపతి నుంచి అనంతపురం, గుంతకల్లు మీదుగా సికింద్రాబాదుకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఉండేది. గుంతకల్లు నుంచి తిరుపతికి ఫాస్ట్ ప్యాసింజర్ రైలు నడిచేది. వీటిని గతంలో అధికారులు రద్దు చేశారు. ఈ రెండు రైళ్లు అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు చెందిన ప్రయాణికులు, తిరుమలకు వెళ్లే భక్తులకు చాలా సౌకర్యంగా ఉండేవి. వాటిని తిరిగి పట్టాలెక్కించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు.

● ప్రస్తుతం ముంబయి నుంచి తాడిపత్రి మీదుగా కన్యాకుమారికి వెళుతున్న రైలును ధర్మవరం, కదిరి మీదుగా తిరుపతికి మళ్లించాలని అధికారులు గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు.

జంక్షన్ నుంచి ఒక్కటే..

✦ గుంతకల్లు జంక్షన్ నుంచి తిరుపతికి ప్రస్తుతం ఒక్క రైలు మాత్రమే ఉదయం 8 గంటలకు బయలుదేరుతుంది. మరో రైలు సాయంత్రం 6.20కు కదిరిదేవరపల్లి, గుంతకల్లు మీదుగా తిరుపతి వెళుతుంది. ఈరైలు గుంతకల్లు వచ్చేసరికి ప్రయాణికులు నిండుగా ఉంటున్నారు. గుంతకల్లులో ఎక్కేవారు బోగీల్లో స్థలం దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నారు.

✦ సికింద్రాబాద్ నుంచి అనంతపురం మీదుగా తిరుపతికి సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్ ఉంది. ఇది వారంలో రెండు రోజులు మాత్రమే ప్రయాణిస్తుంది. ఈ రైలు గుంతకల్లు మీదుగా రావడం లేదు. రైల్వే అధికారులు తమ కష్టాలను గుర్తించి తిరుపతికి ఎక్కువ సంఖ్యలో రైళ్లను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

గుంతకల్లు నుంచి అనంతపురం మీదుగా తిరుపతికి గతంలో వెళ్లే రెండు రైళ్లను రద్దు చేసిన విషయం వాస్తవమే. ప్రస్తుతం తిరుపతికి వెళ్లే ప్రయాణికుల సంఖ్యను పరిశీలించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం.

- శ్రావణ్‌కుమార్, సీనియర్ డీఓఎం

చెరువునూ వదల్లేదు..

ధర్మవరం మండలంలోని చిక్కవడియార్ చెరువును కబ్జాదారులు చెరబట్టారు. బెంగళూరు హైవే సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో సెంటు భూమి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉంది. చెరువు సర్వేనంబరు 661-1,6,7ల్లో 1,741 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 16 ఎకరాల మేర ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. కబ్జాదారులకు నోటీసులు ఇచ్చిన అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా చెరువు పరివాహక ప్రాంతాన్ని చదును చేయడం, పునాదులు వేసి విక్రయించడం జరుగుతూనే ఉంది. మొదట్లో రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఆక్రమణకు యత్నించారు. ఆ తరువాత అధికారులకు సన్నిహితంగా వారు ఆక్రమించుకుని పునాదులు వేస్తుండటం గమనార్హం.

గుట్టల్లో భూ చోళ్లు

● విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జా ● నోటీసులతో సరిపెడుతున్న అధికారులు

కదిరి పట్టణం, ధర్మవరంపట్టణం, పుట్టపర్తిపట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. స్థలాలకు విలువ పెరుగుతోంది. దీంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు వాలిపోతున్నారు. గుట్టలు, శ్మశానవాటికలను సైతం వదలట్లేదు. రాత్రికి రాత్రి చదును చేస్తున్నారు. తెల్లారేసరికి తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నించినా.. అడ్డుకున్నా దాడులకు తెగబడుతున్నారు. వాటికి పట్టాలు సృష్టించి అమ్ముకుంటున్నారు. ఈ దందా జిల్లాలో నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతున్నా.. సంబంధిత అధికారులు కేవలం నోటీసులు, హెచ్చరికలతో సరిపెడుతుండటంపై విమర్శలు వెల్లువెత్తాయి.

ఆక్రమణలు ఎక్కడెక్కడంటే..

✤ నల్లచెరువు మండలం అల్లుగుండు పంచాయతీ సర్వేనంబరు 01లో కదిరికి చెందిన ఓ వ్యక్తి పందికోన వద్ద వాగును చదును చేసి రెండెకరాల్లో మామిడి మొక్కలు నాటారు. అధికారులు నోటీసు ఇచ్చి సరిపెట్టేశారు.

✤ కదిరి మండలం సున్నపుగుట్టతండా వద్ద అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సర్వేనంబరు 148లో ఎకరా భూమిని ఆక్రమించుకుని పండ్ల మొక్కలు, ఉలవ పంట సాగు చేశాడు. ఆయన్ను కార్యాలయానికి పిలిపించి హెచ్చరించి పంపేశారు. ఆ తరువాత అధికారులు అటువైపు తొంగి చూడకపోవడంతో మళ్లీ పంటలు సాగు చేస్తున్నాడు. తాజాగా సర్వేనంబరు 148-2లో దాదాపు మూడెకరాలు ఉన్న గుట్టను ఆదివారం రాత్రి చదును చేసి ప్లాట్లు వేసేందుకు ఓ వ్యక్తి సిద్ధమయ్యాడు. స్థానికులు అడ్డుకోవడంతో పరారయ్యారు. ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోటి రూపాయలకుపైనే పలుకుతోంది.

సున్నపుగుట్టతండా వద్ద చదును చేసిన గుట్ట

అన్యాక్రాంతం కాకుండా చర్యలు

ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడాల్సిన బాధ్యత గ్రామరెవెన్యూ అధికారులు, తహసీల్దార్లపై ఉంది. సర్కార్ భూములను గుర్తించి, అవి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల వివరాలు, వాటిని అడ్డుకోవడానికి తీసుకున్న చర్యలపై నివేదిక పంపాలని తహసీల్దార్లను ఆదేశిస్తాం. ఆక్రమణలను అడ్డుకోవడానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచిస్తాం. **- సూర్యనారాయణరెడ్డి, డీఆర్‌ఓ, పుట్టపర్తి**

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

కూర్చుంటే మసాజ్ చేస్తాయి

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో ప్రయాణికులకు అందుబాటులో రోబోటిక్ మసాజ్ కుర్చీలు వచ్చాయి. రైల్వే అధికారుల అనుమతితో వీటిని ఏర్పాటు చేశారు. ఈ కుర్చీల్లో కూర్చుంటే మసాజ్ చేసి ఒత్తిడి, నొప్పులు తగ్గిస్తాయి. 5, 10, 30 నిమిషాల చొప్పున రుసుం వసూలు చేస్తారు. - న్యూస్‌టుడే, గుంతకల్లు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పామిడి, న్యూస్‌టుడే: పట్టణ పరిధి పి.కొండాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న రాణీ అనే విద్యార్థి జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని వెంకటలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ నెల 4 నుంచి 6 వరకు విజయవాడలో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి 80 కిలోల కుస్తీ పోటీల్లో చక్కటి ఆట తీరుతో స్వర్ణ పతకం సాధించినట్లు చెప్పారు. డిసెంబరులో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. విద్యార్థిని పీడీ మల్లికార్జున, ఉపాధ్యాయులు అభినందించారు.

రాణిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని వెంకటలక్ష్మి తదితరులు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు మంజుల, లలిత రాష్ట్ర స్థాయి కురాష్ పోటీల్లో వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఇటీవల ఈ పోటీలు ముగిశాయని, తమ తొమ్మిదో తరగతి విద్యార్థినులు సత్తాచాటడం చాలా ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు సుంకన్న తెలిపారు. వారిద్దరికి ఆయన ప్రోత్సాహకంగా రూ.2వేలు అందజేశారు. పీడీలు సరోజ, లోకేశ్వరి, శ్యామల విద్యార్థినులను అభినందించారు.

13న ఉద్యోగ మేళా

రుద్రంపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈనెల 13న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి పల్లవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పైన 18-30 సం. లోపు వయస్సు ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

స్కానింగ్ కేంద్రాలపై నిఘా

అనంతపురం(శ్రీనివాస నగర్), న్యూస్‌టుడే: గర్భస్థ లింగ నిర్ధారణ నియంత్రణ చేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 185 స్కానింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉంచాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఏ దశలోనైనా సరే లింగ నిర్ధారణ జరిగినట్లు రుజువైతే సదరు కేంద్రాన్ని మూసేయాలని ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీ చట్టం జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల అనర్థాలు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, ఐసీడీఎస్, న్యాయ.. వంటి శాఖలు సమన్వయంతో ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలన్నారు. డీఎంహెచ్‌వో ఈబీదేవి, సర్వజన వైద్యశాల ప్రొఫెసర్ షంషాద్‌బేగం, ఆర్డీటీ, రెడ్స్ ప్రతినిధులు దుర్గేశ్, భానుజ, డెమో నాగరాజు, హెచ్‌ఈలు గంగాధర్, త్యాగరాజు పాల్గొన్నారు.

క్రీడోత్సవాలకు.. అనంత ఆతిథ్యం అద్భుతం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా ముగిశాయని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఆరుసార్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పోటీలు జరిగాయి. ఆ పోటీలతో పోల్చితే అనంతపురంలో జరిగిన పోటీలు ఎప్పటికీ మరువలేమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కృష్ణ కళామందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలకు ప్రభుత్వం ఒక రోజు ప్రత్యేక సెలవు ఇచ్చి బడ్జెట్ కేటాయించడంతో అందరిలో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భరోసాతోనే పోటీలు అనుకున్న దానికంటే అద్భుతంగా జరిగాయన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు, అన్ని వర్గాలు పోటీల నిర్వహణకు సహకరించాయన్నారు. అధ్యక్షుడు దివాకర్‌రావు మాట్లాడుతూ పోటీల నిర్వహణకు ఆర్డీటీ అందించిన సహకారం ఎప్పటికీ మరువలేమన్నారు. కలెక్టర్, సంయుక్త కలెక్టర్, మంత్రుల సహకారంతోనే పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

టమాటా.. నష్టాలు గట్టెక్కేలా!

మేలైన పద్ధతులతో అధిక దిగుబడి



ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని మర్తాడు గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్‌రెడ్డి 20 ఏళ్లుగా టమాటా మేలైన పద్ధతులు అనుసరిస్తూ లాభాలు గడిస్తున్నారు. మొత్తం 16 ఎకరాల భూమిలో ఐదు ఎకరాల్లో వేరుసెనగ, ఆరు ఎకరాల అరటి సాగు చేశారు. ఒకటిన్నర ఎకరాలో గత జులై నెలలో టమాటా పంట సాగు చేశారు. ముందుగా భూమిని ఐదు మడకలతో దున్నించి రోటావేటర్‌తో చదును చేసి బోదెలు ఏర్పాటుచేశారు. ముదిగుబ్బ నర్సరీ నుంచి 35 వేల మొక్కలు రూ.20వేలతో కొనుగోలు చేసి డ్రిప్పు పద్ధతిలో సాగు చేశారు. మొక్క పెరిగిన తర్వాత కట్టె పద్ధతిలో తీగ కట్టడంతో మొక్క ఏపుగా ఎదుగుతుండడంతోపాటు దిగుబడి బాగొచ్చింది. వర్షాలకు బోదెల్లో నీరు నిలిచిన కాయ దెబ్బతినలేదు.

తెగుళ్ల నివారణ ఇలా..

టమాటాలో వాతావరణంలో మార్పుల కారణంగా ఆకుదశలో ఎండుతెగులు, కాయ దశలో నల్లమచ్చ అధికంగా వ్యాపించాయి. వాటి నివారణకు ఆక్రోబాట్, ఇన్ఫిటో, కొసైడ్, బ్లైటాక్ మందులను విడతలవారీగా పిచికారీ చేశారు. దీంతోపాటు డ్రిప్పు పద్ధతిలో మందులు వినియోగించి తెగుళ్లను అరికట్టారు. తెగుళ్లు వచ్చిన కాయలను తొలగించి సస్యరక్షణ చర్యలు పాటించారు. మొక్క కొనుగోలు నుంచి సేద్యం, కూలీ, బాడుగ తదర ఖర్చులకు కలిపి మొత్తం రూ.3 లక్షలు పెట్టుబడికి ఖర్చు చేశారు.

రెండు నెలల తర్వాత కోతకు..

సాగు చేసిన రెండు నెలల తర్వాత ఆగస్టులో పంటకోతకొచ్చింది. మొదటి కోతలో 30 కిలోల 240 బాక్సుల దిగుబడి వచ్చింది. ఇలా మొత్తం 20 కోతల్లో 25 బొలెరో వాహనాల దిగుబడి వచ్చింది. కాయలన్నీ ముదిగుబ్బలో వ్యాపారులకు విక్రయించారు. ఐదు బొలెరో వాహనాలు రూ.లక్షకుపైగా, మిగిలిన రూ.70వేలు, రూ.40వేలతో విక్రయించారు. మొత్తం రూ.10 లక్షల దిగుబడిరాగా పెట్టుబడిపోను రూ.7లక్షల లాభం మిగిలింది. దీంతోపాటు వేరుసెనగలో రూ.2లక్షలు లాభం వచ్చినట్లు రైతు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

గొర్రెలు, మేకల్లో శ్వాసకోశ వ్యాధులా?

చిట్కా

నార్పల, న్యూస్‌టుడే: చలికాలంలో గొర్రెలు, మేకల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయిస్తే జీవాలు మరణించకుండా కాపాడుకోవచ్చని బుక్కరాయసముద్రం పశువైద్య సహాయ సంచాలకుడు రత్నకుమార్ తెలిపారు. చలికాలంలో గొర్రెలు, మేకల్లో న్యుమోనియా వ్యాధి సోకడం వల్ల దగ్గు, ముక్కు నుంచి కారడం, జ్వరం వస్తుందన్నారు. ఈ లక్షణాలను గుర్తించిన వెంటనే గొర్రెల కాపరులు పశువైద్యుల సూచనతో వెంటనే ఎన్రోఫ్లాక్సిసిన్, తైలోసిన్ మందులు వేయాలి. జీవాలకు జ్వరం వస్తుంటే మెలోనెక్స్ మందు రోజుకు రెండు పర్యాయాలు వేసుకుంటే వ్యాధి ఉద్ధృతి తగ్గుతుందని ఆయన తెలిపారు.

సమస్య సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి నంబరు: 62812 84235 ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు పూర్తిగా పడిపోయింది. గింజల నాణ్యత దెబ్బతినకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి. **-నరేష్, కేశవాపురం**

నారాయణస్వామి (వ్యవసాయ శాస్త్రవేత్త, రేకులకుంట)

సమాధానం: పూర్తిగా ఒరిగిపోయిన వరిపైరును సాధ్యమైనంత వరకూ కూలీల సాయంతో నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాలి. వరి పైరుపై 50 గ్రాముల ఉప్పు ద్రావణం, లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకున్నట్లైతే ధాన్యం నాణ్యతగా ఉంటుంది.

సమస్య : రెండు ఎకరాల్లో మిరప పంట సాగు చేశాం. పంటకు తామర పురుగులు ఆశించి ఆకులపై ముడత వచ్చి కాయల నాణ్యత దెబ్బతింటోంది. ఈ తెగులు ఎలా నివారించాలి. **-సుబ్రహ్మణ్యం, సిద్ధరాచెర్ల**

సమాధానం: మిరప తోటల్లో తామర పురుగుల నివారణకు రైతులు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ, ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు అదుపులోకి వస్తుంది.

అరటి సంరక్షణతో దిగుబడులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అరటి సాగు సస్యరక్షణ చర్యలు చేపడితే మేలైన దిగుబడులు సాధ్యమవుతాయని ఉద్యాన అధికారి కృష్ణతేజ తెలిపారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించి పంటలో అరటి గెలలను రక్షించుకోవడంతో పాటు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివిగో?

- నల్లమచ్చలు అరటి కాయలపైన ఏర్పడతాయి. ఇవి ఎగుమతి చేయడానికి వీలు లేకుండా నాణ్యత తగ్గే అవకాశం ఉంటుంది. దీనికి కారణం ఫ్లవర్ త్రిప్స్. వీటి నివారణకు బడ్ ఇంజక్షన్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేసిన చెట్టుకు రిబ్బన్లు అమర్చడం, అలాగే రిబ్బన్ల రంగుల ఆధారంగా హార్వెస్టింగ్ చేసుకొనే వేసులుబాటు ఉంటుంది.
- అరటి కాయల పరిమాణం పెరగడానికి గెలలో అడ్డుగా ఉండే చిన్న ఫలాలను తొలగించాలి. అడ్డంగా ఉన్న లేదా చిన్నదైన పండ్లను తొలగిస్తేనే మిగిలిన పండ్లకు పోషకాలు అందుతాయి. దీని వల్ల పండు పరిమాణం పెరిగి నాణ్యత మెరుగు పడుతుంది. ఫలాల మధ్య గాలి ప్రసరణ పెరగడం వల్ల తెగుళ్లు తగ్గుతాయి.
- అరటి గెలలో చివర నున్న మేలిమి పువ్వులను తొలగించడాన్ని డీ-ఫ్లవరింగ్ అంటారు. ఇలా చేయడం వల్ల మొక్క శక్తి పూర్తి స్థాయిలో ఫలానికి అందుతుంది. తెగుళ్లు, చీడపీడల దాడి తగ్గుతుంది. డీ-ఫ్లవరింగ్ పండు ఏర్పడ్డాక 5-7 రోజుల తరువాత చేయాల్సి ఉంటుంది.
- కాయల చుట్టూ తొడుగులు ఏర్పాటు చేయాలి. దీని వల్ల సూర్య కిరణాల కారణంగా మచ్చలు, తెగుళ్లు తగ్గుతాయి. పండు రంగు, నాణ్యత మెరుగ్గా ఉంటుంది. కాయలు పెరిగే దశలో తొడుగులు అమర్చాలి. వీటికి మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది. బంచ్ స్ప్రే చేసినట్లైతే తామర పురుగు సోకకుండా, వాధులు నివారణకు దోహదపడుతుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

JOBS

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

Required ITI/ Diploma in Electricals /Electronics Candidates with without Exp. for UPS & Stabilizer Service Engineers & Marketing Executives At Anantapur, Tirupathi, Kadapa. Cont: Techser Power Solutions Pvt. Ltd., Cell:9849770651

ప్రముఖ Joy Tea పొడి సేల్స్ చేయడానికి కొరకు సేల్స్ బాయ్స్ జిల్లా అంతటా కావలెను. (పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్/ కమిషన్ ఏదైనా) సెల్: 87900 03501

హాస్పిటల్ నందు పనిచేయుటకు అమ్మాయిలు, రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి: 7399442222.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పీడీ ప్రతిభ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: చెన్నైలో ఈనెల 5 నుంచి 9వ వరకు సాగిన 'ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025' పోటీల్లో వజ్రకరూరు ఉన్నత పాఠశాల పీడీ అయూబ్‌ఖాన్ పాల్గొని 5వ స్థానం దక్కించుకున్నారు. ఆయనను హెచ్‌ఎం స్వర్ణలత, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, నరసింహరెడ్డి, మల్లిఖార్జున, సత్యనారాయణ, శ్రీనివాసులు తదితరులు సోమవారం స్థానికంగా అభినందించారు.



అయూబ్‌ఖాన్

సైబర్ నేరగాళ్ల వల.. సొమ్ము మాయం

కళ్యాణదుర్గం గ్రామీణం: సైబర్ నేరగాళ్ల కొత్తూరుకు చెందిన బాబు బ్యాంకు ఖాతా నుంచి సుమారు రూ.4.26 లక్షల వరకు సొమ్ము కాజేసిన ఘటన సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలో చోటుచేసుకుంది. అతడి చరవాణిని సైబర్ నేరగాళ్లు ఆపరేట్ చేసి పలు బ్యాంకుల ఖాతాల నుంచి డబ్బులు ఇతరాలకు మళ్లించినట్లు బాధితుడు గుర్తించి వెంటనే బ్యాంకు సిబ్బంది సాయంతో ఆ ఖాతాలను హోల్డ్‌లో పెట్టించాడు. అనంతరం బాధితుడు పోలీసుస్టేషన్, సైబర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా.. సీఐ హరినాథ్ కేసు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా (Bank of India, Relationship beyond banking)
అనంతపురం బ్రాంచి, #12/313, బాలాజీ టవర్స్, సుభాష్ రోడ్డు, అనంతపురం-515001. ఫోన్: 08554-249499

SARFAESI ACT స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: శ్రీ దొంగల నారాయణ రెడ్డి మరియు హామీదారులు: శ్రీమతి వై.పుష్పవతి మరియు యమ్.రామలింగారెడ్డి** వారిని బకాయిసొమ్ము **రూ.67,01,512.91 (అక్షరాల అరవై ఏడు లక్షల ఒక వెయ్యి ఐదు వందల పన్నెండు రూపాయలు మరియు తొంభై ఒకటి పైసలు మాత్రమే) + 14.07.2025 తేదీనుండి @ 13.50%** p.a. చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.05.08.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**
ఋణగ్రహీత మరియు హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **07 నవంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **చెల్లించవలసిన బకాయి రూ.67,01,512.91 + 14.07.2025 తేదీనుండి @ 13.50%** p.a. **చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపురం బ్రాంచి** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు హామీదారును, సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు మరియు హామీదారుకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

ఆస్తి-1: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్ నందు 23-05-2016 తేదీగల దస్తావేజు నెం.5133/2016 ద్వారా శ్రీమతి యమ్.పుష్పావతి, భర్త: యమ్.రామలింగారెడ్డి పేరున రిజిష్టర్డ్ కాబడిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా, అనంతపురం, కెటిఆర్ ఫంక్షన్ హాల్ వెనుక, గూటీ రోడ్డు, సర్వే నెం.70/1 నందు య॥ 1.64 సెంట్లలో ప్లాట్ నెం.22 నందు య॥ 0.03 సెంట్లలో య॥ 0.01.50 సెంట్లు లేదా 72.83 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** కె.నాగరాజు చేత కొనుగోలు చేయబడిన ఇదే ప్లాట్‌లో మిగిలిన స్థలము; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.23; **దక్షిణం:** రోడ్డు.
ఆస్తి-2: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్ నందు 26-03-2024 తేదీగల దస్తావేజు నెం.20353/2024 ద్వారా శ్రీ యమ్.రామలింగారెడ్డి, తండ్రి: యమ్.పుల్లారెడ్డి పేరున రిజిష్టర్డ్ కాబడిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా, అనంతపురం, భైరవ నగర్, 2వ క్రాస్, యస్.నెం.329 నందు య॥ 0.05 సెంట్లు లేదా 242.66 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.103 రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.102; **పడమర:** ప్లాట్ నెం.104; **ఉత్తరం:** రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.96.

తేది: 07.11.2025, ప్రదేశం: అనంతపురం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

వైకాపా నాయకులు వేధిస్తున్నారు కాపాడండి

ప్రజావేదికలో బాధితుల కన్నీటి వేదన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'సారూ... మాకు న్యాయం చేయండి. మీరే దిక్కు. ఎవరూ పట్టించుకోకపోతే మేము సచ్చిపోతాం. మా ఊరిలో వైకాపా నాయకులు చాలా కాలంగా వేధిస్తున్నారు. చంపేసి.. మా పొలాన్ని లాగేసుకోవాలని చూస్తున్నారు'.. అంటూ బాధిత దంపతులు మారెన్న, రాములమ్మ కన్నీరు మున్నీరుగా విలపించారు. డీఆర్‌వో మాలోల, పోలీసు అధికారులు ఎంత సముదాయించినా ఆ దంపతులు విలపిస్తూనే ఉండటం ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది. సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా 377 అర్జీలను తీసుకున్నారు. కలెక్టర్ ఆనంద్, జేసీ శివనారాయణ శర్మ, సహాయ కలెక్టర్ సచిన్, డీఆర్‌వో మాలోల, ప్రత్యేక ఉప కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, రమేశ్‌రెడ్డి, తదితరులు వినతులు తీసుకున్నారు. ఈక్రమంలో గుమ్మఘట్ట మండలం మారెంపల్లికి చెందిన బాధితులు దాసరి మారెన్న, రాములమ్మ పైవిధంగా తమ వ్యథను చెప్పుకొన్నారు. 'మూడు తరాలుగా 4.33 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నాం. తమ పొలంలో రస్తా లేకున్నా.. పొరుగు భూమికి చెందిన వైకాపాకు చెందిన రైతులు నిత్యం తమను బెదిరించి.. భయపెట్టి వెళ్తున్నారు. ఇప్పుడు మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో దున్నేశారు. మోటారు, పంపు సెట్లను ధ్వంసం చేశారు. దీనిపై స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు ఇచ్చినా తీసుకోలేదు... అంటూ కలెక్టర్ ఎదుట వాపోయారు. తగిన న్యాయం చేస్తామని డీఆర్‌వో హామీ ఇచ్చారు. 'పొదుపు సంఘం రుణానికి లంచం ఇవ్వాలంటా' 'మా పొదుపు సంఘానికి రూ.20 లక్షలు రుణం మంజూరైంది. 'ఆన్‌లైన్‌'లో నమోదు చేస్తేనే ఆ డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయి. దీని కోసం ఆర్పీ రూ.లక్షకు రూ.2 వేలు ప్రకారం లంచం అడిగారు. ఇవ్వకపోతే రుణాన్ని రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు'.. అంటూ అనంత నగరం శాంతినగర్‌కు చెందిన శ్రీనివాస్ మహిళా పొదుపు సంఘం నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లంచం డిమాండ్ చేసినట్లు తమ వద్ద వీడియో ఆధారంగా కూడా ఉందని చెప్పారు. ఆ ఒక్క ఆర్పీ కిందనే 25 పొదుపు సంఘాలు ఉన్నట్లు చెప్పారు. సత్వరమే ఆమెపై చర్య తీసుకోవాలని కోరారు. మరో వైపు.. అనంత గ్రామీణ మండలం కృష్ణమరెడ్డిపల్లికి సమీపంలోని ఉన్న కంకర మిషన్ల మూలంగా పంటల సాగు, నివాసాలకు చాలా ఇబ్బందిగా ఉందంటూ ఆ గ్రామ ప్రజలు జేసీకి ఫిర్యాదు చేశారు.

డీఆర్‌ఓ మాలోల ముందు విలపిస్తున్న మారెన్న దంపతులు

అనంత విద్యార్థుల కృషి అభినందనీయం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : జాతీయ స్థాయిలో అనంత జిల్లాకు గుర్తింపు సాధించిన విద్యార్థుల కృషి అభినందనీయమని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన సైన్స్ సదస్సుల్లో పాల్గొని తిరిగి వచ్చిన విద్యార్థినులు గీతారెడ్డి, సాయిశ్రీదీప్తిలను ప్రత్యేకంగా అభినందించారు. సమగ్రశిక్షా ఏపీసీ శైలజ, ఇన్‌ఛార్జి డీఈవో మల్లారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ దిల్లీలో సైన్స్‌పై వివిధ కార్యక్రమాలు జరిగాయి. అంతరిక్షశాస్త్రం- ప్రపంచ అధ్యయన అవకాశాలు అనే కార్యశాలకు రాష్ట్రం నుంచి 52 మంది విద్యార్థులు వెళ్లారు. అందులో జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. కణేకల్ మండలం హనకనహల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గీతారెడ్డి 10వ తరగతి, రాయదుర్గంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సాయిశ్రీదీప్తి పదో తరగతి చదువుతున్నారు. ఇండో రష్యన్ అంతరిక్ష సహకారం అనే అంశంపై నిర్వహించిన పోస్టర్ పెయింటింగ్‌లో గీతారెడ్డి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి అందుకోవడం విశేషమని కలెక్టర్ అభినందించారు. సైన్స్ సెంటర్ అధికారి బాలమురళీకృష్ణ, ఎంఈవో భవానీశంకర్, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, జయప్రద మార్గదర్శక ఉపాధ్యాయులు మేడా ప్రసాద్, సీఎంవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గీతారెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్, విద్యాశాఖ అధికారులు

ఆ భూముల వ్యవహారంపై వివరణ ఇవ్వండి

ఈనాడు, కడప: రాజంపేట అప్పటి తహసీల్దార్, ప్రస్తుతం అనంతపురం జిల్లా యువజన సంక్షేమ అధికారి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)గా పని చేస్తున్న ఎన్.రవిశంకర్‌రెడ్డిపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్ జయలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజంపేట మండలం మండపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్లు 814/3, 814/4, 815/2, ఆకేపాడులో 56/8, 56/9లో ప్రభుత్వ భూములున్నాయి. వీటికి సరైన ఆధారాలు లేకుండానే ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో రవిశంకర్‌రెడ్డి నమోదు చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ ప్రభుత్వానికి నివేదించింది. వాటి ఆధారంగా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. పది రోజుల్లో రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని.. లేనిపక్షంలో ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

పురపాలక సంఘం, రాయదుర్గం.

ఆర్.ఓ.సి.నెం. 853/2023/A1 తేది: 10-11-2025

వేలం నోటీసు

రాయదుర్గం మునిసిపల్ కౌన్సిలు వారి తీర్మానం నెం. 315 తేది: 31-3-2023 మరియు కౌన్సిలు వారి తీర్మానం నెం. 474 తేది: 30-11-2023 ననుసరించి సమగ్ర చిన్న మరియు మధ్య తరహా పట్టణ అభివృద్ధి పథకం క్రింద పాత బస్టాండు ఎదురుగా ఉన్న కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నందు మొదటి అంతస్తులో A & B బ్లాక్ నిర్మించబడిన 40 షాపు రూములు గుడ్‌విల్ (తిరిగి వాపసు ఇవ్వబడని) నాన్ రీఫండబుల్ మొత్తమునకు ప్రభుత్వం జి.ఓ.యం.యస్.నెం. 21 తేది: 18-1-2013 ప్రకారం మరియు కూరగాయల మార్కెట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్నటువంటి 6 షాపు రూములు A బ్లాక్: 10, 11, 14, B బ్లాక్: 12, 17, C బ్లాక్: 07 షాప్‌రూములు వివిధ కౌన్సిల్ తీర్మానాల నందు రద్దు పరిచినందున సదరు షాప్ రూములు ఈ క్రింద కనపరిచిన విధముగా కూరగాయల మార్కెట్ మొదటి అంతస్తు నందు బహిరంగ వేలం పాటను తేది: 26-11-2025 ఉదయం 11.00 గంటలకు వేలం పాటను నిర్వహించబడునని తెలియజేయడమైనది.

క్రమ సంఖ్య	షాపు నెం.	షాపు యొక్క ప్లింత్ ఏరియా స్క్వేర్	గుడ్‌విల్ అమౌంట్	రూము అద్దె	సాల్వెన్సీ సర్టిఫికెట్
1.	A బ్లాక్ నందు 15 (5.80×3.30) షాపురూములు	287.1	రూ. 1,50,000.00	రూ. 3,300.00 (జిఎస్టి లేకుండా)	రూ. 3,00,000.00
2.	B బ్లాక్ నందు 25 (5.80×3.30) షాపురూములు	478.5	రూ. 1,50,000.00	రూ. 3,300.00 (జిఎస్టి లేకుండా)	రూ. 3,00,000.00
3.	A బ్లాక్ (గ్రౌండ్ ఫ్లోర్) 10, 11, 14	A బ్లాక్	రూ. 2,00,000.00; రూ. 2,00,000.00; రూ. 2,00,000.00	జిఎస్టితో కలుపుకొని 7900+1422=9322/-; 4740+854=5594/-; 3792+683=4475/-	రూ. 3,00,000.00
4.	B బ్లాక్ (గ్రౌండ్ ఫ్లోర్) 12, 17	B బ్లాక్ (గ్రౌండ్ ఫ్లోర్)	రూ. 2,00,000.00; రూ. 2,00,000.00	జిఎస్టితో కలుపుకొని 4740+854.00=5594/-; 9480+1760=11186/-	రూ. 3,00,000.00
5.	C బ్లాక్ (గ్రౌండ్ ఫ్లోర్) 7	C బ్లాక్ (గ్రౌండ్ ఫ్లోర్)	రూ. 2,00,000.00	జిఎస్టితో కలుపుకొని 4740+854=5594/-	రూ. 3,00,000.00

సం/- కమిషనరు, రాయదుర్గం పురపాలక సంఘం

రైల్వే సమస్యలు పరిష్కరించండి

డీఆర్‌ఎంకు ఎంపీ, ఎమ్మెల్యేల వినతి

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రయాణికులతోపాటు పట్టణాల్లో రైల్వే శాఖతో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే జయరాం కోరారు. వారు సోమవారం డీఆర్‌ఎం కార్యాలయంలో డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాతో సమస్యలపై చర్చించారు. గుంతకల్లు- మైసూరు మధ్య కొత్త రైలు ప్రవేశపెట్టాలని, అనంతపురం మీదుగా వారంలో రెండు, మూడుసార్లు రాకపోకలు సాగిస్తున్న రైళ్లను ప్రతిరోజూ నడిచేలా చూడాలన్నారు. అనంతపురంలోని మారుతినగర్‌లో ఆర్వోబీలు, ఎద్దులపల్లి, కొండాపురం వద్ద ఆర్‌యూబీలు నిర్మించాలన్నారు. గుంతకల్లులోని రోటరీ పాఠశాల వద్ద స్థానికులు, విద్యార్థుల రాకపోకలకు కాలినడక వంతెన, బర్మాషెల్ కాలనీవాసుల కోసం రైల్వేగేటు తొలగించి వంతెన ఏర్పాటు చేయాలన్నారు. ధర్మవరం రైల్వేగేటు వద్ద రోడ్డు కింది వంతెన పనులను వెంటనే ప్రారంభించాలని, సత్యనారాయణపేట రైల్వే మోరీని విస్తరించాలని విన్నవించారు. రైల్వే ప్రయాణికులు మోదీనాబాదు వైపు నుంచి రైల్వే జంక్షన్‌లోకి వెళ్లడానికి సౌకర్యం కల్పించాలన్నారు. జాతీయ మార్గంలో గుంతకల్లు పట్టణ శివారులోని బళ్లారి గేటును తొలగించి ఆర్వోబీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాతో చర్చిస్తున్న ఎంపీ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే జయరాం

బంటనహాల్ స్టేషన్ వరకు కొత్తలైను: ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలపై డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్త స్పందించి మాట్లాడారు. నక్కనదొడ్డి నుంచి దోనిముక్కల మీదుగా బంటనహాల్ స్టేషన్ వరకు నిర్మించ తలపెట్టిన బైపాస్ లైన్ రద్దుచేసి, తిమ్మనచెర్ల స్టేషన్ నుంచి ప్రస్తుత రైల్వేలైన్లకు సమాంతరంగా బంటనహాల్ వరకు కొత్తలైన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మల్లప్పగేట్, నంచెర్ల నుంచి రెండు బైపాస్ రోడ్డు ఓవర్ లైన్లను పడమర గుంతకల్లు స్టేషన్ వరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కోఆర్డినేటర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణ స్వామి, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు రామలింగప్ప, నాయకులు కోడెల చంద్ర, హిమబిందు, కృష్ణారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా చోరుడు కటకటాలపాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలో జరిగిన పలు చోరీ కేసుల్లో నిందితుడిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఇటీవల మదనపల్లె పట్టణంలోని రామిరెడ్డి లేఅవుట్, నీరుగట్టువారిపల్లెలోని రాజానగర్, రెడ్డిస్ కాలనీలో చోరీలు జరిగాయి. సోమవారం మిట్ట ఆర్‌కే టైల్స్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ యువకుడు పోలీసులను చూసి పరారయ్యేందుకు యత్నించగా పట్టుకుని విచారణ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొక్కంటి క్రాస్‌లోని నందిగానిపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి సాయికుమార్ అలియాస్ సాయి నితిన్ (30)గా విచారణలో గుర్తించారు. అతను మదనపల్లె, అనంతపురం, కర్నూలు శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాలో పలు చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సీఐ తెలిపారు. అతనిపై తిరుపతిలో పీడీ యాక్ట్ కూడా నమోదై ఏడాది పాటు జైలులో ఉండి వచ్చాడన్నారు. అతని వద్ద నుంచి రూ.40 లక్షలు విలువ చేసే 360 గ్రాముల బంగారు నగలు, రాయల్‌ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం, 13 ఆపిల్ ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. అతనిపై పలు స్టేషన్ల పరిధిలో 27 కేసులు ఉన్నాయన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీసీఎస్ సీఐలు చంద్రశేఖర్, ఎస్‌ఐలను ఎస్పీ, డీఎస్పీ అభినందించారు

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: హులికెరె ఎస్సీ కాలనీలో కాలువలేక మురుగు రోడ్డుపై పారుతోంది. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. -స్థానికులు, హులికెర.
సమస్య: పాఠశాల పక్కనే చెత్త డబ్బాలు తయారై దుర్వాసన వస్తోంది. పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. -విద్యార్థులు.
సమాధానం: డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. పాఠశాల వద్ద చెత్తను తొలగించి, ఇబ్బందులు కలగకుండా చూస్తాం. -చంద్రమౌళి, ఉప ఎంపీడీవో.
-న్యూస్‌టుడే, కణేకల్లు

చెత్త టిప్పర్ల అడ్డగింత

రాయదుర్గం: కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన చెత్తను రెండు రోజులుగా రాయదుర్గం కంపోస్ట్ యార్డుకు తరలిస్తుండగా అక్కడి మున్సిపల్ అధికారులు సోమవారం అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు నాలుగు టిప్పర్లను రాయదుర్గం కంపోస్ట్ యార్డులో ఆపేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గాల చెత్త శుద్ధి పనులు ఒకే గుత్తేదారు చేపట్టడంతో పై విధంగా చేసినట్లు తెలిసింది. కంపోస్ట్ యార్డుకు వచ్చే టిప్పర్లపై కనీసం పట్టాలు కూడా కప్పడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

కళ్యాణదుర్గం: గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని గిరిజన సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి నాయక్, దళిత జన జాగృతి అధ్యక్షుడు ఆర్.కె.రాజు, గ్రామస్థులు అధికారులను కోరారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మల్లిపల్లికి చెందిన పలువురు ఆయనను కలిసి అర్జీ ఇచ్చారు. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటరమణ, ఓబులేసు, మల్లికార్జున, చిన్న, చౌడప్ప, నరసింహ, శీను, తిప్పేస్వామి, పెన్నప్ప పాల్గొన్నారు.

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఆదినారాయణ తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా సత్యసాయి సేవా సంస్థ జిల్లాస్థాయిలో తెలుగు, ఆంగ్ల మాధ్యమ విభాగాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పలువురు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ ఆదినారాయణ పేర్కొన్నారు. తెలుగులో మహేశ్వరి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం, ఆంగ్లంలో కవిత తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ మస్తాన్, అధ్యాపకులు అయ్యన్న, వెంకటరాముడు, కృష్ణవేణి, పరమేశ్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు.. చెత్తశుద్ధికి పచ్చజెండా

న్యూస్‌టుడే, రాయదుర్గం

సిద్ధం చేస్తున్న యంత్రాలు

రాయదుర్గం డంపింగ్ యార్డులోని చెత్తను శుద్ధి చేసే పనులను జిగ్మా ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. మరో మూడు రోజుల్లో చెత్తశుద్ధి (సెగ్రిగేషన్) పనులు ప్రారంభం కానున్నాయి. గతేడాది అక్టోబర్ 2న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా కంపోస్ట్ యార్డులో 67 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధిచేసే కార్యక్రమాన్ని జ్ఞానేశ్వర ఇంజినీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ప్రారంభించింది. 6 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధిచేశారు. వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇటీవల మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం కొత్త కంపెనీకి చెత్తశుద్ధి పనులు అప్పగించింది.

వాయుకాలుష్యానికి చెక్

ప్రతిఏటా వేషవిలో కంపోస్ట్ యార్డులోని చెత్తకు ఆకతాయిలు నిప్పు పెడుతుండటంతో మంటలు, పొగ పట్టణమంతా వ్యాపించి ప్రజలు సుమారు నెలలపాటు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధం, పొగవల్ల శ్వాసకోశ, చర్మ రోగాలకు గురవుతున్నారు. ఇళ్లపై బూడిద రాలుతుంది.

సంపద సృష్టికే ప్రయత్నాలు

కంపోస్ట్ యార్డులోని చెత్త నుంచి సెగ్రిగేషన్ యంత్రం ద్వారా రాళ్లు, ఇటుకలు, ప్లాస్టిక్, లోహాలు, దుస్తులు, మట్టి ఇతర పదార్థాలను వేరుచేసి వాటితో సంపద సృష్టికి 'లెగసీ బయోరెమిడీస్, బయోమైనింగ్' (మన, వ్యర్థ పదార్థాల) నిర్వహణను చేపట్టనున్నారు. రాయదుర్గం పట్టణంలో ప్రతిరోజూ 27 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. కంపోస్ట్ యార్డులో పేరుకుపోయిన చెత్త నిల్వలపై మరోమారు అధికారులు డ్రోన్ల ద్వారా సర్వే చేపట్టనున్నారు.

త్వరలో పనులు చేపడతాం

కంపోస్ట్ యార్డులో చెత్తశుద్ధి పనులను జిగ్మా ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. సెగ్రిగేషన్ యంత్రం ద్వారా చెత్తను వేరేచేసి సంపదను తయారు చేస్తాం. దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త త్వరలో ఖాళీ అవ్వనుంది.
- వి.దివాకర్‌రెడ్డి, కమిషనర్, రాయదుర్గం

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మోహన్

ఉరవకొండ: నింబగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మోహన్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విజయలక్ష్మి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రామాంజనేయులు, పీడీ మంజునాథ్ సోమవారం పేర్కొన్నారు. అనంతపురంలో నిర్వహించిన జిల్లా యోగా పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో బాపట్ల జిల్లా పంగలూరు మండలం చందలూరులో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర యోగాసన పోటీల్లో మోహన్ పాల్గొననున్నారు.

నేడు 'ఓఎంసీ'కి సర్వే అధికారుల బృందం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం మైనింగ్ ప్రాంతాల్లోని ఆరు లీజు గనులకు సంబంధించి నెలకొన్న అంతర్గత సరిహద్దుల గుర్తింపు విషయంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నియమితులైన విజయవాడ కమిషనరు సర్వే ఆఫ్ లాండ్స్, రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్ మంగళవారం సర్వే ప్రాంతానికి రానున్నట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఆయనతోపాటు జిల్లా అటవీశాఖ, మైన్స్ అండ్ జియాలజీ, సర్వే బృంద అధికారులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.

పట్టణాభివృద్ధికి కృషి: పుర నూతన ఛైర్మన్

ఛైర్మన్ తిమ్మప్పను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూస్తానని మున్సిపల్ ఛైర్మన్ తిమ్మప్ప పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో మున్సిపాల్టీ నూతన ఛైర్మన్‌గా తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తిమ్మప్పను మున్సిపల్ మాజీ ఛైర్మన్ రమేష్‌తోపాటు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు.

● మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి తొలిసారి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తిమ్మప్పకు ఛైర్మన్ పదవి దక్కిందని రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్, మాజీ ఛైర్మన్ వై.పి.రమేష్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ వెంకటేశులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రామాంజనేయులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లప్ప, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు షురూ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం బూదగవిలో జాతీయ రహదారి నుంచి సూర్యదేవాలయం వరకు రూ.38 లక్షలతో సిమెంటు దారి పనులను సోమవారం మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప, వాటర్‌షెడ్ ఛైర్మన్ చిరంజీవి ప్రారంభించారు. ఈ పనులు నాణ్యతగా సకాలంలో పూర్తయ్యేలా చూస్తామన్నారు. తెదేపా నాయకులు రామస్వామి, నాగేంద్ర, భీమన్న, సుంకన్న, చక్రి, అఖిల్, రామాంజనేయులు, లాలుస్వామి పాల్గొన్నారు.

స్తంభాన్ని ఢీకొన్న వాహనం.. నిలిచిన కరెంటు సరఫరా

కంబదూరు, న్యూస్‌టుడే: సోమవారం ఓ వాహనం విద్యుత్తు స్తంభాన్ని ఢీకొనడంతో ఉదయం 9 గంటల నుంచి గ్రామంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో పలు కార్యాలయాల్లో సిబ్బంది, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి 7 గంటలైనా విద్యుత్తు అధికారులు సరఫరా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడాలని స్థానికులు డిమాండ్ చేశారు.

రోగులతో కిక్కిరిసిన ఆసుపత్రి

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సోమవారం రోగులతో కిక్కిరిసి కనిపించింది. 450 మందికి పైగా రోగులు ఓపీ వైద్య సేవలకు వచ్చారు. గత వారం రోజులకు పైగా ఉరవకొండ ప్రాంతంలో జ్వర బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వారిలో ఎక్కువ మంది టైఫాయిడ్ లక్షణాలతో ఆసుపత్రికి వస్తున్నారు. అందులో ఎక్కువ మంది ఆసుపత్రిలో అడ్మిటయ్యి చికిత్స అందుకుంటున్నారు. మరింత మంది తీవ్రమైన జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతున్నారు. చలి వాతావరణం కారణంగా అలాంటి వారి సంఖ్య పెరుగుతోంది. గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణ లేక గ్రామీణులే అధికంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. సకాలంలో వారికి ప్రాథమిక వైద్యం అందితే జ్వరాలు అధికం కాకుండ ఉండడానికి అవకాశం ఉంది.

ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఘనంగా నరసింహస్వామి ఉత్సవం

కన్నేపల్లి(బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: కన్నేపల్లిలో సోమవారం శ్రీనరసింహస్వామి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు వేకువజాము నుంచి పూజారులు ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు చేశారు. సాయంత్రం డప్పు వాయిద్యాల నడుమ స్వామివారి విగ్రహాలను గ్రామ శివారులో కొలువుదీర్చి పూజలు చేశారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించారు.

ప్రకటన

Golla Nagamma W/o M.Thipperudraswamy, 9-225, Gareeb Nagar, Kalyanadurgam. Doc No: 9653/2024, Survey No: 333/1A, Open Site: Kalyanadurgam.
Boundaries: ఉత్తరం: Plot No. 30, **దక్షిణం:** 40 Feets Road, **తూర్పు:** Plot No. 38, **పడమర:** Plot No. 36.
పై తెలిపిన వివరాలు గల ప్లాటును కళ్యాణదుర్గం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కళ్యాణదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజుల లోపల కళ్యాణదుర్గం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేట్, కళ్యాణదుర్గం.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE No. DRA/CFS.2/2025

BETWEEN:
M/s.Shriram Chits India Pvt Ltd., Hindupur Branch. **... Disputant**
And
A.Nabirasool and 3 others **... Opponents**

Notice to Opponents No.1,2,3,4,5
1. The 1st Opponent A.Nabi Rasool, S/o. Afjan Shashu Sab, Muslim, aged about 35 years, Business, R/o. D.No. 4/1/57-1, Mundagiri, Rayadurg, Anantapur (D).
2. The 2nd Opponent is N.Ravi, S/o. N.Parameswarappa, Hindu, aged about 56 years, working as Lineman, ID.No. 00018064, A.P.S.P.D.C.L, Kalyandurg, Anantapuramu (D). R/o. D.No. 2/8, BC.Colony, Vepalparthy, Brahmasamudram (M), Anantapuramu (D).
3. The 3rd Opponent is C.Ramalingappa, S/o. C.Ramadasu, Hindu, aged about 51 years, working as Conductor, Staff No. 576044, A.P.S.R.T.C, Rayadurg, Anantapuramu (D). R/o. D.No. 2/375, Vepalaparthy, Brahmasamudram (M), Anantapuramu (D).
4. The 4th Opponent is M.Mahammad Hassain, S/o.M.Ameer, Muslim, aged about 38 years, Business, R/o. D.No.9/3/325-2, Lakshmi bazar, Rayadurg, Anantapur(D).
5. The 5th Opponent is D.Obulesh, S/o. D.Durugappa, Hindu, aged about 37 years, working as Attender, EMP.Code: 1051504, O/o. Sub-Registrar Office, Kanekal, Anantapuramu (D). R/o. D.No. 2/108, SC.Colony, D.Hirehal, Pulakurthy, Anantapur (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 2,49,800/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11:00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.
BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No. 6-3-134, I st Floor, Ram Nagar, Ananthapuramu.

ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి, న్యూస్‌టుడే: సొంత స్థలం కలిగివుండి ఇళ్లులేని పేదలు గృహ నిర్మాణం నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని మండల గృహనిర్మాణ శాఖాధికారి మారుతీప్రసాద్ తెలిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లులేని వారికి నిర్మాణం చేయించి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులు ఈనెల 30 లోగా సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకుల వద్ద దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

భూ రీసర్వేపై గ్రామసభ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: భూమికి సంబంధించి ఒకరికి హక్కు ఉంటేనే రీసర్వే చేసేందుకు అనుకూలంగా ఉంటుందని తహసీల్దారు భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వర్లి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని రచ్చకట్ట వద్ద రీసర్వేపై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రీసర్వే ఉప తహసీల్దారు కుళ్లాయప్ప, మండల సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వో నారాయణ, గ్రామ సర్వేయర్ రాధమ్మ పాల్గొన్నారు.

పురాతన బావిలో పూడికతీత

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గోవిందాడలో పూరాతన సేదే బావి పూడికతో నిండిపోయి నిరుపయోగంగా ఉండగా గ్రామస్థులు ముందుకొచ్చి శ్రమదానంతో సోమవారం పూడికను తొలగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సోమనాథ్ గౌడ్, హెచ్‌జే వన్నూరుస్వామి, సుంకన్న, వేమన్న, సురేష్, పి.వన్నూరుస్వామి, చెవుల వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలి కుటుంబానికి సాయం

రాయదుర్గం: పట్టణానికి చెందిన గాజుల నరసింహులు అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక క్రాకర్స్ అసోసియేషన్ సభ్యులు మృతుడి భార్య శ్రీలక్ష్మికి మానవతా సాయంగా రూ.25 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోరాళు ధనార్జున, సభ్యులు జైశీలారెడ్డి (చందు), రహంతుల్లా, నాగభూషణంలు పాల్గొన్నారు.

గర్భిణులకు పరీక్షలు

విడపనకల్లు : విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జయకుమార్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. వీరికి శ్రీబావికాటి లక్ష్మమ్మ రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ భోజనం పెట్టారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపాల్‌నాయక్, సూపర్‌వైజర్ కుతుబుద్దీన్, పద్మ కుమారి పాల్గొన్నారు.

వెంకటేశ్వరకాలనీలో పనులకు శ్రీకారం

రాయదుర్గం: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.25 లక్షలతో చేస్తున్న అభివృద్ధి పనులను సోమవారం గుత్తేదారు ప్రారంభించారు. కాలనీలో అభివృద్ధి పనుల అమలుపై ఆ కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

షేక్షావలి సేవలు మరువలేనివి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: తెదేపాకు విశ్రాంత అడిషనల్ ఏఎస్పీ షేక్షావలి చేసిన సేవలు మరువ లేనివని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన గుండెపోటుతో మృతిచెందగా.. స్వగ్రామం శ్రీరంగాపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. తెదేపా నాయకుడు మల్లికార్జున, ఉమర్‌ముక్తార్ పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు నివారించండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: గొలుసు దుకాణాలను పూర్తిగా నివారించాలని ఆబ్కారీ శాఖ ఉప కమిషనరు నాగమద్దయ్య, జిల్లా అధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆబ్కారీ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఎస్సై వీరస్వామి పాల్గొన్నారు.

నియంత్రికలోని రాగితీగ చోరీ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం వెంకటంపల్లి పెద్దతండా సమీపం పొలాల్లోని నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రాగి తీగ, ఆయిల్ చోరీ చేశారు. దీనిపై ఏఈ షేక్షావలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఉరవకొండ, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం ఆమిద్యాల వద్ద సోమవారం ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించబోయి ఆ వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో దానిపై ప్రయాణిస్తున్న ఇంద్రావతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవీంద్రనాథ్, మోపిడి పాఠశాల హెచ్‌ఎం రామన్నకు గాయాలు అయ్యాయి. ● సోమవారం సాయంత్రం బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికురాలైన జ్యోతికి తీవ్ర గాయాలైనట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

'హెచ్చెల్సీ'లో గుర్తుతెలియని మృతదేహం

బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలం నాగలాపురం వద్ద హెచ్చెల్సీ ప్రధాన కాలువలో సోమవారంయో మృతదేహం కొట్టుకొచ్చింది. ఈ మృతదేహం రెండు కాళ్లను తాళ్లతో కట్టిపడేసిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆదివారం రోజున కూడా హెచ్చెల్సీలో రెండు మృతదేహాలు కొట్టుకుని వచ్చిన విషయం విదితమే.

ప్రకటన

Pulipati Kalyanaramana S/o Pulipati Nagendra, 8-598-A, Marempalli, Kalyanadurgam. Doc No: 10078/2025, Survey No: 307, Open Site: Anantapuram.
Boundaries: తూర్పు: ఇతరుల జమీను, **దక్షిణం:** Plot No. 412, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** Plot No. 415, 414.
పై తెలిపిన వివరాలు గల ప్లాటును కళ్యాణదుర్గం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కళ్యాణదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజుల లోపల కళ్యాణదుర్గం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేట్, కళ్యాణదుర్గం.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE NO. DRA/CFS.72/2025

BETWEEN: M/s Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **. . . Disputant**
And
B.Eranna and 3 others **. . . Opponents**

Notice to Opponents No.1, 3
1. B.Eranna, S/o Sanna Madappa, Hindu, aged about 60 years, Business, R/o D.No.1/18-B, Nijavali, Kundurpi, Anantapuramu (D).
3. C.Thejesh, S/o C.Nagaraju, Hindu, aged about 33 years, working as Junior Assistant, EMP No.00020935, Operation, A.P.S.P.D.C.L, Kalyandurg, Anantapuramu (D). R/o B.C.Colony, Kundurpi, Anantapuramu (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 6,50,560/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.
BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE No. DRA/CFS.3/2025

BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., Hindupur Branch. **... Disputant**
And
Menagallu Babu and 3 others **... Opponents**

Notice to Opponents No.1,2,3,4,5
1. The 1st Opponent Meenagallu Babu, S/o. M.Venkatesulu, Hindu, aged about 44 years, Business, R/o. D.No. 9/2/269, Madhu Talkies near, Lakshmi Bazar, Rayadurg, Anantapuramu (D).
2. The 2nd Opponent is M.Srinivasulu, S/o. M.Guddappa, Hindu, aged about 48 years, working as SG.Teacher, M.P.P.School, Nethrapalli, Gummagatta(M), Anantapuramu (D). R/o. D.No. 3/2/154, Veerammagudi Veedhi, Rayadurg, Anantapuramu (D).
3. The 3rd Opponent is T.Eramma, W/o. M.Venkatesulu, Hindu, aged about 58 years, working as P.H.Worker, ID.No. 1048959, Rayadurg Municipality, Rayadurg, Anantapuramu (D). R/o. D.No.9/2/269, Lakshmi Bazar, Rayadurg, Anantapuramu (D).
4. The 4th Opponent is S.Apadbhandava, S/o. S.Gopallappa, Hindu, aged about 31 years, working as T/S MTS (NPS), Head Post Office, Rayadurgam, Anantapuramu (D). R/o. D.No. 1/3/393-3, Vatlakunta Street, Kalyandurg, Anantapuramu (D).
5. The 5th Opponent is M.Vijay, S/o. M.Venkatesulu, Hindu, aged about 38 years, Business, R/o. D.No. 9/2/269, Madhu Talkies near, Lakshmi Bazar, Rayadurg, Anantapuramu (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs.15,780/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11:00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.
BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

విద్యాప్రాంగణం అపరిశుభ్రం

కుందుర్పి మండలం తూమకుంట ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో అపరిశుభ్రత నెలకొంది. ప్రధాన ద్వారానికి గతంలో ఏర్పాటు చేసిని గేటు విరిగిపోగా.. కనీస మరమ్మతులు చేయించలేదు. దీంతో పశువులు, గొర్రెలు, మేకలు, పందులు ప్రవేశిస్తూ అపరిశుభ్రం చేస్తున్నాయి. మరుగుదొడ్డి సమీపంలో పెద్దఎత్తున పిచ్చిమొక్కలు మొలిచాయి. విషపురుగులు, సర్పాలు వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కుందుర్పి**

తాగునీటి లీకేజీ అరికట్టరూ...

రాయదుర్గం పట్టణంలోని మారెమ్మగుడికి వెళ్లే దారిలో సుమారు నెల రోజులుగా నిత్యం తాగునీరు లీకవడంతో దారిపై పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అగ్నిమాపక కార్యాలయం సమీపంలోని ట్యాంకుకు నీరు సరఫరా చేసే సమయంలో వృథాగా అవుతోంది. ఈ విషయమై ఫిట్టర్ జగన్నాథ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తాగునీటి లీకేజీ అరికడతామని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

దుర్గం గౌరవం పెంచారు

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: అంతర కళాశాల విభాగంలో జరిగిన క్రీడా పోటీల్లో రాణించి దుర్గం గౌరవాన్ని పెంచారని ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజేతలను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హ్యాండ్‌బాల్ జట్టు విజేతగా నిలిచినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్, బాలనరసింహులు, బాబు, ప్రసాద్, విజయ్, గోవర్ధన్, వినోద్, నాగరాజు, ఎస్ఎస్ఎస్ పీవోలు పాల్గొన్నారు.

భక్తకనకదాస జయంతోత్సవం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: కురబల కుల దైవం శ్రీభక్త కనకదాస జయంతి వేడుకలను నాగలాపురంలో కురుబ కులపెద్దలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెదేపా తెలుగు యువత మండల అధ్యక్షులు గోవిందు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కెసి.హనుమంతు, వేంకటేశులు, డీలరు శీన, నాయకులు కె.లింగారెడ్డి, అంగడి రాజశేఖర్, శ్రీకాంత్, ఉమాపతి పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE No. DRA/CFS. 1/2025

BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., Hindupur Branch. **... Disputant**
And
B Varalakshmi and 3 others **... Opponents**

Notice to Opponents No.2,3,4
2. The 2nd Opponent is V.Durgappa, S/o. V.Gangadarappa, Hindu, aged about 43 years, working as SG.Teacher (Telugu), EMP. Code. 1058188, Municipal Corporation School, Rayadurg, Anantapuramu (D). R/o. D.No. 3/89, SC.colony, Malyam (V), Kanekal (M), Anantapuramu (D).
3. The 3rd Opponent is C.Ramalinga @ C.Ramalingappa, S/o. C.Ramadasu, Hindu, aged about 51 years, working as Conductor, Staff No. 576044, A.P.S.R.T.C, Rayadurg, Anantapuramu (D). R/o. D.No.2/375, Vepalaparthy, Brahmasamudram (M), Anantapuramu (D).
4. The 4th Opponent is C.Srinivasulu, S/o. C.Arudappa, Hindu, aged about 48 years, working as Conductor, Staff No.576577, A.P.S.R.T.C, Kalyandurg, Anantapuramu (D). R/o. D.No. 2/239, Vepalaparthy, Brahmasamudram (M), Anantapuramu (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 1,47,240/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11:00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.
BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

ఐదుగురు జూదరుల అరెస్టు

రాయదుర్గం గ్రామీణం: రేకులకుంట శివారులోని వ్యవసాయ తోటలో ఆదివారం జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ జె.జయనాయక్ తెలిపారు. వారి నుంచి రూ.11,300 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

నగల చోరీ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వినాయక సర్కిల్‌లోని మణికంఠ జ్యూవెలరీలో సోమవారం కొందరు నగలు కావాలని వచ్చి బంగారు చైను, ఉంగరం చోరీకి పాల్పడినట్లు వ్యాపారి సత్యనారాయణ చారి పేర్కొన్నారు. సదరు గుర్తుతెలియని వ్యక్తులది కర్ణాటకలోని కొండ్లపల్లి గ్రామం అని చెప్పినట్లు తెలిసింది.

మోటారు ఎప్పుడు బిగిస్తారు

వృథాగా బోరు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలంలోని దాసంపల్లిలో తాగునీటి పథకానికి సంబంధించిన మోటారు బిగించకపోవడంతో నీటి సమస్య నెలకొంది. గ్రామంలో 240 కుటుంబాల్లో సుమారు 2,800 జనాభా ఉంది. గతంలో నీటి పథకాలు మూడు ఉండేవి. వాటిల్లో ఒకటి పూర్తిగా పనిచేయడం లేదు. పనిచేస్తున్న బోరు బావికి సంబంధించిన మోటారు నాలుగు నెలల కిందట మరమ్మతుకు తీసుకెళ్లి మళ్లీ తేలేదు. ఉన్న ఒకే బోరు బావి నుంచి చిన్నగా వస్తున్న నీరు గ్రామ ప్రజలకు సరిపోవడం లేదు. శ్రీరామిరెడ్డి నీటి పథకానికి చెందిన నాలుగు కుళాయిలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే రెండు రోజులకు ఒకసారి నీళ్లు వదులుతున్నారు. దీంతో ఇతర ప్రాంతాల్లోని ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి కూలి పనులు వదులుకుని నీటికోసం ఎదురు చూడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోరుబావికి మోటారును బిగించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ధనుంజయనాథ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గ్రామంలో నీటి పథకానికి మోటారు బిగించేలా చర్యలు తీసుకుని నీటి ఇబ్బందుల్లేకుండా చూస్తానని పేర్కొన్నారు.

శివుడికి ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని సోమవారం పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి. అక్కమ్మగార్ల దేవాలయంలో శివలింగానికి అభిషేకాలు చేశారు. ఒంటిమిద్ది, కురాకులతోట, దేవాదులకొండ గ్రామస్థులు ఆలయం ఆవరణంలో రామాయణ, భాగవత పురాణాలు పారాయణం చేశారు.

● శ్రీ నగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోనూ స్వామికి అభిషేకాలు జరిగాయి.

వజ్రకరూరు: వజ్రకరూరులోని నగరశ్వర దేవాలయంలో వేకువజాము నుంచే ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చకులు శివ లింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చన చేసి పూలతో అలంకరించారు.

వైభవంగా గజగౌరీదేవి రథోత్సవం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: కృష్ణాపురంలో గజగౌరీదేవి రథోత్సవం, నిమజ్జనోత్సవం వైభవంగా సాగింది. రాత్రంతా అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం గ్రామ సమీపంలోని హెచ్చెల్సీ కాలువలో నిమజ్జనం చేశారు. గజగౌరీ దేవి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం 'ఇష్టమైన పండగల'పై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 8వ తరగతి చదువుతున్న సంధ్య, వర్షశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, 9వ తరగతి విద్యార్థి చైతన్య తృతీయ స్థానం సాధించారు. ప్రిన్సిపల్ గురుశంకర్, డీన్ సదాశివ విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలను ఏజీఎం రామకృష్ణ పర్యవేక్షించారు.

కరవు మండలాల ప్రకటనకు డిమాండ్

యాడికి, న్యూస్‌టుడే: తాడిపత్రి నియోజకవర్గంలోని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం ముందు రైతులు నిరసన చేపట్టారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ సరైన సమయంలో వర్షాలు కురవక పంటలకు కనీస పెట్టుబడి రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతాంగం సమస్యలను తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలు నష్టపోయిన కర్షకులకు పరిహారం అందేలా కృషి చేయాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వ్యాపారులను కట్టడి చేయాలని కోరారు. ఈమేరకు వినతిపత్రాన్ని తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డికి అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పట్టణంలో రోటరీ స్కూల్‌కు వెళ్లే దారిలోని డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డుగా పడడంతో మురుగు సాఫీగా సాగక భరించలేని దుర్వాసన వస్తోంది. **-రవి, స్థానికుడు**

సమస్య: పాత బస్టాండు ప్రాంతంలోని పబ్లిక్ మరుగుదొడ్ల వద్ద చెత్తాచెదారాన్ని పశువులు చిందరవందర చేయడంతో ఈగలు ముసిరి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. **-వలి, ప్రయాణికుడు**

సమాధానం: పై రెండు సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. **-వేణుగోపాలరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

తాగునీటి పైపుల్లో గరళమే..

☛ మురుగుకాలువల్లో వేసిన ఫలితం
☛ పట్టించుకోని అధికార యంత్రాంగం

జయనగర్ కాలనీలో మురుగు కాలువలో తాగునీటి పైపులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలికలోని పలు కాలనీల్లో మురుగుకాలువల్లో తాగునీటి పైపులు ఏర్పాటు చేయడంతో మంచినీరు కలుషితమవుతోంది. పురపాలికలో 36 వార్డులుండగా 1.30లక్షల మంది జనాభా, సుమారు 120 కిలోమీటర్ల మేర తాగునీటి పైపులైను వేశారు. 16 వేల వరకు కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. రెండు రోజులకోసారి తాగు నీరు సరఫరా చేస్తుండగా, అధికమంది ఈ నీరే తాగుతున్నారు. కొన్ని కాలనీల్లో పైపులు మురుగుకాలువల్లో ఏర్పాటు చేయడంతో నీరు దుర్వాసన వస్తోందని పట్టణవాసులు వాపోతున్నారు. వానా కాలంలో రంగు మారి నీరు కలుషితం అవుతోందని, వివిధ రోగాలబారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి పైపులను మురుగుకాలువల నుంచి తొలగించి పక్కగా వేసి సమస్యను పరిష్కరించాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

పురపాలికలోని కాలనీలను పరిశీలిస్తాం. ఎక్కడైనా మురుగుకాలువల్లో తాగునీటి పైపులుంటే వెంటనే మార్చడానికి చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు కలుషిత తాగు నీరు సరఫరా అవుతున్నట్లు మాకు ఫిర్యాదులు రాలేదు. సిబ్బందిని పంపించి ఇంటింటా విచారిస్తాం. మురుగుకాలువలను శుభ్రం చేయిస్తాం.

-రాంప్రసాద్, మున్సిపల్ డీఈ, తాడిపత్రి

ఎక్కడెక్కడ సమస్య ఉందంటే..

- జయనగర్ కాలనీలోని చివరి వీధిలో ప్రసాద్ పాఠశాల పక్కనే మురుగుకాలువలో తాగునీటి పైపులు మునిగాయి. నెలల తరబడి కాలువను శుభ్రం చేయకపోవడంతో మంచినీరు సరఫరా జరిగిన 10 నిమిషాల పాటు భరించలేని వాసన వస్తోంది.
- చేనేత, జయనగర్ కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనున్న డ్రైనేజీలో ఇళ్లకు తాగునీరు సరఫరా చేసే పైపులు పెద్ద సంఖ్యలో వేశారు. ఆ నీటిని తాగాలంటే భయమేసి, శుద్ధి జలం కొనుగోలు చేసుకుంటున్నామని ఆయా కాలనీ వాసులు చెబుతున్నారు.
- నందలపాడు, ఓంశాంతి నగర్, భగత్‌సింగ్ నగర్‌లోని పలు మురుగు కాలువల్లో పైపులు వేయడంతో ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మురుగు సమస్య పరిష్కారమే ధ్యేయం

భూగర్భ కాలువ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి తదితరులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలికలో మురుగు కనుమరుగు కావాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం పట్టణంలోని యల్లనూరు, కృష్ణాపురం, చేనేత కాలనీలను గుజరాత్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో కలిసి వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు భూగర్భ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రం చేసే పనులు చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థను గాలికి వదిలేయడంతో సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం యల్లనూరు రోడ్డు సమీప కాలనీల నుంచి వచ్చే మురుగు ఎస్టీపీ-2లోకి చేరేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ రాంప్రసాద్, ఏఈలు, తెదేపా నాయకులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని పలువురు వక్తలు అన్నారు. సోమవారం శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో సామాజిక పరిశుభ్రత, పురమిత్ర యాప్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నయూమ్ అహ్మద్ మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఆవరణలో ఎన్‌సీసీలో ప్రవేశానికి విద్యార్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. బుగ్గసంగాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఆందోళన

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలోని ప్రభుత్వ స్థలాల కబ్జాపై సీపీఐ నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. వారు సోమవారం స్థానికులతో కలిసి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీ చేశారు. రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలిపి మాట్లాడారు. పట్టణ శివారులోని శ్మశానవాటికను కొందరు కబ్జా చేశారని, గుత్తిలోని పలుచోట్ల ప్రభుత్వంతో పాటు అధికార పక్ష నాయకులు, కార్యకర్తలు స్థలాలు ఆక్రమిస్తున్నట్లు ఆరోపించారు. పురపాలిక పరిధి చెట్నేపల్లిలోని సర్వే నంబరు 122-సిలో పేదలకు గత ప్రభుత్వం పక్కాగృహాలు నిర్మించగా, మిగిలిన 35 ఎకరాల ఖాళీ స్థలంపై కొందరు కన్నేశారన్నారు. ఇప్పటికే ప్లాట్లు వేసి ఇతరులకు విక్రయించే పనిలో ఉన్నారు. రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు, స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాలని తహసీల్దారు పుణ్యవతిని కోరారు. చెట్నేపల్లిలో పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలన్నారు. గతేడాది తాము ఆన్‌లైన్‌లో సుమారు 950 మందితో పట్టాల కోసం దరఖాస్తు చేయించినా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. స్పందించిన తహసీల్దారు విచారణ జరిపి అర్హులకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. నిరసన తెలిపిన వారిలో సీపీఐ నాయకులు రామదాసు, రాజు, డేనియేలు, రమేష్ తదితరులున్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఐ కార్యకర్తలు

మంచి బస్సులనే నడపాలి

తాడిపత్రి, న్యూస్‌టుడే: విద్యార్థులను తరలించేందుకు మంచి స్థితిలో ఉన్న ఆర్టీసీ బస్సులనే వినియోగించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండు చేశారు. ఈమేరకు సోమవారం వారు తహసీల్దారు సోమశేఖర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల పుట్లూరు మండలంలో బడి పిల్లలను తీసుకెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైందని, అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మంచి బస్సులనే నడిపేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

'సెల్ టవర్‌తో ఆరోగ్యాలకు దెబ్బ'

గుంతకల్లు, న్యూస్‌టుడే: కాలనీ మధ్యలో సెల్ టవర్‌ను ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ అన్నారు. పట్టణంలోని తిలక్‌నగర్‌లో భాగమైన రజక కాలనీలోని ఓ భవనంపై టవర్ ఏర్పాటుకు అడ్డుచెబుతూ కాలనీవాసులు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పురపాలిక కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సహాయ కమిషనర్ లక్ష్మీకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. టవర్‌తో సమీప పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పాడవుతుందన్నారు. రేడియేషన్‌తో రోగులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే అధికారుల దృష్టికి తెచ్చినా టవర్ పనులను అడ్డుకోకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ధర్నాలో సీపీఎం వజ్రకరూరు మండల శాఖ కార్యదర్శి విరూపాక్షి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేశ్, షబ్బీర్, రాముానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలిక కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తున్న తిలక్‌నగర్ వాసులు

ఆర్థికాభివృద్ధికి ఆత్మనిర్భర్ దోహదం

యాడికి, న్యూస్‌టుడే: మన దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటానికి స్వదేశీ వస్తువులనే ప్రజలు కొని వాడాలని భాజపా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం యాడికిలో ఆత్మనిర్భర్ కార్యక్రమంలో భాగంగా 'విదేశీ వస్తువులు వద్దు, స్వదేశీ వస్తువులు ముద్దు' అంటూ ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగం అంకాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు శేషానందరెడ్డి, గంగాధర్, రాజశేఖర్, చౌడయ్య, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ పైపులు దగ్ధం

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో మధుసూదన్ రెడ్డి అనే రైతుకు చెందిన డ్రిప్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఆయన తన తోట వద్ద పైపులు నిల్వ ఉంచారు. దాదాపు రూ.30వేలు నష్టం వాటిల్లిందని, గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారా లేదా షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయాయో తెలియాల్సి ఉంది.

పారిశుద్ధ్య కుటుంబాలకు న్యాయం చేయరా?

గుంతకల్లు, న్యూస్‌టుడే: 'పాతికేళ్లుగా ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ, కొందరు ఉద్యోగ విరమణ చేయగా, మరికొందరు చనిపోయారు. వారి స్థానంలో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలి' అని కార్మిక సంఘాల నాయకులు డిమాండు చేశారు. సోమవారం అధికారుల తీరును నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు సోమవారం సీఐటీయూ, ఏఐటీయూసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ధర్నా చేశారు. కార్మికులు ఉపాధి కోల్పోవడంతో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆదుకోవాలని కోరారు. దీనిపై తాము ఎన్నోసార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పదకొండు కుటుంబాల్లోని సభ్యులను వెంటనే ఆదుకోవాలన్నారు. పారిశుద్ధ్యం పనులు చేయడానికి పరకలు అందజేయాలని, అదనపు కార్మికులకు నాలుగు నెలల జీతాల బకాయిలు, పెండింగ్‌లో ఉన్న దుస్తులు, పాదరక్షలు, తోపుడుబండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు నాగరాజు, ఈశ్వరయ్య, నరసయ్య, జగదీశ్, రంగనాయకులు, చిన్నకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

గుత్తి సహకార బ్యాంకు శాఖ ప్రారంభం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో గుత్తి సహకార బ్యాంకు పట్టణ శాఖను సోమవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. అనంతరం శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలోని సమావేశం హాలులో సమావేశమై మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన గుత్తి కోఆపరేటివ్ బ్యాంకు శాఖను గుంతకల్లులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ బ్యాంకులో తక్కువ వడ్డీతో రుణాలు లభిస్తాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడు, మధుసూదన్, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ అబ్దుల్ జిలాన్, నాయకులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న సిమెంటు లారీ
ముగ్గురికి తీవ్ర గాయాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో సిమెంటు లారీ, భవన నిర్మాణ కార్మికులతో వెళుతున్న ఆటోను ఢీకొనడంతో ఆరుగురు గాయపడ్డారు. వివరాలు.. కొర్రపాడుకు చెందిన భవన నిర్మాణ కార్మికులు రోజూ పనులు చేయడానికి అనంతపురం పట్టణం వెళ్తుంటారు. ఆదివారం రాత్రి 11 గంటలకు పనులు ముగించుకొని ఆటోలో అనంత-రెడ్డిపల్లి జాతీయ రహదారి వంతెన మలుపు వద్దకు రాగానే, తాడిపత్రి నుంచి వస్తున్న సిమెంటు లారీ వేగంగా ఢీకొంది. ఆటోలో వెనుక కుర్చున్న పవన్, లక్ష్మయ్య, వెంకటేష్ అనే కార్మికులు తీవ్రంగా గాయపడగా, కాంచన, రామరాజు, లక్ష్మీనారాయణ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితులను తెదేపా జిల్లా నాయకుడు పర్వతనేని శ్రీధర్ బాబు పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రెండిళ్లలో దొంగతనం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నెలోని ఇందిరమ్మ కాలనీ, కోటంక గ్రామంలో తాళం వేసిన రెండిళ్లలో సోమవారం చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న నాగేంద్ర అనే గ్రామస్థుడు ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటి తలుపు తీసి ఉండడంతో గమనించిన నాగేంద్ర తల్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. బీరువాలో ఉంచిన రెండు జతల వెండి గొలుసులు, జత బంగారు కమ్మలు, నగదు రూ.1.70లక్షలు పోయినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. * కోటంక గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఇంటిలో బీరువాలో ఉన్న రూ.20 తులాలు వెండి, 7గ్రాముల బంగారు నగలు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. శిక్షణ ఎస్సై సురేంద్రబాబు, పోలీసులు సంఘటనా స్థలిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

ఈ దారిలో ఎలా వెళ్లాలి?

పట్టణంలోని దోనిముక్కల ఇందిరమ్మ కాలనీల్లో రోడ్లపై వాహనాలు వెళ్లడం అటుంచి పాదచారులు అడుగులు వేయడం గగనంగా మారింది. గుంతకల్లు-పామిడి రహదారి పక్కనున్న కాలనీలోని ఈ చిత్రంలోని రోడ్డును చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. రోడ్లపై గుంతల్లోకి మురుగునీరు చేరడంతో కాలనీవాసుల అవస్థలు చెప్పనలవి కాదు. వర్షం ధాటికి రోడ్లు కోతకు గురవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుంతకల్లు**

అడ్డువేస్తాం.. అడిగేదెవరు

పట్టణంలోని వివిధ కాలనీవాసులతో పాటు రైల్వే ఉద్యోగుల రాకపోకలకు అనువుగా ఉన్న దారిని రైల్వే అధికారులు ఇనుప కంచెతో మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే సరిహద్దు గోడలో ద్విచక్ర వాహనాలు, విద్యార్థులు, ఉద్యోగులు వెళ్లేందుకు ఇరుకు దారి వసతిగా ఉండేది. దాన్ని రైల్వే అధికారులు మూసివేయడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. రైల్వే ఆసుపత్రికి వెళ్లే రోగులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. రైల్వే ఉన్నతాధికారులు స్పందించి ఇనుక కంచె అడ్డు తొలగించాలని స్థానికులు, రోగులు, విద్యార్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుంతకల్లు**

వేరుసెనగకు మద్దతు ధర ఇవ్వండి

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలో వేరుసెనగ సాగుచేసి నష్టపోయిన అన్నదాతల నుంచి ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నప్పయాదవ్ డిమాండు చేశారు. సోమవారం వారు రైతులతో కలిసి ర్యాలీగా తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా చేశారు. చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ వేరుసెనగ సాగుకు రైతులు ఎకరాకు రూ.35వేల పెట్టుబడి పెట్టారన్నారు. పంట చేతికొచ్చాక దళారులు క్వింటా రూ.7వేలకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచి క్వింటా రూ.10వేలకు కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్న, అరటి, పత్తి పంటలకూ మద్దతు ధరలు కల్పించాలంటూ ఏఓ అన్వేష్‌కుమార్, తహసీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.

వాడవాడలా కార్తిక పూజలు

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని భోగేశ్వర ఆలయంలో కార్తిక సోమవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. రాత్రి సహస్ర దీపాలంకరణ సేవలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. శ్రీవాసవీ కల్యాణమండపంలో పొంగు పాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురప్పస్వామి నామస్మరణతో మండపం ప్రతిధ్వనించింది. ఆర్య వైశ్య సంఘం నాయకులు, వాసవీ మాతృ మండలి సభ్యులు పాల్గొన్నారు.

గార్లదిన్నె గ్రామీణం: మండలంలోని కేశవాపురం, కమలాపురం, కె.కొట్టాలపల్లి, యర్రగుంట్ల, గార్లదిన్నె, మర్తాడు తదితర గ్రామాల్లో గౌరమ్మ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. అమ్మవారికి నేతితో చేసిన అట్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పెద్దపప్పూరు: మండలంలోని వరదరాయలపల్లి, ముచ్చుకోట, చాగల్లు గ్రామాల్లోని శివాలయాల్లో కార్తిక పూజలు ఘనంగా జరిగాయి. చిన్నపప్పూరులోని అశ్వర్థ ఆలయంలోని చక్రభీమలింగేశ్వరుడికి విశేష అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

బుక్కరాయసముద్రం: ప్రత్యేకాలంకారంలో కాశీవిశ్వేశ్వరుడు

పెద్దవడుగూరు: కొత్త వీరభద్రస్వామి గుడిలో కార్తిక పూజలు వైభవంగా జరిగాయి. మూలవిరాట్‌ను పూలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ధ్వజస్తంభానికి ఏర్పాటు చేసిన ఆకాశదీపాన్ని వెలగించారు.

పుట్లూరు, యల్లనూరు: పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని శివాలయాల్లో కార్తిక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధూపదీప, నైవేద్యాలు సమర్పించి భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

పామిడి: దీపాలంకరణ సేవలో మహిళా భక్తులు

బుక్కరాయసముద్రం, నార్పల: నార్పల, బుక్కరాయసముద్రంలో వెలసిన శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే రుద్రాభిషేకాలు నిర్వహించి, సాయంత్రం దీపాలు వెలిగించారు. బుక్కరాయసముద్రంలో పూలతో అలంకృతుడైన కాశీవిశ్వేశ్వరుడు నేత్రానందం కలిగించాడు.

యాడికి: మండలంలోని కోన క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు 1996-97 యాడికి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం చేశారు.

పల్లెల్లో కానరాని వెలుగులు

రూ.లక్షలు వెచ్చిస్తున్నా ఫలితమేదీ?



అనగానదొడ్డిలో వెలగని వీధి దీపం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుంతకల్లు నియోజకవర్గంలోని పల్లెల్లో వీధిదీపాలు వెలగక అంధకారం అలముకుంది. ఫలితంగా రాత్రివేళల్లో విష పురుగుల భయంతో గ్రామీణులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. మరోవైపు అధికారులు ప్రతి ఏటా కొత్త వీధిదీపాలు, మరమ్మతులకు రూ. లక్షలు వెచ్చిస్తున్నట్లు చేస్తున్నట్లు కాగితాల్లో లెక్కలు చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆమేరకు ఫలితం కనిపించడం లేదు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు నిధుల్లేవంటూ వీధిదీపాల ఏర్పాటుకు ముందుకు రావడం లేదు.

వీధిదీపాలు వెలిగేలా చూస్తాం

కొన్ని గ్రామాల్లో వీధిదీపాలు వెలగడం లేదని మా దృష్టికి వచ్చింది. ఏయే గ్రామాల్లో వెలగడం లేదో పరీక్షించి ఆయా పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. కొత్త వీధిదీపాలు కొనాలంటే నిధుల కొరత ఉంది. ఎక్కడైనా విద్యుత్తు స్తంభాలకు తీగలు తెగిపోయి దీపాలు వెలగకపోతే వెంటనే సరిచేయిస్తాం. గ్రామీణులు దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. **-ప్రభాకర్ నాయక్, ఎంపీడీవో, గుత్తి**

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

- గుంతకల్లు నియోజకవర్గంలో మూడు మండలాలు, 68 గ్రామ పంచాయతీలున్నాయి. గుత్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల ఏర్పాటుకు సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఏటా రూ.15 లక్షలు వెచ్చిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రెండుసార్లు ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా గ్రామాల్లో వెలుగులు కనిపించడం లేదు. ఊటకల్లు, అనగాదొడ్డి, పెద్దొడ్డి, తొండపాడు, బేతాపల్లి తదితర గ్రామాలు చీకట్లోనే మగ్గుతున్నాయి.
- గుంతకల్లు మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 14 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. నాగసముద్రం, వైటీ చెరువు, కసాపురం, పాతకొత్తచెరువు పెద్ద గ్రామ పంచాయతీలు. ఇంటి పన్నుల వసూళ్లు బాగున్నాయి. ఈ పంచాయతీల్లోని గ్రామాల్లో వీధిదీపాల ఏర్పాటు సక్రమంగా చేయలేదు. ఏటా గుంతకల్లు గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాలకే రూ.20లక్షలు పైగానే ఖర్చు చేస్తున్నారు.
- పామిడి మేజర్ పంచాయతీతో పాటు మరో 19 గ్రామ పంచాయతీలు, 7 గ్రామ సచివాలయాలున్నాయి. పామిడిలోని శివారు కాలనీల్లో వీధిదీపాల సమస్య అధికంగా ఉంది. ఇక్కడ ఏడాదికి దాదాపు రూ.10లక్షలు, మిగిలిన గ్రామాలకు రూ.10లక్షల వరకు ఆర్థిక, సాధారణ నిధులు వినియోగిస్తున్నా వెలుగులు పంచడం లేదు.

పోషకాహారంతోనే తల్లీబిడ్డ క్షేమం

బుక్కరాయసముద్రం: వైద్యశాలలో గర్భిణులకు అన్నదానం చేస్తున్న డాక్టర్లు, దాతలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని కొర్రపాడు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా వైద్యశాల పరిధిలోని గర్భిణులకు సోమవారం ఆమె ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి మాట్లాడారు. హైరిస్క్ ఉన్న వారికి అనంతపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయిస్తామన్నారు. రక్తహీనతతో బాధపడేవారికి ఐరన్ మాత్రలు ఇచ్చారు. ఆహారంలో క్రమం తప్పకుండా చేపలు, గుడ్లు, ఆకుకూరలు, పాలు ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం దాత బాలనాగిరెడ్డి సహకారంతో గర్భిణులకు అన్నదానం చేశారు. వైద్య సిబ్బంది పర్వీన్, శ్రీదేవి, కరుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో గర్భిణులకు అన్నదానం చేశారు. అంతకుముందు వైద్యాధికారి శివకార్తిక్‌రెడ్డి గర్భిణులకు పలు సూచనలు చేశారు. తహసీల్దారు షర్మిళ, హెడ్ నర్స్ శివకుమారి, స్టాఫ్ నర్స్ సుధారాణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని వైద్యాధికారిణి శ్రీవాణి కోరారు. కడవకల్లులో ఆమె గర్భిణులకు రక్త, బీపీ తదితర వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

పంచాయతీ కార్మికుల గోడు పట్టదా

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మేజర్ పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని సీపీఐ మండల కన్వీనర్ గంగాధర్ అన్నారు. ఆయన సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఈమేరకు ఎంపీడీవో మమతకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నాలుగు రోజులుగా కార్మికులు సమ్మెలో ఉండటంతో గ్రామంలో చెత్త దిబ్బలు పేరుకున్నాయని, మురుగు కాలువల నుంచి దుర్వాసన వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో కార్మికులతో చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి జడ్పీ అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తారురోడ్డు వేయాలంటూ ధర్నా

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె, పెనకచెర్ల డ్యామ్ రోడ్డు నుంచి కోటంక గ్రామం వరకు తారురోడ్డు వేయాలటూ రాయలసీమ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అక్బర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. గ్రామాల నుంచి ఆటోల్లో ర్యాలీగా వచ్చిన ఆందోళనకారులు గుంతలు పడిన రోడ్డుపై తారు వేయాలని డిమాండ్ చేశారు. కొంత దూరం రోడ్డు వేసేందుకు నిధులొచ్చాయని, విడతల వారీగా పూర్తిస్థాయిలో నిర్మిస్తామని అధికారులు తెలిపారు.

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

సుదర్శన చక్రాన్ని ట్రస్టుకు అందిస్తున్న సాయికుమార్

అనంతేశ్వరుడికి సుదర్శన చక్రం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని బెంగళూరు రోడ్డు శివబాలయోగి ఆశ్రమంలోని అనంతేశ్వరస్వామి ఆలయానికి విజయసాయి ట్రస్టు వ్యవస్థాపకుడు విజయ సాయికుమార్ ఖరీదైన సుదర్శన చక్రాన్ని వితరణ చేశారు. కార్తిక దీపోత్సవం పురస్కరించుకుని ఆలయానికి సుదర్శన చక్రాన్ని అందిస్తున్నట్లు ఆశ్రమ ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు జూటూరు అరవింద, సురేశ్, కలవల మల్లికార్జున, రత్నగిరి దేవరాజ్‌లకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశ్రమం ట్రస్టు, విజయసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049
అశోక్‌నగర్ : 8008573011

సమస్య : ఆదర్శనగర్ డోరు నంబరు 12/04/554 వద్ద చెత్తంతా పడేస్తున్నారు.
- బి.రెడ్డెప్ప

సమాధానం : పరిసరాల్లో చెత్తను వేయకుండా తగు చర్యలు తీసుకుంటాం.

సమస్య : నీరుగంటి వీధిలోని ఇడ్లీ సెంటర్ ఎదురుగా ఉన్న వీధిలో పగలు దీపం వెలుగుతోంది. -పవన్‌కుమార్

సమాధానం : దీపం పగలు వెలగకుండా తగు చర్యలు తీసుకుంటాం.

సమస్య : శారదానగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. రాత్రి వేళల్లో వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తోంది. -విష్ణు

సమాధానం : త్వరలోనే కుక్కలకు ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభిస్తాం.

(పై సమస్యలకు నగరపాలక ఇంఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ, డీఈ దాక్షాయణి సమాధానాలు ఇచ్చారు.)
- న్యూస్‌టుడే, అశోక్‌నగర్, శారదానగర్

సమస్య : తలుపూరు అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది.
-రామంజి, తలుపూరు

సమాధానం: నిధుల సమస్య కారణంగా నిర్మాణం ఆగిపోయింది. ఇప్పటికే ఉన్నతాధికారులకు సమస్య తెలియజేశాం. నిధులు వచ్చిన వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేస్తాం.
-లావణ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఆత్మకూరు
- న్యూస్‌టుడే, ఆత్మకూరు

సమస్య : ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయ్‌నగర్ 8వక్రాస్, ఎల్ఆర్‌జీ స్కూల్‌కు వెళ్లే దారిలో చెత్తకుండీ కిందకి పడిపోయింది. చెత్త అంతా రోడ్డు మీదకు వస్తోంది.
- మురళీ, చిన్మయ్‌నగర్

సమాధానం : కార్మికులను పంపి సమస్యను పరిష్కరిస్తాం. -మమత, పంచాయతీ కార్యదర్శి, ప్రసన్నాయపల్లి. - న్యూస్‌టుడే, రాప్తాడు

అటకెక్కిన సుందరీకరణ

- పిచ్చిమొక్కలతో విభాగినులు
- నిర్లక్ష్యంగా అధికారులు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే : స్వచ్ఛ భారత్, సుందరీకరణలో అనంత నగరం వెనుకబడుతోంది. నగరంలోని ప్రధాన రోడ్లలో సుందరీకరణపై దృష్టి సారించడం లేదు. నగరంలోని పలు కూడళ్లు, ప్రధాన రోడ్లలో మొక్కలతో అందంగా, ఆహ్లాదంగా ఉండాల్సిన చోట పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. మొక్కలు నాటి ప్రజలకు, పలు ప్రాంతాల నుంచి వచ్చే వారిని ఆకట్టుకొనే విధంగా తీర్చిదిద్దాల్సి ఉన్నా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.

● నగరంలోని ఎన్టీఆర్‌మార్గ్, శారదానగర్ ప్రధాన రోడ్లలో విభాగినుల నిండా మట్టిని నింపి వదిలేశారు. ఇంకొన్ని ప్రాంతాల్లో రోడ్ల వేసి మధ్యలో ఖాళీ ప్రదేశం వదిలేసి మొక్కలు నాటకుండా వదిలేశారు. మొక్కలు కంటే లాలిపప్ బోర్డులు ఎక్కువగా ఉన్నాయి.

అడుగు ఎత్తు ప్రమాదానికి మూలం

ఎన్టీఆర్ మార్గ్ గుత్తి రోడ్డు కూడలి నుంచి చెరువు కట్ట కింద ఉన్న తాడిపత్రి రోడ్డు వరకు కిలో మీటరు మేర ఎన్టీఆర్ మార్గ్ ఉంది. తెదేపా హయాంలో విభాగినులు ఎత్తుగా ఉండగా వైకాపా హయాంలో తారు రోడ్డు వేశాక ఎత్తు తగ్గింది. వైకాపా హయాంలో రోశయ్య కూడలి సమీపంలో కొత్తగా వేసిన విభాగినులు అడుగు ఎత్తు కూడా లేవు. పాఠశాలకు వెళ్లే వారు, పాదచారులు రోడ్డును దాటుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. విభాగినుల మధ్య మొక్కలు లేక పోవడంతో పిచ్చి మొక్కలు, అపరిశుభ్రత స్వాగతం పలుకుతోంది.

ఎన్టీఆర్‌మార్గ్‌లో అడుగు ఎత్తులో ఉన్న విభాగిని

మట్టి వేసి వదిలేశారు!

శారదానగర్ ప్రధాన రోడ్డులో విభాగినుల్లో ఇదీ పరిస్థితి

ఫెర్రర్‌నగర్, శారదానగర్ చివరి ప్రాంతం వరకు విభాగినులు ఏర్పాటు చేశారు. వీటి మధ్య మొక్కలు నాటి సుందరీకరణ చేయాలని మట్టితో నింపారు. నెలలు గడుస్తున్నా మొక్కలు నాటకుండా వదిలేయడంతో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. విభాగినులకు, మట్టికి రూ.లక్షలు వెచ్చించినా ఆశించిన ప్రయోజనం లేకుండా పోయింది. నిత్యం ఈమార్గంలో పరిసర ప్రాంత వాసుల రాకపోకలతో పాటు జేఎన్‌టీయూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు విద్యార్థులు వెళుతుంటారు. ఎంతో ఆహ్లాదంగా, అందంగా కన్పించాల్సిన ప్రాంతం పిచ్చి మొక్కలతో కళావిహీనంగా కన్పిస్తోంది.

నేత్రపర్వంగా.. శివపార్వతుల కల్యాణోత్సవం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని శ్రీకాశీ విశ్వేశ్వరాలయంలో కార్తిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ఛైర్మన్ నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు, ధర్మకర్తల ఆధ్వర్యంలో శివపార్వతులను ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. అంతకు మునుపు గౌరీ శంకరులకు ప్రాకారోత్సవం, అభిషేకం నిర్వహించి సహస్రనామార్చన చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు నరసింహశాస్త్రి ఆధ్వర్యంలో అర్చక బృందం చేసిన వేదమంత్రోచ్చారణ మైకుల ద్వారా హోరెత్తించింది. దేవాదాయశాఖ అధికారి పరమేశ్వర, నవీన్, అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకుడు

కార్తిక దీపాలు.. ఆధ్యాత్మిక వెలుగులు

అనంత సాంస్కృతికం: నగరంలోని శివాలయాల్లో కార్తిక దీపాలు వెలిగించేందుకు మహిళలు ఆలయాలకు తరలివచ్చారు. కార్తిక మూడో సోమవారం కావడంతో దీపాలు వెలిగించేందుకు మహిళలు అత్యంత ఉత్సాహం చూపారు. మొదటి రోడ్డు శివాలయం, మూడో రోడ్డు శిర్డీ సాయిబాబా ఆలయం, అశోక్‌నగర్ హరిహర దేవాలయం, శివబాలయోగి ఆశ్రమంలోని అనంతేశ్వరాలయం, శివకోటి ఆలయం, పాతూరు దత్తమందిరం, జడ్పీ ఎదురు శివాలయాలు ఇలా ప్రతి ఆలయంలో దీపారాధన చేసేందుకు మహిళలు తరలి వచ్చారు.

సాయిబాబా ఆలయ ఆవరణలో కార్తిక పూజలు

కోటి దీపోత్సవం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే : కార్తిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తపోవనం చిన్మయ జగదీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణం కమనీయంగా జరిగింది. ఆయా వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి కార్తిక కోటి దీపోత్సవంలో కనులపండువగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై దీపాలు వెలిగించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆత్మవిదానంద, బి.మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళపై దాడి హేయం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం మైలారంపల్లి గ్రామంలో దళిత మహిళపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ సభ్యుడు నెరమెట్ల ఎల్లన్న పోలీసులను కోరారు. సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో బాధితురాలితో కలిసి ఎస్పీ జగదీశ్‌కు వినతిపత్రం అందజేశారు. తక్షణమే వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు టీసీ, మార్కుల జాబితాలు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నాయి. అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి ఐకాస జిల్లా అధ్యక్షుడు అమర్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఆ విద్యార్థి సంఘం నాయకులు సోమవారం జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్యకి వినతి పత్రం సమర్పించారు.

నేడు ఉద్యోగ మేళా

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : మహిళా నిరుద్యోగుల కోసం అంబికా ఫౌండేషన్, దగ్గుపాటి ఫౌండేషన్ సంయుక్తంగా మంగళవారం ఉదయం 9 గంటలకు రుద్రంపేట కూడలిలోని మహర్షి వాల్మీకి భవన్‌లో ఉద్యోగ మేళా ఉంటుందని అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అర్హత 10వ తరగతి/ఇంటర్/డిప్లొమా/ఐటీఐ/డిగ్రీ పూర్తి చూసిన మహిళలు అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం చరవాణి : 8143852543, 9121973876 నంబర్లకు సంప్రదించాలని, మహిళా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

'కోటి సంతకాలతో కళ్లు తెరిపిద్దాం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణతో ప్రభుత్వం కళ్లు తెరిపిద్దామని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీంలు పేర్కొన్నారు. సోమవారం వైకాపా ఎస్టీసెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు.

'పాఠశాల బస్సుల తనిఖీకి గడువు పెంచాలి'

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేయడానికి కొంత గడువు ఇవ్వాలని జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం డిమాండ్ చేసింది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం నాయకులు సోమవారం జిల్లా రవాణాశాఖాధికారి వీరరాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇటీవల ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో ఈ నెల 15 నుంచి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేస్తున్నట్లు ఆర్టీఓ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై రాష్ట్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. కొంత గడువు పెంచాలని కోరారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, రాఘవేంద్ర, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మొక్కలతోనే మానవుల మనుగడ సాధ్యమని పంపనూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని పంపనూరు నగరవనంలో సోమవారం కార్తిక వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు అభివృద్ధి పేరుతో పచ్చని చెట్లను, అడవులను తొలగిస్తున్నారన్నారు. ప్రకృతిలో గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి సునామీలు, తుపానులు, కరవులు వస్తున్నాయన్నారు. నాణ్యమైన ఆక్సిజన్ కావాలన్నా కొనుక్కునే స్థాయికి చేరుతున్నామని, ఇప్పటికైనా ప్రకృతి కోసం మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటుతున్న అటవీశాఖ సిబ్బంది, పర్యాటకులు

అజాగ్రత్తగా ఉంటే.. అంతే!

నగరంలోని ప్రధాన కాలువ మీద ఉన్న వంతెనకు రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. పాతూరు బోయవీధి మీదుగా సంగమేష్ నగర్‌కు వెళ్లే దారిలో మరువ వంక ఉంది. దీని మీద చిన్న వంతెన ఉన్నా కనీసం రక్షణ గోడ లేదు. ఇదే మార్గంలోనే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, పనులకు వెళ్లే వారు ప్రమాదకరంగా వెళుతున్నారు. ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ముందున్న కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది. ఇక వర్షం వచ్చే సమయంలో ప్రమాదం జరిగితే వంకలో కొట్టుక పోయే దయనీయ స్థితి ఉంది. వంతెనకు రెండు వైపులా రక్షణ గోడ, ఇనుప కంచె ఏర్పాటు చేస్తే ముప్పు తప్పుతుందని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

ప్రజాసమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

అనంత నగరపాలక: ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకూడదని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని అధికార యంత్రాంగానికి సూచించారు. సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, రోడ్లు మరమ్మతులు తదితర అంశాలపై మొత్తం 13 ఫిర్యాదులు స్వీకరించారు.

రోడ్లను కప్పేస్తున్న ముళ్ల పొదల్లు

శివారు ప్రాంతాల్లో మట్టి రోడ్లను ముళ్ల పొదలను కమ్మేస్తున్నాయి. అసలే మట్టి రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నగరంలోని భాష్యంనగర్ శివారులోని పలు ప్రాంతాల్లో నివాసాల వద్దే పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. ఖాళీ ప్రదేశాలు ఉండటంతో అక్కడ ఎక్క తరబడి శుభ్రం చేయకపోవడంతో ముళ్ల పొదల్లు పెరిగి గుబురుగా ఉన్నాయి. రాత్రి వేళల్లో విషపురుగులు, పాములు బయటకు వస్తుండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, రాణినగర్

దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు నియంత్రించాలి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : దేశంలో దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు నానాటికీ అధికమవుతున్నాయని, కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం సీపీఐ జాతీయ సమితి దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడిన 11 ఏళ్లలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్‌తో సీపీఐ ఆధ్వర్యంలో నవంబరు 18న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు పాల్గొన్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదాం

రాణినగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచితే ప్రజలంతా ఆరోగ్యవంతులుగా ఉంటారని, దీనికి గాను అందరు కలిసికట్టుగా పనిచేద్దామని అనంతపురం గ్రామీణ చిన్నంపల్లి సర్పంచి శివం కర్ పిలుపునిచ్చారు. కురుగుంట గురుకుల పాఠశాల ఇంటర్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. తొలిరోజు సోమవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛభారత్ తదితర పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చిన్నంపల్లిలో విద్యార్థులు పంచాయతీ కార్యాలయం, వేంకటేశ్వరస్వామి దేవాలయ పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పరిశుభ్రతపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగరాజు, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

చిన్నంపల్లిలో ప్రదర్శనగా విద్యార్థులు, అధ్యాపకులు

చెత్తకు నిప్పు.. ఎప్పుడో కనువిప్పు

జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వస్తువుల కొనుగోలు నిమిత్తం నగరంలోని కమలానగర్‌కు జనం వస్తుంటారు. ఈక్రమంలో పాత డీఈఓ కార్యాలయం పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో ప్లాస్టిక్ కవర్లు, చెత్త కుప్పగా ఉండటంతో నిప్పు పెట్టారు. ప్లాస్టిక్ కవర్లు కాలడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ప్లాస్టిక్‌ను అంటించడంతో మరింత కాలుష్య కారకంగా మారింది. కాలిన చెత్త అంతా కాలువలో పడినా తొలగించకుండా అలాగే వదిలేశారు. నగరపాలిక అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

పర్యావరణాన్ని కాపాడుకుందాం

అరవిందనగర్ (అనంతపురం) న్యూస్‌టుడే: పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని సంరక్షించుకుందామని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా స్థానిక కేఎస్ఆర్ జూనియర్, బాలికల కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. బ్యాంకులో ఖాతాదారులకు అందిస్తున్న పలు సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రాంగణంలో బ్రాంచి మేనేజర్లతో వివిధ అంశాలను సమీక్షించారు. రుణం మంజూరుకు దరఖాస్తు చేసిన వారికి మంజూరు పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకు జీఎం జనార్ధనరావు, అనంతపురం రీజినల్ మేనేజర్ శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపల్ నాగరత్నమ్మ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి , తదితరులు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రాప్తాడు, న్యూస్‌టుడే : రాప్తాడు మండలం మాంటిస్సోరి ఎలైట్ విద్యార్థులు హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సమీరా, ఎండీ కృష్ణభరత్ తెలిపారు. అండర్-14 కేటగిరిలో 8వ తరగతి చదువుతున్న పవన్ తేజు, అండర్-19 కేటగిరిలో 10వ తరగతి చదువుతున్న రక్షిత, గురు వర్షిణి, ఇంటర్ చదువుతున్న లిఖిత్ జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 23,24,25వ తేదీల్లో ప్రకాశంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కోచ్ ఉదయ్, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదాన సేవ

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో సోమవారం అన్నదానం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం ఛైర్మన్ నరేంద్ర చౌదరి, ఈవో నాగేంద్రుడు, లక్ష్మీరెడ్డి, ప్రసాద్, అన్న వితరణ సభ్యులు పాల్గొనగా ఆలయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించి అన్నపదార్థాలకు సైతం పూజలు చేసి వడ్డించారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ అన్నవితరణ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నుంచి డిసెంబరు 27 వరకు (48 రోజులపాటు) కొనసాగే ఈకార్యక్రమంలో మాలధారణ స్వాములందరూ పాల్గొనాల్సిందిగా అన్నవితరణ సభ్యులు తెలిపారు. పాదయాత్ర వెళ్లే మాలధారణ స్వాములకు గార్లదిన్నె నుంచి మరూరు టోల్‌గేట్ వరకు స్వాముల దగ్గరకే వచ్చి అన్న ప్రసాద వితరణ చేస్తామన్నారు. మరింత సమాచారానికి చరవాణి : 98857 14079, 99636 89999, 94916 57777 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అన్న పదార్థాలకు పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు, దాతలు

బెంబేలెత్తిస్తున్న శునకాలు

గుల్జార్‌పేటలో రోడ్డుపై ఉన్న శునకాలు

నగరవాసులను శునకాలు బెంబేలెత్తిస్తున్నాయి. శారదానగర్, అశోక్‌నగర్, గుల్జార్‌పేట, రెండోరోడ్డు, మహాత్మా గాంధీకాలనీ తదితర ప్రాంతాల్లో వీధికుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఒకప్పుడు రాత్రిళ్లు మాత్రమే కుక్కలు వెంటపడేవి. ఇప్పుడా పరిస్థితిలేదు. పగలు ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్నా సరే వెంబడిస్తున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు వీధులు, రహదారుల్లో శునకాలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నగరపాలక అధికారులు ఆ దిశగా చర్యలు చేపడితే జనానికి ఇబ్బందులు తీరుతాయి. - అనంతపురం (జేఎన్‌టీయూ)

బి.యాలేరులో విద్యార్థుల శ్రమదానం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : మండలంలోని బి.యాలేరు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల వైస్ ఛైర్మన్ చక్రధర రెడ్డి సూచనలతో గ్రామంలో వారం రోజుల పాటు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి ఆనంద్ బాబు, సుదర్శన రెడ్డి తెలిపారు.

సమాజ సేవకుడికి సత్కారమాల

ఈశ్వరయ్యను సత్కరిస్తున్న రోటరీక్లబ్, ఉపాధ్యాయ సంఘం సభ్యులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, సఫాయి కర్మాచారీస్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మగట్టు ఈశ్వరయ్యను పలువురు సత్కరించారు. ఆయన సేవలను గుర్తించిన ఆసియా అంతర్జాతీయ కల్చరల్ అకాడమీ ఇటీవల గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన్ను రోటరీక్లబ్ సీనియర్ సభ్యులు కె.శాంతరాజ్, కె.భూపాల్‌నాయుడు, మాజీ సైనికుడు జి.వేణుగోపాల్, న్యాయవాది నీలం ఆంజనేయులు, టీచర్ల సంఘం నాయకుడు జి.వెంకటనారాయణ, ఎస్సీ సంఘం నాయకులు జి.ముత్యాలప్ప, బి.నాగరాజు, బలిజ సంఘం నాయకుడు ఎం.చంద్రశేఖర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను గుర్తుచేస్తూ శాలువా కప్పి జ్ఞాపికతో సన్మానం చేశారు.

విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ముగింపు సభ ఏర్పాటు చేశామని,దీన్ని జయప్రదం చేయాలని సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో గోడపత్రాలు విడుదల చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు 23 రోజుల పాటు బస్సుయాత్ర ప్రారంభించామన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రతి జిల్లాలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకున్నామన్నారు. ఈ నెల 11న అనంతపురం నగరానికి బస్సు యాత్ర రానుందన్నారు. ఆ రోజు నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీ, 12వ తేదీ సప్తగిరి కూడలిలో విద్యార్థులతో ముగింపు సభ నిర్వహిస్తున్నామన్నారు. దీనికి అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

రైల్వే స్టేషన్‌లో.. పని చేయని లిఫ్టులు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: అనంతపురం రైల్వే స్టేషన్‌లో నూతనంగా లిఫ్టులు ఏర్పాటు చేశారు. ఇవి రైల్వే ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చి ఆరు మాసాలు గడుస్తోంది. కొత్తవి అయినప్పటికీ వారంలో రెండు, మూడు రోజులు మొరాయిస్తున్నాయి. గత నెలలో ఓ లిఫ్టునకు తీగ ఊడి కింద పడిపోయింది. అందులో ప్రయాణికులకు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లిఫ్టుల నిర్వహణను గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. మహిళలు, వయస్సు పైబడిన వారు తమ లగేజీలను తలపై ఎత్తుకొని పట్టాలు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఒకటి, నాలుగు ప్లాట్‌ఫారాలపై ఉన్న లిఫ్టులు పని చేయలేదు. గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోయారు. అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి రోజూ సుమారు 5 వేలకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈక్రమంలో లిఫ్టుల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు

అనంతపురం రైల్వే స్టేషన్‌లో చాలా రోజులుగా లిఫ్టులు తరచూ మొరాయిస్తున్నాయి. ఇది వరకు ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా పనులు ప్రారంభం కాలేదు. జిల్లా కేంద్రంలో ఉన్న స్టేషన్ కావడంతో అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.
- మాధవరెడ్డి, అనంతపురం

వినియోగంలో లేని లిఫ్టు

(c) eenadu

సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

రాజీవ్ కాలనీలో అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్

చిన్నమండెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నమండెం మండలంలో బుధవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, పక్కాగృహాలు ప్రారంభించనున్న రాజీవ్ కాలనీ, దేవగుడిపల్లె సమీపంలో నిర్వహించనున్న ప్రజావేదిక, హెలిప్యాడ్‌కు పడమర వైపున పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యే స్థలాలను కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం తనిఖీ చేశారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అనంతరం చిన్నమండెం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆర్డీవో శ్రీనివాసులు సమావేశమయ్యారు. ఏఆర్ కల్యాణ మండపంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక సమావేశమై భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. ఆయా కార్యక్రమాల్లో రాజంపేట, మదనపల్లె సబ్ కలెక్టర్లు భావన, కల్యాణి, అదనపు ఎస్పీ వెంకటాద్రి, అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శాసనం.. పరిరక్షించుకుందాం

ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్లలోని తొలి తెలుగు శాసనాలను సినీ నటుడు సుమన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ రూపురేఖలు కోల్పోతున్న శాసనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట తొలి తెలుగు దివ్వె సంఘం వ్యవస్థాపకుడు పి.వి.ఎల్.ఎన్ రాజు, అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి తదితరులున్నారు. **- న్యూస్‌టుడే, ఎర్రగుంట్ల**

రాయచోటి: శివ లింగాకారంలో దీపాలు

పల్లకీపై ఊరేగుతున్న భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి

కైలాస వాసికి కార్తిక దీప శోభితం

కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు తరలి వెళ్లి దీపాలు వెలిగించారు. దీంతో ముక్కంటి దివ్యాలయాలు కాంతులీనాయి. ఇష్టదైవానికి కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

ఆలయంలో కోలాటం ప్రదర్శిస్తున్న మహిళా భక్తులు

మదనపల్లె: సామూహిక వ్రత పూజల్లో భక్తులు

దోచిపెట్టడంలో అతను ఘనాపాటి

- వైకాపా ఎమ్మెల్యేకు భూముల పందేరం
- రాజంపేట గత తహసీల్దార్ నిర్వాకం

రవిశంకర్‌రెడ్డి

ఈనాడు, కడప: రాజంపేట మండల నాటి తహసీల్దార్, అనంతపురం జిల్లా యువజన సంక్షేమ అధికారి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)గా పని చేస్తున్న ఎన్.రవిశంకర్‌రెడ్డిపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్ జయలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇదీ విషయం

రాజంపేట మండలం మండపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్లు 814/3, 814/4, 815/2, ఆకేపాడులో 56/8, 56/9లో ప్రభుత్వ భూములున్నాయి. వీటికి సరైన ఆధారాలు లేకుండానే వైకాపా రాజంపేట ఎమ్మెల్యే, జడ్పీ మాజీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో రవిశంకర్‌రెడ్డి నమోదు చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ ప్రభుత్వానికి నివేదించింది. ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. పది రోజుల్లో రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని.. లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇదీ ప్రభుత్వ అభ్యంతరం

- రాజంపేట గత తహసీల్దార్‌గా పని చేసిన సమయంలో మండపల్లి, ఆకేపాడు గ్రామాల్లో ప్రభుత్వ భూములను జిరాయితీ పట్టా పేరుతో ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు రవిశంకర్‌రెడ్డి బదిలీ చేశారు. ఈ భూములు ప్రభుత్వ రికార్డుల్లో యూఏడబ్ల్యూగా ఉన్నప్పటికీ అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో నమోదు చేశారు.
- తన పరిధిలోని వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వాటిని సరిచూసే బాధ్యతను విస్మరించారు. సరైన ధ్రువీకరణ లేకుండా భూముల వివరాలు మార్చినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. రికార్డుల్లో ఎటువంటి అసైన్‌మెంట్ ఆర్డర్లు లేకపోయినా వాటిని రద్దు చేయకపోవడం/అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం ద్వారా పరిపాలనా నిర్లక్ష్యానికి పాల్పడ్డారు.

ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే

- ప్రభుత్వ భూముల వర్గీకరణ మార్చేందుకు సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా, నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీ నష్టం కలిగించారు.
- డీకేటీ రిజిస్టర్లు, అసైన్‌మెంట్ కమిటీల్లో రికార్డుల్లో ఎలాంటి వివరాలు లేకపోయినా, తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో నమోదు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ మరిచి అధికార దుర్వినియోగం, అవినీతి, పరిపాలనా నిర్లక్ష్యం ప్రదర్శించారు.

విద్యుత్తు దీపాల అలంకరణలో పెద్ద దర్గా వెలుగులు

ముగిసిన పెద్ద దర్గా ఉరుసు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప అమీన్‌పీర్(పెద్ద దర్గా) ఉరుసు ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఉత్సవం చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పీఠాధిపతి ఆశీస్సులకు బారులు తీరారు. ఉత్సవం నిర్వహించిన అయిదు రోజులూ పలువురు ప్రముఖులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముషాయిరాను పురస్కరించుకుని దర్గా పీఠాధిపతిని ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. పండితులు, విద్వాంసులు, యాత్రికులు, భక్తులు.. పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్తివుల్ ఖాదరి ఆశీస్సులు పొంది తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారు.

ముషాయిరా ఉత్సవం సందర్భంగా కడప నగరంలో బాణసంచా కాంతులు

జిల్లా అంతటా అప్రమత్తం

రాయచోటి, న్యూస్‌టుడే: దిల్లీ బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. రాయచోటి, మదనపల్లె, రాజంపేట, పీలేరు వంటి పట్టణాలతో పాటు పలుచోట్ల విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. రాయచోటిలోని కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారిలోని శివాలయం కూడలి, నేతాజీ కూడలి, రాణా ప్రదేశాల్లో ట్రాఫిక్ సీఐ కుళాయప్ప ఆధ్వర్యంలో వాహనాలను ఆపి క్షుణ్నంగా తనిఖీ చేశారు. అనుమానిత ప్రదేశాలను జల్లెడ పట్టారు.

తెలుగు భాషా సూర్యుడికి నివాళులు

సీపీ బ్రౌన్ చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి

రాయచోటి, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యానికి సీపీ బ్రౌన్ చేసిన సేవలు ఎనలేనివని ఏఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి అన్నారు. సీపీబ్రౌన్ జయంతిని రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. అనేక తెలుగు రచనలను ఆంగ్లేయుడైన బ్రౌన్ వెలుగులోకి తెచ్చారని చెప్పారు. భాషా పరిశోధకునిగా ప్రాణం పోసి తెలుగు భాష సూర్యుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. యువత రచనా రంగంపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణ కలిగిన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శంకరమల్లయ్య, ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొంగొత్త ఉత్సాహం

మదనపల్లె మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో స్వాగత వేడుకలను సోమవారం రాత్రి సందడిగా నిర్వహించారు. తొలుత కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య**

ప్రైవేట్ డ్రోన్లు ఎగరేయొద్దు

రాయచోటి, చిన్నమండెం: చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో సీఎం చంద్రబాబు ఈ నెల 12న పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ డ్రోన్ కెమెరాలు, ఇతరత్రా పరికరాల వినియోగంపై అధికారులు నిషేధం విధించారు. ముందస్తు అనుమతి లేకుండా గగన తలం నుంచి వీడియోలు చిత్రీకరించడం చేయొద్దని కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శిక్షణకొచ్చిన ఐఏఎస్‌లు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ట్రైనీ ఐఏఎస్‌లు తరుణ్ యాదవ్, హర్షవర్ధన్, తన్మయ్, సౌరబ్‌కుమార్, వినీత్ యాదవ్, తనక. డి. ఆనంద్ లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని బి.యర్రగుడి, కోనంపేట గ్రామాల్లో సోమవారం పర్యటించారు. గ్రామ పరిపాలన, అధికారుల పని విధానాన్ని తెలుసుకున్నారు. భూ సమస్యలు, గ్రామాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో చర్చించారు. కోనంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న చికిత్సలు, అందుబాటులో ఉన్న పరికరాలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో సభా భవనంలో అధికారులతో సమావేశమయ్యారు. మండలంలోని అధికారులు.. పని విభజన, గ్రామాల్లోని సమస్యలు.. పరిష్కారం వంటి విధానాలను అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ ఐఏఎస్‌లు

కారుతో పోలీసుల దొంగాట

ములకలచెరువు, న్యూస్‌టుడే: పీటీఎం ఎస్సై హరిహరప్రసాద్ కారు ములకలచెరువు నుంచి మదనపల్లె వైపు వెళ్తూ.. ఎదురుగా వస్తున్న శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన సుల్తాన్(26) ద్విచక్ర వాహనాన్ని ఇటీవల ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని 108 వాహనం వచ్చే వరకు ఉండి మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. అనంతరం దొంగాటకు తెర లేపారు. ప్రమాదానికి కారణమైన కారు నంబర్ ప్లేట్ తొలుత తొలగించారు. ఆ తర్వాత ములకలచెరువు సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రహస్యంగా దాచి పెట్టారు. ఆపై రాత్రికి రాత్రే పోలీస్ స్టేషన్‌కు కాకుండా రహస్య ప్రాంతానికి తరలించారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని మాత్రం స్టేషన్‌కు తరలించడం గమనార్హం.

ప్రమాదానికి కారణమైన పీటీఎం ఎస్సై కారు

- **నాలుగు రోజులు.. కేసూ లేదు:** ప్రమాదం చోటుచేసుకుని ఇప్పటికి నాలుగు రోజులు. అయినా కేసులో ఎలాంటి పురోగతి లేదు. క్షతగాత్రుడి కుటుంబీకులు ఆదివారం స్టేషన్ చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. ఈ విషయమై ములకలచెరువు ఎస్సై నరసింహుడు మాత్రం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని చెబుతున్నారు. కానీ ఇప్పటి వరకు చేసింది లేదు. ములకలచెరువు పోలీసులు ఆసుపత్రికి చేరుకుని బాధితుడికి చికిత్స అందించేలా చూస్తున్నారు. అంతకుమించి అతనికి న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మహిళలూ.. చేస్తారా పరిశోధనలు!

ఐఐఎంలో అయిదు రోజుల శిక్షణ

కమలాపురం, న్యూస్‌టుడే: మహిళలు అవని సగం. పలు రంగాల్లో వారే కీలకం. ఎదురవుతున్న అడ్డంకులు అధిగమిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. అదే సమయంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కొన్ని అవరోధాలు, వ్యక్తిగత సమస్యలతో ఇప్పటికీ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అధిగమించేందుకు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆవిష్కరణల రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ(డీఎస్టీ) తనవంతు కృషి చేస్తోంది. అందుకు విశాఖ శివారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది.

- **అర్హులు ఎవరంటే!:** పీహెచ్‌డీ లేదా ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి(ఆర్అండ్‌బీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్స్‌లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శిక్షణకు అర్హులు.
- **ఏం చెబుతారంటే?:** మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాలలో సన్నద్ధం చేయడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించడం ద్వారా వారికి సాధికారిత కల్పిస్తారు. వీటిపై బృంద చర్చలు నిర్వహిస్తారు.
- సవాళ్లతో కూడిన పరిస్థితులు, పరిపాలనా బాధ్యతలు, వృత్తిపరమైన అడ్డంకులను అధిగమించి అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవచ్చో నేర్పుతారు.
- లింగ బేధాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలను అందిస్తారు. పరిశోధనల్లో రాణించేలా నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.
- శిక్షణ ఖర్చులను డీఎస్టీ భరిస్తుంది. పాల్గొనేవారికి ఐఐఎం విశాఖ ప్రాంగణంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు.

ఎప్పుడంటే: డిసెంబరు 8 నుంచి 12 వరకు

వేదిక ఎక్కడంటే:	దరఖాస్తు ఎలా.?:
ఐఐఎం విశాఖపట్నం, గంభీరం	training.dst.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

బంగారం.. ఇదేం వ్యవహారం!

చోరులతో వ్యాపారుల కుమ్మక్కు

- ఓ బంగారు దుకాణం యజమాని దొంగ నుంచి కొనుగోలు చేసినట్లు ఇటీవల ఓ కేసు దర్యాప్తులో భాగంగా నేర విభాగం పోలీసులు గుర్తించారు. సదరు దుకాణం యజమాని నుంచి సుమారు రూ.45 లక్షల విలువైన బంగారాన్ని రికవరీ చేశారు.
- తవ్వకాల్లో వెలుగు చూసిన బంగారాన్ని మరో దుకాణ యజమాని గతంలో కొనుగోలు చేశారు.

గాలివీడు, న్యూస్‌టుడే

జిల్లాలో వాణిజ్య కేంద్రంగా గాలివీడు అభివృద్ధి చెందుతోంది. అందుకు అనుగుణంగానే బంగారం దుకాణాలు వెలుస్తున్నాయి. కొందరు వ్యాపారులు లాభాల ఆశతో అడ్డదారులు తొక్కుతున్నారు. దొంగలతో చేతులు కలిపి చోరీ బంగారం కొనుగోలు చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించి చీకటి వ్యాపారం సాగిస్తున్నారు. కొన్ని దుకాణాల ఎదుట కనీసం బోర్డు కూడా ఉండదు. అయినా ఏళ్లుగా వ్యాపారం సాగిస్తున్నారు. ఇటీవల తనిఖీలకు అధికారులు వచ్చారు. విషయం తెలుసుకున్న పలువురు తమ దుకాణాలను మూసివేయడం గమనార్హం.

- **అక్రమంగా దిగుమతి:** గాలివీడులో బంగారం కొనుగోలుకు గ్రామీణులు ఎక్కువ మంది వస్తుంటారు. ఇతర ప్రాంతాల కంటే కాస్త తక్కువ ధరకు వ్యాపారులు ఇక్కడ విక్రయిస్తుండమూ ఇందుకు ఓ కారణం. కొందరు వ్యాపారులు ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వివిధ రూపాల్లో కిలోల కొద్దీ బంగారాన్ని అధికారుల కళ్లుగప్పి తెస్తున్నారు. దొంగలు కొట్టేసిన సొత్తును కొనుగోలు చేసి ఆభరణాలుగా మారుస్తున్నారు. బిల్లులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. నగలపై తప్పనిసరిగా హెచ్‌ఐయూడీ సంఖ్య నమోదు చేయాలనే విషయాన్ని విస్మరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాల్సి ఉంది. లేకుంటే రూపాయి రూపాయి కూడగట్టి కొనుగోలు చేసే ప్రజలు నష్టపోవాల్సి ఉంటుంది.

విద్యార్థులను విజయపథంలో నడుపుదాం

రాయచోటి, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలల్లో వంద శాతం ఫలితాల సాధనకు అందరూ కృషి చేయాలని ఆ పాఠశాలల రాష్ట్ర సంచాలకుడు డి.దేవానందరెడ్డి తెలిపారు. రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 'విజయపథం' కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని చెప్పారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు వారంలో ఒక రోజు పదో తరగతి పాఠ్యాంశాలను బోధించి పరీక్ష నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. త్వరలో అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఈవో సుబ్రహ్మణ్యం, జీసీడీవో సుమతి, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ జీసీడీవో యశోద, సెక్టోరల్ అధికారులు చంద్రశేఖర్, జనార్దన్, వెంకట్రామయ్య, జిల్లాలోని 22 కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేజీబీవీ పాఠశాలల రాష్ట్ర సంచాలకుడు దేవానందరెడ్డి

నా కుమారుడిని చంపండి.. డబ్బిస్తా

వేధింపులతో కసాయిగా మారిన తల్లి	ఎంబీఏ విద్యార్థిని హతమార్చిన ముఠా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: నవ మాసాలు మోసిన కన్న తల్లే.. కసాయిగా మారి తన కుమారుడి హత్యకు కుట్ర పన్నింది. కడుపున పుట్టిన బిడ్డ ఎలాంటి వాడైనా భరించే అమ్మే.. అతన్ని అనంత లోకాలకు పంపేలా చేసింది. బి.కొత్తకోట మండలం గుడిసెవారిపల్లెలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సీఐ గోపాల్‌రెడ్డి సోమవారం విలేకరులకు వివరించారు. శ్యామలమ్మది గుడిసెవారిపల్లె. ఆమెకు జయప్రకాశ్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి కుమారులు. భర్త చనిపోవడంతో వ్యవసాయం చేస్తూ వారిని చదివిస్తోంది. జయప్రకాశ్‌రెడ్డి ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మద్యం మత్తుకు బానిసయ్యాడు. కళాశాలకు వెళ్లడం లేదు. తన వాటా ఆస్తి పంచి ఇవ్వాలని తల్లిని వేధిస్తున్నాడు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ గోపాల్‌రెడ్డి

- **రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించండి:** హత్యకు పన్నాగం పన్నిన మహేష్ తన స్నేహితులతో ఈ నెల ఆరో తేదీ రాత్రి గుడిసెవారిపల్లె వెళ్లాడు. జయప్రకాశ్‌రెడ్డిని తుమ్మనంగుట్ట వంతెన వద్ద మద్యం తాగేందుకు తన వాహనంలో తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న ములకలచెరువు మండలం రామానాయునికోటకు చెందిన గీతాల భానుప్రకాశ్, ములకలచెరువుకు చెందిన పి.సాయిగణేశ్, సి.హెచ్.ఆకాశ్, శ్రీసత్యసాయి జిల్లా మార్పురివారిపల్లెకు చెందిన కిరణ్, రాహుల్ ప్రమోద్, చంద్రాయునిపల్లెకు చెందిన హరిప్రసాద్‌లతో కలిసి జయప్రకాశ్‌రెడ్డిపై బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. విషయాన్ని శ్యామలమ్మకు చరవాణి ద్వారా తెలిపారు. తన కుమారుడ్ని చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ఆమె సూచించింది. దీంతో మహేష్.. క్షతగాత్రుడిని గుడిసెవారిపల్లె వద్ద రోడ్డుపై తోసేశాడు. ఆ తర్వాత బండరాయితో తలపై కొట్టి.. స్క్రూ డ్రైవర్‌తో కాళ్లపై పొడిచి ప్రాణాలు తీశాడు. ఈ నెల ఏడో తేదీ ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. హతుడి సోదరుడు గిరివర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి.. నిందితులను అరెస్టు చేశారు.

రూ. 6 లక్షలకు సుపారీ

మద్యానికి బానిసైన కుమారుడు రోజూ గొడవ పడుతుండటాన్ని శ్యామలమ్మ తట్టుకోలేక పోయింది. అతన్ని అడ్డుతొలగించుకోవాలని నిర్ణయించుకుంది. టమాట కాయలు మార్కెట్‌కు తరలించే క్రమంలో తనకు పరిచయమైన పీటీఎం మండలం నాగన్నకోటకు చెందిన మినీ లారీ డ్రైవర్ మహేశ్‌కు విషయం తెలిపింది. తనకు రూ. 10 లక్షలిస్తే చంపేస్తానని అతను చెప్పడంతో బేరాలకు దిగింది. రూ.6 లక్షలు ఇస్తానంటూ ముందుగా రూ. 50,000 చెల్లించింది.

కడప మీదుగా అజ్మీర్‌కు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నుంచి అజ్మీర్‌కు కడప మీదుగా ప్రత్యేక రైలు(నంబర్ 06181) నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. రద్దీని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ రైలును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- **ఎప్పుడెప్పుడు:** 13, 20, 27, డిసెంబరు 4 తేదీల్లో.., రైలు(నంబర్ 06182) 16, 23, 30, డిసెంబరు 7వ తేదీల్లో(తిరుగు ప్రయాణం)
- **నిలుచు స్థలాలు:** కోయంబత్తూరులో బయలుదేరి ఈరోడ్, సేలం, కాట్పాడి, రేణిగుంట మీదుగా గురువారం మధ్యాహ్నం 12.58 గంటలకు కడప, 1.23కు ఎర్రగుంట్లకు చేరుకుంటుంది. గుత్తి, కర్నూలు సిటీ, కాచిగూడ, నాందేడ్, సూరత్, వడోదర మీదుగా శనివారం ఉదయం 10.40 అజ్మీర్‌కు, 11.20 మదార్‌కు వెళ్తుంది. మదార్ నుంచి రాత్రి 11.50 గంటలకు బయలుదేరి అజ్మీర్‌కు అదేరోజు అర్ధరాత్రి 12.15 గంటలకు చేరుకుని.. మంగళవారం సాయంత్రం 5.23 గంటలకు ఎర్రగుంట్ల, కడపకు 6.05 గంటలకు చేరుకుంటుంది.

రైతేరాజు 6లో

(c) eenadu

రబీలో సాగు చేస్తే వేరుసెనగ

కడప, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో రబీలో వేరుసెనగ ప్రధానంగా సాగు చేస్తారు. సాగునీటి వనరుల కింద ఈ పంట సాగు చేసి నీటి యాజమాన్యంలో శాస్త్రీయ విధానాలు పాటించాలని ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్.కృష్ణప్రియ సూచించారు. నాణ్యమైన అధిక దిగుబడులు పొందాలంటే విత్తనం రకాలు, ఎంపిక, విత్తనశుద్ధి, కలుపుతీతలో మెలకువలు పాటించాలన్నారు.



అనువైన రకాలు : జె.ఎల్-24, ట్యాగ్-24, కదిరి-9, కదిరి-6

నేలలు : ఎర్ర నేలలు, ఇసుకతో కూడిన నీరు నిల్వని భూములు అనుకూలం. **సాగు సమయం:** నవంబరు, డిసెంబర్‌తో పాటు వచ్చే ఏడాది జనవరిలో సాగు చేసుకోవచ్చు. **దుక్కులు:** భూమిని రెండుసార్లు మెత్తగా కలియ దున్నాలి. చివర్లో కల్టివేటర్‌తో యంత్రంతో సమతల పరచాలి. వర్షపు నీరు బయటకు వెళ్లడానికి మార్గాలను ఏర్పాటు చేయాలి. వాన నీరు పొలంలో నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

కలుపు నివారణ : భూమిలో విత్తనం వేసిన వెంటనే లేదా ఒకటి, రెండు రోజుల్లోపు ఎకరాకు లీటరు నీటిలో పెండిమిథాలిన్ 30 శాతం ద్రావణం లేదా అలాక్లోర్ 50 శాతం ద్రావణం ఏదో ఒక రకాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేయాలి. విత్తిన 20-25 రోజుల లోపల గొర్రుతో అంతర కృషి చేసి మొక్కల మొదళ్లకు మట్టిని ఎగదోసి కలుపు నిర్మూలనతో పాటు ఊడలు భూమిలోకి దిగి బాగా వృద్ధి చెందుతాయి.

విత్తన మోతాదు : ఎకరాకు 65-70 కిలోలు కావాలి.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజెబ్ 50 శాతం 3 గ్రాములు+కార్బెండిజమ్ 25 శాతం 3 గ్రాములు లేదా మాంకోజెబ్ 3 గ్రాములు, ట్రైకోడెర్మావిరిడి పొడి మందును 8 గ్రాములు పట్టించాలి. కాండం కుళ్లు, వైరస్ తెగుళ్లు, వేరు పురుగు ప్రాంతంలో కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్.ఎల్ 2 మి.లీ చొప్పున కలిపి శుద్ధి చేసుకోవాలి. కొత్తగా సాగు చేసినప్పుడు విత్తనానికి రైజోబియం మిశ్రమాన్ని పట్టించాలి. మొదలు, వేరు, కాండం కుళ్లు ఎక్కువగా ఆశించే భూముల్లో కిలో విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి 10 గ్రాములతో మిశ్రమం చేయాలి.

విత్తే విధానం : విత్తనాన్ని గొర్రుతో లేదా నాగలి చాళ్లలో లేదా ట్రాక్టర్‌తో నడిచే విత్తు యంత్రంతో విత్తాలి. విత్తే సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి. విత్తనాన్ని 5 సెం.మీ లోతు మించకుండా వేసుకుంటే ఎంతో మేలు.

ఎరువులు : భూసార పరీక్షలను అనుసరించి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలి. దుక్కిలో ఎకరాకు 4-5 టన్నుల సేంద్రియ ఎరువులు వేయాలి. భాస్కరం 100 కిలోలు, పొటాష్ 33 కిలోలను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. వర్షాధారపు పంటకు ఎకరాకు 18 కిలోలు యూరియాను విత్తే సమయంలో వేయాలి. నీటిపారుదల కింద యూరియా 18 కిలోలు, పైరు 30 రోజుల వయసులో ఉన్నప్పుడు తొలి పూత దశలో తొమ్మిది కిలోలు వేసుకోవాలి. జిప్సంను 200 కిలోలను 40-45 రోజుల్లో వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో 8-9 తడులు పెడితే సరిపోతుంది. విత్తే ముందు నేల బాగా తడిచేటట్లు నీరు పెట్టి తగినంత చెమ్మ ఉన్నప్పుడు విత్తనం వేయాలి. రెండో తడి విత్తిన 20-25 రోజులకు (మొదటి పూత దశకు) ఇవ్వాలి. తద్వారా నేల లక్షణం, బంక మట్టి శాతాన్ని అనుసరించి 7-10 రోజుల వ్యవధితో ఉంచాలి. విత్తిన 45-50 రోజుల నుంచి 85-90 రోజుల వరకు సున్నితమైన దశ నుంచి కాయలు ఊడల దిగే దశ వరకు నీటిని తుంపర పరికరాల ద్వారా ఇవ్వడం ఉత్తమం. ఈ పద్ధతిలో సాగు చేసే వారు 25 శాతం సాగునీటిని ఆదా చేసుకోవచ్చు.

పిడుగుల వేళ.. పశువులు జాగ్రత్త

మినీ గోకులంలో పాడి పశువులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: వర్షాల సమయంలో పాడి పశువులు, సన్న జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ కె.గుణశేఖర్ పిళ్లై తెలిపారు. వాతావరణ, విపత్తుల శాఖ నుంచి ముందస్తుగా వాటి సమాచారాన్ని ప్రజలకు పత్రికలు, టీవీలు, చరవాణుల ద్వారా చేరవేస్తున్నారు. ఈ విషయాన్ని పాడి, జీవాల పోషకులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పిడుగులు నుంచి పశువులను కాపాడుకొనేందుకు పోషకులు వర్షం కురుస్తున్న సమయంలో మేతకు తోలుకెళ్లకూడదు. పశువులను షెడ్లు, పాకల్లో ఉంచాలి. ఇలా చేయడంతో పిడుగులు పడే ప్రాంతాల్లో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు. వరదలు వచ్చే సమయంలో వాగులు, వంకలు పారుతున్నప్పుడు తీసుకెళ్లకూడదు. షెడ్లలోనే ఉంచుకొని శుభ్రమైన నీటిని పశువులకు అందించాలి. లోతట్టు ప్రాంతాల్లో ఉంచకుండా మిట్ట ప్రాంతాలకు తరలించాలి. వర్షాలకు ఎక్కువగా తడవకుండా చూసుకోవాలని జేడీ సూచించారు.

చిట్కా

కీర దోస.. లాభాలు పండంగ

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం దాసిరెడ్డిపల్లెకు చెందిన రైతు సుధాకర్‌రెడ్డి కీరదోస సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. తనకున్న 1.5 ఎకరాల్లో పంట సాగు చేశారు. పొలాన్ని బాగా దుక్కి చేసి పది ట్రాక్టర్ల పశువుల ఎరువు కలిపారు. దుక్కిన 20 రోజుల పాటు ఆరబెట్టి 4x4 అడుగుల వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. బెడ్లకు బిందు సేద్యం ఏర్పాటు చేశారు. అందులో హైబ్రిడ్ రకం కీరదోస మొక్కలు నాటారు. వాటి ఎదుగుదలకు 50 కిలోల పోషక ఎరువులను రెండు దఫాలుగా అందించారు. నెల రోజుల వ్యవధిలోనే మొక్కల్లో తీగలు పారాయి. తీగలను వేలాడదీసేందుకు కట్టెలను ఊతంగా అమర్చారు. 45 రోజులకే తోట పూత, పిందె దశకు చేరింది. వాటి క్రిమి, కీటకాలు ఆశించకుండా రెండు దఫాలుగా క్రిమిసంహారక మందులు పిచికారీ చేశారు. సాగుకు రూ. లక్ష ఖర్చు చేశారు. రెండు నెలలకే దిగుబడి ప్రారంభమయింది. ఇప్పటికి తోట నుంచి 150 బస్తాల దిగుబడి వచ్చింది. పంట కాలానికి మరో 300 బస్తాల వరకు దిగుబడి వస్తుందని చెబుతున్నారు. సాగు వ్యయం పోనూ రైతుకు రూ.2.5లక్షల వరకు ఆదాయం వస్తున్నట్లు రైతు చెప్పారు.

రైతు సాగు చేసిన కీరదోస తోట

కీరదోస కాయలు

రైతేరాజు

ప్రశ్న: చిక్కుడు ఆకుల్లో అడుగ భాగాన పేనుబంక ఆశించింది. నివారణ తెలపగలరు.- రామచంద్రరాజు, రైతు

సమాధానం: చిక్కుడులో పేనుబంక నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయడంతో నివారించవచ్చు.

- నాగ లక్ష్మి, ఏవో రాజంపేట.

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఆ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో వేగంగా, నాణ్యతతో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి పలు వినతులు స్వీకరించారు. వాటిలో కొన్ని..

★ గుర్రంకొండ మండలం రామిరెడ్డిగారిపల్లెకు చెందిన నాగభూషణమ్మ తనకు ఈ ఏడాది జులై 19న ఆర్టీసీ బస్సు ప్రమాదంలో కాలు విరిగిందన్నారు. అప్పటి నుంచి చక్రాల కుర్చీకే పరిమితం అయ్యానని పింఛను మంజూరు చేయాలని కోరారు. ★ సుండుపల్లికి చెందిన బొమ్మిరెడ్డి భాగ్యమ్మ భర్త బి.కృష్ణ గతేడాది మృతి చెందారు. నిరుపేదరాలైన తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ★ మదనపల్లె మండలం కొత్తవారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనుములవారిపల్లెకు చెందిన ఏనుమల ఆదే కాలనీలో తన భర్త సుబ్బమ్మ పేరున ప్రభుత్వం మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించిందన్నారు. స్థానికుల వినతి మేరకు ఆ స్థలాన్ని ప్రజా సౌకర్యానికి వదిలాము. అయితే ఆ స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించి విక్రయించారన్నారు. విచారణ జరిపి ఆ స్థలాన్ని తిరిగి తనకు ఇప్పించాలని విన్నవించారు. ★ బి.కొత్తకోటకు చెందిన చైత్ర తాను కూలీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. తమ కుమారుడు కె.పునీత్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అయితే అతనికి తల్లికి వందనం డబ్బులు ఇంత వరకు జమ కాలేదని డీఆర్వోకు అర్జీ సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీ సర్వేయర్ భరత్‌కుమార్, జీఎస్‌డబ్ల్యుఎస్ ఎస్.లక్ష్మీపతి, డ్వామా పీడీ వెంకటరత్నం, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అర్జీదారుల సమస్యలు వింటున్న జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు

ముదివేడు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని ముదివేడు ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతూ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రైతుల నుంచి తీసుకున్న భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా గత ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలని డిమాండు చేశారు. అనంతరం డీఆర్వో మధుసూదన్‌రావుకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుధీర్‌కుమార్, సీపీఐ నాయకుల ఎస్.శ్రీనివాసులు, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, రైతులు

ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

గుర్రంకొండ, న్యూస్‌టుడే : తిరుపతిలో జరిగిన ఫెన్సింగ్ పోటీల్లో గుర్రంకొండ జడ్పీ ఉన్నత పాఠశాల (తెలుగు) విద్యార్థులు హరినాథ్, ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రవీంద్రనాథ్, పీడీలు పద్మలత, శ్రావణి తెలిపారు. నేడు రాజమండ్రిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : స్థానిక వైఎస్ఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం కోళ్లబైలు పంచాయతీకి చెందిన ఆ కాలనీవాసులు సబ్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. కోళ్లబైలు-1లోని వైఎస్ఆర్‌కాలనీతోపాటు, ఇందిరమ్మకాలనీల్లో రోడ్డు సౌకర్యాలు లేవని, కాలనీలో కొందరు కాలువలు పూడ్చేస్తుండటంతో మురుగు రోడ్లపై, ఇళ్ల మధ్య నిలిచి దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దోమల నిలయంగా మారి ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని డీఏవో నిర్మలాదేవికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాలనీ, ఇందిరమ్మకాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న కాలనీవాసులు

రాష్ట్ర స్థాయి పోటీలకు కురబలకోట విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కురబలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు మహేంద్రనాయక్ తెలిపారు. మదనపల్లెలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి అండర్-14 బాలుర జట్టులో కె.సన్నీ, బాలికల జట్టులో పి.సఫీన ఎంపికయ్యారన్నారు. అలాగే పలమనేరులో జరిగిన అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో జయనవ్యశ్రీ ఎంపికైందన్నారు. ఎంపికైనా క్రీడాకారులను ప్రధానోపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయుడితో పాటు సిబ్బంది అభినందించారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి

ఇంజినీరింగ్ తప్పి.. డ్రగ్స్ బాట

● సరఫరాదారుగా జిల్లా యువకుడు

ఈనాడు - అమరావతి: ఇంజినీరింగ్‌లో చేరి సబ్జెక్టులు తప్పాడు. ఉపాధికి బెంగళూరు వెళ్లాడు. అక్కడ వ్యసనాలకు బానిసయ్యాడు. ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తూ.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారి సరఫరా చేస్తున్నాడు. ఎట్టకేలకు విజయవాడ పోలీసులకు చిక్కాడు.

మధుసూదన్ రెడ్డి

★ ఇదీ కేసు నేపథ్యం: గత ఆగస్టులో బెంగళూరులో ఎండీఎంఏ కొని.. విశాఖ తీసుకెళ్తూ 19.1 గ్రాములతో శ్రీవాత్సవ్, హవీలా విజయవాడలో పట్టుబడ్డారు. దీనిపై మాచవరం ఠాణాలో కేసు నమోదవగా ఇప్పటికి ముగ్గురు అరెస్టయ్యారు. నాటి నుంచి స్వరూప్‌రాజ్, మధుసూదన్‌రెడ్డిల కోసం పోలీసులు అన్వేషించగా.. తాజాగా మధుసూదన్‌రెడ్డి దొరికాడు.

★ ర్యాపిడో డ్రైవర్‌గా మారి: అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం కంభాలపల్లి వాసి మధుసూదన్‌రెడ్డి. తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. చెల్లెలు ఇంజినీరింగ్ చదివి బెంగళూరులో ఉద్యోగం చేస్తోంది. ఇతను 2022లో చెన్నైలో ఇంజినీరింగ్ చదివినా. . పలు సబ్జెక్టులు మిగలడంతో ఏదో ఒక ఉపాధి కోసం బెంగళూరు వెళ్లాడు. అక్కడ ఏ ఉద్యోగంలోనూ నిలకడ సాధించలేదు. ప్రస్తుతం ర్యాపిడోలో ద్విచక్ర వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోరిన వారికి ఎండీఎంఏ సరఫరా చేసేందుకు దీనినే సాధనంగా ఎంచుకున్నాడు. ఇతని ఆచూకీ కోసం శనివారం రాత్రి విజయవాడ నుంచి ప్రత్యేక బృందం బెంగళూరు వెళ్లింది. అతను ఉండే వసతి గృహంలో అదుపులోకి తీసుకుని కారులో విజయవాడ తరలించారు. ఇతను గతంలోనూ అరెస్టై సుమారు 68 రోజులు జైలులో ఉన్నాడు. బెయిల్‌పై విడుదలై బెంగళూరు వచ్చి డ్రగ్స్ సరఫరా ప్రారంభించాడు.

కార్పొరేషన్ల డైరెక్టర్ల నియామకం

అరవిందనగర్ (కడప), ఖాజీపేట, గాలివీడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రొద్దుటూరుకు చెందిన చంద్రశేఖర్ పెట్ట, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా కడపకు చెందిన లోమడ చంద్రమోహన్‌రెడ్డి, ఏపీ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్లుగా మైదుకూరు నియోజకవర్గానికి చెందిన సుబ్బయ్య గోవిందు, అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఆనంద్ చెన్నూరిని నియమించింది.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ANDHRA PRADESH

LiFE Lifestyle for Environment

ప్రాంతీయ కార్యాలయం, కడప, డి.నెం.72/272-5-18, 1వ అంతస్తు, కర్నూలు- చిత్తూరు ఎన్‌హెచ్-40 రోడ్డు, వినాయకనగర్ సర్కిల్ దగ్గర, కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003.ఫోన్: 08562-244594, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి ఇ.ఐ.ఎ. ప్రకటన ఎస్.ఒ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్ ప్రకారం, **"మెస్సర్స్ అరుంధతి మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సర్వేనెం.1314/పి, బురకాయలకోట (గ్రామం), ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.70 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో 2.528 హెక్టార్ల విస్తీర్ణంలో 30,118.20 టిపిఏల సామర్థ్యం గల క్వార్ట్జ్ మైనింగ్ చేయుటకు** ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప జిల్లా వారు జారీ చేయు ప్రకటన. **ప్రతిపాదకుడు ఇచ్చిన ప్రాజెక్ట్ వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి:**

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్ అరుంధతి మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్,(2.528 హెక్టార్ల క్వార్ట్జ్ మైను) సర్వేనెం.1314/పి బురకాయలకోట (గ్రామం), ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా. సెల్: 91439 92222
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వేనెం.1314/పి బురకాయలకోట (గ్రామం), ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా. మొత్తం మైను లీజు విస్తీర్ణం : 2.528 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబరు	శ్రీ వి.అర్జున్, ఇ.నెం.39-2-19/8ఎ, ఎ.పి.ఎస్.ఇ.బి, సిటీ సెంట్రల్ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 91439 92222
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.70 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	క్వార్ట్జ్ మైనింగ్ కొరకు
6.ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 11.12.2025 సమయం : ఉ.10.30 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం దగ్గర, సర్వేనెం.1314/పి, బురకాయలకోట(గ్రామం) ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచడమైనది.
   - i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, రాయచోటి, అన్నమయ్య జిల్లా
   - ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్.జిల్లా .
   - iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయచోటి, అన్నమయ్య జిల్లా
   - iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
   - v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, వి.ఆర్.కాలనీ, కర్నూలు.
   - vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.జిల్లా.
   - vii. తహసీల్దార్ వారి కార్యాలయము, ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా.
   - viii. గ్రామ పంచాయతీ కార్యాలయం, బురకాయలకోట (గ్రామం), ములకలచెరువు (మండలం), అన్నమయ్య జిల్లా

పైన తెలిపిన ప్రాజెక్ట్‌కు సంబంధించి పరిసర ప్రభావిత ప్రజలు ఏమైనా సూచనలు సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప, వైయస్.ఆర్. జిల్లా యొక్క సంతకం చేసిన అధికారి వారికి లిఖిత పూర్వకముగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు పంపించవలెను మరియు పైన సూచించిన తేది మరియు ప్రదేశము వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొని కూడా తెలియజేయవచ్చును.

సం/-

పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

ప్రదేశం : కడప

తేది : 10.11.2025

అంతర్ జిల్లా చోరుడు కటకటాలపాలు

రూ.40 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలో జరిగిన పలు చోరీ కేసుల్లో నిందితుడిని సోమవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫి తెలిపారు. సీఐ కథనం మేరకు.. ఇటీవల మదనపల్లె పట్టణంలోని రామిరెడ్డి లేఅవుట్, నీరుగట్టువారిపల్లెలోని రాజానగర్, రెడ్డీస్ కాలనీలో చోరీలు జరిగాయి. కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం సాయంత్రం అమ్మచెరువు మిట్ట ఆర్‌కే టైల్స్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ యువకుడు పోలీసులను చూసి పరారయ్యేందుకు యత్నించగా పట్టుకుని విచారణ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొక్కంటి క్రాస్‌లోని నందిగానిపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి సాయికుమార్ అలియాస్ సాయి నితిన్ (30)గా విచారణలో గుర్తించారు. అతను మదనపల్లె, అనంతపురం, కర్నూలు శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సీఐ తెలిపారు. అతనిపై తిరుపతిలో పీడీ యాక్ట్ కూడా నమోదై ఏడాది పాటు జైలులో ఉండి వచ్చాడన్నారు. అతను మదనపల్లెలో ఉంటూ పలు చోరీలకు పాల్పడినట్లు నిర్ధారించుకుని అతని వద్ద నుంచి రూ.40 లక్షలు విలువ చేసే 360 గ్రాముల బంగారు నగలు, రాయల్‌ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనం, 13 ఆపిల్ ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. అతనిపై పలు స్టేషన్ల పరిధిలో 27 కేసులు ఉన్నాయన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీసీఎస్ సీఐలు చంద్రశేఖర్, ఎస్ఐలు రామకృష్ణారెడ్డి, అన్సర్‌బాషా, శివకుమార్‌లను జిల్లా ఎస్పీతో పాటు డీఎస్పీ అభినందించారు.

అరెస్టు చేసిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బంగారు నగలను చూపుతున్న ఒకటోపట్టణ సీఐ మహమ్మద్‌రఫి, ఎస్ఐలు అన్సర్‌బాషా, శివకుమార్

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

రామసముద్రం, న్యూస్‌టుడే : పోక్సో కేసులో నిందితుడు సోమేశ్‌ను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ. రమేశ్‌బాబు తెలిపారు. రామసముద్రం మండలం చెందిన బాలిక (17) అదృశ్యంపై పది రోజుల కిందట కేసు నమోదైంది. వివాహం పేరుతో ప్రలోభ పెట్టి తీసుకెళ్లిన నిందితుడిని అరెస్టు చేశామన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

చిన్నమండెం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కొండపల్లెకు చెందిన రామక్రిష్ణ(47) అదే గ్రామానికి చెందిన మల్లేష్ బాబులుతో కలిసి పందుల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో పందుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలను తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు రామక్రిష్ణ మరణించారు. ఈ మేరకు భార్య సావిత్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు.

వృద్ధురాలిపై అత్యాచార యత్నం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలానికి చెందిన ఓ వృద్ధురాలిపై అత్యాచారయత్నానికి యువకుడు పాల్పడ్డాడు. వృద్ధ జంట కాపురం ఉంటోంది. భర్తకు కళ్లు సరిగ్గా కనిపించకపోవడంతో పెద్దామె కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తోంది. ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో ఓ యువకుడు మద్యం మత్తులో ఇంట్లోకి ప్రవేశించి వృద్ధురాలిపై అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో ఆమె తలపై కొట్టడంతోపాటు తీవ్రంగా గాయపర్చాడు. సోమవారం ఉదయం తీవ్రమైన రక్తగాయాలతో బాధపడుతున్న వృద్ధురాలిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. బాధితురాలికి మెరుగైన చికిత్సల కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మదనపల్లెకు తరలించారు. ఈ విషయంపై సీఐ మాట్లాడుతూ బాధితుల కుటుంబ సభ్యుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరుపుతామని తెలిపారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నివేదికను బట్టి తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు.

హత్యకేసులో నిందితుల అరెస్ట్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : పశ్చిమ బెంగాల్ వాసిని నిర్బంధించి కొట్టి చంపేసిన కేసులో ముగ్గురు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫి తెలిపారు. సీఐ కథనం మేరకు.. మదనపల్లె మండలం సీటీఎం రైల్వేస్టేషన్ సమీపంలో గత ఆగస్టు 16వ తేదీ ఉదయం పశ్చిమ బెంగాల్‌కు చెందిన, ప్రస్తుతం అంగళ్లలో కూలీపనులు చేసుకునే ఎస్.కె.ఖదీర్ రైల్వే ట్రాక్ పక్కన మృతి చెంది ఉండగా కదిరి రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అతని కాళ్లు, చేతులు కట్టేసి ఉండటంతో హత్యకేసుగా నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణ జరుగుతుండగా మదనపల్లె పట్టణంలోని బసినికొండకు చెందిన పఠాన్ ఆసిఫ్‌ఖాన్ (40), దేవళం వీధికి చెందిన షేక్ మౌలా (33) ఎస్.కె.ఖదీర్‌ను చంపినట్లు ఒప్పుకొని రైల్వే పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీనిపై విచారణ నిర్వహించి హత్య మదనపల్లెలో జరిగిందని తెలుసుకున్న రైల్వే పోలీసులు మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు కేసు అప్పగించారు. మదనపల్లె ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫి, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలు హత్యకేసును విచారణ చేశారు.

నిర్బంధించి... విచక్షణారహితంగా కొట్టి

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎస్.కె.ఖదీర్ కురబలకోట మండలం అంగళ్లలో ఉంటూ తరచూ తన స్వగ్రామానికి వెళ్లి అక్కడి నుంచి గంజాయి తీసుకొచ్చి కిలో రూ.24 వేలు చొప్పున విక్రయించేవాడు. ఈ విషయం తెలుసుకున్న పఠాన్ ఆసిఫ్‌ఖాన్ తనకు గంజాయి తెచ్చి ఇవ్వాలని రూ.50 వేలు ఇచ్చాడు. అయితే అతను నెల రోజులైనా గంజాయి తెచ్చివ్వలేదు. దీంతో ఈ ఏడాది ఆగస్టు 15న పఠాన్ ఆసిఫ్‌ఖాన్, షేక్ మౌలా, త్యాగరాజువీధికి చెందిన సయ్యద్ సుల్తాన్, దేవళంవీధికి చెందిన టి.ఎ.మహమ్మద్ రబ్బాని, అప్పారావుతోటకు చెందిన షేక్ సాధిక్‌లు కలసి ఇతియోస్ కారులో అంగళ్లకు వెళ్లి ఎస్.కె.ఖదీర్‌ను కిడ్నాప్ చేశారు. నిర్బంధించి విచక్షణా రహితంగా కొట్టడంతో అతను మృతి చెందాడు. దీంతో సుల్తాన్ సూచనలతో పఠాన్ ఆసిఫ్‌ఖాన్, షేక్ మౌలాలు ఆటోలో ఖదీర్ మృతదేహాన్ని తీసుకెళ్లి సీటీఎం రైల్వే ట్రాక్ పడేశారు. ఆగస్టు 16 రైల్వే పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. కేసులో పరారీలో ఉన్న సయ్యద్ సుల్తాన్ (31), మహమ్మద్ రబ్బాని (21), షేక్ సాధిక్ (22)ల కోసం పోలీసులు గాలిస్తుండగా ఈ నెల 9వ తేదీన మదనపల్లె ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం ఎదుట వారు లొంగిపోయి నేరం ఒప్పుకొన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో నిందితులు వినియోగించిన కారును సీజ్ చేశామని సీఐ తెలిపారు. నిందితుల్లో ఒక్కడైన సయ్యద్ సుల్తాన్‌పై మదనపల్లె ఒకటో పట్టణ, రెండో పట్టణ, రూరల్ స్టేషన్లతో పాటు వాల్మీకిపురం, పీలేరు, విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పలు స్టేషన్ల పరిధిలో హత్య, హత్యాయత్నం, గంజాయి, ఎర్రచందనం, సారా వంటి 18 కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐలు మహమ్మద్‌రఫి, చంద్రశేఖర్, ఎస్ఐలు అన్సర్ బాషా, రహిముల్లా, కె.బి.శివకుమార్, సిబ్బందిని జిల్లా ఎస్పీతో పాటు డీఎస్పీ అభినందించారు.

హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న ఒకటో పట్టణ పోలీసులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

WANTED

రాజంపేట శ్రీ సత్యా గార్డెన్‌లో టెలీకాలర్స్, ఆఫీసు ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్‌లుగా పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు కావలెను. ✆ 9688888179.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

Required ITI/ Diplomain Electricals/ Electronics Candidates with without Exp. for UPS & Stabilizer Service Engineers & Marketing Executives At Anantapur, Tirupathi, Kadapa. Cont: Techser Power Solutions Pvt. Ltd., Cell:9849770651

ప్రముఖ కూల్ డ్రింక్స్ ఏజెన్సీలో టాటా ఏస్, అశోక్‌లైలాండ్ దోస్త్ వాహనములలో లోడ్ వేసుకొని కడప టౌన్‌లో సప్లయ్ చేయుటకు డ్రైవర్లు కావలెను. జీతం : Rs 14,000. ఆసక్తి గలవారు సంప్ర: Cell: 9490048347, 9248006645.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact: ✆ 89857 17076

FACULTY/ TEACHERS

Wanted Local Teachers Lower Section. TKR High School, Jammalamadugu. Cell : 9603737014

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

వేదికపై చేతులు జోడించి సంఘీభావం ప్రకటిస్తున్న బలిజ సంఘం నాయకులు

శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా ప్రకటించాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లెను శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా ప్రకటించాలని రాయల్ యూత్ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లెలో రాయలయూత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లెను త్వరలోనే జిల్లాగా ప్రకటించనుందని, దీనికి శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. బలిజ సాధికార కమిటీ సభ్యులు మునిరత్నం, మునిగోపాలకృష్ణ, జింక వెంకటాచలపతి, ధనలక్ష్మి, జయరామ్, గణి, వరప్రసాద్, చంద్రశేఖర్, అర్జున్, రెడ్డెమ్మ, వినోద్, చంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : నిరక్షరాస్యుడు, పశువుల కాపరి నుంచి తెలంగాణ రాష్ట్ర గీతం అందించే స్థాయికి ఎదిగిన గొప్ప సాహితీవేత్త అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటని భారతీయ అంబేడ్కర్‌సేన (బాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ అన్నారు. సోమవారం బాస్ కార్యాలయంలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సహజకవిగా ప్రస్థానాన్ని ఆరంభించిన అందెశ్రీ మహాకవిగా ఎదిగారని కొనియాడారు. తెలంగాణ చరిత్ర పుటల్లో అందెశ్రీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న భారతీయ అంబేడ్కర్‌సేన నాయకులు

ఉపాధ్యాయ క్రీడా పోటీలకు జట్ల ఎంపిక

రామసముద్రం, న్యూస్‌టుడే : ఈ నెల 15న తేదీన మండల స్థాయిలో జరుగు ఉపాధ్యాయ ఆటల పోటీలను సోమవారం జట్లను ఎంపిక చేశారు. రామసముద్రం ఉన్నత పాఠశాల మైదానంలో పురుషుల విభాగంలో క్రికెట్, మహిళ విభాగంలో త్రోబాల్ జట్లను ఎంపిక చేశారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లు ఈ నెల 22న తేదీన మదనపల్లెలో నిర్వహించే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటాయన్నారు. అనంతరం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ ఆటల పోటీలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు. తిరుపతిలో ఇటీవల జరిగిన పోటీల్లో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి రెడ్డెప్ప, పదో తరగతి విద్యార్థి జగదీశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను సోమవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్, పీడీ వెంకటశివప్రసాద్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

మురళీధర్‌రాజుకు ప్రశంసాపత్రం

జ్ఞాపిక అందుకుంటున్న మురళీధర్ రాజు

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు మండల వనరుల కేంద్రంలో సీఆర్పీగా పని చేస్తున్న జరకనూరి మురళీధర్‌రాజు ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఇటీవల పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఉపాధ్యాయులకు సాంస్కృతిక పోటీలు రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. మురళీధర్‌రాజు పద్యకవిత పఠన విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరచడంతో పురస్కారం అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పీలేరు మండలానికి గుర్తింపు తెచ్చిన రాజును సోమవారం పీలేరు ఎంఈవో లోకేశ్వరరెడ్డి, ఎంఈవో-2 పద్మావతి అభినందించారు.

కార్మికులు నామమాత్రం.. పారిశుద్ధ్యం అధ్వానం

పని భారంతో ఇబ్బంది పడుతున్న సిబ్బంది

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె పురపాలక సంఘం శరవేగంగా విస్తరిస్తోంది. త్వరలో పట్టణం జిల్లా కేంద్రంగా మారనుంది. దీంతోపాటు కొత్తగా తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అదనంగా 17 కి.మీ. విస్తరించనుంది. అయితే మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడింది. స్పెషల్ గ్రేడ్ పురపాలక సంఘంగా స్థాయి పెరిగినా దానికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బంది సంఖ్యతో పాటు కార్మికుల సంఖ్య కూడా పెరగలేదు. దీంతో ప్రజలకు మెరుగైన సేవలందించడంలో జాప్యం జరుగుతోంది. జనాభాకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్య పెంచలేదు.

చెత్తను ట్రాక్టర్ నుంచి దింపుతున్న కార్మికుడు

మరో 200 మంది అవసరం

2011 జనాభా లెక్కల ప్రకారం మదనపల్లె పట్టణంలో 1,35,636 మంది ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 2 లక్షలకు చేరిందని అధికారుల అంచనా. పట్టణ విస్తీర్ణం కూడా పెరిగింది. ప్రస్తుతం 302 మంది పారిశుద్ధ్య కార్మికులు మాత్రమే ఉన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించడానికి కార్మికులు కావాల్సి ఉంది. కనీసం 400 మంది కార్మికులు అవసరమని అధికారులు అంటున్నారు. అంతమంది ఉంటే పట్టణంలో పారిశుద్ధ్య పనులు సాఫీగా సాగుతాయని, ప్రజలకు ఇబ్బందులుండవని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది. కార్మికుల కొరతతో ఉత్పన్నమవుతున్న సమస్యను ఇటీవల మదనపల్లెకు వచ్చిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఆయన కూడా ఈ అంశంపై సానుకూలంగా స్పందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పురపాలక సంఘానికి అదనంగా 200 మంది కార్మికులు అవసరముంది. కార్మికుల కొరత తగ్గించుకోవడానికి 80 మంది కార్మికులను నియమించుకోవడానికి కౌన్సిల్ అంగీకారానికి అజెండాలో పెట్టామని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపినట్లు కమిషనర్ ప్రమీల 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

రోజూ 85 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నం

పారిశుద్ధ్యం నిర్వహణ కోసం పట్టణాన్ని 8 డివిజన్లుగా విభజించారు. ప్రస్తుతం పారిశుద్ధ్య విభాగంలో 302 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో శాశ్వత ఉద్యోగులు 62, పొరుగుసేవల కింద 160 మంది, అదనపు కార్మికులు 80 మంది ఉన్నారు. 8 డివిజన్లలో రోజుకు 65 నుంచి 75 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమవుతోంది. ఈ చెత్తను తొలగించి కంపోస్ట్ యార్డుకు తరలించడానికి అవసరమైన కార్మికులు లేరు. తాజాగా 80 మంది కార్మికులను నియమించుకోవడానికి కౌన్సిల్ ఆమోదం కోరగా తిరస్కరించారు.

కురబలకోటలో శిక్షణ ఐఏఎస్‌లు

కురబలకోట, ములకలచెరువు, న్యూస్‌టుడే : కురబలకోట మండలంలో శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం పర్యటించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల పరిశీలనలో భాగంగా జిల్లాకు పలువురు శిక్షణ ఐఏఎస్‌లు వచ్చారు. శిక్షణ ఐఏఎస్‌లు ప్రజ్వలమాల, హరిప్రసాద్ పోతరాజు, ఆశీశర్మ, విభోర్ భరద్వాజ్, పటేల్‌కృష్ణ, బబ్బువాన్, ఆనంద్ ప్యారేలాల్ సోమవారం కురబలకోట మండలంలోని కనసానివారిపల్లి, ముదివేడు గ్రామాల్లో పర్యటించారు. పీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాం కింద కనసానివారిపల్లెలో అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అనంతరం ముదివేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వివిధ ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరికి వివిధ శాఖల అధికారులు స్వాగతం పలికారు.

కురబలకోట మండలంలో అంగన్‌వాడీ కేంద్రంలో శిక్షణ ఐఏఎస్‌లు

భక్తిశ్రద్ధలతో నోములు

వాల్మీకిపురం : నందీశ్వరుడిపై దర్శనమిస్తున్న స్వామివారు

కార్తిక మాసం మూడో సోమవారం పురస్కరించుకుని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో భక్తులు ఘనంగా నోము వ్రతాన్ని జరుపుకొన్నారు. స్వామి వారికి విశేష అలంకరణతో ప్రత్యేకంగా పూజలు చేశారు. నోము వ్రతానికి వచ్చిన భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. భక్తి శ్రద్ధతో నోము వ్రతాన్ని జరుపుకొన్నారు. శివాలయాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. **- న్యూస్‌టుడే బృందం**

మదనపల్లి అర్బన్ : యోగభోగేశ్వర స్వామికి పూజలు అందిస్తున్న అర్చకులు

రాముసముంద్రం : వాలీశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళభక్తులు

వాల్మీకిపురం : విశేష సంఖ్యలో నోములకు హాజరైన భక్తులు

పీలేరులో నాన్న డైరీ చిత్రం ప్రారంభోత్సవం

చిత్రం ప్రారంభోత్సవం చిత్ర బృందం సభ్యులు

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం 'నాన్న డైరీ' చిత్ర నిర్మాణం పూజా కార్యక్రమం జరిగింది. చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఆల్ ది బెస్ట్ ఖాదర్ డైలాగ్‌కు నిర్మాత కోటి పాలకుంట క్లాప్ ఇచ్చి సినిమా చిత్రీకరణ ఆరంభించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబ జీవితం నేపథ్యంలో తండ్రీ కుమారుల ఎమోషనల్ సెంటిమెంట్ కథాంశంతో 'నాన్న డైరీ' చిత్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరో మూడు రోజుల్లో పీలేరు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుందన్నారు. ఈ చిత్రానికి ఆనంద్ తంగేళ్ల కథ, మాటలు సమకూర్చగా సురేశ్ గండికోట స్క్రీన్ ప్లే, దర్శకత్వం సోహేల్ అందిస్తున్నారు. ఈ చిత్రంలో టైటిల్ రోల్‌లో ఆల్ ది బెస్ట్ ఖాదర్, కథా నాయకుడిగా చాను, కథా నాయికగా సనా, ఇతర పాత్రల్లో బాబ్జాన్, తరిగొండ రాధాకృష్ణ, జాఫర్, ప్రశాంతి, ఆరాధ్య నటిస్తున్నారు.

16న మాల మహానాడు రాష్ట్ర మహాసభ

నిమ్మనపల్లె : మదనపల్లెలో ఈ నెల 16న జరిగే మాల మహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి వీరనాల మాణిక్యం పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గుండ్లబురుజులో మాలమహానాడు మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు శ్రీరాములు, సురేంద్ర, ఎర్రయ్య, శేఖర్, సుధాకర్, భరత్ పాల్గొన్నారు.

పీలేరు గ్రామీణ : మాల మహానాడు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పీలేరులో మహాసభ గోడపత్రాలను ఆవిష్కరించారు.

ప్రభుత్వ స్థలాల రక్షణకు చర్యలు తీసుకోండి

మదనపల్లె గ్రామీణ : ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని వీఆర్వోలను తహసీల్దారు కిశోర్‌కుమార్ ఆదేశించారు. సోమవారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ వెంకటస్వామి, ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూములు లాక్కొంటున్నారని రోడ్డెక్కిన రైతులు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె మండలం రెడ్డికోట వద్ద ప్రభుత్వ ఏపీఐఐసీ గుర్తించిన భూముల్లో పరిశ్రమల పార్క్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపనకు అధికారులు తరలివెళ్లారు. విషయం తెలుసుకున్న రైతులు తమ భూములను లాక్కుంటున్నారని కడప - మదనపల్లె రహదారిపై అడ్డంగా బైఠాయించి రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుమారు గంటన్నరపాటు ట్రాఫిక్ స్తంభించి వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెడ్డికోట ప్రధాన హైవే పక్కన ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి స్థానిక రెవెన్యూ అధికారులు ఏపీఐఐసీ అధికారులకు భూమి కేటాయించారు. నెల రోజుల క్రితం ఆ భూముల్లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. అప్పట్లోనే ఆ భూములు సాగు చేసుకుంటున్న రైతులు అధికారులను నిలదీశారు. రికార్డుల్లో భూమి మీపేర్లతో లేదని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. తాము గత 50 ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటున్నామని, ఇవే తమకు జీవనాధారమని, వాటిని కోల్పోతే తమకు ఆత్మహత్యే శరణ్యమని తేల్చిచెప్పారు. సోమవారం ఏపీఐఐసీ అధికారులతో పాటు తహసీల్దారు శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది భూముల వద్దకు చేరుకున్నారు. బాధిత రైతులు హైవే రోడ్డుపైనే అధికారులతో వాగ్వాదానికి దిగి రోడ్డుకు అడ్డంగా తమ ద్విచక్ర వాహనాలు ఉంచి ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా కొందరు యువకులు పెట్రోల్ పోసుకుని అంటించుకోవడానికి ప్రయత్నించగా ప్రజలు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె ఏఎస్ఐ నజీర్‌బాషా ఘటన స్థలానికి చేరుకుని రైతులు, అధికారులతో చర్చించారు. రైతులు మాట్లాడుతూ తమకు జీవనోపాధిగా ఉన్న భూములను లాక్కుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు.

రహదారిపై నిరసన తెలుపుతున్న రైతులు

12న మదనపల్లెలో ఉద్యోగ మేళా

మదనపల్లె విద్య : మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో ఈ నెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 12న ఉదయం 9 గంటలకు మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ మేళాలో వివిధ సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటిర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెదేపా మండల అధ్యక్షుడిగా షాబుద్దీన్

కలికిరి, న్యూస్‌టుడే : మండల తెదేపా నూతన అధ్యక్షుడిగా కలికిరి మండలం పల్లవోలు పంచాయతీ గడికి చెందిన మాజీ సర్పంచి షాబుద్దీన్ నియమితులయ్యారు. సోమవారం సాయంత్రం నగిరిపల్లెలో మండల నాయకుల సమక్షంలో సమావేశం నిర్వహించి మండల పార్టీ అధ్యక్షుడిగా అతన్ని ఎంపిక చేసి ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం షాబుద్దీన్‌ను అభినందిస్తూ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిసి పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు.

టిప్పుసుల్తాన్ జయంతి

కేకుకోస్తున్న రాష్ట్ర సహ చట్టం మాజీ కమిషనర్ ఇంతియాజ్ అహమ్మద్, తదితరులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : టిప్పుసుల్తాన్ జయంతి ఉత్సవాలను సోమవారం స్థానిక నాయక్‌వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహ చట్టం మాజీ కమిషనర్, విశ్రాంత సబ్ జడ్జి డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ మాట్లాడారు. సుల్తాన్ జయంతి సందర్భంగా మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సీఐ రాఘవరెడ్డితో కలిసి ప్రారంభించారు. పీలేరు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

Change of Name

I, DEVERANNAGARI BALAKRISHNA REDDY (Old Name), S/o DEVARANNAGARI DWARAKANATH REDDY, D.No: 2-245-E-5-B-7-A, Reddys Colony, Madanapalle Town and Mandal, Annamayya Dt., A.P. My name has been changed to DEVARANNAGARI BALAKRISHNA REDDY (New Name).

విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు ముఖ్యం

క్విక్‌హైర్ ఫౌండర్ పీవీ హేమంత్‌ను సన్మానిస్తున్న మిట్స్ అధ్యాపకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలు కలిగి ఉండాలని బెంగళూరుకు చెందిన క్విక్ హైర్ ఫౌండర్ పీవీ హేమంత్ అన్నారు. సోమవారం స్థానిక మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఈడీ సెల్, సాక్ ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్షిప్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్షిప్) అనేది దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమైన అంశమన్నారు. విద్యార్థులు ఉపాధి పొందే వారిగా కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించే వారిగా ఎదగాలని కోరారు. ఆలోచనలు ఆవిష్కరణలుగా మార్చడానికి దృష్టి, వ్యూహం, పట్టుదల, సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ స్టార్టప్స్ విభాగాధిపతి రౌనక్ ముస్తఫా, ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ భానుశ్రీరెడ్డి, సాక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రెడ్డిహేమంతా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేవీ గీతాదేవి, సమన్వయకర్త డాక్టర్ ఎ.శిరీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ తగాదాపై ఫిర్యాదు

నిమ్మనపల్లె : భూతగాదా విషయమై గొడవపడి దుర్భాషలాడిన ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్.ఐ. తిప్పేస్వామి వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం బండ్లపై ఎస్సీ కాలనీకి చెందిన మేకల లక్ష్మన్న, లక్ష్మమ్మ దంపతులు. వీరికి పెద్దలనుంచి కొంత భూమి సంక్రమించింది. అయితే ఆ భూమి మేకల లక్ష్మన్న తమ్ముడు నాగరాజ పేరుమీద 1బీతో పాటు పాసుపుస్తకం వచ్చింది. ఆ భూమిలో తమకు భాగం ఉందని అదే గ్రామానికి చెందిన మేకల రెడ్డెప్ప అతని భార్య వనజ అలియాస్ అలివేలమ్మలు కలసి మేకల లక్ష్మన్న, లక్ష్మమ్మ దంపతులతో గొడవపడ్డారు. లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

అసభ్య ప్రవర్తనపై కేసు నమోదు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : ఇంటి నుంచి రహదారిపై పొలం వద్దకు వెళుతున్న మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన యువకునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తిప్పేస్వామి తెలిపారు. ఎస్.ఐ. వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె పంచాయతీకి ఓ మహిళ ఇంటి నుంచి పొలం వద్దకు వెళుతుండగా ముష్టూరుకు చెందిన షేక్ ఇమ్రాన్ మదనపల్లె నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తూ మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలు 112 కాల్ సెంటర్‌కు సమాచారం ఇవ్వడంతో నిమ్మనపల్లె పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని పట్టుకున్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు.

కాలువపల్లెలో అగ్ని ప్రమాదం

కాలిపోతున్న పూరి గుడిసె

కాలువపల్లె (ములకలచెరువు), న్యూస్‌టుడే : గ్యాస్ లీకైన ఘటనలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ పూరి గుడిసె దగ్ధమైన ఘటన కాలువపల్లెలో సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు, బాధితులు, అగ్నిమాపక అధికారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కాలువపల్లె పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన గంగన్న కుమారుడు పెద్దరమణ ఇంట్లో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ లీకవడంతో ఇంట్లో ఉన్న వారందరూ భయభ్రాంతులకు గురై బయటకు వచ్చేశారు. అనంతరం సిలిండర్ పేలడంతో పూరి గుడిసె అగ్నికి ఆహుతైంది. అగ్ని కీలల్లో ఇంట్లోని ఫర్నీచర్, బియ్యం, ఇతర సామగ్రి పాసు పుస్తకాలు, బంగారు నగలు, కొంత నగదు, కాలి బూడిదయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అందిన సమాచారం మేరకు ములకలచెరువుకు చెందిన అగ్నిమాపక అధికారి, సిబ్బంది ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని, మంటలను అదుపు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

స్వీయ క్రమశిక్షణ ఎంతో అవసరం

మదనపల్లె విద్య : విద్యార్థులకు స్వీయ క్రమశిక్షణ ఎంతో అవసరమని హైదరాబాద్‌కు చెందిన వుయ్ ఎక్సెల్ ఎడ్యుకేషన్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి కిరణ్ శ్రీనివాస్ ఆత్మకూరు, మిట్స్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి అన్నారు. మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో సోమవారం రాత్రి ఫ్రెషర్స్‌డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఏకాగ్రత ఎంతో అవసరమన్నారు. సవాళ్లను అధిగమించడం ముఖ్యమన్నారు. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరంగా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విదేశీ భాషలైన జపనీస్, ఇటాలియన్, ఫ్రెంచ్ భాషలను నేర్చుకోవడం వల్ల ప్రపంచం మిమ్మల్ని గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రో ఛాన్స్‌లర్ ద్వారకనాథ్, వీసీ డాక్టర్ సి.యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్‌కుమార్, ప్రిన్సిపల్ రామనాథన్, డాక్టర్ శ్రీమంతబసు, మొదటి సంవత్సరం విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ చంద్రమోహన్, డీన్‌లు డాక్టర్ భానుశ్రీరెడ్డి, డాక్టర్ రామ ఎస్ కుమ్మరగిరి, దీపాంకర్‌రాయ్, డాక్టర్ చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా కార్యదర్శి పన్ను వసూళ్లు

విచారణకు ఆదేశించిన డీపీవో

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతివాటం ప్రదర్శిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఇంటి పన్ను వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ డీపీవో నిర్మలాదేవికి కోళ్లబైలు-1 పంచాయతీ ప్రజలతోపాటు బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో డీపీవో ప్రజల నుంచి 84 వినతులు స్వీకరించారు. మదనపల్లె మండలం కోళ్లబైలు-1 పంచాయతీ కార్యదర్శి మంజుల స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ పద్ధతిలో పన్ను వసూలు చేయాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాల అనుమతులకు రూ.లక్షల్లో సొమ్ము వసూలు చేస్తున్నారని, ఇంటి పన్నులు ఏ పంచాయతీలో లేనివిధంగా అదనంగా నగదును మ్యానువల్ రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వసూలు చేసిన పన్ను సొమ్మును సీఎంఎఫ్ఎస్‌లో జమచేయడం లేదన్నారు. వ్యక్తిగతంగా ఫోన్‌పే ద్వారా డబ్బు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై డీఎల్‌పీవో నాగరాజుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్కడే ఉన్న డీఎల్‌పీవోతో వారు వాగ్వాదానికి దిగారు. దీనిపై విచారించి నివేదిక ఇవ్వాలని డీపీవో ఆదేశించారు.

డీపీవో నిర్మలాదేవి ఎదుట డీఎల్‌పీవో నాగరాజుతో వాదిస్తున్న బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్, గ్రామస్థులు

❖ మదనపల్లె బీకేపల్లెలో తనకు చెందిన ఇంటి పునాదులపై ఇతరులు ఇల్లు నిర్మించుకున్నారని, ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని మదనపల్లె గాంధీనగర్‌కు చెందిన సుప్రజ ఆరోపించారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని విన్నవించారు.

❖ వంకను ఆక్రమించి తమ భూములపైకి మళ్లించారని మదనపల్లె రెడ్డెప్పనాయుడుకాలనీకి చెందిన స్వాతి ఫిర్యాదు చేశారు. మదనపల్లె మండల పొన్నూటిపాళ్యం పంచాయతీ పప్పిరెడ్డిపల్లెలో బెంగళూరు రహదారిలోని సిరి కల్చర్ కార్యాలయం నుంచి టీచర్స్ కాలనీవరకు విస్తరించి ఉన్న సిరులవంకను కొందరు ఆక్రమించి, కాలువను ప్రైవేటు ప్లాట్లపై మళ్లించారని వివరించారు.

పొలాలకు దారిని ఆక్రమించారు

వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా కొందరు ఆక్రమించుకున్నారు. మేము కొనుగోలు చేసిన భూముల్లోనే దారి ఉంది. దీన్ని కొందరు ఆక్రమించుకుని పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా చేస్తున్నారు. మాతోపాటు దాదాపు 10 మంది రైతులు వెళ్లేందుకు దారి సౌకర్యం లేదు. దస్త్రాలు పరిశీలించి న్యాయం చేయాలి. **- రమేశ్, చలపతి, రైతులు, పెంచుపాడురోడ్డు, మదనపల్లె**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

Union Bank of India
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి.టి.ఎం. రోడ్డు, మదనపల్లె.
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ డి.గోవర్ధన్ గారికి మరియు బ్యాంకు సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
V.K.R. FARMS
C.T.M., Madanapalli (M).

Union Bank of India
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
C.T.M. రోడ్డు, మదనపల్లి.
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ డి.గోవర్ధన్ గారికి మరియు బ్యాంకు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఛైర్మన్
VISWAM GROUP OF INSTITUTIONS
Angallu, Madanapalle.

Union Bank of India
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ఆనందబాబు హాస్పిటల్ ప్రక్కన, మదనపల్లె
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ ఎ.పవన్‌కుమార్ గారికి మరియు బ్యాంకు సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
ప్రసాద్ ఆగ్రో సీడ్స్ Prop: కె.వీరప్రసాద్‌రెడ్డి
రూం నెం : 3, ఆర్.టి.సి కాంప్లెక్స్, దేశాయ్ హాస్పిటల్ ఎదురుగా, మదనపల్లి, సెల్ : 9959761842.

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Opp: RTC బస్టాండ్, ఆనంద్ బాబు హాస్పిటల్ ప్రక్కన, మదనపల్లె. ఫోన్ : 08571-222868
ఖాతాదారులకు, ప్రజలకు విశేష సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా బ్యాంక్ మేనేజర్ శ్రీ ఎ.పవన్‌కుమార్ గారికి మరియు సిబ్బందికి మా శుభాకాంక్షలు.
శ్రీకృష్ణ ట్రాక్టర్ స్పేర్స్
ప్రొ॥ డి.శ్రీరాములు నాయుడు
చైతన్య ట్రాక్టర్ స్పేర్స్
ప్రొ॥ వాసుదేవ నాయుడు : 9440585354
చైతన్య ఆగ్రోస్ ఇండస్ట్రీ
మా వద్ద నాణ్యమైన మరియు అధునాతనమైన వ్యవసాయ పనిముట్లు తయారు చేయబడును.
M.S.T. ఇంటీరియర్ ఫ్యాక్టరీ
మా వద్ద కిచెన్, బెడ్ రూమ్ ఇంటీరియర్ వర్క్స్ మరియు విండోస్ రైలింగ్ వర్క్స్ అత్యాధునిక మెషినరీతో త్వరగా, నాణ్యముగా అనుభవజ్ఞులైన వర్కర్స్‌తో చేయబడును. సెల్ : 9491585354.
CTM రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మదనపల్లె.

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: హస్తవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం వెంకటసుబ్బయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న కడప పురపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. అండర్- 14 బాలికల విభాగంలో పి.దీక్షిత, మానస, మధుప్రియ, బాలుర విభాగంలో హర్షవర్ధన్‌లు ఎంపికయ్యారన్నారు.

పరిసరాల శుభ్రతపై ర్యాలీ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివశంకర్‌రెడ్డి కోరారు. స్వచ్ఛ భారత్, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని చౌటపల్లె ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతను ప్రజలు పాటించాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడకూడదన్నారు.

ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాధుల నియంత్రణపై ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుష ఆరోగ్య కార్యకర్తలు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా, జ్వరాల సర్వేలను చేపట్టాలన్నారు. గ్రామాల్లో నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించాలన్నారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో పురుష ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలతో మాట్లాడుతున్న జయరామయ్య

శివాలయాల్లో కార్తిక శోభ

ప్రత్యేక అలంకారంలో భుజంగేశ్వరుడు

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరులో కార్తిక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో శివనామస్మరణంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. మహిళలు పాల్గొని సామూహిక పూజలు చేశారు. కార్యనిర్వాహకులు పలుచోట్ల అన్నదానం చేశారు. - న్యూస్‌టుడే, బృందం

చిట్వేలి: నక్కలపల్లెలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రత్యేక అలంకరణలో పార్వతీదేవి

ఊటుకూరు: గ్రామోత్సవంలో శివపార్వతులు

రైల్వేకోడూరులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

సాంకేతిక విద్యతో నైపుణ్యాభివృద్ధి

రాజంపేట, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యతో నైపుణ్యాభివృద్ధిని పెంచుకోవచ్చని అమర్‌రాజా కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐటీఐ వంటి సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. అనంతరం ప్రిన్సిపల్ రామమూర్తి మాట్లాడుతూ ఐటీఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో మూడు నెలలకు ఒకసారి ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దత్తత అవగాహనపై గోడ పత్రాలు విడుదల

రాయచోటి, న్యూస్‌టుడే: మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన గోడ పత్రాలను సోమవారం డీఆర్వో మధుసూదన్‌రావు ఆవిష్కరించారు. ప్రతి ఏటా నవంబరులో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. భవిష్యత్తును నిర్మిద్దాం అడ్డంకులతో కాదు, పూర్తి సంరక్షణతో అనే నినాదంతో ప్రతి బిడ్డ ముఖ్యం అనే ఉద్దేశంతో దత్తత తీసుకోవాలన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు కుటుంబ ఆధారిత సంరక్షణ అందించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి హైమావతి, ఏడీ సర్వే భరత్‌కుమార్, ఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, డ్వామా పీడీ వెంకటరత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గోడ పత్రాలు విడుదల చేస్తున్న డీఆర్వో మధుసూదన్‌రావు, అధికారులు

రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మార్కెట్ కమిటీ ఛైర్మన్ షఫీనాయక్, తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. మండలానికి 300 క్వింటాళ్ల ఉలవలు మంజూరై అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



రైతుకు ఉలవలు పంపిణీ చేస్తున్న షఫీనాయక్, మదన్‌మోహన్

రైల్వేకోడూరు రైతుకు డాక్టరేట్

విశ్వవిద్యాలయం యాజమాన్యం నుంచి డాక్టరేట్ అందుకుంటున్న వెంకటరామరాజు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన గంగరాజు వెంకటరామరాజుకు బెంగుళూరులోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ తరపున గౌరవ డాక్టరేట్ లభించినట్లు సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించినట్లు చెప్పారు. మండల పరిధిలోని ఎస్ఆర్ కండ్రిక గ్రామంలో ప్రకృతి విధానాలతో పంటలు పండించడం, పాడి పశువులను పెంచడం, రసాయన రహితంగా భూసారాన్ని పెంపొందించడంవంటి అంశాలను గుర్తించి ఈ డాక్టరేట్‌ను అందించారని ఆయన వివరించారు.

చలో దిల్లీ విజయవంతం చేయాలని విజ్ఞప్తి

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడికి నిరసనగా ఈనెల 17న హలో దళితుడా చలో దిల్లీ అంటూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకుడు నాగరాజ, ఎంఆర్పీఎస్ మండల నాయకుడు నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన నాయకులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం సీఎం చంద్రబాబు పర్యటించే ప్రాంతాలను తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. హెలిప్యాడ్, పార్టీ సమావేశం జరిగే ప్రాంతం, రాజీవ్‌కాలనీలో పక్కాగృహాలు, ప్రజావేదికతో పాటు ప్రజలకు భోజన వసతి కల్పించేందుకు స్థలాన్ని చూశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు పాల్గొన్నారు.

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

నందలూరు, న్యూస్‌టుడే: నందలూరుకు చెందిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్ సోమవారం విజయవాడ కార్యాలయంలో సీఎం చంద్రబాబుని కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సేవా సంఘం ఆధ్వర్యంలో బల్లల ఏర్పాటు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శెట్టిగుంట గ్రామంలో శెట్టిగుంట సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం పలు ప్రాంతాలలో బెంచీలు ఏర్పాటు చేసినట్లు సంఘం సభ్యులు నాగినేని వెంకటరమణ, గాజుల భాస్కర్, కే. మురళీకృష్ణ తదితరులు సోమవారం తెలిపారు. సుమారు రూ. 30 వేలు ఖర్చు చేసి ఈ ఏర్పాట్లు చేయించినట్లు వివరించారు.

12న మండల సర్వసభ్య సమావేశం

సంబేపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 12న సంబేపల్లె మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల మండల స్థాయి అధికారులు నివేదికలతో రావాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులంతా హాజరు కావాలని కోరారు.

వైకాపా కోటి సంతకాల సేకరణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్‌బాబు, అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దప్పేపల్లె, కోనంపేట, పాలెంగొల్లపల్లె, బి.యర్రగుడి, దిన్నెపాడు గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో స్థానికుల నుంచి వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వైకాపా నయకులు పాల్గొన్నారు.

బడి బస్సుకు తప్పిన ప్రమాదం

వీరబల్లి, న్యూస్‌టుడే: రోడ్డుపై వెళ్తున్న మహిళను ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ఢీకొట్టిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. గురప్పగారిపల్లికి చెందిన అమృత స్థానికంగా ఉన్న గుడికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఇదే క్రమంలో మాదిరెడ్డిగారిపల్లి నుంచి విద్యార్థులతో రాయచోటికి వెళ్తున్న బస్సు ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే బస్సులోని పిల్లలకు ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.



కాలువలోకి వెళ్లిన స్కూల్ బస్సు

గ్రామీణ యువకులు.. క్రీడా తేజాలు

రామాపురం, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. రామాపురం మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడల్లో షూటింగ్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ వంటి వాటిల్లో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమ పీడీ నీలకంఠేశ్వర రావు, పీఈటీ జావిద్ అలీలు ప్రత్యేక చొరవతో విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారిని ఆయా క్రీడల్లో రాణించేందుకు శిక్షణ ఇస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్న విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే...



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ఆటలంటే మక్కువ

చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. పీడీ ప్రోత్సహంతో హ్యాండ్‌బాల్ అడుతున్నాను. జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ చూపడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో క్రీడాకారుడిగా రాణించి ఉన్నత స్థానాలకు వెళ్తాను. - శ్రీనాథ్, ఇంటర్

ప్రభుత్వ కొలువు సాధిస్తా

అండర్-17 కబడ్డీ జట్టులో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. పీఈటీ మాస్టర్ జావిద్ అలీ ప్రోత్సహంతో కబడ్డీలో ఉత్తమ ప్రతిభ చూపడంతో ఎంపిక చేశారు. భవిష్యత్తులో క్రీడా కోటలో కొలువును సాధించడమే నా లక్ష్యం. - యస్వంత్, 10వ తరగతి

జాతీయ స్థాయిలో ఆడుతా

హ్యాండ్ బాల్ నేర్చుకోవడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. మా పీడీ ప్రోత్సాహంతో మెలుకలు నేర్చుకున్నా. జాతీయ క్రీడాకారుడిగా ఎదగాలన్నదే నా లక్ష్యం. - వంశీ, ఇంటర్

దేశానికి మంచి పేరు తెస్తా

ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడల్లో సత్తా చాటి 6 కి.మీ రన్నింగ్ రేస్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. మా పాఠశాలలోని ఉపాధ్యాయులు క్రీడల్లో సహకారం అందిస్తున్నారు. దేశానికి మంచి పేరు తీసుకొస్తా. - చరణ్ నాయక్, ఇంటర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/95, 1వ అంతస్తు, చలపతి కాంప్లెక్స్, పాత బస్టాండ్, రాజంపేట, కడపజిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : రాజంపేట (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది)** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.10.11.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **గురవయ్య గండికోట,** తండ్రి జి.రమణ, డి.నెం.3-12, కుంటకిందపల్లి, రౌతుకుంట, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా
2) **గండికోట లక్ష్మీదేవి,** భర్త జి.రమణ, డి.నెం.3-12, కుంటకిందపల్లి, రౌతుకుంట, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా
3) **కె.జయరాం ఆచారి,** తండ్రి కె.గంగాచారి, టి.సుండుపల్లి, రాయచోటి, అన్నమయ్య జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.48,38,963/- (నలభై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)

ఋణ ఖాతా నెంబరు : RJMPTTF2303270001

డిమాండ్ నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తుల వివరములు

అన్నమయ్య జిల్లా, (మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా), టి.సుండుపల్లి సబ్‌జిల్లా, టి.సుండుపల్లి మండలం, టి.సుండుపల్లి పంచాయతీ, టి.సుండుపల్లి గ్రామ ఫీల్డ్స్, వార్డునెం.2 రెసిడెన్సీ ఏరియా, సర్కారు డి.నెం.616 లో ఎ.2.11సెంట్లు పైకి 100 చ.గ. లేదా 83.60 చ.మీ. మరియు ఇందున నిర్మించిన డి.నెం.2/799-20 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు: వీధి రోడ్డు, పడమర: షేక్ హసనాపురం సాబ్ విక్రయించిన భూమి, ఉత్తరం: గుండ్లూరు జమీలా బేగంకు చెందిన భూమి, దక్షిణం: గుండ్లూరు జమీలా బేగంకు చెందిన భూమి, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర:60అ. లేదా 18.2880 చ.మీ. ఉత్తరం నుండి దక్షిణం: 15అ. లేదా 4.5720 చ.మీ. భూమి మరియు ఇందున తూర్పు నుండి పడమర: 60×15 చ.అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 18.2880×4.5720చ.మీ. విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ వాటికి అమర్చియుండు డోర్లు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, అలమైరాలు, మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధాలతో ప్లింత్ ఏరియా : 900 చ.అ.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 10.11.2025

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : ఎస్.ఎన్.కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : రాయచోటి (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది)** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.10.11.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **షేక్ దర్బార్,** తండ్రి షేక్ రెడ్డి బాషా, డి.నెం.67/7, వాల్మీకి వీధి, రాయచోటి, అన్నమయ్య జిల్లా
2) **షేక్ ఖాదర్,** తండ్రి షేక్ అల్లా బక్ష్ డి.నెం.12/51సి, రాయచోటి, అన్నమయ్య జిల్లా
3) **దేరంగుల సంతోష్‌కుమార్,** తండ్రి డి.జయచంద్ర, డి.నెం.38/109-25-1, క్రిష్ణాపురం, రాయచోటి, అన్నమయ్య జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.45,03,324 (నలభై ఐదు లక్షల మూడు వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)

ఋణ ఖాతా నెంబరు : RAYCHTF2407310001

డిమాండ్ నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తుల వివరములు

అన్నమయ్య జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, రాయచోటి గ్రామ లెక్కదాఖలా, రాయచోటి టౌన్ మరియు మున్సిపాలిటీ బ్లాక్ నెం.38, రెసిడెన్షియల్ ఏరియా సర్కారు మెట్ట 759/2లో ఎ.2.10 సెంట్లు మరియు ఇందున వున్న 233.33 చ.గ. ఖాళీ స్థలం, హద్దులు: తూర్పు: విక్రయదారు షేక్ ముస్తాక్ అహ్మద్ వద్దనున్న స్థలం, పడమర: 12అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: షేక్ జహీరుద్దీన్ యొక్క డి.నెం. 38/122-1-4 ఇల్లు మరియు షేక్ రెడ్డిబాషా యొక్క డి.నెం.38/122-1-2 ఇల్లు మరియు ఇతరులు, దక్షిణం: 8అ. వెడల్పు గల రోడ్డు. ఈహద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.288 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 35అ.లేదా 10.668 మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 233.33 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 10.11.2025

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/95, 1వ అంతస్తు, చలపతి కాంప్లెక్స్, పాత బస్టాండ్, రాజంపేట, కడపజిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : రాజంపేట (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది)** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.10.11.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **షేక్ మహబూబ్ బాషా,** తండ్రి షేక్ అహ్మద్, డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా
2) **షేక్ షాహీన్** భర్త షేక్ అహ్మద్, డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా
3) **షేక్ నసీర్,** తండ్రి షేక్ అహ్మద్, డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.28,90,183/- (ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల ఒక వంద ఎనభై మూడు రూపాయలు మాత్రమే)

ఋణ ఖాతా నెంబరు : RJMPTTF2305310002

డిమాండ్ నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తుల వివరములు

అన్నమయ్య జిల్లా, (మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా), రాజంపేట సబ్ జిల్లా,రాజంపేట టౌన్ మరియు మున్సిపాలిటీ, వార్డునెం.4, ఉస్మాన్ నగర్ ఏరియా, రాజంపేట గ్రామలెక్కదాఖలా , సర్కారు మెట్ట సర్వేనెం.102/1 లో ఎ.0.01 సెంట్ల 349 చ.లింకులు లేదా 65.32చ.గ. స్థలం మరియు ఇందున డి.నెం.4/35, అసెస్మెంట్ నెం.112000785 గల ఆర్.సిసి బిల్డింగ్, హద్దులు: తూర్పు:రోడ్డు, పడమర:ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరం: ఎస్.మహబూబ్ బాషా ఇల్లు, దక్షిణం: ఎస్.షాహీ బాసా ఇల్లు, ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 28అ. లేదా 8.53 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 23అ. లేదా 7.01మీ. పడమర వైపు 16అ. లేదా 4.87మీ. వెరశి 60.66 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: 25.అ లేదా 7.62మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 23అ. లేదా 7.01మీ. మరియు పడమర వైపు: 16అ. లేదా 4.87మీ. వెరశి 487.5 చ.అ. మరియు రెండు నిర్మాణాలలో ఒక్కొక్క బాత్‌రూం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమర: 7అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 6అ. వెరశి 42 చ.అ. వాటికి అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలం కుళాయి కనెక్షన్‌తో సహా మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 10.11.2025

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

కోటప్పకొండపై భక్తజన సందడి

అలంకరణలో త్రికోటేశ్వరస్వామి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా కోటప్ప కొండపై శ్రీత్రికోటేశ్వరస్వామి ఆలయం సందడిగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడి కొనసాగింది. వేకువజామున త్రికోటేశ్వరుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అలంకరణలు చేశారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. మహిళలు నందీశ్వరుని విగ్రహం, రావిచెట్టు, నాగేంద్రస్వామి పుట్ట వద్ద దీపారాధన, పూజలు చేశారు. అభిషేక మండపంలో స్వామికి 251 మంది అభిషేకాలు చేయించారు. శీఘ్ర దర్శనం ద్వారా 495 మంది, ప్రత్యేక క్యూ ద్వారా 1296 మంది స్వామిని దర్శించుకున్నారు. టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.3,54,100 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో చంద్రశేఖరరావు తెలిపారు.

దర్శనానికి వస్తున్న భక్తులు

తీరంలో కోలాహలం

బాపట్ల, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా బాపట్ల, సూర్యలంక, చీరాల, వేటపాలెం సముద్ర తీరాలకు భక్తులు తరలివచ్చారు. తీరంలో స్నానాలు ఆచరించారు. భక్తులు, పర్యాటకులతో తీరాల్లో సందడి నెలకొంది. జిల్లాలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఖాతార్యాక్‌గా పట్టేసి.. కొట్టేసి..

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, సత్తెనపల్లి

బ్యాంకుల నుంచి నోటీసులు రావడంతో లబోదిబో

సత్తెనపల్లికి చెందిన వేలివృత్తి పనిచేసే యువకుడికి బ్యాంకు ఖాతా ఇస్తే చాలు ఆర్థిక లావాదేవీలు జరుపుకొని పర్సంటేజీ ఇస్తామని ఎర వేశారు. ఆ యువకుడు వారు చెప్పినట్లుగా బ్యాంకు ఖాతా తెరిచి వారితో బెంగళూరు వెళ్లాడు. అతడిని ఓ గదిలో పెట్టారు. అక్కడే కంప్యూటర్లు ఉన్నాయి. బ్యాంకు ఖాతాకు తొలుత రూ.800 నగదు జమ అయింది. తర్వాత రూ.1,200, ఆ తర్వాత రూ.2 లక్షలు అలా కొన్ని నిమిషాల్లో 12 సార్లుగా రూ.2 కోట్ల నగదు బ్యాంకు ఖాతాకు జమైంది. ఎంత వేగంగా ఆ యువకుడి ఖాతాకు డబ్బులు వచ్చి పడ్డాయో అంతేవేగంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా వేర్వేరు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఈ ప్రక్రియ పూర్తయి బ్యాంకు ఖాతా ఖాళీ అయిన తరువాత కోటికి రూ.లక్ష చొప్పున రెండు కోట్ల బదిలీకి రూ.2 లక్షలు చేతిలో పెట్టారు. ఆ నగదులో దళారి రూ.50 వేలు పర్సంటేజీగా తీసుకున్నారు. రానుపోను విమాన చార్జీలు, వసతి, భోజన ఖర్చులు వారే భరించారు. ఇదేవిధంగా రూ.1.50 లక్షలు చేతికందినట్లు ఆనందం ఆ యువకుడికి ఎంతో కాలం నిలువలేదు. కొన్ని రోజులకే బ్యాంకు నుంచి నోటీసులు వచ్చాయి. ఆదాయ పన్ను చెల్లించి ఆ వివరాల్ని బ్యాంకుకు అందించాలని ఒకటికి మూడు నోటీసులు అందాయి. మీరు వెంటనే స్పందించకుంటే టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగుతుందని హెచ్చరికలు రావడంతో ఆ యువకుడు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నాడు.

దళారులను అడ్డుపెట్టుకొని..

ఇలా హవాలాకు విద్యావంతుల రాష్ట్రంలో చాలామంది విలవిల్లాడుతున్నారు. దళారులను అడ్డుపెట్టుకుని ఆర్థిక వ్యవహారాల్లో ఎలాంటి అవగాహనలేని కొందరిని ఎంపిక చేసుకుని వారికి విషయం అర్థమయ్యేలోపే బెట్టింగ్ యాప్ తమ లావాదేవీలు చక్కదిద్దుకుంటున్నారు. ఏం చేయకుండానే ఉచితంగా డబ్బులు చేతికందుతుంటాయని ఆశగా వెళ్లి తీరా తమ బ్యాంకు నుంచి జరిగిన రూ.కోట్ల లావాదేవీల లెక్కలు బ్యాంకులు, ఆదాయ పన్ను, జీఎస్టీశాఖల వివరణ అడుగుతోంటే అమాయకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హవాలా మూలాలపై నిఘా విభాగాలు దృష్టి సారించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

అంతా పకడ్బందీగా..

దిల్లీలో కొంతకాలం ప్రైవేట్ ఉద్యోగం చేసి వచ్చిన యువకుడు సత్తెనపల్లికి చెందిన మధ్యతరగతి, పేద కుటుంబాలోని వారిని లక్ష్యం చేసుకుని హవాలా తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ☛ రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు లావాదేవీలు జరిగితే 15 శాతం ఆదాయ పన్ను చెల్లించాల్సి రావడంతో ఆ నగదును తమ చేతికి ఇచ్చిన ఇంతంగా వారికి అసలు సంబంధం లేదని తెలిసి మోసపోయామని బాధపడుతున్నారు. తాము మోసపోయిన సంగతి ఎవరికైనా తెలిస్తే తమకే ఇబ్బందులొస్తాయని బాధితులు హవాలా వ్యవహారాల్ని గుట్టుగా ఉంచుతున్నారు.

వంద రోజుల ప్రణాళిక సమర్థంగా నిర్వహించాలి

వేటపాలెం, చినగంజాం, ఇంకొల్లు: పదోతరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికను సమర్థంగా నిర్వహించాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనరు కె.శివకుమార్ ఆదేశించారు. స్థానిక జడ్పీ పాఠశాలతో పాటు చినగంజాం, ఇంకొల్లు మండలాల్లోని ఎనిమిది పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. అపార్ వంద శాతం నమోదు, ఎంటీ పరీక్ష రిజిస్ట్రేషన్ గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు రాస్తున్న సమ్మెటివ్-1 పరీక్షలను తనిఖీ చేశారు. ఎంఈవోలు పురుషోత్తం, అజయ్‌బాబు, ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, కె.శ్రీనివాసరెడ్డి, వీరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్గం.. రాస్తున్న మరణ శాసనం

216ఏ జాతీయ రహదారిలో తరచూ ప్రమాదాలు



కర్లపాలెం: సత్యవతిపేట వద్ద ప్రమాదానికి గురైన కారు

న్యూస్‌టుడే, బాపట్ల : అధిక వేగం.. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో 216ఏ ఎన్‌హెచ్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కాకినాడ జిల్లా కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు ఉన్న 216ఏ ఎన్‌హెచ్‌లో భారీవాహనాల రాకపోకలు పెరిగాయి. మండల కేంద్రాల్లో సర్వీసు రోడ్లు నిర్మించలేదు. జాతీయ రహదారిపైకి ద్విచక్ర వాహనాలు, ఆటోలు వచ్చి ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ నెల 4న వేకువన కర్లపాలెం మండలం సత్యవతిపేట వద్ద రొయ్యల కంటైనర్ వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో నలుగురు మృతిచెందారు. ☛ పడమర బాపట్ల వద్ద పట్టణంలోని వాహనాలు బైపాస్‌లోకి వచ్చే కూడలి వద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్లు వేశారు. వేగంగా వస్తున్న భారీ వాహనాలు స్పీడ్ బ్రేకర్లపై ఎక్కి అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. వాహనచోదకులు మరణిస్తున్నారు. స్పీడ్‌బ్రేకర్లు ఉన్న విషయం వాహనచోదకులకు తెలిసేలా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో నుంచి రైతులు ఒక్కసారిగా ఎన్‌హెచ్‌పైకి వస్తున్నారు. గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వస్తున్న కార్లు వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిళ్లను ఢీకొడుతున్నాయి. పట్టణంలో, గ్రామాల్లో కూడళ్ల వద్ద పరిమిత వేగంతో వాహనాలు వెళ్లేలా రవాణా శాఖాధికారులు చర్యలు చేపట్టాలి. దీనిపై జిల్లా రవాణాశాఖాధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రమాదాలపై అధ్యయనం చేసి వాటి నివారణకు పోలీసు, ఇతర శాఖలతో కలిసి సమన్వయంతో పని చేస్తామన్నారు.

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2024	522	242	558
2025	484	244	496(ఇప్పటివరకు)

కేంద్ర బృందానికి కలెక్టరు స్వాగతం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృంద సభ్యులు, హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమీ బసునకు కలెక్టరు వినోద్ కుమార్ సోమవారం రాత్రి స్వాగతం పలికారు. చీరాల ఐటీసీ అతిథి గృహంలో ఆమెకు కలెక్టరు మొక్క అందజేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈమె వెంట రాష్ట్ర ప్రకృతి విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ ఉన్నారు.

హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బసుకు మొక్క అందజేస్తున్న కలెక్టరు వినోద్ కుమార్

నేడు జిల్లాలో పర్యటన

బాపట్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించటానికి జిల్లాలో కేంద్రం బృందం మంగళవారం పర్యటించనుంది. రహదారులు, వంతెనలు, విద్యుత్తు, పంటల నష్టంపై చీరాల ఐటీసీ అతిథిగృహంలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాల ప్రదర్శనను కేంద్రం బృందం తిలకిస్తుంది. వేటపాలెం మండలం రామాపురం వద్ద దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారిని పరిశీలిస్తుంది. అనంతరం కారంచేడు వెళ్లి భారీవర్షాలకు జరిగిన పంట నష్టం, కొమ్మమూరు కాలువకు పడిన గండ్లను సందర్శిస్తుంది. అక్కడి నుంచి విజయవాడ వెళ్తుంది. తుపాను వల్ల సంభవించిన నష్టాలపై రూపొందించిన సమగ్ర నివేదికలను కేంద్ర బృందానికి కలెక్టర్ వినోద్‌కుమార్ అందజేయనున్నారు.

నల్లమడ వరద సమస్యకు పరిష్కారం చూపాలి

బాపట్ల, న్యూస్‌టుడే: నల్లమడ వాగు వరదకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునుగుతున్నాయని, ఈ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్ అన్నారు. కలెక్టరేట్ వద్ద నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాగు గరిష్ఠ వరద ప్రవాహం 22,012 క్యూసెక్కులు మాత్రమేనని, ఇటీవల కురిసిన వర్షాలకు వాగులో 42,335 క్యూసెక్కుల వరద ప్రవహించిందన్నారు. అత్యధికంగా 2005లో 58 వేల క్యూసెక్కుల వరద వచ్చిందని వివరించారు. నల్లమడ వాగును ఆధునికీకరణకు సీఎం చంద్రబాబు నిధులు కేటాయించాలని, రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. వాగులకు పడిన గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలిన డిమాండ్ చేశారు. అప్పాపురం వద్ద యూటీలో పది ఖానాలు పూడిపోయాయని పేర్కొన్నారు. పూడిక తొలగించి నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చూడాలన్నారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు విస్తరించటానికి భూసేకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్‌ను నల్లమడ రైతు సంఘం నేతలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

నిబంధనలు పాటించకుంటే లైసెన్సు రద్దు

బాపట్ల: స్కానింగ్ కేంద్రాల్లో నిబంధనలు పాటించకుండా పరీక్షలు చేస్తే లైసెన్సు రద్దుచేస్తామని డీఎంహెచ్‌వో విజయమ్మ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆమె సోమవారం మాట్లాడారు. చట్ట విరుద్ధంగా లింగత్వ పరీక్షలు చేస్తే లైసెన్స్ రద్దు చేసి నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అంకితభావంతో పని చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రి, స్కానింగ్ కేంద్రం, ప్రయోగశాలల్లో ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. వైద్యాధికారులు శాంతి వైష్ణవి, సౌధన్య, సుష్మ, లలిత రాజేశ్వరి, మనోజ్, మౌనిక, సాధిక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

జిల్లాలో హైఅలెర్ట్

రైల్వేస్టేషన్లలో పోలీసుల తనిఖీలు

బాపట్ల, చీరాల, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు నేపథ్యంలో జిల్లాలో పోలీసు శాఖ హైఅలెర్ట్ ప్రకటించింది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో పోలీసు అధికారులు, సిబ్బంది సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాపట్ల రైల్వేస్టేషన్‌ను ఎస్పీ ఉమామహేశ్వర్ పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో చర్చించారు. నిఘా పటిష్ఠం చేసి అనుమానాస్పదంగా ఎవరి కదలికలు ఉన్నా వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. గస్తీని నిరంతరం కొనసాగించాలన్నారు. వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. డీఎస్పీ రామాంజనేయులు పాల్గొన్నారు. చీరాల రైల్వే స్టేషన్లలోనూ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

ప్రజల వద్దకే పాస్‌పోర్టు సేవలు

మొబైల్ వ్యాన్ సేవలు పరిశీలిస్తున్న పాస్‌పోర్టు అధికారిణులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పాస్‌పోర్టు సేవలు సులభంగా అందించే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లోని ముఖ్య పట్టణాల్లో మొబైల్ సేవలు ప్రారంభించినట్లు విజయవాడ అధికారిణులు ఎస్.విజయలక్ష్మి, వి.విజయలక్ష్మి పేర్కొన్నారు. చీరాల మహిళా మండలి ఆవరణలో సోమవారం మొబైల్ వ్యాన్ ద్వారా చీరాల చుట్టు పక్కల మండలాలకు చెందిన వారికి ఈ సేవలు అందించారు. ఈసందర్భంగా చీరాల విచ్చేసిన అధికారులు సేవలను పరిశీలించారు. వీరు మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా 28 మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఫీజు చెల్లించగా. . 25 మంది హాజరై సేవలు పొందారు. సహకరించిన మహిళా మండలి ఛైర్మన్, మాజీ మంత్రి జె.లక్ష్మీపద్మావతి, తెదేపా నేత కూరపాటి పూర్ణశంకరరావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళా మండలిలో నివసిస్తున్న వృద్ధులకు అధికారులు పండ్లు పంచారు.

వీరుల ఆయుధం.. విజయ చిహ్నం

నృసింహ కుంతం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

పల్నాడు అంటేనే ఠక్కున గుర్తుకొచ్చేది 12వ శతాబ్దం నాటి యుద్ధం. బ్రహ్మనాయుడు, నాగమ్మల వీరోచిత పోరాటం. పల్నాటి వీరుల తెగువ.. నేటికీ ఆ యుద్ధం గురించి కథలుగా చెబుతుంటారు. రణక్షేత్రంలో వీరులు వాడిన ఆయుధాలు నేటికీ చూడొచ్చు. బ్రహ్మనాయుడి ఆయుధం నృసింహకుంతం మాచర్లలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో, బాలచంద్రుడి సూర్య బేతాళం, కన్నమదాసు భైరవఖడ్గం కారంపూడిలోని వీరుల ఆలయంలో నిత్యం పూజలందుకుంటున్నాయి.

కన్నమదాసు భైరవ ఖడ్గం

పల్నాటి సైన్యాధ్యక్షుడైన కన్నమదాసు నాలుగు అడుగుల ఎత్తు, అరడుగు వెడల్పు కలిగిన భైరవ ఖడ్గంతో శత్రువులపై పోరాటం చేశాడు. ఒంటి చేత్తో కత్తిని చేతబూని శత్రుమూకలపై విరుచుకుపడ్డాడు. హరిజనుడైన కన్నమదాసు పల్నాటి యుద్ధంలో పాల్గొనేందుకు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో యుద్ధ క్షేత్రానికి సమీపంలో మేడ నిర్మించుకొని, దానిపై కూర్చొని సైనికులకు సూచనలు చేసినట్లు చరిత్ర చెబుతోంది.

సూర్య బేతాళం

బ్రహ్మనాయుడి నృసింహకుంతం

మాచర్ల రాజధానిగా మలిదేవాదులు పాలన సాగించాడు. ఆయన రాజ్యంలో బ్రహ్మనాయుడు (బ్రహ్మన్న) మంత్రిగా కీర్తి గడించాడు. బ్రహ్మన్న తన ఆయుధం నృసింహ కుంతం చేబూని యుద్ధరంగంలోకి అడుగు పెడితే శత్రువు తలవంచాల్సిందే. పల్నాటి యుద్ధంలోనూ శత్రు సైన్యాన్ని తుదముట్టించాడు. నేటికీ నృసింహ కుంతాన్ని నరసింహస్వామి స్వరూపంగా పూజిస్తున్నారు. ఏడడుగుల ఎత్తు ఉండే ఈ ఆయుధం త్రిశూలం మాదిరి ఉంటుంది.

బాలచంద్రుడి సూర్య బేతాళం

బ్రహ్మనాయుడు, ఐతమ్మ కుమారుడు బాలచంద్రుడు. ఇతడికి ఎనిమిదేళ్ల ప్రాయంలోనే ఆరేళ్ల వయసున్న మాంచాలతో వివాహం జరిపించారు. పల్నాటి యుద్ధ విషయం కుమారుడికి తెలియనీయకుండా బ్రహ్మన్న పరివారం రణరంగంలోకి అడుగుపెట్టింది. బొంగరాలాట సమయంలో బాలచంద్రుడికి విషయం తెలిసి తల్లి ఐతమ్మ ఆశీస్సులు, భార్య మాంచాల వీరతిలకంతో పల్నాటి యుద్ధంలోకి ప్రవేశించాడు. తన ఆయుధమైన సూర్యబేతాళంతో శత్రు సేనలను తుదముట్టించాడు. అలరాజు మృతికి కారకుడైన నరసింగరాజును ఈ ఆయుధంతోనే హతమార్చాడు. చివరికి కదనరంగంలో వీరమరణం పొందాడు.

బాలిక.. ఇక నువ్వే కాళిక

ఆడపిల్లల ఆత్మరక్షణకు శిక్షణ

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా బాలికలపై చోటుచేసుకుంటున్న అఘాయిత్యాలపై దృష్టి సారించింది. బాలికలు వారిని వారే రక్షించుకునేలా చేయాలని నిర్ణయించింది. ఆమేరకు రాణీ ఝాన్సీలక్ష్మీబాయి పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించనుంది. బాలికలకు కరాటేలో శిక్షణ ఇవ్వడంతోపాటు దేహదారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చడం లక్ష్యంగా పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ప్రారంభించనుంది. త్వరలో బాలికలకు జూడో, కరాటే, బాక్సింగ్‌లో తర్ఫీదు ఇవ్వనుంది.

కరాటే నేర్చుకుంటున్న బాలికలు

మెలకువలు ఇలా..

2014-19 తెదేపా హయాంలో పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేశారు. చాలామంది శిక్షణను ఉపయోగించుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత శిక్షణను నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి కరాటే శిక్షణను ప్రారంభించనుంది. జిల్లాలో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు రెండు నెలలపాటు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఒక్కోరోజు 90 నిమిషాలు చొప్పున రెండు నెలల్లో 20 రోజులు శిక్షణ ఉండనుంది. ప్రభుత్వం నిర్దేశించిన ఏజెన్సీ నుంచి శిక్షకులను నియమిస్తారు. విద్యార్థినులకు స్వీయ రక్షణ, అత్యవసర సమయాల్లో ప్రతిస్పందించి రక్షణ పొందేలా మెలకువలు నేర్పిస్తారు. బాపట్ల జిల్లాలో 178 పాఠశాలల్లో 24,135 మంది విద్యార్థినులకు ఉపయోగం ఉంటుందని డీసీడీవో చారులత తెలిపారు.

కొబ్బరి చిప్పలతో కళాకృతులు

కొబ్బరి చిప్పలతో తయారైన కళాకృతులు



నగరం మండలం సజ్జావారిపాలెం గ్రామానికి చెందిన సత్యసాయిబాబా కొబ్బరి చిప్పలతో కళాకృతులు తయారు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. వ్యవసాయం చేసే అతను కాలక్షేపానికి కొబ్బరి చిప్పలతో ఆకృతులు తయారు చేయడం నేర్చుకున్నారు. ఆ కళతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటివరకు సుమారు 350కి పైగా కళాకృతులు తయారు చేశారు. ఇతనిలోని కళాతృష్ణను గుర్తించి 2016లో లిమ్కా బుక్‌లో పేరు నమోదుచేశారు. 2022లో యునెస్కో అవార్డు అందుకున్నారు. నేటికీ కొత్త కొత్త ఆకృతులు తయారు చేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, నగరం**

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

అర్జీదారుల సమస్య వింటున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: భార్యభర్తల మధ్య తలెత్తే వివాదాలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 62 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని సంబంధిత పోలీస్‌స్టేషన్ల సీఐలు, ఎస్సైలకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. హోంగార్డు పోస్టులు, ఇతర శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఉద్యోగం ఇప్పిస్తానని ఎవరైనా నగదు అడిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనధికార ప్రకటనలు నమ్మవద్దన్నారు. సీసీఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్, పీజీఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్త వందేభారత్ ఆగేనా!

విజయవాడ - బెంగళూరు మధ్య కొత్తగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించటానికి రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. రైల్వే అధికారులు ప్రాథమికంగా రూపొందించిన రైలు ఆగే స్టేషన్ల జాబితాలో బాపట్ల, చీరాల పేర్లు లేవు. ప్రస్తుతం జిల్లా మీదుగా రోజూ రెండు వందేభారత్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నా ఒక్కటీ ఆగటం లేదు. కనీసం కొత్తగా ప్రారంభించేదానికైనా స్టాపింగ్ ఇప్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సూపర్‌ఫాస్ట్ రైళ్లకు స్టాపింగ్ కోరుతున్న ప్రయాణికులు

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రం బాపట్ల రైల్వేస్టేషన్‌ను అమృత్ స్టేషన్ కింద ఎంపిక చేసి రూ.వంద కోట్లు ఖర్చు చేసి కొత్తగా ఐదు, ఆరు, ఏడో ట్రాక్‌లు వేసి ప్లాట్‌ఫామ్‌లు నిర్మించారు. కాలినడక వంతెనను విస్తరించారు. రెండో కాలినడక వంతెన, లిఫ్ట్ పనులు మాత్రం పునాది దశలోనే ఉన్నాయి. ప్రస్తుతం బాపట్ల రైల్వే స్టేషన్ మీదుగా సికింద్రాబాద్-తిరుపతి, విజయవాడ-చెన్నై సెంట్రల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు వెళ్తున్నాయి. ఇవి బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్లో ఆగటం లేదు. ఈ ప్రాంత ప్రజలు వేగవంతమైన ప్రయాణానికి నోచుకోవటం లేదు. నల్గొండ, మిర్యాలగూడలో రైలును ఆపుతున్నారు.

ఏడాదిన్నరగా పరిశీలనలోనే.. సూర్యలంక వాయుసేనా కేంద్రం, బాపట్లలో ప్రముఖ పరిశోధనా సంస్థలు ఉన్నాయి. బాపట్ల, చీరాల తీర ప్రాంతాలు పర్యాటకంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకులు ఐదున్నర గంటల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ ప్రాంతానికి చేరుకోవచ్చు. సాయంత్రం తిరుగు ప్రయాణమై రాత్రికి సికింద్రాబాద్ వెళ్లటానికి అనువుగా ఉంటుంది. రైల్వే మంత్రి, రైల్వేబోర్డు ఛైర్మన్‌లను ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పలుమార్లు కలిసి వందేభారత్‌ను బాపట్లలో ఆపాలని వినతిపత్రాలు అందజేశారు. ఏడాదిన్నరగా పరిశీలిస్తామని చెబుతున్నారు గాని సానుకూల నిర్ణయం ఇంత వరకు తీసుకోలేదు.

స్టాపింగ్‌కు కృషి చేస్తా

పద్మావతి, జనశతాబ్ది, చార్మినార్, రామేశ్వరం, విశాఖ-తిరుపతి డబుల్ డక్కర్, మంగుళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని దశాబ్దానికి పైగా ప్రయాణికులు కోరుతున్నారు. రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. కరోనా సమయంలో నిలిపివేసిన జీటీ ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్‌ను పునరుద్ధరించాలని అడుగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం దిల్లీ వెళ్తున్నానని, కేంద్ర రైల్వే మంత్రి, రైల్వేబోర్డు ఛైర్మన్‌ను కలిసి బాపట్లలో వందేభారత్ రైలును ఆపాలని కోరతానన్నారు. రానున్న శీతాకాల సమావేశాల్లోనూ లోక్‌సభలో ప్రస్తావించి స్టాపింగ్‌కు కృషి చేస్తానని తెలిపారు.

(c) eenadu

గృహ యోగానికి గడువు పొడిగింపు

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న పేదల సొంతింటి కల సాకారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. వీరికి ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం (పీఎంఏవై 2.0) కింద ప్రభుత్వం గృహాలు మంజూరు చేయనుంది. లబ్ధిదారుల నమోదు గడువు ఈనెల 5తో ముగిసినా ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా ఈనెల 30 వరకు పొడిగించింది. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోకుంటే వెంటనే గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రత్యేక సర్వే చేసి.. గ్రామాల్లో సొంతిల్లు లేని వారిని గుర్తించేందుకు అధికారులు రెండు నెలల కిందట సర్వే చేపట్టారు. ఇందులో ఎక్కువ మంది పేదలకు ఇల్లు లేదని తేలింది. మరిన్ని గృహాలు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం లేఖ రాయగా కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. పీఎంఏవైజీ 2.0 పథకం కింద అధికారులు మరోసారి ప్రత్యేక సర్వే నిర్వహించారు. దీని ద్వారా అర్హులైన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆర్థిక చేయూత అందించి గృహయోగం కల్పించనున్నారు. ఇప్పటి వరకు పీఎంఏవై 2.0 (అర్బన్) పథకం ద్వారా రేపల్లె, బాపట్ల, చీరాల, అద్దంకిల్లో 547 మందిని అర్హులుగా నమోదు చేశారు. జిల్లాలోని 25 మండలాల్లో పీఎంఏవై 2.0 (గ్రామీణ) పథకం ద్వారా 15993 మందిని గుర్తించారు. ఈ నెలాఖరులోగా నమోదు చేయించుకున్న వారికి మాత్రమే విడతల వారీగా ప్రభుత్వ గృహాలు మంజూరు చేస్తారని గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నారు. సర్వేలో గుర్తించిన అర్హులకు సంబంధించిన ఆదాయ, కుల, ధ్రువపత్రాలతోపాటు ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్‌ను పీఎంఏవై 2.0 పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

సొంతిల్లు కావాల్సిన వారు సమీప సచివాలయాల్లో ఇంజినీరింగ్ సహాయకులను సంప్రదించాలి. వారు ముఖ హాజరుతో లబ్ధిదారుని వివరాలు నిక్షిప్తం చేస్తారు. ఈ పథకం ద్వారా సొంత స్థలంలో గృహ నిర్మాణం కోసం పట్టణాల్లో ఒక్కో లబ్ధిదారునికి రూ.2.50 లక్షలు మంజూరవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం రూ.1.20 లక్షలు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.27 వేలు, స్వచ్ఛభారత్ కింద రూ.12 వేలు మొత్తం రూ.1.59 లక్షలు మంజూరు చేస్తారు. ఈ అవకాశాన్ని ఈనెల 30లోగా సద్వినియోగం చేసుకోవాలి.

- వెంకటేశ్వరరావు, గృహనిర్మాణ సంస్థ పీడీ, బాపట్ల జిల్లా

బంతి సాగు.. భలే బాగు

దాచేపల్లి, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేందుకు బంతి పూల సాగు అనువైనది. ఏటా దసరా, దీపావళి, కార్తిక మాసంలో గౌరీ నోములు, లక్ష్మీ పూజలు, వ్రతాలు, వివాహాలు పలు శుభకార్యాలకు బంతిపూలను ఎక్కువగా వినియోగిస్తారు. పూల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గురజాల డివిజన్‌లో దాచేపల్లి, పిడుగురాళ్ల, గురజాల మండలాల్లో కొందరు రైతులు పావు, అర ఎకరంలో బంతి పూలు సాగు చేస్తూ ఆదాయం పొందుతున్నారు.

తక్కువ సమయంలో పంట దిగుబడి: బంతి పూల సాగులో తక్కువ సమయంలో దిగుబడి వచ్చే అవకాశం ఉంది. దీంతో దాచేపల్లి మండలంలో వివిధ గ్రామాల సన్న, చిన్నకారు రైతులు ఈ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా ఎకరం తోటలో 90 నుంచి 100 క్వింటాళ్ల వరకు పూల దిగుబడి వస్తుంది. ఎకరా పంటకు రూ.60 వేలు నుంచి రూ.70 వేలు వరకు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. పలువురు రైతులు తమకు చెందిన వ్యవసాయ భూమిలో కొంత మేర బంతి పూల సాగు చేస్తున్నారు. సాధారణంగా పంట కాలం 100 నుంచి 120 రోజులకు వరకు ఉంటుంది. సాగు చేసిన

సాగు చేసిన బంతి పూల తోట

50, 60 రోజుల నుంచే దిగుబడి వస్తుంది. పెట్టుబడి, శ్రమ తక్కువగా ఉన్నందున రైతులు బంతి సాగుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.

ధర బాగుంటే ఆదాయమే.. మూడెకరాల భూమిని రూ.50 వేలకు కౌలుకు తీసుకుని అందులో ఓ ఎకరంలో బెండ, చిక్కుడు, టమాటా తదితర కూరగాయ పంటలు వేస్తా. మిగిలిన రెండెకరాల్లో విడతల వారీగా అరెకరం చొప్పున బంతి తోట సాగు చేస్తా. రూ.28వేలు ఖర్చవుతుంది. మార్కెట్‌లో ధర ఉంటే రెండెకరాలకు దాదాపు రూ.2.5 లక్షలు వస్తాయి. ఖర్చులు పోనూ రూ.1.20లక్షలు మిగులుతాయి. **- చాప రామారావు, గామాలపాడు, దాచేపల్లి(మం)**

? పొద చిక్కుడు విత్తన మోతాదు, విత్తే సమయం, ఎరువులు, నీటి యాజమాన్యం పద్ధతులు వివరించండి?
– ఎం.బాబూరావు, రైతు, యండకుదురు

✔ పొద చిక్కుడు రకానికి ఎకరానికి 16 కిలోలు విత్తనం అవసరం అవుతాయి. రబీలో అక్టోబరులో, వేసవిలో జనవరి-ఫిబ్రవరి నెలల్లోనూ విత్తవచ్చు. ఆఖరి దుక్కిలో పశువుల ఎరువు ఎకరానికి 8-10 టన్నులను విత్తడానికి వారం రోజులు ముందు వేసి దున్నాలి. ఎకరానికి 24 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్‌తో పాటు మొదటి దఫా 15 కిలోల నత్రజని వేయాలి. రెండో దఫా 15 కిలోల నత్రజనిని విత్తిన 30 రోజులకు వేయాలి. ఎరువులు వేసిన వెంటనే నీరు కట్టాలి. నీటి యాజమాన్యంనకు ప్రతి 7-10 రోజులకు ఒకసారి నీటి తడి ఇవ్వాలి. పూత, కాయ అభివృద్ధి దశలో నేలను 50శాతం తేమ ఉండేలా చూడాలి. కాయలు లేతగా ఉన్నప్పుడే కోయాలి. పూతకి వచ్చిన 2-3 వారాల్లో కాయలు కోతకు సిద్ధంగా ఉంటాయి.

? మిరప పంటకు నేలలు, విత్తన మోతాదు, విత్తన శుద్ధి, ఎరువుల వాడకం వివరించండి? - కె.శ్రీనివాస్

✔ మిరప వర్షాధారపు పంట. నల్ల నేలలు, లంక భూములు, ఇసుకతో కూడిన ఒండ్రు నేలలు అనుకూలం. మిరపకు మెత్తటి దుక్కి కావాలి. 3-4 సార్లు దున్ని 2సార్లు గుంటక తోలాలి. విత్తన మోతాదుకు నారు పెంచేందుకు సెంటుకు 650 గ్రాములు (ఎకరాకు సరిపడా నారు). విత్తనశుద్ధికి కిలో మిరప విత్తనానికి రసం పీల్చే పురుగులు నివారణకు 8 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్, తెగుళ్ల నివారణకు 3గ్రా కాప్టాన్ లేదా 3గ్రా మాంకోజెబ్ కలిపి శుద్ధిచేయాలి. ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువు వాడాలి. ఎకరాకు 120 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 48 కిలోల పొటాషియం అందించే ఎరువులు వేయాలి.

– వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల

– న్యూస్‌టుడే, ఘంటసాల

అప్రమత్తతే.. పశువులకు రక్ష..!

అమృతలూరు, న్యూస్‌టుడే: పిచ్చికుక్కల దాడిలో పశువులు గాయపడితే వాటికి రేబిస్ వ్యాధి సోకే అవకాశం ఉందని పశు వైద్యులు చెబుతున్నారు. కుక్క కాటు వేసిన సమయంలో పశు పోషకులు సకాలంలో స్పందించకపోతే వ్యాధి సోకి పశువులు మరణించేందుకు అవకాశం ఉందని అమృతలూరు పశు వైద్యాధికారి బొంతా గోపీకృష్ణ తెలిపారు. రైతులు వాటికి వెంటనే వైద్యం చేయించాలన్నారు. వ్యాధి కారకాలు, నివారణ పద్ధతులు ఆయన మాటల్లోనే..

గోపీకృష్ణ, పశువైద్యాధికారి

కరిచిన వెంటనే.. గొర్రెలు, పశువులను కుక్కలు కరిస్తే వెంటనే గాయాన్ని సబ్బుతో శుభ్రంగా కడగాలి. వారం నుంచి ఆరు మాసాల వరకు ఎప్పుడైనా వ్యాధి లక్షణాలు కనిపించవచ్చు. నోటి వెంట సొంగ కారడం, పశువు మగతగా ఉండడం, కండరాలు వణకడం, అసందర్భంగా అరవడం లాంటివి వ్యాధి లక్షణాలు. వ్యాధి సోకే వరకు వేచి ఉండకుండా కుక్క కరిచిన 48 గంటల్లోపు పశువులు, గొర్రెలకు వైద్యం చేయించి వాటిని మరణాపాయం నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

నివారణ: కుక్కలు కరిస్తే రేబిస్ సోకకుండా 1, 3, 7, 14, 28వ రోజు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. పశు వైద్యశాలల్లో టీకాలు ఉచితంగా వేస్తారని ఆయన తెలిపారు.

జీవన ఎరువు.. సాగుకు ఆదరువు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పంట ఎదుగుదలకు నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి మూలకాలు ఎంతో కీలకం. వీటిలో భాస్వరం మొక్క, వేర్ల పెరుగుదల, పుష్ప, ఫలాల తయారీ, శక్తి మార్పిడి ప్రక్రియకు అత్యవసరం. ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులు వినియోగించడంతో నేలలో భాస్వరం నిల్వలు అధికమవుతున్నాయి. వీటిని మొక్కలు వినియోగించుకునే విధంగా మార్చగలిగితే ఎరువుల ఖర్చు తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చని వ్యవసాయ శాఖ అధికారిణి శివలలిత తెలిపారు.

భాస్వరం రూపం మారుతుందిలా.. ఆమ్ల గుణం కలిగిన నేలల్లో భాస్వరం ఐరన్ లేదా అల్యూమినియం ఫాస్ఫేట్‌గా మారి మొక్క దానిని స్వీకరించలేకపోతుంది. భూమి క్షార గుణం కలిగినప్పుడు కాల్షియం లేదా మెగ్నీషియం ఫాస్ఫేట్‌గా మారుతుంది. ఫాస్ఫేట్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బీ) కలిగిన జీవన ఎరువును వినియోగిస్తే దాన్ని కరిగించవచ్చు. తద్వారా 20-25 శాతం వరకు భాస్వరం ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు.

జీవన ఎరువు తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

❖ ఎకరాకు 500 మి.లీ పీఎస్‌బీ ఎరువును బాగా కుళ్లిన 200 కిలోల పశువుల ఎరువు లేదా ఏదైనా సేంద్రియ ఎరువులో బాగా కలిపి అప్పుడప్పుడూ నీటితో తడిపి 15 రోజుల వరకు ఉంచి దానిని భూమిలో వేయాలి. ఈ మిశ్రమాన్ని ఎప్పుడూ నీడలో తయారు చేయాలి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని పొలంలో వినియోగించుకోవటం ద్వారా జీవన సూక్ష్మజీవులు వృద్ధి చెంది అవి పంటకు ఎటువంటి చీడపీడలు, తెగుళ్లు, ముఖ్యంగా ఎండు తెగులు రాకుండా కాపాడుకోవచ్చు.

దెబ్బతిన్న పంట పొలాలు, కాలువల పరిశీలన

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను సోమవారం కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పరిశీలించారు. నష్టాల అంచనా నిమిత్తం మంగళవారం కేంద్ర బృందం కారంచేడు, పర్చూరు ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన కారంచేడులోని వరి పొలాలు, గండ్లు పడిన కొమ్మమూరు కాలువను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్వర్ణ సమీపంలోని కాలువపై పడిన గండ్లను, కారంచేడు-పర్చూరు మార్గంలోని కప్పలవాగు, పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా సమీపంలో పర్చూరు వాగుకు పడిన గండ్లను పరిశీలించారు. కేంద్ర బృంద పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం, డ్రైనేజీ ఈఈ బి.మురళీకృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ ఎస్.సుధాకర్, డీఈ ఎన్.కె.వి ప్రసాద్, తహసీల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో నేతాజీ, ఎస్సై ఖాదర్‌బాషాలు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

నవ్వుతూ చురకలు అంటించిన కలెక్టర్

కారంచేడు-స్వర్ణ మార్గంలో పొలాలు సందర్శించే సమయంలోని డొంకమార్గంలో కలెక్టర్ కాలినడకన వెళుతుండగా రోడ్డుకు ఇరువైపులా మానవ వ్యర్థాలు ఉండటంతో ఎంపీడీవో ఎవరూ అంటూ ప్రశ్నించగా, ఆయన రావడం ఆలస్యం కావటంతో సర్పంచి ఎక్కడా అన్నారు. ఆయన రాకపోవడంతో అక్కడే ఉన్న ఉపసర్పంచి రత్తయ్య చౌదరి చెప్పండి సార్ అంటూ కలెక్టర్ వద్దకు వెళ్లారు. పొలాల మార్గాల్లో ఇలా ఉంటే ఎలా? స్వచ్ఛత అంటే ఇదేనా, ఇలా ఉంచకూడదంటూ నవ్వుతూ చురకలు అంటించారు. కేంద్ర బృందం వచ్చే సమయానికి ఈ ప్రదేశం అంతా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

యూకో బ్యాంక్ మెయిన్ కార్పొరేట్ బ్రాంచి, 9/1, అరండల్‌పేట, గుంటూరు -522002. ఫోన్ : 9230500223, E-mail: guntur@ucobank.co.in

సవరణ

ది.09-11-2025న ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన ఈ- వేలము విక్రయ ప్రకటనలో కొన్ని విషయములు తప్పుగా ప్రచురించడమైనది. సదరు తప్పును క్రింది విధంగా చదువుకొనగలరు.

1) ఋణగ్రహీత : మెస్సర్స్ ఫ్యావరేట్ ఎంటర్ ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి రిజర్వుధర : రూ.1,62,56,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఆరు వేల రూపాయలు మాత్రమే)కు బదులుగా రిజర్వుధర : రూ.1,62,55,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఐదు వేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,

2) ఋణగ్రహీత : మెస్సర్స్ మోక్ష అమృత ఎంటర్‌ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,

3) ఋణగ్రహీత : మెస్సర్స్ మిట్టపల్లి రమేష్‌బాబు యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బయానా : రూ.74,40,000/- (అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల ఏడు వందల రూపాయలు మాత్రమే) కు బదులుగా రూ.74,40,000/-(అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,

4) ఋణగ్రహీత : మెస్సర్స్ వెంకటేశ్వర కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,

5) ఋణగ్రహీత : మెస్సర్స్ ఎఎన్ఆర్‌కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని మరియు వేలం ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో బదులుగా వేలం ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అని, నోటీసు తేది : 08-11-2025 కు బదులుగా నోటీసు తేది : 07-11-2025 అని చదువుకొనగలరు. మిగిలిన నియమనిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

ప్రదేశం : గుంటూరు
తేది : 07-11-2025
సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, మెయిన్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.

PRAGNYA PRIYA FOUNDATION
Empowering Lives through Education & Health
Pragnya Priya Foundation invites applications from eligible TEACHERS for the following CBSE affiliated schools.

Name of School	Teaching Post	Posts	Qualifications
Nellore Chandra Reddy High School Kalayakagollu, Nellore	Primary	1	B.Sc. (MPC or BSC) with B.Ed. or D. El. Ed.
	TGT (Biology)	1	B.Sc. (BZC) with B.Ed.
	TGT (Social Science)	1	B.A. (HEC) with B.Ed.

CTET/TET Qualification is mandatory for all Posts.
Apply within 10 days with full particulars and testimonials.
Mail your resume to: seva@pragnyapriya.org

పీజీఆర్‌ఎస్‌కు 218 అర్జీలు

బాపట్ల, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 218 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రజల సమస్యలను కలెక్టర్ స్వయంగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి వెంకటప్రసాద్ ఎనిమిది సార్లు అర్జీలు అందజేశారని, సదరు సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు పునరావృతం కాకూడదని, మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులు, పేదలకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం పంపిణీని త్వరగా పూర్తి చేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ కార్యాలయాలకు రావటానికి ర్యాంప్, రైలింగ్ ఏర్పాటు చేయటంతో పాటు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన
జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డుల విభాగము, బాపట్ల జిల్లా.
Rc.No.A1/308/DS&LR/2025 తేది.10.11.2025

డ్రోన్ సరఫరా చేయుటకు టెండర్

బాపట్ల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు డ్రోన్ సరఫరా చేయుటకు ఆసక్తి కలిగిన వెండర్స్ (విక్రేతలు) నుండి సీల్డ్ టెండర్లు శ్రీయుత జిల్లా కలెక్టర్ బాపట్ల వారి నుండి, కోరబడుచున్నవి. టెండర్ ఫారములు కొరకు రూ.1,120/- రుసుమును శ్రీ జాయింట్ కలెక్టర్ అండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ బాపట్ల వారి పేరుమీద డిడి ద్వారా చెల్లించి కలెక్టర్ వారి కార్యాలయము ఆవరణములోని జిల్లా భూమి కొలతలు రికార్డుల వారి కార్యాలయంలో తేది.11-11-2025. నుండి పొందగలరు. పూర్తిచేసిన సీల్డ్ టెండర్లు జిల్లా సర్వే కార్యాలయంలో తేది.17-11-2025. సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును. వివరముల కొరకు ఈ క్రింది సెల్.నెం.63048 68949, 98486 51657ను సంప్రదించగలరు.

కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ బాపట్ల వారి తరఫున

ఇసుక దుమారం..!

లంక గ్రామాల్లో ఉద్రిక్తత

కొల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణానదిలో వరద నీరు తగ్గడంతో బయటపడిన ఇసుకను అక్రమంగా తరలించే విషయంలో ఏర్పడిన వివాదం మండలంలో సోమవారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రెండు రోజులు క్రితం చింతల్లంక సమీపంలోని నదిలో ఇసుకను తరలిస్తున్న ఒక్కో ట్రాక్టర్‌కు వంద రూపాయలు చెల్లించాలని ఆ గ్రామంలోని కొందరు పట్టుబట్టారు. దీంతో పెసర్లంక వద్ద కొందరు నదిలోకి తాత్కాలిక రహదారి ఏర్పాటు చేసి ఇసుకను తరలించడం ప్రారంభించారు. ఈ రెండు గ్రామాలవారు తమ ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారంటూ కొల్లూరు, ఆవులవారిపాలెం, దోనేపూడి, తోకలవానిపాలేనికి చెందిన వారు ఆందోళనకు దిగారు. పెసర్లంక, గాజుల్లంకకు చెందిన ఇసుక ట్రాక్టర్లు తమ గ్రామాల్లో గుండా వెళ్లేందుకు వీలు లేదంటూ రహదారుల్ని దిగ్బంధించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రెవెన్యూ, పోలీసుల యంత్రాంగం రంగంలోకి దిగారు. అక్రమంగా ఇసుక తరలించేందుకు యత్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. నదికి సమీపంలోని గ్రామాల వారు ఇసుక కావాలంటే సచివాలయం అధికారుల వద్ద అనుమతి పత్రాలు పొందాలన్నారు. అధికారుల చొరవతో 12గంటల ఉద్రిక్తతకు తెరపడింది.

ఆందోళనకు దిగిన ఆవులవారిపాలెం శివారు క్రీస్తులంకకు చెందిన ట్రాక్టర్ల యజమానులు

ఆంధ్ర కబడ్డీ ప్రాబబుల్స్ జట్టుకు నలుగురు ఎంపిక

చినగంజాం, న్యూస్‌టుడే: కడప జిల్లా పులివెందులలో ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో బాపట్ల జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టులో చూపిన క్రీడా ప్రతిభ ఆధారంగా డి.మాధవరెడ్డి (మూలగానివారిపాలెం), ఎం.మణికంఠరెడ్డి, షేక్ జుబెల్, ఎస్.హేమంత్‌రెడ్డి (బాపట్ల)లు రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికయ్యారని కోచ్ కోటా హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 22 వరకు మార్కాపురంలో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటారని చెప్పారు. తుది జట్టు ఎంపిక తర్వాత ఈ నెల 27, 28, 29, 30వ తేదీల్లో హరియాణాలో జరిగే జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని కోచ్ వివరించారు.

డి.మాధవరెడ్డి

ఎం.మణికంఠరెడ్డి

షేక్ జుబెల్

ఎస్. హేమంత్‌రెడ్డి

ఖోఖో పోటీల్లో విజేత ఉమ్మడి ప్రకాశం బాలుర జట్టు

కప్ అందుకుంటున్న క్రీడాకారులు, కోచ్ సీతారామిరెడ్డి

జె.పంగులూరు: వేదిక ఏదైన విజయమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నట్లు కోచ్ మేకల సీతారామిరెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు విజయనగరం జిల్లా విజయనగరం పట్టణంలో ఈ నెల 8,9,10 తేదీల్లో జరిగాయన్నారు. వీటిలో ఫైనల్‌లో విజయనగరం జట్టుపై ప్రకాశం జట్టు విజయకేతనం ఎగురవేసిందన్నారు. జట్టు విజయంలో కీలక భూమిక పోషించిన స్థానిక మాగుంట సుబ్బారామిరెడ్డి బాచిన నారాయణమ్మ కళాశాలకు చెందిన ఎం.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సీహెచ్.బాజీబాబు, ఎన్.భరత్‌కుమార్ జాతీయ జట్టుకు ఎంపికైనట్లు సీతారామిరెడ్డి తెలిపారు.

కందిపప్పు లేనట్లే!

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల్లో కందిపప్పు సరఫరా కావడంలేదు. పేదలకు రాయితీపై అందించాల్సిన ప్రభుత్వం దీని గురించి పట్టించుకోవడంలేదు. జనవరిలో అరకొరగానే అందించారు. ఆ తరువాత దీని ఊసేలేదు. ఈ నెలలోనూ దుకాణాలకు సరఫరా చేయలేదు. దీంతో గడిచిన పది నెలలుగా కందిపప్పు అందడంలేదని కార్డుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా రేషన్ దుకాణాల్లో అడుగుతున్నా రాలేదనే సమాధానం డీలర్ల నుంచి వస్తోందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



జిల్లాలో చీరాల, బాపట్ల, అద్దంకి, రేపల్లె పురపాలక సంఘాలతో పాటు 25 మండలాలు న్నాయి. వీటి పరిధిలో ఉన్న 1123 రేషన్ దుకాణాల ద్వారా 4,78,632 మంది కార్డుదారులకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. సంక్రాంతి తరువాత బియ్యం, పంచదార మినహా మిగిలిన వాటిని ఇవ్వడంలేదు. గతంలో గోధుమ పిండి అందించేవారు. కందిపప్పు కిలో రూ.67 చొప్పున రాయితీపై ఇచ్చేవారు. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం కందిపప్పు ధర రూ.110 ఉంది. అంటే కిలోకి రూ.43 అదనంగా పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోందని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని రేషన్ దుకాణాల ద్వారా అందించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Gadde. Madhu Sudhana Rao S/o Gadde Prabhakara rao R/o. Guntur (Pattabi Puram) have lost my Passport No: A3608406 while Going to get Xerox (Passport) at Krishna Nagar main Road. If Found Pls Call: 91776 91237.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No:6-11-39, 1st Floor Backside Office/Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

ఆర్మీ శ్రీను బ్యాటరీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన హెల్పర్స్ (5) మరియు సేల్స్‌పర్సన్స్ (5) కావలెను. ✆ 62814 94701, 73820 30370.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST & TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

గుంటూరులోని శానిటరీషాపులో కంప్యూటర్ బిల్స్‌చేయుటకు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) కావలెను. వ|| 30సం||లోపు. జీ||12K-15K. ✆ 9493656892.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్: 94907 06437.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

అప్రోచ్ రోడ్డుపై రాకపోకలు పునః ప్రారంభం

పేరాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని పేరాయపాలెం సమీపంలోని దోర్నపు వాగు వంతెన అప్రోచ్ రోడ్డుపై రాకపోకలు సోమవారం సాయంత్రం నుంచి పునః ప్రారంభమయ్యాయి. మొంథా తుపాను కారణంగా వంతెనకు ఇరువైపులా గల అప్రోచ్ రోడ్డుకు 20 అడుగుల లోతులో గండ్లు పడ్డాయి. దీంతో మోదేపల్లి-పేరాయపాలెం మధ్య రాకపోకలు నిలిచాయి. పొలాలకు వెళ్లే కూలీలు వారం రోజుల పాటు ఇబ్బంది పడ్డారు. ర.భ.శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చీమకుర్తి క్వారీల నుంచి భారీ గ్రానైట్ రాళ్లను తెచ్చి గండ్లలో వేసి, పైన గ్రావెల్ పరిచారు. లేయర్ల వారీగా పటిష్ఠం చేస్తూ రాకపోకలు సులభంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ర.భ.శాఖ ఏఈ శివన్నారాయణ నేతృత్వంలో పనులు చురుగ్గా సాగాయి. కాగా, మోదేపల్లి వద్ద చిలకలేరు గండ్లను రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు ఏఈ చెప్పారు.

దోర్నపు వాగు వద్ద అప్రోచ్ రోడ్డు

డ్రోన్ సాయంతో జూద స్థావరంపై దాడి

14 మంది అరెస్టు.. రూ.1.69 లక్షల స్వాధీనం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల రూరల్ పోలీసులు సోమవారం డ్రోన్ సాయంతో కావూరివారిపాలెం పంచాయతీ పరిధి నక్కలవారిపాలెం పొలాల్లో నిర్వహిస్తున్న జూద స్థావరంపై దాడి చేసి.. 14 మందిని అరెస్టు చేశారు. వీరి నుంచి సెల్‌ఫోన్‌లతో పాటు రూ.1.69 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. అందిన సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతం చేరుకుని డ్రోన్ కెమెరా సాయంతో పరిసరాలను తనిఖీ చేశారు. నక్కలవారిపాలెం పొలాల మధ్య జూదం ఆడుతున్న వారిని గుర్తించి, వారిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో జూదరులు

ధేనువకొండలో అందమైన పక్షి

ఆ పక్షి.. చూసేందుకు అందంగా కనిపిస్తోంది. ముక్కు ఎర్రగా ఉంటే చిలుక అనుకునేవారు. అలా లేదు. పైపెచ్చు రెక్కలున్నా పైకి ఎగరలేకపోతోంది. ఇళ్లలోకి వచ్చిందంటే కొద్దిసేపు అక్కడే ఉండిపోతుంది. స్థానికులు దానికి ఆశ్రయం ఇస్తున్నారు. కుక్కలు, పిల్లుల బారిన పడుతుందనే సంరక్షిస్తున్నారు. పట్టుకుంటే ముక్కుతో పొడుస్తూ తనను తాను రక్షించుకుంటుంది. ఇదీ మండలంలోని ధేనువకొండ ముంపు గ్రామంలోని ఓ పక్షి పరిస్థితి. దీన్ని అందరూ చరవాణిలో బంధించి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టిస్తున్నారు. **- ధేనువకొండ (అద్దంకి), న్యూస్‌టుడే**

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల
• బాపట్ల • రేపల్లె • వేమూరు

అలరించిన అయ్యప్ప భజన

అలంకరణలో అయ్యప్పస్వామి

ఐలవరం(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి దీక్షల్లో భాగంగా మండలంలోని ఐలవరం గ్రామంలో చందలూరి రాంబాబు ఇంటివద్ద సోమవారం పంచమండపాలతో అయ్యప్ప స్వామి పూజ జరిగింది. రంగురంగుల పూలతో మండపాలను అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి శ్రీనివాస్ అయ్యప్పస్వామికి వేదమంత్రాలతో అభిషేకాలు చేయించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలతో మారుమోగింది. స్వామివారికి చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

నగరం, న్యూస్‌టుడే: ? యేలేటిపాలెం సత్రం నుంచి వెనిగళ్లవారిపాలెం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. దీపాలు లేక రాత్రి వేళల్లో బస్సు దిగి ఇళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **-మోహన్, వెనిగళ్లవారిపాలెం.** ✔ త్వరలో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **-బొర్రా శ్రీను, ఎంపీడీవో, నగరం.**

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : ? కేవీఎస్‌కే కళాశాలకు వెళ్లే రహదారిలో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. పూడిక తీసి ఇబ్బందులు లేకుండా చూడండి. **- వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు.** ✔ పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పి పూడిక తీయిస్తాం. **- నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు.**

మురుగు తొలగింపు
స్పందనకు వందనం

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని నడింపల్లి ఘనవ్యర్థ కేంద్రం వద్ద మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని ఈనాడులో ప్రచురితమవగా స్పందించిన అధికారులు రెండు రోజులుగా నీటిని మోటార్ల సాయంతో తోడి బయటకు పంపారు. చెత్త కూడా తొలగించి బయట వేయకుండా చూస్తామని ఎంపీడీవో సుభాని తెలిపారు.

నూతన రోడ్డు నిర్మించాలి

జమ్ములపాలెం (బాపట్లటౌన్) న్యూస్‌టుడే : జమ్ములపాలెం నుంచి నరసాయపాలెం వెళ్లే రోడ్డు 5కిలోమీటర్లు అధ్వానంగా ఉంది. రోడ్డు పొడవునా గుంతలతో ప్రమాదకరంగా మారింది. ప్రయాణం చేయాలంటే వాహనదారులకు యాతన తప్పటంలేదు. రెండు గ్రామాల మధ్య నూతన రోడ్డును నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

చెత్తవేయకుండా చూడండి

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు నుంచి రావికంపాడు వెళ్లే రహదారిలో గ్రామంలో సేకరించిన చెత్తను వేస్తున్నారు. అందులో మిగిలిపోయిన ఆహార పదార్థాలను కుక్కలు చెల్లాచెదురు చేస్తున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది అంటూ కొల్లూరు మండలం రావికంపాడుకు చెందిన యువకుడు వేమూరు తహసీల్దార్ సుశీలకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై స్పందించిన ఆమె చెత్తను అక్కడ వేయకుండా చూస్తామన్నారు.

ముప్పు.. ఎప్పుడో కనువిప్పు..!

శిథిలావస్థలో పలు ప్రభుత్వ భవనాలు ● విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

కోమలిలో శిథిలావస్థకు చేరిన భవనం

పిట్టలవానిపాలెం, కర్లపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల అభివృద్ధిలో భాగంగా అదనపు గదులు నిర్మించి అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు. కొత్త భవనాల్లో తరగతులు ప్రారంభించినా పాత భవనాలు కూల్చివేతలో అశ్రద్ధ చూపిస్తున్నారు. అవి ఏ క్షణం పడిపోతాయో తెలియని స్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు, ఖాజీపాలెం, కోమలి, కోడూరు ప్రభుత్వ బడుల్లో పాత భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి. వాటిని తొలగించడానికి గతంలో అంచనాలు వేసి వదిలేశారు. కర్లపాలెం మండలం పెద్దగొల్లపాలెం పంచాయతీ పరిధిలోని నక్కలవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక పోవడంతో మూత పడింది. ఈభవనం శిథిలావస్థకు చేరింది. దీనికి సమీపంలోనే చిన్నారులు ఆటలాడుకుంటున్నారు. ఎప్పుడు కూలుతుందోనన్న భయం తల్లితండ్రుల్లో ఉంది. కోడూరు, కోమలిలో శిథిలమైన భవనాల పక్కనే పాఠశాల నిర్వహిస్తున్నారు. అవి కూడా ప్రమాదకరంగా ఉన్నాయి. ఆ భవనాలకు మరమ్మతులు చేయటం లేదు. ☛ వినియోగంలో లేని బడి భవనాలు, ప్రమాదకరంగా ఉన్న భవనాలను పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఎంఈవో 2 రాజారత్నం తెలిపారు.

మొదలైన వరి కోతలు..

జంపనిలో యంత్రం ద్వారా వరి కోత

వేమూరు,న్యూస్‌టుడే: బాపట్ల జిల్లాలో 1.18 లక్షల ఎకరాల్లో వరి సాగుచేశారు. ఈ ప్రాంతంలో వేమూరు, అమృతలూరు, కొల్లూరు తదితర మండలాల్లో ముందుగా సాగుచేసిన వరి కోతకు వచ్చింది. కొందరు రైతులు యంత్రంతో కోసి ధాన్యం అమ్మకానికి సిద్ధం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, ప్రైవేటు వ్యాపారులు కొనడానికి రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతలు చేపట్టి ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెడుతున్నారు. త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈవిషయంపై జిల్లా పౌరసరఫరాల అధికారి శివపార్వతి మాట్లాడుతూ ఈనెల 15 నుంచి రేపల్లె డివిజన్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు.

మోడల్ కళాశాల అక్రమాలపై విచారించండి

బాపట్ల, న్యూస్‌టుడే: ఈపూరుపాలెం మోడల్ కళాశాలలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద ఆయన సోమవారం మాట్లాడారు. చట్ట విరుద్ధంగా విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్న భోజనంలో రోజూ 150 మంది మాత్రమే ఆహారం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దస్త్రాల్లో మాత్రం 470 మంది భోజనం చేస్తున్నట్లుగా చూపించి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలపై ఫిర్యాదు చేసిన విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. సింగరకొండ నేతృత్వంలో విద్యార్థులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేయించి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఏఐకేఎంఎస్ నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు రాజు అన్నారు. కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ వరి, ఆహార పంటలకు ఎకరాకు రూ. 30 వేలు, ఉద్యాన పంటలకు రూ. 75 వేలు, వాణిజ్య పంటలకు రూ. 50 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు పంట నష్ట పరిహారం అందించాలన్నారు. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి పంట రుణాలు మంజూరు చేయించాలని కోరారు. కర్లపాలెం రోడ్డులో ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట ఎంఎన్ఎస్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నేతలు ఏసమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లోనూ తరగతులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు

డిప్యూటీ డీఈవో సురేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. రేపల్లె మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం డిప్యూటీ డీఈవో సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. సెలవు రోజుల్లో పలు విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయని, స్టడీ అవర్స్ పేరుతో రాత్రి 8.30 గంటల వరకు విద్యార్థులను ఉంచడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. తక్షణం స్పందించి చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామన్నారు. రేపల్లె ఏరియా కార్యదర్శి సూర్యప్రకాష్, కల్యాణబాబు, నవీన్, ప్రశాంత్, ఆనంద్, గౌతమ్, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణకు 50 మంది ఎంపిక

ఎంపిక చేసిన విద్యార్థులతో సుబేదారు విప్పన్‌కుమార్ తదితరులు

అమృతలూరు, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ విభాగంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు 22 ఆంధ్ర బెటాలియన్ సౌజన్యంతో అమృతలూరు పాఠశాల నుంచి 8, 9వ తరగతి చదువుకున్న 50మంది విద్యార్థుల పేర్లు నమోదు చేశారు. వీరిలో ఈఏడాది 25 మందికి, వచ్చే ఏడాది 25 మందికి రెండేళ్ల పాటు శిక్షణ ఇస్తారని ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు తెలిపారు. సుబేదారు విప్పన్‌కుమార్ విద్యార్థులను పలు సూచనలు చేశారు. శిక్షకులు నవ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, వాసవి, ఎస్ఎంసీ ఛైర్మన్ వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 18వ వార్డు శివారు ఎన్టీఆర్ నగర్, 20వ వార్డు పెట్రోలు బొంకు వెనుక కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్ సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. మొంథా తుపాను వల్ల కురిసిన భారీ వర్షాలకు పేదల ఇళ్ల మధ్య నిలిచిన నీటిని తొలగించలేదని, పాడైన విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అంటురోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. సీపీఎం నేత మణిలాల్, ధనమ్మ, నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నేత మణిలాల, కాలనీవాసులు

ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కమిటీ సభ్యులతో తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ తదితరులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం చినఅరవపల్లి శ్రీబాలకోటేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఆలయ కమిటీ శాశ్వత సభ్యునిగా వెంకటరామకృష్ణ కొండలరావు బహదూర్ జమిందార్, అధ్యక్షుడిగా కొమ్మూరు సత్యం, సభ్యులు వెంకటనాగమల్లికార్జునరావు, బాలకృష్ణ, వెంకటేశ్వరమ్మ, నాగరాజకుమారి, వరలక్ష్మి, కోటేశ్వరరావు, ఎక్స్ అఫీషియో రమేష్‌లతో ఈవో వెంకట అప్పలాచార్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ సభ్యులను తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ అభినందించారు. నేతలు పంతాని మురళీధరరావు, తాతా ఏడుకొండలు, మేకారామకృష్ణ, జీవి నాగేశ్వరరావు, గుర్రం మురహరిరావు, వడ్డి లక్ష్మీజీ, రవిశంకర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సూర్యలంకలో సినిమా చిత్రీకరిస్తాం

బాపట్ల, న్యూస్‌టుడే: త్వరలో బాపట్ల, సూర్యలంక ప్రాంతంలో కొత్త సినిమా చిత్రీకరణను ప్రారంభించనున్నట్లు దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. బాపట్లలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమాల చిత్రీకరణకు కావాల్సిన అందమైన లోకేషన్లు సూర్యలంక తీరంలో ఉన్నాయని పేర్కొన్నారు. నిర్మాత పవన్‌కుమార్ మాట్లాడుతూ సినిమాను పూర్తిగా ఏపీలోనే చిత్రీకరిస్తామన్నారు. త్వరలో నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు ప్రకటిస్తామన్నారు.

నిరుపయోగంగా సంపద కేంద్రం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె కూరగాయల మార్కెట్ పక్కన నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. రూ.5 లక్షలు వెచ్చించి 2023లో రెండు షెడ్లు ఏర్పాటు చేశారు. అప్పట్లో సంఘ మిత్ర ఏజెన్సీ పర్యవేక్షణలో వ్యర్థాల నుంచి తూతూమంత్రంగా కంపోస్టు తయారు చేశారు. సరైన పర్యవేక్షణ లేక ఎరువును కొనేవారు ముందుకు రాకపోవడంతో ఆగిపోయింది. అప్పటి నుంచి షెడ్లలో పశువులను ఉంచుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కేంద్రాలను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

మైదానం ఇలా.. ఆటలు ఎలా..?

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నీళ్లుచేరి ఆటలు ఆడేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సుమారు 260 మంది విద్యార్థులు ఉన్నారు. వర్షం కురిసి వారం రోజులైన నీరు బయటకు పోకపోవడంతో మైదానంలో పచ్చిగడ్డి కుళ్లి దుర్వాసన వస్తోంది. ఏళ్ల తరబడి ఇదే సమస్య ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నీళ్లు నిలవకుండా చూడాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ఒరిగిన స్తంభం.. కూలేందుకు సిద్ధం

జిల్లెళ్లమూడి (బాపట్లటౌన్) న్యూస్‌టుడే : మండల పరిధిలోని జిల్లెళ్లమూడి గ్రామ ప్రవేశద్వారం దగ్గర విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. తీగలు ఆధారంగా ఉన్న ఈ స్తంభం ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే విద్యుత్తు శాఖ అధికారులు దృష్టిసారించి మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అర్హులకు బియ్యం పంపిణీ చేయాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగాయని సీపీఎం నాయకులు ఆరోపించారు. అర్హులకు పారదర్శకంగా పంపిణీ చేయాలని కోరుతూ తహసీల్దారు శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రం అందించారు. మండలంలోని ఐలవరం గ్రామంలో అధికార పార్టీ నాయకులు పంపిణీ చేయించిన బియ్యం, సరుకులు డీలర్లు తిరిగి తీసుకుంటున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఇష్టం లేనివారి పేర్లను జాబితా నుంచి తీసేస్తున్నారని ఆరోపించారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. టి.కృష్ణమోహన్, సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసు ఉద్యోగులకు క్రీడా పోటీలు

బాపట్ల, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసు ఉద్యోగులకు ఈ నెల 12, 13న బాపట్ల ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో శ్రీనివాసరావు తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఉద్యోగులు ఇండోర్ స్టేడియానికి వచ్చి పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనాలన్నారు. విజేతలను రాష్ట్ర పోటీలకు పంపిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దోనెపూడి బ్రాంచి(7017), దోనెపూడి గ్రామం, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా-522324. ఫోన్ : 9100910433.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారునగలను **ది.18-11-2025, మంగళవారం మధ్యాహ్నం 3-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.18-11-2025 మధ్యాహ్నం 2-00 గం॥లలోపు రూ.5,000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఏదైనకారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవ్వరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రసం	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	స్థూల బరువు
1	701730049228939	అనుభవం బసవ పూర్ణమ్మ, భర్త : గోవిందరావు, నివాసం : జువ్వలపాలెం(గ్రామం), కొల్లూరు (మండలం), బాపట్ల (జిల్లా). పిన్ : 522257	20.00
2	701730049239669		19.900
3	701730049230130	గుంటూరు పరిశుద్ధారావు, తండ్రి : ప్రసాదరావు, నివాసం : జువ్వలపాలెం (గ్రామం), కొల్లూరు (మండలం), బాపట్ల (జిల్లా). పిన్ : 522257	10.500
4	701730049256147	మద్దూరి సుబ్బారావు, తండ్రి : రామకోటయ్య, నివాసం : పోతర్లంక (గ్రామం), కొల్లూరు (మండలం), బాపట్ల (జిల్లా). పిన్ : 522324	82.600
5	701730049276749	వెనిగళ్ళ వంశీకృష్ణ, తండ్రి : నరేంద్ర కుమార్, నివాసం : దోనెపూడి (గ్రామం), కొల్లూరు (మండలం), బాపట్ల (జిల్లా). పిన్ : 522324	24.300

1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులు (అవి ఏ కారణము చేతనైనను) తిరిగి వచ్చిన దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది, 2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత భాద్యత వహించి పొందవలెను, 3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు, 4) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసరి. గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంకువారు భాద్యులు కాదు.
తేదీ : 10-11-2025, ప్రదేశం: దోనెపూడి — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, దోనెపూడి బ్రాంచి, బాపట్ల జిల్లా.

ఆలయాల్లో కార్తిక సోమవారం పూజలు

నడింపల్లి: శిఖరేశ్వరస్వామి

న్యూస్‌టుడే, బృందం: బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లోని శివాలయాల్లో కార్తిక సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అలంకరణల్లో ఉన్న స్వామివారిని దర్శించి దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీతో ఆలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. ఇళ్ల వద్ద నోములు నోచారు. ఓంకారం, త్రిశూలం, శివలింగం, స్వస్తిక్, మూడు నామాలు, శంఖు, చక్రాల రూపంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అనధికార లేఔట్‌లపై సీఆర్డీఏ కొరడా

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్‌లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఔట్‌లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. బాపట్ల జిల్లా టి.చుండూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

పూరిల్లు దగ్ధం

రాజవోలు(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని రాజవోలు గ్రామంలో ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకొని పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఈడే ధనశంకర్ నివాసం నుంచి సోమవారం రాత్రి మంటలు రావటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఇంట్లో వారంతా ఆలయానికి వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. పూరిల్లు, సామగ్రి కాలి బూడిదైంది.

నగరం, న్యూస్‌టుడే: బోరమాదిగపల్లి శివారు జంగంలంకలో ఆదివారం అర్ధరాత్రి 12 తర్వాత పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ ప్రమాదం సమయంలో ఊరులో లేరు. ఇరుగుపొరుగు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ఇంటిలోని వస్తువులన్నీ మంటల్లో కాలి బూడిదయ్యాయి. రేపల్లె అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

విద్యార్థి రెహమాన్‌కు అభినందన


రఘురామకృష్ణంరాజు నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న రెహమాన్

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గుళ్లపల్లి జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి రెహమన్ ఆదివారం రాత్రి డిల్లీ నుంచి గ్రామానికి తిరిగి వచ్చాడు. డిల్లీలో జరిగిన సైన్సు ఎక్స్‌పోలో జిల్లా నుంచి ఎంపికైన అతడిని రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక విమానంలో ఇతర విద్యార్థులతోపాటు తీసుకెళ్లింది. తిరిగి వచ్చిన విద్యార్థులు విజయవాడలో ప్రజాప్రతినిధులను కలిశారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును విద్యార్థి కలిశారు. తన అనుభవాలు, తెలుసుకున్న విషయాలను ఆయనతో పంచుకున్నారు. బాగా చదివి శాస్త్రవేత్తగా ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థికి అభినందనలు తెలిపారు. ధ్రువపత్రాన్ని అందజేశారు. సోమవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థిని హెచ్ఎం కవిత, పీసీ ఛైర్మన్ సుభాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుబ్బారావు

బాపట్ల, న్యూస్‌టుడే: సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాపట్ల మండలం చెరువు ఉప్పరపాలేనికి చెందిన దుంపల సుబ్బారావు నియమితులయ్యారు. ఆయన సోమవారం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం సగర కుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, ఆర్థికంగా ఎదిగేలా కార్పొరేషన్ ద్వారా చేయూత అందిస్తామన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 17వ వార్డు ఇసుకపల్లి పాల కేంద్రంలో ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 165 మంది పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులను తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్తవరపు స్వతంత్రతేజ్‌కుమార్, సీహెచ్ ప్రశాంత్, నాంచారయ్య, వీరశంకర్, యానాదిరావు పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేపు తెదేపా నూతన కమిటీల ప్రమాణం

వేమూరు,న్యూస్‌టుడే: తెదేపా మండల, క్లస్టర్, బూత్ లెవల్ కమిటీల ప్రమాణ స్వీకారం బుధవారం సాయంత్రం 4గంటలకు వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చెరుకుపల్లి కొత్తపేటలో ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. గ్రామానికి చెందిన ఓరుగంటి బాలకృష్ణ(35) సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యాబిడ్డలు ఆలయానికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో తాడుకు వేలాడుతున్నాడు. భార్యపిల్లల కేకలు విని చుట్టుపక్కల వారు వచ్చి రక్షించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొన్నారు. భర్త మృతిపై అనుమానం ఉందని భార్య ఫిర్యాదు చేశారు.

కారు, ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి గాయాలు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు- ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. భీమవరం నుంచి బెంగళూరు వెళ్తున్న కారు బాపట్ల నుంచి కర్లపాలెం సిమెంటు రాయి లోడుతో వస్తున్న ట్రాక్టర్ సత్యవతి పేట సమీపంలో జాతీయ రహదారిపై బలంగా ఢీకొన్నాయి. కారులో ప్రయాణిస్తున్న జయశ్రీ, ట్రాక్టర్ డ్రైవర్ మంత్రేయకు గాయాలయ్యాయి.

కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రైతులకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు విశిష్టసేవలు అందిస్తున్న శాఖమేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి మా హృదయ పూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలతో..
కుర్రా సురేష్‌బాబు & కుర్రా అంకినీడు ప్రసాద్
ప్రొప్రైటర్స్: S.S.ఎంటర్‌ప్రైజెస్ & S.S. పాన్ బ్రోకర్, కొల్లూరు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోస్టల్ బ్యాంక్ కొల్లూరు శాఖ నేడు 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భముగా శాఖామేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
సూర్యదేవర రామకృష్ణ
ప్రొ॥ R.K ఎలక్ట్రికల్స్, ఆంధ్రాబ్యాంక్ రోడ్, కొల్లూరు.

కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తూ.. 10 వసంతాలు పూర్తిచేసుకొని 11వ వసంతంలోనికి అడుగిడుతున్న సందర్భముగా శాఖామేనేజరు శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
కేళం శ్రీనివాసరావు
ప్రొ॥K.S.R. ఫిల్లింగ్ స్టేషన్, VMK వైన్స్, వేమూరు, సెల్: 98859 49035, 63002 99552

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
వ్యాపార, వాణిజ్య సంస్థలకు విశిష్ట సేవలు అందిస్తూ.. 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కోస్టల్ బ్యాంక్ శాఖ మేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
యలవర్తి భానుప్రకాష్ — శిఖీయలవర్తి పాలీఫారమ్, కొల్లూరు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ 10వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోనికి అడుగిడుతున్న సందర్భంగా శాఖామేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
M.SUJAN
Pro: Crazy Cell Zone
Repalle Road - Kolluru.
Ph: 99662 27743

కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
రైతులకు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు విశిష్ట సేవలు అందిస్తూ.. 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కోస్టల్ బ్యాంక్ శాఖ మేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
చిట్టా రాంబాబు - కొల్లూరు
ప్రొ॥ ఆంజనేయ సప్లయర్స్ & ఆంజనేయ విలాస్, సెల్ : 98493 51532

కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తూ.. 10 వసంతాలు పూర్తిచేసుకొని 11వ వసంతంలోనికి అడుగిడుతున్న సందర్భముగా శాఖామేనేజరు శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు..
సుమన్ ఏజెన్సీస్
మెయిన్ రోడ్, కొల్లూరు. ప్రొ॥ సి.హెచ్.నాగసుమన్‌కుమార్

కోస్టల్ బ్యాంక్ - కొల్లూరు శాఖ
(Costal Local Area Bank Ltd)
రైతులకు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు విశిష్ట సేవలు అందిస్తూ.. 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కోస్టల్ బ్యాంక్ శాఖ మేనేజర్ శ్రీ పసుమర్తి లక్ష్మణ మణికంఠ గారికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
సి.హెచ్.ప్రసాద్ — ప్రొ॥ ప్రసాద్ ఏజెన్సీస్, తెనాలి రోడ్, కొల్లూరు.

(c) eenadu

చీరాల
• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

చీరాల, న్యూస్‌టుడే : ? పాపరాజుతోట బ్రహ్మకుమారి భవనం సమీపంలో చెత్త తొలగించకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం: సత్యనారాయణ, - **స్థానికుడు**
✔ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాను: - **ప్రవీణ్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్,** ? పర్చూరు-ఇంకొల్లు రహదారిలోని సాయిబాబా దేవాలయం ఎదురు డిగ్రీ కళాశాల పక్కన మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది.- **స్థానికుడు, పర్చూరు,** ✔ ఆ ప్రాంతంలో మురుగునీరు పారుదల అయ్యేలా పనులు చేపట్టి, మెరుగైన పారిశుద్ధ్యం కల్పిస్తా.
ఎ.మస్తానరావు, పంచాయతీ కార్యదర్శి, పర్చూరు
- పర్చూరు, న్యూస్‌టుడే
? కొండమూరు బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించగలరు. - **స్థానికులు,** ✔ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. కాట్రగడ్డ వెంకట అనిల్‌కుమార్, కార్యదర్శి, కొండమూరు - **జె.పంగులూరు,న్యూస్‌టుడే**

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

పెదగంజాం (చినగంజాం), న్యూస్‌టుడే: పెదగంజాం పరిధిలోని 7త్రీ చర్చి వెనుక వైపు బజార్‌లో ఆరు వీధి దీపాలు వెలగడం లేదు. స్థానికులు ఈ నెల 5న 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి ఈ సమస్యను తెచ్చారు. దీనికి ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి కె.కృపారావు స్పందించారు. పంచాయతీ విద్యుత్తు ఒప్పంద కార్మికుడిని సోమవారం పంపి, వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

పర్చూరు, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ సూచించారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా మద్యం షాపుల నిర్వహణ, ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే దుకాణాలు నడిచేలా చూడాలన్నారు. గ్రామాల్లో అనధికారికంగా దుకాణాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే దాడులు చేయాలని సూచించారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మాత్రమే మద్యం విక్రయాలు జరిపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఐ ఎం.భుజంగరావు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్య పంటలతో ఆరోగ్యం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు తింటే ఆరోగ్యంగా ఉండొచ్చని ఏవో మేరమ్మ ప్రజలకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వంకాయలపాడు యూనిట్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఇంకొల్లు రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ప్రకృతి సాగు ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు విక్రయించారు. ఏపీఎం, ఐసీఆర్‌పీఎస్ సిబ్బంది వెంకటస్వామి, చిన్న, సుభాషిణి, చెంచయ్య, నవ్య, ఎన్‌ఎంఎల్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

అన్నంభొట్లవారిపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. సోమవారం మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో ఓ వివాహ వేడుకకు హాజరైన ఆయన అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అడిగి తెలుసుకుని వారితో మాట్లాడారు.

బ్యారన్ పొగనారు ధర పెరిగెన్

న్యూస్‌టుడే, మేదరమెట్ల

రాచపూడి సమీపంలో సాగు చేస్తున్న పొగనారు

గత నెలలో వాతావరణం అనుకూలించడంతో పొగనాట్లు ఊపందుకున్నాయి. పొగనారు మూట ధర రూ.1200 నుంచి రూ.1500 వరకు ఉంది. మొంథా తుపాను ప్రభావంతో నారుమళ్లు దెబ్బతినడంతో ఒక్కసారిగా నారుకు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం మూట ధర రూ.2500 నుంచి రూ.3వేల వరకు పలుకుతోంది.

దెబ్బతిన్న నారుమళ్లు

అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో సుమారు 15వేల ఎకరాల్లో పొగాకు సాగు చేస్తారు. సాధారణంగా అక్టోబరు మొదటి వారంలో నాట్లు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది రైతులు దుక్కులు దున్ని పొలాలు సిద్ధం చేశారు. కొంతమేర నాట్లు సైతం వేశారు. ఇంతలో భారీ వర్షాలు ముంచెత్తడంతో వేసిన నాట్లు, నారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొందరు రైతులు రాజమహేంద్రవరం సమీపంలోని దొమ్మేరు నుంచి నారు తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా అక్కడ తుపాను కారణంగా నారు మళ్లు దెబ్బతిన్నాయి.

ఆదిలోనే అదనపు భారం

తగినంత నారు అందుబాటులో లేక డిమాండ్ పెరిగింది. దీంతో నారు ధరలకు రెక్కలు వచ్చాయి. తుపాను ముందు ఉన్న ధరలకు ప్రస్తుతం రెట్టింపు చెబుతుండటంతో రైతులకు ఆదిలోనే అదనపు భారం పడింది. ఎకరాకు మూడు మూటల నారు వస్తుంది. పెరిగిన ధరల ప్రకారం రూ.6వేలకు పైగా అదనపు ఖర్చు అవుతుంది. బ్యారన్ పరంగా చూస్తే నాటుకే రూ.40 వేల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ ఏడాది పొగాకు ధరలు ఆశించిన స్థాయిలో లేవు. గతంలో సాగు చేసిన పొగాకే పూర్తిగా రైతులు విక్రయించుకోలేకపోయారు. దీంతో ప్రస్తుతం పెట్టుబడి ఖర్చులకు ఇబ్బంది పడుతున్నారు.

తుపాను దెబ్బతీసింది: శ్రీనివాసరావు, రైతు

తుపాను ముందు మూడెకరాల్లో పొగ మొక్కలు తీసుకొచ్చి నాటాను. అందులో సగానికి పైగా దెబ్బతిన్నాయి. గత నెలలో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు ధరకు నారు కొనాల్సి వస్తోంది. పొగాకు బోర్డు వారు గత ఏడాది పొగాకును మంచి మద్దతు ధరకు కొనుగోలు చేస్తే సాగుదారులకు మేలు జరుగుతుంది.

డాక్టర్ శశికాంత్ బాధ్యతల స్వీకరణ



డాక్టర్ శశికాంత్

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రానికి పూర్తికాలపు సాధారణ వైద్యుడ్ని ఆ శాఖ కేటాయించింది. ఆ మేరకు డాక్టర్ పి.శశికాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 1996 నుంచి అద్దంకిలో సామాజిక ఆరోగ్యకేంద్రం కొనసాగుతుండగా పూర్తికాలపు సాధారణ వైద్యనిపుణులుగా ఇద్దరు మాత్రమే పని చేశారు. కొన్నేళ్ల నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టులో డాక్టర్ శశికాంత్‌ను నియమించారు. ఈయన 2016 నుంచి 2018 వరకు ఇదే ఆసుపత్రిలో సాధారణ వైద్యుడిగా పని చేసిన అనుభవం ఉంది.

ఘనంగా మహాకుంభాభిషేకం

ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే: నూతలపాడు గ్రామంలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీవీరభద్ర స్వామివారి మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయంపై కలశస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ పాటు మహా పూర్ణాహుతి సోమవారం నిర్వహించారు. వేదపండితులు నూతలపాటి సుబ్బయ్యశర్మ, శంభుప్రసాదశర్మలు భక్తులతో శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని చేయించారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అనంతరం సుమారు 2500 మందికి అన్నప్రసాదం అందించారు.

సమీకృత దాణా వాడండి

అద్దంకి,న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై సమీకృత దాణా అందిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కేవీ.బ్రహ్మయ్య పశుపోషకులకు సూచించారు. అత్యాశకు పోయి పశువుల్ని బీరు పొట్టు, ద్రావకాలతో ఇబ్బంది కలిగించొద్దని అన్నారు. వాటి వాడకంతో ఏడాది కాలానికే ఒట్టి పోతాయన్నారు. అద్దంకి, కొరిశపాడు మండలాల్లో మొత్తం 31 వేల గేదెలు, దూడలు, ఆవులు ఉండగా రెండు మండలాలకు కలిపి 17.5 టన్నుల దాణా కేటాయించారని వివరించారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 కిలోల దాణా అందిస్తున్నట్లు చెప్పారు.

మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

విజేతలతో అధ్యాపకులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన బాపట్లలో నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గౌరీశ్రీప్రియ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు మహిళా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత తెలిపారు. రెడ్‌రిబ్బన్ కార్యక్రమం కింద నిర్వహించిన వ్యాసరచనలో సానిక ఏంజల్, బిందుశ్రీలు ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు రూ.5 వేలు, రూ.4 వేలు నగదు అందుకున్నట్లు చెప్పారు. విజేతలను సోమవారం కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

వివక్ష విడనాడాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐ శేషగిరిరావు, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

మార్టూరు, న్యూస్‌టుడే: హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులపై వివక్ష విడనాడాలని, వారి హక్కులకు భంగం కలిగించకూడదని మార్టూరు సర్కిల్ సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ప్రతినిధి బీవీ సాగర్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ స్టేషన్‌లో చట్టాలపై అందరికి అవగాహన కలిగేలా కరపత్రాలు ఆవిష్కరించారు. ఎస్సై షేక్ సైదా పాల్గొన్నారు.

వ్యక్తికి జరిమానా

అద్దంకి: మద్యం తాగి వాహనం నడిపిన చోదకుడ్ని అదుపులోకి తీసుకుని అద్దంకి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి బి.అఖిల రూ.3,500 అపరాధ రుసుం విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

దేవాంగ సంక్షేమ సంఘ కార్యాలయం ప్రారంభం

వేటపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘ కార్యాలయాన్ని రాజీవ్ స్వగృహ కాలనీలోని విశ్రాంత గృహ నిర్మాణ సంస్థ అధికారి పింజల బాలచంద్రరావు ఇంట్లో ఏర్పాటు చేశారు. సోమవారం దీన్ని సంఘ ఉపాధ్యక్షుడు పసుమర్తి మల్లికార్జునరావు, ఆఫీసు గదిని ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు బండ్ల తిరుమలాదేవి ప్రారంభించారు. సంఘ గౌరవాధ్యక్షుడు డాక్టరు బి.బదరీనాథ్, బండ్ల శరత్‌బాబు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

అద్దంకి దత్తపాదుకా క్షేత్రంలో దీపోత్సవం

పందిళ్లపల్లిలో..

చీరాలలో స్వామివారు..

బల్లికురవలో..

సోపిరాల శివాలయంలో..

శైవక్షేత్రం.. భక్తి పారవశ్యం

కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివ నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా స్వామివారిని వేకువజాము నుంచే మహిళ భక్తులు ఆలయాల సమీపంలో పుణ్యస్నానాలు ఆచరించి, దేవాలయాల ప్రాంగణాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. దేవాలయాల వద్ద పోలీసులు పహారా నిర్వహించారు.

- **చీరాల అర్బన్, అద్దంకి, వేటపాలెం, చినగంజాం, సంతమాగులూరు, జె.పంగులూరు, బల్లికురవ, న్యూస్‌టుడే**

అభివృద్ధి పనులు అడ్డుకునే వారిపై చర్యలకు వినతి

ఎన్టీఆర్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: పేదలు నివసించే ఎన్టీఆర్ నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్ష రాజకీయ పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని, కోర్టులో కేసుల పేరుతో వేధిస్తున్నారంటూ తహసీల్దార్ జి.శ్రీచరణ్, పురపాలక కమిషనర్ డి.రవీంద్రకు ఆ ప్రాంతవాసులు వినతిపత్రాలు అందించారు. ఐదు దశాబ్దాలుగా తాము నివాసాలు ఏర్పాటు చేసుకుని, చేతివృత్తులు, దినసరి వేతన కూలీలుగా జీవనం సాగిస్తున్న తమ నివాసాలపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారితో పట్టణ తెదేపా అధ్యక్షుడు అరిగల నాగరాజు, నేత కోనేటి అనిల్, స్థానికులు సుబ్బారావు, ఏసోబు, సత్యనారాయణాచారి, యల్లమందరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అద్దంకి, న్యూస్‌టుడే: కొత్త విద్యుత్తు టవర్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. రవి బార్ అండ్ రెస్టారెంట్ నుంచి భవానీ కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా సరఫరా ఉండదని చెప్పారు.

రహదారి కొలతలు తేల్చండి

అద్దంకి: అభ్యుదయనగర్ నుంచి బ్రహ్మానందం కాలనీకి వెళ్లే దారి కొలతలు తేల్చాలంటూ స్థానికులు పురపాలక కమిషనర్ డి.రవీంద్రకు సోమవారం వినతిపత్రం అందించారు. దశరథ రామాంజనేయులు, సీతారామయ్య, గోపాలకృష్ణ, పున్నారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపేయ్

బస్టాండ్ లోపల ఇలా..

చీరాల, న్యూస్‌టుడే: ఈ చిత్రంలోని వాహనాలు చూసి ఏ పార్కింగ్ స్థలం అనుకుంటే పొరబాటే.. చీరాల బస్టాండ్‌లో బస్సులు నిలిపే దగ్గర ఇష్టారాజ్యంగా ఉంచుతున్నారు.. దీనివల్ల బస్సులు వచ్చి వెళ్లే సమయాల్లో ఇబ్బందితో పాటు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ముఖద్వారం వద్ద నిత్యం పెద్దసంఖ్యలో వాహనదారులు అడ్డంగా నిలిపి ఉంచడంతో లోపలికి వెళ్లేవారు.. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో ఎక్కువభాగం వాణిజ్య అవసరాలకు కేటాయించడంతో వాటికి సంబంధించిన వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఏదో మొక్కుబడిగా వస్తున్నారంతే!

తహసీల్దార్ కార్యాలయంలో కార్యక్రమానికి హాజరైన అధికారులు వీరే

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అధికారులు మొక్కుబడిగా వస్తున్నారు. దాదాపు 24 శాఖల వరకు మండలంలో ఉన్నా కేవలం సగంమంది హాజరు కావడంలేదు. దీంతో వివిధ సమస్యలపై వచ్చే ప్రజలు సంబంధిత శాఖాధికారి రాకపోవడంతో వినతులు ఇచ్చేసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల పదే పదే అదే వినతి పీజీఆర్ఎస్‌కి వస్తోంది. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గీతారాణి అధ్యక్షతన సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కేవలం తొమ్మిది శాఖల అధికారులు మాత్రమే హాజరైనట్లు 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది. మొంథా తుపాను సమయంలో ఇచ్చిన బియ్యం తనకు అందలేదని పందిళ్లపల్లికి చెందిన చేనేత కార్మికుడు తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. దానిపై వివరణ ఇచ్చేందుకు చేనేత జౌళి శాఖాధికారి లేకపోవడం గమనార్హం. కొందరైతే వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అన్నిశాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అర్జీదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వివేకానంద కాలనీని వీడని వర్షపు నీరు

వేటపాలెం, న్యూస్‌టుడే: చీరాల పట్టణ ప్రాంత ప్రజలకు 1024 గృహాలను 2018-19లో తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసింది. పురపాలక సంఘం పరిధిలో స్థలం లేకపోవడంతో దేశాయిపేట- చల్లారెడిపాలెం పంచాయతీల మధ్య ఓ ప్రైవేట్ స్థలాన్ని సేకరించారు. ఇందులో ప్లాట్‌లు వేసి ముందుకొచ్చిన లబ్ధిదారుల పేరిట స్థలాన్ని రిజిస్ట్రేషను చేయించి, గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 400 గృహాలు నిర్మించారు. దీనికి వివేకానంద కాలనీగా పేరు పెట్టారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి ఈ కాలనీలోని ఇళ్ల చుట్టూ చేరిన నీరు అలాగే ఉండటంతో రాత్రులు దోమలు స్వైర విహారం చేయడంతో పాటు విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నీటిని పూర్తిగా బయటకు పంపేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వాడరేవులో సముద్ర స్నానాలకు అనుమతి

స్నానాలు చేస్తున్న భక్తులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల తీరం పరిధిలో వాడరేవులో మాత్రమే సముద్ర స్నానాలు చేయడానికి పోలీసులు అనుమతి ఇచ్చారు. మిగిలిన రామాపురం, కఠారి పాలెం, పొట్టిసుబ్బయ్యపాలెంలో త్వరలో ఇవ్వనున్నారు. దీంతో వాడరేవులో సోమవారం భక్తులు కార్తిక పుణ్యస్నానాలు ఆచరించి, ఒడ్డున దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొంథా తుపాను దాటికి సముద్రంలో పలుచోట్ల గుంతలు పడటం, తీరం వెంట రోడ్డు ఏడుచోట్ల కొట్టుకుపోవడంతో బీచ్‌లను మూసివేశారు. మళ్లీ 15 రోజుల తరువాత పునరుద్ధరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ మహ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో గ్రామీణ సీఐ ఎం.శేషగిరిరావు, ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పోలీసు బందోబస్తుతో పాటు గజ ఈతగాళ్ల పహారా ఏర్పాటు చేశారు. లోతుకు ఎవరూ వెళ్లకుండా పబ్లిక్ మైకుల ద్వారా అప్రమత్తం చేస్తున్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు, కోనంకి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పెట్రోలు బంకు, పెయింటింగ్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు.

డైరెక్టర్లకు అభినందనలు: ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కారుమంచి వెంకట కృష్ణారావు, ఏపీ నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా హుస్సేన్‌లు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి వారికి శుభాకాంక్షలు తెలిపారు. హుస్సేన్‌ను తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్‌రజాక్, నాయకులు పి.కరీముల్లా, సుభానీ తదితరులు అభినందించారు.

తుపాను నష్టం రూ.1.23 కోట్లు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో మండలంలో మొత్తం రూ.1.23 కోట్ల నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. పంటల వారీగా నష్టపోయిన రైతుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించినట్లు చెప్పారు. 1039 మంది మినుము రైతులకు సంబంధించి 1843 ఎకరాల్లో రూ.1,11,75,000 నష్టం వాటిల్లిందని చెప్పారు. 45 మంది పత్తి రైతులకు 74.78 ఎకరాల్లో రూ.7,55,500, 28 మంది మొక్కజొన్న రైతులు 68 ఎకరాల్లో రూ.4,12,500 నష్టపోయారని చెప్పారు.

సీపీ బ్రౌన్‌కు ఘన నివాళి

వేటపాలెం, న్యూస్‌టుడే: బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో సోమవారం సీపీ బ్రౌన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు ఎం.గంగాధర్ మాట్లాడుతూ తెలుగు భాషకు సీపీ బ్రౌన్ క్రౌన్ వంటి వారని కొనియాడారు. అధ్యాపకులు అశోక్‌బాబు, ఉషారాణి, ఉన్నత పాఠశాల బాధ్యులు బి.సుబ్బారావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నాగరాజు, రమేష్‌బాబు

అద్దంకి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అనపర్తి రమేష్‌బాబు, మలాది నాగరాజు, ఉపాధ్యక్షులుగా పీవీ.రాఘవయ్య, వై.అనిల్ కుమార్, సీహెచ్.వి.సుబ్బారావు, ఎం.సలోమి, కార్యదర్శులుగా ఏడుకొండలు, రాజశేఖర్, సీహెచ్.శ్రీనివాసరావు, డి.రేణుకాదేవి తదితరులతో కూడిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

పుట్టావారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని ఎస్సై ఎం.పట్టాభిరామయ్య కోరారు. హెల్మెట్ ప్రాధాన్యంపై పుట్టావారిపాలెం కూడలిలో సోమవారం రాత్రి వాహనదారులకు అవగాహన కల్పించారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

అద్దంకిలో తనిఖీలు చేపట్టిన పోలీసులు

అద్దంకి, పర్చూరు, చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎస్పీ ఆదేశాల మేరకు అద్దంకి సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్, సినిమా థియేటర్‌లు, దేవాలయాలు, లాడ్జీలు, రెస్టారెంట్‌లు తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శింగరకొండ, మణికేశ్వరం దేవాలయాల వద్ద తనిఖీలు చేశారు. పర్చూరు, చీరాల మండలం ఈపూరుపాలెం బస్టాండ్లలోనూ, రైల్వేస్టేషన్, సినిమా హాలును తనిఖీచేశారు.

రీసర్వే చేస్తూ.. వీఆర్వో మృతి

చీరాల గ్రామీణం, పర్చూరు, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న వీఆర్వో ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందిన సంఘటన చీరాల మండలం ఈపూరుపాలెం పరిధి బోయినవారిపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. రెవెన్యూ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. పర్చూరు మండలం గర్నెపూడి గ్రామానికి చెందిన పోతురాజు (45) ఈపూరుపాలెం-4 సచివాలయంలో పని చేస్తున్నారు. ఉదయం కార్యాలయానికి వెళ్లి.. తర్వాత రీసర్వే కోసం సమీపంలోని పొలాలకు వెళ్లారు. అక్కడ గుండెపోటుతో మరణించగా మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. తహసీల్దార్ గోపీకృష్ణ, ఆర్ఐలు శేఖర్, సత్యం, వీఆర్వోలు వైద్యశాలకు వెళ్లి పరిశీలించారు. పోతురాజు మృతికి పర్చూరు మండల రెవెన్యూ సిబ్బంది సంతాపం తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్రమ నిర్మాణానికి వేసిన పిల్లర్లు తొలగింపు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: గొల్లపాలెంలో అనుమతి పొందిన ప్లానుకు వ్యతిరేకంగా మూడో అంతస్తు నిర్మించేందుకు వేసిన పిల్లర్లను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం తొలగించారు. ప్రభుత్వం ప్రకటించిన బీపీఎస్ స్కీమ్ ఆగస్టు 31తోనే ముగిసిందని కమిషనరు అబ్దుల్ రషీద్ తెలిపారు.

కుమారుడు అదృశ్యంపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కుమారుడు అదృశ్యంపై తల్లి ఒకటో పట్టణ పోలీసు స్టేషనులో సోమవారం ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం... వేటపాలెం మండలం రామాపురానికి చెందిన ఓ మహిళ పట్టణంలోని ఒక భోజన హోటల్‌లో పనిచేస్తున్నారు. మూడు రోజులుగా తన కుమారుడు క్రాంతితో కలిసి పనికి వస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కుమారుడు కోసం వెతకగా కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మార్టూరు,న్యూస్‌టుడే: ప్రతి ఒక్కర్నీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఉల్లాస్ సమన్వయకర్త టి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక మండల వెలుగు కార్యాలయంలో ఏపీఎం సురేంద్రబాబు అధ్యక్షతన ఉల్లాస్‌పై సీసీలు, వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.

గ్రామాల్లో శాంతిభద్రతలు నెలకొల్పాలి

మార్టూరు: గ్రామాల్లో వివాదాలు తలెత్తకుండా ప్రజలు సామరస్యంగా మెలిగేలా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో భాగంగా మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన సమస్యపై ఎస్పీ నేరుగా సీఐ ఎం.శేషగిరిరావుతో వీడియో కాన్ఫరెన్స్‌లో తెలుసుకున్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రజా ఉద్యమం కరపత్రం ఆవిష్కరణ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్ సోమవారం రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఉద్యమం' పోస్టర్‌ని ఆవిష్కరించారు.

అ వీ ఇ వీ

కోటి సంతకాల సేకరణ

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నాగులపాలెంలో నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలపండి

చెన్నుబొట్లవారిపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లోని ప్రజల సౌకర్యార్థం చేపట్టిన స్వామిత్వ సర్వేలో అభ్యంతరాలుంటే వెంటనే తెలియజేయాలని డిప్యూటీ ఎంపీడీవో బి.హరిప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని చెన్నుబొట్లవారిపాలెంలో సర్వేపై గ్రామసభ నిర్వహించారు.

ఒక అర్జీ స్వీకరణ

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించటమే లక్ష్యంగా పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో ఒక అర్జీ అందినట్లు చెప్పారు.

పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: నీలకంఠపురంలోని ఎంపీపీ పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ కింద నూతనంగా మంజూరైన భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని ఎం.స్వప్న, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎస్.శివయ్య, గ్రామ పెద్దలు కొండలరెడ్డి, వెంకట సుబ్బారావు, బుల్లియ్య, వరప్రసాదరావు, సుబ్బారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరులోని వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు దాతలు సుబ్రహ్మణ్యం, హరిప్రియ దంపతులు సోమవారం అన్నదానం చేశారు. తమ పెళ్లిరోజును పురస్కరించుకుని పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.

నూతలపాడులో బంగారు నగల చోరీ

నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే: మండలం పరిధి నూతలపాడు గ్రామంలో సోమవారం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కంభంపాటి రమాదేవి దేవాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా, ఇంట్లోని బీరువా తలుపు తెరిచి ఉంది. చూడగా లోపల నాలుగు సవర్ల బంగారు నగలు చోరీకి గురైనట్లు గుర్తించి, పర్చూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెళ్లి పరిశీలించి, వేలిముద్రలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీవీ చౌదరి తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Chirala Branch, Bapatla District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Pogadadanda Nagendram, W/o Koteswararao,** R/o, Pandillapalli Village, Vetapalem Mandal, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Present Bapatla District Registration, Old Prakasam District, Chirala Sub Registration, Vetapalem Mandal, Pandillapalli Panchayat and Village in Sy.No.101/18, 8th Block, Near Door No.845, out of an extent of Ac.0.04 1/2 cents in it an extent of Ac.0.01 1/2 cents or 72.6 sq.yards or 60.69 sq.meters of vacant site Bounded by: **East :** Panchayat Road, **South :** Compound wall of Abba Koteswararao, **West :** Site of Pogadadanda Srinivasarao and others, **North :** Site of Pogadadanda Nageswararao.

Sd/- M.S.S. PRASAD
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd, Ongole.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Chirala Branch, Bapatla District, issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Nuthalapati Anil Babu, S/o Suseela,** R/o, Viswabrahmana Colony, Tangutur Village and Mandal, Prakasam District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Ongole Sub Registration, Surareddypalem Grama Panchayat, Alluru Village in Sy.No.284/3 an extent of Ac.0.35 cents, in Sy.No. 284/4 an extent of Ac.0.40 cents which comprised as single item with total extent of Ac.0.75cents, as per plan Plot No.108 covering an extent of 1200 sq.feet or 16 gadies 48 sq.feet or 133.33 sq.yards of vacant site bounded by **East:** 30feet wide road **South:** Site in Plot No.108 - 40feet **West :** Site in Plot No.118 - 30feet **North :** Site in Plot No.106 - 40feet.

Sd/- M.S.S. PRASAD
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd, Ongole.

ఈనాడు చిత్తూరు

మంగళవారం నవంబరు 11, 2025

నేడు చిత్తూరులో 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

చిత్తూరు నగరం: కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్ర వచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదో మార్గమని భక్తుల విశ్వాసం. జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆతిథ్యంలో జరుగనుంది.

వేద పఠనం: వెంకట రాకేశ శర్మ, సుబ్బారావు

వైదిక నిర్వహణ: బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్‌శర్మ బృందం

ప్రవచనకర్త: శ్రీ ఉప్పల దడియం భరత్ శర్మ

అష్టోత్తరం: వినాయక అష్టోత్తరం

ప్రారంభ సమయం: మంగళవారం సాయంత్రం 5గంటలకు

వేదిక: పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణం, చిత్తూరు

ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం 6-8

ఈ కార్యక్రమంలో మహిళలకు మాత్రమే దీపారాధన అవకాశం ఉంది. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. ఆదివారం శ్రీవారిని 78,217 భక్తులు దర్శించుకున్నారు. రూ.4.75 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

17,500 టోకెన్ల జారీ

తిరుమల శ్రీవారి సర్వ దర్శనానికి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద ఆదివారం 17,500 టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువ జామున 3 గంటల నుంచి దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

తోడుగా ఆలి.. బిడ్డలే డోలి

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు గుడిపాల మండలం పాపసముద్రం గ్రామానికి చెందిన వెంకటేష్ (దివ్యాంగుడు) పింఛను మంజూరు చేయాలంటూ భార్య వెండా, కుమారులు సంతోష్, సతీష్‌లతో కలిసి వచ్చారు. ప్రధాన రోడ్డు నుంచి వేదిక 500 మీటర్ల దూరంలో ఉండగా అక్కడికి చేరుకునేందుకు సుమారు గంట సమయం పట్టింది. చిన్న కుమారుడు స్ట్రెచర్ కోసం వెళ్లగా పెద్ద కుమారుడితో కలిసి భర్తను కొద్ది దూరం మోశారు. అనంతరం ముగ్గురూ కలిసి తీసుకెళ్లారు. వేదిక పరిసరాల్లో స్ట్రెచర్ కనిపించకపోవడంతో కలెక్టరేట్‌కు వచ్చే దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు.

\- ఈనాడు, చిత్తూరు

రాష్ట్రపతి పర్యటనలో పొరబాట్లకు తావివ్వొద్దు

తిరుపతి (కలెక్టరేట్): తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి వస్తున్నారని, పర్యటనలో చిన్నపాటి పొరబాటుకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి పర్యటనపై సమీక్షించారు. అనంతరం మనోబంధు కార్యక్రమ గోడపత్రులను కలెక్టర్ ఆవిష్కరించారు. నిమోనియా నివారణపై అవగాహన కార్యక్రమాలు, కుష్ఠు బాధితుల గుర్తింపు గోడపత్రులను కూడా ఆవిష్కరించారు.

రాష్ట్రపతి షెడ్యూల్ : 20న మ.3.25: రేణిగుంట విమానాశ్రయానికి రాక. ఆపై శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయానికి వస్తారు. సాయంత్రం తిరుమలలోని శ్రీపద్మావతీ అతిథిగృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 21న ఉదయం తిరుమలకు చేరకుని శ్రీవారి దర్శనానంతరం తిరుగు ప్రయాణం.

వడివడిగా.. పారిశ్రామిక ప్రగతి

- నేడు ఐదు ఎంఎస్‌ఎంఈ పార్కులకు భూమిపూజ
- ఆరు నుంచి ఎనిమిది నెలల్లో మౌలిక సదుపాయాల కల్పన

కుప్పం మండలం పలార్లపల్లిలో పారిశ్రామిక పార్కుకు కేటాయించిన స్థలం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మెగా, భారీ పరిశ్రమలతో పాటు ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు లభించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లపైనా అంతే దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా పార్కులు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో భూమి కేటాయించగా పనులు జరుగుతున్నాయి. రెండో విడతలో సూళ్లూరుపేట, గూడూరు, పుంగనూరు, చిత్తూరు, నగరి నియోజకవర్గాల్లోని ఎంఎస్‌ఎంఈలకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా భూమిపూజ చేయనున్నారు.

పెళ్లకూరు మండలం శిరసనంబేడులో

- సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలం శిరసనంబేడులో భూములు గుర్తించారు.
- సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరులో స్థలవివాదం నెలకొంది. దాంతో నేడు అక్కడ కార్యక్రమం ఉండకపోవచ్చు.
- గూడూరు మండలం కొమ్మనెట్టూరులోనూ ఇదే పరిస్థితి.
- తదుపరి దశలో చంద్రగిరి, వెంకటగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కులు స్థాపించనున్నారు. తిరుపతిలో సరిపడా భూమి లేనందున ఇక్కడ ఏర్పాటు చేయకపోవచ్చు.

అడ్డంకులు లేకపోలేదు..

తిరుపతి జిల్లాలో స్థల సేకరణ ప్రధాన సమస్యగా ఉంది. ప్రభుత్వ భూముల లభ్యత తక్కువగా ఉండటం, అసైన్డ్, పట్టా భూములున్న వ్యక్తులు జీవనోపాధి కోల్పోతున్నందున పరిహారం ఎక్కువ ఇవ్వాలని అడుగుతున్నారు. అయినా ఇక్కడి మూడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల స్థాపనకు అడుగులు పడ్డాయి.

- చిత్తూరు మండలం 5.వెంకటాపురంలో 68 ఎకరాల్లో స్థాపించనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలో అతిపెద్ద పార్కు కానుంది.
- టెక్స్‌టైల్ పరిశ్రమలు అధికంగా ఉన్న నగరి నియోజకవర్గం మాంగాడులో 20 ఎకరాలు గుర్తించారు. పనులు పూర్తయి కార్యకలాపాలు మొదలైతే నగరిలో నెలకొన్న జల కాలుష్యానికి కొంతవరకైనా అడ్డుకట్ట పడుతుంది.
- పుంగనూరులో వైకాపా హయాంలో భూములు కేటాయించినా పనులు జరగడం లేదు. పుంగనూరు మండలం చదళ్లలో 21.80 ఎకరాల్లో మౌలిక వసతులు కల్పించనున్నారు.
- సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మరో పార్కు నిర్మాణానికి ఆమోదం లభించింది. కుప్పం మండలం పలార్లపల్లిలో భూమి కేటాయించారు.
- చిత్తూరు జిల్లాలో పలమనేరులోనే ఇప్పటివరకు పార్కు ఉంది.

చిత్తూరులో 68 ఎకరాల్లో

మౌలిక వసతులకు నిధులు

కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం పొగురుపల్లెలో 38.57 ఎకరాల్లోని పార్కులో చకచకా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పలమనేరు, శ్రీకాళహస్తిలో సరిపడా భూమి లేనందున ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ సముదాయాలు (ఎఫ్‌ఎఫ్‌సీ) నిర్మిస్తున్నారు. రెండుచోట్ల రూ.33 కోట్ల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, నీరు, విద్యుత్తు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్ఎఫ్‌సీలలో అసెంబ్లింగ్, సర్వీసింగ్ వంటి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

- గంగాధర నెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో తదుపరి దశలో స్థలాలు గుర్తించనున్నారు.

హై అలర్ట్

దిల్లీ పేలుడు నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక నిఘా, బందోబస్తు, భద్రత ఏర్పాటు చేశారు. భక్తుల రక్షణే ధ్యేయంగా ప్రత్యేక కమాండో పార్టీలను ఏర్పాటు చేసినట్లు సీవీఎస్‌వో మురళీకృష్ణ తెలిపారు. శ్రీవారి సన్నిధితోపాటు తిరుపతి, జిల్లాలోని ఇతర ఆలయాలు, ప్రయాణ ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

శెభాష్.. సిరి

తిరుపతి (నేరవిభాగం) : డ్యాష్‌బోర్డు.. గేర్‌బాక్స్.. వెనుక టైర్ స్టెప్నీలో గంజాయి దాచి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సినీఫక్కీ తరహాలో తరలుతున్న గంజాయి గుట్టును పోలీసు జాగిలం 'సిరి' బయటపెట్టిందని సోమవారం డీపీవోలో జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల నిరంతర నిఘాలో భాగంగా పనపాకం సమీపంలోని తువ్వ చేనుపల్లి వద్ద పోలీసులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో తమిళనాడు రాష్ట్రం శివగంగై జిల్లా కలనివాసల్ గ్రామానికి చెందిన పొన్నుస్వామి సెల్వరాజ్ ఒంటరిగా కారులో వచ్చాడు. కారు దిగువ భాగంలో పరిశీలించే పరిస్థితి లేనందున 'సిరి'ని పిలిపించారు. కారులోని మూడు ప్రదేశాల్లో 27 ప్యాకెట్లలో ఉన్న 32 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

'డయల్ యువర్ సీఎండీ'కి 76 సమస్యలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 76 సమస్యలు వచ్చాయి. డిస్కం పరిధిలోని జిల్లాల నుంచి వినియోగదారులు సీఎండీ శివశంకర్ లోతేటికి ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లాల ప్రత్యేక అధికారులను సీఎండీ ఆదేశించారు. సంస్థ డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, గురవయ్య, రామ్మోహన్‌రావు, సీజీఎంలు రమణాదేవి, ఆదిశేషయ్య, సురేంద్రనాయుడు, మురళీకుమార్, జీఎంలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి

గమ్యం చేరేలా.. అవసరం తీరేలా

- దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు
- 25 వరకూ దరఖాస్తులు స్వీకరణ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకల్యాన్ని తలచుకుని కుమిలిపోవడం కంటే స్వతహాగా తమంతట తాము బతికేందుకు ఇష్టపడుతున్నారు దివ్యాంగులు.. పలువురు విద్యావంతులుగా, కొందరు ప్రైవేటు ఉద్యోగులుగా రాణిస్తున్నారు. ఈ క్రమంలో ఒక చోటు నుంచి మరోచోటకు వెళ్లాలంటే వారు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి విభిన్న ప్రతిభావంతులకు చేదోడుగా వారు గమ్యం చేరే వీలుగా త్రిచక్ర వాహనాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

అర్హులు వీరే...

రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై కోర్సులు చదువుతున్న విద్యార్థులు, స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలు లేదా పదో తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులకు వంద శాతం రాయితీతో అందించనున్నారు. 70 శాతం ఆపై వైకల్యం ఉన్నవారికి ఈ వాహనాలు ఎంతో ఉపయుక్తం కానున్నాయి.

- ఈ నెల 25వ తేదీ లోగా https://apdascas.ap.gov.in లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలి.
- 18-45 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 70 శాతం పైగా వైకల్యంతో, కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షల లోపు ఉండాలి.
- ఎంపిక చేసిన తేదీ నుంచి వాహనం నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

అర్హత పత్రాలు..

దివ్యాంగుల ధ్రువపత్రం, ఆధార్, పదో తరగతి, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో, గతంలో ప్రభుత్వం నుంచి వాహనం పొందలేదని స్వీయ ధ్రువీకరణ జత చేయాలి.

త్రిచక్ర వాహనాలతో దివ్యాంగులు

దరఖాస్తు చేసుకోవాలి..

త్రిచక్ర వాహనాలు కావాలనుకునే దివ్యాంగులు ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాల వారీగా ఎన్ని వాహనాలు మంజూరు చేస్తారనేది దరఖాస్తుల స్వీకరణ అనంతరం స్పష్టత వస్తుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అర్హులైన వారు గడువులోగా నమోదు చేసుకోవాలి. **-విక్రమ్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఏడీ, దివ్యాంగుల సంక్షేమశాఖ**

ఆస్తులతో సెల్‌గాటం

- 1.93 లక్షల తప్పుడు చరవాణి నంబర్ల నమోదు
- కార్యదర్శుల నిర్వాకం
- ఒకరిపై వేటు, నలుగురికి తాఖీదులు

■ సదుం మండలం జోగివారిపల్లిలో 470 ఆస్తులు గుర్తించారు. అందులో 360 ఆస్తులకు ఒకే సెల్ నంబరు నమోదు చేయడంతో ఆ కార్యదర్శిని సస్పెండ్ చేశారు.

■ చౌడేపల్లి మండలం పెరికిదొనలో 447లో 306 ఆస్తులకు ఒకే చరవాణి నమోదు చేశారు. గుడిపాల మండలం పానాటూరులో 418, యాదమరి మండలం 12 కమ్మపల్లిలో 252, పూతలపట్టులో 562 ఆస్తులకు ఒకే నంబరు నమోదు చేయడంతో కార్యదర్శులకు నోటీసులిచ్చారు.

చిత్తూరు (జిల్లా పంచాయతీ) : గ్రామీణ ప్రజల ఆస్తులతో కొందరు పంచాయతీ కార్యదర్శులు చెలగాటమాడుతున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఒకరి ఆస్తులకు మరొకరి ఫోన్ నంబర్లు జోడించారు. కార్యదర్శులు తప్పుడు నంబర్లు నమోదు చేసిన విషయం వాస్తవమేనని, తప్పులు సరి చేస్తున్నట్లు డీపీవో సుధాకర్‌రావు తెలిపారు.

■ కార్యదర్శులు ఆస్తి యజమానితో మాట్లాడి ఫోన్ నంబరు, ఆధార్ తీసుకోవాలి. అయితే కొందరు కార్యదర్శులు ఒకే చోట కూర్చుని ఇష్టం వచ్చినట్లు మ్యాపింగ్ చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

వివరాలిలా..

జిల్లాలోని పంచాయతీలు: 696

గుర్తించిన ఆస్తులు: 3.11 లక్షలు

చరవాణి తప్పులు: 1.93 లక్షలు

వారానికి పది నియంత్రికలు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ సర్వీసుల జారీ వేగవంతం చేశాం.. వారానికి పది నియంత్రికలు చొప్పున ఏఈఈలకు అందజేస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ సర్వీసుల జారీ పేరుతో కొందరు ఏఈఈలు ప్రతినెలా వందల సంఖ్యలో నియంత్రికలను గోదాము నుంచి తీసుకెళ్లడమే తప్ప అమర్చడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై వారానికి పది నియంత్రికలే ఇస్తామని.. వాటిని సత్వరమే అమర్చాలన్నారు. పరికరాలు, నియంత్రికలు లేవంటూ కాలయాపన చేసి రైతులను ముప్పతిప్పలకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 2,350 వ్యవసాయ సర్వీసులు జారీ చేయాల్సి ఉందన్నారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

ఈనాడు- తిరుపతి: పట్టణాల్లోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమైంది.

టిడ్కో ఇళ్లకు 32.21 ఎకరాల కేటాయింపు

కేవీబీపురం మండలం కోవనూరులో 32.21 ఎకరాలను టిడ్కోకు కేటాయిస్తూ మంత్రివర్గం సోమవారం ఆమోదం చేసింది. చిత్తూరు నగరం ఇరువారం రెవెన్యూలోనూ కొంత భూమి కేటాయించారు. ఇదే ప్రాంతంలో ఈఎస్ఐ డిస్పెన్సరీకి 0.60 ఎకరాలు అప్పగించనున్నారు. తిరుపతి రూరల్ మండలం అవిలాలలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తెదేపా జిల్లా కార్యాలయానికి 33 ఏళ్లకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. కుప్పం రెస్కో గడువు ముగిసిన నేపథ్యంలో మరో ఏడాది పొడిగించారు.

రైతేరాజు 6లో

దొంగను ఎదిరించి.. ప్రాణం విడిచి

- బంగారు నగల కోసం పట్టపగలే చొరబాటు
- పెనుగులాటలో మహిళ మృతి

టి.విమల (పాతచిత్రం) | గాయపడిన కళావతి

కల్లూరు, తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బంగారు నగల కోసం మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లె బీసీకాలనీలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానిక బీసీకాలనీలో అరుణాచలం అనే వ్యక్తి నివసిస్తున్నారు. ఈయన మరదలైన కళావతి (70) నగలు ధరించి ఉండటాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడ్డాడు. కళావతి మెడలో ఉన్న గొలుసును లాక్కునేందుకు యత్నించాడు. పైన అద్దెకు ఉంటున్న టి.విమల (59) కిందికి వచ్చి.. దుండగుడితో చాలాసేపు పోరాడింది. ఈ తోపులాటలో గొలుసు తెగిపోయింది. కళావతమ్మ చెవి కమ్మలు లాక్కున్నేందుకు దుండగుడు యత్నించడంతో విమల అడ్డుకుంది. దీంతో దుండగుడు వెంట తెచ్చుకున్న ఆయుధంతో విమల తలపై మోదడంతో ఆమెకు రక్తస్రావమై మృతిచెందారు. అంతటితో ఆగని దుండగుడు కత్తితో కళావతి మెడ కింద పొడిచి పరారయ్యాడు. కాసేపటికి మృతురాలి కుమార్తె కోమల మిద్దె పైనుంచి వచ్చిచూడగా ఘటన వెలుగు చూసింది. చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, సీఐ జయరామయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కళావతిని 108లో పీలేరు ఆసుపత్రికి తరలించారు. హంతకుడు దిగువమూర్తివారిపల్లె మిరియాల గుట్ట వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో సీఐ జయరామయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు అక్కడకు వెళ్లి చూశారు. పొదల్లో ఓ మంచం, పక్కన రెండు కత్తులు, స్పానర్లు ఉండడాన్ని గుర్తించారు.

అరుణ పిటిషన్ నేటికి వాయిదా

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌ను మంగళవారానికి వాయిదా వేశారు. మరింత గడువు కావాలని డిఫెన్స్ న్యాయవాది కోరడంతో మంగళవారానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

14న దీపోత్సవం

తిరుపతి(తితిదే): తితిదే ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన తిరుపతిలోని స్థానిక తితిదే పరిపాలనా భవనం మైదానంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమం జరుగనుంది.

(c) eenadu

లేఖ రాయండి.. పతకం గెలవండి

తపాలా శాఖ ఆధ్వర్యంలో పోటీలు

విద్యార్థులు, పౌరుల్లో దాగున్న లేఖా రచన నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తపాలా శాఖ కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఫిలాటెలీ(తపాలా బిళ్లల సేకరణ) ప్రమోషన్‌లో భాగంగా ఈ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లు పైబడిన విభాగాల్లో లేఖ రచన పోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు బహుమతులు అందించనున్నట్లు తపాలా శాఖ పేర్కొంది.
- న్యూస్‌టుడే, చిత్తూరు (క్రీడలు)



అంశాలిలా..

■ ప్రచార కార్యకలాపాల్లో ఒకటిగా ధాయి అఖర్ లెటర్ రైటింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని తపాలా శాఖ ప్రతిపాదించింది. దీని కోసం "letter to my role model" అంశంపై ఆంగ్లం/హిందీ/తెలుగు భాషల్లో లేఖ రాయాలి.

■ ఇన్‌ల్యాండ్ లెటర్ కార్డ్ కేటగిరీ, ఎన్వలప్ కేటగిరీలో లేఖలు రాయొచ్చు. ఈ విభాగంగా రచన వెయ్యి పదాల కన్నా ఎక్కువ ఉండకూడదు. ఇన్‌ల్యాండ్ లెటర్ కార్డు (ఐఎల్‌సీ)లో 500 పదాల కన్నా ఎక్కువ ఉండరాదు. చేతితో రాసిన లేఖలు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ..

లేఖల్ని డిసెంబరు 8వ తేదీ లోగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, చిత్తూరు డివిజన్, చిత్తూరు-517001 చిరునామాకు పంపాలి. ఐఎల్‌సీ/ఎన్వలప్‌పై 'ఎంట్రీ ఫర్ ధాయి అఖర్ 2025-26' అని రాసి స్పీడ్ పోస్ట్‌లో పంపాలి.

బహుమతులిలా..

బహుమతి	సర్కిల్ స్థాయిలో	జాతీయ స్థాయిలో
ప్రథమ	రూ.25 వేలు	రూ.50 వేలు
ద్వితీయ	రూ.10 వేలు	రూ.25 వేలు
తృతీయ	రూ.5 వేలు	రూ.10 వేలు

పోటీల్ని సద్వినియోగం చేసుకోవాలి..

లేఖా రచన పోటీలను సద్వినియోగం చేసుకోవాలి. వివరాల కోసం సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించండి.
- లక్ష్మన్న, తపాలా సూపరింటెండెంట్, చిత్తూరు తపాలా డివిజన్

'తీర్థం'.. కార్తిక సోయగం

జ్యోతిర్లింగార్చనలో ఎమ్మెల్యే, ట్రస్టుబోర్డు సభ్యులు, అధికారులు

కార్తిక మాసం.. మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ముక్కంటి ఆలయం తరఫున భరద్వాజతీర్థం వద్ద లక్ష దీపోత్సవం అద్భుతం వైభవంగా సాగింది. శివలింగాకృతిలో జ్యోతులు వెలిగించి జ్యోతిర్లింగార్చన చేపట్టారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

రైతులు వచ్చేదెన్నడో..?

దుకాణాలు ఖాళీ.. కొరవడిన సమన్వయం

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: చిత్తూరులోని రైతుబజారు బలోపేతానికి నోచుకోలేదు.. సమగ్ర ప్రణాళిక, శాఖల నడుమ సమన్వయం కొరవడడంతోనే రైతుబజారు అభివృద్ధి వైపు సాగడం లేదనే విమర్శలున్నాయి.. నగరంలోని రెండు లక్షల మందితోపాటు పరిసర ప్రాంతాల నుంచి నిత్యం 50 వేల మందికి తగ్గకుండా చిత్తూరుకు రాకపోకలు సాగిస్తుంటారు.. వీరందరికీ కూరగాయలు అందించాల్సిన రైతుబజారు పరిస్థితి దయనీయంగా మారింది.

పూర్వ వైభవం రావాలంటే..

చిత్తూరు నగరపాలిక, పోలీసు శాఖలు సంయుక్తంగా సమగ్ర ప్రణాళికతో రైతుబజారులోనే కూరగాయలు అమ్మకాలు చేపట్టాలనే నిబంధనలు విధిస్తే తప్ప పూర్వవైభవం వచ్చే పరిస్థితి లేదు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ కూరగాయలు విక్రయిస్తుండటం అటు ట్రాఫిక్కు.. ఇతర ప్రజలకు ఒకింత ఇబ్బందే. దీనిపై ఎవరూ దృష్టి కేంద్రీకరించలేదు. ప్రస్తుత రైతుబజారుకు పశ్చిమ వైపు వాణిజ్య సముదాయం దుకాణాల నిర్మాణాలు ప్రతిపాదనల దశలోనే ఉంది. ఈ వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తే ఆదాయం సమకూరడంతో పాటు.. వినియోగదారుల సందడి మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని నగరవాసులు పేర్కొంటున్నారు.

రైతుబజారులో ఇలా..

- మొత్తం దుకాణాలు: 80
- ప్రస్తుతం వ్యాపారం జరిగేది: 50 దుకాణాల్లో
- ఖాళీగా ఉన్నవి: 30
- ప్రతిపాదన: పెండింగ్‌లో పశ్చిమం వైపు వాణిజ్య దుకాణ సముదాయ నిర్మాణం
- నగర జనాభా: 2.2 లక్షలు
- నగరంలో మార్కెట్లు: రెండు (చర్చివీధి, ఎన్టీఆర్ బస్టాండు)
- రెండు మార్కెట్ల నిర్వహణ: నగరపాలక సంస్థ

ప్రసంగిస్తున్న వి.బద్రీనాథ్

'శాస్త్ర'లో రాష్ట్రస్థాయి హెచ్ఆర్ సమావేశం

చెన్నై(వడపళని), న్యూస్‌టుడే: తంజావూర్‌లోని 'శస్త్ర స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌'లోని 'ఎన్‌హెచ్ఆర్‌డీఎన్‌'లో 'హెచ్ఆర్ 5.0 థీమ్‌'తో రాష్ట్రస్థాయి హెచ్ఆర్ సమావేశం జరిగింది. 'హెచ్ఆర్ నిర్వహణలో ఆధునాతన సాంకేతికత, వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం'పై చర్చలు జరిగాయి. అమ్మాదలార్ ముడిగర్పా గ్రూప్ సీహెచ్ఆర్ఓ, ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్(హెచ్ఆర్) జోసెఫ్ ప్రేమ్‌రాజ్ సమావేశాన్ని ప్రారంభించారు. డిజిటల్ మార్పున్ని తగ్గించడంపై ఆయన మాట్లాడారు. 'హ్యూమన్ సెంట్రిక్ వర్క్‌ఫోర్స్ ట్రాన్స్‌ఫార్మేషన్‌'పై సీఈఆర్‌సీ, ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ తంజావూర్ విభాగ అధ్యక్షుడు డాక్టర్ వి.బద్రీనాథ్ ప్రసంగించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పుంగనూరు విద్యార్థులు

చంద్రమాకులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పుంగనూరు మండలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు పీడీ మురళీధర్ తెలిపారు. శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా 14వ ఫుట్‌బాల్ సెలక్షన్‌లో చంద్రమాకులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గాయత్రి, గోవర్ధన్, విజయ్ స్కాండ్ బైగా తేజస్వి ఎంపికైనట్లు హెచ్ఎం వై.వెంకటరమణ తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగే మదనపల్లె గ్రీన్‌వ్యాలీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

కుటుంబ సభ్యులతో జస్టిస్ రజని తదితరులు

శ్రీవారిని దర్శించుకున్న ఏపీ ఉప లోకాయుక్త

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఏపీ ఉప లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ పి.రజని సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాగాణిలో యాజమాన్య పద్ధతులు



నాగార్జునసాగర్ ఏడీఏ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నారుమడుల్లో చెత్తా చెదారం చేరడం, మట్టి పేరుకోవడం, నీటిలో నానడం వంటి సమస్యలు నుంచి బయట పడేందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలని నాయుడుపేట ఏడీఏ నాగార్జునసాగర్ కొన్ని సూచనలు చేశారు. నారుమడులు, నాట్ల సమయంలో తీసుకునే యాజమాన్య పద్ధతులతో పెట్టుబడి తగ్గి దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. ■ నాణ్యమైన విత్తనం ఎంపిక చేసుకుని మడి కట్టి మొలక శాతం చూసుకుని నారుమడి తయారు చేసుకోవాలి. ■ విత్తనాలకు సంబంధించిన బిల్లులు తమ వద్ద రైతులు జాగ్రత్తగా ఉంచుకోవాలి. ■ విత్తన శుద్ధిలో భాగంగా కిలో విత్తనానికి గ్రాము కార్బెండిజమ్ మందును నీళ్లలో కలిపి నానబెట్టి మడి కట్టాలి. ■ చలికాలంలో గోరువెచ్చని నీరు పోయాలి. ■ నారుమడి వర్షాలకు తట్టుకుని ఏపుగా వచ్చేందుకు ఎక్సాకొనజోల్ లీటరు నీటికి 2ఎంఎల్, ట్రైసైక్లోజోల్ 0.6గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ■ నాట్లకు వారం రోజుల ముందు కార్బోఫిరాన్ గుళికలను వేయాలి. ■ నారుమడుల్లో ఊదర, గడ్డి జాతి కలుపు నివారణకు ఒక లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల క్లించర్ మందు పిచికారీ చేయాలి. 20 లీటర్ల నీటికి 20 మిల్లీలీటర్లు కలపాలి. ■ చదరపు మీటరుకు 44 కుదుళ్లు నాటాలి. ■ 40వ రోజు వరకూ ఆరుతడులుగా పెట్టాలి. నీరు ఇంకిపోయి నేలకనిపిస్తూ ఉండాలి. నీరు ఎక్కువగా పెట్టడంతో భూమిలోకి గాలి చొరబడక నాట్లు తొందరగా బతకవు. పిలకలు విస్తరించవు.

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరిలో గడ్డి ఎక్కువగా వస్తోంది. తగ్గించుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి? - రమేష్, రైతు, కరకంబాడి, రేణిగుంట మండలం

జవాబు: వడ్లు కొన్న తరవాత నీటిలో నానబెట్టి, కర్రతో తిప్పి నీటిపై తేలిన తాలు గింజలు అన్నీ వేరు చేసుకోవాలి. నారు తొలగించేటప్పుడు గడ్డి మొక్కలను వేరు చేసుకోవాలి. ప్రధాన పొలంలో నాటిన తరువాత కలుపు మందు 15 రోజులలోపుగా పిచికారీ చేసుకోవాలి. ఈ చర్యలు పాటిస్తే గడ్డి తీవ్రత బాగా తగ్గించుకోవచ్చు.
- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట మండలం

ఆలోచన అదిరింది.. ఆదాయం పెరిగింది

రైతేరాజు

పుత్తూరు, న్యూస్‌టుడే: మామిడి పూత మొదలు కాయలు పక్వానికి వచ్చి కోత దశ వరకు రైతులకు కష్టాలే. ప్రకృతి అనుకూలించక పోవడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. గత 30 సంవత్సరాల క్రితం ఒకదశ మామిడికి సస్యరక్షణ చర్యలు చేపడితే విపరీతమైన దిగుబడి వచ్చేది. ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు. రాను రాను మామిడి రైతులకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. తీరా బహిరంగ మార్కెట్లో మామిడి సీజన్‌లో వ్యాపారులు సిండికేట్ కారణంగా ఆశించిన ధరలు రావడంలేదు. కాయ రంగులేదని, దెబ్బలపై మచ్చలున్నాయని, మరక అధికంగా ఉందని ధరలు తగ్గించేస్తున్నారు.

వినూత్న ప్రయత్నం

పుత్తూరు మండలం కేబీఆర్‌పురం గ్రామానికి చెందిన రైతు కేశవులు తనకున్న పొలంలో బేనీషా, తోతాపురి సాగు చేస్తున్నాడు. గతంలో యేటా సాధారణంలో మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టి మార్కెట్‌కు తరలించేవారు. దీంతో ఆశించిన ధరలు దక్కేదికాదు. గత రెండేళ్లు ఆ రైతు వినూత్నంగా ఆలోచించాడు. నాణ్యమైన పంటను మార్కెట్‌కు తరలిస్తే ఎందుకు ధర పలకదో చూద్దామని పంట సంరక్షణకు ఉపక్రమించాడు. గత రెండేళ్లుగా సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్నాడు. దీంతో నాణ్యమైన పంట దిగుబడులు వస్తున్నాయి. మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. ఖర్చులు పోను ఆదాయం బాగానే వస్తున్నట్లు ఆ రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది మామిడి రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపుతున్నారు.

మంచి దిగుబడి



సేంద్రియ వ్యవసాయంతో మామిడి సాగు చేయడం వల్ల మంచి దిగుబడులు వస్తున్నాయి. రైతులందరూ సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి. తద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు. ప్రధానంగా మామిడిలో ఏటా పచ్చరొట్ట పంటను సాగు చేసి కలియదున్నడం ద్వారా రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు. సస్యరక్షణకు సైతం సేంద్రియ పద్ధతులు పాటిస్తే మేలు. తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.
- కేశవులు, మామిడి రైతు, కేబీఆర్‌పురం

శీతాకాలంలో పశుసంరక్షణ

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి: రానున్న మూడు నెలల్లో మంచు, చలిగాలులు ఎక్కువగా ఉండే అవకాశముంది. వర్షాలు పడటం, పచ్చగడ్డి పుష్కలంగా లభించడం, సకాలంలో ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరగడంవల్ల పాడి పశువులకు మంచి రోజులని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎన్.వి.శ్రీకాంత్‌బాబు తెలిపారు. ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- పశువుల కొట్టం చుట్టూ తెరలు, గోనె పట్టలు, దుప్పట్లు కప్పి ఉంచాలి. అలాగని పూర్తిగా మూత వేయడంవల్ల అమ్మోనియా గాఢత పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశముంది.
- కొట్టంలో వరి గడ్డిని నేలపై పరుపులా వేయాలి. తడి లేకుండా జాగ్రత్త పడాలి.
- చెట్ల కింద పశువులను కట్టే పశుపోషకులు ఎండ తగిలేటట్లు కొమ్మలు కత్తిరించాలి.
- ఉదయం మంచు తగ్గిన తరువాతే మేతకు వదలాలి.
- రోజూ పెట్టే దాణా కంటే 20 శాతం ఎక్కువగా అందించాలి. రాత్రి వేళ పెట్టకూడదు.
- పచ్చిగడ్డి మాత్రమే కాకుండా ఎండుగడ్డిని అందించడం ద్వారా పశువులకు అవసరమైన పీచు పదార్థం అంది వాటి శరీర ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో ఉంటాయి.
- పాలల్లో వెన్న శాతం పెరుగుతుంది. ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వాలి.
- పశువులు తాగడానికి గోరువెచ్చని నీరు అందుబాటులో ఉంచాలి.
- పేడ పరీక్షలు చేయించడంతో పాటు నట్టల నివారణ మందులు వేయాలి.
- పాలు పితికే ముందు, తరవాత పొడివస్త్రం తప్పనిసరిగా తుడవాలి.
- దూడలను కాపాడుకోవాలంటే గోరువెచ్చని నీటితో స్నానం చేయించడం, వాటిపై గోనె పట్టలు కప్పి ఉంచాలి.

EENADU Classifieds
TO LET
తుమ్మలగుంట - ఉప్పరపల్లి రోడ్ నందు 70x52=3640 sft, 37x46 = 1702 sft గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 90306 66269.
JOBS
శ్రీరామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 93904 14081
శారీన్ & ఫ్యాబ్రిక్స్ షాపుకు అనుభవజ్ఞులైన ఇద్దరు Salesman కావలెను. జీతం 15,000 to 24,000/-. శ్రీ వెంకటరమణ కట్‌పీసెస్ 8-3287, కొత్తవీధి, తిరుపతి ✆ 9440397253
తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860.
EENADU THE WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కార్పొరేషన్ల డైరెక్టర్ల నియామకం

జిల్లా నుంచి పలువురికి స్థానం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. వాటిలో ఉమ్మడి జిల్లా నుంచి పలువురికి స్థానం లభించింది. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా మురళీమోహన్(చంద్రగిరి, తెదేపా), కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా ఆర్.మహేశ్వరి (చంద్రగిరి, తెదేపా), విశ్వనాథనాయుడు (కుప్పం, తెదేపా), కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా టి.డి.వరప్రసాద్ (తిరుపతి, భాజపా), తోట వాసుదేవ (తిరుపతి, తెదేపా), దాసరి సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా కొండేటి ప్రేమ్‌కుమార్ (తిరుపతి, భాజపా), మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఎ.నాగరాజు (పూతలపట్టు, తెదేపా), బి.డి.బాలాజి (తిరుపతి, భాజపా), మణికంఠ (పుంగనూరు, జనసేన), నమశివాయం (సత్యవేడు, తెదేపా), ఎం.మణి (కుప్పం, తెదేపా), శ్రీకాంత్ (పుంగనూరు తెదేపా), ధనపాల్ (నగరి తెదేపా), భాస్కరన్ (సత్యవేడు తెదేపా), పెరుమాళ్‌మధుబాబు (తిరుపతి తెదేపా), ముత్తయ్య (నగరి తెదేపా), శరవణ (చంద్రగిరి తెదేపా), శ్రీధర్ (తిరుపతి తెదేపా), నటరాజన్ (జీడీనెల్లూరు తెదేపా), గోపాలకృష్ణన్ (చిత్తూరు తెదేపా), వినోద్‌కుమార్ (కుప్పం, తెదేపా).

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం అభివృద్ధికి చర్యలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అభివృద్ధికి పటిష్ఠ చర్యలు చేపట్టాలని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి సూచించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సమావేశమందిరంలో తితిదే సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి అదనపు ఈవో సమీక్షించారు. అదనపు ఈవో మాట్లాడుతూ.. దర్శన క్యూలైన్ల నిర్వహణను మరింత పటిష్ఠం చేసేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, లోపల, బయట క్యూలైన్‌లోని సీసీ కెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. కార్య ఫౌండేషన్ యూఎస్‌ఏ ఇప్పుడున్న సాఫ్ట్‌వేర్‌ను రివ్యూ చేసి మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తితిదే ఐటీ జీఎం ఫణికుమార్ నాయుడు, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవోలు రామ్‌కుమార్, సురేంద్ర, ఐటీ డీజీఎం వెంకటేశ్వరనాయుడు, కార్య ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పశువులు శుభ్రం చేస్తూ..

నీటిలో మునిగి ఇద్దరి దుర్మరణం

గోవిందరాజులు, సతీష్ (పాతచిత్రాలు)

కుప్పం, రామకుప్పం, న్యూస్‌టుడే: చెరువులో పశువులను శుభ్రం చేస్తూ.. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఇద్దరు మృతి చెందిన ఘటన రామకుప్పం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. వీర్నమాల పంచాయతీ కుల్లగానూరుకు చెందిన సతీష్(18), కెంచనబల్ల పంచాయతీ కోటచేనుకు చెందిన గోవిందరాజులు(30) గ్రామ సమీపంలోని వడ్డికుంట చెరువులో పశువులను శుభ్రం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలోనే సతీష్ నీటిలో మునిగిపోవడంతో.. రక్షించేందుకు వెళ్లిన గోవిందరాజులును సతీష్ గట్టిగా పట్టుకోవడంతో.. ఇద్దరూ నీట మునిగి మృత్యువాత పడ్డారు. గట్టుపై ఉన్న బాలుడు అరవడంతో స్థానికులు అక్కడికి చేరుకుని మృతదేహాలను నీటిలో నుంచి గట్టుకు చేర్చారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు రామకుప్పం పోలీసులు తెలిపారు.

ఒకే బంధువర్గంలో విషాదం.. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గోవిందరాజులుకు భార్య, ఇద్దరు కుమారులు. అతని సోదరి కుమారుడు సతీష్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. సోమవారం ఉదయం తమిళనాడులో జరిగిన బంధువుల వివాహానికి మేనమామ గోవిందరాజులతో కలిసి సతీష్ హాజరయ్యాడు. అనంతరం కోట్లచేనుకు చేరుకున్న ఇద్దరూ పశువులను శుభ్రం చేసేందుకు వెళ్లి మృత్యువాత పడటంతో ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

శ్రీవారి భక్తులను మోసగిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనం పేరుతో భక్తులను మోసగించడంతోపాటు ఏఆర్ కానిస్టేబుల్ హోదాను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విజయ్‌కుమార్, విజిలెన్స్ వింగ్ ఏవీఎస్వో నగేష్ తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి ఆర్మ్‌డ్ రిజర్వ్(ఏఆర్)లో కానిస్టేబుల్ ప్రసాద్ గతంలో అగ్నిమాపకశాఖ మాజీ డీజీ సునీల్‌కుమార్ వద్ద ప్రొటోకాల్ విధుల నిమిత్తం డిప్యుటేషన్‌పై చేరాడు. అనంతరం ఆయన పదవి నుంచి తప్పుకొన్నా ఇతను మాత్రం అదే విధుల్లో కొనసాగుతున్నాడు. ఆదివారం కర్ణాటకకు చెందిన నలుగురు భక్తులకు శ్రీవారి బ్రేక్ దర్శనం చేయిస్తానని చెప్పి రూ.12 వేలు వసూలు చేశాడు. తిరుపతిలో ఎస్ఎస్‌డీ టోకెన్లు వేయించి వారిని తిరుమల తెచ్చాడు. నిబంధనలకు విరుద్ధంగా వీఐజీ జనరల్ బ్రేక్ దర్శనం అయిపోగానే వారిని క్యూలైన్‌లో ఆలయంలోకి తీసుకెళ్లాడు. అతనిపై నిఘా ఉంచిన తితిదే విజిలెన్స్ వింగ్ ఏవీఎస్వో నరేష్ బృందం అతడిని పట్టుకుంది. వన్‌టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఇలా ఎన్ని రోజులుగా చేస్తున్నాడని విచారిస్తున్నట్లు సమాచారం.

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో 301 వినతులు అందాయి. డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

- అర్జీలు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు
- గ్రీవెన్స్‌లో బాధితుల ఆవేదన

ఎలాంటి ఆదరణ లేదు

భువనేశ్వరి

భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ పోషణ భారమైందని.. ఎలాంటి ఆదరణ లేదని.. దయచేసి వితంతు పింఛన్ మంజూరు చేయాలని గుడిపాల మండలం బొమ్మసముద్రంకు చెందిన భువనేశ్వరి అధికారులకు విన్నవించారు.

కాలు తీసేశారయ్యా.. పింఛను ఇప్పించండి..!

సోమల మండలం గంగెద్దుల మడుగు కాలనీవాసులు

తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమల మండలం గంగెద్దుల మడుగు ఎస్టీ కాలనీవాసులు కలెక్టర్‌కు విన్నవించారు. టీఎం గొల్లపల్లి నుంచి రోడ్డు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని వాపోయారు.

దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలి

శ్రీహరి

మధుమేహం కారణంగా కాలును తొలగించడంతో ఇంటికే పరిమితమయ్యానని చిత్తూరు నగరం ప్రశాంత్ నగర్‌కు చెందిన శ్రీహరి ఆవేదన చెందారు. అధికారులు స్పందించి దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

మరికొన్ని..

■ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని దివ్యాంగులు విన్నవించారు.

■ వెదురుకుప్పం మండలంలో కొందరు బ్రాహ్మణపల్లి, పెరుమాళ్లపల్లి సచివాలయాల్లో రైతులకు అందాల్సిన యూరియా, డ్రిప్ పరికరాలు ఇవ్వకుండా బయట విక్రయిస్తున్నారని గొడుగుచింత గ్రామానికి చెందిన ప్రసాద్ ఫిర్యాదు చేశారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

పూతలపట్టు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి ఢీకొనడంతో మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం టి.కండ్రిగకు చెందిన ప్రభాకర్(42) సోమవారం వేలూరుకు మోటారు సైకిల్‌పై వెళ్తూ.. రంగంపేట క్రాస్ పైవంతెన వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్నారు. దీంతో అక్కడికక్కడే ప్రభాకర్ మృతి చెందారు.

అలిపిరి మెట్ల మార్గంలో అపచారం

పొరుగుసేవల ఉద్యోగులను తొలగించిన తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: అలిపిరి-తిరుమల మెట్ల మార్గంలో తితిదే ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు తితిదే నిబంధనలకు విరుద్ధంగా మాంసాహారం తింటూ అపచారానికి పాల్పడ్డారు. మెట్ల మార్గంలో నడిచి వెళ్తున్న భక్తులు వీరిని గుర్తించి తిరుమల మార్గంలో మాంసాహారం తినడం తగదని సూచించారు. అయినప్పటికీ వారు వినకపోవడంతో భక్తులు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. విచారణ చేపట్టిన తితిదే ఆరోగ్యశాఖ మాంసాహారం తింటున్న వారిని రామస్వామి, సరసమ్మగా గుర్తించారు. వారిపై తిరుమల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో తితిదే ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు.

మాంసాహారం తింటున్న తితిదే ఔట్‌సోర్సింగ్ కార్మికులు

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

ఆగమోక్తంగా కార్తిక బహుళ పంచమి

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో కార్తిక బహుళ పంచమి వేడుకలను సోమవారం ఆగమోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ వేదిక వద్ద సిద్ధిబుద్ధి సమేతుడైన స్వామివారి ఉత్సవమూర్తులకు కొలువుదీర్చారు. శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. స్వామివారికి ప్రత్యేక నివేదన సమర్పించి, కనులపండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈవో పెంచల కిషోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, చిట్టిబాబు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీసుల తనిఖీలు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: దిల్లీలో సోమవారం జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాలతో పోలీసు అధికారులు తనిఖీలు చేపట్టారు. ప్రధాన రోడ్లు, కూడళ్లలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేశారు.

చెరువుకట్టపై మొక్కలు పెంచండి

పూతలపట్టు, న్యూస్‌టుడే: స్థానిక చెరువుకట్టను అటవీశాఖ ప్లాంటేషన్ డిప్యూటీ కమిషనర్ శివప్రసాద్ పరిశీలించారు. కట్టపై రెండు వైపులా మొక్కలు నాటితే.. పార్కుకు వచ్చే వాళ్లకు అహ్లాదకరంగా ఉంటుందని, మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుభ్రత చర్యలు పాటించాలన్నారు.

సంపాదన లేని.. సంపద కేంద్రం

ఉన్నతాశయంతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు అధికారుల నిర్లక్ష్యంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా పేయనపల్లె సంపద కేంద్రం. ఎనిమిది సంవత్సరాల కిందట అప్పటి తెదేపా హయాంలో ప్రతి పంచాయతీలో ఈ కేంద్రాలను నిర్మించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు విరుద్ధంగా సంపద కేంద్రాలు వినియోగానికి దూరంగా ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుడిపాల

జనావాసాల మధ్య నీటి మడుగు

ఇటీవల కురిసిన వర్షాలకు నగరి పట్టణ శివారులోని 1వ వార్డు నగరిపేటలో నేటికీ నీటి మడుగులు అలాగే ఉన్నాయి. ఈ వార్డులో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ఈ పరిస్థితి ఉంటోంది. ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మురుగు కారణంగా దోమలు విజృంభించడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నగరి

రోడ్డును కమ్మేస్తున్న పిచ్చి మొక్కలు

పెనుమూరు-చిత్తూరు మార్గంలో రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు రోడ్డును కమ్మేస్తున్నాయి. పెనుమూరు నుంచి పెనుమూరు క్రాస్ వరకు 16 కి.మీ. దూరానికి సుమారు పది కి.మీ.కు పైగా ఇలాగే ఉంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో పక్కకు వెళ్లాలంటేనే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కోసారి పిచ్చి మొక్కల కారణంగా మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు అంటున్నారు. ఈ విషయమై ర.భ. శాఖ ఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ పిచ్చి మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పెనుమూరు**

అవస్థల ప్రయాణం ఇంకా ఎన్నాళ్లు ?

చిత్తూరు నగరం ఇరువారం వంతెన రోడ్డుపై అక్కడక్కడా గుంతలు పడ్డాయి. వాహనదారులు ప్రయాణ సమయంలో గుంతల్ని తప్పించుకోవాలంటే ఫీట్లు చేయాల్సిన పరిస్థితి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో గుంతలు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా వెళ్లాల్సిందే. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

కుంభాభిషేక పూజలో ఎమ్మెల్యే

ఆశీర్వాదం తీసుకుంటున్న జగన్మోహన్

గుడిపాల, న్యూస్‌టుడే: మండలంలోని ఏఎల్‌పురంలో నూతనంగా నిర్మించిన శ్రీవినాయకస్వామి ఆలయ కుంభాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్థులు మంగళ హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. తన తండ్రి జీజేఎం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు చెన్నకేశవులు నాయుడుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సోమవారం పంపిణీ చేశారు. లక్ష్మీగనర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రూ.16,00,653 విలువైన చెక్కులను వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న చిత్తూరు నగరానికి చెందిన 15 మందికి, చిత్తూరు గ్రామీణ మండలానికి చెందిన ఇద్దరికి, గుడిపాల మండలానికి చెందిన ఒకరికి మొత్తం 19 మందికి చెక్కులు అందజేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, చిత్తూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్ పర్సన్ అనురాధ పాల్గొన్నారు.

అకౌంటింగ్ ఆర్థిక సంస్థకు గుండెలాంటిది.. పుత్తూరు: అకౌంటింగ్ అనేది ప్రతి ఆర్థిక వ్యవస్థకు గుండె లాంటిదని, సంస్థల ఆదాయ వ్యయాలను పారదర్శకంగా నిర్వహించి ఆర్థిక వ్యవస్థను అకౌంటెంట్లు స్థిరంగా ఉంచుతారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో తెదేపా నాయకులు

పెట్టుబడుల హబ్‌గా ఏపీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ): ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖలో సీఐఐ సదస్సు జరగనుందని, అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమ్మిట్ ఉండబోతోందన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి.. పుత్తూరు, న్యూస్‌టుడే: న్యాయవాదులకు రక్షణ కల్పించాలని పుత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాలి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. పుత్తూరులో సోమవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు శేషాచలం, విజయ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌పై వచ్చిన కథనాలు ఖండిస్తున్నాం: డీఆర్వో

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టర్ సుమిత్‌కుమార్‌పై కొన్ని మీడియాల్లో ప్రచురితమైన కథనాలను ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు డీఆర్వో మోహన్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్న కలెక్టర్‌పై కొందరు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. జిల్లా అధికారుల సంఘం కార్యవర్గాన్ని సోమవారం డీఆర్వో ఛాంబర్‌లో ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా డీఆర్వో మోహన్‌కుమార్, కార్యదర్శిగా వెంకటరమణ (సమగ్ర శిక్షా ఏపీసీ), కోశాధికారిగా లక్ష్మి(డీసీవో), కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీనివాసులు (సీపీవో)తోపాటు పలువురు నియమితులయ్యారు. * దత్తత అవగాహన కార్యక్రమాలపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు.

వసతిగృహాలకు మంచిపేరు తేవాలి

వెదురుకుప్పం: వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరి పేరు ప్రఖ్యాతలు తేవాలని మండలాభివృద్ధి అధికారి పురుషోత్తం సూచించారు. సోమవారం పచ్చికాపల్లంలోని ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహాన్ని ఆయన అధికారులతో తనిఖీ చేశారు.

ఇంకా ఎన్నాళ్లు తిరగాలయ్యా..!

శ్రీనివాసపురం ఎస్టీకాలనీ వాసులు

నివాస స్థలాలు.. ఇళ్లు మంజూరు చేయండి

ఇంటి నివాస స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలంటూ వెదురుకుప్పం మండలం దేవళంపేట శ్రీనివాసపురం ఎస్టీ కాలనీ వాసులు బాలకృష్ణ, చిన్నబ్బ, సుబ్రహ్మణ్యం వేడుకున్నారు. కాలనీలో కొన్నేళ్లుగా 35 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. చాలా మందికి ఇంటి స్థలాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. పక్కా గృహాలు మంజూరు చేసి దారి సౌకర్యం కల్పించాలని వినతి చేశారు.

చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్, న్యూస్‌టుడే: న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఇంకా ఎన్నాళ్లు తిరగాలి.. ఇప్పటికే ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం. మండలాల్లో దయ చూపేవారు లేరు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కరుణించడం లేదు. చేసేదేమి లేక విసిగివేసారి..ఇక్కడకు వచ్చాం. మీరైనా మా బాధలు ఆలకించి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రీవెన్స్‌లో అధికారుల ఎదుట వాపోయారు.

ఆక్రమణలు తొలగించాలి

చెరువు ఆక్రమణలు, కనికిలకోన గుడికి దారి సౌకర్యం కల్పించాలంటూ పాలసముద్రం మండలం వెంగళ్రాజుకుప్పం దళితవాడ వాసులు వేడుకున్నారు. వెంగళ్రాజుకుప్పం చెరువుకు నీరు రాకపోవడంతో కొందరు రైతులు చెరువును, అలాగే కనికిలకోన గుడి రోడ్డును ఆక్రమించారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు.

వెంగళ్రాజుకుప్పం దళితవాడ వాసులు

● వ్యయప్రయాసలకోర్చి వచ్చాం
● బాధితుల వేడుకోలు

ముత్తరపల్లి, నల్రావూరు గ్రామస్థులు

గ్రామాల అనుసంధానంతో.. రోడ్డు నిర్మించాలి

ఐదు గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మించాలని యాదమరి మండలం ముత్తరపల్లి, నల్రావూరు తదితర గ్రామాల రైతులు ప్రభాకర్‌నాయుడు, ధనంజయనాయుడు, హరిబాబు, జగన్నాథనాయుడు, రామ్మూర్తి, రవికుమార్, శేఖర్‌నాయుడు కలెక్టర్‌కు విన్నవించారు. ఎన్‌హెచ్-4 బెంగళూరు రోడ్డు నుంచి ముత్తరపల్లి గ్రామం మీదుగా సీఆర్ కండిగ వరకు ఐదు గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

తవణంపల్లె, న్యూస్‌టుడే: సమస్య: ముత్తరపల్లెలో కొన్ని రహదారులు అధ్వానంగా ఉన్నాయి. సీసీ రహదారులు నిర్మించాలి. **- స్థానికులు**

సమాధానం: అధికారులతో మాట్లాడి అవసరమైన వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో

నగరి, న్యూస్‌టుడే: సమస్య: టి.ఆర్.కండ్రిగ ఇందిరమ్మ మార్గంలో వీధి దీపాలు వెలగటం లేదు. **- సూర్య, నగరి**

సమాధానం: సమస్య వెంటనే పరిష్కరిస్తాం.

- రవీంద్రరెడ్డి, డీఈ, నగరి

మురుగునీరు తొలగింపు

పాలసముద్రం, న్యూస్‌టుడే: శ్రీకావేరిరాజుపురం పంచాయతీ సీఎంకండ్రిగలో మురుగు కాలువను పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేశారు. కాలువలో అధ్వానంగా ఉండటంతో మేమున్నాం.. మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సతీష్ రాజు కార్యదర్శి రాజు సహకారంతో మురుగు కాలువలు శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

తాగునీటి బోరు ఏర్పాటు

పెనుమూరు: కామచిన్నయ్యపల్లె పంచాయతీ గొల్లపల్లెలో తాగునీటి సమస్య తీరింది. ఎమ్మెల్యే థామస్ చొరవతో సోమవారం నూతన తాగునీటి బోరు వేశారు. గ్రామానికి సరఫరా అవుతున్న నీరు తాగేందుకు వీలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి నూతన బోరు వేయించారు.

24 గంటల్లో రిమాండ్‌కు తరలింపు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు సబ్ కోర్టు ఆవరణలో తిరుపతికి చెందిన న్యాయవాది రాజశేఖర్‌పై దాడి చేసిన ఘటనకు సంబంధించి ముద్దాయి సాయి ప్రసాద్‌రెడ్డిని 24 గంటల్లో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులుపాటు రిమాండ్ విధించినట్లు డీఎస్పీ రవికుమార్ సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సాయిప్రసాద్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మొగిలీశ్వరస్వామి ఆలయం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి గ్రామంలో వెలిసిన స్వయంభు మొగిలీశ్వర స్వామి ఆలయం మూడో కార్తిక సోమవారం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు ఆలయంలో క్షీరాభిషేకం, అభిషేకం, రుద్రాభిషేకం, రాహుకేతు పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగిన వసతులు కల్పించారు. ● **పుత్తూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరాలయంలో కార్తిక సోమవారం సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

ఆరనీకుమా ఈ దీపం..

కార్తిక సోమవారం సందర్భంగా శివాలయాల్లో మహిళలు దీపారాధనతో పరమశివుణ్ని పూజించారు. ● వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబికా సమేత మణికంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తిక సోమవార పూజలు నిర్వహించారు. ఆలయంలోని నెల్లిచెట్టు కింద మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

- న్యూస్‌టుడే బృందం

చిత్తూరు(సంతపేట): దీపారాధనలో భక్తులు

శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలకు శ్రీకారం

కాణిపాకం, న్యూస్‌టుడే: కార్తిక బహుళ షష్ఠి... కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలను సోమవారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. అలంకార మండపం వద్ద పూజలు నిర్వహించారు. అనుజ్ఞ, విఘ్నేశ్వ పూజ, వాస్తుశాంతి, మండలేశ్వర పూజ, గంధ పవిత్ర సమర్పణ చేశారు. మరో రెండు రోజులపాటు ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

ట్యాంకర్ డ్రైవరు మృతి

యాదమరి, న్యూస్‌టుడే: ఛాతిలో నొప్పితో ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. పోలీసులు వివరాల మేరకు.. మోర్దానపల్లి పంచాయతీ, మజరా కొత్తపల్లికి చెందిన బాబు(33) మండల కేంద్రంలోని ఐవోసీఎల్ టెర్మినల్ నుంచి ఇంధనాన్ని లోడ్ వస్తుండగా... ఛాతిలో నొప్పి రావడంతో వాహనాన్ని అక్కడే ఉంచి ద్విచక్ర వాహనంలో సంతగేటు పీహెచ్‌సీకి బయలుదేరారు. మార్గ మధ్యలో కింద పడటంతో తలకు గాయమైంది. గుర్తించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు బాబు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సాంకేతిక రంగంలో ముఖ్య పాత్ర

పూతలపట్టు, న్యూస్‌టుడే: పరిశ్రమలు, మార్కెటింగ్ ట్రెండ్స్ ఆవిష్కరణలో 3డీ ప్రింటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఐటీఐ తిరుపతి ప్రొఫెసర్ డాక్టర్ మామిల్ల రవిశంకర్ తెలిపారు. పి.కొత్తకోటలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో '3డి ప్రింటింగ్, పోస్ట్ ప్రాసెసింగ్ టెక్నిక్స్' పై ఆరు రోజుల కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు.

వ్యక్తి అదృశ్యం

కార్వేటినగరం: మండలంలోని కేఎంపురానికి చెందిన లోకనాథం అదృశ్యమైనట్లు భార్య హరిణి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు. ఈ నెల 7న కార్వేటినగరానికి తనను తీసుకువచ్చి అక్కడ విడిచిపెట్టి వెళ్లారని.. రెండు రోజులైనా రాకపోవడంతో తిరుచానూరులో వెతికామన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వరకట్న వేధింపులపై కేసు

కార్వేటినగరం : కార్వేటినగరం వడ్డిండ్లుకు చెందిన యామిని.. భర్త, అత్తమామ వరకట్న వేధింపులకు పాల్పడుతున్నట్లు సోమవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు. గ్రామానికి చెందిన యామినికి తిరుపతిలోని జీవకోనకు చెందిన గోవన్‌కుమార్‌తో రెండేళ్ల కిందట వివాహమైంది. కొంత కాలంగా అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నట్లు యామిని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మహిళపై దాడికి పాల్పడిన వారిపై..

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఇంటి స్థల విషయమై మహిళపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతప్ప సోమవారం తెలిపారు. మండలంలోని అమ్మపల్లికి చెందిన కవిత ఆదివారం తన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మిస్తుండగా అదే గ్రామానికి చెందిన నాగార్జున, శేఖర్ ఇంటి నిర్మాణాన్ని కూల్చి ఆమెపై దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

క్రేన్‌ని ఢీకొన్న టిప్పర్

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి-చెన్నై జాతీయ రహదారి తడుకుపేట వద్ద క్రేన్‌ను వెనుక నుంచి టిప్పర్ ఢీకొంది. ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. రోడ్డు పనుల్లో భాగంగా మూడు వాహనాలు పని చేస్తుండగా సమన్వయం లేక ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

అన్నదాన మండపానికి విరాళం

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి వెంకటసుబ్బన్న స్థానిక కార్వేటినగరం రోడ్డులోని శ్రీరామలింగేశ్వర ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నదాన మండపానికి సోమవారం రూ.50వేలు విరాళం అందజేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.

బెదిరింపులకు భయపడొద్దు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికారులు బెదిరింపులకు భయపడొద్దని.. ప్రజల కోసం బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. వ్యవసాయ శాఖ జేడీ మురళీకృష్ణ, మండల వ్యవసాయ శాఖాధికారులు సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ. . కొందరు పాత్రికేయులు ఉద్యోగులను బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఘటనలు తన దృష్టికి వచ్చాయన్నారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో పాత్రికేయులపై వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని చిత్తూరు ఆర్డీవోను ఆదేశించామన్నారు.





చక్కటి చిత్రాలు.. పతకాలకు సోపానం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పాఠశాలల్లో చదువుతో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారు. వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించడంతో పోటీల్లో పాల్గొంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలతో బహుమతులు సాధిస్తున్నారు. చిత్రలేఖనం, క్రీడా పోటీల్లో పాల్గొంటూ బహుమతులు సాధిస్తున్న నగరంలోని కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులపై కథనం.

కృషితో రాణిస్తున్న వరలక్ష్మి

స్థానిక కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వరలక్ష్మి తొమ్మిదో తరగతి చదువుతోంది. తల్లి గీత వస్త్ర దుకాణంలో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అమ్మ కష్టాలు చిన్నప్పటి నుంచి చూస్తున్న వరలక్ష్మి బాగా కష్టపడి చదువులో రాణిస్తూనే పాఠశాల స్థాయిలో జరిగే ప్రతి పోటీలోనూ పాల్గొంటూ బహుమతులు సాధిస్తోంది. ఇటీవల జరిగిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో చక్కటి చిత్రాలు వేసి బంగారు పతకం సాధించింది.

బంగారు నజియా

నగరంలోని కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నజియా ఆరో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు రహమద్, ఖాజా బాషా. చదువుతో మంచి మార్కులు సాధిస్తూనే.. చిత్రలేఖనం పోటీల్లో తనదైన ప్రతిభ చూపుతూ బహుమతులు సాధిస్తోంది. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో బంగారు పతకం సాధించింది.

పుస్తకాలతో కుస్తీ..

రాహుల్ నగరంలోని కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు పల్లవి, చిట్టిబాబు.

రాహుల్ చిన్నప్పటి నుంచి చదువుతో పాటు ఇతర పుస్తకాలు చదవడం అలవాటు. చిత్రలేఖనం పోటీలో కూడా చక్కటి ప్రతిభ చూపడంతో పలు బహుమతులు సాధించాడు. ఇటీవల బాలభవన్ ద్వారా మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించాడు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు వితరణ

సోమల, న్యూస్‌టుడే: స్థానిక కందూరు క్రాస్ రోడ్డులో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటు పనులు ముమ్మరం జరుగుతున్నాయి. విగ్రహ ఏర్పాటుకు సోమవారం మొగిలప్ప గారి రాధాకృష్ణయ్య దంపతులు రూ.లక్ష, శెట్టివారి అశోక్ రూ.15 వేలు, రాష్ట్ర ఐడీసీ మాజీ డైరెక్టర్ వై.సాంబయ్య, విశ్రాంత పీఈటీ వెంకట్రమణ రూ.10 వేలు చొప్పున విరాళాన్ని నిర్వాహకులు మునివెంకటప్ప, జ్యోతీశ్వరుడు, వెంకట్రమణలకు అందజేశారు.

నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న దాతలు

లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా విశ్వనాథ నాయుడు..

శాంతిపురం: ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా శాంతిపురం మండల తెదేపా మాజీ అధ్యక్షుడు బి.విశ్వనాథనాయుడు నియమితులయ్యారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని 81.ఉప్పరపల్లె పంచాయతీ ఎస్వీ ఇర్లపల్లెలో వీధిదీపాలు నిత్యం వెలుగుతున్నాయి. వీధిదీపాలు రాత్రి మాత్రమే వెలిగేటట్లు చొరవ తీసుకోవాలి.– స్థానికులు, ఎస్వీ ఇర్లపల్లె
సమాధానం: వీధి దీపాలకు మరమ్మతు చేస్తాం.
– జయశంకర్, ఇన్‌ఛార్జి కార్యదర్శి

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పల్లెవీధిలో కాలువలు పూడిపోయాయి.–మున్వర్, పలమనేరు
సమాధానం: సిబ్బందిని పంపి పనులు చేయిస్తాం.
– ఎన్వీరమణారెడ్డి, కమిషనర్

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని సూర్యానగర్, వినాయక నగర్‌లో వీధిదీపాలు మరమ్మతుకు గురయ్యాయి. – రామకృష్ణ, కొత్తఇండ్లు
సమాధానం: వీధిదీపాల మరమ్మతుకు చర్యలు తీసుకుంటాం.– మహేష్, డీఈఈ
సమస్య: పట్టణంలో చింతలవీధిలో నాలుగు రోజులుగా నీటి సరఫరా లేదు. – నాగరాజ, చింతలవీధి
సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.– రూపేష్, ఏఈ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణం ప్రకాశం రోడ్డులో మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – శ్రీనాథ్, కుప్పం
సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.– శ్రీనివాసరావు, కమిషనర్

సూరప్పవీధిలో శుభ్రత పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సూరప్పవీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో మేమున్నాం మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. అధికారులు ఈ మేరకు స్పందించారు.

వీధిదీపాలకు మీటల ఏర్పాటు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు మండలం భీమగానిపల్లె పంచాయతీ శ్రీ కృష్ణదేవరాయ కూడలి పరిసరాల్లో వీధిదీపాలకు మీటలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి తెలిపారు. ఈ నెల 8న 'మేమున్నాం మీకు తోడుగా'లో వచ్చిన సమస్యను సిబ్బంది పరిష్కరించారు.

కార్తిక దీపోత్సవ పత్రాలు ఆవిష్కరణ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఈటీవీ-ఈనాడు సంస్థల ఆధ్వర్యంలో జరిగే కార్తిక దీపోత్సవ పత్రాలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఇంట్లో ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, తెదేపా జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కొత్తగా ఏపీఐఐసీ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ప్రేమ్‌కుమార్‌ను ఎమ్మెల్యే గురజాల శాలువతో సత్కరించారు. నాయకులు సురేష్, హైకోర్టు న్యాయవాది త్రిమూర్తి, సురేష్ పాల్గొన్నారు.

కార్తిక దీపోత్సవ ప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్‌కుమార్

లాభాల బాటలో అతివలు

☛ పాడితో అభివృద్ధికి ప్రభుత్వం కృషి ☛ మహిళా పాడి రైతులకు సిరులు

పలమనేరు: నిర్మాణంలో ఉన్న భవనం

పలమనేరు, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లోని మహిళా పాడి రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా బల్కు మిల్కు కూలింగ్ కేంద్రాలను స్థాపిస్తోంది. పలమనేరు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం శ్రీజ మహిళా మిల్కు ప్రొడ్యూస్‌తో టైఅప్ చేసుకుని మహిళా పాడి రైతుల నుంచి పాలు సేకరిస్తున్నారు. గిట్టుబాటు ధర ఇస్తుండటంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేంద్రాలకు సొంత భవనాలను కూడా సమకూరుస్తోంది.

యూనిట్లకు నిత్యం వస్తున్న పాల వివరాలిలా (లీటర్లు, వేలల్లో)..

మండలం	యూనిట్లు	పాలు	సభ్యులు
పలమనేరు	1	3	7,686
గంగవరం	2	6	12,992
బైరెడ్డిపల్లె	1	5	13,699
వి.కోట	2	5	17,604
పెద్దపంజాణి	1	5	14,504

ప్రభుత్వం సిద్ధంగా ఉంది

మహిళా పాడి రైతులు సొంతంగా వ్యాపారాలు చేసుకోవడానికి అరకు కాఫీ వంటి ఏజెన్సీలను ప్రభుత్వం అందిస్తోంది. ఆక్వా యూనిట్లు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. **- మొగిలీశ్వరయ్య, ఏపీఎం, పలమనేరు**

సొంత భవనాల వివరాలిలా..

పెద్దపంజాణి	1
బైరెడ్డిపల్లె	1
వి.కోట	2
పలమనేరు	1
గంగవరం	2

శివాలయాల్లో కార్తిక వైభవం

న్యూస్‌టుడే బృందం: కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల్లోని శివాలయాలు నూతన శోభను సంతరించుకున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు. కేదారగౌరీదేవి వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుంగనూరు: ప్రత్యేకాలంకారంలో కాశీవిశ్వేశ్వరుడు

సోమల: అలంకరణలో స్వయంభేశ్వరస్వామి, బైరెడ్డిపల్లె: తీర్థం శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో కార్తిక దామోదర పూజలు

సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. కొలమడుగు, అబకలదొడ్డి, శివరామపురం, గుంజార్లపల్లె పంచాయతీల్లో సోమవారం జరిగిన తెదేపా సమన్వయ కమిటీల సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. కుప్పం సమగ్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడి కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్, మాజీ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, విశ్వనాథనాయుడు, జయరామిరెడ్డి, నాగరాజు, అనసూయ, రమేష్, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

గుడుపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికల్లో విజయ సాధనకు ఇప్పటినుంచే పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని కుప్పం నియోజకవర్గ తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధి బెగ్గిలిపల్లె, శెట్టిపల్లె; కంచిబందార్లపల్లె, పెద్దబదనవాడ పంచాయతీ కేంద్రాల్లో పార్టీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై పార్టీ నియోజకవర్గ బాధ్యులు పీఎస్ మునిరత్నం, మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు టి.ఎం.బాబు, తిరుపతి, మునిరాజు, బేటప్పనాయుడు, హేమాంబర గౌడ్ తదితరులు పలు సూచనలు చేశారు.

గుడుపల్లె: బెగ్గిలిపల్లె తెదేపా కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్

రామాపురం తండాను పంచాయతీ కేంద్రంగా ప్రకటించాలి

కుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండలం రామాపురం తండాను ప్రత్యేక గిరిజన పంచాయతీగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలని స్థానికులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేళ్ల కిందట స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు పంచాయతీల పునర్విభజనలో 89- పెద్దూరు పంచాయతీలో ఉన్న రామాపురం తండాను ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని స్థానికులు ప్రభుత్వానికి విన్నవించారు. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ... హైకోర్టును ఆశ్రయించారు.. రామాపురం తండాను ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని తీర్పు వెలువడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునేలా కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు.

'చలో దిల్లీ' విజయవంతం చేయండి

పుంగనూరు, న్యూస్‌టుడే: సీజేఐపై దాడి యత్నానికి నిరసనగా ఈ నెల 17న నిర్వహిస్తున్న చలో దిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి నరసింహులు కోరారు. సోమవారం స్థానికంగా జరిగిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహా ధర్నాలో పాల్గొని ఐక్యత చాటాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ, నరసింహులు, ప్రభాకర్, ఆనంద పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల ఆగమన వేడుకల్లో ఆయన మాట్లాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే తప్పకుండా విజయాలు సొంతం చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో సీఐ మురళీమోహన్, ప్రిన్సిపల్ వెంకటేశులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ డేగల ప్రభాకర్

పీఈఎస్ విద్యార్థుల ప్రతిభ.. కుప్పం: స్థానిక పీఈఎస్ విశ్వవిద్యాలయ ఎంబీబీఎస్ మొదటి ఏడాది పరీక్ష ఫలితాల్లో 95.33 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ హెచ్.ఆర్.క్రిష్ణారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్యాసంవత్సరంలో 150 మంది పరీక్షలు రాయగా.. 143 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

ఉర్దూ భాషను కాపాడాలి.. పుంగనూరు: ఉర్దూ భాషను ప్రభుత్వం కాపాడాలని ఎస్‌డీపీఐ నాయకులు యూసుఫ్ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దారు రామును కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు, ఆంగ్ల భాషలతో సమానంగా ఉర్దూను వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో సిద్ధిక్, ఆసిఫ్, ఎజాజ్, జమీర్‌లాల్, సద్దాం పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం.. పలమనేరు: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనలో గాయపడ్డ హేమ అనే మహిళకు జనసేన నాయకులు పూలచైతన్య రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈమెను జనసేన నాయకులు సోమవారం పరామర్శించారు.

కలప అక్రమ రవాణా

చెట్లు నరికి ట్రాక్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొక్కలు పెంచండి, చెట్లను కాపాడాలని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా వృక్ష సంపద అక్రమంగా కోతకు గురవుతోంది. సోమవారం వనమదిన్నె మార్గం నుంచి పలమనేరు వైపు ట్రాక్టర్‌లో చెట్లను నరికి తరలిస్తున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది. అటవీశాఖ అధికారుల వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

సూచిక.. ఎక్కడుంది మల్లిక?

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లెలో శ్రీబాటగంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు తీగలు అల్లుకుపోవడంతో కనుమరుగైంది. బైరెడ్డిపల్లె గ్రామాన్ని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బోర్డును పిచ్చిమొక్క తీగలు కప్పేయడంతో ఈ మార్గంలో కొత్తగా వచ్చే ప్రయాణికులకు ఇది ఏ ఊరో తెలియని పరిస్థితి నెలకొంది. తీగలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బైరెడ్డిపల్లె సూచికను తెలిపే బోర్డుకు అల్లుకున్న తీగలు

తెలుగు భాషాభివృద్ధికి బ్రౌన్ కృషి చిరస్మరణీయం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగు భాషాభివృద్ధికి సి.పి.బ్రౌన్ చేసిన కృషి చిరస్మరణీయమని వీసీ ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. స్థానిక ద్రవిడ విశ్వవిద్యాలయంలో సోమవారం సి.పి.బ్రౌన్ జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుభాష కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, ప్రసారాంగ విభాగం సంచాలకులు శ్రావణ్‌కుమార్, ఆచార్యులు కేశవమూర్తి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళామందిరంలో..: పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక కళామందిరంలో బ్రౌన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో బ్రౌన్ చిత్రపటానికి సభ్యులు నివాళులు అర్పించారు. తెలుగుభాషకు ఆయన చేసిన సేవలను గుర్తించాలని తులసీనాథం నాయుడు కోరారు.

గాయపడిన మహిళ మృతి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పాతపేట కెంచిన ఆనంద్ భార్య లక్ష్మి (38) ఈ నెల 4న రాత్రి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబీకులు బెంగళూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు పలమనేరు గ్రామీణ సీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ నాగరాజు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

సదుం, న్యూస్‌టుడే: సదుం నుంచి తాటిగుంటపాళ్యెం వెళ్లే మార్గం గుర్రంవానికుంట వద్ద గుర్తు తెలియని వ్యక్తి(35) మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెంది ఉంటారని సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సదుం ఎస్సై షేక్‌షావలి తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మర్రిమాకులపల్లిలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న రాజమ్మ మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును దుండగులు చోరీ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు నుంచి పీలేరుకు వెళ్లే మార్గంలో ఓ పెట్రోలు బంకు వద్ద ఉన్న టీడీ దుకాణంలోకి కారు దూసుకెళ్లిన ఘటన సోమవారం జరిగింది. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్తున్న ఐదుగురు అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తుల కారు అదుపుతప్పి దుకాణంలోకి దూసుకెళ్లారు. ఆ సమయంలో దుకాణంలో ఎవరూ లేకపోవడం, కారులోని భక్తులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

పంటలపై గజరాజుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలం కమ్మపల్లె పంచాయతీలోని పంటలపై ఆదివారం రాత్రి 16 ఏనుగులు బీభత్సం సృష్టించాయి. కమ్మపల్లె పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హైమావతి, తిమ్మారెడ్డి మామిడి, దేశిరెడ్డిగారిపల్లె రవీంద్రరెడ్డి, గరుడారెడ్డి, నారాయణరెడ్డి టేకు, మామిడి, కమ్మపల్లె సుధాకర్‌నాయుడు వరి, సత్య రాగిపంట, రమాదేవి అరటి చెట్లను ధ్వంసం చేశాయి.

వినాయక విగ్రహ ప్రతిష్ఠ

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక రంగాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట తెదేపా నాయకులు ఉన్నారు. ● తన ఉన్నత చదువు కోసం సాయం చేసిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి డాక్టర్ కె.యమున కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి తన కాన్వకేషన్ సర్టిఫికేట్‌ను ఆయన చేతులమీదుగా మరోమారు అందుకున్నారు.

స్వామికి మొక్కుకుంటున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

సాహిత్య పురస్కారం ప్రదానం

సన్మానం చేస్తున్న ఈస్తటిక్స్ సభ్యులు

పలమనేరు, న్యూస్‌టుడే: ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని కవి, రచయిత పలమనేరు బాలాజీ అందుకున్నారు. ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో బాలాజీ రచించిన 'లోపలేదో కదులుతున్నట్టు' కవితా సంపుటి రూ.40 వేల ప్రధాన పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ఈస్తటిక్స్ నిర్వాహకులు సన్మానించారు. సాహితీ వేత్తలు డాక్టర్ లంకా శివరామప్రసాద్, డాక్టర్ రవిమారత్, మువ్వా శ్రీనివాసరావు చేతులమీదుగా జ్ఞాపిక అందుకున్నారు.

ఘనంగా టిప్పుసుల్తాన్ జయంతి

పుంగనూరు, న్యూస్‌టుడే: ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలను పుంగనూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాలను ప్రదర్శించారు. ర్యాలీలో ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు చేశారు.

పుంగనూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న యువత

క్రమశిక్షణతో విద్య అందించండి

సోమల, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో నాణ్యమైన విద్య అందించాలని మదనపల్లె డీవైఈవో లోకేశ్వరరెడ్డి సూచించారు. పెద్ద ఉప్పరపల్లె, సోమల, కందూరు ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన సోమవారం ఎంఈవో శివరత్నమ్మతో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి అనంతరం రికార్డులు పరిశీలించి ప్రధానోపాధ్యాయులు వాసు, హేమసుధాకర్, లోకేశ్వరమ్మలకు పలు సూచనలు చేశారు.

కందూరులోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీవైఈవో లోకేశ్వరరెడ్డి

దశాబ్దాలుగా నివసిస్తున్నాం.. న్యాయం చేయండి

సోమల, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా పక్కాగృహాలు నిర్మించుకొని నివాసం ఉన్నామని, ఓ భూస్వామి ఈ స్థలం తనదంటున్నాడని, తమకు న్యాయం చేయాలని వల్లిగట్ల పంచాయతీ అగ్రహారం పల్లె దళితవాడవాసులు తహసీల్దార్ మధుసూదన్‌కు సోమవారం విన్నవించారు. రెండు రోజుల్లో సర్వేచేసి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

మురుగు నిల్వలు.. తప్పని అవస్థలు..!

శాంతిపురం మండలం కోనేరుకుప్పం పంచాయతీ కర్ణాటక సరిహద్దు గ్రామం కోలాలతిమ్మనపల్లెలోని ప్రధాన వీధిలో మురుగు నిల్వల వల్ల గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఇళ్లలోని మురుగుతో పాటు కుళాయిల లీకేజీ నీళ్లు సీసీ రోడ్డుపై నిల్వ ఉంటంతో దుర్వాసన, దోమల బాధ తప్పడం లేదని వాపోతున్నారు. మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతామని సర్పంచి రామక్రిష్టారెడ్డి తెలిపారు.
- న్యూస్‌టుడే, శాంతిపురం

గొయ్యి.. అపసవ్య మార్గం తప్పదోయి

చెన్నై-ముంబయి జాతీయ రహదారిలో పుంగనూరు నుంచి పలమనేరు వరకు పడిన అనేక గోతులు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల రెండు ఘోర ప్రమాదాలు జరిగినా... అధికారుల్లో చలనం లేదు. పుంగనూరు సమీపంలోని బండ్లపల్లె టోల్‌ప్లాజా నిర్వాహకులు రోడ్డు మరమ్మతుల గురించి పట్టించుకోవడం లేదు. నడిరోడ్డుపై పడిన గుంతలను తప్పించేందుకు వాహనచోదకులు అపసవ్య దిశలో వెళ్తున్నారు. ఎదురుగా వాహనాల వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహిస్తేనే ఒళ్లు గగుర్పాటుకు గురవుతోంది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

వంతెన.. నిత్యం యాతన

పట్టణ నడిబొడ్డున సాగే కౌండిన్య కాలువపై దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ముంబయి-చెన్నై జాతీయ రహదారిపై నిర్మించిన ఈ వంతెన పక్కన రోడ్డు కోతకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పెనుప్రమాదం జరగక ముందే వంతెనకు మరమ్మతులు చేపట్టి.. కోతలను పూడ్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.**- న్యూస్‌టుడే, పుంగనూరు**

జాగ్రత్తలు తీసుకుంటే సురక్షిత ప్రసవం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఆరోగ్యం విషయంలో గర్భిణులు జాగ్రత్తలు పాటిస్తే సురక్షిత ప్రసవం సాధ్యమని బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారిణి శాలిని అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకుంటే రక్తహీనత సమస్యను ముందుగానే గుర్తించి తగిన పోషకాహారం తీసుకోవడం, మందుల వాడకంతో మాతాశిశు మరణాలు నివారించవచ్చని చెప్పారు. తల్లిపాల ఆవశ్యకత, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలను వివరించారు. మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది గర్భిణులకు భోజనం, గుడ్లు, పండ్లు, ఖర్జూరం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈ సావిత్రి, సంస్థ నిర్వాహకురాలు శాంతమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి శాలిని

(c) eenadu

ప్రతి పుట జ్ఞాపకాల పుట్ట



నేటితరం పాత వస్తువులను ఇంట్లో ఉంచుకోవడానికి ఇష్టపడటం లేదు. పి.గన్నవరం మండలం ముంగండకు చెందిన 78 ఏళ్ల మంత్రవాది సూర్యనారాయణమూర్తి అలా కాదు. జ్ఞాపకాలు పదిలపర్చడం అంటే మహాఇష్టం. 1971లో బీఎస్సీ పూర్తి చేసిన ఆయన వ్యవసాయం చేస్తున్నారు. 1978 నుంచి ఈ ఏడాది వరకు డైరీలు పదిలంగా ఉంచారు. ఆదాయ, వ్యయ వివరాలను అందులో రాస్తుంటారు. 1982లో కొనుగోలు చేసిన టేపు రికార్డర్, ప్రముఖ గాయకులు(హిందీ, తెలుగు) ఆలపించిన సినీ గీతాలకు సంబంధించి సుమారు 300 పైబడి కేసెట్లు ఉన్నాయి. బాపు, రమణల రచనలు అంటే ప్రీతి. వారికి చెందిన అనేక పుస్తకాలు భద్రపరిచారు. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

అమృత హంగులు.. రంగుల వెలుగులు

తుని రైల్వేస్టేషన్ ప్రాంగణం ఆకర్షణీయంగా మారింది. 'అమృత్ భారత్' పథకంలో ఎంపిక కావడంతో రూపురేఖలు మారాయి. తొలి విడత సుమారు రూ.19.13 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. స్టేషన్ ముఖద్వారాన్ని రంగుల దీపాలతో అలంకరించారు. రాత్రిపూట నిర్మాణాలు, ఆవరణ కాంతులీనుతూ సుందరంగా దర్శనమిస్తున్నాయి. - న్యూస్‌టుడే, తుని

రూ.82.66 కోట్లు వదిలేశారు..!

పదేళ్లకు పైబడి లావాదేవీలు జరపని ఖాతాల్లో సొమ్ము ఇది

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

జిల్లాలో పదేళ్లకు పైబడి బ్యాంకుల్లో లావాదేవీలు జరగని ఖాతాల్లో మూలుగుతున్న సొమ్ములను సదరు వ్యక్తులు, నామినీలు తిరిగి పొందడానికి భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) అవకాశం కల్పించింది. దీని కోసం 'మీ డబ్బు-మీ హక్కు' పేరుతో అవగాహన కల్పిస్తోంది. జిల్లాలో ఇలాంటి ఖాతాల్లో రూ.82.66 కోట్లు ఉందని చెబుతున్నారు.

నగదు వివరాలు (రూ.కోట్లలో)

వివరం	ఖాతాలు	నగదు
వ్యక్తిగత	4,58,644	66.27
పరిశ్రమలు	6,984	12.26
ప్రభుత్వ	5,062	04.13
మొత్తం	4,70,690	82.66

కారణం ఏదైనా..

చాలా ఖాతాలు బ్యాంకుల్లో లావాదేవీలు జరగకుండా ఉండిపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. ఖాతాదారులు మృతి చెందడం, ఖాతా తెరిచినప్పుడు నామినీ పేర్లు నమోదు కాకపోవడం.. ఇతర వివరాల్లో లోపాలు, చిరునామాల మార్పు వంటి కారణాలతో నిల్వలు ఉండిపోతున్నాయి.

ధ్రువపత్రాలు చూపిస్తే..

బ్యాంకు ఖాతాల్లో ఉండిపోయిన డబ్బులను సదరు ఖాతాదారులు, నామినీలు సరైన ధ్రువపత్రాలు సమర్పించి పొందవచ్చు. ఖాతాదారులు మరణిస్తే.. మరణ ధ్రువపత్రం, కుటుంబ సభ్యుల అంగీకార పత్రాలు వంటివి తీసుకెళ్లి నామినీగా ఉన్నవారు సొమ్ము తీసుకోవచ్చు. ఖాతాదారు ఉంటే తమకు సంబంధించిన పత్రాలు తీసుకెళ్లి ఈకేవైసీ చేయించుకోవడం ద్వారా ఖాతాలు పునరుద్ధరణ చేసుకుని డబ్బులు తీసుకోవాలి. సరైన పత్రాలు తీసుకెళ్లి నగదు తీసుకోవచ్చని లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవవర్మ తెలిపారు.

నంబరు 1 మోసం

● వందల ఆస్తులకు ఒకే నంబరు నమోదు ● పంచాయతీ సిబ్బంది తీరిది

-న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

గృహ, దుకాణాల యజమానులు స్మార్ట్‌ఫోన్ల నుంచి ఆస్తిపన్ను చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిని పకడ్బందీగా అమలు చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఒకరి ఆస్తులకు మరొకరి ఫోన్ నంబర్లు జోడించారు. 385 పంచాయతీల్లో 3,57,201 అసెస్‌మెంట్లు ఉండగా వాటిలో 50వేలకు పైగా ఆస్తులకు తప్పుడు చరవాణి నంబర్లు మ్యాపింగ్ చేయడం గమనార్హం.

జిల్లాలో ఇంటి పన్నుల వివరాలు
మండలాలు: 22
పంచాయతీలు: 385
అసెస్‌మెంట్లు: 3,57,201

● కె.గంగవరం మండలం కూళ్ల పంచాయతీలో 380కు పైగా ఇంటిపన్ను అసెస్‌మెంట్లకు సంబంధించి ఒకే చరవాణి నంబరు నమోదు చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎం.సత్యనారాయణమూర్తిని సస్పెండ్ చేశారు.

● రామచంద్రపురం మండలం వెలంపాలెం పంచాయతీ పరిధిలోని ఓ చరవాణి నంబరుపై 345 అసెస్‌మెంట్లు ఉన్నాయి.

● రాయవరం మండలం పసలపూడి పంచాయతీలో 328 అసెస్‌మెంట్లకు, రావులపాలెం మండలంలో 336కు, కె.గంగవరం మండలం కోటిపల్లిలో 300 నివాసాలకు సిబ్బంది ఆన్‌లైన్‌లో ఒకే నంబరు ఇచ్చేశారు.

ఉన్నతాధికారుల పరిశీలనతో..

పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన అల్లవరంలో ఆస్తుల వివరాల నమోదు

స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఆస్తుల వివరాల నమోదులో కార్యదర్శుల నిర్లక్ష్యం బహిర్గతమైంది. రాష్ట్రస్థాయి అధికారులు ఈ విషయాన్ని గుర్తించి ఆరా తీయడంతో గుట్టు రట్టయింది. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు సైతం గుర్తించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో ఒక కార్యదర్శిపై వేటు పడగా, మరో నలుగురికి తాఖీదులు అందినట్లు సమాచారం.

నిర్లక్ష్యమా.. మోసమా..

పంచాయతీల్లోని ఆస్తులకు కార్యదర్శులు తప్పుడు చరవాణి నంబర్లు నమోదు చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పన్నుల వివరాలు యజమానులకు తెలియకుండా ఉండాలని మోసపూరితంగా కొంత మంది ఇలా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పన్నుల వసూలు చేసే సమయంలో ఆస్తులకు సంబంధించిన చరవాణి నంబర్లు వారి వద్ద ఉంటాయి. అయినా తప్పుగా నమోదు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇవీ ఉపయోగాలు..

ఆస్తులకు సంబంధించి యజమానుల సెల్ నంబరు, ఆధార్ జోడిస్తే చెల్లించాల్సిన పన్నుల సమాచారం యజమానికి చేరుతుంది. ఎంత మొత్తం, ఎప్పటిలోగా చెల్లించాలనే వివరాలు అందులో ఉంటాయి. పన్ను నేరుగా దీనిలో నుంచి చెల్లించే వెసులుబాటు ఉంటుంది. ఈ ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలు జరిగితే నేరుగా యజమానికి సంక్షిప్త సందేశం అందుతుంది. పన్నులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానం తీసుకువచ్చింది. క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, ఉన్నతాధికారులు అలసత్వం వల్ల లక్ష్యం నీరుగారుతోంది.

నంబర్లు సరిచేస్తున్నాం

జిల్లాలోని కొన్ని ఇంటిపన్ను అసెస్‌మెంట్లకు ఒకే చరవాణి నంబరు నమోదైనట్లు ఉన్నతాధికారుల నుంచి నివేదిక వచ్చింది. వాటిని చాలా వరకు కార్యదర్శులు సరిచేశారు. మిగిలిన వాటిని ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. -శాంత లక్ష్మి, డీపీవో

చీరమేను గారె.. చూస్తే నోరూరె..!

న్యూస్‌టుడే, యానాం

మన ప్రత్యేకం

గారెలు
వేపుడు

పుస్తెలు అమ్ముకునైనా పులస కూర తినాలన్నది కోస్తా జిల్లాల్లో ఓ నానుడి. కొన్నాళ్లుగా చీరమేను రుచులను ఆస్వాదించేవారు సైతం పెరుగుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది చీరమేను గౌతమి గోదావరి నది, సాగర సంగమ ప్రాంతాల్లో భారీగా లభించింది. ధర ఎక్కువైనా వెనుకాడకుండా చాలా మంది కొనుగోలు చేశారు. సీజన్‌లో లీటరు/సేరు వెయ్యి అంతకంటే ఎక్కువకు విక్రయించారు. ఫ్రిజ్‌లలో నిల్వ చేసుకుని మరీ ప్రత్యేక వంటకాలు చేసుకుని లొట్టలేసుకుంటూ తింటున్నారు. కమ్మగా కరకరలాడుతూ రుచిగా ఉండే ఈ గారెలు, వేపుడు తినేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. వీటిలో చింతకాయలు వేసుకుని కూర వండుతున్నారు. పుల్లపుల్లగా ఎంతో రుచిగా ఉంటుంది.

వండేది ఇలా..

నానబెట్టిన సెనగపప్పు రుబ్బిన తర్వాత పచ్చిమిర్చి అల్లం వెల్లుల్లి పేస్టు, జీలకర్ర, కరివేపాకు, ఉప్పు, కారం కలిపి సిద్ధం చేసుకోవాలి. అందులో చీరమేను వేసి నూనెలో దోరగా గారెలు వేసుకుని వేడివేడిగా తింటే ఆ రుచే వేరని వీటిని ఇష్టపడేవారు చెబుతున్నారు.

పారిశ్రామిక వాడకు శ్రీకారం

ఉప్పలగుప్తంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు వర్చువల్‌గా నేడు సీఎం శంకుస్థాపన

ఉప్పలగుప్తం, అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం మండలంలో పారిశ్రామిక వాడ(ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్)కు మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం నుంచి ఉన్నతాధికారులు ఆగమేఘాల మీద ఏర్పాట్లు చేశారు. ఉప్పలగుప్తం పరిధి గోడివారిపేటలో గత ప్రభుత్వం జగనన్న లేఅవుట్ కోసం ఆరు ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటం, రోడ్డు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు ఆ భూమిని తీసుకునేందుకు ఇష్టపడలేదు. అప్పటి నుంచి నిరుపయోగంగా ఉంది. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆ భూమిని కేటాయిస్తూ ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

కేటాయించిన స్థలం ఇదే

ఏ పరిశ్రమలు వస్తాయంటే..

గ్రామంలో 6.50 ఎకరాల విస్తీర్ణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ సముదాయం నిర్మించనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. ఆ ప్రాంతంలో కొబ్బరి, కోకో, మత్స్య సంపదకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వీటివల్ల ప్రజలు సుస్థిర జీవనోపాధి పొందేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు.

చురుగ్గా ఏర్పాట్లు..

అధికారులు వాహనాలతో స్థలానికి చేరుకోవడానికి జేసీబీలతో రహదారిని సరిచేస్తున్నారు. రాత్రికి భూమి పూజ జరిగే ప్రదేశంలో విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆర్డీవో కె.మాధవి పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. మంగళవారం జరిగే భూమి పూజకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కలెక్టరు ఆర్.మహేష్‌కుమార్ తదితరులు హాజరవుతారని అధికారులు తెలిపారు.

కొండెక్కకుండానే సత్యదేవుని ప్రసాదం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని గోధుమ నూక ప్రసాదం ప్రత్యేకం. ఇది ఆలయానికి వచ్చే భక్తులకే కాదు దూర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లే భక్తులకు కూడా జాతీయ రహదారిపై నమూనాలయాల్లో అందుబాటులో ఉంటుంది. 150 గ్రాముల పరిమాణంతో ఉన్న ప్రసాదం ప్యాకెట్ ధర రూ.20. ఏటా సుమారు 1.80 కోట్ల ప్యాకెట్లు విక్రయిస్తారు. రత్నగిరిపై ప్రసాదం కౌంటర్లలోనే కాకుండా కొండ దిగువన కూడా విక్రయిస్తారు. మెట్ల మార్గం తొలిపావంచాల వద్ద ప్రత్యేక కౌంటర్ ఉంది. హైవేపై విశాఖ- రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం - విశాఖ మార్గాల్లో సత్యదేవుని నమూనాలయాలు ఉన్నాయి. ఇక్కడా ప్రసాదం ప్యాకెట్లు విక్రయిస్తుంటారు. కొండపై రోజూ సరాసరి 30 వేల ప్యాకెట్లు, కొండ దిగువన ఉన్న కౌంటర్లలో 20 వేల ప్యాకెట్లు విక్రయిస్తారు. కార్లు, బస్సులు, ఇతర వాహనాల్లో వెళ్లే భక్తులు ఇక్కడ ఆగి ప్రసాదం కొనుగోలు చేసి వెళ్తుంటారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్ట తీవ్రతను పరిశీలించేందుకు జిల్లాలో కేంద్ర బృందం సభ్యులు మంగళవారం పర్యటించనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ బృందం కొత్తపేట నియోజకవర్గంలో పర్యటిస్తుందన్నారు. అధికారులు అక్కడి పంట నష్ట తీవ్రతకు సంబంధించిన ఫొటోలతో ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు తమ శాఖల పరిధిలో మొంథా నష్టాన్ని కేంద్ర బృంద సభ్యులకు వివరించాలన్నారు. డీఆర్వో కె.మాధవి, ఆర్డీవో శ్రీకర్, అధికారులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కలకలం

పదేళ్ల చిన్నారిని పాఠశాల నుంచి తీసుకెళ్లిన యువకుడు

నిషిత

నిందితుడు మధు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలో ఓ విద్యార్థిని అపహరణకు గురైంది. పట్టణానికి చెందిన కముజు రమణ కుమార్తె నిషిత(10) స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. ఆమెకు మేనమామ వరసయ్యే యువకుడు మట్టపర్తి మీరా సత్యమూర్తి(మధు) సోమవారం సాయంత్రం పాఠశాలకు వెళ్లాడు. ఇంటికి తీసుకు వెళ్తానని నిషితను ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని వెళ్లిపోయాడు. కుమార్తె ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆరా తీయగా మధు తీసుకువెళ్లిన విషయం చెప్పారు. వెంటనే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడు సోమవారం రాత్రి 8 గంటల తర్వాత కాకినాడ చేరుకుని బస్టాండ్ సమీపంలోని ఓ సెల్ షాపునకు వెళ్లాడు. అక్కడి నుంచి బాలిక తండ్రికి వాట్సాప్‌లో సందేశం పంపించి.. మీ కుమార్తె కావాలంటే అర్జెంటుగా తనకు రూ.7వేలు పంపాలని క్యూఆర్ కోడ్ ఫొటో పంపించాడు. రమణ ఆ నగదు వేసిన వెంటనే నిందితుడు కొత్త చరవాణి కొనుగోలు చేశాడు. ఆ సమయంలో బాలిక గట్టిగా ఏడవడంతో రెండు చరవాణులు అక్కడే విడిచిపెట్టి హడావుడిగా బాలికను తీసుకుని పరారయ్యాడు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు. నిందితుడిపై గతంలో పలు నేరారోపణలు ఉన్నాయి. అతడు హీరోహోండా ఐ స్మార్ట్ ఏపీ 05ఈబీ0653 నంబరు వాహనంపై పాపను తీసుకువెళ్లినట్లు గుర్తించారు.

పీత.. ధర మోత

తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలేనికి చెందిన సంగాడి కామేశ్వరరావు సోమవారం సముద్రంలో రెండు కేజీల పసుపు రంగు పీత చిక్కింది. దీనిని ఓ వ్యక్తి రూ.4వేలకు కొనుగోలు చేశాడు. -న్యూస్‌టుడే, తాళ్లరేవు

కొబ్బరి తోటలకు ఊపిరి

నిధుల మంజూరుకు ప్రతిపాదనలు

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి రామానాయుడు

ఈనాడు, అమలాపురం: జిల్లాలో వేలాది ఎకరాల కొబ్బరి తోటలు నాశనమవ్వడానికి ప్రధాన కారణమైన మలికిపురం మండలం శంకరగుప్తం డ్రెయిన్ సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రూ.21 కోట్ల మంజూరుకు ఆర్థిక శాఖకు దస్త్రాన్ని పంపినట్లు జలవనరులశాఖ మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే ఆ ప్రాంతంలో పర్యటించి సమస్య తెలుసుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, గోదావరి డెల్టా సీఈ, ఇతర అధికారులతో అమరావతిలో సోమవారం సమీక్షించారు. మంత్రి ఆదేశాల మేరకు క్షేత్ర పర్యటన చేసిన నిపుణుల బృందం డ్రెయిన్ స్థితిగతులు, ముంపునకు కారణాలు, పరిష్కార మార్గాలు వివరించారు. సముద్ర జలాల కారణంగా కేశవదాసుపాలెం, శంకరగుప్తం, పడమటిపాలెం, కేశనపల్లి, తూర్పుపాలెం, గొల్లపాలెం, కరవాక గ్రామాల్లో సమస్య తలెత్తుతోందన్నారు.

అంతటా అప్రమత్తం

దేశ రాజధాని దిల్లీ ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ దళాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. నగరంలో వివిధ ప్రాంతాల్లో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

అమెరికా రోడ్డు ప్రమాద కేసులో.. నిందితుడికి 65 ఏళ్ల జైలు

మాజీ ఎమ్మెల్యే పొన్నాడ చిన్నాన్న కుటుంబ సభ్యుల మృతి ఘటనపై అక్కడి కోర్టు తీర్పు

అమలాపురం పట్టణం: అమెరికాలోని టెక్సాస్‌లో 2023 డిసెంబరు 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ చిన్నాన్న పొన్నాడ నాగేశ్వరరావుతో పాటు అయిదుగురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. టింబర్ వ్యాపారి పొన్నాడ నాగేశ్వరరావు (68), భార్య సీతామహాలక్ష్మి (65), వారి కుమార్తె పోతాబత్తుల నవీన గంగ(38), మనవలు కృతిక్ (11), నిషిద(9) దుర్మరణం చెందారు. అల్లుడు పోతాబత్తుల లోకేష్ (44) తీవ్రంగా గాయపడ్డారు. టెక్సాస్ నుంచి డల్లాస్ వెళ్తుండగా రెండు కార్లు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనకు బాధ్యుడైన టెక్సాస్‌కు చెందిన యువకుడు లూక్ గెరట్స్‌కు అక్కడి కోర్టు 65 ఏళ్ల జైలుశిక్ష విధించినట్లు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి.

నిషిధ, కృతిక్, నవీన గంగలతో నాగేశ్వరరావు, సీతామహాలక్ష్మి (పాతచిత్రం)

శ్రద్ధాంజలి

జననం: 05.04.1949
మరణం: 10.11.2025
కీ॥శే॥ శ్రీ చెరుకూరి రామారావు గారు
ఛైర్మన్, చెరుకూరి గ్రూప్
చెరుకూరి గ్రూపు ఫౌండర్ & ఛైర్మన్ శ్రీ చెరుకూరి రామారావు
తేదీ: 10-11-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ భువి నుండి దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
మీరు చేసిన సమాజ సేవ, మీ మంచితనం, పని పట్ల మీ అంకితభావం మాకు మార్గదర్శకం..
బరువెక్కిన హృదయాలతో... మీ కుటుంబ సభ్యులు, చెరుకూరి గ్రూపు

ప్రభువునందు మృతినొందిన మృతులు ధన్యులు. ప్రకటన 14 : 13
✝ పరలోక పిలుపు ✝

మంచితనానికి మారుపేరుగా నిలిచి, ఉద్యోగ బాధ్యతలు నిజాయితీగా నిర్వహించి, అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. ప్రభువు సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ ప్రభువును ప్రార్థిస్తూ..
శ్రీ కొల్లాబత్తుల వెంకటరత్నం గారు
Retd. RSI 3rd APSP, Kakinada
జననం: 08-03-1938 మరణం: 04-11-2025
భార్య: సరోజిని (లేటు)
కుమారుడు : కొల్లాబత్తుల విజయ్‌కుమార్, SI 3 Town L & O PS, Kakinada
కోడలు : కొల్లాబత్తుల రజిని
మనుమలు : కొల్లాబత్తుల అజయ్‌కుమార్ - దివ్య
కొల్లాబత్తుల ప్రేమ్‌కుమార్ - Dr. శృతి
మనుమరాలు : కొల్లాబత్తుల ప్రిషిత
మునిమనుమడు : కొల్లాబత్తుల అద్విక్
జ్ఞాపకార్థ కూటమి: ది.12-11-2025 బుధవారం, కాకినాడ రాయుడుపాలెం D.No.1-501, మా స్వగృహమునందు జరుగును. సెల్: 82472 37102, 99598 51494

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ మెట్ల రమణబాబు గారు
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి
మాకు అత్యంత ఆప్తులు, మా ఆత్మీయ శ్రేయోభిలాషి, MRM PACS అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గారి జన్మదినోత్సవ శుభాకాంక్షలు. మీరు మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...

రేపు పి.గన్నవరంలో తెదేపా కార్యాలయం ప్రారంభం

• హాజరుకానున్న మంత్రులు అచ్చెన్న, సుభాష్, ఎంపీ హరీష్

పి.గన్నవరం: నియోజకవర్గ స్థాయి తెదేపా కార్యాలయం ఈ నెల 12న పి.గన్నవరంలో ప్రారంభమవుతుందని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మోకా ఆనందసాగర్, మరో కోఆర్డినేటర్ దాసరి వీరవెంకటసత్యనారాయణ వెల్లడించారు. పి.గన్నవరంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు కె.అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, బీసీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి హాజరవుతారన్నారు. రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, అంబాజీపేట ఎ.ఎం.సి. ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అతివకు ఆర్థిక భరోసా

– న్యూస్‌టుడే, మామిడికుదురు

అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రమణ

స్వయం సహాయక సంఘాల్లో వ్యవసాయ భూములు ఉన్న సభ్యులు బహుముఖ ప్రయోజనాలు పొందేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వివిధ పంటల సాగులో నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు నిర్ణయించింది. వారి అవసరాల మేరకు ఆర్థిక భరోసా కల్పించి సమష్టిగా లబ్ధి చేకూర్చేలా చిన్న, సన్నకారు రైతులకు ప్రోత్సాహాన్నిస్తోంది. వీటిని మహిళలు అందిపుచ్చుకుంటూ పురోగమిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో..
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,780 మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. వీరికి గాను రూ. 2.77 కోట్ల మేర రివాల్వింగ్ నిధులు సమకూర్చారు.

మండలానికి వంద చొప్పున..

సొంతంగా లేదా కౌలు చేస్తున్న 18 నుంచి 58 ఏళ్ల లోపు వయసున్న మహిళలు 15 నుంచి 20 మంది వరకు రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్‌పీజీ)గా ఏర్పాటు చేశారు. సుమారు 35 సంఘాలకు ఒకటి చొప్పున రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి మండలానికి వంద చొప్పున ఎఫ్‌పీజీలను సిద్ధం చేసి వారికి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రివాల్వింగ్ ఫండ్ అందజేస్తున్నారు. లక్ష్యాల మేరకు సంఘాల ఏర్పాటుకు చురుగ్గా కార్యాచరణ చేస్తున్నట్లు కోనసీమ జిల్లా డీఆర్‌డీఏ డీపీఎం ఎన్. ఆదియ్య తెలిపారు.

ఒనగూరే ప్రయోజనాలివీ..

● రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని మహిళలు ఉత్తమ వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ విలువ పెంచుకుని ఆదాయాన్ని వృద్ధి చేసుకుంటారు. ● క్రమబద్ధమైన పొదుపు పాటించడం సహా అన్ని విషయాల్లోనూ సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు. ● ప్రకృతి వ్యవసాయ విధానాలు, వర్మీకంపోస్టు యూనిట్ల ఏర్పాటు, ఉత్పత్తుల నాణ్యత, గ్రేడింగ్, నిల్వ చేసుకోవడం ద్వారా ఆశించిన ప్రయోజనాలు పొందుతారు. ● సంఘాలకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ అండగా ఉంటుంది. వారికి అవసరమైన సేవలు, సౌకర్యాలు కల్పిస్తాయి. సమస్యలను గుర్తించి సాంకేతిక పరిజ్ఞానంతో వాటికి పరిష్కారాలను సూచిస్తాయి. మార్కెట్ తాజా సమాచారం, ఆర్థిక వనరుల కల్పన, ఉత్పత్తుల విలువ పెంచేందుకు కావాల్సిన వసతులను సమకూరుస్తాయి.

విరిగిపోయిన లాక్ ఛాంబర్ తలుపు

కీలక వ్యవస్థపై అంతులేని నిర్లక్ష్యం

• ఒరిగిపోయిన లాకు ఛాంబర్ తలుపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాగునీటి వ్యవస్థ ఇంకా గాడిన పడలేదు. ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. కట్టడాలు ఒక్కొక్కటిగా కూలుతున్నా యంత్రాంగంలో చలనం లేదు. కోనసీమలోని 68 వేల ఎకరాలకు సాగునీరందించే ముక్తేశ్వరం కాలువకు సంబంధించి బ్యాంక్ కెనాల్ లాకులు కూలే స్థితికి చేరాయి. శిథిలస్థితికి చేరిన లాక్ ఛాంబర్ తలుపు ఒకటి సోమవారం విరిగి ఒరిగిపోయింది. నీరు నియంత్రించేందుకు అవకాశం లేకపోవడంతో నేరుగా కాలువలోకి వెళ్లిపోతోంది. బ్రిటిష్ హయాంలో 1888లో నిర్మించిన లొల్ల లాకుల వద్ద దాన్ని పునర్నిర్మించాలని గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ. 57.78 కోట్లతో ప్రతిపాదనలు పంపినా అతీగతీ లేదు. అంచనాలు పెరిగిన నేపథ్యంలో రూ. 77.40 కోట్లు అవసరమని ఏప్రిల్‌లో జలవనరుల శాఖ అధికారులు కూటమి ప్రభుత్వానికి నివేదించారు. ఒరిగిపోయిన లాక్ ఛాంబర్ తలుపులకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని, వ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని మండల ఇరిగేషన్ ఏఈ వెన్నా సాయిమాధవ ప్రసన్న వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

జీవన ప్రమాణ ధ్రువపత్రం పొందొచ్చు ఇలా..

మీ కోసం

న్యూస్‌టుడే, ఆత్రేయపురం: ఇండియా పోస్ట్ పేమెంటు బ్యాంకు ద్వారా జీవన ధ్రువపత్రాన్ని పింఛనుదారులు వారివారి సంస్థలకు ఆన్‌లైన్‌లో అందించేలా భారతీయ తపాలా శాఖ ఏర్పాట్లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన వారంతా తమ పింఛన్లను పునరుద్ధరించుకునేందుకు ఆయా సంస్థల కార్యాలయాల్లో ఏటా నవంబరులో జీవన ధ్రువపత్రం (లైఫ్ సర్టిఫికెట్) ఇవ్వాల్సి ఉంటుంది. వృద్ధులైన కుటుంబ పింఛనుదారులు ఆయా కార్యాలయాలకు వెళ్లి ఈ పత్రం సమర్పించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తపాలాశాఖ తన అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరు అనుసంధానంతో లైఫ్ సర్టిఫికెట్ అందిస్తోంది.

ఎలా చేయాలంటే..: గూగుల్ ప్లేస్టోర్ నుంచి పోస్ట్ ఇన్ఫో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లో చిరునామా, పేరు, పిన్‌కోడ్, ఫోన్ నంబరు నమోదు చేసి సంబంధిత సంస్థకు పంపాలి. పోస్ట్ ఓటీపీ ద్వారా నిర్ధారించుకున్నాక వారు సంబంధిత తపాలా కార్యాలయానికి పంపుతారు. అనంతరం సమీప తపాలా కార్యాలయానికి చెందిన ఉద్యోగి వారి ఇంటికి వచ్చి మొబైల్ ద్వారా వేలిముద్రలు సేకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అందిస్తారు. బయోమెట్రిక్ విధానంలో ఆధార్‌తో అనుసంధానమై ఉండటంతో పింఛనుదారుల సంస్థ నుంచి సర్టిఫికెట్ అందినట్లు వారి ఫోన్‌కు సమాచారం వస్తుంది. ఇంటి వద్దనే సులభంగా, సురక్షితంగా ఈ సేవలు పొందే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తపాలాశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇందుకు కేవలం నామమాత్ర రుసుము ఉంటుందన్నారు.

పంచాక్షరీ జపం.. పోటెత్తిన భక్తజనం

శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో సోమవారం పంచాక్షరీ జపం మార్మోగింది. తెల్లవారుజాము 4 గంటల నుంచే భక్తులు ఆలయానికి చేరుకోవడంతో కార్తిక రద్దీ కనిపించింది. సప్తగోదావరిలో స్నానాలాచరించి దీపాలు వదిలారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రద్దీ కొనసాగింది. పలువురు సప్తగోదావరి నుంచి 111 బిందెలతో నీళ్లు తెచ్చి శంకర నారాయణుడికి అభిషేకం చేశారు. దాన్యం కమీషన్, ఫైనాన్స్ వ్యాపారుల సౌజన్యంతో సుమారు పది వేల మందికి అన్నప్రసాదాలు అందించారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

మహిళ సమస్య వింటున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీకి గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 230 మంది తమ సమస్యలపై అర్జీలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా భూలక్ష్మి

పి.గన్నవరం: పి.గన్నవరం మాజీ ఎంపీపీ, ముంగండ-2 ఎంపీటీసీ సభ్యురాలు అంబటి భూలక్ష్మి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2021 పరిషత్ ఎన్నికల్లో తెదేపా, జనసేన మద్దతు కుదిరిన ఒప్పందం మేరకు 2021-23 మధ్య మొదటి రెండు సంవత్సరాలు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఒప్పందం మేరకు రాజీనామా చేశారు. ప్రస్తుతం ఎంపీటీసీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆమె భర్త కోటేశ్వరరావు ముంగండ సహకార సంఘం ఛైర్మన్‌గా గతంలో పనిచేశారు.

రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా సుభానీ



మామిడికుదురు: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న షేక్ సుభానీ రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఉర్దూ అకాడమీ నుంచి సమాచారం వచ్చింది. తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగే కార్యక్రమంలో ఆయనను పురస్కారంతో సత్కరించనున్నారు. [illegible]

పంచాయతీరాజ్ ఇంజినీర్ల కార్యవర్గం ఎన్నిక

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ ఇంజినీర్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజినీర్స్ [illegible]

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

[illegible]	22,000
[illegible]	29,000
[illegible]	27,000
[illegible]	28,000
[illegible]	26,000
[illegible]	22,000-23,000
[illegible]	23,000-24,000
[illegible]	6,000
[illegible]	400

వెనామీ రొయ్యల ధర

[illegible]	106-00
[illegible]	133-00
[illegible]	193-00
[illegible]	219-00

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు
రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. AMLPMTF2111280006
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**
1) వేగిరౌతు రాజా రామ్‌మోహన్‌రాయ్, తండ్రి: నారాయణ రావు, శ్రీ సిరి వెన్నెల ఠిఫిజియేషన్స్ & హోమ్ నీడ్స్ బిజినెస్, డి.నెం.10-2-62, నల్లావారి వీధి, అమలాపురం : 533201, తూర్పు గోదావరి జిల్లా.
2) వేగిరౌతు బాలమణి, భర్త: రాజా రామ్‌మోహన్‌రాయ్, గృహిణి, డి.నెం.10-2-62, నల్లావారి వీధి, అమలాపురం : 533201, తూర్పు గోదావరి జిల్లా.
3) కూచిపూడి రవికుమార్, తండ్రి: రామారావు, రేస్ హోమ్ నీడ్స్ యజమాని, డి.నెం.4-65, పంచాయతీ స్ట్రీట్, బొమ్మూరు : 533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
వారు చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. AMLPMTF2111280006 క్రింద 17.06.2023 తేదీనాటికి రూ.55,42,325/- (అక్షరాల యాభై ఐదు లక్షల నలభై రెండు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.17.06.2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.
ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) తేది. 07 నవంబర్ 2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. AMLPMTF2111280006 క్రింద 17.06.2023 తేదీనాటికి రూ.55,42,325/- (అక్షరాల యాభై ఐదు లక్షల నలభై రెండు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
AMLPMTF2111280006 - అమలాపురం సబ్-రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 8529/2021 ద్వారా వేగిరౌతు రాజా రామ్‌మోహన్‌రాయ్ గారిచే తనఖావుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు
ఆస్తి యొక్క షెడ్యూలు
తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సబ్-జిల్లా, అమలాపురం మండలం, పేరూరు గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ డ్రై ల్యాండ్, సమీప డి.నెం.7-1, ఆర్.యస్. నెం.282/1A నందు మొత్తం య॥ 0.90 సెంట్లు విస్తీర్ణములో ఉత్తరదిశలో య॥ 0.80 సెంట్లు స్థలమును ఇంటి స్థలములుగా అభివృద్ధిపరచగా అందులో నార్తరన్ సైట్ ఈస్టరన్ పార్ట్ నందు య॥ 0.09 సెంట్లు విస్తీర్ణము కొలతల ప్రకారము 447.6 చ॥గ॥ లేదా 374.11 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** 26 అ॥ వెడల్పుగల రోడ్డు 85.0 అ॥; **దక్షిణం:** కాసిన రమేష్ యొక్క స్థలము 43.9 అ॥; **పడమర:** వి.సత్యవతికి అమ్మిన స్థలము 95.0 అ॥; **ఉత్తరం:** పంచాయతీ మెయిన్ రోడ్డు 45.9 అ॥.
ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి
తేది: 07-11-2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల ఉద్దేశిత అమ్మకము గురించి సమాచారము ఋణగ్రహీతలకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
[illegible]
Ref : Loan Ageement No.RAZOLTF2104010002
[illegible]
RAZOLTF2104010002 - [illegible] నెం. 1252/2021 [illegible]
తేది: 06.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కాకినాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు
రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. AMLPMTF2209280002
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**
1) వేగిరౌతు బాలమణి, భర్త: రాజా రామ్‌మోహన్‌రాయ్, సిరి వెన్నెల హోమ్ నీడ్స్ బిజినెస్, డి.నెం.10-2-62, నల్లావారి వీధి, అమలాపురం : 533201, తూర్పు గోదావరి జిల్లా.
2) వేగిరౌతు రాజా రామ్‌మోహన్‌రాయ్, తండ్రి: నారాయణ రావు, సిరి వెన్నెల హోమ్ నీడ్స్ బిజినెస్ అండ్ కోకోనట్ బిజినెస్, డి.నెం.10-2-62, నల్లావారి వీధి, అమలాపురం : 533201, తూర్పు గోదావరి జిల్లా.
3) కూచిపూడి రవికుమార్, తండ్రి: రామారావు, ఫర్నిచర్ షోరూమ్ బిజినెస్, డి.నెం. 4-65, పంచాయతీ స్ట్రీట్, బొమ్మూరు : 533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
వారు చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. AMLPMTF2209280002 క్రింద 30.11.2023 తేదీనాటికి రూ.63,87,313/- (అక్షరాల అరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.30.11.2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.
ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) తేది. 06 నవంబర్ 2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. AMLPMTF2209280002 క్రింద 30.11.2023 తేదీనాటికి రూ.63,87,313/- (అక్షరాల అరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
AMLPMTF2209280002 - రాజోలు సబ్-రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 3727/2022 ద్వారా వేగిరౌతు బాలమణి గారిచే తనఖావుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు
ఆస్తి యొక్క షెడ్యూలు
పూర్వము తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు సబ్-రిజిస్ట్రీ, రాజోలు మండలం, సోంపల్లి గ్రామపంచాయతీ, సోంపల్లి గ్రామము, సమీప డోర్ నెం.11-161, ఆర్.యస్. నెం.85/2 నందు మొత్తం య॥ 0.85 సెంట్లు తరువాత ఉప విభజించబడిన ఆర్.యస్.నెం.85/2/A1 నందు య॥ 0.20½ సెంట్లు విస్తీర్ణము అన్ని అనుషంగిక హక్కులతో సహా యావదాస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఇరిగేషన్ కెనాల్; **దక్షిణం:** నెక్కంటి భాస్కరరావు యొక్క స్థలము; **పడమర:** 12 అ॥ వెడల్పుగల మార్గము; **ఉత్తరం:** ఆర్&బి రోడ్డు.
ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి
తేది: 06-11-2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') [illegible]
డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి: లోన్ అకౌంట్ నెం. AMLPMTF2109160004 [illegible]
డిమాండ్ నోటీసు తేది: 29.06.2024 స్వాధీనత తేది: 06.11.2025
[illegible]
ప్రదేశం: కాకినాడ, తేది : 06-11-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు
రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RAZOLTF2101250001
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**
1) దాసరి నరసింహ స్వామి, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.5-67, సాయి నగర్, గొంది : 533250, శంకరగుప్తం, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) దాసరి సుజాత, భర్త: నరసింహ స్వామి, డి.నెం.5-67, సాయి నగర్, గొంది : 533250, శంకరగుప్తం, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) కటికిరెడ్డి రామకృష్ణ, తండ్రి: నరసింహమూర్తి, డి.నెం.5-67, సాయి నగర్, గొంది : 533250, శంకరగుప్తం, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
వారు చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. RAZOLTF2101250001 క్రింద 30.08.2024 తేదీనాటికి రూ.31,60,230/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.30.08.2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.
ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) తేది. 07 నవంబర్ 2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం లోన్ అకౌంట్ నెం. RAZOLTF2101250001 క్రింద 30.08.2024 తేదీనాటికి రూ.31,60,230/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
RAZOLTF2101250001 - మలికిపురం సబ్-రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 318/2021 ద్వారా దాసరి సుజాత గారిచే తనఖావుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు
ఆస్తి యొక్క షెడ్యూలు
తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, సఖినేటిపల్లి మండలం, గొంది గ్రామ పంచాయతీ, అంతర్వేది శివారు, గొంది గ్రామ ఖాతాలు, జిరాయితీ డ్రై ల్యాండ్, ఆర్.యస్.నెం.12/2 నందు య॥ 0.50 సెంట్లలో కొంత పార్ట్ విక్రయించగా మిగిలిన య॥ 0.30 సెంట్లు లేదా 1452 చ॥గ॥ల స్థలమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** కొట్టు శ్రీనివాసరావు యొక్క స్థలము; **దక్షిణం:** అల్లూరి విజయలక్ష్మి యొక్క స్థలము; **పడమర:** దాసరి నరసింహమూర్తి యొక్క స్థలము; **ఉత్తరం:** రోడ్డు.
ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి
తేది: 07-11-2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ పేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 90329 88265.

JOBS

Kakatiya Constructions Hiring now! Inviting Applications for Project Manager (Min 8-10 Yrs Exp.) and Junior Engineers (0-3yrs Exp.) Qualification Polytechnic/ B.Tech Civil / Degree. Mail: hrkakatiyaconshyd@gmail.com. ✆ 79813 18373.

EENADU Classifieds

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 11-11-2025 to 16-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.

WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పని చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్, ✆ 96035 93843.

శ్రీనివాస గ్రూప్, VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16 - 18K. ✆ 97052 97788, 95151 08830.

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ప్రముఖ సంస్థలో కంప్యూటర్‌పై టైపింగ్ స్పీడ్ గల అభ్యర్థులు (Female) కావలెను. జీతం: 12,000 to 25,000, రాజమండ్రి, అన్నపూర్ణంపేట. ✆ 93461 45948, 85006 44978.

ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ వర్క్ చేయగలిగిన సూపర్‌వైజర్ యువకుడు కావలెను. Oly: Degree, Contact Cell: 92954 01601, Rjy.

WANTED: హెరిటేజ్ మిల్క్, కాకినాడ నందు కలెక్షన్ బోయ్స్‌గా (పార్ట్‌టైమ్) పనిచేయుటకు కావలెను. టైమింగ్స్: 9 am to 1:30 pm, ఆకర్షణీయమైన జీతం. వివరములకు సెల్: 98489 67726.

భారత బాలవికాస యోజన, కాకినాడ (భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) APలోని జిల్లాల్లో మండలాల వారీగా ★ మండల కో-ఆర్డినేటర్, మంచి జీతం, Qul: 10+2, వయస్సు 40 లోపు, ★ జిల్లా ఇన్‌ఛార్జి, మంచి జీతం, Qul: డిగ్రీ & above, వయస్సు 40 లోపు. ✆ 95420 46298.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో చక్రధరరావు

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన ఎస్‌వీఎస్ ఆటో మోటివ్స్ ఎల్‌ఎల్‌పీ అధినేత డి.శ్రీధర్, పద్మజ దంపతులు రూ.1,40,999 విరాళాన్ని సోమవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందించి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

ఆకట్టుకుంటున్న ఎల్‌ఈడీ బోర్డు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కోనసీమ ముఖద్వారమైన రావులపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఐలవ్‌యూ రావులపాలెం' పేరుతో ఏర్పాటు చేసిన ఎల్ ఈడీ బోర్డు చూపరులను ఆకట్టుకుంటోంది. జాతీయ రహదారి చెంతన కళా వెంకట్రావు కూడలి వద్ద రెండు వైపులా వీటిని ఏర్పాటు చేయడంతో ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి.

రావులపాలెంలో ఏర్పాటుచేసిన 3డి విద్యుత్తు వెలుగులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

డ్రెయిన్‌లో పూడిక తొలగింపు

రావులపాలెం (గ్రామీణం): గోపాలపురంలో డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో మురుగు ముందుకు పారక దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి సుబ్బలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

వీధి దీపాలు వెలిగాయి..

ఆత్రేయపురం: బొబ్బర్లంకలో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి నరాలశెట్టి సుబ్బలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. లైన్మన్ మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగించారు.

అన్నదాతల శ్రేయస్సుకు సొసైటీలు శ్రమించాలి

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అంబాజీపేట: అన్నదాతల శ్రేయస్సుకు సొసైటీలు నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అంబాజీపేట ఏఎంసీ ఛైర్మన్ దేశంశెట్టి శ్రీనివాస్ కోరారు. ముక్కామల శ్రీవెంకటేశ్వర పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కడిపూడి రాంబాబు, సభ్యులు రావిర్తి ప్రసాద్, యాళ్ల వెంకటసత్యనారాయణలు పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. తొలుత గ్రామంలో కూటమి శ్రేణులు భారీ వాహన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర జనరలసు కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీరవెంకటసత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ గంధం వెంకటేశ్వరరావు, అంబాజీపేట, గంగలకుర్రు సొసైటీల ఛైర్మన్లు అరిగెల సూరిబాబు, అల్లాడి రవి పాల్గొన్నారు.

అటల్ ల్యాబ్‌లను వినియోగించుకోవాలి

ఆలమూరు: సైన్స్‌లో విద్యార్థుల ఆసక్తి పెంపొందించే అటల్ ల్యాబ్‌లను వినియోగించుకోవాలని స్టేట్ కోఆర్డినేటర్ కిషోర్‌బాబు, పరిశీలకులు మాధవిలత కోరారు. మూలస్థాన జడ్పీ ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌లను వారు పరిశీలించారు.

పంచాయతీ కార్యదర్శికి సత్కారం

మలికిపురం: మండలంలో తుపాను సమయంలో సమర్థంగా సేవలందించి జిల్లాలో ఉత్తమ అవార్డు పొందిన కేశనపల్లి పంచాయతీ కార్యదర్శి లంకలపల్లి శ్రీరామారావును సోమవారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. సర్పంచి యెనుముల నాగు తదితరులు శాలువాలతో సత్కరించి అభినందించారు. అడబాల నాని, గుబ్బల వీరవెంకటసత్యనారాయణ, రాపాక కిరణ్, అడబాల రాజబాబు, ముత్యాల పవన్‌కన్నా, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు.. కుంగ్‌ఫూలో మెరికలు

పోటీల్లో పతకాల సాధన

న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్రాథమిక విద్యాభ్యాసం చేస్తున్న ఆ చిన్నారులు ధైర్యంగా ముందుకొచ్చి కుంగ్‌ఫూలో సాధన చేస్తూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. చక్కగా చదువుకుంటూనే నిత్యం సాయంత్రం సమయాల్లో తర్ఫీదు పొందుతూ నైపుణ్యం పెంపొందించుకుంటున్నారు. హైదరాబాద్, శంషాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితరచోట్ల 2024, 2025లో జరిగిన జాతీయ, రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆరుగురు బంగారు, 8 మంది రజత, 13 మంది కాంస్య పతకాలు సాధించారు. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు చెందిన సుమారు 30 మంది చిన్నారులకు లూటుకుర్రుకు చెందిన మట్ట శ్రీనివాసరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నగరం గ్రామాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తూ మెరికల్లా తీర్చిదిద్దుతున్నారు. చిన్నారుల్లో క్రీడా నైపుణ్యంతోపాటు ప్రతిభ, ఆలోచనా సామర్థ్యాలు వృద్ధి చెందుతున్నాయని, పోటీలకు మాత్రమే పరిమితం కాకుండా ఆత్మరక్షణకూ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

జాతీయ స్థాయిలో మేటిగా..

మామిడికుదురులో రెండో తరగతి చదువుతున్న ఓసూరి మనోజ్ఞ ఈ నెల 2న విజయవాడలో జరిగిన జాతీయ ఓపెన్ కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. గతంలో శంషాబాద్‌లో జరిగిన అంతర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రజతం, హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలను కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో మేటిగా నిలవాలన్న లక్ష్య సాధనకు కృషి చేస్తోంది.

శిక్షణ పొందుతున్న బాలికలు

రాష్ట్రస్థాయి పోటీలకు తర్ఫీదు..

లూటుకుర్రుకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని కడలి శ్యామ్‌శ్రీ ఈ నెల 2న విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకం సాధించింది. గత మార్చిలో హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లోనూ రజత పతకం గెలుపొందింది. నిత్యం మామిడికుదురు వచ్చి కుంగ్‌ఫూలో శిక్షణ పొందుతోంది. డిసెంబరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధమవుతోంది. పతకాలు సాధించడంతోపాటు ఆత్మరక్షణ కోసం దీనిని నేర్చుకుంటున్నట్లు ఆమె తెలిపింది.

మరిన్ని పతకాల సాధన దిశగా..

మామిడికుదురుకు చెందిన భూపతి యాష్విక బాల 2వ తరగతి చదువుతూనే కుంగ్‌ఫూలో ప్రావీణ్యం కనబరుస్తోంది. గత మార్చిలో శంషాబాద్‌లో జరిగిన అంతర్‌రాష్ట్ర పోటీల్లో కాంస్య పతకం పొందింది. అదే స్ఫూర్తితో ఈ నెల 2న విజయవాడలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించింది. డిసెంబరులో జరిగే పోటీలకు సిద్ధమవుతోంది.

కేంద్ర బృందం పర్యటన నేడు

ఆలమూరు (రావులపాలెం గ్రామీణం): పెనికేరులో తుపానుకు నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు కేంద్ర బృందం మంగళవారం రానుందని ఆలమూరు మండల వ్యవసాయాధికారిణి మీనా తెలిపారు. పంట నష్టపు వివరాలు, పరిశీలన, అధికారులు, రైతుల నుంచి నష్టం వివరాలు తెలుసుకుంటారని చెప్పారు.

రెజ్లింగ్‌లో రజత పతకం

రాజోలు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీ అండర్ 17 విభాగంలో శివకోటిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మట్టపర్తి బాలవంశీ ప్రతిభ చూపి రజత పతకం సాధించాడని ప్రధానోపాధ్యాయుడు నైనాల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థిని హెచ్‌ఎంతో పాటు సర్పంచి నక్కా రామారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ అప్పారి దుర్గాభవాని, వ్యాయామోపాధ్యాయుడు చొప్పల చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

పెదపట్నంలో శివలింగానికి అలంకరణ

శివకోటిలో ఉమాశివలింగేశ్వరస్వామి

అవిడిలో ఉమాలింగేశ్వరస్వామి

అలంకరణలో వాడపల్లి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి

మహేశ్వరా.. భక్తవత్సలా

న్యూస్‌టుడే బృందం

కార్తిక సోమవారం సందర్భంగా రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని శివాలయాల్లో పూజలు, అభిషేకాలు చేశారు. శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళా భక్తులు దీపారాధనలు చేశారు. స్వామి వార్లను సుందరంగా అలంకరించి లక్షబిల్వార్చనలు, రుద్రహోమాలు నిర్వహించారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. అంతర్వేదిలో పార్వతీ నీలకంఠేశ్వరస్వామి, లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో దీపారాధనలు చేశారు. ఆత్రేయపురం మండలం ర్యాలి ఉమా కండలేశ్వరస్వామి, జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. అంబాజీపేట మండలంలో ఏకాదశరుద్రులు కొలువైన ఆలయాల్లో వేకువజాము నుంచే దీపాలను వెలిగించారు. మామిడికుదురు, కొత్తపేట, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం, రావులపాలెం గ్రామీణం, అంబాజీపేట, పి.గన్నవరం, అయినవిల్లి మండలాల్లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.

ముక్తేశ్వరం క్షణముక్తేశ్వర ఆలయంలో దీపోత్సవం

పి.గన్నవరంలో గరుడేశ్వరుడికి క్షీరాభిషేకం

వక్కలంకలో..

వాహన చోదకులకు ఉచితంగా శిరస్త్రాణాలు

దాత సమకూర్చిన శిరస్త్రాణాన్ని అందజేస్తున్న ఎస్సై చైతన్యకుమార్

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక 216 జాతీయ రహదారి మీదుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు పలువురికి పాశర్లపూడికి చెందిన విశ్రాంత ఎంఈవో చిక్కం సత్యప్రసాద్ సమకూర్చిన శిరస్త్రాణాలను నగరం ఎస్సై చైతన్యకుమార్ సోమవారం అందజేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని తెలిపారు. దాత సొంతంతో సుమారు 50 మందికి వీటిని అందజేశారు. ఏఎస్సై కృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలి

ఆలమూరు (రావులపాలెం గ్రామీణం): ఆలమూరు మండలాన్ని తూర్పు గోదావరి జిల్లాలో కలపాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో ఎ.రాజుకు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ తమ మండలానికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో రాజమహేంద్రవరం ఉందన్నారు. అమలాపురం, ముమ్మిడివరం సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల రాజమహేంద్రవరం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు.

పుంతదారి.. నీరు నిలిచి..

అయినవిల్లి గ్రామంలోని నేదునూరు ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న పుంతదారి అధ్వానంగా మారింది. వర్షాలకు నీరు నిలిచిపోయింది. దీంతో పంటచేలకు ఎరువులు తరలించాలన్నా, ధాన్యం, పశుగ్రాసం తీసుకురావాలన్నా ఇబ్బందికరంగా మారుతోంది. పరిశీలించి తగు చర్యలు చేపడతామని పంచాయతీరాజ్ జేఈ ఆనందబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

బస్టాండులో అంధకారం.. ప్రయాణికుల్లో భయం

ఆత్రేయపురం బస్టాండు రాత్రిళ్లు అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. దీపాలు వెలగక చీకట్లో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తోంది. ఒక్కోసారి విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. బస్టాండుకు సంబంధించి విద్యుత్తు బిల్లు చెల్లించకపోవడంతో ట్రాన్స్‌కో అధికారులు కనెక్షన్ తొలగించినట్లు తెలుస్తోంది. ఈ సమస్యను సంబధిత అధికారి అచ్యుతాంబ వద్ద ప్రస్తావించగా విద్యుత్తు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం



కొళాయి గొట్టాలు.. అలంకారప్రాయం

మామిడికుదురులో ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేసేందుకు పైపులైన్లు వేసినా ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దాదాపు నాలుగు నెలలుగా కొళాయిలు ఏర్పాటు చేయకపోవడం, నీటిని సరఫరా చేయకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతోంది. కొళాయి గొట్టాలు కూడా క్రమేణా దుస్థితికి చేరుతున్నాయి. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణాజీ దృష్టికి తీసుకువెళ్లగా ఆర్.డబ్ల్యు.ఎస్. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని వినియోగంలోకి తెచ్చేలా కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

అనుసంధాన మార్గం.. ఇలాగైంది ఛిద్రం!

దిండి చెక్‌పోస్టు సమీపంలో 216 జాతీయ రహదారి నుంచి గ్రామంలోని ర.భ. రహదారిని కలిపే రోడ్డు అధ్వానంగా తయారైంది. రామరాజులంక, దిండి గ్రామాల నుంచి జాతీయ రహదారికి చేరుకోడానికి ఉన్న ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడి, పిచ్చి మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా ఉంది. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శి కె.సురేశ్‌ను వివరణ కోరగా రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

ఒరిగిన విద్యుత్తు స్తంభాలతో ఆందోళన

విశ్వేశ్వరాయపురం-మట్టపర్రు ర.భ. రోడ్డు వెంబడి మట్టపర్రు కాలువ గట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. ఈ రెండు గ్రామాల మధ్యన సుమారు ఆరు స్తంభాలు కాలువవైపు ఒరిగిపోయి క్రమేపీ పడిపోయే స్థితికి చేరుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఏపీఈపీడీసీఎల్ మలికిపురం ఏఈ బి.ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి సరిచేస్తాయమని తెలిపారు. – న్యూస్‌టుడే, మలికిపురం

పదుగురి ప్రాణాలు కాపాడి.. తాను కన్నుమూసి..

మడికిలో విషాదం

రావులపాలెం గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: డ్రైవింగ్‌తో జీవనోపాధి పొందుతున్న దందుకూరి నారాయణరాజు (65) చివరకు డ్రైవింగ్ సీటులోనే కుప్పకూలి ప్రాణాలు వదిలిన ఘటన ఇది. ఇద్దరు కుమారులు ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడగా, జీవనం సాఫీగా సాగుతున్న తరుణంలో గుండెపోటు రూపంలో వచ్చిన మృత్యువు వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన నారాయణరాజు రాజమహేంద్రవరం సమీపంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన ఒక బస్సులో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం కళాశాలకు విద్యార్థులను తీసుకువెళుతుండగా మడికి వద్దకు వచ్చేసరికి గుండెనొప్పి రావడంతో బస్సును నిలిపి స్టీరింగ్‌పైనే కుప్పకూలారు. విద్యార్థులు గమనించి ఆయనను పరిశీలించగా చలనం లేకపోవడంతో కలవరపాటుకు గురయ్యారు. పోలీసులు, జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడకు చేరుకుని చూడగా అప్పటికే నారాయణరాజు మృతిచెందారు. ఆయన భార్య బేబి గృహిణి కాగా కుమారులు శ్రీనివాసరాజు, కుమార్‌రాజు ఇంజినీరింగ్ పూర్తిచేసి హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. నిత్యం తమను కళాశాలకు తీసుకువెళ్లి ఇళ్లకు క్షేమంగా తీసుకుని వచ్చే నారాయణరాజు మృతి చెందడంతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

విద్యార్థి మృతికి సంతాపం

అంబాజీపేట: పుల్లేటికుర్రు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న నామాడి బన్ను(15) గోదావరి నదిలో మునిగి మృతిచెందటంతో మృతదేహాన్ని సోమవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బీర ధర్మరాజు, సర్పంచి జల్లి బాలరాజు, ఎస్ఎంసీ ఛైర్మన్ నూకల రత్నమాల, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

రాజోలు: తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తాటిపాక మఠానికి చెందిన గణపతి నాగదుర్గ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం పెదలంకకు చెందిన నాగదుర్గకు పాశర్లపూడి బాడవకు చెందిన అంకాని దుర్గాప్రసాద్‌తో 2011లో పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగింది. అనంతరం తాటిపాక మఠంలో నివాసం ఉంటున్నారు. కొంత కాలానికి కట్నం తేవాలంటూ భర్త వేధిస్తుండటంతో పుట్టింటి నుంచి పలు దఫాలుగా రూ.15 లక్షలు తీసుకువచ్చి ఇచ్చారు. ఈ నెల 7న తన భర్త వేరే మహిళతో ఉండగా ప్రశ్నించడంతో తాటిపాక మఠంలోని ఇంటికి వచ్చి తనపై దాడి చేసి గాయపరిచాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న తనకు న్యాయం చేయాలని కోరారు.

కొత్తగా మరో 15 పోలింగ్ కేంద్రాలు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం 262 పోలింగు కేంద్రాలు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 15 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు. 1200 మందికిపైగా ఓటర్లుంటే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు, కేంద్రాల స్థల మార్పులు, కనీస సదుపాయాలపై రాజకీయ పార్టీల నాయకులు, ఓటు నమోదు అధికారులు, తహసీల్దార్లతో సోమవారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆత్రేయపురంలో 2, రావులపాలెంలో 6, కొత్తపేటలో 6, ఆలమూరు 1 చొప్పున అదనంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు. రావులపాలెం, ఆత్రేయపురం మండలం కట్టుంగలో పోలింగ్ కేంద్రాలు శిథిలావస్థలో ఉండటంతో స్థలాలను మార్చేందుకు ప్రతిపాదనలు అందాయన్నారు. వీటిపై అభ్యంతరాలు తీసుకురావాలని ఆయన సూచించారు.

అధికారులు, రాజకీయ నాయకుల సమావేశంలో ఆర్డీవో శ్రీకర్

భూములను సారవంతం చేసుకోవాలి

ఆత్రేయపురం: సార్వా కోతలు పూర్తయిన చేలను ఖాళీగా ఉంచకుండా జీలుగ, పిల్లిపెసర, మినుము, పెసర విత్తనాలు చల్లుకొని భూములను సారవంతం చేసుకోవాలని కొత్తపేట సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎంవీ రామారావు రైతులకు సూచించారు. ఆయన సోమవారం రైతులకు అందించేందుకు లొల్ల గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో నవధాన్యాల కిట్‌లను తయారుచేయించారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల చేలు చౌడుబారి నిస్సారం అవుతాయని తెలిపారు.

కడలి జడ్పీ పాఠశాలకు ప్రథమ స్థానం

సీఎంవో నుంచి జ్ఞాపిక అందుకుంటున్న విద్యార్థులు

రాజోలు, న్యూస్‌టుడే: జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన పోటీల్లో కడలి జడ్పీ ఉన్నత పాఠశాల జిల్లాలో ప్రథమ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు కడలి వెంకటేశ్వర్లు తెలిపారు. సున్నా శాతం ప్లాస్టిక్ రిటైల్ స్టోర్ విభాగంలో పాల్గొన్న విద్యార్థులు మామిడిశెట్టి గౌతమ్, గటిగంటి రవివర్మ, ఆచంట ఆంజనేయులు, మామిడిశెట్టి రామ్‌కిరణ్ అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో సీఎంవో బి.సుబ్రహ్మణ్యం నుంచి జ్ఞాపికలు అందుకున్నారు. త్వరలో అమరావతిలో జరిగే పోటీలకు అర్హత సాధించారన్నారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

అయినవిల్లి, న్యూస్‌టుడే: నల్లచెరువు పంచాయతీ పరిధి పెండ్యాలచెరువులో నాబార్డు నిధులు రూ.65 లక్షలతో నిర్మించనున్న రహదారికి సోమవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమిపూజ చేశారు.

బాధితులకు సాయం అందజేత

అంబాజీపేట, న్యూస్‌టుడే: కె.పెదపూడి శివారు తిరుమనాథంవారి గరువు సమీపంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు ముక్కామల పీహెచ్‌సీ వైద్యాధికారి తరపట్ల దివ్య సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈతకోట సుబ్బారావు, శ్రీనివాసరావు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున అందజేశారు. పి.గన్నవరం ఎమ్మార్పీఎస్ నాయకులు బాధితులను పరామర్శించి అయిదు రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందించారు.

బోధనలో నాణ్యత.. మెరుగ్గా ఉత్తీర్ణత

ఉపాధ్యాయుల రాకతో తీరిన కష్టాలు

న్యూస్‌టుడే, కొత్తపేట

కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయులను నియమించడంతో పాఠశాలల్లో అనేకచోట్ల ఖాళీలు భర్తీ అయ్యాయి. కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 240 పాఠశాలలు ఉండగా, సుమారు 15 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంతవరకు 74 మంది ఉపాధ్యాయుల కొరత ఉండగా చాలా పాఠశాలల్లో బోధన సక్రమంగా జరిగేది కాదు. తాజాగా 43 మంది ఉపాధ్యాయులను నియమించడంతో బోధనపరమైన ఇబ్బందులు తొలిగాయి. ఉపాధ్యాయులతో పాఠశాలలు కళకళలాడుతున్నాయి. కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో 358 మంది విద్యార్థులకుగాను 18 మంది ఉపపాధ్యాయులు ఉండాలి. 9 పోస్టులు ఖాళీగా ఉండగా తాజాగా ఉపాధ్యాయుల నియామకంతో ఇక్కడికి ఎనిమిది మంది వచ్చారు. ఇక హిందీ పోస్టు మాత్రమే ఖాళీగా ఉంది.

తరగతిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

గతంలో ఒక్కో ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి ఉండేది. విద్యార్థులపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేక ఇబ్బంది పడేవారు. ఇప్పుడు కొత్తగా ఉపాధ్యాయులను నియమించడంతో ప్రతి విద్యార్థిపై శ్రద్ధ చూపడానికి వీలు కలిగింది. నాణ్యమైన బోధనతో విద్యనభ్యసించడానికి దోహదపడుతోంది. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంది. ఎస్జీటీలతోపాటు స్కూల్ అసిస్టెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయుల రాకతో చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు పాలుపంచుకుంటున్నారు. ముఖ్యమైన గణితం, ఆంగ్లం, సైన్స్ సబ్జక్టుల్లో పూర్తిస్థాయితో తరగతులు కొనసాగుతున్నాయి. ఉత్తమ బోధనతో నూరు శాతం ఉత్తీర్ణత సాధన దిశగా కృషి చేస్తున్నారు.

నాణ్యమైన విద్య..

ఉపాధ్యాయ నియామకంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది. విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ ఇబ్బంది లేకుండా బోధన అందిస్తున్నాం. – హరిప్రసాద్, మండల విద్యాశాఖాధికారి, కొత్తపేట

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.3-2-16, బ్యాంకు వీధి, కూచిమంచి అగ్రహారం, అమలాపురం, ఫోన్ నెం. : 08856-233444

స్వాధీనతా ప్రకటన

(అనుబంధం -IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుడు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, అమలాపురం బ్రాంచ్ అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3 తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీత : 1) శ్రీమతి పేరాబత్తుల కాశీ వెంకటరమణ, భర్త : పెద సుబ్బరాజు, డి.నెం. 10-129, మెయిన్ రోడ్, తొండవరం, తూ.గో.జిల్లా-533221, 2) శ్రీ పేరాబత్తుల వీరభద్ర శ్రీ వెంకట ఫణికుమార్, తండ్రి : పెద సుబ్బరాజు, డి.నెం: 10-129, తొండవరం, తూ.గో.జిల్లా.-533221, హామీదారు : శ్రీ పేరాబత్తుల పెద సుబ్బరాజు, తండ్రి : వెంకటేశ్వరరావు, చిరునామా: డి.నెం.10-129, మెయిన్ రోడ్, తొండవరం, తూ.గో.జిల్లా-533221 వారికి నోటీసులో తెలిపిన బకాయి MORTLN A/C.NO: 327 కు చెంది తేది.31-10-2024 నాటికి రూ.13,28,971/- (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.01-11-2024 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ తేది.12-12-2024న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలలోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని తేది.06-11-2025న క్రింది సంతకందారుడు లాంఛనాత్మక స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు 1) శ్రీమతి పేరాబత్తుల కాశీ వెంకటరమణ, భర్త : పెద సుబ్బరాజు, 2) శ్రీ పేరాబత్తుల వీరభద్ర శ్రీ వెంకట ఫణికుమార్, తండ్రి : పెద సుబ్బరాజు, మరియు హామీదారు శ్రీ పేరాబత్తుల పెద సుబ్బరాజు, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 10-129, మెయిన్ రోడ్, తొండవరం, తూ.గో.జిల్లా-533222, చెల్లించాల్సిన బకాయి మొత్తం MORTLN A/C.NO: 327 కు చెంది తేది.31-10-2025 నాటికి రూ.13,28,971/- (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.01-05-2025 నుండి జమకూడు భవిష్య వడ్డీ, అయిన ఖర్చులు, ఛార్జీలు, కాస్ట్స్ మొదలగు వాటితో సహా మొత్తాలకు బ్యాంకు వారి ఛార్జ్‌కి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారు / సహ-దరఖాస్తుదారుల కు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు

ఋణగ్రహీత పేరాబత్తుల కాశీ వెంకట రమణ, భర్త : పెద సుబ్బరాజు గారికి చెందిన స్థిరాస్తి వివరణ- డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూల్: ఆస్తి షెడ్యూల్: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం:535/2016, తేది:04-03-2016 ప్రకారం పేరాబత్తుల కాశీ వెంకటరమణ, భర్త: పెద సుబ్బరాజు గారికి చెందిన సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన తూర్పు గోదావరి జిల్లా, అంబాజీపేట మండలం, అంబాజీపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, అంబాజీపేట మండలం, మాచవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్‌ఎస్ నెం: 327/1 లోని పూర్తి విస్తీర్ణం 2.36 సెంట్లులోని 0.421/2 సెంట్లులో 332 చదరపు గజాలు లేదా 287.88 చదరపు మీటర్ల విస్తీర్ణంలో డోర్ నెం: 10-39తోగల పెంకుటిల్లు భాగం హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పంతం ఇమామ్ ఖాన్ గారి పెంకుటిల్లు పోర్షన్ యొక్క ఇంటి గోడ, పడమర : హక్కుదారుని స్థలం, ఉత్తరం: ముందుగా దరఖాస్తుదారునికి అమ్మిన స్థలము. పై సరిహద్దుల లోపల అన్ని సౌలభ్య హక్కులతో కూడిన స్థలం.

తేది : 06.11.2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : అమలాపురం ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం

అందెశ్రీకి చిత్రనివాళి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ప్రజాకవి అందెశ్రీ మృతికి కాట్రేనికోనకు చెందిన చిత్రకారుడు ఆకొండి అంజి ఆయన చిత్రాన్ని గీసి నివాళి అర్పించారు. అందెశ్రీ అందించిన సేవలు తెలుగు ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు.

ఎస్పీ కార్యాలయానికి 51 అర్జీలు

అమలాపురం పట్టణం: ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ రాహుల్‌మీనా, ఏఎస్పీ ప్రసాద్ 51 మంది అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అమలాపురం రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

టమాట - 30, వంకాయలు (నలుపు) - 70, తెలుపు - 48, బెండకాయలు - 53, పచ్చిమిర్చి - 40, కాకరకాయ - 42, బీరకాయలు - 58, క్యాబేజీ - 40, క్యారెట్ - 60, దొండకాయలు - 50, బంగాళదుంపలు - 26, ఉల్లిపాయలు - 26, గోరు చిక్కుళ్లు - 45, దోసకాయలు - 40, చిక్కుడు కాయలు -120, చేమ దుంపలు - 43, కంద - 55, బీట్‌రూట్- 52, కీరదోసకాయలు -39, అల్లం - 82, క్యాప్సికం -90, చిలకడదుంపలు - 50, గుమ్మడి -30, ముల్లంగి -45, ఉసిరి -80, నిమ్మకాయలు -90. ★ ఒక్కొక్కటి చొప్పున ఆనబకాయ -44, పొట్లకాయ -25, అరటికాయ -6, ఆకుకూరల కట్ట -10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: కొంకాపల్లిలో ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోయాయి. చుట్టుపక్కల వారు చెత్త వేస్తుండటంతో డంపింగ్‌యార్డులా తయారైంది. – గిరి, స్థానికుడు

సమస్య: దుడ్డివారి అగ్రహారం ప్రధాన రహదారిలో విద్యుత్తుదీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. – కృష్ణ, దుడ్డివారి అగ్రహారం

సమస్య: సినిమారోడ్డులో చుట్టుపక్కల వారు చెత్త వేస్తున్నారు. అధికారులు స్పందించి తొలగించాలి. – నాయుడు, స్థానికుడు

సమస్య: వడ్డెరకాలనీ మురుగుకాలువలో చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. మురుగు ముందుకు వెళ్లక ఇబ్బందులు పడుతున్నాం. సమస్య పరిష్కరించాలి. –గ్రేసీ, స్థానికురాలు

పరిష్కారం: కొంకాపల్లి, దుడ్డివారి అగ్రహారం, సినిమారోడ్డు, వడ్డెరకాలనీల సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని శుభ్రం చేయించారు.

–న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

కనికరించాలి.. పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో వినతుల వెల్లువ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు అర్జీదారులు అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో కలెక్టర్ మహేస్‌కుమార్, ఇతర అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ ఆవేదనను వారి దృష్టికి తీసుకెళ్లారు.

గుక్కెడు నీళ్లకు ఇబ్బందులు

మాది అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలో బాలయోగి కాలనీ నుంచి వచ్చాం. కాలనీ ఏర్పాటై దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికీ కొళాయిలు లేవు. ప్రైవేటు కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆ నీటితో ఆరోగ్యం చెడిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుక్కెడు నీళ్లు ఇప్పించాలని కోరుతున్నాం. – కాలనీ మహిళలు

మురుగుతో ఇబ్బందులు

మాది ఉప్పలగుప్తం పంచాయతీ పరిధిలో బాబాచెరువు ప్రాంతం. మా ప్రాంతంలోని పంచాయతీ చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నిండిపోయింది. సమీపంలోని నివాసాలను మురుగు ముంచెత్తుతోంది. దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. – గెడ్డం శ్రీను

20 ఏళ్లుగా తిరుగుతున్నాం

మా అబ్బాయికి ప్రస్తుతం 24 ఏళ్లు. పుట్టుకతోనే దివ్యాంగుడు. పింఛను కోసం 20 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. అధికారులను అడుగుతుంటే ఆన్‌లైన్‌లో నమోదైంది.. వస్తుందని చెబుతున్నారు. ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మా అబ్బాయికి న్యాయం చేయాలి. – వాసర్ల నాగలక్ష్మి

నిత్యం ఇక్కట్లు పడుతున్నాం..

మేమంతా అమలాపురం మండలం రైతులం. పురపాలక పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి మురుగు నీటిని కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పంటకాలువల్లోకి వదులుతున్నారు. ఈ మురుగు పంట పొలాల్లోకి చేరి దుర్వాసన వస్తోంది. చేలు సైతం పాడవుతున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. – రైతులు

ఉప్పలగుప్తంలో మంగళవారం జరిగే పారిశ్రామిక వాడ శంకుస్థాపనకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో మాధవి తదితరులు –న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పాడి పరిశ్రమకు భరోసా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పాడిశ్రమకు సహకార సంఘాల ద్వారా చేయూతనిస్తామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పశువులకు దాణాను సహకార సంఘాల ఆధ్వర్యంలో రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు, కర్నీడి మూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలను వినియోగించుకోవాలి

ముమ్మిడివరం: భవిత కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకుని పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడానికి స్టేట్ ప్రాజెక్టు అసిసెంట్ డైరెక్టర్ (ఎస్‌ఎస్‌ఏ) రాజేంద్రప్రసాద్‌రెడ్డి సూచించారు. ముమ్మిడివరంలోని భవిత కేంద్రాన్ని రాష్ట్ర కోఆర్డినేటర్ నరసింహతో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలపై ఆరా తీశారు. అనంతరం రాజేంద్ర రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించారు. జిల్లా కో-ఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, ఎంఈవో పి.రాంబాబు, ఎల్‌ఈఆర్‌ఓ ఉపాధ్యాయులు రమాదేవి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపిక

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా స్కూల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన అజిత్ కుమార్ జాతీయ జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యారు. అమలాపురం వడ్డిగూడెం వాగ్దేవి పాఠశాలలో సోమవారం అజిత్‌ను వ్యాయామ ఉపాధ్యాయుడు పరసా భరత్, ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన అండర్ -14 రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా స్కూల్ గేమ్స్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున అజిత్ బంగారు పతకం సాధించినట్లు చెప్పారు.

ఈత పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

యానాం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శని, ఆదివారాల్లో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర జిల్లాల ఈత పోటీల్లో శాయ్ సెంటర్ క్రీడాకారులు ఐదు పతకాలు సాధించినట్లు సెంటర్ ఇన్‌ఛార్జి, కోచ్ ఎన్.ఉదయకుమార్, అసిస్టెంట్ కోచ్ రవితేజ గ్రంధి తెలిపారు. వీసం వెంకట నాగసాయి బంగారం, కాంస్య పతకాలు సాధించగా, టెంకా ప్రేమ్‌కుమార్ వెండి పతకం సాధించినట్లు చెప్పారు.

ఆలయాల్లో శివనామస్మరణ

ఐ.పోలవరం: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయం శివనామ స్మరణతో మారుమోగింది.

వీరేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాభిషేకం

కాట్రేనికోన: పార్వతీసమేత కుండలేశ్వరుడిని పలువురు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గెద్దనపల్లి సర్పంచి దంతులూరి సీతారామకృష్ణంరాజు ఆర్థిక సహకారంతో 10 వేలమందికి అన్నసమారాధన ఏర్పాటుచేశారు.

ఉప్పలగుప్తం: గొల్లవిల్లిలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

ముమ్మిడివరం: స్థానిక ఉమా సూర్యేశ్వరస్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే దర్శనాలకు బారులు తీరారు.

క్యూలైన్లో భక్తులు

ఉమా సూర్యేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

నకిలీ ఓట్ల తొలగింపునకు ఎస్ఐఆర్ ఓ అవకాశం

ప్రసంగిస్తున్న అశోక్‌బాబు

యానాం, న్యూస్‌టుడే: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక విస్తృత తనిఖీ(ఎస్ఐఆర్) మంచి అవకాశమని భాజపా మాజీ ఎమ్మెల్యే ఆర్‌బీ అశోక్‌బాబు అన్నారు. భాజపా కార్యకర్తలు స్థానికంగా ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా జాగ్రత్త తీసుకుని నకిలీలను తొలగింపచేయాలని సూచించారు. యానాం భాజపా మండల అధ్యక్షుడు కనకాల రాజు అధ్యక్షతన స్థానిక గాజుల గార్డెన్లోని కల్యాణ మండపంలో సోమవారం ప్రత్యేక విస్తృత తనిఖీ (ఎస్ఐఆర్) ప్రక్రియపై 33 వార్డుల ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఎస్ఐఆర్‌ను సక్రమంగా ఉపయోగించుకుంటే ఎన్నికల్లో 70శాతం విజయం సాధించినట్లేనన్నారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి పుహళేంది, యానాం శాఖ కార్యదర్శి సబ్బతి లోకేశ్వర్, కనకాల రామదాస్, సీహెచ్ నరసింహమూర్తి, దంగుడుబియ్యం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అశోక్‌బాబు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

మల్లాడికి సన్మానం

కృష్ణారావును సత్కరిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

యానాం: ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును యానాం పురపాలక సంఘ ఉద్యోగులు సోమవారం సత్కరించారు. ● విశాఖపట్నంలో నిర్వహించిన 69వ స్కూల్‌గేమ్స్ ఈత పోటీల్లో ప్రతిభ చూపిన శాయ్ క్రీడాకారుల వీసం వెంకట నాగసాయి, టెంకా ప్రేమ్‌కుమార్‌లను మల్లాడి కృష్ణారావు యానాంలో సత్కరించారు. ● అయ్యప్ప, భవాని, శివమాలధారులకు పుదుచ్చేరి మల్లాడి కృష్ణారావు, ఉదయలక్ష్మి దంపతులు యర్రాగార్డెన్లోని తమ స్వగృహం వద్ద భిక్ష ఏర్పాటు చేశారు.

అమలాపురం యువకుడి మృతదేహం గుర్తింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం రాయపూడి సమీపంలోని కృష్ణానదిలో ఆదివారం స్నానం చేయడానికి దిగి గల్లంతైన యువకుల్లో అమలాపురానికి చెందిన పవన్ (24) మృతదేహాన్ని సోమవారం గుర్తించారు. తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తురాలి మెడలో గొలుసు చోరీ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కుండలేశ్వరం దర్శనానికి వచ్చిన మహిళ మెడలో గుర్తుతెలియని వ్యక్తి బంగారు గొలుసు, మంగళసూత్రాలు దొంగలించాడు. నల్లజర్లకు చెందిన రత్నకుమారి దర్శన అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఆరు కాసుల విలువైన బంగారు గొలుసు, అరకాసు మంగళసూత్రాలు లాక్కుని పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అవినాష్ తెలిపారు.

చోరుల ముఠా అరెస్టు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని మెడల నుంచి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్తున్న చోరీ ముఠాను సోమవారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్‌బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం ఎదుర్లలంకకు చెందిన ఓలేటి మహాలక్షాలరావు అలియాస్ మహా, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం చిన్నమల్ల గ్రామానికి చెందిన గద్దెడ సురేంద్ర, తణుకు మండలం వీరభద్రపురానికి చెందిన అల్లేటి రాజేశ్, వేదులూరుకు చెందిన వెంద్ర రాఘవేంద్రరావు ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. ప్రధాన నిందితుడు ఓలేటి మహాలక్షాలరావుపై గతంలో 37 కేసులు ఉన్నాయని, ఇతను కాకినాడ జైలు నుంచి తప్పించుకొని తిరుగుతున్నటు సమాచారం ఉందని ఎస్పీ వివరించారు.

అడుగు పడదు.. గొంతు తడవదు

కాలనీల్లో మౌలిక సదుపాయాలు కరవు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో మౌలిక వసతులు కొరవడ్డాయి. తాగునీరు, రహదారుల సౌకర్యం లేక వారు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. ఏళ్ల తరబడి తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవిస్తున్నా.. ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

పదేళ్లుగా వదిలేశారు..

నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో 25 వేల మంది జనాభా ఉన్నారు. వీటిలో చాలా వార్డుల్లో గ్రామీణ వాతావరణమే కనిపిస్తుంది. ప్రజలకు పన్నుల మోత మినహా సౌకర్యాల కల్పనకు మాత్రం నోడచుకోవడం లేదు. నగర పంచాయతీ ఆవిర్భావం నుంచి పైగోడి మెరక ప్రాంతంలో అభివృద్ధి లేదు. ఇక్కడ సుమారు 50 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తాగునీటి పైపులైన్లు లేవు. కిలో మీటర్ల దూరం వెళ్లి సైకిళ్లపై నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉంది. ఈ

పైగోడి మెరకకు వెళ్లే రహదారి ఇలా..

ప్రాంతానికి వెళ్లే రహదారి ధ్వంసమై నల్ల కంకర రాళ్లు తేలి అధ్వానంగా మారింది. పదేళ్లుగా ఇక్కడ ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు.

చాలా కాలనీల్లో ఇదే పరిస్థితి..

★ మూడో వార్డు పరిధిలోని పల్లిపాలెం వద్ద జగనన్న కాలనీలో రహదారులు, తాగునీటి సౌకర్యం లేక ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ★ మట్టాడిపాలెంలోని కాలనీలో 40 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ కాలనీకి కనీసం రహదారి సౌకర్యం లేదు. వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాలకు రావాలంటే నానా పాట్లు పడాల్సిందే. ★ గురుకుల పాఠశాల వద్ద ఉన్న న్యూ కాలనీలోనూ ఇదే పరిస్థితి. కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.

వసతులు కల్పిస్తాం

కౌన్సిల్ సమావేశాల్లో చర్చించి కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే బుచ్చిబాబు సహకారంతో తాగునీటి సమస్యల పరిష్కారానికి, డ్రెయిన్లు, రహదార్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలుకు చర్యలు తీసుకుంటాం.

–పి.రవివర్మ, కమిషనర్, నగర పంచాయతీ

కాట్రేనికోనలో రచ్చబండ కార్యక్రమం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాట్రేనికోన, కందికుప్ప, దొంతికుర్రు, గెద్దనపల్లి తదితర గ్రామాల్లో వైకాపా కోటి సంతకాల ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ నెల 12న చేపట్టే వైకాపా ప్రజా ఉద్యమం కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేల కిషోర్, గంటి సుధాకర్, చెల్లుబోయిన శ్రీను, మునికుమారి, సత్యం, నరసింహమూర్తి, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం గ్రామీణం: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అమలాపురంలో ఈ నెల 12న వైకాపా ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించనున్న నేపథ్యంలో భట్నవిల్లిలోని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసం వద్ద సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు కర్రి పాపారాయుడు కోరారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, శ్రీహరిరామ్‌గోపాల్, గౌతమి, సంసాని చంద్రశేఖర్, గుత్తుల చిరంజీవిరావు, కొనుకు బాపూజీ, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాల్‌ల్యాబ్‌లతో అభ్యసన స్థాయి పెరుగుదల

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యాస్థాయికి తగ్గ బోధన కార్యక్రమం (పాల్ ల్యాబ్స్) ద్వారా విద్యార్థుల్లో అభ్యసన స్థాయి పెరుగుతోందని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పాల్ ల్యాబ్‌పై అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో జిల్లా కోఆర్డినేటర్ పి.రాంబాబు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 1224 పాఠశాలల్లో పాల్‌ల్యాబ్స్ ఉండగా.. మరో 278 నూతనంగా ఏర్పాటు చేస్తామన్నారు. పాల్‌ల్యాబ్స్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఐ.పోలవరం, సమనస, కాట్రేనికోన ప్రధానోపాధ్యాయులకు మెమెంటోలను అందజేశారు. సమన్వయకర్త జి.మమ్మి, రాష్ట్ర ఐఈ సమన్వయకర్త నరసింహారావు, సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులతో డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సమగ్ర శిక్షా సమన్వయకర్త మమ్మి

జన్మదినోత్సవ శుభాకాంక్షలు
మా ఆత్మీయ శ్రేయోభిలాషి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గార్కి ఇవే నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనసారా కోరుకుంటూ...
శ్రీ మెట్ల రమణబాబు గారు
పోతుల సుభాష్ చంద్రబోస్
అమలాపురం నియోజకవర్గం, డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, మా శ్రేయోభిలాషులు శ్రీ మెట్ల రమణబాబు గార్కి పుట్టినరోజు సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు గారు
అధ్యక్షులు: కొమరిగిరిపట్నం PACS
TDP రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ
రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్
అధ్యక్షులు: కోనసీమ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్

జన్మదిన శుభాకాంక్షలు
మా ఆత్మీయ శ్రేయోభిలాషి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణ బాబు గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ మెట్ల రమణ బాబు గారు
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి
'శ్రీ' డెవలపర్స్ & కన్‌స్ట్రక్షన్స్ ప్రై లిమిటెడ్ - అమలాపురం
అరిగెల వెంకట సుబ్బారావు - మేనేజింగ్ పార్టనర్
మారెళ్ళ చినబాబు - పార్టనర్
తోలేటి ప్రసాద్ - పార్టనర్
పోలిశెట్టి నాని - పార్టనర్
అరిగెల శేషగిరిరావు - పార్టనర్

జన్మదినోత్సవ శుభాకాంక్షలు
మా ఆత్మీయ శ్రేయోభిలాషి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు గారు
రాష్ట్ర TDP కార్యనిర్వాహక కార్యదర్శి
సయ్యపరాజు వెంకట సత్యనారాయణరాజు (సత్తిబాబురాజు)
రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పోతుకుర్రు, అయినవిల్లి మండలం

జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గారికి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు గారు
MRM PACS అధ్యక్షులు, కొమరగిరిపట్నం
TDP రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
అప్పన వెంకటరమణ భైరవస్వామి (వీరన్న)

జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, మా శ్రేయోభిలాషులు శ్రీ మెట్ల రమణబాబు గారికి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు
MRM PACS మాజీ అధ్యక్షులు
బండి రామకృష్ణ

జన్మదినోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, మా శ్రేయోభిలాషులు, శ్రీ మెట్ల రమణబాబు గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు గారు
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి
రాజులపూడి సత్యనారాయణ
రాజులపూడి మహేశ్వరరావు
అన-శెట్టి -శ్రీను
కోమటి సత్యనారాయణ
బడుగు రాజ్‌కుమార్
నందుల సత్తిబాబు
నాగారపు ఆనందరావు
బండి రాజు
బొంతు బాలరాజు
టిడిపి గ్రామ కమిటీ
వాకా శ్రీను గౌడ యువజన సంఘం

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ మెట్ల రమణబాబు గారు
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి
జనసేన పార్టీ - కొమరగిరిపట్నం
నల్లా రాము - జనసేన పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు
దాట్ల కృష్ణంరాజు - కొమరగిరిపట్నం నెం.1 PACS అధ్యక్షులు
కటికిరెడ్డి బాబి - జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్
పిండి గణపయ్య - జనసేన నాయకులు
పిండి సురేష్ - జనసేన నాయకులు
యర్రంశెట్టి నాగేశ్వరరావు - నీటి సంఘం ఉపాధ్యక్షులు
నార్ని అమ్మాజి - వార్డు మెంబర్
దాట్ల శివరామరాజు
సుంకర వాసు - హైస్కూల్ కమిటీ ఛైర్మన్
ఆకుల శీనయ్య - మోడల్ స్కూల్ (మహాలక్ష్మిగుడి)
కొప్పిశెట్టి రాఘవులు - సొసైటీ మెంబర్
బుంగా మధు - వార్డు మెంబర్
ఆచంట నాగరాజు
చింతలపూడి రమేష్
ఏడిద అంజి
జగతా నాగబాబు
తోరం రమేష్
అడపా నాగబాబు
గుర్రం లవకుమార్
తిరుమల రాజేష్
అడబాల సుధీర్
సాధనాల రవి

(c) eenadu

అమలాపురంలో ఉద్యోగ మేళా

నేడు

మండపేట: మెప్మా నిపుణ ఆధ్వర్యంలో మంగళ వారం అమలాపురంలోని అంబేడ్కర్ భవనంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 15 సంస్థల ప్రతినిధులు పాల్గొని 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హతలున్న వారిని ఎంపిక చేసుకుంటారని వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ధ్రువపత్రాలతో హాజరవ్వాలని కోరారు.

కేంద్ర బృందం పర్యటన

ఆలమూరు (రావులపాలెం గ్రామీణం): పెనికేరులో తుపానుకు నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు కేంద్ర బృందం మంగళవారం రానుందని ఆలమూరు మండల వ్యవసాయాధికారిణి మీనా తెలిపారు. పంట నష్టాల చిత్రాలు, పరిశీలన, అధికారులు, రైతుల నుంచి నష్టం వివరాలు తెలుసుకుంటారని చెప్పారు.

మండపేట

• మండపేట • రామచంద్రపురం

ప్రచారం లేకుండా స్వామిత్వ గ్రామసభలు

ద్రాక్షారామ: స్వామిత్వ సర్వేకు సంబంధించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సోమవారం నరసాపురపుపేట, భీమక్రోసుపాలెం గ్రామాల్లో ముందస్తు ప్రచారం లేకుండా గ్రామసభలు ఏర్పాటుచేశారు. రసాపురపుపేటలో ఎంపీడీవో కె.పద్మజ్యోతి, భీమక్రోసుపాలెంలో డీఎల్‌డీవో విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ శివప్రసాద్ మాట్లాడారు. స్థానికులు కొన్ని చిన్న సమస్యలు ప్రస్తావించగా అధికారులు అక్కడే పరిష్కరించారు. నరసాపురపుపేటలో కుక్కల శ్రీనివాస్ అనే వ్యక్తి తన 17 సెంట్ల భూమికి 12 సెంట్లు మాత్రమే రికార్డుల్లో చూపించారని అధికారులకు విన్నవించారు. ఆయన గ్రామాంతరం వెళ్లడంతో పాటు పత్రాలు చూపించకపోవడంతో సమస్య వచ్చిందని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

మురుగు పారుదలకు చర్యలు

సమస్య: ఏడిద రథంవీధిలోని డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది.

\- కె.ప్రకాశ్, ఏడిద

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌కు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.

\- న్యూస్‌టుడే, ద్వారపూడి

సమస్యకు పరిష్కారం

సమస్య: ఇందిరాగాంధీ బైపాస్ రోడ్డులో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి పంటకాలువలోకి చేరుతున్నాయి.

\- రామారావు, స్థానికుడు

పరిష్కారం: మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిబ్బందితో వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.

\- న్యూస్‌టుడే, మండపేట

బస్సులు ఆపాలని కోరుతూ వినతి

మండపేట గ్రామీణం: ద్వారపూడి బస్టాండ్, అయ్యప్ప ఆలయం, పైవంతెన వద్ద ఆర్టీసీ బస్సులు నిలపాలని కోరుతూ భాజపా నేత కంకటాల మురళీకృష్ణ సోమవారం రామచంద్రాపురం ఆర్డీవో డి.అఖిలకు వినతిపత్రం అందించారు.

క్రమబద్ధీకరణకు స్పందన కరవు..

✦ ఎల్‌ఆర్‌ఎస్‌కు మరో 3 నెలల గడువు పెంపు
✦ ఆస్తి విలువ పెంపుతో మరికొంత జాప్యం

మండపేట, న్యూస్‌టుడే: అక్రమ లేఔట్లు, స్థలాల క్రమబద్ధీకరణకు మరో 3 నెలల గడువు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎక్కువ మంది ముందుకువచ్చే అవకాశాలున్నాయని అధికారులు భావిస్తున్నారు. 2025 జూన్ 26వ తేదీకి ముందు ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్లను 90 రోజుల్లో క్రమబద్ధీకరణ చేయించుకోవాలని అప్పట్లో జీవో నంబర్ 134 ప్రభుత్వం జారీ చేసింది. అక్టోబర్ 27వ తేదీ నాటికి ఈ గడువు ముగిసింది. ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో మరో 3 నెలలు అంటే జనవరి 23 వరకు గడువు పెంచుతూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో లేఔట్ల పరిస్థితి ఇది.

మండపేటలో అనధికార లేఔట్‌లో కొలతలు తీస్తున్న అధికారులు

గత 90 రోజుల్లో రెండు నియోజకవర్గాల నుంచి 160 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఒకో దరఖాస్తుకు రూ.10 వేల చొప్పున రూ.16 లక్షలు ఆదాయం సమకూరింది.

రెట్టింపు చెల్లించాలని..

ప్రభుత్వం ఆస్తుల విలువ పెంచిన నేపథ్యంలో గతంలో స్థలాలు కొనుగోలు చేసిన నాటి కంటె ప్రస్తుతం రెట్టింపు వెచ్చించాల్సి వస్తోందని ఆయా వర్గాల వారు వాపోతున్నారు. ఉదాహరణకు గతంలో గజం ప్రభుత్వ విలువ రూ.6 వేలుగా ఉంటే ప్రస్తుతం రూ.12 వేలకు పెరిగింది. ప్రయివేటు ఉద్యోగాలు చేసేవారు, చిరు వ్యాపారులు ఎక్కువగా ఈ కోవలో ఉండడంతో ముందుకు రావడం లేదు.

మండపేట పట్టణంలో ఇప్పటిఇరకు 78 లేఔట్లు పూర్తికాగా మరో 10 తయారవుతున్నట్లు అధికారులు గుర్తించారు. రామచంద్రపురం పట్టణంలో ఆరింటిని గుర్తించారు.

రెండు నియోజకవర్గాల్లో ఇలా..

ఈ రెండు పట్టణాల్లో మొత్తం 94 అనధికార స్థలాలు ఉన్నట్లు గుర్తించారు. ఇవి కాకుండా వ్యక్తిగతంగా కొనుగోలుచేసిన అనధికార ప్లాట్లు రెండు నియోజకవర్గాల్లో 1200కి పైగా ఉంటాయి. వాటిని క్రమబద్ధీకరించుకోవడానికి ఎవరైతే దరఖాస్తు చేసుకుంటారో వారికి ప్రభుత్వం రాయితీ కూడా ప్రకటించింది. 90 రోజుల కాల వ్యవధిలో సబ్ రిజిస్ట్రార్ నిర్ణయించిన ధరలో రూ.10 వేలు లేదా మొత్తం ఛార్జీలో 50 శాతం, 45 రోజులలోపు దరఖాస్తు రుసుం చెల్లించినవారికి 10 శాతం రాయితీ, 90 రోజులలోపు చెల్లించినవారికి 5 శాతం రాయితీ కల్పించారు.

దరఖాస్తు చేస్తే సౌకర్యాలు..

ప్రభుత్వం ఇచ్చిన మరో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రమే ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. మార్కెట్ ధర పెరగడంతో అనుకున్న స్థాయిలో దరఖాస్తులు రాలేదు. ఈ విషయంపై అవగాహన కల్పిస్తున్నాం. - టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మండపేట గ్రామీణం: కేశవరం, అర్తమూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. అర్తమూరు గ్రామ సచివాలయం-2 వద్ద తాపేశ్వరం సొసైటీ అధ్యక్షుడు పడాల రామకృష్ణారెడ్డి, కేశవరం సొసైటీ ఆవరణలోని రైతు సేవా కేంద్రం వద్ద అధ్యక్షుడు వుండమట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండమట్ల వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కర్రి తాతారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బ్రౌన్ సేవలు చిరస్మరణీయం

రామచంద్రపురం: తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన ఆంగ్లేయుడు సీపీబ్రౌన్ సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతిని పండగలా నిర్వహించడం తెలుగుభాషను గౌరవించుకోవడమేనని రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రామకృష్ణ చెప్పారు. కళాశాలలో సోమవారం బ్రౌన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ, డాక్టర్ ఎన్.వి.రమణ, డాక్టర్ ఎస్.లక్ష్మి, డాక్టర్ ఎన్.సుజాత, డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

టెన్నికాయిట్‌లో విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

మండపేట, న్యూస్‌టుడే: ఎస్‌వీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బళ్లా సత్యనారాయణ ఇటీవల బాపట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో తృతీయస్థానంలో నిలిచి బహుమతి అందుకున్నారు. సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ అప్పలరాజు, అధ్యాపకులు ప్రసాదరెడ్డి, సమర్పణ కుమార్ తదితరులు క్రీడాకారుడిని అభినందించారు. త్వరలో జమ్మూలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడని ప్రిన్సిపల్ తెలిపారు.

చిత్రాలు గీసి.. ప్రతిభ చాటారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ఆదిత్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి అందాలు అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థి చాట్రాతి విజేతగా ప్రథమ బహుమతి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న మణికంఠసాయి ద్వితీయ బహుమతి, ప్రథమ సంవత్సరం విద్యార్థి కె.కల్యాణ్ వీరవెంకట్ తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను కళాశాల డైరెక్టర్ చిర్ల జె.సుబ్బిరెడ్డి అందజేశారు. న్యాయనిర్ణేతలుగా బండారు హనుమంతరావు, వాడ్రేవు గురవరాజు, వి.విజయలక్ష్మి వ్యవహరించారు.

విజేతలకు బహుమతులు అందించిన సుబ్బిరెడ్డి

పోటీల్లో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

మార్మోగిన శివనామస్మరణ

అగస్త్యేశ్వరాలయంలో క్షీరాభిషేకం

రామచంద్రపురం, మండపేట, మండపేట (గ్రామీణం, ద్రాక్షారామ, పామర్రు, రాయవరం, న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి. భక్తులు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాల్లో దీపాలు వెలిగించారు. రామచంద్రపురంలోని బాలాత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామివారి ఆలయం, కొత్తలంక ఏర్రయ్యన్న, సరేష్ పండితులు స్వామివార్లకు అభిషేకాలు చేశారు. ✦ పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో ఉచిత దర్శన క్యూలో భక్తులు బారులు దీరారు. దర్శనానికి రెండు గంటలకుపైగా సమయం పట్టిందని భక్తులు చెప్పారు. ఉచిత దర్శనం క్యూ ఆలయం వెలుపల నుంచి చుట్టూ తిరిగి వెళ్లే ఏర్పాటుచేయడంతో దూరం పెరిగిందని, పంచారామ యాత్ర చేసుకొనే భక్తులు ఒకరోజు 250 కిలోమీటర్లు ప్రయాణించి ఐదు ఆలయాలను దర్శించుకోవాలి. వీరు ఎక్కువసేపు నిరీక్షించాల్సి రావడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ✦ తాపేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కౌట్స్, గైడ్స్‌గా సేవలందించారు. కార్తికమాస మూడో సోమవారం సందర్భంగా ఉమా అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అధికసంఖ్యలో భక్తులు రావడంతో విద్యార్థులు వారిని క్యూలో చేర్చి వరుస క్రమంలో పంపించి తాగునీరు అందించారు. దేవస్థానం ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సభ్యుడు అయ్యగారి భాస్కరరావు, సభ్యుడు శివశ్రీ, హెచ్‌ఎం వాకాడ వెంకటరమణ, విద్యా కమిటీ ఛైర్మన్ వీరాంజనేయులు, పీడీ ఎస్.ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. ✦ అగస్త్యేశ్వరాలయంలో అర్చకుడు అయినవిల్లి విజయానంద్ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం, క్షీరాభిషేకం జరిపించారు. అయ్యప్ప భక్తులు, శివస్వాములు ఆలయంలో దీపారాధన చేశారు. ✦ అష్టసోమేశ్వరాలయాల్లోని సోమేశ్వరం, వెంటూరులోని బాలాత్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామి, పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయాల్లో మూలమూర్తులకు ప్రత్యేక పుష్పాలంకరణలు చేశారు. సాయంత్రం విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఆలయాల్లో మహిళలు కార్తీకదీపాలు వెలిగించి దర్శనాలకు బారులు తీరారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో సోమేశ్వరస్వామి

ఏడిదలో శ్రీసయ్యవార పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి

కొత్తగా మరో 15 పోలింగ్ కేంద్రాలు

కొత్తపేట: కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం 262 పోలింగు కేంద్రాలు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 15 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు. 1200 మందికిపైగా ఓటర్లుంటే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కేంద్రాల స్థల మార్పులు, కొన సవరణలపై రాజకీయ పార్టీల నాయకులు, ఓటు నమోదు అధికారులు, తహసీల్దార్లతో సోమవారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆత్రేయపురంలో 2, రావులపాలెంలో 6, కొత్తపేటలో 6, ఆలమూరు 1 చొప్పున అదనంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు. రావులపాలెం, ఆత్రేయపురం మండలం కట్టుంగలో పోలింగ్ కేంద్రాలు శిథిలావస్థలో ఉండటంతో స్థలాలను మార్చుతున్నట్లు ప్రతిపాదనలు అందాయన్నారు. వీటిపై అభ్యంతరాలు తీసుకురావాలని ఆయన సూచించారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన ఎస్‌వీఎస్ ఆటోమొబైల్స్ ఎల్ఎల్‌పీ అధినేత డి.శ్రీధర్, పద్మజ దంపతులు రూ.1,40,999 విరాళాన్ని సోమవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం ఈవో అందించారు.

భక్తుల సేవలో సత్యనారాయణ

చెల్లూరు సర్వారాయ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసి పదవీ విరమణ చేసిన భక్తుడు, ఉద్యోగి రెడ్డి వెత్న సత్యనారాయణ ఆలయాల్లో గోవింద, శివ నామాలు భక్తుల నుదుటిపై తీర్చిదిద్దుతూ భగవంతుని సేవ చేస్తున్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ఆయన కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారాల్లో భక్తులకు గోవిందనామాలు దిద్దుతున్నారు. సోమవారాల్లో రామచంద్రపురం శివాలయంలో శివలింగాకృతులు, నామాలు వేస్తున్నారు. పట్టణంలో ఎక్కడ ఉత్సవాలు జరిగినా ఆయా చోట్ల నామాలు దిద్దుతున్నారు. పదవీ విరమణ అనంతరం భక్తులకు సేవచేయాలనే ఉద్దేశంతో ఈ పని ఎంచుకున్నానని ఆయన చెప్పారు. - న్యూస్‌టుడే, రామచంద్రపురం

ల్యాబ్ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల విరాళం

రాయవరం: రాయవరంలోని శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలలో ల్యాబ్ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు. స్కూలులో 1973-74 సంవత్సరంలో పదో తరగతి వరకు విద్యనభ్యసించిన కొవ్వూరి పుల్లారెడ్డి, ఎంపీ సుబ్రహ్మణ్యం,

విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కొవ్వూరి సత్తిరెడ్డి, జేవీ రామారావు, గొలుగూరి గోవిందరెడ్డి, నక్కిన వెంకటేశ్వరరావు, దొంతశెట్టి సత్యనారాయణ, నల్లమిల్లి రామ్‌గోపాలరెడ్డి, కర్రి ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాఠశాలకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాల కల్పనకు ముందుకొచ్చారు. ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత సత్తి రామారెడ్డి చేతుల మీదుగా రూ.2 లక్షల నగదును ఇన్‌చార్జి హెచ్‌ఎం పి.ఈశ్వరరెడ్డికి అందించారు. పాఠశాల హెచ్‌ఎం వి.శాంతిసునీత దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ ఛైర్మన్ దేవిశెట్టి చిన్ని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదాన సామగ్రి అందజేత

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయ నిత్యాన్నదాన సత్రంలో భోజనాలు వడ్డించేందుకు అవసరమయ్యే సామగ్రిని సోమవారం దాతలు ఈవో దుర్గాభవానికి అందించారు. సుమారు రూ.1.70 లక్షల విలువైన 825 కంచాలు, 300 గ్లాసులు, కూరలు వడ్డించేందుకు మూడు స్టీలుబండ్లు అన్నదాన సత్రానికి సమకూర్చారు. కార్యక్రమంలో దాతలు ఉప్పలగుప్తపు రామ్మోహనరావు, చంద్రశేఖర్, కుందా సత్యనారాయణ, ఓగోజు పురుషోత్తం సముద్రం, సత్తి శ్రీకాంత్‌రెడ్డి, పులగం శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దాడి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పాత్రలు అందిస్తున్న దాతలు

'నిందితుడు శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి'

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో ఈనెల 4వ తేదీన ఐదో తరగతి విద్యార్థిని నిర్ల రంజిత (10)ను హత్యచేసిన కేసులో నిందితుడు పెయ్యల శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ, ప్రోగ్రెసివ్ ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. పాతబస్టాండ్ నుంచి బ్యాంక్ సెంటర్ వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీగా సాగారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ అమాయక బాలికను హత్య చేయడం మానవత్వానికి మచ్చగా మిగిలిందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. హత్యచేసి ఆత్మహత్యగా మాయచేద్దామని కేసును పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేయడం మరింత దారుణమని పేర్కొన్నారు. ప్రదర్శనలో పీడీఎస్‌యూ నాయకులు కె.శ్రీకృష్ణ, దినేష్, పి.హేమంత్, టి.అఖిల్, ఆర్.రోహన్, అబ్బాస్, రామ్‌చరణ్, గణేష్‌లతో పాటు రామచంద్రపురం సెయింట్ ఏన్ గ్లోరియా, భాష్యం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో విద్యార్థులు, ప్రజా సంఘాల నేతలు

సఖి సురక్ష పథకం వినియోగించుకోండి

మండపేట, న్యూస్‌టుడే: సఖి సురక్ష పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ పెంచలయ్య కోరారు. సోమవారం డొక్కా సీతమ్మ భవనంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు వివిధ వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధరణ పరీక్షలు చేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మాట్లాడుతూ 30 ఏళ్లు దాటిన మహిళలు ముందుజాగ్రత్తగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, కౌన్సిలర్లు, సీఎంఎం సుజాత, మెప్మా ఆర్పీలు, సివోలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

అంగర: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారి డా.రత్నకుమారి సూచించారు. సోమవారం అంగర పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిధిలోని 27 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న ముగ్గురిని సీహెచ్‌సీకి తరలించారు. ఎంపీహెచ్‌ఈవో మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్‌ఈవో రామారావు, ఆరోగ్య సందర్శకురాలు మేరీమణి, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, స్టాఫ్‌నర్సు బంగారుపాప పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

అంగర, న్యూస్‌టుడే: అంగరలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా భరతనాట్య ప్రదర్శన ఏర్పాటుచేశారు. మండపేటకు చెందిన ప్రముఖ నాట్యాచారుడు వి.రామరాజు ఆధ్వర్యంలో పలువురు చిన్నారులు లయబద్ధంగా నృత్యంచేసి ఆకట్టుకున్నారు. కళాకారులకు నిర్వాహకులు జ్ఞాపికలు అందించారు. అనంతరం చిన్నారులతో గజ్జెలకు పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం అర్చకుడు బాలాబాలాజీ ఆచార్యులు, లోవరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు జ్ఞాపికలు అందించిన నిర్వాహకులు

పాఠశాలకు బీరువా వితరణ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలకు వాసవి క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో దాత కొనగళ్ల నారాయణరావు సోమవారం బీరువా బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ యెండూరి రాఘవకుమారి, వైస్ గవర్నర్ బోడా వీర్రాజు, కంకటాల మురళి, రాజా, వాకచర్ల సత్యవేణి, హెచ్‌ఎం బి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలి

ఆలమూరు (రావులపాలెం గ్రామీణం): ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో ఎ.రాజుకు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ తమ మండలానికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో రాజమహేంద్రవరం ఉందన్నారు. అమలాపురం, ముమ్మిడివరం సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల రాజమహేంద్రవరం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు.

భూ యాజమాన్య హక్కు అందిపుచ్చుకోవాలి

పామర్రు: పంచాయతీ పరిధిలోని గ్రామకంఠం భూముల్లో శాశ్వత నివాసాలు ఏర్పాటుచేసుకున్నవారికి భూయాజమాన్య హక్కు కల్పించేందుకు నిర్దేశించిన స్వామిత్వ గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎన్.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని ఎర్రపోతవరం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే సిబ్బంది ఇంటింటా కొలతలపై సర్వే చేశారన్నారు. అభ్యంతరాలుంటే సభలో చెప్పాలని, గ్రామ కార్యదర్శులు వారం రోజుల్లో కార్యాలయానికి నివేదిక పంపాలని సూచించారు. సర్పంచి పిల్లి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో సొసైటీ అధ్యక్షుడు సాపిరెడ్డి దొరబాబు, అధికారులు పాల్గొన్నారు. భట్లపాలికలో డిప్యూటీ ఎంపీడీవో భవానీశంకర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. రోజుకు రెండు గ్రామాల్లో ఈనెల 14 వరకు సభలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు.

ఐఎస్ఎన్‌కు మాతృవియోగం

సత్యవతి

మండపేట: మండపేట పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ, ఐఎస్‌డీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యినపకోళ్ల సత్యనారాయణ (ఐఎస్ఎన్) మాతృమూర్తి సత్యవతి (80) సోమవారం గొల్లపుంతలోని స్వగృహంలో కన్నుమూశారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, పలువురు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఐఎస్ఎన్‌ను పరామర్శించారు.

భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంచుకోవాలి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: చదువుతో పాటు విషయాన్ని సూటిగా చెప్పగలిగే నైపుణ్యాలను విద్యార్థులు పెంచుకోవాలని శరత్‌చంద్ర ఫౌండేషన్ కన్వీనరు కొమ్ముల మంగారాణి సూచించారు. నవంబరు 14న నిర్వహించే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ద్రాక్షారామ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఓడలరేవు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సహకారంతో పోటీలు ఏర్పాటుచేశారు. పాఠశాల పీడీ శ్రీనివాస్ విజేతలను ప్రకటించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సభ్య కార్యదర్శి అరవ విస్సు, ఎస్ఎంసీ ఛైర్మన్ కోన నాగజ్యోతి, ఇంజరపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలు

టిడ్కో గృహాలు.. అధ్వాన పరిసరాలు

సమస్యల వలయంలో నివాసితులు

పరిశీలన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఏడేళ్లుగా టిడ్కో గృహాల సముదాయం సమస్యల వలయంలో చిక్కుకుంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అరకొరగా కల్పించిన వసతుల నడుమ హడావుడిగా లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి తాళాలిచ్చేశారు. తాగునీటి వసతి లేదు. మురుగు కాలువల ఔట్‌లెట్ల నిర్మాణాలు సరిగా చేపట్టలేదు. గృహ సముదాయాలకు చేరుకునేందుకు అన్ని మార్గాల్లో కల్వర్టులు నిర్మించలేదు. కాలువల నిర్వహణ సరిగా లేదు. సకాలంలో చెత్త తొలగించి తరలించరు. ఇలా అన్నీ సమస్యలే కావడంతో ఇళ్లలో ఉండలేక సగం మంది ఖాళీచేసి వెళ్లిపోయారు. వీరిలో కొంతమంది కాస్త బాగున్న పట్టణ శివారు ప్రాంతాల్లో అద్దెకు ఉంటున్నారు.

వినియోగంలోకి రాని ట్యాంకు

రామచంద్రపురంలోని కొత్తూరులో 2018లో తొలివిడతలో 1088 గృహాలు నిర్మించారు. రెండో విడతలో కాకుండా ఇటీవలే మళ్లీ 960 గృహాలు మూడో విడతలో నిర్మించారు. వీటిలో వసతులు కల్పించే పనులు చేపట్టారు. ఏడేళ్లుగా పూర్తికాని నీళ్ల ట్యాంకు శిథిలమవుతుండగా పార్కు నిర్మాణానికి తీసుకొచ్చిన ఇనుప సామగ్రి తుప్పు పట్టిపోతున్నాయి. ఈ నేపథ్యంలో 1088 గృహాలు కేటాయించినా ప్రస్తుతం 400 మందే నివాసం ఉంటున్నారు..

మంగళగిరి ప్రజాదర్బార్‌లో వినతి..

గృహ సముదాయాలకు 40 అడుగుల అనుసంధాన రోడ్డు నిర్మించాలని గతంలో ప్రతిపాదించినా అనంతరం బుట్టదాఖలైంది. ఈ విషయమై స్థానిక కూటమి నాయకులు శ్రీనివాస్ ఇటీవల మంగళగిరి వెళ్లి ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందించారు. మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో నిర్మాణం జరగాలని, ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని పురపాలక సంఘం నుంచి సమాధానం రావడంతో రోడ్డు సమస్య అపరిష్కృతంగా మిగిలింది. మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజును వివరణ కోరగా ఆయా సమస్యలను వచ్చే ఏడాది మార్చి నాటికి పరిష్కరిస్తామన్నారు. టిడ్కో గృహాల్లోని సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుందని మంత్రి సుభాష్ చెప్పారని పేర్కొన్నారు. కనీస వసతులు కల్పించి మూడో విడతలో నిర్మిస్తున్న ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

ఆరేళ్లుగా నిరుపయోగంగానే పరికరాలు

కేశవరంలో పోలీస్ పికెట్ కొనసాగింపు

మండపేట గ్రామీణం: కేశవరంలో పంచాయతీ స్థల విషయమై చోటుచేసుకున్న వివాదం సోమవారం రెండో రోజూ కొనసాగింది. పశువుల ఆసుపత్రి సమీపంలోని గ్రామకంఠానికి చెందిన స్థలంలో షెడ్డు నిర్మాణానికి కొందరు అయ్యప్ప మాలధారులు ప్రయత్నించడంతో ఆదివారం పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అయ్యప్పస్వాములు రెండు రోజులుగా అక్కడే బైఠాయించి మౌనదీక్ష చేపట్టారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సుబ్బారావును వివరణ కోరగా వారితో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. మండపేట రూరల్ ఎస్సై వి.కిషోర్, సిబ్బందితో పికెట్ ఏర్పాటుచేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

(c) eenadu

కైలాస నాథుడికి కార్తిక దీపోత్సవం

కైలాస నాథుడికి గోదావరి తీరంలో భక్తిశ్రద్ధలతో కార్తిక దీపోత్సవం నిర్వహించారు. సోమవారం శ్రీఉమా కోటిలింగేశ్వరస్వామి దేవస్థానం, పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కోటి లింగాలఘాట్‌లో లక్ష దీపోత్సవం వైభవంగా సాగింది. పంతం కొండలరావు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో వేదపండితులు కార్తిక దీపం విశిష్టత వివరించారు. అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దంపతులు అఖండ జ్యోతిని వెలిగించి దీపోత్సవం ప్రారంభించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు, రాజమహేంద్రవరం సాంస్కృతికం

గోదావరికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు

దీపాలతో కాంతులీనుతున్న కోటిలింగాలఘాట్

స్కాన్ చేయండి.. పన్నులు చెల్లించండి

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం): మొబైల్ ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఇంటి పన్నులు సులభంగా చెల్లించవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వర్ణపంచాయతీ ఆన్‌లైన్ పోర్టల్ ప్రచార గోడ పత్రాలు ఆవిష్కరించారు. గ్రామ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి నుంచే డిజిటల్ విధానంలో పన్నులు చెల్లించే విధానాన్ని సర్కారు అమలు చేస్తోందన్నారు. డిజిటల్ విధానం ద్వారా గత రెండు నెలల్లోనే రూ.73 లక్షల మేర ఇంటి పన్నులు ప్రజలు చెల్లించారన్నారు. http:///swarnapanchayat.apcfss.in లింక్ ద్వారా ఈ సౌకర్యం కల్పించినట్లు వివరించారు.

నగదు పురస్కారాలకు పీహెచ్‌సీలు ఎంపిక

ధవళేశ్వరం: కాయకల్ప కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, ఎన్‌హెచ్‌ఎం మిషన్ డైరెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య నాణ్యతా ప్రమాణాలు, సూచికల ప్రకారం ఉత్తమ వైద్య ఆరోగ్య సేవలు అందించిన కేంద్రాలు.. నగదు పురస్కారాలకు ఎంపికైనట్లు డీఎంహెచ్‌వో డా.వెంకటేశ్వరరావు తెలిపారు. అనపర్తి మండలం రామవరం పీహెచ్‌సీ మొదటి బహుమతి (రూ.లక్ష నగదు), బిక్కవోలు పీహెచ్‌సీకి ద్వితీయ బహుమతి (రూ.50వేలు) కుతుకులూరు పీహెచ్‌సీకి మూడో బహుమతి(రూ.25వేలు)ను దక్కించుకున్నాయి. రాజమహేంద్రవరం వీఎల్‌పురం యూపీహెచ్‌సీకి మొదటి బహుమతి లభించింది. నరేంద్రపురం 2, పేరారామచంద్రాపురం, కంసాయిపాలెం గ్రామ ఆరోగ్య కేంద్రాలు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. వెలెనెస్ కేంద్రాలకు వరుసగా రూ.50 వేలు, రూ.35 వేలు, రూ.25 వేలు నగదు పురస్కారం ఇవ్వనున్నారు.

మంటలేని వంట.. ఆరోగ్యమేనంట..!

పండ్లు, డ్రైఫ్రూట్స్, కూరగాయ ముక్కలు, మొలకలతో మెను

జీవన శైలి

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

జీవనశైలిలో వస్తున్న మార్పులు అనారోగ్యానికి కారణమవుతున్నాయి. ఇటీవల నిర్వహించిన సర్వేలో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడేవారి సంఖ్య పెరుగుతుందని తేలింది. వీటిని అధిగమించేందుకు వ్యాయామంతోపాటు ఆహార అలవాట్లు మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది భోజనానికి బదులుగా తేలికైన, ఆరోగ్యకరమైన ఆహారంపై దృష్టిసారిస్తున్నారు. కేలరీలు ఎక్కువ కాకుండా ప్రొటీన్‌తో శక్తి వచ్చేలా విటమిన్లు సమతూకంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పండ్లు, డ్రైఫ్రూట్స్, మొలకలు, కూరగాయల ముక్కలనే ఆహారంగా తీసుకుంటున్నారు.

జిల్లాలో ఎన్‌సీడీ 2.0, ఆరోగ్య సర్వేలు ఏం చెబుతున్నాయంటే

18.24 శాతం :	రక్తపోటు బాధితులు
15.54 శాతం :	మధుమేహం
34.4 శాతం :	ఊబకాయం

తెరపైకి సంస్థలు

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వైద్యుల వద్దకే వెళ్లి ఇలాంటి సమతూకమైన ఆహారాన్ని కొన్ని సంస్థలు విక్రయిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు పెద్దాపురం, సామర్లకోట, తుని, రామచంద్రపురం, అమలాపురం తదితర పట్టణాల్లోనూ ఈ తరహా ఆహారాన్ని పలు సంస్థలు అందిస్తున్నాయి.

నగరాల్లో అధిక విక్రయాలు

రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లోని పలు ప్రైవేటు సంస్థలు ఈ ఆహారాన్ని పది అరలతో కూడిన డబ్బాల్లో వేసి ఉద్యోగులకు విక్రయిస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలోనే అధికంగా వీటిని ఉద్యోగులు, సిబ్బంది కొనుగోలు చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ఓ సంస్థ ఏకంగా రోజుకు ఈ ఆహారంతో కూడిన 500 డబ్బాలను విక్రయిస్తుందంటే ఏ స్థాయిలో వీటిపై మక్కువ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

ఏం ఉంటాయంటే

ఆయా సంస్థలు అందించే డబ్బాల్లో ప్రధానంగా మూడు రకాల పండ్లు, రెండు రకాల కూరగాయల ముక్కలు, రెండు రకాల మొలకలు, మూడు రకాల డ్రైఫ్రూట్స్, 100 ఎంఎల్ రాగి జావ ఉంటున్నాయి. వీటిని సమతూకంలో అందజేస్తున్నారు.

ఉదయం, మధ్యాహ్నం ఆహారంలో పండ్లు, కూరగాయలు ముక్కలు, నట్స్, మొలకలు తీసుకుంటే మెటబాలిజం మెరుగై రోజంతా ఉత్సాహంగా ఉంటారు. మధుమేహం హెచ్చుతగ్గులు ఉండవు. శరీరానికి కావాల్సిన పోషకాలు తక్కువ ఆహారంలోనే అందుతాయని **ఆహార నిపుణురాలు ఎంఎస్ ఆర్ఎస్ హిమజ** తెలిపారు.

ఇవీ లాభాలు..

✤ ఈ ఆహారంలో ఖనిజాలు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ✤ శరీరంలో వ్యర్థ పదార్థాలను తొలగించి రక్తశుద్ధి చేస్తాయి. ✤ తక్కువ కేలరీలతో ఎక్కువ శక్తినిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి ఎంపిక. ✤ జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

విలీనం.. ఓ మాయాజాలం..!

కొలిక్కిరాని ప్రక్రియ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరం, చుట్టుపక్కల విలీన ప్రతిపాదిత గ్రామాల్లో ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడం లేదు. నగరంతోపాటు, ఆయా గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కొర్రీ పడుతోంది. ఈ ప్రభావం ఆయా గ్రామాల అభివృద్ధిపై పడుతోంది. పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులు వంటి సదుపాయాల కల్పనకు ఇబ్బందులు తప్పడం లేదు.

పాలక వర్గం లేక.. ప్రగతి పడక

రాజమహేంద్రవరం నగరంలో 2021-22 నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడం లేదు. 2019 ఏడాదిలో గత మున్సిపల్ పాలకవర్గం గడువు ముగిసింది. ఇప్పటి వరకూ ఎన్నికలు జరగలేదు. పాలకవర్గం లేకపోవడంతో అర్బన్‌లో సుమారు రూ.100 కోట్ల వరకూ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. వీటితోపాటు కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా రావాల్సిన ఉంది. తాజాగా జిల్లా పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరంలో పర్యటించిన మంత్రి నారాయణ దీనిపై స్పందించారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో నిధుల సేకరణకు పాలకవర్గం ఉండాల్సిందేనన్నారు. త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.

అడుగడుగునా అడ్డంకులు

రాజమహేంద్రవరం అర్బన్‌కు ఆనుకొని శివారులో గ్రామ పంచాయతీలను విలీనం చేసేందుకు కొన్నేళ్ల కిందట ప్రతిపాదనలు చేశారు. శాటిలైట్‌సిటీ, కాతేరు, హుకుంపేట, బొమ్మూరు, ధవళేశ్వరం, పిడింగొయ్యి, రాజవోలు, తొర్రేడు, వెంకటనగరం, వేమగిరి పంచాయతీలను ఈ జాబితాలో చేర్చారు. నగరానికి కేవలం అయిదు కి.మీ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలను మాత్రమే విలీనం చేసి మహా రాజమహేంద్రవరంగా ఏర్పాటు చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నాలు చేశారు. దీనిలో భాగంగా గ్రామ సభలు సైతం నిర్వహించారు. గవర్నర్ సైతం పది గ్రామ పంచాయతీలకు గెజిట్ విడుదల చేశారు. ఈ క్రమంలో గత వైకాపా ప్రభుత్వం ఎన్నికలకు తెరలేపింది. అప్పటికప్పుడు ప్రత్యేక జీవోతో విలీన ప్రతిపాదనలకు మళ్లీ బ్రేకులు వేశారు.

మాకులేవా ఏకరూప దుస్తులు

హైస్కూల్ ప్లస్ విద్యార్థుల ఆవేదన

న్యూస్‌టుడే, చాగల్లు, నిడదవోలు

ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.. అదే ఆవరణలో ఉంటున్న తమను విస్మరించారని హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమై అయిదు నెలలు కావస్తున్నా జిల్లాలోని హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు ఇంత వరకు ఇవ్వలేదు సరికదా ఆ దిశగా ఆలోచన కూడా చేయకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పాఠ్యపుస్తకాలు, వర్క్‌నోట్ బుక్స్..

హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్‌నోట్‌బుక్‌లు అందించారు. ఏకరూప దుస్తులు అందించకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సి వచ్చింది. మూడు జతలకు ఒక్కో విద్యార్థి సుమారు రూ.3,600 వరకు వెచ్చించాల్సి వచ్చింది. ఇలా జిల్లాలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఏకరూప దుస్తుల పంపిణీకి సంబంధించి ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని డీఈవో వాసుదేవరావు తెలిపారు.

మన పొగాకు విలువ రూ.856 కోట్లు

ముగిసిన వర్జీనియా విక్రయాలు

గోపాలపురం, దేవరపల్లి, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని దేవరపల్లి, గోపాలపురం వేలం కేంద్రాల్లో వర్జీనియా పొగాకు విక్రయాలు ముగిశాయి. ఈ రెండుచోట్లా 2024-25 సీజన్‌కు సంబంధించి పొగాకు కొనుగోళ్లు మార్చి 24న ప్రారంభమై నవంబరు 8వ తేదీ రాత్రి వరకు.. మొత్తం 182 రోజుల పాటు సాగాయి. హైగ్రేడ్, మధ్యస్థ పంట అమ్మకాలలో రైతులకు గిట్టుబాటు ధర లభించింది. చివరిలో లోగ్రేడ్ పొగాకు ధర పడిపోయింది. అయినా సరాసరి చూస్తే రైతులకు ఈ ఏడాది లాభదాయకంగానే ఉంది.

రికార్డు స్థాయిలో ధర...

పొగాకు పండించడం మొదలుపెట్టినప్పటి నుంచి ఎప్పుడూ లేని విధంగా ఈ సీజన్‌లో రికార్డుస్థాయి ధర పలికింది. రెండు వేలం కేంద్రాల్లో నాణ్యమైన కిలో పొగాకు అత్యధిక ధర రూ.453, అత్యల్ప ధర రూ.49 గా ఉండి సరాసరి ధర సుమారు రూ.305 వరకు పలికింది. కొనుగోళ్లు చేసిన 182 రోజుల్లో చివరి 30 దినాలు లోగ్రేడ్ పొగాకు ధర పతనమైంది. మొదట్లో కిలో పొగాకు రూ.150 పైబడి.. చివరిలో కేవలం రూ.49 నుంచి 60 లోపు మాత్రమే కొనుగోలు చేశారు.

గోపాలపురం వేలం కేంద్రంలో పొగాకు బేళ్లు

2024-25 ఏడాదిలో ఇలా..

- 9,693 హెక్టార్లు.. పొగాకు సాగుకు అనుమతి
- 10,203 హెక్టార్లు.. సాగు చేసిన పంట
- 22.33 మిలియన్ల కిలోలు.. అమ్మకాలకు అనుమతి
- 28.24 మిలియన్ల కిలోలు.. విక్రయమైన పంట
- రూ.856.52 కోట్లు.. మొత్తం వ్యాపారం

పోటీ మొదలైంది..!

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అథ్లెటిక్స్ పురుషులు, మహిళల ఛాంపియన్‌షిప్, వర్సిటీ జట్టు ఎంపికలు రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 50 కళాశాలలకు చెందిన 350మంది క్రీడాకారులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

అంతటా అప్రమత్తం..!

దేశ రాజధాని దిల్లీ ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ దళాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. నగరంలో వివిధ ప్రాంతాల్లో పోలీసులను వాహనాలను తనిఖీ చేశారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

కర్షక కష్టం అద్దం పట్టేలా..!

నిడదవోలు రైల్వేస్టేషన్‌ను అమృత్ పథకం నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. దీనిలో భాగంగా స్టేషన్‌కు వివిధ రకాల హంగులు కల్పిస్తున్నారు. స్వాగత ద్వారం దాటిన వెంటనే స్టేషన్‌లోకి అడుగుపెట్టే సమయంలో ప్రయాణికులకు ఆహ్లాదం కలిగే విధంగా ఈ ప్రాంత వ్యవసాయ ప్రాధాన్యం తెలిపేలా రెండు ఎద్దులతో రైతు నాగలి పట్టి పొలం దున్నతున్నట్లుగా ఏర్పాటు చేసిన విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. – న్యూస్‌టుడే, నిడదవోలు

కొండెక్కకుండానే సత్యదేవుని ప్రసాదం

అన్నవరం: అన్నవరం సత్యదేవుడి గోధుమ నూక ప్రసాదం ఎంతో ప్రత్యేకం. అడ్డాకులో ఇచ్చే ఈ ప్రసాదం ఆలయానికి వచ్చే భక్తులకేకాదు. దూర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లేవారికీ రాజమహేంద్రవరం-విశాఖ జాతీయ రహదారి ఆనుకుని ఉన్న నమూనాలయాల్లో అందుబాటులో ఉంటుంది. 150 గ్రాముల ప్యాకెట్ ధర రూ.20. ఏటా సుమారు 1.80 కోట్ల ప్యాకెట్లు విక్రయిస్తారు. రోజుకు సరాసరి 40-50 వేల ప్యాకెట్లు అమ్ముతారు. రత్నగిరిపై ప్రసాదం కౌంటర్లలోనే కాకుండా కొండ దిగువన మెట్ల మార్గం తొలిపావంచాల వద్ద ప్రత్యేక కౌంటర్‌లోనూ లభిస్తోంది. హైవే మార్గాల్లో సత్యదేవుని నమూనాలయాలు ఉన్నాయి. ఇక్కడా ప్రసాదం ప్యాకెట్లు విక్రయిస్తుంటారు. కొండపై రోజూ సరాసరి 30 వేల ప్యాకెట్లు, కొండ దిగువన 20 వేల ప్యాకెట్లు విక్రయిస్తారు. కార్లు, బస్సులు, ఇతర వాహనాల్లో వెళ్లే భక్తులు ఇక్కడ ఆగి స్వామిని దర్శించుకుని ప్రసాదం కొనుగోలు చేసి వెళ్తుంటారు.

ప్రసాదం ప్యాకెట్లు

మీకు ? తెలుసా

హైవేపై నమూనాలయం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కళ్లారా చూశాం.. నివేదిక అందిస్తాం..!

చిట్యాలలో పంట దెబ్బతిన్న రైతులతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

మొంథా తుపాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటలను కేంద్ర బృంద సభ్యులు క్షేత్ర స్థాయిలో సోమవారం సాయంత్రం పరిశీలించారు. గోపాలపురం మండల చిట్యాల-వెంకటాయపాలెం గ్రామాల మధ్య ఉన్న పొలాలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ప్రాథమిక అంచనా నివేదికను వ్యవసాయాధికారులు బృంద సభ్యులకు అందించారు. కొన్నేళ్లుగా కొవ్వాడ కాలువ కారణంగా వేలాది ఎకరాలు నీట మునుగుతున్నాయని రైతులు వారి దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుస్వామి, జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఎంఏడిటీఈ సిడబ్ల్యూసి డైరెక్టర్ శ్రీనివాసు బైరీ, విద్యుత్తు మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తిసింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్ మీనా, ఉన్నతస్థాయి అధికారి దిల్లీరావు, కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు ఉన్నారు.

- న్యూస్‌టుడే, గోపాలపురం

పీత.. ధర మోత

తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలేనికి చెందిన సంగాడి కామేశ్వరరావు సోమవారం సముద్రంలో రెండు కేజీల పసుపు రంగు పీత చిక్కింది. దీనిని ఓ వ్యక్తి రూ.4వేలకు కొనుగోలు చేశాడు.

–న్యూస్‌టుడే, తాళ్లరేవు

పీజీఆర్ఎస్‌కు 185 వినతులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వివిధ సమస్యలపై మొత్తం 185 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూ శాఖ పరిధిలోనివే 70 ఉన్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని 49 ఉండగా మిగతావి వివిధ శాఖల పరిష్కరించాల్సిన అర్జీలు వచ్చాయి. కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో అప్పలకొండ ఇతర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నిర్ణీత కాలవ్యవధిలో వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

రూ.97.12 కోట్లు వదిలేశారు..!

పదేళ్లుగా లావాదేవీలు జరపని ఖాతాల్లో సొమ్ము ఇది

ఈనాడు, రాజమహేంద్రవరం

జిల్లాలో పదేళ్లకు పైబడి బ్యాంకుల్లో లావాదేవీలు జరగని ఖాతాల్లో మూలుగుతున్న సొమ్ములను సదరు వ్యక్తులు, నామినీలు తిరిగి పొందడానికి భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) అవకాశం కల్పించింది. దీని కోసం 'మీ డబ్బు-మీ హక్కు' పేరుతో అవగాహన కల్పిస్తోంది. జిల్లాలో ఇలాంటి ఖాతాల్లో రూ.97.12 కోట్లు ఉందని చెబుతున్నారు.

నగదు వివరాలు (రూ.కోట్లలో)

వివరం	ఖాతాలు	నగదు
వ్యక్తిగత	5,09,614	75.05
పరిశ్రమలు	20,180	17.87
ప్రభుత్వ	5,154	4.21
మొత్తం	5,34,948	97.12

కారణం ఏదైనా..

చాలా ఖాతాలు బ్యాంకుల్లో లావాదేవీలు జరగకుండా ఉండిపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. ఖాతాదారులు మృతి చెందడం, ఖాతా తెరిచినప్పుడు నామినీ పేర్లు నమోదు కాకపోవడం.. చాలా స్వల్ప మొత్తంలో నగదు ఉండడం, ఇతర వివరాల్లో లోపాలు, చిరునామాల మార్పు వంటి కారణాలతో నిల్వలు ఉండిపోతున్నాయి.

ధ్రువపత్రాలు చూపిస్తే..

బ్యాంకు ఖాతాల్లో ఉండిపోయిన డబ్బులను సదరు ఖాతాదారులు, నామినీలు సరైన ధ్రువపత్రాలు సమర్పించి పొందవచ్చు. ఖాతాదారులు మరణిస్తే.. మరణ ధ్రువపత్రం, కుటుంబ సభ్యుల అంగీకార పత్రాలు వంటివి తీసుకెళ్లి నామినీగా ఉన్న వారు సొమ్ము తీసుకోవచ్చు. ఖాతాదారు ఉంటే తమకు సంబంధించిన పత్రాలు తీసుకెళ్లి ఈకేవైసీ చేయించుకోవడం ద్వారా ఖాతాలు పునరుద్ధరణ చేసుకుని డబ్బులు తీసుకోవాలి. సరైన పత్రాలు తీసుకెళ్లి నగదు తీసుకోవచ్చని లీడ్ బ్యాంకు మేనేజర్ డీవీ ప్రసాద్ తెలిపారు.

శ్రద్ధాంజలి

జననం: 05.04.1949
మరణం: 10.11.2025

కీ॥శే॥ శ్రీ చెరుకూరి రామారావు గారు
ఛైర్మన్, చెరుకూరి గ్రూప్

చెరుకూరి గ్రూపు ఫౌండర్ & ఛైర్మన్ శ్రీ చెరుకూరి రామారావు
తేదీ: 10-11-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ భువి నుండి దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
మీరు చేసిన సమాజ సేవ, మీ మంచితనం, పని పట్ల మీ అంకితభావం మాకు మార్గదర్శకం..
బరువెక్కిన హృదయాలతో... మీ కుటుంబ సభ్యులు, చెరుకూరి గ్రూపు

(c) eenadu

వైభవంగా కార్తిక దీపోత్సవం

ఉండ్రాజవరం: మండలం వెలివెన్నులో కార్తిక దీపోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. జ్యోతిర్లింగం, వివిధ దేవతామూర్తుల రూపాలలో దీపాలు ఏర్పాటు చేశారు. నది హారతి భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బురుగుపల్లి శేషారావు, వెల్లంపల్లి భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

జీవన ప్రమాణ ధ్రువపత్రం పొందొచ్చు ఇలా..

మీ కోసం

న్యూస్‌టుడే, ఆత్రేయపురం: ఇండియా పోస్ట్ పేమెంటు బ్యాంకు ద్వారా జీవన ధ్రువ పత్రాన్ని పింఛనుదార్లు వారివారి సంస్థలకు ఆన్‌లైన్‌లో అందించేలా భారతీయ తపాలా శాఖ ఏర్పాట్లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన వారంతా తమ పింఛన్లను పునరుద్ధరించుకునేందుకు ఆయా సంస్థల కార్యాలయాల్లో ఏటా నవంబరులో జీవన ధ్రువపత్రం (లైఫ్ సర్టిఫికెట్) ఇవ్వాల్సి ఉంటుంది. వృద్ధులైన కుటుంబ పింఛనుదారులు ఆయా కార్యాలయాలకు వెళ్లి ఈ పత్రం సమర్పించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తపాలాశాఖ తన అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరు అనుసంధానించి లైఫ్ సర్టిఫికెట్ అందించనుంది.

ఎలా చేయాలంటే..: గూగుల్ ప్లేస్టోర్ నుంచి పోస్ట్ ఇన్ఫో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లో చరవాణి నంబరు, పేరు, చిరునామా, పిన్ కోడ్ నమోదు చేసి సంబంధిత సంస్థకు పంపాలి. ఫోన్ ఓటీపీ ద్వారా నిర్ధారించుకుని వారు సంబంధిత తపాలా కార్యాలయానికి పంపుతారు. అనంతరం సమీప తపాలా కార్యాలయానికి చెందిన ఉద్యోగి వారి ఇంటికి వచ్చి మొబైల్ కిట్ ద్వారా వేలిముద్రలు సేకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అందిస్తారు. బయోమెట్రిక్ విధానంలో ఆధార్‌తో అనుసంధానమై ఉండటంతో పింఛనుదారుల సంస్థ నుంచి సర్టిఫికెట్ అందినట్లు వారి చరవాణికి సమాచారం వస్తుంది. ఇంటి వద్దనే సులభంగా, సురక్షితంగా ఈ సేవలను వినియోగించుకోవాలని తపాలా శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇందుకు కేవలం నామమాత్ర రుసుము ఉంటుందన్నారు.

వచ్చేనెల 13న జాతీయ లోక్ అదాలత్

కోటగుమ్మం, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత తెలిపారు. సోమవారం రాజమహేంద్రవరం న్యాయమూర్తులతో ఆమె సమావేశమయ్యారు. లోక్ అదాలత్‌లో రాజీ యోగ్యమైన అన్ని కేసులు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసుల జాబితాను జిల్లా న్యాయసేవాధికార సంస్థకు అందించాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల నుంచి కేసుల వివరాలు తెలుసుకున్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు కృష్ణకుమారి, ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అతివకు ఆర్థిక భరోసా

– న్యూస్‌టుడే, మామిడికుదురు

అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రమణ

స్వయం సహాయక సంఘాల్లో వ్యవసాయ భూములు ఉన్న సభ్యులు బహుముఖ ప్రయోజనాలు పొందేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వివిధ పంటల సాగులో నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసి నిర్వహణ చేయిస్తున్నారు. వారి అవసరాల మేరకు ఆర్థిక భరోసా కల్పించి సుస్థిరాభివృద్ధి బాటలో నడిపేలా చర్యలు చేపడుతున్నారు. దీంతో రైతులు ఆర్థికాభివృద్ధి ఫలాలు అందిపుచ్చుకుంటూ పురోగమిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,780 మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. వీటికి గాను రూ.2.77 కోట్ల మేర రివాల్వింగ్ నిధులు సమకూర్చారు.

మండలానికి వంద చొప్పున..

సొంతంగా లేదా కౌలు చేస్తున్న 18 నుంచి 58 ఏళ్ల లోపు వయసున్న మహిళలు 15 నుంచి 20 మంది వరకు రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్‌పీజీ)గా ఏర్పాటు చేశారు. సుమారు 35 సంఘాలకు ఒకటి చొప్పున రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి మండలానికి వంద చొప్పున ఎఫ్‌పీజీలను సిద్ధం చేసి వారికి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రివాల్వింగ్ ఫండ్ అందజేస్తున్నారు. లక్ష్యాల మేరకు సంఘాల ఏర్పాటుకు కార్యాచరణ చేస్తున్నట్లు కోనసీమ జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఎం.ఎస్. ఆదిత్య తెలిపారు.

ఒనగూరే ప్రయోజనాలివీ..

● రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని మహిళలు ఉత్తమ వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ విలువ పెంచుకుని ఆదాయాన్ని వృద్ధి చేసుకుంటారు.
● క్రమబద్ధమైన పొదుపు పాటించడం సహా అన్ని విషయాల్లోనూ సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు.
● ప్రకృతి వ్యవసాయ విధానాలు, వర్మికంపోస్టు యూనిట్ల ఏర్పాటు, ఉత్పత్తుల నాణ్యత, గ్రేడింగ్, నిల్వ చేసుకోవడం ద్వారా అధిక ఆదాయం పొందుతారు.
● సంఘాలకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ అండగా ఉంటుంది. వారికి అవసరమైన సేవలు, సౌకర్యాలు కల్పిస్తాయి. సమస్యలను గుర్తించి సాంకేతిక పరిజ్ఞానంతో వాటికి పరిష్కారాలను సూచిస్తాయి. మార్కెట్ తాజా సమాచారం, ఆర్థిక వనరుల కల్పన, ఉత్పత్తుల విలువ పెంచేందుకు కావాల్సిన వసతులను సమకూరుస్తాయి.

కార్తికేయను అభినందిస్తున్న ప్రధానాచార్యురాలు జ్యోతి, అధ్యాపకులు

ఆల్‌ఇండియా బాక్సింగ్ పోటీలకు నిడదవోలు విద్యార్థి

నిడదవోలు: ఆల్ ఇండియా పురుషుల బాక్సింగ్ పోటీలకు నిడదవోలు వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థి బి.కార్తికేయ ఎంపికైనట్లు ప్రధానాచార్యురాలు డాక్టర్ కె.జ్యోతి సోమవారం తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ కాలేజీ ఎట్ కం యూనివర్సిటీ బాక్సింగ్ పోటీల్లో కార్తికేయ 103 కేజీల విభాగంలో ప్రతిభ చూపి బంగారు, 96 కేజీల విభాగంలో రజత పతకాలు సాధించి వచ్చే నెల 15, 16వ తేదీల్లో హరియాణాలోని కురుక్షేత్ర విశ్వవిద్యాలయంలో జరిగే ఆల్ ఇండియా పురుషుల బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం కళాశాలలో జ్యోతితోపాటు వైస్ ప్రిన్సిపల్ ఇ.నాగేశ్వరరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జి ఎం.పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ సుబ్బారావు, అధ్యాపకులు ఎస్.నాగేశ్వరరావు, డి.ప్రదీప్ తదితరులు అభినందించారు.

దిల్లీ పేలుళ్లతో విమానాశ్రయంలో అప్రమత్తం

కోరుకొండ, న్యూస్‌టుడే: దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో రాజమహేంద్రవరం విమానాశ్రయంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్రదాడులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తగా విమానాశ్రయాన్ని రెడ్ అలర్ట్‌లో ఉంచారు. రాకపోకలు సాగించే వారిని క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. రాత్రి 11.30 గంటలకు విమానాశ్రయం ప్రధానద్వారం వద్ద వాహనాలను తనిఖీ చేశారు. సీఐ వై.సత్యకిషోర్ ఆధ్వర్యంలో రాకపోకలు సాగించే వాహనదారులను నిలిపి పోలీసులు రికార్డులు పరిశీలించారు. విమానాశ్రయంలో ఎస్పీఎఫ్, పోలీసు సిబ్బందిని అదనంగా నియమించారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

అయ్యన్నపాత్రుడు దంపతులకు స్వాగతం పలుకుతున్న అధికారులు, అర్చకులు

పురాతన ఆలయాలకు ఘనమైన చరిత్ర

● స్పీకర్ అయ్యన్నపాత్రుడు

దేవరపల్లి, న్యూస్‌టుడే: పురాతన ఆలయాలకు ఘనమైన చరిత్ర ఉంటుందని, వాటిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలోని శ్రీ గౌరీ సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని అయ్యన్న పాత్రుడు, పద్మావతి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. వారికి కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామి వారి దర్శనం చేయించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కార్తిక సోమవారం శివుడి దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

రాజానగరం: రాష్ట్ర కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజానగరం మండలం పాలచర్లకు చెందిన గంగిశెట్టి వీరవెంకట సూర్యసత్యనారాయణ(చంటిబాబు) నియమితులయ్యారు. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి సేవలు అందించారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. గతంలో చాగల్నాడు ఎత్తిపోతల పథకం డైరెక్టర్, ఉమ్మడి జిల్లా పార్టీ కార్యదర్శిగా, గాడాల సొసైటీ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

- గంగిశెట్టి వీరవెంకట సూర్యసత్యనారాయణ

ఏపీ నాగవంశం..

నిడదవోలు: నిడదవోలుకు చెందిన తెదేపా నాయకుడు కాళ్ల లక్ష్మణరావు ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కష్టకాలంలోనూ పార్టీ వెన్నంటే ఉన్నారు. ఆయన విధేయతకు అధిష్ఠానం పట్టం కట్టింది.

- లక్ష్మణరావు

కార్మిక సంక్షేమ బోర్డుకు..



రాజానగరం: ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడిగా తెదేపా రాజానగరం గ్రామకమిటీ అధ్యక్షుడిగా నీలపాల అరవరాజు నియమితులయ్యారు. రాజానగరం గ్రామ సర్పంచిగా, మండల తెలుగురైతు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.

- నీలపాల అరవరాజు

నేడు, రేపు గోదావరి జలాలు నిలుపుదల

బొమ్మూరు: గోదారి పైపులైన్లకు సంబంధించిన అత్యవసర పనుల నిమిత్తం మంగళవారం, బుధవారం గోదావరి నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వెంకటగిరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజానగరం, కడియం, రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతాల ప్రజలు గమనించాలన్నారు. 13వ తేదీన యథావిధిగా నీరు అందిస్తామన్నారు.

కీర్తిచక్ర శ్రీనివాస్‌ను గోపినాథంలో దైవంలా కొలుస్తారు

● అమరవీరులకు నివాళుల కార్యక్రమంలో కుటుంబ సభ్యులు

శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

రాజానగరం, న్యూస్‌టుడే: గంధపుచెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో హత్యకు గురైన కీర్తిచక్ర, ఐఎఫ్‌ఎస్ పందిళ్లపల్లి శ్రీనివాస్‌ను కర్ణాటకలోని గోపినాథం, పరిసర గ్రామాల ప్రజలు దైవంలా కొలుస్తున్నారని శ్రీనివాస్ సోదరుడు సత్యనారాయణ, సోదరి గరిమెళ్ల రాజ్యలక్ష్మి తెలిపారు. అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం దివాన్‌చెరువు అభయారణ్యంలోని స్తూపం వద్ద అటవీశాఖ అధికారులతో పాటు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వారిద్దరూ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఆనాడు శ్రీనివాస్ కట్టించిన మారియమ్మ గుడిలో అతని చిత్రపటాన్ని స్థానికులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస్‌ను హతమార్చిన వాగు పక్కనే స్మారక స్థూపాన్ని నిర్మించారు. మరణానంతరం 1992లో కేంద్ర ప్రభుత్వం కీర్తిచక్ర పురస్కారాన్ని ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని దెహ్రాదూన్‌లో ఏటా శ్రీనివాస్ స్మారక ప్రసంగం ఇప్పిస్తున్నారు. అటవీశాఖ అధికారులకు ఇచ్చే శిక్షణలో ఇప్పటికీ అతని జీవితాన్ని పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. మారియమ్మ ఆలయంతో పాటు ఆయన పేరు మీద నిర్మించిన కమ్యూనిటీ హాలు ఎదుట శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు' అని పేర్కొన్నారు. గోపినాథం అటవీ కార్యాలయం వద్ద శ్రీనివాస్‌పై డాక్యుమెంటరీని ఇప్పటికీ ప్రదర్శిస్తున్నారని వివరించారు. ఏపీఎఫ్‌డీసీ రీజనల్ మేనేజర్ శ్రీకంఠనాథరెడ్డి మాట్లాడుతూ అటవీ అమరవీరుల జీవితాలను సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ ఉప సంచాలకులు హరగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామారావు, డీఎఫ్‌వో వి.ప్రభాకరరావు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు గరిమెళ్ల రోహిత్‌కుమార్, రూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

(రూల్ 8(1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు. లోన్ అకౌంట్ నెం. AMLPMTF2209280002

[illegible]

ప్రదేశం: కాకినాడ
తేదీ: 06-11-2025

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగల్రావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792 / 2537782, మొబైల్ నెంబర్: 93245 17291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX - IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న... హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ... లిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" ... తేది: 28.11.2025 న విక్రయించబడుతుందని ... సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ... స ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేదీ & సమయం: 28.11.2025, ఉ॥ 12.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1) ఋణగ్రహీతలు: 1) M/s.గజానన ట్రేడర్స్ ... డి.నెం.3-129, కాత్రావులపల్లి రోడ్డు, బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా ... (మేనేజింగ్ పార్ట్‌నర్: M/s.గజానన ట్రేడర్స్) ... కాకినాడ అర్బన్, తూర్పు గోదావరి జిల్లా ... పార్ట్‌నర్: M/s.గజానన ట్రేడర్స్), డి.నెం.5-117 ...

[illegible]

తేది: 05.11.2025, ప్రదేశము: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

(రూల్ 8(1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు. లోన్ అకౌంట్ నెం. AMLPMTF2111280006

... సిటీ యూనియన్ ఫైనాన్స్ ... మేరకు 09-11-2022 ... ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ... తదనంతరం ది.30-11-2022 ... లిమిటెడ్ పేరు మార్పుకు ... వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ... శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ... అధీకృత అధికారి అయిన ఈ ... ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ ... , 2002 (54 ఆఫ్ 2002) ... 2002 నందలి సెక్షన్ 13(12)కు ... ములతో ఋణగ్రహీతలు:

[illegible]

... AMLPMTF2111280006 క్రింద ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ... 8529/2021 ద్వారా ...

స్థిరాస్తి షెడ్యూలు వివరములు

... ఉభయ గోదావరి ... 0.90 సెంట్లు విస్తీర్ణములో ... 26 అ॥ వెడల్పుగల రోడ్డు ... అ॥; పడమర: వి.సత్యవతికి ... రోడ్డు 45.9 అ॥.

ప్రదేశం: కాకినాడ
తేదీ: 07-11-2025

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్, తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ పేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

JOBS

Kakatiya Constructions Hiring now! Inviting Applications for Project Manager (Min 8-10 Yrs Exp.) and Junior Engineers (0-3yrs Exp.) Qualification Polytechnic/ B.Tech Civil / Degree. Mail: hrkakatiyaconshyd@gmail.com. ✆ 79813 18373.

EENADU Classifieds

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 11-11-2025 to 16-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.

WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పని చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్, ✆ 96035 93843.

శ్రీనివాస గ్రూప్, VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. బో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. బో+ వ+ జీతం: 16 - 18K. ✆ 97052 97788, 95151 08830.

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ప్రముఖ సంస్థలో కంప్యూటర్‌పై టైపింగ్ స్పీడ్ గల అభ్యర్థులు (Female) కావలెను. జీతం: 12,000 to 25,000, రాజమండ్రి, అన్నపూర్ణంపేట. ✆ 93461 45948, 85006 44978.

ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ వర్క్ చేయగలిగిన సూపర్‌వైజర్ యువకుడు కావలెను. Qly: Degree, Contact Cell: 92954 01601, Rjy.

WANTED: **హెరిటేజ్** మిల్క్, కాకినాడ నందు కలెక్షన్ బోయ్స్‌గా (పార్ట్‌టైమ్) పనిచేయుటకు కావలెను. టైమింగ్స్: 9 am to 1:30 pm, ఆకర్షణీయమైన జీతం. వివరములకు సెల్: 98489 67726.

భారత బాలవికాస యోజన, కాకినాడ (భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) APలోని జిల్లాల్లో మండలాల వారీగా ★ మండల కో-ఆర్డినేటర్, మంచి జీతం, Qul: 10+2, వయస్సు 40 లోపు, ★ జిల్లా ఇన్‌ఛార్జి, మంచి జీతం, Qul: డిగ్రీ & above, వయస్సు 40 లోపు. ✆ 95420 46298.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి కృషి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఏపీ ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంరోటరీ హాలులో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

పోస్టులు భర్తీ చేయాలి

టి.నగర్, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు సోమవారం కమిషనర్ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. కార్మికులకు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం స్థలాలు కేటాయించాలన్నారు.

సత్వరమే పరిష్కరించండి: ఎస్పీ

కోటగుమ్మం: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమాన్ని సోమవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహకిశోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా సమస్యలపై 40 వినతులు అందించారు. సంబంధిత స్టేషన్ అధికారులతో ఎస్పీ మాట్లాడి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గౌతమీ ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారిణి జి.శ్రీదేవి తెలిపారు. 14న బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతి వేడుక, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, 15న పుస్తక ప్రదర్శన, 16న తెలుగు శతక పద్య పోటీలు, 17న వ్యాసరచన పోటీలు, స్టాంపుల ప్రదర్శన, 18న వక్తృత్వ పోటీలు, 19న జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జీవిత చరిత్రపై ప్రసంగం, 20న వారోత్సవాల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని వివరించారు.

వందేమాతరం గీతంపై పోటీలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వందేమాతర గీతం భారత జాతీయతకు మూల స్తంభమని, స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామవ కుమారి అన్నారు. వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా రాజ్యలక్ష్మి కళాశాలలో సోమవారం వారోత్సవాలు ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. జాతీయ గీతంలోని భావాన్ని అర్థం చేసుకుని కర్తవ్య బోధ కలిగి ఉండాలన్నారు. బి.లక్ష్మి నిర్వహణలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కీర్తిచక్ర శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సభ్యులు

పందిళ్లపల్లి త్యాగం స్ఫూర్తిదాయకం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఐఎఫ్ఎస్ అధికారి పందిళ్లపల్లి శ్రీనివాస్ వర్ధంతి కార్యక్రమాన్ని అన్నపూర్ణమ్మపేటలోని ఆయన ఇంటి వద్ద నిర్వహించారు. పందిళ్లపల్లి చిత్రపటానికి ఆయన బంధువులు, మిత్రులు పుష్పాంజలి ఘటించారు. పందిళ్లపల్లి శ్రీనివాస్ సోదరుడు, కాకినాడ జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీహరి జగన్నాథరావు మాట్లాడుతూ అటవీ సంపద సంరక్షణలో స్మగ్లర్ వీరప్పన్ చేతిలో వీరమరణం పొందిన శ్రీనివాస్ త్యాగం స్ఫూర్తిదాయకమన్నారు. నగరంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

విన్నవిస్తూనే ఉన్నాం.. కనికరించండి..!

పీజీఆర్ఎస్‌లో వినతుల వెల్లువ

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కొన్ని సమస్యలు పరిష్కారం కావడం లేదు. దీంతో పలువురు ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అర్జీలు ఇస్తూనే ఉన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు నగరానికి చెందిన పలువురు కలెక్టరేట్‌కు వచ్చారు. సోమవారం ఇక్కడ జరిగిన పీజీఆర్ఎస్‌లో నేరుగా ఉన్నతాధికారుల ఎదుట తమ గోడు విన్నవించారు. న్యాయం చేయాలని కోరుతూ అర్జీలు అందించారు.

మౌలిక సదుపాయాలు లేక అవస్థలు

స్థానిక సింహాచలనగర్‌లోని టిడ్కో గృహ సముదాయంలో ఉంటున్నాం. రెండేళ్ల కిందట హడావుడిగా లబ్ధిదారులకు గృహాలు కేటాయించారేతప్ప పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. రెండు బ్లాకుల్లో కలిపి ఆయా ప్లాట్లలో 98 కుటుంబాలు ఉంటున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. మురుగునీటి మార్గం లేదు. నిర్వహణ లేక పూడికతో డ్రెయిన్లు మూసుకుపోవడంతో నివాసాల చెంత మురుగు నిలుస్తోంది. గృహ సముదాయాల వద్ద సెప్టిక్ ట్యాంకులన్నీ నిండి పోయి దుర్వాసన వెదజల్లుతోంది. రక్షిత నీటి ట్యాంక్ నిర్మించినా సెంట్రింగ్ కర్రలు ఇప్పటి వరకు తొలగించలేదు. ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో కొళాయిల నుంచి పురుగులు పట్టిన నీళ్లు వస్తున్నాయి.

- టిడ్కో కాలనీవాసులు, సింహాచలనగర్

అందని సంక్షేమ పథకాలు

నాకు ఇద్దరు ఆడపిల్లలు.. అర్హత ఉన్నప్పటికీ తల్లికి వందనం డబ్బులు పడలేదు. మా ఇంటికి ఉన్నది ఒకటే విద్యుత్తు మీటరు అయినప్పటికీ సిబ్బంది లోపం కారణంగా మా ఆధార్ వేరొక సర్వీసుకు అనుసంధానంతో రెండు మీటర్లు ఉన్నట్లు చూపుతుంది. ఈ రెండు మీటర్లపై 300 యూనిట్లకు పైగా విద్యుత్తు వినియోగం జరగడం వల్ల తల్లికి వందనం డబ్బులు పడలేదని వార్డు సచివాలయ సిబ్బంది చెప్పడంతో విద్యుత్తు కార్యాలయం చుట్టూ తిరిగి రీ-సీడింగ్ చేయించి మా ఆధార్‌తో లింకైన మీటరు తొలగింపజేసి మళ్లీ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితంలేదు. వార్డు సచివాలయాల్లో డేటా అప్‌డేట్‌కాక ఇప్పటికీ రెండు మీటర్లు ఉన్నట్టే చూపుతుండటంతో సంక్షేమ పథకాలు లబ్ధి పొందలేని పరిస్థితి. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు అర్జీ అందించా. - సర్వసుద్ది లక్ష్మి, క్వారీపరియా

న్యాయం చేయండి

మా తల్లి నాకు రాసిచ్చిన 124.4 చదరపు గజాల స్థలంలో కొంత స్థలాన్ని స్థానికంగా కొందరు ఆక్రమించారు. ధవళేశ్వరం సున్నంబట్టి వీధిలో ఉన్న స్థలం ఆక్రమణపై అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. సర్వే చేసి, స్థలాన్ని నాకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నప్పటికీ న్యాయం జరగడం లేదు. ఇప్పటికే కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో అయిదుసార్లు అర్జీలు ఇచ్చారు. పంచాయతీ అధికారులను కలవమని చెబుతున్నారు. అక్కడికి వెళ్లే వాళ్లు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నా. - మరియమ్మ, ధవళేశ్వరం

'మిషన్ కర్మయోగి'తో సమర్థ పాలన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించడానికి, వారి ఆలోచనా విధానాన్ని ఆధునికీకరించి తద్వారా సమర్థవంతమైన, ఆవిష్కరణాత్మక పౌరసేవలు అందించేందుకు ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమమే మిషన్ కర్మయోగి అని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రజాసేవా స్ఫూర్తి పెంపొందించి సమర్థ పౌర-కేంద్రీకృత పాలన తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ఉద్యోగులు సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధి నిరంతర అభ్యాసం కోసం కేంద్ర ప్రభుత్వం ఐజీవోటీ కర్మయోగి అనే డిజిటల్ వేదిక అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు.

విద్యార్థిని ప్రతిభ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ శిబిరానికి నిడదవోలు జడ్పీ స్కూలు పదో తరగతి విద్యార్థిని మానస ఎంపికైందని జిల్లా కబడ్డీ సంఘ కార్యదర్శి బి.త్రిమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానసను సంఘ సభ్యులు తదితరులు అభినందించారు.

గెలుపోటములు జీవితంలో సహజం : వీసీ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అథ్లెటిక్స్ పురుషులు, మహిళల ఛాంపియన్‌షిప్, వర్సిటీ జట్టు ఎంపికలు రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీలను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ప్రసన్నశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. గతంతో పోలిస్తే క్రీడల్లో మహిళల ప్రాతినిథ్యం పెరగటం ఆనందం కలిగిస్తోందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అథ్లెటిక్స్‌లోని మారథాన్, హాఫ్ మారథాన్, పరుగు, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్లకు సంబంధించిన సుమారు 21 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయదుర్గ, స్పోర్ట్సు ఇన్‌ఛార్జి ప్రసాద్, పీడీలు పీవీవీ లక్ష్మి, నందిగామ త్రిమూర్తులు, రాజమహేంద్రవరం అథ్లెటిక్ సంఘ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న వర్సిటీ ఉపకులపతి ఎస్.ప్రసన్నశ్రీ

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కడియం: రైతులు ధాన్యం విక్రయాలకు ప్రభుత్వం అందించే మద్దతుధరను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర తెలుగురైతు కమిటీ కార్యనిర్వాహకుడు, సర్పంచి అన్నందేవుల చంటి సూచించారు. మాధవరాయుడుపాలెం రైతుసేవా కేంద్రంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ప్రచార గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

న్యుమోనియాపై నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అయిదేళ్లలోపు చిన్నారుల మరణాలకు ప్రధాన కారణమైన న్యుమోనియాపై నిర్లక్ష్యం తగదని, పిల్లల్లో ఈ వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స అందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. దీనిపై పజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 28 వరకు నిర్వహించనున్న సాన్స్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార గోడపత్రాలు సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 0-5 ఏళ్ల వయస్సున్న పిల్లలు 1,27,074 మంది ఉన్నారని పేర్కొన్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేయనున్నారని తెలిపారు జేసీ మేఘాస్వరూప్, వైద్యాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లలితానగర్, కొంతమూరు గ్రామాల్లో ప్రత్యేక సేవా శిబిరం నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ సోమవారం లలితానగర్ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకండి.. ఆరోగ్యంగా ఉండండి.. ఉజ్వల భవితకు బాటలు వేయండి వంటి నినాదాలతో అవగాహన కల్పించారు. కొంతమూరులో జరిగిన శిబిరంలో రెండు చెరువులు తవ్వడంలో వాలంటీర్లు సహకారం అందించారని ఎన్ఎస్ఎస్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. రక్తదాన ఆవశ్యకత, వ్యక్తిత్వ వికాసంపై నిపుణులు ప్రసంగించారు.

నినాదాలు చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

మొంథా తుపాను నష్టాలపై సమీక్ష

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా సంభవించిన పంట నష్టాలను పరిశీలించేందుకు సోమవారం జిల్లాకు కేంద్ర బృందం వచ్చింది. జిల్లాలో పలు ప్రాంతాల్లో పంటలు పరిశీలించిన బృంద సభ్యులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై ఫొటో ప్రదర్శన, వీడియో పుటేజీలను పరిశీలించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కీర్తి చేకూరి కేంద్ర బృంద సభ్యులకు నష్టాల వివరాలు వివరించారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన ఎస్వీఎస్ ఆటోమోటివ్స్ ఎల్ఎల్‌పీ అధినేత డి.శ్రీధర్, పద్మజ దంపతులు రూ.1,40,999 విరాళాన్ని సోమవారం అందించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందించి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

భవనాల పరిశీలన

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఎన్‌ఓసీ పొందిన తర్వాతనే యజమానులు భవనాల్లోకి ప్రవేశించాల్సి ఉంటుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలో గాదాలమ్మనగర్, పేపరుమిల్లు ప్రాంతం, తూర్పు రైల్వే స్టేషన్ పరిధిలో ఆక్యుపేషన్ ధ్రువీకరణ నిమిత్తం అర్హతలు గుర్తించేందుకు నిర్మాణ భవనాలను పరిశీలించారు.

కమిషనర్‌ను కలిసిన హోమియో పీజీ విద్యార్థులు

కంబాల చెరువు: మహిళా ప్రొఫెసర్ వేధింపుల ఘటనకు సంబంధించి నగరంలో డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి కళాశాల పీజీ విద్యార్థులు సోమవారం ఆయుష్ శాఖ కమిషనర్ దినేష్‌కుమార్‌ను కలిశారు. ప్రొఫెసర్ వల్ల కలిగే ఇబ్బందులు , ఇతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

'నన్నయ' అభివృద్ధికి కృషి

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు పి.వెంకటప్ప సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన భాషాభివృద్ధికి ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఎస్టీ కమిషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో గిరిజనాభివృద్ధి, భాష సంస్కృతికి సంబంధించిన పలు కార్యక్రమాలు చేపట్టేందుకు చర్చలు జరిపారు. భాజపా గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'కార్తిక' పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు న్యూస్‌టుడే : కార్తిక సోమవారం నేపథ్యంలో రాజమహేంద్రవరం నగరంలోని శైవక్షేత్రాల్లో విశేష పూజలు జరిగాయి. గోదావరిగట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో తెల్లవారుజామున తొలి అభిషేకం నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించారు. విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీజ్ఞాన సరస్వతీ పీఠం, ఉమారామలింగేశ్వర ఆలయం, బసవ లింగేశ్వర స్వామి ఆలయం, ఏవీఏ రోడ్డు శివాలయాల్లో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ★ నగరంలోని స్నానాల రేవు వద్ద వేకువజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పుష్కరాల రేవులో వీరభద్రుని సంబరాలు, భక్తుల పూజలతో నదీ తీరమంతా సందడి నెలకొంది. ఓంకారేశ్వరునికి భక్తులు జలాభిషేకం చేశారు.

పుష్కరఘాట్ వద్ద భక్తుల పుణ్యస్నానాలు

ద్వాదశ జ్యోతులు వెలిగించిన భక్తులు

సారంగధరుడికి ద్వాదశ జ్యోతిర్లింగార్చన

రాజమహేంద్రవరం సారంగధరమెట్టపై సారంగధరేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాసం సోమవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. స్వామివారికి అభిషేకం, శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వామి భక్తులతో ద్వాదశ జ్యోతిర్లింగార్చన వైభవంగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.

ఉమా మార్కండేయస్వామి ఆలయంలో..

మునిరత్నం నాయుడును బ్రౌన్ సాహితీ పురస్కారంతో సత్కరించిన సన్నిధానం శర్మ తదితరులు

సి.పి.బ్రౌన్ సేవలు చిరస్మరణీయం

టి.నగర్, రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సి.పి.బ్రౌన్) తెలుగు భాష, సాహిత్యం కోసం చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో సి.పి.బ్రౌన్ జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. * ప్రపంచానికి తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేసిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్రౌన్ జయంతి నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. * తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన సి.పి.బ్రౌన్ స్మారక పురస్కారం పొందడం తన అదృష్టమని తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. సోమవారం సాయంత్రం తుమ్మలావలోని బ్రౌన్ మందిరంలో జరిగిన బ్రౌన్ జయంతి వేడుకలో మునిరత్నం నాయుడుకు కవి సన్నిధానం నరసింహశర్మ చేతుల మీదుగా మునిరత్నం నాయుడును సత్కరించారు.

ప్రజాగాయకుడు అందెశ్రీ మృతికి సంతాపం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలంగాణా ప్రభుత్వ అధికార గీతకర్త, ప్రజా గాయకుడు అందెశ్రీ మృతి తీరని లోటని సి.పి.బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహశర్మ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గతంలో రాజమహేంద్రవరం బ్రౌన్ మందిరం సందర్శించి ఆయన పాడిన గేయాలు ఇప్పటికీ మార్మోగుతున్నాయని గుర్తు చేసుకున్నారు. నిప్పుల వాన సంకలనంతో ఖ్యాతి గాంచారని పేర్కొన్నారు.

విస్తృతంగా తనిఖీలు

ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద తనిఖీ

కంబాలచెరువు, న్యూస్‌టుడే: దిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఎస్పీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. జిల్లాకు వచ్చే మార్గాలతో పాటు పలు ప్రధాన ప్రాంతాల్లో డ్వాగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలన చేశాయి. నగరంలో రోడ్డు కం రైలు బ్రిడ్జి, లాలాచెరువు, కాతేరు, ఏవీఏ రోడ్డు, శ్యామల సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, విమానాశ్రయం తదితర చోట్ల తనిఖీలు చేశారు.

సమస్యలు తెలుసుకొంటున్న కమిషనర్ రాహుల్ మీనా

అర్జీల పరిష్కారంపై దృష్టి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనపై 24 మంది ఫిర్యాదు చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో పరిష్కరించాల్సినవి 6, రెవెన్యూ విభాగం 5, టౌన్ ప్లానింగ్ 2, పబ్లిక్ హెల్త్ 6, వార్డు సచివాలయం 5 చొప్పున ఉన్నాయి. మీ కోసం పోర్టల్ , 1100 టోల్ ఫ్రీ నంబరుకు వచ్చే ఫిర్యాదులపై కూడా సకాలంలో స్పందించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ, కార్యదర్శి శైలజావల్లి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజరు అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-22, వంకాయలు నలుపు-46/గులాబీ-80/తెలుపు-46/దొమ్మేరు-70, బెండ-50, కాకర-40, బీర పందిరి-56, దొండ-50, క్యారెట్-56, బీట్‌రూట్-44, గోరు చిక్కుళ్లు-46, దోస-32, ఆనబకాయ-48, చిక్కుళ్లు-88/114, పచ్చిమిర్చి-38, బంగాళదుంపలు-22, ఉల్లిపాయలు-20

బ్యాంక్ ఆఫ్ బరోడా — बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — మెయిన్ బ్రాంచ్, రాజమండ్రి

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ కనబరిచిన వ్యక్తులు బంగారు నగలపై అప్పులు తీసుకుని తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేదీ.26-11-2025, (బుధవారం) సా.05.00 గం.లకు బ్యాంకు ఆవరణలో వేలం వేయబడును.

షరతులు: 1. నోటీసులు చేరనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. 2. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారుడే భరించవలెను. 3. ఎటువంటి కారణము తెలుపకనే వేలం వాయిదా / రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు. 4. వేలంలో పాల్గొనువారు రూ.10,000/- ధరావతు చెల్లించవలెను. గమనిక: వేలంలో పాల్గొనదలచిన వారు తేది.25-11-2025 సాయంత్రం గం.04.00 లోపు ధరావత్తు చెల్లించవలెను.

లోన్ ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	బంగారం స్థూల బరువు గ్రా॥లలో	బంగారం నికర బరువు గ్రా॥లలో	బకాయి మొత్తం
06790600009277	కటకంశెట్టి శివాని	24.9	23	రూ.1,19,754.07
06790600008945	కదలి బుల్లిరాజు	10.2	9.1	రూ.43,499.07

తేది: 10.11.2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

కెనరా బ్యాంక్ — భారత ప్రభుత్వ రంగ సంస్థ — Canara Bank — A Government of India Undertaking — సిండికేట్ Syndicate — Together We Can

REGIONAL OFFICE, BHIMAVARAM

MSME CLUSTER MEET

on 12.11.2025, 10.00 am onwards
at Three Star Function Hall,
Beside Goli Rama Rao garu Hospital,
Near Prakashnagar Round Park, Rajahmundry

All Business Entities/ MSME Units and New Entrepreneurs are cordially invited to the meet.

www.canarabank.com 83310 15629
canarabank canarabankofficial canarabankinsta

మొక్కలు లేని కుండీలు

రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ ఆనుకుని ఉన్న బస్ షెల్టర్‌లో మొక్కలు పెంచేందుకు పదుల సంఖ్యలో ఏర్పాటుచేసిన చిన్న కుండీలు అలంకార ప్రాయంగా మారాయి. బస్ షెల్టర్‌లో గ్రీనరీకోసం చిన్న కుండీలు ఏర్పాటు చేశారు. వీటిలో ఒక్క మొక్క కూడా కనిపించడం లేదు. కొన్నింటిలో అసలు మట్టి కూడా లేకపోవడం గమనార్హం. –న్యూస్‌టుడే, దేవీచౌక్

మలుపులో ప్రమాదం

నగరంలో రద్దీగా ఉండే ఐ.ఎల్.టి.డి ప్రాంతంలో రహదారి ఆనుకుని వీధి మలుపులో మ్యాన్‌హోల్ గ్రిల్ పూర్తిగా కుంగిపోయింది. నిత్యం వందలాది వాహనాలు, పాదచారులు సంచరించే ప్రధాన రహదారి కావడంతో ఎవరైనా ఏమరుపాటుగా ప్రయాణిస్తే ప్రమాదం బారిన పడతారు. సంబంధిత అధికారులు స్పందించి నూతన గ్రిల్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మార్గం..అధ్వానం

స్టేడియం రోడ్డుకు వెళ్లే దారిలో భారీ గుంతలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. రోడ్డు మధ్య గుంతలు చోదకులకు చుక్కలు చూపుతున్నాయి. మూడు పాఠశాలలు ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. నిత్యం వాహనాలతో రద్దీ ఉండే ప్రాంతంలో అధ్వాన మార్గం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

బ్యాడ్మింటన్‌లో విజేతలు

జ్ఞాపికలను అందుకుంటున్న తహసీల్దార్ సునీల్, సీఐటీడీ బాపిరాజు

కడియం: అనంతపురంలోని ఆర్‌డీటీ స్టేడియం వేదికగా జరిగిన ఏపీ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. కడియం రెవెన్యూ కార్యాలయం నుంచి తహసీల్దార్ ఎం. సునీల్‌కుమార్, రాజానగరం పౌరసరఫరాల డీటీ బాపిరాజు బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడి రన్నర్సప్‌గా నిలిచారు. అనంతరం నిర్వాహకుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందుకున్నారు.

మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

కడియం, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం విక్రయాలకు ప్రభుత్వం అందించే మద్దతుధరను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర తెలుగురైతు కమిటీ కార్యనిర్వాహకుడు, సర్పంచి అన్నందేవుల చంటి సూచించారు. మాధవరాయుడుపాలెం రైతుసేవా కేంద్రంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కొనియాడారు. మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గొల్లపల్లి శ్రీను వ్యవసాయశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

నన్నయ వీసీని కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు

వీసీకి అభినందనలు తెలుపుతున్న వెంకటప్పు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్. ప్రసన్నశ్రీని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వి. వెంకటప్పు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన బాషోభివృద్ధికి ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం సన్మానించి అభినందించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ఎస్టీ కమిషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో గిరిజనాభివృద్ధి, బాష సంస్కృతికి సంబంధించిన పలు కార్యక్రమాలు చేపట్టేందుకు చర్చలు జరిపారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ విజయనిర్మల, టీసీఎస్ జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఆర్. చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి ఎం. విష్ణునాయక్, ఉపాధ్యక్షులు రవీంద్రనాయక్, బాబూ గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'నన్నయ'తో అందెశ్రీ అనుబంధం మరువలేనిది

డా.అందెశ్రీకి జ్ఞాపిక అందజేసిన అప్పటి వీసీ ముత్యాలునాయుడు (పాత చిత్రం)

రాజానగరం: తనువు చాలించిన కవి, గేయ రచయిత డా. అందెశ్రీకి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో ఎంతో అనుబంధం ఉంది. 2018 ఫిబ్రవరిలో వర్సిటీలో ఏర్పాటు చేసిన ఓ కార్యశాలకు అందెశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'కాలం విసిరిన ఖడ్గం అక్షరం.. దానిని మంచిమార్గంలో ఉపయోగించుకుంటే ఎలాంటి లక్ష్యాలనైనా సాధించగలం. సాటి మనిషిని ప్రేమించలేని జీవితం వ్యర్థం' అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగం ఆహుతులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. అందెశ్రీ రాసిన మాయమైపోతున్నాడమ్మా...మనిషన్నవాడు అనే పాటను గుర్తు చేస్తూ అప్పటి వీసీ ముర్రు ముత్యాలునాయుడు ఆయన్ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

పదికి వందరోజుల ప్రణాళిక

▌నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అడుగులు

పెదపూడి, అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతం కన్నా ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో శతశాతం సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించి ఈ నెలాఖరులోగా నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్షలు చేపట్టనున్నారు. ఇప్పటికే నవంబరు నెలాఖరులోగా సిలబస్ పూర్తిచేయాలని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది.

పెదపూడి గాంధీ స్మారకోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు

ప్రత్యేక దృష్టి..

నార్లు. ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రణాళికను పాఠశాలకు పంపుతారు. వందరోజుల్లో పాఠ్యాంశాలు చదివించి వారంతపు పరీక్షలు నిర్వహిస్తారు. ● జడీపీ పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు లతో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతోపాటు ఎప్పటికప్పుడు వారికి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తారు.

● డిసెంబరు 1వ తేదీ నుంచి వందరోజుల ప్రణాళిక అమలుచేయను

మండలం	పాఠశాలలు	కేంద్రాలు	విద్యార్థులు
పెదపూడి	14	4	529
అనపర్తి	7	4	571
బిక్కవోలు	8	3	624
రంగంపేట	9	3	531

నియోజకవర్గంలోని పరీక్షా కేంద్రాలు

నియోజకవర్గంలో మొత్తం 38 జిల్లాపరిషత్ పాఠశాలలు ఉన్నాయి. ఈ సంవత్సరం పదోతరగతి పరీక్షలకు 2255 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికి 14 పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు.

పక్కాగా అమలు చేస్తాం

వచ్చే ఏడాది మార్చి 16 నుంచి జరిగే పదోతరగతి పరీక్షల నిర్వహణ చేందుకు ప్రభుత్వం తాత్కాలిక షెడ్యూల్ ప్రకటించింది. వందరోజుల ప్రణాళికతో విద్యాశాఖ సూచనలమేరకు సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాం.

\- సి.వి.వి.సత్యనారాయణ, ఎంఈఓ-2, పెదపూడి

జాతీయస్థాయి పోటీల్లో రంగంపేట విద్యార్థుల ప్రతిభ

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేటలోని వుండవల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తాచాటారు. ఈనెల 5 నుంచి 7 వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ప్రదర్శనలో మొత్తం 70 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో బి.పల్లవి, ఎం.జాహ్నవి రూపొందించిన బయోమెట్రిక్ మిషన్‌కు రజత పతకం దక్కింది. సోమవారం విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వి. రమ్యసుధను హెచ్ఎం వి.పార్థసారథి, ఉపాధ్యాయులు అభినందించారు.

పదవుల భర్తీపై శ్రేణుల హర్షం

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజానగరం నియోజకవర్గానికి చెందిన పలువురికి నామినేటెడ్ పదవులు ప్రకటించడం పట్ల తెదేపా శ్రేణులు అభినందనలు తెలిపారు. కాపు కార్పొరేషన్ డైరెక్టరుగా గంగిశెట్టి చంటిబాబు, లేబర్ కార్పొరేషన్ డైరెక్టరుగా నీలపాల అరవ రాజులను ఎంపిక చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు బూరుగుపూడి గేటు వద్ద తెదేపా కార్యాలయంలో సోమవారం రాత్రి రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య పరిస్థితులపై ఫిర్యాదు

రంగంపేట: మొంథా తుపానుతో జి. దొంతమూరులో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడంలేదని, మురుగుకాలువలో పూడిక తొలగించడం లేదని స్థానిక నాయకులు ఎస్. ప్రసాద్, సీహెచ్. రాము ప్రజా ఫిర్యాదుల వేదికలో సోమవారం ఫిర్యాదు చేశారు.

యూరియాపై ఆందోళన వద్దు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ మండలం గాదరాడలోని తన స్వగృహంలో నియోజకవర్గానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ ఛైర్మన్లు, డైరెక్టర్లతో ఆయన యూరియా సమస్యపై సమీక్ష నిర్వహించారు. సొసైటీల వారీగా ఎక్కడెక్కడ యూరియా నిల్వలు, అవసరాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బిక్కవోలు, న్యూస్‌టుడే: మండలంలో పది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, ధాన్యం విక్రయించేందుకు రైతులు దూరం వెళ్లాల్సిన అవసరం లేదని ఎంపీపీ తేతలి సుమ చెప్పారు. బలభద్రపురంలో సోమవారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బిక్కవోలులో రెండు, బలభద్రపురం, మెళ్లూరు, పందలపాక, కొమరిపాలెం, కొంకుదురు, మెళ్లూరు, కాపవరం, రంగాపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. ప్రభుత్వం ఈ ఏడాది మద్దతు ధర క్వింటాకు రూ.69 పెంచిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు దత్తుడు సుబ్బారెడ్డి, సర్పంచి బుంగ రామారావు తదితరులు పాల్గొనారు.

పెంచిన మద్దతు ధర కరపత్రాలు ప్రదర్శిస్తున్న ఎంపీపీ సుమ తదితరులు

తెలుగు సాహిత్యంలో బ్రౌన్ విశేష కృషి

సీపీబ్రౌన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సభాపతి అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం: తెలుగు సాహిత్యంపై ఆసక్తితో అభివృద్ధికి కృషిచేసిన ఆంగ్లేయుడు సీపీబ్రౌన్ సేవలు చిరస్మరణీయమని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. సీపీబ్రౌన్ జయంతి సందర్భంగా అనపర్తి మండలం కుతుకులూరులో బ్రౌన్ చిత్రపటానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డితో కలిసి సోమవారం ఆయన నివాళులు అర్పించారు. ● కుతుకులూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో 416 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మరో 46 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేశామని తిరుమలరెడ్డి చెప్పారు.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో సభాపతి పూజలు

అనపర్తి గ్రామీణం: అనపర్తి మండలం పెదపర్తిలోని శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గత నెల 31న ఆలయంలో ప్రారంభమైన రుద్రయాగం, నవచండీయాగం, నవగ్రహయాగ సహిత మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన పూజల్లో భాగంగా కుటుంబసభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. యలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య ఆధ్వర్యంలో యలమంచిలి ప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో 35 మంది రుత్వికులు వేదమంత్రోచ్చారణల మధ్య సభాపతి అయ్యన్నపాత్రుడి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చింతకాయల విజయ్ దంపతులు, చింతకాయల రాజేష్ దంపతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ బీతపీవీఎల్ నాయుడు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారం అందించిన శిబిరంలో సుమారు 250 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి, 15 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశామన్నారు. కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు సేవలందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగినీడి నాగతిరుపతిరావు, ఉండ్రు సత్యనారాయణ, కార్యదర్శి కె. వి. ఎస్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైపునకు మరమ్మతులు

స్పందనకు వందనం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు జాతీయ రహదారి పక్కన ఉన్న పైపులైను నుంచి గోదావరి భారీగా నీరు వృథాగా పోతోంది. ఈ సమస్యపై ఈనాడులో 'జలపాతం కాదు పైపు లైను లీకు' శీర్షికన వార్త సోమవారం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనీల్ ఆధ్వర్యంలో పైపునకు మరమ్మతులు చేపట్టారు. రెండు రోజుల్లో పూర్తిగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఒరిగిన విద్యుత్తు స్తంభం

పిడింగొయ్యి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. నిత్యం చిన్నారులు పాఠశాలలకు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదం జరగక ముందే అధికారులు సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, మోరంపూడి

ఇలా ప్రయాణం.. ప్రమాదమే..

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా కొంతమంది ప్రమాదకరంగా ప్రయాణిస్తునే ఉన్నారు. వాహనంలో కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు లేకపోయినా ఇబ్బంది పడుతూనే తమ గమ్యస్థానానికి, పనిప్రదేశాలకు చేరుకోవడానికి ప్రైవేటు వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. అనపర్తి-పెడపర్తి రహదారిలో ఓ లోడు ఆటోలో రైతు కూలీలు ప్రమాదకరంగా ప్రయాణం చేస్తుండగా న్యూస్‌టుడే క్లిక్ మనిపించింది.

\- న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

మురుగు పారక ఇక్కట్లు

కడియం భాస్కర్‌నగర్ ఉన్న కాలువ వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు పారడంలేదు. దీంతో దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగిపోవడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యను ఎంపీడీవో రమేశ్ దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందికి సమస్య పరిష్కారానికి తగు సూచనలు జారీ చేశామన్నారు. - **న్యూస్‌టుడే, కడియం**

అందెశ్రీ మృతికి సంతాపం

రాజానగరం, న్యూస్‌టుడే : ప్రజాకవి అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల జీజీయూ ఛాన్సలర్ కె. వి. వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసుకవిత్వం చెప్పడంతో అందెశ్రీ దిట్ట అని, ఆయనలేని లోటు తెలుగు సాహిత్య లోకానికి తీరని లోటన్నారు. తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ తమ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలకు అందెశ్రీ హాజరై మాయమైపోతున్నాడమ్మా మనిషన్న వాడు అనే గేయాన్ని ఆలపించారని గుర్తు చేశారు.

పోలీసులను దుర్భాషలాడారని ఫిర్యాదు

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం చినకొండేపూడిలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు జరిగిన గౌరీదేవి ఉత్సవాల్లో పోలీసులపై తిరగబడి దుర్భాషలాడిన వ్యక్తులపై ట్రైనీ ఎస్సై సురేష్ ఫిర్యాదు చేశారు. ఉత్సవంలో బందోబస్తుకు వెళ్లిన తనతో పాటు సిబ్బందిపై సుధాకర్, శివశంకర్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొందరు ప్రజల్ని రెచ్చగొట్టే రీతిలో తమను దుర్భాషలాడారని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

గోకవరం, న్యూస్‌టుడే: హత్యానేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. వివరాలివీ.. గోకవరం మండలం బావాజీపేట గ్రామానికి చెందిన బలిజ శ్రీను, విరోతి శ్రీను 2020లో రంపయర్రంపాలెం వెళ్లే దారిలో వ్యవసాయం చేసేవారు. ఈ నేపథ్యంలో విరోతి శ్రీను భార్యతో బలిజ శ్రీను అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. దీంతో ఎలాగైన విరోతి శ్రీనును అడ్డు తొలగించాలని భావించాడు. ఎప్పటిలాగానే తెల్లవారుజామున వీరు ఇద్దరు పొలానికి కలిసి వెళ్లారు. అక్కడ బండరాయితో విరోతి శ్రీనును తలపై కొట్టి చంపాడు. దీనిపై అప్పటి ఎస్సై చెన్నారావు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాలు అనంతరం హత్యానేరం రుజువు కావడంతో బలిజ శ్రీనుకు జీవిత ఖైదు జైలు శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా విధిస్తూ తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం. మాధురి సోమవారం తీర్పునిచ్చారు.

కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

బొమ్మూరు, న్యూస్‌టుడే: ప్రజల ఆస్తిని రక్షించాల్సిన ప్రభుత్వం భక్షణ కోసం ఉపయోగిస్తుందని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు మండిపడ్డారు. బొమ్మూరు వైకాపా కార్యాలయంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. నిరసనలో భాగంగా 12న పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులతో బత్తుల వెంకటలక్ష్మి, తదితరులు

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా రూ. 6.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. నరసాపురంలో మారిశెట్టి వరలక్ష్మికి రూ. 1.20 లక్షలు, దొంగల నాగ సత్తిబాబుకు రూ. 19 వేలు, మర్ల సీతారామశాస్త్రికి రూ. 57 వేలు, గరగలంపాలెంలో యార్లగడ్డ భూషణంకు రూ. 40 వేలు, రాయుడు వెంకట రామారావుకు రూ. 20 వేలు, కోటిలో గట్టి ఉదయ్ శంకర్‌కుమార్‌కు రూ. 30 వేలు, శ్రీరంగపట్నంలో అద్దరి సీతారామకృష్ణకు రూ. 48 వేలు, పల్లా రాముకాంతంకు రూ. 67 వేలు, సాదే ఆశరత్నకు రూ. 40 వేలు, మునగాలలో కడియం రామసత్యవాణికు రూ. 21 వేలు, నాగులపల్లి తేజకు రూ. 18 వేలు, నాగులపల్లి కార్తీక్‌కు రూ. 19 వేలు, వణం నాగమణికి రూ. 30 వేలు, కాపవరంలో వెలుగుబంటి వెంకటరెడ్డికి రూ. 40 వేలు, నిడిగట్లలో చీకట్ల సత్యవతికి రూ. 45 వేలు చొప్పున చెక్కులను అందజేశారు.

అన్నసమారాధనలు ఆత్మీయతకు ప్రతీకలు

కడియం: అన్నసమారాధనలు ఆత్మీయతకు ప్రతీకలుగా నిలుస్తాయని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుర్రిలంక ఈశ్వరా పామ్స్ నర్సరీ అధినేత తాడాల విష్ణు చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం కార్తికవన సమారాధన నిర్వహించారు. మాజీ మంత్రి వేణు, మాజీ ఎమ్మెల్యే రాజా, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొని ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు జరిపారు.

అన్న సమారాధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

దేవాలయాలకు పాలకవర్గాలు

రెండు దేవాలయాల పాలకవర్గాల ఛైర్మన్లు, సభ్యులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాకలోని రెండు దేవాలయాలకు పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి. సోమవారం వారు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత కేశవ స్వామి దేవాలయ ట్రస్టు బోర్డు అధ్యక్షుడిగా కర్రి అయ్యప్పరెడ్డి, సభ్యులుగా వీరరాఘవరెడ్డి, సత్యవతి, మణి, దుర్గ, అరుణ, శ్రీనివాస్, శివరామకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి అధ్యక్షుడిగా కర్రి శ్రీను, సభ్యులుగా కె. వెంకటరమణ, ఎం. వెంకటరమణ, వీరలక్ష్మి, రామారెడ్డి, వీరకుమారి, గంగాభవాని, దేవి ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సర్పంచి పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు వంతెన సమస్యను పరిష్కరించండి

గోకవరం: గోకవరం ఠాణా సెంటర్ ఇరుకు వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని భాజపా నాయకులు కోరారు. సోమవారం రాజమహేంద్రవరంలో ఈమేరకు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. కొత్త వంతెనను నిర్మించాలని విన్నవించుకున్నారు. బాపన్నదొర, రాంబాబు పాల్గొన్నారు.

గురుకుల రజతోత్సవాలు

కొంతమూరు: కొంతమూరులోని శ్రీదత్తాత్రేయ వేద విద్యా గురుకులం నెలకొల్పి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురుకుల రజతోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రారంభమైన శ్రీకృష్ణయజుర్వేద హవనం 16వ తేదీ వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గురుకుల వ్యవస్థాపకులు, ప్రధాన ఆచార్యులు చూడామణి గుళ్లపల్లి సీతారామచంద్ర ఘనపాఠి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

రిమ్‌జిమ్ వేడుకలు ప్రారంభం

రాజానగరం: దివాన్‌చెరువులోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా రిమ్‌జిమ్ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు మూడు రోజుల పాటు సంగీతం, సాహిత్యం, క్రీడలు, నటన, తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నామని మేనేజర్ ఏ. ఎస్. ఎన్. మూర్తి, ప్రిన్సిపల్ విమల తెలిపారు. క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలో క్రీడాకారులు

CHANGE OF NAME

I, **RATNAM SRINU** S/o Veeranna, D.No. 2-1, Ramalyam Veedhi, Kadiyam Mandal, Burrilanka, Kadiam, E.G.Dt. A.P. I have changed my name from **RATHNAM SRINU** (Old name) to **RATNAM SRINU** (New name) hence forth I am being called **RATNAM SRINU** S/o Veeranna, for all purposes.

వైభవంగా కార్తిక దీపోత్సవం

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం, బొమ్మూరు, పెదపూడి, న్యూస్‌టుడే: బిక్కవోలు గోలింగేశ్వరస్వామి, బలభద్రపురంలోని కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ● అనపర్తి పాతవూరులోని శ్రీఉమారామలింగేశ్వరస్వామిఆలయం వద్ద కార్తిక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహలక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ● బొమ్మూరు గౌరీచంద్రమౌళీశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి నిరంతరంగా అభిషేకాలు, అర్చనలు, భక్తులతో పూజలను అర్చకుడు మల్లిక్‌శర్మ చేయించారు. ● పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠస్వామి ఆలయంలోని వారాహి అమ్మవారికి కార్తిక పంచమి, సోమవారం సందర్భంగా ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

ప్రత్యేక అలంకరణలో జి.మామిడాడ వారాహి అమ్మవారు

కాశీవిశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు అర్చకులు

అనపర్తిలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

బొమ్మూరు శివాలయంలో అభిషేకం

కెనరా బ్యాంక్ భారత ప్రభుత్వ రంగ సంస్థ
Canara Bank
A Government of India Undertaking
సిండికేట్ Syndicate
Together We Can
REGIONAL OFFICE, BHIMAVARAM
MSME CLUSTER MEET
on **12.11.2025**, 10.00 am onwards
at **Three Star Function Hall,**
Beside Goli Rama Rao garu Hospital,
Near Prakashnagar Round Park, Rajahmundry
All Business Entities/ MSME Units and New Entrepreneurs are cordially invited to the meet.
www.canarabank.com 83310 15629
canarabank canarabankofficial canarabankinsta

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

కౌలురైతు ఔదార్యం

ఉండ్రాజవరం: తాడిపర్రులో కౌలురైతు గారపాటి సుబ్బారావు ఆర్థిక సహాయంతో గ్రామంలోని వృద్ధులకు సోమవారం అన్నసమారాధన నిర్వహించి దుస్తులు, పండ్లు అందజేశారు. సర్పంచి కరుటూరి నరేంద్రబాబు, తెదేపా నాయకులు వాకలపూడి సత్యనారాయణ, సుంకవల్లి వెంకటేశ్వరరావు, మల్లిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

నల్లజర్ల: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి సైన్సుపై ఆసక్తి కలిగేలా చూడాలని ఎంఈవో-2 భగవతీదేవి పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల విద్యార్థులకు నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం చెకుముకి సైన్సు పరీక్ష నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రకాశరావుపాలెం, నల్లజర్ల, అనంతపల్లి పాఠశాలల విద్యార్థులు నిలిచి జ్ఞాపికలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కోమలిచిత్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కైవల్యరెడ్డి విజయం రాష్ట్రానికి గర్వకారణం

అభినందిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

నిడదవోలు: అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ సంస్థ 2029లో చేపట్టే అంతరిక్ష యాత్ర శిక్షణకు ఎంపికైన నిడదవోలుకు చెందిన కుంచాల కైవల్యరెడ్డిని కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను సోమవారం కైవల్యరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కైవల్యరెడ్డి విజయం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం, కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ: 10 - మ: 1

దీపాలు వెలిగాయి..

స్పందనకు వందనం

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు గోష్పద క్షేత్రంలో రెండు చోట్ల హైమాస్టు, నాలుగు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. కార్తికమాసం సందర్భంగా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పురపాలక ఏఈ జి.సందీప్ దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్తు విభాగం సిబ్బందిని పంపించి మూడు హైమాస్టు, వీధి దీపాలను పునరుద్ధరించారు. మరో అయిదు దీపాలకు మరమ్మతులు చేపట్టారు.

ఎత్తు పెంచారు..

నల్లజర్ల: మండలంలోని కవులూరు వినాయకుడి ఆలయం సమీపంలో విద్యుత్తు నియంత్రిక కిందకు ఉంది. ఈ మార్గంలో వాహనాల రాకపోకలు అధికం. పాఠశాలలకు విద్యార్థులు ఇదే మార్గంలో వెళుతుంటారు. పొరపాటున తాకితే ప్రమాదాలకు ఆస్కారం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్తుశాఖ ఏఈ బాపిరాజు దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్తు నియంత్రిక దిమ్మె ఎత్తు పెంచారు.

మూతలేక ప్రమాదాలు..

సమస్య: ఆవపాడు కొత్తపేట కాలనీలో సిమెంటు రోడ్డుపై ఉన్న భూగర్భ డ్రెయిన్‌పై మూత లేకపోవడంతో వాహనచోదకులు, నడిచి వెళ్లేవారు ఏమాత్రం ఆదమరుపుగా ఉన్నా అందులోపడి గాయపడుతున్నారు. – స్థానికులు

సమాధానం: భూగర్భ డ్రెయిన్‌పై మూత ఏర్పాటు చేస్తాం. – అనురాధ, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, నల్లజర్ల

సుందరంగా సత్యవాడ

జన్మభూమి స్ఫూర్తితో యువకుల సేవా కార్యక్రమాలు

న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

యువత దేశానికి వెన్నెముక అంటారు. వారు తలచుకుంటే సాధ్యం కానిదేమీ లేదు. ఉండ్రాజవరం మండలంలోని సత్యవాడలో క్షత్రియ యువకులు గ్రామాన్ని బృందావనంలా తీర్చిదిద్దిన తీరే ఇందుకు నిదర్శనం. వారంతా గ్రీన్ గ్యారేజ్ పేరిట గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. ఉన్నత చదువులు అభ్యసించి, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన యువకులు జన్మభూమి స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. సొంతూరును సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు చేయూతనిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. పురాతన రామాలయాన్ని అభివృద్ధి చేశారు.

శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన శివుని మందిరం

పక్కనే ఉన్న సుమారు 50 సెంట్లు స్థలంలో వివిధ ఫలాలు ఇచ్చే మొక్కలు నాటి పోషిస్తున్నారు. గోశాల ఏర్పాటు చేసి గోవులను సంరక్షిస్తున్నారు. ప్రత్యేకంగా ఆట స్థలాన్ని అభివృద్ధి చేశారు.

పచ్చదనం పరవళ్లు..

గ్రామంలోని ప్రధాన రహదారితోపాటు వీధి రోడ్ల వెంబడి ఫలసాయం, నీడనిచ్చే మొక్కలు నాటారు. వాటిని సంరక్షించడంతో పచ్చదనంతో పరవళ్లు తొక్కుతోంది. ఆ రహదారి వెంట ప్రయాణించే బాటసారులు ఆహ్లాదాన్ని అనుభవిస్తున్నారు. ప్రధాన కూడలిలో స్వాతంత్ర్య సమరయోధుడు మూర్తిరాజు, అల్లూరి సీతారామరాజు విగ్రహాలను నెలకొల్పారు. ఖాళీ స్థలాల్లో విశ్రాంతిగా కూర్చోడానికి బల్లలు ఏర్పాటు చేశారు. ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీదేవి, దాతల విగ్రహాలను నెలకొల్పారు. విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా విశాలంగా గేటు ఏర్పాటు చేశారు.

గ్రామంలో రోడ్డు పక్క నాటిన మొక్కలు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం..

ఆహ్లాదకర వాతావరణాన్ని తలపించేలా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నాం. గ్రామంలో విరివిగా ఫలసాయం, నీడనిచ్చే మొక్కలు నాటి, సంరక్షిస్తున్నాం. రహదారికి ఇరుపక్కల మొక్కలతో పచ్చదనం పరిఢవిల్లుతోంది. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాల రీత్యా స్థిరపడిన మేమంతా కొంత నిధి సమకూర్చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆధ్యాత్మిక చింతనలో భాగంగా ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టాం. తద్వారా గ్రామం నూతన రూపురేఖలతో విరాజిల్లుతోంది. - పెన్మెత్స ధనరామరాజు

విద్యాభివృద్ధికి చేయూత..

సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాం. ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు సమకూర్చాం. పేదవిద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించేలా చేయూతనిస్తున్నాం. విద్య, వైద్యం, ఇతర సామాజిక సేవలు నిర్వహిస్తున్నాం. శ్మశాన వాటికను ప్రత్యేకంగా అభివృద్ధి చేశాం. అక్కడ దేవతామూర్తుల విగ్రహాల ఏర్పాటుతోపాటు వసతులు కల్పించటంతో బృందావనం మాదిరిగా కనిపిస్తోంది. – పి.వెంకట సుబ్బరాజు

వాహనచోదకులు నిబంధనలు పాటించాలి

తాళ్లపూడి: వాహనచోదకులు నిబంధనలు పాటించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. వేగేశ్వరపురంలో సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. అతివేగంగా వెళుతున్న, ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ చేశారు.

ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలి..

గోపాలపురం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పి-4, స్వర్ణాంధ్ర విజన్ 2047పై అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.భాగ్యవతి సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో ఆమె సోమవారం సమావేశం నిర్వహించారు. పి-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులను గుర్తించాలన్నారు.

జనవరి, ఫిబ్రవరి నెలల్లో లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మాత్రమే ఇవ్వాలని ముందుగా ఇచ్చినా చెల్లవని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు కుందుల ప్రభాకర తెలిపారు. ఆయన అధ్యక్షతన షేక్ షమ్మీల్లా ఇంట వద్ద సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ బిల్లులు త్వరగా చెల్లించాలని కోరారు. నాయకులు గండేపల్లి సుబాష్, లక్ష్మి, తులసమ్మ, ఏవీ రమణ, మైలవరపు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోచవరం మాజీ సర్పంచి మృతి

తాళ్లపూడి: తెదేపా సీనియర్ నాయకుడు, పోచవరం మాజీ సర్పంచి అనపర్తి పరమేశ్వరరావు(95) సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు అనపర్తి ప్రసాద్ రాగోలపల్లి సొసైటీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన మృతికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, పలువురు తెదేపా నాయకులు సంతాపం తెలిపారు.

సేంద్రియ సాగును ప్రోత్సహించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకంతో పర్యావరణం, ఆరోగ్యం దెబ్బతింటుందని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు కార్యాలయంలో ధర్తి మాత బచావో నిగ్రాని సమితి కార్యక్రమంలో భాగంగా మండల టీం, జిల్లా స్థాయి అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆర్డీవో మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో మానవాళి ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. పాడి పశువులతో వచ్చే వ్యర్థాలతో సాగు చేయడంపై అందరికీ అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సేంద్రియ ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. సహకార శాఖ అధికారి సుబ్బారావు, మండల వ్యవసాయాధికారి గంగాధర్, ఎరువుల సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో రాణి సుస్మిత

సమస్యల పరిష్కారాలపై శ్రద్ధ చూపాలి

కొవ్వూరు పట్టణం: మండలస్థాయి అధికారులు క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ కనబర్చాలని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 10 మంది నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. పట్టా భూమి కబ్జాల బెడద, రేషన్ కార్డులు, భూ ఆక్రమణలు తొలగింపు తదితర అంశాలపై ఆ అర్జీలు అందాయి. వీటి పరిష్కారానికి ఆయా శాఖలు చొరవ చూపించాలని అధికారులను సూచించారు. డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థులకు పరామర్శ


విద్యార్థితో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్

తాళ్లపూడి: ఇటీవల వేగేశ్వరపురం వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ సోమవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, చదువు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తాడిపూడికి చెందిన తెదేపా నాయకుడు నామా సురేంద్ర చికిత్స పొందుతున్న ముగ్గురికి రూ.2 వేల చొప్పున సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మారి రాంబాబు, వేగి సత్యనారాయణ, పసలపూడి సుభాష్‌చంద్రబోస్, సిద్ధన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థులకు వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది రూ.24 వేలు సమకూర్చారు. ఆ మొత్తాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులకు ఎంఈవోలు బాలామణి, రేణుకా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందెశ్రీ మృతి తీరని లోటు

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ మృతి సాహితీరంగానికి తీరని లోటని నిడదవోలు వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు పి.ఉషా రాణి అన్నారు. అందెశ్రీ మృతికి సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు.

చెత్త కుప్పలు.. దుర్వాసనతో అవస్థలు

నిడదవోలులో అన్న క్యాంటీన్ నుంచి సంజీవయ్యనగర్‌కు వెళ్లే దారిలో చెత్త వేస్తుండడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పురపాలక సిబ్బంది ఇళ్ల నుంచి సేకరించిన చెత్త అక్కడే వేస్తున్నారు. అది రహదారి వెంట దుర్వాసన వెదజల్లుతోంది. ఆ ప్రాంతంలో ఓ ప్రైవేటు పాఠశాల కూడా ఉంది. అక్కడి చిన్నారులకూ దుర్వాసన తప్పడం లేదు. అక్కడ వేసిన చెత్తను తరలించడంతోపాటు ఇకపై వేయకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నిడదవోలు

కొవ్వూరులో పోలీసుల తనిఖీలు

రైల్వేస్టేషన్ వద్ద తనిఖీ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: దిల్లీ ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కొవ్వూరు రోడ్‌కం రైలు వంతెన, నాలుగు లైన్ల వంతెన ప్రారంభంలో సోమవారం రాత్రి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు, వాటి పత్రాలను పూర్తి స్థాయిలో తనిఖీలు చేశారు. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, ప్రధాన కూడళ్లలో తిరిగి అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై ఆరా తీశారు. డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో పట్టణ, గ్రామీణ సీఐలు పి.విశ్వం, విజయ్‌బాబు, సిబ్బందితో గస్తీ నిర్వహించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గోపాలపురం విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

గోపాలపురం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని పి.వెంకట కనక పద్మ తెలిపారు. ఇటీవల దేవరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో బి.వర్షిత, జి.దుర్గానాగేశ్వరి, ఎస్.హేలీనా, కె.శ్రీనివాస్, జి.రాజ్‌కుమార్, పి.ఈశ్వర్ సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

కబడ్డీలో ప్రియపల్లవి

పెరవలి: గోపన్నపాలెంలో ఈ నెల 8న నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కాకరపర్రు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ధనిశెట్టి ప్రియపల్లవి ప్రతిభచూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఆమెను గ్రామస్థులు, ఉపాధ్యాయులు సోమవారం సత్కరించారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
107 YEARS
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిడదవోలు 1 బ్రాంచ్ అభివృద్ధి మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
● అతి తక్కువ వడ్డీకే గోల్డ్ లోన్స్
● అత్యధిక వడ్డీ డిపాజిట్లపై

యు.రాజు
బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
నిడదవోలు 1 బ్రాంచ్, సెల్: 85860 12060

వైభవంగా కలశ పూజ

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో అయ్యప్పస్వాముల మహాకలశ పూజా మహోత్సవం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. కలశారాధనతో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. కలశపూజకు ఏర్పాటు చేసిన మండపాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించడంతో పలువురిని ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో మాలధారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాల్గొన్న మాలధారులు

గోష్పద క్షేత్రం.. భక్తజన సంద్రం

క్షేత్రం ప్రధాన రేవులో భక్తుల పుణ్య స్నానాలు

ఆలయంలో ధ్వజస్తంభం వద్ద దీపారాధనలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం గోష్పద క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఓం నమశ్శివాయ.. హర హర మహాదేవ అంటూ తెల్లవారుజాము 4 గంటల నుంచి భక్తులు పుణ్యస్నానాలు చేశారు. రేవులోని శివలింగానికి అభిషేకాలు, ఆలయంలోని నందీశ్వరుని వద్ద కార్తిక దీపారాధనలు చేశారు. పండితులు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. గోష్పదేశ్వరస్వామి, చోడేశ్వర స్వామి ఆలయాలు భక్తజన సందోహంతో కిక్కిరిశాయి. సాయంత్రం సంధ్యా దీప దర్శనం చేసుకుని ధ్వజస్తంభాల వద్ద కార్తిక దీపారాధనల్లో పాల్గొన్నారు. గ్రామీణంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రావూరుపాడు ఉమారామ నీలకంఠేశ్వరస్వామి

ప్రక్కిలంకలో విశ్వేశ్వరస్వామి

విశ్వేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

తాళ్లపూడి మండలం రావూరుపాడులోని ఉమారామనీలకంఠేశ్వర, ప్రక్కిలంకలో అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామివార్లకు పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు.

స్ఫటిక లింగేశ్వరస్వామి వసంతోత్సవం

పెరవలి: కల్యాణ మహోత్సవంలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడు మహామహేశ్వర స్ఫటిక లింగేశ్వరస్వామికి వసంతోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులతోపాటు స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్: ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 28-11-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం: 28-11-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 27-11-2025 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తిరుమలంపాలెం బ్రాంచి (02521), ఫోన్ నెం. 7006916571, ఇ-మెయిల్: ubin0802522@unionbankofindia.bank

1 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీమతి కల్లా సావిత్రి, భర్త: లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 2) శ్రీ కల్లా శ్రీను, తండ్రి: లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 3) శ్రీ కల్లా దుర్గారావు, తండ్రి: లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 4) శ్రీమతి ఆర్ల కుమారి, తండ్రి: లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 5) శ్రీ సరికొండ రాఘవ కుమార్ (హామీదారు) తండ్రి: శ్రీ ఎస్. కృష్ణమూర్తి, డోర్ నెం. 2-36, తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426.
బకాయి మొత్తం: ది. 26-06-2023 నాటికి రూ. 4,66,513.65 (అక్షరాలా నాలుగు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల పదమూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు: శ్రీ లేటు కల్లా వీర్రాజు గారి పేరిట ఏలూరు - 534426, ద్వారకా తిరుమల మండలం, తిరుమలంపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 147/2 వద్ద 40 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం. 147/3 వద్ద 680 చ॥గ॥లు మొత్తం 720 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు: ఉత్తరం: పావులూరి అచ్యుత రామయ్య గారి 123 అ॥లు స్థలము, పడమర: నీలపాల మూర్తిరాజు గారి 52 అ॥లు స్థలము, దక్షిణం: మెల్లి శ్రీనివాసరావు గారి 125 అ॥ స్థలము, తూర్పు: 52.06 అ॥ల రోడ్డు.
(గమనిక: సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర: రూ. 21,00,000/- ధరావత్తు (10%): రూ. 2,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 025211980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుమలంపాలెం బ్రాంచి, IFSC Code - UBIN0802522

ఐ పంగిడి బ్రాంచి (35450), ఫోన్ నెం. 9133113532, ఇ-మెయిల్: ubin0535451@unionbankofindia.bank

2 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీమతి పామెర్ల లక్ష్మీ, భర్త: పామెర్ల సత్యనారాయణ, డోర్ నెం. 6-284, 6-290, ఇందిరా కాలనీ, దొమ్మేరు పంచాయితీ, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి - 534342. 2) శ్రీ పామెర్ల సత్యనారాయణ, తండ్రి: పామెర్ల రామారావు, డోర్ నెం. 6-284, 6-290, ఇందిరా కాలనీ, దొమ్మేరు పంచాయితీ, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి - 534342. 3) శ్రీ కొత్త వెంకట కృష్ణారావు, తండ్రి: రామారావు, డోర్ నెం. 7-100, రాజుల వీధి, ధర్మవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏపి - 534340.
బకాయి మొత్తం: ది. 05-04-2024 నాటికి రూ. 5,57,046.78 (అక్షరాలా ఐదు లక్షల యాభై ఏడు వేల నలభై ఆరు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు: శ్రీమతి పామెర్ల లక్ష్మీ, భర్త: పామెర్ల సత్యనారాయణ గారి పేరిట పశ్చిమ గోదావరి జిల్లా - 534350, కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామం మరియు పంచాయితీ, కొత్త డోర్ నెం. 6-290, డోర్ నెం. 6-284, ఆర్.ఎస్.నెం. 486/1, 4ఎ వద్ద 146.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు అందలి ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. ఆస్తికి హద్దులు: తూర్పు: బొంతా వెంకటేశ్వరరావు గారి స్థలము, పడమర: పిట్టా వెంకటరావు గారి స్థలము, ఉత్తరం: పంచాయితీ రోడ్డు, దక్షిణం: పిట్టా భూషణం గారి స్థలము.
(గమనిక: సదరు ఆస్తి బ్యాంకు వారి లాంఛనాత్మక (Symbolic) స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర: రూ. 14,50,000/- ధరావత్తు (10%): రూ. 1,45,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 354501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ పంగిడి బ్రాంచి, IFSC Code - UBIN0535451

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది: 10-11-2025
ప్రదేశం: ఏలూరు
అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అరకొర పనులతో సరి..

అసంపూర్తి భవనాలతో అందని ప్రభుత్వ సేవలు

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: హడావుడిగా శంకుస్థాపనలు చేసి.. పనులు సగంలో వదిలేయడంతో అసంపూర్తిగా భవనాలు దర్శనమిస్తున్నాయి. అరకొర నిర్మాణాలతో ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా అసంపూర్తి భవనాలు ఆకతాయిలకు కేంద్రంగా మారి ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. గ్రామస్థాయిలో ప్రజలు, రైతులకు సేవలందించేందుకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయ, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను తీసుకొచ్చి వాటికి భవనాలు నిర్మించేలా పనులు చేపట్టారు. గుత్తేదారులు నిర్మాణాలను మొదట్లో వేగంగా చేపట్టారు. అనంతరం బిల్లులు మంజూరు కాక మధ్యలోనే వదిలేశారు. కొన్ని 90 శాతం వరకు పూర్తయినా, మరికొన్ని మొండిగోడలతోనే మిగిలాయి. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టిసారిస్తే ఆరోగ్య సేవలు గ్రామీణులకు చేరువయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మల్లవరంలో నిలిచిన హెల్త్ క్లినిక్ భవనం

కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో..		
భవనాలు	మంజూరైనవి	పూర్తయినవి
సచివాలయాలు	113	82
రైతు సేవా కేంద్రాలు	113	75
ఆరోగ్య కేంద్రాలు	87	45

భవనాలను పరిశీలిస్తే..

గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో 313 భవనాలకు 202 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలాయి. ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు సైతం అద్దె భవనాల్లో కొనసాగుతుండడం, అవీ సౌకర్యాల లేమితో ఇబ్బందిపడడం సాధారణంగా మారింది. ముఖ్యంగా పాల సేకరణ కేంద్రాలు సైతం నిధులు సమకూరక నిరుపయోగంగా మారాయి. గోడలు బీటలు వారే పరిస్థితి ఎదురవుతోంది. కొన్నిచోట్ల గోడల నిర్మాణాలు పూర్తయిన నేపథ్యంలో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు వీటిని ఎంచుకుంటున్నారు.

నిధులు అందగానే పూర్తి చేస్తాం..

నిర్మాణాలు చివరి దశలో ఉన్న భవనాల పనులు త్వరలో పూర్తయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు అందగానే నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.
– శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డీఈ, కొవ్వూరు

(c) eenadu

హస్తిన పేలుడుతో అప్రమత్తం

మైసూరు: రాచనగరి రైల్వేస్టేషన్ పరిసరాల్లో సోమవారం రాత్రి తనిఖీలకు కదిలివచ్చిన పోలీసులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ఎర్రకోట వద్ద పేలుడు.. సోమవారం రాత్రి బెంగళూరును హడలెత్తించింది. తరచూ ఇలాంటి ఘటనలతోనే తల్లడిల్లే ఉద్యాననగరం.. ఒక్కసారిగా అప్రమత్తమైంది. నగర పోలీసులు, నిఘావర్గాలు రంగంలోకి దిగి భద్రతను ఆగమేఘాలపై కట్టుదిట్టమైన ప్రణాళిక సిద్ధం చేశారు. కెంపేగౌడ విమానాశ్రయం, అన్ని మెట్రో ప్రయాణ ప్రాంగణాలు, రైల్వేస్టేషన్లు, మెజిస్టిక్‌తో పాటు ఇతర బస్టాండ్లు, రద్దీ ప్రదేశాల్లో క్షుణ్ణంగా తనిఖీలు ప్రారంభించారు. మైసూరు, మంగళూరు, హుబ్బళ్లి నగరంలోనూ రక్షకులను అప్రమత్తం చేశారు. కీలక అధికారులందరూ అందుబాటులో ఉండేలా హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలు, పరిశోధన కేంద్రాలు, జలాశయాల వద్ద భద్రత బలగాలు రాత్రింబగళ్లు కావలి కాసేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు డీజీపీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

● హస్తిన ప్రస్తుత పేలుడుకు కారణమేదైనా.. కుక్కర్ బాంబులు, సూట్‌కేస్ బాంబులను వినియోగించిన కన్నడనాడు.. భద్రతాపరంగా కీలకమైంది. బెంగళూరు నగరంలో 2005లో భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్సీ), 2008లో వరుస పేలుళ్ల తరువాత భాజపా కార్యాలయం, చిన్నస్వామి క్రికెట్ స్టేడియం, చర్చివీధి, మడివాళ, శ్రీరాంపుర తదితర ప్రాంతాల్లో ఆదే తరహా పేలుళ్లు సంభవించాయి. కొందరు ఉగ్రవాదులు పరప్పన అగ్రహార కారాగారంలో విచారణ ఖైదీలుగా ఉన్నారు. ఇటీవలే హెబ్బాళ, సుల్తాన్‌పాళ్య తదితర ప్రాంతాల్లో అనుమానిత ఉగ్రవాదులు దొరికిపోయారు. తుంగతీరంలో కొందరు పేలుడు పదార్థాలు తయారు చేశారనే సమాచారంపై ఇంకా విచారణ సాగుతోంది. ఈ అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుని బెంగళూరుల రాత్రంతా కీలక ప్రాంతాల్లో నాకాబందీ నిర్వహిస్తామని నగర పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ వెల్లడించారు.

మీకు తెలుసా?

చిన్నారులకు సంక్షేమ సృష్టి

కరోనా మహమ్మారి అనంతరం శిశు సంక్షేమ శాఖ అధికారులు బాలల కోసం 'సృష్టి' పథకాన్ని అమలులోకి తీసుకువచ్చి.. దాని ఫలాలను సామాన్యులందరికీ అందించే ప్రయత్నం ప్రారంభించింది. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసున్న బాలలకు గుడ్డు, పాలు అందించడమే ఈ పథకం లక్ష్యం. కరోనా సమయంలో తల్లిదండ్రులు మరణించి అనాథలైన బాలలకు పీఎం కేర్స్ బాలల పథకం ద్వారా వారిని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చేర్పించి, విద్యాబుద్ధులు చెప్పిస్తారు. దీని కొనసాగింపుగానే బాలింతల కోసం 'తాయి భాగ్య' పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం ప్రారంభించింది. బాలింత- ఆమె బిడ్డకు ఈ పథకం ద్వారా పౌష్టికాహారం అందుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేసి సహాయాన్ని పొందేలా బాలల సహాయవాణిని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.

సహాయవాణి సంఖ్య: 1098

- న్యూస్‌టుడే, మల్లేశ్వరం



అంతా.. కలివిడిగా..

బ్రింగ్ యువర్ ఓన్ బుక్, బీబీసీ క్లబ్‌లో సభ్యులు వారాంతాల్లో అందరూ కలుస్తారు. వీరంతా తమ మొబైల్స్‌ను ఇంటి వద్దే వదిలేస్తారు. చదివిన బుక్‌ను ఇతరులకు ఇస్తూ అందులోని రసాన్ని వర్ణించుకుంటారని బీబీసీ సహ వ్యవస్థాపకులు వినయ్ లియో 'ఈనాడు'కు తెలిపారు. ఇక్కడికి ఉత్తరాదిగా యువతులు, బాలలు వస్తుంటారు. ఈ క్లబ్‌లో ఓ సభ్యులు సగటున 150కిపైగా పుస్తకాలు చదవాలన్నది నిబంధన. మొబైల్ వాడకం తగ్గించడానికి తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు ఈ క్లబ్‌లో చేరుతున్నట్లు బియాజ్ క్లబ్ అధిపతి ఆనంద్ గణపతి వివరించారు.

పవిత్ర అక్షర యజ్ఞం పుస్తకమే యువనేస్తం!

ఈనాడు, బెంగళూరు : మొబైల్‌లో రీల్స్, కంప్యూటర్లతో కుస్తీ.. అది కాదంటే ఓటీటీలో కొత్త సినిమాల వీక్షణ! కాలాన్ని గడిపేందుకు ప్రస్తుతం యువత ఎంచుకునే మార్గాలివి. టెకీహబ్‌గా పేరొందిన బెంగళూరులో టైమ్‌పాస్ అంటేనే గ్యాడ్జెట్‌లో మునిగితేలడం తప్ప మరో విషయం గుర్తుకు రాదు. అత్యధిక స్క్రీన్ టైమింగ్ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని పలు అధ్యయనాలు హెచ్చరిస్తున్నా అవి పెడచెవినే పరిమితమవుతుంటాయి. లేటెస్ట్ ట్రెండింగ్‌ను ఏమీ పట్టించుకోని కొన్ని సమూహాలు పుస్తక పఠనం కోసం వారాంతాలను కేటాయిస్తుండటం జ్ఞానయజ్ఞానికి ప్రతీక.

● **పదేళ్లలో రెట్టింపు:** బెంగళూరులో పుస్తక పఠనాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసిన క్లబ్‌లు ఐదేళ్ల

సెల్‌కు సెలవు.. పఠనానికి నెలవు

కిందట 250కిపైగా ఉండగా ప్రస్తుతం వీటి సంఖ్య 500కు చేరుకుంది. ఈ క్లబ్‌లో ఐటీ ఉద్యోగులే ఎక్కువ. మారుతున్న జీవన విధానం, పని ఒత్తిడి, పెరుగుతున్న నిత్యావసర ధరల కారణంగా ఐటీ, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, గృహిణులు, నివృత్త ఉద్యోగులు, విద్యార్థులు ఈ క్లబ్‌లో సభ్యులుగా మారుతున్నారు. బెంగళూరులోని ప్రతి లేఅవుట్‌లో ఓ బుక్ క్లబ్, వాటిల్లో వందలాది పుస్తకాలతో గ్రంథాలయాలు ఏర్పాటవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరులో రిజిస్టర్ అయిన క్లబ్‌ల్లో కనీసం 1.27 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు.

ట్రెండ్ మారిందిలా

బెంగళూరు నగరంలో వారాంతాలను గడిపేందుకు వెళ్లంటే సగటు ఓ కుటుంబానికి కనీసం రూ.10 వేల వరకు ఖర్చు అవుతుంది. అది సినిమా అయినా, హోటల్‌కు వెళ్లినా ఈమేరకు ఖర్చు చేయాల్సిందే. దీనికి తోడు ట్రాఫిక్ సమస్య. వారాంతాన్ని ఆనందంగా గడపడేది నగరవాసి తమ అపార్ట్‌మెంట్ సంఘాలు, లేఅవుట్ బృందాలు ఏర్పాటు చేసిన బుక్ క్లబ్‌ల వైపు దారి మళ్లిస్తున్నారు. ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న వైట్‌ఫీల్డ్, బ్రూక్ ఫీల్డ్, మారతహళ్లి, కోరమంగల, హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్‌లో గత రెండేళ్లలో కనీసం 200బుక్ క్లబ్‌లు స్థాపించగా ఇందులో సభ్యులుగా చేరేందుకు పోటీ పడుతున్నట్లు ఆయా క్లబ్ వ్యవస్థాపకులు చెబుతున్నారు.



వినయ్ లియో

చదివేస్తే.. పోలా!

క్లబ్ పేరు..	సభ్యుల సంఖ్య
● బెంగళూరు బుక్ క్లబ్(బీబీసీ)	: 1,200
● లిటరేటి శ్యాప్‌బుక్ క్లబ్	: 1,500
● ఐబ్రౌజ్	: 670
● బ్రింగ్ యువర్ ఓన్ బుక్	: 2,800
● బుక్ మసాలా	: 350
● లేడీస్ బుక్ క్లబ్	: 1,100
● అట్టా గలట్టా బుక్ క్లబ్	: 3000
● బ్రోక్ బైబిలోఫైల్స్ బెంగళూరు	: 2,800
● స్నేహాక్షర	: 2,400

బెంగళూరులోని ఓ ఉద్యానంలో సామూహిక పుస్తక పఠనం

అమ్మ నేర్పిన విద్య!

బాక్సింగ్‌లో దివ్య జావళి రాణింపు!

బరిలో నిలిచిన దివ్య

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే : ఆ బాలికకు తొలి గురువే కాదు.. మలి గురువూ అమ్మనే! అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల దిశగా అడుగులు వేస్తున్న యువ క్రీడాకారిణి దివ్య జావళి.. అమ్మ విజయలక్ష్మి చూపిన బాటలో వేగంగా అడుగులు వేస్తూ.. బలమైన పంచ్‌లు విసురుతూ బాక్సింగ్‌లో రాటుదేలుతోంది. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేకానేక స్వర్ణ, రజత పతకాలతో మెరుపు మెరిసిన ఆమె లక్ష్యమంతా విశ్వకప్ సాధించడమేనట. విజయలక్ష్మి బాక్సింగ్ శిక్షకురాలు కావడంతో దివ్యను అదే బాటలో నడిపిస్తోంది. నిత్యం మెలకువలు బోధించడంతో చిరు ప్రాయంలోనే 15కి పైగా జాతీయ స్థాయి పతకాలు సొంతం చేసుకుంది. పాఠశాల స్థాయిలో బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన ఆమె ఆపై వెనక్కి తిరిగి చూసుకోనేలేదు. 14, 17 సంవత్సరాల లోపు పోటీల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపి.. ప్రస్తుతం 19 సంవత్సరాల వయో విభాగంలో గట్టిగా తలపడుతోంది. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదివే రోజుల్లో భారత క్రీడా ప్రాధికార ఎంపిక శిబిరంలో పాల్గొని, గోవాలో రెండేళ్లపాటు శిక్షణ పొందింది. ప్రస్తుతం కంఠీరవ క్రీడాంగణంలో అమ్మతో పాటు ఇతర క్రీడానిపుణుల సూచనలకు అనువుగా సత్తా చాటే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. 2022 మినీ ఒలింపిక్స్‌లో 49-52 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాక.. కర్ణాటక అమెచ్యూర్ బాక్సింగ్ సంఘం నిర్వహించిన సబ్‌జూనియర్ పోటీల్లో అదే స్థాయి విజయాన్ని నమోదు చేసింది. నిరుడు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పోటీల్లోనూ రాణించింది. ఖేలో ఇండియా కంబైండ్ జాతీయ పోటీల్లో వెండిపతకం దక్కించుకుని భారత సెలెక్టర్ల కళ్లలో పడింది. 2023 నాటి ఖేలో ఇండియా వేదికగా మెరుపు మెరిసింది. బాక్సింగ్ క్రీడతో ఎంతో ధైర్యం, సొంత నిర్ణయాలు తీసుకునే సత్తా సాధ్యమవుతుందని చెప్పే దివ్య.. చక్కని యోగా సాధకురాలు!

నగరం.. జనసాగరం!

ఒకప్పటి చక్రవర్తి కెంపేగౌడ పునాదులు వేసిన బెందకాళూరు.. నేటి ఆధునిక రాజ్యంలో బెంగళూరుగా విరాజిల్లుతోంది! స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో.. ఆనాటి పురపాలిక జనాభా పట్టుమని 4.20 లక్షలు దాటలేదు. అదీ.. 1941 నాటి జనాభా లెక్క. ఆపై పదేళ్లలో.. 1951 నాటికి జనాభా రెట్టింపైంది. భారతీయుల సిలికాన్‌వ్యాలీగా, విశ్రాంత ఉద్యోగుల ఆరామంగా, ఉద్యాననగరిగా విరాజిల్లుతూ అంతకంతకూ విస్తరించింది. 2001 నాటికి 51.01 లక్షలు, 2010 నాటికి 96.21 లక్షలకు చేరింది. నగరం.. నేడు ఐదు నగర పాలికెలుగా విస్తరించి ఎన్నికలకు సిద్ధమైన వేళ తాజాగా వాటి పరిధిలో మొత్తం జనాభా వివరాల్లోకి ఓ సారి తొంగిచూస్తే..

- నగర జనాభా: 1.44 కోట్లు
- దక్షిణ పాలికె : 32 లక్షలు
- కేంద్ర పాలికె : 20 లక్షలు
- ఉత్తర పాలికె : 31 లక్షలు
- తూర్పు పాలికె : 32 లక్షలు
- పశ్చిమ పాలికె : 29 లక్షలు

-న్యూస్‌టుడే, యశ్వంతపుర

వయసు 40.. పరుగు 42 కి.మీ.

ప్రశాంత్ సరోడ్.. అలుపెరుగని వీరుడు

వర్షంలో సైక్లింగ్ చేస్తున్న ప్రశాంత్ సరోడ్

పరుగులో ..

బళ్లారి, న్యూస్‌టుడే : పేరు ప్రశాంత్ సరోడ్.. ఆయన వయస్సు 40 ఏళ్లు.. వృత్తి వ్యాపారం.. ప్రవృత్తి నిత్యం పరుగు.. వారానికోసారి 30 కిలోమీటర్ల దూరం సైక్లింగ్.. ఇదే తన ఆరోగ్య రహస్యం అంటున్నారాయన. ఇటీవల వర్షంలో విరామం లేకుండా 20 కిలోమీటర్ల సైక్లింగ్, 11 కిలోమీటర్ల దూరం పరుగులు తీసి తన శారీరక సామర్థ్యాన్ని (ఫిట్‌నెస్) మరోసారి నిరూపించారు. బళ్లారి నగరానికి చెందిన గోవింద సరోడ్ కుమారుడు ప్రశాంత్ సరోడ్ ఉన్నత విద్యావంతుడు. తండ్రితో కలిసి వ్యాపారం చేస్తున్నా నిత్యం వ్యాపార లావాదేవీల్లో తీరిక లేకుండా ఉంటున్నా ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయలేదు. నిత్యం ఉదయం 5 గంటలకే పరుగు ప్రారంభిస్తారు. 10 కిలోమీటర్ల పరుగు, వారానికి ఓసారి సైక్లింగ్ (గ్రూపు సభ్యులతో కలిసి 30 కిలోమీటర్ల దూరం సైక్లింగ్ చేస్తున్నారు. పండగ, జాతరలు, వర్షం, ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా పరుగు, సైక్లింగ్ చేస్తున్నారు. ఇటీవల ముంబయి, బెంగళూరులో జరిగిన మారథాన్‌లో విరామం లేకుండా 3.30 గంటల వ్యవధిలో 42 కిలోమీటర్లు పరుగు తీసి రికార్డ్ సృష్టించారు. దేశంలో ఎక్కడ మారథాన్ జరిగినా పాల్గొనడం తనకు అలవాటని ప్రశాంత్ సరోడ్ వివరించారు.

స్వచ్ఛభారతానికి పట్టుగొమ్మలు!

ఈనాడు, బెంగళూరు : ఒకరిది వైద్య వృత్తి, మరొకరిది టెక్ రంగం. అదే వృత్తుల్లో కొనసాగితే కుటుంబం బాగుపడుతుంది. ఎన్నేళ్లయినా సమాజం బాగుపడేదెన్నడని ఆలోచించిన ఇద్దరు మహిళలు.. తమ వృత్తులకు విరామం పలికి పర్యావరణ రక్షణే లక్ష్యంగా స్వచ్ఛభారత్ సంకల్పానికి అనువుగా ఉద్యమించారు. పదేళ్ల కిందట వారుండే బెంగళూరు హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్ ఓ మురికి కూపం. నేడది నగరానికి స్ఫూర్తిగా నిలిచిన లోగిలి!

● వైద్యురాలిగా రోగులకు జబ్బును నయం చేసే డాక్టర్ శాంతి తిరుమల నిత్యం క్లినిక్‌కు వెళ్లే మార్గంలో పడేసిన చెత్త, దాన్ని తీసుకెళ్లి గ్రామాల సమీపాన పడేయటం చూసి ఆలోచనలో పడ్డారు. ఒకరిద్దరు చేసే తప్పులకు గ్రామాలన్నీ ఎందుకు కాలుష్యంతో చిక్కుకోవాలని మదనపడ్డారు. హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్‌లో గుడి, బడి, వీధి, మురికివాడలు.. ఇలా అన్ని చోట్లా తిరిగి అక్కడ పడేసిన చెత్తను తానే స్వయంగా ఏరివేశారు. ఈ చెత్తను పడేయకుండా మాకివ్వండి.. మేము పాలికె సిబ్బందికి అందిస్తామని ప్రచారం చేశారు. ఈమె సేవల నుంచి స్ఫూర్తి పొందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జయంతి కృష్ణకాంత్ ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపిద్దామని ముందుకు వచ్చారు. అలా 2015లో ప్రారంభమైన 'హెచ్‌ఎస్‌ఆర్ సిటిజన్ ఫోరమ్' పదేళ్లుగా పారిశుద్ధ్యం, కాలుష్య నివారణ కోసం శ్రమిస్తోంది.

● **పదేళ్లలో సాధన:** హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్ జనాభా నాలుగు లక్షలు. అందులో 40 శాతం మంది ఈ ఫోరమ్‌లో సభ్యులు. వీరంతా చెత్తను ఏరివేసి పొడి, తడి చెత్తను వేరు చేసి నేరుగా బీబీఎంపీ శుద్ధీకరణ యూనిట్లకు చేరవేస్తారు. చెట్ల వద్ద పడేసే దేవుడి పటాలను ఏరి- వాటికి ప్రత్యేకంగా పూజలు చేసి విడగొట్టి పునఃవినియోగ వస్తువులుగా మారుస్తారు.

● **సమన్వయ ఆయుధం :** ప్రజలు, అధికారులు, రాజకీయ నేతలంతా కలిస్తేనే పరిసరాల అభివృద్ధి సాధ్యమంటూ నగరాభివృద్ధిలో అందరినీ భాగస్వాములుగా చేస్తున్నారు. నిధులు సమీకరించి ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు హెచ్‌ఎస్‌ఆర్ బస్ ఫీడర్ పేరిట వీరే స్వయంగా బీఎంటీసీ బస్సును నిర్వహిస్తారు.

ఎక్కడంటే అక్కడ పారవేసిన దేవుడి పటాలను పునః వినియోగానికి సిద్ధం చేస్తూ..

ప్లాస్టిక్ వ్యర్థంపై సమరం సాగించేలా వేదిక

చుట్టేసిన సొరంగంపై.. విరిసిన పచ్చందం!

అందాలకే అందం ఏదైనా ఉందంటే అది ప్రకృతి అని వర్ణిస్తాం. ప్రకృతి అందానికి ఏదీ సరిసాటి కాదు. పచ్చదనంతో కూడిన ప్రకృతిని ఎంతసేపు చూసినా తనివి తీరదు. రెండు నెలల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రకృతి అందాలకు రెక్కలొచ్చాయి. పుడమి తల్లి పచ్చచీర కట్టుకున్నట్లు, చెట్లు, వృక్షాల పచ్చని పందిరివేసిన దృశ్యాలు అన్నిచోట్లా సర్వసాధారణమయ్యాయి. హొసపేటె శివారు ముంబయి - బెంగళూరు - చెన్నై 50వ జాతీయ రహదారిలో వచ్చే రింగ్‌రోడ్డు, సొరంగ మార్గం ప్రాంతాల్లో ప్రకృతి అందాలు ఇలా చూపరులను కనువిందు చేస్తున్నాయి. రింగ్‌రోడ్డు పైన నిల్చుని నాలుగు దిక్కుల్లో చూసినా కనుచూపుమేర పచ్చదనమే దర్శనమిస్తోంది. రింగ్‌రోడ్డు, సొరంగ మార్గాల చుట్టూ పచ్చదనంతో అల్లుకున్న అందాలవనం చూపరులకు మధురానుభూతిని కలిగిస్తోంది. ఈ మార్గం గుండా వెళ్లేవారు కాసేపు ఆగి హరిత అందాలను ఆస్వాదించి ముందుకు వెళ్తున్నారు.

-న్యూస్‌టుడే, హొసపేటె

రింగ్ రోడ్డు చుట్టూ పరచుకున్న పచ్చదనంతో ప్రకృతి అందాలు

హొసపేటె శివారు సొరంగ మార్గం ఇరువైపులా పచ్చచీర కట్టుకున్న ప్రకృతి మాత

కుంకుమ పువ్వును చూపిస్తున్న పవన్ ధనుంజయ

★ ఆ కుర్రాడి ఆలోచన కాసుల వర్షం కురిపిస్తోంది! కశ్మీరులో తప్ప మరెక్కడా పండని కుంకుమ పువ్వు సాగుకు ఉత్సాహంగా పాదులు తీశాడు. దొడ్డబళ్లాపుర యువకుడి ప్రయోగం పదుగురి మన్ననలకు కారణమవుతోంది.

చందనవనంలో.. కశ్మీరు పుష్పవిలాసం

యువ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దొడ్డబళ్లాపురకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పవన్ ధనుంజయ (24) ఆలోచనలే విభిన్నం. మారుతినగరలోని తన నివాసంలో కుంకుమపువ్వు సాగుతో లాభాల పంట పండించి ఔరా.. అని మన్ననలు పొందుతున్నారు. కుంకుమపువ్వు గడ్డ ఏడాదిలో ఒకసారి మాత్రమే పుష్పిస్తుంది. అది కూడా అక్టోబరు చివరి వారం నుంచి నవంబరు మొదటివారం వరకు మాత్రమే దిగుబడి వస్తుంది. తన నివాసంలో ఒక గదిని సమశీతల వాతావరణంతో నింపి.. కుంకుమ పువ్వు సాగుకు కేటాయించారు. ఏడాదిలో మూడు నెలలు మాత్రమే సాగుకు చల్లని వాతావరణం అవసరమవుతుంది. ఎయిర్ కండీషనర్ల సాయంతో ఆ గదిలో చల్లని వాతావరణం ఉండేలా చూస్తున్నానని ఆయన వివరించారు. పుష్పించే సమయంలో ఆరు నుంచి 9 డిగ్రీలు, అంతకు మునుపు 16 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా చూసుకోవాలని వివరించారు. మొక్క వచ్చిన అనంతరం వారానికి ఒకసారి నీరు పిచికారీ చేసుకోవాలి. ఒకసారి పూడ్చిన 20 కిలోల కుంకుమ పువ్వు దుంపతో ఏడాదిలో 30 గ్రాముల చొప్పున ఐదేళ్ల వరకు కేసరాలు వస్తాయి. తాను ఎటువంటి రసాయనిక ఎరువులను వినియోగించకుండానే సాగు చేస్తున్నానని పవన్ చెప్పారు. క్యాన్సర్ ఔషధాలు, సౌందర్య సాధనాల్లో వినియోగించడంతో కుంకుమపువ్వు చక్కని డిమాండు సొంతం చేసుకుంటోంది. ఒక గ్రాము పువ్వు రూ. 900 నుంచి రూ.1500 వరకు ధర పలుకుతోంది. నేను రూ.వెయ్యికి మించి ధర నిర్ణయించలేదని పవన్ వివరించారు. స్థానికంగానే చక్కని విపణి వసతి అందుబాటులో ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.

కుంకుమ పువ్వు

గుంతలెక్కడో చెబితే.. చిటికెలో పూడ్చేస్తారు!

ఈనాడు, బెంగళూరు : బెంగళూరు నగర రహదారుల దుస్థితిపై వస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిత్యం ఎవరో ఒక కార్పొరేట్ కంపెనీల ప్రముఖులు సామాజిక మాధ్యమ వేదికల్లో ట్రాఫిక్, రహదారి గుంతలపై వ్యాఖ్యలు చేస్తూ ఏలికలపై విరుచుకుపడుతుంటారు. ఈ విమర్శల ప్రభావంతో నిద్రలేచిన సర్కారు రూ.100 కోట్లతో రహదారి గుంతలను పూడ్చేందుకు సిద్ధమైంది. నగరంలో 32 వేల గుంతలుండగా ఇందులో సగం పూడ్చినట్లు సర్కారు ప్రకటించింది. అక్టోబరు 31తో గుంతలు పూడ్చాలని ముఖ్యమంత్రి ప్రకటించినా ఆ గడువులోగా పనులు పూర్తి కాలేదు. ఈ గడువు సోమవారంతో ముగిసింది. అసలు నగరంలో గుంతల పూడ్చివేత పనుల్లో ప్రగతి, పారదర్శకత ఉందా? అని సందేహపడే వారి కోసం ఇంజినీరింగ్ విద్యార్థులు ఓ వాట్సప్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేశారు.

● బెంగళూరులో ఇప్పటి వరకు ఎన్ని గుంతలు పూడ్చారో ఓ వాట్సప్ గ్రూప్ ద్వారా తెలుసుకొనే వీలు కల్పించారు. నగరానికి చెందిన ఆర్.వి.కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు శ్రవణ్ కార్తీక్, అమోల్ వ్యాస్, బిపిన్ రాజ్ తదితరులు రూపొందించిన నమ్మ పాత్‌హోల్ ప్రాజెక్టు జీబీఏ పనులకు ఊతంగా నిలవటం

గుంతల వద్ద ఎన్‌పీ సభ్యులు

'నమ్మ పాత్‌హోల్ పరిహార' (మన గుంతకు పరిష్కారం) పేరిట వాట్సప్ బోట్ సాంకేతికతతో ఏఐ టు ఇంటరాక్ట్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేశారు. నగర పౌరులెవరైనా తమకు కనిపించిన గుంత లేదా పాడైన రహదారి చిత్రాన్ని ఈ వాట్సప్‌కు పంపితే చాలు. వెంటనే ఆ చిత్రం గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌కు పంపుతారు. ఈ గుంత తాలూకా ప్రాంతం కూడా ఈ సాఫ్ట్‌వేర్ గుర్తించి అక్కడకు సిబ్బంది వెళ్లి పూడ్చివేత పనులు వేగంగా చేపడతారు. మనం పంపిన చిత్రం తాలూకా పనులను మనం ఎప్పటికప్పుడు ఈ వాట్సప్ బోట్ ద్వారా తెలుసుకునే వీలుంది. పూర్తయిన గుంత పచ్చ రంగులో, పని చేస్తున్న గుంత నీలి రంగులో, అసలు పనులే ప్రారంభించని గుంత ఎర్రటి రంగులో కనిపిస్తుంది.

శారదాంబకు లక్షదీపోత్సవం!

చారిత్రక శృంగేరి ఉభయ జగద్గురువుల మార్గదర్శనంలో కార్తిక మాస వైభవ లక్ష దీపోత్సవానికి మంగళవారం శ్రీకారం చుడతారు. కృష్ణపక్ష సప్తమి పుణ్య తిథి నేపథ్యంలో శ్రీక్షేత్ర ప్రాంగణంలోని కాళికామాత ఆలయం ముంగిట ఈ వేడుక ప్రారంభిస్తారు. వేలాదిమంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో గట్టి భద్రత, జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

-న్యూస్‌టుడే, బెంగళూరు (సాంస్కృతికం)

పరాయి మగాడితో పనేంటి?

నిజమే.. భర్త గట్టిగా ప్రశ్నించడమే తప్పైపోయింది. శివమ్మ నడవడికపై కొన్నాళ్లుగా వీరణ్ణ (41)కు అనుమానం మొదలైంది. ఆనోటా.. ఈనోటా వ్యవహారం నానుతోందన్న వేదన ఆయనను కుంగదీసింది. ఇద్దరు బిడ్డలు పుట్టాక ఇదేమి తప్పు పని? అంటూ మదనపడిపోయిన ఆయన చివరికి 'పరాయి మగాడితో పేనేంటి?' అంటూ గట్టిగానే నిలదీశాడు. పుష్కరకాలం కిందట పెళ్లై.. ఇపుడు పొరుగింట్లో ఉంటున్న బలరామ అనే వ్యక్తితో కులుకుతోందనే విషయంపై గ్రామ పంచాయతీ ముందు విచారణకు పెట్టాడు. 'ఇక అలాంటి తప్పు జరగదు' అన్ని నమ్మబలికిన శివమ్మ.. ఆదివారం అర్ధరాత్రి గొంతు చించుకొని 'మా ఆయన ఉరేసుకున్నాడు.. దేవుడా' అంటూ ఊరంతా అదిరిపోయేలా కేకలు పెట్టడంతో జనం మేల్కొన్నారు. సోమవారం ఉదయం పోలీసులొచ్చారు. ఆమెను తమదైన 'శైలి'లో విచారణ జరిపితే కళ్లు బైర్లుకమ్మే వాస్తవాలు వెళ్లగక్కింది. ఆమెనే రాత్రి నిద్రలో వీరణ్ణ గొంతుకు చీర కొంగును బిగించి కడతేర్చినట్లు ఒప్పుకోవడంతో.. అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. **(న్యూస్‌టుడే, మైసూరు)**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వరైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

హస్తిన బాటలో నేతల హైరానా

ఈనాడు, బెంగళూరు: కాంగ్రెస్ అగ్రనేతలకు అధిష్ఠానం నుంచి ఎదురుదెబ్బ తగులుతోంది. అసలే నవంబరులో విప్లవాత్మక మార్పులేవో రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకుంటాయన్న వదంతులు రాజ్యమేలుతున్నాయి. బిహార్ ఎన్నికల తర్వాత అధిష్ఠానం కన్నడనాట రాజకీయాలపై దృష్టి సారిస్తుందన్న వార్తలూ వినిపిస్తున్నాయి. ఈ వదంతులకు బలం చేకూర్చేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ దిల్లీ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెండు సార్లు దిల్లీకి వెళ్లిన డీకే సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనను కలిసి అనేక అంశాలపై చర్చించినట్లు సమాచారం. పీసీసీ అధ్యక్ష హోదాలో దిల్లీకి వెళ్లినట్లు డీకే శివకుమార్ ప్రకటించారు.

● వారం రోజుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిల్లీ పర్యటన తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 15న దిల్లీకి వెళ్లే సిద్ధ అఖిలపక్ష పార్టీ సీనియర్ నేత కపిల్ సిబల్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత సమావేశానికి పార్టీ అగ్రనేతల సమయం ఇవ్వలేదని తెలుస్తోంది. ఆరోజుకే బిహార్ ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ ప్రయాణంలో ఉంటారని తెలుస్తోంది. మరో రెండు వారాల వరకు రాష్ట్ర నేతలెవ్వరూ దిల్లీకి రావద్దని అధిష్ఠానం ఆదేశించగా ఆ నిబంధన ముఖ్యమంత్రికి వర్తించేలా ఉండటమే ఆసక్తికర పరిణామం. అధిష్ఠానం తీరుతో ముఖ్యమంత్రి అసహనంగా ఉన్నారని కూడా పార్టీ వర్గాల సమాచారం. గతంలో ఎన్నడూ లేనంతగా తన సొంత జిల్లా మైసూరుకు ఎప్పుడు పర్యటించినా మధ్య మధ్యలో మాట్లాడే ముఖ్యమంత్రి సోమవారం విమానాశ్రయం నుంచి నేరుగా నగరానికి చేరుకోవటం గమనార్హం. పదేపదే నాయకత్వ మార్పుపై అడిగే ప్రశ్నలపై ముఖ్యమంత్రి అసహనంగా ఉన్నారని తెలుస్తోంది.

ఓ వేదికపై సిద్ధరామయ్యతో డీకే

బెంగళూరు పరప్పన అగ్రహార కేంద్ర కారాగార పరిస్థితులపై సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు

నేరగాళ్ల ఆటలు ఇంకెన్నాళ్లు?

ధ్వజమెత్తిన భాజపా నేతలు

బస్సులోకి ఎక్కుతూ నినాదాలు చేస్తున్న అశోక్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: నేరగాళ్లలో మార్పు తీసుకురావలసిన కారాగారాలు ఇప్పుడు రాజాతిథ్యం ఇస్తున్నాయని భాజపా ఆరోపించింది. ఏడాది క్రితం దర్శన్ కారాగారంలో చరవాణుల వినియోగం, పట్టిన రోజు, మద్యం, టీ పార్టీలు, గంజాయి వినియోగం ఎక్కువైందని భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆరోపించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండు చేస్తూ స్వాతంత్ర్య ఉద్యానవనం వద్ద సోమవారం ధర్నాకు దిగారు. అనంతరం ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించేందుకు వెళుతున్న ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి, బస్సు ఎక్కించి హైగ్రౌండ్స్ ఠాణాకు తరలించారు. కారాగారంలో ఐసిస్, లష్కరే తోయిబా తదితర నిషేధిత ఉగ్రవాద సంస్థలకు చెందిన సభ్యులు ఉన్నప్పటికీ భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఉగ్రవాదులు కారాగారంలో మద్యం తాగి చిందులు వేస్తున్నారని విపక్ష నేత అశోక్ విమర్శలు గుప్పించారు. అధికారులు, మంత్రుల సహకారం ఉంటేనే కారాగారంలో సదుపాయాలు కల్పించడం సాధ్యమవుతుందని ఆరోపించారు. ఖైదీలకు చరవాణులు, మద్యం, మాదక ద్రవ్యాలు అందించడమే అధికార పార్టీ అందిస్తున్న ఆరో గ్యారంటీ అని ఎద్దేవా చేశారు. నగర పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ మోర్చాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు. హైగ్రౌండ్స్ ఠాణాలో వ్యక్తిగత పూచీకత్తు దాఖలు చేసిన అనంతరం ఆందోళనకారులను విడిచి పెట్టారు.

నినాదాలు రాసిన అట్టముక్కలతో భాజపా నేతలు

చట్టప్రకారమే దత్తత స్వీకరణ

విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి రాజేశ్ ఎన్.హొసమని, అధికారులు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: అక్రమ దత్తతకు పాల్పడటం నేరం. దోషిగా నిరూపణ అయితే ఏళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజేశ్ ఎన్.హొసమని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ, మహిళా-శిశు అభివృద్ధి శాఖ, జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ, ప్రత్యేక కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'దత్తత ప్రక్రియ' అనే కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. మానవ జీవితం చాలా విలువైంది. తల్లిదండ్రులు ఏ కారణంతోనైనా నవజాత శిశువులను విడిచిపెడితే ఆ విషయాన్ని జిల్లా బాలల రక్షణ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి పిల్లలను రక్షించడం, మంచి కుటుంబ తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం ద్వారా వారికి చక్కటి జీవితాన్ని ఇవ్వొచ్చన్నారు. చట్టపరంగా అవసరమైన పేద, నిరుపేద కుటుంబాలు జిల్లా న్యాయసేవల విభాగం నుంచి ఉచితంగా న్యాయసేవలను పొందవచ్చన్నారు. జిల్లా బాలల రక్షణ అధికారి సుభద్రాదేవి మాట్లాడుతూ పిల్లల రక్షణ, పెంపకం మనందరి బాధ్యత. బాల్య వివాహాలు, బాలకార్మికులు, భిక్షాటన, లైంగిక వేధింపులు, ఇతర సమస్యల నుంచి పిల్లలను రక్షించడం మన కర్తవ్యమన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే పిల్లల సహాయవాణి నంబరు 1098, 112లకు ఫోన్ చేయాలన్నారు. పోలీస్ యూనిట్ సభ్యురాలు లలితమ్మ మాట్లాడుతూ బాలికలు తమ వ్యక్తిగత సమాచారం, ఫొటోలను అంతర్జాలంలో పంచుకోకూడదన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ప్రధాన ఆచార్యుడు మూకప్ప కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు చన్నబసప్ప, నాగయ్య హిరేమఠ్, ఈశ్వర్ రావు, ఆనంద్, షాజహాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం వినతి

కారటగి, న్యూస్‌టుడే: వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ అఖిల భారత కిసాన్ సభ నాయకులు ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని కారటగిలో సోమవారం ఉప తహసీల్దార్ విశ్వనాథ్‌కు సమర్పించారు. కిసాన్ సభ జిల్లా అధ్యక్షుడు ఎ. హులుగప్ప మాట్లాడుతూ అకాల వర్షంతో పంట నేలవాలి రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి. ప్రస్తుతం పంట చేతికి వచ్చిన దృష్ట్యా ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. తొలకరి పంట దిగుబడులు తగ్గినందువల్ల క్రస్ట్ గేట్ల ఏర్పాటుతో పాటు రెండో పంటకు నీరు వదలాలన్నారు. అక్షర దాసోహ తాలూకా అధ్యక్షురాలు నీలమ్మ, జిల్లా సంచాలకురాలు సునీత, సంఘం నాయకులు లక్ష్మణ నాయక్, మల్లమ్మ యరడోణ, తిమ్మణ్ణ, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆటోల దాఖలాల పరిశీలన

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: యజమానులు, చోదకులు ఆటోలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, చోదక అనుమతి, తదితర పత్రాలను వాహనంలో ఉంచుకోవాలని, అనర్హులు వాహనాలను నడపరాదని మొలకాల్మూరు పోలీసు ఠాణా అధికారి మహేశ్ పేర్కొన్నారు. సోమవారం మొలకాల్మూరు పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన ఆటో చోదకులు, యజమానుల సభను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఆటో పోలీసు స్టేషన్‌లో నమోదు చేసిన క్రమ సంఖ్యను పొందాలని సూచించారు. 50 మందికిపైగా ఆటో చోదకులు, యజమానులు హాజరయ్యారు.

ప్రాణం తీసిన రూ.500పై ఆశ

పాము కాటుతో బాలుడి మృతి

హొసపేటె, న్యూస్‌టుడే: పామును పట్టుకుంటే రూ.500 ఇస్తామని చెప్పడంతో డబ్బుపై ఆశకు వెళ్లిన బాలుడు అదే పాము కాటేసి మృతిచెందిన ఘటన పట్టణ పరిధి నం.88ముద్లాపులో జరిగింది. ఓ ఇంట్లో నాగుపాము చొరబడిందని సిర్సినకల్లుకు చెందిన బాలుడు అబ్దుల్ రజాక్(16)కు ఎవరో ఫోన్‌చేశారు. పాము పట్టుకుంటే రూ.500 ఇస్తారని చెప్పడంతో, అనుభవం లేని బాలుడు పామును పట్టుకునే సమయంలో కుడి చేతికి కాటేసింది. పాము కాటేసిందని సుమారు రెండు గంటలపాటు ఇంట్లో ఎవరికీ చెప్పలేదు. అతని ప్రవర్తనలో ఏదో తేడా రావడం, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు గట్టిగా అడగడంతో జరిగింది చెప్పాడు. వెంటనే హొసపేటె ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. వైద్యుల సలహా మేరకు కొప్పళ, అక్కడినుంచి హుబ్బళ్లికి తరలించగా, చికిత్స అందుకుంటూ మధ్యాహ్నం మృతిచెందాడు.

మృతి చెందిన బాలుడు అబ్దుల్ రజాక్ (పాతచిత్రం)

దళ్ కోర్ కమిటీ సభ్యుడిగా రాజా

మాన్వి, న్యూస్‌టుడే: బెంగళూరు జేపీ భవనంలో జనతాదళ్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఎం.కృష్ణారెడ్డిని కోర్ కమిటీకి అధ్యక్షుడిగా నియమించారు. కమిటీ సభ్యుడిగా మాన్వి విధానసభ క్షేత్రం మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్‌ను నియమించారు. తనపై దళ్ అధినాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటానని, కోర్ కమిటీ సభ్యుడిగా తనను నియమించడం పట్ల రాజా హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో బాటు దేవదుర్గ ఎమ్మెల్యే జి.కరియమ్మ, మాజీ మంత్రి హనుమంతప్ప ఆల్కోడ జిల్లా నుంచి నియమితులయ్యారు.

శాస్త్రీయకళలను పరిరక్షించుకుందాం

భక్తిగీతానికి కూచిపూడి నృత్యం చేస్తున్న నూపుర అకాడమీ నృత్య విద్యార్థులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: సనాతన ధర్మ పరిరక్షణకు శాస్త్రీయ కళల ప్రాముఖ్యత అనన్యమని ప్రముఖ వైద్యురాలు భాజపా జిల్లా ఉపాధ్యక్షులు డా.కామినేని అరుణరావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నూపుర లలిత కళా ట్రస్ట్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో ఏర్పాటు చేసిన నూపుర ఉత్సవ-2025 కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నృత్య కళలో సాధన చేసి ఉత్తమ కళాకారులుగా ఎదగాలన్నారు. ఈ కళతో ఉత్తమ సంస్కారం వస్తుందన్నారు. డా.వీణ ట్రస్ట్ అందిస్తున్న సేవలను వివరించారు. అతిథులు డా.రామ్ కిరణ్, గిరిజమ్మ, జగదీష్ మాట్లాడారు. అనంతరం నూపుర అకాడమీ నృత్య విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన చేసి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. కళాకారులందరికీ ప్రముఖ వైద్యురాలు రాధికా ఆచార్య ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. పోషకులు నృత్య గురువు డా.వీణను ఘనంగా సన్మానించారు. దంతవైద్యులు డా.ధృవ, డా.రెడ్డి, శైలజ, హారిక, నిపుణ, తనుశ్రీ, అన్విత రెడ్డి, జేష్ఠ రెడ్డి, తన్విక, భవ్యశ్రీ, కుషి, కృతిక, సన్నిధి పాల్గొన్నారు.

12 నుంచి నిరవధిక ధర్నా

కారటగి, న్యూస్‌టుడే: రెండో పంటకు నీరు విడుదల చేయాలని డిమాండు చేస్తూ వివిధ సంఘ సంస్థలు, రైతుల సహకారంతో కారటగిలో 12 నుంచి నిరవధిక ధర్నా జరుపతలపెట్టినట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దడేసుగూరు బసవరాజ్ తెలిపారు. కారటగిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విషయమై వివిధ సంఘ సంస్థల నాయకులు, రైతులతో కలిసి సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. క్రస్ట్‌గేట్ల ఏర్పాటు పేరుతో రెండో పంటకు నీరు వదలకపోవడం సరైంది కాదు. క్రస్ట్ గేట్ల ఏర్పాటుకు ఆరేడు నెలల సమయం పడుతుందా అని ప్రశ్నించారు. మునిరాబాద్‌లో ఐసీసీ సమావేశం నిర్వహించి రెండో పంటకు నీరు వదలాలన్నారు.

దడేసుగూరు బసవరాజ్

నాటకాలతో ప్రజాచైతన్యం

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: నాటకాలతో ప్రజల్లో చైతన్యం తేవడానికి ఆధ్యాత్మిక గురువు డాక్టర్ పండితారాధ్య స్వామి ప్రయత్నిస్తున్నారని జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ పేర్కొన్నారు. హొసదుర్గం తాలూకా సాణెహళ్లి గ్రామంలో శ్రీ శివకుమారస్వామి నాటక కళా సంఘం నిర్వహించిన జాతీయ నాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటీమణి ఉమశ్రీకి శ్రీ శివకుమార ప్రశస్తిని, జ్ఞాపిక, రూ.50 వేల నగదును అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో రంగస్థల కళలను ప్రజలు ప్రోత్సహించాలన్నారు. ఉమశ్రీ మాట్లాడుతూ సాణేహళ్లి గ్రామంలో జాతీయ నాటకోత్సవాలను నిర్వహించడం సమాజానికి ఉత్తమ సందేశాన్ని చాటి చెప్పే యత్నం అభినందించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యేలు బి.జి. గోవిందప్ప, టి.రఘుమూర్తి, బణకార్, రంగస్థల దర్శకుడు శ్రీనివాస కప్పణ్ణ, ఆధ్యాత్మిక గురువు డాక్టర్ పండితారాధ్యస్వామి తదితరులు పాల్గొన్నారు. రంగస్థల కళల ప్రోత్సాహానికి పలువురు ఆర్థిక సాయం ప్రకటించారు.

నటీమణి ఉమశ్రీని శ్రీ శివకుమార స్వామి ప్రశస్తితో సత్కరిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్,ఎమ్మెల్యేలు గోవిందప్ప, రఘుమూర్తి, పండితారాధ్యస్వామి తదితరులు

బోధనలో ఆధునిక పద్ధతులను అలవర్చుకోవాలి

అవగాహన శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఆధునిక పద్ధతులను అలవర్చుకొని విద్యార్థులను ఆకట్టుకొనేలా బోధించాలని డైట్ ప్రధానాచార్యుడు నసిరుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం డైట్‌లో జ్ఞానసేతు, ఓదు కర్ణాటక, గణిత గణక, కలికాదీప తదితర కార్యక్రమాల అమలుపై ఉపాధ్యాయులకు నిర్వహించిన 5 రోజుల అవగాహన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ వృత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి తరచు ఇలాంటి అవగాహన శిబిరాల్లో పాల్గొనాలన్నారు. అధ్యాపకులు నాగభూషణ్, తిప్పేస్వామి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దేవదాసీ మహిళలకు న్యాయం చేయాలి

డీసీ కార్యాలయానికి ప్రదర్శనగా వస్తున్న దేవదాసీ సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేవదాసీ మహిళల గణన ప్రారంభమైంది. సర్వేలో తప్పిపోయిన కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం కల్పిస్తున్న పునర్వసతి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర దేవదాసీ మహిళలు విమోచన సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో సోమవారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీసీ కార్యాలయానికి అందజేసి ముఖ్యమంత్రికి పంపాలని కోరారు. సంఘం అధ్యక్షుడు ఈరమ్మ, జిల్లా కార్యదర్శి ఎ.స్వామి, సభ్యులు వీరేశ, హంపమ్మ, భాగ్యమ్మ, అంబమ్మ, దుర్గమ్మ, లక్ష్మి, కెంచమ్మ, భీమక్క, ఈరమ్మ, హనుమంతమ్మ, మస్తాని తదితరులు స్థానిక డా.రాజ్‌కుమార్ రహదారిలోని నారాయణరావు ఉద్యానవనం నుంచి డీసీ కార్యాలయం ప్రదర్శన నిర్వహించారు. దేవదాసీ మహిళలకు మూడు తరాల కుటుంబ సభ్యులను గణన చేయాలన్నారు. ఇప్పటికే సర్వే చేసిన నివేదికలో తప్పిపోయిన కుటుంబ సభ్యులను చేర్చాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కారటగి, న్యూస్‌టుడే: కారటగి గ్రామ దేవత దేవమ్మ దేవి ఆలయ నిర్మాణానికి పలువురు భక్తులు సోమవారం విరాళం అందించారు. శివప్ప తొంతనాళ రూ.1,11,111, బసవరాజ్ శెట్టర్ రూ.1,10,000, రవిరాజ నందిహళ్లి రూ.51 వేలు, పురసభ ప్రభుత్వ నియామక సభ్యుడు సిద్ధప్ప బేవినాళ రూ.50 వేల విరాళం ట్రస్టు ప్రతినిధులకు ఇచ్చారు. ఆలయ ట్రస్టు ప్రతినిధి, మాజీ మంత్రి సాలోణి నాగప్ప మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామ దేవత ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ట్రస్టు ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆలయ ట్రస్టు ప్రతినిధులకు విరాళం అందిస్తున్న భక్తులు

ఇంక్యుబేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వాణిజ్య, పరిశ్రమ మండలిలో నిరుద్యోగ యువతీ, యువకుల అనుకూలం కోసం ఇంక్యుబేషన్ కేంద్రం ప్రారంభించారు. నిరుద్యోగులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం ఉప నిర్దేశకుడు బి.సోమశేఖర్ పేర్కొన్నారు. జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి, బీఐటీఎం కళాశాల సంయుక్తంగా సోమవారం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యశాలను ఆయన ప్రారంభించారు. ఆచార్యుడు రాఘవేంద్ర జోషి మాట్లాడుతూ బీఐటీఎం కళాశాలలో మొత్తం 12 ఇంక్యుబేషన్ కేంద్రాలను నిర్వహించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.3 లక్షలు ప్రోత్సాహక ధనం పొందినట్లు వివరించారు. యువతీ, యువకులు కొత్త అంశాల అన్వేషణపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అధ్యాపకులు మల్లికార్జున, రేణుకాసాగర్, జయప్రకాష్, విద్యావతి, రాయమండ్ ఇరుదయరాజ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సోమశేఖర్, రాఘవేంద్ర జోషి తదితరులు

ఆరోగ్యకరమైన జీవనశైలితో క్యాన్సర్ నివారణ సాధ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు సూచించారు. 2014లో ప్రారంభించిన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ఏటా నవంబరు 7న జరుపుకొంటున్నట్లు గుర్తుచేశారు. ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం క్యాన్సర్ నివారణ, వివిధ రకాల క్యాన్సర్‌లు, ప్రమాద కారకాలు, నివారణ, క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించడం చికిత్స ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ధూమపానం, పొగాకు వినియోగంతో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన కారణాలను వివరించారు. అధిక మద్యం వినియోగం, కాలేయం, రొమ్ము, జీర్ణవ్యవస్థ క్యాన్సర్‌కు కారణమవుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాలు, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు అధికంగా ఉండే సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. క్రమంతప్పకుండా శరీరక శ్రమ చేస్తే క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించవచ్చని వివరించారు. ప్రస్తుతం హుబ్బళ్లి అధునాతన ఆసుపత్రి వైద్య నిపుణుడు ప్రతి సోమవారం బళ్లారికి వస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గురువారం జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కీమోథెరపీ చికిత్స చేస్తారన్నారు.

మాట్లాడుతున్న డీహెచ్‌వో డాక్టర్ యల్లా రమేష్‌బాబు

EENADU Classifieds

JOBS

Experienced South Indian Cook is Required for a Hotel/ Restaurant in Raipur, Chhattisgarh to make tiffins, Coffee, tea etc. Good salary. Free accommodation, food and free educations for their children will be provided. Con: 9425296305, 9329027580.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఘనంగా టిప్పుసుల్తాన్ జయంత్యుత్సవం

బళ్లారి: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముస్లిం ప్రముఖులు

మాన్వి, న్యూస్‌టుడే: టిప్పుసుల్తాన్ జయంత్యుత్సవాన్ని మాన్వి, సిరివార, కవితాళ, లింగసుగూరు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ కూడళ్ల వద్ద, నామఫలకాల వద్ద టిప్పుసుల్తాన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జయంతి ఆచరించారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు, పెద్దలు, టిప్పు సుల్తాన్ సమితి సభ్యులు మాట్లాడారు.

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి గ్రామీణ శాసనసభ్యుడు బి.నాగేంద్ర కార్యాలయంలో సోమవారం టిప్పు సుల్తాన్ 275వ జయంతిని నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి హుమయూన్‌ఖాన్, కార్పొరేటర్ ఆసీఫ్‌బాషా, జగన్నాథ్, విజయకుమార్, గోనాళ్ నాగభూషణ గౌడ, కణేకల్లు మాబుసాబ్, నాగరాజ్, వీరనగౌడ, శ్రీనాథ్, చంద్రప్ప, మల్లేశ్వరి, తదితరులు టిప్పుసుల్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన జీవిత చరిత్రపై మాట్లాడారు.

టిప్పుసుల్తాన్ జయంతిలో పాల్గొన్న ప్రముఖులు

భీమరాజ్‌క్యాంపులో కార్తిక దీపాల శోభ

భీమరాజ్‌క్యాంపు (సింధనూరు), న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా భీమరాజ్‌క్యాంపు సోమవారం రాత్రి కార్తిక దీప శోభతో కళకళలాడింది. క్యాంపులోని రామాలయంలో భక్తులంతా లక్ష దీపోత్సవం ఆచరించారు. ఈ సందర్భంగా మహిళలు సాయంత్రం ఆలయ ప్రాంగణం అంతా ముగ్గులు పెట్టి అందులో దీపపు ప్రమిదలు అమర్చారు. ఆలయ అర్చకులు ఆకాశదీప కైంకర్యాలు ముగించి దీపాలు వెలిగించమని చెప్పిన వెంటనే లక్ష వత్తులు గల దీపాలకు ఒక్కసారిగా వెలుగులు చూపించారు. ఆలయం ప్రాంగణమంతా దీపకాంతులతో మెరిసిపోగా క్యాంపు మొత్తం వెలుగులు విరజిమ్మాయి.

కనులకింపుగా ముగ్గుల్లో దీపాల సందడి

భీమరాజ్ క్యాంపు రామాలయం వద్ద దీపోత్సవ కళ

బస్సు సర్వీసులు నడపాలని వినతి

బళ్లారి, న్యూస్‌టుడే: తాలూకా ఎత్తినబూదిహాళ్, బుర్రనాయకనహళ్లి, చెరకుంటె తదితర గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు బళ్లారి నగరానికి వస్తున్నారు. సరైన సమయంలో బస్సు సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఏఐడీఎస్‌వో నేతృత్వంలో కేఎస్‌ఆర్టీసీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. నిత్యం ఉదయం 8 గంటలకు బస్సు సర్వీసు ఉంటే 8.30 గంటలకు బళ్లారికి చేరుకోవడం వల్ల పాఠశాల, కళాశాలలకు వెళ్లడానికి, సాయంత్రం 5.30 గంటలకు బస్సు సర్వీసు ఉంటే విద్యార్థులు గ్రామాలకు వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. ఆందోళనలో ఏఐడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ, కార్యదర్శి కంబళి మంజునాథ్, ఉపాధ్యక్షుడు శాంతి, సభ్యులు శిల్ప, సందీప్, దీలిప్, ప్రదీప్ పాల్గొన్నారు.

కేఎస్‌ఆర్టీసీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐడీఎస్‌వో సభ్యులు, విద్యార్థులు

గోసికెరలో ఇళ్లపట్టాలను మంజూరు చేయాలని ధర్నా

చెళ్లకెర,న్యూస్‌టుడే: తాలూకాలోని గోసికెర గ్రామం సర్వే నంబరు 10 లోని 6 ఎకరాలలో ఆశ్రయ పథకం కింద దళితులకు మంజూరు చేసిన ఇంటి స్థలాలకు పట్టాలను జారీ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు కె.టి. కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన చెళ్లకెర తాలూకా పంచాయతీ కార్యాలయం ముందు వారం రోజులుగా ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. 1992లోనే దళితులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసినా ఇంత వరకు భూమిని నివాస యోగ్య భూమిగా మార్పు చేసి వారికి కేటాయించలేదన్నారు. జిల్లాధికారి కల్పించుకొని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశ్శాఉ. తాలూకా భాజపా అధ్యక్షుడు సురేశ్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళనకారులనుద్దేశించి మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నగరసభ ఉపాధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

జీవరత్నం

హొసపేటె, న్యూస్‌టుడే: నగరసభ ఉపాధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో 2వ వార్డు భాజపా సభ్యుడు జీవరత్నం మాత్రమే నామపత్రాలు దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసిందని ఎన్నికల అధికారి, సహాయక కమిషనర్ వివేకానంద తెలిపారు. కొద్ది రోజుల క్రితం ఉపాధ్యక్ష స్థానానికి సభ్యుడు రమేశ్‌గుప్తా రాజీనామా చేయడంతో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడు రూపేశ్‌కుమార్, స్థాయి సమితి అధ్యక్షుడు కిరణ్ శంకరి, సభ్యులు ఉపాధ్యక్షుడిని అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో కమిషనర్ ఎరగుడి శివకుమార్ పాల్గొన్నారు.

డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

రాజేష్ ఎన్.హొసమని, న్యాయమూర్తి

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబరు 13న జిల్లా కోర్టు ఆవరణంతో పాటు బళ్లారి, విజయనగర జిల్లాల్లో 31 న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి రాజేష్ ఎన్.హొసమని ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో చెక్‌బౌన్స్, బ్యాంకు, మోటారు వాహనాల ప్రమాదాలు, తదితర సివిల్ కేసులను రాజీమార్గం ద్వారా అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు.

అదృశ్యంపై ఫిర్యాదు

అరుణ్‌కుమార్ (పాతచిత్రం)

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం హొసపేటె రహదారిలోని వినాయకనగరకు చెందిన అరుణ్ కుమార్ (14) అనే బాలుడు అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు. అరుణ్‌కుమార్ చెళ్లగుర్కి సమీపంలోని గాంధీతత్వ వసతి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చిన బాలుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలు చోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆర్‌ఎస్‌ఎస్ చర్యలను ఖండిస్తూ డీఎస్‌ఎస్ ఆందోళన

బళ్లారి, న్యూస్‌టుడే: దేశంలో కోమువాదం సృష్టించి ప్రజలను జాతి, కులాలుగా విభజన చేసి బ్రాహ్మణవాది అధికారాన్ని నిరంతరం అనుభవిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కుతంత్రాలను ఖండిస్తున్నామని కర్ణాటక దళిత సంఘర్ష సమితి పేర్కొంది. సమితి ఆధ్వర్యంలో సోమవారం బళ్లారి నగరంలో కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల వేడుకలను చట్టవిరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అనుమతి లేకుండా వివిధ ప్రదేశాల్లో జెండాలను ఎగురవేసి ప్రజలకు ఇబ్బంది కలిగించారని ఆరోపించారు. దీనిపై మంత్రి ప్రియాంక్ ఖర్గే ప్రభుత్వానికి లేఖ రాయగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వాట్సప్‌లో అశ్లీల శబ్దాలను ఉపయోగించి బెదిరించారని పేర్కొన్నారు. ఘటనలను డీఎస్‌ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు హుసేనప్ప, తాయప్ప, గంగాధర, గాదిలింగప్ప, దుర్గప్ప, రమేశ్, ప్రకాశ్, విద్యార్థి సంఘం జిల్లా సంచాలకుడు తిప్పేస్వామి, మల్లికార్జున పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.33	1631.86
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	3,158	7,624
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,615	10,069
నీటి నిల్వ (టి.ఎం.సి)	77.576	101.226

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

క్రీడామైదానానికి వీడిన గ్రహణం

అగ్నివీర్ సేన ఎంపికలకు ముస్తాబు

ట్రాక్టర్‌తో శుభ్రం చేయిస్తున్న ప్రజాపనులశాఖాధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా క్రీడామైదానంలో ఈ నెల 13 నుంచి 18 వరకు జరుగుతున్న అగ్నివీర్ సేన (ఆర్మీ) ఎంపికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా క్రీడా మైదానం సిద్ధమవుతోంది. నగర పాలికె, ప్రజాపన్నుల శాఖాధికారులు నిమగ్నమయ్యారు. జిల్లా క్రీడామైదానంలో అథ్లెటిక్స్ నిర్వహణకు సింథటిక్ ట్రాక్ వేయడంతో మూడేళ్లుగా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలు బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం మైదానంలో నిర్వహించేవారు. జిల్లా క్రీడామైదానం నిర్వహణపై క్రీడాశాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ముళ్ల పొదలు, గడ్డి మోకాలు ఎత్తు పెరిగి, పాములు, విషపురులకు నిలయంగా మారింది. దీనిపై జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ ఆదేశాలు జారీ చేయడంతో రెండు రోజులుగా క్రీడామైదానంతో పాటు చుట్టు పక్కల ప్రదేశాలు, రహదారులకు ఇరువైపులా వ్యర్థాలను తొలగిస్తున్నారు.

రహదారి ఇరువైపులా ముళ్లపొదలు, గడ్డిని శుభ్రం చేయిస్తున్న నగర పాలికె సిబ్బంది

శుభ్రమైన క్రీడా మైదానం

ట్రాక్ వరకు విస్తరించిన గడ్డి

క్రీడా మైదానంలో రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, షాట్‌పుట్, హైజంప్, డిస్కస్ త్రో ట్రాక్‌లు కనిపించనంతగా గడ్డి పెరిగిపోయింది. మైదానంలోకి క్రీడాకారులు వెళ్లడానికి భయపడే పరిస్థితి నెలకొంది. దీన్ని గుర్తించిన జిల్లా పాలనాధికారి క్రీడామైదానాన్ని పరిశీలించారు. ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహించే అగ్నివీర్ సేనకు కర్ణాటక నుంచే కాకుండా కేరళ రాష్ట్రం నుంచి అభ్యర్థులు తరలివస్తున్నారు. నిత్యం 800 మందికిపైగా అభ్యర్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. తరలివచ్చిన అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా మైదానంలో పెరిగిపోయిన గడ్డిని తొలగిస్తున్నారు. వర్షపునీరు నిలబడి గుంతలు పడిన ప్రదేశాలను చదును చేస్తున్నారు. ప్రేక్షకులు కూర్చోవడానికి గ్యాలరీలను సిద్ధం చేస్తున్నారు. క్రీడామైదానం బయట అభ్యర్థులు కూర్చోవడానికి ప్రత్యేక షెడ్డును సిద్ధం చేస్తున్నారు. చుట్టుపక్కల గడ్డి, తదితర వ్యర్థాలను తొలగిస్తున్నారు. వాల్మీకి భవనం నుంచి క్రీడామైదానానికి వెళ్తున్న రహదారి ఇరువైపులా ముళ్లపొదలు, వ్యర్థాలను నగర పాలికె అధికారులు పొక్లెయిన్ సాయంతో శుభ్రం చేయిస్తున్నారు. క్రీడామైదానం లోపల ప్రజాపన్నులశాఖాధికారులు రెండు ట్రాక్టర్లు, 10మందిపై కూలీలతో శుభ్రం చేస్తున్నారు. గడ్డిని శుభ్రం చేసే సమయంలో పలు పాములు కనిపించాయని సిబ్బంది 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

క్రమశిక్షణకు మారుపేరు భాజపా

కార్యక్రమంలో మాట్లాడుతున్న భాజపా నాయకుడు కె.కరియప్ప

సింధనూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణకు మనం పెట్టిందిపేరు.. బూత్ స్థాయిలోనూ ఎలాంటి తప్పులు దొర్లకుండా, చిన్నపాటి నింద కూడా మనపై పడని విధంగా ఓటర్ల జాబితాను సరిచేయిద్దామని భాజపా నాయకుడు కె.కరియప్ప పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గోస్వామి కల్యాణ మండపంలో సోమవారం భాజపా బీఎల్-2 కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్‌పై కార్యాగార ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కరియప్ప మాట్లాడుతూ.. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కార్యకర్తలను కోరారు. ఇటీవల అనేక మంది ఓటర్లు మస్కి క్షేత్రంలో, మస్కి వారు సింధనూరులో ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటివాటిని గమనించి సరిచేయించాలన్నారు. సీనియర్ నాయకులు సంతోష్ రాజ్, ఎం.దొడ్డబసవరాజ్, సిద్ధరామేశ్, యంకోబ, యంకనగౌడ మల్కాపూరు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి బలవన్మరణం

హొసపేటె, న్యూస్‌టుడే: కుటుంబ నిర్వహణకు చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మనస్తాపంతో మల్లేశ్(32) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొట్టూరు తాలూకా చిరిబిలో జరిగింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను గ్రామ శివారు శ్మశానవాటికలో ఉన్న షెడ్డు ఇనుప చువ్వకు లుంగీతో ఉరేసుకుని మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కొట్టూరు ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీగంధంతో శివునికి అలంకారం

గాంధీనగర్‌లోని విశ్వేశ్వరుడు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శ్రీఅన్నపూర్ణా విశాలాక్షి సమేత విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో పవిత్ర కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని గర్భగుడిలోని పరమశివుడిని శ్రీగంధంతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. శ్రీగంధం పరిమళమైంది ఆధ్యాత్మిక భావనలో శాంతికరమైందని ఆలయ అర్చకులు స్పష్టం చేశారు. అనంతరం భక్తులకు కార్తిక సోమవార విశిష్టను వివరించి చెప్పారు.

నాగేశ్వరుడికి..కార్తికశోభ

నాగేశ్వరుడికి వేంకటేశ్వరుడి రూపంలో అలంకరణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం పురస్కరించుకుని నాగేశ్వర ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. అమ్మవారికి, గణపతికి విశేష పూజలు జరిపారు. పెరుగన్నంతో వేంకటేశ్వరస్వామి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్తిక దీపాలు వెలిగించారు. ఆలయ పండితుడు శివశంకరభట్ కార్తిక పురాణం చదివి భక్తులకు విన్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తిక దీపోత్సవం

రామాలయం వద్ద కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మాన్వి,న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని రోజాగార్డెన్(ఆర్‌జీ)క్యాంపులో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు కార్తిక మాస పూజలు చేశారు. క్యాంపు ప్రముఖులు, మహిళా భక్తులు కార్తిక దీపాలను వెలిగించారు. భక్తుల తాకిడితో రామాలయ ప్రాంగణం కిక్కిరిసింది, పండితుల సారథ్యంలో కార్తిక దీపోత్సవం కనుల పండువగా జరిగింది. రాత్రి హాజరైన భక్తులకు ఆలయ సేవా సమితి, క్యాంపువాసులు తీర్థప్రసాదాలు వితరణ, విశేష అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, కల్యాణ వేంకటేశ్వర దేవస్థానం పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రారంభమైన తాలూకా అథ్లెటిక్స్ పోటీలు

పరుగులు తీస్తున్న బాలికలు

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, అప్పుడే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని క్షేత్ర విద్యాశాఖాధికారి సిద్ధలింగప్ప పేర్కొన్నారు. తాలూకా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా క్రీడామైదానం తాలూకా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించి, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. తాలూకా స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. తాలూకా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నింగప్ప, తాలూకా వ్యాయామ ఉపాధ్యాయుడు వీరణ్ణగౌడ మాట్లాడారు.

షాట్‌పుట్ విసురుతున్న బాలిక

విజేతలు వీరే..

తాలూకా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 600 మీటర్ల పరుగులో బాలుర విభాగంలో.. సత్యసాయి (ప్రథమ), సందీప్ (ద్వితీయ), ప్రసన్నకుమార్ (తృతీయ) వరుస స్థానాల్లో నిలిచారు. 600 మీటర్ల పరుగులో బాలికల విభాగంలో.. లక్ష్మి (ప్రథమ), మనిషా కుమారి (ద్వితీయ), రేణుకమ్మ (తృతీయ) స్థానాలు పొందారు. 100 మీటర్ల పరుగులో బాలుర విభాగంలో.. ఎం.దక్ష (ప్రథమ), కె.వీరేశ్ (ద్వితీయ), శశాంక్ (తృతీయ), 100 మీటర్ల పరుగులో బాలికల విభాగంలో.. దివ్య (ప్రథమ), వేదావతి (ద్వితీయ), గౌతమి (తృతీయ), ఉన్నత పాఠశాల బాలికల 100 మీటర్ల పరుగులో ఎబినేజర్ (ప్రథమ), కార్యశ్రీ (ద్వితీయ), జ్యోతి (తృతీయ), బాలికల విభాగంలో షాట్‌పుట్‌లో బిందు (ప్రథమ), తుళసి (ద్వితీయ), తస్లిమ్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు.

100 మీటర్ల పరుగులో బాలుర ఉత్సాహం

శ్రద్ధాంజలి

చెరగని చిరునవ్వుతో మా అందరికి ప్రేమ అనురాగం, ఆప్యాయతలు పంచిన మీరు సదా మా హృదయాలలో కలకాలం నిలిచి ఉంటారు. నిత్యం మిమ్మల్ని స్మరిస్తూ భగవంతుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో

కుమారుడు :- నెక్కంటి శ్రీనివాస్ (N.R)

కోడలు :- శ్రీమతి సునీత

మనుమళ్లు :- నెక్కంటి రోహిత్, లలితశ్రీయ

తోటికోడలు :- నెక్కంటి సత్యవతి
W/o కీ॥శే॥ నెక్కంటి కృష్ణమూర్తి
చిలుకూరి కృష్ణమూర్తి
నెక్కంటి సూరిబాబు - లీలారాణి
నెక్కంటి శ్రీనివాస్ - లలిత
చిలుకూరి సూర్యనారాయణ - సుజాత

కుమార్తెలు - అల్లుళ్లు
జెట్టి నాగమణి - జెట్టి బసవరాజ్
వాసిరెడ్డి సీత - వాసిరెడ్డి మోహన్

మనుమళ్లు, మనుమరాళ్లు : అనూష, సుహాస్, వెంకటరమణ, విజిత, ఆదిత్య, నిఖిత, శ్వేత, చేతన్, అఖిల, ఆదర్శ్, దీపిక, మేఘన, వెంకటకృష్ణ, యశస్విని, T.స్వరూప్, T.సుబ్బారావు.

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

Mobile : 7204004027, 9886685522

కీ॥శే॥ నెక్కంటి లలిత గారు

W/o కీ॥శే॥ నెక్కంటి రామారావు గారు

వడ్డరహట్టి - గంగావతి. మరణం :- 02-11-2025

పెద్దకర్మ : 12-11-2025 బుధవారం వడ్డరహట్టి గ్రామము మా స్వగృహము నందు జరుపబడును

(c) eenadu

జల్లికట్టుబాట్లు

షరతులతో నిర్వాహకుల నిరాశ

హావేరి, న్యూస్‌టుడే : ఉత్తర కర్ణాటకలో జానపద కళలు, గ్రామీణ క్రీడలు, సాహస కృత్యాలకు చక్కని ఆదరణ ఉంది. ప్రతి పండగ సమయంలో ఎద్దులను బెదిరించి, అవి పరుగు పెడుతుండగా పట్టుకునే జల్లికట్టుకు ప్రాధాన్యం ఎక్కువ. ఎద్దులను నియంత్రించే యువకులకు స్థానికంగా అభిమానులు ఉంటారు. ప్రతిసారీ ఈ పోటీలను నిర్వహించే సమయంలో గాయపడడం, మరణించేవారి సంఖ్య పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని హావేరిలో జిల్లా పాలన యంత్రాంగం జల్లికట్టు నిర్వాహకులకు 18 షరతులు విధించింది. వాటిని తొలగించాలని, సాధ్యం కాకపోతే కనీసం ఐదు షరతులు అయినా మినహాయించాలని స్థానిక జల్లికట్టు నిర్వాహకుల సంఘం అధ్యక్షుడు సందీప్ పాటిల్ ప్రభుత్వాన్ని కోరారు. కంబళ తరహాలో తమకూ ప్రోత్సాహం ఇస్తూ, క్రీడను నిర్వహించేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఎద్దులను బెదిరించి, అవి పరుగు తీసే మార్గానికి ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీ యశోదా వంటెగోడి సూచించారు. ఎద్దులు పరుగుతీసే మార్గంలో ఎటువంటి ఫెన్సింగ్ లేకపోవడంతోనే పోటీలను వీక్షించేందుకు వస్తున్న వారిపై దాడి చేస్తున్నాయని గుర్తు చేశారు.

హస్తిన బాటలో నేతల హైరానా

ఈనాడు, బెంగళూరు : కాంగ్రెస్ అగ్రనేతలకు అధిష్ఠానం నుంచి ఎదురుదెబ్బ తగులుతోంది. అసలే నవంబరులో విప్లవాత్మక మార్పులేవో రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకుంటాయన్న వదంతులు రాజ్యమేలుతున్నాయి. బిహార్ ఎన్నికల తర్వాత అధిష్ఠానం కన్నడనాట రాజకీయాలపై దృష్టి సారిస్తుందన్న వార్తలూ వినిపిస్తున్నాయి. ఈ వదంతులకు బలం చేకూర్చేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెండు సార్లు దిల్లీకి వెళ్లిన డీకే సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఎన్నికల అక్రమాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ పట్టీని అందించారు. పీసీసీ అధ్యక్ష హోదాలో దిల్లీకి వెళ్లినట్లు డీకే శివకుమార్ ప్రకటించారు.

● వారం కిందటే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిల్లీ పర్యటన తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 15న దిల్లీకి వెళ్లే సిద్ధు అక్కడ పార్టీ సీనియర్ నేత కపిల్ సిబాల్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత సమావేశానికి పార్టీ అగ్రనేతలు సమయం ఇవ్వలేదని తెలుస్తోంది. ఆరోజుకి బిహార్ ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ ప్రయాణంలో ఉంటారని తెలుస్తోంది. మరో రెండు వారాల వరకు రాష్ట్ర నేతలెవ్వరూ దిల్లీకి రావొద్దని అధిష్ఠానం ఆదేశించగా ఆ నిబంధన ముఖ్యమంత్రికీ వర్తించేలా ఉండటమే ఆసక్తికర పరిణామం. అధిష్ఠానం తీరుతో ముఖ్యమంత్రి అసహనంగా ఉన్నారని కూడా పార్టీ వర్గాల సమాచారం. గతంలో ఎన్నడూ లేనంతగా తన సొంత జిల్లా మైసూరుకు ఎప్పుడు పర్యటించినా మాధ్యమాలతో మాట్లాడే ముఖ్యమంత్రి సోమవారం విమానాశ్రయం నుంచి నేరుగా నగరానికి చేరుకోవటం గమనార్హం. పదేపదే నాయకత్వ మార్పుపై అడిగే ప్రశ్నలతో ముఖ్యమంత్రి అసహనంగా ఉన్నారని తెలుస్తోంది.

ఓ వేదికపై సిద్ధరామయ్యతో డీకే

బెంగళూరు పరప్పన అగ్రహార కేంద్ర కారాగార పరిస్థితులపై సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు

నేరగాళ్ల ఆటలు ఇంకెన్నాళ్లు?

ధ్వజమెత్తిన భాజపా నేతలు

బస్సులోకి ఎక్కుతూ నినాదాలు చేస్తున్న అశోక్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : నేరగాళ్లలో మార్పు తీసుకురావలసిన కారాగారాలు ఇప్పుడు రాజాతిథ్యం ఇస్తున్నాయని భాజపా ఆరోపించింది. ఏడాదిన్నరగా కారాగారంలో చరవాణులు వినియోగం, పుట్టిన రోజు, మద్యం, టీ పార్టీలు, గంజాయి వినియోగం ఎక్కువైందని భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆరోపించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండు చేస్తూ స్వాతంత్ర్య ఉద్యానవనం వద్ద సోమవారం ధర్నాకు దిగారు. అనంతరం ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించేందుకు వెళుతున్న ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి, బస్సు ఎక్కించి హైగ్రౌండ్స్ ఠాణాకు తరలించారు. కారాగారంలో ఐసిస్, లష్కరే తోయిబా తదితర నిషేధిత ఉగ్రవాద సంస్థలకు చెందిన సభ్యులు ఉన్నప్పటికీ భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఉగ్రవాదులు కారాగారంలో మద్యం తాగి చిందులు వేస్తున్నారని విపక్ష నేత అశోక్ విమర్శలు గుప్పించారు. అధికారులు, మంత్రుల సహకారం ఉంటేనే కారాగారంలో సదుపాయాలు కల్పించడం సాధ్యమవుతుందని ఆరోపించారు. ఖైదీలకు చరవాణులు, మద్యం, మాదక ద్రవ్యాలు అందించడమే అధికార పార్టీ అందిస్తున్న ఆరో గ్యారంటీ అని ఎద్దేవా చేశారు. నగర పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ మోర్చాల కార్యకర్తలు పెద్ద సంఖ్య ఆందోళనలో పాల్గొన్నారు. హైగ్రౌండ్స్ ఠాణాలో వ్యక్తిగత పూచీకత్తు దాఖలు చేసిన అనంతరం ఆందోళనకారులను విడిచి పెట్టారు.

నినాదాలు రాసిన అట్టముక్కలతో భాజపా నేతలు

దర్శన్ కేసు విచారణ వాయిదా

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో నిందితులపై ఇప్పటికే దాఖలు చేసిన అభియోగపత్రంపై విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు. దర్శన్, పవిత్రా గౌడ, మరో నలుగురు నిందితులను వీడియో కాన్ఫరెన్సు ద్వారా, మిగిలిన వారిని నేరుగా 64వ సీసీహెచ్ న్యాయస్థానం ముందు సోమవారం హాజరు పరిచారు. అభియోగపత్రంపై వరుసగా విచారణ ప్రారంభించేందుకు ముందస్తుగా తమకు కొంత సమయం కావాలని దర్శన్ తరపు న్యాయవాది కోరారు. సర్వోన్నత న్యాయస్థానం ఆరు నెలల్లో ట్రయల్‌ను పూర్తి చేయాలని సూచించిందని ప్రభుత్వ న్యాయవాది ప్రసన్నకుమార్ తెలిపారు. నిందితుల తరపు న్యాయవాదులు ఉద్దేశపూర్వకంగా విచారణను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ఇరువైపులా వాదనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి విచారణను న్యాయమూర్తి వాయిదా వేశారు. ఈ కేసులో సాక్షులకు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని న్యాయస్థానం సూచించింది.

ఐఐఎస్‌సీ నిధులు పక్కదారి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : భారతీయ విజ్ఞాన సంస్థలోని విద్యార్థులకు మంజూరైన నిధులను పక్కదారి పట్టించిన ఆరోపణలపై సంస్థ తాత్కాలిక కార్యదర్శి వి.సౌందర్య, ఆమె సహాయకురాలు ఆర్.దీపికను సదాశివనగర ఠాణా పోలీసులు విచారిస్తున్నారు. వీరిద్దరూ ఒప్పంద పద్ధతిలో వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ ద్వారా సంస్థలో చేరారు. విద్యార్థులు అధ్యయనం కోసం విదేశీ ప్రయాణానికి చెల్లించవలసిన అడ్వాన్సుల్లో రూ.80 లక్షలను పక్కదారి పట్టించినట్లు గుర్తించి సంస్థ రిజిస్ట్రార్ శ్రీధర్ వారియర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగదు మళ్లించుకున్న ఖాతాలను జప్తు చేసి వారిద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు విచారణను తీవ్రం చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	100
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	185
కాకర కాయలు-	50
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	25
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	185
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	170

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపురం)

EENADU Classifieds

JOBS

Experienced South Indian Cook is Required for a Hotel/ Restaurant in Raipur, Chhattisgarh to make tiffins, Coffee, tea etc. Good salary. Free accommodation, food and free educations for their children will be provided. Con: 9425296305, 9329027580.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రైల్వే ఉద్యోగం పేరిట వంచన

దావణగెరె : రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని మండ్య జిల్లాకు చెందిన మధు అనే వ్యక్తి తనను మోసగించాడని ఒక మహిళ దావణగెరె ఠాణాలో ఫిర్యాదు చేసింది. మ్యాట్రిమోనీ వెబ్‌సైటులో పరిచయమైన మధు తన సోదరునికి ఉద్యోగం ఇప్పిస్తానని రూ.25.93 లక్షలు తీసుకుని వంచించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదుతో నిందితుని కోసం గాలింపు చేపట్టారు.

ప్రాణం తీసిన రూ.500పై ఆశ

హొసపేటె, న్యూస్‌టుడే: పామును పట్టుకుంటే రూ.500 ఇస్తామని చెప్పడంతో డబ్బుపై ఆశకు వెళ్లిన బాలుడు అదే పాము కాటేసి మృతిచెందిన ఘటన పట్టణ పరిధి నం.88ముద్లాపులో జరిగింది. ఓ ఇంట్లో నాగుపాము చొరబడిందని సిర్సినకల్లువాసి బాలుడు అజ్జప్ప(16)కు ఎవరో ఫోన్‌చేశారు. పాము పట్టుకుంటే రూ.500 ఇస్తారని చెప్పడంతో, అనుభవం లేని బాలుడు పామును పట్టుకునే సమయంలో కుడి చేతికి కాటేసింది. వైద్యుల సలహా మేరకు కొప్పళ, అక్కడినుంచి హుబ్బళ్లికి తరలించగా, చికిత్స అందుకుంటూ మధ్యాహ్నం మృతిచెందాడు.

హావేరిలో రైతుల ఆందోళన

హావేరి, న్యూస్‌టుడే : టన్ను చెరకుకు రూ.3300 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించింది. హావేరిలోని చక్కెర పరిశ్రమలు ఆ ధరను ఇచ్చేందుకు సుముఖంగా లేకపోవడంతో రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మైలార మహదేవప్ప కూడలి వద్ద రైతులు సోమవారం ఉదయం హఠాత్తుగా ధర్నాకు దిగారు. ఇక్కడి చక్కెర పరిశ్రమల నిర్వాహకులు రూ.2700 నుంచి రూ.2800 మాత్రమే ఇస్తామని చెబుతున్నారంటూ ఆందోళనను తీవ్రం చేశారు.

బాగలకోటెలోనూ ఆగని ఆందోళన

బాగలకోటె, న్యూస్‌టుడే : టన్ను చెరకుకు రూ.3500 మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం రూ.3300 మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకొందని రైతులు ఆక్రోశించారు. ఆందోళన విరమించాలని బాగలకోటె జిల్లాధికారి చేసిన విన్నపాన్ని ఆందోళనకారులు పరిగణనలోకి తీసుకోలేదు. వారికి అదనపు ధర ఇచ్చేందుకు 13 చక్కెర పరిశ్రమల యజమానులతో చర్చలు జరిపినా ఏకాభిప్రాయం సాధ్యం కాలేదు.

భార్య సతాయింపులతో ఆత్మహత్య

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : భార్య వేధింపులు తాళలేక గగన్‌రావు (29) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న బాధితుడు ఎనిమిది నెలల కిందట మేఘన అనే యువతిని వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆమె తనను వేధిస్తూ వస్తోందని వివరాలను ఒక లేఖలో రాసిపెట్టి ఉరి వేసుకున్నాడు. గిరినగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'ముస్లింలందరూ జిహాదీలు కాదు'

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ముస్లింలు అందరూ జిహాదీలు కాదని, వారిని అలా చూడడం తప్పని ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ పేర్కొన్నారు. నిజమైన హిందువులు వారిని అలా చూడరని చెప్పారు. ముస్లిం సముదాయం ఇస్లాం గురించి బోధిస్తూనే శాంతియుత జీవితాన్ని గడిపే విధానాలను తమ సముదాయానికి వివరించాలని సూచించారు. ఆయన ఆదివారం బెంగళూరులో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'దండవిధానం' హిందువులూ అనుసరించాలని సూచించారు. మంచి ముస్లింలు ఉన్నట్లే చెడ్డముస్లింలు ఉంటారని, సంస్కారాన్ని నేర్పించకపోతే 'లవ్ జిహాద్'లు ఎక్కువ అవుతాయని హెచ్చరించారు. హిందువులలో సంస్కారం తగ్గడంతోనే కొన్ని ప్రాంతాల్లో లవ్ జిహాద్ కేసులు పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. యువతులు క్షణికావేశాలకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేరళ వాహనాలకు జరిమానాల భయం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : తమిళనాడు, కర్ణాటకకు తమ విలాసవంతమైన బస్సులు నడపడం లేదని కేరళ ప్రైవేటు బస్సుల యజమానుల సంఘం ప్రకటించింది. తమ బస్సులకు నిబంధనల పేరిట పెద్ద మొత్తంలో జరిమానాలు వేస్తున్నారని సంఘం ప్రతినిధులు తప్పుబట్టారు. దేశం మొత్తం సంచరించేందుకు పర్మిట్ ఉన్నప్పటికీ జరిమానాలు విధిస్తున్నారని, ప్రశ్నిస్తే అదనంగా జరిమానా విధిస్తున్నారని ఆక్రోశించారు. సోమవారం సాయంత్రం ఆరు గంటల నుంచే ఈ రెండు రాష్ట్రాలకు తాము బస్సులను నిలిపివేస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఏజే రిజాస్ తెలిపారు.

మైసూరులో 'ర్యాగింగ్'

మైసూరు, న్యూస్‌టుడే : జయలక్ష్మి పురంలోని ఒక ప్రముఖ విద్యాసంస్థపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పాఠశాల పాలక మండలి నిర్లక్ష్యంతోనే విద్యా సంస్థలో ర్యాగింగ్ ఎక్కువైందని ఆరోపణలు వచ్చాయి. క్లాస్ లీడర్‌గా ఉన్న బాలుని (13)పై దాడి చేసిన ఘటనలో ముగ్గురు విద్యార్థులపై కేసు నమోదు చేసుకున్న జయలక్ష్మీపురం ఠాణా పోలీసులు వారిని అదుపులోనికి తీసుకుని రిమాండ్ హోంకు పంపించారు.

కురచ దుస్తులు.. ధరిస్తే కాటేస్తాడట

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కురచ దుస్తులు ధరించి కనిపిస్తే అత్యాచారం చేస్తానని ఒక ఆటో డ్రైవరు బెదిరించాడని ఒక యువతి తన రెడ్డిట్ ఖాతాలో పోస్టు పెట్టింది. తన స్నేహితునితో కలిసి ఆటో కోసం వేచి ఉన్న సమయంలో తమ వద్దకు వచ్చిన డ్రైవరు దూషణలకు పాల్పడ్డాడని ఆమె ఆక్రోశించింది. అతనితో వాదన ఇష్టం లేక ముందుకు నడిచి వెళ్లగా అక్కడికీ అతను వెంబడించి వచ్చాడు. ఇంత చిన్న స్కర్టు ఎందుకు ధరించావంటూ బూతుపురాణం మొదలు పెట్టాడని పేర్కొంది. స్థానికులు అక్కడ గుమిగూడి, జరుగుతున్న విషయాన్ని గుర్తించి, అతన్ని మందలించి పట్టుకోబోవడంతో డ్రైవరు అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఆమె తన పోస్టులో రాసుకొచ్చింది.

విజయపురలో వృక్షథాన్

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : జిల్లా కేంద్రం విజయపులో డిసెంబరు 7న వృక్షథాన్ పేరిట పరుగును నిర్వహిస్తామని పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ తెలిపారు. గత రెండున్నరేళ్లలో విజయపుర జిల్లాలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఒకటిన్నర కోటి మొక్కలు నాటి కాపాడుతున్నామని చెప్పారు. ఆయన సోమవారం వృక్షథాన్ పోస్టరు విడుదల చేసి విలేకరులతో మాట్లాడారు. రానున్న పదేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటాలనేది లక్ష్యమని చెప్పారు. వృక్షథాన్‌కు సంబంధించిన వివరాలు న్యూయార్క్ టైమ్స్‌లో కూడా వచ్చాయని తెలిపారు. చెట్లు పెద్దవి అవుతున్న కొద్దీ వాతావరణం చల్లగా మారుతోందని వివరించారు. ఐదు నదులు పారుతున్నప్పటికీ విజయపుర జిల్లాలో పలు ప్రాంతాల్లో నీటికి కొరత ఉందన్నారు. మొక్కలు నాటుతున్న అనంతరం వర్షాలు కురవడం, భూగర్భ జల మట్టం పెరుగుతూ వస్తోందని హర్షాన్ని వ్యక్తం చేశారు. కోటి వృక్ష అభియాన్ ట్రస్టు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి 165 జాతులకు చెందిన కోటి మొక్కలను ఆలమట్టి వద్ద పెంచుతున్నామని చెప్పారు. రాయితీ ధరల్లో ఈ మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నటుడు యశ్ తమకు రాయబారిగా వ్యవహరిస్తున్నారని వివరించారు.

లేదులేదంటూనే 'నాజూకు' దందా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు గతంలో పిలిచిన టెండర్లు రద్దు చేయాలని గుత్తేదారులు, భూవ్యాపారులు, ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్న ఇంజినీర్లు సోమవారం డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే స్మార్ట్ మీటర్లు కర్ణాటకలో మూడు రెట్లు ఎక్కువ ధరకు బిగించడం సరికాదంటూ స్వాతంత్ర్య ఉద్యానంలో సోమవారం ధర్నాకు దిగారు. ఈ మీటర్లు తప్పనిసరి కాదంటూనే మరో వైపు వాటిని అమర్చుకోవాలని బెస్కాం ఒత్తిడి చేస్తోందని ఆందోళనకారులు ఆరోపించారు.

వేగంగా ప్రజా సమస్యల పరిష్కారం

మైసూరు, న్యూస్‌టుడే : పనులు చేయించుకునేందుకు కార్యాలయాలకు వచ్చే ప్రజలను ప్రతిసారీ మీ చుట్టూ తిప్పించుకోవద్దని అధికారులకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హితవు పలికారు. తాలూకా స్థాయిలో పనులను చేయకుండా తప్పించుకు తిరుగుతున్న అధికారుల నివేదికను తనకు ఇవ్వాలని జిల్లాధికారికి సీఎం సూచించారు. మంత్రి మహదేవప్ప, ఎమ్మెల్యేలు జీటీ దేవేగౌడ, తన్వీర్ సేఠ్, ఎంపీ చంద్రబోసు తదితరులతో కలిసి జిల్లా ప్రగతి పరిశీలన సభను ఆయన సోమవారం నిర్వహించారు. మంత్రులు, నాయకులు ఐదేళ్ల పాటు మాత్రమే ఉంటారని, అధికారులు ఉత్తమ పనులు చేస్తేనే మేమంతా చట్టసభ ప్రతినిధులుగా మరోసారి గెలిచేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్య విభాగంలో మైసూరు జిల్లా ఏడో స్థానం నుంచి 14వ స్థానానికి చేరుకోవలుంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. బదిలీల కోసం సీనియరు కార్యకర్తలను తీసుకుని నాయకుల వద్దకు రావడం మంచి సంస్కృతి కాదని అధికారులకు హితవు పలికారు. పనులు కావడం లేదని మైసూరు జిల్లా నుంచి బెంగళూరు వరకు ఎవరూ రాకూడదని సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను అర్థం చేసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. హాస్టళ్లలో భోజన వ్యవస్థ, రైతులకు ఎరువులు, విత్తనాలు, సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. విత్తనాలు, ఎరువుల కొరతను ఎందుకు పరిష్కరించలేదని ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. ఏడాదికి మూడు పంటలు సాగు చేస్తున్న మహారాష్ట్ర రైతుల వద్దకు వెళ్లి అధ్యయనం చేసి రావాలని సూచించారు. మైసూరు పట్టు చీరల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులకు రోగాలు రాకుండా చూడడంతో పాటు అడవులకు సమీపంలో ఉన్న గ్రామాల్లోకి వన్యప్రాణులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులను అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోవడంతో సీఎం అగ్గిపై గుగ్గిలం అయ్యారు. వివరాలు లేకుండా సభకు ఎందుకు హాజరవుతారని ప్రశ్నించారు. పాల దిగుబడి పెరుగుతున్న కొద్దీ పాల మార్కెట్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

వేదికపై సిద్ధరామయ్య, మహదేవప్ప, జీటీ దేవేగౌడ, తన్వీర్ సేఠ్, చంద్రబోసు తదితరులు

ప్రేమ పేరిట వంచన? బాలిక బలవన్మరణం

జయనగర, న్యూస్‌టుడే : ఇంట్లో ఎవరూ లేని సమయంలో షర్మిల (16) అనే బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బాలికను ఇంట్లో ఉంచి, ఆమె కుటుంబ సభ్యులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి వచ్చేసరికి బాలిక ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి కలాసిపాళ్య ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఆమె కాల్ డిటెయిల్స్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. ఆమెను ప్రేమ పేరిట ఎవరో వంచించారని పోలీసులు భావిస్తున్నారు.

విమానాశ్రయంలో సామూహిక ప్రార్థనలా?

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బహిరంగ ప్రదేశాలలో ప్రార్థనలు చేసేందుకు అనుమతి లేకపోయినా కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌లో కొందరు ముస్లింలు ప్రార్థనలు చేసేందుకు అవకాశం ఇస్తున్నారని హిందూ సంఘాల ప్రతినిధులు అభ్యంతరం తెలిపారు. ప్యాకేజీల్లో విదేశాలకు వెళ్లే ముస్లింలు విమానాశ్రయంలో ప్రార్థనలు చేసుకుంటున్నా భద్రతా సిబ్బంది వారిని చూసీచూడనట్లు విడిచిపెడుతున్నారని తప్పుబట్టారు. నిజానికి భక్తులు ఇలా ప్రార్థనలు చేసుకునేందుకు ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించారు. అక్కడ కాకుండా, అందరూ నడిచి వెళ్లే మార్గంలో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించడం సరికాదని నెటిజన్లు విమర్శలు గుప్పించారు.

ఆంజనేయ వ్యాఖ్యల దుమారం : (హావేరి, న్యూస్‌టుడే) : బెంగళూరు విమానాశ్రయంలో ముస్లింలు సామూహిక ప్రార్థన చేయడాన్ని మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ సమర్థించుకున్నారు. వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసే రోజు బార్లన్నీ తాగుబోతులతో కిటకిటలాడుతూ ఉంటాయని వ్యాఖ్యలు చేశారు. ఇతరులకు ఇబ్బంది లేకుండా, పక్కన నిలబడి ప్రార్థన చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. ముఖానికి నామాలు పెట్టుకుని, హారతి ఇచ్చి అందులో కానుకలు వేయమని ముస్లింలు కోరరంటూ ఆంజనేయ చేసిన వ్యాఖ్యలను భాజపా, హిందూ సంఘాల నేతలు ఖండించారు.

సహస్ర ఫల.. అరటి గెల!

ప్రదర్శనలో ఉంచిన సహస్ర ఫల.. అరటి గెలను పరిశీలిస్తున్న సందర్శకులు

మైసూరు, న్యూస్‌టుడే : అపూర్వం.. అద్భుతం అనదగిన ఆ అరటి గెలను ప్రదర్శన వేదికపై చూసిన వారంతా ముక్కున వేలేసుకోవాల్సిందే! రాచనగరి మైసూరు నంజరాజ బహద్దూర్ ఛత్రంలో నిర్వహించిన అరటి మేళాకు ఆదివారం సాయంత్రం తెరపడినా.. అక్కడ ప్రదర్శించిన ఓ గెల అందరి మదినీ దోచుకుంది. సహజ సమృద్ధ, ఐసీఏఆర్- జేఎస్ఎస్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం, కిసాన్ బండితో పాటు వేర్వేరు సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో స్థానికుల నుంచి చక్కని స్పందన లభించింది. పెద్దలకు అరటిని ఉపయోగించి వేర్వేరు వంటలు, వంటకాల తయారీ, బాలలకు చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులూ అందించారు. అరటికాయలు, మొక్కలు, అరటి పూవు, అరటితో చేసిన వంటకాలు, ఐస్‌క్రీమ్‌ల విక్రయాలు కొనసాగాయి. శిరసికి చెందిన అరటి సంరక్షకుడు ప్రసాద్ రామ హెగ్డే తీసుకువచ్చిన నమస్తే అరటి, ఐస్‌క్రీమ్ అరటి, నల్ల అరటి, అడవి అరటి, ఎరుపు అరటితో పాటు.. వెయ్యి ఫలాలున్న 'సహస్ర అరటి గెల' వివరాలు తెలుసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించారు. మేళాలో మహారాష్ట్ర, తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్ నుంచి రైతులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. మైసూరులోని సహజ సీడ్స్ కంపెనీ నంజనగూడు రసబాళె, మదరంగి, ఫిరంగి, పూవన్, కర్పూరవల్లి, చంద్రబాళె, యాలక్కి అరటి మొక్కలను విక్రయించగా, హెగ్గడదేవన కోటె పరిధిలోని హులికాడు రైతు ఉత్పాదకుల సంస్థ నేంద్ర, పచ్చఅరటి, యాలక్కి మొక్కలను విక్రయించింది. అరటితో పాటు చిరుధాన్యాలు, దేశీయ బియ్యం, హస్తకళాకృతుల విక్రయాలకు కూడా చక్కని స్పందన లభించింది.

వంటల పోటీల్లో గెలిచిన వారితో నిర్వాహకులు

'వివరణ ఇచ్చిన ప్రియాంక్ ఖర్గే'

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : సంఘ పరివార్ కార్యకర్తలు రహదారుల్లో కవాతు చేయడాన్ని తప్పుపడుతున్న మీరు విమానాశ్రయం ఆవరణలో నమాజ్ చేయడాన్ని ఎలా సమర్థిస్తారు అని భాజపా అడిగిన ప్రశ్నలకు మంత్రి ప్రియాంక్ ఖర్గే బదులిచ్చారు. రహదారులపై నమాజ్ కానీ, ఇతర మతాల ప్రార్థనలు, జాతాలు చేసేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. బెంగళూరులో ఆందోళనలను నిర్వహించుకునేందుకు స్వాతంత్ర్య ఉద్యానం ఉందన్నారు. విమానాశ్రయం లోపల కేటాయించిన చోటులో కాకుండా, ఇతర ప్రదేశాల్లో నమాజు చేయడం చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు. విమానాశ్రయం లోపలి ఆవరణ కేంద్ర విమానయాన శాఖ పరిధికి వస్తుందని, ఆ ఘటనకు సంబంధించిన వివరణ ఆ శాఖ అధికారులు ఇవ్వవలసి ఉంటుందన్నారు. మతపరమైన ప్రార్థనలు, కార్యక్రమాలను ఎక్కడంటే అక్కడ నిర్వహించకుండా, ఆదేశాలు తీసుకువస్తే, భాజపా నాయకులే ధార్వాడ పీఠం నుంచి స్టే తీసుకువచ్చారని గుర్తు చేశారు.

ఈజీపుర పనులపై విదేశీయుడి మొట్టికాయ

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో ఎనిమిదేళ్లుగా నత్తతో పోటీపడుతున్న ఈజీపుర ఉపరితల వంతెన పనుల వీడియో చూపిస్తూ ఒక విదేశీయుడు అధికారులను ట్రోల్ చేశాడు. భూస్వాధీన ప్రక్రియ, నిధుల విడుదల జాప్యంతో 2020 నాటికి పూర్తి చేయవలసి ఈ రెండున్నర కి.మీ. పొడవున్న వంతెన ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇదే తరహాలో పనులు చేస్తుంటే 2080కు పనులు పూర్తయ్యేలా ఉన్నాయని ఆ విదేశీయుడు వ్యాఖ్యానించాడు. స్థానికులను పలకరిస్తూ ఇంటర్వ్యూలు చేయగా, వారు కూడా పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగంగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని 2026 జూన్ నాటికి ఈ వంతెనపై వాహన సంచారం ఉండేలా చూస్తున్నామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ప్రధాన కమిషనర్ మహేశ్వరరావు భరోసా ఇచ్చారు.

'సహాయ' నిధి దోపిడీ?

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదు పొందేందుకు నకిలీ వైద్య పరీక్షల పత్రాలను దాఖలు చేసిన జి.ధనుంజయ అనే ఉపాధ్యాయుడిని అరెస్టు చేసినట్లు విధానసౌధ ఠాణా పోలీసులు సోమవారం ధ్రువీకరించారు. యశ్వంతపురలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వివరాలు సేకరించుకుని, వాటికి నకిలీ దాఖలాలు సృష్టించి పరిహారాన్ని పొందాడని గుర్తించారు. అతనికి బెంగళూరు గ్రామీణ జిల్లాకు చెందిన క్యాతణ్ణ, జయమ్మ, యశోదమ్మ, చంద్రశేఖర్ అనే వ్యక్తులు సహకారాన్ని అందించారని గుర్తించారు. గతంలోనూ ఇదే తరహాలో పరిహారం ఇప్పిస్తానని నమ్మించి, వారి నుంచి రూ.50 వేలు తీసుకుని వంచించాడని ప్రాథమిక విచారణలో తేటతెల్లమైంది. తనకు పరిహారం విడుదల కాలేదని విధానసౌధలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి దస్త్రాలు పట్టుకుని వచ్చినప్పుడు అతను దాఖలు చేసిన పత్రాలు అన్నీ నకిలీవని తెలుసుకున్నారు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

(c) eenadu

జాగృతి కార్యక్రమంలో విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు

పూర్తి శిరస్త్రాణాన్ని ధరించాలి

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా తలను పూర్తిగా కప్పి ఉంచే శిరస్త్రాణాన్ని వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు. బీఐఎస్ ప్రమాణాలు లేని, సగం మాత్రమే కప్పి ఉంచే శిరస్త్రాణాలతో ప్రాణాపాయం తప్పదని హెచ్చరించారు. టౌన్‌హాల్ వద్ద సోమవారం నిర్వహించిన ప్రత్యేక జాగృతి కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యకూడలి, జరిమానాలు విధిస్తారని కాకుండా, ప్రయాణికులు తమ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శిరస్త్రాణాలు ధరించాలని కోరారు.

బెంగళూరు

• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

తల్లి, మూడు పులిపిల్లల రక్షణ

చామరాజనగర, న్యూస్‌టుడే: గుండ్లుపేట తాలూకా కబ్బహళ్లి వద్ద ఒక ఆడపులి, దాని మూడు పులిపిల్లలను అటవీశాఖ సిబ్బంది బంధించారు. కబ్బహళ్లి చుట్టుపక్కల సంచరిస్తున్న రెండు పులులను ఇప్పటి వరకు బంధించారు. అందులో ఒక పులి మనుషులపై దాడి చేసి చంపింది. కబ్బహళ్లి సమీపంలోని ఒక పొలంలో పిల్లలతో కలిసి ఉన్న పులిని గుర్తించి, మత్తుమందు ఇంజక్షన్ చేసి పులి, దాని పిల్లలను బంధించారు.

హో సూ రు క బు ర్లు

జీవనాధారంలో వృద్ధాశ్రమం ప్రారంభం

వృద్ధులతో క్యారమ్స్ ఆడుతున్న ముఖ్య అతిథులు

హోసూరు, న్యూస్‌టుడే: కార్పొరేషన్ పరిధిలోని పారిశ్రామిక వాడ ప్రాంతంలో నిర్వహిస్తున్న జీవనాధార భవనంలో సోమవారం వృద్ధాశ్రమాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తిరుచ్చి పర్యటనలో ఉన్న సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. హోసూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయరు ఎస్.ఎ.సత్య, సబ్‌కలెక్టరు ఆక్రుతి సేథి, ఆరోగ్య కమిటీ ఛైర్మన్ ఎన్.ఎస్.మాదేశ్వరన్, డి.ఎం.కె. నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వృద్ధులకు శాలువలు కప్పి గౌరవించి బహుమతులు అందజేశారు. స్వయం సహాయ సంఘం ఆరాధన వయోవృద్ధులకు నిర్వహిస్తున్న ఉచిత ఫిజియో థెరపీ చికిత్సలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ భవనంలో విరామ సమయాల్లో క్యారమ్స్, చదరంగం ఆడుకోవడానికి ఏర్పాట్లు చేశారు. యోగా, వ్యాయామ శిక్షణ కూడా ఇస్తున్నారు. కార్యక్రమంలో ఆరాధన నిర్వాహకులు శ్రీమతి రాధా, తహసీల్దారు గుణశీల తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో తల్లీ కుమారుడి మృతి

హోసూరు, న్యూస్‌టుడే: తమిళనాడులోని హోసూరులో స్థానిక ఎం.ఎం.నగరుకు చెందిన తల్లీకుమారుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుడు శక్తికుమార్(45) హోసూరులో ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు. అతనికి భార్య రిదార్థ భీమ (40), కుమారుడు, కుమార్తె ఉన్నారు. శక్తికుమార్ మానసిక సమస్యలతో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. దంపతుల మధ్య తరచు గొడవలు జరిగేవి. ఆదివారం కూడా వీరి కుటుంబ విషయమై గొడవ పడినట్లు సమాచారం. ఆదివారం భర్త ఇంట్లో లేని సమయంలో భీమ తొలుత తన తొమ్మిది సంవత్సరాల కుమారుణ్ని హత్య చేసింది. కుమారుడు మృతి చెందినట్లు రూఢీ చేసుకొన్న తర్వాత ఆమె తన ఇంట్లోని గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సిప్‌కాట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శవాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవ పరీక్షలు సోమవారం నిర్వహించారు.

చెరువులో పడి యువకుడు..

కెలమంగలం (డెంకనీకోట) న్యూస్‌టుడే: జార్ఖండ్ రాష్ట్రం సున్నపట్ట గ్రామానికి చెందిన రాకేశ్‌సింగ్ కొడుకు శివరాంసింగ్(24) చెరువులో శవమై తేలాడు. సోమవారం గ్రామస్థులు కొందరు గ్రామ శివారులోని చెరువులో శవాన్ని చూసి సమాచారమిచ్చారు. అతను తల్లి పూనందేవి, పినతల్లి సరస్వతి దేవి, పినతండ్రి సంతోశ్‌కుమార్‌తో కలిసి కెలమంగలం శివారు అగ్గొండపల్లి గ్రామంలో నివసిస్తున్నాడు. స్థానిక కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈనెల 8న వేకువజామున వచ్చి బ్యాంకుకు వెళ్లి జీతం తీసుకువస్తానని వెళ్లి తిరిగి రాలేదు. తల్లి పూనందేవి కెలమంగలం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాలిక బలవన్మరణం

ముళబాగిలు, న్యూస్‌టుడే: పట్టణంలో సోమవారం ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకొంది. సుప్రియా(17) అనే బాలిక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొంది. ఆమె బలవన్మరణానికి కచ్చితమైన కారణం తెలియరాలేదు. ముళబాగిలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాత్రికేయ సంఘం అధ్యక్షుడిగా చంద్రశేఖర్

ముళబాగిలు, న్యూస్‌టుడే: కోలారు పాత్రికేయ సంఘం అధ్యక్షుడిగా ఎస్.కె.చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికల్లో 241 ఓట్లకుగాను 238 ఓట్లు పోలయ్యాయి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వి.మునిరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా హెచ్.ఎల్.సురేష్, ఎస్.రవికుమార్, కె.ప్రకాష్, ప్రధాన కార్యదర్శులుగా ఏజీ సురేష్, కార్యదర్శులుగా జె.జి.శ్రీనివాసమూర్తి, రాజేంద్రవైద్య, శంకర్, జిల్లా కోశాధికారిగా బి.ఎల్.రాజేంద్రసింహ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యవర్గ సభ్యులుగా గోపికా మల్లేష్, జి.రఘురాజ్, ఎస్.సోమశేఖర్, బి.ఎస్.నవీన్‌కుమార్, ఈశ్వర్, ఎం.రమేశ్, సి.ఎ.మురళీధర్‌రావు, కెఎం సోమశేఖర్, సి.వి.నాగరాజ్ అయూబ్‌ఖాన్, బీకే ఉపేంద్ర, ఎన్.సతీష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా అనంతరామ్ వ్యవహరించారు.

తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

రూ.61.78 కోట్ల ఖర్చుతో.. రహదారి నిర్మాణానికి భూమిపూజ

తళి (డెంకణీకోట) న్యూస్‌టుడే: ప్రజల అత్యవసర వసతులు, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకొని ఆర్థికంగానూ, సేవా భావంతో ఎదగాలని కోరారు. రూ.61.78 కోట్ల ఖర్చుతో నాలుగు వరుసల తారు రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. తళి శివారు బేళగొండపల్లి నుంచి మదగొండపల్లి కిను, మదగొండపల్లి నుంచి ఉబ్బనూరు వరకు ఈ రహదారి నిర్మించనున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వేడుకలను ప్రారంభించి మాట్లాడుతున్న సివిల్ జడ్జి హరీష్

ముళబాగిలు, న్యూస్‌టుడే: మారిన పరిస్థితుల్లో చట్టాలపై అవగాహన అవసరం అని ముళబాగిలు సివిల్ జడ్జి జి.హరీష్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ ప్రీ యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో సోమవారం తాలూకా లీగల్ సర్వీసెస్ కమిటీ, బార్ అసోసియేషన్ విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లీగల్ సర్వీసెస్ దినోత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బాలుర ప్రీ యూనివర్సిటీ ప్రిన్సిపల్ నారాయణప్ప అధ్యక్షత వహించారు. రిసోర్స్ పర్సన్‌గా మాట్లాడిన సీనియర్ న్యాయవాది ఎం.ఎస్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోక్సో తదితర కేసులు పెరుగుతున్నాయని ఈ చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి కష్టపడి చదవాలి తల్లిదండ్రులను సంతోషపెట్టాలి అన్నారు. తాలూకా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎన్.సతీష్, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు (కెంగేరి): శ్రీరామాంజనేయ విగ్రహం ముందు కార్తీక దీపోత్సవం సందడి

బెంగళూరు (సాంస్కృతికం): గణపతి దేవస్థానంలో దీప వెలుగుల జిలుగులు

మహిళలు తీర్చిదిద్దిన దీప రంగవల్లులు

ఆదిదేవునికి రకరకాల పుష్పాలతో అలంకరణ

సర్వం.. శివోహం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: కార్తీకమాసపు మూడో సోమవారం శివాలయాలు భక్తజన సంద్రాలయ్యాయి. ప్రజ్వరిల్లిన దీప తోరణాలు జ్యోతిర్లింగములు వెలిగాయి. విశేషాలంకరణలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలతో భక్తులు ఆదిదేవుని కొలిచి తరించారు. దేవాలయాలు తమదైన ప్రత్యేకతతో ముస్తాబై చూపరులకు కన్నుల విందు చేశాయి. మంజునాథ దేవస్థానం, శేషమహాగణపతి ఆలయం, గవిగంగాధర ఆలయం, రామేశ్వర ఆలయం జలకంఠేశ్వర దేవాలయం అంబాభవానీ ఆలయం తదితర అనేక చోట్ల భోళాశంకరుడి సుందర అలంకరణలు భక్తుల్ని తన్మయత్వంలో ముంచెత్తాయి.

విశేష అలంకరణలో శివ పార్వతులు

పావగడ: తాలూకాలోని కెంచమ్మనహళ్ళి గ్రామ శివపార్వతులకు, పోలేనహళ్ళి గ్రామంలో చిత్రలిగేశ్వరుడి దేవాలయంలో చిత్రలింగేశ్వర స్వామిని భక్తులు విశేష పూజలతో కొలిచారు.

లక్ష దీపోత్సవాల సందడి

బెంగళూరు (కెంగేరి): వందల మంది మహిళలు శ్రీరామాంజనేయ విగ్రహం ముందు లక్షదీపాలను వెలిగించే కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. లక్ష్యదీపోత్సవాన్ని బీఎంటీసీ అధ్యక్షుడు వి.ఎస్.ఆరాధ్య, ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్, మాజీ పాలికె సభ్యులు మోహన్‌కుమార్, జయరత్న, శ్రీరామసేవా మండలి అధ్యక్షుడు కె.ఎస్.శ్రీధర్ ప్రారంభించారు.

శేషమహాగణపతి ఆలయంలో విశేష పూజలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా శేషమహాగణపతి ఆలయంలో భోళాశంకరుడికి నిర్వహించిన పుష్పాలంకరణ భక్తులకు కన్నుల పండగ చేసింది. ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా టిప్పు జయంతి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: ముస్లిం సంఘాలు, సూఫీ సాధువుల సంఘం ప్రతినిధులు, టిప్పు అభిమాన సంఘాల ప్రతినిధులు కలాసిపాళ్యలోని సమ్మర్‌ప్యాలెస్ వద్ద టిప్పు జయంతిని నిర్వహించారు. పురి రాలు ఉన్న కుండలు ధరించి వచ్చిన అభిమానులకు కన్నడ సంఘాల ప్రతినిధులు మద్దతు ఇచ్చారు. టిప్పు జయంతిని ప్రభుత్వమే ఘనంగా ఆచరించాలని ఆయా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

టిప్పు విగ్రహం వద్ద సంఘం ప్రతినిధులు

విజయవంతంగా ముగిసిన సంగీతోత్సవం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోగల చౌడయ్యా మెమోరియల్ హాలులో కె.కె.మూర్తి స్మారక సంగీతోత్సవాలు ఐదురోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి కర్ణాటిక్, హిందుస్థానీ సంప్రదాయ విద్వాంసులు, వాద్యకారులు పాల్గొని తమ సంగీతంతో అభిమానుల హృదయాలను ఆకట్టుకున్నారు. చివరి రోజైన ఆదివారం ప్రశస్తి సమారంభం విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి వేదవ్యాసాచార్ శ్రీశానంద, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఎస్.ఆర్.కృష్ణకుమార్ తదితరులు పాల్గొని విద్వాన్ ఆనూరు అనంత కృష్ణశర్మకు అకాడెమి ఆఫ్ మ్యూజిక్ చౌడయ్య ప్రశస్తితో, డా.ఎస్.వి.సహనకు అకాడమి ఆఫ్ మ్యూజిక్ ప్రతిభా పురస్కారాన్ని, ప్రముఖ ఆధ్యాత్మిక, సంగీత సంస్థ అయిన శ్రీరామసేవా మండలికి సంస్థాపనా ప్రశస్తితో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచస్థాయి వయోలిన్ విద్యాంసుడు డా.ఎల్.సుబ్రహ్మణ్యం తన వయోలిన్ వాదనతో సభను ఉర్రూతలూగించారు. సభకు అనేక మంది సంగీతాభిమానులు, ప్రముఖులు, విద్వాంసులు హాజరయ్యారు.

విద్వాన్ ఆనూరు అనంతకృష్ణ శర్మకు చౌడయ్యా ప్రశస్తి ప్రదానం

వన్యప్రాణుల స్వాధీనం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: బ్యాంకాక్ నుంచి కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి గిబ్బన్ మంకీ, హార్న్‌బిల్, మరికొన్ని ప్రాణులను కస్టమ్స్ అధికారులు జప్తు చేసుకున్నారు. తమ లగేజ్‌లో దుస్తుల మధ్య వీటిని ఉంచి తీసుకు వస్తున్నారని వచ్చిన సమాచారంతో సోదాలు నిర్వహించి జప్తు చేసుకున్నారు. మరో విమానంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి నుంచి రూ.1.04 కోట్ల విలువైన 2.990 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయి జప్తు చేసుకున్నామని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఠాణా పోలీసులు సోమవారం ప్రకటించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులతో, ప్రశంసపత్రాలు అందుకున్న విద్యార్థులు, నిర్వాహకులు

ప్రతిభావంతులైన బాలలకు పురస్కారాలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: కళలు, సాహిత్యం, సంగీతం, యోగా, నృత్యం, పెయింటింగ్, కరాటే, క్రీడలు, విద్య తదితర రంగాల్లో పురస్కారాలు, రికార్డులు సాధించిన విద్యార్థులకు ఆర్ట్ కల్చరల్ ఎడ్యుకేషనల్ ఎన్‌లైట్ ఫౌండేషన్ ప్రశంసా పత్రాలు అందించింది. రానున్న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాలలందరిలో స్ఫూర్తిని నింపేలా హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సహకారంతో పోటీలు నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులు విచిత్ర వేషధారణ, నృత్యాలతో ఆహూతులను అలరించారు. శ్రవంత్, పరీక్షిత్, స్కంద, ఎన్.సామి, మహితి, సచిత్, ప్రణీత్‌లకు లిటిల్ ఛాంపియన్ పురస్కారాలను ఈ సందర్భంగా ప్రదానం చేశారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి మాదేశ్ తదితరులు

పేదల కోసమే అథారిటీ స్థాపన

పావగడ, న్యూస్‌టుడే: నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించి, చట్టంపై అవగాహన కల్పించడానికే లీగల్ సర్వీసెస్ అథారిటీని స్థాపించినట్లు సీనియర్ న్యాయమూర్తి వి.మాదేశ్ అన్నారు. ఆయన సోమవారం మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ న్యాయసేవల దినోత్సవం, న్యాయంపై అవగాహన ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చట్టం తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటే తాలూకా సర్వీసెస్ లీగల్ అథారిటీని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగన్న,కార్యదర్శి చంద్రప్ప,అసిస్టెంటు గవర్నమెంటు ప్రాసిక్యూటర్లు సన్నీరప్ప, రమేష్‌బాబు, ప్రిన్సిపల్ శివానందయ్య, బాధ్య ప్రిన్సిపల్ మారెప్ప, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి పనులకు శ్రీకారం

తుమకూరు, న్యూస్‌టుడే: పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సోమవారం మంత్రి పరమేశ్వర్, ఎమ్మెల్యే జయచంద్ర పాల్గొన్నారు. పోలీసు సిబ్బందికి పీక్- క్యాప్ పరిచయంతో పాటు వాటి పంపిణీ, ఇంటింటికి పోలీసు సేవలు తదితరాలకు శ్రీకారం చుట్టారు. జయనగర పోలీసు స్టేషన్, పోలీసు వసతిగృహాలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ వసతి గృహం శంకుస్థాపన, డీఆర్ఏ కార్యాలయం వద్ద సైబర్‌సెంటర్‌లకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సురేశ్‌గౌడ, జ్యోతిగణేష్, జిల్లాధికారి శుభాకల్యాణ్, ఎస్పీ అశోక్, కమిషనర్ అశ్విజ,. అదనపు ఎస్పీలు, జిల్లాస్థాయి పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్, వసతిగృహాలు ప్రారంభిస్తున్న మంత్రి పరమేశ్వర్, ఎమ్మెల్యే జయచంద్ర

మెకానిక్ కటకటాలపాలు

క్రైం కార్నర్

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : సెల్‌ఫోన్ టవర్ల వద్ద రాగి తీగలను దొంగిలిస్తున్న ఆరోపణలపై అర్బాజ్ పాషా (25) అనే వంచకుడిని కోణనకుంటె ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 10 కిలోల రాగి తీగలు, ఏడు బైకులు స్వాధీనం చేసుకున్నారు. చోరీ సొత్తు విలువను రూ.3.1 లక్షలుగా అంచనా వేశారు. బన్నేరుఘట్ట మెయిన్ రోడ్డులోని ఒక సంస్థకు చెందిన టవర్ వద్ద నిందితుడు రాగి తీగలను దొంగిలించాడని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

నిందితుని సహచరుడికి బేడీలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: రౌడీషీటరు శివు అలియాస్ బిక్లు శివను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు జగదీశ్‌కు ఆప్తుడు అజిత్‌ను రామమూర్తినగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. హత్యలో పాల్గొనకపోయినా, తెరవెనుక జగదీశ్‌కు పూర్తి సహకారాన్ని అతను అందించాడని పోలీసులు అనుమానిస్తున్నారు. పలు సాక్ష్యాలను సేకరించుకున్న అనంతరం అతన్ని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు.

యువకుడికి సంకెళ్లు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: తనకు బహుమతిగా వచ్చిన బైకును హావనూరు కూడలి వద్ద రహదారికి అడ్డుగా నిలిపి దానికి నిప్పు పెట్టిన యశ్వంత్ అనే యువకుణ్ని బసవేశ్వరనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. సమాచారం అందుకుని అక్కడకు వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని ఆర్పారు. తన తండ్రి అనారోగ్యానికి చికిత్సకు బైకు పత్రాలను తాకట్టు పెట్టేందుకు యశ్వంత్ ప్రయత్నించాడు. తనకు బహుమతి ఇచ్చిన వ్యక్తి పేరిటే బైకు ఉండడంతో తాకట్టు పెట్టడం సాధ్యం కాలేదు. ఇదే ఆక్రోశంతో దానికి నిప్పు పెట్టాడని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

హత్యకు గురైన మహిళ

శివమొగ్గ, న్యూస్‌టుడే: దుమ్మళ్లి సిద్ధేశ్వరి నగరలోని ఇంట్లో భోజనం చేసి బయటకు వస్తున్న గంగమ్మ (45) అనే మహిళను గుర్తు తెలియని ఆగంతకులు ఆదివారం రాత్రి మారణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఆర్థిక లావాదేవీలలో తలెత్తిన వివాదమే హత్యకు కారణమని అనుమానిస్తున్నారు. తుంగానగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అభిమానిని అంటూ దోచుకున్నారు

శివమొగ్గ, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ పోస్టు చేస్తున్న ఒక ఉపాధ్యాయురాలు దోపిడీకి గురయ్యారు. తాను మీ అభిమానిని అంటూ ఒక ఫాలోవర్ ఆమెకు సందేశాన్ని పంపించాడు. ప్రతి రీల్‌కు ప్రశంసలు గుప్పించేవాడు. మీ ఊరు వచ్చామని, కలుద్దామని నగర శివార్లలోని ఒక ప్రాంతానికి రావాలని కోరాడు. అతని మాటలు విశ్వసించిన ఆ ఉపాధ్యాయుడు విమానాశ్రయం రోడ్డులో వారు సూచించిన చోటుకు ద్విచక్ర వాహనంలో ఆమె వెళ్లారు. కారులో అక్కడకు వచ్చిన ముగ్గురు అపరిచితులు ఆమెను కత్తులతో బెదిరించి ఒక గొలుసు, చెవి పోగులు, ఫోన్ ద్వారా రూ.3500 నగదు బదిలీ చేయించుకుని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో తుంగానగర ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

మళ్లీ విజయకేతనం

జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న అణ్ణామలై, తేజస్వి సూర్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ 70.3 మారథాన్‌ను బెంగళూరు దక్షిణ లోక్‌సభ సభ్యుడు తేజస్వి సూర్య వరుసగా రెండోసారి పూర్తి చేశారు. తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అణ్ణామలై మొదటిసారిగా ఈ మారథాన్‌లో పాల్గొని, విజయవంతగా పోటీలోని నిబంధనలు అన్నింటినీ పూర్తిచేశారు. ఈ పోటీలో 1.9 కి.మీ. ఈత, 90 కి.మీ. సైక్లింగ్, 21.1 పరుగు ఉంటాయి. తేజస్వి సూర్య ఈ మూడింటినీ పూర్తి చేసేందుకు 7.49 గంటల సమయం తీసుకోగా, అణ్ణామలై 8.13 గంటల సమయం తీసుకున్నారు. గత ఏడాది ఐరన్ మ్యాన్ 70.3 పోటీలలో పాల్గొన్న మొదటి చట్టసభ ప్రతినిధిగా నిలిచారు. నిరుడు ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఆయన 8.27 గంటల సమయం తీసుకున్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది మెరుగైన సాధనను ప్రదర్శించిన సంతృప్తి తనకు ఉందని తేజస్వి సూర్య తెలిపారు.

సైకిల్ తొక్కుతున్న అణ్ణామలై

ఘనంగా విప్లవ దినోత్సవం

చూడాపురం సర్కిల్, (బేరికె), న్యూస్‌టుడే: బాగలూరులోని చూడాపురంసర్కిల్‌లో రష్యన్ సోషలిస్ట్ విప్లవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాధికార సంఘం, న్యూడెమోక్రటిక్ కార్మికులు, పీపుల్ అథారిటీ కామ్రేడ్స్ సంయుక్తంగా సంబరంగా జరుపుకొన్నారు. ఆ సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్ అధ్యక్షతన జరిగిన దినోత్సవం సందర్భంగా చూడాపురం సర్కిల్‌లో జెండాను ఎగరవేశారు. స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ అథారిటీ కామ్రేడ్ జయరామన్, కామ్రేడ్ బ్రహ్మయ్య, విప్లవకారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలివ్వాలని గ్రామస్థుల ధర్నా

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: చిత్రదుర్గం నగరసభకు చెందిన నాలుగు ఎకరాల స్థలంలో వసతి లేని వారికి ఇళ్ల స్థలాలను కేటాయించాలని పిల్లేకెరనహళ్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం పలువురు గ్రామ ప్రజలు ఖాళీ భూమిలో తమకు తాత్కాలికంగా గుడిసెలను నిర్మించుకోవడానికి అనుమతించాలని ధర్నాకు దిగారు. వారి చర్యలను పోలీసులు అడ్డుకొన్నారు. జిల్లా పాలనాధికారి, తహసీల్దార్ తదితరులు గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఆందోళనకారులు విజ్ఞప్తి చేశారు.

కాల్వ పొంగి పంటల మునక

ముళబాగిలు, న్యూస్‌టుడే: కోలారు తాలూకాలోని కురుడువనహళ్లిలో కేసీవ్యాలి కాలువ పొంగడంతో పంటలు మునిగిపోయాయి. పదుల ఎకరాల పంట నీట మునగడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాగి, పత్తి సహా అనేక పంటలు మునిగిపోయాయి. కేసీ వ్యాలీ కాలువ పొంగడంతో పాటు, గత కొన్ని రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రైతులు భీతిల్లుతున్నారు. శ్రీనివాసపుర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మునిగిన పంటలను నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటశివరెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్, ఎంపీ మల్లేశ్‌బాబు, నాయకుడు శేషాపూర్ గోపాల్, స్థానిక నాయకులు రైతులకు ధైర్యం చెప్పారు.

కురుడువనహళ్లిలో కాలువ పొంగడంతో మునిగిన పంటలు

సూపర్ డివిజన్ ఫుట్‌బాల్లో స్పోర్టింగ్ బెంగళూరు గెలుపు

బంతి కోసం పోరాడుతున్న స్పోర్టింగ్, యునైటెడ్ జట్లు

బెంగళూరు (క్రీడలు): కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం నిర్వహిస్తున్న సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీల్లో స్పోర్టింగ్ క్లబ్ బెంగళూరు జట్టు 4-3 గోల్స్ తేడాతో యునైటెడ్ స్టార్స్ ఫుట్‌బాల్ జట్టుపై గెలుపొందింది. సోమవారం బీఎఫ్‌సీ మైదానంలో జరిగిన ఈ పోటీలో విజేత జట్టుకు అదర్శనారాయణ్‌పురం మూడు గోల్స్, అర్నవ్‌రాఘవన్ ఒక్క గోల్‌ను సాధించి తమ జట్టు విజయానికి కారకులైయ్యారు. ఓటమి జట్టులో ఆర్.విశాల్ రెండు గోల్స్, జేఏఇమ్మాన్యుయల్ ఒక్క గోల్ చేసాడు. మరొక పోటీలో ఎస్.బి.కింగ్ సాధించిన ఏకైక గోల్‌తో కిక్‌స్టార్ట్ ఫుట్‌బాల్ జట్టు 1-0 గోల్‌తో ప్రత్యర్థి సౌత్ యునైటెడ్ జట్టుపై నెగ్గింది.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ప్రభుత్వ ఉద్యోగుల సదస్సు

రాయచూరు: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు సి.ఎస్.షడాక్షరి మంగళవారం రాయచూరుకు వస్తున్నారని జిల్లా అధ్యక్షుడు కృష్ణ శావంతగేరి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయంలోని ప్రేక్షక సభా భవనంలో ఆయనను ఘనంగా సన్మానిస్తామన్నారు. ఆరోగ్య సంజీవిని పథకం, హెచ్ఆర్ఎంఎస్ 2.0పై ఉద్యోగుల సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు.

రంగమందిరంలో నేడు ఓబవ్వ జయంతి

రాయచూరు: జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం వీరరాణి ఒనకె ఓబవ్వ జయంతిని ఆచరిస్తారు. స్థానిక రంగ మందిరంలో ఉదయం 11 కు జయంత్యుత్సవం ప్రారంభమవుతుంది. మంత్రులు, ఎంపీ కుమారనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి అధికారులను ఆహ్వానించామని కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక నిర్దేశకురాలు ఉత్తరాదేవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు భాజపా

మాట్లాడుతున్న భాజపా నాయకుడు కరియప్ప

సింధనూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణకు మనం పెట్టిందిపేరు..బూత్ స్థాయిలోనూ ఎలాంటి తప్పులు దొర్లకుండా, చిన్నపాటి నింద కూడా మనపై పడని విధంగా ఓటర్ల జాబితాను సరిచేయిద్దామని భాజపా నాయకుడు కె.కరియప్ప పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గోస్వామి కల్యాణ మండపంలో సోమవారం భాజపా బీఎల్-2 కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్‌పై కార్యాగార ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కరియప్ప మాట్లాడుతూ..బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కార్యకర్తలను కోరారు. ఇటీవల అనేక మంది ఓటర్లు మస్కి క్షేత్రంలో, మస్కి వారు సింధనూరులో ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటివాటిని గమనించి సరిచేయించాలన్నారు.

సహాయవాణి సంఖ్యలను ప్రదర్శిస్తున్న అధ్యాపకులు

ఉన్నత విద్యతోనే భవిష్యత్తు

రాయచూరు, న్యూస్‌టుడే: మెరుగైన భవిష్యత్తు కోసం ఉన్నత విద్యను అభ్యసించాలని, వృత్తి నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుగుణ విద్యార్థినులకు సూచించారు. జిల్లా యంత్రాంగం నేతృత్వంలో సోమవారం డిగ్రీ కళాశాలలో మిషన్ శక్తి పథకాలపై చైతన్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షత వహించిన సుగుణ ఉపన్యసిస్తూ విద్యాదశలోనే ఆర్థిక సబలీకరణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అత్యసవర పరిస్థితుల్లో సహాయవాణి సంఖ్యలు 112, 181, 1098కు ఫోన్ చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయలక్ష్మి తన ప్రసంగంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్లు నారీమణుల కోసం ప్రవేశపెట్టిన యోజనలను వివరించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు గిరిజ మాట్లాడుతూ చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవాలని, బాల్య వివాహాలను అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ సందర్భంగా సహాయవాణి సంఖ్యల ప్రచారపత్రాన్ని ప్రదర్శించారు. సహాయ అధ్యాపకులు జ్యోతి, శరణగౌడ, స్వరూపరాణి, రషీదా పర్వీన్, ఉమాదేవి, వ్యాయమ విద్య నిర్దేశకుడు ప్రసన్నకుమార్ వేదిక మీద ఆసీనులయ్యారు.

వైభవంగా శివయ్యకు పూజలు

విశేషాలంకరణలో గాంధీనగర్ విశ్వేశ్వరుడు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శ్రీఅన్నపూర్ణా విశాలాక్షి సమేత విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో పవిత్ర కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని గర్భగుడిలోని పరమశివుడిని శ్రీగంధంతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. శ్రీగంధం పరిమళమైంది ఆధ్యాత్మిక భావనలో శాంతికరమైందని ఆలయ అర్చకులు స్పష్టం చేశారు. అనంతరం భక్తులకు కార్తిక సోమవార విశిష్టను వివరించి చెప్పారు.

మాన్వి: పట్టణ సమీపంలోని రోజా గార్డెన్(ఆర్‌జీ)క్యాంపులో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు కార్తిక మాస పూజలు చేశారు. క్యాంపు ప్రముఖులు, మహిళా భక్తులు కార్తిక దీపాలను వెలిగించారు. భక్తుల తాకిడితో రామాలయ ప్రాంగణం కిక్కిరిసింది, పండితుల సారథ్యంలో కార్తిక దీపోత్సవం కనుల పండువగా జరిగింది. రాత్రి హాజరైన భక్తులకు ఆలయ సేవా సమితి, క్యాంపువాసులు తీర్థప్రసాదాలు వితరణ, విశేష అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, కల్యాణ వేంకటేశ్వర దేవస్థానం పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు.

బెంగళూరు (సాంస్కృతికం): చారిత్రక శృంగేరి ఉభయ జగద్గురువుల మార్గదర్శనంలో కార్తిక మాస వైభవ లక్ష దీపోత్సవానికి మంగళవారం శ్రీకారం చుడతారు. కృష్ణపక్ష సప్తమి పుణ్య తిథి నేపథ్యంలో శ్రీక్షేత్ర ప్రాంగణంలోని కాళికామాత ఆలయం ముంగిట ఈ వేడుక ప్రారంభిస్తారు. వేలాది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో గట్టి భద్రత, జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. చదువుల తల్లి శారదాంబ చల్లని చూపు కోసం ఈ దీపారాధన నిర్వహించడం ఆనవాయితీ.

అతివృష్టి పరిహారానికి అన్నదాతల నిరీక్షణ

దెబ్బతిన్న పత్తి పంటను వీక్షిస్తున్న మంత్రి శరణ ప్రకాష్

రాయచూరు, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటకలో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో సంభవించిన అతివృష్టి రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసింది. రాష్ట్రంలో ఈ ప్రాంతమే అత్యధికంగా నష్టపోయింది. రాయచూరు జిల్లాలో 15 వేల హెక్టార్లలో (ప్రధానంగా పత్తి, కంది, జొన్న, వరి) నష్టం వాటిల్లినట్లు పాలనా యంత్రాంగం అంచనా వేసింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వైమానిక పర్యటనలో దెబ్బతిన్న పంటలను సమీక్షించారు. రూ.రెండున్న వేల కోట్ల భారీ సాయాన్ని ప్రకటించారు. హెక్టార్‌కు అదనంగా రూ.8500 ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల మంత్రులు పొలాల్లో పర్యటించారు.

అన్నీ బాగే.. ఆదుకునేదెన్నడు?

నష్టం వివరాలు అప్‌డేట్ అవుతున్నాయని, నవంబరు రెండో వారంలో పరిహారం చెల్లించేందుకు చర్యలు చేపడతామని అమాత్యులు హామీ ఇచ్చారు. జిల్లా బాధ్యమంత్రి శరణ ప్రకాష్ పాటిల్ పత్తి పొలాలను పరిశీలించారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. కానీ..అసలు పరిహారంపై ఊసేలేదు. ఈ నెలలో మూడోవంతు రోజులు గడిచిపోయినా ఏ ఒక్క రైతు ఖాతాలో ఒక రూపాయి జమ చేయలేదు. ఆర్థిక సహాయం అందితే రబీ సీజన్‌కు సిద్ధమవుతామని భావిస్తున్న అన్నదాతలకు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడటం లేదు. పరిహారం చెల్లింపు జాప్యం చేయాలన్న దురుద్దేశంతోనే నష్టంపై రెవెన్యూ శాఖ దాఖలాలు అందజేయాలన్న షరతు విధించిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పట్లో సాయం లభిస్తుందన్న విశ్వాసం సన్నగిల్లింది. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన ప్రతిపక్షాలు పట్టనట్లు వ్యవహరించడం అంతుబట్టడం లేదు.

సాయాన్ని పెంచాలి



పరిహారాన్ని అధికం చేసేలా ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్ఆర్‌డీఎఫ్ నియమాలను సవరించాలి. పెట్టుబడి అమాంతమైనా పాత నియమాలు కొనసాగిస్తే ఎలా? ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకు ఒకసారి వేతనాల సవరణకు కమిషన్ వేస్తారు. ఈ నియమం రైతులకు ఎందుకు వర్తింప చేయరు. **- చామరస్ మాలిపాటిల్ (రాజ్య రైతు సంఘం గౌరవాధ్యక్షుడు)**

పరేడ్ ఎంపిక శిబిరానికి సంగీత

సంగీతతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

రాయచూరు, న్యూస్‌టుడే: దిల్లీలో జనవరి 26న నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక చేసేందుకు కేరళలో దక్షిణాది రాష్ట్రాల శిబిరం జరగనుంది. నిర్వాహకుల నుంచి రాయచూరు విద్యార్థిని సంగీతకు ఆహ్వానం అందింది. పలక్కాడ జిల్లా డోణిలోని లీడ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజమెంట్ కార్యాలయంలో 19వ తేదీ వరకు శిబిరం నిర్వహిస్తారు. సంగీత నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతోంది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొంటోంది. ప్రిన్సిపల్ సుగుణ, ఎన్ఎస్ఎస్ అధికారి సంతోష్‌కుమార్ రేవూరి, అధ్యాపకులు, సిబ్బంది ఆమె అభినందించారు. దిల్లీ పథ సంచలనానికి ఎంపిక కాగలదని ఆకాంక్షించారు.

పసంగిస్తున్న జయణ్ణ

ప్రజల సహకారంతోనే పర్యావరణ సంరక్షణ

రాయచూరు, న్యూస్‌టుడే: పర్యావరణ సంరక్షణ పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సీనియర్ కార్పొరేటర్ జయణ్ణ పిలుపునిచ్చారు. రాయచూరు నగర పాలక సంస్థ పరిధి కృష్ణదేవరాయ లేఅవుట్‌లోని మధురానగర్‌లో నమ్మ గిడ-నమ్మ ఉసిరు (మన చెట్టు- మన ఊపిరి) నినాదంతో స్థానికులు సోమవారం మొక్కలను నాటారు. మొక్కకు నీళ్లు పోసి కార్యక్రమాన్ని జయణ్ణ ప్రారంభించించి మాట్లాడారు. కేవలం నాటడంతో సరిపుచ్చుకోవద్దని, పోషించాల్సిన బాధ్యతను తీసుకోవాలని కోరారు. మధురానగర్ కార్పొరేటర్ నాగరాజ్ ప్రసంగిస్తూ రాయచూరులో ఎండల తీవ్రతను తగ్గించేందుకు విరివిగా మొక్కలను వేసి పెంచాలని, ఉద్యానవనాలను రక్షించుకోవాలన్నారు. మాజీ కార్పొరేటర్ గోవిందు, ప్రముఖులు చుడి లావణ్య, గురుస్వామి, వినోద్‌కుమార్, మనోహర్, శరణబసవ, సహదేవ పూజారి, వెంకటేష్ పాల్గొన్నారు.

దళ్ తాలూకా ఎస్టీ శాఖ అధ్యక్షుడి ఎంపిక

మాన్వి: సిరివార తాలూకా జనతాదళ్ ఎస్టీ శాఖ అధ్యక్షుడిగా చాగభావికి చెందిన ఎం.శివరాజ్‌నాయక్ నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ ఆయనకు నియామక పత్రం అందించి మాట్లాడుతూ సిరివార తాలూకాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలను క్రియాశీలకం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళ్ తాలూకా శాఖ అధ్యక్షుడు మల్లికార్జున పాటిల్ బల్లటగి పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.33	1631.86
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	3,158	7,624
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,615	10,069
నీటి నిల్వ (టి.ఎం.సి)	77.576	101.226

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రాజ్యోత్సవ అవార్డు గ్రహీతకు సత్కారం

రత్నమ్మను అభినందిస్తున్న స్థానిక ప్రముఖులు

సిరివార,(మాన్వి): కన్నడ రాజ్యోత్సవ అవార్డు గ్రహీత రత్నమ్మను స్థానిక ప్రముఖులు ఘనంగా సత్కరించారు. రత్నమ్మ దేశాయి రంగభూమి కళాకారిణిగా పేరొందారు. ఈ క్రమంలో ఆమెకు ప్రభుత్వం రాజ్యోత్సవ ప్రశస్తిని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆమె నివాసానికి తరలివచ్చిన ప్రముఖులు ఘనంగా సత్కరించారు. సిరివారకు ఆమె కీర్తి తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఉదయ్‌కుమార్, కె.బసవరాజ్, చుక్కి ఉమాపతి, అరళప్ప యద్దలదిన్ని, పరశురామ్ సరోదె, చంద్రశేఖర్ నీలగల్, నాగరాజ్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

దళ్ కోర్ కమిటీ సభ్యుడిగా రాజా

మాన్వి, న్యూస్‌టుడే: బెంగళూరు జేపీ భవనంలో జనతాదళ్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఎం.కృష్ణారెడ్డిని కోర్ కమిటీకి అధ్యక్షుడిగా నియమించారు. కమిటీ సభ్యుడిగా మాన్వి విధానసభ క్షేత్రం మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్‌ను నియమించారు. తనపై దళ్ అధినాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటానని, కోర్ కమిటీ సభ్యుడిగా తనను నియమించడం పట్ల రాజా హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో బాటు దేవదుర్గ ఎమ్మెల్యే జి.కరియమ్మ, మాజీ మంత్రి హనుమంతప్ప ఆల్కోడు జిల్లా నుంచి నియమితులయ్యారు.

పాత్రికేయ సంఘానికి కొత్త కార్యవర్గం ఎన్నిక

నూతన ప్రతినిధులతో పాత్రికేయులు

రాయచూరు: జిల్లా కార్య నిర్వాహక విలేకర్ల సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆర్.గురునాథ్, ప్రధాన కార్యదర్శిగా సిద్ధయ్య స్వామి, కోశాధికారిగా మల్లికార్జునయ్య, ఉపాధ్యక్షుడిగా సూగూరేశ్ గుడి, మహానంద, అశోక్ బెన్నూరు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బసవరాజ భోగావతి, శరణయ్య ఒడెయార్, రాఘవేంద్ర గుమాస్తె, కార్యనిర్వాహక సమితి సభ్యుడిగా లక్ష్మణ్ కపగల్, రాష్ట్ర సమితి సభ్యుడిగా బసవరాజ నాగడదిన్ని ప్రత్యర్థులపై గెలిచారు.

మైసూరులో ర్యాగింగ్

మైసూరు, న్యూస్‌టుడే : జయలక్ష్మి పురంలోని ఒక ప్రముఖ విద్యా సంస్థపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పాఠశాల పాలక మండలి నిర్లక్ష్యంతోనే విద్యా సంస్థలో ర్యాంగింగ్ ఎక్కువైందని ఆరోపణలు వచ్చాయి. క్లాస్ లీడర్‌గా ఉన్న బాలుని (13)పై దాడి చేసిన ఘటనలో ముగ్గురు విద్యార్థులపై కేసు నమోదు చేసుకున్న జయలక్ష్మిపురం ఠాణా పోలీసులు వారిని అదుపులోనికి తీసుకుని రిమాండ్ హోంకు పంపించారు.

ఘనంగా టిప్పుసుల్తాన్ జయంతి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముస్లిం ప్రముఖులు

మాన్వి, న్యూస్‌టుడే: టిప్పుసుల్తాన్ జయంత్యుత్సవాన్ని మాన్వి, సిరివార, కవితాళ, లింగసుగూరు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ కూడళ్ల వద్ద, నామఫలకాల వద్ద టిప్పు సుల్తాన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జయంతి ఆచరించారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు, పెద్దలు, టిప్పు సుల్తాన్ సమితి సభ్యులు మాట్లాడారు. టిప్పు దేశం కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. యువ జనతాదళ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రాజా రామచంద్రనాయక్, దేవరాజ్, యూసుఫ్, సుభాన్‌బేగ్, బసవరాజ్‌స్వామి, హసన్ అలి, ఎం.డి వాహిద్, ఖాలిద్ గురు, ఇమాన్, ఇర్ఫాన్, మహిబూబ్, తాజుద్దీన్, బాషా, కురేషి, సత్తార్ బంగ్లావాలే తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు ఒడిశా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ స్థానానికి మంగళవారం పోలింగ్ జరగనుండగా ఎన్నికల యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసింది. ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఓటర్లకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకుంది.

ఈవీఎంలను పరిశీలిస్తున్న అధికారులు

నువాపడలో నేడు పోలింగ్

ఉప ఎన్నిక స్థానం: నువాపడ
ఓటర్ల సంఖ్య: 2,53,624
మహిళలు: 1,29,495
పురుషులు: 1,22,108
ఇటీవల కొత్తగా ఓటరు జాబితాలో చేరిన యువతీ యువకులు: 2,000
హిజ్రాలు (థర్డ్ జెండర్లు): 21
పోలింగ్ కేంద్రాలు: 358
సమస్యాత్మకమైనవి: 47
మావోయిస్టుల ప్రాబల్యం ఉన్నవి: 8
భద్రతకు 14 ప్లటూన్ల కేంద్ర బలగాలు
పోలింగ్ సమయం: ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

సామగ్రితో ఎన్నికల సిబ్బంది



- మావోయిస్టుల ప్రాబల్యం గల బూత్‌లలో ఉదయం 7 నుంచి 4 గంటల వరకు పోలింగ్ సాగనుంది.
- ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఐదుగురు సిబ్బంది
- నువాపడలోని నేషనల్ కళాశాల కేంద్రంగా సోమవారం ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాలతో నిర్ణీత పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.
- మావోయిస్టు ప్రభావిత కేంద్రాలకు వాయుసేనకు చెందిన హెలికాప్టర్లలో సిబ్బందిని తరలించారు.

సునాబెడ అభయారణ్యంపై గట్టి నిఘా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మావోయిస్టుల కదలికలున్న నువాపడలోని సునాబెడ అభయారణ్యం సమస్యాత్మక ప్రాంతం. ఇక్కడ పోలింగ్ కోసం కేంద్ర బలగాలు ఆయాచోట్ల డేగక ళ్లతో పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. నువాపడ ఎస్పీ అమృత్‌పాల్ సింగ్ సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ సునాబెడలో ఓటర్లు నిర్భయంగా కేంద్రాలకొచ్చి తమ హక్కు వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. నువాపడ ప్రాంతంలో 2 పంచాయతీల్లో 52 గ్రామాలున్నాయి. ఎన్నికల యంత్రాంగం 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఇవి సమస్యాత్మకమైనవి కావడంతో సీఆర్‌పీఎఫ్ జవానులు డేగకళ్లతో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పోలింగ్ సిబ్బంది రాకపోకలకు వాయుసేన హెలికాప్టర్లను ఏర్పాటు చేశారు. నువాపడలోని గొటమా ఎయిర్‌స్ట్రిప్ నుంచి ఉదయం 11.30 గంటలకు పోలింగ్ సిబ్బంది సునాబెడ చేరుకుని కేంద్రాలు సిద్ధం చేశారు.

గొటమా ఎయిర్‌స్ట్రిప్‌లో వాయుసేన హెలికాప్టర్లు

నిష్పక్షపాతంగా ఎన్నిక నిర్వహించండి

- ఈసీఐకి నవీన్ వినతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, బిజద అధినేత నవీన్‌పట్నాయక్ సోమవారం కేంద్ర ఎన్నికల కమిషనర్ (ఈసీఐ)కు ఒక సందేశం పంపించారు. నువాపడ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో అధికార పార్టీ (భాజపా) పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదుచేశారు. ప్రచార వ్యవధి ముగిసిన తర్వాత ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు నువాపడ వీడాలన్న ఉత్తర్వులను ఖాతరు చేయడం లేదని, కొందరు భాజపా పెద్దలు ఓటర్లను ప్రలోభానికి గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకొని నిష్పక్షపాతంగా ఎన్నిక నిర్వహించాలని కోరారు.

ఆన్‌లైన్ ప్రసాదాలు బూటకం

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని ప్రసాదాలు ఆన్‌లైన్‌లో విక్రయాల పేరిట సొమ్ము వసూలు చేస్తున్న జగత్సింగ్‌పూర్‌కు చెందిన దిస్పేష్ పట్నాయక్‌ను పూరీ సైబర్ ఠాణా పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాడి సోమవారం పూరీలో విలేకర్లతో మాట్లాడుతూ పురుషోత్తమ ప్రసాదాలు ఆన్‌లైన్‌లో విక్రయించటం లేదని, అలా ఎవరైనా అమ్ముతున్నట్లు చెబితే నమ్మి మోసపోవద్దని సూచించారు.

ఈవీఎంల చోరీ వాస్తవం కాదు

స్పష్టం చేసిన ఎస్ఈవో గోపాలన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈవీఎంలు చోరీ అయ్యాయని, గంజాం జిల్లా వేర్ హౌస్ నుంచి ఒక ట్రక్కులో ఈ మిషన్లను నువాపడ తీసుకెళ్లారన్న అభియోగం వాస్తవం కాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈఓ) ఆర్.ఎస్.గోపాలన్ చెప్పారు. సోమవారం భువనేశ్వర్‌లోని కమిషన్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈవీఎంలు చోరీ చేశారంటూ బిజద ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇందులో నువాపడ జిల్లా పాలనాధికారి మధుసూదన్‌దాస్ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణ రావడంతో తక్షణం చర్యలు తీసుకున్నామన్నారు. గంజాం జిల్లాలో రెండు వేర్ హౌస్‌లున్నాయని, ఆయాచోట్ల క్షుణ్ణంగా తనిఖీలు చేయించామని, ఈవీఎంలు భద్రంగా ఉన్నాయని స్పష్టమైందన్నారు. ప్రతి జిల్లాలో వేర్ హౌస్‌లున్నాయని, మూడేసి నెలలకోసారి రాజకీయ పార్టీ నేతల సమక్షంలో తనిఖీలు జరుగుతున్నాయన్నారు. మరమ్మతులు అవసరమైతే గట్టి భద్రత మధ్య హైదరాబాద్‌కు తరలిస్తున్నామని చెప్పారు. విశ్వసనీయతకు ఎన్నికల కమిషన్ మరో పేరని, 75 వసంతాలుగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తోందన్నారు. వేర్‌హౌస్‌లు తెరిచినప్పుడల్లా వీడియోగ్రఫీ జరుగుతోందని, ఈ నేపథ్యంలో నిరాధార ఫిర్యాదులు చేసి కమిషన్ ప్రతిష్ఠ దిగజార్చొద్దని విన్నవించారు. నువాపడ ఉప ఎన్నిక నిష్పక్షపాతంగా చేపట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు నిర్భయంగా కేంద్రాలకొచ్చి తమ హక్కు వినియోగించుకోవాలని, ఈ ప్రజాస్వామ్య పండగలో నువాపడ వాసులంతా పాల్గొనాలని గోపాలన్ కోరారు.

ఆర్.ఎస్.గోపాలన్

జి.ఉదయగిరి @ 8.4 డిగ్రీలు

ఝార్సుగుడలోని బెహరామాల్‌లో సోమవారం ఉదయం 7.30 గంటలకు ఇలా...

గోపాలపూర్, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి తర్వాత రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోయాయని, చలిగాలుల తీవ్రత పెరిగిందని గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి కె.ఎస్.మూర్తి సోమవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కొంధమాల్ జిల్లాలోని పర్వతశ్రేణుల ప్రాంతం జి.ఉదయగిరిలో 8.4 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు కాగా, జిల్లా పుల్బాణిలో ఇది 11 డిగ్రీలుగా ఉన్నట్లు తెలిపారు. మిగతా కేంద్రాల్లో 12 నుంచి 19 డిగ్రీలుగా నమోదైందన్నారు. మరో 48 గంటల తర్వాత రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. పశ్చిమ ఒడిశాలోని ఝార్సుగుడ, సుందర్‌గఢ్, సంబల్‌పూర్, దేవగఢ్, బొలంగీర్, బౌద్ధ్, కలహండి, సోన్‌పూర్, కొంధమాల్, అవిభక్త కొరాపుట్, గజపతి జిల్లాల్లో చలి తీవ్రత పెరిగినందున రాత్రి 8 గంటల తర్వాత ప్రధాన మార్కెట్లలో జన సంచారం తగ్గుతోంది. ఉదయం చలిమంటలు వేసుకుంటున్నారు.

రాగుల ఉత్పత్తులకు మార్గదర్శి ఒడిశా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాగి (చోడి) ఉత్పత్తులకు దేశానికి ఒడిశా మార్గదర్శి అయిందని, రాగులకు వ్యాధులను నియంత్రించే శక్తి ఉందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. నవంబరు 10న రాష్ట్ర ప్రభుత్వం 'మిల్లెట్ డే (రాగి దినోత్సవం)'గా ప్రకటించి, కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో సోమవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో వ్యవసాయశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ అధ్యక్షతన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చౌహాన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి, అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, కేంద్రం ప్రకటించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతోందని ప్రశంసించారు. ధాన్యం క్వింటాలుకు రూ.800 ఇన్‌పుట్ సబ్సిడీగా చెల్లిస్తూ రైతులకు రూ.3,169 కేటాయిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా లోక్‌సేవాభవన్ ఆవరణలో మొక్క నాటిన కేంద్ర మంత్రి రాత్రి కటక్‌లోని వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు.

లోక్‌సేవా భవన్ ఆవరణలో మొక్క నాటి నీరు పోస్తున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. పక్కన ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, అధికారులు

ఒక్కరోజు రూ.2 కోట్ల విక్రయాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ బలిజాత్రలో సందర్శకుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఆదివారం సెలవు కావడంతో ఉదయం నుంచి రాత్రి 11 వరకు రద్దీ కొనసాగింది. వస్త్ర దుకాణాలు, మహిళల అలంకరణ వస్తువుల కొనుగోలుకు ఎక్కువమంది ఆసక్తి చూపించారు. బలిజాత్రలో 500లకుపైగా స్టాళ్లు ఏర్పాటు కాగా, ఆదివారం ఒక్కరోజు రూ.2 కోట్ల విలువ చేసే సామగ్రి అమ్మకాలు జరిగాయి.

అసెంబ్లీలో ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ద్రౌపదీ ముర్ము

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 28 నుంచి శాసనసభ శీతాకాల సమావేశాలు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. దీనిపై త్వరలో అధికారికంగా వివరాలు ప్రకటించనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము సభ్యులను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. సోమవారం సాయంత్రం భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో పాల్గొనాలని రాష్ట్రపతిని కోరామని, ఆమె అంగీకారం తెలిపారన్నారు.

చైతన్యంతోనే 'స్ట్రోక్' నివారణ

- ఐ.ఎఫ్.ఐ., బీయూ నిపుణుల పిలుపు

సంచిక ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: 'బ్రెయిన్ స్ట్రోక్' సమాజానికి ముప్పుగా పరిణమించిన నేపథ్యంలో 'స్ట్రోక్‌ముక్త్' భారత్ ధ్యేయంగా కలిసి పని చేయడానికి విద్యావంతులు, విద్యార్థులు, మీడియా సంస్థలు ముందుకు రావాలని ఐ.ఎఫ్.ఐ. ఫౌండేషన్ కోఫౌండర్, ఒడిశా లైవ్ ప్రసార మాధ్యమాల సీఈవో నీలాంబర్ రథ్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం బ్రహ్మపుర విశ్వవిద్యాలయం (బీయూ) జర్నలిజం విభాగం సహకారంతో ఐ.ఎఫ్.ఐ. ఫౌండేషన్ 'స్పాట్ స్ట్రోక్, సేవ్ లైఫ్స్' అన్న నినాదంతో వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులు, పాత్రికేయులతో సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న నీలాంబర్ (భువనేశ్వర్) మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్‌ఓ) అక్టోబరు 29ని వరల్డ్ స్ట్రోక్ డేగా ప్రకటించి జన చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. స్ట్రోక్ లక్షణాలను ముందుగా గుర్తించి వైద్యం, ఫిజియోథెరపీ చేయిస్తే కోలుకోగలుగుతారన్నారు. వ్యాధికి కారణమవుతున్న రక్తపోటు, మధుమేహం, కొవ్వు పెరగడంపై అప్రమత్తంగా ఉండాలని, మత్తు పానీయాలు, పాన్ గుట్కా, సిగరెట్ వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఉత్తమ ఆహారం, నిత్యం వ్యాయామం చేస్తే స్ట్రోక్ రాకుండా నివారించొచ్చన్నారు. వీసీ గీతాంజలి దాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వర్సిటీ పీజీ కౌన్సిల్ అధ్యక్షుడు ఆచార్య సుకాంత్‌కుమార్ త్రిపాఠి, రిజిస్ట్రార్ సచ్చిదానందనాయక్, జర్నలిజం విభాగాధికారిణి డాక్టర్ బందితాకుమారి పండ, బ్రహ్మపుర ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆచార్యుడు సరోజ్‌కుమార్ మిశ్ర తదితరులు పాల్గొని స్ట్రోక్‌కు సంబంధించి సమగ్ర అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి 'సంచిక ఆవిష్కరించారు. జన చైతన్యం కల్పిస్తామని అందరితో ప్రమాణం చేయించారు.

ప్రమాణం చేస్తున్న విద్యార్థులు, ఇతర ప్రతినిధులు

ప్లకార్డులతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

మద్యం విక్రయిస్తే రూ.40 వేల జరిమానా విధించాలి

- అనుగుల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన మహిళలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మద్యం విక్రయాలను వ్యతిరేకిస్తూ అనుగుల్‌లో మహిళలు రోడ్డెక్కారు. మద్యం విక్రయిస్తే రూ.40 వేలు, తాగితే రూ.10 వేల జరిమానా విధించాలని తీర్మానించారు. ఈ విషయమై మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనుగుల్ పట్టణ శివారులోని బొడొహిన్సార పంచాయతీ పరిధిలో మద్యం విక్రయాలను మహిళలు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల్లో మహిళలను చైతన్యపరిచి నిరసన తెలిపారు. పంచాయతీ కేంద్రం ఖంబేశ్వర్ మందిరం నుంచి ర్యాలీని మొదలెట్టి నక్చినిపాల్, బిమ్లాగఢ్ గ్రామాల మీదుగా కొనసాగించి బొడొహిన్సార సామాజిక కేంద్రం వద్ద ముగించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు అంబికసాహు, కార్యదర్శి మమతా సాహు నేతృత్వంలో ర్యాలీలో కొనసాగించారు.

ట్యూషన్ కేంద్రం కాదు.. తరగతి గదే..

గజపతి జిల్లా మోహన సమితి మేరాపల్లి పంచాయతీ బంధగూడలోని ప్రాథమిక పాఠశాలలో ఒకే గదిలో అయిదు తరగతులు నిర్వహిస్తున్నారు. అలా అని ఒకే ఉపాధ్యాయుడేమో అనుకుంటే పొరబడినట్లే.. ఇక్కడ అయిదు గురు గురువులు బోధిస్తున్నారు. బాల్‌బాటికా నుంచి ఐదో తరగతి వరకు 33 మంది విద్యార్థులు చదువుతున్నారు. 1999లో నిర్మించిన ఈ పాఠశాలలో అనేక సమస్యలున్నాయి. వంటగది, క్రీడా మైదానం, ప్రహరీ, ఆరు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి వ్యవస్థ సక్రమంగా లేవు. మరో తరగతి గది ఉన్నప్పటికీ అది శిథిలావస్థకు చేరుకుందని ప్రధానోపాధ్యాయుడు కృష్ణచంద్ర మాలిక్ తెలిపారు. ఈ విషయమై సమితి విద్యాధికారి నరేంద్ర బెహరా వద్ద ప్రస్తావించగా సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టామని తెలిపారు. – న్యూస్‌టుడే, పర్లాఖెముండి

ఒకే తరగతి గదిలో చదువుతున్న విద్యార్థులు

పాఠశాలకు తాళం.. నిరసన గళం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా గుసాని సమితిలోని పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో తమ పిల్లలకు సరైన బోధన అందడం లేదని తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం పాఠశాలకు తాళం వేసి ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.దిలీప్‌కుమార్ మాట మిగతా ఉపాధ్యాయులు వినకుండా ఇష్టానుసారం వ్యవహరించడం, సమయపాలన పాటించకపోవడంతో అవస్థలు తప్పడంలేదని పాఠశాల కమిటీ అధ్యక్షుడు విష్ణుచరణ్ బెహరా ఆరోపించారు. అది విద్యార్థుల చదువులపై ప్రభావం చూపుతుండటంతో ఇద్దరు ఉపాధ్యాయులను బదిలీ చేయాలంటూ కొద్దిరోజుల కిందట జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రధానోపాధ్యాయుడ్ని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఆయనను విధుల్లోకి తీసుకోవాలని, మిగిలిన ఇద్దరు ఉపాధ్యాయులను బదిలీ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల బయట కూర్చుని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న అదనపు విద్యాధికారి ఎన్.బిమల్, సమితి అభివృద్ధి అధికారి గౌరచంద్ర పట్నాయక్, ఠాణా అధికారి ఓం నారాయణ పాత్ర్ పాఠశాల వద్దకు చేరుకొని వారితో చర్చించారు. ఎంతసేపటికి విద్యార్థులు మాట వినకపోవడంతో జిల్లా విద్యాశాఖాధికారి మాయాధర్ సాహు అక్కడికి చేరుకొని జరిగిన విషయాలు తెలుసుకున్నారు. కమిటీతో దర్యాప్తు చేయించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

పాఠశాల ప్రాంగణంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ ప్రాంతంలో ఉన్న రేష్మి మెటాలిక్స్ స్పాంజ్ అండ్ ఐరన్ కంపెనీ వల్ల కలిగే వాయు కాలుష్యం పట్టణ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. శనివారం 8వ వార్డుకు చెందిన లాల్ డంగా వాసులు పరిశ్రమను వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమ మూడో గేటు వద్ద నిరసన తెలిపారు. శీతాకాలం గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల పొగ మంచు వేకువజామున అధికంగా ఉంటుందని, దీంతో గాల్లో బరువు పెరిగి కలుషిత వాయువు పైకి పోలేక పలు రుగ్మతలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శ్వాసకోశ ఇబ్బందులు అధికంగా ఉంటున్నాయని, పసిపిల్లలు తరచూ ఆస్తమా, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

లాల్ డంగావాసుల నిరసన

త్రిముఖ పోరులో విజేత ఎవరో?

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నికకు మంగళవారం పోలింగ్ జరగనుంది. రణరంగంలో ఉన్న అభ్యర్థుల రాజకీయ భవితవ్యం ఓటర్లు తేల్చనున్నారు. ఇక్కడ భాజపా, బిజద, కాంగ్రెస్‌ల మధ్య ముక్కోణపు పోరు ఉన్న సంగతి తెలిసిందే. ప్రధాన పార్టీలు విజయావకాశాలపై ధీమాగా ఉన్నాయి.

సానుభూతి అస్త్రం

భాజపా అభ్యర్థి **జయదొల్కియా** సానుభూతి అస్త్రంతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రచారంలో దివంగత ఎమ్మెల్యే, తన తండ్రి రాజేంద్ర డోల్కియా నువాపడ వాసులకు చేసిన సేవల గురించి వివరించారు. బిజదకు పెద్ద దిక్కుగా ఆ పార్టీ సారథి నవీన్ పట్నాయక్‌కు సన్నిహితంగా మెలిగిన ఆయనను పార్టీ నిర్లక్ష్యం చేసినందువల్లే తాను భాజపాలో చేరి పోటీ చేస్తున్నానని, తండ్రి ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తానని జయ ఓటర్లకు చెప్పారు. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్, మంత్రులు ముమ్మర ప్రచారం చేశారు. ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు.

సోదరిగా ఆదరించండి

బిజద అధినేత నవీన్ పట్నాయక్ ఎవరూ ఊహించని విధంగా **స్నేహాంగినిని** అభ్యర్థిగా చేశారు. నువాపడవాసుల ఆడపడుచుగా ఆమె చెప్పుకున్నారు. ఇది తన అమ్మమ్మగారి ప్రాంతమని, బాల్యంలో చాలసార్లు ఇక్కడికి వచ్చానని ఓటర్లకు వివరించారు. ఆమె బరగఢ్ జిల్లా అతాబిరా వాసి. తాను దళిత మహిళనని, సోదరిగా ఆదరించాలని ఆమె ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎంతో కాలంగా ప్రచారానికి దూరంగా ఉన్న నవీన్ ఆరోగ్యం సహకరించకపోయినా రెండుసార్లు నువాపడ వెళ్లి బిజద అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బిజద అగ్రనేతలంతా ప్రచారం చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు.

గిరిజన కార్డు ప్రయోగించిన కాంగ్రెస్

2024 సార్వత్రిక ఎన్నికల్లో నువాపడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ద్వితీయ స్థానంలో నిలిచిన **ఘసిరామ్ మాఝిని** కాంగ్రెస్ నాయకత్వం ఉప ఎన్నిక ముందు పార్టీలోకి ఆహ్వానించి కోరి టిక్కెటు కేటాయించింది. ఆయన గిరిజన నేత. నువాపడలో 35 వేల మంది ఆదివాసీ ఓటర్లున్నారు. వారిని తమవైపునకు తిప్పుకోవడానికి పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్, ఇతర నాయకులంతా ఆయాచోట్ల పాదయాత్రలు చేశారు. స్థానికుడైన గిరిజన నేత ఘసిరామ్‌కు ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులన్నీ తెలుసునని, పనులు చేసే సామర్థ్యం ఉందని కాంగ్రెస్ నేతలు విస్తృత ప్రచారం చేశారు.

సర్వశక్తులు ఒడ్డాయి...

భాజపా, బిజద, కాంగ్రెస్ పార్టీల నాయకత్వాలు ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠగా తీసుకొని సర్వశక్తులు ఒడ్డాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎవరి పక్షాన నిలుస్తారన్నది ఉత్కంఠంగా ఉంది.

పథకాల ప్రగతి పరిశీలన.. సమీక్ష

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీ రాజ్, తాగునీటి విభాగం కమిషనర్, కార్యదర్శి గిరీష్ ఎస్.ఎన్. గంజాం జిల్లాలో పర్యటించి, వివిధ చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన ఛత్రపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో ఆయా పథకాల ప్రగతి, ఇతర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో గంజాం పాలనాధికారి వి.కీర్తి వాసన్, ఇతర అధికారులు పాల్గొన్నారని గంజాం పాలనాధికారి కార్యాలయం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆదివారం పేర్కొంది.

తాగునీటి పథకం వివరాలు పరిశీలిస్తున్న కమిషనర్, కార్యదర్శి గిరీష్ ఎస్.ఎన్.. చిత్రంలో గంజాం పాలనాధికారి కీర్తివాసన్ తదితరులు

అక్కున చేర్చుకుంది.. అమ్మై ఆకలి తీర్చింది..

ఓ తల్లి పదిహేను రోజుల కిందట తనకు పుట్టిన శిశువును విడిచి వెళ్లిపోగా.. ఆ చిన్నారిని మరో మహిళ అక్కున చేర్చుకొని పాలు తాగించింది. కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి రతఖంటిగుడ గ్రామానికి చెందిన గుప్త కిర్సాని, రేవతి దంపతులకు 15 రోజుల కిందట ఆడపిల్ల పుట్టింది. మూడు రోజుల కిందట రేవతి బిడ్డను విడిచిపెట్టి ఎటో వెళ్లిపోయింది. సోమవారం చిన్నారి నానమ్మ తనను తీసుకొని పొలం పనులకు వెళ్లింది. అదే సమయానికి గ్రామానికి చెందిన పద్మబడ నాయక్ తన కొడుకును తీసుకొచ్చింది. ఈ సమయంలో చిన్నారి ఆకలితో ఏడుస్తుంటే తల్లి మనస్సు చలించి అక్కున తీసుకొని ఆదరించి పాలు పట్టింది. – న్యూస్‌టుడే, జయపురం

అక్షరధాం ఆలయంలో గవర్నరు దంపతుల పూజలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గాంధీనగర్ (గుజరాత్)లోని సుప్రసిద్ధ అక్షరధాం ఆలయాన్ని గవర్నరు కంభంపాటి హరిబాబు, ఆయన సతీమణి జయశ్రీ ఆదివారం రాత్రి సందర్శించారు. స్వామి సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం నరేంద్రమోదీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిలకించారు.

అక్షరధాం ఆలయంలో గవర్నరు హరిబాబు ప్రార్థన

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పరిశీలిస్తున్న గవర్నరు దంపతులు

(c) eenadu

నవరంగపూర్: పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న పాలనాధికారి మహేశ్వర్

ట్రైనీ ఐఏఎస్‌ల పర్యటన

కొరాపుట్, మల్కాన్‌గిరి, నవరంగపూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో లాల్‌బహదూర్‌శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ అకాడమీ నుంచి 12 మంది ట్రైనీ ఐఏఎస్‌లు తమ శిక్షణలో భాగంగా జిల్లాలో పలు చోట్ల పర్యటించి అవలోకిస్తున్నారు. పలు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పథకాలు తదితర అంశాలపై స్థానికులతో చర్చించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గిరిజన సంగ్రహాలయం, శబరి శ్రీక్షేత్రంలో పర్యటించారు. జిల్లా పాలనాధికారి మనోజ్‌సత్యవాన్ మహాజన్ ట్రైనీ ఐఏఎస్‌లకు సహకరించారు. ● మసూరి పట్టణం లాల్‌బహదూర్‌శాస్త్రి జాతీయ అకాడమీలో శిక్షణ పొందుతున్న 18 మంది ఐఏఎస్‌లు మల్కాన్‌గిరి జిల్లా పర్యటించారు. మల్కాన్‌గిరి పాలనాధికారి సోమేశ్‌కుమార్ ఉపాధ్యాయ్‌తో కలిసి డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో పాల్గొన్నారు. పలు విభాగాల అధికారులు పాల్గొని మల్కాన్‌గిరి జిల్లా భౌగోళిక పరిస్థితి, సమస్యలు, భాష తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీరు నాలుగు రోజులు మల్కాన్‌గిరిలో ఉండి మత్తిలి సమితి ధుంగియాపుట్, ఖైరపుట్ సమితి కుదుములుగుమ్మ, చిత్రకొండ సమితి బనకాహాండ పంచాయతీల్లో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకోనున్నారు. ● ఉత్తరాఖండ్ ముస్సోరి శిక్షణ కేంద్రం నుంచి 12 మంది ట్రైనీ ఐఏఎస్‌లు నవరంగపూర్‌లో పర్యటించారు. ఈనెల 13 వరకు టెంటులిఖుంటి, దాబుగాం సమితుల్లో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకోనున్నారు. పాలనాధికారి డా.మహేశ్వర్ స్వయి వీరికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

కొరాపుట్‌లో జిల్లా పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్‌తో ట్రైనీ ఐఏఎస్‌లు

ముగిసిన జిల్లా అంతర్ పాఠశాలల క్రీడలు

ఖోఖో విజేత సెయింట్ విన్సెంట్ కాన్వెంట్ స్కూల్ బాలికలు, చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక డీపీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో రెండు రోజులు జరిగిన జిల్లా అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. బ్రహ్మపుర రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందులో అండర్ 17 విభాగంలో వివిధ పాఠశాలల బాలబాలికలు బహుమతులు అందుకున్నారు. ఖోఖో బాలికల విభాగంలో బ్రహ్మపుర సెయింట్ విన్సెంట్ కాన్వెంట్ స్కూల్ క్రీడాకారిణులు ఛాంపియన్‌గా నిలిచారు. కబడ్డీ బాలుర విభాగంలో జయశ్రీ కెమికల్స్ పాఠశాల (గంజాం) జట్టు బాలుర విజేతగా నిలిచింది. పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన క్లబ్ అధ్యక్షుడు ఈ.వెంకట్ ఆనంద్, కార్యదర్శి టి.రాహుల్, ఇతర సభ్యులు కమలకాంత్ మిశ్ర, మిహిర్ కుమార్ పాణిగ్రాహి, లలిత్ మంగరాజ్ తదితరులు విన్నర్, రన్నర్ జట్లకు, అథ్లెటిక్స్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బీసీసీఐ క్రికెట్ టోర్నీలో క్రీడాకారుల ప్రతిభ

సయ్యద్ తుఫాయిల్ అహ్మద్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: వడోదరలోని జీఎస్‌ఎఫ్‌సి క్రికెట్ మైదానంలో జరుగుతున్న బీసీసీఐ పురుషుల అండర్-23 ఎలైట్ గ్రూప్-బి రాష్ట్ర ట్రోఫీ వన్డే క్రికెట్ టోర్నీలో మొదటి మ్యాచ్‌లో ఒడిశా జట్టు 7 వికెట్ల తేడాతో గోవాపై గెలుపొందింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గోవా 36.4 ఓవర్లలో 166 పరుగులు చేసి ఆలౌటైంది. ఒడిశా బౌలర్ సయ్యద్ తుఫాయిల్ అహ్మద్ తొమ్మిది పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్నారు. తరువాత బ్యాటింగ్ చేసిన ఒడిశా 28.5 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 168 పరుగులు చేసి గెలుపొందింది. ఒడిశా బ్యాట్స్‌మెన్ ఓం టి ముండె 53 పరుగులు చేసి మ్యాచ్ విజయానికి తోడ్పడ్డారు. మంగళవారం జమ్మూ కశ్మీర్ జట్టుతో ఒడిశా జట్టు తలపడనుంది.

అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ విజేత ఇంపీరియల్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర విశ్వవిద్యాలయం, క్రీడా మండలి (స్పోర్ట్స్ కౌన్సిల్) ఆధ్వర్యంలో జరిగిన 55వ అంతర కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. మండలి ఇండోర్ హాల్లో నిర్వహించిన ఇందులో తుదిపోరులో ఇంపీరియల్ కళాశాల (బ్రహ్మపుర) జట్టు 3-1 సెట్లతో ప్రభుత్వ విజ్ఞాన కళాశాల (ఛత్రపుర) జట్టుపై గెలుపొందింది. ఆచార్య జోగేశ్వర పాణిగ్రాహి, డాక్టర్ కుశకుమార్ నాయక్ విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫీలు అందించారు.

విజేత ట్రోఫీతో ఇంపీరియల్ క్రీడాకారులు, చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బాలేశ్వర్‌కు గంజాం జిల్లా పాఠశాలల జట్టు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బాలేశ్వర్‌లోని క్రిస్టియన్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరగనున్న రాష్ట్ర పాఠశాలల అథ్లెటిక్స్, బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీలకు గంజాం బాలబాలికల జట్టు సిద్ధమయ్యాయి. ఈ మేరకు ఆయా జట్టు అండర్-14, 17 బాలబాలికలు సోమవారం బాలేశ్వర్‌కు బయలుదేరారు. గంజాం జిల్లా వ్యాయామ ఉపాధికారి భగీరథ స్వయిన్ మాట్లాడుతూ బాలేశ్వర్‌లో ఐదు రోజులు నిర్వహిస్తున్న పోటీల్లో గంజాం జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన మొత్తం 49 మంది బాలబాలికలు పోటీ పడనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ జట్టు బాలలు, చిత్రంలో కోచ్, మేనేజరు

సైక్లోథాన్‌లో రన్నరప్ స్వస్తి సింగ్

బ్రహ్మపుర క్రీడలు: హైదరాబాద్‌లోని ప్రైమ్ ఎరీనాలో జరిగిన 'హెచ్‌సీఏ సైక్లోథాన్' పోటీల్లో స్వస్తి సింగ్ రన్నరప్‌గా నిలిచింది. ఆదివారం నిర్వహించిన ప్రొఫెషనల్ ఎలైట్ మహిళా విభాగంలో 48 కిలోమీటర్ల రేసులో ఆమె పోటీపడి 18 పాయింట్లు సాధించింది. ఆమెను అభినందిస్తున్నట్లు క్రీడాశాఖ వెల్లడించింది.

వ్యాయామం, యోగాతో ఆరోగ్యం భద్రం

ప్రశాంత కుమార్‌కు 'దేవదూత' బిరుదుతో సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: నిత్యం వ్యాయామం, యోగాతో పలు రకాల వ్యాధులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపొచ్చని అర్జున్ బ్యాంక్ అధ్యక్షుడు ఆర్.మురళీ మోహన్ అన్నారు. నగర శివారుల అంబపువాలోని రిజర్వు పోలీసు మైదానంలో నిత్యం యోగ, వ్యాయామ చేస్తూ, వాకింగ్ చేస్తున్న 'యోగా అవేర్స్' సంస్థ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అంబపువాలోని శ్రీ అమరేశ్వర మందిరం ఆవరణలో నిర్వహించిన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మురళీ మోహన్ నిర్వాహక సంస్థ చేపడుతున్న కృషిని అభినందించారు. శివరామ్ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసి) ఉప మేయరు ఈ.వివేక్ రెడ్డి, బిష్ణుప్రసాద్ పండా, అభిమన్యు సాహు, ఈ.ఈశ్వరరావు, నందినీ రథ్, సంజయ గౌడ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఒకర్ని కాపాడి, అతడ్ని ఎమ్మెకేసీజీ ఆసుపత్రికి తరలించి, దగ్గరుండి చికిత్సలు అందేలా కృషి చేసిన సంస్థ సభ్యుడు ప్రశాంత కుమార్ సాహుకు వేడుకల్లో 'దేవదూత' బిరుదుతో సత్కరించారు.

వినతుల స్వీకరణ

రాయగడ గ్రామీణం, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం సబ్ డివిజన్ పద్మపూర్ సమితి కార్యాలయంలో అదనపు కలెక్టర్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో వినతుల స్వీకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో 39 వినతులు రాగా.. వాటిలో 29 వ్యక్తిగతమైనవి, నవ కాగా స్వయం శక్తి గ్రూపులకు సంబంధించి 7 ఉన్నాయి. వాటిని పరిశీలించి పరిష్కరించాలని సమితి అధికారులను ఏడీఎం నవీన్ చంద్ర ఆదేశించారు. డీఆర్‌డీఏ అదనపు ముఖ్య అధికారి అక్షయ కుమార్, జిల్లా ముఖ్య వైద్యాధికారి సరోజినీదేవి, సమితి అధికారులు బ్లాక్ చైర్‌పర్సన్ మణిమాల సబర్ పాల్గొన్నారు. * గజపతి జిల్లా గుమ్మ సమితి జీబా పంచాయతీ కార్యాలయంలో వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. 60 వినతులు రాగా వీటిలో వ్యక్తిగతం 32, గ్రామ సమస్యలు 28 అందినట్లు అధికారులు తెలిపారు. అదనపు కలెక్టర్ పల్లవి మాఝి, ఎస్పీ జతీన్ పండా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శంకర్ కెర్కెటా, సబ్‌కలెక్టర్ అనూప్ పండా, సమితి అధ్యక్షురాలు సునేమి మండల్, సర్పంచి ఎడింగా సబర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

రాయగడ-గుణుపురం, మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మాయ మాటలు చెప్పి, సంక్షిప్త సందేశాలు పంపి మోసం చేసే సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని గుణుపురం ఐఐసీ కేశబ్ కౌశిక్ అన్నారు. సైబర్ నేరాలపై చైతన్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమితిలోని చలకంబ, డొంబురుబా గ్రామాల్లో అవగాహన సభలు నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలకు చెక్ పెట్టొచ్చన్నారు. * మల్కాన్‌గిరి జిల్లా చిత్రకొండ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో స్థానికంగా ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు జానకి హంతాల్, కళాశాల ప్రధానోపాధ్యాయులు సౌమ్య రంజన్‌దాస్ పాల్గొన్నారు.

చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు బృందం, విద్యార్థులు, ఉపాధ్యాయులు

తాళం వేశారు.. నిరసన తెలిపారు..

రాయగడ జిల్లా రామనగుడ కళాశాల ప్లస్ త్రీ విద్యార్థులు సోమవారం కళాశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. చరిత్ర అధ్యాపకుడు బాదల్‌కుమార్ పరిడ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కింపరుషం మాట్లాడుతుంటారని, కుల దూషణ చేస్తున్నారని ఆరోపించారు. ఆయనపై చర్యలు చేపట్టాలని నినదించారు. తహసీల్దార్ ప్రాణ కృష్ణ పాణిగ్రాహి, బీడీఓ, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని విద్యార్థులతో చర్చలు జరిపి, జయపురంలో ఉన్న ఉన్నత వైద్య సంచాలకులకు సమాచారం అందించారు. ఆయన వచ్చి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో 4 గంటల తర్వాత ఆందోళన విరమించారు.

– న్యూస్‌టుడే, రాయగడ-గుణుపురం

బాల్య వివాహాలు వద్దు - చదువే ముద్దు

కొరాపుట్: జిల్లాలో 'సోవా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాల్య వివాహాలు వద్దు - చదువే ముద్దు అనే నినాదంతో ముందుకెళ్తున్నారు. బాల్యవివాహాలపై ఉన్న చట్టాలను వీధి నాటకాల ద్వారా వివరిస్తున్నట్లు నిర్వాహకులు సంజిత్ పట్నాయక్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలు 100 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

దివ్యదర్శన యాత్రకు 65 మంది

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పాతకోట వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ 65 మంది నిరుపేదలను తిరుపతి దివ్యదర్శన యాత్రకు ఉచితంగా తీసుకెళ్తున్నారు. వీరు ఆదివారం రాత్రి సంత్రాగాచి-తిరుపతి రైలుకు బయలుదేరారు. శ్రీవారిని దర్శించుకుని 13న తిరుగుపయనమవుతారు. దివ్య దర్శన యాత్రకు బయలుదేరిన వారు క్రమశిక్షణతో మెలగాలని ఆలయ కమిటీ కోరింది. యాత్ర విజయవంతంగా జరగడానికి వీరి వెంట వెళ్లిన ఆలయ వలంటీర్లు సహకరిస్తారన్నారు.

ఓం నమః శివాయ

బ్రహ్మపుర నగరం, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా బ్రహ్మపురలోని శ్రీ నీలకంఠేశ్వర, శ్రీ సిద్ధేశ్వర తదితర పురాతన దేవస్థానాలతోపాటు ఇతర శివాలయాల్లో వేకువన శివయ్యకు రుద్రాభిషేకాలు అనంతరం పంచామృతాభిషేకాలు, బిల్వ పత్రాలతో అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. * తెలుగువారి కార్తిక చివరి సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవపీఠాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పర్లాఖెముండి పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని శివ మందిరాల్లో వేకువజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు శివనామస్మరణతో మోత మోగుతున్నాయి.

జేకేపూర్‌లో సామూహిక వ్రతాలు

కార్తిక సోమవారం సందర్భంగా పారిశ్రామికవాడ జేకే పూర్ కల్యాణ వేంకటేశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వెంకట ప్రదీప్ ఆచార్యుల బృందం పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఉపాధ్యక్షుడు పట్నాన గౌరీశంకర్, ఆదిభట్ల గిరిజా భాస్కరశర్మ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రాయగడ

కుటునీపాదర్ నుంచి పరబ్ ఉత్సవాలు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా పరబ్ ఉత్సవాలు ఆధ్యాత్మిక కేంద్రమైన కుటునీపాదర్ నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నవంబరు 12న ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభించనున్నట్లు జిల్లా పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ తెలిపారు. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని మరింత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఉత్సవాలు తోడ్పడతాయన్నారు.

పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం

పట్టణ నింపురా కనకదుర్గ మందిరంలో కార్తిక మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం వేద పండితులు పాత్రుని ధర్మయ్య శాస్త్రి పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

- న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

రైతులకు నష్టపరిహారం అందజేయాలి

కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఎం లిబరేషన్ సభ్యుల నిరసన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో గజపతి జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని సీపీఎం లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు తిరుపతి గమాంగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పర్లాఖెముండిలో పాత బస్టాండ్ కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. తిరుపతి గమాంగ్ మాట్లాడుతూ మొక్కజొన్న అమ్మకానికి మండీలు ఏర్పాటు చేసి కిలో రూ.50కి కొనుగోలు చేయాలని కోరారు. రేషన్ కార్డులకు నెలకు 50 కిలోల బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.5 లక్షలు మంజూరు చేయడం, రూ.5 వేల పింఛను తదితర 17 డిమాండ్లతో ముఖ్యమంత్రి పేరిట రాసిన వినతి పత్రాన్ని రెవెన్యూ ఏడీఎం మునీంద్రాకు అందజేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి జుధిష్టర్ మహాపాత్ర్, రైతు సంఘం నాయకుడు అశోక్ ప్రధాన్ పాల్గొన్నారు.

కంబళ్ల పంపిణీ ప్రారంభం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ప్రముఖ సామాజిక, సేవ, సాంస్కృతిక సంస్థ 'మహన్ సంఘ్' ఆధ్వర్యంలో శీతాకాలం నేపథ్యంలో ఆదివారం రాత్రి పేదలకు కంబళ్లు పంపిణీ చేశారు. నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుశాంత సాబత్ నాయకత్వంలో పలువురు ప్రతినిధులు స్థానిక రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉన్న పేదలు, దివ్యాంగులు, రిక్షా కార్మికులు తదితరులకు యాభై కంబళ్లు పంచిపెట్టారు. ఈ శీతాకాలంలో సంఘ్ ఆధ్వర్యంలో వివిధ చోట్ల రెండు వేల కంబళ్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నామని సుశాంత సాబత్ తెలిపారు. కార్యక్రమంలో సాధనా పాడి, పుష్పాంజలి మహాపాత్ర్, తపన్ పండా, సబితా సాహు తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాల సందడి

ఖరగ్‌పూర్ పట్టణంలో తెలుగు వారు తమ సంప్రదాయం ప్రకారం కార్తిక వనభోజనాలు నిర్వహించారు. ఈ క్రమంలో సోమవారం కంసావతి నదీ తీరం, రైల్వే గార్డెన్, ఈకో పార్క్, చిల్కి గడ్, గోపివల్లభ్‌పూర్, దిఘా, శంకర్పూర్ తదితర పర్యాటక ప్రాంతాలు కళకళలాడాయి. జనవరి వరకు వనభోజనాల సందడి కొనసాగుతుంది. ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా ఆంధ్రా యువజన సంఘం, పశ్చిమ బెంగాల్ తెలుగు జాతి ఐక్యవేదిక, సమైక్య భారతి కలిసి వనభోజనాలు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

సత్యసాయి వైద్య సేవా కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతజయంతిని పురస్కరించుకొని బెంగళూరుకు చెందిన మధుసూదన్ సాయి మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సభ్యులు దేశవ్యాప్తంగా 100 వైద్య సేవా కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నింపురాలో సోమవారం ఏర్పాటు చేశారు. రైల్వే విశ్రాంత అధికారి డి.భువనేశ్వరావు, 13వ వార్డు కౌన్సిలర్ నాగేశ్వరరావు, నింపురా సాయి సెంటర్ వ్యవస్థాపకురాలు కరుణ, వ్యవస్థాపకురాలు జి.జగదాంబ, ఎం.కరుణ రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని వారానికి ఒక రోజు తెరిచి ఉంచుతామని నిర్వాహకులు తెలిపారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

జయపురం, కొరాపుట్, న్యూస్‌టుడే: జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతిని సోమవారం పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడమ్, కొరాపుట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రూపక్ తురుక్‌తోపాటు ఇతర నేతలు కలిశారు. వాహినిపతి ఆరోగ్యం గురించి తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ! జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతిని కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

జయపురం ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న రామచంద్ర, రూపక్ తదితరులు

డీహెచ్‌హెచ్ ప్రాంగణంలో స్వచ్ఛభారత్

నవరంగపూర్ జిల్లా ప్రధానాసుపత్రి ప్రాంగణంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. డా.మలయ్ త్రిపాఠి, డీఎంవో డా.సుకాంత్ శత్పధి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నవరంగపూర్

వైద్య శిబిరానికి విశేష స్పందన

భరద్వాజ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో సోమవారం బ్రహ్మపుర నీలకంఠనగర్‌లోని హరిహరనగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు నకుల్ సాహు పాల్గొని పలువురికి మధుమేహం, రక్తపోటు, కీళ్ల నొప్పులు పరీక్షించి, అవసరమయ్యే వారికి ఉచితంగా మందులు అందజేశారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

EENADU Classifieds
JOBS
హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డ్స్, సె. సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & హెల్పర్స్ కావలెను రూం ఫ్రీ. మెట్రో మేనేజ్‌మెంట్. సంప్ర: 9885657755, 9963077722.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైలు నుంచి జారిపడ్డ యువకుడికి తీవ్ర గాయాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కళ్లికోట రైల్వే స్టేషన్ సమీపాన కాళీజాయి రైల్వే స్టేషన్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఆంధ్రావైపు వెళుతున్న విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు తలుపు వద్ద నిల్చున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ ఆయనను జీఆర్పీ, కళ్లికోట ఠాణా పోలీసులు కాపాడి కళ్లికోటలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. క్షతగాత్రుడు ఖుర్దా జిల్లా బాణపూర్‌కు చెందిన అజయ మహాపాత్ర్‌గా తెలిసింది. తనతోపాటు రైలు తలుపు వద్ద నిల్చున్న మరో యువకుడు కూడా కిందకు జారిపడ్డాడని అజయ్ పోలీసులకు తెలిపాడు. దీంతో జీఆర్పీ, కళ్లికోట ఠాణా పోలీసులు కాళీజాయి స్టేషన్ పరిసరాలు, చుట్టుపక్కల సాయంత్రం వరకూ గాలించినా యువకుడి ఆచూకీ తెలియలేదు. అజయకు ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన చికిత్సకు స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

యువకుడి బలవన్మరణం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ పోలీసుస్టేషన్ డలియకుజిలో కమలోచన బాగ్ (28) ఆదివారం తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గదిలో తాడుకు వేలాడుతున్న మృతదేహాన్ని మునిగుడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

కారును ఢీకొన్న లారీ: మహిళ మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర ట్రాఫిక్ ఠాణా పరిధిలో లంజిపల్లి బైపాస్ కూడలి సమీపాన 16వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు దాటుతున్న కారును ఆంధ్రా వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడగా, కారు చోదకుడు, మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ ఇద్దరు మహిళల్ని స్థానికులు 108 అంబులెన్స్‌లో ఎమ్కేసీజీ ఆసుపత్రి అత్యవసర విభాగంలో చేర్పించగా, చికిత్స పొందుతూ జమ్ముల రూపసుందరి (75) అనే మహిళ మృతి చెందారు. గాయపడ్డ మరో మహిళ ఎ.సుశీలను ఆమె కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకు భువనేశ్వర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ప్రమాద స్థలిలో పెద్ద సంఖ్యలో స్థానికులు గుమిగూడటంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రూప మృతదేహానికి సోమవారం ఎమ్కేసీజీలో పరీక్ష చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేపట్టారు. రూపసుందరి స్థానిక పెద్దబజారు గౌడ వీధికి చెందిన ప్రముఖ వ్యాపారి జమ్ముల షణ్ముఖరావు భార్య కావడం గమనార్హం.

బాలుడి దుర్మరణం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: కాశీపూర్‌లో ఓ వాహనం ఢీకొని దయబిసికి చెందిన జిత్తు బిసి (11) మృతి చెందాడు. ఆదివారం రాత్రి ఇంటి నుంచి రోడ్డు మీదకు వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం బాలుడిని ఢీకొంది. దీంతో తలకు తీవ్రగాయం కావడంతో జిత్తు ఘటన స్థలంలో మృతి చెందాడు. వాహన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని వాహనాన్ని స్టేషన్‌కు, మృతదేహాన్ని కాశీపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాము కాటుకు..

నవరంగపూర్, న్యూస్‌టుడే: పాము కాటుతో బాలుడు మృతి చెందిన ఘటన నవరంగపూర్ జిల్లా పపదహాండి సమితి గద్బాకతర పంచాయతీ చచరాగూడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రతిజాని కుమారుడు విక్రమ్ (10) సోమవారం తల్లితో కలిసి పొలం పనులకు మకాబాడ గ్రామానికి వెళ్లారు. పనులు చేస్తుండగా విక్రమ్ కాలుపై విషనాగు కాటేసింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రైలు పట్టాలపై యువతి మృతదేహం లభ్యం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి ధన్‌పూర్ రైలు పట్టాలపై యువతి మృతదేహం లభ్యమైంది. ఐఐసీ ఉల్లాస్ చంద్ర రౌత్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఉమురి పంచాయతీ పొర్జాసాహికి చెందిన బృందావతి మంగరి(21)గా గుర్తించారు. ఆమెను ఎవరో కొట్టి రైలు పట్టాలపై పడేశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. శవపరీక్ష అనంతరం వివరాలు తెలియజేస్తామని అధికారులు పేర్కొన్నారు. బృందావతి ఆదివారం స్నేహితులతో కలిసి కుంద్రా సమితి కాళియాకాద గ్రామానికి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం రైలు ఢీకొని మృతిచెందినట్లు పోలీసులు సమాచారం ఇవ్వడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ, ఒకరి మృత్యువాత

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి సమితి తమసా పంచాయతీ ఎం.వి.5 గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం ఉదయం ఎం.వి.14 గ్రామానికి చెందిన హరలాల్ వైద్య, తరుణ్‌రాయ్ ద్విచక్ర వాహనంలో మల్కాన్‌గిరి వైపు వస్తున్న సమయంలో ఎం.వి.107 గ్రామానికి చెందిన రాంప్రసాద్ రాయ్ మల్కాన్‌గిరి నుంచి కలిమెల వైపు వెళ్తున్నారు. ఎం.వి. 5 గ్రామం ముఖ్య రహదారిపై ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో హరలాల్ వైద్య, తరుణ్‌రాయ్‌కి తీవ్ర గాయాలు తగిలాయి. స్థానికులు వెంటనే ఇద్దరిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హరలాల్ వైద్య(62) మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తరుణ్‌రాయ్ చికిత్స తీసుకుంటున్నారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు రాంప్రసాద్ రాయ్‌ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

దోపిడి కేసులో నిందితుల అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్రా ఠాణా పరిధిలో ఖట్లాపొదర గ్రామ సమీపంలోని కొలాబ్ నది వంతెన వద్ద జరిగిన దోపిడీ కేసులో పోలీసులు సోమవారం ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితులు జయపురం సదర్ ఠాణా పరిధిలో బాలియా గ్రామానికి చెందిన అజయ్ హరిజన్(22), క్రిస్టియన్‌పేటకు చెందిన సుమిత్‌సాహిల్ నాయక్(23)గా గుర్తించారు. వారి నుంచి 6 ద్విచక్ర వాహనాలు, 2 కత్తులు, ఒక గొడ్డలి, 4 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు ఐఐసీ అశ్వినికుమార్ పట్నాయక్ తెలిపారు. అక్టోబరు 29న కొట్పాడ్‌కు చెందిన వ్యాపారి దేవాశిష్ పట్నాయక్, స్నేహితులతో కలిసి కారులో కుంద్రాకు వెళ్లి తిరిగి కొట్పాడ్‌కు వస్తుండగా ఖట్లాపొదర వంతెన వద్ద 8 మంది వారిపై దాడి చేసి, వారి వద్ద రూ.5.60 లక్షలు దోచుకున్నారు. బాధితుల ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు.

ఆటోలో గంజాయి అక్రమ రవాణా...

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పట్టపూర్ ఠాణా పరిధిలోని పుడామారి వద్ద ఆదివారం ఓ ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న 106 కిలోల 600 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒకర్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. నిందితుడు గంజాయిని గజపతి జిల్లా మోహన నుంచి ఆటోలో బ్రహ్మపురకు తెస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని వారు పేర్కొన్నారు.

(c) eenadu

పీఏవోగా శంకరరావు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు వ్యవసాయాధికారిగా గుమ్మలక్ష్మీపురం వ్యవసాయాధికారి పి.శంకరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పీఏవోగా పనిచేసిన శ్రీనివాస్ డిప్యుటేషన్ కాలం అయిదేళ్లు పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో శాఖాపరమైన నిబంధనలకు లోబడి మాతృ శాఖ వ్యవసాయశాఖకు పంపించారు.

దీపాల సోయగం.. పట్టణానికి అందం..!

రూ.60లక్షలతో 65 స్తంభాలు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణానికి కొత్త వెలుగులు రానున్నాయి. శ్రీకాకుళం అర్బన్ డవలెప్‌మెంట్ అథారిటీ (సుడా) నిధులతో పట్టణ మధ్య దీపాల అమరిక పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఏనాడో వేసిన స్తంభాలకు అక్కడక్కడా బల్బులు వెలుగుతున్నాయి. చాలా వరకు అంధకారమే. అవీ కూడా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మాత్రమే వేశారు. మొత్తం 19 స్తంభాలకు ఆరేడు స్తంభాలు నేలకూలాయి.

ప్రస్తుతం ఇచ్ఛాపురం పట్టణంలో మధ్య దీపాల తీరు

● రూ.62కోట్లతో ఏఐబీ పథకం ద్వారా మంచినీటి పథకం అమలుకు ఒక వైపు కార్యాచరణలో ఉండగానే, మధ్య దీపస్తంభాల కోసం గత ఆగస్టులో ప్రతిపాదించి, రూ.60లక్షలతో టెండర్లు పిలిచారు. నగరాల్లో కనిపించే మధ్యదీప స్తంభాల నమూనాను ఆమోదించి, పనులకు శ్రీకారం చుట్టారు. సంతపేట మలుపులో భువనేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి బజారు కూడలి వరకు 65 స్తంభాలు ఏర్పాటు చేయనున్నారు.

● గతం కన్నా స్తంభాల సంఖ్య, వెలుగుల స్థాయి పెరగనున్నాయి. ఇవి కాకుండా మూడు చోట్ల హైమాస్ట్ దీపస్తంభాల అమరికకు కూడా ఆమోదించారు. ఈ మూడు స్తంభాలపై వృత్తాకార చక్రానికి దీపాలు అమర్చుతారు. ఇవి కనీసం కిలోమీటర్ దూరం వరకు వెలుగులు ఇస్తాయని అంచనా. గతంలో పురుషోత్తపురం, దాసన్నపేట, బెల్లుపడ, బంగ్లా రోడ్ కూడలి, బజారు కూడలిలో హైమాస్ట్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

● ఇచ్ఛాపురం పురాభివృద్ధిపై దృష్టి సారించిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అశోక్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి పుర కార్యాలయంలో గతేడాది సమీక్షించారు. అందులో పుర మంచినీటి పథకం, దినవారీ బజారు, మధ్య దీప సమస్యలు చర్చకు వచ్చాయి. పురపాలకసంఘ ఆదాయం అంతంతమాత్రమే కావడంతో, సుడా పరిధిలోకి ఇచ్ఛాపురాన్ని చేర్చి, ఆ నిధులతో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

త్వరితగతిన పనులు... ఇచ్ఛాపురంలో మధ్య దీపాల అమరిక పనులు త్వరితగతిన చేయిస్తున్నాం. తుపాను, భారీ వర్షాల వల్ల కాస్త ఆలస్యం జరిగింది. అనుకున్న విధంగా స్తంభాల అమరిక చేస్తాం. వీటికి అండర్ గ్రౌండ్ మార్గంలో తీగల అమరిక ఉంటుంది. – సుగుణాకర్, ఎస్ఈ, సుడా, శ్రీకాకుళం

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

రమణకుమారి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది ఏపీ రాష్ట్ర కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), వి.సత్యవతి (అనకాపల్లి), డి.అన్నపూర్ణ (నెల్లూరు), పి.ధనశ్రీ (కృష్ణా), జి.అమరావతి (శ్రీకాకుళం), ఎం.శివాని (మన్యం), కె.కల్పన (ప్రకాశం), ఎస్.పద్మ (విశాఖ), ఎం.నాగమణి (అనంతపురం) ఎన్నికయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాతపట్నం, న్యూస్‌టుడే: లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా సోమవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల, బ్రిడ్జి స్కూల్, మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థిని బి.కృతి, రెండో స్థానంలో బ్రిడ్జి స్కూల్ విద్యార్థిని కె.సిరోలి, మూడో స్థానంలో కేజీబీవీ విద్యార్థి జి.హర్షిత నిలిచారు. వీరికి జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి బహుమతులు అందించారు.

దళారులను నమ్మొద్దు.. జీసీసీతో మద్దతు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జనజాతీయ గౌరవ్ దివస్‌లో భాగంగా సోమవారం పార్వతీపురం ఐటీడీఏ ఆవరణలో గిరిజన సంతను ఏర్పాటు చేశారు. గిరిజనులు దళారుల వలలో చిక్కుకోకుండా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించారు. ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జీసీసీ డీఎం జె.రామారావు, ఏపీవో మురళీధర్ గిరిజన సంతను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. గిరిజనులు సేకరించిన ఉత్పత్తుల విక్రయంలో జీసీసీ సేవలను ఉపయోగించుకుని, మద్దతు ధర పొందాలన్నారు. గిరిజన సహకార సంస్థ తయారు చేసే వస్తువులను ఆకట్టుకునే రీతిలో ప్యాకింగ్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గిరిజనులు తాము సేకరించిన ముషిడికి పిక్కలు, కొండచీపుర్లు, కుంకుడు కాయలు అటవీ ఉత్పత్తులు తీసుకొచ్చి జీసీసీకి విక్రయించారు. జీసీసీ, ఐటీడీఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

సరకులు పరిశీలిస్తున్న పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జీసీసీ డీఎం రామారావు

ఐటీడీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజన సంత

వందేమాతరం.. తెలుగులో వందనం



సిరిపాణి

తెలుగులో వందేమాతరం

స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో వీరులకు ఊపిరి పోసి, వారిలో పోరాట కాంక్షను రగిల్చిన గేయం వందేమాతరం. బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన దీని భావం తెలుగు ప్రజలకు అర్థమయ్యేందుకు జిల్లాలోని పాలకొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బుడితి బలరామ్‌నాయుడు (సిరిపాణి) తెలుగులోకి అనువదించారు. ఆయన రచించిన దమరుధ్వని(2007) కవితా సంపుటి పుస్తకంలో పొందుపరిచారు. గీతం వెలువడి 150 ఏళ్లు అయిన సందర్భంగా జిల్లావాసులు ఆ ఘనత మరో సారి గుర్తుచేసుకుంటున్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఇరుకు దారులు.. ఇక్కట్లు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం, పలాస గ్రామీణం

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో వాహనాల రాకపోకలు పెరుగుతున్నా దానికి తగ్గట్టు రోడ్ల వెడల్పు చేయడం లేదు. పంచాయతీ కాలం నాటి రహదారులనే నేటికీ వినియోగించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా ప్రాంతాల్లో ఇరుకు రోడ్లు ఉండటంతో నిత్యం ఎక్కడో చోట ప్రమాదం సంభవించి కొందరు మృతి చెందగా.. మరికొందరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలవుతున్నారు.

రెండు నియోజకవర్గాల పరిధిలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, పలాస, మందస, వజ్రపుకొత్తూరు తదితర ప్రాంతాల్లో నేటికీ ఇరుకు రోడ్లతోపాటు మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు మండల కేంద్రాలకు రావాలంటే నరకం చూస్తున్నారు. ఆయా పరిధిలో అంతర్గత రహదారులతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులూ అంతంత మాత్రంగానే ఉన్నాయి.

ఇరుకు రోడ్ల విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇచ్ఛాపురం, పలాస రోడ్లు, భవనాల శాఖ జేఈ విక్రమ్ తెలిపారు.

జగన్నాథపురం.. ఇరుకు రోడ్డులో ఇబ్బందుల నడుమ ప్రయాణం సాగిస్తున్న వాహనాలు

జరిగిన ఘటనలు

★ ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి నుంచి అరకబద్ర వెళ్లే రహదారిలో జగన్నాథపురం వద్ద నాలుగేళ్ల కిందట సాడి శివప్రసాద్ ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి మృత్యువాత పడ్డారు. అదే రోడ్డులో గతేడాది పాఠశాల బస్సు ఓ పక్కకు ఒరిగి చిన్నారులు ప్రమాదానికి గురయ్యారు. 2024 అక్టోబర్‌లో జగన్నాథపురం సమీపంలో ఓ ప్రయాణికుల బస్సు ప్రమాదానికి గురైంది.

★ పలాస పరిధిలో రెండేళ్ల కిందట రెంటికోటకు చెందిన జుద్ధిష్టి మంత్ర (52) పొలం నుంచి వస్తుండగా గొప్పిలి నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో రైతు మృతి చెందారు.

కారణాలివే.. చాలా చోట్ల వేగ నియంత్రికలు, ప్రమాద హెచ్చరికలు లేకపోవడం, మలుపులు, ఇరుకు దారుల్లోనూ సూచికలు కనిపించకపోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

నియోజకవర్గాల పరిధిలో వివరాలు..

మండలాలు	పంచాయతీలు	మొత్తం రోడ్లు	ఇరుకువి
ఇచ్ఛాపురం	21	57	47
కవిటి	23	112	82
కంచిలి	31	75	50
సోంపేట	23	47	39
పలాస	19	55	50
మందస	41	105	90
వజ్రపుకొత్తూరు	37	94	80

పల్లెలకు రక్షితనీరు ఎప్పటికో!

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ప్రతి పల్లెకూ రక్షిత నీరు అందించడమే లక్ష్యంగా నిర్మించిన పథకాల నిర్వహణలో యంత్రాంగం నిర్లక్ష్యం చూపుతోంది. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ట్యాంకులు నిర్మించి పంచాయతీలకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అయిదారు గ్రామాలు మినహా క్లోరినేషన్ చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. దీంతో కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు.

మొక్కలు నిండి, శుభ్రతకు నోచుకోని కురుపాంలో ట్యాంకు

నిబంధనలు బేఖాతరు..

కురుపాం రక్షిత నీటిపథకం సబ్‌డివిజన్ పరిధిలోని కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల్లో 840 గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 269 తాగునీటి ట్యాంకులు ఉన్నాయి. వీటి ద్వారా ఆయా గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నారు. గ్రామాల్లోని ట్యాంకులు చాలా వరకు శుభ్రతకు నోచుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాలి. ఆ తేదీలు, వివరాలు నమోదు చేయాలి. ఎక్కడా అవి కనిపించడం లేదు. బోర్డులు అలంకారప్రాయంగా ఉంటున్నాయి.

లీకులతో ఇక్కట్లు..

పలుచోట్ల వీధి కుళాయిలకు ఏర్పాటు చేసిన పైపులు లీకవుతున్నాయి. దీంతో సరఫరాలో అంతరాయం ఏర్పడటమే కాక నీరు కలుషితం అవుతోంది. ఏడాదిలో రెండు, మూడు సార్లు పైపులైన్లు మార్చాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పాటు రక్షిత నీటి పథకాల నుంచి సరఫరా చేస్తున్న నీటిలో గాఢత, ఆమ్లక్షార మోతాదు పరీక్షలు చేయాల్సి ఉన్నా జరగడం లేదు. వీటిలో లోపాలుంటే గ్యాస్, కడుపునొప్పి తదితర అనారోగ్య సమస్యలు వస్తాయి. నైట్రేట్ శాతం ఎక్కువైతే గర్భిణులకు ఇబ్బందులు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గతంలో పరీక్షల కోసం పరికరాలను ప్రభుత్వం సచివాలయాలకు సమకూర్చినా వినియోగించడం లేదు.

కార్యదర్శులదే బాధ్యత.. గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలు శుభ్రం, క్లోరినేషన్ చేయాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులది. ఎక్కడైనా సమస్యలుంటే వాటిపై చర్యలు తీసుకుంటాం. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనులు చేయాలి. గ్రామాల్లో పథకాలను పరిశీలిస్తా.. ఎప్పటికప్పుడు సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం. – కె.నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

రైలొచ్చేవరకు ఇంట్లో ఉన్నట్లే..!

న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

మనం ఎక్కాల్సిన రైలు గంటల తరబడి ఆలస్యమైనా.. ఏ అర్ధరాత్రి పూటో బండి దిగి ఆ సమయంలో ఇంటికి వెళ్లే పరిస్థితి లేకున్నా.. కాస్త రుసుము చెల్లించి స్టేషన్‌లోనే హాయిగా సేదతీరవచ్చు. ఇందుకు విజయనగరం స్టేషన్‌లో ఏసీ విశ్రాంతి గదులు.. సౌకర్యవంతమైన కుర్చీలు.. కాలకృత్యాలు తీర్చుకునే హైజెనిక్ వాష్‌రూమ్‌లు.. వేడి, చల్లని తాగునీటి సదుపాయాలు ప్రయాణికులకు అందుతున్నాయి. ప్రయాణం టికెట్ మాత్రం తప్పనిసరిగా ఉండాలండోయ్.

డీలక్స్ డబుల్ బెడ్ రూమ్ అయితే..

వ్యవధి (గంటల్లో)	అద్దె (రూ.లలో)
3	550
6	750
9	1,000
12	1,200
24	1,800
48	3,000

★ ఇందులో నలుగురు ఉండొచ్చు.

విజయనగరం రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించగానే కుడి వైపున ఆ శాఖ ఏసీ విశ్రాంతి గదుల సముదాయం ఏర్పాటు చేసింది. 12 ఏళ్లు దాటిన వారికి గంటకు రూ.20, 12 ఏళ్లలోపు వారికి రూ.10 రుసుము వసూలు చేస్తారు.

విశ్రాంతి గదులు

సూట్ రూమ్‌లో డబుల్ కాట్ మంచంతో..

వ్యవధి (గంటల్లో)	అద్దె (రూ.లలో)
3	800
6	1,050
9	1,450
12	1,850
24	2,250
48	3,500

★ ఈ రూమ్‌లో అయిదుగురు వరకు ఉండొచ్చు.

ప్రత్యేక గదులతో వసతి రైల్వే శాఖ కొన్ని సేవలను నేరుగా నిర్వహిస్తుండగా.. మరికొన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. ఏసీ గదులతో హోటల్ సేవలనూ అందుబాటులోకి తెచ్చింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఈ సేవలు పొందొచ్చు.

డార్మెటరీ సింగిల్ బెడ్ రూమ్.. ఇందులో ఒకరు మాత్రమే ఉండాలి. 3 గంటలుంటే 300, ఆరైతే 400, 9 గంటలుంటే 500, ఒక పూటకు 600, రోజుకు 900, రెండు రోజులకు 1,400 రూపాయలు ఛార్జీ వసూలు చేస్తారు.

వ్యవసాయ పరపతి సంఘాల బలోపేతమే లక్ష్యం

మాట్లాడుతున్న నాగార్జున

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో రైతుకు అన్ని విధాలుగా సేవలు అందించేలా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం ఇక్కడ పీఏసీఎస్ సంఘాల అధ్యక్షులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వ్యాపార ప్రణాళికలను ముందుగా సొసైటీలు సిద్ధం చేసుకుని రాబోయే కాలంలో వ్యవస్థ బలోపేతానికి కార్యవర్గాలు, అధికారులు పనిచేయాలన్నారు. డీసీసీబీలకు రుణాలు తిరిగి చెల్లించని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీసీసీబీ సీఈవో సీహెచ్.ఉమామహేశ్వరరావు, డీసీవో వాణిశైలజ, ఆప్కాబ్ సంచాలకులు జి.సత్యనారాయణరాజు, సూర్యనారాయణరాజు, రమణారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో ప్రమాదం

ఇచ్ఛాపురం 23వ వార్డులో ఓ కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. నాలుగురోడ్ల కూడలి కావడంతో ఎవరైనా ఏమరపాటుగా వస్తే ప్రమాదం జరిగే అవకాశముందని వాహనదారులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నింటినీ కలిపి సిమెంటు పూత వేయాలని వారు కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రాకపోకలకు అవస్థలు

ఇటీవల సంభవించిన తుపాను వర్షాలకు పలాసపురం నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే రోడ్డు కల్వర్టు కొట్టుకుపోవడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలాసపురం గ్రామస్థులు, రైతులు పంటపొలాలకు, ఇతర పనులకు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద తెలిపారు. – న్యూస్‌టుడే, సోంపేట

శిథిలం.. భయం భయం

పాత శాసనాంలో శిథిల భవనంలో ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నిర్వహించగా శిథిలావస్థకు చేరడంతో మరో భవనానికి మార్చారు. అనంతరం దీంట్లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై సీడీపీవో రాజేశ్వరిని వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

దారి.. దారుణంగా మారి

మందస మండలం హరిపురంలోని అయ్యప్పనగర్‌కు వెళ్లే మార్గమిది. పెద్దవీధి నుంచి వినియోగపు నీరు దిగువకు వెళ్లి ఈ రహదారిపైకి చేరుతుండటంతో బురదగా మారింది. సుమారు 70 కుటుంబాల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆ దారిపైకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచి జె.పురుషోత్తం తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం(మందస)

నివాసాల నడుమ మురుగు ప్రవాహం

ఇచ్ఛాపురం పుర పరిధి 20వ వార్డు కేపీ కాలనీలో ప్రజల అవస్థలు ఇవి. రూ.లక్షలు వెచ్చించి నివాసాలు నిర్మించుకున్నా, మురుగునీటి పారుదల వ్యవస్థ లేక, దుర్గంధం నడుమ జీవనం సాగించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా తమ దీనావస్థను గుర్తించి, పక్కా కాలువలు, రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై పుర కమిషనర్ రమేష్ స్పందిస్తూ కాలనీలో కొన్ని సమస్యలు పరిష్కరించామని, మిగిలినవి నిధుల మేరకు పూర్తిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లాభాల్లో మునగ తేలాలని..!

న్యూస్‌టుడే, లావేరు

మునగ సాగుతో రైతులు లాభాలు ఆర్జించేలా కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సాగు విస్తీర్ణం పెంచడంలో భాగంగా జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ప్రస్తుతం కాయలు, ఆకుకు విపరీతమైన గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో రైతుల ఎంపిక నుంచి నిర్వహణ బాధ్యతను డీఆర్‌డీఏ అధికారులు పర్యవేక్షించనున్నారు.

పైలట్ ప్రాజెక్టు కింద 7 మండలాల ఎంపిక

నిధుల మంజూరు ఇలా..

★ ఎకరా పొలంలో 4 వేల మొక్కలు నాటాలి.

★ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1.32 లక్షలు మంజూరు చేస్తారు.

★ విత్తనాలు, మొక్కల సరఫరా, ఇతర అవసరాలకు మరో రూ.31 వేలు సెర్ప్ సమకూరుస్తుంది.

★ జిల్లాలో 50 ఎకరాలు గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.

★ డ్వాక్రా సభ్యుల కుటుంబాలను యూనిట్‌గా తీసుకోవాలని నిర్ణయించారు.

★ ఇప్పటికే ఎంపిక చేసిన మండలాల్లో రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నారు.

★ ఆయా ప్రాంతాల్లో విస్తీర్ణానికి అనుగుణంగా శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుకు సెర్ప్ రుణం మంజూరు చేయనుంది.

★ పంట కాలం పూర్తయ్యాక మార్కెట్ అందుబాటులో ఉండేలా అధికారులే చొరవ తీసుకుంటారు.

★ ఉపాధి హామీ పథకం కింద రెండేళ్ల పాటు ఈ సాగుకు ఆర్థిక సహకారం అందిస్తారు. ★ 25 సెంట్ల నుంచి గరిష్ఠంగా హెక్టారు వరకు ప్రోత్సాహకం అందుతుంది.

★ గుంతలు తీయడం, మొక్కలు నాటడం, నీరు పెట్టడం, ఎరువులు, పర్యవేక్షణకు ఉపాధి హామీ పథకం కింద డబ్బు చెల్లిస్తారు.

★ 25 సెంట్లలో 1,000, 50 సెంట్లలో 2 వేలు, 75 సెంట్లలో 3 వేలు, ఎకరానికి 4 వేల మొక్కలు పెంచాలి. ఒకసారి నాటితే 5 ఏళ్ల పాటు దిగుబడి ఉంటుంది. 4 నెలల్లో పంట చేతికొస్తుంది. ఆసక్తి గల రైతులు ఏపీఎంలను సంప్రదించాలి.

200 ఎకరాల్లో..

★ లావేరు, మెళియాపుట్టి, పాతపట్నం, వజ్రపుకొత్తూరు, ఎచ్చెర్ల, టెక్కలి, ఇచ్ఛాపురం మండలాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.

★ 200 ఎకరాల్లో మునగ సాగుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

★ పంట సంరక్షణ, ఆకు శుద్ధి చేయడం ఇతర బాధ్యతలు సెర్ప్ ఆధ్వర్యంలో చేపట్టనున్నారు.

రైతుల్ని ఎంపిక చేయాలని ఆదేశించాం..: మునగ సాగుకు ఎంపిక చేసిన మండలాల్లో డీఆర్‌డీఏ సిబ్బంది రైతుల్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికి వచ్చిన వివరాల ఆధారంగా ప్రతిపాదనలు రూపొందించాం. త్వరతగతిన రైతుల్ని ఎంపిక చేయాలని ఏపీవోలు, ఏపీఎంలను ఆదేశించాం. – సుధాకర్, పీడీ, డ్వామా, శ్రీకాకుళం

తెలుగులో సంతకం.. ఆత్మగౌరవానికి చిహ్నం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క అధికారి తెలుగులోనే సంతకం చేయాలని, అది మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. సోమవారం సీపీ బ్రౌన్ జయంతి సందర్భంగా కలెక్టరు కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆంగ్లేయుడైన బ్రౌన్ తెలుగు నేర్చుకొని భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆంగ్ల-తెలుగు నిఘంటువును తయారు చేసిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిష్కారం తర్వాత ఇచ్చే సమాచారంలో అక్షర దోషాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులకు శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డీఆర్వో హేమలతకు సూచించారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఎస్డీసీ దిలీప్‌చక్రవర్తి, ఇంటర్మీడియట్ విద్యాధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి, జేసీ, డీఆర్వో తదితరులు

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప...

ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

80085 97609

ఈనాడు తమిళనాడు

మంగళవారం నవంబరు 11, 2025 5

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కోవైలో యువతిపై సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మహిళలు, పిల్లలకు రక్షణ లేదని, నిందితులు పోలీసులంటే భయం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. దిండిగల్‌లో ఓ విద్యార్థినిపై పోలీసు లైంగిక దాడికి పాల్పడటం దారుణమన్నారు. 6,995 బాలికలు లైంగిక వేధింపులకు గురయ్యారని, రూ.104 కోట్లు పరిహారం ఇవ్వాలని సాంఘిక సంక్షేమ మంత్రి స్వయంగా పేర్కొన్నారన్నారు. యూపీఎస్సీ ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా అందినా ప్రభుత్వం శాశ్వత డీజీపీ నియామకాన్ని ఆలస్యం చేస్తోందన్నారు.

మాట్లాడుతున్న ఈపీఎస్

తంజావూరు జిల్లాలో 15న తణ్ణీర్ మానాడు: సీమాన్

చెన్నై, న్యూస్‌టుడే: తంజావూరు జిల్లా బూదలూరులో 15వ తేదీ 'తణ్ణీర్ మానాడు(నీళ్ల మహానాడు)'ను నిర్వహించనున్నట్లు నామ్ తమిళర్ కట్చి ప్రధాన సమన్వయకర్త సీమాన్ తెలిపారు. ఆయన ఈ ప్రకటనలో... నేడు లాభాలు తెచ్చిపెట్టే పానీయంగా నీరు మారిందన్నారు. ఇది ప్రమాదకరమైన వైఖరిగా తెలిపారు. దానిని వెల్లడించేలా 'తణ్ణీర్ మానాడు'ను నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆ మేరకు తంజావూరు జిల్లా తిరువైయారు సమీపం బూదలూరులోని 'పెరువళత్తాన్ గ్రౌండ్'లో 15వ తేదీ సాయంత్రం జరుగుతుందని పేర్కొన్నారు.

డీఎండీకే జిల్లా కార్యదర్శుల సమావేశం 13న

చెన్నై, న్యూస్‌టుడే: డీఎండీకే జిల్లా కార్యదర్శుల సమావేశం గురువారం జరుగనుంది. పార్టీ అధిష్ఠానం విడుదల చేసిన ప్రకటనలో... డీఎండీకే జిల్లా కార్యదర్శుల సమావేశం పార్టీ ప్రధానకార్యదర్శి ప్రేమలత అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటలకు కోయంబేడులోని 'కెప్టెన్ ఆలయం'లో జరుగనుందని తెలిపింది. ఇందులో పార్టీ అభివృద్ధి కోసం పలు ముఖ్యమైన అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొంది.

ప్రసంగిస్తున్న అన్బుమణి

ఇదో అధ్వాన ప్రభుత్వం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఇంత అధ్వానమైన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి ఆరోపించారు. 100 రోజుల 'తమిళ మక్కళ్ ఉరిమై మీట్పు పయనం' ప్రచార పయనాన్ని ఆదివారం రాత్రి ధర్మపురిలో పూర్తి చేశారు. బహిరంగ సభలో అన్బుమణి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, మనోవేదనతో పయనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. డీఎంకే మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, 505 హామీల్లో 66 మాత్రమే నెరవేర్చిందన్నారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి రానివ్వమని చెప్పారు. ప్రచార పయనంలో చాలా నేర్చుకున్నానని, పలు సమస్యలు పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

రక్త బాధితులకు సంచార హస్తం!

గిరిజన ప్రాంతాల్లో చికిత్సకు ప్రత్యేక వాహనాలు

ఈనాడు–చెన్నై

సికిల్‌సెల్ అనీమియా, తలసేమియాతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రాంతాలపై ఆరోగ్య శాఖ సర్వే నిర్వహించింది. ఇందులో వైద్యసేవలు ఇబ్బందిగా ఉన్న దూర ప్రాంతాలు, గిరిజన ఆవాసాల్ని అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో ఇబ్బందులు ఎక్కువగా ఉన్నట్లు వివరించారు. ఇవి 14 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. వాటిని 30 బ్లాక్‌లుగా చేశారు. ఇందులో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ కింద 20 మొబైల్ మెడికల్ యూనిట్లను కేటాయించారు. ఇందులో నీలగిరి జిల్లాకు 5, కృష్ణగిరి 2, కోయంబత్తూరు 2తో పాటు ధర్మపురి, ఈరోడ్, కళ్లకురిచ్చి, కన్నియాకుమరి, నామక్కల్, దిండుక్కల్, సేలం, తిరువణ్ణామలై, తిరుచ్చి, తిరుపత్తూరు, వేలూరు జిల్లాలకు ఒక్కొక్కటి ఇస్తున్నారు. తొలివిడతగా నీలగిరి, కృష్ణగిరి, కోయంబత్తూరు జిల్లాలకు వాహనాలు తరలివెళ్లాయి.

రాష్ట్ర వ్యాప్తంగా సికెల్ సెల్‌తో బాధపడే వారు 500 మంది, తలసేమియాతో ఇబ్బంది పడుతున్నవారు 300 మందిని ఆరోగ్యశాఖ గుర్తించింది. వారిలో కొందరికి వైద్య వసతులు అందుబాటులో ఉండగా.. చాలామందికి రక్తమార్పిడి, చికిత్సలు అత్యవసరమైనా ఆయా వైద్యశాలలకు చేరుకునే పేద బాధితులు వ్యయప్రయాసలు పడుతున్నారు. వారికి అండగా నిలిచేందుకు ప్రత్యేక మొబైల్ వైద్యచికిత్స వాహనాల్ని అందుబాటులోకి తెస్తున్నారు.

కోయంబత్తూరులో అధికం..

రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోల్చితే సికిల్‌సెల్ కేసులు కోయంబత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి. ఆనైమలై, పెరియనాయకన్‌పాళయం, కరమడై ప్రాంతాల్లో 56 సికిల్ సెల్, ఒక తలసేమియా కేసుల్ని గుర్తించారు. ఈ ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. మరోవైపు సికిల్ సెల్, తలసేమియాలాంటి జన్యుపరమైన రుగ్మతలకు చికిత్స అందించేందుకు తొలిసారిగా కోయంబత్తూరు, మదురైలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల్ని తెస్తున్నారు. ఇవి చెన్నై ఎగ్మూర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ అండ్ హాస్పిటల్ ఫర్ చిల్డ్రన్(ఐసీహెచ్) తరహాలో ఉండేలా చూస్తున్నారు.

బాధను తట్టుకోలేరు

సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తుల్లో జన్యుపరమైన రుగ్మతలున్నాయి. వారిలోని రక్తకణాలు కొడవలి ఆకారంలోకి మారుతుంటాయి. ఇలాంటివి త్వరగా నిర్జీవమై ఎరుపురక్తకణాల లోటును కల్పిస్తాయి. దీన్నే సికిల్‌సెల్ అనీమియా అంటున్నారు. ఈ వ్యవస్థ రక్తప్రసరణను సైతం రోగుల శరీరాల్లో ఆపేయడం, విపరీత నొప్పికి గురిచేయడం జరుగుతోంది.

మొబైల్ మెడికల్ వాహనం

వాహనంలో ఉండే వసతులు..

కొండప్రాంతాలకు అవలీలగా ఎక్కేందుకు మొబైల్ యూనిట్లుగా జీప్‌లు తెచ్చారు. ఇందులో వైద్యుడు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, కౌన్సెలర్ ఉంటారు. వైద్యసిబ్బంది రోగికి అవసరమైన చికిత్స అందిస్తుండగా, కౌన్సెలర్లు మాత్రం ఆ వ్యాధి నుంచి ఎలా జాగ్రత్తగా ఉండాలి, భవిష్యత్తులో సవాళ్లను ఎలా అధిగమించాలో అవగాహన కల్పిస్తున్నారు. అధునాతన వైద్యచికిత్సల కోసం రోగుల్ని వైద్యకళాశాల ఆసుపత్రులకు పంపుతున్నారు.

విద్యార్థులకు పరీక్షలు

మొబైల్ యూనిట్లలో కొండ ప్రాంతాలకు వెళ్లిన సిబ్బంది.. అక్కడి గిరిజన విద్యార్థులకు స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నారు. చదువు పూర్తయ్యాక పెళ్లీడు వయసొచ్చిన యువత ఉన్న ఇళ్లకూ వెళ్తున్నారు. సికిల్‌సెల్ వ్యాధితో బాధపడేవారితో వివాహాలు చేయొద్దని, పిల్లలు పుట్టడం సమస్యగా మారుతోందని వివరిస్తున్నారు. వివాహాలకు సిద్ధమైన కుటుంబాల్లోనూ స్క్రీనింగ్‌లు జరిపి హిమోగ్లోబిన్ స్థాయిల్ని గుర్తిస్తున్నారు. ఒకవేళ ముందే వివాహమై గర్భధారణతో ఉన్న మహిళలను పరీక్షించి వారికి ఎదురయ్యే ముప్పును గుర్తిస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

రూ.20 లక్షలు ఆదా!

ఎగ్మూర్‌లోని ప్రభుత్వ పిల్లల ఆసుపత్రి(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ అండ్ హాస్పిటల్ ఫర్ చిల్డ్రన్ ఐసీహెచ్)లో తలసేమియా పిల్లల చికిత్స కోసం అధునాతన యంత్రాలొచ్చాయి. వాటితో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ తెరిచారు. ఫలితంగా తలసేమియాతో పాటు అనీమియా, బ్లడ్‌క్యాన్సర్‌తో వచ్చే పిల్లల కుటుంబాలకయ్యే వైద్యఖర్చును ముఖ్యమంత్రి బీమా పథకం ద్వారా తీసుకుంటుండటంతో రూ.15-20 లక్షలు ఆదా అవుతోంది.

ఎగ్మూర్ ఆసుపత్రిలో యంత్రాలు

ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్

అరుణ్‌రాజ్

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి విజయేనని టీవీకే ప్రచార విభాగం ప్రధానకార్యదర్శి అరుణ్‌రాజ్ తెలిపారు. ఆయన ఓ తమిళ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... కరూర్ దుర్ఘటన విషాదం నుంచి విజయ్ కోలుకున్నారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించాలనే పట్టుదల ఆయనలో మరింత పెరిగిందన్నారు. కరూర్ వెళ్లి బాధితులను కలవాలని భావించినా మండపాలు ఇవ్వడానికి 90శాతం మంది ముందుకు రాలేదని, కొన్నింటిలో భద్రతా లోపాలు ఉన్నాయన్నారు. బాధితులను కలిసేందుకు పోలీసుశాఖ 2 గంటలే అనుమతివ్వడంతో వారందరినీ మామల్లపురానికే రప్పించినట్లు పేర్కొన్నారు. మామల్లపురానికి వెళ్లొద్దని బాధితులను కొందరు బెదిరించారని, రూ.30లక్షలు ఇస్తామని ప్రలోభపెట్టారని ఆరోపించారు. ఒక కుటుంబం మాత్రం ఆర్థికసాయాన్ని వెనక్కి పంపిందని, అందుకు కారణాన్ని వారినే అడగాలని పేర్కొన్నారు. డీఎంకేకే లక్ష్యాలు లేవని విమర్శించారు. టీవీకే తొలి మహానాడులో ప్రకటించిన మేరకు విజయే ముఖ్యమంత్రి అభ్యర్థి అని, ఆయన నాయకత్వంలోనే కూటమి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. త్వరలో ప్రజలను కలిసేందుకు ప్రణాళిక రూపొందుతోందని, అధికారిక ప్రకటన వెలువడనుందని వెల్లడించారు.

విలేకరులతో మాట్లాడుతున్న వానతి శీనివాసన్

సర్‌లో అవకతవకలు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)లో అవకతవకలు జరుగుతున్నాయని భాజపా జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు వానతి శీనివాసన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో డీఎంకే సభ్యులు బూత్‌స్థాయి అధికారులను బెదిరిస్తున్నారన్నారు. కోయంబత్తూరు వీఓసీ మైదానంలోని వీఓ చిదంబరనార్ విగ్రహం ఎదుట వందేమాతరం ఆలపించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... కోవైలో వంద ప్రదేశాల్లో వందేమాతరం ఆలపిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రం ముందున్నా, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించకపోవడం విచారకరమని చెప్పారు.

శత్రువుల ప్రయత్నాలు ఫలించవు

☛ 'సర్' వ్యవహారంలో అన్నాడీఎంకే కపట నాటకం ☛ ముఖ్యమంత్రి స్టాలిన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా సమగ్ర ముమ్మర సవరణ(సర్)కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో డీఎంకే పిటిషన్ దాఖలు చేసిందని, అందులో తమను కూడా చేర్చుకోవాలనే అన్నాడీఎంకే కపట నాటకమాడుతుందని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. నిజంగా బాధ్యత ఉంటే వాళ్లు ముందుగానే పిటిషన్ వేసి ఉండాలన్నారు. తిరుచ్చి శ్రీరంగం నియోజకవర్గ డీఎంకే ఎమ్మెల్యే పళనియాండి కుమారుడి వివాహ వేడుకలో సోమవారం ముఖ్యమంత్రి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ.. శత్రువులు డీఎంకేను దెబ్బతీసేందుకు కొత్త వ్యూహాలు, ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఆదాయపుపన్నుశాఖ అధికారులు, సీబీఐను పంపారని, ఇప్పుడు 'సర్' అనే ఆయుధంతో డీఎంకేను నాశనం చేయడానికి చూస్తున్నారన్నారు. వాళ్ల ప్రయత్నం ఎప్పటికీ ఫలించదన్నారు. ద్రావిడ మోడల్ పాలన అందరిది అన్నారు. దిల్లీలోని బిగ్‌బాస్‌కు పళనిసామి తలొంచాల్సిందేన్నారు. భాజపా ఏది చెప్పినా అన్నాడీఎంకే మద్దతిస్తుందన్నారు. కార్యక్రమంలో మంత్రులు అన్బిల్ మహేష్, కేఎన్ నెహ్రూ, రఘుపతి, మెయ్యనాథన్, శివశంకర్, గీతాజీవన్, ఎంపీలు ఎ.రాజా, తిరుచ్చి శివ, దురైవైగో తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులతో క్యారమ్ ఆడుతున్న స్టాలిన్

వృద్ధులకు ప్రత్యేక కేంద్రాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి పొన్‌మలైలో జరిగిన కార్యక్రమంలో భాగంగా సాంఘిక సంక్షేమం, మహిళా హక్కులశాఖ తరపున సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి 'అన్బుచోలై' పేరిట ప్రతి కార్పొరేషన్‌లో రెండు చొప్పున 10 కార్పొరేషన్‌లలో 20, చెన్నై కార్పొరేషన్‌లో మూడు కేంద్రాలు, పారిశ్రామిక జిల్లాలైన రాణిపేట, కృష్ణగిరిలో రెండు కేంద్రాలను వీసీ ద్వారా ముఖ్యమంత్రి స్టాలిన్ సోమవారం ప్రారంభించారు. అనంతరం సీనియర్ సిటిజన్ల కోసం మహిళా స్వయం సహాయక బృందాలు తయారుచేసిన చిరుధాన్య ఆహార రకాలు, పోషకాహార కిట్‌లను అందించారు. వృద్ధులతో కాసేపు క్యారమ్ ఆడి ముచ్చటించారు. కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేష్, గీతాజీవన్ తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతల ఆశీర్వాదానికి వచ్చా

ఉదయనిధి స్టాలిన్

సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనిధి, వృద్ధ జంటలు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: అవ్వ తాతల ఆశీర్వాదం పొందడానికి వచ్చానని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. దేవాదాయశాఖ పద్దుల కింద 70 ఏళ్లు నిండిన 2 వేల మంది వృద్ధ దంపతులను 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆలయాల తరపున గౌరవిస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఆ మేరకు సోమవారం చెన్నై తిరువల్లిక్కేణి నియోజకవర్గంలోని పార్థసారథి ఆలయంలో వృద్ధ దంపతులను గౌరవించారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ వారికి రూ.2500 విలువైన నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు, పూలమాలలు, దేవుడి చిత్రపటాలు అందించారు. రాష్ట్ర మంత్రివర్గంలో దేవాదాయశాఖ మంత్రి శేఖర్‌బాబుకు నెంబర్.1 మంత్రిగా పేరుందన్నారు. సోమవారం ఒక్కరోజు మాత్రం చెన్నైలో 200, రాష్ట్రవ్యాప్తంగా 631 వృద్ధ జంటలను సత్కరించినట్లు పేర్కొన్నారు. చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) మేయర్ ప్రియా రాజన్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హత్యకేసు దర్యాప్తునకు 6 నెలల గడువు ఎందుకు? : మదురై ధర్మాసనం

ప్యారిస్: హత్య కేసు దర్యాప్తుపై సీబీఐ జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తెలిపింది. 2020లో తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళంకి చెందిన వ్యాపారులు జయరాజ్, అతని కుమారుడు ఫెనిక్స్‌లపై పోలీసులు దాడి చేయడంతో ఇద్దరూ మృతిచెందారు. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీధర్ తదితర తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కేసును మదురై జిల్లా సీబీఐ కోర్టు విచారిస్తోంది. విచారణ త్వరగా పూర్తి చేయాలని జయరాజ్ భార్య జయరాణి మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం విచారణకు రాగా జయరాజ్, ఫెనిక్స్ కేసు దర్యాప్తు పూర్తి చేసేందుకు ఆరు నెలల గడువు కావాలని సీబీఐ తరపున కోరారు. అంత గడువు ఎందుకో జవాబివ్వాలని సీబీఐకి మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.

ప్రయాణికుడికి అస్వస్థత

గల్ఫ్ ఎయిర్‌వేస్ విమానం 4 గంటలు ఆలస్యం

వడపళని, న్యూస్‌టుడే: బహ్రెయిన్ నుంచి చెన్నైకి ఆదివారం రాత్రి 187 మంది ప్రయాణికులతో గల్ఫ్ ఎయిర్‌వేస్ విమానం బయల్దేరింది. మార్గమధ్యలో ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురవడంతో అత్యవసర పరిస్థితుల్లో ముంబయి విమానాశ్రయంలో ల్యాండైంది. సోమవారం తెల్లవారు జామున 4.45 గంటలకు చెన్నైలో ల్యాండ్ కావాల్సి ఉంది. 3.30 గంటల ప్రాంతంలో మళ్లీ ప్రయాణికుడికి అస్వస్థత కలగటంతో విమానం ముంబయికి దారి మళ్లి 6.30 గంటలకు ల్యాండైంది. చెన్నైకి 8.40 గంటలకు చేరుకుంది. తెల్లవారు జామున 5.35 గంటలకు 164 మంది ప్రయాణికులతో బహ్రెయిన్‌కు వెళ్లాల్సిన గల్ఫ్ ఎయిర్‌వేస్ విమానం ఐదు గంటలు ఆలస్యంగా 10.30 గంటలకు బయలుదేరిందని చెన్నై విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు.

మా వారిని విడిపించండి

కన్నీటి పర్యంతమైన మత్స్యకారుడి తల్లి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తమవారిని విడిపించాలని జాలర్ల కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. మైలాడుతురై జిల్లా సీర్కాళి సమీప వానగిరి మత్స్యకార గ్రామానికి చెందిన 14మంది ఫైబర్ పడవలో 3వ తేదీ తరంగంపాడి హార్బర్ నుంచి చేపల వేటకు వెళ్లారు. 4న లోతైన ప్రాంతంలో చేపలు పడుతుండగా తెల్లవారుజామున 3 గంటలకు పుదుక్కోట్టై జిల్లా జగదంపట్టణం వద్ద పడవ చెడిపోయింది. మరమ్మతుకు దగ్గరలోని మత్స్యకార గ్రామానికి వెళ్లారు. మళ్లీ బయలుదేరడానికి మత్స్యకార శాఖ నుంచి అనుమతి ఆలస్యం కావడంతో 8న తరంగంపాడికి పయనమయ్యారు. నడిసముద్రంలో మళ్లీ పడవ చెడిపోయి గాలివాటానికి శ్రీలంక జలాలవైపునకు వెళ్లింది. సరిహద్దు దాటినందుకు 14మంది జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. విషయం తెలుసుకున్న వానగిరి గ్రామం విషాదంలో మునిగిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జాలర్లను రక్షించాలని కన్నీటితో కోరారు. వారు లేకుండా జీవించేదెలా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. **చెన్నై:** శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిన జాలర్లను విడిపించడానికి అవసరమైన దౌత్యపరమైన చర్యలను వెంటనే చేపట్టాలని కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ రాశారు.

దరఖాస్తు ఆన్‌లైన్‌లో పూర్తి చేయొచ్చు: అర్చనా పట్నాయక్

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల సౌలభ్యం నిమిత్తం కేంద్ర ఎన్నికల కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఎన్యుమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్ ద్వారా పూర్తిచేసే వెసులుబాటు కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నమోదిత సెల్‌ఫోన్ నంబరు లేదా ఓటరు గుర్తింపు కార్డు నంబరు(ఎపిక్)ను ఉపయోగించి లాగిన్ అవ్వాలని, ఓటీపీ నమోదు చేయాల్సి వస్తుందన్నారు. 'ఫిల్ ఎన్యుమరేషన్ ఫారం' అనే లింక్‌ను క్లిక్ చేసి అక్కడి వివరాలు పొందుపరచాలన్నారు. ఓటర్ల జాబితా, ఆధార్ కార్డులో ఒకే విధంగా పేరు ఉన్న ఓటర్లు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు.

పాఠశాల పాఠ్యాంశాల్లో మార్పు

23, 24 తేదీల్లో సమావేశం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాఠశాల పాఠ్యాంశాల్లో మార్పుపై చెన్నైలో 23, 24 తేదీల్లో మంత్రి అన్బిల్ మహేష్ నేతృత్వంలో సమావేశం జరగనుంది. రాష్ట్ర విద్యా విధానం అమలుకు పాఠ్యాంశాల్లో కొన్ని మార్పులకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం డైరెక్టర్ సుల్తాన్ ఇస్మాయిల్ నేతృత్వంలో రెండు కమిటీలు ఏర్పాటయ్యాయి. కమిటీల నివేదిక, ఇతర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు.

సుప్రీంకోర్టులో సీపీఎం పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను సవాలు చేస్తూ సీపీఎం సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ఆ ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని, ఏకపక్షంగా జరుగుతోందని ఆరోపించింది. ఇదే విషయమై డీఎంకే సుప్రీంకోర్టుకి వెళ్లింది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వస్తుండడంతో దాంతో కలిపి విచారించాలని సీపీఎం తరపు న్యాయవాది కోరారు. చూద్దాం అంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నైలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 727 పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు వేసి మైక్రోచిప్ అమర్చారు. పెంపుడు జంతువులకు టీకాలు వేసి మైక్రోచిప్ అమర్చేందుకు ప్రత్యేక శిబిరాలను ఈనెల ఆదివారాల్లో నిర్వహించనున్నట్లు చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) ప్రకటించింది. ఆ మేరకు ఆదివారం తిరు.వి.క నగర్, పుళియంతోపు, లాయిడ్స్ కాలనీ, నుంగంబాక్కం, కణ్ణమ్మాపేట్టై, మీనంబాక్కంలోని పెట్ క్లినిక్‌లు, షోళింగనల్లూర్‌లోని శునక సంతాన నియంత్రణ కేంద్రంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించింది.

మైక్రోచిప్ అమర్చుతున్న దృశ్యం

పార్టీ ఉంటే చాలనుకుంటున్న అన్నాడీఎంకే

మంత్రి పెరియస్వామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే పాలనలోకి రావడం కంటే పార్టీ ఉంటే చాలని అనుకుంటోందని మంత్రి పెరియస్వామి తెలిపారు. దిండుక్కల్ జిల్లాలో వీసీ ద్వారా అన్బుచోలై పథకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెరియస్వామి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమానికి డీఎంకే ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఓటర్ల జాబితాలో వివరాలు తొలగించడానికి, జోడించడానికి ఎలాంటి గడువులు లేవన్నారు. ఎన్నికల తర్వాత ఏడాది పాటు 'సర్' నిర్వహించండని, ఎవరూ వద్దని చెప్పబోరన్నారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ అవసరం లేదన్నారు. ఎన్నికల్లో నమ్మకం లేకుండా బరిలోకి దిగేది అన్నాడీఎంకేనే అన్నారు. అన్నాడీఎంకేకు పునాది లేని నాయకత్వం ఉందన్నారు. ఎడప్పాడి పళనిసామి ఒక్క ఎన్నికల్లోనూ గెలవలేదని, వారిని ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.

మెరినా బ్లూఫ్లాగ్ బీచ్‌లో ఆదివారం సాయంత్రం జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సంప్రదాయ కళా ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు – న్యూస్‌టుడే, చెన్నై

సందర్శకులకు కనువిందు

ఆకట్టుకుంటున్న అడయారు ఎకోపార్కు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై అడయారు ఎకోపార్కు సందర్శకులకు స్వాగతం పలుకుతోంది. పార్కులో కాలిబాట వెంట మొక్కలు, జంతువులు, పక్షుల చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. పార్కు యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వాటి వివరాలు తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో గైడెడ్ టూర్ బుక్ చేసుకొని సందర్శకులు టికెట్ కౌంటర్‌లో సహాయం అభ్యర్థించవచ్చు.

❖ చిన్నారుల ఆటస్థలం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విశ్రాంతికి గుడిసెలు, ఫొటోషూట్‌కు ప్రత్యేక ప్రదేశాలు, నీటివనరులపై వంతెన, వాచ్ టవర్లు, వ్యూపాయింట్‌లు ఉన్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అనుకూలింపజేస్తుంది. పార్కులో నిషేధిత ప్రాంతాలకు వెళ్లకూడదని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. 358 ఎకరాలను రెండు విడతలుగా పునరుద్ధరించి గతనెలాఖరున ప్రారంభించారు.

❖ గ్రీన్‌వేస్ రోడ్డులోని డాక్టర్ అంబేడ్కర్ మెమోరియల్ పక్కన రాజా అన్నామలైపురంలో ఉన్న ఉద్యానవనాన్ని గురువారం, సెలవు రోజులు మినహా మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు సందర్శించవచ్చు.

పక్షుల చిత్రాలు

ప్రవేశ రుసుము రూ.20

కెమెరాకు రూ.20

వంతెన

పొరుగు రాష్ట్రాలకు ప్రైవేటు బస్సు సేవలు నిలిపివేత

ప్రకటించిన వాహన యజమానుల సంఘం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రం నుంచి కేరళకు తిరిగే ప్రైవేటు బస్సుల్లో సుమారు 30 వాహనాలను ఆ రాష్ట్ర రవాణా శాఖ స్వాధీనం చేసుకుని రూ.70 లక్షలు జరిమానా విధించింది. ఈ నేపథ్యంలో కేరళకు ప్రైవేటు బస్సులు నడపబోమని వాహన యజమానుల సంఘం తెలిపింది. మరోవైపు తమిళనాడు నుంచి వచ్చే ప్రైవేటు బస్సులకు రోడ్డు పన్ను విధిస్తామని కేరళ రవాణశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం నుంచి కేరళ, ఆంధ్ర, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలకు ఆమ్ని బస్సులు నడపబోమని యజమానుల సంఘం ప్రకటించింది. రాష్ట్రాల మధ్య ప్రైవేటు బస్సు సేవలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో తమిళనాడు రవాణశాఖ మంత్రి శివశంకర్ సోమవారం మధ్యాహ్నం చెన్నైలో బస్సు యజమానుల సంఘం నిర్వాహకులను పిలిచి చర్చలు జరిపారు.

కోయంబేడు బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ప్రైవేటు బస్సులు

(c) eenadu

12 నుంచి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు

కాంచీపురం, న్యూస్‌టుడే: తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం 12వ తేదీ నుంచి కాంచీపురంలో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కలైసెల్వి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంచీపురం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈ తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు 044-27237124 అనే నెంబరును సంప్రదించాలని సూచించారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

బరువు ఎత్తిన మంత్రి నాజర్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు కన్నిగైపేర్‌లో ఆదివారం రాత్రి ప్రారంభమయ్యాయి. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పురుషులు, మహిళలకు జరుగుతున్న పోటీలను రాష్ట్ర మంత్రి నాజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బరువెత్తి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

విద్యుత్తు బస్సుల వినియోగం పెంచేలా..

❖ చెన్నైలో ఎంటీసీ డిపోల స్థాయి పెంపు ❖ ఆరుచోట్ల నుంచి 600 సర్వీసులు నడిపేందుకు సన్నాహాలు

ఎంటీసీ ఇ-బస్

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై మహానగరంలో ఆరు బస్ డిపోలలో ఇ-బస్ (ఎలక్ట్రిక్ బస్సులు)లను రంగంలోకి దించడం ద్వారా మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంటీసీ) ప్రణాళికలు రచిస్తోంది. ముందుగా సెంట్రల్-2, పెరంబూరు, ఆవడి, పాడియనల్లూర్, అయ్యప్పన్‌తాంగల్, ఆలందూరు డిపోలను ఎలక్ట్రిక్ డిపోలుగా స్థాయి పెంచనుంది. జనవరి నుంచి 2026 అక్టోబరు నుంచి 600 ఇ-బస్సులు నడపనున్నాయి. ఈ డిపోలలో ఇప్పటికే ఉన్న డీజిల్ బస్సులను కుండ్రత్తూరు, వరదరాజపురం, తిరువళ్లూరు, పొడియనల్లూరు, ఆట్టన్‌తాంగల్, తరమణిలోని గ్రీన్ ఫీల్డ్ డిపోలకు తరలిస్తారు. డీజిల్ బస్సులను అంచెలంచెలుగా నగర శివారు ప్రాంతాలకు పంపి, ప్రధాన ప్రాంతాల్లో జీరో కర్బన ఉద్గారాలను తీసుకురావాలన్నదే తమ ఆలోచన అని ఎంటీసీ మేనేజింగ్ డైరెక్టర్ టి.ప్రభుశంకర్ పేర్కొన్నారు. ఒక్కో డీజిల్ బస్సు నుంచి కిలో మీటరుకు దాదాపు 755 గ్రాముల కార్బన్‌డయాక్సైడ్ విడుదలవుతుందని, ఎలక్ట్రిక్ బస్సులకు మారడం వల్ల కర్బన ఉద్గారాలు బాగా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.

ఏసీ బస్సులకు ఆదరణ

600 బస్సుల్లో 400 ఏసీ, 200 నాన్ ఏసీ సర్వీసులుంటాయని ఎంటీసీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్.నెడుంజెళియన్ తెలిపారు. ఇ-బస్‌కి రెండు గంటలు ఛార్జింగ్ చేస్తే 200 కి.మీ వరకు నడుస్తుందని, వాహనాల్లో ఆటోమేటిక్ వెహికల్ లొకేషన్ సిస్టమ్ (ఏవీఎల్‌ఎస్), నాలుగు సీసీ కెమెరాలు, పానిక్ బటన్, మెట్ల ఎత్తును 250 ఎం.ఎం.కి తగ్గించి వృద్ధులు ఎక్కేందుకు సులువుగా ఉంటుందని చెబుతున్నారు. స్థాయి పెంచనున్న డిపోల్లో ఎలక్ట్రిక్ మౌలిక సదుపాయాలు, సిబ్బందికి విశ్రాంతి గదులు, స్టీల్ షెడ్లు, కాంక్రీట్ ఫ్లోరింగ్ తదితర సదుపాయాలుంటాయని వివరించారు.

పాత వాటిల్లోలాగే ఛార్జీలు

కొత్తగా ప్రవేశపెట్టే బస్సుల్లో ఛార్జీలు ప్రస్తుతం ఏసీ, నాన్ ఏసీ డీలక్స్ బస్సుల్లో ఉన్నవిధంగానే ఉంటాయని, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు పాస్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే 'విడియల్ పయనం' పేరిట మహిళలకు మామూలు బస్సుల్లో ఉన్న మాదిరిగా ఇ-బస్సుల్లో ఉచిత ప్రయాణానికి వీలుండదని తెలిపారు. మొదటి దశలో భాగంగా స్థాయి పెంచిన పూనమల్లి డిపో నుండి 55 ఏసీ, 70 నాన్ ఏసీ బస్సులు నవంబరు చివరికి నడవనున్నాయి. రూట్ నెంబరు-25 (అన్నా స్క్వేర్-పూనమల్లి), 54 (పూనమల్లి-హైకోర్టు), 62 (పూనమల్లి-రెడ్‌హిల్స్), 66వి(పూనమల్లి-కిలాంబాక్కం), 101ఇ(పూనమల్లి-బ్రాడ్వే) వంటి మార్గాలకు బస్సులు నడుస్తున్నాయి.

విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న మోరి రాములు తదితరులు

ఘనంగా పల్లవన్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలోని పల్లవన్ విద్యా సంస్థల్లో భాగమైన పల్లవన్ ఇంజినీరింగ్ కళాశాలలో 25వ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలోని ఆడిటోరియంలో నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ అయిన తెల్లార్ వి.బోస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీజేకీతు సలహాదారు, ఆచార్యులు మోరి రాములు విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. కళాశాల ఎండీ జయవెలుమార్ బోస్, డైరెక్టర్లు జానకి పురుషోత్తమన్, కన్యక పరమేశ్వరి బోస్, ఎత్తిరాజ్, గోవిందరాజ్, కృష్ణన్, మంజులా శివష్ణుగం, ప్రిన్సిపల్ పాల్‌వజ్రన్, ప్రొఫెసర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలస్యంగా నడిచిన పలు రైళ్లు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై నుంచి కన్యాకుమారికి సోమవారం తెల్లవారు జామున పల్లవన్ ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరింది. రైలు ఉదయం 6.30 గంటల సమయంలో దిండివనం సమీప పేరణి ప్రాంతంలో వెళుతుండగా ఒక్కసారిగా వింత శబ్దం రావడాన్ని గుర్తించిన లోకోపైలట్ వెంటనే రైలును ఆపేసి విషయాన్ని దిండివనం రైల్వే అధికారులకు తెలియజేశారు. వెంటనే అధికారులు అక్కడకు వచ్చి ట్రాక్‌ను పరిశీలించారు. పట్టాలపై ఎలాంటి పగుళ్లు, పగుళ్లు కనిపించలేదు. దీంతో రైలును మెల్లగా నడపాలని లోకోపైలట్‌కు సూచించారు. అక్కడి నుంచి రైలు గంట ఆలస్యంగా మెల్లగా బయలుదేరింది. దీని ప్రభావంతో చెన్నై నుంచి కన్యాకుమారికి బయలుదేరిన కన్నియాకుమరి ఎక్స్‌ప్రెస్ రైలును దిండివనం సమీపం ఒలక్కూర్ ప్రాంతంలో నిలిపేశారు. దీంతో రైలు 45 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరింది. అలాగే ముత్తునగర్ ఎక్స్‌ప్రెస్, రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా 45 నిమిషాలు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

శాస్త్రలో రాష్ట్రస్థాయి హెచ్‌ఆర్ సమావేశం

ప్రసంగిస్తున్న వి.బద్రీనాథ్

వడపళని, న్యూస్‌టుడే: 'శాస్త్ర' స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లోని 'ఇన్ హెచ్‌ఆర్‌డీఎస్‌'లో 'హెచ్‌ఆర్ 5.0 థీమ్'తో రాష్ట్రస్థాయి హెచ్‌ఆర్ సమావేశం జరిగింది. హెచ్‌ఆర్ నిర్వహణలో ఆధునాతన సాంకేతికత, వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడంపై చర్చలు జరిగాయి. ఉగ్యాదాబాద్ మురుగప్ప గ్రూప్ సీహెచ్‌ఆర్‌ఓ, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్(హెచ్‌ఆర్) జోసెఫ్ ప్రేమ్‌రాజ్ సమావేశాన్ని ప్రారంభించారు. డిజిటల్ శూన్యాన్ని తగ్గించడంపై ఆయన మాట్లాడారు. 'హ్యూమన్ సెంట్రిక్ వర్క్‌ఫోర్స్ ట్రాన్స్‌ఫార్మేషన్‌'పై సీఆర్ ఈపీ, ఎస్‌ఏఆర్‌డీఎస్ తంజావూరు విభాగ అధ్యక్షుడు డాక్టర్ వి.బద్రీనాథ్ ప్రసంగించారు.

నెహ్రూ నగర్ శ్మశానవాటిక తాత్కాలిక మూసివేత

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నైలోని తిరు.వి.క నగర్ జోన్ 66వ డివిజన్‌లోని నెహ్రూ నగర్ శ్మశానవాటికను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మంగళవారం నుంచి 25వ తేదీ వరకు 15 రోజులపాటు నిర్వహణ పనులు జరగనున్న దృష్ట్యా మూసివేసినట్లు కార్పొరేషన్ యంత్రాంగం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రజలు 67వ డివిజన్‌లోని తాంగల్, 64వ డివిజన్‌లోని జీకేఎం శ్మశానవాటికలను వినియోగించుకోవాలని వెల్లడించింది.

మెట్రో రైళ్లలో సైకిళ్లకు అనుమతి లేదు

వడపళని, న్యూస్‌టుడే: మెట్రో రైల్లో చివరి క్షణంలో (లాస్ట్‌మైల్ కనెక్టివిటీ) రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం 'ఎకో ఫ్రెండ్లీ' పద్ధతిలో సీఎంఆర్‌ఎల్ ఉచితంగా సైకిళ్లను అందిస్తోంది. అయితే ఆ సైకిళ్లను మెట్రో రైళ్లలో తీసుకెళ్లడానికి అనుమతి లేదని, మెట్రో మొదటి దశ మార్గంలో నాలుగు బోగీలతో కూడిన రైళ్లు ప్రయాణికులతో నిండి పోతున్నాయని, రోజురోజుకీ ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందని సీఎంఆర్‌ఎల్ పేర్కొంది. ప్రయాణికులు ఎక్కడానికుపయోగించిన స్టేషన్, దిగిన తర్వాత స్టేషన్లలో తీసుకోవాలని సూచించింది. ఇటీవల ముంబయిలోని మెట్రో రైల్లో ఓ మహిళ సైకిలు తీసుకెళ్తున్న వీడియో వైరల్‌గా మారిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసింది. 2015లో చిన్న మడిచి తీసుకెళ్లగలిగే సైకిళ్లను అనుమతించినా, తర్వాత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో నిలిపివేసినట్లు గుర్తుచేసింది.

చిరుత సంచారంతో భయాందోళన

కొండపై ఉన్న చిరుత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని దట్టమైన అడవి నుంచి ఆహారం కోసం బయటకు వస్తున్న వన్యప్రాణులు జనావాసాలు, పంట పొలాల్లోకి ప్రవేశించి నష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అడవి నుంచి బయటకు వచ్చిన ఓ చిరుత పులి మారియపాళయం గ్రామంలోకి చొరబడి ఓ ఇంటి బయట కట్టేసి ఉన్న మేకను చంపింది. సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకొని చిరుత కదలికలపై నిఘా ఉంచారు. సమీపంలోని ఓ కొండపైన విశ్రాంతి తీసుకుంటున్నట్లు గుర్తించారు.

ఘనంగా ధన్వంతరి హోమం

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై పెరంబూరులో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చినజీయర్ స్వామివారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సాప్తాహ్నిక పంచకుండాత్మక సమతా ఇష్టి మహాయజ్ఞం ఐదోరోజు సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. శ్రీ పరమేష్టిలో భాగంగా సర్వవ్యాధి నివారణను కాంక్షిస్తూ ప్రత్యేకంగా ధన్వంతరి హోమం నిర్వహించారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ అధినేత డా.ప్రతాప్ సి.రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చినజీయర్ స్వామి వద్ద ఆశీస్సులందుకుంటున్న ప్రతాప్ సి.రెడ్డి దంపతులు

మాజీ మంత్రి టెండర్ అవినీతి కేసు వ్యవహారం

అనిశా వివరణ ఇవ్వాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి టెండర్ అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఐఏఎస్ అధికారులను దర్యాప్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరేందుకు 19 నెలలు ఎందుకు తీసుకున్నారో వివరణ ఇవ్వాలని అవినీతి నిరోధక శాఖ(అనిశా)ను మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. టెండర్ అవినీతి కేసు న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ ఎదుట సోమవారం మళ్లీ విచారణకు వచ్చింది. అనిశా తరపున కేంద్ర ప్రభుత్వం కోరిక మేరకు కేసుకు సంబంధించిన 12 వేల పేజీలను ఆంగ్లంలోకి అనువదించి నవంబరు 7న పంపినట్లు, ఆమోదం కోసం వేచి ఉన్నట్లు తెలిపారు. జోక్యం చేసుకున్న న్యాయమూర్తి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి వేలుమణి, నలుగురు అధికారులపై కేసు దాఖలు చేసేందుకు 2024 ఫిబ్రవరిలో అనుమతి పొందిన నేపథ్యంలో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు వ్యతిరేకంగా దర్యాప్తు చేసేందుకు 19 నెలలు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. ఎన్నికలు దగ్గరపడ్డాయని, అవినీతి లేని ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మంత్రులు, అధికారులపై అవినీతి కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని, లేదంటే ప్రజలు నమ్మకాన్ని కోల్పోతారని తెలిపారు. విచారణ నవంబరు 24కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

అన్నాడీఎంకేలో చేరిన ఎండీఎంకే ప్రముఖుడు

ఈపీఎస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శివనాథన్

సైదాపేట, న్యూస్‌టుడే: ఎండీఎంకే రాష్ట్ర విద్యార్థి విభాగ ఉప కార్యదర్శి శివనాథన్ అన్నాడీఎంకేలో చేరారు. ఆదివారం సేలంలోని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి నివాసంలో ఆయన్ను కలిసి అన్నాడీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఈరోడ్ సబర్బన్ తూర్పు జిల్లా కార్యదర్శి కేసీ కరుప్పణన్, పెరుందురై తూర్పు యూనియన్ కార్యదర్శి అరుళ్‌జ్యోతి ఉన్నారు.

వృద్ధ దంపతులకు సన్మానం

దంపతులకు కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే చంద్రన్

తిరుత్తణి, న్యూస్‌టుడే: హిందూ దేవాదాయశాఖ తరపున తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 70 ఏళ్లు నిండిన పది వృద్ధ జంటలకు సన్మాన కార్యక్రమం సోమవారం ఉదయం ఆలయంలోని కావడి మండపంలో జరిగింది. ఆలయ సంయుక్త కమిషనర్ రమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చంద్రన్ ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధ దంపతులకు ప్రత్యేక కానుకలు అందజేసి సన్మానించారు.

ఈ-స్పోర్ట్స్ విజేతలకు బహుమతులు

విజేతకు కప్పు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై ఈ-స్పోర్ట్స్ గ్లోబ్ ఛాంపియన్ షిప్- 2025 పోటీల మొదటి విడత కౌంటర్ స్ట్రైక్-2 పోటీల్లో విజయం సాధించిన జట్లకు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆదివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పరందామన్, యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి మేఘనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు సంస్థల నుంచి విద్యుత్తు కొనుగోలుకు చర్యలు

✦ 1,580 మెగావాట్లు లక్ష్యంగా 'టీఎన్‌పీడీసీఎల్' అడుగులు

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యుత్తు డిమాండుకు అనుగుణంగా తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్) 11 ప్రైవేటు విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి 1,580 మెగావాట్లు కొనుగోలు చేయనుంది. 'మీడియం - టర్మ్ పవర్ పర్చేస్' కింద కొనుగోలు చేయనున్న యూనిట్‌కు రూ.5.5 నుంచి రూ.6.15 వరకు ఖర్చు కాగలదు. విద్యుత్తు పంపిణీ 2026 ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభమై 2031 జనవరి 31వ తేదీతో ముగుస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆక్షన్ పోర్టలైన 'డీఈఈపీ' నుంచి ధరలు గుర్తించారు. కొనుగోలు చేయనున్న 11 సంస్థల్లో నాలుగు రాష్ట్రంలో, మిగిలినవి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశాలో ఉన్నాయి. ఆంధ్రాలోని వేదాంత గ్రూపు సంస్థలు టీఎస్‌పీడీసీఎల్‌కు 500 మెగావాట్లు, వేదాంత మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్ 300, ఛత్తీస్‌ఘడ్‌లోని వీఎల్‌సీటీపీపీ నుంచి 200 మెగావాట్లకు కాంట్రాక్టు అందినట్టు టీఎస్‌పీడీసీఎల్ పేర్కొంది. తూత్తుకుడిలోని ఒరిస్సా అల్లాయ్ స్టీల్ నుంచి 150, ఓపీజీ పవర్ జనరేషన్ 160, గుమ్మిడిపూండిలోని సూర్యదేవ్ అల్లాయ్స్ నుంచి 50 మెగావాట్లు కొనుగోలు చేయనుంది. పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్, జిందాల్ పవర్ లిమిటెడ్ సంస్థలు కూడా వరుసలో ఉన్నాయని, ఒప్పందాలు కూడా అయినట్టు విద్యుత్తు బోర్డు ఛైర్మన్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. నాగపట్టణం కేంద్రంగా నడుస్తున్న పీటీసీ ఇండియా లిమిటెడ్.. ఇతర సంస్థల నుంచి విద్యుత్తు సేకరించి టీఎన్‌పీడీసీఎల్‌కు సరఫరా చేస్తుందని ఆయన తెలిపారు.

సీఎంఆర్‌ఎల్‌కు కేంద్ర పురస్కారం

కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, తోఖాన్ సాహు నుంచి పురస్కారాలు అందుకుంటున్న రాష్ట్ర మంత్రి ఎస్‌ఎస్ శివశంకర్, సీఎంఆర్‌ఎల్ ఎండీ ఎంఏ సిద్ధిక్

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్(సీఎంఆర్‌ఎల్) 'మెట్రో రైల్ విత్ ది బెస్ట్ మల్టీమోడల్ ఇంటిగ్రేషన్', 'కమెండేషన్ అవార్డ్ ఇన్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్' కేటగిరీల కింద ప్రయాణికులకు ఉత్తమ సేవలందించినందుకుగాను 'అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్' పురస్కారం లభించింది. హరియాణా రాష్ట్రం గురుగ్రామ్‌లోని హోటల్ హయత్ రెజెన్సీలో ఆదివారం ప్రదానోత్సవం జరిగింది. కేంద్ర విద్యుత్తు, గృహ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర సహాయక మంత్రి తోఖాన్ సాహూ చేతుల మీదుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఎస్‌ఎస్.శివశంకర్, రాష్ట్ర స్పెషల్ ఇన్షియేటివ్ విభాగ అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.గోపాల్, సీఎంఆర్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఏ సిద్ధిక్ పురస్కారం అందుకున్నారు.

చెన్నై ఎంటీసీకి..

ఆర్కేనగర్: చెన్నైని ఉత్తమ ప్రజా రవాణా వ్యవస్థ కలిగిన నగరంగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంటీసీ)కి పురస్కారం అందజేసింది. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేతుల మీదుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శివశంకర్ పురస్కారం అందజేశారు.

బెయిల్ నిబంధనలు పాటించకపోతే దేవనాథన్‌ను అరెస్టు చేయొచ్చు: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: కోర్టు బెయిల్ నిబంధనల పాటించకపోతే దేవనాథన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేయొచ్చని మద్రాసు హైకోర్టు తెలిపింది. చెన్నై మైలాపూర్‌లోని ది మైలాపూర్ హిందూ పర్మినెంట్ ఫండ్ సంస్థ పెట్టుబడిదారుల వద్ద పలు కోట్లు మోసం చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ దేవనాథ్ తదితరులు అరెస్టయ్యారు. ఈ కేసులో అక్టోబరు 30 వరకు దేవనాథన్‌కు మధ్యంతర బెయిల్ ఇస్తూ మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. రూ.100 కోట్లు డిపాజిట్ చేయాలన్న పలు నిబంధనలు విధించింది. న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ ఎదుట కిందటి సారి విచారణకు వచ్చినప్పుడు దేవనాథన్ యాదవ్ లొంగిపోయేందుకు మరో వారం గడువిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సోమవారం ఈ కేసు మళ్లీ విచారణకు వచ్చింది. పెట్టుబడిదారుల సంఘం తరపున.. దేవనాథన్ యాదవ్ న్యాయస్థానం చెప్పినట్లు రూ.100 కోట్లు చెల్లించలేదని, పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోలేదని తెలిపారు. బెయిల్ నిబంధనల ప్రకారం పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవాలలని లేదంటే పోలీసులు అరెస్టు చేయొచ్చని న్యాయమూర్తి తెలిపారు.

'ఎం-యూటీఎస్' ద్వారా టిక్కెట్లు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

వడపళని, న్యూస్‌టుడే: కేంద్రం ప్రవేశపెట్టిన 'సహాయక్' పథకంలో భాగంగా 'మొబైల్ అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టమ్(ఎం-యూటీఎస్)' విధానాన్ని దక్షిణ రైల్వే చెన్నై డివిజన్‌లోని చెన్నై సెంట్రల్ స్టేషన్‌లో ఇటీవల ప్రారంభించిన సంగతి తెలిసిందే. శిక్షణ పొందిన ఉద్యోగులు ప్రయాణికులకు ఎం-యూటీఎస్ యాప్ ద్వారా టిక్కెట్లు అందిస్తున్నారు. ఈ విధానం 24 గంటలు అందుబాటులో ఉంది. ఈ టిక్కెట్లు అందించేందుకు ఔత్సాహికులు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని దక్షిణ రైల్వే సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పదో తరగతి ఉత్తీర్ణులై 18ఏళ్లకు పైబడినవారు అర్హులు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుంది. https:///sr.indianrailways.gov.in/sr/notice/1762348518026_Press%20notification%20–%20051125.pdf లింకు ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడు చేసుకోవాలి. ఇతర వివరాలకు పార్క్‌టౌన్ చెన్నై డివిజన్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరు లేదా చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్(ప్యాసింజర్ మార్కెటింగ్) ఎం.సతీష్ కుమార్‌ను +91-8072112500 నెంబరుపై సంప్రదించాలి.

సంక్షేమ సాయం అందజేస్తున్న ముఖ్యమంత్రి

అర్హులందరికీ మగళిర్ ఉరిమై తొగై

✦ సీఎం స్టాలిన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అర్హులందరికీ మగళిర్ ఉరిమై తొగై అందుతుందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. పుదుకోట్టై జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి స్టాలిన్ సోమవారం రూ.767కోట్ల విలువైన కొత్త పథకాలకు శంకుస్థాపన చేసి, పూర్తైన పనులను వీసీ ద్వారా ప్రారంభించారు. అనంతరం 43,993 మంది లబ్ధిదారులకు సంక్షేమ సహాయాలు అందించారు. ఆయన మాట్లాడుతూ.. మగళిర్ ఉరిమై తొగై ఎన్నికల హామీల్లో ప్రకటించిన మాత్రాన ఇవ్వలేరని చాలామంది చెప్పారని, తాము పాలనలోకి వచ్చాక ఆర్థికసంక్షోభంలోనూ అందించడం ప్రారంభించామని గుర్తు చేశారు. ఇప్పటివరకు 27 నెలల్లో 1.14 కోట్ల మంది మహిళలకు ప్రతినెల రూ.వెయ్యి చొప్పున ఇచ్చామన్నారు. ప్రస్తుతం తమిళనాడుకు చెందిన ప్రతి ఓటరు జాగ్రత్తగా ఉండాలన్నారు. జాబితాలో పేరు ఉందో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. పోలింగ్‌బూత్‌లలో నకిలీ ఓటర్లు ఉన్నారో లేదో కూడా పర్యవేక్షించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రతిపక్షనేత ఏదో ఒకటి అంటూనే ఉంటారని, వాటి గురించి తాము చింతించడం లేదన్నారు. ఎస్ఐఆర్ వ్యవహారంలో కోర్టుని ఆశ్రయించామని, మంగళవారం ఆందోళన చేయబోతున్నామని చెప్పారు.

ఉలమాక్కల్‌లకు ఇళ్ల పట్టాలు అందజేయాలి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లాకు చెందిన 150మంది ఉలమాక్కల్‌లకు ప్రభుత్వం ఉచిత ఇళ్ల పట్టాలు అందజేసి, గృహాలను కేటాయించాలని ముస్లిం మక్కల్ కళగం వ్యవస్థాకుడు ఎస్ ఎస్ జైనుద్దీన్ సోమవారం సీఎం సెల్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. మైనారిటీల సంక్షేమ బోర్డు తరపున అందజేసిన గుర్తింపు కార్డులు కలిగిన ఉలమాక్కల్‌లకు ప్రభుత్వం తరపున ఉచిత ఇళ్ల పట్టాలు, గృహాలను జిల్లాలోనే అందజేయాలని కోరారు.

అందుబాటులోకి వృద్ధుల పునరావాస కేంద్రం

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా రాణిపేట పట్టణంలోని భారతీనగర్‌లో చెయ్యారు గాడ్ ట్రస్టు తరపున ఏర్పాటైన సీనియర్ సిటిజన్ల డే కేర్ సెంటర్‌ను సోమవారం చెన్నై నుంచి వీసీ ద్వారా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. రాణిపేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీ పాల్గొని వృద్ధులతో కలిసి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

నెల్లై మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ రామకృష్ణన్ అధ్యక్షతన కమిషనర్ డా.మోనికా రాణా, డిప్యూటీ మేయర్ రాజు సమక్షంలో కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని రహదారుల వెంబడి ఉన్న చెట్లకు కేబుళ్లు కట్టినవారిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

అరక్కోణం: రాణిపేట జిల్లా నెమిలి పంచాయతీ యూనియన్ కార్యాలయంలో ఎల్‌కాట్ తరపున ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని సోమవారం మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చెన్నై నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. నెమిలిలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు వడివేలు జ్యోతి వెలిగించి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

అపహరణకు గురైన బాలుడు సురక్షితం

కిడ్నాప్‌నకు గురైన బాలుడు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వెంకటేష్, కీర్తన దంపతులకు ఐదేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె వందన ఉన్నారు. వీరు ఈరోడ్ జిల్లా చిత్తోడు జాతీయ రహదారిలో వంతెన కింద నివసిస్తున్నారు. గత నెల 15వ తేదీ నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బాలుడిని ఎత్తుకెళ్లారు. వెంకటేష్ ఫిర్యాదు మేరకు చిత్తోడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో సుమారు 25 రోజుల తర్వాత సోమవారం నామక్కల్‌లో బాలుడి ఆచూకీ గుర్తించి రక్షించారు. కిడ్నాప్ చేసిన రమేష్‌ని అరెస్టు చేశారు.

EENADU Classifieds
REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
22 సెంట్లు వ్యవసాయ భూమి 92 మొక్కలతో 8 లక్షల 50 వేలు మాత్రమే. 5 సం. నుండి సుమారు 40 సం. వరకు ఆదాయం. ✆ 89781 62222.

కంచి పట్టు చీర కొనాలంటే కష్టమే!

✦ భారీగా పెరిగిన ధరలు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం పట్టు చీరల ధరలు భారీగా పెరగడంతో కొనుగోలుదారులు నిరాశ చెందుతున్నారు. వివాహాది శుభకార్యాలకు కాంచీపురం ఒరిజినల్ పట్టు చీరలు, పట్టు వస్త్రాలు కొనడానికే జనాలు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తారు. ముఖ్యంగా వధువు ధరించే పట్టుచీర ప్రత్యేకం. మేలిమి బంగారం, వెండి లేస్(బార్డర్)తో మెరిసిపోతుంది. ఈ క్రమంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరగడంతో పట్టు చీరల ధరలు కూడా భారీగా పెరిగాయి. చీరల తయారీకి అవసరమైన జరిగెకు డిజైన్ల పరిమాణాన్ని బట్టి బంగారం పూతతో కూడిన వెండి లేసులను ఉపయోగిస్తారు. ఆ మేరకు ఒక చీరలో 0.5శాతం బంగారం, 40 శాతం వెండి, 35.5 శాతం రాగి, 25శాతం పట్టు పోగులు ఉంటాయి. గతంలో ఒక ఇంచు బార్డర్‌తో ఉత్పత్తి చేసిన పట్టుచీరను వ్యాపారులు రూ.10వేల నుంచి రకాలకు తగ్గట్టు రూ.12వేలకు విక్రయించేవారు. ప్రస్తుతం వాటి ధర రూ.20 వేలకు పెరిగింది. అదేవిధంగా భారీ డిజైన్లతో తయారు చేసిన పట్టుచీరలు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షలు పలుకుతున్నాయి. ధరల పెరుగుదలతో చీరల విక్రయాలు తగ్గినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా బంగారు, వెండి ధరలు పెరిగితే ప్రభావం పట్టు పరిశ్రమపై పడుతోందని, దీని వలన అనేక మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

బస్సు డ్రైవర్, కండక్టర్‌కు వ్యతిరేకంగా ధర్నా

టీనగర్, న్యూస్‌టుడే: మతపరమైన చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న బస్సు డ్రైవర్, కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఓ కుటుంబం ధర్నా చేసింది. ఆదివారం నాల్గుమావడి నుంచి తిరునెల్వేలి మీదుగా నాగర్‌కోయిల్‌కు నడుస్తున్న ప్రభుత్వ బస్సులో ఓ పూజారి తన కుటుంబంతో కలిసి ప్రయాణించారు. వల్లూరుకు టిక్కెట్ ఇవ్వమని అడుగగా బస్సు ఆ ఊర్లోకి వెళ్లదని కండక్టర్ చెప్పాడు. బస్సు నిత్యం వల్లూరు వెళుతుంది కదా అని పూజారి కుటుంబీకులు ప్రశ్నించారు. ఈ బస్సు క్రైస్తవ సమావేశానికి వెళ్లి వస్తోందని, అందుకే వెళ్లదని కండక్టర్ చెప్పారు. వారిని దూషించేలా కండక్టర్ ఇతర ప్రయాణికులతో కలిసి వల్లూరుకు అయిష్టంగానే టిక్కెట్లు ఇచ్చాడు. బస్సులో ఇతర ప్రయాణికులు ఆ కుటుంబాన్ని కొట్టడానికి ప్రయత్నించారు. బస్సు వల్లూరులోకి రాగానే పూజారి కుటుంబం వాహనం ఎదుట ధర్నాకు దిగింది. సుమారు గంటలకు పైగా బైఠాయించారు. పోలీసులు వచ్చి సర్ది చెప్పిన తర్వాతే బస్సు బయలుదేరింది.

(c) eenadu

నటుడు అభినయ్ కన్నుమూత

అభినయ్ (పాతచిత్రం)

చెన్నై, న్యూస్‌టుడే: తమిళ సినీనటుడు అభినయ్(44) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో 2002లో విడుదలైన 'తుళ్లువదో ఇళమై' చిత్రం ద్వారా నటుడిగా వెండితెరకు పరిచయమైన ఆయన ఆ సినిమాలో ధనుష్‌కు మిత్రుడి పాత్రలో నటించారు. ఆయన అందం ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో 'సింగార చెన్నై', 'జంక్షన్' వంటి చిత్రాల్లో కథానాయకుడిగా నటించే అవకాశం వచ్చింది. అవి ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో మళ్లీ క్యారెక్టరు ఆర్టిస్టుగానే కొనసాగి 'ఎన్నెన్నుం పున్నగై', 'ఆరు ముగం', 'పల్లవనుక్కు పుల్లుం ఆయుధం' వంటి చిత్రాల్లో నటించారు. డబ్బింగ్ కళాకారుడిగా, టీవీ వాణిజ్య ప్రకటనల్లోనూ నటించారు. విజయ్ 'తుపాకీ', సూర్య 'అంజాన్' చిత్రాల్లో విద్యుత్ జమ్వాల్ పాత్రకు డబ్బింగ్ చెప్పారు. తర్వాత సినీ అవకాశాలు తగ్గిపోవడంతో ఆ రంగానికి నెమ్మదిగా దూరమయ్యారు. రెండేళ్ల కిందట కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన తన వైద్య చికిత్సల కోసం రూ.28లక్షలు అవసరమంటూ, మరో ఏడాదిన్నరే బతుకుతానంటూ కన్నీటిపర్యంతమవుతూ గత ఏడాది ఓ వీడియో విడుదల చేశారు. అందులో బాగా బక్కచిక్కిన శరీరంతో కనిపించడం పలువురిని ఆవేదనకు గురిచేసింది. నటులు కేపీవై బాలా, ధనుష్ తదితరులు ఆయన వైద్య చికిత్సలకు తమవంతు ఆర్థికసాయం అందించారు. కేపీవై బాలా నటించిన 'గాంధీ కణ్ణాడి' చిత్రం వేడుకకు అభినయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంట్లో ఉండి చికిత్సలు పొందుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి చిత్రరంగానికి చెందిన పలువురు సామాజిక మాధ్యమాల వేదికగా సంతాపం ప్రకటించారు. నటుడు ఆర్కే సురేశ్ నేరుగా వచ్చి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఓ నటుడు శవయాత్ర అనాథగా వెల్లకూడదనే ఉద్దేశంతో ఓ కుటుంబ సభ్యుడిగా వచ్చానని తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరూ వెంటలేకపోవడంతో అభినయ్ అంత్యక్రియలను నడిగర్ సంఘం, కేపీవై బాలా కలిసి వడపళనిలోని విద్యుత్తు దహనవాటికలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఆర్కే సురేశ్

కార్యక్రమంలో చిత్రబృందం

మాస్క్‌లో నెల్సన్ ఉన్నా కనిపించరు: విక్రణన్

చెన్నై: విక్రణన్ దర్శకత్వంలో కవిన్, ఆండ్రియా ప్రధానపాత్రల్లో నటించిన 'మాస్క్' ఈ నెల 21న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రం ముందస్తు విడుదల కార్యక్రమాన్ని చెన్నై నగరంలో నిర్వహించారు. కార్యక్రమంలో నటి రుహానీ శర్మ మాట్లాడుతూ... తాను విజయ్ సేతుపతికి వీరాభిమానినన్నారు. పవన్ మాట్లాడుతూ... చిత్రంలో తనది రాజకీయ నాయకుడి పాత్ర కావడంతో ఏసీలో మాత్రమే నటించానని, క్లైమాక్స్‌ను మర్చిపోలేనని తెలిపారు. దర్శకుడు సుబ్రమణియం శివ మాట్లాడుతూ... ఆండ్రియా నటి, గాయని, నిర్మాతగా నిరూపించుకున్నారని, దర్శకత్వం కూడా చేస్తే భానుమతి రికార్డును సమం చేస్తారని పేర్కొన్నారు. రెడిన్ కింగ్స్లే మాట్లాడుతూ... పవన్ మంచి డ్యాన్సరని, ఆయన్ను సినిమాల్లో విలన్‌గా మార్చారని తెలిపారు. ఆయన డ్యాన్స్‌ను ఈ చిత్రంలో చూడవచ్చన్నారు. దర్శకుడు నెల్సన్ మాట్లాడుతూ... ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. దర్శకుడు విక్రణన్ మాట్లాడుతూ... ఈ చిత్రంలో నెల్సన్ ఉన్నారని, అయితే ఎవరికీ కనిపించరని తెలిపారు. చిత్రంలో కవిన్ రెండు విభిన్న పార్శ్వాలను కలిగిన క్యారెక్టరులో నటించారన్నారు. నటుడు విజయ్ సేతుపతి మాట్లాడుతూ... చిత్రాన్ని 'విడుతలై' చిత్రీకరణ సమయంలో ప్రారంభించినట్లు చెప్పారన్నారు. నటుడు కవిన్ మాట్లాడుతూ... విజయ్ సేతుపతి నటించిన 'పిజ్జా' చిత్రం ద్వారా తాను వెండితెరకు పరిచయమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వెట్రిమారన్, నటి ఆండ్రియా, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్, పంపిణీదారుడు అనీశ్, నిర్మాత థాణు తదితరులు పాల్గొన్నారు.

నేను హీరోనంటే నమ్మలేకపోతున్నా

టీటీఎఫ్ వాసన్

చెన్నై: టీటీఎఫ్ వాసన్ ప్రధానపాత్రలో నటించిన 'ఐపీఎల్(ఇండియన్ పీనల్ లా)' ఈ నెల 21న విడుదల కానున్న సందర్భంగా చెన్నైలోని కమల థియేటర్లో సోమవారం ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా దర్శకులు కె.భాగ్యరాజ్, ఆర్కే సెల్వమణి, పేరరసు, ఆర్జీ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీటీఎఫ్ వాసన్ మాట్లాడుతూ... చిన్నతనం నుంచి తనకు డ్యాన్స్ అంటే ఇష్టమని, అందువల్ల మనసులోనే స్టెప్పులు వేసుకునేవాడినని పేర్కొన్నారు. ఈ సినిమాలో తనతో డ్యాన్స్ చేయించారని తెలిపారు. నటి అబిరామి మాట్లాడుతూ... చిత్రంలోని ఓ బైక్ స్టంట్ సీన్‌లో టీటీఎఫ్ వాసన్ అద్భుతంగా నటించారన్నారు. ఆయన సంకోచ స్వభావం కలిగిన వ్యక్తి అని తెలిపారు. దర్శకుడు కె.భాగ్యరాజ్ మాట్లాడుతూ... తొలి చిత్రమనే ఆందోళన లేకుండా టీటీఎఫ్ వాసన్ చక్కగా నటించారని ప్రశంసించారు. చిత్రాన్ని యదార్థ ఘటన ఆధారంగా తెరకెక్కించినట్లు చెప్పడంతో చిత్రాన్ని చూడాలని ఆసక్తితో ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో కిషోర్, సింగంపులి, అబిరామి, ఆడుకళం నరేన్, జాన్ విజయ్, బోస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

పూజ కార్యక్రమంలో గునీత్ మోంగా కపూర్, కార్తిక్ సుబ్బురాజ్

కార్తిక్ సుబ్బురాజ్ కొత్త చిత్రానికి పూజ

చెన్నై: ఆస్కార్ పురస్కారం పొందిన నిర్మాణ సంస్థ సిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్ తొలిసారిగా ప్రముఖ దర్శకుడు కార్తిక్ సుబ్బురాజ్‌తో కలిసి ఓ చిత్రాన్ని నిర్మించనుంది. చిత్రీకరణ మదురైలో సోమవారం నిరాడంబరంగా పూజ కార్యక్రమం జరిగింది. సినిమా గురించి నిర్మాణ సంస్థ యజమాని గునీత్ మోంగా కపూర్ మాట్లాడుతూ... కార్తిక్ సుబ్బురాజ్ కథలు కొత్తదనంతో ప్రపంచస్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయన్నారు. కార్తిక్ సుబ్బురాజ్ మాట్లాడుతూ... సిఖ్యా సంస్థ నుంచి వచ్చిన సినిమాలను తాను ఆస్వాదించానని తెలిపారు. తాను తెరకెక్కించాలని భావించే కథకు ఆ చిత్రాలు దగ్గరగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాసిన కథ తన మనసుకు హత్తుకున్న కథ అని, దానికి తగిన నిర్మాతలు లభించారని తెలిపారు. మరో నిర్మాత అచిన్ జైన్ మాట్లాడుతూ.. . కార్తిక్ సుబ్బురాజ్ చిత్రాల్లో అనూహ్య మలుపులు, అదే సమయంలో లోతైన భావోద్వేగాలు ఉంటాయన్నారు. ప్రేక్షకుల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆయన కథ ఉంటుందని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో తల్లి, కుమారుడి మృతి

హోసూరు, విల్లివాక్కం: తమిళనాడులోని హోసూరులో స్థానిక ఎం.ఎం.నగరుకు చెందిన తల్లీకుమారుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుడు శక్తికుమార్(45) హోసూరులో ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు. అతనికి భార్య రిచార్డు లీమ(40), కుమారుడు, కుమార్తె ఉన్నారు. శక్తికుమార్ మానసిక సమస్యలతో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. దంపతుల మధ్య తరచు గొడవలు జరిగేవి. ఆదివారం కూడా వీరు కుటుంబ విషయమై గొడవ పడినట్లు సమాచారం. ఆదివారం భర్త ఇంట్లో లేని సమయంలో లీమ తొలుత తన తొమ్మిది సంవత్సరాల కుమారుణ్ని హత్య చేసింది. కుమారుడు మృతి చెందినట్లు రూఢీ చేసుకొన్న తర్వాత ఆమె తన ఇంట్లోని గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

31 కిలోల గంజాయి, వాహనం స్వాధీనం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: డ్యాష్ బోర్డు.. గేర్ బాక్స్.. వెనుక టైర్ స్టెప్నీలో గంజాయి దాచి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు సోమవారం డీపీవోలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. పనపాకం సమీపంలోని తువ్వ చేనుపల్లి గ్రామం వద్ద ఆదివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. తమిళనాడు రాష్ట్రం శివగంగై జిల్లా కలనివాసల్ గ్రామానికి చెందిన పొన్నుస్వామి సెల్వరాజ్ ఒంటరిగా కారులో వచ్చాడు. కారు దిగువ భాగంలో పరిశీలించే పరిస్థితి లేనందున గంజాయిని పసిగట్టే సిరి డాగ్‌ను పిలిపించారు. కారులోని మూడు ప్రదేశాల్లో 27 ప్యాకెట్లలో ఉన్న 32 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

'బిగ్‌బాస్' షోని నిషేధించాలి: వేల్‌మురుగన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ప్రముఖ టీవీ ఛానెల్‌లో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ షో దేశ సంస్కృతిని హేళన చేసే విధంగా ఉందని, కార్యక్రమాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ తమిళగ వాళ్వురిమై కట్చి మహిళా కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీప కుత్తంబాక్కంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఆందోళనకు రాష్ట్ర అధ్యక్షుడు వేల్‌మురుగన్ అధ్యక్షత వహించారు.

2026 ఎన్నికల్లో డీఎంకే కూటమి భారీ విజయాన్ని అందుకోవాలి

✦ ఉదయనిధి స్టాలిన్

ప్రసంగిస్తున్న ఉదయనిధి

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి భారీ విజయం అందుకోవాలని, ఇందుకోసం మరో ఐదు నెలలు కష్టపడాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ యువజన విభాగం కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పిలుపునిచ్చారు. నుంగంబాక్కంలోని వళ్లువర్‌కోట్టంలో నిర్వహించిన 'డీఎంకే 75 అరివు తిరువిళా' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడారు. డీఎంకే విధానపరమైన పార్టీ కావడంతో దెబ్బతీసేందుకు నిరంకుశ శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నేటితరం డీఎంకే చరిత్ర తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రగతిశీల పుస్తక వేడుకను 16వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోకి నేరుగా అడుగుపెట్టలేక అన్నాడీఎంకే ముసుగులో భాజపా ప్రవేశిస్తోందని ఆరోపించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో డీఎంకే గెలుపును అడ్డుకోవడానికి 'సర్'ను భాజపా తీసుకొచ్చిందని, ఆ కుట్రను తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.

ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

ప్రత్యేక సంచికతో ఆర్.ఎస్.మునిరత్నం తదితరులు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ఆర్ఎంకే ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ ఆర్.ఎస్.మునిరత్నం సూచించారు. కళాశాల పూర్వ విద్యార్థుల 20వ అలూమ్నీ మీట్ చెన్నై వానగరంలో సోమవారం నిర్వహించారు. ఆర్.ఎస్.మునిరత్నం అధ్యక్షత వహించారు. ఉప ఛైర్మన్ కిషోర్, కార్యదర్శి ఎలమంచి ప్రదీప్, సలహాదారులు పళనిసామి, పిచ్చాండి, మనోహరన్, ప్రిన్సిపల్ సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా కళాశాల ప్రత్యేక సంచికను ఆర్.ఎస్.మునిరత్నం ఆవిష్కరించారు.

కొడిముడియార్ జలాశయం నీటి విడుదల

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా నాంగునేరి సమీపంలోని కొడుముడియార్ జలాశయం నుంచి సంబా సీజన్ సాగుకు శాసనసభ స్పీకర్ అప్పావు సోమవారం నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ సుకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అప్పావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రిజర్వాయర్ నుంచి నాంగునేరి రాధాపురం సర్కిల్‌లోని వల్లియూరాన్‌కాల్, పడలైయార్‌కాల్, ఆత్తుకాల్ కాలువల ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

ఉగ్రవాదులు బంధించిన ముగ్గురిని రక్షించాలి

✦ కలెక్టరేట్‌లో కుటుంబీకుల వినతి

ఇసక్కిరాజా, సురేశ్

ప్యారిస్, ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తమిళనాడుకు చెందిన ముగ్గురు వ్యక్తులను ఆఫ్రికా దేశంలో ఉగ్రవాదులు బంధించారని, వారిని విడిపించాలని కుటుంబీకులు విన్నవిస్తున్నారు. తూత్తుకుడి జిల్లా ఒట్టపిడారానికి చెందిన పుదియవన్, పొన్నుదురై, పేచ్చిముత్తులు గత మార్చిలో టవర్ ఏర్పాటు పని కోసం ఏజెంటు మారియప్పన్ ద్వారా దక్షిణాఫ్రికాలోని మాలికి వెళ్లారు. కొద్దిరోజుల ముందు పుదియవన్, పొన్నుదురై, పేచ్చిముత్తుతోపాటు తెన్‌కాశికి చెందిన సురేశ్, ఇసక్కిరాజాలను ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. విడుదల చేయడానికి నగదు ఇవ్వాలని బెదిరించారు. ఈ విషయం తెలిసిన పుదియవన్, పొన్నుదురై, పేచ్చిముత్తుల కుటుంబీకులు సోమవారం కలెక్టరు ఇళం భగవత్‌ని కలిసి వినతి ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని విడిపించేందుకు చర్యలు చేపడతామని కలెక్టరు తెలిపారు. ఇసక్కిరాజా, సురేశ్‌ను కూడా రక్షించాలని సంబంధిత కుటుంబీకులు అధికారులను కోరారు.

జాలర్ల సమస్యల పరిష్కారానికి 'మత్స్యకారుల కార్పొరేషన్'

శ్రీలంక ఎంపీ రౌఫ్ హకీమ్

ఆర్కేనగర్: భారత్, శ్రీలంక జాలర్ల సమస్యల పరిష్కారానికి 'మత్స్యకారుల కార్పొరేషన్' వేదికగా ఉంటుందని శ్రీలంక ఎంపీ రౌఫ్ హకీమ్ తెలిపారు. సోమవారం తిరుచ్చి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇండియా యూనియన్ ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు ఖాదర్ మొహిద్దీన్ శ్రీలంక వచ్చినప్పుడు అక్కడి ప్రధాని వద్ద 'మత్స్యకారుల కార్పొరేషన్' ఏర్పాటుపై విన్నవించారన్నారు. దీని ఏర్పాటు అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. తమ దేశం తీవ్ర ఆర్థికసంక్షోభం నుంచి కోలుకుందన్నారు. ఇందుకు సంబంధించిన సంకేతాలు బడ్జెట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు.

ఎమ్మెల్యే కుమారుడి రిసెప్షన్‌కు ఈపీఎస్ హాజరు

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఎమ్మెల్యే బాలసుబ్రమణియన్ కుమారుడికి వివాహ రిసెప్షన్‌కు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి హాజరయ్యారు. సేలం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలసుబ్రమణియన్ కుమారుడు సెంథిల్‌వేలన్, మధు వివాహ రిసెప్షన్ సేలం తిరువాక్కవుండనూరులో ఆదివారం జరిగింది. ఎడప్పాడి పళనిసామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు యువకుల మృతి

మృతులు (పాతచిత్రాలు)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కళ్లకురిచ్చి జిల్లా తెన్‌కీరనూర్ గ్రామానికి చెందిన అరవిందన్(27) కారు డ్రైవర్. ఇతను ఆదివారం త్యాగదుర్గం-పల్లకచేరి రోడ్డులో ఉన్న వాటర్ సర్వీస్ సెంటర్‌కు కారును తీసుకెళ్లాడు. అక్కడ విద్యుత్తు మోటార్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. అక్కడ పనిచేస్తున్న త్యాగదుర్గంకు చెందిన కరీం బాషా, రియాజ్, షకీల్(18) తదితరులు అరవిందన్‌ను కాపాడటానికి ప్రయత్నించారు. అప్పుడు షకీల్ కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఇద్దరిని స్థానికులు కళ్లకురిచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు ఇద్దరూ మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు వాటర్ సర్వీస్ సెంటర్ యజమాని షాజన్(30)ను అరెస్టు చేసి మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వీఏవోలు...

ప్యారిస్: తూత్తుకుడి విమానాశ్రయం నుంచి జిల్లా కలెక్టరు కార్యాలయానికి ఆదివారం సాయంత్రం ఎంపీ దురై వైగో బయలుదేరారు. ఆయన వెళ్తున్న మార్గంలో వీఏవో పేచ్చిరాజ్, విశ్రాంత వీఏవో రామకృష్ణన్ వెళ్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. వెంటనే దురై వైగో ఇద్దరిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో రామకృష్ణన్ మృతిచెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పేచ్చిరాజ్ సోమవారం మృతిచెందాడు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రామకృష్ణన్, పేచ్చిరాజ్ (పాతచిత్రాలు)

మద్యం మత్తులో బైక్‌తో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఇద్దరు...

ట్రిప్లికేన్: కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చికి చెందిన సదాశివం(30), సూలేశ్వరన్‌పట్టికి చెందిన భరత్(33) కలిసి వడక్కిపాళ్యం నుంచి పురవిపాళ్యానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. అప్పుడు పక్కోదిపాళ్యంకి చెందిన వివేకానందర్ అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై అతివేగంగా వస్తున్న సదాశివం, భరత్ ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో సదాశివం అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన భరత్‌ను స్థానికులు పొళ్లాచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతనూ మృతి చెందాడు. ఘటనపై వడక్కిపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నీటమునిగిన బాలిక, కాపాడటానికి యత్నించిన చిన్నాన్న...

ఆర్కేనగర్: తిరుప్పూర్ జిల్లా తారాపురం ప్రాంతానికి చెందిన అసేన్ మహ్మద్(30) తోపుడు బండిపై టిఫిన్ దుకాణం నడుపుతున్నారు. ఇదిలా ఉండగా ఈయన కుటుంబం, అన్న అన్సారీ కుటుంబం కలిసి బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆదివారం ఆలంగియం ప్రాంతానికి వెళ్లాయి. ఈ క్రమంలో ఇరు కుటుంబాలు అమరావతి జలాశయ సందర్శనకు వెళ్లాయి. అక్కడ అన్సారీ కుమార్తె రంజాన్ బేగం(13) స్నానానికి నీటిలో దిగింది. లోతుకు వెళ్లడంతో మునిగిపోయింది. వెంటనే అసేన్ మహ్మద్ కాపాడేందుకు నీటిలో దూకారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో మునిగి మృతిచెందారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వృద్ధుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా ఆవడి సమీపం దావీదుపురానికి చెందిన జయరాజ్(68) ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి పెరియపాళ్యానికి బయలుదేరాడు. తిరునింద్రవూరులో లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు చెన్నైలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన లారీ డ్రైవర్ అజయ్‌కుమార్ నాయక్‌ను ఆవడి పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రవాహంలో గల్లంతై కార్మికుడు...

వెంకటేశన్ (పాతచిత్రం)

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తిరువేర్కాడు సుందరచోళపురానికి చెందిన వెంకటేశన్(28) ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నారు. ఈయన ఆదివారం రాత్రి విధులు ముగించుకుని కాలినడకన ఇంటికి బయలుదేరారు. కాడువెట్టి ప్రాంతంలో కూవం నదిపై ఉన్న నేల వంతెన దాటుతుండగా ప్రవాహంలో గల్లంతై మృతిచెందారు. తిరువేర్కాడు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఇంజిన్ ఢీకొని వృద్ధురాలు, 19 మేకలు...

భద్రకాళి (పాతచిత్రం)

ట్రిప్లికేన్: మదురై నుంచి పోడియకనూరు వరకు రైలు ఇంజిన్‌ను ప్రయోగాత్మకంగా నడిపారు. అప్పుడు తేని జిల్లా అరణ్మనైపుదూరు లైట్ వంతెన వద్ద పట్టాల వెంబడి భద్రకాళి(55) అనే వృద్ధురాలు మేకలను మేపుతోంది. రైలు ఇంజిన్ రావడాన్ని గమనించని ఆమె మేకలతో పట్టాలు దాటుతుండగా రైలు ఇంజిన్ ఢీకొని భద్రకాళి అక్కడికక్కడే మృతిచెందింది. 19 మేకలు కూడా మృత్యువాతపడ్డాయి. రైల్వే పోలీసులు, తేని పోలీసులు అక్కడకు చేరుకుని భద్రకాళి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. మేకల కళేబరాలను తొలగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

క్యాన్సర్‌తో బాధపడుతున్న ఖైదీ...

రెడ్‌హిల్స్: తిరువణ్ణామలై జిల్లా సవరంపూండి తాలూకా పుదూరుకు చెందిన గుణశేఖరన్(55) దాడి కేసులో అరెస్టయ్యి వేలూర్ జైల్లో ఉన్నాడు. క్యాన్సర్‌తో బాధపడుతున్న అతణ్ని ఈనెల 6న పుళల్ జైలుకు తరలించారు. చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.

క్రైం కార్నర్

ఎస్సై ఇంట్లో మెకానిక్ దారుణహత్య



తామరైసెల్వన్ (పాతచిత్రం)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి పట్టణంలోని భీమ నగర్‌కు చెందిన తామరైసెల్వన్ (26) ద్విచక్ర వాహనాల మెకానిక్. ఇతను సోమవారం ఉదయం పనికి వెళ్తుండగా ద్విచక్ర వాహనాలపై వచ్చిన ఐదుగురు దుండగులు వెంబడించారు. భయంతో తామరైసెల్వన్ పోలీస్ క్వార్టర్స్‌లోని ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు సెల్వరాజ్ ఇంట్లోకి ప్రవేశించాడు. అయినా వదలని ముఠా ఇంట్లోకి చొరబడి తామరైసెల్వన్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చింది. భయాందోళనకు గురైన సెల్వరాజ్ కుటుంబ సభ్యులు భయంతో కేకలు వేయడంతో ముఠా పారిపోయేందుకు యత్నించింది. అక్కడున్నవాళ్లు ఒకరిని పట్టుకున్నారు. అనంతరం పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. హత్యకు కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

మేలూర్‌లో యువకుడు...



మణిమారన్ (పాతచిత్రం)

ప్యారిస్: మదురై జిల్లా మేలూర్‌కి చెందిన మణిమారన్ అనే యువకుడు స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద సోమవారం తెల్లవారుజామున హత్యకు గురై కనిపించాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

మత్తుపదార్థాలతో ఉన్న నలుగురి అరెస్టు

ప్యారిస్: చెన్నై నుంగంబాక్కం పోలీసులు ఆదివారం స్థానికంగా గస్తీ చేపట్టారు. అప్పుడు మత్తుపదార్థాలతో ఉన్న వారన్ క్రియిగ్ గని, తహీరా నిహాల్, లక్ష్మీ నరసింహరావ్, శ్రీరామ్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి 45 గ్రాముల మెథాంఫెటమైన్, 190 గ్రాముల ఓజీ గంజాయి, ఎల్ఎస్‌డీ స్టాంపులు, ఎండీఎంఏ మాత్రలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నలుగురిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

మత్తుమాత్రల విక్రేత...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు పరిసర ప్రాంతాల్లో కొందరు మత్తుమాత్రాలు విక్రయిస్తున్నారని ఎస్పీ వివేకానంద శుక్లాకు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు డీఎస్పీ తమిళరసి నేతృత్వంలో పోలీసులు గాంధీపురంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ముళ్లపొదల చాటున మత్తుమాత్రాలు విక్రయిస్తున్న కమలకన్నన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని నుంచి 88 మత్తు మాత్రలు స్వాధీనం చేసుకున్నారు.

వ్యభిచార కేంద్ర నిర్వాహకులు ఐదుగురు...

అరెస్టయిన నిందితులు

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి యూనియన్ ఆర్‌కే పేట సమీపంలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వ్యభిచారం జరుగుతున్నట్లు నిర్ధారించుకుని ఓ మహిళ సహా ఐదుగురిని అరెస్టు చేశారు. వారు తిరుత్తణి గోపాలపురానికి చెందిన త్యాగరాజన్(40), కార్తిక్(35), అరుణ్‌కుమార్(35), వసంత్‌కుమార్(35), ప్రమీల(45)గా గుర్తించారు. ఆంధ్రా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి యువతులను తీసుకొచ్చి వారితో వ్యభిచారం చేయిస్తున్నట్లు తేలింది. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

కుమారుడిని కాపాడి నదిలో కొట్టుకుపోయిన తండ్రి

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా అరక్కోణం సమీపం పాలకారకండిగై ప్రాంతానికి చెందిన రమేష్ ప్రభుత్వ ఉద్యోగి. ఆయనకు భార్య పరిమళ, కుమారులు మౌళి, ప్రదీప్ ఉన్నారు. నలుగురు ఆదివారం సాయంత్రం కల్లారు నదికి వెళ్లారు. అక్కడ పిల్లలకు రమేష్ ఈత నేర్పుతుండగా మౌళి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా రమేష్ కాపాడారు. అనంతరం ఆయన నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయారు. భార్య కేకలు విని అక్కడకు వచ్చిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకున్నారు. నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది.

కలెక్టరేట్‌లో దంపతుల ఆత్మాహుతియత్నం

పళ్లిపట్టు: తిరువణ్ణామలై జిల్లా పురపాలెయం పంచాయతీ యూనియన్ కీల్‌తామర పాక్కం గ్రామానికి చెందిన కుమార్(40), ఆయన భార్య పూంగొడి(38) వ్యవసాయ కూలీలు. ఖాళీ స్థలానికి సంబంధించి వీరి ఇంటికి సమీపంలో ఉన్న శరవణన్ అనే వ్యక్తితో గొడవలున్నాయి. శుక్రవారం స్థలం కొలతలు వేశారు. ఆ సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. అనంతరం కుమార్ దంపతులు స్థల సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి ఇవ్వడానికి వెళ్లారు. ఈ క్రమంలో ఇద్దరూ ఉన్నట్టుండి వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నారు. అక్కడున్న వారు మంటలార్పి తీవ్రంగా గాయపడిన ఇద్దరిని తిరువణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తిరువణ్ణామలై తూర్పు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శుభ్రతా కార్మికురాలితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి కోసం గాలింపు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థలో 50ఏళ్ల మహిళ శుభ్రతా కార్మికురాలిగా పని చేస్తోంది. ఇదిలా ఉండగా సోమవారం తెల్లవారుజామున అడయారు బ్రిడ్జి వద్ద విధుల్లో ఉండగా అటుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ వ్యక్తి ఆమె వద్దకి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకి గురిచేయడానికి యత్నించాడు. దీంతో దిగ్భ్రాంతి చెందిన కార్మికురాలు చేతిలో ఉన్న చీపురుతో అతనిపై దాడిచేయడంతో పారిపోయాడు. తర్వాత పోలీస్ కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వడంతో అక్కడున్న సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

నదిలో మహిళ గల్లంతు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వాణియంబాడి సమీపం ఉదయేంద్రం శ్మశానవాటిక ప్రాంతానికి చెందిన జీసెస్, నిర్మల(40) దంపతులు. వీరికి నాలుగురు సంతానం. జీసెస్ మద్యానికి బానిసై ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం నిర్మల స్థానికంగా నదిని దాటుతుండగా ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో ఆపేశారు. సోమవారం ఉదయం మళ్లీ ప్రారంభించారు.

నగదు, నగల చోరీ

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం ఆలపాక్కానికి చెందిన మాణిక్యం రైతు. ఈయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుత్తూరు సమీపం నారాయణవనానికి వెళ్లి సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. తాళం పగులగొట్టి ఉండటంతో లోపలికెళ్లి చూడగా బీరువాలోని 10 సవర్ల బంగారు నగలు, రూ.70వేల నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పెరియపాళ్యం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గన్ సెల్యూట్‌తో నివాళులు అర్పిస్తున్న ఎస్ఆర్‌పీఎఫ్ జవాన్లు

రైలు ప్రమాదంలో జవాన్ మృతి

✦ సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

అరక్కోణం, న్యూస్‌టుడే: రైలు ప్రమాదంలో మృతి చెందిన జవాన్‌కు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపత్తూరు జిల్లా మేటుపాళయంకు చెందిన అతియమాన్ 2004 నుంచి పారామిలటరీ దళంలో సైనికుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. 77వ బెటాలియన్‌కు చెందిన ఆయన మణిపూర్ నుంచి సొంతూరికి రైల్లో బయల్దేరారు. ఏపీలోని విజయవాడ రైల్వేస్టేషన్‌కు శనివారం రైలు చేరుకుంది. కిందకి దిగిన ఆయన కదులుతున్న రైలు ఎక్కే ప్రయత్నంలో కాలుజారి కిందపడ్డారు. రైల్వే పోలీసులు వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయాన్ని రైల్వే పోలీసులు వెంటనే మేటుపాళయంలో ఉంటున్న అతియమాన్ భార్య వసంతికి చేరవేశారు. ఆ దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. వసంతి బంధువులతో కలిసి విజయవాడకు వెళ్లి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సోమవారం అతియమాన్ మృతదేహానికి కుటుంబీకులు, బంధువులు నివాళులు అర్పించారు. మేట్టుపాళయంలోని పలత్రాంగరైలో అంత్యక్రియలు నిర్వహించారు. 77వ బెటాలియన్ ఎస్ఆర్‌పీఎఫ్ యూనిట్ సభ్యులు 21 తుపాకీ రౌండ్లతో అంతిమ నివాళులర్పించారు.

కౌన్సిలర్ కార్యాలయంపై నాటు బాంబు దాడి

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ పరిధిలోని కన్నగినగర్ 8వ క్రాస్ వీధిలో కార్పొరేషన్ కార్యాలయం ఉంది. వార్డు కౌన్సిలర్‌గా అన్నాడీఎంకేకి చెందిన అశ్విని కరుణ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు కార్యాలయంలో కౌన్సిలర్ ఉన్నారా? లేరా? అని అక్కడి వారిని అడిగి నాటు బాంబు విసిరి పారిపోయారు. దీంతో కార్యాలయంలోని ఫొటోలు, వస్తువులు ధ్వంసమయ్యాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడిని బెదిరించి బంగారు గొలుసు దోపిడీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా పరమత్తివేలూర్ సమీపం పాడమంగళం నార్త్ మెయిన్ రోడ్డు ప్రాంతానికి చెందిన కరుణానిధి(67) ప్రైవేట్ పాఠశాల ఛైర్మన్. ఆయన ఆదివారం ద్విచక్ర వాహనంపై వేలాయుధపాలయం సమీపంలోని మునినాథపురం నుంచి ఇంటికి వెళ్తున్నారు. వెనుక ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు దుండగులు కరుణానిధి వాహనాన్ని అడ్డుకుని కత్తి చూపించి ఆయన ధరించిన 7 సవర్ల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు
ఏలూరు
మంగళవారం నవంబరు 11, 2025

ఆసక్తి.. పట్టుదలతోనే విజయం

లక్కీడిప్ విజేతలు, టాపర్లతో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ జె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎస్.ఆర్ మూర్తి, శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఈనాడు తాడేపల్లిగూడెం యూనిట్ మేనేజరు ఎన్.శ్రీనివాసులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా విద్యార్థులు వారికి ఆసక్తి ఉన్న అంశాలపై పట్టు సాధించడంతోపాటు నైపుణ్యాలు పెంచుకుంటే విజయాలు అందుకోగలరని వక్తలు సూచించారు. భీమవరం చినఅమిరంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో 'ఈనాడు-కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా దశ-దిశ పేరుతో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ జె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎస్.ఆర్ మూర్తి, శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఈనాడు తాడేపల్లిగూడెం యూనిట్ మేనేజరు ఎన్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా పరిషత్తు 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాల సర్వసభ్య సమావేశాలను వాయిదా వేసినట్లు సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలోని రెండు ఆహార శుద్ధి పరిశ్రమలకు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్న నేపథ్యంలో.. సమావేశాలను వాయిదా వేసినట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మనసునే కాదు.. మనిషినీ చంపేస్తోంది

* అనుమానంతో భార్యలపై దాడులు
* కలవరపెడుతున్న ఘటనలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వివాహ సంబంధాలు గాడి తప్పుతున్నాయి.. అనుమానాలే పెనుభూతాలు అవుతున్నాయి. పచ్చటి సంసారాలను కూల్చేస్తున్నాయి. మూడు ముళ్లు వేసి... ఏడడుగులు నడిచి... నిండు నూరేళ్లు కలిసి ఉంటానని బాసచేసిన కొందరు భర్తలు ఉన్మాదుల్లా మారి కట్టుకున్న భార్యనే కడతేరుస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇలాంటి కేసులు ఇటీవల పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

భార్యాభర్తల అనుబంధాలు దారుణంగా కనుమరుగవుతున్నాయి. కొందరు చిన్న చిన్న కారణాలకే భార్యపై అనుమానాలు పెంచుకుంటున్నారు. వారి మధ్య గొడవలు పెరిగితే ఆ స్థాయిని బట్టి బంధువులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. ఒక్కోసారి పెద్దలు జోక్యం చేసుకోవటం వల్ల గొడవలు పెద్దవి అవుతున్న సందర్భాలున్నాయి. మొదట సున్నితంగానే పరిష్కరించాలి. అప్పటికీ సర్దుకుపోకపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. భార్యాభర్తలిద్దరికీ తగిన కౌన్సెలింగ్ ఇచ్చి వారి మధ్య మనస్పర్ధలను తొలగిస్తాం. భర్త మానసిక పరిస్థితిని అంచనా వేస్తాం. తగిన విధంగా హెచ్చరిస్తాం. అందుకే నాన్నకూడా సత్యంగా చర్యలు చేపడితే పరిష్కార మార్గాలు దొరుకుతాయని పోలీసు అధికారులు చెపుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం.. భార్యలను వేధింపులకు గురిచేసినా.. దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. బాధిత మహిళలు సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, అత్యవసరమైతే 112కు ఫోను చేసినా పోలీసులు స్పందిస్తారు. మహిళల కోసం ప్రత్యేకంగా జిల్లా కేంద్రంలో మహిళా పోలీసుస్టేషన్ ఉంది. అక్కడికి వచ్చినా న్యాయం దొరుకుతుంది. **- ప్రతాప్ శివకిశోర్, ఎస్పీ, ఏలూరు జిల్లా**

కత్తి దూసిన అనుమానం

* భార్యను పొడిచిన భర్త
* అడ్డుకున్న మామ, బావమరిదికి తీవ్ర గాయాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే : భర్తకు భార్యపై అనుమానం ప్రాణాలు తీసే వరకు వెళ్లింది. పుట్టింటికి వెళ్లిపోయిన ఆమెపై కత్తితో దాడికి పాల్పడటంతోపాటు అడ్డుకున్న మామ, బావమరిదిని తీవ్రంగా గాయపర్చిన ఘటన పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో సోమవారం కలకలం రేపింది. నిందితుడికి సహకరించిన మేనమామ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని భీమవరం డీఎస్పీ జయసూర్య పరిశీలించి వివరాలు సేకరించారు.

పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లలకోడేరు శివారు తుమ్మలగుంటపాలేనికి చెందిన కడలి సత్యనారాయణ కుమార్తె శ్రీలక్ష్మికి, అత్తిలి మండలం మంచిలికి చెందిన వీరవల్లి రామచంద్రరావుకు 17 సంవత్సరాల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఉపాధి నిమిత్తం ఖతార్‌లో ఉంటున్న రామచంద్రరావు భార్యపై అనుమానం పెంచుకుని.. స్వగ్రామం వచ్చినప్పుడల్లా హింసించి, కొట్టడంతో పలుమార్లు పుట్టింటికి వెళ్లిపోయింది. పాలకోడేరు, అత్తిలి పోలీసుస్టేషన్లలో ఆమె ఫిర్యాదు చేయగా రెండుసార్లు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా అతనిలో మార్పు రాకపోగా కుమార్తె మహేశ్వరికి కత్తులు చూపించి నీ అమ్మను చంపేస్తానని బెదిరించడంతో నెల రోజుల కిందట శ్రీలక్ష్మి మళ్లీ పుట్టింటికి వెళ్లిపోయింది.

సోమవారం ఉదయం నిందితుడు రామచంద్రరావు తన మేనమామ కృష్ణతో కలిసి తుమ్మలగుంటపాలేనికి వచ్చాడు. సమీప రోడ్డుపై వాకింగ్ చేస్తున్న భార్య శ్రీలక్ష్మిపై రామచంద్రరావు చాకుతో దాడి చేసి ఐదు చోట్ల పొడిచాడు. అడ్డుకున్న బామ్మర్ది రాజేష్, మామ సత్యనారాయణను గాయపరిచాడు. రాజేష్ చేతి నాలుగు వేళ్ల తెగిపడినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ముగ్గురిని భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. శ్రీలక్ష్మి, రాజేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. నిందితుడి మేనమామ కృష్ణ అత్తిలి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోగా, నిందితుడు కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీలక్ష్మి

రాజేష్

సత్యనారాయణ

చిన్నా.. బుజ్జీ.. జాగ్రత్త!

* నోటికి అందించే ఆహారంపై శ్రద్ధ ముఖ్యం
* కొన్ని వస్తువులను చిన్నారులకు దూరంగా ఉంచాలి

✷ 15 రోజుల కిందట నూజివీడుకు చెందిన ఓ బాలుడికి తండ్రి దోశ తినిపిస్తుండగా అది గొంతులో ఇరుక్కుంది. ముక్క కాస్త పెద్దదిగా ఉండటంతో ఉక్కిరి బిక్కిరయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు చిన్నారికి ఇబ్బంది లేకుండా బయటకు తీశారు.

✷ నెల రోజుల కిందట ఏలూరుకు చెందిన 2 ఏళ్ల బాలిక ఇంట్లో వేయించిన వేరుశనగ విత్తనాలను గొంతులో వేసుకోగా తల్లిదండ్రులు స్థానిక వైద్యశాలకు తీసుకెళ్లడంతో వైద్యులు వాటిని బయటకు రప్పించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నూజివీడు, న్యూస్‌టుడే

వారంతా అభం శుభం తెలియని చిన్నారులు.. ఐదేళ్లలోపు చిన్నారులకు దేన్ని తాకాలి, దేనికి దూరంగా ఉండాలి అనే విషయం తెలియదు. ఏది దొరికినా నోట్లో పెట్టుకోవాలని చూస్తారు. చిన్న పిల్లల కదలికల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకుంటేనే భవిత. అదమరచి వారిని వదిలేస్తే అపాయం కొని తెచ్చుకున్నట్లే.

తినిపించేటప్పుడు.. పిల్లలకు తినిపించేటప్పుడు కొంచెం కొంచెం పెట్టాలి. మెతుకుల్ని నలిపి చిన్న ముద్దలా చేసి పెట్టాలి. దోశ, చపాతి, పూరి చిన్న ముక్కలుగా, పండ్లను ఇచ్చేటప్పుడు గుజ్జుగా చేసి పెట్టాలి. సెల్‌ఫోన్, టీవీకి దూరంగా ఉంచి.. ఆట వస్తువులతో ఆడిస్తూ తినిపించడం మంచిది.

ఓ కంట కనిపెడితేనే.. పిల్లలు ఆడుకునేటప్పుడు గమనిస్తూ ఉండాలి. మింగిన వస్తువులు ఒక్కోసారి అన్నవాహిక, ఊపిరితిత్తుల్లో కూడా ఇరుక్కుంటాయి. మూతలు, గింజలు, కాయిన్స్ వంటివి మింగినప్పుడు చెవి, ముక్కు, గొంతు వైద్యుల వద్దకు లేదా, చిన్న పిల్లల వైద్యుల వద్దకు తీసుకువెళ్లాలి. పరిస్థితి తీవ్రతను బట్టి బ్రాంకోస్కోపి, ఎండోస్కోపి వంటివి ఉపయోగించి బయటకు తీస్తారు.

ఆడుకునే వేళ.. మూడేళ్లలోపు పిల్లలు ఆడుకునే ప్రదేశంలో మింగ గలిగిన వస్తువుల్ని ఏవీ అందుబాటులో ఉంచొద్దు. మొనదేలిన వస్తువులు, గోళీలు, పెన్సిళ్లు, చాక్‌పీస్, బలపం, గింజలు, రాళ్లు, ప్లాస్టిక్, ఎలక్ట్రిక్ వస్తువులు, మూతలు, నాణేలు, మాత్రలు ఎట్టి పరిస్థితుల్లో పిల్లల దరిదాపుల్లో ఉంచకూడదు. **- డా.ఎస్.ముదస్సిర్, పిల్లల వైద్య నిపుణుడు**

గుంటుపల్లి.. ఆధ్యాత్మికం విలసిల్లి

కామవరపుకోట, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా గుంటుపల్లి బౌద్ధారామాలకు సందర్శకులు పోటెత్తారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు, పర్యాటకులు ధర్మలింగేశ్వరస్వామి దర్శనానికి తరలివచ్చారు. ఆలయంలో పూజలు చేసి గుహ ఎదుట సాష్టాంగ ప్రణామం ఆచరించారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. సందర్శకులు ప్రాచీన కట్టడాలు చూస్తూ.. ఆహ్లాదంగా గడిపారు. సందర్శకుల రద్దీ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులు సిబ్బందితో అవసరమైన వైద్య సేవలు అందించారు.

ఆలయం ఎదుట సాష్టాంగ ప్రణామం చేస్తున్న మహిళలు

సోమేశ్వరాయ.. సదాశివాయ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. సోమవారం ఉదయం 8 గంటల వరకు రద్దీ తక్కువగా ఉండగా 11 గంటల నుంచి 3 గంటల వరకు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎండలో సైతం బారులు తీరారు. ఉచిత దర్శనం కంటే రూ.50, 100, 200 టిక్కెట్ల క్యూలైన్లలో తాకిడి ఎక్కువగా ఉంది. సాయంత్రం వరకు స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఆర్టీసీ పంచారామ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 24 వేల మంది వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. ది భీమవరం మోటార్ లారీ ఓనర్స్ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

దర్శనానికి వరుసలో భక్తులు (అంతర్ చిత్రంలో) స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

గట్టుపై చెట్టు.. ఆర్థిక పట్టు..!

* పంచాయతీలకు అదనపు ఆదాయం
* పీఎం వ్యవసాయ నీటిపారుదల పథకంతో కేంద్రం యోచన

● కొయ్యలగూడెం మండలం సరిపల్లి పంచాయతీలో సర్పంచి తాడేపల్లి గోపి గ్రామాభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకంలో బండ్ ప్లాంటేషన్ పేరుతో అమలయ్యే కార్యక్రమాన్ని అందిపుచ్చుకున్నారు. గ్రామస్థులు, సిబ్బంది సహకారంతో పంచాయతీ పరిధిలోని హుకుంపేట చెరువు గట్టుపై మూడేళ్ల కిందట దేశవాళీ రకానికి చెందిన సుమారు 600 కొబ్బరి మొక్కలు నాటారు. ఇది సుమారు పదెకరాల కొబ్బరి తోటకు సమానం. మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా ఒకరిని నియమించారు. ఏపుగా ఎదిగిన మొక్కలు మరో ఏడాది, రెండేళ్లలో ఫలసాయం అందిస్తాయని సర్పంచి చెబుతున్నారు. ఫలసాయం చేతికందితే పంచాయతీకి స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సంప్రదాయ నీటివనరుల పునరుద్ధరణ కార్యక్రమం పేరుతో చెరువుల అభివృద్ధికి కేంద్రం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా వర్షపునీటి సంరక్షణతోపాటు చెరువులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి వ్యవసాయ నీటి పారుదల పథకం కింద రానున్న రోజుల్లో చెరువు గట్లను పటిష్ఠం చేయడం, గట్లపై కొబ్బరి మొక్కల పెంపకం, మొక్కలతో కంచెల నిర్మాణం (గ్రీన్ ఫెన్సింగ్), సేద తీరేందుకు సిమెంటు బెంచీలు, వెలుగుల కోసం సౌర దీపాలు, పిల్లల పార్కులు తదితర పనులను చేపట్టే అవకాశం ఉంది. అభివృద్ధి చేసిన అనంతరం చెరువును పంచాయతీకి అప్పగిస్తారు. ఇందుకు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వెంగళాయపాలెం చెరువును ప్రయోగాత్మక ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. కేంద్ర బృందం పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన తర్వాత మిగిలిన ప్రాంతాల్లోనూ అమలు చేసే అవకాశం ఉంది.

✦ ఇప్పటికే పొగాకు కొనుగోలు సంస్థలకు చెందిన పలు స్వచ్ఛంద సంస్థలు చెరువులను అభివృద్ధి చేస్తున్నాయి. గట్టు పటిష్ఠం చేయడం, పూడిక తొలగించడం, గట్లు వెడల్పు చేయడం, కొన్నిచోట్ల మొక్కలు నాటడం వంటి పనులు చేపడుతుండగా.. కేంద్రం చేపట్టనున్న కార్యక్రమంతో పంచాయతీలకు అదనంగా ఆదాయం సమకూరనుంది.

జిల్లాలోని మెట్ట మండలాల్లో చెరువుల వివరాలు

నియోజకవర్గం	పోలవరం	చింతలపూడి	దెందులూరు	ఏలూరు	ఉంగుటూరు
చెరువులు	35	41	65	08	24

సఖి, సురక్ష

* ఏలూరు, నూజివీడులో వైద్య శిబిరాలు
* రేపటి నుంచి ప్రారంభం

జంగారెడ్డిగూడెం, ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యానికి సఖి సురక్ష పథకం ఓ రక్షణ కవచంగా నిలుస్తోంది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ఇటీవల సఖి, సురక్షకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా ఏలూరు జిల్లా పరిధిలోని ఏలూరు, నూజివీడు పట్టణాల్లోని వేలాది మంది మహిళలకు సఖి సురక్షలో వైద్య సేవలు అందించనున్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు వైద్య శిబిరాలు జిల్లాలో తొలిసారిగా జరగనున్నాయి.

35 ఏళ్లు దాటిన వారికి.. స్వయం సహాయక సంఘాల్లోని 35 ఏళ్లు దాటిన మహిళలకు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి వైద్యసేవలు అందిస్తారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె వ్యాధులు... పోషకాహార లోపాల వల్ల వచ్చే రక్తహీనత, విటమిన్ల లోపం, బీఎంఐ తదితరాలు... రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లు వంటివి ముందుగా గుర్తిస్తారు. ఆందోళన, ఒత్తిడి వంటివాటికి కౌన్సెలింగ్ తదితరాలు ఇస్తారు.

వైద్య శిబిరం

ఏలూరులో.. ఈ నెల 12, 13 తేదీలలో ఏలూరులో వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కార్పొరేషన్ పరిధిలో 2,215 మంది మహిళలు నమోదయ్యారు. వన్‌టౌన్‌లోని మర్చంట్ ఛాంబర్ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ మాధవి తెలిపారు.

నూజివీడులో.. ఈ నెల 14న నూజివీడులో వైద్య పరీక్షల శిబిరం జరుగుతుంది. దీనిని బస్టాండ్ ఎదురుగా ఉన్న స్త్రీశక్తి భవన్‌లో ఏర్పాటు చేశారు. ఇక్కడ 428 మంది మహిళలు నమోదయ్యారు. వీరంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీడీ మాధవి కోరారు.

కార్డులు ఇస్తారు.. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ఆరోగ్య కార్డులను మహిళలకు అందజేస్తారు. రూ.5లక్షల వరకు బీమా సదుపాయం ఉంటుంది. ఏడాదిలో నాలుగు సార్లు టెలీ కన్సల్టెన్సీ సేవలు పొందవచ్చు.

వందేమాతరం

నగరంలో విద్యార్థుల ర్యాలీ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి వందేమాతరం గీతం ప్రేరణ కలిగించిందని డీఎస్పీ శ్రావణ్‌కుమార్ అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. స్థానిక సీఆర్‌ఆర్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన చేపట్టారు. తొలుత బంకింగ్‌చంద్ర ఛటర్జీ చిత్రపటానికి కరస్పాండెంట్ శ్రీనివాసరావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కళాశాల నుంచి అగ్నిమాపక కూడలి వరకు ప్రదర్శన చేపట్టారు. ప్రధానాచార్యుడు కేపీ రామరాజు, డైరెక్టర్ వీఆర్ఎస్ బాబు, ఉప ప్రధానాచార్యుడు విశ్వేశ్వరరావు, సమన్వయకర్త రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో డీఎస్పీ శ్రావణ్‌కుమార్, పోలీసు అధికారులు, కళాశాల ప్రతినిధులు

పాల్గొన్న విద్యార్థినులు

సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులు తరలి రాగా, వారి సమస్యలను ఎస్పీ విన్నారు. వాటికి తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఎస్‌బీ సీఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులతో మాట్లాడుతున్న ప్రతాప్ శివకిశోర్

కొల్లేరుకు జల కళ

అతిథులకు స్వాగతం పలుకుతోంది!

వరదనీటితో నిండు కుండలా కొల్లేరు

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరులో భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో పూర్తి స్థాయి నీటి మట్టంతో పర్యాటకులను ఆకర్షిస్తోంది. నీటి సవ్వడులతో హొయలొలుకుతూ సముద్రం వైపునకు పరుగులెడుతోంది. నీటి రాకతో పక్షి, జంతు, మత్స్య జాతుల అభివృద్ధికి ఆస్కారం ఏర్పడింది. కొల్లేరులో ఆహ్లాదకరమైన వాతావరణం చోటు చేసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణల తొలగింపు.. 2006 కొల్లేరు ఆపరేషన్ తర్వాత క్రమంగా కొట్టేసిన చెరువులను కొన్ని ప్రాంతాల్లో తిరిగి ఆక్రమించేశారు. సుప్రీం కోర్టులో కేసు కారణంగా ఈ సంవత్సరం అటవీ శాఖ అధికారులు 7 వేల ఎకరాల వరకు చెరువులను ధ్వంసం చేశారు. కుంచించుకు పోయిన కొల్లేరుకు స్వేచ్ఛ రావడం.. ప్రకృతి ప్రేమికులు, మత్స్యకారుల్లో మరింత సంతోషం నింపింది.

తొలగిన ఉప్పు ముప్పు.. చుట్టూ విస్తరించి ఉన్న ఉప్పునీటి రొయ్యల సాగుతో పాటు సముద్రపు పోటునీటితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. భారీగా వరద నీరు వచ్చి చేరడంతో కొల్లేరులో పేరుకుపోయిన ఉప్పు ఒక్కసారిగా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్లిపోయింది. ఉప్పు శాతం తగ్గి స్వచ్ఛమైన నీరు ఉండటంతో మంచినీటి చేపల పెరుగుదలకు అవకాశాలు మెరుగుపడ్డాయి. ఆరు నెలలుగా అనుకున్న స్థాయిలో ఉపాధి లేక మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోయారు. ఇప్పుడు నీటి రాకతో సొంత గ్రామాలకు వస్తున్నారు.

పక్షుల సంఖ్య పెరిగే అవకాశం.. కొల్లేరుకు పూర్తి స్థాయిలో వరదనీరు రావడం ఎంతో శుభ పరిణామం. దీనివల్ల చేపలు వృద్ధి చెంది, వలసపక్షులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. మరోపక్క ఆక్రమణలను తొలగించడం వల్ల మరింతగా కొల్లేరు విస్తరించి స్వేచ్ఛగా పక్షులు తిరిగేందుకు అవకాశం ఉంది. **- రామలింగాచార్యులు, రేంజర్, అటవీశాఖ**

5,703 హెక్టార్లలో పంట నష్టం

* కేంద్ర బృందానికి నివేదించిన కలెక్టర్
* నారాయణపురంలో అరగంటకు పైగా పరిశీలన

ఈనాడు-ఏలూరు, ఉంగుటూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావానికి జిల్లాలో 5703.5 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ వెట్రిసెల్వి కేంద్ర బృందానికి తెలియజేశారు. అత్యధికంగా 4807.4 హెక్టార్లలో వరికి నష్టం వచ్చిందని, అన్ని పంటలకు సంబంధించి రూ.72 కోట్ల మేర రైతులు నష్టపోయారని వివరించారు. తుపాను నష్టాలను పరిశీలించేందుకు నలుగురు సభ్యుల కేంద్ర బృందం సోమవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో పర్యటించింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లా అధికారులు, రైతుల నుంచి వివరాలు సేకరించారు. పరిస్థితిపై కేంద్రానికి నివేదిస్తామని తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుసామి, వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాత్రి, విద్యుత్తు అథారిటీ ఉప సంచాలకుడు ఆర్తీ సింగ్, గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్ మీనాలు బృందంలో ఉన్నారు. నారాయణపురంలో గొట్టుముక్కల సత్యనారాయణరాజుకు చెందిన వరి పొలంలో నేల వాలిన వరి పంటను పరిశీలించారు. అనంతరం తుపాను నష్టాలకు సంబంధించి అక్కడే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫొటోల ప్రదర్శనను తిలకించారు. విపత్తు వేళ ప్రజలకు అందించిన సహాయక చర్యలు.. పునరావాస కార్యక్రమాలు, ప్రజలను అప్రమత్తం చేసిన విధానాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి, పౌరసరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు వివరించారు. జిల్లాలో పంట నష్టాలను జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలియజేయగా ఉద్యానశాఖ అధికారి షాజ నాయక్ అరటి, బొప్పాయి పంటలు దెబ్బతిన్న విధానాన్ని వివరించారు. ఆయా నష్టాల వివరాలను బృందం అడిగి నమోదు చేసుకుంది. రహదారులు, గృహాలు, విద్యుత్తుశాఖకు వాటిల్లిన నష్టంపై సంబంధిత శాఖల అధికారులు వివరించారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ రైతు సంఘాల నాయకులు వినతి పత్రాలిచ్చారు. అరగంటకు పైగా జిల్లాలో ఉన్న కేంద్ర బృందం సాయంత్రం 5 గంటల సమయంలో తూర్పుగోదావరి పర్యటనకు వెళ్లింది. జేసీ అభిషేక్ గౌడతోపాటు జిల్లాలోని ఆయా శాఖాధిపతులు పాల్గొన్నారు.

నారాయణపురం: పాడైన పంటలను బృంద సభ్యులకు చూపుతున్న వెట్రిసెల్వి

'మీ కోసం'లో 306 అర్జీలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీ కోసం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తరలివచ్చారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, ఉప కలెక్టర్ దేవకీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డీఆర్డీఏ పీడీ విజయరాజు తదితరులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. మొత్తం 306 అర్జీలందాయని డీఆర్వో చెప్పారు.

సమస్య తెలుసుకుంటున్న విశ్వేశ్వరరావు

ఆలస్యంగా ఆపద్బాంధవి

మృతికి అదే కారణమన్న కుటుంబ సభ్యులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: 108 వాహనాల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే..వాహనాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆగిరిపల్లికి చెందిన రాముకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనం కోసం ప్రయత్నించారు. ఆగిరిపల్లి వాహనం లేకపోవడంతో గంట తర్వాత మరో వాహనం వచ్చింది. అప్పటికే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. సమయానికి వాహనం వచ్చి ఉంటే ప్రాణాలు దక్కేవని కుటుంబ సభ్యులు రోదించారు. ఆగిరిపల్లి 108 వాహనం మరమ్మతులకు గురవ్వడంతో నెల రోజులుగా అందుబాటులో లేదు. మండలంలోని 25 గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఇదే ఆధారం. దీనిపై 108 జిల్లా సమన్వయకర్త దాసరి రాజు స్పందిస్తూ వాహనం రీ బ్రాండింగ్‌కు వెళ్లిందని, మరో నాలుగు రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామని చెప్పారు.

మద్ది క్షేత్రంలో ఏర్పాట్ల పరిశీలన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత సోమవారం సాయంత్రం సందర్శించారు. కార్తిక 3వ మంగళవారం సందర్భంగా వేలాది మంది భక్తులు రానున్న తరుణంలో ఆలయంలో చేపట్టిన ఏర్పాట్లతో పాటు దర్శనం, అన్నదాన క్యూలైన్లను ఆమె పరిశీలించారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు, ఆలయ సిబ్బందికి ఆమె తగు సూచనలు చేశారు. కాగా ఆమె వెంట జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్ తదితరులున్నారు.

(c) eenadu

నేటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో 2025-26 సీజన్ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు మంగళవారం నుంచి కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి తెలిపారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ.. (గ్రేడ్-ఏ) రకం ధాన్యం క్వింటాకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 చొప్పున మద్దతు ధర చెల్లిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 4.50 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం నిర్ణయించామని, ఈ మేరకు మొత్తం 234 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద 24 లక్షల గోనె సంచులు సిద్ధంగా ఉంచామన్నారు. చింతలపూడి ఆర్‌ఎస్‌కేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభిస్తారన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోలు రూంలోని 1800 425 6453 టోల్‌ఫ్రీ నంబరుకు లేదా 77020 03584 నంబరుకు రైతులు ఫోను చేసి సమస్యలు చెప్పొచ్చని ఆయన పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఉన్నతాధికారులకు, మేనేజర్లకు మరియు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

JHVA ప్రసాద్, వాల్యుయర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్
నెం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009.

Ref:-RO-HYD/REC/GEN/0234/2025-26 తేదీ: 10.11.2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీత: 1. శ్రీమతి గార్లపాటి మీనాకుమారి (మెసర్స్ శ్రీ శ్రీనివాస కాయిర్ ప్రొడక్ట్స్ యజమాని), 20/16/6ఎ, బత్తులవారి గూడెం రోడ్డు, చింతలపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-534460 **మరొక చిరునామా:** ఇంటి నెం.15-17, శివాలయం వీధి, శివాలయం ప్రక్కన, చింతలపూడి మండలం, చింతలపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534460.

2. శ్రీ గార్లపాటి సురేష్ కుమార్ (మెసర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ యజమాని), 5-5-520/ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ సమీపాన, అభ్యుదయ నగర్, ఎల్.బి.నగర్ చింతల్‌కుంట, సరూర్‌నగర్, రంగారెడ్డి **మరొక చిరునామా:** ఇంటి నెం.15-17, శివాలయం వీధి, శివాలయం ప్రక్కన, చింతలపూడి మండలం, చింతలపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534460.

3. శ్రీ గార్లపాటి మణికంఠ, ఇంటి నెం.15-17, శివాలయం వీధి, శివాలయం ప్రక్కన, చింతలపూడి మండలం, చింతలపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534460.

4. శ్రీమతి గార్లపాటి హారిక, ఇంటి నెం.15-17, శివాలయం వీధి, శివాలయం ప్రక్కన, చింతలపూడి మండలం, చింతలపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్, 534460.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/ గ్యారంటర్/ చట్టబద్ధ వారసులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చింతల్‌కుంట & ఏలూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖా పెట్టిన మరియు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ ... [illegible]

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీస్: ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

[illegible] ... అమ్మకం ద్వారా ది. 28-11-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 28-11-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 27-11-2025 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తిరుమలంపాలెం బ్రాంచి (02521), ఫోన్ నెం. 7006916571, ఇ-మెయిల్ : ubin0802522@unionbankofindia.bank

1 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి కల్లా సావిత్రి, భర్త : లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 2) శ్రీ కల్లా శ్రీను, తండ్రి : లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 3) శ్రీ కల్లా దుర్గారావు, తండ్రి : లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 4) శ్రీమతి అర్ల కుమారి, తండ్రి : లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426. 5) శ్రీ నరికొండ రాఘవ కుమార్ (హామీదారు) తండ్రి : శ్రీ ఎన్. కృష్ణమూర్తి, డోర్ నెం. 2-36, తిరుమలంపాలెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా - 534426.
బకాయి మొత్తం : ది. 26-06-2023 నాటికి రూ. 4,66,513.65 (అక్షరాలా నాలుగు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల పదమూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు : శ్రీ లేటు కల్లా వీర్రాజు గారి పేరిట ఏలూరు - 534426, ద్వారకా తిరుమల మండలం, తిరుమలంపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 147/2 వద్ద 40 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం. 147/3 వద్ద 680 చ॥గ॥లు మొత్తం 720 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు : ఉత్తరం : పావులూరి అచ్యుత రామయ్య గారి 123 అ॥లు స్థలము, పడమర : నీలపాల మూర్తిరాజు గారి 52 అ॥లు స్థలము, దక్షిణం : మెల్లి శ్రీనివాసరావు గారి 125 అ॥ స్థలము, తూర్పు : 52.06 అ॥ల రోడ్డు.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర : రూ. 21,00,000/- ధరావత్తు (10%) : రూ. 2,10,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 025211980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుమలంపాలెం బ్రాంచి, IFSC Code - UBIN0802522

ఐ పంగిడి బ్రాంచి (35450), ఫోన్ నెం. 9133113532, ఇ-మెయిల్ : ubin0535451@unionbankofindia.bank

2 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి పామెర్ల లక్ష్మి, భర్త : పామెర్ల సత్యనారాయణ, డోర్ నెం. 6-284, 6-290, ఇందిరా కాలనీ, దొమ్మేరు పంచాయితీ, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి - 534342. 2) శ్రీ పామెర్ల సత్యనారాయణ, తండ్రి : పామెర్ల రామారావు, డోర్ నెం. 6-284, 6-290, ఇందిరా కాలనీ, దొమ్మేరు పంచాయితీ, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి - 534342. 3) శ్రీ కొత్త వెంకట కృష్ణారావు, తండ్రి : రామారావు, డోర్ నెం. 7-100, రాజుల వీధి, ధర్మవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఎపి - 534340.
బకాయి మొత్తం : ది. 05-04-2024 నాటికి రూ. 5,57,046.78 (అక్షరాలా ఐదు లక్షల యాభై ఏడు వేల నలభై ఆరు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు : శ్రీమతి పామెర్ల లక్ష్మి, భర్త : పామెర్ల సత్యనారాయణ గారి పేరిట పశ్చిమ గోదావరి జిల్లా - 534350, కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామం మరియు పంచాయితీ, కొత్త డోర్ నెం. 6-290, డోర్ నెం. 6-284, ఆర్.ఎస్.నెం. 486/1, 4ఎ వద్ద 146.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు అందలి ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. ఆస్తికి హద్దులు : తూర్పు : బొంతా వెంకటేశ్వరరావు గారి స్థలము, పడమర : పిట్టా వెంకటరావు గారి స్థలము, ఉత్తరం : పంచాయితీ రోడ్డు, దక్షిణం : పిట్టా భూషణం గారి స్థలము.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి లాంఛనాత్మక (Symbolic) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర : రూ. 14,50,000/- ధరావత్తు (10%) : రూ. 1,45,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 15,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 354501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ పంగిడి బ్రాంచి, IFSC Code - UBIN0535451

[illegible] https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx [illegible]

తేది : 10-11-2025 ప్రదేశం : ఏలూరు — అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దశ మారాలంటే.. నిర్దిష్ట దిశ అవసరం

'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' అవగాహన సదస్సులో వక్తలు

పాల్గొన్న విద్యార్థులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ఇంటర్ తర్వాత సరైన నిర్ణయం తీసుకోవాలని వక్తలు సూచించారు. భీమవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనాడు-కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా దశ- దిశ పేరుతో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యా నిపుణులు మాట్లాడారు. పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా నైపుణ్యాలు పెంచుకుని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్కీడిప్ ద్వారా విజేతలుగా ఎంపికైన విద్యార్థులు వై.అవినాష్, కె.కావ్యలకు బహుమతులు అందజేశారు.

ఉన్నత లక్ష్యాలు అవసరం



విద్యార్థి దశ ఎంతో కీలకం. ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి. ప్రణాళిక ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా కష్టపడితే విజయం సాధించగలం. ఈనాడు-కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా దశ- దిశ పేరుతో నిర్వహించిన ఇలాంటి అవగాహన సదస్సుతో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. - ఎం.హరిప్రసాద్, ఎ.జి.ఎం చైతన్య కళాశాల

నమ్మకాన్ని నిలబెట్టండి

మీ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్య ఎంతో అవసరం. మంచి మార్గాన్ని ఎంచుకుని ముందుకెళ్లాలి. ఏదైనా సాధించాలంటే లక్ష్యం ఉండాలి. దాన్ని చేరుకునేలా ధైర్యంతో ప్రయత్నం చేయాలి. - సుధాకరరెడ్డి, ప్రిన్సిపల్, శ్రీచైతన్య కళాశాల, భీమవరం

నైపుణ్యాలతో ఉన్నత అవకాశాలు



మారుతున్న పోటీ ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి. నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే రాణించగలం. విద్యార్థుల ఆలోచనా విధానం మారాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తు ఏఐ (కృత్రిమ మేధ), ప్రాంప్ట్ పరిజ్ఞానానిదే. ఆయా కోర్సులపై అవగాహన కలిగి ఉండాలి. అన్ని కోర్ కోర్సుల్లో ఎన్నో అవకాశాలున్నాయి. భవిష్యత్తుకు మీరే నాయకులు అన్న విషయం గుర్తించుకోండి. ఉపకార వేతనాలు మంజూరు చేస్తూ ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేలా కేఎల్ విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. వందశాతం ప్లేస్‌మెంట్స్ చూపిస్తుంది.
- కె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం

ఉపాధి కల్పించడమే లక్ష్యం



ఇంటర్ తర్వాత ఎంచుకునే కోర్సుపై పూర్తి అవగాహన లేకపోవడంతో చాలా మంది ఉన్న చోటనే ఆగిపోతున్నారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం. ఇంజినీరింగ్ చదువుతూనే డ్యూయల్ డిగ్రీ కోర్సులపై పట్టు సాధించవచ్చు. జాతీయస్థాయి ర్యాంకుల్లో 26వ స్థానంలో నిలిచిన కేఎల్ విశ్వవిద్యాలయంలో చదవడం ఒక గొప్ప అవకాశం లాంటిది. విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షలో మెరిట్ సాధిస్తే రాయితీ ఇస్తున్నాం. గత కొన్నేళ్లుగా లక్షలాది యువతకు ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాం.
- హెచ్.ఎస్.ఆర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం

ప్రశ్న మీది.. గొంతు నాది — ఎంపీ వినూత్న కార్యక్రమం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎంపీ మహేశ్ కుమార్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. 'ప్రశ్న మీది.. గొంతు నాది' కింద విద్యార్థులు, ప్రజల నుంచి ప్రశ్నలు ఆహ్వానిస్తున్నారు. ఉత్తమ ప్రశ్నలు ఎంపిక చేసి, వాటిని ప్రజల తరఫున పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ ప్రస్తావించనున్నారు. ఎంపికైన ప్రశ్నలు పంపిన వారిని పార్లమెంట్‌కు ఆహ్వానించి ఒకరోజు విజిటర్స్ గ్యాలరీలో కూర్చొనే అవకాశం కల్పించనున్నారు. 96181 94377, 98855 19299 నంబర్లకు వాట్సాప్ ద్వారా ప్రశ్నలు పంపొచ్చని ఎంపీ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గోదారి తీరాన కొలువైన కేదారేశ్వరుడు
దక్షిణ కాశీగా వెలుగొందుతున్న సిద్ధాంతం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో వశిష్ఠ గోదావరి తీరాన ఉన్న కేదారేశ్వరస్వామి దేవస్థానం దక్షిణ కాశీ క్షేత్రంగా గుర్తింపు పొందింది. ఇక్కడ స్వయంభువుగా వెలసిన స్వామివారు బ్రహ్మసూత్ర శివలింగ రూపంలో దర్శనమిస్తారు. ఆలయానికి దక్షిణం వైపు వశిష్ఠ గోదావరి నది, ఆగ్నేయ దిశలో శ్మశాన వాటిక ఉండటంతో ఈ క్షేత్రానికి దక్షిణ కాశీగా గుర్తింపు వచ్చింది. ★ ఈ ఆలయం వద్ద ఉన్న పుష్కర రేవులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలి వస్తారు. కార్తికమాసంలో, పర్వదినాల్లో ఈ ఆలయంలో శాలిగ్రామ, దీప, స్వయంపాక దానాలు చేస్తే కోర్కెలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ★ ఈ ఆలయంతో పాటు అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఒకే తరహా రాళ్లను వినియోగించినట్లు పురావస్తు శాఖ ఆధారాలు నిర్ధారించాయని స్థానిక అర్చకులు తెలిపారు.

కార్తికం.. దర్శనీయం

ఇలా చేరుకోవచ్చు..
తణుకు, రావులపాలెం ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా బస్సులు, ప్రైవేటు వాహనాల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. పాలకొల్లు నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉన్నాయి.

అలంకరణలో స్వామివారు

గురుకుల విద్యార్థులకు 'నీట్' శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్ పూర్తి చేసి నీట్‌కు సిద్ధమవుతోన్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా సమన్వయకర్త ఉమాకుమారి తెలిపారు. విజయవాడ అంబేడ్కర్ అధ్యయన కేంద్రంలో శిక్షణ ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు ఏలూరు గురుకుల సమన్వయకర్త కార్యాలయంలో లేదా గురుకుల విద్యాలయ ప్రధానాచార్యులను సంప్రదించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే 97055 15087 నంబరుకు ఫోన్ చేయాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యువతకు కంప్యూటర్..

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు డీఎల్‌టీసీ ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్, హార్డ్‌వేర్ కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఇంటర్, ఆపై కోర్సుల్లో ఉత్తీర్ణులై, 15-35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. ఔత్సాహికులు ఈ నెల 15లోపు కలెక్టరేట్ సమీప డీఎల్‌టీసీ కార్యాలయంలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 94934 82414 నంబరుకు ఫోన్ చేయొచ్చని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించండి: ఎన్టీఏ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏలూరు నగర పాలక సంస్థ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టీఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు కోరారు. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. అర్హులైన ఎస్జీటీలకు పాఠశాల సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. భాషా పండిత ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సబ్జెక్టుల వారీగా సీనియార్టీ జాబితా విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కనులపండువగా ప్రభ ఉత్సవం

రథంలో కొలువువైన స్వామి, అమ్మవార్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడైన భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ప్రభ ఉత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా జరిగింది. ముందుగా ప్రభలను విద్యుద్దీపాలు, పచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను రథంలో కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామికి హారతులిచ్చి ఉత్సవాన్ని ప్రారంభించారు. కోలాట భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పీజీటీ కొలువులు భర్తీ చేయండి: ఏపీటీఎఫ్

డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని హైస్కూల్ ప్లస్‌ల్లో ఖాళీగా ఉన్న పీజీటీ కొలువులు భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. పీజీటీలను పదో తరగతి వార్షిక పరీక్షల విధుల నుంచి మినహాయించాలని కోరారు. నగరపాలక పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయ సమస్యలను సిటిజన్ చార్టు ప్రకారం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు జిల్లా స్థాయి యువజనోత్సవాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు తెలిపారు. జానపద నృత్యం, జానపద గీతం, కవిత్వం, కథా రచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, భరత నాట్యం, కూచిపూడి, జానపద నృత్యం, వాయిద్య సంగీతం, ఇన్నోవేషన్ ట్రాక్ తదితరాల్లో పోటీలుంటాయన్నారు. 15-29 ఏళ్ల లోపు వయసున్న యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. సాంస్కృతిక పోటీల్లో ప్రథమ, ఇన్నోవేషన్ ట్రాక్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేత ఉమ్మడి పశ్చిమ జట్టు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించిన రాష్ట్ర అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి జిల్లా మహిళా జట్టు విజేతగా నిలిచింది. తుది పోరులో 54-52 పాయింట్ల తేడాతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జట్టుపై విజయదుందుభి మోగించింది. మంగళవారం హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు క్రీడాకారిణులు సమష్టిగా రాణించి గెలుపొందారు. విజేత ట్రోఫీ అందుకున్న జట్టును పలువురు అభినందించారు.

ట్రోఫీ అందుకుంటున్న మహిళా జట్టు

శ్రీవారి సేవలో బాల నటుడు

ఆశీర్వచనం అందుకుంటున్న బుల్లిరాజు, కుటుంబ సభ్యులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న బాల నటుడు బుల్లిరాజు కుటుంబ సమేతంగా ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని సోమవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వాగులో పడి.. అనంతలోకాలకు

రాజేశ్ రాజు (పాత చిత్రం)

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పూజకు వినియోగించిన పూలను నీటిలో వదిలే క్రమంలో ఓ వ్యక్తి కాలుజారి వాగులోపడి విగతజీవిగా మారిన ఘటన ఆగిరిపల్లి మండలం చిన్నఆగిరిపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లికి చెందిన వర్ధకవి రాజేశ్ రాజు(42) ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తారు. ఆయన ఇంటి దగ్గర శనివారం పూజలు చేశారు. అందులో వినియోగించిన పూలను ఆగిరిపల్లి-గన్నవరం ప్రధాన మార్గంలో ఉన్న కంపెనీ వాగులో వేసేందుకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు ఆయన కాలు జారి వాగులో పడి గల్లంతయ్యారు. కుటుంబ సభ్యులు, స్థానికులు జాలర్ల సాయంతో గాలింపు చేపట్టడంతో సోమవారం అతని మృతదేహం లభ్యమైంది. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు.

ఆవును ఢీకొని చోదకుడి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డుపై ఆవును ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. స్థానిక కండ్రికగూడేనికి చెందిన ధనుంజయరావు(44) కూలి పనులు చేస్తుంటారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంలో అశోక్‌నగర్ వైపు వస్తున్నారు. మార్గం మధ్యలోని దాదా పలావ్ సెంటర్ వద్ద రోడ్డుపై నున్న ఆవును ఢీకొని కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన ధనుంజయరావును స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పారిజాతగిరి ఆలయ కార్యవర్గం నియామకం


రామకృష్ణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయానికి నూతన ధర్మకర్తల మండలిని 12 మందితో ప్రభుత్వం నియమించిందని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా అల్లూరి రామకృష్ణ నియమితులయ్యారు. ట్రస్ట్ సభ్యులుగా అన్నాప్రగడ వీరరాఘవరావు, కన్నా గోపాలకృష్ణ, కొప్పుల నాగసురేంద్ర, ఎం.ప్రసాద్, ఆరేపల్లి నాని, దండు భవాని వెంకటలక్ష్మి, వడిగళ్ల లోవకుమారి, ఎం.ప్రియాంక, ముప్పిడి భాను, సత్యవాడ దివ్య ప్రసన్న నియమితులయ్యారు. ప్రధాన అర్చకుడు నల్లూరు రవికుమారాచార్యులు ఎక్స్ అఫిషియో సభ్యునిగా వ్యవహరిస్తారు. త్వరలో కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరగనుంది.

పోలీసులు అప్రమత్తం..
పోలవరం ప్రాజెక్టు వద్ద తనిఖీలు

ఎస్పీఎఫ్ చెక్‌పోస్టు సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్సై పవన్‌కుమార్

పోలవరం, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన కారు పేలుడు ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పై అధికారుల ఆదేశాలతో పోలవరం ప్రాజెక్టులో ఎస్పీఎఫ్ పోలీసులను అప్రమత్తం చేయడంతో పాటు సమీపంలో ఆగి ఉన్న వాహనాల వివరాలు సేకరించాలని సూచించినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి ఎస్పీఎఫ్ పోలీస్ చెక్‌పోస్ట్ ఆయన సందర్శించారు. తాజా పరిస్థితిని అక్కడి సిబ్బందికి వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటి వివరాలు చెప్పేవారు లేకపోతే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులోకి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

కోడి పందేలపై దాడి — 25 మంది అరెస్టు

అప్పనవీడు(పెదపాడు), న్యూస్‌టుడే: మండలంలో భారీగా నిర్వహిస్తున్న కోడి పందేలపై ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడి చేశారు. పెదవేగి సీఐ సీహెచ్ రాజశేఖర్ కథనం మేరకు.. అప్పనవీడులోని ఆయిల్‌పామ్ తోటలో ఫ్లడ్ లైట్ల మధ్య కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు దాడులు చేసి 25 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.76,100, 45 కోడి కత్తులు, 30 చరవాణులు, 20 ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కట్టా శారదా సతీశ్ కేసు నమోదు చేశారు. ఎవరైనా పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

ఎలుకల దాడి ఘటనలో ముగ్గురికి తాకీదులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థినులపై ఎలుకల దాడి ఘటనలో వసతి గృహ అధికారులకు సోమవారం సంజాయిషీ తాకీదులు జారీ చేశారు. సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వసతిగృహంలో రెండ్రోజుల కిందట ఆరుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచిన విషయం విదితమే. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. తదనుగుణంగా బాలికల వసతి గృహాధికారి, ఇద్దరు సహాయ వసతి గృహాధికారులకు తాకీదులు ఇచ్చామని వైద్య కళాశాల ప్రధానాచార్యురాలు సావిత్రి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తిగా పర్యవేక్షించాలని ఆదేశించామన్నారు. ఎలుకల కట్టడికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

చిక్కిన రెండు ఎలుకలు.. స్థానిక సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో ఎట్టకేలకు రెండు ఎలుకలు చిక్కాయి. వసతి గృహంలోని ఆరుగురు వైద్య విద్యార్థినులను ఎలుకలు కరిచిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వసతి గృహ సముదాయంలో 25 ర్యాట్ ప్యాడ్‌లు, 10 బోన్‌లు ఏర్పాటు చేశారు. ఓ బోనులో సోమవారం రెండు ఎలుకలు చిక్కినట్లు గుర్తించారు.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
Kakatiya Constructions Hiring now! Inviting Applications for Project Manager (Min 8-10 Yrs Exp.) and Junior Engineers (0-3yrs Exp.) Qualification Polytechnic/ B.Tech Civil / Degree. Mail: hrkakatiyaconshyd@gmail.com. ✆ 79813 18373.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.00 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

వైద్యుల సూచనలు పాటించండి

గర్భిణిని పరీక్షించి మందులు రాస్తున్న అరుణజ్యోతి

భీమడోలు, న్యూస్‌టుడే: గర్భిణులు ప్రతినెలా నిర్ణీత తేదీల్లో చికిత్స చేయించుకొని.. వైద్యుల సూచనలు పాటించాలని వైద్యాధికారులు అరుణజ్యోతి, ప్రదీప్ అన్నారు. ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్‌లో భాగంగా పూళ్ల పీహెచ్‌సీలో సోమవారం గర్భిణులను పరీక్షించారు. వారికి ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. రోజూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మణరావు, అనురాధ, పి.మావుళ్లమ్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ? దాబాక్కపురం కాలనీలో వీధి దీపాలు ఉదయం 5 గంటలకే నిలిపివేస్తున్నారు. దాంతో ఉదయపు నడకకు వెళ్లే వారితో ఇబ్బంది పడుతున్నారు. కుక్కలు వెంట పడుతుండటంతో ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోంది. - లలితకుమారి, స్థానికురాలు

✓ విషయాన్ని నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పవన్, ఇన్‌ఛార్జి విద్యుత్తు ఏఈ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పెదపాడు, న్యూస్‌టుడే: ఏలూరులో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో పెదపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వృత్తి విద్యకు సంబంధించి పది విభాగాల్లో పోటీలు జరగ్గా.. ఎనిమిది మంది విద్యార్థులు నాలుగు ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. వీటిలో రెండు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. విద్యార్థులు కె.అక్షయ, వి.చంద్రశ్రీ, ఎన్.రుద్రసాయిరాజ, ఆర్.కావ్యశ్రీని ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ● గోపన్నపాలెంలో ఈ నెల 8న నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పెదపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి రాపాక శ్యాంసుందర్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు తెలిపారు.

చిరుద్యోగి కుటుంబానికి బాసట

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యా వనరుల కార్యాలయంలో చిరుద్యోగిగా పని చేస్తున్న బాలిన రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబానికి ఉపాధ్యాయులు బాసటగా నిలిచారు. మండలంలోని ఉపాధ్యాయులు రూ.85,500 విరాళాలు అందజేయగా.. ఆ మొత్తాన్ని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఎంఈవో-1, 2 ఐ.శ్రీనివాసరావు, ఎ.భాస్కరకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు ఇస్తున్న ఉపాధ్యాయులు

రాత పుస్తకాల వితరణ

దెందులూరు, న్యూస్‌టుడే: విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ బి.వి.రమణమూర్తి, జె.రంగారావు అన్నారు. ఉండ్రాజవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం రాత పుస్తకాలు పంపిణీ చేశారు. దాతల సాయాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

అరాంతరంగా వదిలేసి.. అవస్థల పాల్జేసి!

అధ్వానంగా మారిన అసంపూర్తి రోడ్డు

నరకం చూస్తున్న ప్రయాణికులు, చోదకులు

పెదవేగి నుంచి రాట్నాలకుంటకెళ్లే రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది. సుమారు 3.9 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 2022 అక్టోబర్ 10న రూ.107.5 లక్షల అంచనాతో పనులు ప్రారంభించారు. 2023 అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. కంకర వేసి వదిలేశారు.

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే

పెదవేగి మండలంలోని పలు రహదారుల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా పనులు ప్రారంభించి, అసంపూర్తిగా వదిలేయడంతో ప్రయాణికులు, వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. కొన్నిచోట్ల రోడ్డు కంకర తేలిపోయి అధ్వానంగా తయారు కాగా, మరికొన్నిచోట్ల గుంతలమయంగా కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వ హయాంలోనూ పనులు పట్టాలెక్కకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. రాట్నాలకుంట నుంచి పామాయిల్ కర్మాగారానికి వెళ్లే ప్రధాన రహదారి ఛిద్రంగా తయారైంది. కర్మాగారానికి నిత్యం ఆటోలు, ట్రాక్టర్లు, లారీల్లో ఆయిల్ పామ్ గెలలు తరలిస్తుంటారు. రాళ్లు తేలిన మార్గంలో రాకపోకలు సాగిస్తూ కొందరు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రాధాన్యమున్నా..

పెదవేగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు వట్లూరులోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లొస్తుంటారు. ఈ మార్గం అధ్వానంగా తయారవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాధాన్యమున్న రహదారులను సైతం ప్రభుత్వం విస్మరించడంపై వాహనదారులు పెదవి విరుస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అసంపూర్తి రోడ్లను పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయా రహదారుల అధ్వాన స్థితిపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని, నిధులు రాగానే అభివృద్ధి చేస్తామని ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు.

వట్లూరు-దుగ్గిరాల రహదారి నిర్మాణానికి రూ.70 లక్షలు విడుదలయ్యాయి. కేవలం వట్లూరు నుంచి సీతారామపురం వరకు రోడ్డు నిర్మించి వదిలేశారు. సీతారామపురం నుంచి దుగ్గిరాల వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర పనులు చేయకపోవడంతో రోడ్డు గుంతలమయంగా మారి దిలా..

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగర ప్రజలంతా సుఖ, సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో అమ్మవార్ల జాతర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక ఆదివారపుపేట జాతర కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నగర వాసుల్లో ఆధ్యాత్మిక పెంపునకు జాతరలు, పండగలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆదివారపుపేట అమ్మవార్ల జాతరను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

జాతర కరపత్రం ప్రదర్శిస్తున్న చంటి తదితరులు

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

భీమడోలు, న్యూస్‌టుడే: కక్షిదారులకు సాంత్వన చేకూర్చేలా, సత్వర న్యాయ సేవలందించేలా డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భీమడోలు న్యాయస్థానం సివిల్ న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎస్.ప్రియదర్శిని నూతక్కి తెలిపారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. భీమడోలు న్యాయస్థానం పరిధిలోని భీమడోలు, దెందులూరు, ద్వారకాతిరుమల మండలాలవారు వినియోగించుకోవాలని చెప్పారు. ఆయా మండలాల కక్షిదారులు రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్సు, బిల్స్, ఫైనాన్స్ తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సమస్యలున్న వారు కేసుల పరిష్కారానికి న్యాయవాది ద్వారా లేదా టోల్‌ఫ్రీ నంబరు 15100 ద్వారా సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రియదర్శిని నూతక్కి

చివరి ధాన్యపు గింజా కొంటాం

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గుండుగొలను సొసైటీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు శిరిబత్తిన కొండబాబు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ధాన్యం విక్రయించిన రైతుల బ్యాంకు ఖాతాలకు 48 గంటల్లోపు నగదు జమ చేస్తామన్నారు. అనంతరం ధాన్యం తేమ శాతం పరీక్ష విధానాన్ని, ఇతర విభాగాలను పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం లోడు లారీని జెండా ఊపి మిల్లుకు తరలించారు. ఏడీఏ ఉషారాణి కుమారి, ఏవో ఉషారాణి, తహసీల్దారు బి.రమాదేవి, ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి, పట్నాల వెంకటేశ్వరావు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న ధర్మరాజు, వీరాంజనేయులు

మెరుగైన వసతుల కల్పనకు కృషి

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన్ను ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ రంగనాథస్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చింతమనేని మాట్లాడుతూ.. వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి, తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. వాటన్నింటికీ నిర్ణీత గడువులోపు అధికారులు పరిష్కార మార్గం చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



ఎమ్మెల్యే ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రంగనాథస్వామి

ప్రభుం ప్రాణనాథం.. విభుం విశ్వనాథం

ఏలూరు: మహానందికి పూజలు చేస్తున్న భక్తులు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. దేవదేవుణ్ని ముక్కంటికి అభిషేకాలు, అర్చనలు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఏలూరు కొత్తపేటలోని అమరేశ్వరాలయంలో స్వామివారికి క్షీరాభిషేకం చేశారు. అమీనాపేటలోని రామాలయంలో దీపాలు వెలిగించారు. పెదపాడు మండలం వసంతవాడలోని సుగ్రీవ లింగేశ్వరస్వామి, దెందులూరులోని విశ్వనాథస్వామి, ఉంగుటూరు మండలం కైకరంలోని రామలింగేశ్వరస్వామి, గణపవరం మండలం సరిపల్లెలోని రాజరాజేశ్వరస్వామి, నిడమర్రు మండలం పెదనిండ్రకొలను భీమేశ్వరస్వామి, మందలపర్రు నీలకంఠేశ్వరస్వామి, భీమడోలు భీమేశ్వరస్వామి ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఆలయావరణల్లో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

సరిపల్లెలో.. మందలపర్రులో.. భీమడోలులో..

ఏలూరు: కార్తిక దీపానికి హారతి ఇస్తున్న అర్చకుడు

ఏపూరు: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నేత్రపర్వంగా శ్రీమానోత్సవం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: తూర్పువీధి గంగానమ్మ జాతరలో భాగంగా సోమవారం శ్రీమానోత్సవం నిర్వహించారు. జాతరలో భాగంగా జనవరి 26న అమ్మవార్లను సాగనంపే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కొర్ల బండి తయారీకి ఎంపిక చేసిన సుమారు వందేళ్ల వయసున్న వేప చెట్టుకు భక్తులు పూజలు చేశారు. అనంతరం వృక్షాన్ని తొలగించి భారీ వాహనంలో నగర వీధుల్లో ఊరేగించారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

సాంకేతిక పరిశోధనలపై దృష్టి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్(ఐఈఈఈ) ఛైర్మన్ ఆచార్య ఎస్.లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ చాప్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఐఈఈఈ తరహా అంతర్జాతీయ వేదికలు విద్యార్థుల సాంకేతిక దృష్టిని విస్తరిస్తాయన్నారు. ఎస్ఏసీ వైస్ ఛైర్మన్ పి.శివకుమార్, కళాశాల కరస్పాండెంట్ మల్లికార్జునుడు, సీఆర్‌ఆర్ విద్యాసంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు కె.హరిరామకృష్ణరాజు, ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలు!

పేరు | గ్రామం | తల్లిదండ్రులు | విభాగం | లక్ష్యం

దేశం తరఫున ఆడతా..
చిన్నం బబ్లూ | పెదనిండ్రకొలను | రేఖ, ముసలయ్య | అండర్-17 కబడ్డీ | జాతీయ క్రీడాకారుడు

పోలీసునవుతా
ఎం.జశ్వంత్ | తోకలపల్లి | భాగ్యలక్ష్మి, నరసింహారావు | అండర్-14 బేస్‌బాల్ | పోలీసు

★ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
★ జాతీయ స్థాయికి ఎదుగుతామని ధీమా

వారంతా పల్లెటూరి పిల్లలు. ఇటు చదువులో, అటు క్రీడల్లో రాణిస్తున్నారు. అరకొర వసతులున్న మైదానాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో సాధన చేస్తున్నారు. ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకొని.. వివిధ క్రీడాంశాల్లో సత్తా చాటుతున్నారు. తల్లులు గృహిణులుగా ఆలనాపాలనా చూస్తుండగా.. తండ్రులు వ్యవసాయ కూలీలుగా బిడ్డలు అభ్యున్నతికి కష్టపడుతున్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. అక్కడా విజయాల పరంపర కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మట్టిలో మాణిక్యాలుగా నిలుస్తున్న తోకలపల్లి, పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలల విద్యార్థుల లక్ష్యాలు తెలుసుకుందామా..! - న్యూస్‌టుడే, నిడమర్రు

నర్సుగా సేవలందిస్తా
పి.తేజశ్రీ | తోకలపల్లి | లక్ష్మి, కోట సత్యం | అండర్-14 సాఫ్ట్‌బాల్ | నర్సు

సర్కారు కొలువే
జి.లక్ష్మీ సంధ్యారాణి | తోకలపల్లి | సత్యవేణి, లక్ష్మణ్ | అండర్-14 బేస్‌బాల్ | ప్రభుత్వ ఉద్యోగం

వైద్యురాలినవుతా..
జి.సింధూజ | తోకలపల్లి | సుబ్బలక్ష్మి, సోమరాజు | అండర్-14 బేస్‌బాల్ | వైద్యురాలు

ఐపీఎస్ లక్ష్యం
ఎస్.భార్గవ్ | తోకలపల్లి | పార్వతి, నాగరాజు | సాఫ్ట్‌బాల్ | ఐపీఎస్

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ దీక్ష

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద గణపవరానికి చెందిన క్రొవ్విడి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణ శివారు చినరంగనిపాలెంలో తన తల్లి కమలాదేవికి, తనకు 39 సెంట్ల స్థలం ఉందన్నారు. 2009లో ఆ భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. మూడేళ్ల కిందట ఓ మహిళ అన్‌రిజిస్టర్ వీలునామా సృష్టించి నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన ఒక ఉద్యోగి సహాయంతో కొందరు వ్యక్తులకు తమ భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఆ ఉద్యోగి ఉండిలో ప్రస్తుతం పనిచేస్తున్నారన్నారు. గత మూడేళ్లుగా ఈ అంశంపై రెండు జిల్లాల అధికారులకు విజ్ఞాపనలు అందిస్తూ, పోరాడుతూనే ఉన్నానని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలు.. ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణపై ఉన్నతాధికారులు నియమించిన ప్రత్యేక అధికారుల బృందం చేపట్టిన తనిఖీలు సోమవారం కొనసాగాయి. నిబంధనలు అతిక్రమించి ఏమైనా రిజిస్ట్రేషన్లు జరిగాయా.. అనే అంశంపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేస్తున్నారని తెలుస్తోంది.

దేవదాయ ధర్మదాయ శాఖ
షాపు నందు వ్యాపారం చేసుకొను లైసెన్సు ఫీజు హక్కునకు
టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ ధర్మదాయ శాఖ ఏలూరు జిల్లా, గవరవరం, ఏలూరు టౌనులో గల శ్రీ నల్లా బసవ లింగం సత్రం పూర్తి హక్కు భుక్తములో ఉన్న శనివారపు పేట పంచాయతీ డోర్ నెం: 11-30లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా షాపు నెం: 3 సర్వే నెం: 18/3((10x12) లైసెన్సు ఫీజు హక్కునకు దేవదాయ శాఖ అధికారి వారి పర్యవేక్షణలో సత్రం వద్ద ది.21.11.2025 శుక్రవారం ఉదయం 11.00 గం.లకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు రూ.5000/- లు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.
ఇతర పాట షరతులు పాటకు ముందు చదివి వినిపించబడును.
స్థలం: ఏలూరు సం/- ఛైర్మన్, ధర్మకర్తలమండలి
ది. 11.11.2025 మరియు కార్యనిర్వహణాధికారి
సెల్ నెం: 9948217594

ప్రైవేటీకరణ నిర్ణయం తగదు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయం తగదని, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు డిమాండ్ చేశారు. నారాయణపురంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

పోటీతత్వం అవసరం

గణపవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు సూచించారు. ఇటీవల ఏలూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో అర్ధవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.సందీప్, బి.లావణ్య ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వారిని సోమవారం రామాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఏలూరు విద్యా విభాగం: గోపన్నపాలెం వ్యాయామ విద్య కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సూర్య పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. ఖోఖోలో ఎస్‌కే మోబినా, ఎం.హర్షిత, లాంగ్‌జంప్‌లో డి.సత్యమణికంఠ, పరుగులో ఎ.వివేక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని డైరెక్టర్ చంద్రశేఖరరావు ఆకాంక్షించారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

'యాదవ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించండి'

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: యాదవ కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూ.5 వేల కోట్లు కేటాయించి, సంఘాభివృద్ధికి తోడ్పాటునందించాలని యాదవ జాతీయ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక సంఘ జిల్లా భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 18 శాతం జనాభా ఉన్న యాదవులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలన్నారు. పాల ఉత్పత్తుల కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవులను యాదవులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ-డీలుగా ఉన్న యాదవులను బీసీ-ఏలుగా మార్చాలని ఆయన కోరారు. సంఘ నాయకులు శ్రీనివాస్, గోపాలకృష్ణ, రామారావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారాలు రేపు

భీమడోలు, న్యూస్‌టుడే: తెదేపా ఉంగుటూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండల, గ్రామ, బూత్, యూనిట్ కమిటీల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు తెలిపారు. భీమడోలులోని పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. తదనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

విద్యార్థి దశ కీలకం

దెందులూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమని ప్రధానాచార్యుడు నతానియేలు అన్నారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో వాలీబాల్‌పై నాలుగు రోజుల పాటు నిర్వహించిన కార్యశాల సోమవారంతో ముగిసింది. నతానియేలు అధ్యక్షత వహించారు. కార్యశాల కన్వీనర్ డాక్టర్ వై.పోలిరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) సీనియర్ వాలీబాల్ శిక్షకుడు కె.వి. రమణరావు కార్యశాల ప్రయోజనాలు, వాలీబాల్‌లో మెలకువలు, నైపుణ్యాలు తదితరాలపై అవగాహన కల్పించారు. అనంతరం రమణరావును ఘనంగా సత్కరించారు.

రమణరావును సత్కరిస్తున్న నతానియేలు, సిబ్బంది

దేవదాయ ధర్మదాయ శాఖ
చేపల చెరువుల నందు చేపలు పెంచుకొను లైసెన్సునకు టెండర్-కమ్-బహిరంగ వేలం పాట ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన చేపల చెరువులు తమ స్వంత ఖర్చులతో బాగుచేసుకొని చేపలు పెంచుకొను లైసెన్సునకు అప్పగించిన తేది నుండి ఐదు సంవత్సరముల కాలమునకు, 1 సంవత్సరం లైసెన్సు సొమ్ము అడ్వాన్సుగా చెల్లించు పద్ధతిపై దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కమ్ బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున, ఆసక్తి గలవారు రూ.10000/-లు చొప్పున ధరావతులు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను. మరిన్ని వివరములకు ఈ దిగువ సెల్ నెంబర్లకు సంప్రదించగలరు.

వ.నెం	దేవస్థానము పేరు	చెరువు గల గ్రామం	ఆర్.యస్.నెం.	విస్తీర్ణం య.సెం.	వేలంపాట జరుగు ప్రదేశం, తేదీ, సమయం
1	శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము, రాచూరు	రావులపర్రు (గ్రా) ఉంగుటూరు (మం)	275 (L.P.No. 789)	3.27	శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము, రాచూరు ది. 22.11.2025 శనివారం ఉదయం గం.11.00లు
2	శ్రీ మాధవస్వామివారి దేవస్థానము, రాచూరు	రావులపర్రు (గ్రా) ఉంగుటూరు (మం)	267 (L.P.No. 790)	4.10	

గ్రామం: రాచూరు, తేది: 10.11.2025. సం/- కార్యనిర్వహణాధికారి, సెల్ నెం. 9848295603

ఏలూరు మండలం జాలిపూడి బాబూఖాన్ గూడేనికి చెందిన ఎన్.మురళీకృష్ణ బాల్యం నుంచే వైకల్యంతో బాధపడుతున్నారు. ఈయనకు 90 శాతం వైకల్యమున్నట్లు వైద్యులు ధ్రువపత్రం అందజేశారు. నడవలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మురళీకృష్ణకు తల్లి లేకపోవడంతో.. ఆలనాపాలనా అంతా తండ్రి శ్రీనివాసరావుపై పడింది. ప్రస్తుతం దివ్యాంగుల విభాగంలో నెలకు రూ.6 వేల మాత్రమే పింఛను లభిస్తోంది. ఈ మొత్తం పోషణకు చాలకపోవడంతో నెలకు రూ.15 వేలు అందించాలని శ్రీనివాసరావు కోరుతున్నారు.

● పెదవాడు ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టి గిరిజన రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు పెదవాగు ప్రాజెక్టు నిర్వహణను పట్టించుకోకపోవడంతో వందలాది ఎకరాలకు నీరందకుండా పోతోందని, రాష్ట్ర విభజనానంతరం సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పెదవాగు ప్రాజెక్టుకు వెంటనే మరమ్మతులు చేయాలని వినతిపత్రం అందజేశారు.

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే

వింటారని.. పరిష్కరిస్తారని!

'మీ కోసం'లో బాధితుల వేడుకోలు

మండల స్థాయిలో అర్జీలిచ్చి విసిగిపోయారు. ఉన్నతాధికారులైనా తమ వెతలు వింటారని.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న కొండంత ఆశతో వ్యయప్రయాసలకోర్చి ఏలూరు వచ్చారు. కలెక్టరేట్‌లో అధికారులు కలిసి వినతులు అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని.. తమకు సాంత్వన చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. పలువురు బాధితుల గోడు ఇది..

ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రానికి వందలాది మంది భక్తులు వస్తుంటారు. వెంకటకృష్ణాపురం నుంచి ద్వారకాతిరుమల వెళ్లే రోడ్డు కొండ ప్రాంతం కావడంతో విష సర్పాలు తిరుగుతున్నాయి. దాంతో భక్తులు భయాందోళనలకు లోనవుతున్నారని ప్రసాదరావు తెలిపారు. హనుమాన్ జంక్షన్, ఏలూరు తదితర ప్రాంతాల నుంచి ఇదే మార్గం మీదుగా కాలినడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం వీధి దీపాలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

● ఏలూరు కొబ్బరితోట వినాయక గుడి వీధిలో భూగర్భ డ్రెయినేజీ నిమిత్తం గోతులు తవ్వేశారు. వాటిని పూడ్చకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. పాడైన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు అర్జీ సమర్పించారు.

నిబంధనలు పాటించక.. నాణ్యత లేక!

పదికాలాల పాటు మన్నికగా ఉండాల్సిన రహదారుల నిర్మాణాల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో మూణ్నాళ్లకే దెబ్బతింటున్నాయి. కొన్నాళ్లకే పగుళ్లు ఏర్పడి రాకపోకలకు ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. కనీసం 20 ఏళ్లపాటు సేవలందించాల్సిన రహదారులు.. నెలలకే పాడవుతున్నాయి. రహదారి అంచులు సరిగా పూడ్చకపోవడంతో సమస్య నెలకొంటోంది. పెదపాడు మండలంలోని పెదపాడు, నాయుడుగూడెం, అప్పనవీడు, ఏపూరు తదితర గ్రామాల్లో సీసీ రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, పెదపాడు

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ది గర్ల్‌ఫ్రెండ్
అంబిక మినీ	ప్రిడేటర్ బ్యాండ్‌ల్యాండ్స్
సాయిబాలాజీ	తెలుసు కదా
బాలాజీ	కృష్ణలీల
సత్యనారాయణ స్క్రీన్ 1	ధామా
సత్యనారాయణ స్క్రీన్ 2	డ్యూడ్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	జటాధర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	కర్మణ్యే వాధికారస్తే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	మాస్ జాతర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రిడేటర్ బ్యాండ్‌ల్యాండ్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	జటాధర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
K.K.S.టవర్స్, R.R.పేట బ్రాంచ్, ఏలూరు
107 YEARS
ఖాతాదారులకు, డిపాజిటర్లకు, ప్రజలందరికీ విశిష్ట సేవలందిస్తున్న
చీఫ్ మేనేజర్ శ్రీ G.జ్యోతి స్వరూప్ గార్కి,
బ్యాంక్ సిబ్బంది కి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ కుసుమహరనాథ ఆగ్రో ప్యూరల్ ప్రై॥ లిమిటెడ్ M.D.S.V.K.N.P.C. రాజు, విజయరాయి
శంకర నేత్ర చికిత్సాలయ డా॥ నాదెళ్ళ విష్ణువర్ధన్, R.R.పేట, ఏలూరు
సాయి పవన్ మెడికల్ ఏజెన్సీస్ పార్ట్‌నర్స్: రామ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, తూర్పు వీధి, ఏలూరు
ROSHINI TECH CIVIL SERVICES M.Raju, పత్తేబాద, ఏలూరు
శ్రీ వెంకటరమణ మోడరన్ రైస్‌మిల్ ప్రొ॥ నేరెళ్ళ సత్యనారాయణ, వీరపనేనిగూడెం (ఏలూరు)
శ్రీ కోట మహాలక్ష్మి రైస్ ఇండస్ట్రీస్ కొండపర్వ, NTR జిల్లా

(c) eenadu

పోలవరం

• పోలవరం • చింతలపూడి

పట్టిసీమ రేవులో పటిష్ఠ బందోబస్తు

పర్యవేక్షిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తిక సోమవారం కావడంతో భక్తుల రద్దీని పురస్కరించుకుని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు రేవు, ఆలయం, ఇసుక తిన్నెలపై బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్నానాల రేవులో మహిళా పోలీసులను నియమించారు. రేవుపాటదారుడు రాకపోకలకు వీలుగా రెండు లాంచీలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఊరట చెందారు. సీఐ, ఎస్సైలు బాలాసురేశ్‌బాబు, పవన్‌కుమార్ ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం మారుతీనగర్‌లో మురుగునీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నాం. **- రాజారావు, విశ్రాంత ఉపాధ్యాయుడు**
✔ చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, కమిషనర్**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? ఐసీఐసీఐ బ్యాంకు కూడలి నుంచి తాగునీటి ట్యాంకు వరకు రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. **- సుబ్బారావు**
✔ సమస్య ఉన్నంత మేర రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పరిష్కరిస్తాం. **- సురేశ్, ఏఈ, పంచాయతీరాజ్**

అవస్థలకు అనుసంధానం!

రోడ్లేసినా.. కల్వర్టులు సరిగా లేక ఇబ్బందులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో చాలా చోట్ల రహదారుల మధ్య అనుసంధానం సరిగా లేక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోడ్లను కలిపే డ్రెయిన్లపై కల్వర్టులు సరిగా కట్టకపోవడం, అంతర్గత రహదారి నుంచి ప్రధాన రహదారిలోకి వెళ్లే చోట డ్రెయిన్లపై ప్లేట్లు (రాళ్లు) సరిగా లేకపోవడం వంటివి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. సంవత్సరాల తరబడి ఇటువంటి ఇబ్బంది ఉంటున్నా.. పురపాలక సంఘం పరిష్కారంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు.


ఎస్సీ కాలనీ రోడ్డులో ఇలా..

ప్రమాదకరంగా.. సాయిబాలాజీ టౌన్ షిప్ పార్కు నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే అనుసంధాన రోడ్డు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ డ్రెయిన్‌పై కల్వర్టు కట్టాలి. డ్రెయిన్‌పై రెండు రాళ్లు వేసి వదిలేశారు. సగమే ఉన్న ఈ రోడ్డులో ద్విచక్రవాహనాలు మినహా కార్లు, ఆటోలు ప్రయాణించే దారి లేదు. రూ.లక్షలు వెచ్చించి రోడ్డు వేసినా.. వాహన రాకపోకలకు వీలు లేని దుస్థితి కల్వర్టు లేని కారణంగా నెలకొంది.

రాళ్లు లేచి.. అధ్వానంగా.. పట్టణంలోని 15 వార్డులో రైతు బజారుకు వెళ్లే రోడ్డులో డ్రెయిన్‌పై రాళ్లు లేచి అప్రోచ్ అధ్వానంగా ఉంది. అశ్వారావుపేట ప్రధాన రహదారి నుంచి నేరుగా రైతు బజారుకు వెళ్లే మార్గం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. రాళ్లు తొలగించి అప్రోచ్ బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మరి కొన్ని.. ఉప్పలమెట్టలోనూ పలు అంతర్గత రహదారులు రాకపోకలకు అనువుగా లేవు. రామచంద్రపురం సచివాలయం పరిధిలోని శిఖామణి చర్చి ఎదురు వీధి నుంచి శ్రీరామ్‌నగర్‌కు వెళ్లే రోడ్డు అనుసంధానం సరిగా లేదు. డ్రెయిన్‌పై వేసిన రాళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. 'అవసరమైన చోట కల్వర్టులు కట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.' అని పురపాలక కమిషనర్ కేవీ రమణ తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి కిశోర్‌కుమార్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి చట్టాలతో పాటు ప్రభుత్వం అందించే పథకాలపైనా అవగాహన కలిగి ఉండాలని జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సిహెచ్ కిశోర్‌కుమార్ అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. డిసెంబరు 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ స్థాపించి 107 సంవత్సరములు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా మా ఖాతాదారులకు మరియు శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు.
M. సతీష్‌రెడ్డి, చీఫ్ మేనేజర్
మరియు సిబ్బంది, ద్వారకాతిరుమల బ్రాంచి

విద్యార్థుల నమూనా పార్లమెంట్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులతో నమూనా పార్లమెంట్ నిర్వహించారు. చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్. ప్రసాద్‌బాబు మాట్లాడారు. విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన, నాయకత్వ లక్షణాలు అలవర్చేందుకు ఈ కార్యక్రమాలు దోహదం పడతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు, అధ్యాపకులు మధు, అశోక్, సన్యాసిరావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు విజ్ఞప్తి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. కొయ్యలగూడెంలో అగ్నిమాపక కేంద్రం మంజూరు, వ్యాపార సముదాయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీంతో పాటు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పాఠశాలల భవనాలను పునర్‌ నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఈ నెల 11, 12 తేదీల్లో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపు, సొంత ఆదాయం పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన వివరించారు.

పారిజాతగిరిలో సామూహిక సత్యవ్రతాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవారి క్షేత్రంలో కార్తిక సోమవారం సందర్భంగా రమాసత్యనారాయణస్వామి సామూహిక వ్రతం నిర్వహించారు. సుమారు 150 మంది దంపతులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకుడు నల్లూరి రవికుమారాచార్యులు, అర్చకులు రఘుతేజ, కుమార్, రామావతారాచార్యులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ముప్పన శ్రీనివాస్ అన్నప్రసాద వితరణ చేశారు. ఈవో రవికుమారాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆంజనేయస్వామికి లక్ష తమలపాకుల అర్చన.. జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం లక్ష తమలపాకులతో స్వామికి అర్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. సోమవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,82,050 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

సత్యదేవుడికి ప్రత్యేక పూజలు.. చింతలపూడి, న్యూస్‌టుడే: అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన రంగాపురంలోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ.. కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మంగపతిదేవిపేటలో గ్రామదేవత పోతురాజు సోమాలమ్మ విగ్రహ ప్రతిష్ఠను గ్రామస్థులు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని రైతులకు పొలంలో అమ్మవారి విగ్రహం దొరకడంతో స్వయంభూగా భావించి ప్రతిష్ఠ చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.

దళారుల మాటలు నమ్మొద్దు

వేలేరుపాడు గ్రామీణ: పోలవరం పరిహారం విషయంలో దళారుల మాటలు నమ్మొద్దని జనసేన మండలాధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు దళారులు మండలంలో తిరుగుతున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తేవాలన్నారు.

కల్లు నమూనాల సేకరణ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం ప్రగడవరంలో కల్లు నమూనాలు సేకరించినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ సోమవారం తెలిపారు. కామవరపుకోటలో గొలుసు దుకాణంపై దాడి చేసి అయిదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో పోలవరం-1, 3, పట్టిసీమ, గూటాల-1, 2 ప్రగడపల్లి వద్ద ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సాయిరాజు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, సొసైటీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయాధికారి రాంబాబు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నాణ్యత కలిగిన గోనె సంచులు ఉచితంగా అందజేస్తామన్నారు. సమావేశంలో ఉప ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న రేంజర్ వలీ

అటవీ అమరవీరులకు నివాళులు

పోలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం అటవీశాఖ కార్యాలయం వద్ద సోమవారం కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో మరణించిన వారి చిత్రపటాలకు రేంజర్ ఎస్కే వలీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవుల సంరక్షణకు వారు చేసిన సేవలను కొనియాడారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కన్నాపురం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద అటవీ అమరవీరుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉప రేంజ్ అధికారి జారం ప్రభాకర్ ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన రహదారులపై ర్యాలీ చేసి, కన్నాపురం- కేఆర్‌పురం మార్గంలోని కూడలి వద్ద మానవహారం ప్రదర్శించి మౌనం పాటించారు.

దిప్పకాయలపాడు సమీపంలో తూర్పు కాలువపై గల పైపు కల్వర్టుపై పెద్ద గొయ్యి పడింది. భారీ వర్షాలకు కల్వర్టు శ్లాబ్ దెబ్బతిని అడుగున అప్రోచ్ కోసం పోసిన మట్టి కొట్టుకుపోయింది. కాంక్రీటు అడుగున గుల్లగా మిగిలింది. కిచ్చప్పగూడెం, వంకబొత్తప్పగూడెంతో పాటు ఎస్సీపేటకు వెళ్లే క్రమంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాగుల ఉద్ధృతి సమయంలో వరద కల్వర్టుపై ప్రవహించడంతో గొయ్యి కారణంగా ప్రయాణానికి ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై చిన్న నీటివనరుల శాఖ కొయ్యలగూడెం సెక్షను ఏఈ రాహుల్ భాస్కర్ మాట్లాడుతూ.. కల్వర్టు మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ**

చింతలపూడి- ఏలూరు ప్రధాన రహదారిలో వెలగలపల్లి సమీపంలో భారీ గోతులు పడటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇటు ప్రయాణం అంటేనే వణికిపోతున్నారు. సుమారు 2 కి.మీ. దూరం పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులకు రాత్రి సమయంలో ఈ గోతులు సక్రమంగా కనిపించకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారు. కనీసం మరమ్మతులు అయినా చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. త్వరలోనే రహదారి మరమ్మతు పనులు చేపడతామని ఆర్ అండ్‌బీ డీఈ శ్రీకర్ తెలిపారు. **- న్యూస్‌టుడే, చింతలపూడి**

ఏకాభిప్రాయం మేరకే కమిటీల నియామకం

చింతలపూడి, న్యూస్‌టుడే: తెదేపా మండల, పట్టణ కమిటీల నియామకంలో ఎటువంటి వివాదాలు లేకుండా ఏకాభిప్రాయం మేరకు చేపడదామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. ఏలూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో చింతలపూడి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలతో చింతలపూడి, ఏలూరు ఎమ్మెల్యేలు రోషన్‌కుమార్, బడేటి చంటిలతో సోమవారం సమావేశం నిర్వహించారు. పార్టీ కమిటీల ఎంపికలో ఏకాభిప్రాయం కోసం సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా కమిటీల ఎంపిక ఉంటుందని, నాయకుల అభిప్రాయాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని సూచించినట్లు సమాచారం. సమావేశంలో ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ మందలపు రవి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ముత్తారెడ్డి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అప్రమత్తం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: దిల్లీలో కారు పేలుడు నేపథ్యంలో పట్టణంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆధ్వర్యంలో పట్టణంలోని లాడ్జిలు, బస్టాండ్, ఇతర రద్దీ ప్రాంతాలను సోమవారం రాత్రి పోలీసులు తనిఖీలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఏఎస్పీ తెలిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రగతి ఫౌండేషన్ గురుదేవోభవ నేషనల్ అవార్డును స్థానిక రామచంద్రపురం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని తుమ్మల నిర్మల అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అందించిన ఉత్తమ సేవలకు గాను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డును నిర్మలకు అందజేశారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు నిర్మల సోమవారం తెలిపారు.

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. కేఆర్‌పురం ఐటీడీఏలో సోమవారం ఆయన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించి వినతులు స్వీకరించారు. పోలవరం నిర్వాసితులు పలువురు ఆర్అండ్ఆర్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. దాదాపు 20 అర్జీలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

పేదల కాలనీలో దారుల ఏర్పాటు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బొర్రంపాలెంలోని పేదల కాలనీ వాసులు కొద్దికాలంగా దారులు లేక ఇబ్బంది పడుతుండటంతో వైకాపా నాయకుడు పెండ్యాల అభిషేక్‌బాబు తన సొంత నిధులతో పొక్లెయిన్‌తో దారులు ఏర్పాటు చేయించారు.

ఆర్థిక సాయం అందజేత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కన్నాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న దర్జీ కంఠస్ఫూర్తి రమణరాజు వైద్య ఖర్చుల నిమిత్తం కొయ్యలగూడెం విలియహోం గణపతి రామా టైలర్స్ సేవాసంఘం సభ్యులు రూ.5 వేలను సోమవారం అందజేశారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

టి.నరసాపురం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో గోపన్నపాలెంలో ఈ నెల 8న నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో బొర్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్.సంధ్య, సీహెచ్ చైతన్య, బి.ప్రేమ్‌కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు అహ్మద్ ఆలీ తెలిపారు. అనకాపల్లిలో ఈనెల 22న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని వ్యాయామోపాధ్యాయుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను సోమవారం ఉపాధ్యాయులు అభినందించారు.

తూర్పుయడవల్లి విద్యార్థిని ప్రతిభ.. కామవరపుకోట, న్యూస్‌టుడే: తూర్పుయడవల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మరీదు సంధ్యారాణి ఈ నెల 8న గోపన్నపాలెంలో జరిగిన అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు పీఈటీ జి.రవి తెలిపారు. దీంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి కృష్ణాజిల్లా మచిలీపట్నంలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు.

'మీ కోసం'లో అర్జీల వెల్లువ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో ఎంపీ రమణ మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 20 అర్జీలు నమోదయ్యాయి.

పోలీస్ శాఖలో ఖాళీల భర్తీకి వినతి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్‌శాఖలో ఖాళీలు భర్తీ చేయాలంటూ ఏఐవైఎఫ్ నాయకులు చింతలపూడి తహసీల్దార్ ప్రమద్వారకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు తొర్లపాటి రాజు మాట్లాడుతూ.. 2022 నోటిఫికేషన్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు శిక్షణ కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లిలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సంబంధిత అధికారులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి సరిహద్దు ప్రాంతాల మీదుగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, సత్తుపల్లి, హైదరాబాద్‌లకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదన్నారు. తన పేరును ఉపయోగిస్తూ ఇటీవల కొంతమంది అక్రమదారులు ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు తెర తీసినట్లు సమాచారం అందిందని, అటువంటి వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రహదారికి మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురం, బంధంచర్ల గ్రామాల నుంచి గండిగూడెం వెళ్లే రహదారికి మరమ్మతులు చేయించాలంటూ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. 20 ఏళ్లుగా ఈ రహదారికి మరమ్మతులు చేయించకపోవడంతో పూర్తిగా ధ్వంసమైందని వాపోయారు. గతంలో తమ గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని, రహదారి బాగా లేక అదీ రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

పోలవరం, న్యూస్‌టుడే: మద్యం తాగి వచ్చి భర్త చేస్తున్న వేధింపులు తాళలేక వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికుల కథనం ప్రకారం.. ప్రగడపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత భర్త నిత్యం మద్యం తాగి వచ్చి ఇంటి వద్ద గొడవ చేస్తున్నారు. అది ఆమె భరించలేకపోయింది. సోమవారం ఉదయం పురుగు మందు తాగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి వెంటనే పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

అంకాలగూడెంలో చోరీ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అంకాలగూడెం కోళ్ల ఫారాల స్థలాల్లో నివాసం ఉంటున్న కాసాని సుబ్బారావు అనే వ్యక్తి ఇంట్లో సోమవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గేటు తాళం పగలగొట్టి లోపలకు ప్రవేశించి బీరువాలోని రూ.5 లక్షల నగదు, 8.75 కాసుల బంగారు నగలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. సుబ్బారావు తాపీ పనికి వెళ్లగా.. అతని భార్య స్థానికంగా ఉన్న వాటర్ ప్లాంట్‌లో పనికి వెళ్లిన సమయంలో చోరీ జరిగింది. సంఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
(Senior Division)
EP 4/2025 OS 357/2017
Between :
Madavarapu Venkata Naga Rajendra Rao..- DHR
V/S
Smt.Mumedi Styavathi.. - JDR
పై నెంబర్ గ్రంథములోని JDR స్వాధీన హక్కు భుక్తములో ఉన్న లోగడ జప్తు చేసిన ఈ దిగువ షెడ్యులు ఆస్తిని ది. 27-11-2025 వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట బహిరంగముగా వేలము వెయ్యబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలిచువారు పై తేదీన తమ ఆధార్ కార్డులతో వచ్చి వేలములో పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది.
షెడ్యూలు
West Godavari District, Bhimadolu S.R.O.
Dwarakatirumala Mandal Ramsingavaram
Gramapanchayiti, I.S.Jaganadhapuram,Covered
By R.S.No:334/2D in an extent of A.C 0.55 cents
bounded by
EAST = Panchayat cheruvu and Path way
South = Land of Tummala Krishna and Others
West = Land of Tummala Satyamma
North = Land of Mummidi Venkata Swamy
Within the above boundaries an extent of Ac.0.55 cents of land with all easementary rights etc.
DHR VALUE : 5,00,000
AMEENA VALUE : 8,00,000
MARKET VALUE : 6,60,000
ఇట్లు
P. NAGAMELLESWARA RAO
ADVOCATE
ELURU
CELL : 94405 96184



నూజివీడు

• నూజివీడు • కైకలూరు

మెనూ పాటించకుంటే చర్యలు

చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న డీవైఈవో రవీంద్రభారతి

ఆరుతెగలపాడు (కలిదిండి), న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత, రుచి ఉండాలని డీవైఈవో రవీంద్ర భారతి వంట ఏజెన్సీలకు సూచించారు. ఆరుతెగలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంట చేసేటప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, శుద్ధి చేసిన తాగునీరు అందించాలన్నారు. మెనూ పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి విద్యార్థి బడిలోనే భోజనం చేసేలా చూడాలని సూచించారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నున్న శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు పత్రాన్ని అందజేస్తున్న సూపరింటెండెంట్ హయగ్రీవాచార్యులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.లక్ష విరాళం ఇచ్చారు. నూజివీడుకు చెందిన వి.పద్మావతి విరాళాన్ని ఆలయ కార్యాలయంలో సోమవారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ హయగ్రీవాచార్యులు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

స్పందనకు వందనం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 11వ వార్డులో కొన్ని రోజులుగా చెత్త సేకరణ చేయకపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోందని స్థానికుడు రాజేశ్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన చెత్త వ్యర్థాలను తొలగింపజేశారు.

దేశ సేవ.. బతుకు తోవ

ఎన్‌సీసీ క్యాడెట్ల విజయ పథం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దేశసేవలో యువతను సిద్ధం చేసే అద్భుత వేదికల్లో ఎన్‌సీసీ(నేషనల్ క్యాడెట్ కార్ప్స్) ఒకటి. ప్రతి క్యాడెట్ క్రమశిక్షణ, ధైర్యం, బాధ్యత, సేవాభావం వంటి విలువలను నేర్చుకుంటారు. ఇదే నిజమైన విజయ పథం. ఎన్‌సీసీ యూనిఫామ్ ధరించిన క్షణం నుంచే దేశభక్తి, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం అందిస్తోంది. శ్రమను శక్తిగా మార్చుకోవడం, కష్టాలను అవకాశాలుగా తీర్చిదిద్దుకోవడం వంటి పాఠాలు వల్లెవేస్తున్నారు. శిబిరాల్లో సాహసోపేత కార్యకలాపాలు, సమాజ సేవ, టీమ్ స్పిరిట్, నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకుంటూ జీవన నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. ఉద్యోగాలు, అవార్డులు పొందడమే కాదు.. స్వప్నాలను సాకారం చేసుకోవడం అనే ఎన్‌సీసీ మంత్రాన్ని పాటిస్తూ సత్యమైన విజేతలుగా నిలుస్తామని నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాడెట్లు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే పలు అంశాల్లో పాల్గొని అవార్డులు రివార్డులు సాధించిన యువతులు ఏమంటున్నారంటే..

ట్రిపుల్ ఐటీలో కవాతు చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

డిఫెన్స్ అంటే ఇష్టం

డిఫెన్స్ అంటే ఇష్టం. అందుకే ఎన్సీసీని ఎంపిక చేసుకున్నా. సీనియర్ అండర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నా. శిక్షణ, ప్రోత్సాహం బాగుంది. కొనసాగిస్తా. - **కె.రేవతి**

స్టార్టప్ ఏర్పాటు లక్ష్యం

ఎన్‌సీసీలో ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ఏదైనా స్టార్ట్ అప్ ఏర్పాటు చేయాలనుకుంటున్నా. - **ఎం.జ్ఞాన శివపార్వతి**

థల్ సైనిక్ క్యాంప్‌లో పాల్గొన్నా..

ఆల్ ఇండియా థల్ సైనిక్ క్యాంపులు పది చేశా. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్యాడెట్ల భాష, సంస్కృతీసంప్రదాయాలు తెలుసుకున్నా. పలు బ్యాడ్జీలు, పతకాలు దక్కించుకున్నా. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం. - **ఎస్‌కే కరీనా జాను**

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని..

అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన బేసిక్ మౌంటనీరింగ్, థల్ సైనిక్ క్యాంపుల్లో పాల్గొన్నా. సెంట్రల్ డిఫెన్స్‌కు సంబంధించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించడమే లక్ష్యం. ఏపీ, తెలంగాణలో వ్యక్తిగత విభాగంలో మొదటి స్థానం సంపాదించా. ఇంకా అనేక విభాగాల్లో పతకాలు వచ్చాయి. - **కర్రి ధాత్రిజ**

సమర్థంగా పని చేయండి

పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేలా సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. గురజలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానిక సెంటరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సమన్వయకమిటీలకు నియామక పత్రాలు అందించారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు వీరంకి వెంకయ్య, నాయకులు వర్రే హనుమాన్‌ప్రసాద్, భూపాల నాని, వడ్లాని ఆంజనేయులు పాల్గొన్నారు.

సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా గణేశ్

మంత్రి లోకేశ్‌తో గణేశ్

మండవల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర సగర(ఉప్పర) వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా మండలంలోని ఇంగిలింపాకలంకకు చెందిన గజ్జల గణేశ్ సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గానికి చెందిన పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన్ని అభినందించారు.

రైతులకు మేలు చేసేలా కేంద్రాలు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

చాట్రాయి, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెం, చనుబండ గ్రామాల్లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెదేపా నాయకులు ప్రారంభించారు. రైతులకు మేలు చేసేలా వారికి చేరువలోనే కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా నాయకుడు మరిడి వెంకటేశ్వరరావు, త్రిసభ్య కమిటీల ఛైర్మన్లు కట్టా నాగ వెంకట దుర్గారావు, మోరంపూడి శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షుడు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది చింతల ఖురాన రెడ్డి, సర్పంచి సీహెచ్.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లాలో కలపండి

మాట్లాడుతున్న రైతు నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజనతో ఎదుర్కొంటున్న సమస్యలను కైకలూరు నియోజకవర్గాన్ని తిరిగి కృష్ణాజిల్లాలో కలిపి పరిష్కరించాలని రైతులు, ప్రజలు కోరారు. ముదినేపల్లిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా సీనియర్ రైతు నాయకుడు వీరమల్లి కొండ మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల గత నాలుగేళ్లుగా సాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకుని కైకలూరు నియోజకవర్గాన్ని తిరిగి కృష్ణాజిల్లాలో కలపాలని కోరారు.

ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బస్టాండ్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రజని అన్నారు. ముదినేపల్లి బస్టాండును సోమవారం ఆమె పరిశీలించారు. ఏలూరు నుంచి తీసుకొచ్చిన పారిశుద్ధ్య సిబ్బందితో ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. ఇటీవల డీపీటీవో షబ్నం పరిశీలన సమయంలో ఆవరణంతా దుమ్ము, ధూళిగా ఉండటంతో ఆమె ఆదేశాల మేరకు శుభ్రత చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. కంట్రోలర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మా బాధ వినండి.. సమస్యలు పరిష్కరించండి

వినతులు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమస్యలు కొల్లలుగా వచ్చి పడుతున్నాయి. మా సమస్యలు తీర్చండమ్మా అంటూ ఒకరు.. చర్యలు తీసుకోండని మరొకరు, సాయం చేయండని వేరొకరు నూజివీడు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్నకు విజ్ఞప్తులు, ఫిర్యాదులు చేస్తున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను సబ్‌కలెక్టరు సావధానంగా వింటూనే ఓర్పుతో సమాధానాలు ఇస్తున్నారు. అధికారులకు పరిష్కార మార్గం సూచిస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోమవారం మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని సంబంధిత విభాగాలకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు.

● నూజివీడు మండలం రావిచర్లలో రికార్డుల్లో తప్పుగా నమోదైన భూమి వివరాలను సరిచేయాలని తమకు పట్టా ఇవ్వాలని ఆగిరిపల్లి మండలంలోని వట్టిగుడిపాడుకు చెందిన నాయుడు రంగయ్య దంపతులు కోరారు.

● తాను పొట్టిశ్రీరాములు బొమ్మ సెంటర్ సమీపంలో ఏటీఎంలో సెప్టెంబరు 12న నగదు డ్రా చేశానని, ఆ సమయంలో పక్కనున్న వ్యక్తి ఏటీఎం కార్డు కింద పడిందని చెప్పి కార్డును మార్చి వేసి మూడు రోజుల్లో 7 సార్లు రూ.75 వేలు డ్రా చేశారని నూజివీడు అమ్మవారితోటకు చెందిన పొలపర్తి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

'థాంక్యూ సీఎం సర్' అంటూ ప్రదర్శన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నూజివీడు నియోజకవర్గ సాధన సమితి సభ్యులు, విద్యార్థులు సోమవారం చిన్న గాంధీ బొమ్మ సెంటరులో 'థాంక్యూ సీఎం సర్' అంటూ ఫ్లెక్సీలు, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. త్వరితగతిన క్యాబినెట్ ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు ఎం.రాజశేఖర్, ఎస్‌డీ.ఫరూక్, రమణయ్య, పీవీ.కుమార్, కె.రాజు, శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.

గుంతలు లేని రోడ్లే లక్ష్యం

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆర్‌అండ్‌బీ జిల్లా సీఈ నిర్మల అన్నారు. సిద్ధాంతం- పెదపట్నం గాడి రహదారిని సోమవారం ఆమె డీఈ అనిల్‌కుమార్, ఏఈ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలో ధ్వంసమైన రహదారుల మరమ్మతులకు ఉన్న అవకాశాలు పరిశీలిస్తున్నామని వివరించారు.

పీఎంఏవై గృహాలకు జియోట్యాగింగ్

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణకు ఎంపిక చేసిన లబ్ధిదారుల స్థలాల జియోట్యాగింగ్ కార్యక్రమం సోమవారం మొదలైంది. ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచడంతో గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో 8040 మందికి గృహాల డిమాండ్ ఉందని గృహ నిర్మాణ శాఖ లెక్కల్లో ఉంది. వీరిలో 4650 మంది అర్హులని అంచనా. గడువు పెంచడంతో మరింతమంది దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. ఫోన్లకు సిగ్నల్ సమస్యతో యాప్ అందుబాటులో రాక నమోదుకు సాంకేతిక ఇక్కట్లు ఎదురవుతున్నాయి. వ్యవసాయ పనులతో చాలా మంది అందుబాటులో లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

ఫుడ్ పార్క్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన నేడు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలంలోని మొర్సపూడిలో రూ.102 కోట్లతో రమణ్ కింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్కు నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని మేనేజింగ్ పార్ట్‌నర్స్ గోగినేని వెంకట రామకృష్ణప్రసాద్, పద్మావతి, విజయ్‌బాలాజీ తెలిపారు. 33 వేల ఎకరాల రైతులకు ప్రయోజనంతో పాటు 700 మందికి ప్రత్యక్షంగా, పలువురికి పరోక్షంగా ఉపాధి లభించనుందని పేర్కొన్నారు. రైతులు పండించిన మామిడి, జామ పంటలను ఇక్కడ ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. ఇందుకోసం కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను నూజివీడు ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, తహసీల్దారు బద్రు, మున్సిపల్ కమిషనర్ వీరయ్య, ఏఈ వంశీఅభిషేక్ తదితరులు సోమవారం పరిశీలించారు. పరిశ్రమల శాఖ అధికారులుతో మాట్లాడారు.

ఆగిరిపల్లిలో ఉద్యోగ మేళా

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో ఈనెల 11న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీ-ఫార్మసీ, బీటెక్ తదితర కోర్సులు చదివినవారు అర్హులన్నారు. 17 కంపెనీల్లో 1135 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చెత్త తరలింపు పంచాయతీలకు పెద్ద సమస్యగా మారింది. దీంతో దూరంగా తరలించకుండా ఎక్కడికక్కడ నిప్పుపెట్టి కాల్చేస్తున్నారు. పెదపాలపర్రులోని చినపత్తిపాడు రహదారిలో, శ్మశానవాటిక వద్ద, గ్రామంలోని పలు ప్రాంతాల్లో సోమవారం చెత్తకు నిప్పంటించారు. దీంతో దట్టమైన పొగ వచ్చి అటుగా వెళ్లే వాహనదారులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చెత్తకు నిప్పంటించి ప్రజారోగ్యంతో ఆడుకోవద్దని కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో ఆశోక్‌ను సంప్రదించగా వెంటనే పరిశీలించి చెత్తకు నిప్పంటించకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

దుమ్ము చెలరేగి.. ప్రమాదకరంగా మారి..

నూజివీడు-గన్నవరం రహదారిలో దూసుకుపోతున్న లారీ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు-విజయవాడ, నూజివీడు-గన్నవరం ప్రధాన రహదారుల్లో క్వారీ టిప్పర్లు, ఇసుక, మెటీరియల్ లారీలు నిత్యం దూసుకుపోతుండటంతో రహదారులు ఛిద్రమవుతున్నాయి. మరో పక్క దుమ్మురేగి ప్రయాణికులు, ప్రజలు, దుకాణదారులు అవస్థలు పడుతున్నారు. రహదారులు కొద్ది రోజులకే పాడైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను రవాణా శాఖ అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి వృథా!

చాట్రాయి, న్యూస్‌టుడే: కృష్ణారావుపాలెంలోని రెండు వీధుల్లో కుళాయిల ద్వారా సరఫరా చేసే తాగు నీరు ప్రవహిస్తోంది. వీటికి ఎలాంటి నల్లీలు లేక కరెంటున్నంత సేపు వస్తూనే ఉంటుంది. రహదారులకు డ్రెయినేజీ సదుపాయం లేకపోవడంతో రాష్ట్రీయ రహదారిలోకి చేరుతోంది. ఈ రోడ్డులో నిత్యం వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాటి తాకిడితో రోడ్డు ధ్వంసమయ్యే అవకాశం పొంచింది. ఇప్పటికే ఒకచోట గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. సమీపంలోనే పాఠశాల కూడా ఉంది. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

అల్లూరులో సోమేశ్వరస్వామి

బలివే రామలింగేశ్వరుడు

కార్తికం.. శివోహం

ఆగిరిపల్లి: శివలింగాకారంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఆగిరిపల్లి, ముదినేపల్లి, ముసునూరు, కైకలూరు, కలిదిండి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శివాలయంలో, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయాల్లో కార్తిక సోమవారం సందర్భంగా స్వామికి పంచామృత, ఫలామృత అభిషేకాలు చేశారు. ఆకాశ దీపం, శివలింగాకారంలో దీపాలు వెలగించారు. ★ ముదినేపల్లి మండలం గురజ, అల్లూరు, సింగరాయపాలెం, దేవపూడి, పెదపాలపర్రు, కోడూరులోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కార్తిక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ధ్వజస్తంభాల వద్ద ఏర్పాటు చేసిన ఆకాశ దీపోత్సవాన్ని తిలకించారు.

★ ముసునూరు మండలం బలివే రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రాకతో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. తమ్మిలేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారితో పాటు రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ★ కైకలూరు శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం సముదాయంలో శ్రీరామలింగేశ్వర, శ్రీరామేశ్వర, శ్రీకనకలింగేశ్వర స్వామివార్లకు అర్చకులు గంధాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష పూజలు జరిపారు. గోనెపాడులో స్వయంభూ శ్రీగంగాపార్వతీ సమేత జలలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో విశేష పూజలు జరిపారు. సీతనపల్లి, రామవరం, దొడ్డిపట్ల, వదర్లపాడు, భుజబలపట్నం, ఆటపాక శివాలయాల్లో పండ్లరస, క్షీరాభిషేకాలు చేశారు.

★ కలిదిండి మండలం కోరుకొల్లులోని శ్రీ సోమేశ్వరాలయం, కాశీవిశ్వేశ్వరాలయం, కలిదిండి భోగేశ్వరాలయం, పోతుమర్రు శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించారు.

చాట్రాయి, న్యూస్‌టుడే: కోటపాడు శివాలయంలో భక్తులు శివ లింగాకారంలో ఒత్తులను వెలిగించి పూజలు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. మండలంలో చాట్రాయి, జనార్దనవరం, సి.గుడిపాడు, పోలవరం శివాలయాల్లో పూజలకు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరై పూజలు నిర్వహించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలోని వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా సోమవారం అభిషేకాలు వైభవోపేతంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లతో అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఆర్య వైశ్య మహిళలు అమ్మవారికి పసుపుకుంకుమలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

అనధికార లేఅవుట్లపై సీఆర్డీఏ కొరడా

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లపై సీఆర్డీఏ అధికారులు దృష్టి సారించారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ఎన్‌టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 35 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్లను సోమవారం ఒక్క రోజులోనే సీఆర్డీఏ పట్టణ ప్రణాళికా విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ధ్వంసం చేశారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో అవి అధికారికమా..కాదా..? అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు. సీఆర్డీఏ అనుమతి లేని ప్లాట్ల క్రయవిక్రయాలు, వాటిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్‌టీఆర్ జిల్లా కంచికచర్ల, కృష్ణా జిల్లా కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, పెనమలూరు, బాపులపాడు, గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం, బాపట్ల జిల్లా టి.చుందూరు, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాంతాల్లో వేసిన అనధికార ప్లాట్లను అధికారులు ధ్వంసం చేశారు.

మద్యం సీసాల ధ్వంసం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరులో పట్టుబడిన 2,945 అక్రమ మద్యం సీసాలను న్యాయస్థానం ఆదేశాల మేరకు సోమవారం ఎక్సైజ్, పోలీసు అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.అవులయ్య, సీఐ ఎస్‌కే.రమేశ్, ఎస్సై ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు. అక్రమంగా మద్యం రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

స్వాధీనం చేసుకున్న మద్యం సీసాల వద్ద అధికారులు

బ్రౌన్ జయంతి వేడుకల్లో మద్దాయికుంట పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

తెలుగు సాహిత్యానికి కృషి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తెలుగు భాషా ప్రేమికుడు, తెలుగు సాహిత్య పునర్జీవానికి కృషి చేసిన వ్యక్తి చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని మద్దాయికుంట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.భాస్కరరావు తెలిపారు. సోమవారం పాఠశాలలో బ్రౌన్ జయంతిని నిర్వహించారు. ఆయన తెలుగు సాహిత్యానికి చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. తెలుగు ఉపాధ్యాయుడు శివ నాగరాజు పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: సాహితీ సంరక్షకుడు, తెలుగు-ఆంగ్లం నిఘంటువు రూపకర్త చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని గ్రంథాలయాధికారి జాజుల రమేశ్‌బాబు తెలిపారు. చార్లెస్ జయంతిని పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో సోమవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

చిత్రపటానికి పూలమాల వేస్తున్న రేంజరు రామలింగాచారి

కైకలూరు, న్యూస్‌టుడే: అటవీ పరిరక్షణకై ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలు మరువలేనివని కైకలూరు అటవీశాఖ అధికారి రామలింగాచారి అన్నారు. రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ఆటపాక అటవీశాఖ కార్యాలయంలో సిబ్బందితో కలిసి అమరుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ప్రకృతి వనాలను కాపాడటంతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్వో రంజిత్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తేమశాతం 17 ఉంటేనే కాటా

చాట్రాయిలో ధాన్యం కొనుగోలును తనిఖీ చేస్తున్న ఏవో శివశంకర్

చాట్రాయి, న్యూస్‌టుడే: కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం 17 నమోదైతేనే కాటా వేయాలని రైతులకు ఏవో బండారు శివ శంకర్ సూచించారు. చాట్రాయి, బూరుగుగూడెం, ఆరుగోలనపేట కేంద్రాలను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తేమ శాతాన్ని రైతుల సమక్షంలో పరిశీలించారు. కేంద్రాల్లో 30 వేల సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెదేపా నాయకులు కంచర్ల హనుమంతు, కాలసాని సూర్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

ఉపాధిలో అక్రమాలకు చెల్లు

20 శాతం ఈ-కేవైసీకి దూరం

నూజివీడు, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో వేతనజీవులకు పనులు కల్పించాలన్నా, చేసిన పనికి బిల్లులు చెల్లించాలన్నా ఈకేవైసీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ పథకంలో లోటుపాట్లను ఆసరాగా తీసుకుని కొందరు సిబ్బంది దొంగ మస్తర్లు వేసి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. దీన్ని నివారించడంతో పాటు మరింత పారదర్శకంగా పథకాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఈకేవైసీని అమల్లోకి తీసుకొచ్చింది. గత నెల నుంచి ఉపాధి సిబ్బంది శ్రామికులకు ఈకేవైసీ చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 79,965 మందికి గాను ఇప్పటి వరకు 65,148 మంది పూర్తి చేసుకున్నారు. ఇంకా 13,817 మందికి చేయాల్సి ఉంది.

మండలం	వేతనదారులు	ఈకేవైసీ పూర్తి
నూజివీడు	19,159	14,151
ఆగిరిపల్లి	17,767	15,588
ముసునూరు	23,148	20,123
చాట్రాయి	18,891	15,286

రెండు సార్లు ఫొటో తీస్తారు..

ఉపాధిలో ఈకేవైసీ అమలు చేయనుండటంతో అక్రమాలకు చెక్ పడనుంది. ఇప్పటి వరకు పనికి రానివారికి కూడా కొన్ని చోట్ల సిబ్బంది మస్తర్లు వేసి బిల్లులు పంచుకున్నారు. ఇకపై పనికి వెళ్లిన సమయంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు పని దగ్గర ఫొటో తీసుకోవాలన్న నిబంధన అక్రమాలకు తావివ్వదంటున్నారు.

ఇవీ కారణాలు

ఈకేవైసీ చేసేందుకు ఇళ్లకు వెళ్లినా కొందరు శ్రామికులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. పట్టణాల్లో నివాసం ఉండడం, విదేశాలకు వలస వెళ్లడం, మరికొందరు మృతి చెందడం వంటి కారణాలు కనిపిస్తున్నాయి. కొందరి జాడ తెలియకపోవడం గమనార్హం.

తప్పనిసరిగా చేయించుకోవాలి

చేసిన పనులకు సకాలంలో నగదు పడాలంటే ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. చేయించుకోనివారికి అవగాహన కల్పించి నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. **-పి.శ్రీనివాసరావు, ఏపీడీ, నూజివీడు**

వైభవంగా గుర్రాలయ్య, గుర్రాలమ్మ కల్యాణం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం కొర్లగుంటలోని గుర్రాలయ్య, గుర్రాలమ్మ కల్యాణోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేసి పట్టువస్త్రాలు సమర్పించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కోలాటం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పేరూరులో సోమవారం రాత్రి మాగంటి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి శొంఠి కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. పడిపై ఏర్పాటు చేసిన స్వామివారి విగ్రహాలు అందరిని ఆకట్టుకున్నాయి.

(c) eenadu

సత్యదేవ ప్రసాదం.. కొండకిందా తిందాం..!

ప్రసాదం ప్యాకెట్లు

హైవేపై నమూనాలయం

మీకు తెలుసా?

అన్నవరం: అన్నవరం సత్య దేవుడి గోధుమ నూక ప్రసాదం ఎంతో ప్రత్యేకం. అడ్డాకులో ఇచ్చే ఈ ప్రసాదం ఆలయానికి వచ్చే భక్తులకేకాదు. దూర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లేవారికీ రాజమహేంద్రవరం-విశాఖ జాతీయ రహదారి ఆనుకుని ఉన్న నమూనాలయాల్లో అందుబాటులో ఉంటుంది. 150 గ్రాముల ప్యాకెట్ ధర రూ.20. ఏటా సుమారు 1.80 కోట్ల ప్యాకెట్లు విక్రయిస్తారు. రోజుకు సరాసరి 40-50 వేల ప్యాకెట్లు అమ్ముతారు. రత్నగిరిపై ప్రసాదం కౌంటర్లలోనే కాకుండా కొండ దిగువన మెట్ల మార్గం తొలిపావంచాల వద్ద ప్రత్యేక కౌంటర్‌లోనూ లభిస్తోంది. హైవే మార్గాల్లో సత్యదేవుని నమూనాలయాలు ఉన్నాయి. ఇక్కడా ప్రసాదం ప్యాకెట్లు విక్రయిస్తుంటారు. కొండపై రోజూ సరాసరి 30 వేల ప్యాకెట్లు, కొండ దిగువన 20 వేల ప్యాకెట్లు విక్రయిస్తారు. కార్లు, బస్సులు, ఇతర వాహనాల్లో వెళ్లే భక్తులు ఇక్కడ ఆగి స్వామిని దర్శించుకుని ప్రసాదం కొనుగోలు చేసి వెళ్తుంటారు.

దిల్లీ పేలుడుతో.. కాకినాడలో నిఘా

దిల్లీలో కారు బాంబు పేలుడుతో దేశం ఉలిక్కిపడింది. అప్రమత్తమైన పోలీసులు అంతటా తనిఖీలు చేపట్టారు. కాకినాడ నగరంలోని సర్పవరం కూడలి వద్ద ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వాహన సోదాలు నిర్వహిస్తున్న చిత్రమిది. – ఈనాడు, కాకినాడ

ఆవాసానికి రక్షణ

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం దేవీపురంలో కోతులు, కాకులతో నివసితులకు నరక యాతన తప్పడం లేదు. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, వస్తుసామగ్రిని చిందరవందర చేస్తుండడంతో విసిగిపో తున్నారు. వాటి నుంచి రక్షణకు ఆలో చించడం మొదలు పెట్టారు. గ్రామస్థుడు బొందు చిన్నా.. తన ఇంటి చుట్టూ ఇలా మెష్‌తో రక్షణ వలయం ఏర్పాటు చేసుకున్నారు. ప్రహరీ నుంచి మూడు అంతస్తుల భవనం మొత్తం ఇలా చేసుకున్నారు. ప్రధాన రహదారిని ఆనుకునే ఉండడంతో అటుగా వెళ్లేవారు ఆసక్తిగా చూస్తున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

అమృత్ భారత్.. వెలుగు నిండుగా..

తుని రైల్వేస్టేషన్ ప్రాంగణం ఆకర్షణీయంగా మారింది. 'అమృత్ భారత్' పథకంలో భాగంగా తొలివిడత సుమారు రూ.19.13 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. స్టేషన్ ముఖద్వారాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించడంతో సుందరంగా కనిపిస్తోంది. – న్యూస్‌టుడే, తుని

భస్మం నీకు.. భక్తిభాగ్యం మాకు..

గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ శివాలయంలో రామలింగేశ్వరస్వామికి 58 కేజీల భస్మంతో సోమవారం అభిషేకం జరిగింది. ముందుగా నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. కార్తిక మాసంలో వచ్చిన తృతీయ సోమవారం సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు వేదమంత్రోచ్ఛారణలతో పూజలు చేసి జ్యోతులు వెలిగించారు. భక్తులు దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

జిల్లా సమీక్ష కమిటీ సమావేశం

కాకినాడ కలెక్టరేట్: జిల్లా సమీక్ష కమిటీ సమావేశం మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ అధ్యక్షతన నిర్వహించనున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

నేడు

యార్డుకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ పోర్టు పరిధిలో ఏపీఐఐసీ సేకరించిన 10 ఎకరాల స్థలంలో నిర్మించనున్న మ్యాట్ మెరైన్ షిప్పింగ్ కన్‌స్ట్రక్షన్ మరమ్మతుల యార్డుకు మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. మంత్రి పి.నారాయణ, ఏపీఐఐసీ జడ్ఎం రమణారెడ్డి, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యేలు కొండబాబు, నానాజీ పాల్గొంటారు.

జీఎస్టీ తగ్గించే అమ్మండి

సర్పవరం: జీఎస్టీ 2.0 సంస్కరణల తర్వాత కొన్ని వ్యాపార సంస్థలపై ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతి వ్యాపారి, సంస్థ తగ్గింపు రేట్లతోనే వస్తువులు విక్రయించాలి. లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కాకినాడ డివిజన్ జాయింట్ కమిషనర్ లక్ష్మి సోమవారం హెచ్చరించారు. ఆయాచోట్ల తగ్గిన ధరలు ప్రదర్శించాలన్నారు. ఉల్లంఘనలు ఉంటే 87126 31287 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఆస్తి కొలత.. తప్పులతడక

వైకాపా ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వే తర్వాత అనేకమందికి కొత్త సమస్యలు వచ్చిపడ్డాయి. ప్రస్తుతం చేపడుతున్న స్వామిత్వ సర్వేలోనూ ఆ తరహా తప్పులు కనిపిస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఆస్తి హక్కుల సంగతి అటుంచి హద్దుల విషయంలో చిక్కులొస్తున్నాయి. ప్రాపర్టీ కార్డుల పంపిణీకి సంబంధించి చేపడుతున్న గ్రామసభల్లో ఆస్తి యజమానుల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయి. సోమవారం కాకినాడ జిల్లాలో 8 చోట్ల గ్రామసభలు నిర్వహించగా 67 మంది తమ ఆస్తుల కొలతలు సక్రమంగా లేవని ఫిర్యాదు చేశారు. – ఈనాడు, కాకినాడ

అనేకచోట్ల సర్వేయర్లు, వీఆర్వోలు లేకుండానే 'స్వామిత్వ' సర్వే

స్థలాలు తక్కువగా చూపించారంటూ ఫిర్యాదులు

గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలపై యాజమాన్య హక్కులు కల్పించే ఉద్దేశంతో స్వామిత్వ సర్వే చేపట్టారు. డ్రోన్‌తో తీసిన కొలతలకు, టేపుతో కొలిచినవాటికి వ్యత్యాసాలు ఉన్నాయి. చాలాచోట్ల సర్వేయర్లు, వీఆర్వోలు లేకుండా కార్యదర్శులే మొక్కుబడిగా కొలతలు వేసేశారు. ఆస్తులకు యజమాని చరవాణి నంబరు మ్యాపింగ్ చేయాల్సి ఉండగా ఇష్టారాజ్యంగా వేసి స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 మంది పంచాయతీ కార్యదర్శులను ఇటీవల సస్పెండ్ చేశారు. అందులో కిర్లంపూడి మండలం జగపతినగరం కార్యదర్శి ఉన్నారు. ప్రస్తుతం గ్రామసభలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. ప్రతి ఆస్తికి ఒక ప్రాపర్టీ పార్సిల్ మ్యాప్ (పీపీఎం)ను యాజమానికి ఇచ్చి సంతృప్తి చెందారా.. లోపాలున్నాయా తెలుసుకుని సరిదిద్దాల్సి ఉంటుంది.

తుని మండలం నందివంపులో స్వామిత్వ గ్రామసభ

సమస్యల్లేకుండా చేయాలనే..

స్వామిత్వ సర్వేలో గుర్తించిన లోపాలను సరిదిద్దడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నాం. ఆస్తి యజమానులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. ఇప్పుడు నేరుగా కలిసి సంతృప్తి వ్యక్తంచేస్తున్నారా.. అభ్యంతరాలు ఉన్నాయా తెలుసుకుని పరిష్కారం చూపిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులతో చాలా ప్రయోజనాలున్నాయి.

-రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి, కాకినాడ

తొండంగిలో ఎక్కువ ఫిర్యాదులు..

● తొలిరోజు 8 గ్రామాల్లో 1,672 పీపీఎంలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. తొండంగి మండలం ఆనూరులో 248 ఆస్తులకు 77 మంది సంతృప్తి వ్యక్తం చేశారు. 47 మంది తమ ఇళ్ల కొలతలు తేడాగా ఉన్నాయని ఫిర్యాదుచేశారు.. ఇంకా 124 ఆస్తుల యజమానుల నుంచి వివరాలు సేకరించాలి.

● కరప మండలం చిన మామిడాడలో 11, తుని మండలం నందివంపు, ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి నాలుగేసి ఫిర్యాదులు వచ్చాయి.

గంగమ్మకు హారతి అలరించే నృత్యరీతి

రాచపల్లి ఆంధ్రా అరుణాచలంలోని పుష్కరిణి వద్ద నృత్య నీరాజనం సోమవారం రాత్రి భక్తులను ఆకట్టుకుంది. శాస్త్రోక్తంగా గంగకు హారతి ఇచ్చిన అనంతరం పుష్కరిణిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై యువతులు దీపాలు చేతపట్టి నృత్యంతో నీరాజనాలర్పించారు. స్వామి రామానంద ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

బాగా చదివి.. ఉన్నతోద్యోగం చేస్తుందనుకున్నాం..

✦ నర్సింగ్ విద్యార్థిని చైతన్య మృతితో విలపిస్తున్న తల్లిదండ్రులు
✦ సోమవరం వద్ద కారు ప్రమాద ఘటనలో నాలుగుకు చేరిన మృతులు

దుర్గాచైతన్య (పాత చిత్రం)

కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబం తమ ఇద్దరు కూతుర్లు తమలా కూలీలు కావొద్దనుకున్నారు. రెక్కల కష్టంతో బాగా చదివిస్తే.. ఉన్నతోద్యోగాల్లో స్థిరపడతారని ఆశపడ్డారు. ఉన్నంతలో ఖర్చుకు వెరవకుండా పెద్ద కూతురు చైతన్య(18)ని కాకినాడలోని ఓ కళాశాలలో నర్సింగ్ చదివిస్తున్నారు. రోజూ మాదిరిగానే కళాశాలకు బయల్దేరిన కూతురు సాయంత్రం నవ్వుతూ ఇంటికొస్తుందనుకున్నారు. కాసేపటికే ప్రమాదంలో గాయపడి రక్తపుమడుగులో ఉందనే కబురు వింటామని ఊహించలేదు. ఈ నెల 8న కిర్లంపూడి మండలంలోని సోమవరం కూడలి వద్ద పెళ్లి కారు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు అక్కడే చనిపోగా.. మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్లో ఇద్దరు విద్యార్థులు కాగా వారిలో చైతన్య ఒకరు. ఈమె మూడు రోజులుగా కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృత్యువుతో పోరాడినా ఫలితం లేకపోయింది. సోమవారం ప్రాణాలు కోల్పోయింది. తమ బిడ్డ ఇకలేదని తెలిసి జగ్గంపేట మండలం ఇర్రిపాకకు చెందిన ఆమె తండ్రి కూండ్రపు సన్యాసిరావు, తల్లి సత్యవేణి బోరున విలపిస్తున్నారు. ఈమె మృతితో ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య 4కు చేరింది. గాయపడిన మరో ఇద్దరు బి.భద్రం, చీపురుపల్లి ఆదిత్య ఫణిశ్రీస్రవంతి చికిత్సపొందుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ), జగ్గంపేట గ్రామీణం

రాట్.. మేం చెప్పినవారినే నియమించండి

ఈనాడు, కాకినాడ: నేతల మధ్య సమన్వయలోపం అధికారులకు తలనొప్పిగా మారుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాత్కాలిక సిబ్బంది నియామకం విషయంలో ఏకాభిప్రాయం కుదరక ముందుకు వెళ్లలేకపోతున్నారు. 'మాకు సమాచారం లేకుండా సిబ్బందిని ఎలా నియమిస్తారు.. మేం చెప్పిన వారి పేర్లు చేర్చి అప్పుడు ధాన్యం కొనుగోలు మొదలు పెట్టండి' అంటూ కొందరు నాయకులు హడావిడి చేస్తున్నారు. ఓవైపు వరి కోతలు జోరందుకుంటున్నాయి. మరోవైపు సేకరణ కేంద్రాలను సన్నద్ధం చేయడంలో ఇంకా తర్జన భర్జన పడుతున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో నేతలు పట్టు విడవకపోవడంతో కలెక్టర్ దగ్గరకు ఈ పంచాయతీ చేరినట్లు తెలిసింది.

ధాన్యం సేకరణకు ఇలా..
72..పీఏసీఎస్‌లు
263..వీటి పరిధిలో రైతు సేవా కేంద్రాలు
ఒక్కో కేంద్రంలో సిబ్బంది.. సాంకేతిక సహాయకుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్, సహాయకుడు
కాలపరిమితి... రెండు నుంచి మూడు నెలలు
రూ.10-15వేలు.. నెలకు వేతనం

మా వర్గానికంటూ..

సిబ్బంది నియామకం విషయంలో తమ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదని కొందరు నేతలు అధికారుల ఎదుట అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 1నాటికే ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన 789 మంది నియామకం పూర్తిచేశారు. తీరా కొనుగోలు కేంద్రాలు మొదలుపెట్టే సమయంలో వీరి నియామకం గురించి మాకెందుకు సమాచారం ఇవ్వలేదని ఒకరిద్దరు నేతలు అధికారులను ప్రశ్నించారు. కొందరి పేర్లు తప్పించి తాము సూచించిన వారినే పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మిగతాచోట్లా కొన్ని సేకరణ కేంద్రాల సిబ్బంది విషయంలో నేతలు వెనక్కితగ్గక ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది.

బస్.. 'ప్రథమ చికిత్స' ఎక్కడ బాస్..!

● గత నెలలో కాకినాడ నుంచి పిఠాపురం వెళ్లేందుకు ఓ కళాశాల విద్యార్థి సర్పవరం వద్ద బస్సెక్కుతూ జారిపడిపోయాడు. కాలుకు గాయమై రక్తం కారుతుండడంతో కట్టుకట్టేందుకు పక్కనున్న ప్రయాణికుడు బస్సులోని ప్రథమ చికిత్స పెట్టె తెరవగా అందులో ఏమీ లేవు. కనీసం దూది కూడా లేదు.

● మూడు రోజుల కిందట కాకినాడ ఆర్టీసీ బస్టాండులో కదులుతున్న బస్సెక్కుతూ యువకుడు గాయపడ్డాడు. బస్సులో ప్రథమ చికిత్సకు ఏమీ కనిపించలేదు. చేసేదిలేక గమ్యం చేరాక ఆసుపత్రికి వెళ్లాడు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఎక్స్‌ప్రెస్ బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్సు

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం.. సుఖమయం.. శుభప్రదం.. అంటూ అధికారులు ప్రచారం సాగిస్తుంటారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం శ్రద్ధ వహించడం లేదనే విమర్శలున్నాయి. ప్రయాణ సమయంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసేందుకు ఇదివరకు ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ బాక్సులు ఉండేవి. వాటిని డ్రైవర్ సీటు వెనకవైపు ఏర్పాటు చేశారు. చాలా ముఖ్యమైన ఆ బాక్సులు ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాయి.

బాక్సు లోపల ఖాళీగా ఇలా..

ప్రమాదాలకు కారణాలివి..

● కళాశాలలకు త్వరగా వెళ్లే ఆత్రుతలో బస్సుల్లో వేలాడుతూ ప్రయాణించడం.
● కదులుతున్న బస్సులను పరుగెడుతూ ఎక్కడం. ఆగక ముందే దిగడం.
● ముఖ్యంగా యువత ఫుట్‌బోర్డులపైనే గమ్యం చేరేవరకు నిల్చోవడం.

జిల్లాలో ఉన్న మొత్తం బస్సులు	రోజువారీ ప్రయాణికులు:	సర్వీసు రకాలు:	విద్యార్థులు ఆశ్రయించేవి..
321	లక్షకుపైగా	ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, బడి బస్సులు	పల్లె వెలుగు, బడి బస్సులు

కొత్త కిట్లు తెప్పిస్తున్నాం..

గతేడాది వరకు ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో కిట్లను అందుబాటులో ఉంచాం. అందులో కొన్ని పోవడం, మరికొన్ని కాలం చెల్లిపోవడంతో కొత్తవి ఏర్పాటు చేస్తున్నాం. మొత్తం 165 బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులకు కొత్త కిట్లు కావాలని ప్రతిపాదనలు పంపించాం. ఈ కిట్లను డ్రైవర్, కండక్టర్‌లకు ఎస్ఆర్‌తోపాటు అప్పగిస్తాం. కిట్‌లో స్పిరిట్, బ్యాండేజీ, దూది, పెన్సిలిన్ పౌడర్ అందుబాటులో ఉంచుతాం.

- ఎంయూవీ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్, కాకినాడ

ఆరోగ్య కేంద్రాలు అదుర్స్..

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాయకల్ప కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్, ఎన్‌హెచ్ఎం మిషన్ డైరెక్టర్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ నాణ్యతాప్రమాణ విభాగం కాకినాడ జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలు బహుమతులు ప్రకటించిందని డీఎంహెచ్‌వో నరసింహనాయక్ సోమవారం తెలిపారు. ఉత్తమ నాణ్యతాప్రమాణాలు, సూచికల ప్రకారం సేవలందించిన మూడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఒక పట్టణ ఆరోగ్యకేంద్రం, మూడు గ్రామ ఆరోగ్య వెల్‌నెస్ కేంద్రాలకు అవార్డులు, నగదు ప్రోత్సాహకాలకు ఎంపిక చేసిందన్నారు. మల్లాం పీహెచ్‌సీకి మొదటి బహుమతి, రూ.లక్ష నగదు, ఏవీనగరం పీహెచ్‌సీకి ద్వితీయ బహుమతి, రూ.50 వేల నగదు, విరవ పీహెచ్‌సీకి మూడో బహుమతి, రూ.25 వేల నగదు, కాకినాడ జట్లపెదకాపువీధి యూపీహెచ్‌సీకి మొదటి బహుమతి, రూ.లక్ష నగదు, జి.మామిడాడ-3, పెదబ్రహ్మదేవం-1, సర్పవరం-3 గ్రామ ఆరోగ్య వెల్‌నెస్ కేంద్రాలకు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయన్నారు. వాటికి రూ.50 వేలు, రూ.35 వేలు, రూ.25 వేల నగదు పురస్కారం ఇవ్వనున్నారన్నారు. సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మొదటి బహుమతి సాధించిన కాకినాడ జట్లపెదకాపు వీధి యూపీహెచ్‌సీ

సమస్యలు విన్నారు.. పరిష్కరించాలన్నారు..

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వినతులు వెల్లువెత్తాయి. భూఆక్రమణలు, రీసర్వే, నాన్-లేఔట్ల సమస్యలు పరిష్కరించాలని, రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించాలని తదితర సమస్యలపై 449 మంది వినతులు అందజేశారు. కలెక్టర్ షాన్‌మోహన్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ సత్యనారాయణ, ఉప కలెక్టర్లు శ్రీధర్, రత్నమణి, సీపీవో త్రినాథ, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, డీపీవో రవికుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అర్జీకి గడువులోగా పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

నైపుణ్య వృద్ధి.. ఉద్యోగ సిద్ధి..!

పథకం : డీడీయూజీకేవై(దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన)

శిక్షణ ఎక్కడ: కాకినాడ గ్రామీణ మండలంలోని వాకలపూడిలోని కేంద్రం

ఏమేం కోర్సులు: టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్-లాజిస్టిక్స్, ఏసీ, ఫ్రిజ్ మెకానిక్ కోర్సులు. అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లిష్.

ఎప్పట్నుంచి..: ఈ నెల 15 నుంచి ప్రారంభం.

అర్హత..: 18-35 ఏళ్ల మధ్య వయసున్న పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో ఉత్తీర్ణత.

సౌకర్యాలు..: మూడు నెలలపాటు ఉచిత శిక్షణ, వసతి, భోజనం, స్టడీ మెటీరియల్, ఏకరూప దుస్తులు ఇస్తారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ ధ్రువపత్రంతోపాటు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు.

ఇలా సంప్రదించాలి..: నేరుగా శిక్షణ కేంద్రంలో గానీ, 83284 83297, 89784 75164 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

కంపెనీ: టాటా ఎలక్ట్రానిక్స్

శిక్షణకు అవకాశం : 5 వేల మంది మహిళా అభ్యర్థులు

సౌకర్యాలు : టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్‌లలో ఎంపికైన వారు కర్ణాటకలోని ఓసూర్, బెంగళూరుల్లో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇస్తారు. ఉచిత వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తారు.

అర్హతలు: టాటా ఎలక్ట్రానిక్స్‌లో ఈ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణత. 35 ఏళ్లలోపు వయసు. ఫాక్స్‌కాన్‌లో పదో తరగతి ఉత్తీర్ణత. 18-30 ఏళ్లమధ్య వయసు.

ఇక్కడ సంప్రదించాలి.: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి.. ప్రైవేటు కంపెనీల్లో కొలువులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్ షాన్‌మోహన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వికాస ద్వారా వివిధ సంస్థల్లో ఉద్యోగాల దక్కేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాలతోపాటు వివిధ కార్పొరేట్ సంస్థల సహకారంతో కాకినాడను శిక్షణ హబ్‌గా తయారు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

యువ

వాకలపూడిలోని కేంద్రంలో శిక్షణలో అభ్యర్థులు

కంపెనీ : సదర్లాండ్స్

శిక్షణకు అవకాశం : 2 వేల మంది

ఎవరెవరు..: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని తగిన విద్యార్హతలు ఉన్న యువతకు అవకాశం.

అర్హులు : డిగ్రీ ఉత్తీర్ణులైన, ఆఖరు ఏడాది చదువుతున్నవారు.

సౌకర్యాలు : మూడు కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. ఈ-మెయిల్ ప్రాసెసింగ్ ఆఫీసర్ పోస్టులు కల్పించనున్నారు. నెలపాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పిస్తారు.

ఇక్కడ సంప్రదించాలి : కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం

సద్వినియోగం చేసుకోండి

జిల్లాలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అర్హత ఉన్నవారు కలెక్టరేట్‌ని వికాస కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి. ప్రతీవారం కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాం. www.vikasajobs.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

- కె.లచ్చారావు, పీడీ, వికాస, కాకినాడ

శ్రద్ధాంజలి

జననం: 05.04.1949
మరణం: 10.11.2025
కీ॥శే॥ శ్రీ చెరుకూరి రామారావు గారు
ఛైర్మన్, చెరుకూరి గ్రూప్
చెరుకూరి గ్రూపు ఫౌండర్ & ఛైర్మన్ శ్రీ చెరుకూరి రామారావు
తేదీ: 10-11-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ భువి నుండి దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
మీరు చేసిన సమాజ సేవ, మీ మంచితనం, పని పట్ల మీ అంకితభావం మాకు మార్గదర్శకం..
బరువెక్కిన హృదయాలతో... మీ కుటుంబ సభ్యులు, చెరుకూరి గ్రూపు

ప్రభువునందు మృతినొందిన మృతులు ధన్యులు. ప్రకటన 14 : 13
✝ పరలోక పిలుపు ✝

మంచితనానికి మారుపేరుగా నిలిచి, ఉద్యోగ బాధ్యతలు నిజాయితీగా నిర్వహించి, అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. ప్రభువు సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ ప్రభువును ప్రార్థిస్తూ..
శ్రీ కొల్లాబత్తుల వెంకటరత్నం గారు
Retd. RSI 3rd APSP, Kakinada
జననం: 08-03-1938 మరణం: 04-11-2025
భార్య: సరోజిని (లేటు)
కుమారుడు : కొల్లాబత్తుల విజయ్‌కుమార్, SI 3 Town L & O PS, Kakinada
కోడలు : కొల్లాబత్తుల రజిని
మనుమలు : కొల్లాబత్తుల అజయ్‌కుమార్ - దివ్య
కొల్లాబత్తుల ప్రేమ్‌కుమార్ - Dr. శృతి
మనుమరాలు : కొల్లాబత్తుల ప్రిషిత
మునిమనుమడు : కొల్లాబత్తుల అద్విక్
జ్ఞాపకార్థ కూటమి: ది.12-11-2025 బుధవారం, కాకినాడ రాయుడుపాలెం D.No.1-501, మా స్వగృహమునందు జరుగును. సెల్: 82472 37102, 99598 51494

(c) eenadu

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India
ఖాతాదారులకు విశిష్ట సేవలు అందించుటయే ధ్యేయంగా ఉత్తమమైన సేవలు అందిస్తూ ప్రగతి పథంలో పయనిస్తున్న బ్యాంక్ మేనేజర్ శ్రీ N.V.సంతోష్ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
LAASYA FOODS, M/s Sri Bhaskara Padma Rice Mill
Pro: K.Lokesh, Turangi, Kakinada

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India
శ్రీనగర్ శాఖ, కాకినాడ, సెల్: 91375 57310
శ్రీమతి T. సుబ్బలక్ష్మి గారు సీనియర్ బ్రాంచ్ మేనేజర్
స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ & IVF సెంటర్
డా॥ A.A.L.సత్యవతి, M.D., DGO, శ్రీనగర్, కాకినాడ
ESSAR PACKAGING
PEDDAPURAM
Teja Infratech Pvt. Ltd.
M.D: Reddy Ramakrishna Prasad
Kakinada
Ln. దేగల రమేష్ Cement Distributors & Light Weight Cement Bricks Manufacturers Kakinada, Cell: 98481 47428
Hotel Greenpark Elite A.C. Rooms & Restaurant M.D: Kolla Appa Rao Opp: SP Office Madhav Nagar, Kakinada
శ్రీ స్వామి అయ్యప్ప ఇంజనీరింగ్ ... సబ్బవరపు వెంకట్రావు కాకినాడ, సెల్: 98485 09555
చంద్ర ఇంజనీరింగ్ & ఎక్విప్‌మెంట్ సర్వీసెస్ M.D: సబ్బవరపు వెంకట్రావు కాకినాడ, సెల్: 98485 09555

నేటి నుంచి ఉప్పాడ రైల్వేగేటు మూసివేత

పిఠాపురం: పిఠాపురంలోని ఉప్పాడ రైల్వే గేటు మంగళవారం నుంచి తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఎల్‌సీ 431 దగ్గర ఈ నెల 15 వరకు మరమ్మతులు జరుగుతాయని వివరించారు. దీంతో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గేటు మూసి వేసి ఉంటుందని చెప్పారు. అయిదు రోజులపాటు ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. No.15/2025
మధ్య:
నిమ్మకాయల హారిక లక్ష్మీదుర్గా ప్రభ, D/o ఆకాశం నరసింహారావు (లేట్), నిమ్మకాయల సత్య భాస్కర్, వయస్సు 37 సంవత్సరాలు, హిందూ, డోర్. నెం. 48-6-9, శ్రీ నగర్, రామాటాకీస్, విశాఖపట్నం. ... పిటీషనర్
మరియు
నిల్ ... రెస్పాండెంట్స్
పైనెంబరు గ్రంథములో పై పిటీషనర్ తన తండ్రి దివంగత ఆకాశం నరసింహారావు 16-03-2006 న మరణించగా, తల్లి దివంగత సరస్వతి 29-10-2024న మరణించగా, సోదరి దివంగత స్వాతి కిరణ్మయి 29-10-2024న మరణించగా, వారి ఏకైక చట్టపరమైన వారసురాలుగా వారసత్వం నిర్ధారణ కొరకై శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో సదరు మరణించిన సోదరి ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్‌లో 27-05-2024న FD రసీదు నెం. 0333960, A/C.నెం. 7784776977 ద్వారా ₹4,50,000/- మెచ్యూరిటీ విలువతో ₹4,86,884/- Fixed డిపాజిట్ ఉంచింది. ఆ Fixed డిపాజిట్‌ను తీసుకొను నిమిత్తము పిటీషనరును వారసురాలుగా డిక్లేర్ చేయమని, Succession O.P.నెం.15/2025 పిటీషన్ దాఖలు చేసియున్నందున ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట ది.21-11-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరుగారి ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరములు తెలియపరచవచ్చును. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని యావన్మందికి ఇందుమూలముగా తెలియపరచుచున్నాము.
(14-10-2025న శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
I.మధుబాబు, M.A.L.L.M
స్థలం: కాకినాడ, ఎ.ఉషాలక్ష్మి
ది:11-11-2025 న్యాయవాదులు, సెల్:9393938493

ఆశ్రయానికి అభ్యర్థన

ఈ అక్కాచెల్లెళ్లు జున్నూరి రవళి, కనకదుర్గ పుట్టుకతో అంధులు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వీరిద్దరూ ప్రస్తుతం కాకినాడ రెవెన్యూకాలనీలోని అంధుల వసతిగృహంలో అయిదేళ్లుగా ఆశ్రయం పొందుతున్నారు. డిగ్రీ పూర్తయ్యాక.. ఆరోగ్యం బాగోలేదని రెండు నెలల క్రితం సొంతూరు వెళ్లారు. తిరిగి వసతిగృహానికి వస్తే సూపరింటెండెంట్ అనుమతించలేదు. వైద్య సంబంధిత ధ్రువీకరణపత్రం ఇవ్వాల్సిందేనని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో కలెక్టరేట్‌కు వచ్చారు. పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇచ్చేందుకు అతికష్టంపై వచ్చారు. అంధులమైన తమను ఆదుకోవాలని కోరారు. దీనిపై వసతిగృహ పర్యవేక్షణాధికారి శ్రీనివాస్‌ను అడగ్గా వారిని చేర్చుకున్నామని వైద్య ధ్రువపత్రం తదుపరి సమర్పించాలని సూచించామన్నారు. - **ఈనాడు, కాకినాడ**

కార్తిక సోమవారం.. భక్తజన ప్రవాహం

వసతి గదులు దొరక్క ఆలయ ప్రాంగణంలో నిద్రిస్తున్న భక్తులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక సోమవారం దృష్ట్యా పెద్దసంఖ్యలో ఆదివారం రాత్రికే కొండపైకి భక్తులు వేలాదిగా చేరుకున్నారు. వసతి గదులకు డిమాండ్ ఏర్పడటంతో ఆలయ ప్రాంగణంలో నిద్రించారు. రాత్రి 10 గంటల నుంచే వ్రత టికెట్ల విక్రయాలు ప్రారంభించారు. తెల్లవారుజామున 1 గంట నుంచి వ్రతాలు ప్రారంభించారు. 2 గంటల నుంచి సర్వదర్శనాలకు అనుమతించారు. ఉదయం 8 గంటలకే అత్యధికంగా వ్రతాలు జరిగాయి. ఆ తర్వాత రద్దీ క్రమంగా తగ్గింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

● 12న సాయంత్రం 6 గంటలకు ఆలయప్రాంగణంలోని వార్షిక కల్యాణ వేదిక వద్ద సత్యదీక్షాపరులకు పడిపూజ నిర్వహించనున్నారు. ● పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీప్రజ్ఞానంద సరస్వతి బాలాజీ స్వామి సత్యదేవుని దర్శించుకున్నారు. ● వీరంపాలేనికి చెందిన బి.రామకృష్ణారెడ్డి నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు.

ఉద్యాన పంటల పరిహారానికి ప్రతిపాదన

● ప్రభుత్వానికి నష్టాల జాబితా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బ తిన్న ఉద్యాన పంటల నష్టాల లెక్కలను నిర్ధారించారు. 2,57.012 హెక్టార్ల విస్తీర్ణంలో అరటి, తమలపాకు, జీడి, పూలతోటలు, కర్రపెండలం, బొప్పాయి, కూరగాయల పంటలకు 33 శాతం కన్నా ఎక్కువ నష్టం వాటిల్లినట్లు నమోదు చేశారు. 718 మంది రైతులకు ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం రూ. 75,25,000 నష్ట పరిహారం చెల్లించడానికి ప్రతిపాదనలు తయారు చేశారు. వీటిని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి టీవీ సిరిల్ చెప్పారు. త్వరలో నష్టపోయిన రైతులకు పరిహారం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని తెలిపారు.

ఇదీ తేలిన లెక్క..

పంట	విస్తీర్ణం (హెక్టార్లు)	నష్టం(రూ.)	రైతులు
అరటి	99.140	34,69,900	277
తమలపాకు	0.938	70,350	9
జీడితోటలు	6.700	2,34,500	32
పూలతోటలు	1.070	26,750	5
కర్రపెండలం	0.330	3,300	1
బొప్పాయి	29.250	7,31,500	53
కూరగాయలు	119.584	29,89,600	341

ఎర్రవరంలో దెబ్బతిన్న అరటి తోట

జిల్లాలోని మెట్ట ప్రాంతంలో ఎక్కువగా ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు చెప్పారు. హెక్టారుకు అరటికి రూ.35 వేలు, తమలపాకు తోటకు రూ.75 వేలు, జీడిమామిడి తోటలకు రూ.35 వేలు, కర్రపెండలం పంటకు రూ.10 వేలు, పూల తోటలు, బొప్పాయి, కూరగాయలకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లిస్తారని తెలిపారు.

జీజీహెచ్‌లో ఎంసీహెచ్ భవన నిర్మాణ పనులపై సమీక్ష

ఈనాడు, అమరావతి: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణలో రూ.50 కోట్లతో పూర్వ వైద్య విద్యార్థులు నిర్మిస్తున్న మాతాశిశు ఆరోగ్య భవనం(ఎంసీహెచ్ బ్లాక్) పనుల ప్రగతిపై వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆరా తీశారు. రంగరాయ వైద్య కళాశాల అలుమిని ఆఫ్ నార్త్ అమెరికా ఎంసీహెచ్ బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఆకంట వెంకటసుబ్బారావుచౌదరి సోమవారం సచివాలయంలో మంత్రిని కలిసి పనుల ప్రగతి వివరించారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక విరాళాలతో చేపడుతున్న ఈ భవన నిర్మాణ పనులు 85 శాతం పూర్తయ్యాయని చెప్పారు. మిగతా పనులను వచ్చే ఏడాది ఆరంభంలో పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరికరాల కొనుగోలుకు రూ.27 కోట్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు చెబుతూ.. వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని నియమించాలని కోరారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు
శ్రీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) గారు
MPP, ఏలేశ్వరం మండలం
అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యటనను విజయవంతంగా ముగించుకొని నేడు ఇండియాకు విచ్చేయుచున్న ఏలేశ్వరం మండల MPP మరియు కాకినాడ జిల్లా MPPల సంక్షేమ సంఘం అధ్యక్షులు మా మిత్రులు గౌ॥ శ్రీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) గార్కి మా హృదయపూర్వక స్వదేశాగమన శుభాకాంక్షలు.
యాళ్ళ జగదీష్ ప్రత్తిపాడు నియోజకవర్గ CBN ఆర్మీ అధ్యక్షులు
పర్వత సురేష్ ప్రత్తిపాడు నియోజకవర్గ TDP సీనియర్ నాయకులు
వెన్నా ఈశ్వరుడు AP రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్
గొంతిన సురేష్ TDP నాయకులు లంపకలోవ

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India
శ్రీనగర్ కాలనీ శాఖ, భానుగుడి జంక్షన్ కాకినాడ - 533003
ఖాతాదారులకు విశిష్ట సేవలు అందించుటయే ధ్యేయంగా విశిష్ట సేవలందిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తూ, అందరి మన్ననలు పొందుచూ నేటికి 107 వసంతములు పూర్తిచేసుకొని 108 వసంతంలోకి అడుగిడుచున్న శుభసందర్భంగా బ్యాంక్ మేనేజర్ శ్రీ N.V.సంతోష్ గారికి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇదియే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
HYMASATYA
Engineering Projects Private Ltd.
Managing Director:
R.T.Venkata Ramana
Kakinada, Cell: 97055 37704

కెనరా బ్యాంక్ | నాగమల్లితోట బ్రాంచ్ (02765) కాకినాడ జిల్లా. ఫోన్: 8331015634
ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం
https://baanknet.com

వాహనము వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
LORRY ASHOK LEYLAND GOODS CARRIAGE-HMV, MODEL: 2022, REG NO: AP 39 UF 7459, CHASIS NO: MB1H3DHD3NRGY5991, ENGINE NO: NGHZ416614	రూ.18.00 లక్షలు	రూ.1.80 లక్షలు

ఋణగ్రహీత: శ్రీ చింతపల్లి రాజు, 1 20, ఇందిరా కాలనీ, వైయస్ఆర్ వీధి, గంగనపల్లి, కాకినాడ-533006 వారు తేది 15.09.2025 నాటికి చెల్లించిన మొత్తం బకాయి: రూ. 33,43,128.99/- + వడ్డీ, ఖర్చులు
● వాహనం తనిఖీ కొరకు తేది 26.11.2025 నుండి 27.11.2025 వరకు ఉ॥ 11 నుండి సా॥ 4 గం॥ల వరకు బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. ● వేలము తేదీ, సమయము: 28.11.2025 ఉ॥ 10:30 గం॥లకు (టెండర్లు తేది 27.11.2025, సా॥ 4:00 గం॥ల వరకు ధరావత్తు స్వీకరించబడును). ● ఇ-వేలం అమ్మకం జరుగు పోర్టల్: https://baanknet.com ● ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, నాగమల్లితోట బ్రాంచ్" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, నాగమల్లితోట బ్రాంచ్ వారి A/c No. 209272434, IFSC Code: CNRB0002765" ద్వారా జమచేయవచ్చును. ● "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" పద్ధతిలో విక్రయించబడును. ● బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. ● వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు. ● విజయవంతమైన బిడ్డరు వాహనం యొక్క గోడౌన్ పార్కింగ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ మొదలైన వాటికోసం అయ్యే అన్ని ఛార్జీలు భరించవలసి ఉంటుంది. ● ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్, వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది: 10.11.2025 సం/- అధీకృత అధికారి

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.
(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. AMLPMTF2209280002
[illegible]
ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి
తేది: 06-11-2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.
(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. AMLPMTF2111280006
[illegible]
ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి
తేది: 07-11-2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విధేయతకు పట్టం

● కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలువురికి అవకాశం

గొల్లప్రోలు, పిఠాపురం, కరప, పెద్దాపురం, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలువురు కూటమి నేతలకు ప్రభుత్వం కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు ఇచ్చి గౌరవించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది.

● ఆంధ్రప్రదేశ్ సగర(ఉప్పర) కార్పొరేషన్ డైరెక్టర్‌గా గొల్లప్రోలు మండలం చినజగ్గంపేటకు చెందిన **మొగిలి అప్పారావు**ను నియమించారు. జనసేన ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. 2019 ఎన్నికల ముందు రూ.6 లక్షలతో ప్రచార రథాన్ని తయారు చేయించి ఉమ్మడి జిల్లాలో ప్రచారం చేశారు. 2022లో ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా నియమితులై కొనసాగుతున్నారు.

● కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పిఠాపురం నియోజకవర్గ వీరమహిళ, జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల మహిళా కోఆర్డినేటర్ **చల్లా లక్ష్మీ**కి అవకాశం దక్కింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఈమె జనసేనలో కొనసాగుతున్నారు.

● దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా పిఠాపురం పట్టణానికి చెందిన జనసైనికుడు **కంచర్ల భవానీ శంకర్**కు అవకాశం దక్కింది. ఈయన ప్రస్తుతం పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

● రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా కరప మండలం గొర్రిపూడికి చెందిన **నల్లె వీరప్రసన్నకుమార్** నియామకమయ్యారు. జనసేన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి సేవలందిస్తున్నారు.

● పెద్దాపురం పట్టణానికి చెందిన **పాలకుర్తి సతీష్**ను ఏపీ రాష్ట్ర కళింగవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు. ఈయన 2000లో తెదేపాలో చేరారు. గతంలో పెద్దాపురం గ్రంథాలయ కమిటీ డైరెక్టర్‌గా, తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా పనిచేశారు.

● రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా కాకినాడ నగరానికి చెందిన **మల్లిపూడి వీరేంద్ర కుమార్(వీరు)** నియమితులయ్యారు. ప్రస్తుతం కాకినాడ నగర తెదేపా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

● రాష్ట్ర లేబర్ బోర్డు డైరెక్టర్‌గా కాకినాడ నగరానికి చెందిన **గదుల సాయిబాబా** నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయపడిన చిన్నారి మృతి

కొలిపే భరత్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం కొడవలికి చెందిన మూడేళ్ల చిన్నారి కొలిపే భరత్ గత నెల 16న పిచ్చికుక్క దాడిలో గాయపడి కాకినాడ జీజీహెచ్‌లో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వ్యవసాయ పని చేసుకునే కొలిపే నాగేశ్వరరావు, రత్నశ్రీ దంపతులకు భరత్ ఏకైక కుమారుడు. గత నెల 16న ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై పిచ్చికుక్క దాడిచేయగా నుదురు, చెవిపైన తీవ్రగాయాలయ్యాయి. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడంతో పాటు నాలుగు డోస్‌లు వ్యాక్సిన్లు వేయించారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా వైద్యసేవలు అందించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. జీజీహెచ్ నుంచి వచ్చిన సమాచారంపై అనుమానాస్పద మృతిగా గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేశారు.

బస్సు ఢీకొని ఇంటర్ విద్యార్థి దుర్మరణం

కంబాల యువన్ శంకర్ (పాత చిత్రం)

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: బస్సు ఢీకొని విద్యార్థి మృతిచెందిన ఘటన సోమవారం కాకినాడలో చోటుచేసుకుంది. కాకినాడ మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ దుమ్ములపేటకు చెందిన చేపల వ్యాపారి మల్లేశ్వరరావు కుమారుడు కంబాల యువన్‌శంకర్(17) స్థానిక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సాయంత్రం కళాశాల నుంచి బంధువైన మరో విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా సాంబమూర్తి నగర్ ప్రధాన రహదారిపై వారు చదువుతున్న కళాశాలకు చెందిన బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు కింద పడగా బస్సు అతనిపైనుంచి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన అతన్ని కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. మరో విద్యార్థికి ఎలాంటి గాయాలు కాలేదు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. తన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

గ్రామాల్లో సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న కోరమండల్ సంస్థ వీపీ బినయ్‌కుమార్

కిర్లంపూడి: కోరమండల్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కిర్లంపూడి మండలం గోనేడలో సోమవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ ప్రారంభించారు. కోరమండల్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ మాధబ్ అధికారి, సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ బినయ్‌కుమార్ పరిడా పాల్గొన్నారు. అనంతరం రైతులు, గ్రామస్థులతో ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దత్తత గ్రామాల్లో రక్షిత తాగునీరు అందించడం, ఇతర సౌకర్యాల కల్పన, పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాలు, విద్యార్థులకు బ్యాగులు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. సర్పంచి అల్లు విజయ్‌కుమార్, రీజనల్ బిజినెస్ హెడ్ చక్రవర్తి, జోనల్ మేనేజర్ కీర్తికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.
శ్రీ సాయి గోల్డ్, తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

JOBS
Kakatiya Constructions Hiring now! Inviting Applications for Project Manager (Min 8-10 Yrs Exp.) and Junior Engineers (0-3yrs Exp.) Qualification Polytechnic/ B.Tech Civil / Degree. Mail: hrkakatiyaconshyd@gmail.com. ✆ 79813 18373.

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 11-11-2025 to 16-11-2025. Cont: Bala Manikanta EM School, Dwarapudi, Cell: 94946 56142.
WANTED STAFF Ravindra High School. Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.
కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పని చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణిలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్, ✆ 96035 93843.
శ్రీనివాస గ్రూప్, VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827
రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16 - 18K. ✆ 97052 97788, 95151 08830.
రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.
కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ప్రముఖ సంస్థలో కంప్యూటర్‌పై టైపింగ్ స్పీడ్ గల అభ్యర్థులు (Female) కావలెను. జీతం: 12,000 to 25,000, రాజమండ్రి, అన్నపూర్ణంపేట, ✆ 93461 45948, 85006 44978.
ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ వర్క్ చేయగలిగిన సూపర్‌వైజర్ యువకుడు కావలెను. Qly: Degree, Contact Cell: 92954 01601, Rjy.
WANTED: హెరిటేజ్ మిల్క్, కాకినాడ నందు కలెక్షన్ బోయ్స్‌గా (పార్ట్ టైమ్) పనిచేయుటకు కావలెను. టైమింగ్స్: 9 am to 1:30 pm, ఆకర్షణీయమైన జీతం. వివరములకు సెల్: 98489 67726.
భారత బాలవికాస యోజన, కాకినాడ (భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) APలోని జిల్లాల్లో మండలాల వారీగా ★ మండల కో-ఆర్డినేటర్, మంచి జీతం, Qul: 10+2, వయస్సు 40 లోపు, ★ జిల్లా ఇన్‌ఛార్జి, మంచి జీతం, Qul: డిగ్రీ & above, వయస్సు 40 లోపు. ✆ 95420 46298.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజారులో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 18, 20, వంకాయలు- 60, 64, 70, బెండకాయలు- 56, పచ్చిమిర్చి- 36, 46, 50, కాకరకాయ- 56, బీర- 60, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 38, క్యారెట్- 58, దొండకాయలు- 58, బంగాళాదుంపలు- 23, 27, ఉల్లి- 22, 28, గోరుచిక్కుడు- 36, దోసకాయలు- 38, చిక్కుళ్లు- 110, 140, చేమదుంపలు- 30, 36, బీట్‌రూట్- 46, కీరదోస- 40, బీన్సు- 80, అల్లం- 68, క్యాప్సికం- 70, బొబ్బర్లు- 56, చిలకడదుంపలు- 40, ఒకటి పొట్లకాయ- 18, 20, అరటికాయ- 6, 8, మునగకాడ- 8, 10, మామిడికాయ- 12, 16, నిమ్మకాయలు(డజను) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్స్- కృష్ణలీల, ఆర్యన్, ప్రిడేటర్, ఫినెక్స్, బాహుబలి ది ఎపిక్, దేవీ మల్టీప్లెక్స్ 4 స్క్రీన్స్- ఫినెక్స్, మాస్ జాతర, ది గర్ల్‌ఫ్రెండ్, కాంతారా 1, లక్ష్మి- ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో(ఉ, సా), డైస్ ఐరే(మ, రా), సత్యగౌరి- ప్రిడేటర్, తిరుమల- ఆర్యన్, సీఅండ్‌సీ 1- జటాధర, సీఅండ్‌సీ 2- కె.ర్యాంప్, శ్రీప్రియ- మాస్ జాతర, పద్మప్రియ- ది గర్ల్‌ఫ్రెండ్, బాహుబలి ది ఎపిక్(మ), సూర్య1(వాకలపూడి)- మాస్ జాతర, సూర్య 2- జటాధర.

గాటీలమ్మ ఆలయానికి కలశాలతో ఊరేగింపు

మసీదుసెంటర్: కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డు సమీపంలో ఉన్న గాటీలమ్మవారి జలాభిషేకం చేశామని సాయి సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ తెలిపారు. సోమవారం స్థానిక సంతోషీమాత ఆలయం నుంచి గాటీలమ్మ ఆలయం వరకు కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి పుణ్యనదుల నుంచి జలాలు తీసుకొచ్చి అభిషేకం నిర్వహించామన్నారు. అనంతరం దాతలు అప్పన్న కామరాజు, చిన్న దేవి, సూరిబాబు హోటల్, మద్ది దుర్గాప్రసాద్, గొలుసు చిన్న లోవరాజు తదితరుల సహకారంతో భారీ అన్నదానం నిర్వహించారు.

అన్నదానం చేస్తున్న హరీష్ తదితరులు

ట్రాఫిక్‌పై అవగాహన పెంచుకోండి

సదస్సులో నిబంధనలు చెబుతున్న సీఐ రమేష్

మసీదు సెంటర్(కాకినాడ): విద్యార్థులు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ ట్రాఫిక్ సీఐ ఎన్.రమేష్ అన్నారు. సోమవారం కాకినాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాల విషయాలపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విషయాన్ని తల్లిదండ్రులు, బంధువులకు తెలియజేయాలన్నారు. ఎస్సై యేసుబాబు, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టు సాధిస్తాం.. కొలువు కొట్టేస్తాం..

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

ఆర్టీసీ అంటే ప్రయాణికులను సరక్షితంగా గమ్యస్థానాలను చేర్చడమొక్కటే కాదు. ఔత్సాహికులకు భారీ వాహనాలు నడపడంలో శిక్షణ కూడా ఇస్తోంది. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన వారికి ధ్రువపత్రం ఇచ్చి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు బాటలు వేస్తోంది. కాకినాడ ఆర్టీసీ డిపోలోని 2020 సంవత్సరంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభమైంది. అప్పటినుంచి బృందాలవారీగా అభ్యర్థులకు భారీ వాహనాలు నడపడంలో నిపుణులతో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటివరకు 20 బ్యాచ్‌లు పూర్తయి.. ప్రస్తుతం 21వ బ్యాచ్ నడుస్తోంది.

డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు

డ్రైవర్‌గా కొలువు సాధించాలని..

మాది పెద్దాపురం ప్రాంతం. పదో తరగతి చదివా. నా భర్త ప్రోత్సాహంతో కాకినాడ ఆర్టీసీ డిపోలోని కేంద్రంలో హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. గతంలో కార్లు, టెంపోలు నడిపా. ప్రభుత్వ సంస్థలో డ్రైవర్‌గా కొలువు సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నా. ప్రమాదకరంగా ఉండే ఘాట్‌రోడ్డులో డ్రైవింగ్ నేర్పుతున్నారు. – సీహెచ్ కుమారి

అగ్నిమాపక శాఖలో సేవలందిస్తా..

మాది పిఠాపురం ప్రాంతం. ఐటీఐ డీజిల్ మెకానిక్ చేశా. హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకుంటే ప్రభుత్వ కొలువు సాధించడానికి అవకాశం లభిస్తుంది. అందుకే కాకినాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో 40 రోజులపాటు నిర్వహించే డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. అగ్నిమాపక శాఖలో డ్రైవర్ కొలువు సాధించి ప్రజలకు సేవలందిస్తా. – పీఎస్ నారాయణమూర్తి

ఆర్టీసీలో ఉద్యోగం సాధిస్తా..

మాది కాకినాడ జగన్నాథపురం ప్రాంతం. ఐటీఐ ఫిట్టర్ చదివా. ఆర్టీసీలో డ్రైవర్‌గా కొలువు సాధించే దిశగా కృషి చేస్తున్నా. ప్రస్తుతం హెవీ డ్రైవింగ్ నేర్చుకుంటున్నా. ఇక్కడ ఉత్తమ శిక్షణ అందిస్తున్నారు. ఘాట్ రోడ్లపై రాత్రి సమయంలో శిక్షణ ఇస్తున్నారు. బస్సు నడపడంపై పూర్తి పట్టు సాధించా. – కె.రవికుమార్

చాలా అంశాలు నేర్పారు..

కాకినాడ తూరంగిలోని పీఎస్‌ఆర్ లా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నా. విద్యతోపాటు అన్నిరంగాల్లో ముందుండాలనే ఆలోచనతో హెవీ డ్రైవింగ్‌పై దృష్టి సారించా. ఆర్టీసీలో బ్యాచ్‌లవారీగా శిక్షణ అందిస్తున్నారని తెలుసుకుని ఇక్కడ చేరా. రహదారులను బట్టి ఎలా నడపాలి, మరమ్మతులకు గురైన సమయంలో ఏ విధంగా వ్యవహరించాలనే అంశాలన్నీ నేర్పించారు. ఇది ఉద్యోగ సాధనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. – కొల్లి నాగరాజు

షూటింగ్ పోటీల్లో విద్యార్థికి బంగారు పతకం

సాంబమూర్తినగర్(కాకినాడ): ఒంగోలులో ఈ నెల 8న జరిగిన అండర్-14 విభాగం షూటింగ్ పోటీల్లో కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి యశ్వ వెంకట నరసింహరావు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించారు. త్వరలో భోపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు తెలిపారు. విద్యార్థిని విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, ఎండీ సాకేత్‌రామ్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రాజశేఖర్, కల్యాణి తదితరులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రాజశేఖర్

ఎంఎస్ఎన్ ఛారిటీస్ అభివృద్ధికి కృషి

గాంధీనగర్: ఎంఎస్ఎన్ ఛారిటీస్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, ఈ సంస్థ విద్య, సేవ, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచిందని ఆనందం ఉందని నగర ఎమ్మెల్యే కొండబాబు అన్నారు. సోమవారం ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 1986 పూర్వ విద్యార్థి ఎస్.పాల్‌అలెగ్జాండర్, సుజాత దంపతులు కంప్యూటర్లు, గ్రీన్‌బోర్డులు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు బహూకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ సేవలు అందరికీ ఆదర్శమన్నారు. జగన్నాథపురంలోని మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థి దాసరి మురళీ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. నీలకంఠ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వనమాడి చేతుల మీదుగా కంప్యూటర్ల అందజేత

మళ్లీ లారీ కిరాయి పంచాయితీ

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగర శివారు ప్రాంతంలోని వంట నూనెల తయారీ కేంద్రాలు, కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ మధ్య కిరాయికి సంబంధించిన పంచాయితీ మొదలైంది. కాకినాడ పోర్టు, లారీ యూనియన్ మధ్య ఇదే వివాదం కొన్ని నెలల కిందట జరిగింది. సద్దుమణిగిందని అనుకుంటున్న నేపథ్యంలో తాజాగా కాకినాడ నుంచి ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు వంట నూనెలను తీసుకువెళ్లే లారీలకు ప్రస్తుతం ఆయా కంపెనీలు ఇచ్చే కిరాయి సరిపోవడంలేదని, పెంచాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దీనిలో భాగంగా కాకినాడ లారీ ఓనర్స్ ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే వనమాడి కొండబాబుతో భేటీ అయ్యారు.

అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ గ్రామీణ మండలం తూరంగి పరిధిలో అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, తక్షణం చర్యలు చేపట్టాలని అఖిల భారత బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంపన రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూరంగి గ్రామంలోని సర్వే నంబరు 218/1లో సుమారు 11 ఎకరాల స్థలంలో అనధికార లేఅవుట్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని, అవి పుట్టగొడుగుల వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భూ వినియోగమార్పిడి చేయక పెద్దఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

నేడు ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ పీడీ లచ్చారావు తెలిపారు. హెచ్‌సీఎల్(స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెట్‌వర్క్ ఇంజినీర్, డెస్క్‌టాప్ ఇంజినీర్, ఎల్ 1 సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. 2019 నుంచి 2025 మధ్యలో బీటెక్, బీసీఏ, ఎంసీఏ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

జీవో 138 ప్రకారం జీతాలు మంజూరు చేయాలి

జీజీహెచ్‌లో ధర్నా చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో ఏళ్లతరబడి పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు జీవో 138 ప్రకారం జీతాలు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక జీజీహెచ్ మాతాశిశుభవనం వద్ద జీవో ప్రతుల దహనం చేశారు. యూనియన్ అధ్యక్షుడు రామయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ జీసీపీ వేతనంతోపాటు అదనపు డ్యూటీల బకాయి వేతనాలు, సీఎల్‌లు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాల్లో ఎంత జమవుతుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, రాజేంద్రరావు, నాయుడు, మధు, రమణ, మీరాబీ, లోవకుమారి, రాజు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

సాంబమూర్తినగర్: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం 'హార్ట్‌ఫుల్‌నెస్ ఎబిలిటీ లీడర్‌షిప్ మాస్టర్' అంశంపై ఆరు రోజుల సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా.ఆనంద లక్ష్మి ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు జరిగిన ఈ కార్యక్రమంలో శాలిని, ఎన్‌ఏఏ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ తిరుమలరావు, డా.సహదేవ్, వసంతకుమార్, శశికళ శిక్షకులుగా పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.సువర్చల, అధ్యాపకులు సీతామహాలక్ష్మి, వసంత లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న శాలిని

పోలీసులకు 53 ఫిర్యాదులు

మసీదుసెంటర్(కాకినాడ): పీజీఆర్ఎస్‌లో ప్రజలు ఇచ్చే అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 53 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలు ఎస్పీకి చెప్పుకొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

గాంధీనగర్: ఉమ్మడి తూ.గో.జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్కు ఆవరణలోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ రవూఫ్ శ్రీనివాసరావు సోమవారం తెలియజేశారు.

ఈత పోటీల్లో నాలుగు పతకాలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 9న జరిగిన 6వ ఏపీ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో కాకినాడకు చెందిన మాస్టర్స్ క్రీడాకారుడు సూరవరపు రామ్మోహనరావు ప్రతిభ చాటారు. రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో పాల్గొని 100 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో బంగారు, 50 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో రజతం, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రజతం, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. రామ్మోహన్‌రావును డీఎస్‌డీవో సతీష్‌కుమార్, ఐ.రాజు, అప్పలనాయుడు తదితరులు అభినందించారు.

పతకం అందుకుంటున్న రామ్మోహన్‌రావు

కాలు లేదు.. కరుణించాలి

ఇతని పేరు నరసింగ్ అన్నవరం. కాకినాడ గొడారిగుంటలోని సీతారామనగర్‌లో ఉంటాడు. కూలి చేసుకుని బతికే ఇతనికి ఏడాది కిందట మేకు గుచ్చుకుని సెప్టిక్ కావడంతో వైద్యులు కుడి కాలును తీసేశారు. దాంతో భార్య, ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నాడు. ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావంతుల పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నాడు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌కు వచ్చి విన్నవించాడు. – ఈనాడు, కాకినాడ

అపాయం తప్పించండి

కాకినాడ పల్లంరాజునగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి ఉన్న ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా ఉంది. బాక్సుకు మూత లేకపోవడంతో వాటికున్న తీగలు, ఫ్యూజులు బయటకు కనిపిస్తున్నాయి. చేతికి అందే ఎత్తులో ఉండటంతో మరింత ప్రమాదం పొంచిఉంది. అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

ఇలాగుంటే.. రాకపోకలు ఎలా..?

కాకినాడ పళ్లంరాజునగర్‌లోని ఓ వీధిలో రోడ్డుకు అడ్డంగా కంకర రాళ్లు, ఇసుక గుట్టను వేసి వదిలేశారు. రహదారికి సగానికి పైగా కంకర రాళ్లు ఉండటంతో రాత్రివేళల్లో రాకపోకల సమయంలో వాహనదారులు పడిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

పొంచి ఉన్న ప్రమాదం..

కాకినాడ రామ్మోహన్‌రాజా నగర్ రోడ్డు నంబరు 5లో ఉన్న ఉద్యానం లోపల నడక దారిలో ప్రహరీ ఆనుకుని ఓ చెట్టు రోడ్డుపై వాలి ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడెవరిపై పడుతుందోనని సందర్శకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరక్కముందే నగరపాలక అధికారులు చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

చదువుకున్నోళ్లం.. హెల్మెట్ పెట్టుకుందాం

కాకినాడ సర్పవరం కూడలిలో తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి కుమారుడితోపాటు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎస్పీ బిందుమాధవ్ ఆపారు. హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా.. మనం చదువుకున్నాం కదా. అంటూ సున్నితంగా హెచ్చరించారు. నిబంధనలు పాటించండి. మేం చెప్పేది మీ కోసమే అంటూ హితవు పలికారు. – ఈనాడు, కాకినాడ

వేతనం నెలకు రూ.27 వేలు చెల్లించాలని డిమాండ్

మసీదు సెంటర్, కలెక్టరేట్(కాకినాడ): ఏపీ గవర్నమెంట్ 2వ ఏఎన్ఎం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకుని గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పద్మ, కోనసీమ శ్రామిక మహిళా నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలన్నారు. వేతనంగా నెలకు రూ.27 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ● కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం అందజేశారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఏఎన్ఎంల నిరసన

జాతీయస్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ శ్రీనగర్‌లోని ఆదిత్య పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బ్లెస్సీ షానోన్, 10వ తరగతి విద్యార్థిని ఎన్.రూపశ్రీ జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ టి.రమేష్ తెలియజేశారు. వీరిద్దరూ వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 15 వరకు దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వారిని విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, ఉమాపతి, ఉపాధ్యాయులు అభినందించారు.

బ్లెస్సీ షానోన్

రూపశ్రీ

కార్తికం.. పూజాధికం

గాంధీనగర్: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా నగరంలోని ఆలయాలన్నీ పంచాక్షరీ మంత్రంతో మార్మోగాయి. పెద్ద శివాలయంలో భీమేశ్వరస్వామికి అభిషేకాలు, లక్ష బిల్వార్చనలు చేశారు. భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామికి పూజలు జరిగాయి. రామారావుపేట శివాలయం, భానుగుడి సెంటర్ భానులింగేశ్వరస్వామి, సూర్యారావుపేట రామలింగేశ్వరస్వామి, జగన్నాథపురంలో భీమేశ్వరస్వామి, శ్రీనగర్, సాంబమూర్తినగర్, మెహర్‌నగర్, రిజర్వ్‌పోలీస్ లైన్ అయ్యప్ప తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో భక్తులు దర్శనాలు చేసుకున్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో స్ఫటిక శివలింగానికి అభిషేకం

పెద్ద శివాలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల బలోపేతానికి క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న వీవోఏ(యానిమేటర్)ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ డైరెక్టర్ కల్యాణచక్రవర్తికి కాకినాడ వీవోఏల సంఘ సభ్యులు సోమవారం వినతిపత్రం అందించారు. విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రాఘురామరాజు, ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణేశ్వరరావులతో కలిసి వీవోఏలు సెర్ప్ డైరెక్టర్‌ను కలిశారు. రమణమ్మ, సత్యవేణి, మహాలక్ష్మి, రమాదేవి, సుభాషిణి పాల్గొన్నారు.

సెర్ప్ డైరెక్టర్‌కు వినతి ఇస్తున్న వీవోఏలు, టీఎన్‌టీయూసీ నేతలు

మెడికల్ రిప్స్ సమస్యలు పరిష్కరించాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెడికల్ రిప్స్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లాశాఖ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ వద్ద ఈ నెల 17, 18 తేదీల్లో ముంబయి, దిల్లీలో జరగనున్న మెడికల్ రిప్స్ ధర్నాలకు సంబంధించిన ప్రచార గోడపత్రికను యూనియన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లతో మెడికల్ రిప్స్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రసాద్, అప్పలస్వామి, శర్మ, రామకృష్ణ, సీఐటీయూ నాయకులు వెంకటరమణ, వీరబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

'కుష్ఠువ్యాధి రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి'

కాకినాడ కలెక్టరేట్: జిల్లాను కుష్ఠు రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ షాన్‌మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ నెల 17 నుంచి 30 వరకు చేపట్టనున్న కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వేకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అధికారులు మనీషా, సత్యనారాయణ, నరసింహనాయక్, చలమయ్య, డాక్టర్ శ్రీనివాసరావు, కె.సూర్యంద్రరావు పాల్గొన్నారు.

దిమ్మెలు సరిచేశారు..

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ జగన్నాథపురం, యాళ్లవారిగరువు ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన విభాగినులు ప్రమాదకరంగా మారాయి. సిమెంట్ దిమ్మెలు రోడ్డు మధ్యలో అడ్డదిడ్డంగా పడిఉన్నాయి. దీనిపై 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. ట్రాఫిక్-1 సీఐ రమేష్, ఇతర సిబ్బంది స్పందించి వాటిని సరిచేయడంతో సమస్య పరిష్కారమైంది.

ఉద్యానం.. నిర్వహణ ఘోరం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

నగరంలోని వివిధ ప్రాంతాల్లో పార్కులున్నాయన్న మాటేకానీ అభివృద్ధికి నోచుకోవడంలేదు. ఉద్యానాల్లో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పాడైపోయాయి. శాంతినగర్ సంజీవరావునగర్‌లో ఉన్న మూడు చిన్నపాటి నగరపాలక ఉద్యానాలు అధ్వాన స్థితిలో దర్శనమిస్తున్నాయి. 2016లో ప్రారంభించిన ఈ ఉద్యానంలో ఊయల, జారుడు బల్ల శిథిలమవడంతో వాటిని తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయలేదు. అందులో పెద్దపెద్ద చెట్లు నేలకొరగడంతో కొమ్మలు నరికి అలాగే వదిలేశారు. ఇంతవరకు వాటిని తొలగించలేదు. నడక దారిలో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దాంతో సందర్శకులు రావడమే మానేశారు. సాయంత్రం తరువాత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇక అదే ప్రాంతంలో ఉన్న మరో పెద్దల ఉద్యానం ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంది. అందులో పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. పాములు సంచరిస్తున్నారు. అవి రోడ్లపైకి వస్తుండడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్యానాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శిథిలమైన నడక దారి

ఉద్యానంలో కొమ్మలు నరికి వదిలేశారిలా..

చిట్టడివిని తలపిస్తున్న పెద్దల పార్కు

నగరంలో విస్తృత తనిఖీలు

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదుసెంటర్, న్యూస్‌టుడే: దిల్లీలో కారు పేలుడు ఘటన నేపథ్యంలో జిల్లాలో పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ బిందుమాధవ్ స్వయంగా రంగంలోకి దిగారు. కాకినాడ బస్టాండుతో పాటు టౌన్ రైల్వేస్టేషన్, పోర్ట్‌స్టేషన్‌లు, నగరంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు. పార్సిల్ కార్యాలయాల్లో, ఇతర చోట్ల వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. పలుచోట్ల కార్లు, ద్విచక్ర ఇతర వాహనాలను సోదా చేశారు. ఎస్పీ వెంట ఏఎస్పీ మనిష్‌దేవరాజ్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, రెండో పట్టణ సీఐ అప్పలనాయుడు, ట్రాఫిక్ సీఐలు రమేష్, రామారావు ఉన్నారు.

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపడుతున్న ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ పాటిల్

ప్రజాసమస్యలపై తక్షణం స్పందించండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో సమస్యలపై ప్రజలిచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కేటీ సుధాకర్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలు స్వీకరించారు. ఉప కమిషనర్ శ్రీనివాస్, ఎస్ఈ వెంకట్రావు, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, డీసీపీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ
E.P.No.113/2023 in O.S.No.368/2019
Between:
కొండయ్యపాలెపు వీరబాబు ...DHr
మరియు
1) సరగడ దుర్గ
2) సరగడ జయరామ్ రెడ్డి ..JDrs

పై నెంబరు అమలు గ్రంథములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.26-11-2025 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు సబార్డీ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Urban Mandal, Kakinada Sub-Registry, previously in Kakinada Municipal area, presently in Municipal Corporation area, Ward No.3, Block No.10, Kakinada City, Suryaraopeta, Ramaraopeta, Cheedilapora, present Block No.9, D.No.9-11-141A of an extent of 87 sq.yards of site western side house of extent of 43.5 sq. yards of site along with RCC Building bounded by:
East: 9'.5" - Pathway in between this property and property bearing D.No. 9-11-141/1, West: 10'.0" - Compound wall of Bharani Apartment, North: 38'.0" - House belongs to Koduru Venkamma, South: 42'.3" - House part belongs to Challa Simhachalam. Within the above bounderies RCC Building with all electricity connections, common ways, water sources with all easementary rights etc.
DHr Value: Rs.5,00,000/-
Amin's Value: Rs.5,00,000/-, JDr Value: Not given

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే వర్మ

చంద్రబాబును సత్కరిస్తున్న వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబును సోమవారం రాత్రి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పూలబొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు మొంథా తుపాను సమయంలో కార్యకర్తలతో కలిసి పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచామని వివరించినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పార్టీ విషయాలపై మాట్లాడినట్లు వర్మ తెలిపారు.

మార్కింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దాపురం: పెద్దాపురం నుంచి సామర్లకోట వెళ్లే రహదారిలో నిర్మించనున్న ప్రశాంత నిలయం వృద్ధాశ్రమం, గోశాలకు కేటాయించిన మార్కింగ్‌ను సోమవరం స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈయన వెంట తహసీల్దార్ సీహెచ్.వెంకటలక్ష్మి, రాజాసూరిబాబురాజు, కుమారస్వామి, శ్రీకాంత్, రామారావు పాల్గొన్నారు.

అర్జీదారులకు సత్వర న్యాయం

పిఠాపురం: పీజీఆర్‌ఎస్‌లో స్వీకరించిన అర్జీలకు సత్వర న్యాయం చేస్తామని పాడా ఏపీడీ వసంత మాధవి తెలిపారు. సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో జరిగిన పీజీఆర్‌ఎస్‌లో రెవెన్యూ-10, మున్సిపాలిటీ-14, పోలీస్ శాఖ- 3, ఇతర సమస్యలపై 9 దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

వాకలపూడి పారిశ్రామికవాడలో రూ.1.79 కోట్లతో అభివృద్ధి

సర్పవరం, న్యూస్‌టుడే: వాకలపూడి పారిశ్రామికవాడలో సుమారు రూ.1.79 కోట్లతో రహదారులకు మరమ్మతులు, మురుగుకాలువలు, రహదారుల నిర్మాణం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. సోమవారం వాకలపూడి పారిశ్రామికవాడలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ముఖ్యఅతిథులుగా అభివృద్ధి పనులకు శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డీఐసీ జీఎం సీహెచ్ గణపతి, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, తదితరులు

చదువుతో పాటు ఆత్మరక్షణ

వాకలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులకు శిక్షణ

వాకలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో జూడో సాధన చేస్తున్న క్రీడాకారులు

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఆత్మరక్షణ, క్రమశిక్షణతో పాటు జ్ఞాపకశక్తి పెరిగి చదువులో కూడా బాగా రాణిస్తేనే జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి మార్గం సుగుమం అవుతుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కుమార్ చెప్పిన మాటలు చెవికెక్కాయి. వాకలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 20 మంది క్రీడాకారులు జూడో క్రీడలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధిస్తూ పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు పెంచుతున్నారు. సుమారు 100 మంది వివిధ క్రీడాంశాలల్లో శిక్షణ పొందుతున్నారు.

జూడోతో పాటు పలు రకాల క్రీడలు

వాకలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌లు పి.శ్రీనివాస్, హరిమాలిని, వ్యాయామోపాధ్యాయుడు జి.సుమంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జూడో, వెయిట్‌లిఫ్టింగ్, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, పుట్‌బాల్, టేబుల్‌టెన్నిస్ తదితర క్రీడల్లో నిరంతరం సాధన చేయిస్తూ రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సుమారు 4 గంటలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

బంగారు పతకానికి సాధన..

గత 4 సంవత్సరాలుగా జూడోలో 4 గంటలు సాధన చేస్తున్నాను. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 6 సార్లు పాల్గొని రజత, రెండు కాంస్య పతకాలు సాధించాను. త్వరలో బంగారు పతకం సాధించడానికి ముమ్మర సాధన చేస్తున్నాను. దీంతోపాటు కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్‌లో కూడా సాధన చేస్తున్నా. భవిష్యత్తులో సివిల్స్ సర్వీస్ అధికారిగా సేవలు అందించడమే లక్ష్యం. **- జి.పరమేశ్వరి, 9వతరగతి**

రాష్ట్రస్థాయిలో నాలుగు పతకాలు

7వ తరగతి నుంచి పాఠశాలలో జూడో సాధన చేస్తున్నాను. ఇప్పటివరకు 5సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రెండు రజతం, రెండు కాంస్య పతకాలు సాధించాను. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించాను. భవిష్యత్తులో బంగారుపతకం సాధించాలని కసరత్తు చేస్తున్నా. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని నేవీలో చేరడం లక్ష్యం. **- ఎం.ఐశ్వర్య, 10వ తరగతి**

ఆత్మవిశ్వాసం పెరిగింది..

రాష్ట్రస్థాయి జూడో క్రీడల్లో 6 సార్లు పాల్గొని మూడు రజత, కాంస్య పతకం సాధించాను. ఆడపిల్లలను అందరూ తక్కువ అంచనా వేస్తారు. అందుకోసం యుద్ధక్రీడ జూడోను గత 4 సంవత్సరాలుగా నేర్చుకుంటున్నాను. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయిపోటీల్లో కాంస్య పతకం సాధించాను. సాధన వల్ల క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. **- అరుణకాంతం, 10వ తరగతి**

ఆర్థికంగా అండగా నిలిచారు

పిఠాపురం: రెండు కిడ్నీలు పాడై.. వైద్యానికి రూ.1,50,000 లేక పిఠాపురం మండలం నవఖండ్రవాడకు చెందిన మోర్త సుజాత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకున్న ఇద్దరి ఆడపిల్లలు ఏమైపోతారోనని ఆవేదన చెందుతోంది. గ్రామానికి చెందిన ముదర సోమరాజు ఈ విషయం తెలుసుకున్నారు. 'మన ఊరు మనందరి బాధ్యత' అనే వాట్సప్ గ్రూప్ సభ్యులు ఆమెకు అండగా నిలవాలని ముందడుగు వేశారు. సోమవారం రూ.38,430 నగదు అందజేశారు. మాక శ్రీను, బళ్ల సురేష్ పాల్గొన్నారు.

ఏపీఎస్పీలో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట పంచాయతీ ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్, బాలికల జూనియర్ మహిళా కళాశాలలో హెచ్ఎం సత్యవోలు శ్రీనివాస్, కళాశాల ఇన్‌ఛార్జి కందుకూరి పాల్‌రాజ్ ఆధ్వర్యంలో సోమవారం 120 మంది విద్యార్థులు 80 అంశాలతో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సుమారు 650 మంది సైన్స్ ప్రదర్శన తిలకించారు.

సైన్స్ ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థిని

సీతారాములకు మకరతోరణం బహూకరణ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం చింతా వారి వీధిలోని సీతారామాంజనేయ ఆలయంలో వేంచేసిన సీతారాములకు ఇత్తడి మకర తోరణం బహూకరించారు. పట్టణానికి చెందిన సాయి కమల స్టీల్ హౌస్ యజమాని మరోజు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి దంపతులు, వారి కుమారుడు, కోడలు హరీష్, అంజని సోనాలీ రూ.50వేల విలువైన ఆభరణం అందజేశారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి, అమ్మవార్లకు ఆభరణాన్ని అలంకరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్తపల్లి పద్మ, మాజీ కౌన్సిలర్ కోరిమిల్లి విజయలక్ష్మి, తాతాపూడి వీరభద్రరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మకరతోరణం అందజేస్తున్న సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి దంపతులు

నిరుద్యోగులకు స్వయం ఉపాధి శిక్షణ

సర్పవరం: కాకినాడ గ్రామీణం తిమ్మాపురం అచ్చంపేట కూడలిలోని యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ సోమవారం ప్రారంభించారు. శిక్షణ తీసుకోవడానికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడి పలు సూచనలిచ్చారు. 19 ఏళ్ల నుంచి 45 సంవత్సరాల లోపు గ్రామీణ స్త్రీ, పురుషులకు బ్యూటీపార్లర్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం పనులు, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్, హౌస్‌వైరింగ్ తదితర అంశాలపై శిక్షణ అందిస్తారని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి రెండు సంవత్సరాల వరకు యూనియన్ బ్యాంకు రుణ మంజూరులో సహాయం చేస్తుందని తెలిపారు. నాబార్డ్ డీడీఎం సోమినాయుడు, బ్యాంకు అధికారులు బీజీలర్ నాయుడు, ప్రసాద్, రవి, విజయకుమార్ పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

పరిశ్రమల ప్రతినిధుల గైర్హాజరుపై ఎంపీ ఆగ్రహం

సర్పవరం: కాకినాడ గ్రామీణం వాకలపూడి పారిశ్రామికవాడ ఐలా సొసైటీ సభ్యుల సమావేశం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి అధ్యక్షతన ఓఎన్‌జీసీ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ముఖ్యఅతిథులుగా నిర్వహించారు. సమావేశానికి సుమారు 42 కంపెనీల ప్రతినిధులు హాజరుకావాల్సి ఉండగా 9 కంపెనీల ప్రతినిధులు, వీరిలో ముగ్గురు మాత్రమే మేనేజర్ స్థాయి ఉద్యోగులు హాజరవడంతో ఎంపీ, ఎమ్మెల్యేలు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశ మందిరం ఖాళీ కుర్చీలతో వెలవెలబోయింది. పరిశ్రమల ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ఎంపీ ఆగ్రహించారు. ఐలా ప్రగతిని రమణారెడ్డి చదివి వినిపించారు. డీఐసీ జీఎం గణపతి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, బొజ్జ కృష్ణమోహన్, నున్న దొరబాబు, వెంకటేశ్వరరావు, పితాని లీలావతి పాల్గొన్నారు.

వ్యాన్ ఢీకొని ఆర్టీసీ డ్రైవర్‌కి స్వల్పగాయం

పెద్దాపురం: పెద్దాపురం మండలం దివిలి, పులిమేరు గ్రామాల మధ్య సోమవారం ఆర్టీసీ బస్సును వ్యాన్ ఢీకొని ఆర్టీసీ డ్రైవర్‌కు స్వల్పగాయమైంది. పెద్దాపురం పోలీసుల వివరాల ప్రకారం కాకినాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రత్తిపాడు నుంచి పెద్దాపురం వైపునకు వస్తుండగా పెద్దాపురం నుంచి ప్రత్తిపాడు వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందు భాగం దెబ్బతింది. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

సామర్లకోట, పిఠాపురం: దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారులో పేలుడు ఘటనతో దేశం మొత్తం ఉలిక్కి పడింది. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు సామర్లకోట రైల్వేస్టేషన్ సెంటర్, రైల్వేఓవర్ బ్రిడ్జిపై సీఐ కృష్ణభగవాన్ ఆధ్వర్యంలో ఎస్సై మణి, సిబ్బంది వాహనాలను నిలుపుదల చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. ● పిఠాపురం పాదగయ కూడలి, పిఠాపురం మీదుగా కాకినాడ, సామర్లకోట, కత్తిపూడి, ఉప్పాడ వైపు వెళ్లే వాహనాలను ఆపి అందులో ఏమున్నాయో పరిశీలించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సైలు మణికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట రైల్వేఓవర్ బ్రిడ్జిపై తనిఖీ చేస్తున్న సీఐ కృష్ణభగవాన్

హామీ ఇచ్చారు.. దీక్ష విరమించారు..

రైతుల దీక్షను విరమింపజేస్తున్న తుమ్మల రామస్వామి

పిఠాపురం: పి.దొంతమూరు - చినజగ్గంపేట గ్రామాల మధ్య 12 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న వంతెన పనులను పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలను డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి సోమవారం విరమింపజేశారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ఆదేశాల మేరకు పి.దొంతమూరులో దీక్షా శిబిరాన్ని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌తో సందర్శించి ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడారు. సమస్యను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి, కలెక్టర్‌కు నివేదించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రామస్వామి ఇచ్చిన హామీతో దీక్షను విరమించేందుకు రైతులు అంగీకరించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

పెదపూడి: పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ బీఈవీఎల్ నాయుడు తెలిపారు. శిబిరంలో సుమారు 250 మందికిపైగా వైద్య పరీక్షలు చేసి, 15 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశామన్నారు.

కందరాడలో మంటలు

పిఠాపురం: కందరాడలోని ఎస్సీ కాలనీ దగ్గర ఓ ప్రైవేటు పొలాల ఎదురుగా సోమవారం రాత్రి గడ్డికి చెట్టుకు మంటలు వ్యాపించాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఎస్సై జాన్‌భాష సంఘటన ప్రాంతానికి చేరుకుని విద్యుత్తు నిలుపుదల చేయించారు. అగ్నిమాపక అధికారి రామకృష్ణరాజు, సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు.

అందెశ్రీ మృతికి సంతాపం

పెద్దాపురం: మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడా గేయ రచయిత అందెశ్రీ (అందె ఎల్లయ్య) అకాల మృతికి ప్రముఖ రచయిత, సినీ దర్శకుడు, నటుడు కేబీ ఆనంద్ తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఈయనకు రాయడమే రాకున్నా నాలుక మీద సరస్వతీ అమ్మ బీజాక్షరాలు రాసిందనడానికి ప్రత్యక్ష సాక్షి తానేనన్నారు. ప్రకృతి నాబడి, పల్లె నా పంతులు అంటూ చెప్పినటువంటి మహాగేయ రచయిత మరణించడం తీరనిలోటన్నారు.

క్రీడాస్థలం మైదానం ధ్వంసం

తాళ్లరేవులోని నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అధ్వానంగా మారింది. ఫుట్‌బాల్‌కోర్టు, క్రికెట్ పిచ్, నడకదారి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇటీవల రూ.లక్షలు వెచ్చించి ఫుట్‌బాల్, హ్యాండ్ బాల్ కోర్టులను నిర్మించారు. క్రికెట్ క్రీడాకారులు సొంత నిధులతో క్రికెట్ పిచ్ నిర్మించుకున్నారు. ఇటీవల మండలంలో జరిగిన విద్యుత్తు లైన్ నిర్మాణ పనుల కోసం క్రీడా మైదానంలో భారీ వాహనాలు రాకపోకలు సాగించాయి. మైదానం దమ్ము మడిలా మారింది. విద్యుత్తు, విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించి గుంతలు పూడ్చి ఆటస్థలాన్ని బాగు చేయాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు దృష్టికి తీసుకువెళ్లగా విద్యుత్తుశాఖ పనులు పూర్తయిన వెంటనే మైదానాన్ని బాగు చేస్తామని చెప్పారన్నారు.

– న్యూస్‌టుడే, తాళ్లరేవు

ధ్వంసమైన ఫుట్‌బాల్ కోర్టు

శివోహం..

భీమేశ్వరాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కరప మండలం వాకాడలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

కరప, సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు, గొల్లప్రోలు, పెదపూడి, పిఠాపురం, కాజులూరు, సర్పవరం: కార్తికమాసం.. మూడో సోమవారం పురస్కరించుకుని కాకినాడ గ్రామీణం, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తుల శివనామస్మరణతో శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. కొన్నిచోట్ల దీపోత్సవాలు, పుణ్యస్నానాలు ఆచరించారు. మహిళలు రావిచెట్టు, మారెడు చెట్టు, జమ్మి చెట్లవద్ద దీపారాధన చేశారు. పిఠాపురం పాదగయ, సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులతో పండగ వాతావరణం నెలకొంది.

తాటిపర్తిలోని నాగేశ్వరస్వామి

గొల్లప్రోలు: శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

సామర్లకోట: భీమేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

సర్పవరం: నీలకంఠేశ్వరస్వామి

నిత్యాన్నదానానికి విరాళం

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో భక్తులకు అందించే నిత్యాన్నదానానికి దాతలు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామానికి చెందిన మల్లిపూడి వీరవెంకటసత్యనారాయణ, పద్మిని దంపతులు ఆలయానికి విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి ఆయన తండ్రి మల్లిపూడి శ్రీనివాస్ జ్ఞాపకార్థం విరాళాన్ని అందించారు. ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్‌లు విరాళానికి చెందిన రసీదు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

జాతీయ సైన్స్ సెమినార్‌లో విద్యార్థినికి పురస్కారం

సామర్లకోట: దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ సెమినార్‌లో కాకినాడ జిల్లా సామర్లకోట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి మహ్మద్ తమన్నా కాటూన్‌కు బహుమతులు, పురస్కారం అందుకున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.విజయలక్ష్మి తెలిపారు. సైన్స్ సెమినార్‌కు విద్యాశాఖ ద్వారా రాష్ట్రం నుంచి 52 మంది విద్యార్థులను ఎంపికచేయగా వారిలో తమ పాఠశాలకు చెందిన తమన్నాకాటూన్ ఎంపికైందన్నారు. అక్కడ రాకెట్ ఇంజినీరింగ్ కళాశాల, రష్యన్‌హౌస్, రాష్ట్రపతి భవన్, నెహ్రూ ప్లానిటోరియం, నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్, మ్యూజియంలను సందర్శనను విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయన్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు, పురస్కారాలు అందజేశారన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న విద్యార్థిని మహ్మద్ తమన్నాకాటూన్

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

కరప: శిశువు ఆరోగ్యంగా జన్మించాలంటే గర్భిణులందరూ సరైన పోషకాహారం తీసుకోవాలని డా.శ్రావణిసాక్షి, డా.అలీనాసుభాని సూచించారు. కరప ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం వారు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సూచనలు చేశారు. అనంతరం మెడికవర్ ఆసుపత్రి అందించిన పండ్ల కిట్‌ను వారికి అందజేశారు. సర్పంచి సాదే ఆశాజ్యోతి, డా.ఏంజెలిన్, పోలిశెట్టి నారయ్య, నక్కా వీరభద్రరావు, మంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు పీహెచ్‌సీలో వైద్యాధికారిణి సునీతమెర్సి గర్భిణులను పరీక్షించి మందులు అందజేశారు. గొల్లప్రోలు యూపీహెచ్‌సీలో వైద్యాధికారిణి షారోన్‌కీర్తన మందులు అందజేశారు. చేబ్రోలు పీహెచ్‌సీలోనూ శిబిరం ఏర్పాటుచేశారు.

బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

కరప: జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో కరపమండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడంతో కోచ్ ఉండ్రు లోవరాజు హర్షం వ్యక్తం చేశారు. పిఠాపురంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో కరపలోని విజేత స్కూల్‌కు చెందిన విద్యార్థులు బి.కుశ్వంత్, ఎం.రవికాంత్ బంగారు పతకాలు సాధించగా, బి.జస్మిత రజత పతకం, ఎల్.అఖిల్ కాంస్య పతకాలు సాధించారన్నారు. వేళంగిలోని అక్షర ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.కీర్తన, డి.వర్షిణి, ఎ.హర్ష బంగారు పతకాలు సాధించగా, ఎం.లాస్య, జి.వేదసంహిత, ఎం.సుశాంత్, ఎం.వీరాంజనేయులు, కె.యశ్వంత్, పి.ధనుష్ రజత పతకాలు సాధించారని తెలిపారు.

వాకలపూడి క్రీడాకారుల విజయం

సర్పవరం: కాకినాడ గ్రామీణం వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు అంతర జిల్లాల స్కూల్ గేమ్స్‌లో అండర్ 17 విభాగం జూడో పోటీల్లో 5గురు క్రీడాకారులు పతకాలు సాధించారని హెచ్ఎం శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా క్రీడామైదానంలో జరిగిన పోటీల్లో కృష్ణవేణి రజతం, అరుణకాంతం, ఐశ్వర్య, స్పర్జన్, దీవెన కాంస్య పతకాలు సాధించారని తెలిపారు.

వంతెన సామర్థ్యం తనిఖీ

తాళ్లరేవు: తుల్యభాగ గోదావరిపై నిర్మించిన వంతెనను హైవే ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో టెక్నికల్ సిబ్బంది సోమవారం పరిశీలించారు. వంతెన సామర్థ్యాన్ని యంత్రం సాయంతో తనిఖీ చేశారు. ఏఈ మాట్లాడుతూ కోరింగ వంతెన 90 మీటర్ల పొడవు ఉందన్నారు. 216వ జాతీయ రహదారి నాలుగు లైన్ల వెడల్పు చేస్తున్న నేపథ్యంలో దీని సామర్థ్యాన్ని పరిశీలించామన్నారు.

పుష్కర కాలువ నుంచి నీటి మళ్లింపునకు పనులు

గొల్లప్రోలు: పుష్కర కాలువ నుంచి పంట పొలాలకు సాగునీరు మళ్లించుకునేందుకు అవసరమైన పనులు నిర్వహిస్తామని డీఈఈ ఆర్.రఘు తెలిపారు. చేబ్రోలు నుంచి మల్లవరం వెళ్లే మార్గంలో రైల్వేట్రాక్స్ దగ్గర గల 100ఎకరాల పొలాలకు సాగునీరు పుష్కర కాలువ నుంచి మళ్లించుకునేందుకు నిర్మాణాలు 15 సంవత్సరాలుగా చేయక రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, మర్రెడ్డి శ్రీనివాస్‌కు వివరించారు. ఎంపీ, జనసేన ఇన్‌ఛార్జి ఆదేశాలపై పుష్కర డీఈఈ రఘు, ఏఈ అయ్యప్ప, జయకృష్ణతో కలిసి సోమవారం పరిశీలించారు.

CHANGE OF NAME

I, **CHUNDRU GAYATRI** W/o, **NARAYANA PRASAD**, Aged 48 Years, Resident D.No. 13-2-23,Pedda Veedhi, SAMALKOT. SAMALKOT Mandal, Andhra Pradesh, INDIA, Pin 533440. I have Changed My Name from **BURUGAPALLI GAYATRI** (Old Name) to **CHUNDRU GAYATRI** (New Name). as per Affidavit dated 10-11-2025 for future reference.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

కరప: కరప మండలం నడకుదురుకు చెందిన వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట సునీత తెలిపారు. ఆమె వివరాల మేరకు.. జగ్గంపేట మండలం రాజపూడికి చెందిన శీకోటి రమ్యను నడకుదురుకు చెందిన మోకన నాగేంద్రకిచ్చి సుమారు నాలుగేళ్ల క్రితం వివాహం జరిపించగా ఇంకా సంతానం కలగలేదు. కాగా రమ్య గొల్లపాలెంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పడంతో ఆమె మామ మోకన బ్రహ్మం ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం ఆటో ఎక్కించాడు. అలా వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇంట వెతికినా ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో బాధితురాలి తల్లి శీకోటి నూకరత్నం సోమవారం కరప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్థల వివాదంపై ఘర్షణ

గొల్లప్రోలు: చేబ్రోలు శివారు జాతీయ రహదారిపై పక్కనే ఉన్న స్థల వివాదంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు గాయపడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కత్తిపూడి శివారు కొత్తూరుకు చెందిన గాబు సూరిబాబు, గాబు జగన్నాయకులు గాయపడగా పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు. మరో వర్గానికి చెందిన కడారి చక్రమ్మ, తిరగాటి కుమారి గాయపడగా పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం వెళ్లారు. సోమవారం జరిగిన ఘర్షణకు సంబంధించి రెండు వర్గాల ఫిర్యాదులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గాబు సూరిబాబు ఫిర్యాదుపై కడారి చక్రమ్మ, తిరగాటి కుమారిలపై కేసు నమోదు చేశామన్నారు. మరో వర్గానికి చెందిన కడారి చక్రమ్మ ఫిర్యాదుపై జ్యోతుల వీరబాబు, మరో అయిదుగురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కేసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పట్టణాల్లో ట్రాఫిక్ పద్మవ్యూహం

పెద్దాపురం, సామర్లకోట న్యూస్‌టుడే: పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పెద్దాపురం, సామర్లకోట రెండు పురపాలిక పట్టణాల్లో ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి బయట పడాలంటే ప్రజలు నానా కష్టాలు పడాల్సిందే. నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

పెద్దాపురం దర్గాసెంటర్‌లో స్తంభించిన ట్రాఫిక్

పరిశీలన

పెద్దాపురంలో..

పెద్దాపురం పట్టణంలో ప్రధానంగా దర్గాసెంటర్‌లోనే ఈ పరిస్థితి నిత్యకృత్యమవుతుంది. నాలుగు రహదారుల కూడలి ప్రాంతం కావడంతో నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీమయంగా ఉంటుంది. ఇటు కాకినాడ నుంచి రాజమహేంద్రవరం, జగ్గంపేట, ఏజెన్సీ మండలాలకు, అటు కాండ్రకోట, ఆర్బీపట్నం గ్రామీణ ప్రాంతాలకు ఈ సెంటర్‌గుండా వెళ్లాల్సిందే. గండేపల్లి మండలం సూరంపాలెంలోని రెండు ఇంజినీరింగ్ కళాశాలలకు వెళ్లే కళాశాలల బస్సులు, ఆర్టీసీ, ఆటోలు, ఇతర ప్రైవేటు వందలాది వాహనాలతో ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఇదే పరిస్థితి. పైగా ఆర్టీసీ బస్సులను నాలుగు రహదారి కూడలి ప్రాంతంలో నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

సామర్లకోటలో..

సామర్లకోట పట్టణంలో స్టేషన్ సెంటర్, మఠం సెంటర్, రైల్వే వంతెన నుంచి రైల్వేగేటు వరకు ప్రతిరోజూ వందల వాహనాలు నిలిచిపోయి పడరాని పాట్లుపడుతున్నారు. పిఠాపురం రహదారిలో వన్‌వే అమలు చేయకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఈ రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయి ఇబ్బందులపాలవుతున్నారు.

నియంత్రణకు చర్యలు..

పెద్దాపురం, సామర్లకోట రెండు పట్టణాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించడానికి సిబ్బందిని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు ఆటోలు, ఇతర వాహనచోదకులు సహకరించాలి. ఇష్టానుసారంగా వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడంతో ఈ సమస్య వస్తోంది. **- విజయ్ శంకర్, కృష్ణభగవాన్, పెద్దాపురం, సామర్లకోట సీఐలు**

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (e-ఆంధ్రాబ్యాంక్) పెద్దాపురం శాఖ
రైతులకు, ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ, 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ M.N.V.D.ప్రసాద్ గార్కి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు.
శ్రీ M.N.V.D.ప్రసాద్ గారు బ్రాంచి సీనియర్ మేనేజర్
పాలకుర్తి రాజేష్, పెద్దాపురం

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (e-ఆంధ్రాబ్యాంక్) మఠం సెంటర్, సామర్లకోట
రైతులకు, ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ... 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ K.P.రవికాంత్ గార్కి మరియు సిబ్బందికి మా శుభాకాంక్షలు.
శ్రీ K.P.రవికాంత్ గారు బ్రాంచి సీనియర్ మేనేజర్
యీదల రుద్రయ్యచౌదరి & అదర్స్
ప్రొ: వినాయక మోడ్రన్ రైస్‌మిల్, జి.మేడపాడు.
రాయవరపు కృష్ణారావు Ex. AMC డైరెక్టర్, టీడీపీ నాయకులు, కాపవరం
శ్రీ స్వామి అయ్యప్ప ట్రేడర్స్ హుస్సేన్‌పురం చల్లా బుజ్జి

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

పోలీసుల అప్రమత్తం.. వాహన తనిఖీలు ముమ్మరం

హైవేపై వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

తొండంగి, న్యూస్‌టుడే: దిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి హైవేపై వెళ్తున్న వాహనాలను ఎస్సై జగన్ మోహన్‌రావు, పోలీసులు పాండు, శ్రీను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

స్పందనకు వందనం

విద్యుత్తు స్తంభాలు వేశారు..

తొండంగి: మండల కేంద్రం తొండంగి శివారు కాలనీల్లో విద్యుత్తు స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఏఈ లోవరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. సోమవారం ఐదు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు.

రోడ్డు సరే..కాలువలేవీ..?

తొండంగి: పంపాదిపేట గ్రామంలోని కొన్ని వీధుల్లో కాలువ సదుపాయం లేక మురుగునీరు, వాడుక నీరు ముందుకు వెళ్లక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా కాలువలు లేకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో మరింత ఇబ్బంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

తుని, న్యూస్‌టుడే: వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ, టెండర్లకు ఆమోదం తెలుపుతూ పురపాలక కౌన్సిల్ తీర్మానాలు చేసింది. కార్యాలయంలో ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. అజెండాలోని 13 అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఉప్పరిగూడెంలో బీసీ ఐక్యవేదిక కోసం జ్యోతిరావుఫులే సామాజిక భవనం నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. వైస్ ఛైర్మన్లు కుచ్చర్లపాటి రూపాదేవి, ఆచంట సురేష్, కమిషనర్ వెంకట్రావు, డీఈ నాగసతీష్ పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: పేదప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఉపయోగపడుతున్నాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. మెయిన్‌రోడ్డులో సోమవారం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో భోజనాలు వడ్డించారు. శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన బొజ్జ వరపు మాధవరావు పేరుమీద వారి తనయుడి ఆర్థిక సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

రంగవల్లినగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

జగ్గంపేట గ్రామీణం: రామవరం శివారు రంగవల్లినగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. కాలనీవాసులతో కలిసి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కాలనీలో అంగన్‌వాడీ సెంటర్, ఏర్పాటు చేయాలని కోరారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

శంఖవరం: పెదమల్లాపురం, శంఖవరం పీహెచ్‌సీల వద్ద సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత యోజన పథకంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు రాజీవ్, సందీప్‌లు పరీక్షలు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు అంకురార్పణ

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని వజ్రకూటం గ్రామంలో నిర్వహించే వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలకు సోమవారం అంకురార్పణ చేశారు. * కత్తిపూడిలో షష్ఠి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పందిరిరాట వేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీస్ నెం.01/2025 తేది: 07-11-2025

ఎంజిఎన్ఆర్ఈజిఎస్ (MGNREGS) కార్యక్రమము క్రింద గండేపల్లి మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు/నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు/యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సదరు టెండర్లు, పైన తెల్పిన సరఫరా చేయుటకు రేట్లు నిర్ధారణ కొరకు మాత్రమే ఆసక్తి కలిగిన వారిని ఆహ్వానించడమైనది.

టెండర్ షెడ్యూల్ జారీ తేదీలు: 12-11-2025 నుండి 18-11-2025, సాయంత్రము 05.00 గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము, గండేపల్లి మండలము.

బిడ్ సమర్పణకు చివరి తేదీ : 19-11-2025 మధ్యాహ్నం 03.00 గంటలకు
టెండర్లు తెరవడం : 19-11-2025 సాయంత్రము 04.00 గంటలకు
టెండర్ షెడ్యూల్ ధర : రూ. 2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. ఒడంబడిక ఇవ్వక ముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దు చేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్య వల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్‌లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు. సదరు నిర్ధారించిన రేట్లకు భవిష్యత్తులో టెండరు నందు పాల్గొనని వారు ఎవరైనా పదార్థాలు / నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు / యంత్రాలు సరఫరా చేస్తాము అని అంగీకరించినట్లయితే వారిని కూడా సరఫరా చేయుటకు పరిగణించబడే అధికారము టెండరు ఆమోదించే అధికారి కలిగియుంటారు. సం/- కె.హరికృష్ణ సత్యరెడ్డి

స్థలం : గండేపల్లి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ప్రోగ్రాం అధికారి
తేది: 07-11-2025. MGNREGS, మండల ప్రజా పరిషత్, గండేపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీస్ నెం.01/2025 తేది: 07-11-2025

ఎంజిఎన్ఆర్ఈజిఎస్ (MGNREGS) కార్యక్రమము క్రింద జగ్గంపేట మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు/నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు/యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సదరు టెండర్లు, పైన తెల్పిన సరఫరా చేయుటకు రేట్లు నిర్ధారణ కొరకు మాత్రమే ఆసక్తి కలిగిన వారిని ఆహ్వానించడమైనది.

టెండర్ షెడ్యూల్ జారీ తేదీలు: 12-11-2025 నుండి 18-11-2025, సాయంత్రము 05.00 గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము, జగ్గంపేట మండలము.

బిడ్ సమర్పణకు చివరి తేదీ : 19-11-2025 మధ్యాహ్నం 03.00 గంటలకు
టెండర్లు తెరవడం : 19-11-2025 సాయంత్రము 04.00 గంటలకు
టెండర్ షెడ్యూల్ ధర : రూ. 2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. ఒడంబడిక ఇవ్వక ముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దు చేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్య వల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్‌లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు. సదరు నిర్ధారించిన రేట్లకు భవిష్యత్తులో టెండరు నందు పాల్గొనని వారు ఎవరైనా పదార్థాలు / నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు / యంత్రాలు సరఫరా చేస్తాము అని అంగీకరించినట్లయితే వారిని కూడా సరఫరా చేయుటకు పరిగణించబడే అధికారము టెండరు ఆమోదించే అధికారి కలిగియుంటారు.

స్థలం : జగ్గంపేట, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ప్రోగ్రాం అధికారి
తేది: 07-11-2025. MGNREGS, మండల ప్రజా పరిషత్, జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీస్ నెం.01/2025 తేది: 07-11-2025

ఎంజిఎన్ఆర్ఈజిఎస్ (MGNREGS) కార్యక్రమము క్రింద కిర్లంపూడి మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు/నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు/యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సదరు టెండర్లు, పైన తెల్పిన సరఫరా చేయుటకు రేట్లు నిర్ధారణ కొరకు మాత్రమే, కావున ఆసక్తి కలిగిన వారిని ఆహ్వానించడమైనది.

టెండర్ షెడ్యూల్ జారీ తేదీలు: 12-11-2025 నుండి 18-11-2025, సాయంత్రం 05.00 గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము, కిర్లంపూడి మండలం.

బిడ్ సమర్పణకు చివరి తేది : 19-11-2025 మధ్యాహ్నం 03.00 గంటలకు
టెండర్లు తెరవడం : 19-11-2025 సాయంత్రం 04.00 గంటలకు
టెండర్ షెడ్యూల్ ధర : రూ. 2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. ఒడంబడిక ఇవ్వక ముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దుచేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్య వల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్‌లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు. సదరు నిర్ధారించిన రేట్లకు భవిష్యత్తులో టెండరు నందు పాల్గొనని వారు ఎవరైనా పదార్థాలు / నైపుణ్యం కలిగిన మరియు అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులు / యంత్రాలు సరఫరా చేస్తాము అని అంగీకరించినట్లయితే వారిని కూడా సరఫరా చేయుటకు పరిగణించబడే అధికారం టెండరు ఆమోదించే అధికారి కలిగియుంటారు.

స్థలం : కిర్లంపూడి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ప్రోగ్రాం అధికారి
తేది: 07-11-2025. MGNREGS, మండల ప్రజా పరిషత్, కిర్లంపూడి

విద్యా ప్రాంగణాలు.. సమస్యలు కోకొల్లలు

ఇంటికి వెళ్లలేక విద్యార్థుల అవస్థలు

పరిశీలన

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులే కదా.. ఎలాగుంటే ఏమి.. ఎవరు అడుగుతారులే అని నిర్లక్ష్యధోరణి. మండల, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేమితో బడి ప్రాంగణాలు అపరిశుభ్ర వాతావరణంతో నిండి ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. కానీ పలుచోట్ల బడుల్లో మెరుగైన సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని 'న్యూస్‌టుడే' పరిశీలనలో తేలింది.

ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహణ తీరు..

మండలాల్లో పాఠశాలల వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
గండేపల్లి	41	3,359
కిర్లంపూడి	41	4,747
జగ్గంపేట	47	6,780
రౌతులపూడి	46	3,480
తొండంగి	64	5,857

మరుగుదొడ్ల కరవు

గండేపల్లి మండలం ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో దాతలు నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. తలుపులు ఊడిపోయి, సింకులు పగిలిపోయాయి. జగ్గంపేట మండలం గొల్లలగుంట ఉన్నత పాఠశాల, కాట్రావులపల్లి ప్రాథమిక పాఠశాలలోనూ మరుగుదొడ్ల నిర్వహణ ఇదే తీరు. సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మల్లేపల్లి-1 పాఠశాల ఆవరణలో పశువులను చెట్లకు కట్టేసి ఉంచారు. దీంతో విద్యార్థులు ఆవరణలో ఆటలు ఆడేందుకు ఆస్కారం లేదు. తొండంగి మండలం చిన్నయిపాలెం, వేమవరం ఉన్నత పాఠశాలల్లోనూ మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి.

మల్లేపల్లి-1 పాఠశాల ఆవరణలో పశువులను కట్టారిలా..

నిర్వహణ నిధులను వెచ్చించాలి..

'నాడు నేడు'లో మంజూరు కాని పాఠశాలల్లో మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో బేసిన్‌లు, సింక్‌లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని పాఠశాలలకు నిర్వహణ నిధి (మెయింటినెన్స్ ఫండ్) వస్తుంది. వాటితో ఉపాధ్యాయులు పనులు చేయించుకోవచ్చు.

- వెంకటరెడ్డి ఎంఈవో-2 గండేపల్లి

కేవో మల్లవరంలో జిల్లాస్థాయి కబడ్డీ

కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: కేవో మల్లవరం గ్రామంలోని చిడికమ్మతల్లి అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. 16 బృందాలు తలపడుతున్నాయి. మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయి.

ఆసక్తిగా త్రోబాల్ పోటీలు

తుని పట్టణం: రోటరీ యువజనోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు ప్రత్యేకంగా త్రోబాల్ పోటీలు నిర్వహించారు. శ్రీప్రకాష్ విద్యానికేతన్ ప్రాంగణంలో సోమవారం జరిగిన ఫైనల్స్ పోటీల్లో వివిధ జట్లు తలపడ్డాయి. జూనియర్స్ విభాగంలో లయోలా స్కూలు విన్నర్స్, శ్రీప్రకాష్ (పాయకరావుపేట) రన్నర్స్‌గా నిలిచారు. సీనియర్స్ భాగంలో విన్నర్స్‌గా శ్రీచైతన్య టెక్నో స్కూలు, జగన్నాథగిరి గురుకుల పాఠశాల రన్నర్స్ స్థానాలు దక్కించుకున్నాయి.

నమ్మండి.. ఇది బడి..!

ప్రత్తిపాడు మండలం బురదకోట పంచాయతీ పరిధిలోని కొండపల్లిలో పాఠశాల ఇది. ఎత్తైన కొండల్లో ఉన్న ఈ బడిలో 11 మంది విద్యార్థులు ఉన్నారు. రేకుల షెడ్డు కూలేందుకు సిద్ధంగా ఉండటంతో సమీపంలోని రామాలయంలో తరగతులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం వండి వడ్డించడానికి ఇబ్బందిగా ఉంటోంది. ఈ పాఠశాలను ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో కాశీవిశ్వనాథం పరిశీలించారు. భవనం నిర్మించేందుకు ఐటీడీఏకు ప్రతిపాదనలు పంపారు. సీఎస్ఆర్ నిధులు కేటాయించేలా కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

– న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

అడ్డదిడ్డంగా హైవే దాటితే ఎలా..?

జగ్గంపేట గ్రామీణ మండలం రామవరం హెచ్‌పి పెట్రోలు బంకు సమీపంలో వాహనదారులు ప్రమాదకర పరిస్థితిలో రోడ్డు దాటుతున్నారు. హైవేపై వేగంగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా అదేం పట్టనట్లుగా విభాగినిని దాటేస్తున్నారు. జగ్గంపేట నుంచి రామవరం వరకు సుమారు 2 కి.మీ. పరిధిలో ఎటువంటి కూడలి లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు చుట్టు తిరిగి రాకుండా ఇలా ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. అనధికార మార్గాలను మూసివేస్తూ ఇనుప కంచెలు ఏర్పాటు చేస్తున్నా వాటిని తొలగించుకుని రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు రోడ్డు దాటకుండా పటిష్ఠంగా ఇనుచట్రాలు బిగించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

అరుణాచలేశ్వరునికి అన్నాభిషేకం

అపీత కుచాంబకు ధాన్యం కంకులతో వస్త్రాలంకరణ

అరుణాచలేశ్వరునికి అన్నాభిషేకం అనంతరం అలంకరణ

ప్రత్తిపాడు, కిర్లంపూడి, రౌతులపూడి, తొండంగి, ఏలేశ్వరం, తుని గ్రామీణం, శంఖవరం, న్యూస్‌టుడే: రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలోని ఆంధ్రా అరుణాచలంలో సోమవారం విశేష అర్చనలు జరిగాయి. అరుణాచలేశ్వరునికి ఏకాదశ రుద్రాభిషేకాలు అనంతరం అన్నాభిషేకం చేశారు. ఉపాలయంలోని అపీత కుచాంబ అమ్మవారికి అర్చన అనంతరం ధాన్యం కంకులతో వస్త్రాలంకరణ చేశారు. స్వామికి అభిషేకించిన అన్నాన్ని భక్తులకు ప్రసాదంగా అందించారు. ఎమ్మెల్యే సత్యప్రభ ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. ● చిల్లంగి గ్రామంలోని అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామివారి ఆలయంలో శివలిగానికి అన్నాభిషేకం నిర్వహించారు. ఉమావైద్యనాథేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారికి నవరసాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ● ఎం.చామవరం, శృంగవరం గ్రామాల్లోని నందనవనంలోని శ్రీఉమావర్ధిని నాగలింగేశ్వరస్వామి, రౌతులపూడిలోని శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ● ఎ.కొత్తపల్లి, ఒంటిమామిడి, బెండపూడి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ● ఏలేశ్వరం ప్రసిద్ధ శ్రీరాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. తేటగుంట, తిమ్మాపురం, హంసవరం, జగన్నాథపురం గ్రామాల్లోని పురాతన శివాలయంలో భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి'

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం.ఎల్)లిబరేషన్ రాష్ట్ర బుగత బంగార్రావు అన్నారు. గోకవరం రోడ్డులో జిల్లా రెండో మహాసభలు నిర్వహించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్, పరిశీలకులు డి.హరినాథ్, రాష్ట్రకమిటీ సభ్యులు ఉదయ్‌కిరణ్ హాజరయ్యారు

13న దివ్యాంగులకు ఉచిత పరీక్షలు.

తొండంగి: సమగ్రశిక్షాభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత నిర్ధారణ పరీక్షలు 13న తుని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామని ఎంఈవో షేక్ బాబ్జి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులకు వీల్ ఛైర్, ట్రైసైకిల్, స్ట్రక్చర్, తదితర ఉపకరణాలు అందిస్తారన్నారు.

సింగపూర్ పర్యటనకు పెరుమాళ్లపురం ఉపాధ్యాయుడు

ప్రవీణ్‌కుమార్

తొండంగి, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్ పర్యటనకు పంపనుంది. తొండంగి మండలం పెరుమాళ్లపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్‌ను సింగపూర్ పర్యటనకు ఎంపిక చేసినట్లు సోమవారం హెచ్‌ఎం చట్రాతి సత్యన్నారాయణ తెలిపారు. ఈ నెల 27న సింగపూర్ వెళ్లి అక్కడున్న పాఠశాలలను సందర్శిస్తారు. బోధనా విధానాలను తెలుసుకుంటారు.

స్వామిత్వతో ఇంటి విలువ నిర్ధారణ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కచ్చితమైన ఇంటి విలువలు నిర్ధారించవచ్చని వాటి ఆధారంగా రానున్న కాలంలో విలువ ఆధారిత కార్డులు మంజూరు చేస్తామని పెద్దాపురం డివిజన్ పంచాయతీ అధికారిణి బాలామణి తెలిపారు. నందిఒంపు గ్రామంలో సోమవారం స్వామిత్వ ద్వారా నిర్ధారించిన ఇంటి కొలతలను గ్రామసభలో వివరించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాల్సిందిగా ఆమె సూచించారు. గ్రామంలోని ఇంటి కొలతలను డిప్యూటీ ఎంపీడీవో మరిడయ్య ప్రజలకు చదివి వినించారు. ఎంపీడీవో సాయినవీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: మండలంలోని బురదకోటలో స్వామిత్వ గ్రామసభ సోమవారం జరిగింది. ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో కాశీవిశ్వనాథం హాజరయ్యారు. గృహయజమానులకు హక్కుల రికార్డును అందించే ఈ పథకానికి సంబంధించి బురదకోటలోని గిరిజనులకు అవగాహన కల్పించారు. గ్రామంలో సర్వే పూర్తిచేసి 11 ఇళ్లకు ఆస్తి పార్శిల్ నంబరు కేటాయించారు.

తొండంగి: పైడికొండ పంచాయతీ ఆనూరులో స్వామిత్వ సర్వేపై కార్యదర్శి నాగలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం గ్రామసభ జరిగింది. గ్రామంలో ఉన్న 248 ఇళ్లకు సర్వే చేయగా 14 ప్రభుత్వ స్థలాలుగా గుర్తించారు. వారికి నోటీసులు ఇచ్చారు. 37 మంది ఇళ్ల స్థలాలకు సంబంధించి అభ్యంతరాలు ఉన్నట్లు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని రెండోసారి రోవర్ల ద్వారా సర్వే చేస్తామని కార్యదర్శి తెలిపారు.

శంఖవరం: పెదమల్లాపురం పంచాయతీ పరిధిలోని పోలవరం గ్రామంలో సోమవారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని 23 పీపీఎన్‌లకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ఎంపీడీవో కిశోర్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: రమణయ్యపేటలో సోమవారం స్వామిత్వ గ్రామసభ జరిగింది. ఇళ్లు, ఖాళీ స్థలాలను తక్కువ చేసి చూపారని అర్జీలు వచ్చాయని డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ తెలిపారు.

ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు

ఏలేశ్వరం: ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యుడు పెచ్చెట్టి కృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఏలేశ్వరంలోని స్వామి దయానంద సేవాశ్రమంలో అనాథ బాలల మధ్య సోమవారం నిర్వహించారు. ఆశ్రమ ప్రాంగణంలో కృష్ణ మొక్కలు నాటి, బాలలకు బహుమతులు అందజేశారు. స్థానిక డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యుడు విద్యార్థులకు నిత్యావసరాలు, పుస్తకాలు, అందించారు. సంఘం అధ్యక్షుడు సఖిరెడ్డి విజయబాబు, కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు, సభ్యులు డీవీ సత్యనారాయణ, రౌతు సహదేవుడు పాల్గొన్నారు.

ఏలేశ్వరం ఆశ్రమంలో మొక్క నాటిన ప్రకృతి సంఘ సభ్యుడు

గ్రంథాలయం, పార్కు ఏర్పాటుకు వినతి

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి కోటవీధి సమీపంలోని ఖాళీ స్థలంలో గ్రంథాలయం, పార్కు ఏర్పాటుచేయాలని స్థానికులు తహసీల్దార్ ఎస్వీనరేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఖాళీస్థలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు విరమించుకోవాలని కోరారు. ప్రజల కోరిక మేరకు గ్రంథాలయం, పార్కు నిర్మించి అభివృద్ధికి సహకరించాలన్నారు.

వినతి పత్రం అందిస్తున్న ప్రజలు

రామవరం-రాజుపాలెం రోడ్డు బాగుకు వినతి

ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి: రామవరం నుంచి రాజుపాలెం వరకు అధ్వాన్నంగా ఉన్న ర.భ రహదారిని అభివృద్ధి చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌కు కలసి పలువురు యువకులు వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు మొగలి గంగాధర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 20 గ్రామాలను కలుపుతూ ఉన్న ఈరోడ్డు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలతో అధ్వాన్నంగా ఉందన్నారు. రోడ్డు దుస్థితిని చిత్రీకరించి ఎంపీకి అందజేశారు.

వనంలో విందు

ములగపూడిలో వడ్డిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, రౌతులపూడి, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వనభోజనాలు పలు గ్రామాల్లో సోమవారం జరిగాయి. పెదశంకర్లపూడి, లంకపలోవ, చింతలూరు, ములగపూడి, శృంగవరంల్లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే సత్యప్రభ హాజరయ్యారు. ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. పలుచోట్ల ఎమ్మెల్యే వడ్డన చేశారు. ములగపూడి, శృంగవరం, మల్లంపేట, బీబీపట్నం గ్రామాల్లో సోమవారం వన సమారాధన సందడి నెలకొంది. జె.కొత్తూరు శివారు తిరుపరాజుపేటలో సమారాధనలో పాల్గొన్నవారికి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఛాంబర్‌కు సమర్థ నాయకత్వం అవసరం

ఛాంబర్ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

తుని గ్రామీణం: రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఛాంబర్ ఆఫ్ కామర్సుకు సమర్థవంతమైన నాయకత్వం అవసరమని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. తుని ఛాంబర్ ఆఫ్ కామర్సు ప్రతినిధులు తేటగుంట పార్టీ కార్యాలయంలో సోమవారం యనమలను కలిశారు. ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. ఛాంబర్ మాజీ అధ్యక్షుడు పెనుగొండ కామరాజు, పార్టీ నాయకులు యినుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, కుసుమంచి సత్యనారాయణ, కుక్కడపు బాలాజీ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

ములగపూడిలో వెన్నా ఈశ్వరుడిని సత్కరిస్తున్న తెదేపా నాయకులు

రౌతులపూడి: ఎమ్మెల్యే సత్యప్రభ, కూటమి నాయకుల సహకారంతో రహదారుల అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు(శివ) అన్నారు. ములగపూడి గ్రామంలో తెదేపా నాయకులు ఆయన్ను సత్కరించి, మండలంలో అభివృద్ధి పరచాల్సిన రహదారులపై చర్చించారు. తెదేపా మండలాధ్యక్షుడు, సర్పంచి తమరాల సత్యనారాయణ, సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, లెక్కల రాము, తిరుమల దొర, యెన్ముల రాజా, గాడి రాంబాబు తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

బాలుడు కనిపించడం లేదని ఫిర్యాదు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడుకు చెందిన పదో తరగతి విద్యార్థి యాళ్ల నిహార్ సోమవారం ఉదయం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు ప్రత్తిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బడికి వెళ్లక పోవడంపై మందలించినందుకు అలిగి వెళ్లాడు. విద్యార్థి కోసం గాలిస్తున్నామని ఆచూకీ తెలిస్తే 94407 96570, 94407 96530 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ సూర్యఅప్పారావు తెలిపారు.

(c) eenadu

మృతదేహం.. నేర్పుతుంది పాఠం

వైద్య విద్యార్థులకు మృతదేహాలు పాఠాలు నేర్పుతాయని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలోని అనాటమి విభాగంలో సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు కెడావరిక్ ఓత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. మృతదేహాలను పరిశోధించడం వైద్య విద్యలో పునాది లాంటిదన్నారు. తమ మరణానంతరం తమ శరీరాలను వైద్యకళాశాలకు అప్పగించిన దాతలు, అనాథలుగా మరణించిన వారు వైద్య విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణలో ఉపయోగ పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో అనాటమి హెచ్‌వోడీ డాక్టర్ శోభాదేవి, డాక్టర్ వాణిశ్రీ, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం**

నాడిపట్టిన భద్రతా సిబ్బంది

ఓర్వకల్లు సీహెచ్‌సీ ఓపీ కౌంటర్‌లో చీటీ తీసుకున్న రోగులు మొదట రక్తపోటు (బీపీ) చూపించుకోవాలి. సాధారణంగా వైద్యులు, నర్సులు బీపీ పరీక్షిస్తుంటారు. ఇక్కడ మాత్రం మహిళా సెక్యూరిటీ గార్డు బీపీ పరీక్షలు చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఈమె బీపీ పరీక్షించి ఓపీ చీటీపై నమోదు చేస్తున్నారు. నర్సింగ్ సిబ్బంది పనిభారం తగ్గించుకునేందుకు ఈమెతో ఈ పని చేయిస్తున్నారని.. వివరాలు పొరపాటుగా రాస్తే సరైన వైద్య సేవలు ఎలా అందుతాయని రోగులు ప్రశ్నిస్తున్నారు. **- ఈనాడు, కర్నూలు**

నెల నెలా.. అమ్మ విలవిలా

పరిశీలన

- గర్భిణులకు తప్పని పడిగాపులు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు అంతంతమాత్రమే



వందల మంది.. గంటల తరబడి నిరీక్షణ.. నీళ్లుండవు.. కుర్చీలు అంతంతే.. ఒకటీ రెండు వస్తే ఉగ్గబట్టుకోవాల్సిందే.. నెల నెలా 'పరీక్ష'లకు 'తల్లి'డిల్లిపోతోంది. ఎమ్మిగనూరు ఆసుపత్రికి మూడు వందల మంది వరకు వచ్చారు. చాలామంది ఉదయమే వచ్చారు.. పది గంటలకు పరీక్షలు మొదలు పెట్టగా సాయంత్రం మూడు గంటల వరకు స్కానింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం ఏడు గంటలకు గడప దాటిన గర్భిణి మళ్లీ ఇల్లు చేరడానికి సాయంత్రం అవుతోంది. అప్పటి వరకు అల్లాడిపోతున్నారు. **ఆదోని, నంద్యాల వైద్యం, న్యూస్‌టుడే బృందం**

ఆరోజు రావాల్సిందే

- ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎంఎస్‌ఎంఏ) కింద ప్రతి నెలా తొమ్మిదో తేదీన గర్భిణులకు ఉచితంగా స్కానింగ్ పరీక్షలు చేయాలి.
- ప్రతి నెలా పరీక్షలు చేయించుకొన్నట్లు నమోదై ఉంటేనే ప్రధానమంత్రి మాతృ వందన యోజన డబ్బులు (రూ.15 వేలు) వస్తాయి.
- ఉమ్మడి జిల్లాలో 18 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలి. వెలుగోడు, సున్నిపెంట, యాళ్లూరు, అవుకు కేంద్రాల్లో స్కానింగ్ యంత్రాలున్నా.. గైనిక్ వైద్యులు లేక సేవలు అందడం లేదు. పాణ్యంలో గైనిక్ వైద్యులు లేకపోవడంతో డోన్ నుంచి డిప్యుటేషన్‌పై పంపిస్తున్నారు.

ఏఏ పరీక్షలు చేస్తారు

- ఒక్కో సీహెచ్‌సీ పరిధిలో ఐదు నుంచి ఆరు వరకు పీహెచ్‌సీలు ఉన్నాయి. వాటి పరిధిలో ఉన్న గర్భిణులను ఆశా కార్యకర్తలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొస్తారు.
- సాధారణ స్కానింగ్ పరీక్షకు కనీసం 5 నుంచి పది నిమిషాలు పడుతుంది.
- స్కానింగ్‌తోపాటు హెచ్‌బీ, ఆర్‌బీఎస్, హెచ్‌ఐవీ, హెచ్‌బీఎస్ ఏజీ, వీడీఆర్‌ఎల్, మూత్ర, మధుమేహం వంటి పరీక్షలు చేస్తారు.

కనిపించని టిఫా సేవలు

- ఐదు నెలలు నిండిన గర్భిణులకు టిఫా (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫెటల్ అనోమలిస్) స్కానింగ్ కచ్చితంగా చేయాలి. దీనివల్ల పిండం ఎదుగుదల, అంతర్గత అవయవాల పెరుగుదల, లోపాలు స్పష్టంగా తెలుస్తాయి.
- టిఫా స్కానింగ్ చేయాలంటే రేడియాలజిస్టు ఉండాలి. వీరు కర్నూలు, నంద్యాల జీజీహెచ్‌ల్లో తప్ప ఎక్కడా లేరు. దీంతో గైనిక్‌లే స్కానింగ్ చేస్తున్నారు.

ఆకలితో అలమటించాల్సిందే

- ఒకే రోజు వందల మంది రావడం.. ఆయా కేంద్రాల్లో ఇరుకైన స్థలాలు ఉండటం.. తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో గర్భిణులు ఇబ్బంది పడుతున్నారు.
- ఆసుపత్రి ఆవరణలో షామియానాలు వేయాలి. కూర్చోవడానికి కుర్చీలు ఉండాలి. తాగునీటి వసతి కల్పించాలి. ఆలస్యమైతే దాతల సహకారంతో అల్పాహారం, భోజనం అందించాలి.
- ఒక్క ఎమ్మిగనూరులో మాత్రమే దాతల సహకారంతో గర్భిణులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఎక్కడ కూడా ఆస్పత్రి వైద్యాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఉదయం వచ్చినవారు మధ్యాహ్నం వరకు పస్తులుండాల్సి వస్తోంది.
- ఆస్పత్రి అభివృద్ధి నిధులతో భోజన సౌకర్యం కల్పించే అవకాశం ఉన్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు లేకపోలేదు.

రామన్న కబడ్డీ

ఉదయం గడియారంలో ముల్లు ఆరు వద్దకు చేరగానే యువకులంతా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానానికి పరుగులు పెడతారు.. బృందాలుగా విడిపోతారు.. కబడ్డీ.. కబడ్డీ అంటూ కూత పెడుతుంటారు.. రామన్న మెలకువలు నేర్పిస్తూ ఉంటారు.. రెండు గంటల పాటు సాధన కొనసాగుతుంది. సెలవు రోజుల్లో అయితే మరో గంట శ్రమటోడుస్తారు. ఆదోని పట్టణం దండగేరికి చెందిన గరిజ రామన్న ఆదోని మండలం పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం యువతను సాన బెడుతుంటారు. వేసవి సెలవుల్లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈయన శిక్షణలో రాటుదేలిన కబడ్డీ జట్టు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐదేళ్లుగా రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ అందుకుంటోంది. వంద మందికి పైగా రాష్ట్ర స్థాయిలో.. 30 మంది జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. స్పోర్ట్స్ కోటాలో సుమారు 13 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. **-న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు**

రూ.3,262 కోట్ల పెట్టుబడులు.. 6,500 ఉద్యోగాలు

- నేడు పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఆరు పరిశ్రమలు, పర్యాటక సంస్థలు, మూడు ఎంఎస్‌ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతి నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మండలాల్లో రూ.3,262 కోట్లతో ఏర్పాటు కానున్న పరిశ్రమల ద్వారా 6,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఎంఎస్‌ఎంఈ పార్కులు..

- పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలం హెచ్.మురవణి, ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్లలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్‌ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేస్తారు. వీటి ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది.

మంత్రుల పర్యవేక్షణలో..

- ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లెలో రూ.2,390 కోట్లతో చేపట్టనున్న రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్ లిమిటెడ్ పరిశ్రమకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన తర్వాత లబ్ధిదారులతో మాట్లాడనున్నారు.
- ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య పైలెట్ల శిక్షణ కోసం విమాన శిక్షణ సంస్థ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తారు. మంత్రులు పాల్గొంటారు.

పరిశ్రమ పేరు	శాఖ	పెట్టుబడులు (రూ.కోట్లలో)	ఉద్యోగాల కల్పన
రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స లిమిటెడ్ పరిశ్రమ, ఓర్వకల్లు	ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ	1,622	4,500
రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స లిమిటెడ్ పరిశ్రమ (ఓర్వకల్లు)	,, ,,	768	500
సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఓర్వకల్లు	ఐ అండ్ సీ	285	850
ఎఫ్‌టీవో ఫెసిలిటీస్ ఇన్ కర్నూలు మెల్‌స్టార్ ఏవియేషన్-ఏపీఏడీసీఎల్, ఓర్వకల్లు	ఐ అండ్ఐ ఎయిర్‌పోర్టు	400	100
శ్రీవెంకటేశ్వర లాడ్జ్ ప్రైవేటు లిమిటెడ్, మంత్రాలయం	పర్యాటక	97	300
ఆర్‌పీఎస్ ప్రొడక్ట్స్, ఓర్వకల్లు	ఐ అండ్ సీ	90	250

కాసుక్కూర్చున్న ఎలుకలు..

- పెద్దాసుపత్రిలో నామమాత్రంగా ఎస్‌ఎస్‌పీ అమలు
- పది నెలల్లో రూ.60 లక్షల వ్యయం

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ఎలుకలు ఆరుగురు విద్యార్థులను కరవగా.. కర్నూలు సర్వజన ఆసుపత్రిలో కాసుల కట్టలను కొరికేస్తున్నాయి. వైద్యశాలలో క్రిమి కీటకాల నివారణ, ఎలుకల కట్టడి కోసం చేపట్టిన సైంటిఫిక్ శానిటేషన్ పాలసీ (ఎస్‌ఎస్‌పీ-2015) కొందరికి ఆదాయ మార్గమైంది. ఈ ఏడాది అక్టోబరు వరకు 720 ఎలుకలు రూ.60 లక్షలు తినేశాయి. దస్త్రాల్లో కాకి లెక్కలు రాసేసి.. నిధులు స్వాహా చేస్తున్నారు. నెలనెలా బిల్లులు బొక్కేస్తున్నా.. ఆసుపత్రిలో పరిస్థితి మాత్రం మెరుగుపడలేదు. వార్డుల మధ్య ఎలుకలు స్వైర విహారం చేస్తున్నాయి. **కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే**

ఏటా రూ.72 లక్షలు

దోమలు, ఎలుకలు, పాములు, విషకీటకాల నివారణ పనుల నిర్వహణను హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ గుత్తేదారు దక్కించుకున్నారు.

- సర్వజన వైద్యశాల, వైద్య కళాశాల, కంటి ఆసుపత్రిలో ఎస్‌ఎస్‌పీ అమలు చేయాల్సి ఉంది. ఏటా జీజీహెచ్ నిర్వహణకే సుమారు రూ.72 లక్షలు వ్యయం అవుతోంది.
- వైద్యశాలలో ఎలుకలను పట్టేందుకు ప్రతినెలా 30- 36 వరకు జిగురు అట్టలు (ర్యాట్ ప్యాడ్స్) వాడుతున్నట్లు లెక్కల్లో చూపారు. ఎన్ని ఎలుకలు పట్టారో మాత్రం రాయలేదు. సగటున నెలకు 72 ఎలుకలు పడుంటాయని సిబ్బంది చెబుతున్నారు.

ఏం చేయాలి

- సైంటిఫిక్ శానిటేషన్ పాలసీ పథకం కింద జీజీహెచ్‌లో ఏడుగురు కార్మికులు, ఓ సూపర్‌వైజర్ పనిచేస్తున్నారు. ఎలుకలు, క్రిమి కీటకాల నుంచి రోగులకు రక్షణ కల్పించేందుకు 19 రకాల పెస్టిసైడ్స్, ర్యాట్ ప్యాడ్స్ వాడాలి.
- నిత్యం మధ్యాహ్నం వరకు హెల్త్ ఇన్‌స్పెక్టర్స్ పర్యవేక్షణలో ఫాగింగ్ ఇతర పనులు చేయాలి. ఎలుకలు, పాములను గుర్తిస్తే వాటిని పట్టించాలి.
- అధికారులు ఆయా పనులు పరిశీలించి ఇచ్చే మార్కుల ఆధారంగా గుత్తేదారుకు బిల్లులు చెల్లిస్తారు. పనులు సరిగా చేయకుంటే బిల్లులో కోత విధించాల్సి ఉంది.
- నిత్యం ఆసుపత్రిలో పరిశీలించి మార్కులు వేయాల్సి ఉన్నా.. మొక్కుబడిగా కానిస్తున్నారు. అంతా బాగున్నట్లు చూపి బిల్లులు చెల్లించేస్తున్నారు.

ఏం చేస్తున్నారు

- 19 రకాల పెస్టిసైడ్స్, ర్యాట్ ప్యాడ్స్ వాడాల్సి ఉండగా.. స్టోర్‌రూంలో ర్యాట్ ప్యాడ్స్, రెండు రకాల పెస్టిసైడ్స్ మాత్రమే అరకొరగా ఉన్నాయి.
- నిత్యం రాత్రిపూట ఫాగింగ్ చేయాల్సిన ఉన్నా నెలలో రెండుసార్లు మాత్రమే చేస్తున్నారు.
- రెండు పిచికారీ యంత్రాలే ఉన్నాయి. దీంతో ఉదయం పూట కొన్ని వార్డుల్లో మాత్రమే కీటక నివారణ ద్రావణం పిచికారీ చేసి మమ అనిపిస్తున్నారు.
- వివిధ ఆపరేషన్ థియేటర్లలో ఎలుకలు తిరుగుతున్నాయి. గతనెల ఆర్థో ఓటీలో ఎలుకలు కొట్టడంతో మొత్తం వైర్లు మార్చుకోవాల్సి వచ్చింది.
- కొన్ని వార్డుల్లో కిటికీలకు మెష్‌లు లేవు.

ఆర్‌యూలో ర్యాగింగ్ కలకలం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారులోని రాయలసీమ విశ్వవిద్యాలయంలోని బీటెక్ విద్యార్థుల వసతిగృహంలోని 108 గదిలో సోమవారం రాత్రి ర్యాగింగ్ పేరుతో కొందరు విద్యార్థులు మరో విద్యార్థిపై దాడికి పాల్పడటం కలకలం రేపింది. డిగ్రీ మొదటి ఏడాది బీకాం కోర్సులో చేరిన విద్యార్థులు మద్యం మత్తులో గొడవపడినట్లు సమాచారం. బనగానపల్లికి చెందిన విద్యార్థి మరో ముగ్గురితో కలిసి అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని మద్యం తీసుకురావాలని, తాగిన గ్లాసులు తీయాలని హుకుం జారీ చేశారు. ఈ గొడవ గత మూడు రోజుల నుంచి నడుస్తూనే ఉంది. తోటి విద్యార్థులు కలుగజేసుకొని సర్దిచెప్పినప్పటికీ బనగానపల్లికి చెందిన విద్యార్థి వినలేదు. మళ్లీ సోమవారం మద్యం తీసుకురావాలని అనంతపురానికి చెందిన విద్యార్థిని 108వ గదిలోకి తీసుకెళ్లి ముఖంపై పిడిగుద్దులతో దాడి చేసినట్లు సమాచారం. బనగానపల్లికి చెందిన విద్యార్థి.. ఓ విద్యార్థి నాయకుడికి మేనల్లుడని తెలిసింది. ఈనెల 12న ఆర్‌యూ కాన్వకేషన్ జరుగనున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

ఇల కైలాసం దేదీప్యమానం

దీప కాంతుల నడుమ మల్లన్న క్షేత్రం

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రం భక్తుల రద్దీతో సందడిగా మారింది. కార్తిక మాసం మూడో సోమవారం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చారు. వసతి గదులన్నీ నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు.. భ్రమరాంబాదేవి, మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకున్నారు. ఉచిత దర్శనానికి 3 గంటలు, శీఘ్ర దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. క్యూలైన్లలో ఉన్న భక్తులకు దేవస్థానం సిబ్బంది, శివసేవకులు అల్పాహారం, పాలు, మజ్జిగ, మంచినీరు అందించారు. భక్తులు పాతాళ గంగలో పుణ్య స్నానాలు చేసి దీపాలు వదిలారు. అంతకుముందు గంగాధర మండపం వద్ద కార్తిక దీపారాధన నిర్వహించుకున్నారు. రాత్రి పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం**

క్యాంపుల్లో హైకోర్టు బెంచి

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్, చిత్రంలో కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నగరంలోని ఏ, బీ, సీ క్యాంపుల్లో హైకోర్ట్ బెంచి ఏర్పాటుకు తగిన స్థలం గుర్తించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో సోమవారం ఆయన హైకోర్ట్ బెంచి ఏర్పాటుకు భూమి గుర్తింపు అంశంపై కలెక్టర్ డా.ఎ.సిరి, జేసీ నూరుల్ ఖమర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా నగరంలోని ఏ, బీ, సీ క్యాంపుల్లో అనువైన స్థలాన్ని గుర్తించాలని చెప్పారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, నగరపాలక కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ సునీల్‌రెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పీఎం యశస్వి ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : జిల్లాలో కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలు మించని 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పీఎం యశస్వి పథకం కింద ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి ప్రసూన సూచించారు. 9వ తరగతి వారికి రూ.75 వేలు, పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపికైన వారికి రూ.1.25 లక్షల ఉపకార వేతనాలు అందిస్తారని వివరించారు. ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు /Rhttps/cholarships.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

విదేశీ కొలువు పలుకు

నర్సింగ్, డిప్లొమా అభ్యర్థులను జర్మనీ రారమ్మని పిలుస్తోంది. నెలకు రూ.లక్షల వేతనాలతో వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఊరిస్తున్నాయి. ఈ అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెలకువలు నేర్పిస్తోంది. కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. **- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం**

ఐటీఐ చదివిన వారికి

- రెండేళ్ల ఐటీఐ, మూడేళ్ల ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన, 30 ఏళ్లలోపు వయసు, కనీసం రెండేళ్ల అనుభవం కలిగి జర్మనీలో ఉద్యోగం చేసే ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి జర్మన్ భాషలో 12 నుంచి 14 వారాల పాటు శిక్షణ ఇప్పిస్తారు.
- జర్మనీలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2600 నుంచి రూ.2,700 యూరోలు (రూ.2.60 లక్షలు నుంచి రూ.2.70 లక్షలు) వేతనం లభిస్తుంది. డిప్లొమా, ఎలక్ట్రీషియన్ కోర్సులు చేసిన వారికి రాజమహేంద్రవరం, గుంటూరు జిల్లాల్లో మూడు, నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారు.

దరఖాస్తు ఎలా..

"జర్మనీ, ఖతార్‌లో ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థులు naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు skillinternational@apssdc.in మెయిల్ ఐడీ, 9640606555, 9988853335, 8909117279 నంబర్లకు సంప్రదించొచ్చని" నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ తెలిపారు.

నర్సింగ్ విద్యార్థినులకు

- నర్సింగ్ పూర్తి చేసిన వారికి జర్మనీలో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నారు. కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రస్తుతం తొలి బ్యాచ్ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.
- మొత్తం వంద మంది విద్యార్థులను బ్యాచ్‌లుగా విభజించి.. రోజుకు 2 గంటలకు పైగా జర్మన్‌భాష నేర్పిస్తున్నారు. జర్మనీలో ఉద్యోగం చేసేందుకు అవసరమైన నైపుణ్యాలపై ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షలకు వరకు వేతనం లభించే అవకాశం ఉంది.

ఖతార్‌లో ఉద్యోగాలకు..

- ఖతార్ దేశంలో ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగాలు, స్ట్రక్చరల్ వెల్డింగ్, పైప్ ఫిట్టర్, ప్లంబర్, పెయింటింగ్, స్ట్రక్చరల్ ఫిట్టర్, సూపర్‌వైజర్ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.
- అభ్యర్థులకు సంబంధిత ట్రేడ్‌లలో డిప్లొమా, టెక్నికల్ సర్టిఫికెట్ విద్యార్హతలు అవసరం. ఆంగ్లంలో మాట్లాడగలిగే నైపుణ్యం ఉండాలి.
- 45 ఏళ్లలోపు వయసుండి, పదేళ్ల అనుభవం కలిగిన పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- శిక్షణ తర్వాత ఖతార్‌లో ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎంపికైన వారికి భారత కరెన్సీ ప్రకారం రూ.1,94,000-రూ.2,38,000 వేతనం లభిస్తుంది.

రైతేరాజు 6లో

జీవన పత్రం.. సులభతరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారంతా తమ పింఛను పునరుద్ధరించుకోవడానికి ఏటా నవంబరు నెలాఖరులోగా జీవన ధ్రువపత్రం (లైఫ్ సర్టిఫికెట్) అందించాల్సి ఉంటుంది. ఇందుకు పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతుంటారు. వృద్ధులకు అండగా ఉండేందుకు తపాలా శాఖ ముందుకొచ్చింది.. వారి వారి సంస్థలకు పత్రాలు ఆన్‌లైన్‌లో సమర్పించేలా ఏర్పాట్లు చేసింది. **- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం**

ఏం చేయాలంటే..

- సమీపంలోని ఏదైనా తపాలా కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరును అనుసంధానించి జీవన ప్రమాణ ధ్రువపత్రం అందిస్తారు.
- తపాలా కార్యాలయానికి వెళ్లలేనివారు పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా అభ్యర్థనను సమర్పించాలి. తపాలా సిబ్బంది ఇంటి వద్దకొచ్చి సేవలందిస్తారు.
- పెన్షన్ పేమెంట్ ఆర్డర్, బ్యాంకు వివరాలు, చరవాణి, ఆధార్ నంబరు నమోదు చేయాలి. వేలిముద్ర లేదా ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా పత్రం అందిస్తారు.

- ఆధార్‌తో అనుసంధానమై ఉండటంతో పింఛనుదారుల పింఛను విభాగానికి ఈ వివరాలు పంపుతారు. ఇందుకు రూ.70 నామమాత్రపు రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

యాప్‌లోనూ పొందొచ్చు

- పింఛనుదారుల ఇంటివద్దే జీవన ప్రమాణ పత్రం అందించే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ పొందే అవకాశం అందించింది.
- గూగుల్ ప్లేస్టోర్ నుంచి జీవన్ ప్రమాణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి.
- చరవాణికి వచ్చిన ఓటీపీ నమోదు చేసిన తర్వాత ముఖ ఆధారిత గుర్తింపు నిర్ధారణ జరుగుతుంది.
- చరవాణిలో వృత్తాకారం కనిపిస్తుంది. అందులో ముఖం కనిపించేలా ఉంచితే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.
- యాప్‌ను మూసేసి మళ్లీ తెరవాలి. తర్వాత ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ అడుగుతుంది. ఆ వివరాలు నమోదు చేసి సబ్‌మిట్ చేసిన వెంటనే పింఛనుదారుడి వివరాలొస్తాయి.

స్టాఫ్ కావలెను
ప్రముఖ న్యూ క్వాలిటీ టైల్స్ అండ్ సానిటరీ వేర్
మా వివిధ బ్రాంచ్‌లలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. M.B.A. చదివిన వారికి ప్రాధాన్యత.
New Quality Tiles & Sanitary Ware
బిషప్ చర్చి ఎదురుగా, నంద్యాల చెక్‌పోస్ట్ దగ్గర, కర్నూలు.
సెల్ : 94409 81232, 96188 14378

(c) eenadu

సస్య రక్షణతో తెగుళ్లు దూరం

● అధిక వర్షాలతో బొప్పాయిలో వేరుకుళ్లు తెగులు

బొప్పాయి పంట

తెగుళ్ల బారిన పడిన బొప్పాయి

రైతేరాజు

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో మామిడి, అరటి తర్వాత బొప్పాయి ప్రధానమైంది. అధిక పోషక, ఔషధ విలువలున్న బొప్పాయి పండ్లకు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా సాగు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆరు మిలియన్ టన్నుల దిగుబడి రాగా.. అందులో మూడు మిలియన్ టన్నుల దిగుబడి భారతదేశానిదే. నంద్యాల జిల్లాలో ఈ ఏడాది బొప్పాయి 298 హెక్టార్లలో సాగైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొప్పాయి పంట.. వేరుకుళ్లు బారిన పడే ప్రమాదం అధికంగా ఉందని, సరైన సస్య రక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని ఉద్యానశాఖ అధికారి దస్తగిరి తెలిపారు.

నివారణ ఇలా..

● నేల, నీటి నిర్వహణ సరైన రీతిలో ఉండాలి. నీరు నిల్వ ఉండకుండా కాల్వలు ఏర్పాటు చేయాలి. ● వేర్లను ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించాలి (డ్రిప్ ద్వారా ఎకరానికి హ్యూమిక్ ఒక కిలో, ఫాస్ఫరిక్ యాసిడ్ 2 కిలోల చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.) ● ఒక లీటరు నీటికి అమైన్-3 మి.లీ, సీవెడ్ ఒక మి.లీ., క్యాల్షియం ఒక మి.లీ. కలిపి ట్యాంకులో వేసి పిచికారీ చేయాలి. ● వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) వాడకాన్ని నివారించాలి. ● ఫంగస్‌ను నియంత్రించేందుకు తగిన శిలీంధ్ర నాశకాలను ఉపయోగించాలి. (లీటరు నీటికి అజాక్స్ స్ట్రోబిన్, మెటలాక్సిల్ 1.5 మి.లీ., ఒక లీటరుకు పోసెటైల్ అల్యూమినియం ఒక గ్రాము, తయోఫనే మిథైల్‌ప్లస్ థైరాం టెబుల్‌కోనజోల్ ఒక మి.లీ., ఆజాక్సిస్ట్రోబిన్ ఒక మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. తయోఫనే మిథైల్ ఒక గ్రాము, హెక్సాకొనజ్వోల్ ఒక మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చు.) ● పొలంలో వ్యాధిబారిన పడిన మొక్కల అవశేషాలను తొలగించాలి. క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి.

ఎలా వ్యాపిస్తుంది?

ప్రస్తుతం బొప్పాయి పంట 5 నుంచి 6 నెలల వయసులో ఉండటంతో పూత, పిందె పడుతున్నాయి. భారీ వర్షాలతో అధిక తేమ ఉండటం, తడి నేలలో శిలీంధ్రాలు వేగంగా పెరగడంతో వేరుకుళ్లు వ్యాప్తి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంది.

సాధారణ లక్షణాలు

● ఆకులు పసుపు రంగులోకి మారి రాలి పోతాయి.
● వేర్లు కుళ్లి దుర్వాసన వస్తుంటాయి. మొక్కలు పెరుగుదల లేక కుంగిపోతాయి. కొన్నిసార్లు చనిపోతాయి.

సందేహాలు సమాధానాలు

?: మినుము పంటలో ఆకులు ఎండిపోతున్నాయి. పసుపు రంగులోకి మారుతున్నాయి. నివారణ తెలపండి.

- పుల్లారెడ్డి, టంగుటూరు

✔: ఇటీవల కురిసిన వర్షాలకు పొలంలో నీరు నిలవడంతో ఎండు తెగులు ఆశించి ఉంటుంది. ఏటా పంట మార్పిడి లేకపోయినా ఈ తెగులు వస్తుంది. నివారణకు పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. లీటరు నీటికి మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా హెక్సోకొనజోల్ 2.0 మి.లీ, లేదా ప్రొపికొనజోల్ 1.0 మి.లీ. కలిపి పిచికారీ చేసుకోవాలి. పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకుంటే తెగులు నివారించవచ్చు.

డి.బాలరాజు, కేవీకే శాస్త్రవేత్త

– న్యూస్‌టుడే, బనగానపల్లి

అంతర పంటలతో ఆదాయం

వెల్దుర్తి, న్యూస్‌టుడే : రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు సాగు చేయాలని ఆత్మ పీడీ శ్రీలత సూచించారు. రైతులు ప్రధాన పంటలపైనే దృష్టి సారించడంతో వాతావరణ ప్రభావం, ధరల పతనం తదితర కారణాలతో నష్టాలు చవిచూడాల్సి వస్తోందన్నారు. అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం

ఏ పంటలో ఏవి సాగు చేయాలి

పత్తి పంటలో కంది, పెసర, మినుములు అంతర పంటగా వేయొచ్చు. ఆముదం పంటలో కంది, వేరుసెనగ పంటలు సాగు చేసుకోవచ్చు.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

అంతర పంటగా సాగు చేసిన కందికి ప్రస్తుతం మారుకా మచ్చల పురుగుతో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం ఎకరా పొలానికి నోవాల్యూరాన్ 200 మి.లీ. లేదా స్పైనోసాడ్ 70 మి.లీ. లేదా ఇండోక్సాకార్బ్ 200 మి.లీ. లీటరు నీటిలో 5 మి.లీ. వేపనూనె కలిపి మిశ్రమాన్ని కంది పంటకు పిచికారీ చేయాలి. మారుకా మచ్చల పురుగును నివారించవచ్చు.

ప్రకృతి సేద్యం.. లాభాలనేకం

● ఖర్జూర సాగుతో మెరుగైన ఫలితాలు

ఉద్యాన పంటలపై ఆసక్తి పెంచుకున్నారు. దీనికితోడు ప్రకృతి సేద్యంతో అధిక లాభాలు గడిస్తున్నారు ఆ రైతు. ఇప్పటికే బొప్పాయి, జామ, సపోటా తదితర ఉద్యాన పంటలు సాగు చేశారు. ఓవైపు ఖర్జూర సాగు చేస్తూనే.. శ్రీగంధం చెట్లు పెంచుతున్నారు. పొలంలోనే షెడ్డు నిర్మించి ఎనిమిది దేశవాళీ ఆవులను పెంచుతున్నారు. వాటి మూత్రం, పేడతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఒకే రైతు ఏక కాలంలో మూడెకరాలుగా ఆదాయం పొందుతూ ఈ ప్రాంత రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు మద్దికెరకు చెందిన రైతు రంగన్న.

–న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

ఖర్జూర చెట్టు వద్ద రైతు రంగన్న

● రంగన్నకు రెండున్నర ఎకరాల పొలం ఉంది. ఆరేళ్ల కిందట రూ.2 లక్షలతో 1,200 శ్రీగంధం మొక్కలు నాటారు. అందులోనే ఖర్జూర సాగు చేపట్టారు. ఒక్కో మొక్క రూ.3,600 చొప్పున 150 మొక్కలు కొనుగోలు చేసి పెంచుతున్నారు. వీటిలో 80 మాత్రమే కాపు కాశాయి. మొక్కలు నాటి నేటికి ఆరేళ్లు గడుస్తోంది. ఒక్కో చెట్టు నుంచి 80 కిలోల మేర దిగుబడి వచ్చింది. నాణ్యతను బట్టి కిలో రూ.120 నుంచి రూ.140 విక్రయించారు. ఈ ఏడాది పోను రూ.లక్ష చేతికొచ్చిందని చెబుతున్నారు. ఖర్జూర మొక్కలకు రూ.5.40 లక్షలు, నిర్వహణకు పెట్టుబడి కింద ఇప్పటివరకు రూ.10 లక్షలు వెచ్చించారు. ఒక్కో చెట్టు నుంచి వంద కిలోల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వాటికి కల్లుగీస్తూ..

నాటిన 150 కర్జూర మొక్కల్లో 80 మాత్రమే పంటనిస్తున్నాయి. మిగిలిన 70 చెట్ల నుంచి ఎలాంటి దిగుబడి లేదు. దళారుల చేతివాటం కారణంగా రైతు తీవ్రంగా నష్టపోయారు. వాటిని తొలగించలేదు. అధికారుల సూచన మేరకు ఆ చెట్లు కూడా పెంచుతున్నారు. వాటి నుంచి కల్లు గీస్తూ.. ఆదాయం పొందుతున్నారు.

నేత్రపర్వంగా మృత్తిక శివలింగార్చన

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో చేపట్టిన విశ్వశాంతి మహాయాగం దిగ్విజయంగా కొనసాగుతోంది. కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శివుడికి లక్ష బిల్వార్చన, మృత్తిక శివలింగార్చన గావించారు. ఉదయం ఏకాదశ రుద్ర హోమాలు, విశేష రుద్రాభిషేకాలు వంటి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తిలకించారు.

ఉర్దూ విద్య.. తడబడి

☛ ఉన్నత పాఠశాలలు అంతంతమాత్రమే

నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత ఉర్దూ పాఠశాల

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారు. ఆ సంఖ్యకు తగ్గట్లు ఉర్దూ మాధ్యమ పాఠశాలలు లేవు. ఫలితంగా చాలామంది ఉర్దూ విద్యకు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయి వరకే బడులు ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలు 116, జిల్లా పరిషత్తు, ఉన్నత విద్యాలయాలు 14 ఉన్నాయి. నంద్యాల జిల్లా పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత బడులు 94, జడ్పీ స్థాయిలో 5 ఉర్దూ మాధ్యమ పాఠశాలలు ఉన్నాయి. ముస్లిం విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లు ఉన్నత పాఠశాలలు అందుబాటులో లేకపోవడంతో చాలామంది తెలుగు, ఆంగ్ల భాష వైపు మళ్లుతున్నారు.

గత రెండేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 20 శాతం వరకు అడ్మిషన్లు తగ్గినట్లు తెలుస్తోంది. బడి స్థాయి పెరిగే కొద్దీ ఉర్దూ మాధ్యమ బడులు తక్కువగా ఉండడమే దీనికి ప్రధాన కారణం. మరోవైపు ఉపాధ్యాయుల కొరత సైతం వేధిస్తోంది.

జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు..

ఏడాది	కర్నూలు	నంద్యాల
2023-24	366	23
2024-25	450	88
2025-26	424	170

ఉర్దూ పాఠశాలల్లో ప్రవేశాల వివరాలు

ఏడాది	కర్నూలు	నంద్యాల
2024-25	8,775	4,556
2025-26	7,128	4,429

రెగ్యులర్ అధ్యాపకులేరీ

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత వేధిస్తోంది. నగరంలోని గడియారం ఆసుపత్రి వద్ద ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల ఉంది. నగరంలో ఆంగ్ల, తెలుగు తోపాటు ఉర్దూ మీడియం కళాశాలలు మరో రెండు ఉన్నాయి. నంద్యాల జిల్లాకు కలిపి ఒక్కటే ఉంది. కర్నూలులోని మూడు కళాశాల్లో ఈ ఏడాది 294, నంద్యాలలోని ఉర్దూ మైనారిటీ కళాశాలలో 180 మంది చదువుకుంటున్నారు. నంద్యాలలో సొంత భవనం లేకపోవడంతో పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు.

☛ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ జూనియర్ కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు భవన నిర్మాణానికి రూ.2 కోట్లు విడుదలయ్యాయి. రెండేళ్లు తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మంత్రి స్పందిస్తే నంద్యాల ప్రాంగణంలో మైనారిటీలకు మేలు జరుగుతుంది.

కోర్సులున్నా.. అరకొర ప్రవేశాలే

☛ 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో కర్నూలు జిల్లాలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ ఏర్పాటుచేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిని నిర్వీర్యం చేసింది.

☛ ఉర్దూ వర్సిటీలో 4 డిగ్రీ కోర్సుల్లో 230 సీట్లు, 12 పీజీ కోర్సుల్లో 400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2024-25లో బీఏ ఉర్దూ, బీఏ (హెచ్‌యూపీ)లో 60 సీట్లు ఉండగా.. 25 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. ఎంఏ ఉర్దూలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

☛ ఉర్దూ వర్సిటీలో వివిధ కోర్సుల్లో సుమారు 350 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2024-25 ఏడాదికి ఏడాదికి సంబంధించి ఎంఏ ఉర్దూ మాధ్యమంలో 15, ఎంఏ ఎకనామిక్స్‌లో ఒకరు, బీఏ స్పెషల్ ఉర్దూలో ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది పీజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా కేవలం 18 మంది మాత్రమే చేరారు.

జిల్లా పోలీసుల అప్రమత్తం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : దిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సోమవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. నిఘా పెంచాలని చెప్పారు. దీంతో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు వారి స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టారు. బస్టాండు, రైల్వేస్టేషన్లు, హోటళ్లు, లాడ్జీలు, రద్దీ ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. సున్నిత ప్రాంతాలు, పుణ్యక్షేత్రాల్లో పోలీసు అధికారులు నిఘా పటిష్ఠం చేశారు. కర్నూలు నగర శివారులోని గుత్తి పెట్రోలు బంకు కూడలిలో పోలీసు సిబ్బంది చేపట్టిన వాహనాల తనిఖీని ఎస్పీ పర్యవేక్షించారు. అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా కర్నూలు రైల్వేస్టేషన్‌లో తనిఖీలు పర్యవేక్షించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 100, 112కు గాని స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

కర్నూలు శివారులోని గుత్తి పెట్రోలు బంక్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

అథ్లెటిక్స్‌లో విద్యార్థిని ప్రతిభ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మనాయునిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అవనిగారి అథ్లెటిక్స్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రామకోటిరెడ్డి సోమవారం తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో ఈనెల 8, 9వ తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు.

ఏఐ సాంకేతికతతో అడవుల సంరక్షణ

■ హైవేకి ఇరువైపులా పచ్చనం పెంచేందుకు కృషి



వివరాలు వెల్లడిస్తున్న సీఎఫ్ బీవీఏ కృష్ణమూర్తి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో అటవీ సంపదకు రక్షణ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎఫ్ బీవీఏ కృష్ణమూర్తి చెప్పారు. అటవీ శాఖ కర్నూలు సర్కిల్ పరిధిలో ఉన్న జాతీయ రహదారులకు ఇరువైపులా పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నగరంలోని కర్నూలు సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురం డివిజన్ల పరిధిలోని పెట్రోలింగ్ బృందాల వాహనాలకు జీపీఎస్ అనుసంధానం చేస్తామన్నారు. ఈ ప్రాంతాల్లో అటవీ సంరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను వేలం ద్వారా విక్రయించేందుకు దస్త్రాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామన్నారు. కర్నూలు సీఎఫ్ కార్యాలయాన్ని మినీ సిటీ ఫారెస్టుగా అభివృద్ధి చేయడంతో పాటు వివిధ రకాల మొక్కలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు శివారులోని విజయవనం, నగర వనం, ఆదోని కోటెకల్ ప్రాంతంలో ఉన్న వనాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో శ్యామల, ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తామని మోసం

బాధితుల సమస్య వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేర విభాగం, న్యూస్‌టుడే : సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ప్రియాంక, దిలీప్ రూ.17 లక్షలు, హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్, వేణు కలిసి రూ.12 లక్షలు తీసుకుని యువకులను మోసగించారని కర్నూలు జొహరాపురానికి చెందిన ఓ వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. బాధితులు ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌కు వినతిపత్రాలు అందజేశారు. అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, సీఐలు శివశంకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో ప్రథమ బహుమతి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్యకళాశాల మైక్రోబయాలజీ విభాగం పీజీ విద్యార్థులు డాక్టర్ ఎస్‌కే ముస్తాక్‌అహమ్మద్, డాక్టర్ బి. హేమంత్ దిల్లీలో జరిగిన జాతీయస్థాయి సదస్సులో పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి సాధించారు. ఆ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రేణుకాదేవి ఆధ్వర్యంలో సోమవారం వారు ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మను కలిశారు.

డాక్టర్ ముస్తాక్ అహమ్మద్, డాక్టర్ హేమంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ

గడువులోగా సమస్యలు పరిష్కరించండి

బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి, జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కలెక్టర్, జేసీ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ పీజీఆర్ఎస్, ఇతర అంశాలపై మండల ప్రత్యేకాధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో పీజీఆర్ఎస్‌కు వచ్చి అర్జీలు ఇస్తున్నారని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా అధికారులు బాధ్యతతో పరిష్కారం చూపాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ తదితర అంశాలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఉప కలెక్టర్ కొండయ్య, పీజీఆర్ఎస్ నోడల్ అధికారిణి పి.దీప్తి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు నగరపాలక కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడికి స్వాగతం

మంత్రి అచ్చెన్నాయుడికి పూలమొక్కను అందజేస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కర్నూలుకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుకు కలెక్టర్ డా.ఎ.సిరి స్వాగతం పలికారు. నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, పశు సంవర్ధకశాఖ అధికారులు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రిని మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు.

PRAGNYA PRIYA FOUNDATION

Empowering Lives through Education & Health

Pragnya Priya Foundation invites applications from eligible TEACHERS for the following CBSE affiliated schools.

Name of School	Teaching Post	Posts	Qualifications
Priya Cement High School Sreepuram, Nandyal	Nursery, JKG, SKG	3	D. El. Ed. or Montessori Training
	TGT (Physical Sciences)	1	B.Sc. (MPC) with B.Ed.

CTET/TET Qualification is mandatory for all Posts.
Apply within 10 days with full particulars and testimonials.
Mail your resume to: seva@pragnyapriya.org

కార్పొరేషన్ల డైరెక్టర్లుగా తెదేపా నాయకుల నియామకం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. కర్నూలు జిల్లాలో ముగ్గురు, నంద్యాల జిల్లాలో ఇద్దరు తెదేపా నాయకులకు పదవులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా కర్నూలు నియోజకవర్గానికి చెందిన కౌశిక్ వాయుగండ్లను నియమించింది. రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌గా నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన రాచపూడి సురేష్, ఆంధ్రప్రదేశ్ సగర, ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా పత్తికొండ నియోజకవర్గ నాయకుడు ఎల్వీ ప్రసాద్, పాణ్యం నియోజకవర్గ నాయకుడు పి.మాదన్నకు, నంద్యాల నియోజకవర్గానికి చెందిన యు.సురేష్‌కుమార్‌లను నియమించారు.

17 నుంచి కుష్ఠు నిర్ధారణ సర్వే

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈనెల 17 నుంచి 30వ తేదీ వరకు 14 రోజుల పాటు కుష్ఠు బారినపడిన వారిని గుర్తించనున్నట్లు న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కర్నూలు వైద్య కళాశాలలోని ఓల్డ్ సీఎల్‌జీలో సోమవారం కర్నూలు డివిజన్‌లోని ఎన్ఎల్ఈసీ నోడల్ ఆఫీసర్లకు కుష్ఠు నిర్ధారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్వే కోసం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 1681 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తీవ్ర అస్వస్థత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం నాగలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రంలో సోమవారం భోజనం చేసిన 11 మంది చిన్నారులు వాంతులు చేసుకొని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్థులు, ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రానికి 26 మంది చిన్నారులు హాజరయ్యారు. పాలు తాగడంతో పాటు, మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఎవరింటికి వారు వెళ్లిపోయారు. కొద్దిసేపటికి పిల్లలు ఒక్కొక్కరు వాంతులు చేసుకుంటూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తల్లిదండ్రులు భయాందోళనతో వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. పెద్దతుంబళం పీహెచ్‌సీ డాక్టరు ఆశాలత, గ్రామ వైద్య సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం కారణంగానే తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ సోమవారం రాత్రి గ్రామానికి వెళ్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులతో మాట్లాడారు. కేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, చిన్నారుల ఆరోగ్యం నిలకడగానే ఉందని సబ్ కలెక్టర్ తెలిపారు. కారణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఉప తహసీల్దారు బాబు ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ పెడితేనే మధుమేహం నియంత్రణ

వైద్య విజ్ఞాన సదస్సును ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, వైద్యులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ప్రజలు శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధపెడితేనే మధుమేహం నియంత్రణలో ఉంటుందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ తెలిపారు. కర్నూలు వైద్య కళాశాలలోని న్యూలెక్చరర్స్ గ్యాలరీలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎండోక్రైనాలజీ విభాగంలో ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సును సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, విశ్రాంత పర్యవేక్షకుడు డాక్టర్ తిరుమలాచారి, ఎండోక్రైనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాసులుతో కలిసి ఆమె ప్రారంభించారు. సదస్సులో మధుమేహ రోగుల్లో ఎముకల ఆరోగ్యంపై హైదరాబాద్ నిమ్స్ వైద్యశాల ఎండోక్రైనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ బీట్రైస్ అన్ని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధారాణి, డాక్టర్ సయ్యద్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం కేసులో కొనసాగుతున్న డీఎస్పీ విచారణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కల్లూరు మండలం చెట్లమల్లాపురం వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేసిన కేసులో నిందితుల విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్‌లో 27 మంది పైన కేసు నమోదైంది. కర్నూలు డీఎస్పీ బాబూ ప్రసాద్ ఇదివరకే పలువురు నిందితులను విచారించారు. విజయవాడకు చెందిన వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి, వైకాపా అఫీషియల్ ఎక్స్ పేజ్ నిర్వాహకుడు మధుసూదన్‌రెడ్డిని సోమవారం స్థానిక కార్యాలయంలో కర్నూలు డీఎస్పీ విచారించారు. వీరికి మద్దతుగా వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు డీఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ జ్యువెలర్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డ్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extrusions (P) Ltd., Bellari. Send your Resumes mahesh-pvcpipes@gmail.com.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. జీతం 10 to 15K +ఇన్సెంటివ్స్. ✆ 6305597809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

పత్తి రైతు సమ్మేళనం జయప్రదం చేయండి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19వ తేదీల్లో ఆదోని పట్టణంలో చేపట్టనున్న రాష్ట్ర పత్తి రైతు సమ్మేళనం జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం అన్నారు. ఆదోని పట్టణంలో ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు రాససాబ్ అధ్యక్షతన జరిగింది. రైతు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, కార్యదర్శి పంపన్నగౌడ, కౌలుదారు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయ్, సీపీఐ పట్టణ కార్యదర్శి బి.వీరేశ్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారించాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధర అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అందిన అర్జీలను ఆమె స్వీకరించారు. సంబంధిత అధికారులు ఆయా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు : 94403 61729 ఆత్మకూరు : 90149 09024 డోన్ : 98853 28120

ఆలూరు గ్రామీణం: ?: మూసానపల్లెకు వెళ్లేదారి గోతులమయంగా మారింది. ఎప్పుడో వేసిన ఈ దారికి మరమ్మతులు చేయాలి. - **సోమశేఖర్, మూసానపల్లెకు**
✓: మండలంలో పలు రహదారులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. - **చౌడారెడ్డి, ఏఈ పీఆర్**

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: బిల్లేకల్లు గ్రామంలో చాలా వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. వీధుల్లో అంధకారం నెలకొంది. రాత్రి పూట బయటకు వెళ్లాలంటే భయం వేస్తోంది. - **రంగన్న, రాముడు, నాగేష్, బిల్లేకల్లు**
✓: విద్యుత్తు దీపాలు వెలిగేలా తగు చర్యలు చేపడతాం. - **శ్రీనివాసులు, సర్పంచి, బిల్లేకల్లు**

మద్దికెర, న్యూస్‌టుడే: ?: బిల్లేకల్లు మద్దికెరలో వైపు లైను వేసేందుకు ఏదాది కిందట గుంత తవ్వి అలాగే వదిలేశారు. - **చంద్రమోహన్, మద్దికెర**
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర**

కోయిలకొండ (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: కోయిలకొండ గ్రామంలో చిన్నారులు వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు నిలిచి అపరిశుభ్రంగా మారింది. - **మాధవ్, కోయిలకొండ**
✓: అధికారుల దృష్టికి తీసుకెళ్లి మురుగు సమస్య పరిష్కరిస్తాం. - **లక్ష్మీశ్వరయ్య, సర్పంచి**

ఆలూరు, న్యూస్‌టుడే: ?: ఆలూరు వారపు సంత మార్కెట్ వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రికకు ఓ వైపు కంచె పడిపోయి ప్రమాదకరంగా మారింది. - **వీరేష్, ఆలూరు**
✓: కంచె ఏర్పాటు చేయించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **గుర్రప్ప, విద్యుత్తు శాఖ ఏఈ, ఆలూరు**

ఆకలి దప్పులు.. అమ్మకు తిప్పలు

★ అసౌకర్యాలతో సతమతం ★ పరీక్షలకు గర్భిణుల నిరీక్షణ

పరిశీలించిన సీహెచ్‌సీ | గర్భిణులు | వచ్చిన సమయం | స్కానింగ్ ప్రారంభం | ముగిసిన

ప్రసవించే వరకు అమ్మకు కష్టాలు తప్పవు. తొమ్మిది నెలల అనుక్షణం 'పరీక్షే'. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెలకోసారి నిర్వహించే స్కానింగ్ పరీక్షలకు వచ్చే వారు గంటల తరబడి నిరీక్షించక తప్పడం లేదు. కొన్నిచోట్ల కనీస సౌకర్యాలు కూడా నోచుకోవడం లేదు. పత్తికొండలో మాత్రం భోజన వసతి కల్పించారు. ఆదోని, ఆలూరు, వెల్దుర్తి ఆస్పత్రుల్లో పస్తులు తప్పలేదు. పరీక్షల అనంతరం బయట తిని, కడుపు నింపుకొన్నారు. ఆయా ఆస్పత్రులను 'న్యూస్‌టుడే' సోమవారం పరిశీలించింది.

పరిశీలన

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని 50 పడకల ఆస్పత్రిలో రోజు వారీ ఓపీ 300 దాటుతుంది. దీంతో పాటు స్కానింగ్ సేవలతో వైద్యులపై సైతం అధిక ఒత్తిడి పడుతోంది. ఇక్కడ స్కానింగ్ నిపుణులు లేరు. [illegible] ప్రత్యేక కార్యక్రమాల సమయంలోనైనా నెలల్లో రెండు సార్లు జరిగే కార్యక్రమాల కారణంగా, ఇతర ప్రాంతాల నుంచి రేడియాలజిస్టులను నియమించి, సేవలు దించాలని కోరుతున్నారు. స్కానింగ్ పరీక్షలు పూర్తయిన తర్వాత గర్భిణులు అన్న క్యాంటీన్‌లో, ప్రైవేటు హోటళ్లలో భోజనం చేసి గ్రామాలకు తిరిగి వెళ్లారు.

ఆదోని
400 మంది
ఉదయం 8 గంటలకు
10:15 గంటలకు
మధ్యాహ్నం 2 గంటలు

వైద్యురాలు ఒక్కరే..

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రానికి కృష్ణగిరి, వెల్దుర్తి, కోడుమూరు, ఓర్వకల్లు కొండ ప్రాంతాల నుంచి సైతం మహిళలు వైద్యపరీక్షల నిమిత్తం వస్తుంటారు. ఒకే వైద్యురాలు ఉండటంతో పరీక్షల కోసం వచ్చిన మహిళలు గంటల తరబడి వేచి ఉండక తప్పలేదు. ఆసుపత్రి ఆవరణలో బల్లల కొరత ఉండటంతో బయట షామియానా వేశారు. ఒక్కో మహిళకు సుమారు ఐదు నిమిషాల మేర వైద్య పరీక్షలు చేపట్టారు. దూర ప్రాంతాల వారు భోజనం సైతం తెచ్చుకోకపోవడంతో పస్తులుండక తప్పలేదు.

వెల్దుర్తి
108 మంది
ఉదయం 9.30 గంటలకు
10 గంటలకు
మధ్యాహ్నం 2 గంటలు

కూర్చునే స్థలం కరవే

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ చుట్టుపక్క ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఓపీ, బీపీ, రక్త పరీక్ష కేంద్రాల వద్ద బారులు తీరక తప్పలేదు. స్థలం కొరత కారణంగా సిబ్బంది ప్రాంగణంలో చెట్ల కింద గర్భిణుల వివరాలు నమోదు చేసుకున్నారు. గర్భిణులకు, సహాయకులకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సౌజన్యంతో భోజన వసతి కల్పించారు.

పత్తికొండ
200 మంది
ఉదయం 9.45 గంటలకు
10 గంటలకు
మధ్యాహ్నం 2.30 గంటలు

ఏర్పాట్లు అంతంతమాత్రమే

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు ఆస్పత్రిలో స్కానింగ్ చేసేందుకు ఒక్కొక్కరికి 10 నిమిషాల సమయం పట్టింది. పరీక్షల వివరాలు కూడా ఆ ఒక్క వైద్యురాలే చేయాల్సి వచ్చింది. దీని వల్ల మరికొంత సమయం పట్టింది. కూర్చోడానికి 20 కుర్చీలు వేసి ఒక టేబుల్ ఏర్పాటు చేశారు. మహిళలకు దాత గుమ్మనూరు నారాయణస్వామి తన భార్య పేరుమీదుగా మధ్యాహ్న భోజనం అందించారు. పల్లెల నుంచి వచ్చేందుకు రవాణా సౌకర్యాలు లేక అవస్థలు అనుభవించారు.

ఆలూరు
100 మంది
ఉదయం 9 గంటలకు
11 గంటలకు
మధ్యాహ్నం 2.15 గంటలు

నడిరోడ్డులో ప్రమాదం

ఆదోని పట్టణంలోని గోకర్‌జెండ ప్రాంతంలోని ప్రధాన రహదారి మధ్యలో పెద్ద గుంత ఏర్పడి, వాహన చోదకులకు ప్రమాదకరంగా మారింది. గత నెలలో ఫోన్‌లైను ఏర్పాటు కోసం గుంతలు తవ్వారు కానీ.. ఆ గుంతను సరిగా పూడ్చలేదు. పెద్ద గుంత ఏర్పడి వాహన చోదకుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. నిత్యం వేలాదిగా వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారికి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఎస్కేడీ కాలనీ

ముళ్లపొదల్లో పశువైద్యశాల

హాలహర్వి మండల పరిధిలోని మల్లికార్జునపల్లి గ్రామంలోని పశువైద్యశాల భవనం ఇది. ఇక్కడ వైద్యాధికారి, సిబ్బంది ఉండాలి. కానీ కనీసం వైద్యశాలను తెరిచే వారు కూడా లేరు. దీంతో చుట్టూ ముళ్లచెట్లు పెరిగిపోయాయి. అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పవు. మూగ జీవాలకు వైద్యం అందడం లేదు. ప్రైవేటుకు వెళ్లక తప్పడం లేదు. పశువైద్యశాలను అందుబాటులో తెచ్చి, సిబ్బందిని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మల్లికార్జునపల్లి (హాలహర్వి)

సిద్ధేశ్వరునికి కార్తిక దీపోత్సవం

హాళగుంద, న్యూస్‌టుడే: హాళగుంద సిద్ధేశ్వర స్వామి ఆలయంలో మూడో కార్తిక సోమవారం సందర్భంగా దీపోత్సవం నిర్వహించారు. జంగమర హొసల్లి పీఠాధిపతి శంభులింగ శివాచార్య ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజపంపన గౌడ, శివ శంకర గౌడ, ఆలయ కమిటీ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు.

పిల్లలను వలసబాట పట్టించొద్దు

పుచ్చకాయలమడ (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: బడి ఈడు పిల్లలను వలసల పేరుతో బడికి దూరం చేయొద్దని మండల విద్యాధికారి జి.రమేశ్, గ్రామ సర్పంచి కె.హరిత అన్నారు. పుచ్చకాయలమడ గ్రామంలో సోమవారం కాలానుగుణ వసతి గృహాన్ని వారు ప్రారంభించారు. పెద్దహుల్తి గ్రామంలోనూ వసతి గృహాన్ని విద్యాధికారి ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లోక్‌నాథ్, రాజపుత్రుడు, మాధవీలత, మాజీ సర్పంచి తిప్పన్న, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్లు లక్ష్మీనారాయణ, లింగప్ప, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి రమేశ్ తదితరులు

తలపై ముప్పు తప్పించారు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని మట్కర్‌వీధిలోని పాత మద్రాస్ కేఫ్ వాణిజ్య ప్రాంతంలో విద్యుత్తు తీగలకు వేలాడుతున్న ప్లాస్టిక్ తొడుగులను విద్యుత్తు శాఖ ఏఈ హులిగప్ప ఆదేశాల మేరకు సిబ్బందితో శుక్రవారం తొలగించారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు తీగలకు తొడిగిన ప్లాస్టిక్ పైపులు సగానికి విరిగి వేలాడుతున్నాయి. గాలులు వీస్తున్నాయి, అసలే తుపాన్ల కాలం.. వర్షానికి తడిస్తే విద్యుదాఘానికి గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై 7వ తేదీన ఈనాడులో ప్రచురితమైన 'తలపై మృత్యుపాశాలు' అనే చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆ శాఖ అధికారులు వేలాడుతున్న గొట్టాలు తొలగించి, ప్రమాదాలను నివారించారు.

స్పందనకు వందనం

విద్యుత్తు తీగలకు వేలాడుతున్న ప్లాస్టిక్ పైపులు తొలగిస్తున్న విద్యుత్తు సిబ్బంది

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా నాసిర్ హుసేన్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా, సహాయ కమిషనర్ నాసిర్‌హుసేన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కాగా, రెండు రోజుల పాటు కమిషనర్ కృష్ణ సెలవుపై వెళ్లారు. దీంతో సహాయ కమిషనర్ ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టారు. అప్పగించారు. కాగా, ఇక్కడి కమిషనర్ బదిలీపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కమిషనర్ గుంతకల్లుకు, గుంతకల్లు కమిషనర్ ఆదోని పురపాలక సంఘానికి బదిలీ కానున్నారనేది వినికిడి.

నాసిర్‌హుసేన్

ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎల్వీ ప్రసాద్

కృష్ణగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా కృష్ణగిరి మండలం మాదాపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు, న్యాయవాది ఎల్వీ ప్రసాద్ ఎన్నికయ్యారు. రాష్ట్ర డైరెక్టర్‌గా తనను ఎంపిక చేసినందుకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

తుగ్గలి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు తుగ్గలి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ అధ్యాపకుడు చందూనాయక్ తెలిపారు. అండర్-17 ఖోఖో పోటీలకు రంజిత్, పవన్, అరుణ్, పవిత్ర, అండర్ 14 ఖోఖో పోటీలకు కార్తిక్, రేణుక ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థి బస్సులు నడపాలని నిరసన

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పట్టణానికి చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల కోసం సమయానికి విద్యార్థి బస్సులు నడపాలని డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఢణాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు డిమాండు చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

సంక్షిప్త సమాచారం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఆదోని పట్టణంలో సోమవారం రాత్రి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత ఆధ్వర్యంలో పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ బైపాస్ రోడ్డులో సోమవారం ఓ కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆదోనికి చెందిన ఓ కుటుంబం గుంతకల్లులో ఓ వివాహ వేడుకలు ముగించుకొని తిరిగి వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు జరిగింది. ఘటనలో కారు ముందు భాగం దెబ్బతింది. ఘటనపై విచారణ చేపట్టినట్లు సీఐ జయన్న తెలిపారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ హెచ్చరించారు. స్థానిక సీఐ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో వారు సోమవారం సమావేశం నిర్వహించారు.

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కృష్ణగిరిలో విభిన్న ప్రతిభావంతుల భవన నిర్మాణానికి ఐదు సెంట్లు స్థలం కేటాయించాలని ఆ సంఘం తరఫున తహసీల్దారు రాజేష్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు రాజేంద్ర, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాళగుంద, న్యూస్‌టుడే: ఉర్దూ భాషను ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని ఎస్‌డీపీఐ ఆలూరు నియోజకర్గ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జీ తహసీల్దారు నిజాముద్దీన్‌కు ఎస్‌డీపీఐ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు షఫీ, వాజిద్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు కమీషన్లకు పాకులాడుతున్నారు

★ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదోని ప్రాంతంలో గెలిచిన కూటమి ఎమ్మెల్యేలు కమీషన్ల కోసం పాకులాడుతున్నారు తప్ప.. ఆదోని ప్రాంత అభివృద్ధికి మాత్రం పాటు పడకపోవడం దారుణమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గఫూర్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఆదోని డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నాయకులు, ప్రజలు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆదోని మండలం పెద్దతుంబళం, మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు, ఆలూరు నియోజకవర్గం ఆస్పరి, ఆలూరు మండలాల నుంచి సీపీఎం నాయకులు, గ్రామస్థులు పాదయాత్ర చేపడుతూ ఆదోని పట్టణానికి చేరుకున్నారు. అనంతరం పట్టణంలో ప్రదర్శనగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేశారు. గతంలో ఎల్లెల్సీ కాల్వ నీరు కర్నూలు నగరం వరకు వచ్చేదని.. ఇప్పుడు ఎమ్మిగనూరు మండలానికి సైతం అందని దుస్థితి నెలకొందన్నారు. ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాలు పారిశ్రామిక కేంద్రాలుగా ఉండేవని.. ఇప్పుడు నీరు లేదు.. వ్యవసాయం లేదు.. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు సైతం అందని పరిస్థితి నెలకొందన్నారు. ఆదోని భాజపా ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి రాయలసీమ అభివృద్ధిపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి, జిల్లా కారయదరిశ వర్గ సభ్యులు రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, నాయకులు నారాయణ, అంజిబాబు, లింగన్న, లక్ష్మన్న, ఈరన్న, తిక్కన్న, బాలకృష్ణ, హనుమంతు పాల్గొన్నారు.

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్

అన్నదాత సంక్షేమమే ధ్యేయం

ఆలూరు, న్యూస్‌టుడే: అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, ఏపీ సీడ్స్, వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్లు ధర్మవరం సుబ్బారెడ్డి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పరిశీలకులు గంజి నాగరాజు, రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఆలూరు మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్, వైస్ ఛైర్మన్ రంగడుతో పాటు 13 మంది సభ్యులతో యార్డు కార్యదర్శి సునీత ప్రమాణం చేయించారు. జ్యోతి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే విరుపాక్షి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను అంసెంబ్లీలో ప్రస్తావించక, విమర్శలు చేయడానికే పరిమితమయ్యారన్నారు. కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆస్పరి వెంకటరాముడు, జనసేన నాయకులు రంజిత్, ఆరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న బిల్లేకల్లు వెంకటేష్, చిత్రంలో వైకుంఠం జ్యోతి

చైతన్య దీపికలతో సమాజానికి వెలుగులు

నివాళి అర్పిస్తున్న ఎస్టీయూ నాయకులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల హక్కుల సాధనకు తమ రచనలు, గేయాలతో ప్రజలను చైతన్యపరచిన రచయితలకు, ప్రజా కవులకు, గాయకులకు మరణం లేదని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. ప్రముఖ రచయిత, ప్రజా కవి అందెశ్రీ మృతికి, తెలుగు భాష అభివృద్ధికి, సాహిత్యానికి కృషి చేసిన ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ జయంతి సందర్భంగా పత్తికొండ ఎస్టీయూ కార్యాలయంలో అరసం, ఎస్టీయూ సంఘాల ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఎస్టీయూ మండల ఆర్థిక కార్యదర్శి యం.మారుతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మాజీ రాష్ట్ర నాయకులు వీరస్వామి, నాయకులు బీరప్ప, బలరాం, వెంకటరాముడు, చంద్రశేఖర్‌రెడ్డి, సూర్య, నాగార్జున, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ఆస్పరి, న్యూస్‌టుడే: ములుగుందం గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని తెదేపా నాయకులు ములుగుందం గ్రామ మాజీ సర్పంచి మల్లికార్జునరెడ్డి ఎంపీ బస్తిపాటి నాగరాజును కోరారు. కర్నూలులోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ బస్తీపాటి నాగరాజును సోమవారం కలిశారు. పలు సమస్యలు వివరించారు. ఎంపీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, శివన్న, కరిలింగడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజు సన్మానిస్తున్న తెదేపా నాయకులు

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని భాష్యం-1 ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న శ్రీలౌక్య అనే విద్యార్థినీ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు తెలిపారు. ఇటీవల కర్నూలు నగరంలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో విద్యార్థినీ శ్రీలౌక్య ప్రతిభ కనబరచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ శ్రీలౌక్య, కచ్ కేశవ్ మాస్టర్, పీఈటీ శంకర్, పవిత్రలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భార్గవ్ పవన్, హెచ్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ సురేంద్రబాబు, తదితరులు

ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని వినతి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని కోరుతూ ఆదోని తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, రాష్ట్ర కురవ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ అరేకల రామకృష్ణ, తదితరులు సోమవారం అమరావతిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి విన్నవించారు. పలు సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్, అరీఫ్, జాఫర్, తెదేపా మండలప్రధాన కార్యదర్శి రంగన్న, వెంకటప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మల రామానాయుడుకు విన్నవిస్తున్న ఆదోని తెదేపా సీనియర్ నాయకులు

శ్మశాన వాటికకు దారి చూపండి

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలిలో శ్మశాన వాటికను అభివృద్ధి చేసి, దారి పూపాలని స్థానిక ఎంపీటీసీ సభ్యుడు రాజు తహసీల్దారు రవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. శ్మశాన వాటికకు వెళ్లాలంటే చాకి రేవు వాగు దాటి వెళ్లాల్సి వస్తుందన్నారు. వర్షాకాలం దళితులకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. దళితులకు వేరే ప్రదేశంలో శ్మశాన వాటికకు స్థలం చూపాలని ఆయన కోరారు.

చికిత్స పొందుతూ మృతి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు నుంచి హాలహర్వికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శేక్షావలి(34) కిందపడి గాయపడ్డారు. వెంటనే 108 వాహనంలో ఆలూరు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రహరీలు.. అసంపూర్తి పనులు

☛ విద్యార్థులకు రక్షణ కరవు

ఆరేళ్లుగా అంతే..

మద్దికెరలోని ఆదర్శ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని సమగ్ర శిక్ష పథకం కింద రూ.27.44 లక్షలు మంజూరు చేశారు. పనులు చేపట్టిన గుత్తేదారులు ఏడేళ్లు గడుస్తున్నా.. నేటికీ పనులు పూర్తిచేయలేదు. ప్రహరీ అసంపూర్తిగానే ఉంది. మంజూరైన నిధులతో ముందు వైపు మాత్రమే నిర్మించారు. వెనుక వైపు ఖాళీగానే వదిలేశారు. ఈ ప్రాంతం అడవిని తలపిస్తోంది. వెనుకవైపు ఉన్న పొలాల్లో నుంచి పాములు, ఇతర విష కీటకాలు వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితం లేదు.

మద్దికెర, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు పలు చోట్ల అసౌకర్యాల మధ్యనే సాగుతున్నాయి. భవనాలు గ్రామాలకు దూరంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. నియోజకవర్గంలోని మద్దికెర, పత్తికొండ, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల పరిధిలోని పలు పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం చేపట్టడం లేదు. చేపట్టినవి అసంపూర్తిగానే వదిలేస్తున్నారు.

ఏడేళ్లుగా అసంపూర్తిగానే మద్దికెర ఆదర్శ పాఠశాల ప్రహరీ

నాడు అరకొర నిధులతో

గత వైకాపా ప్రభుత్వం సర్కారు బడులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తామని చెప్పిన మాటలను ఈ అసంపూర్తి పనులు వెక్కిరిస్తున్నాయి. నాడు అరకొర నిధులతో చేపట్టిన పనులు నేటికీ పూర్తికాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న చోట పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అభివృద్ధిలో పోటీ పడండి.. గొడవలకు కాదు

మాట్లాడుతున్న ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బి.విరుపాక్షి

హాళగుంద, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధిలో పోటీ పడాలి కానీ గ్రామాల్లో గొడవలను సృష్టించవద్దని ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. హాళగుంద బస్టాండులో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆలూరులో ప్రధానంగా నీరు, రహదారుల సమస్య గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వైద్య విద్య కళాశాలను ప్రైవేటీకరణ చేపడితే పేద విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నెల 12న వైకాపా ప్రజా ఉద్యమ ర్యాలీకి అన్ని గ్రామాల నుంచి తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ షఫీఉల్లా, ఎస్కేగిరి, శేషప్ప, ఈసా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్‌బాషా

సేవా గుణం అలవర్చుకోవాలి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ డీఎస్పీ మహబూబ్ బాషా సూచించారు. జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి స్కౌట్స్ అండ్ గైడ్స్ సంఖ్యను 5 యూనిట్లకు పెంచాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు, స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారి రత్న నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా రూ.5,490

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.5,490 (రెండు ఒకే ధర), కనిష్ఠ ధర రూ.4,045 వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,830 మధ్యస్థం రూ.5,519 కనిష్ఠం రూ.5,496 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని హులికన్వి నుంచి ముచ్చిగేరి వరకు వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. - తిప్పయ్య, హులికన్వి
?: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని ప్రధాన అంతర్గత రహదారి వద్ద మట్టి గుంతలు ఏర్పడ్డాయి. - రవికుమార్‌గౌడ్, కల్లుకుంట గ్రామం
?: మండల పరిధిలోని చిన్నకడబూరులో అంకాలమ్మ గ్రామ దేవత ఆలయం ఎదుట ఉన్న తాగునీటి పైపులైన్ లీకేజీ అవుతోంది. మరమ్మతులు చేయాలి. - చంద్ర, చిన్నకడబూరు
✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. - ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

కౌతాళం, న్యూస్‌టుడే: ?: మండలంలోని హాల్వి గ్రామంలో బైపాస్ రహదారి వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. - రాముడు, గ్రామస్థుడు
✔: చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - అబ్దుల్‌రహీం, గ్రామ పంచాయతీ కార్యదర్శి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల గేటు వద్ద చెత్త పేరుకుపోయింది. - విద్యార్థిని తల్లి శిరీష
✔: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని 24 వార్డు కాలనీ ప్రజలు మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని కోరారు. ఇంటింటా కార్యక్రమంలో భాగంగా శివారు ప్రాంతాల్లో మాత్రాల తిమ్మప్పకాలనీ, రాఘవేంద్ర కాలనీలో ఎమ్మెల్యే సోమవారం పర్యటించారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులను విస్మరించిందన్నారు. దాదాపు రూ.48కోట్లతో అన్నీ కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. చేనేతల మగ్గాల గుంతల్లోకి నీళ్లు చేరిన బాధితులకు రూ.25కేజీల బియ్యం పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో దాదాపు 780 మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, డీఈ రాజునాయక్, తెదేపా పట్టణ అధ్యక్షులు మహేష్, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీవీ

గర్భిణులకు పరీక్ష.. తప్పని ప్రయాస

పరిశీలన

గంటల తరబడి పడిగాపులు

ఎమ్మిగనూరు నేరవార్తలు, కోడుమూరు, గోనెగండ్ల న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కింద గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని గర్భిణులు స్కానింగ్ చేయించుకునేందుకు పెద్దఎత్తున తరలొచ్చారు. ఓపీ కోసం గంటల తరబడి నిరీక్షించారు. కొతమందికి కుర్చీలు లేక నరకయాతన అనుభవించారు. స్కానింగ్ అంటేనే గర్భిణులు ప్రతి నెల ఆసుపత్రులకు వచ్చి పడిగాపులు కాయక తప్పడం లేదు.

22 కి.మీ. ఆటోలో వచ్చా - బుజ్జమ్మ, సూగూరు

స్కానింగ్ కోసం సూగూరు నుంచి 22కిలోమీర్లు ఆటోలో ప్రయాణించి వచ్చాను. ఆసుపత్రి దగ్గర ఎక్కువ మంది గర్భిణులు ఉండటంతో వేచి ఉండాల్సి వచ్చింది. స్కానింగ్ పరీక్షల కోసం మూడు, నాలుగు గంటలు వరుసలో నిలబడ లేక ఇబ్బందులు పడ్డాను.

కోడుమూరులో ఓపీ కోసం నిరీక్షణ

ఓర్పుతో వరుసలో నిల్చోవాల్సిందే..

కోడుమూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 305 మంది వైద్యం కోసం వచ్చారు. అందులో 75మంది గర్భిణులు ఉన్నారు. 9 గంటలకు వైద్య పరీక్షలు ప్రారంభించారు. గర్భిణులను గంటల తరబడి వరుసలో నిలబెట్టి మరీ ఓపీలో నమోదు చేశారు. ఆసుపత్రిలో కూర్చోడానికి ఒకే బెంచి ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. దాదాపు 3గంటల వరకు వైద్య పరీక్షలు చేశారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించలేదు.

పిల్లలతో వచ్చి.. అవస్థలు పడి

గోనెగండ్ల ప్రభుత్వ వైద్యశాలకు సుమారు 80 మంది గర్భిణులు వైద్యపరీక్షల కోసం హాజరయ్యారు. వైద్యశాలలో చీకటిలో కూర్చోడానికి సౌకర్యం లేక గర్భిణులు అవస్థలు పడ్డారు. పిల్లలతో వచ్చిన గర్భిణుల పరిస్థితి వర్ణనాతీతం. రక్త పరీక్షల కోసం గంటల తరబడి వరసలో నిరీక్షించామని ఆవేదన వ్యక్తం చేశారు.

రక్త పరీక్షలకు వేచి ఉన్న గర్భిణులు

ఎమ్మిగనూరులో కుర్చీలు చాలక కింద కూర్చున్న గర్భిణులు

స్కానింగ్ కోసం నిరీక్షణ

ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9.15గంటల నుంచి మధ్యాహ్నం 2.45గంటల వరకు 469మంది గర్భిణులకు గైనకాలజిస్టులు సుజిత, ఫాతిమా, శైలజ స్కానింగ్ పరీక్షలు చేశారు. వందలాది గర్భిణులు రావడంతో రెండు స్కానింగ్ యంత్రాలను ఉపయోగించారు. గర్భిణులకు కుర్చీలు చాలక కొందరు వరుసలో నిల్చున్నారు. మరికొందరు కింద కూర్చున్నారు.

27 నెలలు.. 16 వేల మందికి భోజనం

పట్టణానికి చెందిన మార్నింగ్ వాక్ ఫన్నీ క్లబ్ బృందం సభ్యులు 27 నెలలుగా 16 వేల మందికి భోజన సౌకర్యం కల్పించారు. నెలకు దాదాపు 400 మంది గర్భిణులతో పాటు వారి వెంట వచ్చే చిన్నపిల్లలు, వృద్ధులకు ఉచితంగా భోజనం పెడుతున్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చెత్త సేకరించే పనులను పారిశుద్ధ్య అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. చెత్త తరలింపు పై ‘మేమున్నాం.. మీకు తోడుగా’ లో పలు వీధులకు చెత్తను తీసుకెళ్లే వాహనాలు వెళ్లటం లేదని సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారి ప్రతి ఇంటికెళ్లి వాహనాల్లో చెత్త వేసేలా చూడాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. దారులపై వేసిన చెత్తను తరలించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

కాల్వలు లేక.. నీరు కదలక

గూడూరు మండలంలోని జూలకల్లు గ్రామంలోని ఓ కాలనీ రోడ్డు దుస్థితి ఇది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు పారే దారిలేక ఇలా నిలిచి పాచి పట్టింది. దీంతో ఆ వీధిలో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. నీటి నిల్వతో దోమలు బెడద, దుర్వాసన ఎక్కువైంది. రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాల్వలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, జూలకల్లు(గూడూరు గ్రామీణం)

గెంతులేసి.. అక్షరాలపై పట్టు సాధించి

విద్యార్థులు చదువులో రాణించాలంటే ప్రాథమిక విద్యే పునాది. సరైన బోధన పద్ధతులు పాటిస్తూ చెపితే తిరుగులేదు. ఇటీవల ఓ ఉపాధ్యాయుడు బదిలీపై కోడుమూరు డిపెప్ పాఠశాలకు వచ్చారు. ఆయనే రామచంద్రుడు సరైన స్థాయిలో బోధన(టీఆర్‌ఎల్) ద్వారా విద్యార్థుల్లో అక్షరజ్ఞానాన్ని నింపుతున్నారు. అక్షరమాలను గుర్తించేందుకు కప్పగెంతుల పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీల్లో విద్యార్థులు మొత్తం అక్షరాలు గుర్తించాలి.
– న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

ఇది రహదారా.. డంపింగ్ యార్డా?

కోడుమూరు నుంచి కర్నూల్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెత్త పడేశారు. ఆ మార్గంలో నిత్యం వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో గాలికి చెత్త వారిపై పడుతుంది. దాంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డ్ కు తరలించాల్సిన చెత్తను దారులపై వేస్తున్నారు ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

అసంపూర్తి గదులతో ఇబ్బందులు

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత వేధిస్తోంది. పాఠశాలలో 600 మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. గదులు చాలక రెండు తరగతులు ఒకే గదిలో బోధిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం 7 గదులకు నిధులు మంజూరు చేసింది. పనులు చేపట్టేందుకు దాదాపు ఆరునెలలుగా బిల్లులు చెల్లించలేదు. ప్రభుత్వం రూ.75లక్షల మంజూరు చేసి నాలుగు గదులను ప్రారంభించింది. పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు పనులు తర్వగా చేయాల్సి ఉంది.
– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

పేదలకు ప్రభుత్వం అండ

కౌతాళం, న్యూస్‌టుడే: పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద విడుదలైన దాదాపు రూ.1.58 లక్షల కౌతాళం మండలంలోని కుంటనహాల్ గ్రామానికి చెందిన బాధితులకు రుద్రగౌడకు అందజేశారు. కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, రమేష్‌గౌడ్, దొడ్డనగౌడ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూలుపై దృష్టి సారించండి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పంచాయతీలో పన్నుల వసూలుపై దృష్టి సారించాలని గ్రామాభివృద్ధి కృషి చేయాలని ఆదోని డీడీవో బాలకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని నౌలేకల్ గ్రామంలో సోమవారం స్వామిత్వ గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. త్వరలో ఆస్తి కార్డులు పంపిణీ చేస్తామన్నారు. పంచాయతీ అధికారులు పన్ను వసూలు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతిదేవి, ఈవోఆర్డీ జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి

గూడూరు, న్యూస్‌టుడే: స్వయం ఉపాధికి విద్యతో పాటు నైపుణ్యం అవసరమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కర్నూలు మండలంలోని బి.తాండ్రపాడులో ప్రభుత్వ ఐటీఐ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కళాశాలలో పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు) నిర్వహించిన పీఎం నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. యువత మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, శిక్షణ సంస్థ అధ్యాపకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కుట్లు అల్లికలు భవిష్యత్తులో విద్యార్థినులకు స్వయం ఉపాధిని కల్పిస్తాయని ప్రిన్సిపల్ ఆశాజ్యోతి అన్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో కోడుమూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు వృత్తివిద్య కోర్సు విభాగంలోని అప్పరల్ మేడ్ అప్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రిన్సిపల్ అభినందించారు. వత్తి విద్య శిక్షకురాలు ఇందిరా, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఆశాజ్యోతి

ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు

కౌతాళం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద నరసింహ ఆలయంలో కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని అందంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు.

అలంకరణలో ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి

వనభోజనం.. ఐక్యతకు ప్రతీక

మంత్రాలయం, న్యూస్‌టుడే: పరమ శివునికి అత్యంత ఇష్టమైన కార్తిక మాసంలో కార్తిక వనభోజనం ఎంతో శ్రేష్ఠ దాయకమైనదని శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. మంత్రాలయం గ్రామ శివారులో అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో సోమవారం పీఠాధిపతి బ్రాహ్మణులకు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఠాధిపతి పూర్వాశ్రమ తండ్రి పండిత కేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్, రాజా అప్రమేయా ఆచార్, కుటుంబ సభ్యులు, మఠం అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మూల రామునికి హారతి ఇస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం పురస్కరించుకుని పాత ఊరిలో కొలువైన స్వామి శివలింగానికి జలాభిషేకం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయాల్లో కార్తిక శోభ

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా పట్టణంలోని నీలకంఠేశ్వర, వీరభద్ర, అంబాభవాని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు లింగాలకు అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మహిళలు శివుని ఆకారం ప్రతిమలలో దీపాంళకరణ చేశారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ

పింఛను అందేదెన్నడో!

దివ్యాంగుడు పింజరి నబిరసూల్

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న పింఛను ఎంతో మందికి జీవనాధారంగా మారింది. గత వైకాపా ప్రభుత్వం తప్పిదం వల్ల అర్హుల్లో కొందరికి పింఛన్లు అందడం లేదు. దివ్యాంగుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆర్థిక ఇబ్బందులతో జీవనాన్ని భారంగా కొనసాగించాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన దివ్యాంగుడు పింజరి నబిరసూల్ తండ్రి పింజరి పీర్‌సాబ్. మూడేళ్ల క్రితం అనారోగ్య కారణంగా తిరుపతి పద్మవతి ఆసుపత్రిలో వైద్యులు కాలు తొలగించారు. 70 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువపత్రం ఇచ్చారు. పింఛను మంజూరు చేయాలని మూడేళ్లగా జిల్లా, మండల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ సమస్యలపై కలెక్టరుకు ఫిర్యాదు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముల్లా కాశింవలి డిమాండు చేశారు. కర్నూలు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టరుకు వినతి పత్రం అందించామన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో డెంగీతో బాలుడు మృతి చెందిన కూడా ఏమాత్రం పారిశుద్ధ్య చర్యలు లేవన్నారు. కాలనీల్లో వర్షం నీరు నిలిచి దుర్వాసన వస్తోందన్నారు. బ్యాంకు నుంచి బస్టాండు వరకు మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణీకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్‌అఫ్రిది డిమాండు చేశారు. కర్నూలులోని కలెక్టరేట్‌లో సోమవారం ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక’ నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ ఎ.సిరికి వారు వినతి పత్రం అందించారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పోలకల్లు (సి.బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదకరమని ఎస్సై వేణుగోపాలరాజు పేర్కొన్నారు. మండలంలోని పోలకల్లు బస్టాండు వద్ద సోమవారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. కూలీల ఆటోలను నిలిపి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: వాహనాలు అధిక లోడు వేసుకుని ప్రయాణిస్తే చర్యలు తప్పవని కోసిగి సీఐ మంజూనాథ్ హెచ్చరించారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సీఐ మంజూనాథ్, శిక్షణ ఎస్సై ఈశ్వరరావ్ రోడ్డు ప్రమాదాలపై వాహనచోదకులకు అవగాహన కల్పించారు.

ఉపాధి కూలీల పేర్లు తొలగింపు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అల్వాల గ్రామంలో వందమంది ఉపాధి కూలీల పేర్లను తొలగించారు. క్షేత్రస్థాయి పరిశీలకుడే తమ పేర్లను తొలగించారని గ్రామస్థులు ఆరోపించారు. ఎంపీడీవో మణిమంజరికి సోమవారం ఫిర్యాదు చేయగా.. న్యాయం చేస్తామన్నారు.

తేనెటీగల పెంపకంతో యువతకు ఉపాధి

ఎమ్మిగనూరు గ్రామీణం: తేనెటీగల పెంపకంతో రైతులు, గ్రామీణ యువతకు ఉపాధి, ఆదాయంతో పాటు పంటల ఉత్పాదక పెరుగుతుందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి పేర్కొన్నారు. తేనెటీగల పెంపకంపై రైతులకు నిర్వహించిన శిక్షణ సోమవారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. డా.రాఘవేంద్రచౌదరి మాట్లాడుతూ.. రైతులు పంటల సాగుతో పాటు తేనెటీగల పెంపకంతో ఆదాయం పొందొచ్చన్నారు. శాస్త్రవేత్త నిరంజన్‌రెడ్డి, మాస్టర్ శిక్షకుడు రమేష్, రైతులు ఉన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తలు

మట్టిదారులు.. కన్నెత్తి చూడరు

సీసీ రోడ్లు లేక అవస్థలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పన్నుల వసూలు చేస్తున్నారు. అభివృద్ధి పనులు మాత్రం కనిపించడం లేదు. పట్టణాభివృద్ధి కోసం రూ.కోట్ల నిధులు వస్తున్నా.. గత వైకాపా హయాంలో ప్రజా ప్రతినిధులు సూచించిన చోట మార్గాలు వేశారు. శివారు ప్రాంతాల్లో రహదారులను వదిలేశారు. దాంతో మట్టిదారులే దిక్కయ్యాయి. కొన్ని చోట్ల దారులు కనిపించక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

వార్డులు : 34
కొత్తగా ఏర్పడిన కాలనీలు: 15
అవసరమైన రోడ్లు: దాదాపు 64కిలోమీటర్లు
నివాస ప్రాంతాలు: 9 వేలకుపైగానే ఇళ్లు

మిలిటరీ కాలనీలో అధ్వానంగా రహదారి

కనీసం రోడ్లకు నిధులు కేటాయించడం లేదు. గత వైకాపా ప్రభుత్వం చెప్పిన చోట పనులు చేపట్టారు. మిగిలిన కాలనీల్లో సీసీ రోడ్లు లేని దుస్థితి. రహదారులు, కల్వర్టు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఆదాయం వస్తున్నా..

పురపాలక సంఘంలో 1.35 లక్షల జనాభా ఉంది. దాదాపు 25వేల గృహాలు ఏర్పడ్డాయి. ఇళ్లకు రూ.8కోట్లు, నీటికి దాదాపు రూ.3 కోట్లు, అక్రమ నిర్మాణాలకు మరో రూ.40లక్షలు పన్నుల రూపంలో వసూళ్లు చేస్తున్నారు. నూతన కాలనీలో

రహదారులకు ప్రతిపాదనలు పెడతాం

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులున్నాయి. శివారులో డ్రైనేజీకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. సీసీ రహదారుల కోసం ప్రతిపాదనలు తయారు చేసి కాలనీలను అభివృద్ధి చేస్తాం.

ఎక్కడెక్కడంటే..

పట్టణంలో 27వ వార్డులో క్లబ్‌ఏరియా ప్రాంతంలో 80 గృహాలు వంకను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. గతంలో వంకకు ఉన్న పైపులు తొలగించగా.. వారికి దారి లేకుండా పోయింది. అందుకు రూ.5లక్షల కేటాయించారు. కానీ పనుల్లో జాప్యం జరుగుతోంది.

- లక్ష్మణ్‌టాకీస్ ప్రాంతంలో సాయిగణేశ్ కాలనీ, జీఎంపెట్రోల్ బంకు మూడు కాలనీల్లో దాదాపు 320కిపైగానే ఇళ్ల నిర్మించారు. వర్షం వస్తే దారులు కానరావు.
- సాయినగర్ కాలనీలో దాదాపు 70కిపైగానే ఇళ్లు ఉన్నాయి. కాలనీలో దాదాపు పది రోడ్లు ఉన్న కనిపించవు. మిలటరికాలనీ ఆనుకొని వాసుబాబు ఇళ్లలో ఇదే పరిస్థితి నెలకొంది.
- మైనారిటీ కాలనీ, మునెప్పనగర్ నగర్ శివారు ప్రాంతంలో 120కిపైగానే ఇళ్లు ఉన్నాయి. ఒక్క రోడ్డు లేక అవస్థలు పడుతున్నారు.
- శివన్ననగర్, సోమప్పనగర్, మహబూబ్‌నగర్, ఎస్సీకాలనీ, అబ్బాస్ టాకీస్ ఏరియా, మిలటరికాలనీ, రాఘవేంద్రకాలనీ శివారు ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా మారాయి.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం: మంత్రాలయంలో ఈ నెల 12న నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా వైకాపా ఉప అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి కరపత్రాలను విడుదల చేశారు.

రచ్చుమర్రి(మంత్రాలయం): వైకాపా కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించినట్లు వైకాపా మండల అధ్యక్షుడు భీమిరెడ్డి తెలిపారు.

ఎమ్మిగనూరు: పట్టణంలో వీవర్స్‌కాలనీ మైదానంలో నిర్వహిస్తున్న 87వ విశ్వశాంతి మహాయాగం మహోత్సవాల్లో భాగంగా సోమవారం కార్తిక పూజలు చేశారు.

గూడూరు గ్రామీణం: మండల తహసీల్దారు వెంకటేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వివిధ గ్రామాల ప్రజల నుంచి నాలుగు వినతులు వచ్చినట్లు తెలిపారు.

గూడూరు గ్రామీణం: వాల్మీకుల ఎస్టీ సాధన కలగానే మిగులుతుందని దానిని ప్రభుత్వం నెరవేర్చాలని తెలుగు యవత కార్యదర్శి చరణ్ కుమార్ పేర్కొన్నారు. కర్నూలులో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి సంకల్ప దీక్షకు గూడూరు వాల్మీకి సంఘం నాయకులు మద్దతుగా దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం: పట్టణంలోని పాత బస్టాండ్ ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హనుమంతరెడ్డి హెచ్చరించారు.

కోసిగి: జూదం, మట్కా ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై రమేష్‌రెడ్డి అన్నారు. ఎస్సై ఆధ్వర్యంలో సోమవారం కోసిగి మండలం సజ్జలగూడెంలో జూద స్థావరాలపై దాడులు చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు.

107వ వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడుమూరు శాఖ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు, ఖాతాదారులకు, వ్యాపారస్తులకు అందిరికీ విశిష్టసేవలు అందిస్తూ నేటితో 106 వసంతాలు పూర్తి చేసుకొని 107వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. T.వీరన్న
టి. వీరన్న సెల్: 9912048919
టి. విజయ్‌కుమార్ సెల్: 8142818919
S.L.N.S.కన్వెన్షన్ (ఎ/సి)
అన్ని శుభకార్యములకు, ఫంక్షన్లకు బాడుగకు ఇవ్వబడును.
కర్నూలు రోడ్, కోడుమూరు - 518464.

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా
కోడుమూరు శాఖ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అభివృద్ధికై మా వెన్నంటు ఉండి
సహకరిస్తున్న మా ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు, అందరికీ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోడుమూరు శాఖ నుండి ఇవే మా 107వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ఇ.రమేష్ బాబు, మేనేజర్
సిబ్బంది: బి.మహేంద్ర, యశ్వంత్, శివశంకర్, వీరేష్, బి.శ్రీదేవి, మాధవస్వామి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడుమూరు శాఖ

(c) eenadu

కర్నూలు
• కర్నూలు • పాణ్యం

భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు కాలనీల్లో వసతులు కల్పిస్తాం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. కల్లూరు పట్టణం 29వ వార్డులో రూ. 1.82 కోట్లతో, 32వ వార్డులో రూ.8 లక్షలతో చేపట్ట నున్న అభివృద్ధి పనులకు సోమవారం ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శిలాఫల కాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. బి. క్యాంపు సెక్షన్ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో భాగంగా బి.క్యాంపు, అరోరానగర్, సి. క్యాంపు తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంత రాయం ఏర్పడనున్నట్లు వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: బుధవారపేట వీధుల్లో మురుగు కాలువలను సక్రమంగా శుభ్రం చేయడం లేదు. చెత్తాచెదారంతో పూడిపోయాయి. - **స్థానికులు**

?: కృష్ణానగర్ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఇబ్బందిగా ఉంది. - **వెంకటేశ్వర్లు**

✔: కాలువల్లో పూడిక తొలగిస్తాం. రోడ్లకు మరమ్మ తులు చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

ఒప్పందాలతో విద్యాభివృద్ధి

ఒప్పంద పత్రాలతో అధికారులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కళాశాలల మధ్య ఒప్పందాలు విద్యా భివృద్ధికి బాటలు వేస్తా యని ట్రిపుల్ ఐటీ డీఎం డైరెక్టర్ బీఎస్ మూర్తి పేర్కొన్నారు. నగరంలోని జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంతో రాయలసీమ విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన సహకారం అంశంపై ఒప్పందం చేసుకుంది. సోమవారం అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఉమ్మడి పరిశోధనలు, పాఠ్యాంశాల అభివృద్ధి, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి, కృత్రిమ మేధస్సు, డేటా సైన్సు, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చెయిన్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ వంటి అంశాల్లో పురోగతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌యూ వీసీ వెంకటబసవ రావు, రిజిస్ట్రార్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతో కూడిన విద్య అవసరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపు ణ్యంతో కూడిన విద్య అవసరమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామంలోని ఐటీఐ కళాశాలలో సోమవారం ప్రభుత్వ పరిశ్రమల శిక్షణ కేంద్రంలో ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి పరిశ్రమల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని చెప్పారను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.వలరాజు, నాసర్‌జీ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాతాలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయ సమీపంలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేశ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. వసతిగృహాల విద్యార్థులకు మెస్‌ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లెనిన్‌బాబు, చంద్రశేఖర్, మస్తాన్, ఫణీంద్ర, హరిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

నివాళులర్పిస్తున్న అటవీ శాఖ ఉద్యోగులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని కర్నూలు అటవీ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ బీవీఏ కృష్ణమూర్తి పేర్కొన్నారు. నగరంలోని అటవీ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో శ్యామల, ఎఫ్ఆర్వో విజయ్‌కుమార్, మేనేజర్ అబ్దుల్ సుభాన్, ఏవో మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఆర్ఐవో లాలెప్ప పేర్కొన్నారు. నగరంలోని కేవీఆర్ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రభు ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరిసర ప్రాంతాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీవో రేష్మా, వైద్యురాలు మౌనిక పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి ఆయన 23 వినతులను స్వీకరించారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఖాళీ.. దోమలతో జాగారం చేయాలి

◆ జనావాసాల్లో మురుగు కుంటలు
◆ పారిశుద్ధ్యం పట్టని నగరపాలక యంత్రాంగం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆగస్టు నుంచి తరచూ కురుస్తున్న వర్షాలకు నగరంలోని పలు కాలనీల్లో ఖాళీ స్థలాల్లో మురుగు, నీరు నిల్వ చేరింది. నెలల తరబడి నీరు నిలవడంతో పాచి పట్టి దోమలు, విషపురుగులకు నిలయాలుగా మారాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమల ఉద్ధృతితో నగరంలో విష జ్వరాలు, మలేరియా, డెంగీ కేసులు పెరుగుతున్నాయి. దోమల నియంత్రణకు నగరపాలక అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఫాగింగ్ యంత్రాలున్నప్పటికీ.. కాలనీల్లో ఫాగింగ్ చేయిస్తున్న దాఖలాలే లేవు.

36వ డివిజన్ వాసవీనగర్ పరిధిలోని జనావాసాల మధ్య ఖాళీ స్థలం మురుగుతో నిండిపోయి చెరువును తలపిస్తోంది. ఇక్కడ ఏళ్ల తరబడి మురుగు నిల్వ ఉండటంతో ఇళ్ల పునాదులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

పరిశీలన

నగర శివారులోని రేడియో స్టేషన్ సమీపంలో ఉన్న శాంతినగర్ కాలనీలో ఇళ్ల మధ్యలో మురుగు కుంట దర్శనమిస్తోంది. ఈ ప్రాంతంలో మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు ఖాళీ స్థలాల్లో నిలుస్తోంది.

❍ నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని బద్రీనాథ్‌నగర్‌లో ఇళ్ల మధ్యలో మురుగు పేరుకుపోయింది. దోమల బెడద తీవ్రంగా ఉంది.

ఎటుచూసినా అపరిశుభ్రతే..

వీకర్ సెక్షన్‌కాలనీ, సోమిశెట్టినగర్, ఫారూక్‌నగర్, శ్రీనివాసనగర్, కృష్ణానగర్, విఠల్‌నగర్, న్యూకృష్ణానగర్, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని సరస్వతినగర్, ధనలక్ష్మినగర్, ఎన్జీవో కాలనీ, బి.క్యాంపు, కల్లూరు పారిశ్రామికవాడ, ముజఫర్‌నగర్, సంతోష్‌నగర్, బాలాజీనగర్, స్టాంటన్‌పురం, ఆదిత్యనగర్ తదితర కాలనీల్లో ఖాళీ స్థలాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలతో తీవ్ర అపరిశుభ్రంగా ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో నెలల తరబడి వర్షంనీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.

చర్యలు శూన్యం

నగర పరిధిలో 1500కి పైగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. స్థలాలను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత వాటి యజమానులదే. చాలామంది స్థానికంగా నివసించడం లేదు. కొందరు ఉన్నా పట్టించుకోవడం లేదు. దీంతో చుట్టుపక్కల వారు వాటిలో చెత్త, వ్యర్థాలు పడేస్తూ డంపింగ్ యార్డుల్లా మార్చేస్తున్నారు. స్థలాల యజమానుల చిరునామాలు సేకరించి నోటీసులు జారీ చేసి శుభ్రం చేయించాల్సిన బాధ్యత నగరపాలక అధికారులపై ఉంది. నోటీసులు ఇచ్చినా స్పందించకుంటే పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా శుభ్రం చేయించి అందుకైన ఖర్చును యజమానుల నుంచి వసూలు చేయాలి.

❍ చాలా స్థలాల వివరాలు నగరపాలక అధికారుల వద్ద లేవు. దీంతో ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్ను వసూలు చేయలేకపోతున్నారు. నివాస గృహాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. పాములు, విష పురుగులకు ఆవాసాలుగా మారాయి. గతంలో నగరపాలక అధికారులు ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోకపోతే చర్యలు తప్పవని బోర్డులను ఏర్పాటు చేసినా ఒక్కరూ పట్టించుకోలేదు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డా. కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డా. కేవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దూపాడు సమీపంలోని డా. కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఫార్మసీ రంగంలో ఉద్యోగ అవకాశాలు బాగుంటాయని ఆయన చెప్పారు. కరస్పాండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నలుగురికి గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పంచలింగాల వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఉమ, అంజలి గాయపడ్డారు. వీరు తిరుపతి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

● మునగాలపాడు పరిధిలోని టీజీ పెట్రోలు బంక్ ఎదుట సోమవారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు ముందు వెళ్తున్న కారును ఢీకొని గాయపడ్డారు. ఈమేరకు కర్నూలు పోలీసులు కేసు విచారిస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ : 2022లో ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు వెంటనే శిక్షణ ప్రారంభించాలని సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలోని సీఆర్‌భవన్‌లో ఈనెల 13, 14 తేదీల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అర్హులైన పేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయించాలని, టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం 58, 59 వార్డుల సచివాలయాల వద్ద సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

కార్తిక దీపం.. ఆధ్యాత్మిక తేజం

శివలింగానికి ప్రత్యేక అలంకరణ


జగన్నాథగట్టు రూపాల సంగమేశ్వరుని సన్నిధిలో..

పాతబస్తీ భద్రావతి భావనారాయణ ఆలయంలో..

నెహ్రూనగర్ మహాబలేశ్వర ఆలయం వద్ద..

సూర్య నారాయణ స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

లలితాపీఠంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా కర్నూలులోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల వద్ద మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. జగన్నాథ గట్టు రూపాల సంగమేశ్వరుని సన్నిధిలో, నగరంలోని అయ్యప్పస్వామి దేవాలయం, సత్యసాయి మందిరం, పాతబస్తీలోని లలితాపీఠం, నిమిషాంబ ఆలయం, సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రం, నగరేశ్వరస్వామి, నెహ్రూనగర్ మహాబలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. – న్యూస్‌టుడే, కర్నూలు ఆధ్యాత్మికం

గోశాల కేంద్రంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

క్రీడల్లో రాణించడం అభినందనీయం

పతకాలు సాధించిన వారితో మంత్రి టీజీ భరత్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. నరసరావుపేట, వైజాగ్, విజయవాడలో ఇటీవల జరిగిన మాస్టర్ అక్వాటిక్ పోటీల్లో జిల్లాకు చెందిన 12 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం వారు మంత్రిని కలిశారు. ఈసందర్భంగా ఆయన వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, డీఎస్ఏ ఈత శిక్షకుడు నటరాజరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు పతకాల ప్రదానం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగర శివారులోని ఎస్ఎన్ఏ నగర్‌లో ఉన్న హైదరాబాద్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు సోమవారం ముగిశాయని నిర్వాహకుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వెల్లడించారు. వివిధ విభాగాల్లో 15 మంది బంగారు, పదిమంది రజతం, 25 మంది కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ చేతులమీదుగా పతకాలు అందజేశారు. కార్యక్రమంలో శిక్షకులు నాగన్న, వెంకటేశ్, రాంబాబు, షబీర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు తైక్వాండో నేర్చుకోవాలి

పతకాలు సాధించిన తైక్వాండో క్రీడాకారులతో కలెక్టర్ డా.సిరి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : బాలికలు ఆత్మరక్షణ కోసం తైక్వాండో తప్పక నేర్చుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సూచించారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్-19 తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన సుగంధిని రజతం, ఇంద్రాణి కాంస్య పతకాలు సాధించారు. ఏలూరులో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో లేఖ్యశ్రీచందన రజతం, నక్షత్ర కాంస్యం అందుకున్నారు. బాలుర విభాగంలో రేవంత్ కాంస్యం పతకం సాధించాడు. వీరంతా సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్‌ను కలిశారు. ఆమె వారిని అభినందించారు. శిక్షకుడు షబ్బీర్ హుసేన్, జిల్లా ఇన్‌ఛార్జి క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ అండర్-17, అండర్-19 కార్యదర్శులు రాఘవేంద్ర, కృష్ణ పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఒంగోలులో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ రైఫిల్ షూటింగ్ పోటీల్లో అండర్-19, 14 విభాగాల్లో జిల్లా షూటర్లు పతకాలు సాధించారు. అండర్-19 ఓపెన్ సైట్ విభాగంలో రామజిగ్నేష్ స్వర్ణం, బాలికల విభాగంలో నక్షత్ర రజతం, ఏపీజే అబ్దుల్‌కలాం పాఠశాల విద్యార్థి అన్నాజెన్ కాంస్య పతకం సాధించారు. త్వరలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు వీరు ఏపీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు.

జిల్లా షూటర్లతో డీఈవో శామ్యూల్‌పాల్

వీరిని జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్ సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఆర్కే అకాడమీ రైఫిల్ షూటింగ్ శిక్షకుడు రవికుమార్, జిల్లా రైఫిల్ షూటింగ్ సంఘం కార్యదర్శి ఎంఎండీ బాషా, ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శులు రాఘవేంద్ర, కృష్ణ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను పని సర్దుబాటు పేరుతో దూర ప్రాంతాలకు, కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీ చేయడం అన్యాయమని ఏఎన్ఎం-2ల సంఘం నాయకులు హేమలత, నాగలక్ష్మి, దామోదరమ్మ, రమణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పంద రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆ సంఘం ఉద్యోగులు కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ధర్నా చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులతో క్రాంతినాయుడు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న హామీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతినాయుడు డిమాండ్ చేశారు. వాల్మీకులకు ఎస్టీ హోదా పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం స్థానిక ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాల్మీకులు పాల్గొన్నారు.

ఆటలో మెరికలు.. మైదానంలో మెరుపులు

• వాలీబాల్‌లో రాణిస్తున్న క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడల పట్ల మక్కువతో వాలీబాల్ ఆట నేర్చుకున్న కర్నూలు విద్యార్థులు పోటీల్లో సత్తా చాటుతున్నారు. శిక్షణ తీసుకుని.. నిత్యం సాధన చేసి మెలకువలు నేర్చుకున్నారు. మైదానంలో మెరుపులు మెరిపిస్తున్నారు. పోటీల్లో ప్రతిభ చూపి జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇటీవల జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో సత్తా చాటారు. ఎస్‌జీఎఫ్ఐ, ఆర్‌యూ జట్టుకు ఎంపికవడమే లక్ష్యంగా డీఎస్ఏ స్టేడియం, బి.క్యాంపు మైదానాల్లో నిత్యం సాధన చేస్తున్నారు.

గౌరి.. విజయభేరి

నగరంలోని కల్లూరుకు చెందిన సునీత, రంగస్వామి దంపతుల కుమార్తె గౌరి పదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి ఈమె వాలీబాల్ పోటీల్లో సత్తా చాటుతోంది. ● 2024 అక్టోబరులో అనంతపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జట్టును మూడోస్థానంలో నిలిపింది. ● 2024 నవంబరులో బాపట్లలోని సూర్యలంకలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల బీచ్ వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు నాలుగో స్థానంలో నిలవడంతో కీలకంగా ఆడింది. ● 2025 మే 20న కర్నూలు ఐఏఎస్ఈ కళాశాలలో జరిగిన పోటీల్లో మూడోస్థానం సాధించారు. ● త్వరలో జరిగే ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్, బీచ్ వాలీబాల్ పోటీల్లో రాణించి జిల్లాకు ట్రోఫీ అందించడమే లక్ష్యంగా డీఎస్ఏ శిక్షకులు రవికుమార్, రాజేష్ నేతృత్వంలో మెలకువలు నేర్చుకుంటున్నట్లు గౌరి చెబుతోంది.

సతీష్.. బరిలో భేష్

కల్లూరు మండలం తాండ్రపాడుకు చెందిన కళావతి, రాజేశ్ దంపతుల కుమారుడు సతీష్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వాలీబాల్ క్రీడ పట్ల మక్కువతో రాణిస్తున్నాడు. ● 2022 అక్టోబరులో కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాడు. అదే ఏడాది సెప్టెంబరులో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ● 2023 అక్టోబరులో కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో జట్టును మూడో స్థానంలో నిలిపాడు. ● 2024 నవంబరులో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాడు. ● 2024 నవంబరులో మహబూబ్‌నగర్‌లో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ● ఆర్‌యూ జట్టుకు ఎంపికై ట్రోఫీ సాధించాలన్నదే తన లక్ష్యం అంటున్నాడు సతీష్.

రోడ్డు ప్రమాదంలో చోదకుడి దుర్మరణం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం మునగాలపాడు వద్ద 44వ జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం మూడు వాహనాలు ఢీకొట్టుకున్న ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. ముందు వెళ్తున్న కారుకు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో దాని వెనుక ప్రయాణిస్తున్న బైకు ఢీకొంది. బైకుపై వెళ్తున్న ఇద్దరు కిందపడిపోయారు. వారిని తప్పించే క్రమంలో వెనుక వస్తున్న కంటైనర్ వాహన చోదకుడు అకస్మాత్తుగా బ్రేక్ వేశారు. దీంతో దాని వెనుక వస్తున్న ఐచర్ వాహనం కంటైనర్‌ను ఢీకొట్టి నిలిచిపోయింది. దానిని వెనుక నుంచి మరో కారు ఢీకొంది. ప్రమాదంలో ఐచర్ వాహన చోదకుడు తీవ్రంగా గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వైఎస్సార్ కడప జిల్లా నర్సాపురానికి చెందిన విద్యాసాయిరెడ్డి, ఆయన తల్లి నాగలక్ష్మి గాయపడ్డారు. హైవే గస్తీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌ను చక్కదిద్దారు. ఐచర్ వాహన చోదకుడు మార్గమధ్యలోనే మృతి చెందారు. ఇతడిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన శివాజీగణేశ్‌గా గుర్తించారు. కర్నూలు తాలూకా పోలీసులు కేసు విచారిస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో కర్నూలు వాసి మృతి

చిలుకూరు, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని మిట్స్ కళాశాల సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలులోని ఆర్ఆర్‌నగర్‌కు చెందిన ఎన్.రఘు (43) మృతి చెందారు. ఖమ్మం నుంచి కర్నూలు వెళ్తున్న వాహనాన్ని హుజూర్‌నగర్ నుంచి కోదాడ వైపునకు వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వాహనం డ్రైవర్ రఘుతో పాటు అందులోని మరో వ్యక్తి ఉపేంద్ర పవన్‌కుమార్ రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్ప గాయాలయ్యాయి.

అనారోగ్యంతో బాలుడి ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని వీకర్‌సెక్షన్‌కాలనీకి చెందిన 15 ఏళ్ల బాలుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. బేల్దారు పని చేసే రాజశేఖర్ కుమారుడైన శేఖర్ పదో తరగతి చదువుతుండేవాడు. చిన్నప్పటి నుంచి మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుండేవాడు. శస్త్రచికిత్స చేసినా కోలుకోలేదు. నిత్యం తలనొప్పితో ఇబ్బంది పడేవారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఇంట్లో చీరతో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

బాలికను అపహరించిన నిందితుడి అరెస్టు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : వెల్దుర్తి మండలం బుక్కాపురానికి చెందిన బోయ మధు (22)ను కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలులోని ముజఫర్‌నగర్‌లో నివసిస్తున్న ఇతను ఈనెల 8న ముజఫర్‌నగర్‌లో భిక్షాటన చేసే తెలుగు సుమిత్ర అలియాస్ సునీత కళ్లుగప్పి నాలుగేళ్ల వయసున్న ఆమె కుమార్తె రేణుకను అపహరించాడు. దీంతో సుచిత్ర కర్నూలు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. నిందితుడు బాలికను వెంటపెట్టుకొని హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధంగా ఉండగా సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. బాలికను తల్లికి అప్పగించారు.

(c) eenadu

దారి.. దుమ్ము కొడుతోంది

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె, అహోబిలం రహదారిలో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. రోడ్డు నిర్మాణానికి రూ.2.85 కోట్లు మంజూరు కావడంతో గుత్తేదారు పనులు ఆరంభించాడు. పాత రోడ్డు తవ్వి చాలాకాలం కావడంతో రాళ్లతో నిండిన దారిలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఫలితంగా వాహనాలు వెళ్లినప్పుడు పెద్ద ఎత్తున దుమ్ము పడుతోంది. రోడ్డంతా దుమ్ము కప్పేస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

వనమాలికి జనహారతి

శ్రీకృష్ణుడి అలంకరణలో ప్రహ్లాద వరద స్వామి, అమ్మవార్లు

కార్తిక వనభోజనం వద్ద భక్తులు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రహ్లాదవరదుడు శ్రీదేవి, భూదేవి సమేతంగా వనంలో కొలువుదీరారు. కార్తిక మాసం కావడంతో ప్రకృతిలో మమేకమై విశేష అభిషేక పూజలందుకున్నారు. ప్రముఖ వైష్ణవ క్షేత్రం అహోబిలంలో సోమవారం కార్తిక వనభోజన మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్లు ఉదయాన్నే పల్లకిపై కొలువుదీరి ఊరేగింపుగా లక్ష్మీవనం చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వామి శ్రీకృష్ణుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

నెల నెలా.. అమ్మ విలవిలా

- గంటల తరబడి గర్భిణుల పడిగాపులు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్వహణ లోపాలు

వందల మంది.. గంటల తరబడి నిరీక్షణ.. నీళ్లుండవు.. కుర్చీలు అంతంతే.. ఒకటీ రెండు వస్తే ఉగ్గబట్టుకోవాల్సిందే.. నెల నెలా 'పరీక్ష'లకు 'తల్లి'డిల్లిపోతోంది. ఎమ్మిగనూరు ఆసుపత్రికి మూడు వందల మంది వరకు వచ్చారు. చాలామంది ఉదయమే వచ్చారు.. పది గంటలకు పరీక్షలు మొదలు పెట్టగా సాయంత్రం మూడు గంటల వరకు స్కానింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం ఏడు గంటలకు గడప దాటిన గర్భిణి మళ్లీ ఇల్లు చేరడానికి సాయంత్రం అవుతోంది. అప్పటి వరకు అల్లాడిపోతున్నారు. ఆదోని, నంద్యాల వైద్యం, న్యూస్‌టుడే బృందం

నందికొట్కూరు సీహెచ్‌సీకి జూపాడుబంగ్లా, పగిడ్యాల, నందికొట్కూరు మండలాల నుంచి గర్భిణులొచ్చారు. సరిపడా కుర్చీలు లేకపోవడంతో నేలపై కూర్చుని అవస్థలు పడ్డారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

ఆరోగ్య కేంద్రం స్కానింగ్ పరీక్షలు

ఆళ్లగడ్డ	86
బనగానపల్లి	50
డోన్	87
ఆత్మకూరు	87
పాణ్యం	30
మిడుతూరు	72
నందికొట్కూరు	72
కోవెలకుంట్ల	50
బేతంచెర్ల	72

ఆ రోజు రావాల్సిందే

- ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కింద ప్రతి నెలా తొమ్మిదో తేదీన గర్భిణులకు ఉచితంగా స్కానింగ్ పరీక్షలు చేయాలి.
- ప్రతి నెలా పరీక్షలు చేయించుకొన్నట్లు నమోదై ఉంటేనే ప్రధానమంత్రి మాతృ వందన యోజన డబ్బులు (రూ.15 వేలు) వస్తాయి.
- ఉమ్మడి జిల్లాలో 18 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలి. వెలుగోడు, సున్నిపెంట, యాళ్లూరు, అవుకు కేంద్రాల్లో స్కానింగ్ యంత్రాలున్నా.. గైనిక్ వైద్యులు లేక సేవలు అందడం లేదు. పాణ్యంలో గైనిక్ వైద్యులు లేకపోవడంతో డోన్ నుంచి డిప్యుటేషన్‌పై పంపిస్తున్నారు.

ఏఏ పరీక్షలు చేస్తారు

- ఒక్కో సీహెచ్‌సీ పరిధిలో ఐదు నుంచి ఆరు వరకు పీహెచ్‌సీలు ఉన్నాయి. వాటి పరిధిలో ఉన్న గర్భిణులను ఆశా కార్యకర్తలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొస్తారు.
- సాధారణ స్కానింగ్ పరీక్షకు కనీసం 5 నుంచి పది నిమిషాలు పడుతుంది.
- స్కానింగ్‌తోపాటు హెచ్‌బీ, ఆర్‌బీఎస్, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్ఏజీ, వీడీఆర్ఎల్, మూత్ర, మధుమేహం వంటి పరీక్షలు చేస్తారు.

కనిపించని టిఫా సేవలు

- ఐదు నెలలు నిండిన గర్భిణులకు టిఫా (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫెటల్ అనోమలిస్) స్కానింగ్ కచ్చితంగా చేయాలి. దీనివల్ల పిండం ఎదుగుదల, అంతర్గత అవయవాల పెరుగుదల, లోపాలు స్పష్టంగా తెలుస్తాయి.
- టిఫా స్కానింగ్ చేయాలంటే రేడియాలజిస్టు ఉండాలి. వీరు కర్నూలు, నంద్యాల జీజీహెచ్‌ల్లో తప్ప ఎక్కడా లేరు. దీంతో గైనిక్‌లే స్కానింగ్ చేస్తున్నారు. ఉమ్మనీరు, శిశువు పరిస్థితి, తల, కాళ్లు, చేతులు వంటి వాటినే చూసి పంపుతున్నారు.

ఆకలితో అలమటించాల్సిందే

- ఒకే రోజు వందల మంది రావడం.. ఆయా కేంద్రాల్లో ఇరుకైన స్థలాలు ఉండటం.. తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో గర్భిణులు ఇబ్బంది పడుతున్నారు.
- ఆసుపత్రి ఆవరణలో షామియానాలు వేయాలి. కూర్చోవడానికి కుర్చీలు ఉండాలి. తాగునీటి వసతి కల్పించాలి. ఆలస్యమైతే దాతల సహకారంతో అల్పాహారం, భోజనం అందించాలి.
- ఒక్క ఎమ్మిగనూరులో మాత్రమే దాతల సహకారంతో గర్భిణులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఎక్కడ కూడా ఆస్పత్రి వైద్యాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఉదయం వచ్చినవారు మధ్యాహ్నం వరకు పస్తులుండాల్సి వస్తోంది.
- ఆస్పత్రి అభివృద్ధి నిధులతో భోజన సౌకర్యం కల్పించే అవకాశం ఉన్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు లేకపోలేదు.

రామన్న కబడ్డీ

ఉదయం గడియారంలో ముల్లు ఆరు వద్దకు చేరగానే యువకులంతా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానానికి పరుగులు పెడతారు.. బృందాలుగా విడిపోతారు.. కబడ్డీ.. కబడ్డీ అంటూ కూత పెడుతుంటారు.. రామన్న మెలకువలు నేర్పిస్తూ ఉంటారు.. రెండు గంటల పాటు సాధన కొనసాగుతుంది. సెలవు రోజుల్లో అయితే మరో గంట శ్రమటోడుస్తారు. ఆదోని పట్టణం దండగేరికి చెందిన గరిజ రామన్న ఆదోని మండలం పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం యువతను సాన బెడుతుంటారు. వేసవి సెలవుల్లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈయన శిక్షణలో రాటుదేలిన కబడ్డీ జట్టు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐదేళ్లుగా రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ అందుకుంటోంది. వంద మందికి పైగా రాష్ట్ర స్థాయిలో.. 30 మంది జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. స్పోర్ట్స్ కోటాలో సుమారు 13 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. –న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

కంట పడింది.. కుంట పోయింది

అక్రమార్కులు కన్నేస్తే చాలు.. చెరువులు, కుంటలు మాయమవుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నకిలీ పట్టాలు సృష్టించుకుని యథేచ్ఛగా అమ్ముకుంటున్నా చర్యలు శూన్యమే. నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల గ్రామ సమీపంలో గనిగుంతల కుంట ఉంది. సర్వే నంబరు 26లో 10 ఎకరాల్లో విస్తరించి ఉంది. మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో 40 ఏళ్లుగా ఈ కుంటలో చేపల పెంపకం జరుగుతోంది. ఈ సర్వే నంబరులో దస్త్రాల ప్రకారం చూపుతున్న భూమికి.. క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణానికి తేడా ఉంది. 10 ఎకరాలు ఉన్నట్లు దస్త్రాల్లో ఉండగా.. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తక్కువగా ఉంది. కుంట శిఖం ఆక్రమణలకు గురవగా.. మరికొంత భూమి పొలాలకు రస్తాగా మారిపోయింది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

గనిగుంతల కుంట

కన్నేశారు.. ఖతం చేశారు

గనిగుంతల కుంట 12.5 ఎకరాల్లో ఉంది. 40 ఏళ్ల కిందట ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతాలకు చెందిన కొందరు ఈ కుంటలో గుడిసెలు వేసుకున్నారు. 2.50 ఎకరాల్లో అప్పట్లో కొందరికి ఇళ్ల పట్టాలిచ్చారు. దీనికి శివాజీ కుంట అని పేరు పెట్టుకున్నారు. ఆ తర్వాత వారు ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో అక్రమార్కులు ఈ స్థలంపై కన్నేశారు.

కరుగుతూ కనుమరుగై...

ప్రస్తుతం శివాజీ కుంట కనుమరుగైంది. ఇక్కడ కొంతమందికి అధికారికంగా పట్టాలివ్వగా.. మరి కొంతమంది దొంగ పట్టాలు సృష్టించుకున్నారు. ప్రస్తుతం 2.5 ఎకరాలు.. 'పట్టా' భూమిగా మారిపోయింది. గతంలో నంద్యాలలో పనిచేసిన పలువురు రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా పట్టాలిచ్చారు. దొంగ సంతకాలతో నకిలీ పట్టాలు పుట్టించుకున్నారు. ఈ కుంట పక్కనే వ్యాపారులు కొన్ని వెంచర్లు వేశారు. అనధికారికంగా తమ వెంచర్లలోకి కొంతభూమి కలుపుకొన్నారన్న ఆరోపణలున్నాయి. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా స్పందన శూన్యమే.

రూ.20 కోట్లకు పైమాటే...

- శివాజీ కుంట ప్రాంతంలో ప్రస్తుతం స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. బహిరంగ విపణిలో సెంటు స్థలం రూ.10 లక్షల వరకు ఉంది. అక్రమార్కుల చెరలో ఉన్న భూమి 2 ఎకరాల వరకు ఉంది. ఈ లెక్కన రూ.20 కోట్ల విలువ చేసే భూమి అక్రమార్కుల పరమైంది. మరోవైపు కుంట భూమి ఎంత? ఎన్ని పట్టాలు ఇచ్చారు? వాస్తవ పరిస్థితిపై రెవెన్యూ శాఖ వద్ద సరైన వివరాలు లేవు.
- గత వైకాపా ప్రభుత్వ హయాంలో కొందరు వివిధ సంస్థల పేరుతో పట్టాలు పొందారు. నాయకుల ఒత్తిళ్లతో అధికారులు మరికొందరికి పట్టాలిచ్చారు. బలవంతంగా ఆక్రమించుకున్న మరికొందరు సిఫార్సులతో తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 40 ఏళ్ల కిందట ఇక్కడ పట్టాలు తీసుకున్న వారి పేర్లు తొలగించి ఇతరులకు కొన్ని పట్టాలిచ్చారు. ఇంకోవైపు 10 ఎకరాల్లో ఉన్న గనిగుంతల కుంట శిఖం భూమి కొంతమేర ఆక్రమణలకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదు.

దీప కాంతుల నడుమ మల్లన్న క్షేత్రం

ఇల కైలాసం దేదీప్యమానం

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రం భక్తుల రద్దీతో సందడిగా మారింది. కార్తిక మాసం మూడో సోమవారం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే భక్తులు.. భ్రమరాంబాదేవి, మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకున్నారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

పాతాళగంగలో స్నానాలు చేస్తున్న భక్తులు

నేడు మైనార్టీ సంక్షేమ దినోత్సవం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నంద్యాలలో మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సబిహ పర్వీన్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, అధికారులు పాల్గొంటారని చెప్పారు.

విదేశీ కొలువు పలుకు

నర్సింగ్, డిప్లొమా అభ్యర్థులను జర్మనీ రారమ్మని పిలుస్తోంది. నెలకు రూ.లక్షల వేతనాలతో వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఊరిస్తున్నాయి. ఈ అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెలకువలు నేర్పిస్తోంది. కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్‌తో పాటు ప్రభుత్వమే జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ఐటీఐ చదివిన వారికి

- రెండేళ్ల ఐటీఐ, మూడేళ్ల ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన, 30 ఏళ్లలోపు వయసు, కనీసం రెండేళ్ల అనుభవం కలిగి జర్మనీలో ఉద్యోగం చేసే ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి జర్మన్ భాషలో 12 నుంచి 14 వారాల పాటు శిక్షణ ఇప్పిస్తారు.
- జర్మనీలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2600 నుంచి రూ.2,700 యూరోలు (రూ.2.60 లక్షలు నుంచి రూ.2.70 లక్షలు) వేతనం లభిస్తుంది. డిప్లొమా, ఎలక్ట్రీషియన్ కోర్సులు చేసిన వారికి రాజమహేంద్రవరం, గుంటూరు జిల్లాల్లో మూడు, నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారు.

నర్సింగ్ విద్యార్థినులకు

- నర్సింగ్ పూర్తి చేసిన వారికి జర్మనీలో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నారు. కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రస్తుతం తొలి బ్యాచ్ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.
- మొత్తం వంద మంది విద్యార్థులను బ్యాచ్‌లుగా విభజించి.. రోజుకు 2 గంటలకు పైగా జర్మన్‌భాష నేర్పిస్తున్నారు. జర్మనీలో ఉద్యోగం చేసేందుకు అవసరమైన నైపుణ్యాలపై ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షలకు వరకు వేతనం లభించే అవకాశం ఉంది.

దరఖాస్తు ఎలా..

"జర్మనీ, ఖతార్‌లో ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థులు naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు skillinternational@apssdc.in మెయిల్ ఐడీ, 9640606555, 9988853335, 8909117279 నంబర్లకు సంప్రదించొచ్చని" నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ తెలిపారు.

ఖతార్‌లో ఉద్యోగాలకు..

- ఖతార్ దేశంలో ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగాలు, స్ట్రక్చరల్ వెల్డింగ్, పైప్ ఫిట్టర్, ప్లంబర్, పెయింటింగ్, స్ట్రక్చరల్ ఫిట్టర్, సూపర్‌వైజర్ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.
- అభ్యర్థులకు సంబంధిత ట్రేడ్‌లలో డిప్లొమా, టెక్నికల్ సర్టిఫికెట్ విద్యార్హతలు అవసరం. ఆంగ్లంలో మాట్లాడగలిగే నైపుణ్యం ఉండాలి.
- 45 ఏళ్లలోపు వయసుండి, పదేళ్ల అనుభవం కలిగిన పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- శిక్షణ అనంతరం ఖతార్‌లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎంపికైన వారికి భారత కరెన్సీ ప్రకారం రూ.1,94,000-రూ.2,38,000 వేతనం లభిస్తుంది.

రూ.3,262 కోట్ల పెట్టుబడులు.. 6,500 ఉద్యోగాలు

- నేడు పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఆరు పరిశ్రమలు, పర్యాటక సంస్థలు, మూడు ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతి నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మండలాల్లో రూ.3,262 కోట్లతో ఏర్పాటు కానున్న పరిశ్రమల ద్వారా 6,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఎంఎస్ఎంఈ పార్కులు..

- పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి, ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్లలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేస్తారు. వీటి ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది.

మంత్రుల పర్యవేక్షణలో..

- ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లెలో రూ.2,390 కోట్లతో చేపట్టనున్న రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్ లిమిటెడ్ పరిశ్రమకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన తర్వాత లబ్ధిదారులతో మాట్లాడనున్నారు.
- ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య పైలెట్ల శిక్షణ కోసం విమాన శిక్షణ సంస్థ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తారు. మంత్రులు పాల్గొంటారు.

పరిశ్రమ పేరు	శాఖ	పెట్టుబడులు (రూ.కోట్లలో)	ఉద్యోగాల కల్పన
రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ పరిశ్రమ, ఓర్వకల్లు	ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ	1,622	4,500
రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ పరిశ్రమ, ఓర్వకల్లు	,, ,,	768	500
సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఓర్వకల్లు	ఐ అండ్ సీ	285	850
ఎఫ్‌టీవో ఫెసిలిటీస్ ఇన్ కర్నూలు మెల్‌స్టార్ ఏవియేషన్-ఏపీఏడీసీఎల్, ఓర్వకల్లు	ఐ అండ్ఐ ఎయిర్‌పోర్టు	400	100
శ్రీవెంకటేశ్వర లాడ్జ్ ప్రైవేటు లిమిటెడ్, మంత్రాలయం	పర్యాటక	97	300
ఆర్‌పీఎస్ ప్రొడక్ట్స్, ఓర్వకల్లు	ఐ అండ్ సీ	90	250

గోవిందధామం ఆహ్లాదం..

శిరివెళ్ల మండలంలోని వెంకటాపురం గ్రామంలో హిందూ శ్మశాన వాటిక లేక అంత్యక్రియల సమయంలో గ్రామస్థులు అవస్థలు పడేవారు. గ్రామస్థుల వినతి మేరకు అమెరికాలో వైద్యుడిగా స్థిరపడిన బొల్లేపల్లి సుబ్బారావు 2021లో రూ.20 లక్షల వ్యయంతో 50 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి మరుభూమి ఏర్పాటుకు చేయూతనందించాడు. గ్రామస్థులు రూ.50 లక్షలు సేకరించి గ్రామ శివారులో గోవిందధామం పేరుతో 2022లో శ్మశాన వాటికను నిర్మించారు. 15 అడుగుల శివుని విగ్రహంతోపాటు స్నానం గదులు, దహనవాటిక తదితర వసతులు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, వెంకటాపురం (శిరివెళ్ల)

పండుటాకు ఆస్తిపై వాలిన గద్ద

దొంగ పత్రాలతో భూమి ఆక్రమణ • న్యాయం చేయాలని వృద్ధురాలి వేడుకోలు

ఆ వృద్ధురాలికి వయస్సు మీద పడింది. సరిగా నడవలేని పరిస్థితి. పిల్లలకు రెక్కలొచ్చి వెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తిపై ఓ అక్రమార్కుడు కన్నేశాడు. దానిని చేజిక్కించుకునేందుకు కుటిల యత్నాలు పన్నుతున్నాడు. దొంగ పత్రాలు సృష్టించి ఆమెను ఇబ్బంది పెడుతున్నాడు. తన సమస్యను పరిష్కరించాలని బాధితురాలు అధికారులను వేడుకున్నారు.

–న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

- పాణ్యానికి చెందిన చిట్టిబోయిన లక్ష్మమ్మ (85)కు ఏడుగురు సంతానం. 1984లో పాణ్యం సమీపంలోని లొక్కలకుంట సమీపంలో సర్వే నంబరు 1456లో ఆమె భర్త 1.66 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆ తర్వాత 20 ఏళ్లకు ఎకరా భూమి విక్రయించారు. ఆ తర్వాత భర్తతో పాటు ఆమె కుమారుడు అనారోగ్యంతో మృతి చెందారు. మరో కుమారుడు ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతంలో ఉన్నారు. కుమార్తెలు వివాహం చేసుకుని వెళ్లిపోయారు. పాణ్యంలోని సొంతింట్లో ఆ వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తున్నారు. 66 సెంట్లను బీడుగా ఉంచారు. ఇరుగుపొరుగు వారి సూచనలమేరకు రూ.2 లక్షలు ఖర్చు చేసి కంపచెట్లు తొలగించి భూమిని సాగులోకి తీసుకొచ్చి కౌలుకు ఇచ్చింది.

బెదిరించి.. భయపెట్టి

వృద్ధురాలి పరిస్థితిని గమనించిన ఓ అక్రమార్కుడు ఆమె భూమిపై కన్నేశాడు. ఆమె భర్త తనకు భూమి విక్రయించినట్లు ఖరారు పత్రం తయారు చేసుకుని భూమిలోకి చొరబడ్డాడు. వృద్ధురాలిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. ఇబ్బందులు పెడుతుండడంతో ఆమె పాణ్యం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తమదైన రీతిలో అతడిని హెచ్చరించారు. ఆ తర్వాత కొన్నాళ్లకు స్టేషన్ అధికారి బదిలీ కావడంతో మరోసారి దౌర్జన్యం చేసి భూమిని ఆక్రమించుకున్నాడు. దీంతో వృద్ధురాలు కన్నీటి పర్యంతమయ్యారు. తన సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని.. మీరైనా న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆమె వేడుకున్నారు. కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు.

జీవన పత్రం.. సులభతరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారంతా తమ పింఛను పునరుద్ధరించుకోవడానికి ఏటా నవంబరు నెలాఖరులోగా జీవన ధ్రువపత్రం (లైఫ్ సర్టిఫికెట్) అందించాల్సి ఉంటుంది. ఇందుకు పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతుంటారు. వృద్ధులకు అండగా ఉండేందుకు తపాలా శాఖ ముందుకొచ్చింది.. వారి వారి సంస్థలకు పత్రాలు ఆన్‌లైన్‌లో సమర్పించేలా ఏర్పాట్లు చేసింది.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఏం చేయాలంటే..

- సమీపంలోని ఏదైనా తపాలా కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నంబరును అనుసంధానించి జీవన ప్రమాణ ధ్రువపత్రం అందిస్తారు.
- తపాలా కార్యాలయానికి వెళ్లలేనివారు పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా అభ్యర్థనను సమర్పించాలి. తపాలా సిబ్బంది ఇంటి వద్దకొచ్చి సేవలందిస్తారు.
- పెన్షన్ పేమెంట్ ఆర్డర్, బ్యాంకు వివరాలు, చరవాణి, ఆధార్ నంబరు నమోదు చేయాలి. వేలిముద్ర లేదా ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా పత్రం అందిస్తారు.

- ఆధార్‌తో అనుసంధానమై ఉండటంతో పింఛనుదారుల పింఛను విభాగానికి ఈ వివరాలు పంపుతారు. ఇందుకు రూ.70 నామమాత్రపు రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

యాప్‌లోనూ పొందొచ్చు

- పింఛనుదారుల ఇంటివద్దే జీవన ప్రమాణ పత్రం అందించే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ పొందే అవకాశం అందించింది.
- గూగుల్ ప్లేస్టోర్ నుంచి జీవన్ ప్రమాణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి.
- చరవాణికి వచ్చిన ఓటీపీ నమోదు చేసిన తర్వాత ముఖ ఆధారిత గుర్తింపు నిర్ధారణ జరుగుతుంది.
- చరవాణిలో వృత్తాకారం కనిపిస్తుంది. అందులో ముఖం కనిపించేలా ఉంచితే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.
- యాప్‌ను మూసేసి మళ్లీ తెరవాలి. తర్వాత ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ-మెయిల్ ఐడీ అడుగుతుంది. ఆ వివరాలు నమోదు చేసి సబ్‌మిట్ చేసిన వెంటనే పింఛనుదారుడి వివరాలొస్తాయి.

(c) eenadu

సస్య రక్షణతో తెగుళ్లు దూరం

● అధిక వర్షాలతో బొప్పాయిలో వేరుకుళ్లు తెగులు

తెగుళ్ల బారిన పడిన బొప్పాయి

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో మామిడి, అరటి తర్వాత బొప్పాయి ప్రధానమైంది. అధిక పోషక, ఔషధ విలువలున్న బొప్పాయి పండ్లకు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా సాగు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆరు మిలియన్ టన్నుల దిగుబడి రాగా.. అందులో మూడు మిలియన్ టన్నుల దిగుబడి భారతదేశానిదే. నంద్యాల జిల్లాలో ఈ ఏడాది బొప్పాయి 298 హెక్టార్లలో సాగైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొప్పాయి పంట.. వేరుకుళ్లు బారిన పడే ప్రమాదం అధికంగా ఉందని, సరైన సస్య రక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని ఉద్యానశాఖ అధికారి దస్తగిరి తెలిపారు.

నివారణ ఇలా..

● నేల, నీటి నిర్వహణ సరైన రీతిలో ఉండాలి. నీరు నిల్వ ఉండకుండా కాల్వలు ఏర్పాటు చేయాలి. ● వేర్లను ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించాలి (డ్రిప్ ద్వారా ఎకరానికి హ్యూమిక్ ఒక కిలో, పాస్ఫరిక్ యాసిడ్ 2 కిలోల చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.) ● ఒక లీటరు నీటికి అమైన్-3 మి.లీ, సీవెడ్ ఒక మి.లీ., క్యాల్షియం ఒక మి.లీ. కలిపి ట్యాంకులో వేసి పిచికారీ చేయాలి. ● వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) వాడకాన్ని నివారించాలి. ● ఫంగస్‌ను నియంత్రించేందుకు తగిన శిలీంధ్ర నాశకాలను ఉపయోగించాలి. (లీటరు నీటికి అజాక్స్ స్ట్రోబిన్, మెటలాక్సిల్ 1.5 మి.లీ., ఒక లీటరుకు పోసెటైల్ అల్యూమినియం ఒక గ్రాము, తయోఫనే మిథైల్‌ప్లస్ థైరాం టేబుల్‌కోనజోల్ ఒక మి.లీ., ఆజాక్సిస్ట్రోబిన్ ఒక మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. తయోఫనే మిథైల్ ఒక గ్రాము, హెక్సాకొనజ్వోల్ ఒక మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చు.) ● పొలంలో వ్యాధిబారిన పడిన మొక్కల అవశేషాలను తొలగించాలి. క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి.

ఎలా వ్యాపిస్తుంది?

ప్రస్తుతం బొప్పాయి పంట 5 నుంచి 6 నెలల వయసులో ఉండటంతో పూత, పిందె పడుతున్నాయి. భారీ వర్షాలతో అధిక తేమ ఉండటం, తడి నేలలో శిలీంద్రాలు వేగంగా పెరగడంతో వేరుకుళ్లు వ్యాప్తి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంది.

సాధారణ లక్షణాలు

- ఆకులు పసుపు రంగులోకి మారి రాలి పోతాయి.
- వేర్లు కుళ్లి దుర్వాసన వస్తుంటాయి. మొక్కలు పెరుగుదల లేక కుంగిపోతాయి. కొన్నిసార్లు చనిపోతాయి.

సందేహాలు సమాధానాలు

?: మినుము పంటలో ఆకులు ఎండిపోతున్నాయి. పసుపు రంగులోకి మారుతున్నాయి. నివారణ తెలపండి.

- పుల్లారెడ్డి, టంగుటూరు

✔: ఇటీవల కురిసిన వర్షాలకు పొలంలో నీరు నిలవడంతో ఎండు తెగులు ఆశించి ఉంటుంది. ఏటా పంట మార్పిడి లేకపోయినా ఈ తెగులు వస్తుంది. నివారణకు పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. లీటరు నీటికి మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా హెక్సోకొనజోల్ 2.0 మి.లీ, లేదా ప్రొపికొనజోల్ 1.0 మి.లీ. కలిపి పిచికారీ చేసుకోవాలి. పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకుంటే తెగులు నివారించవచ్చు.

డి.బాలరాజు, కేవీకే శాస్త్రవేత్త

– న్యూస్‌టుడే, బనగానపల్లి

అంతర పంటలతో ఆదాయం

వెల్దుర్తి, న్యూస్‌టుడే : రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు సాగు చేయాలని ఆత్మ పీడీ శ్రీలత సూచించారు. రైతులు ప్రధాన పంటలపైనే దృష్టి సారించడంతో వాతావరణ ప్రభావం, ధరల పతనం తదితర కారణాలతో నష్టాలు చవిచూడాల్సి వస్తోందన్నారు. అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం

ఏ పంటలో ఏవి సాగు చేయాలి

పత్తి పంటలో కంది, పెసర, మినుములు అంతర పంటగా వేయొచ్చు. ఆముదం పంటలో కంది, వేరుసెనగ పంటలు సాగు చేసుకోవచ్చు.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

అంతర పంటగా సాగు చేసిన కందికి ప్రస్తుతం మారుకా మచ్చల పురుగుతో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం ఎకరా పొలానికి నోవాల్యూరాన్ 200 మి.లీ. లేదా స్పైనోసాడ్ 70 మి.లీ. లేదా ఇండోక్సాకార్బ్ 200 మి.లీ. లీటరు నీటిలో 5 మి.లీ. వేపనూనె కలిపి మిశ్రమాన్ని కంది పంటకు పిచికారీ చేయాలి. మారుకా మచ్చల పురుగును నివారించవచ్చు.

ప్రకృతి సేద్యం.. లాభాలనేకం

● ఖర్జూర సాగుతో మెరుగైన ఫలితాలు

ఉద్యాన పంటలపై ఆసక్తి పెంచుకున్నారు. దీనికితోడు ప్రకృతి సేద్యంతో అధిక లాభాలు గడిస్తున్నారు ఆ రైతు. ఇప్పటికే బొప్పాయి, జామ, సపోటా తదితర ఉద్యాన పంటలు సాగు చేశారు. ఓవైపు ఖర్జూర సాగు చేస్తూనే.. శ్రీగంధం చెట్లు పెంచుతున్నారు. పొలంలోనే షెడ్డు నిర్మించి ఎనిమిది దేశవాళీ ఆవులను పెంచుతున్నారు. వాటి మూత్రం, పేడతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఒకే రైతు ఏక కాలంలో మూడెకరాలుగా ఆదాయం పొందుతూ ఈ ప్రాంత రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు మద్దికెరకు చెందిన రైతు రంగన్న.

–న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

ఖర్జూర చెట్టు వద్ద రైతు రంగన్న

వాటికి కల్లుగీస్తూ..

నాటిన 150 కర్జూర మొక్కల్లో 80 మాత్రమే పంటనిస్తున్నాయి. మిగిలిన 70 చెట్ల నుంచి ఎలాంటి దిగుబడి లేదు. దళారుల చేతివాటం కారణంగా రైతు తీవ్రంగా నష్టపోయారు. వాటిని తొలగించలేదు. అధికారుల సూచన మేరకు ఆ చెట్లు కూడా పెంచుతున్నారు. వాటి నుంచి కల్లు గీస్తూ.. ఆదాయం పొందుతున్నారు.

● రంగన్నకు రెండున్నర ఎకరాల పొలం ఉంది. ఆరేళ్ల కిందట రూ.2 లక్షలతో 1,200 శ్రీగంధం మొక్కలు నాటారు. అందులోనే ఖర్జూర సాగు చేపట్టారు. ఒక్కో మొక్క రూ.3,600 చొప్పున 150 మొక్కలు కొనుగోలు చేసి పెంచుతున్నారు. వీటిలో 80 మాత్రమే కాపు కాశాయి. మొక్కలు నాటి నేటికి ఆరేళ్లు గడుస్తోంది. ఒక్కో చెట్టు నుంచి 80 కిలోల మేర దిగుబడి వచ్చింది. నాణ్యతను బట్టి కిలో రూ.120 నుంచి రూ.140 విక్రయించారు. ఈ ఏడాది పోను రూ.లక్ష చేతికొచ్చిందని చెబుతున్నారు. ఖర్జూర మొక్కలకు రూ.5.40 లక్షలు, నిర్వహణకు పెట్టుబడి కింద ఇప్పటివరకు రూ.10 లక్షలు వెచ్చించారు. ఒక్కో చెట్టు నుంచి వంద కిలోల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గంగమ్మకు జలహారతి

మహానంది, న్యూస్‌టుడే : మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో చిన్న కోనేరు వద్ద గంగమ్మకు పూజలు చేసి సారె సమర్పించారు. అనంతరం పుష్కర జలహారతి వేడుక కనులపండువగా జరిగింది. కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా ప్రధానార్చకులు అర్జునశర్మ, వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, శాంతా రామ్‌భట్, ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, పలువురు దాతలు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంగా హారతులు ఇచ్చారు.

యాగంటికి పోటెత్తిన భక్తులు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా భక్తుల కోలాహలం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో వాహనదారులు ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కార్తికదీపాలు వెలిగించారు. ఆలయంలోని వేంకటేశ్వరస్వామి, అగస్త్యముని గుహలు భక్తులతో నిండుకున్నాయి. ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నృత్య నీరాజనం

శ్రీశైలం, నంది సర్కిల్ న్యూస్‌టుడే: శ్రీశైలం మహక్షేత్రంలో సోమవారం జరిగిన కళారాధనలో నెల్లూరుకు చెందిన నక్షత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ బృందం పలు ఆధ్యాత్మిక గీతాలకు చేసిన సంప్రదాయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళాకారులను దేవస్థానం అధికారులు ప్రసాదాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

ఉర్దూ విద్య.. తడబడి

☛ ఉన్నత పాఠశాలలు అంతంతమాత్రమే

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారు. ఆ సంఖ్యకు తగ్గట్టు ఉర్దూ మాధ్యమ పాఠశాలలు లేవు. ఫలితంగా చాలామంది ఉర్దూ విద్యకు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయి వరకే బడులు ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు..

ఏడాది	కర్నూలు	నంద్యాల
2023-24	366	23
2024-25	450	88
2025-26	424	170

కర్నూలు జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలు 116, జిల్లా పరిషత్తు, ఉన్నత విద్యాలయాలు 14 ఉన్నాయి. నంద్యాల జిల్లా పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత బడులు 94, జడ్పీ స్థాయిలో 5 ఉర్దూ మాధ్యమ పాఠశాలలు ఉన్నాయి. ముస్లిం విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు ఉన్నత పాఠశాలలు అందుబాటులో లేకపోవడంతో చాలామంది తెలుగు, ఆంగ్ల భాష వైపు మళ్లుతున్నారు.

నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత ఉర్దూ పాఠశాల

గత రెండేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 20 శాతం వరకు అడ్మిషన్లు తగ్గినట్లు తెలుస్తోంది. బడి స్థాయి పెరిగే కొద్దీ ఉర్దూ మాధ్యమ బడులు తక్కువగా ఉండడమే దీనికి ప్రధాన కారణం. మరోవైపు ఉపాధ్యాయుల కొరత సైతం వేధిస్తోంది.

ఉర్దూ పాఠశాలల్లో ప్రవేశాల వివరాలు

ఏడాది	కర్నూలు	నంద్యాల
2024-25	8,775	4,556
2025-26	7,128	4,429

రెగ్యులర్ అధ్యాపకులేరీ

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత వేధిస్తోంది. నగరంలోని గడియారం ఆసుపత్రి వద్ద ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల ఉంది. నగరంలో ఆంగ్లం, తెలుగు తోపాటు ఉర్దూ మీడియం కళాశాలలు మరో రెండు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో కలిపి ఒక్కటే ఉంది. కర్నూలులోని మూడు కళాశాలల్లో ఈ ఏడాది 294, నంద్యాలలోని ఉర్దూ మైనారిటీ కళాశాలలో 180 మంది చదువుకుంటున్నారు. నంద్యాలలో సొంత భవనం లేకపోవడంతో పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు.

● నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ జూనియర్ కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు భవన నిర్మాణానికి రూ.2 కోట్లు విడుదలయ్యాయి. రెండేళ్లు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మంత్రి స్పందిస్తే నంద్యాల ప్రాంతంలోని మైనారిటీలకు మేలు జరుగుతుంది.

కోర్సులున్నా.. అరకొర ప్రవేశాలే

● 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో కర్నూలు జిల్లాలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిని నిర్వీర్యం చేసింది.

● ఉర్దూ వర్సిటీలో 4 డిగ్రీ కోర్సుల్లో 230 సీట్లు, 12 పీజీ కోర్సుల్లో 400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2024-25లో బీఏ ఉర్దూ, బీఏ (హెచ్‌యూఈ)లో 60 సీట్లు ఉండగా.. 25 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. ఎంఏ ఉర్దూలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

● ఉర్దూ వర్సిటీలో వివిధ కోర్సుల్లో సుమారు 350 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంఏ ఉర్దూ మాధ్యమంలో 15, ఎంఏ ఎకనామిక్స్‌లో ఒకరు, బీఏ స్పెషల్ ఉర్దూలో ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది పీజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా కేవలం 18 మంది మాత్రమే చేరారు.

జాతీయ సదస్సులో ప్రథమ బహుమతి

కర్నూలు వైద్యాలయం: కర్నూలు వైద్యకళాశాల మైక్రోబయాలజీ విభాగం పీజీ విద్యార్థులు డాక్టర్ ఎస్‌కే ముస్తాక్‌అహమ్మద్, డాక్టర్ బి.హేమంత్ దిల్లీలో జరిగిన జాతీయస్థాయి సదస్సులో పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి సాధించారు.

ఉద్యోగం పేరిట రూ.3 లక్షలు తీసుకుని మోసం

☛ పీజీఆర్‌ఎస్‌లో ఎస్పీకి బాధితుడి ఫిర్యాదు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అటెండర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని దుద్యాలకు చెందిన చంద్రశేఖర్, అన్వర్‌లు రూ.3 లక్షలు తీసుకున్నారని.. ఉద్యోగం ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని నందికొట్కూరుకు చెందిన శేషన్న పీజీఆర్‌ఎస్‌లో ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో 111 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎస్పీ సునీల్ షొరాణ్ బాధితుల నుంచి స్వయంగా స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం పేరిట మోసం, పొలం, ఆస్తి తగాదాలపై అర్జీలు వచ్చాయని తెలిపారు.

బాధితుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షొరాణ్

ఫిర్యాదుల్లో కొన్ని..

★ ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్ చర్చిలో పని చేస్తున్న పాస్టర్ శామ్యేలు రూ.15 లక్షలు అప్పుగా తీసుకుని రూ.10 లక్షలకు బాండ్ రాసి ఇచ్చాడని.. రూ.5 లక్షలు తిరిగి ఇస్తానని నమ్మించి మోసం చేశాడని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన తిరుపతయ్య ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

★ తనకు బేతంచెర్ల గ్రామంలో 82 సెంట్ల పొలం ఉందని.. ఆ పొలానికి వెళ్లకుండా రామచంద్రారెడ్డి దారిని ఆక్రమించడంతో పొలం బీడు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని ముర్తుజాబీ అనే మహిళ ఎస్పీ ఎదుట వాపోయారు.

నోటీసుల జారీపై రైతుల ఆగ్రహం

డోన్, న్యూస్‌టుడే: మండలంలోని వలసల, చిన్నమల్కాపురం, ఎర్రగుంట్ల గ్రామాల పరిధిలోని పొలాల విషయంలో రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వటంతో ఆందోళన నెలకొంది. ఆయా గ్రామాల్లోని పలు సర్వే నంబర్లకు సంబంధించి పొలాలు తనదంటూ హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ వ్యక్తి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయటంతో యంత్రాంగం రైతులకు నోటీసులు జారీచేసింది. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో విచారణకు రావాలని రైతులకు సూచించటంతో 60 మందికి పైగా వచ్చారు. ఎన్నో ఏళ్లుగా భూముల్లో సాగు చేస్తున్నామని, అన్ని రెవెన్యూ రికార్డుల్లోనూ తమ పేర్లపై భూములుంటే నోటీసులు ఇస్తారా అంటూ రైతులు మండిపడ్డారు. గతంలో రీసర్వే చేసినప్పుడు కొలతల్లో తేడాలు చూపారని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతులు వాపోయారు.

ఇరువర్గాల వారితో మాట్లాడుతున్న తహసీల్దారు రవికుమార్

శాంతిభద్రతల విషయంలో రాజీపడొద్దు

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పోలీసులకు సూచించారు. సోమవారం బనగానపల్లి, నందివర్గం పోలీసు స్టేషన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా స్టేషన్ల లోపల, బయట పరిసరాలను పరిశీలించారు. బనగానపల్లిలో సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. అనంతరం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డిలకు పలు సూచనలు ఇచ్చారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో గొడవలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883.60 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 883.60 అడుగులు, నీటినిల్వ 207.8472 టీఎంసీలుగా నమోదైంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 14,357 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది.

PRAGNYA PRIYA FOUNDATION
Empowering Lives through Education & Health

Pragnya Priya Foundation invites applications from eligible **TEACHERS** for the following CBSE affiliated schools.

Name of School	Teaching Post	Posts	Qualifications
Priya Cement High School, Sreepuram, Nandyal	Nursery, JKG, SKG	3	D. El. Ed. or Montessori Training
	TGT (Physical Sciences)	1	B.Sc. (MPC) with B.Ed.

CTET/TET Qualification is mandatory for all Posts.
Apply within 10 days with full particulars and testimonials.
Mail your resume to: seva@pragnyapriya.org

జ్ఞాపకాల మదిలో..
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆప్యాయత
అనురాగం మా అభ్యున్నతికై వేసిన ప్రణాళిక
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోగలం మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

సరిపడా భోజనం ఎందుకు వండటం లేదు?

☛ ఆదర్శ పాఠశాల సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: 'మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది? రుచిగా, నాణ్యతగా వండుతున్నారా?' అని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విద్యార్థినులను ఆరా తీశారు. వారితో కలిసి స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. జూపాడుబంగ్లా ఆదర్శ పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా భోజనం లేకపోవడంతో సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థిని ప్రతిభ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మనాయునిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అవంతిరాణి అథ్లెటిక్స్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రామకోటిరెడ్డి సోమవారం తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో ఈనెల 8, 9వ తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థిని అవంతిరాణితో కోచ్ విజయ్‌కుమార్

వినతులను సత్వరం పరిష్కరించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ప్రజా వినతులను వేగంగా.. నాణ్యతతో సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. స్థానిక పీజీఆర్‌ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. మొత్తం 192 వినతులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలలో కలెక్టర్లతో సీఎం సమావేశం నిర్వహించే అవకాశముందని చెప్పారు. ఈలోగా పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అహోబిలంలో సినీ నటుడు రాజేంద్రప్రసాద్

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని సినీ నటుడు రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. ఎగువ, దిగువ ఆలయాల్లోని ఉగ్రనృసింహస్వామి, చెంచులక్ష్మి, లక్ష్మీనృసింహస్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనను అతిథి మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

అభిమానితో సినీ నటుడు రాజేంద్రప్రసాద్

అనుమానాస్పద స్థితిలో లారీ చోదకుడి మృతి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో సోమవారం లారీ చోదకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. బనగానపల్లి మండలం పలుకూరు గ్రామానికి చెందిన దస్తగిరి (38) లారీ చోదకుడుగా జీవనం సాగిస్తున్నాడన్నారు. ఆదివారం హైదరాబాదు నుంచి బియ్యం నూకల లోడును తీసుకోని ఆటో నగర్ వద్దకు వచ్చాడు. సమీపంలోని ఫ్యాక్టరీలో లోడు దించేందుకు సమయం పట్టడంతో లారీని ఆపుకొన్నాడని.. అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడన్నారు. మృతుని భార్య వహీరా బేగం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ వెల్లడించారు.

ప్రమాదంలో మహారాష్ట్ర వాసి దుర్మరణం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనం కల్వర్టును ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బలపనూరు మెట్ట వద్ద జరిగింది. ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని పర్‌పాని జిల్లా, జగ్రి గ్రామానికి చెందిన మహేష్‌రుద్రయ్య మార్ట్‌పతి, జాదవ్ సందీప్, డ్రైవర్ కనహబ్ రామ్‌రావ్ ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్కార్పియో వాహనంలో తిరుపతికి బయలుదేరారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున వారి వాహనం జాతీయ రహదారిపై బలపనూరు మెట్ట సమీపంలోని వంతెన కల్వర్టును ఢీ కొట్టింది. ప్రమాదంలో మహేష్‌రుద్రయ్య మార్ట్‌పతి(51) మృతి చెందగా మిగిలిన ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని శాంతిరాం వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఒకడే డ్రైవర్ కావడంతో నిద్రమత్తులో ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వంతెనను ఢీ కొట్టిన స్కార్పియో వాహనం

అటవీశాఖ సిబ్బంది సంక్షేమానికి కృషి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: అడవి రక్షణ కోసం పనిచేస్తున్న సిబ్బంది అనుకోని ఘటనలు జరిగి ప్రాణాలు కోల్పోతే వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం సత్వరం అందేలా కృషి చేస్తానని శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన వారికి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వన్యప్రాణులను, ఎర్రచందనం కాపాడే క్రమంలో 19 మంది ఉద్యోగులు, అయిదుగురు పొరుగుసేవల సిబ్బంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అటవీ సిబ్బందికి విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే ఉమ్మడిగా పోరాడుదామన్నారు. అడవిలోకి వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో అనురాగ్‌మీనా, రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes mahesh-pvcpipes@gmail.com.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల
•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

అబ్దుల్ హఖ్ అవార్డుకు ఉపాధ్యాయుడి ఎంపిక

అంజద్ బాషా సిద్దిఖీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలకు చెందిన ఉపాధ్యాయుడు హఫీజ్ అంజద్ బాషా సిద్దిఖీ డా.అబ్దుల్ హఖ్ అవార్డుకు ఎంపికయ్యారు. స్థానిక ఖలీల్ సిద్దిఖీ హైస్కూల్‌లో ఉర్దూ పండిట్‌గా విధులు నిర్వహిస్తున్న ఈయన ఈ మేరకు అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర జాతీయ విద్యా దినోత్సవంలో ఈ అవార్డును స్వీకరించనున్నారు. అవార్డుకు ఎంపికైనందుకు ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షమీమ్ బాను, అంజద్ షరీఫ్‌లు అభినందించారు.

ఉద్యోగ మేళా 14న

నంద్యాల రైతునగరం: నంద్యాల పట్టణం జ్ఞానాపురంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈ నెల 14న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి కళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐ.టి.ఐ., ఇంటర్, డిగ్రీ చదివిన అభ్యర్థులు ఉదయం 10 గంటలకు సంబంధిత ధ్రువ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఎన్‌సీఎస్.జీవోవీ.ఇన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 61729
ఆత్మకూరు: 90149 09024
నంద్యాల: 98853 28120

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మిడుతూరులో కుక్కల బెడద అధికంగా ఉంది. ఒక్కసారిగా కూడలిలో ద్విచక్ర వాహనాల వెంటపడి దాడులు చేస్తున్నాయి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

?: మిడుతూరు కూడలి నుంచి ఎస్సీ కాలనీ చివర వరకు ఉన్న కాలువ దుర్గంధభరితంగా ఉంది. వెంటనే తొలగించి సమస్యను పరిష్కరించండి. – రమణ, మిడుతూరు

✔: శునకాల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం. సర్పంచితో మాట్లాడి కాలువను శుభ్రం చేయిస్తాం. – కళ్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు

నంద్యాల పురపాలక, న్యూస్‌టుడే: ?: సాయిబాబా నగర్ ప్రాంతంలో కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – రమేష్, స్థానికుడు

?: పట్టణంలోని ఎస్సీ కాలనీ వీధిలో కుక్కల బెడద అధికమైంది. – రాయుడు, స్థానికుడు

?: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శునకాలు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. – మల్లికార్జున, స్థానికుడు

✔: కాల్వను శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. – లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విద్యార్థులంతా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలి

పాణ్యం గ్రామీణం: విద్యార్థులంతా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని డీఈవో జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బలపనూరు జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సంగ్రహణాత్మక

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్ రెడ్డి

మూల్యాంకనం-1ను పరిశీలించి తగిన సమయంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. రోజూ ఆయా సబ్జెక్టులు చదివేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణ పాల్గొన్నారు.

ఉర్దూ భాషను అమలు చేయాలి

మహానంది: ప్రభుత్వ కార్యాలయాల్లో ఉర్దూ భాషను అమలు చేయాలని ఎస్డీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహానందిలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవికి ఎస్డీపీఐ నాయకులు ఇర్ఫాన్, అబ్దుల్లా, మహ్మద్‌రఫీ వినతిపత్రం అందజేశారు.

గర్భిణులకు పరీక్ష పెడుతున్నారు

☛ సీహెచ్‌సీల్లో కనీస వసతులు కరవు

పరిశీలన

ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రతి నెలా గర్భిణులకు ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పలు సీహెచ్‌సీలను సోమవారం 'న్యూస్‌టుడే' పరిశీలించగా పలు చోట్ల గర్భిణులకు కూర్చునేందుకు కుర్చీలు సైతం లేవు. స్కానింగ్ కోసం వరుసలో వేచి ఉండలేక అవస్థలు పడ్డారు.

తప్పని ఎదురుచూపులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు సీహెచ్‌సీలో 30 పడకలే ఉన్నాయి. 316 ఓపీ నమోదవగా.. 61 మంది గర్భిణులు స్కానింగ్ కోసం వచ్చారు. ఉదయం 10 గంటలకే పరీక్షల కోసం రాగా.. ఓపీ పరీక్షల అనంతరం వైద్యాధికారి రాయుడు 11.30 గంటలకు గర్భిణులకు స్కానింగ్ చేశారు. మధ్యాహ్నం 2.30కు ప్రక్రియ కొనసాగింది. ఆసుపత్రిని వంద లేదా 50 పడకలకు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంత కష్టమొచ్చిందో

నందికొట్కూరు గ్రామీణం: పట్టణంలోని సీహెచ్‌సీకి జూపాడుబంగ్లా, పగిడ్యాల, నందికొట్కూరు మండలాల నుంచి 123 మంది గర్భిణులు వచ్చారు. వారికి సహాయకులుగా సుమారు 50 మంది వచ్చారు. వారికి సరిపడా కుర్చీలు లేక నేలపైనే కూర్చున్నారు. మూడు మరుగుదొడ్లే ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూపాడుబంగ్లా మండలంలోని గ్రామాలకు బస్సు సౌకర్యం లేక గర్భిణులు ప్రత్యేక ఆటోలో వచ్చారు. పరీక్షల కోసం 2-3 గంటల పాటు వేచి ఉండాల్సి వచ్చింది. స్కానింగ్ పరీక్షలకు పేర్లు నమోదు చేసుకునేందుకు గుమిగూడటంతో ఇబ్బందులు పడ్డారు.

ఇన్‌ఛార్జి వైద్యురాలే దిక్కు

పాణ్యం గ్రామీణం: పాణ్యంలోని సీహెచ్‌సీలో ఇన్‌ఛార్జి వైద్యురాలితోనే గర్భిణులకు పరీక్షలు చేయిస్తున్నారు. వైద్యశాలకు 31 మంది వచ్చారు. పాణ్యంలో పని చేసి డోన్‌కు బదిలీపై వెళ్లిన వైద్యురాలు రహేలా ఇక్కడకు వచ్చి సేవలందించారు. గర్భిణులను పరీక్షించడానికి వైద్యులను నియమించలేదు. కేవలం పరీక్షలు చేసే సమయంలోనే ఇన్‌ఛార్జిగా నియమిస్తూ కాలం గడుపుతున్నారు. సోమవారం 160 ఓపీ నమోదైంది.

రక్తపరీక్షల కోసం అవస్థలు

వెలుగోడు: వెలుగోడు సీహెచ్‌సీలో గర్భిణులు వివిధ పరీక్షల నిమిత్తం ఒక్కొక్కరికి 15- 20 నిమిషాలు పట్టడంతో అవస్థలు పడ్డారు. సాధారణ ఓపీ కూడా 100 నమోదవడంతో సరిపడా కుర్చీలు లేక గర్భిణులు, బాలింతలు నిల్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ స్కానింగ్ పరికరం ఉన్నా ఆపరేటర్ లేడు. కాగా 65 మంది గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసినట్లు ఆసుపత్రి డీడీవో అమూల్య చెప్పడం గమనార్హం.

ఓంకారేశ్వరుడికి ఎమ్మెల్యే పూజలు

ఓంకార క్షేత్రంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: నల్లమల అభయారణ్యంలోని ఓంకార పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. పంచబుగ్గల కోనేరులో మరమ్మతులు చేపట్టడంతో కోనేరులో నీటిని పరిశీలించారు. అనంతరం గంగా ఉమా సమేత సిద్ధేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తర్వాత కాశిరెడ్డి నాయన అన్నసత్రంలో భక్తులకు భోజనాలు వడ్డించారు. రైతులు రెండో పంటకు సాగు నీటి గురించి ఆయన దృష్టికి తీసుకురాగా.. పరిష్కారం చూపుతామన్నారు. ఆయన వెంట కేసీ కెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రామలింగారెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి తదితరులు ఉన్నారు.

వెంగళరెడ్డిపేట(బండిఆత్మకూరు): మండలంలోని వెంగళరెడ్డి పేటకు చెందిన శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన ఇంటివద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్దిలేటి, మాధవ పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

ఈ చిత్రంలో కనబడుతున్న వీధి ఆత్మకూరులోని ఇస్లాంపేట. సిమెంటు రహదారి నిర్మాణ సమయంలో విద్యుత్తు స్తంభం రహదారి మధ్యలో ఉన్నా అలాగే వదిలేశారు. దీంతో ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విద్యుత్తు స్తంభం తొలగించి ఒక పక్కన ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

గుంత.. గమనించకుంటే ప్రమాదమంట

నంద్యాల నూనెపల్లె నుంచి అయ్యలూరు వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి సమయాల్లో వీటిని గమనించక వాహనదారులకు ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రాయితీ రుణాలతో జీవనోపాధి

రోటీ మేకర్ కేంద్రాన్ని ప్రారంభించిన డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీ రుణాల ద్వారా మహిళలు జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని అనుపూరులో నాగలక్ష్మి అనే మహిళ పీఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా ఏర్పాటు చేసిన రోటిమేకర్ మిషన్, యంత్రాలను ఆయన ప్రారంభించారు. పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఈజీపీ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. అవకాశాలను వినియోగించుకుని మరిన్ని స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్మోగిన ఓంకారనాదం

మహానంది: బుక్కాపురంలో కార్తిక వనభోజనంలో భక్తులు

మహానందిలో కేదారేశ్వరస్వామి నోముల వ్రతపూజల్లో...

ప్రత్యేక అలంకరణలో నాగలింగేశ్వర స్వామి

కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శైవక్షేత్రాలు ఓంకారనాదాలతో మార్మోగాయి. భక్తులు ఆలయాల్లోని కోనేర్లలో పుణ్యస్నానాలు ఆచరించారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.
– నంద్యాల గాంధీచౌక్, బండిఆత్మకూరు, నంద్యాల పాతపట్టణం, గడివేముల, మహానంది

శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న వైద్యులు

ఆకాశదీపాన్ని వెలిగిస్తున్న భక్తులు

మల్లన్న సేవలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్

స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

జి.వి.ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వారికి అర్చకులు వేద ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

పోలీసుశాఖకు మంచిపేరు తేవాలి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నిబద్ధతతో పనిచేసి పోలీసు శాఖకు మంచిపేరు తీసుకొని రావాలని ఎస్పీ సునీల్‌షొరాణ్ సూచించారు.

హోంగార్డుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

ఆళ్లగడ్డ యూనిట్‌లో ఖాజాపీర్, నంద్యాల యూనిట్‌లో జాఫర్ వలి హోంగార్డులుగా విధులు నిర్వర్తిస్తూ మృతి చెందారు. దీంతో సోమవారం వారి కుటుంబ సభ్యులకు హోంగార్డులుగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యాప్‌లో వివరాలు పొందుపరచండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేసి పీఆర్ వన్ యాప్‌లో వివరాలను ఎప్పటికప్పుడూ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పీజీఆర్‌ఎస్ హాల్‌లో పంచాయతీరాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సేవల అమలు స్థితిపై ఆమె సమీక్షించారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డీపీవో లలితాబాయి, డీఎల్‌డీవో శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామిత్వ పథకం ఫేజ్-2 లో పెండింగ్‌లో ఉన్న గ్రామాలను త్వరగా పూర్తి చేయాలన్నారు.

సగర కార్పొరేషన్ సంచాలకునిగా సురేశ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర సగర సంక్షేమం, అభివృద్ధి సంఘం కార్పొరేషన్ సంచాలకునిగా నంద్యాలకు చెందిన సురేశ్‌ను నియమించారు. తెదేపా పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా, సాధికారిత కమిటీ కన్వీనర్‌గా పనిచేస్తున్న ఆయన కుటుంబం తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీలోనే ఉంది. తన నియామకానికి సహకరించిన మంత్రి ఫరూక్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌కు సురేశ్ ధన్యవాదాలు తెలిపారు.

యూరాలజీ సదస్సు విజయవంతం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ వైద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభ విజయవంతమైందని నిర్వాహక కమిటీ కార్యదర్శి డా. భార్గవ్ వర్ధన్‌రెడ్డి, సభ్యులు జైబాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, డా.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో 25 మంది జాతీయస్థాయిలో పేరు గాంచిన యూరాలజీ వైద్యనిపుణులు పాల్గొని.. జననేంద్రియ, మూత్రపిండాలు, మూత్రాశయం, ప్రొస్టేట్ వ్యాధుల చికిత్సలో వచ్చిన అధునాతన మార్పులు, వినియోగంలోకి వచ్చిన అత్యంత ఆధునిక పరికరాలపై మల్టీమీడియా ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చెప్పారు. యూరాలజీ పీజీ విద్యార్థులు క్లిష్టమైన వ్యాధులకు చికిత్స విధానాలపై తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. 300 మంది వైద్యులు ఈ సదస్సులో పాల్గొనడం విశేషమన్నారు.

ప్రాంగణ ఎంపికలు ప్రారంభం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయలసీమ పరిధిలోని విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో భారీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఇన్ఫోసిస్ సంస్థ ప్రతినిధి హర్షదీప్‌పత్ర

స్థాయి ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల డీన్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికలను ప్రారంభించారు. రాయలసీమ పరిధిలోని ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి దాదాపు 5 వేల మంది నాలుగో ఏడాది చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు వచ్చిన విద్యార్థులకు సంస్థ ప్రతినిధి హర్షదీప్ పత్ర, ఏపీ టెక్నాలజీ అకాడమీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సత్యరత్నం, ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్ పలు విషయాలను వివరించారు.

డేటా ఆధారిత పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డేటా ఆధారిత పాలనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో ఉంచేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. స్థానిక పీజీఆర్‌ఎస్ హాల్‌లో సోమవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యాలయ పనితీరును పరిశీలించేందుకు ట్రాకింగ్ వ్యవస్థను జిల్లా స్థాయిలో అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 513 కీలక పనితీరు సూచికల్లో 449 అనుకూల, 64 ప్రతికూల సూచికలు ఉన్నాయని చెప్పారు. ప్రతి నెల 5వ తేదీలోగా మండల స్థాయిలో, 8వ తేదీలోగా జిల్లా స్థాయిలో డేటాను సంబంధిత శాఖలు నమోదు చేయాలన్నారు.

సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

స్వయం ఉపాధికి అవకాశాలు

నంద్యాల పట్టణం: డీజీ లక్ష్మీ పథకం ద్వారా పట్టణాల్లోని పేద మహిళలకు డిజిటల్ సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె డీజీ లక్ష్మీ పథకంపై పీజీఆర్‌ఎస్ హాల్‌లో సమీక్షించారు. కియోస్క్ కేంద్రాల ఏర్పాటుకు బ్యాంకుల ద్వారా రూ.2.50 లక్షల వరకు రుణం అందిస్తున్నట్లు తెలిపారు.

వృద్ధురాలిని కాపాడిన హమాలీలు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరు శివారులోని వారాది వంతెన వద్ద ప్రమాదవశాత్తు కేసీకాల్వలో కొట్టుకుపోతున్న ఓ వృద్ధురాలిని హమాలీలు గుర్తించి కాపాడారు. వెలుగోడు మండలం బోయరేవులకు చెందిన చాబోలు ఓబులమ్మ వారాది వంతెన వద్ద ఉన్న ఓ గుడిలో కార్తిక మాసం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి వచ్చారు. భోజనం చేసి చేతులు శుభ్రం చేసుకునేందుకు కెనాల్ మెట్ల వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాల్వలో పడి కొట్టుకుపోయారు. ఆమె కేకలు వేయడంతో రామాపురం శివారులో ఉన్న హమాలి నాగేంద్ర గుర్తించి తోటి హమాలీల సాయంతో నీటిలో కొట్టుకుపోతున్న ఓబులమ్మను రక్షించి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ అక్బర్‌కు సమాచారమిచ్చారు. వారు వృద్ధురాలి కుమారుడు చాబోలు రమేష్‌కు సమాచారం అందించి ఆయనకు అప్పగించారు.

బౌలింగ్‌తో అదరగొడుతున్నారు

☛ క్రికెట్‌లో రాణిస్తున్న యువ క్రీడాకారులు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: మన దేశంలో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇటీవల మహిళా ప్రపంచ్ కప్ సాధించడం యావత్ భారతావనిలో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ క్రీడలో చిన్న వయసు నుంచే తమ ప్రతిభను చాటుతున్న బాలుర సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. నంద్యాల పట్టణానికి చెందిన యువ క్రికెటర్లు బౌలింగ్‌లో అదరహో అనిపిస్తున్నారు.

తొలి ప్రయత్నంలోనే జిల్లా జట్టుకు..

పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన జ్యోత్స్నదేవి, చంద్రశేఖర దంపతుల కుమారుడు చేతన్‌సాయి. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. చిన్న వయసులోనే క్రికెట్ అంటే ఇష్టం ఉండటంతో అతని ప్రతిభను చూసి తల్లిదండ్రులు క్రికెట్‌లో శిక్షణ ఇప్పించారు. కుమారుడి శిక్షణ కోసం గ్రామం నుంచి పట్టణానికి వచ్చి అకాడమీలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు చేతన్ సాయి. గత నెలలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో 7 వికెట్లు తీసి తొలి ప్రయత్నంలోనే ఎంపికయ్యాడు. ప్రస్తుతం కడపలో జరుగుతున్న అంతర్ జిల్లాల పోటీల్లో ఆడుతున్నాడు. రెండు మ్యాచ్‌లలో ఆరు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. రాయలసీమ జట్టులో స్థానం కోసం తీవ్రంగా సాధన చేస్తున్నాడు.

తండ్రి శిక్షణలో..

నంద్యాల పొన్నాపురం కాలనీకి చెందిన సుమలత, రాజా దంపతుల కుమారుడు సాయి విఘ్నేష్. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాడు. పాఠశాల వయసు నుంచే బౌలింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. మొదట కోచ్ దగ్గర శిక్షణ తీసుకున్నాడు. ఆ తర్వాత తండ్రే కుమారుడి కోసం ప్రత్యేకంగా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేశాడు. ఆయనే దగ్గరుండి శిక్షణ ఇస్తున్నారు. లెగ్ స్పిన్‌తో వికెట్లు పడగొట్టడంలో ప్రత్యేకతను చాటుకుంటున్నాడు.

సాధించిన విజయాలివీ..

- 2019లో ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన అండర్-12 అంతర్ జిల్లా పోటీల్లో కర్నూలు జట్టు తరపున ఆడిన నాలుగు మ్యాచ్‌లలో 10 వికెట్లు పడగొట్టి రాయలసీమ జట్టులో స్థానం సాధించాడు.
- 2024లో కడపలో జరిగిన అండర్-16 అంతర్ జిల్లా పోటీల్లో నాలుగు మ్యాచ్‌లో 13 వికెట్లు పడగొట్టి రాయలసీమ జట్టుకు ఎంపికయ్యాడు.
- ఈ ఏడాది జూన్‌లో కడపలో నిర్వహించిన అంతర్ జిల్లాల అండర్-16 పోటీల్లో మూడు మ్యాచ్‌లలో 17 వికెట్లు తీసి అత్యుత్తమ బౌలర్‌గా ప్రతిభ చాటాడు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నంద్యాలలో ప్రభుత్వ బాలికల జూనియర్, ఉర్దూ కళాశాల విద్యార్థులకు ఆల్ మైనార్టీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆల్‌మేవా) ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఆయనతో పాటు ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

బాలుడిపై హత్యాయత్నం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని ఓ కాలనీలో సోమవారం ఘర్షణ చోటు చేసుకుంది. ఒక బాలుడిపై కత్తితో హత్యాయత్నం చేయడం కలకలం రేపింది. బాధితుడిని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు. ఘటనపై రెండో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘర్షణకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సంక్షిప్త సమాచారం

నంద్యాల పట్టణం: నంద్యాల ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పద్మ, మల్లేశ్వరిల ఆర్థిక సహకారంతో స్థానిక అయ్యప్పస్వామి గుడి, సంజీవనగర్ రామాలయాల వద్ద ఉన్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

మహానంది: చెంచులకు ఉపాధిని చూపాలంటూ మండల జనసేన నాయకులు కాకర్ల శివయ్య, రామచంద్రుడులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈశ్వరనగర్ కాలనీకి చెందిన చెంచులతో కలిసి పీజీఆర్‌ఎస్‌లో కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రాలను అందజేశారు. తక్షణం స్పందించిన కలెక్టర్ నంద్యాల జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసులుకు ఈమేరకు ఆదేశాలిచ్చారు.

ఆత్మకూరు పట్టణం: ఆత్మకూరు మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ డిమాండు చేశారు. సోమవారం ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు.

నంద్యాల పట్టణం: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జీవిత నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ క్లైమెట్ యాక్షన్ ఆధ్వర్యంలో జర్మనీలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న తెలుగు వాసి డా.డి.సాయిరాం విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కల్పించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం దివ్యాంగుల బ్యాగ్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా దివ్యాంగ సంఘం ఐకాస అధ్యక్షుడు దేవరాజు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య డిమాండు చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం దివ్యాంగులు ధర్నా చేపట్టారు. అనంతరం డీఆర్వో రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో నంద్యాల జిల్లాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ సునీల్ షొరాణ్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల నుంచి బనగానపల్లి వెళ్తున్న బస్సులో డోర్ వద్ద నిలబడవద్దని యువకులకు కండక్టర్ చెప్పడంతో వాగ్వావాదం చోటు చేసుకుంది. దీంతో ఆర్టీసీ బస్సును పోలీసుస్టేషన్ వద్దకు తీసుకువచ్చి కండక్టర్ పోలీసులకు పిర్యాదు చేశారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

12న మండల సర్వసభ్య సమావేశం

డోన్, న్యూస్‌టుడే: డోన్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 12న తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి నివేదికలు తెలియజేయాలన్నారు.

సంకలాపురంలో గ్రామ సభ

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంకలాపురం గ్రామ పంచాయతీలో సభ సర్పంచి వెంకటేశ్వర్లమ్మ అధ్యక్షతన ఎంపీడీవో షబ్బీర్‌హమ్మాన్, ఈవోఆర్డీ మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఇంటి కొలతల వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామన్నారు.

ఎస్‌ఏ-1 పరీక్షలు ప్రారంభం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు తెలుగు పరీక్ష రాశారు. ఈ పరీక్షలు ఈ నెల 19వ తేదీన ముగియనున్నాయి. ఒకటి నుంచి ఐదో తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు మంగళవారం నుంచి పరీక్షలు ప్రారంభమై ఈ నెల 14న ముగుస్తాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: రేపల్లె గ్రామ శివారు రహదారి పక్కన చెత్తాచెదారం వేస్తున్నారు. దీంతో అపరిశుభ్రత నెలకొంది. - రవి, రేపల్లె.

✔: ప్రజలకు అవగాహన కల్పించి చెత్తాచెదారం రోడ్ల పక్కన వేయకుండా సూచిస్తాం. - మల్లికార్జున, ఈవోఆర్డీ.

?: రేపల్లె గ్రామంలో కాల్వలు శుభ్రం చేయక పోవడంతో మురుగు రోడ్లపైన పారుతోంది. - నాగరాజు, రేపల్లె.

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - రవి, పంచాయతీ కార్యదర్శి, పెండేకల్లు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని కానాల చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి సమీపంలో మురుగు రహదారిపైనే పారుతూ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - చెన్నయ్య, స్థానికుడు.

✔: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

?: పట్టణంలోని జమ్మలమడుగు మలుపు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రహదారిపై పశువులు వాహనాలకు అడ్డంగా తిరుగుతూ రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. - ప్రసాద్, స్థానికుడు.

✔: పశువుల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

శిరివెళ్ల: ?: మండలంలోని గోవిందపల్లె బీసీ కాలనీలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాలి. - రత్నకుమార్.

✔: కాలువలను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - డిప్యూటీ ఎంపీడీవో, శిరివెళ్ల.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే:

?: మాయలూరు బస్టాపు వద్ద రోడ్డు కంకర లేచి గోతులు పడటంతో వర్షం నీరు చేరింది. - నాగరాజు, మాయలూరు.

✔: గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - రెడ్డిగోవిందు, డీఈ, కోవెలకుంట్ల.

భోజన పథకం నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని, నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పెండేకల్లు, ముద్దవరం, కొలుములపల్లె గ్రామాల్లోని సచివాలయాలను తనిఖీ చేశారు. సిబ్బంది సమయ పాలన పాటించక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కొలుములపల్లె గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంజి, సర్పంచి నాగరాజు, శ్రీనివాసులుయాదవ్, తిరుమలేష్ చౌదరి, భీమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధే లక్ష్యం

డోన్, న్యూస్‌టుడే: పాడి రైతుల అభివృద్ధికి పశుసంవర్ధకశాఖ అనేక కార్యక్రమాలను చేపడుతోందని పశుసంవర్ధకశాఖ అధికారుల సంఘం కార్యదర్శి డా.నాగరాజు అన్నారు. సోమవారం పశుసంవర్ధకశాఖ అధికారుల సంఘం నాయకులు వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడును కర్నూలులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాడి రంగానికి ఎన్నో పథకాలతో పాటు, రాయితీలు అందిస్తోందన్నారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి డా. గిడ్డయ్య, సభ్యులు డా.మల్లన్న, డా.ధనుంజయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సంఘం నాయకులు

ఒక్క యంత్రమే దిక్కు

స్కానింగ్ పరీక్షల సందర్భంగా 86 మంది గర్భిణులు సోమవారం ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి చేరుకున్నారు. అసౌకర్యాలతో సతమతమయ్యారు. ఇంత మంది గర్భిణులు వచ్చినా ఆసుపత్రిలో ఒక్కటే స్కానింగ్ యంత్రం, ఒక్కరే డీజీవో ఉన్నారు. ఒక్క స్కానింగ్ యంత్రంపై పరీక్షలు చేస్తున్నందున గర్భిణులు గంటలకొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. మరోవైపు వైద్యులు నిర్ణీత సమయానికి ఓపీల్లో సేవలు అందించడం లేదు.

సూపరింటెండెంట్‌తోపాటు మరో వైద్యురాలు 10 గంటలకు ఓపీ సేవలు ప్రారంభించగా మిగతా ఓపీల్లో 11 గంటల సమయంలో కూడా వైద్యులు కన్పించలేదు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

అపరిశుభ్రంగా మూత్రశాలలు

బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. సోమవారం సీహెచ్‌సీకి 25 మంది గర్భిణులు వివిధ పరీక్షల కోసం వచ్చారు. ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే మహిళలు అత్యవసర సమయంలో వెళ్లేందుకు కనీస మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండటంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

నీరసించినా.. నిరీక్షించాల్సిందే!

స్కానింగ్ కోసం గర్భిణుల అవస్థలు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు పరీక్షలు చేస్తామని, ఇక్కడే ప్రసవాలు జరగాలని, దానికి అనుగుణంగా మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. వైద్యులు లేకపోవడం, యంత్రాలు పనిచేయకపోవడం తదితర కారణాలతో గర్భిణులకు సేవలు అందడం లేదు. వైద్య పరీక్షలకు వెళ్తున్న గర్భిణులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. దీనిపై సోమవారం నిర్వహించిన పరిశీలన కథనం.

పరిశీలన

ప్రమాదకరంగా ప్రయాణం

డోన్ ప్రాంతీయ వైద్యశాలకు వివిధ ప్రాంతాల నుంచి 87 మంది గర్భిణులు స్కానింగ్ తదితర పరీక్షల నిమిత్తం వచ్చారు. ఆసుపత్రిలో ముగ్గురు ప్రసూతి వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కూర్చొనేందుకు సరిపడా కుర్చీలు లేకపోవడంతో కొందరు నిలబడి, మరికొందరు కింద కూర్చొవాల్సిన పరిస్థితి దాపురించింది. ఆశా వర్కర్లు తీసుకుని వచ్చిన గర్భిణులకు త్వరగా పరీక్షలు చేసి పంపుతున్నారని ఐశ్వర్య అనే గర్భిణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి పట్టణానికి దూరంగా ఉండటం వల్ల ఆటోల్లో రావల్సి వస్తోంది. ఆటోకు రాను పోను రూ.200 ఖర్చు అవుతోంది. గర్భిణులు ఆటోలో రావాలంటే ఆసుపత్రి ముందు ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

ప్రసూతి వైద్యులు కరవు

అవుకు సీహెచ్‌సీలో మంగళవారం ప్రసూతి వైద్యులు లేకుండానే 105 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కోవెలకుంట్ల సీహెచ్‌సీ అనెస్తీషియా వైద్యురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 67 మందికి స్కానింగ్ నిర్వహించారు. ఈమె 11 గంటలకు వైద్యశాల చేరుకున్నారు. అప్పటికే చూస్తున్న మహిళలు కొంత అసౌకర్యానికి గురయ్యారు. పది మందిని హైరిస్క్‌గా గుర్తించారు. కూర్చొనేందుకు కుర్చీలు లేకుండాపోయాయి. వైద్యశాల పర్యవేక్షకుడు డా.అభినయ్ బయటి నుంచి కుర్చీలను తెప్పించారు. కోవెలకుంట్లలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో 50 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, అవుకు, కోవెలకుంట్ల

శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దు

సమావేశంలో మాట్లాడుతున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: రాయల్టీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్‌బాబు అధ్యక్షతన నాపరాయి, ట్రాక్టర్, పాలిష్ ఫ్యాక్టరీ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమానులు కొంత మంది కమిటీగా ఏర్పడి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అంతవరకు శాంతిభద్రతలకు ఆటంకం కలిగించవద్దని తెలిపారు. నాపరాయి, ట్రాక్టర్ యజమానులు తమ సమస్యలను విన్నవించారు. వందశాతం నాపరాయి పరిశ్రమకు 20 శాతం మాత్రమే లీజులు ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు చెక్‌పోస్టుల కారణంగా నాపరాతి రవాణా నిలిచిపోయి కార్మికులతో పాటు పరిశ్రమలు నడపలేని పరిస్థితి నెలకొంటుందని యజమానులు వివరించారు.

పెచ్చులూడుతోంది.. పట్టించుకోండి

డోన్ పట్టణం పాతపేటలోని ఎంపీపీ పాఠశాల వర్షాలకు కారుతూ పైకప్పు పెచ్చులూడుతోంది. ఇక్కడ 298 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. పాఠశాల సన్‌షెడ్ దెబ్బతిని పెచ్చులూడుతూ కడ్డీలు తుప్పుపట్టిపోయాయి. ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

వృథాగా సంపద సృష్టి కేంద్రం

డోన్ మండలంలోని యు.కొత్తపల్లె గ్రామ శివారులోని నిర్మించిన సంపద సృష్టి కేంద్రం నిరుపయోగంగా మారింది. గ్రామంలోని చెత్తాచెదారాన్ని కేంద్రం సమీపంలోనే కుప్పలుగా వేశారు. కొందరు చెత్తకు నిప్పుపెట్టడంతో కాలిపోతూ పొగలు వ్యాపిస్తున్నాయి. దుర్గంధంతో సమీప ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సంపద సృష్టి కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

బస్సు ఆగింది.. ప్రమాదం దాగుంది

కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిపై నిమిషానికి పదుల సంఖ్యలో వాహనాలు వేగానికి మించి వెళ్తుంటాయి. ఏ చిన్నపాటి వాహనం నెమ్మదించినా ప్రమాదానికి గురికాకతప్పదు. ఆళ్లగడ్డ శివారులో జాతీయ రహదారిపై ఓ ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు మూడు రోజుల కిందట మరమ్మతుకు గురైంది. రాత్రి సమయాల్లో అక్కడే నిలిచి ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని వాహనదారులు పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, శిరివెళ్ల

అధిక వర్షం.. రైతుకు కష్టం

అధిక వర్షాలతో రబీలో సాగు చేసిన జొన్న పంట సాగు చేసిన రైతులు నష్టపోతున్నారు. పొలంలో నీరు నిలిచి ఎదుగుదల తగ్గింది. దీంతో ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం లేకపోవటంతో ఉన్న పంటను తొలగిస్తున్నారు. దొర్నిపాడు, ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొంది. ఎకరాకు పెట్టుబడి రూ.8 వేల వరకు నష్టం వచ్చిందని రైతులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, దొర్నిపాడు

ఘనంగా మీర్ ఫజుల్ అలీఖాన్ జయంతి

అలీఖాన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సంస్థానం చివరి నవాబు మీర్ ఫజుల్ అలీఖాన్ సేవలు చిరస్మరణీయమని కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు చాంద్‌బాషా పేర్కొన్నారు. సోమవారం ఫజుల్ అలీఖాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెట్రోలు బంకు కూడలిలోని నవాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నవాబు పాలనలో బనగానపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికి మర్చిపోలేరని అన్నారు. కార్యక్రమంలో హైదర్, మహమ్మద్ ఉశేన్, ఖాజాహుసేన్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

అటవీ అమర వీరులకు నివాళులు

రుద్రవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా రుద్రవరం అటవీ కార్యాలయంలో సిబ్బంది అటవీ అధికారులు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ అటవీ అమర వీరులకు నివాళులు అర్పించారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌వోలు శ్రీనివాసులురెడ్డి, మక్తర్‌బాషా, మాబుఖాన్, రామకృష్ణ, ఎఫ్‌బీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పరు పట్టివేత

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలి పట్టణంలో స్టేట్ బ్యాంకు సమీపంలో ఒక టిప్పర్‌ను పట్టుకున్నట్లు పట్టణ పోలీసులు సోమవారం తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తాడిపత్రి నుంచి ప్యాపిలికి ఇసుకను తీసుకువచ్చినట్లు సమాచారం రావడంతో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి అనుమతి పత్రాలు ఉన్నాయో లేవో పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫిర్యాదుల వేదిక.. అధికారులు లేక

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీవో, విద్య, పీఆర్, గృహనిర్మాణ శాఖల అధికారులు హాజరు కాగా. . వ్యవసాయ, ఉపాధి, వైద్యం, వెలుగు, విద్యుత్తు శాఖల పరిధిలో సిబ్బంది హాజరవడం గమనార్హం. ఉదయం 11 గంటలైనా ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, పశువైద్యం తదితర శాఖల అధికారులు రాలేదు. అధికారుల తీరును ఆలోచిస్తే వారంలో ఒక్క రోజు నిర్వహించే కార్యక్రమంపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోంది

రుద్రవరం: నల్లమలలోని ఉల్లెడ క్షేత్రానికి వెళ్తున్న భక్తులు

డోన్: సాంబశివాలయంలో అన్నాభిషేకం

చాగలమర్రి: రామలింగేశ్వరాలయంలో ఆకాశదీపం వెలిగిస్తూ..

కార్తికం.. శివనామస్మరణం

ఆళ్లగడ్డ: శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పట్టణాలు, పల్లెల్లోని శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఆలయ ఆవరణలో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్తిక వనభోజన మహోత్సవంలో ఆలయ నిర్వాహకులు అన్నదానం చేయగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భోజనాలు చేశారు. డోన్ పట్టణంలోని సాంబశివాలయంతో పాటు, పాతబుగ్గ శివాలయాల్లో శివుడికి అన్నాభిషేకాలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి మీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

ఆళ్లగడ్డ గ్రామీణం: అహోబిలంలో వనభోజనం

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని కేజీబీవీ విద్యార్థులు జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీల్లో ద్వితీయస్థానం సాధించినట్లు విద్యాలయం ప్రిన్సిపల్ సునీత సోమవారం తెలిపారు. ఈ నెల 7న సాఫ్ట్‌వేర్ విభాగంలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం: ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయినులు

ప్యాపిలి, న్యూస్‌టుడే: నంద్యాలలో ఈ నెల 7వ తేదీన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఎస్.మస్తాన్, ఎస్.మాబీ అనే విద్యార్థులు ప్రతిభను కనబరిచారని జలదుర్గం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెప్సీబా పేర్కొన్నారు. వారి ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను సోమవారం జలదుర్గం ఉన్నత పాఠశాలలో అభినందించారు.

ప్యాపిలి: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అవుకు, న్యూస్‌టుడే: ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ విభాగంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన నైపుణ్య పోటీల్లో అవుకు ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ హెమీమా తెలిపారు. వీరు ఈనెల 21న రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు హాజరు కానున్నారని వెల్లడించారు.

వృక్ష సంపదను సంరక్షించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వృక్ష సంపదను సంరక్షించాలని ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కల పెంపక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, వన భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వృక్ష జాతులను ఆరాధించడం మన సంస్కృతిలో భాగమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అన్నపూర్ణ, లక్ష్మీదేవి, కృష్ణదాసు, భాస్కర్‌నాయక్, రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉర్దూ భాషకు గుర్తింపు ఇవ్వాలి

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉర్దూ భాషకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఎస్‌డీపీఐ నాయకులు అన్నారు. సోమవారం ఎస్‌డీపీఐ నాయకులు ఆళ్లగడ్డ తహసీల్దారు జ్యోతి రత్నకుమారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ లోగోలు, బోర్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, శిలాఫలకాల్లో ఉర్దూకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మైనార్టీ దినోత్సవం పురస్కరించుకుని తాము అధికారులను కలిసి ఉర్దూ తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు ముఖ్తార్, ఫకృద్దీన్, యూసుఫ్ పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

ఎంఈవో అనురాధను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్య సాధన మేరకు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏపీయూఎస్) జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని ప్రధాన ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంఈవోలు అనురాధ, నయామతుల్లాలకు సన్మానం చేశారు. మండలానికి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం మండల కన్వీనర్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని యు.కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో ఆర్టీసీ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం డోన్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు డోన్ నుంచి ఆర్ఎస్ పెండేకల్ గ్రామానికి వెళ్తోంది. ఈ క్రమంలో యు.కొత్తపల్లి ఉపరితల వంతెన పక్కన ఉన్న సర్వీసు రోడ్డులో బస్సు అదుపుతప్పి విభాగినిపై ఎక్కింది. డ్రైవర్ అప్రమత్తమై బస్సును వెంటనే ఆపేసి ప్రయాణికులను దింపేశాడు. ఎవ్వరికీ ఏమీ కాలేదు. త్రుటిలో ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

విభాగినిపై ఎక్కిన బస్సు

ఆగని రైళ్లు.. ఆవేదనలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నాపరాయి, రంగురాళ్ల పరిశ్రమలున్న ప్రాంతంగా బేతంచెర్ల గుర్తింపు పొందింది. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెంగళూరు, విజయవాడ, పుట్టపర్తి, హుబ్బళ్లి, మచిలీపట్నం, యశ్వంత్‌పూర్, భువనేశ్వర్, విశాఖపట్నం, కోల్‌కతా తదితర ప్రాంతాలకు వ్యాపారులు, విద్యార్థులు, కార్మికులు వెళ్తుంటారు.

కొవిడ్ కారణంగా రద్దు

కొవిడ్ కంటే ముందు పైరైళ్లన్నీ బేతంచెర్ల స్టేషన్‌లో నిలిపేవారు. కొవిడ్ రావడంతో వాటిని రద్దు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆపలేకపోవడంతో ఝార్ఖండ్, బిహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు నంద్యాల లేదా డోన్ రైల్వే స్టేషన్లకు వెళ్లి ఎక్కాల్సి వస్తోంది. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపే విధంగా రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, హావ్‌డా ఎక్స్‌ప్రెస్, అమరావతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను బేతంచెర్లలో ఆపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కర్నూలు నుంచి కాకినాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్, కాకినాడ నుంచి కర్నూలు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను నిలపడం లేదు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి స్థానిక స్టేషన్‌లో రైళ్లు నిలిచేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బేతంచెర్ల స్టేషన్‌లో నిలిచిన ఎక్స్‌ప్రెస్ రైలు

ఉన్నతాధికారులకు విన్నవించినా..

బేతంచెర్ల రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే ఈమధ్య కొండవీడు, గుంటూరు-ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు మాత్రమే నిలుస్తున్నాయి. యశ్వంత్‌పూర్, హావ్‌డా, భువనేశ్వర్, బెంగళూరు, విశాఖపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు మాత్రం స్టేషన్‌లో ఆగడం లేదు. పలుమార్లు రైల్వే ఉన్నతాధికారులకు స్థానికులు విన్నవించినా పట్టించుకోలేదు. ఈ విషయంపై గత ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

చర్యలు తీసుకోవాలని వినతి

బేతంచెర్ల పారిశ్రామిక వాడ కావడంతో వ్యాపారాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు చెందిన వారు వస్తూ పోతూ ఉంటారు. వీరితో పాటు గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంలో చదివే విద్యార్థులు సైతం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించాల్సి వస్తుంది. ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపకపోవడంతో వివిధ పట్టణాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్తున్న నిరుద్యోగులు, చిరు వ్యాపారులకు అవస్థలు తప్పడం లేదు. దీనికితోడు గంటకో గూడ్సు రైలు చొప్పున నిత్యం బేతంచెర్ల మీదుగా సుమారు 10 నుంచి 20 వరకు రైళ్లు ప్రయాణిస్తున్నాయి. ఇవి వెళ్తున్న ప్రతిసారీ గేటు పడటంతో పట్టణ వాసులు రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు.

(c) eenadu

తీరంలో కోలాహలం

బాపట్ల, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా బాపట్ల, సూర్యలంక, చీరాల, వేటపాలెం సముద్ర తీరాలకు భక్తులు తరలివచ్చారు. తీరంలో స్నానాలు ఆచరించారు. భక్తులు, పర్యాటకులతో తీరాల్లో సందడి నెలకొంది. జిల్లాలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కోటప్పకొండపై భక్తజన సందడి

అలంకరణలో త్రికోటేశ్వరస్వామి, దర్శనానికి వస్తున్న భక్తులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా కోటప్పకొండపై శ్రీత్రికోటేశ్వరస్వామి ఆలయం సందడిగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడి కొనసాగింది. వేకువజామున త్రికోటేశ్వరుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అలంకరణలు చేశారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. మహిళలు నందీశ్వరుని విగ్రహం, రావిచెట్టు, నాగేంద్రస్వామి పుట్ట వద్ద దీపారాధన, పూజలు చేశారు. అభిషేక మండపంలో స్వామికి 251 మంది అభిషేకాలు చేయించారు. శీఘ్ర దర్శనం ద్వారా 495 మంది, ప్రత్యేక క్యూ ద్వారా 1296 మంది స్వామిని దర్శించుకున్నారు. టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.3,54,100 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో చంద్రశేఖరరావు తెలిపారు.

ఖాతార్నాక్‌గా పట్టేసి.. కొట్టేసి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, సత్తెనపల్లి

బ్యాంకుల నుంచి నోటీసులు రావడంతో లబోదిబో

● పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన చేతివృత్తి పనిచేసే యువకుడికి బ్యాంకు ఖాతా ఇస్తే చాలు ఆర్థిక లావాదేవీలు జరుపుకొని పర్సంటేజీ ఇస్తామని ఎర వేశారు. ఆ యువకుడు వారు చెప్పినట్లుగా బ్యాంకు ఖాతా తెరిచి వారితో బెంగళూరు వెళ్లాడు. అతడిని ఓ గదిలో పెట్టారు. అక్కడే కంప్యూటర్లు ఉన్నాయి. బ్యాంకు ఖాతాకు తొలుత రూ.800 నగదు జమ అయింది. తర్వాత రూ.1,200, ఆ తర్వాత రూ.2 లక్షలు అలా కొన్ని నిమిషాల్లో 12 సార్లుగా రూ.2 కోట్ల నగదు బ్యాంకు ఖాతాకు జమైంది. ఎంత వేగంగా ఆ యువకుడి ఖాతాకు డబ్బులు వచ్చి పడ్డాయో అంతేవేగంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా వేర్వేరు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఈ ప్రక్రియ పూర్తయి బ్యాంకు ఖాతా ఖాళీ అయిన తరువాత కోటికి రూ. లక్ష చొప్పున రెండు కోట్ల బదిలీకి రూ.2 లక్షలు చేతిలో పెట్టారు. ఆ నగదులో దళారి రూ.50 వేలు పర్సంటేజీగా తీసుకున్నాడు. రానుపోను విమాన ఛార్జీలు, వసతి, భోజన ఖర్చులు వారే భరించారు. ఉచితంగా రూ.1.50 లక్షలు చేతికందాయన్న ఆనందం ఆ యువకుడికి ఎంతో కాలం నిలువలేదు. కొన్ని రోజులకే బ్యాంకు నుంచి నోటీసులు వచ్చాయి. ఆదాయ పన్ను చెల్లించి ఆ వివరాల్ని బ్యాంకుకు అందించాలని ఒకటికి మూడు నోటీసులు అందాయి. మీరు వెంటనే స్పందించకుంటే టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగుతుందని హెచ్చరికలు రావడంతో ఆ యువకుడు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నాడు.

ఇలా హవాలాకు చిక్కుకుని రాష్ట్రంలో చాలామంది విలవిల్లాడుతున్నారు. బ్రోకర్లను అడ్డుపెట్టుకుని ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి అవగాహనలేని కొందరిని ఎంపిక చేసుకుని వారికి విషయం అర్థమయ్యేలోపే బెట్టింగ్‌రాయుళ్లు తమ లావాదేవీలు చక్కదిద్దుకుంటున్నారు. ఏం చేయకుండానే ఉచితంగా డబ్బులు చేతికందుతాయని ఆశగా వెళ్లి తీరా తమ బ్యాంకు నుంచి జరిగిన రూ.కోట్ల లావాదేవీల లెక్కలకు బ్యాంకులు, ఆదాయ పన్ను, జీఎస్టీశాఖలకు వివరణ ఇచ్చుకోలేక అమాయకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హవాలా మూలాలపై నిఘా విభాగాలు దృష్టి సారించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

అంతా పకడ్బందీగా..

దిల్లీలో కొంతకాలం ప్రైవేట్ ఉద్యోగం చేసి వచ్చిన యువకుడు సత్తెనపల్లికి చెందిన మధ్యతరగతి, పేద కుటుంబాల్లోని వారిని లక్ష్యం చేసుకుని హవాలాకు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

● రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు లావాదేవీలు జరిగితే 15 శాతం ఆదాయ పన్ను చెల్లించాల్సి రావడంతో ఆ నగదుకు తమ చేతికి ఉచితంగా అందిన నగదుకు అసలు సంబంధం లేదని తెలిసి మోసపోయామని బాధపడుతున్నారు. తాము మోసపోయిన సంగతి ఎవరికైనా తెలిస్తే తమకే ఇబ్బందులొస్తాయని బాధితులు హవాలా వ్యవహారాల్ని గుట్టుగా ఉంచుతున్నారు.

ప్రకృతి యువసాయం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

రసాయన ఎరువులు లేకుండా సాగు

క్షేత్రస్థాయిలో ఎరువుల తయారీపై శిక్షణ

[illegible]

జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న	
యువకులు:	5 వేల మంది
మహిళలు:	15 వేల మంది

మూడేళ్ల నుంచి పండిస్తున్నా..

[illegible] - నాగలక్ష్మి, భృగుబండ

డిగ్రీ చదివి..

[illegible] - పి.సుజాత నార్నెపాడు

అమరేశ్వరాలయంలో వ్యర్థాలు

పవిత్ర క్షేత్రంలో.. ఇదేం తీరు

[illegible] వ్యర్థాలు సైతం ఇంతవరకు తొలగించలేదంటే ఆలయ అధికారుల పనితీరు ఏపాటిదో అర్థమవుతోంది. ఆలయ పరిసరాల శుభ్రత, చెత్తను తొలగించే బాధ్యతను ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. వారి నిర్వహణ సక్రమంగా లేదని పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. - న్యూస్‌టుడే, అమరావతి

జిల్లాలో 11 పత్తి కొనుగోలు కేంద్రాలు

పిడుగురాళ్లలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

[illegible]

ఆరోగ్యకర ఉత్పత్తులతో మేలు

నరసరావుపేట వ్యవసాయం: ప్రకృతి వ్యవసాయంలో తొమ్మిది సార్వత్రిక సూత్రాలు అవలంబిస్తే రైతులు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పొందడంతో పాటు సాగులో ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకోవచ్చునని జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కింద ఎంపికైన పిడుగురాళ్ల, మాచర్ల, వినుకొండ, డివిజన్ల పరిధిలో గ్రామా[illegible] ఐసీఆర్పీ తమ సొంత పొలాన్ని ఏ గ్రేడ్ మోడల్‌గా అభివృద్ధి చేసి సమీప రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకు రావాలన్నారు. జూమ్ ద్వారా ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్ జీవరాశి పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్యా, సౌజన్య, నందకుమార్, మేరీ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. 35 సంస్థల ప్రతినిధులు హాజరై ఎంపికలు నిర్వహిస్తారన్నారు. ఉదయం 9 నుంచి 4 గంటల వరకు ఎంపికలు కొనసాగుతాయన్నారు. 18-35 మధ్య వయసు గల యువతీయువకులను అనుమతిస్తారన్నారు. పదోతరగతి నుంచి పీజీ కోర్సుల వరకు చదువుకున్న వారు నేరుగా ధ్రువపత్రాలతో హాజరు కావచ్చని పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈ పార్కుల పనుల ప్రారంభం నేడు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల పనులను సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభిస్తారని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. 29.91 ఎకరాల్లో రూ.24కోట్ల పెట్టుబడులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం గుండ్లపల్లిలో 27 ఎకరాల్లో రూ.9 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం నడికుడిలో రూ.15 కోట్లతో 2.91 ఎకరాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతారని తెలిపారు.

మాట్లాడుతున్న డీఏవో జగ్గారావు

సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి: డీఏవో

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతులు మద్దతు ధరకు పత్తి విక్రయించుకోవాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించి, సీఎం యాప్‌లోనూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు సూచించారు. సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలపై డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో పట్టణంలోని మార్కెట్‌యార్డులో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. 8శాతం తేమ ఉంటే క్వింటా రూ.8,110 చొప్పున కొనుగోలు చేస్తారన్నారు. జిల్లాలో 11 సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతు ఏదో ఒక కేంద్రాన్ని యాప్ ద్వారా ఎంచుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, ఏడీఏలు శ్రీనివాసరావు, రవికుమార్, యార్డు కార్యదర్శి దుర్గ, ఏవోలు, వీఏఏలు పాల్గొన్నారు.

వీరుల ఆయుధం.. విజయ చిహ్నం

నృసింహ కుంతం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

పల్నాడు అంటేనే ఠక్కున గుర్తుకొచ్చేది 12వ శతాబ్దం నాటి యుద్ధం. బ్రహ్మనాయుడు, నాగమ్మల వీరోచిత పోరాటం. పల్నాటి వీరుల తెగువ.. నేటికీ ఆ యుద్ధం గురించి కథలుగా చెబుతుంటారు. రణక్షేత్రంలో వీరులు వాడిన ఆయుధాలు నేటికీ చూడొచ్చు. బ్రహ్మనాయుడి ఆయుధం నృసింహకుంతం మాచర్లలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో, బాలచంద్రుడి సూర్య బేతాళం, కన్నమదాసు భైరవఖడ్గం కారంపూడిలోని వీరుల ఆలయంలో నిత్యం పూజలందుకుంటున్నాయి.

కన్నమదాసు భైరవ ఖడ్గం

పల్నాటి సైన్యాధ్యక్షుడైన కన్నమదాసు నాలుగు అడుగుల ఎత్తు, అరడుగు వెడల్పు కలిగిన భైరవ ఖడ్గంతో శత్రువులపై పోరాటం చేశాడు. ఒంటి చేత్తో కత్తిని చేతబూని శత్రుమూకలపై విరుచుకుపడ్డాడు. హరిజనుడైన కన్నమదాసు పల్నాటి యుద్ధంలో పాల్గొనేందుకు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో యుద్ధ క్షేత్రానికి సమీపంలో మేడ నిర్మించుకొని, దానిపై కూర్చొని సైనికులకు సూచనలు చేసినట్లు చరిత్ర చెబుతోంది.



సూర్య బేతాళం

బ్రహ్మనాయుడి నృసింహకుంతం

మాచర్ల రాజధానిగా మలిదేవాదులు పాలన సాగించాడు. ఆయన రాజ్యంలో బ్రహ్మనాయుడు (బ్రహ్మన్న) మంత్రిగా కీర్తి గడించాడు. బ్రహ్మన్న తన ఆయుధం నృసింహ కుంతం చేబూని యుద్ధరంగంలోకి అడుగు పెడితే శత్రువు తలవంచాల్సిందే. పల్నాటి యుద్ధంలోనూ శత్రు సైన్యాన్ని తుదముట్టించాడు. నేటికీ నృసింహ కుంతాన్ని నరసింహస్వామి స్వరూపంగా పూజిస్తున్నారు. ఏడడుగుల ఎత్తు ఉండే ఈ ఆయుధం త్రిశూలం మాదిరి ఉంటుంది.

బాలచంద్రుడి సూర్య బేతాళం

బ్రహ్మనాయుడు, ఐతమ్మ కుమారుడు బాలచంద్రుడు. ఇతడికి ఎనిమిదేళ్ల ప్రాయంలోనే ఆరేళ్ల వయసున్న మాంచాలతో వివాహం జరిపించారు. పల్నాటి యుద్ధ విషయం కుమారుడికి తెలియనీయకుండా బ్రహ్మన్న పరివారం రణరంగంలోకి అడుగుపెట్టింది. బొంగరాలాట సమయంలో బాలచంద్రుడికి విషయం తెలిసి తల్లి ఐతమ్మ ఆశీస్సులు, భార్య మాంచాల వీరతిలకంతో పల్నాటి యుద్ధంలోకి ప్రవేశించాడు. తన ఆయుధమైన సూర్యబేతాళంతో శత్రు సేనలను తుదముట్టించాడు. అలరాజు మృతికి కారకుడైన నరసింగరాజును ఈ ఆయుధంతోనే హతమార్చాడు. చివరికి కదనరంగంలో వీరమరణం పొందాడు.

కేవీల ఏర్పాటు... కదలని అడుగు

ఈనాడు - అమరావతి

ఒక్కదానికే స్థలం కేటాయింపు

కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటు ముందుకు కదలడం లేదు. కేంద్రం.. అవసరమైన అనుమతులు, నిధులు ఇచ్చినా.. రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నా.. క్షేత్రస్థాయిలో వేగం కానరావడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెండేళ్లలో మూడు మంజూరైతే కేవలం ఒక్కదానికే స్థలం ఖరారైంది. ఉన్నతస్థాయి విద్యా ప్రమాణాలు, చక్కని బోధన అందించే కేంద్రీయ విద్యాలయాలు ఉమ్మడి రాష్ట్రంలో 35 వరకు ఉన్నాయి. ఇందులో ఉమ్మడి జిల్లాలో ఉన్నవి 5.

● 2024లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని తాళ్లపల్లి, నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్లలో, ఈ ఏడాది గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం శాఖమూరు వద్ద ఒక విద్యాలయం ఏర్పాటుకు కేంద్రం అనుమతులిచ్చింది. ● పల్నాడు జిల్లాలో రెండుచోట్ల 12 ఎకరాలకుపై స్థలాన్ని పరిశీలించిన అధికారులు మట్టి పరీక్షలు నిర్వహించగా నిర్మాణానికి అనువుగా లేవని ఫలితాలొచ్చాయి. నరసరావుపేట మండలం కేసానుపల్లి సమీపంలో స్థలం చూసినా.. అది చిలకలూరిపేట కేంద్రీయ విద్యాలయానికి దగ్గరగా ఉండడంతో వద్దనుకున్నారు. ● పల్నాడు కలెక్టర్‌గా కృతికా శుక్లా బాధ్యతలు తీసుకున్నాక తర్జనభర్జనల అనంతరం తాళ్లపల్లి విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక, శాశ్వత భవనాల తంతు కొలిక్కి వచ్చింది. మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల వెనుక వైపు శాశ్వత భవన నిర్మాణానికి 4.56 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. స్థానిక రైల్వేస్టేషన్‌కు 2 కిలోమీటర్ల దూరంలోనే దీన్ని నెలకొల్పనున్నారు. తాత్కాలిక తరగతుల నిర్వహణకు మాచర్లలోని పీడబ్ల్యూడీ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల భవనాల్లో 13 గదులను కేటాయించారు. ● మిగిలిన రెండింటికీ అవసరమైన స్థలాలు, తాత్కాలికంగా తరగతుల నిర్వహణకు అనువైన భవనాల గుర్తింపు యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది.

పులి సంచరిస్తోంది.. జాగ్రత్త

వెల్దుర్తి, న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలో పులుల సంచారం పెరిగిందని, పశువులను అటవీ ప్రాంతానికి తోలుకెళ్లకుండా, గ్రామ పొలాల్లో మేతకు తీసుకెళ్లాలని విజయపురిసౌత్ రేంజర్ సుజాత తెలిపారు. శిరిగిరిపాడు గ్రామంలోని అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వజ్రాలపాడు తండాలో ఆదివారం పులి గేదెపై దాడి చేసి చంపేసిందని, ఘటన స్థలంలో పులి పాదముద్రలు సేకరించామని చెప్పారు. పులి జాడ కనిపెట్టేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని బోటుకులపాయ తండా, వజ్రాలపాడు తండా, జెండాపెంట తండా, బంగారుపెంట తండా గంగలకుంట, గొట్టిపాళ్ల గ్రామాల పశువుల కాపారులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. పులి దాడిలో చనిపోయినా పశువులకు నష్టపరిహారం అందిస్తామని ఆమె తెలిపారు. పులి దాడి చేసిన ప్రదేశంలో ట్రాప్ కెమెరాలు అమర్చే సమయంలో పులి గాండ్రింపులు వినిపించాయని సిబ్బంది తెలిపారు. కెమెరాలు అమర్చి అక్కడ్నుంచి త్వరగా వచ్చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మహేష్‌బాబు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నల్లమడ వరద సమస్యకు పరిష్కారం చూపాలి

నినాదాలు చేస్తున్న నల్లమడ రైతు సంఘం నేతలు

బాపట్ల: నల్లమడ వాగు వరదకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునుగుతున్నాయని, ఈ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్ అన్నారు. కలెక్టరేట్ వద్ద నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేశారు. ఆయన మాట్లాడుతూ నల్లమడ వాగు ఆధునికీకరణకు సీఎం చంద్రబాబు నిధులు కేటాయించాలని, రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. వాగులకు పడిన గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని డిమాండ్ చేశారు. అప్పాపురం వద్ద యూటీలో పది ఖానాలు పూడిపోయాయని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్‌ను నల్లమడ రైతు సంఘం నేతలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

589 అడుగులకు చేరిన సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 7 గంటలకు 589.00 అడుగులకు చేరింది. ఇది 309.0510 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 51,680 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 34,226, కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 5654, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో పనుల తనిఖీ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట డివిజన్‌లోని అన్ని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఇటీవల జరిగిన పనులకు సంబంధించి నాణ్యతను ఏపీ సీపీడీసీఎల్ సీజీఎం దేవరకొండ సుబ్బారావు సోమవారం తనిఖీ చేశారు. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చిన చోట, లైన్లు లాగిన ప్రాంతాల్లో పనులు పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట డీఈఈ అశోక్‌కుమార్, మూడు మండలాలు, పట్టణ ఏఈలు పాషా, కోటేశ్వరరావు, సురేంద్ర, కరుణాకర్, లావణ్య ఉన్నారు.

అర్జీ తీసుకుంటున్నారు.. అవస్థలు తీరడం లేదు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

● చిలకలూరిపేట మండలం మద్దిరాలకు చెందిన పూర్ణచంద్రరావు ప్రజాదర్బార్‌లో అర్జీ ఇస్తూ.. 'సర్వే నెం.212లోని 21సెంట్ల భూమిపై హక్కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ తహసీల్దార్ తమకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. 1990లో ఉన్న పాత పత్రాలను అధికారులు చెల్లవు అంటున్నారని ఆర్డీవో కూడా చర్యలు తీసుకోవడం లేదని అందుకే మంగళగిరి వచ్చానని మీరే న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు.

● గురజాల మండలం గంగవరం గ్రామానికి చెందిన జానయ్య ప్రజాదర్బార్ గ్రీవెన్స్‌లో 'మా తాతకి చెందిన భూమిని ఇతరులు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెం.27135సీ పరిధిలో 2.24 ఎకరాల్లో 1.30 సెంట్ల భూమిని గతంలో సక్రమంగా రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేశాం. అయితే ప్రస్తుతం ఆ భూమిని పెద్ద వెంకటేశ్వర్లు, శేషయ్య, కృష్ణ, శతమ్మ 1బీ అడంగలు తమ పేర్లలో ఎక్కించుకున్నారు. దీనిపై వీఆర్వో, తహసీల్దార్‌కి ఫిర్యాదు చేసినా చర్యల్లేవు. అందుకే ఇంతదూరం వచ్చానని, సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.

● నరసరావుపేట పెద్దచెరువులో నివసించే విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ శివన్నారాయణ సొంతూరు వినుకొండ మండలం దొండపాడులో తనకున్న 62 సెంట్ల భూమిని కొందరు ఆక్రమించి దొంగ పాసుపుస్తకాలు సృష్టించారని 2023 నుంచి కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. లాభం లేదని, ఎంపీ లావు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులకు కూడా ప్రత్యేకంగా అర్జీ ఇచ్చి తనభూమిని దక్కేలా చూడాలని కోరారు.

ఇలా పైముగ్గురే కాదు.. చాలామంది భూసమస్యలు పరిష్కారం కాక అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసి చివరకు ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నారు. ఎక్కువగా తెలుగుదేశం ప్రధాన కార్యాలయం మంగళగిరిలో జరిగే ప్రజాదర్బార్‌కు వెళ్లి విన్నవించుకుంటున్నారు. చరమాంకదశలో ఉన్న తమకు ఆసరా భూమి ఒక్కటేనని అదీ కబ్జా చేస్తుంటే తినడానికి ఆదరువు కోల్పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. వీఆర్వో నుంచి డీఆర్వో వరకు ఎవరూ న్యాయం చేయడం లేదని, అర్జీలప్పుడు ఆలకించి ఆనక బడాబాబులు ఇచ్చే డబ్బులకు తలొగ్గి తమకు అన్యాయం చేస్తున్నారని వాపోతున్నారు. ఇలా మంగళగిరి ప్రజాదర్బార్‌లో వారానికి రెండు అర్జీలైనా మన జిల్లావి ఉంటున్నాయి.

సమస్యలు ఆలకిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా జేసీ సూరజ్ గనోరేలు

అధికారులు పట్టించుకోక ప్రజా ప్రతినిధులకు మొర

మంగళగిరి ప్రజాదర్బార్‌లో జిల్లా నుంచి అందిన ఫిర్యాదులు: 121	అందులో భూసమస్యలపై వచ్చినవి: 89

పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

ఈనాడు, దిల్లీ: తెదేపా నేతలు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల హత్య కేసులో నిందితులుగా ఉన్న వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిలు దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రెండు వారాలకు వాయిదా పడింది. ఈ నెల 3న ఈ కేసు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ముందుకు వచ్చినప్పుడు పిటిషనర్ల తరపు న్యాయవాది సిద్ధార్థ దవే స్పందిస్తూ పూర్తిస్థాయిలో వాదనలు వినిపించడానికి తమకు సమయం ఇవ్వాలని, అందువల్ల ఈ నెల 10కి వాయిదా వేయాలని కోరారు. దాని ప్రకారం సోమవారం ఈ కేసు విచారణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకుంటూ ఈ కేసులోని కొన్ని ఆరోపణలపై తాము సమాధానం దాఖలు చేయాల్సి ఉందని, అందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అందుకు ధర్మాసనం అంగీకరించింది.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

వెల్దుర్తి: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఓ యువకుడి నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడికి మూడేళ్ల కిందట తన స్నేహితుడు రాజశేఖర్‌రెడ్డి ద్వారా గుంటూరుకు చెందిన రవిబాబు పరిచయమయ్యాడు. వెలగపూడి సచివాలయంలో వాటర్ రిసోర్స్ డిపార్టుమెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి యువకుడి నుంచి రెండు విడతల్లో రవిబాబు రూ.8.5 లక్షలు తీసుకున్నాడు. తర్వాత కాలయాపన చేస్తూ వచ్చాడు. ఇటీవల ఓ కాల్‌లెటర్‌ని యువకుడికి అందించాడు. అది తీసుకుని సచివాలయానికి వెళ్లగా.. తప్పుడు పత్రమని, అటువంటి ఉద్యోగాలు లేవని అక్కడి సిబ్బంది చెప్పారు. దీంతో మోసపోయానని గ్రహించిన యువకుడు సోమవారం పోలీసులను ఆశ్రయించాడు.

(c) eenadu

అర్జీదారుల్లో మహిళలే అధికం

భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు, జేసీ సూరజ్ గనోరే తదితరులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. దీనికి మహిళలు, విభిన్న ప్రతిభావంతులు ఎక్కువగా తమ సమస్యలపై అధికారులకు అర్జీలు సమర్పించారు. కలెక్టర్ కృతికాశుక్లా, జేసీ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీదారుడి సంతృప్తే తమ ప్రధాన ధ్యేయమన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వర పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. అర్జీలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. సమస్యలు తమ పరిధిలోనివి కాకుంటే సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అన్నక్యాంటీన్ ప్రారంభం.. పీజీఆర్ఎస్‌లో అర్జీలు ఇచ్చేందుకు వచ్చే ప్రజల కోసం అన్నక్యాంటీన్‌ను కలెక్టర్ కృతికాశుక్లా ప్రారంభించారు. ఎమ్మెల్యే అరవిందబాబు, జేసీ సూరజ్ గనోరే ప్రజలకు భోజనం వడ్డించారు. నాణ్యమైన భోజనం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. డీఆర్వో మురళి, అధికారులు ఉన్నారు.

ఒంగోలు జాతి పశువులను సంరక్షించాలి

దుర్గి, న్యూస్‌టుడే: ఒంగోలు జాతి పశువులను సంరక్షించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పశుపోషకులను కోరారు. ధర్మవరం గ్రామంలో హరిహర బాల నాగేంద్రస్వామి తిరునాళ్ల పురస్కరించుకుని సోమవారం రెండోరోజు సేద్యం విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పల్నాడులో ఎత్తిపోతల పథకాల వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, త్వరితగతిన వాటిని పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు. పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు యాగంటి మల్లికార్జునరావు, పులిహరి, శివారెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

హోరాహోరీగా పోటీలు: సేద్యం విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. మొత్తం 16 ఎడ్ల జతలు పాల్గొన్నాయి.

సౌకర్యాలు.. కల్పించండి సారూ!

విరిగిన కుర్చీలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇచ్చేందుకు వచ్చే ఫిర్యాదుదారులు అక్కడ సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. చాలినన్ని కుర్చీలు, మరుగుదొడ్ల నిర్వహణ లేక ఇబ్బందులు పడుతున్నారు. వారానికోసారి నిర్వహించే ఈ కార్యక్రమానికి సరైన వసతులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని అర్జీదారులు ఆరోపిస్తున్నారు. ప్రతి వారం 150మందికి పైగా ఫిర్యాదుదారులు ఇక్కడకు వస్తున్నారు. అయితే వీరు కూర్చునేందుకు 30 కుర్చీలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఇందులో కొన్ని పాతవి కావడంతో భారీకాయులు కూర్చుంటే విరిగిపోతున్నాయి. సోమవారం ఇదే తరహాలో ఓ కుర్చీ విరగడంతో ఓ వృద్ధుడు అమాంతం కిందపడ్డారు. ఇదిలా ఉంటే అర్జీలు అందించేందుకు వచ్చేవారిలో 40శాతం మందిపైనే మహిళలు ఉంటారు. ఇక్కడ మరుగుదొడ్లు లేకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. కనీసం ప్రతి వారం ఒకట్రెండు తాత్కాలిక మరుగుదొడ్లు అయినా ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు. దీనిపై వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణను సంప్రదించగా మరుగుదొడ్ల నిర్మాణంలో ఉన్నాయని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఫిర్యాదుదారుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.

అర్జీదారులు ఇలా వేచి ఉండాల్సిందే..

ఉమ్మడి జిల్లా హాకీ జట్ల ఎంపిక

ఎంపికైన బాలబాలికలతో క్రీడా ప్రతినిధులు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో హాకీ అండర్-19 బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక సోమవారం జరిగింది. స్కూల్ గేమ్స్ అండర్-19 జిల్లా కార్యదర్శి జి.నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ పి.శివరామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఎంపికలకు సుమారు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఎంపికైన జట్లు విశాఖ జిల్లా నక్కపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు, పిచ్చయ్య, అనిల్‌దత్తానాయక్, భాస్కరరావు, వీరచంద్ర, సునీత, వాణిసునీల తదితరులు పాల్గొన్నారు.

బాలుర జట్టు: వై.చంటిబాబు, ఎ.గణేష్, పి.నవీన్, కె.సాగర్, షేక్ అమిత్, కె.జాన్‌విల్సన్, షేక్ రియాజ్, ఎం.నీరజ్, ఎస్.కృష్ణమనోహర్, కె.సాయిసురేంద్ర, బి.సాయిశ్రీరామ్, జి.ఉదయ్‌కిరణ్, పి.శౌరికిరణ్, టి.జగన్, కె.శ్యామ్‌కుమార్, ఎం.మనోహర్, జె.పవన్‌కుమార్, స్టాండ్‌బైలుగా వై.సాత్విక్, షేక్ సర్దార్, షేక్ మొహిద్దీన్‌వలి.

బాలికల జట్టు: ఎ.వందన, షేక్ ఉమేరా, టి.ఎల్.కృష్ణమానస, టి.[illegible], పి.హారిక, ఆర్.లీలాప్రసన్న, పి.కోమలి, పి.శ్రీలేఖ, పి.దుర్గామహేశ్వరి, షేక్ కరిష్మా, ఎం.రోహితాసాయి, జి.అమృతవర్షిణి, సీహెచ్.కీర్తిశ్వేత, డి.వర్షిణి, ఒ.దీవెన, పి.అక్షయ, ఎం.పల్లవి, బి.మానస, స్టాండ్‌బైలుగా బి.యోగిత, వై.సుస్మిత, సీహెచ్.దివ్య, షేక్ సమీరా.

భూ వివాదాలపైనే ఎక్కువ ఫిర్యాదులు

బాధితురాలితో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించనున్నట్లు ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూవివాదాలు-66, ఆర్థిక మోసాలు-25, కుటుంబ సమస్యలపై-18, ఉద్యోగాల పేరిట మోసాలు-03, ఇతరాలు -36 మొత్తం 148 అర్జీలు అందినట్లు తెలిపారు.

వీసా పేరిట మోసం.. వెల్దుర్తి మండలం మండాదికి చెందిన శివన్నారాయణ, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి లండన్‌లో కలిసి ఉద్యోగం చేశారు. ఏడాది క్రితం శివన్నారాయణ వివాహం కావడంతో మండాది తిరిగి వచ్చారు. తన భార్య వీసా నిమిత్తం సత్యనారాయణరెడ్డిని ఆశ్రయించగా తనకు తెలిసిన వారు ఉన్నారని రూ.13 లక్షలు అవుతుందని నమ్మబలికాడు. నగదు చెల్లించి ఏడాది గడిచినా వీసా రాకపోవడంతో అనుమానం వచ్చి నగదు అడిగితే సమాధానం చెప్పకుండా మాట దాటేస్తున్నాడని బాధితుడు ఎస్పీ వద్ద వాపోయారు.

ధాన్యం నగదు ఇవ్వకుండా బెదిరింపు.. రాజుపాలెం మండలం నెమలిపురికి చెందిన సింగంరెడ్డి శేఖర్‌రెడ్డి ధాన్యం దళారిగా వ్యవహరిస్తాడు. అతని వద్ద పిడుగురాళ్ల అయ్యప్పనగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ ఏడాది మార్చిలో 14 టన్నులు (సుమారు 202 బస్తాల) ధాన్యం కొనుగోలు చేశారు. వీటి డబ్బులు రూ.4.73 లక్షలు ఇవ్వాల్సి ఉండగా, రూ1.90 లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా నగదు అడుగుతుంటే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఎస్పీ ఎదుట బాధితులు వాపోయారు.

ఉద్యోగం ఇప్పిస్తానంటూ వంచన.. పిడుగురాళ్లకు చెందిన షేక్ అన్వర్ లండన్‌లో ఎంఎస్ పీజీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. అతనికి పిడుగురాళ్లకు చెందిన శ్రీకాంత్‌రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో రూ.4లక్షలు ఇచ్చారు. అతని ఇవ్వగా విజిట్ వీసాతో లండన్ పంపించారు. అక్కడికి వెళ్లాక ఉద్యోగం చూపలేదు. బాధితుడు ఇవ్వాల్సిన నగదు అడిగితే మోసం చేసిన శ్రీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

నామినేటెడ్ పదవుల్లో జిల్లా వాసులకు చోటు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ప్రభుత్వం 10 కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. అందులో జిల్లా వాసులకు చోటు దక్కింది. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో పెదకూరపాడుకు చెందిన డా.చిన్నరాజు గుడిపూడి, వినుకొండకు చెందిన జగన్నాథరావు రాపర్ల, రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ బోర్డులో నరసరావుపేటకు చెందిన మామిడాల గిరిబాబు, చిలకలూరిపేటకు చెందిన చెన్నూరి బ్రహ్మయ్య, ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో మాచర్లకు చెందిన భిక్షం మేకలకు పదవులు దక్కాయి.

జగన్నాథ రావు

ఈపూరు: ముప్పాళ్ల గ్రామానికి చెందిన రాపర్ల జగన్నాథరావు తెదేపా మండల అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పనిచేశారు. అత్యధిక పార్టీ సభ్యత్వ నమోదు చేయించి అధినేత చంద్రబాబు నుంచి రెండుసార్లు అవార్డులు స్వీకరించారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే జీవీకి కృతజ్ఞతలు తెలిపారు.


చినరాజు

పెదకూరపాడు: ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన పెదకూరపాడుకు చెందిన వైద్యుడు జి.చినరాజు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.

యూకో బ్యాంక్ మిడ్ కార్పొరేట్ బ్రాంచి, 9/1, అరండల్‌పేట, గుంటూరు -522002. ఫోన్: 9230500223 E.mail: guntur@ucobank.co.in

సవరణ

ది.09-11-2025న ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన ఈ- వేలము విక్రయ ప్రకటనలో కొన్ని విషయములు తప్పుగా ప్రచురించడమైనది. సదరు తప్పును క్రింది విధంగా చదువుకొనగలరు.
1) ఋణగ్రహీత : మెస్సర్స్ ఫ్యావరేట్ ఎంటర్ ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి రిజర్వ్‌ధర : రూ.1,62,56,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఆరు వేల రూపాయలు మాత్రమే)కు బదులుగా రిజర్వుధర : రూ.1,62,55,000/-(అక్షరాల ఒక్క కోటి అరవైరెండు లక్షల యాభైఐదు వేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
2) ఋణగ్రహీత : మెస్సర్స్ మోక్ష అమృత ఎంటర్‌ప్రైజెస్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
3) ఋణగ్రహీత : మెస్సర్స్ మిట్టపల్లి రమేష్‌బాబు యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బయానా : రూ.74,40,000/- (అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల ఏడు వందల రూపాయలు మాత్రమే) కు బదులుగా రూ.74,40,000/-(అక్షరాల డెబ్బైనాలుగు లక్షల నలభైవేల రూపాయలు మాత్రమే) అని, బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
4) ఋణగ్రహీత : మెస్సర్స్ వెంకటేశ్వర కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని,
5) ఋణగ్రహీత : మెస్సర్స్ ఎవిఆర్‌కాటన్ ట్రేడర్స్ యొక్క స్థిరాస్తులకు సంబంధించి ఆస్తి బిడ్ పెంపుదల : రూ.1,00,000/- కు బదులుగా బిడ్ పెంపుదల : రూ.2,00,000/- అని మరియు వేలం ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో బదులుగా వేలం ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అని, నోటీసు తేది : 08-11-2025 కు బదులుగా నోటీసు తేది : 07-11-2025 అని చదువుకొనగలరు. మిగిలిన నియమనిబంధనలలో ఎటువంటి మార్పులేదు.
ప్రదేశం : గుంటూరు తేది : 07-11-2025 సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.

సచివాలయానికి తాళాలు వేయండి

సిబ్బంది రావడం లేదని గ్రామస్థుల ఫిర్యాదుతో ఎమ్మెల్యే వ్యాఖ్య

సచివాలయ సిబ్బందిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న అర్వపల్లి గ్రామస్థులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయానికి సిబ్బంది ఎవరూ సమయానికి రావటం లేదని, ఇద్దరు, ముగ్గురు మాత్రమే వస్తున్నారని, వారూ సక్రమంగా పనిచేయటం లేదని, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో కంటికే కనిపించడం లేదని ఇక తమ పనులు ఎవరూ చేస్తారంటూ మండలంలో అర్వపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే అరవిందబాబు ఎదుట వాపోయారు. మండలంలో అర్వపల్లి-ఉప్పలపాడు బైపాస్ బీటీ రోడ్డు శంకుస్థాపన సందర్భంగా ఆయన సోమవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం పెట్లూరివారిపాలెంలోని సచివాలయంలో దరఖాస్తు చేసినా ఇప్పటి వరకు తమకు ధ్రువపత్రాలు అందలేదని, అసలు సిబ్బందే సచివాలయానికి రావటంలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శిని పిలిచి సిబ్బంది రానప్పుడు సచివాలయానికి తాళాలు వేయండని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డీఆర్వో మురళితో ఫోన్‌లో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పనితీరు బాగోలేదని, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వారు కార్యాలయానికి రాకపోవటంపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

అమరేశ్వరునికి జేజేలు

అమరావతి, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరాలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో ఆదివారం రాత్రికే ఇక్కడకు చేరుకుని ఆలయంలో నిద్ర చేశారు. వేకువ జామున కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పలువురు భక్తులు ఇతర పంచారామ క్షేత్రాలకు తరలి వెళ్లారు.

కృష్ణానదిలో కార్తిక స్నానాలు

ప్రత్యేక అలంకరణలో అమరేశ్వరుడు

భాగస్వామ్య సదస్సుతో వెల్లువెత్తనున్న పెట్టుబడులు

నరసరావుపేట అర్బన్: నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రపంచ వ్యాప్తంగా వినిపించేలా విశాఖ భాగస్వామ్య సదస్సు నిలుస్తుందని తద్వారా రూ.9.8లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గత ప్రభుత్వం పెట్టుబడిదారులను వెంటాడి తరిమేస్తే సీఎం చంద్రబాబు సమర్థతపై విశ్వాసంతో 410 ఒప్పందాలు చేసుకునేందుకు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ సంస్థ రూ.6వేల కోట్లు, కుప్పం కేంద్రంగా రానున్న రూ.2203 కోట్లు పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి కీలకంగా మారుతుందన్నారు.

వారసత్వంగా మా పిల్లలూ రాజకీయాల్లోకి రావాలి

ఎమ్మెల్యే ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో మా పిల్లల్లో ఎవరో ఒకరు పోటీ చేస్తారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి అన్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి మండపంలో జరిగిన కాకతీయ వన సమారాధనలో ఆమె సోమవారం ఈ వ్యాఖ్యలు చేశారు. వారసత్వంగా తమ పిల్లలు కూడా రాజకీయాల్లోకి రావాలని తాము కోరుకుంటున్నామన్నారు. వారి చదువు పూర్తయిందని కుమారుడు శరత్, కుమార్తె డాక్టర్ స్వాతి రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. ఈసారి అవకాశం వస్తే ఇద్దరిలో ఎవరో ఒకరు చిలకలూరిపేట నుంచి పోటీ చేస్తారన్నారు. ప్రజల ఆశీస్సులు తమ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

మా ప్రాంతంపై వారి పెత్తనమేంటి?

సాతులూరులో తెదేపాలో ఓ వర్గం సమావేశం

సాతులూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం సాతులూరులో పెద్ద ఊరు, చిన్న ఊరు అనే రెండు ప్రాంతాలు ఉన్నాయి. తెదేపా ఆవిర్భావం నుంచి పెద్ద ఊరు నుంచి ప్రతిసారి ఎన్నికల్లో వెయ్యికి పైగా మెజార్టీ ఆ పార్టీకి వస్తుంది. అయితే చిన్న ఊరు ప్రాంతానికి చెందిన ప్రధాన తెదేపా నాయకులు తమపై పెత్తనం చేస్తూ సమస్యలు పరిష్కరించకుండా తిప్పుకొంటున్నారని ఆరోపిస్తూ పెద్ద ఊరు నాయకులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించుకున్నారు. తమపై చిన్న ఊరు ప్రాంత నాయకుడి పెత్తనం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. పెద్ద ఊరులో సొంతగా తాము పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, మంత్రి లోకేశ్‌ను కలిసి విన్నవించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో పంచాయతీ ఉప సర్పంచి నార్నె శరబయ్య, మాజీ సర్పంచి గొట్టిపాటి వెంకటరమణ, మాజీ గ్రామ తెదేపా అధ్యక్షుడు నార్నె సాంబయ్య, యర్రం యల్లమందయ్య, నర్రా శ్రీనివాసరావు (బుజ్జి), వేజండ్ల శివకోటేశ్వరరావు, వేజండ్ల శ్రీనివాసరావు, నర్రా కోటేశ్వరరావు, నాదెండ్ల మనోజ్‌కుమార్, ధూళిపాళ్ల శివనాగసురేంద్ర, నర్రా నాగబాబు, పొన్నం ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. మూడు మండలాలకు సంబంధించి తెదేపా నూతన కమిటీలకు ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా రాష్ట్ర పార్టీ వివరాలు తీసుకుంది. అయితే మెజార్టీ పార్టీ శ్రేణులు ప్రస్తుతం ఉన్న కమిటీలకు ఆమోదం తెలపకపోవడం చర్చనీయాంశంగా మారింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Gadde. Madhu Sudhana Rao S/o Gadde Prabhakara rao R/o. Guntur (Pattabi Puram) have lost my Passport No: A3608406 while Going to get Xerox (Passport) at Krishna Nagar main Road. If Found Pls Call: 91776 91237.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No:6-11-39, 1st Floor Backside Office/Residence అద్దెకు కలదు. Ph.No: 93983 26564, 73828 92714.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

ఆర్మీ శ్రీను బ్యాటరీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన హెల్పర్స్ (5) మరియు సేల్‌పర్సన్స్ (5) కావలెను. ✆ 62814 94701, 73820 30370.

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు అకౌంటెంట్ కావలెను. GST & TDS నాలెడ్జ్ must. రెజ్యూమ్ వాట్సాప్. 90528 77789. goodharvestspices@gmail.com

గుంటూరులోని శానిటరీషాపులో కంప్యూటర్ బిల్స్‌చేయుటకు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) కావలెను. వ|| 30సం||లోపు, జీ||12K-15K. ✆ 9493656892.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్: 94907 06437.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

అదుపు తప్పి.. పల్టీలు కొట్టి..

అయిదుగురు ప్రయాణికులకు గాయాలు

రోడ్డు పక్కన పడిపోయిన కారు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద ఓ కారు పల్టీలు కొట్టింది. చెన్నై నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అదుపు తప్పి పల్టీలు కొట్టి రోడ్డు పక్కన పడిపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు గాయాల బారిన పడ్డారు. ఆ సమయంలో పెద్ద శబ్దం రావడంతో గ్రామస్థులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను 108లో గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో డ్రైవరు సాయికుమార్‌రెడ్డి, దుర్గా చరణ్, సన్ని వాసు, వైష్ణవి, చార్మి ఉన్నారు. వీరంతా హైదరాబాద్ వాసులు.

కారు, ఆటో ఢీకొని చోదకులకు..

ఫిరంగిపురం గ్రామీణం: వేములూరిపాడు మాల్యాజ్‌గిరి చెరువు వద్ద సోమవారం మధ్యాహ్నం ఎదురెదురుగా వస్తున్న కారు, సరకు రవాణా ఆటో ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ఘటనలో చోదకులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పల్నాడు జిల్లా సాతులూరుకు చెందిన ఒక రైస్ మిల్లు నుంచి ఆటోలో బియ్యం బస్తాలు గుంటూరు తరలిస్తున్నారు. మండలంలోని మాల్యాజ్‌గిరి చెరువు వద్దకు ఆటో వెళ్లింది. అదే సమయంలో గుంటూరు నుంచి కారు నరసరావుపేట వెళ్తుంది. ఈ క్రమంలో రెండూ ఢీ కొట్టుకున్నాయి. ఆటో రోడ్డు పక్కకు దూసుకుపోయి పల్టీ కొట్టింది. ఆయా వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ జాన్‌ఖాన్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వాహనాలు పక్కకు తీయించి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

చెల్లాచెదురైన బియ్యం బస్తాలు

కౌలు రైతు బలవన్మరణంపై కేసు నమోదు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

వెంకట్రావు (పాత చిత్రం)

యడ్లపాడు: కౌలురైతు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి పెద్ద కుమారుడు గోపి ఫిర్యాదు మేరకు యడ్లపాడు మండలం కొత్తపాలెంకు చెందిన చింతకాయల వెంకట్రావు (72) అప్పులు చేసి 2022లో గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించాడు. సొంత పొలం లేదు. వరుసగా మూడేళ్లు 4 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసినా కలిసి రాలేదు. మొత్తం రూ.11 లక్షలు అప్పులు తేలాయి. అప్పులు తీర్చే మార్గం లేక మానసిక ఆందోళనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఈనెల 7న ఆయన గ్రామ శివారులోని ఆంజనేయస్వామి గుడి వెనక్కు వెళ్లి గడ్డిమందు తాగాడు. అక్కడి నుంచే చిన్నకుమారుడు లక్ష్మీనారాయణకు ఫోన్ చేసి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పాడు. అదేరోజు అతన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు. వివరాలను ఎస్సై శివరామకృష్ణ సోమవారం తెలిపారు.

కాలువలో పడి విద్యార్థిని మృతి

లక్ష్మీ నరసమ్మ (పాతచిత్రం)

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం ఇనుమెళ్ల వద్ద ప్రమాదవశాత్తు సాగరు మేజరు కాలువలో పడి ఏడోతరగతి విద్యార్థిని గండికోట లక్ష్మీ నరసమ్మ (12) మృతిచెందింది. భద్రుపాలెం గ్రామానికి చెందిన ఈమె ఇనుమెళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. పాఠశాల వదిలిన అనంతరం బస్సు కోసం ఎదురుచూస్తూ మిగతా విద్యార్థినులతో కలిసి కాలువ వంతెన దిమ్మెపైన కూర్చుంది. కొద్దిసేపటి తరువాత నీళ్లు తాగేందుకు కాలువ వద్దకు వెళ్లి కాలు జారి పడి గల్లంతైంది. గ్రామస్థులు కాలువలో వెతకగా బాలిక మృతదేహం లభ్యమైంది.

చికిత్స పొందుతూ బీటెక్ విద్యార్థి..

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన చిలకలూరిపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన శిరిగిరి సురేష్ (23) బీటెక్ చదువుతున్నాడు. చిలకలూరిపేట పట్టణంలో స్నేహితుడి ఇంటికి వచ్చి ఈనెల 9వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బొప్పూడి వైపు వెళ్తున్నాడు. విజయబ్యాంక్ సెంటర్‌లో వాహనం అదుపుతప్పి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న సురేష్‌కు గాయాలు కావడంతో గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు కిరణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223. **కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

మదర్సాల్లో పిల్లలకు తల్లికి వందనం వర్తింపుపై చర్చిస్తా: ఎంపీ లావు

వినుకొండ, న్యూస్‌టుడే: ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతన బకాయిల విడుదలపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో మాట్లాడతానని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హామీ ఇచ్చారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులో రూ.40లక్షలతో నిర్మిస్తున్న ఈద్గా ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతో కలిసి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మదర్సాలలో చదువుకుంటున్న పిల్లలకు తల్లికి వందనం వర్తింపజేయాలని వచ్చిన విజ్ఞప్తులను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొస్తానని చెప్పారు. నరసరావుపేట మండలం తురకపాలెంలో స్త్రీ, పురుష భేదం లేకుండా ఎక్కువ మంది వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులుగా స్థిరపడటం ఆదర్శనీయమన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా వినుకొండలో 10-15 మంది ప్రవర్తనతో ముస్లిం సమాజ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని మత పెద్దలు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మార్పు తేవాలని కోరారు. ఇంటర్ ఉర్దూ కళాశాల ఏర్పాటుపై ఆలోచించి నిర్ణయం తీసుకుందామని, సామాజిక భవనం నిర్మాణానికి ఎక్కువ మొత్తం నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని ఎంపీ చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి షమీమ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు రోశయ్య, సీపీఐ సీనియర్ నాయకుడు సండ్రపాటి సైదా తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. మండలంలోని అర్వపల్లి, ఉప్పలపాడు గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా అర్వపల్లి-ఉప్పలపాడు మార్గంలో రూ.60 లక్షలతో, గురవాయి పాలెం-ఉప్పలపాడు మార్గంలో రూ.50 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బి.విశ్వేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కె.నాగజ్యోతి, అర్వపల్లి సర్పంచి తిరుమలశెట్టి కొండలు, పగడాల శివలింగం, సుబ్బారావు, కె.నాగేశ్వరరావు, పులుసు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా నరసరావుపేట పట్టణం డీ-1 సెక్షన్ పరిధిలోని చాకిరాలమిట్ట, బరంపేట, బీసీ కాలనీల్లో మంగళవారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ రఫీ తెలిపారు.

మౌలిక వసతులు కల్పించరూ!

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలో వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్డు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని మండల భాజపా నాయకులు కలెక్టర్ కృతికా శుక్లాను కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు తులాబందుల సత్యనారాయణ, దాట్ల వెంకటేశ్వరరాజు, బందెల శ్రీనివాసరావు, మల్లా కోటేశ్వరావు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారి పరిశీలన

నూజండ్ల, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో కొట్టుకుపోయిన కల్వర్టు, రోడ్డును ఎంపీడీవో ఉమాదేవి సోమవారం పరిశీలించారు. మారెళ్లవారిపాలెం నుంచి బొప్పూడివారిపాలెం, పోలేరమ్మ దేవాలయానికి వెళ్లే సిమెంట్ రోడ్డు కోతకు గురైంది. కల్వర్టు దెబ్బతింది. దీంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కనీస మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరడంతో ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈ అల్లాభక్షుకు సూచించారు.

నూజండ్ల: రవ్వారంలో రామలింగేశ్వరుడు


వినుకొండ: మదమంచిపాడు వీరాంజనేయస్వామి

నాదెండ్ల: సాతులూరు శివాలయంలో హారతి అందుకుంటున్న భక్తులు


శావల్యాపురం: పోట్లూరు ప్రసన్నాంజనేయుడు

చిలకలూరిపేట: ఉమామహేశ్వరుడు

గోగులపాడు చంద్రమౌళీశ్వరుడు

శైవక్షేత్రాల్లో కార్తిక సందడి

కార్తిక మాస మూడో సోమవారం సందర్భంగా నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే స్వామికి ఏకరుద్రాభిషేకం చేశారు. మహిళలు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. సాయంత్రం ఆలయాల వద్ద శివలింగాకారంలో దీపాలు వెలిగించారు. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద ఉసిరితోటలో చిలకలూరిపేట నుంచి వచ్చిన పలు సంఘాల కుటుంబాలు సామూహిక వ్రతాలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆంజనేయ ఆలయాల్లోనూ స్వామికి విశేష అలంకరణ చేశారు.

- న్యూస్‌టుడే బృందం

లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలివ్వాలి


చెక్కు అందిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తదితరులు

వినుకొండ, న్యూస్‌టుడే: బ్యాంకులు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, పంపిణీపై ప్రతి రెండు నెలలకో సారి సమీక్ష నిర్వహిస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలో తిమ్మాయపాలెం రోడ్డులోని ఓ కన్వెన్షన్ లో సోమవారం ఏర్పాటు చేసిన రుణ పంపిణీ, అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు రుణాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఈఏడాది ఇప్పటి వరకు డ్వాక్రా సంఘాలకు రూ.650కోట్లు రుణాలు ఇవ్వడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీలక్ష్మి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాస రాంప్రసాద్, యూనియన్ బ్యాంకు ఆర్ఎం సోమేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం ప్రవీణ్‌కుమార్ సహకార సంఘాల అధ్యక్షులు, వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించాలి.. వినుకొండ రూరల్: వైద్య మిత్రలు 18 ఏళ్లుగా తక్కువ వేతనంతో పని చేస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును ఏపీ దళిత, గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి కోరారు. సోమవారం వినుకొండ వచ్చిన ఎంపీని కలిసి సమస్యలు వివరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించారు.

పరికరాల అందజేత.. శావల్యాపురం: ఆంధ్రా గ్రామీణ బ్యాంకు శావల్యాపురం శాఖ ద్వారా మండలంలో పలు గ్రామాల రైతులకు కొత యంత్రాలు, డ్రోన్లు, పరికరాలను వినుకొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు చేతుల మీదుగా అందజేసినట్లు బ్యాంకు మేనేజరు వలేటి శివకృష్ణ తెలిపారు. వీటికి రైతులకు వడ్డీరాయితీ వస్తోందని తెలిపారు. అదే విధంగా 30 స్వయం సహాయక సంఘాలకు రూ.6.30కోట్లు రుణాలుగా అందచేశామన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

రొంపిచర్ల: అరటి బోదెలతో రూపొందించిన మండపాలు

చిలకలూరిపేట గ్రామీణ, రొంపిచర్ల, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం గోవిందపురంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని స్వామికి అభిషేకాలు నిర్వహించారు. గుత్తా అమర్, నూతనపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

★ రొంపిచర్ల మండలం తుంగపాడులో అయ్యప్ప పడిపూజ, అభిషేక కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. యేనుగంటి వెంకటరత్నం ఆధ్వర్యంలో తుర్లపాటి హరికృష్ణశర్మ వివిధ రకాల ద్రవ్యాలతో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అరటి బోదెలతో చేసిన అయిదు మండపాలు, 18 మెట్ల నిర్మాణం, ఆకాశ దీపం ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి దీక్షాపరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య శిబిరం

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: స్థానిక పండరీపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అగర్వాల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో హిలియోస్ సాదినేని చౌదరయ్య పాఠశాలలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 300 మంది విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు, సభ్యులు రాజు, చెంచు పున్నయ్య, దాసునాయన, ఆదిరెడ్డి, అలంగార్ మోహన్, పాఠశాల డైరెక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

నరసరావుపేట క్రీడలు, కనమర్లపూడి(శావల్యాపురం), వినుకొండ, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్-17 బాలికల రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు పట్టణంలో వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన పసుపులేటి తిరుపతమ్మ, బోరుగడ్డ సౌజన్య, షేక్ నజ్మా ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు, శావల్యాపురం మండలం కనమర్లపూడి వద్ద గల సంసిథ్ పాఠశాల విద్యార్థులు ఎ.అశ్విత్, ఎల్.ప్రవస్థి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సాగర్‌బాబు సోమవారం తెలిపారు. వీరు ఈనెల 28, 29, 30 తేదీల్లో విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో గీతమ్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-14 ఖోఖో డివిజన్ జట్టుకు అభిరామ్, అక్షిత్, రంజిత్ వాలీబాల్‌కు సుబ్బారెడ్డి, ఉపేంద్రనాయక్, వంశీ అర్హత సాధించారని ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. అండర్-17 ఖోఖోకు సాయి, చరణ్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి వాలీబాల్‌కు ఆనంద్‌కుమార్, విశాల్‌రెడ్డి ఎంపికైనట్లు చెప్పారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా చాటి.. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో తమ విద్యార్థిని బి.మృదులాజాయ్ ప్రతిభ చూపి మూడో స్థానం సాధించిందని భావన జూనియర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు.

ఉపాధ్యాయుల సర్దుబాటుపై దృష్టిపెట్టండి

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు కోరారు. చిలకలూరిపేట ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. డీఎస్సీ-2025 ద్వారా నూతన ఉపాధ్యాయులను తీసుకున్నప్పటికీ విద్యార్థులకు అనుగుణంగా నియమించలేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడిచిందన్నారు. విద్యాశాఖ వెంటనే చొరవ చూపి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. నాయకులు మేకల కోటేశ్వరరావు, వడ్లను జయప్రకాష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను కొనసాగించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని ఎన్‌బీటీ ఎన్‌వీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను యథాతథంగా కొనసాగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. కళాశాల భవనాలను ప్రైవేటు సొసైటీకి అప్పగించాలని ఇటీవల కోర్టు తీర్పు ఇవ్వడంతో వాటిని స్వాధీనం చేసేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు టీసీలు ఇచ్చి ఇతర కళాశాలలకు పంపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తాము 101 మంది ఉన్నామని తమకు వేరే ప్రభుత్వ ప్రాంగణంలో కళాశాల నిర్వహించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

సీపీ బ్రౌన్‌కు ఘన నివాళులు

నరసరావుపేట అర్బన్, యడ్లపాడు, చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: తెలుగు నిఘంటువును రూపొందించి సీపీ బ్రౌన్ చేసిన సేవలు నిరుపమానమని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. సోమవారం సీపీ బ్రౌన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. జేసీ సూరజ్‌గనోరే, డీఆర్వో మురళి, అధికారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. యడ్లపాడు రెవెన్యూ, చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయాలు, జ్ఞానేశ్వరి అర్బర్ అండ్ రూరల్ సొసైటీ(గార్డ్స్), గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

రచయిత కమలారామ్‌కు సేవా పురస్కారం

వినుకొండ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు, రచయిత కమలరామ్‌కు రితిక ఫౌండేషన్ సేవా పురస్కారం అందజేసింది. ఈమేరకు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పుష్పలీల, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రితిక చేతుల మీదుగా ఆయనకు శాలువా కప్పి జ్ఞాపిక అందచేశారు. ఈసందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం

నరసరావుపేట అర్బన్, మురికిపూడి(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట స్టేట్ బ్యాంకు అధికారులు అమరేంద్ర, బాలాజీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పింఛనుదారులు, ఫ్యామిలీ పింఛనుదారులకు బ్యాంకు కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. సంఘం కోశాధికారి ఎంఎస్ఆర్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామస్థులతో గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ సోమవారం మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేసి బెదిరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వేల్పూరు ఉపాధ్యాయుడి ప్రతిభ

జ్ఞాపిక అందుకుంటున్న శ్రీనివాసరావు

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే : నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్. కళాశాలలో పల్నాడు బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీల్లో శావల్యాపురం మండలం వేల్పూరు జడ్పీ పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జ్యోతి శ్రీనివాసరావు మంచి ప్రతిభ కనబరిచారు. పోటీల్లో భాగంగా జానపద నృత్యంలో ద్వితీయ, నటన విభాగంలో తృతీయ బహుమతి సాధించారు. ఆయనను పలువురు అభినందించారు.



(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పంట పొలాల పరిశీలన

మిరప మొక్కలను పరిశీలిస్తున్న ప్రధాన శాస్త్రవేత్త నగేష్

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం పీసపాడులో పత్తి, మిరప, వరి పైర్లను ఏరువాక కేంద్రం నరసరావుపేట సమన్వయకర్త, ప్రధాన శాస్త్రవేత్త నగేష్, ఏడీఏ మస్తానమ్మ సోమవారం పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంట పొలాల్లో రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. పత్తిలో గులాబి రంగు పురుగు కనిపిస్తోందన్నారు. మొంథా తుపాను వల్ల మిరప మొక్కల్లో ఎదుగుదల లోపించిందన్నారు. ఏవోలు వేణుగోపాల్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా సద్వినియోగం చేసుకోండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేసే జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. పూదోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా నిరుద్యోగ యువత నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ శోభారాణి, డీఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

విధి నిర్వహణలో అప్రమత్తతే ప్రధానం

అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రేంజర్ సుజాత, సిబ్బంది

వెల్దుర్తి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తతతో మెలగాని, వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని విజయపురిసౌత్ రేంజర్ సుజాత తెలిపారు. సోమవారం శిరిగిరిపాడులోని అటవీశాఖ కార్యాలయంలో రాష్ట్ర అటవీ అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. రేంజర్ మాట్లాడుతూ ఇటీవల ఆత్మకూరులో లక్ష్మానాయక్ అనే అటవీశాఖ ఉద్యోగి విధుల్లో భాగంగా విద్యుత్తు షాక్‌కు గురై మరణించారన్నారు. అటవీ ప్రాంతంలో తిరిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.

బాలలు.. సృజనశీలురు

సత్తెనపల్లి గ్రామీణ, క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే

సత్తెనపల్లి మండలం భృగుబండ, క్రోసూరు మండలం దొడ్లేరు జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తమ చిట్టి బుర్రలకు పదును పెట్టారు. ఉపాధ్యాయుల సూచనలకు సృజనను జోడించి అబ్బురపరిచే నమూనాలు రూపొందించారు. ఇటీవల ధూళిపాళ్లలో జరిగిన జిల్లా స్థాయి వృత్తి విద్య నైపుణ్య పోటీల్లో నాలుగు విభాగాల్లో ప్రథమ స్థానం దక్కించుకుని రాష్ట్ర ప్రదర్శనలకు ఎంపికయ్యారు.

రిటైల్ మార్కెటింగ్ ప్రాజెక్టు

రిటైల్ మార్కెటింగ్ రంగంలో సేవలు కొత్తరూపు సంతరించుకుంటున్నా వినియోగదారులకు నిరీక్షణ తప్పడం లేదు. క్యాషియర్ పాయింట్ వద్ద వరుసలో ఎక్కువ సమయం వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి స్మార్ట్ ట్రాలీ అనే నూతన బిల్లింగ్ విధానాన్ని భృగుబండ విద్యార్థులు ఆర్.వంశీ, వి.అశోక్‌కుమార్, షేక్ నజీర్ రూపొందించారు. ఒకేషనల్ ఉపాధ్యాయుడు డి.రాజేష్ పర్యవేక్షణలో నమూనా ప్రదర్శించారు.

పంటల నష్టం నివారించేలా..

అధిక వర్షాలు కురిసినా పొలంలో ఎక్కడా నీరు నిలవకుండా స్టోరేజ్ ట్యాంకులోకి వెళ్లేలా దొడ్లేరు పాఠశాల బాలికలు బి.హారిక, భార్గవి, శశిరేఖ, హారిక ప్రత్యేక నమూనా రూపొందించారు. వర్షపాతం తక్కువ సమయంలో ట్యాంకులోని నీరు ఉపయోగపడుతుంది. పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

గ్రామీణుల చెంతకు సేవలు

బ్యాంకింగ్, బీమా రంగాల పట్ల భవిష్యత్తులో కలిగే ప్రాధాన్యత తెలియజేస్తూ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్సు అనే ప్రాజెక్టును భృగుబండ విద్యార్థులు సీహెచ్.దివ్య, యు.గంగాధర్, ఐ.రఘువీర్ వృత్తివిద్య ఉపాధ్యాయుడు పి.బ్రహ్మనాయుడు పర్యవేక్షణలో తయారు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్, డ్రోన్, రోబోటిక్ బ్యాంకింగ్ రంగాలను ఎలా అభివృద్ధి చేయవచ్చు, తద్వారా ఖాతాదారులకు కలిగే ప్రయోజనం వివరించారు.

మల్టీపర్పస్ మిషన్

విత్తనాలు ఎద పెట్టాలన్నా, ఎరువులు పెట్టాలన్నా కూలీల అవసరం లేకుండా ఎద్దుల బండికి ఈ పరికరం అమర్చితే సరిపోతుందని దొడ్లేరు విద్యార్థులు లక్ష్మీనరసింహారెడ్డి, గౌస్‌మొహిద్దీన్, షామీదు, డెబోరా ఒక నమూనా రూపొందించారు. వృత్తి విద్య ఉపాధ్యాయుడు మణికంఠ మార్గదర్శకంలో రూపొందించిన నమూనా రాష్ట్రస్థాయికి ఎంపికైంది.

స్తంభాలు సరిచేశారు

స్పందనకు వందనం

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఏ స్తంభం ఎప్పుడు పడుతుందో' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైన చిత్ర వార్తకు విద్యుత్తుశాఖ గ్రామీణ ఏఈఈ తిరుపతయ్య స్పందించారు. సత్తెనపల్లి మండలం లక్ష్మీపురంలో ఒరిగిపోయిన రెండు స్తంభాలను యంత్రంతో తిరిగి నిలబెట్టారు. ఇటువంటి సమస్యలను విద్యుత్తుశాఖ సిబ్బంది దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని ఏఈఈ తెలిపారు.

సీపీ బ్రౌన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

తెలుగు భాష వికాసానికి కృషి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: తెలుగు భాష వికాసానికి సీపీ బ్రౌన్ అందించిన సేవలు అమూల్యమని ఎంపీడీవో రత్నం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సీపీ బ్రౌన్ జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

వివరాలు సేకరిస్తున్న నోడల్ అధికారి రాజేశ్వరి

కారంపూడి, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ పథకం అమలు తీరుపై నోడల్ అధికారి రాజేశ్వరి సోమవారం ఆరా తీశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ మేరకు పలు దస్త్రాలను పరిశీలించారు. పథకం అమలు తీరుపై వివరాలు సేకరించారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులు, గర్భిణులకు పరీక్షలు, మందుల పంపిణీపై ఆరా తీశారు. అనంతరం వాసవి అన్నదాన కమిటీ నేతృత్వంలో గర్భిణులకు అందిస్తున్న భోజనాన్ని ఆమె వడ్డించారు. వైద్యులు లక్ష్మీమోనిక, రమ్య, మల్లయ్య, కరిముల్లా పాల్గొన్నారు.

తారకరామ సాగర్.. పచ్చందాల సోయగం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పచ్చని ప్రకృతితో కాసేపు మమేకం కావాలంటే సత్తెనపల్లి పట్టణంలోని తారకరామసాగర్‌కు వెళ్లాల్సిందే. ఇక్కడ 45 ఎకరాల్లో ఉన్న చెరువులో నీటి సవ్వడి, పక్షుల కిలకిలలు, ఆకట్టుకునేలా భారీ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం, చుట్టూ 2 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, పచ్చదనం కనువిందు చేస్తున్నాయి.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి సామాజిక వైద్యశాలలో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణులకు సోమవారం పెరుగన్నం, రాగిజావ, కోడి గుడ్లు, డ్రైఫ్రూట్స్ అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, వైద్యుడు రవికుమార్, సమితి ప్రతినిధులు సాంబశివరావు, షేక్ సుభాని, తెలుగు రైతు నాయకుడు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

పెదకూరపాడు: వైద్య పరీక్షల నిమిత్తం పెదకూరపాడు సీహెచ్‌సీ, 75త్యాళ్లూరు పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులకు మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. సీహెచ్‌సీ వైద్యుడు జాన్‌కోషే, ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కిరణ్, చంద్రం, ప్రసాద్ పాల్గొన్నారు.

దాచేపల్లిలో దీపోత్సవం

దాచేపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా దాచేపల్లి వీర్ల అంకమ్మ ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవం, అష్టదేవతామూర్తుల కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాలను పెంచుతాయన్నారు. కూటమి నాయకులు కొప్పుల గిరి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బెల్లకొండ భారతి, నిమ్మయ్య, పుల్లయ్య, నారాయణ, అహ్మద్‌షరీఫ్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: మండల ఎస్సైగా పి.అనిల్‌కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు సీసీఎస్ నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్సై తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.

అవార్డు గ్రహీత వీఆర్వోకు సన్మానం

మాచర్ల(కారంపూడి): మొంథా తుపాను సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించి, జిల్లా అధికారులతో అవార్డు అందుకున్న వీఆర్వో నాగేశ్వరరావును మాచర్ల కార్యాలయ సిబ్బంది సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తిక వైభవం

మోర్జంపాడు బుగ్గమల్లేశ్వరునికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

జిల్లాలో కార్తిక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కార్తిక సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిశాయి. కృష్ణానది ఒడ్డున ఉన్న దైద, సత్రశాల, అమరావతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నదిలో పవిత్ర స్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. **- న్యూస్‌టుడే, బృందం**

పిడుగురాళ్ల: కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

దైదలో అమరలింగేశ్వరస్వామి

మద్యం మత్తులో భార్యపై దాడి

దుర్గి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో భార్యపై భర్త గొడ్డలితో దాడి చేసిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. ధర్మవరం గ్రామానికి చెందిన చిన నగేష్ తన భార్యపై అనుమానంతో తరచూ గొడవపడుతున్నాడు. శనివారం మద్యం మత్తులో భార్య మరియమ్మపై గొడ్డలితో దాడి చేశాడు. ఆమెను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిన పెను ప్రమాదం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: త్రుటిలో పెను ప్రమాదం తప్పిన ఘటన సత్తెనపల్లి- నరసరావుపేట ప్రధాన రహదారి జీబీసీ వంతెన సమీపంలో చోటుచేసుకుంది. రాజమండ్రికి చెందిన కుటుంబం శ్రీశైలం నుంచి కారులో అమరావతికి బయలుదేరింది. సోమవారం తెల్లవారుజామున పొగమంచు, డ్రైవర్ కునుకుపాటుతో కారు అదుపుతప్పి పొలాల్లోకి వెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న పార్వతి, జ్యోతిలకు గాయాలయ్యాయి. 108కి స్థానికులు సమాచారం అందించడంతో వారిని సత్తెనపల్లి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

జోరుగా మత్తు మాత్రల విక్రయం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: యువకులకు మత్తు మాత్రలు అమ్మిన వ్యక్తిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. పల్నాడు జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతరావు కారంపూడిలో వీరభద్ర మెడికల్ షాపు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా మత్తు మాత్రలను తెలంగాణలోని యువకులకు అమ్ముతున్నారు. అక్కడి పోలీసులు గుర్తించి శనివారం ఉదయం హనుమంతరావును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఆయన కుమారుడు శెట్టి జయరామచంద్ర ప్రసాద్ పరారీలో ఉన్నాడు.

రాగి తీగ చోరీ నిందితుల అరెస్టు

వెల్దుర్తి: రాత్రిపూట పొలాల్లో నియంత్రికలను ధ్వంసం చేసి, రాగి తీగ, మోటారు వైర్లను చోరీ చేసే దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై సమందర్‌వలి సమాచారం మేరకు.. ఆదివారం రాత్రి వెల్దుర్తి వద్ద రైతుల పొలాల్లో నియంత్రికలను ధ్వంసం చేసి తీగను చోరీ చేస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితులు ఇద్దరు మాచర్లకు చెందిన వారిగా గుర్తించామన్నారు. వారి నుంచి 20 కిలోల రాగి తీగ, బస్తా మోటారు కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

డీజిల్ చోరీ కేసులో ఇద్దరు..

సత్తెనపల్లి: ఆగిఉన్న లారీలో డీజిల్ చోరీ చేసిన కేసులో ఇద్దరునిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ నాగమల్లేశ్వరరావు చెప్పారు. పట్టణంలోని ఐదులాంతర్ల సెంటర్‌లో లారీ నుంచి సుమారు 200 లీటర్ల డీజిల్‌ను ఈనెల 7న దొంగలు చోరీచేశారు. నిందితులైన అచ్చంపేట మండలం కస్తలకు చెందిన వీరబాబు, క్రోసూరు మండలం బయ్యవరానికి చెందిన సుధా అశోక్‌లను అరెస్టు చేశామన్నారు.

గుంతల దారి

సత్తెనపల్లి మండలం గుడిపూడి-పణిదం రహదారి అధ్వానంగా తయారైంది. గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా గుడిపూడి సమీపంలోని చప్టా కుంగి బండరాళ్లు కొట్టుకుపోయాయి. గొయ్యిలు ఉన్నచోట వాహనాలు అదుపు తప్పుతున్నాయి. అధికారులు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ**

చెరువు నిండింది.. పైరు పెరిగింది

అచ్చంపేట మండలం ఓర్వకల్లు చెరువుకు ఈ ఏడాది సమృద్ధిగా నీరు చేరడంతో రైతులు ఆయకట్టు కింద వరి సాగు చేశారు. దీంతో వరి పైరు ఏపుగా పెరిగి, పచ్చదనం పరుచుకుంది. సుమారు 200 ఎకరాల్లో నాలుగు గ్రామాల రైతులు పంట సాగు చేశారు. **- న్యూస్‌టుడే, ఓర్వకల్లు(అచ్చంపేట)**

దోమలతో సతమతం

గురజాలలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులు దోమలతో సతమతమవుతున్నారు. ఇక్కడ ఆరు గదుల్లో వసతి గృహం నడుస్తోంది. 50 మంది విద్యార్థులు ఉన్నారు. కిటికీలకు ఏర్పాటు చేసిన మెస్‌లు చిరిగిపోవడంతో దోమలు ప్రవేశించి విద్యార్థులపై దాడి చేస్తున్నారు. ఫ్యాన్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. మెస్‌లు ఏర్పాటు చేస్తామని, పంకాలకు మరమ్మతు చేపడతామని వార్డెన్ సరోజినిదేవి తెలిపారు. **- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

18 నుంచి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి వీరుల తిరునాళ్ల పురస్కరించుకుని ఈనెల 18 నుంచి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం కరపత్రాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్, అంజయ్య, శేషగిరి, రాముడు, పూర్ణయ్య, సాంబశివరావు, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

40 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని పణిదం చేనేత సొసైటీ సమీపంలోని వంగర బ్రహ్మయ్య చేనేత కాలనీలో సంఘ సేవకుడు గంజి వీరాస్వామి ఆధ్వర్యంలో 40 నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరకులు, ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎన్నారై అనిల్‌కుమార్ సహకారంతో ప్రతినెలా పేద కుటుంబాలకు సరకులు పంపిణీ చేస్తున్నట్లు వీరాస్వామి తెలిపారు. వైద్యుడు వెంకట్రావు, న్యాయవాదులు పాములయ్య, శ్రీనివాసరావు, చేనేత సొసైటీ బాధ్యుడు శివదుర్గారావు, శ్రీను పాల్గొన్నారు.

యువతకు నైపుణ్య శిక్షణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక స్కిల్‌హబ్ సమన్వయకర్త రామకృష్ణారెడ్డి తెలిపారు. 16 నుంచి 40 ఏళ్లలోపు వయసు ఉండి పదో తరగతి విద్యార్హత ఉన్న యువతకు ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ కంప్యూటర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ కస్టమర్ రిలేషన్, ఆటోమేటివ్ ఐటీ అప్లికేషన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఈనెల 15లోపు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

తాగునీటి పథకానికి భూమిపూజ

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలలో మంచినీటి పథకం నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్ తెలిపారు. జల్‌జీవన్ పథకం ద్వారా మంజూరైన రూ.84.50 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. పైపులైన్ ద్వారా ఆనందపేట, ప్రధాన వీధిలో సుమారు 300 కుటుంబాలకు నీరు సరఫరా చేస్తామని తెలిపారు.

లింక్ రోడ్ల నిర్మాణానికి నిధులు సాధిస్తాం

పిడుగురాళ్ల: గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణానికి నిధులు సాధించేందుకు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్లు కమిటీగా ఏర్పాటయ్యారని ఛైర్మన్ తురకా వీరస్వామి చెప్పారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కొందరు డైరెక్టర్లు మాట్లాడుతూ రైతులు తైవాను స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు అడుగుతున్నారని చెప్పారు. వ్యవసాయశాఖ ద్వారా జరిగే కార్యక్రమాల సమాచారం డైరెక్టర్లకు ఇవ్వాలని కోరారు.

సైబర్ నేరగాళ్లకు చిక్కొద్దు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన

సూచనలిస్తున్న ఎస్సై సమందర్‌వలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: సైబర్ నేరం జరిగిన మొదటి గంట గోల్డెన్ అవర్ అని, ఆ గంటలో పోలీసులకు లేదా 1930 హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సమందర్‌వలి తెలిపారు. సోమవారం మండలంలోని రచ్చమల్లపాడులో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్ పట్ల అప్రమత్తతతో ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. ఇటీవల గంగలకుంట గ్రామంలో ఎంటెక్ చదివిన యువకుడికి అపరిచిత వ్యక్తుల వద్ద నుంచి ఫోన్ వచ్చిందని, వాళ్లు చెప్పినట్లు చేయడంతో రూ.50 లక్షలు అతడి ఖాతా నుంచి స్వాహా చేశారని ఆయన గుర్తు చేశారు. అలాగే ఉప్పలపాడులో రైతు నుంచి రూ.18 లక్షలు, రెంటాజుల కిందట మండాదిలో ఓ రైతు ఖాతా నుంచి రూ.3.84 లక్షలు సైబర్ నేరగాళ్లు స్వాహా చేశారన్నారు. తాము బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తామని ఎవరైనా ఫోన్ చేసినా స్పందించవద్దన్నారు. ఎక్కడైనా సైబర్ నేరం జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సుబ్బయ్య, చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంతో ఉపయోగకరం

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయం. అన్ని వర్గాలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. ఎస్సై చెప్పిన జాగ్రత్తలు అందరం పాటిస్తాం. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తే బాగుంటుంది. - **నాగేంద్రబాబు, రచ్చమల్లపాడు**



విద్యార్థినులకు అభినందన

బహుమతులు అందజేస్తున్న డీఈవో చంద్రకళ

కారంపూడి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులను డీఈవో చంద్రకళ అభినందించారు. స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థినుల అభినందన సభ సోమవారం నిర్వహించారు. అందం, ఆరోగ్య విద్యకు సంబంధించిన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో విద్యార్థినులు నిలిచారు. వారికి బహుమతులు అందజేశారు. అలాగే పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులకు స్వీయ రక్షణపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న పాండునాయక్

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: వెనుకబడిన పల్నాడు జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాండునాయక్ తెలిపారు. కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఆయన విజయపురిసౌత్‌లోని సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తండాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. నాయకులు బాలాజీ నాయక్, బీమ్లానాయక్, సోమానినాయక్, శివ పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో పశు వైద్య శిబిరం



రైతులకు మందులు అందజేస్తున్న వైద్యులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం తక్కెళ్లపాడులో పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. పశువులకు వైద్యం అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు అందజేశారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, పశువైద్యాధికారులు చెన్నయ్య, వెంకటేశ్వర్లు, సర్పంచి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

ముజిబ్ (పాత చిత్రం)

మాదిపాడు(అచ్చంపేట), న్యూస్‌టుడే: పులిచింతల ప్రాజెక్టు వద్ద కృష్ణానదిలో ఈతకు వెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్రం హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన షేక్ ముజిబ్(24) ఆదివారం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. లోతుల్లోకి వెళ్లి మునిగిపోయాడు. పోలీసులు మృతదేహం కోసం ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య భరోసా.. పదోన్నతులు

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అటు పదోన్నతులు.. ఇటు ఆర్థిక ప్రయోజనాలు, వైద్య భరోసా కల్పించేలా నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వంలో విలీనమైన తర్వాత కోల్పోయిన ప్రయోజనాల్ని ఒక్కొక్కటిగా అందిస్తుంది. ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2020లో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైంది. అనంతరం విశ్రాంత ఉద్యోగుల వైద్య పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో వైద్యం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాజాగా విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు సుమారు 2 వేల మంది ఉన్నారు. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే ఇక జీవితాంతం వైద్యం పొందవచ్చు. నెట్‌వర్క్ ఆసుపత్రులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, ఔషధాలు అందజేస్తారు. పర్యవేక్షకుడి విభాగం వరకు రూ.38,572 నగదు ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. సహాయ మేనేజర్ ఆపై ర్యాంకు ఉన్నవారు రూ.51,429 చెల్లించాలి.

ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

ఆర్టీసీ ఉద్యోగులు

పదోన్నతులపై కసరత్తు: జిల్లాలో ఆరు ఆర్టీసీ డిపోల పరిధిలో 1,943 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2019 నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు ఆగిపోయాయి. దీంతో ఇంక్రిమెంట్లు లభించట్లేదు. వేతనాల్లో పెరుగుదల లేదు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేలా కసరత్తు ప్రారంభించారు. సీనియార్టీకి అనుగుణంగా ఉద్యోగోన్నతులు కల్పించనున్నారు.

(c) eenadu

శివోహం



కార్తిక మాసం మూడో సోమవారం కావడంతో శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మండలంలోని పరజపాడులో స్ఫటిక లింగానికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

అయ్యా.. మాకో దారి చూపండి!

'సారూ.. మా గ్రామానికి కనీసం నడిచి వెళ్లడానికి కూడా సరైన దారి సదుపాయం లేదు.. బురద రహదారిలో రాకపోకలు చేయలేక నిత్యం నరకం అనుభవిస్తున్నాం.. రోడ్డు నిర్మించరూ..' అంటూ బొండపల్లి మండలంలోని చినగూడెం గ్రామస్థులు వేడుకుంటున్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు బురద రోడ్డులో నిల్చుని నిరసన తెలిపారు. గ్రామం నుంచి గొల్లుపాలెం వెళ్లి అక్కడి నుంచి మండల కేంద్రానికి వెళ్లాలి. గొల్లుపాలెం వరకూ బురద రోడ్డులో పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో గిరిబాల చెప్పారు. –న్యూస్‌టుడే, బొండపల్లి

కొత్త పుస్తకాలు కావాలి సార్!!

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు.. తదితర రంగాల్లో కొలువులు సాధించాలంటే సాధన తప్పనిసరి. ప్రస్తుత పోటీ నేపథ్యంలో మంచి మెటీరియల్, పుస్తకాల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. వారికి అండగా నిలవడంలో గ్రంథాలయాలు వెనకబడుతున్నాయి. ఇంకా ఏళ్ల నాటి పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం గ్రూప్స్, రైల్వే, టెట్, డీఎస్సీ పరీక్షల కోసం యువత సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తవి అందించాలని కోరుతున్నారు.

కేంద్ర గ్రంథాలయంలోని అరల్లో పాత పుస్తకాలు

కొనాలని భావించినా..

గత ప్రభుత్వ హయాంలో రూ.2.60 లక్షలతో వివిధ పుస్తకాల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపగా అధికారులు స్పందించలేదు. కూటమి వచ్చాక సమకూర్చింది. ఆధ్యాత్మికత, చరిత్రకు సంబంధించినవే ఎక్కువగా వచ్చాయి. దీంతో రూ.3.50 లక్షలతో మరోసారి బడ్జెట్ రూపొందించారు. కానీ నేటికీ స్పందన లేదు. సెస్ వసూళ్లు తగ్గిపోవడమే కారణమని అధికారులు తెలిపారు.

రోజూ వందల్లోనే..

కేంద్ర గ్రంథాలయానికి నిత్యం 600 నుంచి 750 మంది వస్తుంటారు. ఉమ్మడి జిల్లాలోని మరో 40 శాఖలకు 50 నుంచి 150 మంది చొప్పున వెళ్తుంటారు. ఆ స్థాయిలో పుస్తకాలు లేవు. నగరంలోని ప్రధాన శాఖలో 52 వేల పుస్తకాలకు సంబంధించి టైటిల్స్ డిజిటలైజేషన్ పూర్తయింది. వీటిల్లో చాలావరకు పాతవే. ఇక్కడ 8 కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా ఏ అరలో ఉన్నాయో చూసుకోవచ్చు.

గ్రంథాలయాల్లో కొరత

పేరుకుపోయిన బకాయిలు..

స్థానిక సంస్థలు విధిగా గ్రంథాలయాలకు సెస్ చెల్లించాలి. 2014-15 నుంచి ఆయా సంస్థల ద్వారా రూ.4 కోట్ల వరకు రావాల్సి ఉంది. సిబ్బంది జీతాలు, పుస్తకాల కొనుగోళ్లు, ఇతరత్రా ఖర్చులకు ఈ సొమ్మే కీలకం. అవి అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయనగరం, నెల్లిమర్ల, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి పట్టణాల నుంచి ఎక్కువగా రావాల్సి ఉందని, నిధులు లేకపోవడంతోనే కొనుగోలు చేయలేకపోతున్నట్లు గ్రంథాలయాల కార్యదర్శి బి.లక్ష్మి తెలిపారు.

చిట్టెలబ జలపాతం.. చిందేసిన యువతరం

జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటకులతో సందడిగా మారాయి. పాచిపెంట మండలం మూటకూడు పంచాయతీ గిరిశిఖర గ్రామం చిట్టెలబ సమీప కొండవాగు నుంచి ముత్యాల్లా జాలువారుతున్న జలపాతం కనువిందు చేస్తోంది. అనంతగిరి ప్రాంతం నుంచి ప్రవహిస్తూ.. ఇక్కడ ఆహ్లాదాన్ని పంచుతోంది. పరిసర ప్రాంతాల యువకులు కేరింతలు తుళ్లింతలతో సోమవారం ఆనందంగా గడిపారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

వందల ఇళ్లు.. ఒకటే ఫోన్ నంబరు!

అడ్డదిడ్డంగా అనుసంధానించిన కార్యదర్శులు

న్యూస్‌టుడే, పార్వతీపురం

'స్వర్ణ పంచాయతీ' కార్యక్రమంలో భాగంగా ఆదాయాన్ని సమకూర్చేలా ఇంటి పన్ను వసూళ్ల పెంపుకు పంచాయతీరాజ్ శాఖ యోచన చేస్తోంది. దీనికోసం ప్రతి యజమాని ఫోను నంబరును వారి ఇంటి పన్ను నమోదుతో అనుసంధానించే బాధ్యత కార్యదర్శులకు అప్పగించారు. రాష్ట్రస్థాయిలో ఆ శాఖ కమిషనర్ పరిశీలించి, నిర్లక్ష్యం వ్యవహరించిన వారిని గుర్తించారు. జిల్లాలో అయిదుగురిని గుర్తించి, ఒకరిని సస్పెండ్ చేసి నలుగురికి శ్రీముఖాలు జారీ చేశారు.

జిల్లాలో వీరే..

★ పాచిపెంట కార్యదర్శి పంచాయతీలో వందలాది మంది ఇంటి యజమానులకు ఒకే ఫోను నంబరును అనుసంధానించినట్లు గుర్తించారు. దీంతో సస్పెండ్ చేస్తూ కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. ★ తర్వాత స్థానాల్లోని గుమ్మలక్ష్మీపురం మండలం కరివలస, బలిజిపేట మండలం బర్లి, వీరఘట్టం కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

8,208 మందికే సందేశాలు!

★ ఫోను నంబరు అనుసంధానం ద్వారా పన్ను డిమాండు నోటీసులు సంక్షిప్త సమాచారం, వాట్సాప్‌లో సందేశం రూపంలో పంపాలనే ఉద్దేశంతో ప్రక్రియ చేపట్టారు. ★ కానీ కార్యదర్శులు గరిష్ఠంగా 500 నుంచి 50 వరకు ఇళ్లకు ఒకే ఫోను నంబరును అనుసంధానించారు. ★ జిల్లాలో సంక్షిప్త సందేశాలు పంపితే 8,208 మందికి మాత్రమే చేరాయి. 1,79,127 మందికి చేరలేదు.

అది అవాస్తవమే

★ పాచిపెంట మండలంలో 10,622 ఇళ్లకు పన్ను వేయాల్సి ఉంది. శత శాతం నమోదు చేసినట్లు అధికారిక నివేదికల్లో ఉన్నాయి. ★ అప్పుడు పాచిపెంట కార్యదర్శి నుంచి ఎక్కువ తప్పులు జరిగినట్లు గుర్తించారు.

పునః పరిశీలిస్తాం: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యదర్శులపై చర్యలు చేపట్టాం. అన్ని పంచాయతీల్లో నంబర్ల అనుసంధానాన్ని పునః పరిశీలించాలని డిప్యూటీ ఎంపీడీవోలను ఆదేశించే దిశగా వెళ్తున్నాం. ప్రభుత్వ లక్ష్యం శత శాతం పూర్తయ్యేలా చర్యలు చేపడతాం. - టి.కొండలరావు, డీజీపీవో

అనుసంధానం తీరిలా.. ● మండలాలు: 15 ● పంచాయతీల్లో మొత్తం ఇళ్లు: 1,87,586

కొట్టుకుపోయిన దారి.. నెట్టుకురాని గాడీ!

9 కి.మీ. దూరం.. రోజుకు 2,500 వాహనాలు.. రాకపోకలకు పట్టే సమయం 2 గంటలకు పైగానే.. ఇదీ జిల్లాలో బొబ్బిలి-రామభద్రపురం మార్గంలో వేల మంది ప్రయాణికులకు ఎదురవుతున్న సమస్య.

కారణం.. ఈ దారిలో వేగావతి నదిపై పారాది వద్ద వంతెన కుంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా నిర్మించిన కాజ్‌వే ఇటీవల కొట్టుకుపోవడంతో మట్టిరోడ్డు మీదుగా తిరిగి 35 కి.మీ. దూరం గుంతల రోడ్డులో ప్రయాణిస్తున్నారు.

న్యూస్‌టుడే, బొబ్బిలి

వేగావతిపై ధ్వంసమైన కాజ్‌వే

ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలకు చోదకుల అవస్థలు

వేగావతి నదిపై కొట్టుకుపోయిన కాజ్‌వే

విజయనగరం అంతర్రాష్ట్ర రహదారి ఉమ్మడి జిల్లాతోపాటు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌, మధ్యప్రదేశ్‌కు ప్రధాన మార్గం. ఈ రోడ్డులో వేగావతి నదిపై రామభద్రపురం-బొబ్బిలి మధ్య పురాతన వంతెన గతంలో కుంగిపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గతంలో కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అంతవరకూ ప్రత్యామ్నాయంగా నదిలో పారాది వద్ద తాత్కాలిక కాజ్‌వే నిర్మించారు. మొంథా తుపానుకు నదిలో వరద ఉద్ధృతికి ఈ కాజ్‌వే కొట్టుకుపోయింది.

నిధులు మంజూరైనా..

కూటమి ప్రభుత్వం వచ్చాక వంతెన నిర్మాణం, రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. బొబ్బిలి- తెర్లాం రోడ్డుకు రూ.4.50 కోట్లు, రామభద్రపురం- బొబ్బిలి రహదారికి రూ.4.50 కోట్లు, ఆకుల కట్ట- పినపెంకి రోడ్డుకు రూ.2.50 కోట్లు మంజూరుచేసింది. మధ్యలోని కల్వర్టులకు నిధులివ్వక సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

కల్వర్టులకు ప్రతిపాదనలు: బొబ్బిలి-తెర్లాం, రామభద్రపురం- బొబ్బిలి రోడ్లలో కల్వర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. వంతెన గుత్తేదారుతో మాట్లాడి, తాత్కాలిక కాజ్‌వే బాగుచేయిస్తాం. నిధులు మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తాం. - అప్పలరాజు, ఏఈ, ర.భ. శాఖ, బొబ్బిలి

వైకాపా పాపం.. తప్పని శాపం

తాత్కాలిక వంతెనపై రోజుకు 2వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్లు వంతెన నిర్మాణానికి నిర్లక్ష్యం చూపడంతో భారీ వాహనాలను బొబ్బిలి- తెర్లాం, ఆకుల కట్ట- పినపెంకి మార్గాల్లో బొబ్బిలి మీదుగా మళ్లిస్తున్నారు. దీంతో నాలుగురెట్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. భారీ వాహనాల రాకపోకలతో [illegible] దారి, బొబ్బిలి- పాతబొబ్బిలి, తెర్లాం రోడ్లలో కల్వర్టులు పాడై, గుంతలు ఏర్పడ్డాయి. ట్రాఫిక్ నిలిచిపోతోంది.

10 రోజుల్లో రూ.3.75 కోట్ల నష్టం

సాలూరు, మక్కువ: పారాది కాజ్‌వే కొట్టుకుపోవడంతో సాలూరు నుంచి 20 కి.మీ. దూరమున్న బొబ్బిలి 60 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోంది. సాలూరు నుంచి మక్కువ, చినబోగిలి మీదుగా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో లోడింగ్‌కు వాహనాలు వెళ్తున్నాయి. మరోవైపు విశాఖ నుంచి రాయపూర్, ఒడిశాకు వెళ్లేందుకు రామభద్రపురం, రాజాం, పాలకొండ, పార్వతీపురం మీదుగా వెళ్తున్నాయి. దీంతో ఒక్కో లారీకి రూ.4వేలు అదనపు భారం పడుతోంది. రోజుకు సుమారు 1500 లారీలు రాకపోకలు సాగిస్తాయి. అంటే పదిరోజుల్లో రూ.6 కోట్లను పరిశ్రమ నష్టపోయిందని యాజమాన్యాలు చెబుతున్నాయి.

మక్కువ దారిలో గుంతలో దిగబడిన లారీ

శ్రీముఖాలు సిద్ధం చేయండి..

పీజీఆర్ఎస్‌లో వినతుల స్వీకరణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలను పరిష్కరించకపోగా, నెలలు గడుస్తున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడంపై కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఎస్డీసీ దిలీప్ చక్రవర్తితో కలిసి వినతులు స్వీకరించారు. మొత్తం 99 మంది వినతులు సమర్పించారు.

వంద రోజులైంది సార్..

మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన రైతులు పంపుసెట్లకు విద్యుత్తు అందించే నియంత్రిక కాలిపోయి వంద రోజులు గడిచినా ఇప్పటికీ పునరుద్ధరించలేదని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. తాము పంటలు నష్టపోవాల్సిన పరిస్థితి తలెత్తిందని వాపోయారు. దీనిపై సమాచారం ఉందా? అని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ మల్లికార్జునరావును ప్రశ్నించగా.. తెలీదని చెప్పారు. దీంతో సంబంధిత ఉద్యోగులందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. వెంటనే నియంత్రిక బాగు చేసి, తనకు సమాచారం అందించాలన్నారు.

దారంతా ధాన్యమే.. గాదె చేరే వరకు భయమే!

వరి కోతకు సిద్ధమైంది. ఇటీవల వర్షాల కారణంగా ధాన్యంలో తేమ ఎక్కువగా ఉంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవడానికి వీలుగా నిర్దేశించిన తేమ శాతానికి తీసుకురావడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లోని రహదారులపై పంటను ఆరబెడుతున్నారు. గరుగుబిల్లి వెళ్లే దారిలో కనుచూపుమేరలో ఇలా ధాన్యం ఆరబోతతో వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం

బాలాలయంలో కలశ ప్రతిష్ఠ

విజయనగరం కంటోన్మెంట్: విజయనగరం పైడితల్లి ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా చదురుగుడి ప్రాంగణంలో నిర్మించిన బాలాలయంలో సోమవారం కలశ ప్రతిష్ఠాపన ఘనంగా సాగింది.

తెలుగులో సంతకం.. ఆత్మగౌరవానికి చిహ్నం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క అధికారి కార్యావర్తనాలపై తెలుగులోనే సంతకం చేయాలని, అది మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. సోమవారం సీపీ బ్రౌన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో చిత్రపటానికి నివాళులర్పించారు. ఆంగ్లేయుడైన బ్రౌన్ తెలుగు నేర్చుకొని భాష కృషికి విశేషంగా పని చేశారని కొనియాడారు. పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిష్కార సమాచారంలో దోషాలు లేకుండా చూడాలని డీఆర్వో హేమలతకు సూచించారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఈవో పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి, జేసీ, డీఆర్వో తదితరులు

మన్యంలో హై అలర్ట్

పోలీసుల విస్తృత తనిఖీలు

పార్వతీపురం పట్టణం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారులో బాంబు పేలిన నేపథ్యంలో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించడంతో జిల్లాలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఎస్పీ మాధవరెడ్డి సోమవారం రాత్రి పట్టణ ప్రధాన రహదారి, ఆర్టీసీ కాంప్లెక్సు, ప్రధాన కూడళ్ల వద్ద పార్కు చేసిన వాహనాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పదంగా వాహనాలు పార్కు చేసి ఉంటే సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. పార్వతీపురం, పాలకొండ, సాలూరుతోపాటు మండల కేంద్రాల్లో సోదాలు చేపట్టారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సులో పోలీసు జాగిలాలతో తనిఖీలు

వైద్యో నారాయణో ఏరీ?

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఏ చిన్న ప్రమాదం జరిగినా, ఎవరైనా అస్వస్థతకు గురైనా మొదట వచ్చేది సీతంపేట ప్రాంతీయాసుపత్రికే. మెరుగైన వైద్యం అందుతుందని ఎక్కువ మంది రోగులు వెళ్తుంటారు. కానీ వైద్యులు, సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలుతున్న వేళ వైద్యుల కొరత వేధిస్తోంది.

సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న చిన్నారులు

ఓపీ 300పైనే..

సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో రోజూ 400 వరకు ఓపీ ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 30-40 వరకు ఉంటారు. రోజుకు 4 నుంచి 5 వరకు ప్రసవాలు జరుగుతాయి. నెలకు 120-140 అవుతాయి. ఇక్కడికి గ్రామస్థులతోపాటు గురుకుల పాఠశాలల విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వస్తుంటారు. ఇక్కడ పనిచేసే ఇద్దరు చిన్న పిల్లల వైద్యులు గత కొంత కాలంగా సెలవులో ఉన్నారు. దీంతో ఇతర వైద్యులే చికిత్స అందిస్తున్నారు. సివిల్ సర్జన్ ఆర్ఎంవో లేరు. ఇన్‌ఛార్జితో నడుస్తోంది. చర్మ, నేత్ర వైద్య నిపుణుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎన్‌సీడీ, ఎన్ఆర్‌సీ కి ప్రత్యేక వైద్యులు ఉండాల్సి ఉన్నా కొరతే. 20కి పైనే ఇతర సిబ్బంది ఉండాల్సి ఉండగా 16 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఉన్నతాధికారులకు తెలియజేశాం: చిన్న పిల్లల వైద్య నిపుణులు సెలవుల్లో ఉన్నారు. ఎస్ఎన్‌సీయూ పిల్లల వైద్యుడు, ఇతర వైద్యులు చూస్తున్నారు. ఖాళీ పోస్టుల భర్తీపై ఉన్నతాధికారులకు తెలియజేశాం.
- బి.శ్రీనివాసరావు, ఆసుపత్రి పర్యవేక్షకుడు

ఆకలితీర్చే ఆత్మబంధువులు

12 ఏళ్లుగా సత్యసాయి భక్తుల సేవ

న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం, పాలకొండ

ఇంట్లో వంట కూడా చేసుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులు, నిరాశ్రయులకు రెండు పూటలా ఆహారాన్ని సమకూరుస్తున్నారు పాలకొండలోని సత్యసాయి భక్తులు. ఆకలితో అలమటిస్తున్న అభాగ్యుల వద్దకు నేరుగా వెళ్లి భోజనం అందిస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. పన్నెండేళ్లుగా నిత్యం భోజనం అందిస్తూ.. వారికి ఆత్మబంధువులుగా మారారు.

భోజనం అందిస్తున్న భక్తులు

సంచార వాహనం

విపత్తు వేళా ఆగని ప్రయాణం

సత్యసాయి నిత్యాన్నదానం పేరిట 2013లో ప్రారంభించి.. ఎలాంటి విపత్తులు వచ్చినా 12 ఏళ్లుగా ఈ సేవలు కొనసాగిస్తున్నారు. ఏటా పండగల సమయంలో దుస్తులు పంపిణీ చేస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన పలువురు దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్నారు. వృద్ధులు, నిరుపేదలు ఆకలితో ఉండకూడదనే భక్తుల సహకారంతో భోజనం అందిస్తున్నామని సత్యసాయి సేవా సమితి బాధ్యుడు ఆర్.కిశోర్ తెలిపారు.

23 గ్రామాలు.. 130 మందికి ఆహారం

పాలకొండ, వీరఘట్టం, శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలాల పరిధిలో 23 గ్రామాల ప్రజలకు ఈ సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజూ 130 మందికి క్యారేజి, పొట్లాల ద్వారా మధ్యాహ్నం, రాత్రికి సరిపడే విధంగా ఆహారాన్ని ఇళ్లకే చేరుస్తున్నారు. అన్నం, రసం, కూరతో పాటుగా పండు, స్వీటు ప్రతిరోజూ అందిస్తున్నారు. ఇందుకు ఓ వాహనం సమకూర్చుకున్నారు. పాలకొండ సత్యసాయి మందిర ఆవరణలో రోజూ వంట సిద్ధం చేస్తున్నారు. భోజనం అవసరమైన వారికే అందేలా భక్తులు బృందాలుగా ఏర్పడి పంపిణీ చేస్తున్నారు.

వరి కోతలు ప్రారంభ నేపథ్యంలో రైతులకు మెలకువలు.. మామిడితోటల్లో యాజమాన్యం.. జీవాల సంరక్షణ, జొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సూచనల సమాహారం..

పీఏవోగా శంకరరావు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు వ్యవసాయాధికారిగా గుమ్మలక్ష్మీపురం వ్యవసాయాధికారి పి.శంకరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పీఏవోగా పనిచేసిన శ్రీనివాస్ డిప్యుటేషను కాలం అయిదేళ్లు పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో శాఖపరమైన నిబంధనలకు లోబడి మాతృ శాఖ అయిన వ్యవసాయశాఖకు పంపించారు.

దళారులను నమ్మొద్దు.. జీసీసీతో మద్దతు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జనజాతీయ గౌరవ్ దివస్‌లో భాగంగా సోమవారం పార్వతీపురం ఐటీడీఏ ఆవరణలో గిరిజన సంతను ఏర్పాటు చేశారు. గిరిజనులు దళారుల వలలో చిక్కుకోకుండా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించారు. ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి, జీసీసీ డీఎం జె.రామారావు, ఏపీవో మురళీధర్ గిరిజన సంతను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. గిరిజనులు సేకరించిన ఉత్పత్తుల విక్రయంలో జీసీసీ సేవలను ఉపయోగించుకుని, మద్దతు ధర పొందాలన్నారు. గిరిజన సహకార సంస్థ తయారు చేసే వస్తువులను ఆకట్టుకునే రీతిలో ప్యాకింగ్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గిరిజనులు తాము సేకరించిన ముషిడికి పిక్కలు, కొండచీపుర్లు, కుంకుడు కాయలు అటవీ ఉత్పత్తులు తీసుకువచ్చి జీసీసీకి విక్రయించారు. జీసీసీ, ఐటీడీఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

సరకును పరిశీలిస్తున్న పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి, జీసీసీ డీఎం రామారావు



(c) eenadu

వైభవంగా లక్ష దీపోత్సవం

మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి, చిత్రంలో స్వామీజీలు

చీపురుపల్లిలోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మూడో సోమవారం సందర్భంగా లక్ష దీపోత్సవం ఘనంగా జరిగింది. ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నాటిక పోటీల విజేతలకు బహుమతులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి బాలల ఆహ్వాన నాటిక పోటీల విజేతలకు సోమవారం విజయనగరంలోని గురజాడ పబ్లిక్ పాఠశాలలో బహుమతులను ప్రదానం చేశారు. బొండపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన 'ఒక చుక్క జాగ్రత్త' నాటిక ప్రథమస్థానం సాధించింది. జొన్నవలస జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల 'మార్పు', గురజాడ పాఠశాల విద్యార్థుల 'జాగృతి' నాటికలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు రూ.5 వేల నగదు బహుమతులు అందజేసినట్లు గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ తెలిపారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, చిత్రంలో నిర్వాహకులు

సద్వినియోగం చేసుకోండి

సాలూరు, న్యూస్‌టుడే: అప్రెంటిస్‌షిప్ అవకాశాలను జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసాచారి సూచించారు. సోమవారం సాలూరులోని ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ మేళా నిర్వహించారు. 64 మంది హాజరవగా.. 48 మంది ఎంపికయ్యారు.

సాంకేతికతకు తాళం.. పాడైనా తీయం

గిరిజన విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో మన్యం జిల్లాలోని పలు ఆశ్రమ పాఠశాలలకు ల్యాప్‌టాప్‌లను అందించారు. పాచిపెంట మండలంలోని వేటగానివలస, పాచిపెంట, సరాయివలసలోని విద్యాలయాలకు 30 నుంచి గరిష్ఠంగా 42 వరకు సమకూర్చారు. అప్పట్లో బోధనకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. గత ప్రభుత్వ హయాంలో వారిని తొలగించడంతో విలువైన పరికరాలన్నీ మూలకు చేరాయి. వీటిల్లో చాలావరకు పాడయ్యాయి. పాచిపెంటలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలోని బీరువాలో ఇలా మూలుగుతున్నాయి. దాచిన వాటిల్లో కొన్ని చిన్నపాటి మరమ్మతులకు గురయ్యాయని, వినియోగించేలా చూస్తామని ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్మూర్తి తెలిపారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

పాచిపెంటలోని ఆశ్రమ పాఠశాల బీరువాలో నిరుపయోగంగా ల్యాప్‌టాప్‌లు

కోతల సమయం.. జాగ్రత్తలు అవసరం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే

ఖరీఫ్ వరి పంట మరికొన్నిరోజుల్లో కోతకు రానుంది. చులకన రకాలు ఇప్పటికే కోత దశకు వచ్చాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పటిష్ఠ చర్యలు చేపడుతోంది. కోతలు, నూర్పులు, నిల్వల్లో సరైన జాగ్రత్తలు పాటిస్తే.. మద్దతు ధర పొందవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. తేజేశ్వరరావు వివరించారు.

ఇవి తప్పనిసరి..

వరి పూర్తిగా ఎండిన తర్వాత కోస్తే గింజ పొలంలో రాలిపోయే ప్రమాదం ఉంది. 90 శాతం కంకులు పక్వానికి వచ్చి గడ్డి రంగులోకి మారినప్పుడు కోత కోయాలి. తుపాను, వర్షసూచన ఉన్న నేపథ్యంలో పంట కోయొద్దు. కూలీలతో పంట మొదళ్ల వరకు తీయించడం వల్ల పురుగులు, తెగుళ్ల ఉద్ధృతిని తగ్గించుకోవచ్చు. మరీ పచ్చి గింజ కోస్తే నూక ఎక్కువవుతుంది. గింజ నాణ్యత తగ్గుతుంది. ఆ తర్వాత ధాన్యం నూర్పిడి జాగ్రత్తగా చేయాలి. కోసిన వరి కనీసం నాలుగు రోజులు ఆరిన తర్వాత నూర్పిడి చేయడం మంచిది. కోసిన వెంటనే నూర్పిడి చేస్తే తేమ ఎక్కువగా ఉంటుంది. గింజ కూడా పచ్చిగా ఉంటుంది. నూర్పిడి సమయాల్లో ఇతర రకాల గింజలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోత, నూర్పిడి యంత్రాలను వాడినప్పుడు ముందుగా యంత్రాలను బ్లోవర్, ఇతర పరికరాలతో శుభ్రం చేసుకోవడం మంచిది. నూర్పిడి వద్ద దూళి దుమ్ము పోయేలా ఫ్యాన్లు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. కవ్వలు పూర్తిగా పోయేలా, మట్టి పెల్లలు రాకుండా చూడాలి.

ధాన్యం నిల్వ ఇలా.. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు తెచ్చే పాత గోనె సంచులకు చిరుగులు లేకుండా చూడాలి. మలాథియాన్ 50 ఇ.సి.ని 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 10 నిమిషాలు ముంచి ఆరబెట్టిన తర్వాత మాత్రమే ఉపయోగించాలి. గోదాములను ముందుగా శుభ్రం చేసి పైకప్పు, గోడలు, నేలలో పగుళ్లు, రంధ్రాలు లేకుండా సిమెంటుతో పూడ్చాలి. నేల, గోడలు, పైకప్పు, గోనెసంచులపై మలాథియాన్ 50 ఇ.సి. 10 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 2.5 డబ్ల్యూ.పి. 40 గ్రా. లీటరు నీటికి కలిపి 100 చదరపు మీటర్ల విస్తీర్ణానికి 3 లీటర్ల చొప్పున వేయాలి.

తేమ శాతం ఇలా..

● రైతులు పండించిన ధాన్యం అమ్మకాలు చేపట్టేందుకు తేమ శాతం 17 శాతం కన్నా ఎక్కువ ఉండకూడదు. ● తేమ శాతంతో పాటు దుమ్ము, తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ● చెత్తాచెదారం 1శాతం, మట్టి, రాళ్లు 1శాతం, పాడైన రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5శాతం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం 3శాతం, తక్కువ రకానికి చెందిన ధాన్యం 6శాతం కన్నా తక్కువ ఉండాలి.

అప్రమత్తతం ఉండాలి

పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలంటే సరైన జాగ్రత్తలు పాటించాలి. 90శాతం పక్వానికి వచ్చినప్పుడు కోయడం మంచిది. నూర్పిడి చేసిన మూడు, నాలుగు రోజుల పాటు ధాన్యం ఎండలో ఆరబోయాలి. కోసిన తర్వాత వర్షాలు పడితే ధాన్యం రంగు మారకుండా చర్యలు చేపట్టాలి. – తేజేశ్వరరావు, ప్రధాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త

యంత్రాలతో నూర్పులు చేస్తున్న వరి పంట

రైతేరాజు

ఉన్నదే మట్టి.. అందులో బట్టి

భామిని మండలంలోని ఇసుక గూడ నుంచి డోకుల గూడ మధ్యగల రహదారి దుస్థితి ఇది. 3 కి.మీ. మేర అధ్వానంగా దర్శనమిస్తోంది. మట్టిదారి కావడంతో వర్షాలకు ఇలా కొట్టుకుపోయింది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.1.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వైకాపా రాకతో పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందించడం లేదని వాపోతున్నారు. టెండరు దశలో ఉందని, త్వరలో పనులు చేపడతామని ఏఈ భాస్కరరావు న్యూస్‌టుడేకు తెలిపారు. – న్యూస్‌టుడే, భామిని

స్కూల్‌గేమ్స్‌లో జిల్లా జట్ల సత్తా

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం వేదికగా మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 స్కూల్‌గేమ్స్ ఖోఖో పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రథమస్థానంలో ప్రకాశం బాల, బాలికల జట్లు కైవసం చేసుకోగా, రన్నర్‌గా విజయనగరం జట్లు నిలిచారు. విశాఖ(బాలురు), చిత్తూరు(బాలికలు) బృందాలు మూడో స్థానాన్ని సాధించాయి. సోమవారం సాయంత్రం నగరంలోని విజ్జీ మైదానంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, విద్యాశాఖ అధికారి తవిటి నాయుడు హాజరై విజేతలకు ట్రోఫీలను అందించారు.

ద్వితీయ స్థానంలో నిలిచిన విజయనగరం జట్లు

చలికాలంలో జీవాల సంరక్షణ తప్పనిసరి

డా.అను, పశువిభాగం శాస్త్రవేత్త, కేవీకే

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని, లేగ దూడలు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకంలో జాగ్రత్తలు అవసరమని రస్తాకుంటుబాయి కేవీకే పశువిభాగం శాస్త్రవేత్త డా.అను సూచించారు. పాడి రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: చలికాలంలో లేగ దూడల రక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? – రవి, కురుపాం

సమాధానం: పైకప్పు ఉన్న షెడ్లలో రాత్రి, తెల్లవారుజామున వెచ్చని ప్రదేశాల్లో ఉంచాలి. దుప్పట్లు లేదా గోనె సంచులతో వెచ్చదనం అందించాలి. ముఖ్యంగా షెడ్లలో తడి లేకుండా చూడాలి. పోషణలో అదనంగా పాలు తాగించాలి. దూడలకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. ఆరు నెలలు పైబడితే జబ్బ, గొంతు వాపు నివారణ మందు వేయించాలి.

ప్రశ్న: దూడ పుట్టినప్పుడు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి. – ఆదినారాయణ, పాచిపెంట

సమాధానం: దూడ పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలు, నోటి నుంచి వచ్చే జిగురు తుడిచి శుభ్రం చేయాలి. దూడ బొడ్డును కత్తిరించిన తర్వాత అయోడిన్ ద్రావణాన్ని పూయాలి. దూడకు అరగంట లోపు జున్నుపాలను తాగించడంతో రోగనిరోధకశక్తి కలిగి మలబద్ధకం సమస్యను అరికట్టవచ్చు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వరి, మొక్కజొన్న, పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, ఉద్యాన, కూరగాయ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాల కోసం 9493084826 నంబరును సంప్రదించాలని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు తెలిపారు.

శీతాకాలం.. మామిడితోటల్లో యాజమాన్యం

చలికాలం ఆరంభంలో మామిడి సాగులో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య విధానాలను రైతులు పాటిస్తే మామిడి తోటలు ఆరోగ్యంగా ఉంటూ నాణ్యమైన దిగుబడులు అందిస్తాయని రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరాజు తెలిపారు. ★ ఈ దశలో తోటలను నీటి ఎద్దడికి గురి చేయడం ద్వారా త్వరగా పూతకు వచ్చేలా చేయవచ్చు. ★ కొమ్మల పెరుగుదల నిలువరించేందుకు లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల సికోసిల్ కలిపి వేయాలి. ★ చెద పురుగుల నుంచి చెట్లను కాపాడుకునేందుకు లీటరు క్లోరిపైరిఫాస్7సి(20శాతం ఈసీ) మందును 19 లీటర్ల నీటితో కలిపి మొదళ్లలో మట్టి తడిచేలా పోయాలి. ★ చెట్టు మొదలులో ఒక పాలిథీన్ షీట్ చుట్టి, దానికి గ్రీజు రాయటం ద్వారా పురుగులు చెట్లపైకి పాకకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

జొన్నలో కత్తెర పురుగు నివారణ

జొన్న పంటకు రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గి పొడి వాతావరణం ఉన్న పరిస్థితుల్లో కత్తెర పురుగు వ్యాపిస్తుంది. మొక్క దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.జి. అమృతవీణ తెలిపారు. నెల రోజుల వ్యవధిలో ఎకరా పొలంలో మోనోక్రొటోఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. మందు, లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనెను కలిపి పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుంది. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కత్తెర పురుగుతో జొన్న పంట

వేలం ప్రకటన

మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 15/2019 OS 96/2010

బిట్వీన్ :
పైల కంచమ్మ .....డిక్రీ హోల్డర్
అండ్
కవిటిభద్ర శిరీష ......రెస్పాండెంట్/జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు అమలులో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా మరియు జడ్జిమెంట్ డెటారు యొక్క హక్కు అనుభవములో యున్నటువంటి ఆస్తిపై కోర్టులో తే. 21-11-2025దిన ఉదయం గం. 10:30ని. లగాయితూ బహిరంగముగా వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొనదలచినవారు ఇస్తియారు షరతులకు లోబడి వేలంలో పాల్గొనగలరు.

ఆస్తి వివరం: విజయనగరం జిల్లా, ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, పార్వతీపురం మున్సిపల్ ఏరియా, జగన్నాథపురం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెం.77-1 రులో భాగమైనటువంటిన్నీ, దస్తావేజు నెం.643/2004రుగా దఖలుపడి నటువంటిన్నీ, 02వ వార్డు, 01వ బ్లాకునకు చెందిన కోసూరు వారి వీధి మున్సిపల్ సి.సి. రోడ్డునకు ఉత్తర శ్రేణిలో యున్నటువంటిన్నీ, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 1091003291రుగా కలిగి, పాత డోర్ నెం. 1-131రు గాన్నూ, కొత్త డోర్ నెం. 2-24/33 రుగా గుర్తింపబడిన స్థిరాస్తినకు వివరములు.

కొలతలు: తూర్పు-పడమరలకు 8 అడుగులు (2.44మీ.లు) వెడల్పున్నూ, ఉత్తర-దక్షిణములకు 82 అడుగులు (25.0మీ.లు) పొడవున్నూ, వెరశి 72.89 చ.గ. (60.93 చ.మీ.) విస్తీర్ణం గల ఖాళీ స్థలంపై తూర్పు-పడమరలకు 8 అడుగులు (2.44మీ.లు) వెడల్పున్నూ, ఉత్తర- దక్షిణములకు 25 అడుగులు (7.625మీ.లు) పొడవు కలిగి 200 చ.అ. (18.58చ.మీ.) వైశాల్యంలో నిర్మితమైన నాడు (శ్లాబు) బిల్డింగున్నూ, దీని వెనుక భాగమున 8X45=360 (33.44చ.మీ.) వైశాల్యంలో నిర్మితమైన సిమెంట్ రేకు పైకప్పు సహితమైన స్థిరాస్తి, దాని వెనుక గల 8X12 పొడవు వెడల్పులు గల ఖాళీ స్థలం సహితమైన ఆస్తికి సమష్టి హద్దులు: (1) తూర్పు: రాగోలు లక్ష్మణ గారి యింటికీ, యీ యింటికీ మధ్యనున్న మండడి గోడ (2) దక్షిణ: మున్సిపల్ సి.సి. రోడ్డు సైడు కాలువ (3) పడమర: రాగోలు సింహాచలం గారి యింటికీ, యీ యింటికీ మధ్యనున్న మండడి గోడ (4) ఉత్తర: పాట్నూరు తాత గారి పురి యిల్లు పెరడు వెనుక భాగం.
ఈసి లెక్కలు అన్యాక్రాంతములు లేవు
డిక్రీ హోల్డర్ విలువ: రూ. 4,50,000/-లు ఆఫీసు విలువ: రూ. 6,00,000/-లు
జడ్జిమెంట్ డెటార్ విలువ: తెలుప లేదు.
కోర్టువారు ఉత్తర్వులు అనుసరించి
నీలం రాజేశ్వరరావు, న్యాయవాది, పార్వతీపురం, 94488 41998

పాలకొండలో రూ.కోట్ల స్థలం స్వాధీనం

పాలకొండ గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలోని ప్రధాన రహదారిని ఆనుకుని నాగవంశంవీధి కూడలిలో డీసీఎంఎస్‌కు చెందిన 1.08 ఎకరాల స్థలం ఉంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉండడంతో స్థానికంగా ఉండే కొంతమంది ఆక్రమణకు పాల్పడ్డారు. దీంతో అధికారులు దృష్టిసారించారు. ఈ స్థలాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా చదును పనులు చేపట్టారు. ఆక్రమణలు తొలగించి, పక్కా కాలువతో పాటు రక్షణగోడ నిర్మిస్తున్నారు. ఇక్కడ దుకాణ సముదాయం నిర్మించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. 40 వరకు దుకాణాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళిక వేశారు. మధ్యలో వేడుకా మందిరం కూడా రానున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి నాటికల్లా పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

కొనసాగుతున్న రక్షణ గోడ నిర్మాణ పనులు

ఫలితాల విడుదల.. విద్యావిభాగం: డీఎల్‌ఈడీ రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రీవెరిఫికేషన్‌కు ఈనెల 20లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

EENADU Classifieds

AUTO

AUTO FINANCE

కార్ లోన్స్ 2014 నుండి ఏ ప్రైవేట్ & టాక్సీబోర్డ్ అయినా వేరే ఫైనాన్స్ నుండి టేకోవర్ కేవలం రెండు రోజులలో తక్కువ వడ్డీతో, వివరాలకు: 9059572277.

HEALTH & CARE

NEURO



REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం|| 9441749727.

TO LET

Fully Furnished Double Roomed portion with Car Parking available Nataraj Colony, Ring rd, VZM. C: 8328442639.

SECOND SALE

VZMలో GYM అమ్మకంనకు కలదు Cost:10 లక్షలు మాత్రమే ✆ 7075546232.

JOBS

VZM 90 రోజులు ఉచితంగా ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టారులో ట్రైనింగ్‌తోపాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్) ఇంటర్, డిగ్రీ, ITI (పాస్/ ఫెయిల్) Age:18 to 35 ✆ 7036406699, 9493359472.

VZM టౌన్‌లో డాక్యుమెంటేషన్ ఆఫీసులో తెలుగు టైపింగ్‌లో అనుభవం ఉన్న పురుషులు కావలెను. మీసేవలో పనిచేసిన వారికి ప్రాధాన్యత. ✆ 7075696666.

VZM టౌన్‌లో ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో క్యాషియర్ (M/F) పార్ట్‌టైం పనిచేయుటకు ఆసక్తిగలవారు కావలెను. ✆ 9390086863.

విజయనగరం జిల్లాలో గల రాజాం, పాలకొండ, వీరఘట్టం రూరల్ & అర్బన్ ప్రాంతాల నందు శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు BDES, రెన్యువల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, డిపాజిట్ Exe. ETS కావలెను. మీ ఊర్లోనే మంచి ఉద్యోగం ఇది పూర్తిగా ఆన్ రోల్ జాబ్, మినిమం శాలరీ 18,000/- PF, ESI, గ్రూప్ Ins, సం||కు బోనస్ 28500/- ఏదైనా డిగ్రీ చదివి 35 సం||లోపు ఉండి అనుభవాన్ని బట్టి మంచి జీతం కలదు. Salaried Do'sకు 10th పాసై KYC కలిగి ఉంటే ప్రతి నెల శాలరీ & ORCలో రాయల్టీ కమీషన్ వస్తుంది. RMP, ఇన్సూరెన్స్, చిట్‌ఫండ్ ఏజెంట్స్, లోన్స్ ఇతరులు ✆ 9849824071

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

జాతీయ భాగ్యం.. ఇంకెంత దూరం!

నెరవేరని విజయనగరం-పాలకొండ రోడ్డు ఉన్నతీకరణ

– న్యూస్‌టుడే, గరివిడి

జిల్లాలో కీలకమైన విజయనగరం-పాలకొండ ఆర్‌అండ్‌బీ ప్రధాన మార్గాన్ని జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలనే ప్రతిపాదనకు ఎప్పటికి మోక్షం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. గత ప్రభుత్వం అయిదేళ్ల పాటు ఈ రోడ్డును పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడే గుంతలు పడ్డాయి. రద్దీకి అనుగుణంగా విస్తరణ లేకపోవడంతో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ పట్టణాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది.

పీపీపీపై నిరాశే..

సుమారు 70 కి.మీ పొడవున్న ఈ రహదారిని పీపీపీ విధానంలో నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని మరో ప్రతిపాదనను కేంద్రానికి పంపింది. పీపీపీ విధానంలో రూ.642 కోట్ల అంచనాతో ర.భ.శాఖ రూపొందించిన ప్రతిపాదనపై ప్రభుత్వం ఒక ఏజెన్సీతో సాంకేతిక, ఆర్థిక అధ్యయనం చేయించింది. వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఎక్కువగా చెల్లించాల్సి రావడంతో గిట్టుబాటు కాదని సదరు ఏజెన్సీ నివేదిక ఇచ్చింది. దీంతో పీపీపీ విధానంలో రోడ్డు విస్తరణకు అవకాశం లేనట్టే.

విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారి

ప్రతిపాదన అమలుకు కృషి..

విజయనగరం- పాలకొండ మార్గాన్ని జాతీయ రహదారిగా ఉన్నతీకరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరాను. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. కేంద్రం ఆమోదించేలా ప్రయత్నం చేస్తున్నా. విషయాన్ని మరోసారి సీఎం కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకెళ్తాను. – కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ

ఏళ్లుగా ఎదురుచూపులు..

విజయనగరం- పాలకొండ మీదుగా ఒడిశా రాష్ట్రం హడ్డుబంగి వరకు రోడ్డును అభివృద్ధి చేయాలనే డిమాండు చాలా కాలంగా ఉంది. ఈ మార్గంలో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ వంటి ప్రాంతాలన్నీ పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్నాయి. మార్గం విస్తరణకు నోచుకోకపోగా గోతులతో నిండింది. ప్రస్తుతం 5.50 మీటర్ల నుంచి 14 మీటర్లు వరకే వెడల్పు ఉంది.

వైద్య కళాశాలకు శరీర దానం



నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తన మరణానంతరం కుటుంబ సభ్యులు నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాలకు శరీర దానం చేసేలా అంగీకార పత్రం అందించినట్లు మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ.గోవిందరాజులు తెలిపారు. ఈ మేరకు సోమవారం డీన్ లక్ష్మీకుమార్‌కు అంగీకార పత్రం అందజేశానన్నారు. వైద్య విద్యార్థుల ప్రయోగాలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ముందుకొచ్చినట్లు చెప్పారు.

పరీక్షలు ప్రారంభం

విద్యావిభాగం: జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లో 1- 10 వరకు చదువుతున్న పాఠశాల విద్యార్థులకు సోమవారం నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 8, 9, 10 తరగతుల వారు రాశారని డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

పక్కాగా స్వామిత్వ సదస్సులు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం డివిజన్ పరిధిలోని పంచాయతీల్లో స్వామిత్వ సదస్సులను పక్కాగా నిర్వహించాలని డీఎల్‌డీవో రమేష్‌రామన్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యం అధ్యక్షతన మండల సంక్షేమ, ఇంజినీరింగు అధికారులు, సహాయకులతో మాట్లాడారు. పంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన సదస్సుల గురించి చర్చించారు. డీఎల్‌పీవో నాగభూషణం, ఉప ఎంపీడీవో పాపారావు ఉన్నారు.

పాలకొండ గ్రామీణం: పాలకొండలోని మృత్యుంజయేశ్వరి ఆలయంలో 21కిలోల చందనంతో శివయ్యకు అభిషేకం

వెండి నాగాభరణం అందజేత

నెల్లిమర్ల, గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం కొత్తవెలగాడ గ్రామంలో దక్షిణకాశీ శివ గణేష్ ఆలయంలో శివలింగానికి రూ.1.60 లక్షల విలువైన వెండి నాగాభరణాన్ని జరజాపుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య సోమవారం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచి రామసూర్యం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆలయ అర్చకస్వామికి ఆభరణం ఇస్తున్న బంగారయ్య తదితరులు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు నగరంలోని వైఎస్ఆర్ నగర్ సమీపంలోని రైల్వే పట్టాల వద్ద మృత్యువాత పడ్డారు. జీఆర్పీ పోలీసుల వివరాల ప్రకారం..

నగరంలోని కొణిసి వీధికి చెందిన వి.గౌరి(56) దర్జీ వృత్తిలో కొనసాగేవారు. ఆయన భార్య కల్యాణి సమీపంలో చిన్న అల్పాహారం దుకాణం నడుపుతోంది. వీరికి సంతానం లేకపోవడంతో ఓ బాలికను దత్తత తీసుకొని పెంచుకుంటున్నారు. పాప ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. కుమ్మరివీధిలో ఉంటున్న అత్తమామలకు అల్పాహారం ఇచ్చేందుకు గౌరి ఆదివారం ఉదయం బయలుదేరారు. తిరిగి వచ్చే క్రమంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వైఎస్ఆర్‌నగర్ సమీపంలోని రైల్వే పట్టాల వైపు వెళ్లారు. ఈ క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొని మృత్యువాత పడ్డారు. చనిపోయిన విషయం సోమవారం ఉదయం తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహారాజా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై మధుసూదనరావు తెలిపారు.

వి.గౌరి (పాతచిత్రం)

నగరపాలిక పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న కె.మురళి(34) తహసీల్దారు కార్యాలయ సమీపంలో సెలూన్ దుకాణం నడిపేవారు. భార్య, ఇద్దరు చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం సమీపంలోని పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. బయటకు వెళ్లిన వ్యక్తి ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా పట్టాలపై విగతజీవిగా కనిపించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెచ్‌సీ మధు తెలిపారు.

కె.మురళి (పాతచిత్రం)

యువకుడి ఆత్మహత్యాయత్నం

వీరఘట్టం, పాలకొండ, గ్రామీణం: వీరఘట్టం మండలం కంబరవలస గ్రామానికి చెందిన కె.శ్రీధర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం గరుగుబిల్లి పోలీసులు కౌన్సెలింగ్‌కు శ్రీధర్‌ను రమ్మన్నారు. స్టేషన్‌కు వెళ్లిన తనను దుస్తులు విప్పించి గుంజీలు తీయించారని, పలు విధాలుగా హింసకు గురిచేశారని బాధితుడు తెలిపాడు. ఈ వేధింపులు భరించలేక పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పాడు. ప్రస్తుతం పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై కళాధర్ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

రాకపోకలకు రాళ్లదారి

మండలంలోని సతివాడ ఏబీ రహదారి నుంచి జక్కర గూడ గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మార్గంలో రాళ్లు తేలి ప్రయాణించడానికి తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రహదారి నిర్మిస్తామని ఉన్న రోడ్డును తవ్వేసి ఏడాది గడుస్తున్నా నేటికీ కార్యాచరణ లేదని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఐటీడీఏ పరిధిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రహదారిని పరిశీలించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని ఐటీడీఏ ఏఈ సింధూజా న్యూస్‌టుడేకు తెలిపారు. – న్యూస్‌టుడే, భామిని

వైద్య పరీక్షలు.. భోజనాలు.. చెట్ల కిందే!

మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు పరీక్షలు చేశారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 9న ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం 98 మంది హాజరయ్యారు. ఆసుపత్రిలో సరిపడా గదుల్లేక రిజిస్ట్రేషన్లతో పాటు ప్రాథమిక పరీక్షలను చెట్ల కిందే నిర్వహించారు. మధ్యాహ్నం భోజనాలు సైతం అక్కడే వడ్డించారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఆసుపత్రా.. దోమల ఉత్పత్తి కేంద్రమా?

నిత్యం వందలాది మంది రోగులు వచ్చే ప్రాంతీయాసుపత్రిలో పారిశుద్ధ్యం మరుగున పడింది. కాలువ వ్యర్థాలు, మురుగుతో అధ్వానంగా దర్శనమిస్తోంది. ఓపీ విభాగం, క్యాజువాలిటీ, వార్డుల మధ్యలో కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో దోమలు, దుర్వాసన వ్యాపిస్తున్నాయని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంటు కె. చిరంజీవి తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

సేవలు అందక.. సమస్యలు తీరక

సాలూరు పట్టణంలోని బంగారమ్మ కాలనీలో ఉన్న 8వ సచివాలయం సేవలు కానరావడం లేదు. ఇక్కడ పది మందికి ఆరుగురే ఉద్యోగులున్నారు. డిజిటల్ సహాయకులు లేక మూడు నెలలుగా ప్రజలకు ధ్రువపత్రాల పంపిణీ ఆగిపోయింది. సంక్షేమ-విద్య కార్యదర్శి, జేఎల్ఎం, వీఆర్వోలు కూడా లేరు. గతంలో సేవల పరంగా ఈ కార్యాలయం తొలిస్థానంలో నిలిచింది. ఇప్పుడు వివిధ అవసరాల నిమిత్తం దరఖాస్తులు చేద్దామని వెళ్లినా పనులు కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, సిబ్బందిని నియమిస్తామని పుర కమిషనర్ రత్న కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

కూలేలా ఉన్నా.. పట్టించుకోరా?

పూడేసు పంచాయతీ యండభద్ర గిరిజన గ్రామంలో 42 కుటుంబాలు నివసిస్తున్నారు. రెండు వీధులు ఉన్నాయి. ఒక వీధిలో 4 చోట్ల ఎప్పుడో వేసిన ఇనుప విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. కింద భాగం పాడై.. ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఏ ప్రమాదం జరుగుతుందోనని గిరిజనం ఆందోళన చెందుతున్నారు. అక్కడ సర్వే చేయాల్సి ఉందని, ఎన్ని స్తంభాలు అవసరమో చెప్పాలని లైన్‌మెన్‌కు సూచించామని మండల సహాయ ఇంజినీరు వెంకటరమణ చెప్పారు. – న్యూస్‌టుడే, కొమరాడ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: అప్పయ్యపేట బీసీ కాలనీలోని రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంకు శుభ్రం చేయక పోవడంతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. - **రామకృష్ణ, సాలూరు**

★ ట్యాంకు శుభ్రం చేయిస్తాం. - **పవన్ కుమార్, ఏఈ** - న్యూస్‌టుడే, సీతానగరం

?: పాలకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రహదారిలో మురుగునీరు ప్రవహిస్తోంది. - **రాధిక, విద్యార్థిని** ★ సమస్య పరిష్కరిస్తాం. -**దేవ వరప్రసాద్, నగర పంచాయతీ ఏఈ** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నాలుగు ట్రాక్టర్ల సీజ్

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ మండలంలోని నాగావళి నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. 'ఈనాడు'లో శనివారం 'ఇసుకాసురు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామని ఎస్సై కె. ప్రయోగమూర్తి తెలిపారు.

కష్టాలు తొలిగాయి

ఈనాడు కథనానికి స్పందన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ మండలం మోహన్‌నగర్‌లో నూతన కల్వర్టు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. కల్వర్టు పాడై రాకపోకలకు పలువిధ వాహనాలు ఇబ్బందులు పడేవారు. దీనిపై గత నెల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించి కల్వర్టు నిర్మించారు.

పారిశుద్ధ్య పనులు

భామిని, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ బత్తిలిలో యాతల వీధి, వంతరాల నడక వెళ్లే దారితోపాటు పలు వీధుల్లో ఎట్టకేలకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. దీనిపై గత నెలలో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు స్పందించారు.

ఆకతాయిలపై కేసు

పార్వతీపురం పురపాలక: పట్టణంలోని గూడ్స్‌షెడ్ రోడ్డు ఎస్సీ వసతి గృహంలో ఆదివారం ఫ్రెషర్స్ డే నిర్వహిస్తుండగా మద్యం మత్తులో ఉన్న ముగ్గురు యువకులు విద్యార్థులతో గొడవకు దిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం 'ఈనాడు'లో 'ఆకతాయిల ఆగడాలు' శీర్షికన వచ్చిన వార్తకు స్పందించారు. దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కె. మురళీధరరావు తెలిపారు.

బడి కట్టించండి.. పొజిషను సర్టిఫికెట్లు ఇప్పించండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టరు ప్రభాకర రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

చెట్టు కింద చదువులు

మక్కువ మండలం చిలకమెండంగి గ్రామ యువకులు కలెక్టరుకు చెట్టు కింద నడుస్తున్న చదువుల బడి ఫొటో చూపించారు. వర్షం వస్తే తరగతులు సాగని పరిస్థితిని వివరించారు. స్పందించిన కలెక్టర్ డీఈవో రాజ్‌కుమార్, ఎస్ఎస్ఏ ఏపీసీ తేజేశ్వరరావును పిలిపించి, భవనాలు లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయని సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించారు. కార్పొరేట్ సంస్థ సామాజిక బాధ్యత కింద కొన్ని నమూనా పాఠశాలల నిర్మాణానికి వీలుగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

నిర్మాణం ఎలా సార్..

పాలకొండ మండలం నారాయణగూడలో పీవీటీజీ గిరిజనులకు పీఎం జన్‌మన్ పథకం కింద 14 ఇళ్లు మంజూరయ్యాయి. 2023 నుంచి ఇప్పటివరకు నిర్మాణాలు ప్రారంభించలేని పరిస్థితి. ప్రస్తుతం గ్రామ పరిసరాలు రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్నందున నిర్మాణానికి పొజిషను సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీనిపై కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. పరిశీలించి, కొత్త స్థలాలు ఇస్తామని కలెక్టరు వారితో అన్నారు.

వినతులు పరిశీలిస్తున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి, ఇతర అధికారులు

రీసర్వే అయ్యింది.. ఇబ్బంది మొదలైంది!

సాలూరు మండలం కరాసవలసకు చెందిన దళిత కుటుంబాల్లో భూమి లేని వారికి ప్రభుత్వం గతంలో పట్టాలిచ్చింది. రీసర్వే తర్వాత లబ్ధిదారుల వివరాలు వన్‌బీలో కనిపించకుండాపోయిందని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. విజయనగరం, పార్వతీపురం జిల్లా కేంద్రాలకు పలుమార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని మహిళలు వాపోయారు. సమస్యను పరిష్కరించాలని డీఆర్వో హేమలతకు కలెక్టరు సూచించారు.

పేరు తొలగించాలి

హౌస్‌హోల్డ్ సర్వేలో బి.శ్రీదేవి అనే మహిళ తమ ఇంట్లో ఉన్నట్లు నమోదైందని, ఆ పేరును తొలగించాలని పాలకొండ పట్టణానికి చెందిన ఎ. గాయత్రి అర్జీ సమర్పించారు. ఎంపీడీవోతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, సమయం పడుతుందని ఎస్‌డీసీ దిలీప్‌చక్రవర్తి చెప్పారు.

ఐటీడీఏకు 54 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఈవో, ఈఈ

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, ఈఈ రమాదేవి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన గిరిజనుల వివిధ సమస్యలపై 54 వినతులు అందజేశారు. పలువురు ఇళ్లు, ఉపాధి అవకాశాలు, రుణాలు, ఆర్థిక సాయం, పింఛన్లు, సామాజిక, అంగన్‌వాడీ భవనాల మంజూరు తదితరాలపై విన్నవించారు. వీటితో పాటు మరి కొన్ని అర్జీలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. ఏపీవో శ్రీహరిరావు, జీసీసీ మేనేజరు దాసరి కృష్ణ, హౌసింగ్ డీఈలు నాగభూషణరావు, రాధారాణి, ఏడీ శ్రీనివాసరావు, ఏవో వై.వాహిని, ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరపతి సంఘాల బలోపేతమే లక్ష్యం

మాట్లాడుతున్న నాగార్జున

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో రైతుకి అన్ని విధాలుగా సేవలు అందించేలా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ పీఏసీఎస్ సంఘాల అధ్యక్షులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వ్యాపార ప్రణాళికలను ముందస్తుగా సొసైటీలు సిద్ధం చేసుకుని రాబోయే కాలంలో వ్యవస్థ బలోపేతానికి కార్యవర్గాలు, అధికారులు పనిచేయాలన్నారు. డీసీసీబీ సీఈవో సీహెచ్ ఉమామహేశ్వరరావు, డీసీవో వాణీ శైలజ, ఆప్కాబ్ సంచాలకులు జి.సత్యనారాయణరాజు, సూర్యనారాయణరాజు, రమణారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభినయం.. అదరహో

కళాకారుల ప్రదర్శన

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పెదమేరంగి కూడలిలో సత్యకైలాస్ పాఠశాల ఆవరణలో మేరంగి నాటక పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉభయ రాష్ట్రాల తృతీయ నాటక పోటీలు ముగిశాయి. ఉత్తమ నటుడిగా అసత్యం నాటికలో బసవయ్య పాత్రధారి పి.రామారావు, ఉత్తమ నటిగా అమ్మచెక్కిన బొమ్మలో జ్యోతిరాజ్, ఉత్తమ దర్శకులుగా చైతన్య కళా స్రవంతి, విశాఖ వారి అసత్యం నాటిక పి.బాలాజీ నాయక్, ఉత్తమ రచన గోవాడ క్రియేషన్స్ వారి అమ్మ చెక్కిన బొమ్మ, ఉత్తమ ప్రతినాయకుడిగా అసత్యంలో పాత్రధారి వై.అనిల్ కుమార్, ఉత్తమ ప్రదర్శనగా అసత్యం, ద్వితీయ ప్రదర్శనగా అమ్మ చెక్కిన బొమ్మ, తృతీయ ప్రదర్శనగా స్వప్నం రాల్చిన అమృతం ఎంపికయ్యాయి. మిగిలిన విభాగాల్లోనూ ఉత్తమ ప్రదర్శనలకు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. నాటిక పరిషత్ అధ్యక్షుడు ఆర్.వాసుదేవరావు, కమిటీ సభ్యులు, పెద్దలు ఉన్నారు.

గరళ కంఠ.. కరుణించగ రావా

ప్రత్యేక అలంకరణలో పార్వతీపురం పట్టణ ఉమా రామలింగేశ్వరుడు

కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా శంభో శివ శంభో అంటూ శివాలయాలు శైవ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల వద్ద క్యూ కట్టారు. బిల్వ పత్రాలు, విభూతి, రుద్రాభిషేకాలు నిర్వహించారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గరుగుబిల్లి, భామిని

గరుగుబిల్లి: శివ్వాం కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు

భామిని: పెద్దదిమిలిలో మల్లికార్జున స్వామికి..

గిరిపుత్రుడి గురి కుదిరింది

జ్ఞాపిక స్వీకరిస్తున్న ప్రసాద్

సీతానగరం, న్యూస్‌టుడే: జోగింపేట గిరిజన సంక్షేమ శాఖ గురుకుల ప్రతిభా పాఠశాల ఇంటర్ విద్యార్థి స్వాబిజై ప్రసాద్ విలువిద్య పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ధర్మారావు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఈనెల 8 నుంచి జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించారు. వచ్చే నెలలో మణిపూర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ చెప్పారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది బాలికలకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ ప్రబంధకుడు బీబీ సాహూ చేతుల మీదుగా సైకిళ్లు వితరణగా అందజేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా బాలికల ప్రయాణ సౌలభ్యం కోసం సైకిళ్లను అందజేసినట్లు చెప్పారు. బొబ్బిలి, పార్వతీపురం చీఫ్ మేనేజర్లు ఎస్.శేఖర్, మాధవ్ రంజన్, జిల్లా ఎల్డీఎం విజయ్ స్వరూప్, ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ

బలిజిపేట, గ్రామీణం: పణుకువలస సువర్ణముఖి లింగేశ్వర ఆలయం, వెంగాపురం అయ్యప్ప సన్నిధానం వద్ద తెదేపా నాయకుడు బంకపల్లి సింహాచలంనాయుడు తన సొంత నిధులతో 300 మందికి ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ❖ **సీతంపేట:** దోనుబాయి పంచాయతీ పరిధిలోని సుమారు 150 మంది పేదలకు రాజాం నగర పంచాయతీ పొనుగుటివలసకు చెందిన విశ్రాంత వ్యవసాయాధికారి ఎస్.వెంకటరమణ దంపతులు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ❖ **సాలూరు:** పట్టణంలోని 200 మంది పేదలకు గజలక్ష్మీ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు, వైద్యుడు వి.గణేశ్వరరావు రగ్గులు పంపిణీ చేశారు.

స్టడీ మెటీరియల్ వితరణ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం ఆదర్శ పాఠశాలలో నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం యస్ సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను వితరణగా అందజేశారు.

ముక్కిడి దేవతకు లక్ష దీపారాధన

కార్తిక సోమవారం సందర్భంగా పులిపుట్టి ముక్కిడి దేవత గుడి వద్ద లక్ష దీపారాధన నిర్వహించారు. అమ్మవారి ఆలయం నుంచి మేళతాళాలతో దీపాన్ని తీసుకువచ్చిన కమిటీ ప్రతినిధి ముఖలింగం, ఎస్సై వై.అమ్మనరావు, సర్పంచి సుజాత వెలిగించి ప్రారంభించారు. అగ్నిమాపక అధికారి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, సీతంపేట

కావ్య సత్తా

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని సవర కావ్య శ్రీకాకుళం జిల్లా గోవిందపురంలో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి డిస్కస్‌త్రోకి ఎంపికైనట్లు హెచ్ఎం వసంతలక్ష్మి తెలిపారు.

న్యాయ సేవలపై అవగాహన

కురుపాం గ్రామీణం: ప్రతి ఒక్కరూ న్యాయ సేవలపై అవగాహన కలిగి ఉండాలని కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్య జోష్ఫిన్ అన్నారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా కురుపాం కోర్టులో అవగాహన కల్పించారు. న్యాయవాదులు ఉన్నారు.

రెగ్యులర్ డీఈవోను నియమించాలి

పార్వతీపురం పట్టణం: జిల్లాకు రెగ్యులర్ డీఈవోను నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్‌కుమార్ కోరారు. విజయవాడలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సంఘ నాయకులు మల్లేష్, యామిని, పీవీ రమణతో కలిసి అధికారులను వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

బీరు సీసాతో దాడి

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం రెల్లి వీధికి చెందిన తన మేనల్లుడు చక్రిపై అదే వీధికి చెందిన ఎస్.శ్రావణ్‌కుమార్ మద్యం మత్తులో బీరు సీసాతో దాడి చేసి, గాయపరిచాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బంగారమ్మపేటలో చోరీ

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని బంగారమ్మపేటలో చోరీ జరిగింది. స్థానికంగా నివాసం ఉండే వి.వెంకటరావు శుక్రవారం పెందుర్తి వెళ్లారు. ఆదివారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో స్థానికులు ఆయనకు సమాచారం అందించారు. వచ్చి చూసేసరికి ఏడు గ్రాముల బంగారం, రూ.37 వేల నగదు మాయమైనట్లు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

బాలిక అదృశ్యంపై దర్యాప్తు

బలిజిపేట, గ్రామీణం: మండలానికి చెందిన ఓ విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసునమోదు చేయడంతో ఏఎస్పీ వంగలరెడ్డి దర్యాప్తు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి వారి గృహానికి వెళ్లి మాట్లాడారు. ఎస్సై సింహాచలం, సిబ్బంది ఉన్నారు.

కుటుంబ కలహాలే అధికం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: భార్య చెప్పిన మాట వినడం లేదని ఒకరు.. భర్త ఇంటి బాధ్యతలు పట్టించుకోవడం లేదని మరొకరు.. ఇలా ఎస్పీ మాధవరెడ్డికి పలువురు వినతులు అందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా కుటుంబ తగాదాలు, అత్తారింటి వేధింపులపై ఫిర్యాదులు అందజేశారు. అంశాలను పరిశీలించి, వాస్తవం అయితే చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. డీసీఆర్బీ ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బోద పడేలా పోరు

వేల సంఖ్య నుంచి వందల్లోకి..

బోద దోమ కుట్టిన వెంటనే బయట పడదు. దీనికి చాలా సమయం పడుతుంది. కాబట్టి ముందస్తు చర్యలతో నిర్ధారణకు యంత్రాంగం అడుగులు వేసింది. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లాలోని 15 మండలాల్లో 955 మంది వ్యాధిగ్రస్థులు ఉన్నారు. అంచెలంచెలుగా పరీక్షల్లో వ్యాధి ప్రభావం లేనట్లు అధికారికంగా గుర్తిస్తే పార్వతీపురం మన్యంను బోద నుంచి విముక్తి పొందిన జిల్లాగా ప్రకటించే అవకాశం ఉంది.

❖ ఒకప్పుడు బలిజిపేట మండలం పెదపెంకి, పలగర, పార్వతీపురం, సాలూరు ప్రాంతాల్లో బోద వ్యాధిగ్రస్థులు వేలల్లో ఉండేవారు.

❖ సామూహిక మందుల పంపిణీ(ఎండీటీ) కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టిన తర్వాత అదుపునకు బాటలు పడ్డాయి. బాధితుల సంఖ్య వందల్లోకి చేరింది.

❖ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి బలిజిపేట మండలంలో మాత్రమే ఇంకా ఎండీటీ కార్యక్రమం అమలవుతోంది. వచ్చే ఏడాది కూడా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. పెదపెంకి, పలగర గ్రామాల్లో రాత్రివేళల్లో రక్తపూతల సేకరణ చేపడుతున్నారు.

మన్యం జిల్లాలో బోద వ్యాధికి చిరునామాగా చెప్పుకొనే గ్రామాలు, పట్టణాలు ఇంకా ఉన్నాయి. క్యూలెక్స్ దోమ కాటుతో వచ్చే ఈ వ్యాధి వ్యాప్తి ఒకప్పుడు ఎక్కువగా ఉండేది. క్రమంగా పోరాటం చేస్తూ, బోదను అదుపు చేయడం ఎలాగన్నది అందరికీ బోధపడింది. ప్రజా సహకారం ఉంటే వ్యాధులను ఆటకట్టించడం సమస్య కాదని రుజువు చేసింది. బోదకాలు నివారణ దినం సందర్భంగా జిల్లాలో పరిస్థితిపై కథనం. – న్యూస్‌టుడే, పార్వతీపురం

నిర్ధారణకు సర్వే

❖ పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట, భామిని, వీరఘట్టం, పాలకొండ మండలాల్లో వ్యాప్తి నిర్ధారణ సర్వేక్షణ చివరి దశలో ఉంది. ఆయా చోట్ల వ్యాధి లేదని గుర్తించారు.

❖ గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, పార్వతీపురం, జియ్యమ్మవలస, సీతానగరం మండలాల్లో ట్రాస్ ఒకటో అంచె పూర్తయ్యింది. వచ్చే ఏడాది కురుపాం, సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

దోమల నియంత్రణకు చర్యలు

పరిసరాలను శుభ్రంగా ఉంచితే దోమల వ్యాధి తగ్గి.. బోద వ్యాప్తి అదుపులో ఉంటుంది. దీనిపై అవగాహనకు చర్యలు చేపడుతున్నాం. సామూహికంగా అందరికీ డీఈసీ మాత్రలు ఇవ్వడంతో మంచి ఫలితాలు వచ్చాయి. జిల్లాలో ట్రాస్‌ను దశలవారీగా అమలు చేస్తున్నాం.

– మణి, జిల్లా కీటకజనిత వ్యాధుల నివారణాధికారి

రక్తహీనతపై దృష్టి సారించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణుల్లో రక్తహీనత లేకుండా పీహెచ్‌సీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారిణి కేవీఎస్ పద్మావతి ఆదేశించారు. సోమవారం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, విలేకర్లతో మాట్లాడారు. సరిహద్దు మండలాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు. మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం వైద్యాధికారి శంకరరావు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రి ఓపీ, మందుల నిల్వ దస్త్రాలు పరిశీలించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న పద్మావతి

రిలే నిరాహార దీక్ష

వీరఘట్టం, న్యూస్‌టుడే: రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన అంబేడ్కర్ విగ్రహాన్ని తక్షణమే నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రామాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. దీనిపై అధికారులకు వినతిపత్రాలు అందించినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎన్.సింహాచలం, ఆ సంఘం బాధ్యులు శివ, రాజాబాబు, సీఐటీయూ ఉపాధ్యక్షురాలు వి.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం

సాలూరు, న్యూస్‌టుడే: కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా తెదేపా పట్టణ నేత, మాజీ కౌన్సిలర్ మజ్జి చిరంజీవి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్‌గా జనసేన నేత జరజాపు దిలీప్ నియమితులయ్యారు. ❖ **పార్వతీపురం పురపాలక:** పట్టణానికి చెందిన తెదేపా కార్యకర్త హెచ్.శంకరరావును నాగవంశం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమించారు. ❖ **జియ్యమ్మవలస:** చినమేరంగి గ్రామానికి చెందిన వారణాశి శివకుమార్‌ను ఏపీ రాష్ట్ర కళింగ కోమటి/కళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన గత కొన్నేళ్లుగా జనసేన పార్టీ కోసం పని చేస్తున్నారు.

ఉద్యోగులకు క్రీడా పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్), కలెక్టరు ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో శ్రీధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12, 19వ తేదీల్లో వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పోటీలు ఉంటాయని చెప్పారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

డిపో కట్టి వదిలేశారు

కలెక్టరేట్ వద్ద నేరేడువలస గ్రామస్థులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కురుపాం పంచాయతీ గొటివాడ పంచాయతీ నేరేడువలస గ్రామంలో నిత్యావసర సరకుల దుకాణ నిర్మాణం చేపట్టి 13 ఏళ్లు కావస్తున్నా.. నేటికీ తెరుచుకోలేదని గ్రామస్థులు వాపోయారు. సోమవారం కలెక్టరేట్ వద్దకు వచ్చి.. గోడు వినిపించారు. గ్రామంలో 74 మంది లబ్ధిదారులు ఉన్నట్లు చెప్పారు. సరకుల కోసం 3 కిలోమీటర్ల దూరంలోని గొటివాడ డిపోకి వెళ్తున్నట్లు వాపోయారు.

రుణాలు ఇవ్వడం లేదు..: పాచిపెంట మండలం మోసురు గ్రామానికి చెందిన శ్రీవర లక్ష్మి మహిళా పొదుపు సంఘం సభ్యులకు రుణాలు మంజూరు చేయడానికి ఇబ్బందులు పెడుతున్నారని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.శ్రీదేవి, బి.లక్ష్మి అన్నారు. కలెక్టర్‌కు చేరుకుని.. ఫిర్యాదు చేశారు. సంఘ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. జి.ఈశ్వరమ్మ, టి.పార్వతి, ఎన్.భవానీ తదితరులు ఉన్నారు.

అక్రమాలకు అదుపు లేదు: పార్వతీపురం పరిసర ప్రాంతాల పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలకు అదుపు లేకుండా పోతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు ఆరోపించారు. సోమవారం ఆర్టీసీ కాంప్లెక్సు పక్కన ఒక షాపింగ్ మాల్ నిర్మాణ స్థలాన్ని సీపీఎం నాయకులు సందర్శించి నిరసన చేపట్టారు. జి.వెంకటరమణ, బీవీ రమణ, సన్యాసిరావు, ఆర్.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం

మంగళవారం 11 నవంబరు 2025

APMSME
DEVELOPMENT CORPORATION

గతం చీకటి... నేడు వెలుగు
బాబుతోనే భవిష్యత్తు

నేడు కనిగిరి నియోజకవర్గం జి.లింగన్నపల్లి వద్ద

MSME పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంకు

విచ్చేయుచున్న దార్శనికుడు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి

హృదయపూర్వక స్వాగతం



మాగుంట డా॥ ఉగ్ర

(c) eenadu

కరవు సీమలో పారిశ్రామిక వెలుగు

- జిల్లాలో నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులు
- ముఖ్యమంత్రి చేతులమీదుగా నేడు ప్రారంభం



గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కానున్న ప్రాంతం

కరవుసీమలో పారిశ్రామిక వెలుగులు విరబూయనున్నాయి. అందులో భాగంగా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెం సమీపంలో సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందుకోసం మొత్తం 55 ఎకరాలు కేటాయించారు. తొలి దశగా ఇందులోని ఇరవై ఎకరాలను రూ.7 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. అంతర్గత రహదారులు, కాలువలు, అవసరమైన చోట కల్వర్టులు, విద్యుత్తు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ పార్కు ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు... మంగళవారం వస్తున్నారు. దీంతో పాటు జిల్లాలోని గంగపాలెం (వై.పాలెం), మద్దిపాడు, నెన్నూరపాడు (కొండపి) కలిపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం యాభై చిన్న పరిశ్రమల పార్కులను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

ఉపాధికి ఊతం నిత్యం దుర్భిక్ష పరిస్థితులు తాండవించే ప్రాంతం కనిగిరి. జిల్లా నుంచి ఉపాధి వలసలు ఎక్కువగా ఉండేదీ ఈ నియోజకవర్గం నుంచే. అటువంటి చోట చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు పడుతుండడంతో స్థానికుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు... ఔత్సాహికులు వివిధ రకాల యూనిట్ల ఏర్పాటుకూ వీలు కలుగుతుంది. ఇప్పటికే ఇక్కడ రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. వాటికి అవసరమైన ముడి సరకు ఉత్పత్తి ద్వారా రైతులకు స్థిర ఆదాయం లభించనుంది. ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కు అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి మేలు కలగనుంది.

జిల్లాలో మరో మూడు... యర్రగొండపాలెం, టంగుటూరు న్యూస్‌టుడే: యర్రగొండపాలెం మండలం గంగపాలెం రెవెన్యూలోని 40.39 ఎకరాల కొండ పోరంబోకు భూములను ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు కేటాయించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వసతులను ఏపీఐఐసీ అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే స్థలం చదును, లెవెలింగ్ పనులు చేపట్టారు. అయిదు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-565, సమీపంలోనే ఎన్నెస్పీ కాలువ ఉండడం ఈ ప్రాంతానికి కలిసి వచ్చే అంశం. కొండపి నియోజకవర్గం నెన్నూరుపాడుతో పాటు మద్దిపాడులోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు కానున్నాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేస్వామి తెలిపారు. వీటిని సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా...
- ఉదయం 9.30 గంటలకు ఉండవల్లి లోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరతారు.
- 10.15కు పీసీపల్లి మండలం పెద ఇర్లపాడు లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.
- అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 10.35కు సభాస్థలికి చేరుకుంటారు.
- ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభం అనంతరం.. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సమావేశమవుతారు.
- 12.15కు హెలిప్యాడ్‌కు... అక్కడి నుంచి 12.30 గంటలకు ఉండవల్లిలోని నివాసానికి తిరుగు పయనమవుతారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

చంద్రన్న సభకు అంతా సన్నద్ధం

పీసీపల్లి న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో గుంటూరు లింగన్నపాలెంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సభా వేదిక నిర్మాణంతో పాటు, వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంది. బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అధికారులతో కలిసి సోమవారం సమీక్షించారు. డ్రోన్, సీసీ కెమెరాలతో సైతం నిఘా ఉంటుందన్నారు. సభా పరిసరాలను బాంబు, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్నంగా తనిఖీ చేయించారు. ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తుపై పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

హెలిప్యాడ్‌పై సరిగా నీరు చిమ్మకపోవడంతో ఎక్కువగా దుమ్ము రేగుతున్నట్లు హెలికాప్టర్ సాంకేతిక సిబ్బంది గుర్తించి అధికారులకు చెప్పడంతో... కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్ వెంటనే అక్కడకు చేరుకుని క్షుణ్నంగా పరిశీలన చేయించారు. ఎటువంటి సమస్యా లేకుండా చర్యలు తీసుకున్నారు.

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు

అపార నష్టం... మిగిలింది కష్టం

- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

అల్లూరులో దెబ్బతిన్న వరి పైరును పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

ఒంగోలు కలెక్టరేట్, కొత్తపట్నం, నాగులుప్పలపాడు - న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన కొత్తపట్నం మండలం అల్లూరు, నాగులుప్పలపాడు ప్రాంతాల్లో కేంద్ర బృందం సభ్యులు సోమవారం పర్యటించారు. వరి, పత్తి పంట నష్టాలను పరిశీలించారు. సభ్యులు పి.పొనుసామి బసు, మహేష్‌కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్‌తో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ముందుగా ప్రకాశం భవన్‌కు చేరుకున్నారు. తుపాను కారణంగా నష్టపోయిన పంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వివరాలతో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. వ్యవసాయం, ఉద్యాన రంగాలు; ఆర్‌అండ్‌బీ, పీఆర్ రోడ్లు, నీటి పారుదల ప్రాజెక్టులు, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు శాఖల పరంగా జరిగిన నష్టాన్ని కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు.

మొత్తం కోల్పోయాం...: కొత్తపట్నం, అల్లూరులో రొయ్యల చెరువులను సభ్యులు పరిశీలించారు. అల్లూరులోని దెబ్బతిన్న వరి పంటను చూశారు. వాతావరణం అనుకూలిస్తే పంట చేతికొచ్చేది.. తుపానుతో పరిస్థితి తారుమారైందని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం కట్ట తెగిన చెరువును పరిశీలించారు. జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వివరించారు. నాగులుప్పలపాడులో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. జేసీ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు శ్రీనివాసరావు, గోపీచంద్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 8,313 హెక్టార్లలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు కలెక్టర్ వివరించారు. అన్ని రకాల పంటలు కలిపి మొత్తం 12,570 హెక్టార్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. బాధిత రైతులను ఆదుకోవాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరెడ్డి సభ్యులకు వినతిపత్రం అందజేశారు. స్వాగతం పలికారు.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.361

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పొగాకు వేలంలో వివిధ కారణాలతో 2,070 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. ఎస్‌బీఎస్ రీజియన్‌లోని కేంద్రాలకు మొత్తం 6,709 బేళ్లను రైతులు తీసుకురాగా... వీటిలో 1,210; ఎస్ఎల్ఎస్ పరిధిలో 3,632 రాగా 860 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. టంగుటూరు కేంద్రంలో కిలో గరిష్ఠ ధర రూ.361 పలికింది.

రైతేరాజు 6లో..
బొప్పాయి.. జాగ్రత్తలతోనే లాభమోయి

మహిళా... అందుకో కానుక!

- యూనిట్ల ఏర్పాటుకు రూ.20 లక్షల మేర రుణం
- ఇప్పటికే 1,528 మంది దరఖాస్తు

న్యూస్‌టుడే – ఒంగోలు నగరం

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా... స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పిస్తోంది. ఔత్సాహికులకు భారీ మొత్తంలో బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంది. ఇప్పటివరకు ఆయా గ్రూపులకు ఇస్తున్న కొద్దిపాటి రుణాలను సభ్యులు పంచుకొని చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ మొత్తం పెంచితే పెద్ద యూనిట్ల ఏర్పాటు చేసుకుని... మరికొందరికి ఉపాధి కల్పిస్తారన్న ఆలోచనతో ఇచ్చే వ్యక్తిగత రుణాన్ని రూ.20 లక్షల వరకు పెంచింది.

పట్టణం	యూనిట్ల లక్ష్యం	అందిన దరఖాస్తులు
ఒంగోలు	650	770
మార్కాపురం	244	274
కనిగిరి	124	148
గిద్దలూరు	140	151
దర్శి	60	62
చీమకుర్తి	80	120

బ్యూటీషియన్ శిక్షణలో యువతులు

ఒంగోలు నగరం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, చీమకుర్తి పట్టణాలకు ఈ పథకం వర్తిస్తుంది. యూనిట్ తీరు, పెట్టుబడి వ్యయం, గతంలో తీసుకున్న రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించారా లేదా అన్న అంశాల ఆధారంగా ఔత్సాహికులను ఎంపిక చేసి... అవసరమైన రుణం ఇచ్చేలా బ్యాంకులకు అధికారులు సిఫారసు చేస్తారు.

లక్ష్యానికి మించి స్పందన... జిల్లాలో 1,304 మందికి రుణాలు ఇప్పించాలన్నది లక్ష్యం కాగా... ఇప్పటి వరకు 1,528 మంది దరఖాస్తు చేసుకున్నారు. నెలకొల్పే ప్రాజెక్టు సమగ్ర నివేదికలు సమర్పించారు. బ్యూటీపార్లర్, మిల్లెట్ల ప్రాసెసింగ్, డెయిరీ, ఉత్పత్తుల తయారీ, ఒన్ గ్రామ్ గోల్డ్ షాపు, ఎంబ్రాయిడరీ, హెర్బల్ రిటైల్, టెంట్‌హౌస్, నర్సరీ, రెస్టారెంట్ల ఏర్పాటుకు ఎక్కువగా వచ్చాయి. నిబంధనల మేరకు పరిశీలించి ఎంపిక చేస్తారు. డిసెంబర్‌లోపే కొందరికి రుణాలు ఇవ్వనున్నారు. రానున్న మార్చిలోగా లక్ష్యం పూర్తిచేయాలని మెప్మా ఎండీ తేజ్‌భరత్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై జిల్లా పీడీ శ్రీహరి మాట్లాడుతూ... నెలకు రూ.35 వేలు, ఆపైన ఆదాయం వచ్చే యూనిట్లు నడిపే వారిని పారిశ్రామికవేత్తలుగా పరిగణిస్తారని చెప్పారు.

ముక్కంటికి ప్రణమిల్లి

మార్కాపురం: మార్కండేశ్వరుడికి నవనీతంతో అలంకరణ

కార్తిక మాసం మూడో సోమవారం కావడంతో శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు వేకువజాము, సాయంత్రం వేళల్లో ఆలయాలకు చేరుకుని దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. వేదపండితులు... ఆదిదేవుడికి విశేష అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. పలుచోట్ల శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. – న్యూస్‌టుడే బృందం

PRAGNYA PRIYA FOUNDATION
Empowering Lives through Education & Health

Pragnya Priya Foundation invites applications from eligible **TEACHERS** for the following CBSE affiliated schools.

Name of School	Teaching Post	Posts	Qualifications
Nellore Chandra Reddy High School Kalayakagollu, Nellore	Primary	1	B.Sc. (MPC or BSC) with B.Ed. or D. El. Ed.
	TGT (Biology)	1	B.Sc. (BZC) with B.Ed.
	TGT (Social Science)	1	B.A. (HEC) with B.Ed.

CTET/TET Qualification is mandatory for all Posts.
Apply within 10 days with full particulars and testimonials.
Mail your resume to: **seva@pragnyapriya.org**

దిల్లీలో పేలుళ్లు... జిల్లావ్యాప్తంగా పోలీసు తనిఖీలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి... జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లతో పాటు కీలక కేంద్రాల్లో సోదాలు నిర్వహించారు. తీర ప్రాంతాలపై దృష్టి సారించారు. ప్రధాన దేవాలయాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను జల్లెడ పట్టారు. షాపింగ్ మాళ్లు, కాంప్లెక్సులను తనిఖీ చేశారు. వివిధ మార్గాల్లో జిల్లాలోకి ప్రవేశిస్తున్న వాహనాలను సోదా చేసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. బాంబ్, డాగ్‌స్క్వాడ్‌లను రంగంలోకి దించారు. ఏదైనా వస్తువు అనుమానాస్పదంగా కనిపించినా, అనుమానాస్పద వ్యక్తులు తారసపడినా వెంటనే సమీప పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఒంగోలులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వైకాపా తప్పు... యంత్రాలకు తుప్పు!

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా నిర్వహించేందుకు 2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి చెత్త ఎత్తిపోసే యంత్రాలు, తరలించే ఆటోలను కొనుగోలు చేసింది. లబ్ధిదారులకు అందజేసే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ నిలిచిపోయింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో అవి తుప్పు పట్టి రూ.కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. మరోవైపు లబ్ధిదారులు సర్కారు నుంచి ఏ సాయం అందక విలవిల్లాడుతున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కలెక్టరేట్

రూ.కోట్ల ప్రజాధనం వృథా

ఒంగోలులోని ప్రగతి భవన్‌లో తుప్పు పట్టి పాడైన డ్రెయిన్ క్లీనింగ్ యంత్రాలు

బహుళ ప్రయోజన పథకం...: పల్లెల్లో ఉపాధి లేని వారికి చెత్త సేకరణ ఆటోలను అప్పగించడం ద్వారా ఆసరా కల్పించడం, మరోవైపు గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడం... ఇలా బహుళ ప్రయోజనాలు సాకారమయ్యేలా నాటి తెదేపా ప్రభుత్వం వాహనాలు అందించేందుకు నిర్ణయించింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 35 శాతం రాయితీపై ఆయా వాహనాలను అందించేందుకు దరఖాస్తులు స్వీకరించి అర్హులను ఎంపిక చేసింది. అప్పటికే గ్రామ పంచాయతీలకు వచ్చిన వాటిలో సగానికిపైగా అందజేశారు. తరువాత ఎన్నికల ప్రక్రియ మొదలుకావడంతో మిగతా పంపిణీ నిలిచిపోయింది.

గత పాలకుల తీరుతో నష్టం..: ఆటోలో చెత్త తరలింపు చేసేవారికి నెలకు రూ.10 వేలు చొప్పున, కాలువల్లో పూడిక తీసే డ్రెయిన్ క్లీనింగ్ యంత్రం నిర్వహించేవారికి రూ.25 వేలు చొప్పున ఆయా పంచాయతీలు చెల్లించేలా నిర్ణయించారు. ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. పంపిణీ చేయాల్సిన యంత్రాలను సైతం గాలికొదిలేసింది. డ్రెయిన్ క్లీనింగ్ యంత్రాలను ప్రగతి భవన్‌లో ఓ మూలకు చేర్చారు. చెత్త తరలింపు ఆటోలు ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో తుప్పు పడయ్యాయి. లబ్ధిదారుల పరిస్థితీ అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే రుణం పొందినట్లు దస్త్రాల్లో ఉండటంతో ప్రభుత్వం నుంచి ఇతర సాయం పొందేందుకు అవకాశం లేక వారంతా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ మాట్లాడుతూ... ఆయా వాహనాల మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. పట్టణాల్లో వాటిని వినియోగించేందుకు వీలుగా ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు.

యంత్రాల వివరాలు	సంఖ్య	విలువ (రూ.కోట్లలో)
డ్రెయిన్ క్లీనింగ్	56	3.92
చెత్త తరలింపు ఆటోలు	88	1.32

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై
మోకాలు, తుంటి మరియు వెన్నెముక క్లినిక్ @ ఒంగోలు
Apollo HOSPITALS CHENNAI

లక్షణాలు/పరిస్థితులు:
- మోకాలు మరియు తుంటి కీలు సమస్యలు
- మోకాలు మరియు తుంటి మార్పిడి సర్జరీ గురించి డాక్టర్ అభిప్రాయం కోరువారు
- వెన్నునొప్పి
- వెన్నుపూస జారుట
- ఎసిఎల్ చీలుట
- మోకాలు నొప్పి, తుంటి నొప్పి
- అస్థిబంధకం చీలుట
- స్పాండిలోసిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్

డా. పమ్మి కార్తీక్ రెడ్డి
(డా. మదన్ మోహన్ రెడ్డి బృందం)
MBBS, MS(Ortho), DNB(ఆర్థో)
ఆర్థోప్లాస్టీ మరియు ఆర్థోస్కోపీలో ఫెల్లోషిప్ (జర్మనీ)

శనివారం, 15 నవంబర్ 2025 | ఉ.10.00 గం. - మ.1.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ (చెన్నై) ఇన్ఫర్మేషన్ సెంటర్
2వ అంతస్తు, శాస్త్రి భవన్, (జయరాం హాల్ సర్కిల్ సమీపాన),
(SBI ATM ప్రక్కన), (జిల్లా కోర్ట్ ఎదురుగా),
ఒంగోలు - 523002.
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 94943 68585 / 73581 00952

కీళ్లరుగుతున్నా... కనికరించడం లేదు!

చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి... సంతనూతలపాడు మండలం పి.గుడిపాడుకు చెందిన కుంచాల మూర్తి. తండ్రి వెంకటసుబ్బయ్య పేరిట 1.60 ఎకరాల భూమి ఉండగా... రెవెన్యూ అధికారులు 84 సెంట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అయిదేళ్ల క్రితం దొర్లిన ఈ తప్పిదాన్ని సరిచేయాలని... అప్పటి నుంచి తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల చుట్టూ వందసార్లకు పైగా తిరిగారు. అర్జీలు ఇచ్చినట్లు యాభైకి పైగా రసీదులు ఆయన వద్ద ఉన్నాయి. ఫలితం లేకపోవడంతో... కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మరోసారి అర్జీ ఇచ్చేందుకు సోమవారం ఇలా వచ్చారు. – ఈనాడు, ఒంగోలు

రేపు.. వెలిగొండకు మంత్రి నిమ్మల

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ నెల 12న వెలిగొండ సొరంగాలను పరిశీలించనున్నారు. మంగళవారం రాత్రి 7.30 గంటలకు పెద్దదోర్నాలలోని అతిథి గృహానికి చేరుకుని అక్కడే బస చేస్తారు. తరువాతి రోజు ఉదయం 9.30 గంటలకు ప్రాజెక్టు సొరంగాలను సందర్శిస్తారు. అనంతరం తీగలేరు వాగు వరద కారణంగా గండి పడిన ఫీడర్ కెనాల్‌ను చూస్తారు. తరువాత వెలిగొండ పనులు చేస్తున్న గుత్తేదారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహిస్తారు.

తీరం... లేదు రక్షణ చత్రం!

- భారీ వర్షాల సమయంలో కోత ముప్పు

టంగుటూరు మండలం పసుపుముద్ర వద్ద కోతకు గురైన తీరం

న్యూస్‌టుడే – టంగుటూరు

తరచూ ఏర్పడుతున్న అల్పపీడనాలు, తుపాన్లు జిల్లాలోని సముద్ర తీరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రక్షణ చర్యలు లేకపోవడం, అలల ఉద్ధృతి కారణంగా కోతకు గురై సమీప గ్రామాల వారికి ముప్పు వాటిల్లుతోంది.

కానరాని చర్యలు

టంగుటూరు మండలం పసుపుముద్ర, తాళ్లపాలెం సమీపంలో మాత్రమే కొంతమేర మడ అడవులు ఉన్నాయి. యంత్రాంగం నిర్లక్ష్యంతో ఇవీ కనుమరుగవుతున్నాయి. కొన్ని చోట్ల సరుగుడు, కొబ్బరి తోటలు ఉన్నా వాటి విస్తీర్ణం నామమాత్రమే. అటవీశాఖ సహకారంతో తీరం వెంబడి వనాల పెంపకానికి గతంలో కొన్ని అడుగులు పడినా తరువాత అది ముందుకు సాగలేదు. ఇటీవల తాటి టెంకలు నాటేందుకు చర్యలు తీసుకున్నా... అనుకున్న స్థాయిలో ఇది జరగడం లేదు. ఇప్పటికైనా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఏటా ఇదే పరిస్థితి...

టంగుటూరు మండలం పసుపుకుదురు, కేసుపాలెం పరిధిలో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ గ్రామాల మధ్య పాలేరు, ముసి వాగులు సముద్రంలో కలుస్తాయి. వీటి పరీవాహకాన్ని ఆనుకుని తీరం వెంబడి వేల ఎకరాలు ఆక్రమించి ఆక్వా సాగు చేపడుతున్నారు. దీంతో ఈ పరిధిలో ఎక్కడా మడ అడవులు, సరుగుడు తోటల పెంపకం లేదు. ఇదే ముప్పు తీవ్రతను పెంచుతోంది. భౌగోళిక పరిస్థితుల కారణంగా సింగరాయకొండ మండలం పాకల, ఊళ్లపాలెం తీరంలో ఆటుపోట్ల తీవ్రత ఎక్కువగా ఉండడం సమస్యకు కారణమవుతోంది. సొంత భూములు సైతం కోతకు గురై నష్టపోతున్నామని ఆయా గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఇదే పరిస్థితి ఉంటోందని వాపోతున్నారు.

- జిల్లా తీర ప్రాంతం: 60 కి.మీ.
- ఆ పరిధిలోని గ్రామాలు: 19
- నివాసితులు: దాదాపు 50 వేల మంది

స్టార్ హాస్పిటల్స్ వైద్య నిపుణులను ఇప్పుడు స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, ఒంగోలులో సంప్రదించగలరు
STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad

మీరు ఈక్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- జాయింట్ పెయిన్స్ (తుంటి, మోకాలు, భుజాలు, చీలమండ)
- అన్ని లిగమెంట్ టియర్స్తో సహా స్పోర్ట్స్ గాయాలు
- నాన్ హీలింగ్ ఫ్రాక్చర్స్

డా.ప్రవీణ్ మేరెడ్డి
సీనియర్ కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
స్పెషలిస్ట్ ఇన్ ప్రైమరీ, రివిషన్ హిప్, మోకాలి మార్పిడి, పెల్వి - అస్తబ్యూలర్ ట్రామా



మీరు ఈక్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- ఛాతి నొప్పి
- తిమ్మిరి
- శ్వాస ఆడకపోవుట
- మూర్ఛ
- రాత్రిపూట దగ్గు
- స్పృహ కోల్పోవడం
- గుండెదడ
- కాళ్ళ వాపు

డా. శ్రీకాంత్ ఎర్రం
కన్సల్టెంట్ - ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ

12 నవంబర్ 2025
(ప్రతినెల 2వ బుధవారం అందుబాటులో కలరు)
ఉ॥ 11:00 - సా॥ 05.00
స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ, క్లినిక్స్
వేమూరి మెడికల్స్ వెనుక, సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
అపాయింట్‌మెంట్స్ కొరకు, కాల్ చేయండి:
9063 443 707 9849 133 956
స్టార్ హాస్పిటల్స్ నానక్‌రామ్‌గూడ, బంజారాహిల్స్

(c) eenadu

ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా?

● సాగర్ కాలువపై ప్రమాదకరంగా వంతెన

పొలాలకు చుట్టూ తిరిగి వెళ్లలేక.. ప్రమాదమని తెలిసినా కుంగిపోయిన వంతెనపై నుంచే రైతులు, కూలీలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. మరోవైపు ఉన్న కొద్దిపాటి ఊతం కూడా ఊడిపోయేలా పిల్లర్ కోతకు గురైంది. ఇది కూడా కూలిపోతే తమ ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని అక్కడి వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, దొనకొండ

కుంగిన వంతెన వద్ద కర్రలతో ఏర్పాటు చేసిన నిచ్చెనపై నుంచి దిగుతున్న రైతులు

కొత్తది నిర్మిస్తే తప్ప సమస్య తీరదు

దొనకొండ మండలం దేశిరెడ్డిపల్లె సమీపంలోని సాగర్ కాలువపై ఉన్న వంతెన 2022లో కూలిపోయింది. ఆ సమీపంలోని మూడు గ్రామాల రైతులు ఈ వంతెన దాటి వెళ్తేనే తప్ప వారి జీవనం సాగదు. కాలువ అవతలివైపు 1200 ఎకరాల పంట పొలం ఉంది. పశువులు మేపేందుకు మరో రెండు వేల ఎకరాల భూమి ఉండడంతో అటువైపు వెళ్లక తప్పడం లేదు. కష్టమైనా.. జారిపడి దెబ్బలు తగులుతున్నా ఆరు కిలోమీటర్లు అదనంగా తిరగలేక ఈ మార్గాన్నే ఎంచుకొని కర్రలు ఏర్పాటు చేసుకొని వాటిపై నుంచే వెళ్తున్నారు. ఇటీవల సాగర్ కాలువ నీరు తగ్గడంతో దిమ్మె అడుగుభాగం రాళ్లు, సిమెంటు కొట్టుకుపోయి ఎప్పుడు కూలుతుందో అన్నట్లుగా ఉంది. రోజూ వందల సంఖ్యలో స్థానికులు అటూ ఇటూ దాటుతున్నారు. ఒక్కసారి ఉన్న సగం వంతెన కూలిపోతే ప్రాణ నష్టం తప్పదని పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

కోతకు గురైన వంతెన పిల్లర్

ఇలా వెళ్లొద్దని సూచించాం..

సాగర్ కాలువకు నీటి సరఫరా మార్చిలో ఆగుతుంది. అప్పుడే కొత్త వంతెన నిర్మాణ పనులు మొదలయ్యేలా ఉన్నతాధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. కూలిన వంతెన పైనుంచి వెళ్లకూడదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కొత్త వంతెన నిర్మాణం జరిగేవరకు మరొక వంతెన నుంచి వెళ్లాలని సూచిస్తున్నాం.

- అక్బర్‌బాషా, ఎన్నెస్పీ డీఈ

ఒంగోలు మార్కెట్ కమిటీ ఆదాయం పెంపుపై దృష్టి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ ఆదాయం పెంచడం ద్వారా రైతులకు మెరుగైన సేవలందించవచ్చని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశం సోమవారం ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యేతో పాటు 'ఒడా' ఛైర్మన్ షేక్ రియాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి మార్కెట్ కమిటీ సేవలందించాలన్నారు. ఒడా ఛైర్మన్ రియాజ్ మాట్లాడుతూ నూతన కమిటీ తమ పదవీకాలంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.

● **తీర్మానాలిలా ఉన్నాయి** : మార్కెట్ కమిటీ ముందు భాగంలో రహదారి పక్కన దుకాణ సముదాయాలు నిర్మించి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం పెంచుకోవడం. నగరపాలక సంస్థ స్థలం కేటాయిస్తే కర్నూలు రోడ్డు, నెల్లూరు బస్టాండ్ ప్రాంతాల్లో రైతు బజార్లు నిర్మించి, రైతులకు ఉచితంగా దుకాణాలు కేటాయించాలి. ● త్వరలో పశువైద్యశాలలు నిర్వహించాలని, రైతులు పండించే శనగల కొనుగోలుకు అవసరమైన ప్లాట్‌ఫారం సిద్ధం చేయాలని ప్రతిపాదించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి వరలక్ష్మి, వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాద్, కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల, పక్కన కమిటీ ఛైర్మన్ వెంకట్రావు, 'ఒడా' ఛైర్మన్ షేక్ రియాజ్

కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఏఎన్ఎంలు

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ఒప్పంద 2వ ఏఎన్ఎం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. జీవో నం.60 ప్రకారం వేతనం రూ.27 వేలు ఇవ్వడంతో పాటు; హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఏకగ్రీవంగా సీఐటీయూ జిల్లా కమిటీ ఎన్నిక

దర్శి, న్యూస్‌టుడే: దర్శిలో నిర్వహించిన సీఐటీయూ 13వ జిల్లా మహాసభల సందర్భంగా సోమవారం ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాలం సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ముప్పా రమేష్, కోశాధికారిగా పారా శ్రీనివాసరావులతో పాటు 23 సభ్యులు, జిల్లా ఆఫీస్ బేరర్స్‌తో కలిపి మొత్తం 61 మందితో నూతన కమిటీ ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసినందుకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

53 మందితో ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల యూనియన్‌కు 53 మంది కార్యవర్గంతో కమిటీని ప్రకటించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.రమణకుమారి (నంద్యాల), ప్రధాన కార్యదర్శిగా కె.ధనలక్ష్మి (విజయవాడ), కోశాధికారిగా ఎ.కమల (ఎన్టీఆర్ జిల్లా)ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), వి.సత్యవతి (అనకాపల్లి), డి.అన్నపూర్ణ (నెల్లూరు), పి.ధనశ్రీ (కృష్ణా), జి.అమరావతి (శ్రీకాకుళం), ఎం.శివాని (మన్యం), కె.కల్పన (ప్రకాశం), ఎస్.పద్మ (విశాఖ), ఎం.నాగమణి (అనంతపురం) ఎన్నికయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడిగా పీవీ శివారెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడిగా పీవీ.శివారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. భాజపాకు చెందిన ఆయన ఇటీవల వరకు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా కపిల్‌బాషా



ఒంగోలు గ్రామీణం: రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా షేక్ కపిల్‌బాషా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఒంగోలుకు చెందిన ఆయన ప్రస్తుతం తెదేపా రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గతంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడిగా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొనసాగారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

మాట్లాడుతున్న కుర్తాళం పీఠాధిపతి భారతీ మహాస్వామి, పాల్గొన్న బాబా మందిర నిర్వాహకులు

ఘనంగా భరద్వాజ మాస్టర్ విగ్రహ ప్రతిష్ఠ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని లాయర్ పేట శిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం ఉదయం పది గంటలకు ఆచార్య ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. కుర్తాళం పీఠాధిపతి భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో బృందావనంలో గోపూజ, మాస్టర్ విగ్రహ ప్రతిష్ఠ సాగాయి. ఈ కార్యక్రమంలో మాతాజీ రమ్యానంద భారతి, మందిర నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వినతి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరపాలక సంస్థ హోదాకు అనుగుణంగా ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మేయర్ గంగాడ సుజాత పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను కోరారు. సోమవారం ఆమె విజయవాడలో మంత్రిని కలిసి వివిధ అంశాలపై వినతి పత్రం సమర్పించారు. క్యాడర్ బలానికి అనుగుణంగా పోస్టులు భర్తీ చేయడంతోపాటు, కార్యాలయం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఐడీఎస్ఎంటీ ప్లాట్లలో మిగిలిపోయిన వాటికి వేలం నిర్వహించడానికి అనుమతివ్వాలని కోరారు. అనంతరం పురపాలకశాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

తుపాను బాధితులను ఆదుకోండి: సీపీఎం

ఒంగోలు గ్రామీణం: 'మొంథా' తుపాను ముంపు బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద కేంద్ర బృంద సభ్యులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఒంగోలు నగరంలోని 15 డివిజన్ల పరిధిలో 50కు పైగా కాలనీలు ముంపునకు గురైనట్లు విన్నవించారు. సమగ్ర విచారణ జరిపి వరద బాధితులకు నిత్యావసర సరకులు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జీవీ.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, సయ్యద్ హుస్సేన్, రఘురామ్ పాల్గొన్నారు.

పంట నియంత్రణపై సూచనలిస్తున్న వేలం కేంద్రం నిర్వహణాధికారిణి తులసి

అధిక విస్తీర్ణంలో పొగాకు సాగు వద్దు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకు బోర్డు అనుమతి మేరకు మాత్రమే రానున్న సీజన్‌కు పంట ఉత్పత్తి చేయాలని ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఎస్.రామారావు సూచించారు. ఒంగోలు రెండో వేలం కేంద్రంలో సోమవారం పొగాకు అమ్మకాలు పూర్తయిన నేపథ్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాదిలా అధిక విస్తీర్ణంలో పొగాకు పంట సాగు చేసి, నష్టాలు తెచ్చుకోవద్దన్నారు. నాణ్యమైన పంటను ఉత్పత్తి చేయడం ద్వారా మార్కెట్‌లో మంచి ధరలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. మార్కెట్ సంక్షోభం దృష్ట్యా బ్యారన్, పొలం కౌలు పెంచుకోవద్దన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని సూచించారు. అనంతరం వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి పంట నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ రాజుదొరై, పలు కంపెనీల ప్రతినిధులు కోటిరెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

'కూటమి పాలనలో రాష్ట్రం అధోగతి'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. చంద్రబాబు, జగన్, పవన్ ముగ్గురూ ప్రధాని మోదీకి అనుకూలంగా మారిపోయారన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ ముగ్గురూ వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నారన్నారు. ఓట్ చోరీ ద్వారానే భాజపా వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల తుపానుకు నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈనెల 20 నాటికి మండల, అనుబంధ సంస్థల కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకరరెడ్డి, నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి

వరి.. ఇలాగైతే అందిస్తుంది సిరి

న్యూస్‌టుడే, దర్శి

తుపాను అనంతరం జిల్లాలో అన్నదాతలు సాగు చేస్తున్న వరిలో చీడపీడల సమస్య అధికంగా ఉంది. వీటిని సరైన సమయంలో నివారించకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. తగు నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా దిగుబడులు తగ్గకుండా చేయవచ్చని దర్శి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ వివరించారు.

◗ ప్రస్తుతం వరిలో ఆకుచుట్టు పురుగు సమస్య అధికంగా కనిపిస్తుంది. దీని కారణంగా ఆకులు తెల్లగా మారి, పెరుగుదల తగ్గుతుంది. నివారణకు పిలక దశలో క్లోరీఫైరిఫాస్ 2 మి.లీ, లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

◗ వరినాట్లు ఆలస్యంగా వేసిన ప్రాంతాల్లో ఉల్లికోడు తెగులు అధికంగా ఉంది. దీని నివారణకు ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి 2 మి.లీ. పిచికారీ చేయాలి.

◗ వర్షాల అనంతరం వరిలో దోమ ఎక్కువగా కనిపిస్తుంది. దోమ కారణంగా పలు తెగుళ్లు సోకే ప్రమాదం ఉంది. నివారణకు పైమెట్రోజైన్ 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

◗ ఆకు ఎండు తెగులు కూడా ఎక్కువగా కనిపిస్తుంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. లీటరు నీటికి, ప్లాంటోమైసిన్ 0.1 గ్రా.10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

◗ వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పైరు తిప్పుకోవడానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ వేయాలి.

మీ కోసం

అధిక వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే నష్టాన్ని తగ్గించుకోవచ్చని కంభం, గిద్దలూరు ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత తెలిపారు. వివిధ దశల్లో ఉన్న పంటను సంరక్షించుకోవడానికి ఆమె పలు సూచనలు చేశారు. –న్యూస్‌టుడే, కంభం

బొప్పాయి.. జాగ్రత్తలతోనే లాభమోయి

◗ **కాయ కోత దశ..:** కాయ కోత దశలో ఉన్నప్పుడు పండు ఈగ ఉద్ధృతి అధికమయ్యే అవకాశం ఉంది. మిథైల్ యుజినాల్ ఎరలను ఎకరాకు 10 నుంచి 15 ఏర్పాటు చేసుకోవాలి. అధిక వానలతో రాలిన కాయలను దగ్గరలోని టూటిఫ్రూటి పరిశ్రమకు తరలించాలి. వానలతో భూమి కోతకు గురై సారం తగ్గుతుంది. సిఫార్సు చేసిన ఎరువులను 5 నుంచి 10 శాతం అధిక మోతాదులో వేసుకోవాలి. సూక్ష్మ పోషకాలైన జింక్ సల్ఫేట్ 2.5 గ్రా. లీటర్ నీటికి, బోరాన్ 1 గ్రా. లీటర్ నీటితో పాటు యూరియా 10 గ్రా. లీటర్ నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

◗ **కాండం కుళ్లు..:** వేర్లు, మొదలు మెత్తగా మారి కుళ్లిపోతాయి. కాయలున్న చెట్లకు ఆశించినా నష్టం అధికంగా ఉంటుంది. దీని నివారణకు మొక్క మొదలు దగ్గర నీరు నిలిచి ఉండకుండా చూడాలి. బోర్డోమిశ్రమం 1 శాతం లేదా అలియేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి మొదలు తడపాలి. వారం రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు ఇలా చేయాలి. లేదా 10 గ్రా. ట్రైకోడెర్మా పొడిని లీటర్ నీటిలో కలిపి బొప్పాయి మొక్కల మొదలు చుట్టూ నేల బాగా తడిసేలా పోయాలి. లేదా కిలో ట్రైకోడెర్మావిరిడి శిలీంద్రం, 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేపపిండి, కిలో బెల్లం నీటిని 10 రోజులు మాగనిచ్చి చెట్ల పాదుల్లో వేయాలి.

తుపాను ధాటికి దెబ్బతిన్న బొప్పాయి తోట

రైతేరాజు

సంప్రదాయ పంటల సాగుతో నష్టాలను చవిచూసి పొగనారు మళ్ల సాగువైపుకు మరలి మంచి లాభాలు సాధిస్తున్నారు బేస్తవారపేట మండలంలోని సలకలవీడు గ్రామానికి చెందిన రైతు బిక్కా లక్ష్మీరెడ్డి. నారు పెంపకంలో అనుసరిస్తున్న విధానాలు, ఇతర వివరాలను ఆయన మాటల్లోనే తెలుసుకుందామిప్పుడు. –న్యూస్‌టుడే, బేస్తవారపేట

ఆదాయం సాధిస్తున్నారు

◗ **1.60 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని..** : 'మండలంలోని చిన్న ఓబినేనిపల్లి సమీపంలో 1.60 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకున్నాం. గిద్దలూరులో ఐటీసీ వారి వద్ద నుంచి 3 కేజీల పొగాకు విత్తనాలను కిలో రూ. వెయ్యి చొప్పున కొనుగోలు చేశాం. గత సెప్టెంబర్‌లో నాలుగు అడుగుల వెడల్పు, 200 అడుగుల పొడవుతో 60 బెడ్లను తయారు చేశాం. 80 సెంట్లలో తెల్ల బర్లీ, మరో 80 సెంట్లలో బ్యారన్ పొగాకు విత్తనాలను నాటాము. ప్రతి బెడ్‌కు మధ్య కాలువ రూపంలో గ్యాప్ ఉన్నా.. ఆ కాలువ ద్వారా నీరు ఇవ్వకుండా బెడ్లపైనే డ్రిప్పు ఏర్పాటు చేసి నీరు అందిస్తున్నాం. అందుకు గానూ రూ.1 లక్ష వరకు ఖర్చు పెట్టాము. విత్తనాలు, కలుపు, పురుగుమందులు ఖర్చులన్నీ కలిపి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అయింది. 1.60 ఎకరాల్లో 300 మూటల వరకు నారు లభిస్తుంది. ప్రస్తుతం 5 వేల మొక్కలతో కూడిన తెల్లబర్లీ నారు మూట ఖరీదు రూ.1500 ఉంది. 6 వేల మొక్కలు గల బ్యారన్ పొగాకు మూట ఖరీదు రూ.4,800 వేలు ఉంది. చుట్టు పక్కల గ్రామాల రైతులు నేరుగా పొలం వద్దకు వచ్చి నారును కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. గతేడాది రూ.3 లక్షల వరకు ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం మొంథా తుపాను కారణంగా కొంతభాగం నారు దెబ్బతింది. అయినప్పటికీ ఖర్చులన్నీ పోను రూ.2 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.' అని రైతు వివరించారు.

చిన్న ఓబినేనిపల్లి వద్ద రైతు లక్ష్మీరెడ్డి సాగు చేస్తున్న పొగాకు నారుమడి

సమస్య • పరిష్కారం

◗ **సమస్య:** మా పశువులు రెండు చూడితో ఉన్నాయి. వాటికి పారా గడ్డి మేపవచ్చా ? ఇబ్బందులు ఏమైనా ఉంటాయా ? – శ్రీనివాసులు, కందులాపురం

సమాధానం : చూడితో ఉన్న పశువులకు పారా గడ్డిని అచ్చంగా మేపకూడదు. దాంతో పాటుగా పుష్పజాతికి చెందిన పశుగ్రాసాన్ని కలిపి అందిస్తే కాల్షియం తగ్గకుండా ఉంటుంది. యూరియాను ఎరువుగా వాడిన పారా గడ్డిలో ఈసుకు పోయే గుణం కలిగిన కొన్ని పదార్థాలు ఉంటాయి. అందువల్ల చూడి పశువులకు దీన్ని మేపడం శ్రేయస్కరం కాదు.

యోగానంద ప్రసాద్, ఏడీ, కంభం

◗ **సమస్య:** మా జీవాల్లో కొన్ని పగలంతా మేసిన తర్వాత సాయంత్రం గొంతు కింద వాపు వస్తోంది. కారణం ఏమిటి?

– రమణయ్య, కంభం

సమాధానం : జీవాలలో నట్టల నివారణ సకాలంలో చేయించకపోవడంతో జలగలు వంటి అంతర పరాన్నజీవులు అధికమై వ్యాధిని కలుగజేస్తాయి. కాపరులు పేడ నమూనాను సేకరించి, పశువైద్యుని సంప్రదించి తగిన చికిత్స చేయించాలి.

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

అమెరికా ఆధిపత్యంపై పోరు అవసరం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు నిలబడాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. ఒంగోలులోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం 'ట్రంప్ టారిఫ్ విధానాలు, భారతదేశంపై ప్రభావం' అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రంప్ సుంకాల యుద్ధాన్ని నిలువరించకపోతే దేశం వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయడం జరుగుతుందన్నారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు మాట్లాడుతూ, వివిధ దేశాలపై అమెరికా సామ్రాజ్యవాదం ఆర్థిక ఆంక్షలతోపాటు, దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తోందన్నారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు ఏవీ.పుల్లారావు, ఎం.రమేష్, జి.శేషయ్య, జయప్రకాష్, ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

యర్రగొండపాలెం న్యూస్‌టుడే: పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లెకు చెందిన పుచ్చకాయల నాగేంద్రబాబు (19) కన్పించడం లేదని బాధితులు ఫిర్యాదు చేశారు. వారి కథనం మేరకు..నాగేంద్రబాబు ఈ నెల 5న ఇంట్లో వారికి చెప్పకుండా వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతని తండ్రి వెంకటేశ్వర్లు సోమవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై సంపత్‌కుమార్ కేసు నమోదు చేశారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

కాలువలో పడి బలవన్మరణం

దర్శి, న్యూస్‌టుడే: సాగర్ ప్రధాన కాలువలో పడి యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దర్శి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన షేక్ సుభానిబాబు, ముంతాజ్‌బేగం దంపతుల చిన్న కుమారుడు **అమీర్‌బాషా**(28) వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పనులు లేని సమయంలో ఖర్చుల నిమిత్తం కొందరి దగ్గర డబ్బులు తీసుకున్నాడు. అప్పులు తీర్చమని వస్తున్న ఒత్తిళ్లతో ఆత్మహత్య చేసుకోవాలని ఉందంటూ తన స్నేహితుల వద్ద తరచూ చెబుతుండేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి అతడు కనిపించలేదు. ఆచూకీ కోసం వెతికే క్రమంలో సాగర్ ప్రధాన కాలువ వద్ద ద్విచక్ర వాహనం, చరవాణి కనిపించాయి. దీంతో అర్ధరాత్రి వరకు గాలించినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం పొదిలి రోడ్డులోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం వద్ద కాలువలో మృతదేహం తేలింది. అతడి సోదరుడు జానీ బాషా ఫిర్యాదు మేరకు.. ఆర్థిక ఇబ్బందులతోనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ బి.కరుణాకర్ తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుమారుడు మృతితో ఆ తల్లిదండ్రులు బోరుమని విలపిస్తున్నారు.

అదుపు తప్పి కిందపడి ద్విచక్ర వాహనదారుడి మృతి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడు చిన్న చెరువు అలుగు వద్ద ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి కింద పడటంతో మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా పెదనందిపాడుకు చెందిన తన్నీరు కోటేశ్వరరావు (55) కొన్నేళ్లుగా సంతనూతలపాడులో నివాసం ఉంటున్నారు. స్వగ్రామానికి వెళ్లాలనే ఉద్దేశంతో అడపాదడపా సామగ్రిని తరలించుకుంటున్నారు. సోమవారం వేకువజామున సైతం తన ద్విచక్రవాహనంపై గ్యాస్ సిలెండర్, ఇంటి సామాన్లు పెట్టుకొని సంతనూతలపాడు నుంచి కామేపల్లివారిపాలెం మీదుగా బయలుదేరారు. సంతనూతలపాడు చిన్న చెరువు అలుగు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెనుకే వస్తున్న అతని కుమారుడు శ్రీనివాసరావు చూసి వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోటేశ్వరరావు మృతి చెందాడు. శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

యర్రగొండపాలెం పట్టణం : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వై.పాలెం పోతురాజు గడ్డకు చెందిన నాగరాజు తన మామ గాలెయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మూలమలుపు వద్ద వెనుక నుంచి దూసుకొచ్చిన బొలెరో వాహనం ఢీకొనడంతో నాగరాజు, గాలెయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. నాగరాజు పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేటకు తరలించారు. నాగరాజు తండ్రి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

ఒంగోలు కర్నూలురోడ్డు చీమకుర్తి హాస్పిటల్ ఎదురులైన్ గ్రౌండ్ ఫ్లోర్ 2000Sft 1వ ఫ్లోర్ 1000Sft బ్యాంకు హాస్పిటల్స్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును పార్కింగ్ కలదు ✆9989919347

EDUCATION

B.Pharmacy, Bachelor of Physiotherapy (BPT), B.Sc, Nursing, GNM Nursing మేనేజ్‌మెంట్ సీట్ల కొరకు సంప్ర: 98669 39320, 70134 48102.

JOBS

HDFC లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్, జీతం. ప్రతినెల ఫారిన్ టూర్ లేదా క్యాష్ బహుమతులు పొందండి వివరములకు. ✆ 93813 41066.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్‌పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలు, తూర్పుకమ్మపాలెం, కాకతీయనగర్ నందు 100గదులు, 50గదులు, దక్షిణం ముఖం. 30 అ||రోడ్ గల స్థలము అమ్మబడును. ✆ 7032868706.

FACULTY/ TEACHERS

English, Science and Social Teachers for 6th,7th, 8th Classes. Attractive Salary. A Historical Reputed School, Chimakurthy. ✆ 83092 31003, 98498 56656

TO LET

COMMERCIAL

Commercial Property For Rent in Kurnool Road Prime Area 18X72 South Facing 3 Stairs Building OPP: Joy Alukkas Jewellery (Old Medal) Next to AMBICA LIFE STYLE. 9849115672, 9849119754.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం తన నివాసగృహంలో 74 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 32,26,235 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, సహకార బ్యాంకు ఛైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ఆరు మండలాలకు చెందిన తెదేపా పట్టణ అధ్యక్షులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఎస్సీ కమిషన్ సభ్యుడిగా గౌతంరాజ్

యర్రగొండపాలెం : రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిగా వై.పాలెం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి డా.పాకనాటి గౌతంరాజ్ నియమితులయ్యారు. త్రిపురాంతకానికి చెందిన ఈయన 2019 ఎన్నికల్లో జనసేన తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. గత ఎన్నికల్లో కూటమికి మద్దతుగా పనిచేశారు. విజయవాడలో వైద్యుడిగా సేవలందిస్తూనే రాజకీయాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు.

సగర సంక్షేమ డైరెక్టర్‌గా ఆరేపల్లి

కంభం, న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన తెదేపా నాయకుడు ఆరేపల్లి మల్లికార్జునను సగర, ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన ఇరవై ఏళ్ల నుంచి పార్టీలో ఉన్నారు. ఆయన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అనుచరునిగా కొనసాగుతున్నారు.

నిలిచిన సర్వసభ్య సమావేశం

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ప్రజాప్రతినిధుల తీరుతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీనికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. తాము గతంలో చేసిన పనులకు అధికారులు బిల్లులు పెట్టడం లేదంటూ వారు నిరసనకు దిగారు. తాము వైకాపా పార్టీకి చెందిన వారు కావడంతోనే వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. దీనికి ఎంపీడీవో అన్నమ్మ స్పందించి.. బిల్లులు చెల్లిస్తామని చెప్పినా సభ్యులు శాంతించలేదు. సభ సజావుగా జరిగే అవకాశం లేకపోవడంతో నిలిపివేస్తున్నట్లు ప్రకటించి ఎంపీపీ వెళ్లిపోయారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు ఉర్దూ మాధ్యమం అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ఇది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరనారాయణ: సుబ్రహ్మణ్యం, సీఆర్పీ మురళీమోహన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

కంభం, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై దాడికి యత్నించిన లాయర్ రాకేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం కందులాపురం కూడలిలోని ఆ సంఘ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు షాలెంరాజు, జయరాజ్, ఆనంద్, రాజారత్నం, ప్రభాకర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యం హైరానా.. నరకానికి చిరునామా

అండర్‌పాసుల వద్ద అష్టకష్టాలు

న్యూస్‌టుడే, రాచర్ల, కంభం :

సంగపేట అండర్‌పాస్ వద్ద నిలిచిన నీరు

ఆ గ్రామాల వారు ప్రయాణమంటేనే బెంబేలెత్తుతున్నారు. వంతెనల కింద మోకాలి లోతులో నీరు చేరడంతో.. అటుగా వెళ్లే ద్విచక్ర వాహనాలు మధ్యలోనే నిలిచిపోతున్నాయి. సైలెన్సర్లలోకి నీరు చేరడంతో వారంతా బతుకుజీవుడా అంటూ తోసుకుంటూ వస్తున్నారు. చిన్నపాటి వానకే.. మాకు ఈ కష్టాలేమిటని ప్రయాణికులు, భక్తులు వాపోతున్నారు.

రైల్వే అండర్‌పాసుల వద్ద మోకాలి లోతులో నీరు నిలిచిపోతుండటంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వాటిల్లోకి నీరు చేరింది. కంభం, రాచర్ల మండలాల్లోని పలు గ్రామాలవాసులు ఆ నీటిలో నుంచే అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. రాచర్ల మండలంలోని సంగపేట వద్ద పరిస్థితి మరింత దుర్భరంగా ఉంది. ఆ మార్గంలో వెళుతుంటే వాహనాలు నిలిచిపోతున్నాయని చోదకులు వాపోతున్నారు. దీంతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని వారంటున్నారు. సోమిదేవుపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో సిద్ధి భైరవేశ్వరాలయానికి వెళ్లే దారిలోని అండర్ పాస్‌లోకి బురద నీరు చేరింది. మోకాలి లోతున ఉండడంతో ఆలయానికి వెళ్లే వారు అష్టకష్టాలు పడుతున్నారు. కార్తిక మాసం కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఈ మార్గంలో వస్తుంటారు. రామాపురం సమీపం, కంభం మండలం కందులాపురం కాలనీ, సూరేపల్లి తదితర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి అండర్ పాస్‌ల వద్ద నీటిని బయటకు తోడించాలని స్థానికులు కోరుతున్నారు.

సోమిదేవుపల్లి వద్ద బురద నీటిలోంచి...

అవీ.. ఇవీ.. అన్నీ..

నేడు స్త్రీ శక్తి వరం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు పట్టణంలోని కుసుమ హరనాథ మందిరంలో మంగళవారం ఉదయం 9 గంటలకు స్త్రీశక్తి వరం కార్యక్రమం చేపడుతున్నట్లు పరంజ్యోతి నిర్వాహకులు తెలిపారు. ఓర్పు, పట్టుదలతో విజయతీరం చేరడంపై వారికి వివరిస్తామన్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

మద్యం సీసాలు స్వాధీనం

కంభం, న్యూస్‌టుడే : అర్ధవీడు మండలం దొనకొండలో గొలుసు దుకాణం నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని సోమవారం అదుపులోకి తీసుకొని 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి తెలిపారు. గొలుసు దుకాణం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మరింత బాధ్యతగా అటవీ సంరక్షణ

మార్కాపురం: అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఫారెస్ట్ రేంజర్ పిచ్చిరెడ్డి, సిబ్బంది

మార్కాపురం గ్రామీణం, మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: అడవుల సంరక్షణలో సిబ్బంది కృషి ప్రశంసనీయమని, వారు మరింత బాధ్యతగా ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమని ఫారెస్ట్ రేంజర్ పిచ్చిరెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మార్కాపురం అటవీ శాఖ డివిజన్ కార్యాలయంలో సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అటవీ సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో కొర్రపోలు రేంజ్ అధికారి బాజా రహంతుల్లా, డిప్యూటీ ఆర్వో నాగరాజు, పరిపాలనాధికారి బాజా మొహిద్దీన్, డీఆర్వోలు సాయికుమార్, శ్రీనివాసులు, డివిజన్‌లోని ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్డు పరిశీలన

రోడ్డు అంచులు పరిశీలిస్తున్న ఈఈ శ్రీనివాసరావు

ఈనాడు కథనానికి స్పందన

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం - పుల్లలచెరువు ప్రధాన రహదారికి రూ.2.7 కోట్లు మంజూరు కాగా, పనులు చేపట్టారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ రోడ్డు దెబ్బతింది. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 8న 'రహదారికి రూ.కోట్లు.. రెండు నెలలకే తూట్లు' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన ర.భ శాఖ ఈఈ శ్రీనివాసరావు సోమవారం ఈ రోడ్డును పరిశీలించారు. మరమ్మతులు త్వరలో చేపడతామన్నారు.

హరహర మహాదేవ..!

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

కంభం : చిన్నకంభంలో పూజలు చేస్తున్న భక్తులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మూడో కార్తిక సోమవారం సందర్భంగా పశ్చిమ ప్రాంతంలోని మోక్షగుండం ముక్తీశ్వరక్షేత్రం, పిటికాయగుళ్లలోని పిటికేశ్వరాలయం, పందిళ్లపల్లిలోని వ్యాఘ్రమల్లేశ్వరాలయం, ఒందుట్లలోని భృగుమహేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడాయి. బేస్తవారపేటలోని త్రిలోక పుణ్యక్షేత్రం, కాశీ చంద్రమౌళీశ్వరాలయం, సోమవారపేటలోని శివాలయం శివనామస్మరణతో మార్మోగాయి.

కంభం: తురిమెళ్ల, చిన్నకంభంలోని వీరభద్రస్వామి, రావిపాడులోని రామలింగేశ్వరస్వామి తదితర ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

రాచర్ల: సంతేశ్వర కోన, సిద్ధిభైరవేశ్వరాలయం, రాచర్లలోని రామలింగేశ్వరాలయం, సత్యవోలు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. భక్తులతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సిద్ధి భైరవేశ్వరాలయం వద్ద మహిళలు కోలాటం ప్రదర్శించారు.

పొదిలి: పార్వతీసమేత నిర్మమహేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మహిళలు వ్రతాలు చేశారు. దేవాలయ ఆవరణలోని ఉసిరి, రావి చెట్ల వద్ద కార్తికదీపాలు వెలిగించారు.

పొదిలి : దీపాలు వెలిగించి..

రాచర్ల : సిద్ధి భైరవేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

చిన్నకంభంలో వీరభద్రస్వామి

నీటి నిల్వతో పొగాకు తోటకు చేటు

మాట్లాడుతున్న వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్

పొదిలి, న్యూస్‌టుడే: పొగాకు నారుమడులు, తోటల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.గిరిరాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం వేలం కేంద్రం పరిధిలోని గురుపపాడు గ్రామంలో నారుమడుల యాజమాన్యం, పొగాకు నాట్లు, ఎరువుల వినియోగంపై సాంకేతిక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నారుమడుల్లో నీరు నిల్వ ఉంటే బయటకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళ్లు తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 20 గ్రాములు, ప్లాంటామైసిన్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఆమిస్టర్ మందును పది మి.లీ. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. నాణ్యమైన పొగాకు ఉత్పత్తికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఎస్ఎస్ కంపెనీ ప్రతినిధి సయ్యద్ అష్ఫాక్, సిబ్బంది బసవరాజు, హరిచంద్రప్రసాద్, ఎస్కే ఆశ పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు మరిచారా !



పట్టణంలోని శ్రీకర్ ఆసుపత్రి ఎదురు బజార్‌లో ఇప్పటికీ విద్యుత్తు స్తంభాలు లేవు. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు పక్క వీధిలోని స్తంభాల నుంచి కనెక్షన్ తీసుకోవాల్సిన దుస్థితి. అయితే గాలి వాన వస్తే తీగలు వాలిపోయి విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోందని, తక్షణం తమ ప్రాంతంలో పోల్స్ ఏర్పాటు చేయాలని వారు వాపోతున్నారు.

–న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

నీరంతా రోడ్డు పాలు

పొదిలిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఎన్ఏపీ సంపు నుంచి కనిగిరి వైపు నీటిని సరఫరా పైపులైన్ లీకై నీరంతా వృథాగా పోతోంది. కొత్తూరులోని పెట్రోలు బంకు ఎదురు, గ్యాస్ కార్యాలయం, పెద్దమసీదు సమీప ప్రాంతాల్లో లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో నీరు వదిలినప్పుడు లీకై రోడ్డు పాలవుతోంది. పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పొదిలి

గాలి వీస్తే సరఫరా బంద్

విద్యుత్తు స్తంభం చుట్టూ చెట్లు, పిచ్చిమొక్కల గుబుర్లు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వై.పాలెం పంచాయతీ కార్యాలయం పక్కనున్న రోడ్డు వద్దదీ దృశ్యం. చిన్నపాటి గాలి వీస్తే విద్యుత్తు తీగల నుంచి నిప్పురవ్వలు పడుతున్నాయి. దీంతో సరఫరా నిలిచిపోతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చెట్టు కొమ్మలు కొట్టించి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

విద్యార్థుల క్షేత్ర పర్యటన

పొలాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

కంభం, న్యూస్‌టుడే : తురిమెళ్ల ఎన్ఆర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు సోమవారం క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. వీరభద్రస్వామి ఆలయం, గుండ్లకమ్మ నది, పంట పొలాలు సందర్శించారు. జల వనరులు, పంటలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌నాయుడు, ఉపాధ్యాయిని జ్యోతి లక్ష్మమ్మ, సీఆర్పీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి **ఎం.నవదీప్** ఈ నెల 26న అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నాయకత్వ లక్షణాలు, రాజ్యాంగంపై అవగాహన, రాజ్యాంగ విలువల గురించి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో నవదీప్ ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు.

మార్కాపురంలో పోలీసుల తనిఖీలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో పట్టణంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పట్టణ ఎస్ఐ సైదుబాబు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సిబ్బంది తనిఖీలు చేపట్టారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఉన్న ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు.

పరిశ్రమలతో యువతకు ఉపాధి

పనులు పరిశీలిస్తున్న వై.పాలెం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: గంగపాలెం సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన పనులను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఈ పార్క్ ఏర్పాటు వల్ల యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బయ్య, మండల కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జనపనార

మాట్లాడుతున్న హంజాల్ హుస్సేన్

పొదిలి, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతీ యువకులు జనపనార బ్యాగుల తయారీతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని ఎంఎంఎంఈ సీఐటీడీ కన్సల్టెంట్ సయ్యద్ హంజాల్ హుస్సేన్ చెప్పారు. సోమవారం పొదిలిలో నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జనపనార సంచులు తయారీ, మార్కెటింగ్, వ్యవస్థాపనపై అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్ అర్షద్, ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో వినతుల వెల్లువ

అర్జీలు స్వీకరిస్తున్న పరిపాలనాధికారి రవీంద్రారెడ్డి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు అర్జీలు సమర్పించేందుకు వచ్చారు. కార్యాలయ పరిపాలనాధికారి రవీంద్రారెడ్డి వారి నుంచి వినతులు స్వీకరించారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎక్కువగా భూ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. తమకు రూ. 15 వేలు పింఛన్ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బేస్తవారపేట మండలం ఘంటాపురం గ్రామానికి చెందిన ముగ్గురు దివ్యాంగులు వినతిపత్రం సమర్పించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

ఎంఈవోలకు సూచనలిస్తున్న డీసీఈబీ కార్యదర్శి శ్రీనివాసులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, పిటికాయగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలు, విద్యాశక్తి కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న గ్రంథాలయం గదిని, పుస్తకాలను నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో బేస్తవారపేట, కంభం ఎంఈవోలు ఎన్.మధుసూదన్‌రెడ్డి, సీవీ రమణారెడ్డి, అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, శ్రీదేవి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను డీసీఈబీ కార్యదర్శి మర్రి శ్రీనివాసులు సోమవారం పరిశీలించి వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఎంఈవో కార్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న పథకాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో-1 కె. తులసి మల్లికార్జుననాయక్, ఎంఈవో-2 రాజశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఉన్నారు.

పొగ పెట్టేనా.. కలిసొచ్చేనా!

నారు ధర పెంపుతో రైతన్న దిగాలు

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం :

పొగనాట్లు వేస్తున్న కూలీలు

గతేడాది ఆటుపోట్లను ఎదుర్కొన్న పొగాకు రైతన్నలు మళ్లీ సాగుకు శ్రీకారం చుట్టారు. ఇటీవలి వర్షాలతో భూగర్భ జలం పెరగడంతో మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో పొగనాట్లు ఊపందుకున్నాయి. గతేడాది నష్టాలను కొంతైనా పూడ్చుకునేందుకు వారు సిద్ధమయ్యారు. అయితే పొగ నారు రేట్లు ఆకాశాన్నంటుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.3వేలు ఉండే నారు ఈ ఏడాది రూ.6 వేలకు పెరగడటంతో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని వాపోతున్నారు. విధిలేని పరిస్థితుల్లో రాజమండ్రి, కందుకూరు, ఒంగోలు తదితర ప్రాంతాల నుంచి తెచ్చి నాటుతున్నారు. ఈ ఏడాదైనా గిట్టుబాటు ధరలు లభిస్తాయన్న గంపెడాశతో పనులు చేస్తున్నారు. వర్షాలతో భూములు పదునెక్కడంతో రైతన్నలందరూ ఒకేసారి నారు కొనుగోళ్లకు వెళుతుండటంతో విక్రయదారులు రేటు రెట్టింపు చేశారు. అయితే తాము స్వేదం చిందించి పొగాకు సాగు చేసి బేళ్లు అమ్మకానికి తీసుకెళితే రేట్లను అమాంతంగా తగ్గించి వేస్తున్నారని వారంటున్నారు. ఈసారైనా ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ధర పెంచేయడంతో దిక్కుతోచలేదు

గత ఏడాది కంటే ఈ సారి పొగనారు రేటు విపరీతంగా పెంచేశారు. గతేడాది కేవలం రూ.2నుంచి 3వేలు మధ్య ఉన్న నారు ధర ఈ సారి రెట్టింపు చేసేయడంతో దిక్కుతోచలేదు. గత్యంతరం లేక కొనుగోలు చేశా.

– ఎస్.శివ, రైతు, సీతానాగులవరం, తర్లుపాడు మండలం



(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి పిలుపు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి హాజరు కానున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం వారు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోడేటి పెదఅల్లూరయ్య, మండల భాజపా, జనసేన అధ్యక్షులు ఐవీ సత్యం, జె.రాజశేఖర్, నాయకులు ఎన్‌సీ మాలకొండయ్య, బి. వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎంపాడు మండల తెదేపా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

◗ హనుమంతునిపాడు: లింగన్నపాలెంలో సీఎం చంద్రబాబు సభకు మండలంలోని తెదేపా కార్యకర్తలు, అభిమానులు, కేఎస్ఎస్ సభ్యులు, మహిళలు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం హెచ్‌ఎంపాడులో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్టీ మండల కార్యదర్శి మురహరి నరసయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1,998 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి వేలం కేంద్రంలో సోమవారం కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.360 పలికిందని నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని చవటపాలెం, దాదానాయుడుపాలెం, రామయపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1,186 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 912 బేళ్లను కొనుగోలు చేశారు. మిగిలినవి కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు కనిష్ఠ ధర రూ.60 పలికిందన్నారు.

◗ టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో సోమవారం కిలో గరిష్ఠ ధర రూ.361 పలికింది. సాధువారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు, టంగుటూరు, తూమాడు గ్రామాలకు చెందిన రైతులు 1,465 బేళ్లను తీసుకురాగా.. 1,086 బేళ్లను కొనుగోలు చేశారు. 379 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.60, సరాసరి ధర రూ.236 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

భౌభౌల బెడద తప్పుతుందా..?

న్యూస్‌టుడే, కనిగిరి

• కనిగిరిలో పెరుగుతున్న కుక్కకాటు బాధితులు

ప్రజలు నివసించే చోట, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రుల ఆవరణల్లో వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ నెల ఏడో తేదీన దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. ఇందుకు గాను ఆయా ప్రభుత్వాలు, సంస్థలకు రెండు వారాల సమయం కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో కనిగిరి మున్సిపాలిటీలో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఎందుకంటే పట్టణ పరిధిలో గత మూడు నెల వ్యవధిలో కుక్కకాటుకు గురై సుమారు 60 మంది గాయాలపాలయ్యారు. ఇందులో చిన్నారులు, వృద్ధులు సైతం ఉన్నారు.

ఆదివారం కుక్కకాటుకు గురై వ్యాక్సిన్ కోసం సీహెచ్‌సీకి వచ్చిన బాధితులు

పట్టించామని అధికారులు చెబుతున్నా..

కనిగిరి పురపాలికలో ఏడాది కాలంలో మూడు సార్లు కుక్కలను పట్టుకున్నారు. అయినా ప్రస్తుతం ఏ వీధిలో చూసినా శునకాలు కనిపిస్తున్నాయి. రోజూ మున్సిపాలిటీలోని ఏదో ఒక వార్డులో కుక్క కాటుకు గురైన వారు పట్టణంలోని సీహెచ్‌సీని ఆశ్రయిస్తున్నారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ప్రస్తుతం 100కు పైనే కుక్కలు ఉన్నాయి. వాస్తవంగా వీధికుక్కల నియంత్రణకు పురపాలక సంఘం సాధారణ నిధుల నుంచి కు.ని శస్త్రచికిత్సల కోసం, రేబిస్ వ్యాధి సోకకుండా టీకాలు వేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారు. ఏడాది కాలంలో 200 వరకు కుక్కలు పట్టుకున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నంగానే పరిస్థితి ఉంది.

ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో వీధి కుక్కలు

రహదారులపైనే పశువుల సంచారం..

రహదారులపై తిరుగుతున్న పశువులను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. గతంలో వీటిని పట్టుకుని గోశాలకు తరలించేవారు. ప్రస్తుతం ఏ వీధిలో చూసినా ఆవులు కనిపిస్తున్నాయి. కనిగిరి పట్టణంలోని వాహనాలు, ప్రజల కన్నా, పశువుల సంచారం వల్లే ట్రాఫిక్ చిక్కులు మరింత ఎక్కువ అవుతున్నాయి. దుకాణాల్లోకి వెళ్లి పండ్లు, ఆకు కూరలు, కూరగాయలను లాగేసి తింటున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి పచ్చదనాన్ని మేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలు, పశువుల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్‌ను వివరణ కోరగా.. కుక్కల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు తప్పక అమలు పరుస్తామన్నారు. ఆవులను గోశాలకు తరలిస్తామని తెలిపారు.

త్రిలోచనాయ.. నమశ్శివాయ!

తాళ్లూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా కనిగిరి, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోని పలు శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తాళ్లూరు మండలంలోని మాధవరం గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను కరెన్సీ నోట్లతో అలంకరించారు. తాళ్లూరు, గుంటిగంగ, లక్కవరం, బొద్దికూరపాడు, శివరాంపురం శివాలయాల్లోనూ ఘనంగా పూజలు చేశారు. ◗ పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు సంగమేశ్వర స్వామి దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

◗ సి.ఎస్.పురం: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవ పుణ్యక్షేత్రం భైరవకోనలో భక్తుల రద్దీ నెలకొంది. జలపాతం వద్ద స్నానాలు ఆచరించి కాలభైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకున్నారు. మహిళలు ఉపవాస దీక్షలతో కార్తిక దీపాలు వెలిగించారు. భక్తులకు దాతల సహకారంతో భోజన వసతి కల్పించారు. కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

◗ కనిగిరి: పట్టణంలో శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. కాశీవిశ్వేశ్వర దేవస్థానం, విజయమార్తాండేశ్వర ఆలయం, సాయిబాబా దేవస్థానం,

భైరవకోన జలపాతం వద్ద భక్తులు

మండలంలోని చాకిరాల శివాలయం, పునుగోడు సిద్ధేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీవిశ్వేశ్వర దేవస్థానంలో 101 శివలింగాలకు పాలాభిషేకాలు చేసి, కార్తిక దీపాలు వెలిగించారు.

◗ పామూరు: స్థానిక శ్రీవల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే భక్తులు దీపారాధనలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ◗ దొనకొండ: స్థానిక నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న కాశీవిశ్వేశ్వర స్వామి వారిని పూలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. వచ్చిన వారికి భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందించారు.

తాళ్లూరు: మాధవరంలో పార్వతీ అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకరణ

దొనకొండలోని కాశీ విశ్వేశ్వరస్వామి

సంగమేశ్వర ఆలయాభివృద్ధికి కృషి

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడులో గల సంగమేశ్వర దేవాలయాన్ని రూ.4 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముందుగా ఈవో బైరాగిచౌదరి, అర్చకులు శివనాగశర్మ పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయంతో పాటు సంగమేశ్వర ప్రాజెక్టును కూడా కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. అనంతరం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్తిక వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు రామయ్య చౌదరి, కర్ణ కోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, మన్యం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

దామచర్ల సత్యకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

నెన్నూరుపాడులో ఆర్డీవో పరిశీలన

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెన్నూరుపాడు శివారులో సుమారు రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించారు. దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. సోమవారం ఈ గ్రామాన్ని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న సందర్శించి ఆ స్థలంలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామాంజనేయులును ఆదేశించారు. వెంటనే జేసీబీతో మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

ముండ్లమూరు: మండలంలోని పులిపాడులో అర్ధనారీశ్వర దేవస్థానం వద్ద శివలింగం, దక్షిణామూర్తి విగ్రహం, ధ్వజస్తంభం, యంత్ర ప్రతిష్ఠ, గ్రామంలోని మరోచోట అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో సందడి నెలకొంది. తెదేపా నాయకుడు కడియాల లలిత్ సాగర్, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు వేర్వేరుగా పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

అభయాంజనేయ స్వామికి పూజలు చేస్తున్న లలిత్‌సాగర్, తెదేపా నాయకులు

పాఠశాలలకు దాతల సహకారం అవసరం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందగలుగుతాయని ఎంఈవో రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక ఎస్టీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి రామచంద్రరెడ్డి, సి.ఎస్.పురానికి చెందిన మారెళ్ల రవికుమార్‌లు రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టంను సోమవారం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: తాళ్లూరు మండలం శివరాంపురం ప్రధానవీధి నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. తుంపర వర్షం కురిసినా బురదమయమై రాకపోకలు సాగించడంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.
–వెంకటేశ్వర్లు, శివరాంపురం

✓: వెంటనే అక్కడి సమస్యపై విచారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం.
–షహనాజ్‌బేగం, పంచాయతీ కార్యదర్శి

?: కురిచేడు మండలం పడమర కాశీపురం పంచాయతీలోని ఎస్సీ కాలనీలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ఇంటి నుంచి బయటకు రావాలంటే మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు.
– అనిల్, స్థానికుడు

✓: కాలనీలో వీధి దీపాలు ఎక్కడెక్కడ లేవో పరిశీలించి, రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. - రాజేశ్వరి, సర్పంచి

?: జరుగుమల్లి ఎంపీడీవో కార్యాలయం పక్కనున్న కాలువలో పిచ్చి మొక్కలు ఉండడంతో మురుగు నీరు ఎటూ కదలడం లేదు. దీంతో దుర్వాసన రావడంతోపాటు, దోమలు అధికంగా వ్యాపిస్తున్నాయి. –బాలకోటయ్య, స్థానికుడు

✓: త్వరలోనే కాలువలో పిచ్చి మొక్కలు తొలగించి, దోమలు వ్యాపించకుండా చర్యలు చేపడతాం.
–విద్యుల్లత, పంచాయతీ కార్యదర్శి

?: మద్దిపూడి మండలంలోని వెంకటకృష్ణాపురం బీసీ కాలనీలో బోరు పనిచేయక నీటికి ఇబ్బందిగా ఉంది. –ప్రసాద్, స్థానికుడు

✓: బోరు మెకానిక్‌ను పంపించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –జగదీష్, ఎంపీడీవో

-న్యూస్‌టుడే, తాళ్లూరు, కురిచేడు, జరుగుమల్లి, మద్దిపూడి

దేవస్థానం ఆదాయం రూ.3,45,943

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.3,45,943 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు తెలిపారు. స్వామివారి దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.1,19,490, లడ్డూ ప్రసాదం అమ్మకంతో రూ.36,960, శాశ్వత అన్నదాన పథకానికి విరాళాలు రూ.1,05,528 వచ్చినట్లు చెప్పారు. మహాప్రాకార నిర్మాణానికి రూ.58,449, స్వామివారి పంచామృత అభిషేకాలకు రూ.10,516, స్వామివారి శ్రీపాదకానుకల ద్వారా రూ.15,000 సమకూరినట్లు పేర్కొన్నారు.

ర్యాలీ జయప్రదానికి వినతి

దర్శి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న దర్శిలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఈ మేరకు సోమవారం ర్యాలీకి సంబంధించిన గోడపత్రాలను జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఇతర నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

భూ సమస్యలపై రెండు అర్జీలు

తాళ్లూరు: తమ భూమికి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ఒకరు, పట్టాదారు పాసు పుస్తకం అందజేయాలని మరొక రైతు తహసీల్దారు బీవీ.రమణారావుకు అర్జీలు అందజేశారు. తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేనుకెళ్లాలంటే.. వాగు దాటాల్సిందే!

మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు పందికుంట వాగుకు భారీగా నీరు చేరడంతో అవతలి వైపు పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన మద్దిపూడిలో కొండవైపునకు వెళ్లే పొలాలకు పందికుంట వాగులో నుంచే రైతులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వాగు అవతల సుమారు 600 ఎకరాలపైగా భూముల్లో సజ్జ, బొబ్బర వంటి పైర్లు సాగులో ఉన్నాయి. వరదలకు వాగులో ఇసుక కొట్టుకుపోవడంతో అయిదు అడుగులపైనే నీరు నిలిచింది. దీంతో ఆ పొలాల్లోకి వెళ్లాలంటే రేగలగడ్డ మీదుగా సుమారు 5 కిలోమీటర్లు అదనంగా తిరగాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. గతంలో ఒకసారి వ్యవసాయ పనులకు కూలీలు వెళ్లగా ఒక్కసారిగా కురిసిన వర్షానికి నీరు ఉద్ధృతంగా రావడంతో కూలీలను గ్రామస్థులు రాత్రిపూట తాడు సహాయంతో వాగు దాటించారు. ఇటీవల ఓ రైతు ట్రాక్టరు వాగులో తిరగబడిపోయింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వాగుపైన చప్టా నిర్మించాలని రైతులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, మద్దిపూడి

పందికుంట వాగులో ఉన్న నీరు

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మర్లపాడు విద్యార్థులు

టంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 హాకీ పోటీల్లో ఇటీవల పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చుండూరి చలపతిరావు, పీడీ కౌసల్య, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్వరమే పంట నూర్పిళ్లు పూర్తి చేయాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఈ నెల మూడోవారంలో అల్పపీడనం ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ సూచిస్తున్నందువల్ల రైతులు సత్వరం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో బి.ప్రసాదరావు తెలియజేశారు. వెంటనే పంటల నూర్పిళ్లను ముగించాలన్నారు. లేనట్లయితే పలు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెలుగువారిపాలెం, బొద్దికూరపాడుల్లో సోమవారం ఆయన సజ్జపంట నూర్పిళ్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ముసురు, మంచు వాతావరణం అధికంగా ఉంటే గింజ బూజు పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. నలుపు రంగుకు మారితే నాణ్యత లోపించి గిట్టుబాటు ధరలు దక్కవని చెప్పారు. వీఏఏ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

అకౌంటింగ్‌తో ఉజ్వల భవిష్యత్తు

మద్దిపూడి, న్యూస్‌టుడే: భవిష్యత్తులో అకౌంటింగ్‌కి మంచి అవకాశాలు ఉంటాయని ప్రిన్సిపల్ అల్లూరయ్య తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అకౌంటింగ్ విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఈ శాస్త్రానికి మూలపురుషుడైన లూకా పాసియోలి గురించి, అకౌంటింగ్ వల్ల కలిగే ఉద్యోగ అవకాశాలపైనా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు కామర్స్ అధ్యాపకుడు షేక్.కరిముల్లా, ఇతరులను ఘనంగా సన్మానించారు.

పొలం దారి.. అధ్వానంగా మారి

తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు - సూరాయపాలెం పరిధిలోని రహదారి అధ్వానంగా మారింది. పెద్ద గోతులేర్పడి రాకపోకలకు కష్టతరంగా ఉంది. అది చాలదన్నట్లు ఇటీవల మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు బురదమయమైంది. నిత్యం వందలాది ఎకరాల్లోని సేద్యం పనుల కోసం రాకపోకలు సాగించలేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలోనే రహదారికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, తాళ్లూరు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

బహుమతులు అందజేస్తున్న కేరళ హైస్కూలు ప్రిన్సిపల్ సిబిల్‌మైఖేల్

విజేతలతో శ్రీ ప్రతిభ కళాశాల డైరెక్టర్ నల్లూరి వెంకటేశ్వర్లు

చిత్రం నచ్చింది.. బహుమతి వచ్చింది

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన 'ప్రతిభా' పాటవ పోటీల్లో భాగంగా సోమవారం స్థానిక బండ్లమిట్టలోని కేరళ హైస్కూలులో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు నచ్చిన పండగ' అంశంపై ఏర్పాటు చేసిన పోటీలో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థి అనిల్ ప్రథమ, అదే తరగతికి చెందిన యామిని ద్వితీయ, తౌంఫీక్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సిబిల్ మైఖేల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

● ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం పేర్నమిట్ట వద్దగల శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన పోటీలో ప్రకృతి అందాలు, పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు చిత్రలేఖనం అంశంగా పెట్టారు. ఈ పోటీలో సీనియర్ ఇంటర్ విద్యార్థిని కె.మంజూష ప్రథమ, జూనియర్ ఇంటర్ విద్యార్థి బి.జమున ద్వితీయ, సీనియర్ ఇంటర్ విద్యార్థి బి.సందీప్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ నల్లూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మరమ్మతులు కాకముందు ఎండ్లూరు డొంక వంతెన

రోడ్డు వేసిన తరువాత..

వంతెనకు మరమ్మతులు.. తప్పిన వెతలు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కర్నూల్ రోడ్డుపై వంతెనకు కూటమి ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతులు చేపట్టింది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పాయి.

లారీలు, భారీ వాహనాలతో రోడ్డు ఛిద్రం

స్థానిక ఎండ్లూరుడొంక సమీపంలో వంతెన పూర్తిగా దెబ్బతింది. గ్రానైట్ లారీలు, పెద్ద వాహనాల రాకపోకల రాకపోకలతో పూర్తిగా దెబ్బతింది. చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టుకు పెద్ద ఎత్తున గ్రానైట్ రాళ్లను తరలించారు. రహదారి దెబ్బతింటున్నా రాకపోకలు సాగించారే కానీ అసలు రోడ్డు గురించి పట్టించుకోలేదు. వంతెన కుంగిన ప్రతిసారి మట్టి పోసి మమ అనిపించారు. వంతెన పూర్తిగా కుంగి కనీసం వాహనాలు నడిచేందుకు వీలు లేకుండా తయారైంది. మరో వైపు పక్కనే ఉన్న కళాశాల మురికి నీరు సైతం రావడం, అక్కడే నిలవడంతో మరింతగా దెబ్బతింది. కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో మురికి నీరు రోడ్డుపైకి సైతం ప్రవహించడంతో పాటు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీనిపై స్పందించిన కూటమి ప్రభుత్వం రూ.[illegible]లక్షలతో ఎమర్జెన్సీ [illegible] పనులు. వెంటనే నిధులు మంజూరు చేశారు. వాహన దారులు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా రోడ్డును పగులకొట్టి పైపులు ఏర్పాటు చేసి బాగు చేసి కాస్తంత వాహన దారులకు ఊరటనిచ్చారు. కొద్దిరోజుల్లో టెండర్లు పిలిచి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు బాలాజీనగర్‌లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక, అసమానతలతో కానీ, ఆర్థికపరమైన వ్యత్యాసాల వల్ల కానీ సమాజంలో ఎవరూ న్యాయానికి దూరం కాకూడదన్నారు. ఈ ఉద్దేశంతోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందించనున్నట్లు వివరించారు. చట్టాలు తెలుసుకోవడం వల్ల భవిష్యత్తులో రాబోయే ప్రమాదాలను గ్రహించవచ్చని, తద్వారా క్రమబద్ధమైన జీవితాన్ని ఆచరించవచ్చని సూచించారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షోభ సమయం.. సహకారం అవసరం

◆ సీఎం దృష్టి సారించాలంటున్న గ్రానైట్ పరిశ్రమ నిర్వాహకులు

ఎగుమతులు మందగించడం. రాయల్టీ మొత్తాలను పెంచడం.. నాణ్యమైన ముడిరాయి లభ్యం కాక పోవడం.. ప్రైవేటు సంస్థ సీనరేజి వసూళ్ల ప్రారంభం.. తదితర కారణాల నేపథ్యంలో రెండు నెలలుగా గ్రానైట్ పరిశ్రమలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి తరుణంలో సీఎం చంద్రబాబు నాయుడు నేడు జిల్లాకు వస్తున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై దృష్టి సారించి ఆదుకోవాలని యజమానులు, వ్యాపారులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, చీమకుర్తి, ఒంగోలు

గెలాక్సీ గ్రానైట్ గనులు

దాదాపు 2 లక్షల మందికి ఉపాధి

జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల మందికి గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది. ఈ పరిశ్రమల పరిరక్షణ దిశగా చర్యలు చేపట్టకుంటే తాము మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీనరేజీ వసూళ్లు.. వివాదాస్పదం

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ తదితర చిన్న తరహా ఖనిజాల సీనరేజి వసూళ్లను ఏఎంఆర్ ప్రైవేటు సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. అదే సందర్భంలో అక్టోబర్ ఒకటో తేదీ నుంచి గ్రానైట్ పరిశ్రమల వారు చెల్లిస్తున్న రాయల్టీ మొత్తాలను 30 శాతం మేర పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ ఒకటో తేదీ నుంచి జిల్లాలోని చీమకుర్తి, సంతనూతలపాడు, ఒంగోలు ప్రాంతాల్లోని సుమారుగా 1000 ఫ్యాక్టరీల వారు తమ సంస్థల్లో కార్యకలాపాలు నిలిపి వేసి సమ్మె బాట పట్టారు. 15వ తేదీన సమ్మె విరమించినా ఆ పాటికే వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు తమ సొంత స్థలాలకు వెళ్లిపోయారు. ఎట్టకేలకు పరిశ్రమల యజమానులు ప్రస్తావిస్తున్న సమస్యల అధ్యయనం కోసం కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది.

పూర్తిస్థాయిలో అందని జీతాలు

ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులతోపాటు వివిధ స్థాయిల్లోని ఉద్యోగులు పూర్తిస్థాయిలో జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారు. కార్మికులు వెళ్లిపోవడంతో కూరగాయలు మొదలు అన్ని రకాల వ్యాపారాలు మందకొడిగా సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం తమ సమస్యల పరిష్కారం విషయమై సానుకూలంగా స్పందించాలని పరిశ్రమల యజమానులు కోరుతున్నారు.

విజేతలతో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

ముగిసిన రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో భాగంగా మూడు రోజులుగా స్థానిక నెక్స్ట్‌జెన్ స్కూలులో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. 13 జిల్లాల నుంచి దాదాపు 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. షూటింగ్ అబ్జర్వర్ రాఘవేంద్ర విజేతలను ప్రకటించారు. రాష్ట్రస్థాయి పోటీలు అండర్ 14, 17, 19 కేటగిరీల్లో బాలబాలికలకు విడివిడిగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా విద్యార్థి సిద్ధ ఆరాధ్య 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకుంది. రాష్ట్ర జట్టుకు ఎంపికైన వారు త్వరలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చక్కా వెంకటేశ్వర్లు తెలిపారు.

12న నియోజక వర్గ స్థాయి ర్యాలీ

సంతనూతలపాడు: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12న వైకాపా నియోజక వర్గ స్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తోందని పార్టీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తెలిపారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక సంతపేట సాయిబాబా ఆలయంలో సోమవారం రాత్రి వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తోపాటు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు.

గ్రానైట్ పరిశ్రమల్లో ముడిరాళ్ల పరిశీలన

ఫ్యాక్టరీలో అధికారులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లలో గనుల శాఖ అధికారులు సోమవారం ముడిరాళ్లను పరిశీలించారు. సహాయ జియాలజిస్టు రవి కుమార్, సాంకేతిక సహాయకులు సురేష్‌బాబు, రాజానాయుడు, సిబ్బంది హరిబాబు, నాగేశ్వరరావులతో కూడిన బృందం సభ్యులు నాలుగు ఫ్యాక్టరీలలో రాళ్లను పరిశీలించారు. గ్రానైట్ పరిశ్రమల సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం గనుల శాఖ అధికారులు, ఫ్యాక్టరీ యజమానుల సంఘాల ప్రతినిధులు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన కమిటీ మొదటి సమావేశం ఐటీసీ అమరావతిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో పరిశ్రమల యజమానులు పలు సమస్యలను ప్రస్తావించారు. ఇందులో ప్రధానంగా ముడిరాళ్లకు సంబంధించి సమస్య తలెత్తింది. దీనిపై గనుల శాఖ అధికారులు స్పందిస్తూ ఈ విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అందులో భాగంగా ఏజీ రవికుమార్ సాంకేతిక సహాయకులతో కలిసి సోమవారం నాలుగు ఫ్యాక్టరీలను సందర్శించారు. ఒక్కో ఫ్యాక్టరీలో నాలుగు చొప్పున బ్లాకులను ఎంపిక చేశారు. గెలాక్సీ గ్రానైట్ యజమానుల సంఘం కార్యదర్శి పీఆర్‌పి.రవిచంద్రన్, పెరల్, యాపిల్ గ్రానైట్ క్వారీల యజమానులు చలువాది రాజా, శిద్దా సూర్యప్రకాశరావు, కృష్ణసాయి గ్రానైట్ ఫ్యాక్టరీ ఇన్‌ఛార్జి ఆర్.రాజా, ఫ్యాక్టరీ యజమానుల సంఘం ప్రతినిధులు కాట్రగడ్డ రమణయ్య, యర్రగుంట్ల శ్రీనివాసరావు, అహ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

వేతనం నిలుపుదలపై విచారణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: దొడ్డవరం షెడ్ మిత్రకు నాలుగు నెలల నుంచి వేతనం చెల్లించలేదన్న విషయంపై జిల్లా గ్రామ వార్డు సచివాలయాధికారి సిహెచ్ సువార్త సోమవారం విచారణ చేపట్టారు. దొడ్డవరానికి చెందిన సురేష్ తనకు 4 నెలలుగా సర్పంచి వేతనం చెల్లించడం లేదని జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయగా, సదరు విషయమై విచారణాధికారిగా సువార్తను నియమించారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం మండల డిప్యూటీ ఎంపీడీవో కొండపి రఘుబాబుతో కలిసి దొడ్డవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. వేతనం ఎందుకు చెల్లించలేదని సర్పంచి పూనూరి సుబ్బారావును అడగ్గా కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ షెడ్‌ను లీజుకు తీసుకుని సుమారు రూ.లక్షకు పైగా బకాయి ఉన్నాడని తెలిపారు. తాను ఆరు నెలలు మాత్రమే ఉన్నానని, అది కూడా సర్పంచ్‌కు చెల్లించానని బాధ్యుడు తెలిపాడు. చెల్లించిన రసీదులు అడగ్గా లేవన్నాడు. విచారణాధికారి ఇరువురి వద్ద వివరణను లిఖిత పూర్వకంగా రాయించారు. తుది నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఆమె తెలిపారు

ఎస్.ఎన్.పాడు: పేర్నమిట్టలో రామలింగేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా కార్తిక సోమవారం పూజలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: దేవాలయాల్లో మూడో కార్తిక సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామ స్మరణతో ప్రాంగణాలు మారుమోగాయి. మద్దిపాడుతో పాటు గుండ్లాపల్లి, నందిపాడు, మల్లవరం, దొడ్డవరం, పెద కొత్తపల్లి, ఇనమనమెళ్లూరు శివాలయాల్లో ఆలయాలను విద్యుద్దీపాలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. ● ఎస్.ఎన్.పాడు: సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి దేవాలయంలో అర్చకులు బుచ్చిబాబు శర్మ త్రిపురాంతకునికి పూజలు చేశారు.

● కొత్తపట్నం: కొత్తపట్నంలో శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి ఆలయానికి కార్తిక సోమవారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

వృద్ధాశ్రమానికి విద్యార్థుల వితరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మానవతా విలువలు పెంపొందించడం లక్ష్యంగా సాయిబాబా సెంట్రల్ స్కూలు విద్యార్థులు సేవా కార్యక్రమం చేపట్టారు. వారు సేకరించిన డబ్బులతో పాటు, యాజమాన్యం అందించిన సహకారంతో సరకులు కొనుగోలు చేసి నగరంలోని విశ్వసేవిక ట్రస్ట్, సమత వృద్ధాశ్రమం, ఉషోదయ వృద్ధాశ్రమం, లూయిస్ అంధ విద్యార్థుల పాఠశాల, ఉమా మనోవికాస కేంద్రాలకు ఆహార పదార్థాలు, వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ జీవీ భాస్కర్, ప్రిన్సిపల్ శశిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, మానవతా గుణాలు పెంపొందించడం కోసం ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

పడి పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, స్వాములు

కనుల పండువగా పడి భజన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి హరిహర క్షేత్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారి పడి భజన కనుల పండువగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పడిపై స్వామి వారి ప్రతిమను ఉంచి భజనలు చేశారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సుధాకర్, గోపాల్ గురుస్వామి, అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, సర్వ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

● అయ్యప్ప, సర్వ మాల ధారణ భక్తులకు బూచేపల్లి ట్రస్టు ద్వారా అన్న సంతర్పణ (సద్ది) కార్యక్రమాన్ని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. స్థానిక బీవీఎస్ఆర్ కల్యాణ మండపంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రస్టు ఆధ్వర్యంలో 40 రోజులకు పైగా సర్వ మాలధారణ భక్తులకు అన్న సంతర్పణ చేయనున్నట్లు తెలిపారు.

పాల్గొన్న జడ్పీ అధ్యక్షురాలు వెంకాయమ్మ, తదితరులు

వెంగముక్కపాలెంలో విద్యార్థుల శ్రమదానం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం వెంగముక్కపాలెంలో సేవా కార్యక్రమం చేపట్టారు. వారం రోజులు జరిగే కార్యక్రమాన్ని మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. కళాశాల అధినేత నిడమానూరి కల్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గ్రామంలో రహదారులు శుభ్రపరచి, ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కిషోర్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనమూర్తి పాల్గొన్నారు. అదే విధంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ఆధ్వర్యంలో వారం రోజులుపాటు జరిగే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను సోమవారం ప్రారంభించారు. 150 మంది ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో శిక్షణ పొందనున్నారు. ఇస్రో మాజీ సైంటిస్ట్ టీఎస్ రఘురామ్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

సేవా కార్యక్రమంలో క్విస్ ఫార్మసీ విద్యార్థులు

నూరు శాతం ఫలితాలు సాధించాలి

మద్దిపాడు, న్యూస్‌టుడే: రాబోయే పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కష్టపడాలని ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరావు సోమవారం అన్నారు. మండల పరిధిలో మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మద్దిపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఒక ప్రణాళికను రూపొందించుకుని క్రమశిక్షణతో చదివి నూరుశాతం ఫలితాలను సాధించాలన్నారు. పాఠ్యాంశాల్లో అనుమానాలుంటే ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలన్నారు. నూరు శాతం ఫలితాలు సాధించడంలో విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖాధికారులు ఆంజనేయులు, శ్రీనివాస్‌లతో పాటు మద్దిపాడు పాఠశాల హెచ్‌ఎం మాల్యాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: మద్దిపాడులోని అండర్ పాస్ కింద ఇష్టారీతిన వాహనాలు నిలుపుతున్నారు. దీనివల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాలను తొలగించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించగలరు. **- జి.శ్రీనివాసరావు, మద్దిపాడు**

✓: సిబ్బందిని పంపి అండర్ పాస్ కింద వాహనాలు తొలగింపజేస్తాం. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

- వెంకట సూర్య, ఎస్సై, మద్దిపాడు

?: వెల్లంపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో విద్యుత్తు వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. పగలు వెలగకుండా చర్యలు తీసుకోగలరు.

- చల్లాపల్లి రమేష్, మద్దిపాడు

✓: పంచాయతీ అధికారులతో చర్చించి విద్యుత్తు దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. **- చెన్నారెడ్డి, ఏఈ, మండల విద్యుత్ శాఖ, మద్దిపాడు**

కీలక కూడళ్లు.. పెరగాలి పోలీసు పహారా

● సిగ్నల్స్ వృథా.. స్పందించని అధికారులు

నగరంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బంది తగినంత మంది ఉండటంలేదు. కొన్ని చోట్ల కొద్దిసేపు పర్యవేక్షించి వెళ్లిపోతున్నారు. దీనికితోడు సిగ్నల్స్ కూడా సరిగ్గా పనిచేయడంలేదు. దీంతో వాహన రాకపోకలు ప్రమాదకరంగా సాగుతున్నాయి.

\- న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

నెలలుగా పనిచేయని సిగ్నల్స్

ఒంగోలు పట్టణ వ్యాప్తంగా నాలుగు ప్రధాన కూడళ్లతోపాటు, సిగ్నల్స్ లేనివి 10కి పైగానే ఉన్నాయి. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోవడం, కంట్రోల్ చేయాల్సిన ట్రాఫిక్ పోలీసుల పహారా లేకపోవడంతో ఇష్టానుసారంగా వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. కొద్దీ నెలలుగా కూడళ్లలో సిగ్నల్స్ అలంకారప్రాయంగా మారినా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

మంగమూరు రోడ్డు జంక్షన్‌లో కనిపించని ట్రాఫిక్ కానిస్టేబుల్

మంగమూరు జంక్షన్ మరిచారా..

వాహనాలు రద్దీగా సాగే ప్రాంతాల్లో మంగమూరు రోడ్డు జంక్షన్ ఒకటి. కొన్ని నెలలుగా అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక అటు గుంటూరు, నెల్లూరు వైపు నుంచి వస్తున్న వాహనాల రాకపోకలు ఇష్టానుసారంగా సాగుతున్నాయి. ఆర్టీసి కూడలిలోనూ ఇదే పరిస్థితి. అక్కడ సిగ్నల్స్ పనిచేయక డిపో నుంచి బస్సులు బయటకు వచ్చే సమయంలో వాహనాలు రాకపోకలు ప్రమాదకరంగా సాగుతున్నాయి. ● కర్నూల్ రోడ్డు, ట్రంక్ రోడ్డు వైపు నుంచి వస్తున్న వాహనాలను ఆపడానికి ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

నిత్యం జిల్లా యంత్రాంగం తిరిగే మార్గం

చర్చి సెంటర్ మార్గం నుంచే జిల్లా అధికార యంత్రాంగం మొత్తం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అటు రైల్వేస్టేషన్‌కు, కోర్టు వైపు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలోను ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. ట్రాఫిక్ కానిస్టేబుళ్లు కూడా నిత్యం కనిపించడంలేదని పలువురు వాహనదారులు విమర్శిస్తున్నారు. రోజురోజుకు నగరంలో వాహనాల రద్దీ పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో సిగ్నలింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసే విధంగా చూడటంతోపాటు ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమించి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సనాతన ధర్మం మాటున ప్రజాస్వామ్యం బలహీనం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సనాతన ధర్మం పేరుతో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే రాజకీయాలు నడుస్తున్నాయని స్టడీ సర్కిల్ నిర్వహణ బాధ్యులు ఎం.వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్ 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'సనాతన ధర్మం-సామాజిక అంతరాలు-ప్రజాస్వామ్యం' అంశంపై ఈ నెల 16న నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో సామాజిక అంతరాలు పెరిగిపోయాయన్నారు. వీటిని నివారించడానికి చర్చా వేదిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, బి.రామారావు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న స్టడీ సర్కిల్ ప్రతినిధులు

నటరాజ కళాకేంద్రం అభివృద్ధికి కృషి

మద్దిపాడు: పూర్వీకులు దానం చేసిన భూముల్లో నిర్మించిన కళా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని కళాకేంద్ర పరిరక్షణ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన ఆరి సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడారు. గౌరవాధ్యక్షులుగా ఎంపికైన ఉప్పుగుండూరి నాగేశ్వరావును అధ్యక్షుడితో పాటు ఘనంగా సన్మానించారు. కళా కేంద్ర కమిటీ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కాకుమాను సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా యలమంద, కోశాధికారిగా సత్యనారాయణ నియమితులయ్యారు.

దేదీప్యమానంగా దీపోత్సవ ప్రాంగణం

శివరూపం.. కార్తిక దీపం

వైభవంగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

జ్యోతి వెలిగిస్తున్న పొంగూరు రమాదేవి, చిత్రంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, పట్టాభిరామిరెడ్డి, ఈనాడు నెల్లూరు యూనిట్ ఇన్‌ఛార్జి దుర్గాప్రసాద్

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: చలి దుప్పటి కప్పుకొన్న చీకట్లను చీల్చి.. వెలుతురునిచ్చే కార్తిక దీపాలతో సింహపురి దేదీప్యమానంగా వెలుగులీనింది. శివ కేశవుల కీర్తనలు.. అష్టోత్తరాలతో భక్తుల హృదయాలు పరవశించగా... మహిళలు, పిల్లలు వెలిగించిన దీప కాంతులతో కార్తికశోభ ఇనుమడించింది. నెల్లూరు నగరంలోని వైఎంసీఏ మైదానంలో సోమవారం రాత్రి ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో.. రాష్ట్ర పుర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్నేహపూర్వక భాగస్వామ్యంతో జరిగిన కార్తిక దీపోత్సవం కళకళలాడింది. పెద్ద సంఖ్యలో మహిళలు దీపార్చనలో పాల్గొన్నారు. తొలుత శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం వేద పండితులు బ్రహ్మశ్రీ అవ్వారి వేంకట రామకృష్ణశర్మ, బ్రహ్మశ్రీ దేవరకొండ నాగరాజుశర్మ అవధాని బృందం వేదపఠనం చేశారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి.. లక్ష్మీపూజ, మృత్యుంజయ అష్టోత్తరం పఠించారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి కలిదోషాలను ఎలా తొలగిస్తారో బ్రహ్మశ్రీ ఆకెళ్ల విభీషణ శర్మ తన ప్రవచనంలో వివరించారు.

భక్తి శ్రద్ధలతో గణపతి పూజ

కార్తిక దీపోత్సవంలో భాగంగా జ్యోతి వెలిగించే కార్యక్రమంలో కలెక్టర్ షిమాన్షు శుక్లా, రాష్ట్ర పుర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణపతి పూజ, జ్యోతి ప్రకాశనం, అష్టోత్తరం, దీపలక్ష్మీ పూజా సంకల్పం, వేద స్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. వైదిక కార్య నిర్వాహకులైన పులుపుల వేంకట ఫణికుమార్‌శర్మ, సత్యశర్మలు గణపతికి తొలిపూజ చేశారు.

వేదపండితుల పారాయణం

సంబరం.. సంతోషం

'మంత్రి నారాయణకు నెల్లూరు నగరమంటే ఎంతో ఇష్టం. నెల్లూరును అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిత్యం తపన పడుతుంటారు. ఈటీవీ ద్వారా కార్తిక దీపోత్సవం నిర్వహణ నగర ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంద'ని పొంగూరు రమాదేవి అన్నారు. కార్తిక మాసంలో.. అందులోనూ సోమవారం సామూహికంగా దీపాలు వెలిగించడం ద్వారా నగరంలో సంబరం జరిగినట్లు ఉందని హర్షం వెలిబుచ్చారు.

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

జ్ఞాపికల ప్రదానం

దీపోత్సవానికి సహకరించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఈనాడు నెల్లూరు యూనిట్ ఇన్‌ఛార్జి దుర్గాప్రసాద్ జ్ఞాపికలు అందజేశారు. లక్కీ షాపింగ్ మాల్ మేనేజరు ఊటుకూరి మునేష్, వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మార్కెటింగ్ మేనేజరు క్రాంతికుమార్, సోనోవిజన్ మేనేజరు మనోహర్, ఎ.ఎస్.బ్రాండ్ పూజ నువ్వుల నూనె డిస్ట్రిబ్యూటర్ రాజశేఖర్‌లు జ్ఞాపికలు అందుకున్నారు. ఈటీవీ డిప్యూటీ న్యూస్ కోఆర్డినేటర్ జి.అమరేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

జ్ఞాపికలు అందుకున్న వారితో మంత్రి సతీమణి రమాదేవి

పండ్ల తోట.. లాభాల బాట
..6

గత ఏడాది 3.. నేడు ఒకటో తరగతి

నాగమూర్తి వెంకట రజనీష్

కావలి, న్యూస్‌టుడే: ఆ బాలుడికి తొమ్మిదేళ్లు. గత ఏడాది మూడో తరగతి చదివాడు. ఈ ఏడాది పాఠశాలకు వెళ్లగానే ఉపాధ్యాయులు ఒకటో తరగతిలో కూర్చోబెట్టారు. అదేమంటే విద్యార్థికి అపార్ సంఖ్య లేదని బదులిచ్చారు. అపార్ సంఖ్య ఎందుకు లేదంటే.. ఆధార్ కార్డు తీసుకురాలేదని సెలవిచ్చారు. ఇన్నేళ్లయినా ఆధార్ కార్డు ఎందుకు లేదంటే! కావలి పట్టణం పాతూరుకు చెందిన రజినీకి ప్రసవ సమయంలో ఆరోగ్య సమస్యలు ఏర్పడటంతో చెన్నైకు తీసుకువెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో ఎ.నాగమూర్తి వెంకట రజనీష్‌కు జన్మనిచ్చి ఆమె కన్నుమూశారు. ఇప్పుడు రజనీష్ పాఠశాలకు వెళుతున్నాడు. విద్యార్థులకు అపార్ నంబరు ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇది ఉంటేనే పై తరగతులకు పంపుతారు. రజనీష్ జనన నమోదు తమిళనాడు రాష్ట్రంలో జరిగింది. దాంతో ఇక్కడ ఆధార్ కార్డు ఇవ్వలేదు. దాంతో మూడో తరగతి వరకే అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను చదువుకుంటానని, ఆధార్ కార్డు మంజూరు చేయాలని సోమవారం ఆర్డీవో సన్నీవంశీకృష్ణను వేడుకున్నారు. ఉన్నతాధికారులకు లేఖ పంపి.. వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

మితిమీరిన వేగం గాలిలో ప్రాణం!

జాతీయ రహదారులపైనే 50 శాతం ప్రమాదాలు



ఈనాడు, నెల్లూరు: రహదారులు నెత్తురోడుతున్నాయి. జాతీయ మొదలు.. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ పరిధిలోని అంతర్గత రోడ్ల వరకు ఇదే పరిస్థితి ఉండగా- ఈ ప్రమాదాల్లో ఎక్కువగా మృత్యువాత పడుతున్నది ద్విచక్ర వాహనదారులే కావడం గమనార్హం. అతివేగం, నిద్ర, మద్యం మత్తు, రహదారులు సరిగా లేకపోవడం.. రహదారి భద్రతపై అవగాహన లేమి తదితరాలతో ప్రజలు అర్ధంతరంగా అసువులు బాస్తున్నారు. మరికొందరు వైకల్యం, ఇతర సమస్యల బారిన పడి అల్లాడుతున్నారు. మరికొందరు మంచానికే పరిమితమై నరకం చూస్తున్నారు. ఆర్థికంగానూ చితికిపోతున్నారు.

రెండేళ్లలో...

రహదారులు	ప్రమాదాలు	మృతులు	గాయపడినవారు
జాతీయ	806	515	894
రాష్ట్ర	286	129	298
ఇతర	496	245	440

ద్విచక్ర వాహనదారులే అధికం

గడిచిన రెండేళ్లలో జిల్లాలో 1588 ప్రమాదాలు జరగ్గా.. 50 శాతం జాతీయ రహదారులపైనే జరిగాయి. వీటిలో 31 శాతం మంది ద్విచక్ర వాహనదారులు, కార్లు 19 శాతం ఉండగా, లారీలు అదే స్థాయిలో ఉండటం గమనార్హం. చనిపోయిన వారిలోనూ 42 శాతం జాతీయ రహదారి ప్రమాదాల్లోనే ఉన్నారు.

అతివకు ఆయుధం షీ బాక్స్

న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం): మహిళా ఉద్యోగుల రక్షణకు కేంద్రం ప్రాధాన్యమిస్తోంది. 'షీ బాక్స్' వ్యవస్థ పటిష్ఠతకు చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయడంతో పాటు సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, దుకాణాలతో పాటు వివిధ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లాలో ఇప్పటికే 110 కమిటీలు ఏర్పాటు చేశారు.

అందుకోసం ఓ కమిటీ.. పని ప్రదేశంలో మహిళలపై వేధింపుల నిరోధానికి, సురక్షిత వాతావరణ కల్పనకు కేంద్ర ప్రభుత్వం 2013లో పోష్ చట్టం తెచ్చింది. ఆ మేరకు ప్రతి సంస్థలో ఒక కమిటీని ఏర్పాటు చేసి.. తద్వారా ఉద్యోగినుల సమస్యలు పరిష్కరిస్తారు. కమిటీలో సంస్థ యజమాని ఛైర్మన్‌గా, సీనియర్ మహిళా ఉద్యోగి, ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, న్యాయవాది సభ్యులుగా ఉంటారు. అయిదుగురు సభ్యుల్లో ముగ్గురు మహిళలు కచ్చితంగా ఉండాలన్నది నిబంధన.

15 రోజులకు ఒకసారి..

పది మంది కంటే అధికంగా మహిళా ఉద్యోగులు ఉన్న సంస్థలో ఈ షీ బాక్స్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి 15 రోజులకు ఒకసారి తెరిచి.. అందులో వచ్చిన అంశాలను 30 రోజుల్లో పరిష్కరించాలి. 60 రోజుల్లో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. ఫిర్యాదులు నేరుగా కేంద్రానికి అందేలా 'షీ బాక్స్' పోర్టల్‌నూ రూపొందించారు.

ఎంతో ఉపయుక్తం

నేటికీ ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేధింపులకు గురవుతున్నారు. ఎవరికీ చెప్పుకోలేక లోలోన కుంగిపోతున్నారు. ఇలాంటి వారికి 'షీ బాక్స్' అండగా ఉంది. – షహనాజ్, అడ్మిన్, సఖి వన్‌స్టాప్ సెంటర్

నడవలేని స్థితి న్యాయం కోసం వినతి

ఈమె పేరు.. తిక్కవరపు పద్మావతి. ఊరు.. ముత్తుకూరు మండలం ఈదురువారిపాలెం. వయసు ఎనిమిది పదులు. నడుము నిలవదు.. ఎక్కడికి వెళ్లాలన్నా చేతి కర్రే ఆధారం. భర్త పేరుమీద ఉన్న 1.30 ఎకరాల పొలమే జీవనాధారం. చిన్నకుమారుడికి 50 ఏళ్లు. ఇంకా పెళ్లి కాలేదు. పొలంలో పండే ధాన్యంతో కడుపు నింపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు భూమికి సంబంధించిన కాగితాలు తీసుకుని ఆరేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నాడని.. న్యాయం చేయాలంటూ సోమవారం నడవలేని స్థితిలో ఒంటరిగా వచ్చి అధికారులకు వినతిపత్రం అందించారు. –ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

PRAGNYA PRIYA FOUNDATION
Empowering Lives through Education & Health

Pragnya Priya Foundation invites applications from eligible **TEACHERS** for the following CBSE affiliated schools.

Name of School	Teaching Post	Posts	Qualifications
Nellore Chandra Reddy High School Kalayakagollu, Nellore	Primary	1	B.Sc. (MPC or BSC) with B.Ed. or D. El. Ed.
	TGT (Biology)	1	B.Sc. (BZC) with B.Ed.
	TGT (Social Science)	1	B.A. (HEC) with B.Ed.

CTET/TET Qualification is mandatory for all Posts.
Apply within 10 days with full particulars and testimonials.
Mail your resume to: **seva@pragnyapriya.org**

మైదానంలో.. రాకెట్టే!

బ్యాడ్మింటన్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ

ఇష్టంతో కష్టపడి..

నగరానికి చెందిన **టి.రేవంత్** ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఆరో తరగతి నుంచే బ్యాడ్మింటన్ అంటే ఇష్టం. అప్పటి నుంచే రాకెట్ పట్టుకుని షాట్లు కొట్టడం ప్రారంభించాడు. ఆలిండియా సీబీఎస్ఈ జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్-17 ఎస్‌జీఎఫ్ పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 2025 సౌత్ జోన్ సీబీఎస్ఈ పోటీలు గెలుపొందగా, అండర్-17 దిల్లీలో జరిగిన సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.

రాకెట్ చేత పడితే చాలు.. విజయం సాధించినట్లే.. బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపుతూ జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధిస్తున్నారు.. నెల్లూరు నగరానికి చెందిన జి. సుష్మారెడ్డి, టి. రేవంత్. అతి చిన్న వయసులోనే క్రీడలో ప్రవేశం పొంది శిక్షకుల వద్ద మెలకువలు తెలుసుకుని పట్టు సాధించారు. అటు చదువులోనూ. ఇటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

సబ్ జూనియర్స్ విభాగంలో..

నగరానికి చెందిన **జి.సుష్మా రెడ్డి** నాలుగో తరగతి నుంచి బ్యాడ్మింటన్ రాకెట్ చేత పట్టుకుంది. ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలోని ఇండోర్ మైదానంలో బ్యాడ్మింటన్ క్రీడ నేర్చుకుంది. స్థానిక శిక్షకుడు వెంకటేష్ వద్ద మెలకువలు నేర్చుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధిస్తోంది. ప్రస్తుతం పదో తరగతి చదువుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో ఎన్నో పతకాలు సాధించింది. నెల్లూరులో జరిగిన అండర్-15 రాష్ట్రస్థాయి డబుల్స్‌లో రన్నర్‌గా నిలిచి జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైంది. తిరుపతిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 సింగిల్స్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. అండర్-17 ఏపీ రాష్ట్రస్థాయి పోటీలు అండర్-13 విభాగంలో ఆలిండియా సబ్ జూనియర్ జాతీయస్థాయి పోటీల్లో తృతీయ స్థానాల్లో నిలిచింది.

ఆర్టీసీ బస్టాండులో పార్శిళ్ల తనిఖీ

జిల్లాలో హై అలర్ట్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుళ్లు జరిగిన నేపథ్యంలో జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టారు. హోటళ్లు, లాడ్జిలు, వ్యాపార కూడళ్లు, పార్కింగ్ ప్రదేశాలు, వెయిటింగ్ హాళ్లు, స్టాళ్లు, పార్సిల్ కేంద్రాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్నంగా సోదాలు చేస్తున్నారు. నెల్లూరు నగరంలో ఆరు పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, వై.వి.సోమయ్య, కల్యాణ్‌రాజు, శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, రామకృష్ణ, ఇతర ఎస్సైలు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో సోదాలు

మడి కాదు.. బడే

వర్షమొస్తే కలిగిరి ఉన్నత పాఠశాల మైదానం చెరువును తలపిస్తుంది. బురద రోజుల తరబడి ఆరడం లేదు. విద్యార్థులు గదుల్లోకి వెళ్లేందుకూ ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు ఆటలాడేందుకు అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వం వర్షపు నీరు వెనువెంటనే బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేయడంతో పాటు మెరక చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

షికారుకొచ్చాయ్!

ఇదేమీ రేస్ కాదండోయ్! చెన్నై-న్యూదిల్లీ వయా మనుబోలు రైల్వే స్టేషన్ యార్డుకు వచ్చిన కార్లు. హ్యుందాయ్ సంస్థకు చెందిన వివిధ రకాల 125 వాహనాలు వచ్చాయి. వీటి రవాణాకు అవసరమైన వ్యాగన్లు మరో రెండు రోజుల్లో వస్తాయని రైల్వే అధికారి చిట్టిబాబు తెలిపారు. వరుస కట్టిన కార్లను అటుగా రైలులో ప్రయాణిస్తున్నవారు ఆసక్తిగా తిలకిస్తున్నారు. – న్యూస్‌టుడే, మనుబోలు

వంద రోజులు ఉత్తమ ఫలితాలు

పది విద్యార్థులకు 30వతేదీలోపు సిలబస్ పూర్తి

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

పదో తరగతి పరీక్షల విధానంలో కీలక మార్పులు తెచ్చిన కూటమి ప్రభుత్వం.. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నవంబరు 30 నాటికి సిలబస్ పూర్తి చేసి.. డిసెంబరు 1 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఏ రోజు ఏ పాఠం బోధించాలి? ఏయే పరీక్షలు నిర్వహించాలనే వివరాలతో పాఠశాల విద్యా శాఖ నుంచి అందే ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు జరిగే ప్రత్యేక తరగతుల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

జిల్లాలో ఉన్నత పాఠశాలలు: 1,045
పదో తరగతి విద్యార్థులు: 29,927 మంది

సామర్థ్యాల ఆధారంగా...

ఎఫ్ఏ-1, 2 పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీలుగా విభజించి.. సీ, డీ గ్రూపుల్లోని వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అవసరమైతే వారిని ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా చూస్తారు. అందరికీ డిసెంబరు నుంచి రోజువారీగా పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రత్యేక తరగతుల్లో విద్యార్థుల అభ్యసనం

ప్రత్యేక దృష్టి సారించాం

పదో తరగతి విద్యార్థులు తప్పనిసరిగా అపార్ నమోదు చేసుకోవాలి. త్వరలో వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నాం. ఎఫ్ఏ పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి తీర్చిదిద్దనున్నాం. – ఆర్.బాలాజీరావు, డీఈవో

మా వైద్యనిపుణులను సంప్రదించండి- అపోలో చెన్నై ఆర్థోస్కోపి & మోకీలు మార్పిడి క్లినిక్ నెల్లూరు వద్ద
Apollo HOSPITALS CHENNAI
అవస్థలు/ లక్షణాలు:
- మోకీలు మరియు తుంటికీలు సమస్యలు
- మోకీలు మరియు తుంటి మార్పిడి సర్జరీ కొరకు అభిప్రాయం కావల్సినప్పుడు

డా. మదన్ మోహన్ రెడ్డి
MS(Ortho), FRCS(UK), MD (ఫ్రాన్స్)
కీళ్ళ మార్పిడి, ఆర్థోస్కోపి & రోబోటిక్ మోకీలు మార్పిడి సర్జన్, చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ అపోలో హాస్పిటల్స్, చెన్నై
ఆదివారం, 16 నవంబర్ 2025
ఉ.10.00 గం. నుండి మ.1.00 గం.
అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్ ముత్తుకూరు రోడ్ నెల్లూరు- ఏపీ.
అపాయింట్‌మెంట్ల కొరకు కాల్ చేయండి: 7358100952/9985422583

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

సాంకేతిక బోధన సమగ్ర శిక్షణ

విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న ట్యాబ్‌లు

పాల్ ల్యాబ్‌ల ఏర్పాటుకు 11 పీఎంశ్రీ పాఠశాలల ఎంపిక

న్యూస్‌టుడే, దుత్తలూరు

ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఏఎల్ (పర్సనలైజ్ అడాప్టింగ్ లెర్నింగ్) ల్యాబ్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేస్తోంది. జిల్లాలో 46 పీఎంశ్రీ పాఠశాలలుండగా గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, రాపూరు, ముత్తుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, బోగోలు, చేజర్ల, తోటపల్లిగూడూరు, సంగం, అల్లూరు తదితర మండలాల్లో 11 పీఎంశ్రీ పాఠశాలల్లో పాల్ ల్యాబ్‌ల ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒక్కో పాఠశాలకు 30 వంతున అందించేందుకు 330 ట్యాబ్‌లను సిద్ధం చేస్తున్నారు. వీటిని విద్యార్థులకు ఇచ్చి బోధన చేస్తారు. గణితం, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వాటిలో నిక్షిప్తం చేసి ఉంటుంది. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ట్యాబ్‌లలో ఉంచిన సమాచారం మేరకు ఒక్కో విద్యార్థి అందులో ప్రశ్నలకు సమాధానాలను ఇస్తున్న క్రమంలో వారి సామర్థ్యాల స్థాయిని పరిగణనలోకి తీసుకొని బోధన జరుగుతుంది.

అభ్యసన లోపాల నివారణే లక్ష్యం

సుధీర్‌బాబు, జిల్లా మానిటరింగ్ అధికారి, జిల్లా సమగ్ర శిక్షా అభియాన్

విద్యార్థుల్లోని వ్యక్తిగత అభ్యసన లోపాలు నివారించడానికి పాల్ ల్యాబ్‌లు ఉపయోపడనున్నాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యం మేరకు ముందుకెళుతూ సంబంధిత సబ్జెక్టులపై పూర్తిగా అవగాహన పెంచుకునేలా శిక్షణ తీసుకుంటారు. జిల్లాలో 11 పీఎంశ్రీ పాఠశాలల్లో ట్యాబ్‌లు విద్యార్థులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నాం.

ట్యాబ్‌లు సిద్ధం

11 పీఎంశ్రీ పాఠశాలలకు సంబంధించి జిల్లా కేంద్రానికి వచ్చిన 330 ట్యాబ్‌లను సంబంధిత అధికారులు ఆయా పాఠశాలలకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఒక్కో తరగతికి ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన 30 ట్యాబ్‌ల ఆధారంగా వివిధ స్థాయిల్లో బోధన జరగనుంది. ఆయా సబ్జెక్టుల్లో సులువుగా విద్యార్థులు పాఠ్యాంశాలను నేర్చుకునేలా సాఫ్ట్‌వేర్‌ను తయారుచేశారు.

పండ్ల తోట.. లాభాల బాట

న్యూస్‌టుడే, వరికుంటపాడు

మెట్ట ప్రాంతంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాట పట్టారు మండలంలోని నార్తుకొండాయపాలెం గ్రామానికి చెందిన ముజ్జె నరసింహులు. ఆయనకున్న ఒకటిన్నర ఎకరాలో బత్తాయి, అరెకరాలో సన్న నిమ్మ సాగుచేశారు. నిమ్మ మొక్కలు పెరిగే వరకు అంతర సాగుగా పూల తోటలు పెంపకం చేపట్టారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో వీటిని పెంచుతున్నారు. దీంతో నాణ్యమైన ఉత్పత్తులు వస్తున్నాయి. ఎకరంలో ఆరేళ్ల కిందట బత్తాయి మొక్కలు నాటారు. ఏటా రూ. 20 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. ఇవి పోను రూ. లక్ష వరకు లాభాలు సాధిస్తున్నారు. భూమిలో సత్తువకు 30 రకాల విత్తనాలను పంటగా వేసి పెంచి కలియదున్నుతున్నారు. దీంతో మొక్కలకు పోషకాలు సహజసిద్ధంగా అందుతున్నాయి. తెగుళ్ల ఆశించకుండా కషాయాలను సొంతంగా తయారుచేసి వినియోగిస్తున్నారు. నాణ్యమైన ఉత్పత్తులు రావడంతో మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందుతున్నారు. నిమ్మ తోటలో పెంచిన బంతి పూలపై ఏడాదికి రూ. 10 వేలు పెట్టుబడి పెడుతున్నారు. ఇవి పోను రూ. 50 వేల వరకు లాభాలు గడిస్తున్నారు. జీవామృతం సొంతంగా తయారుచేసి 15 రోజులకోసారి పంటలపై పిచికారీ చేస్తున్నారు.

బత్తాయి తోట

సమస్య- సమాధానం

ప్రశ్న: వరి నాట్లు వేశాక జింక్ సల్ఫేట్ వేసి దమ్ము చేశాక ఎన్ని రోజులకు ఫాస్ఫేట్ చల్లాలి? - శేషయ్య, అల్లూరు

జవాబు: కనీసం వారం రోజుల తరువాత ఈ ఎరువు వేసుకుంటే మంచిది.

ప్రశ్న : నారుమడిలో ఎన్ని రోజులకు గుళికలు వేయాలి? - పోలయ్య, అల్లూరు

జవాబు : నాట్లు వేసేందుకు వారం రోజుల ముందుగా వేస్తే మేలు.

ప్రశ్న : జిలకర మసూర నారు 26 రోజులకు నాటవచ్చా? - రవికుమార్, అల్లూరు

జవాబు : ఇబ్బంది లేదు. వేసుకోవచ్చు.

ప్రశ్న: నారుమడిలో మోము పిప్పి రాకుండా ముందుగా ఏ మందులు వాడాలి. - రామయ్య, అల్లూరు

జవాబు : నారుమడిలోనే 3జి లేదా 4జి గుళికలు చల్లాలి.

(రైతుల సందేహాలకు అల్లూరు మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సమాధానాలు ఇచ్చారు.)

- న్యూస్‌టుడే, అల్లూరు

రైతేరాజు

మిరప.. పండిందిగా..

వింజమూరు, న్యూస్‌టుడే: మండలంలోని చింతలపాలేనికి చెందిన సన్నాల వెంకటేశ్వర్లు పచ్చి మిరప సాగుచేసి అధిక దిగుబడి సాధించి లాభాలు గడించారు. ఎకరా పొలంలో కారికేయ 2045 రకం జులై నెలలో సాగుచేసి లాభాలు పొందారు. విత్తనాలు తెప్పించి నారు పెంచి ఎకరాకు సుమారు తొమ్మిది వేలకు పైగా మొక్కలు నాటారు. కలుపు నివారణ, పురుగుల తాకిడి అదుపుచేసేందుకు అధికారుల సూచనలతో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. నాటిన 60 రోజుల తర్వాత తొలి కోత వచ్చింది. ఎకరాకు నాలుగు కోతల్లో 120 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. మరో నాలుగు కోతలు వచ్చే అవకాశం ఉంది. ఒక్కో కోతకు సగటున 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది కేజీ రూ. 15-35 వరకు అమ్మారు. మొత్తంగా రూ. 2.50 లక్షల రాబడి వచ్చింది. ఖర్చులు రూ. 1.50 లక్షలు పోను ఇప్పటికి రూ. లక్ష నికరాదాయం వచ్చింది. ఇకపై వచ్చే కోతలపై ఆదాయం అదనం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చి మిర్చి సాగు ఈ ఏడాది లాభదాయకంగా ఉందన్నారు. వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడి నుంచే నేరుగా నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి మార్కెట్లకు పంపుతారన్నారు. ఉద్యానాధికారి షేక్ మాల్ల మాట్లాడుతూ పచ్చిమిర్చి వింజమూరు సబ్ డివిజన్ పరిధిలో సుమారు 50 ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు.

మిరప తోట.. (అంతరచిత్రంలో) వెంకటేశ్వర్లు

మెట్ట రైతులకు చిరుధాన్యం

చేజర్ల, న్యూస్‌టుడే: ప్రతికూల పరిస్థితుల్లో రైతులకు సజ్జ సిరులు కురిపిస్తోంది. భారతీయ చిరుధాన్య పరిశోధన సంస్థ రూపొందించిన ఏబీవీ-04 సజ్జ సాధారణ రకాల కన్నా అధిక దిగుబడినిస్తోంది. వర్షాధారంగా ఎకరానికి సగటున 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడినిస్తోంది. మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామానికి చెందిన దశరథరామిరెడ్డి పదెకరాల్లో తొలకరిలో సజ్జ వేశారు. పంట మధ్యలో తీవ్రమైన బెట్ట పరిస్థితులు ఎదురైనా ఎకరానికి 12 క్వింటాళ్ల చొప్పున దిగుబడి సాధించారు. క్వింటాల్ రూ. రెండు వేల చొప్పున విక్రయించారు. ఎకరానికి రూ. 24 వేల రాబడి వచ్చింది. సాగుఖర్చులు రూపేణా రూ.12 వేలు పోగా, 12 వేలు నికరాదాయం వచ్చింది. తొలకరిలో పొలాన్ని దుక్కి చేసి ఎకరానికి మూడు కిలోల చొప్పున విత్తనాలు విత్తారు. 54 కిలోల యూరియా 36 కిలోల డీఏపీ, 20 కిలోల పొటాష్ వేశారు. సాధారణంగా సజ్జకు క్రిమిసంహారక అవసరం ఉండదు. మూడు నెలల్లో కోతకు వచ్చింది. కంకులు కోసి నూర్పిడి చేయటం లేదా, యంత్రంతో కోయవచ్చు. సమాన సాంద్రతలో ఒకటి, రెండు సాగునీటి తడులు ఇవ్వగలిగితే ఎకరానికి 15 క్వింటాళ్లకు పైగా దిగుబడి సాధించవచ్చని దశరథరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ధర తక్కువగా ఉన్నందున ఆదాయం తగ్గిందని మద్దతు ధరకు అమ్మితే మంచి లాభాలు వచ్చేవని రైతు తెలిపారు.

సిరిమల్లె పూసింది

అల్లూరు, న్యూస్‌టుడే: మల్లె పూల తోటపై లాభాలు పొందుతున్నారు నార్తుమోపూరు ప్రాంతానికి చెందిన శీనయ్య. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి మంచి లాభాలు సాధిస్తున్నారు. ఏడాదికి రూ. 50 వేల వరకు ఆదాయం గడిస్తున్నారు. 50 సెంట్లలో నాలుగేళ్లుగా పెంచుతున్నారు. సేంద్రియ విధానం ఆచరించడంతో దిగుబడులు తక్కువగా ఉన్నట్లు రైతు శీనయ్య వివరించారు. మొక్కలు నాటడానికి ముందు సారవంతమైన చెరువు మట్టి తీసుకొచ్చి నింపారు. పలమనేరు నుంచి అంటు మొక్కలు తీసుకొచ్చి నాటారు. మొదట్లో పశువుల ఎరువు వారానికి ఒకసారి వేశారు. సహజసిద్ధమైన ఎరువు అందించడంతో పురుగుల బెడద లేదని రైతు వివరించారు. ఆరునెలలకు పూలు వచ్చాయి. రోజుకి ఐదు కేజీల వరకు దిగుబడి వచ్చింది. కేజీ రూ. 400 చొప్పున విక్రయించారు. నిత్యం రూ. రెండు వేల వరకు పూల అమ్మకం ద్వారా వచ్చింది. 45 రోజుల పాటు కోతకు రాగా.. రూ. 1.12 లక్షల రాబడి సమకూరింది. మొక్కల కొనుగోలు, సేద్యం, మందులు తదితర వాటికి రూ. 62 వేల వరకు పెట్టుబడి అయింది. ఇవి పోను రూ. 50 వేలు ఆదాయంగా మిగిలాయి.

ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టరుగా వీరేంద్ర

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా రావెళ్ల వీరేంద్ర కుమార్ సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

భూ సమస్యలపైనే అధికంగా అర్జీలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ ఎం. వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవానీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

14 నుంచి సహకార వారోత్సవాలు

నెల్లూరు(టౌన్): జిల్లాలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సహకార సంఘంలో పతాకావిష్కరణ, సహకార ప్రతిజ్ఞ, ర్యాలీలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో సహకార సంస్థల ప్రాధాన్యతపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, సంఘాల్లో కొత్త సభ్యులను చేర్పుకోవడం, రుణాల మంజూరు, రికవరీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సహకారశాఖాధికారి గురప్ప తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 11,704
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 93,632
వెండి గ్రాము :	రూ. 161.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	128
లేయర్	120
బ్రాయిలర్స్	230
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	254
లేయర్ మాంసం	204

డయల్ యువర్ సీఎండీకి ఏడు సమస్యలు

నెల్లూరు(విద్యు) : డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ కార్యక్రమం సోమవారం తిరుపతి విద్యుత్తు కార్యాలయం నుంచి చేపట్టారు. కార్యక్రమానికి జిల్లానుంచి ఏడుగురు వినియోగదారులు తమ సమస్యలను ఫోన్ ద్వారా తెలిపారని సీఎండీ శివశంకర్ వివరించారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరు, గృహాలకు ఆనుకొని ఉన్న తీగల తొలగింపు, పాఠశాల ప్రాంగణంలో ప్రమాదకరంగాఉన్న విద్యుత్తులైన్లు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగించమంటూ వినియోగదారులు విన్నవించారని తెలిపారు. వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలి

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: అటవీశాఖలో విధి నిర్వహణలో అమరులైన వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని డీఎఫ్‌వో మహబూబ్ బాషా పేర్కొన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని సోమవారం నగరంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అడవులు, సమాజంలోని ఇతర వ్యక్తుల నుంచి ఎటువంటి ఆపద ఎదురైనా బెదరక విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రక్తదాన, వైద్య శిబిరాలు చేపట్టారు. వైద్య శిబిరంలో నారాయణ వైద్య కళాశాల వైద్యులు పాల్గొని సేవలు అందించారు. కార్యక్రమంలో కావలి సబ్ డీఎఫ్‌వో, రేంజర్లు, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్లు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డీఎఫ్‌వో మహబూబ్ బాషా తదితరులు

ప్రతి వినతికి పరిష్కారం: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ప్రతి సమస్యను పరిష్కరించి.. అర్జీదారులకు న్యాయం చేస్తామని ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 134 మంది సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, ఆత్మకూరు, ఎస్‌బీ డీఎస్పీలు వేణుగోపాల్, శ్రీనివాసరావు, న్యాయ సలహాదారుడు శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ సౌజన్య

నగదు తీసుకొని మోసం.. బ్యాంకు ఉద్యోగం ఇప్పిస్తానని నగరానికి చెందిన బెనర్జీ రూ. 10లక్షలు తీసుకుని మోసగించాడని, విచారించి న్యాయం చేయాలని వేదాయపాలెంనకు చెందిన ఓ వ్యక్తి కోరారు. వేణు అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని చెప్పడంతో నిరాకరించానని, దాంతో తన ఫొటోలను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి వేధిస్తున్నాడని చర్యలు తీసుకోవాలని కావలికి చెందిన ఓ యువతి కోరారు. మనుబోలుకు చెందిన రమణయ్య వేధిస్తున్నాడని, అతని నుంచి రక్షణ కల్పించాలని నెల్లూరుగ్రామీణ మండలానికి చెందిన ఓ దివ్యాంగురాలు కోరారు. రాయితీ రుణాలు ఇప్పిస్తానని కొండాపురానికి చెందిన మాలకొండయ్య నమ్మించి రూ. 35వేలు తీసుకుని మోసగించాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఓ మహిళ కోరారు.

ఊళ్లన్నారు.. మట్టి మేశారు!

జగనన్న కాలనీల పేరుతో నిధులు స్వాహా

- మహదేవపురం పంచాయతీ పరిధిలో సుమారు 35 ఎకరాల్లో లేఅవుట్ వేశారు. 1472 మందికి పట్టాలివ్వగా.. 591 ఇళ్లు మంజూరు చేశారు. అందులో 302 పూర్తైనట్లు అధికారులు చెబుతున్నారు. ఇక్కడ సుమారు రూ. 3.6 కోట్లు చదునుకు ఖర్చు చేశారు.
- కందుకూరు మండలంలోని మదనగోపాలపురంలో నాలుగెకరాల్లో జగనన్న కాలనీ ఏర్పాటుచేసి మట్టి లెవలింగ్‌కు రూ. 33 లక్షలు వెచ్చించారు. పక్కనే ఉన్న సాంబన్న కుంట నుంచి మట్టి తోలి పైన ఒక్క లేయర్ మాత్రం మాచవరం నుంచి తోలారు. మొత్తం 5 కి.మీ దూరం నుంచి తోలినట్లు బిల్లులు చేసుకున్నట్లు సమాచారం.

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టణంలో ఇళ్లు లేని పేదలకు ఆరు కిలోమీటర్ల దూరంలోని కొండికందుకూరులో లేఅవుట్ వేసి 587 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. వారిలో ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోలేదు. 13 ఎకరాల భూమిని రూ. 1.7 కోట్లకు కొనుగోలు చేశారు. మట్టి తోలి చదును చేసేందుకు రూ. 1.6 కోట్లు ఖర్చు చేశారు. భూమి కొనుగోలు, చదును, సౌకర్యాల పేరుతో రూ. 4 కోట్లకు పైగా ఖర్చు చేసినా.. ఒక్కరూ ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై విజిలెన్స్ విచారణ సైతం జరిగింది. కందుకూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి. బహిరంగ మార్కెట్లో ధరల కంటె అధికంగా పెట్టి భూములు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ స్థలాల్లో వసతుల కల్పన పేరిట రూ. కోట్లు స్వాహా చేశారు. కాలనీల చదునుకు ఉపాధి నిధులు రూ. 25 కోట్లు ఖర్చు చేశారు. నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో 9638 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. అందులో సుమారు 7500 మందికి ఇళ్లు మంజూరు చేశారు. వసతుల లేమి, స్థలాలు దూరంగా ఉండడం వంటి సమస్యలతో లబ్ధిదారులు ముందుకు రాక 3500 ఇళ్ల వరకు రద్దు చేశారు. మిగిలిన వారిలో సగం మందికి ఇష్టం లేకపోయినా బలవంతంగా గుత్తేదారులతో నిర్మాణాలు ప్రారంభింపజేశారు.

కొండికందుకూరు అర్బన్ లేఅవుట్

ఉన్నతాధికారులకు నివేదిక

పి.వి.నారాయణరెడ్డి, డీఈ గృహనిర్మాణ శాఖ.. జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ చేపట్టి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశారు. అక్కడి నుంచి మాకు సమాచారం అందలేదు. అలాగే త్వరలో థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల నాణ్యతపై విచారణ జరుగుతుంది.

తండ్రిని చంపిన కుమారుడికి జీవిత ఖైదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఉలవపాడు మండలంలోని చాకిచర్ల గ్రామంలో తండ్రిని చంపిన కుమారుడికి జీవితఖైదు విధిస్తూ ఒంగోలు జిల్లా కోర్టు తీర్పు చెప్పింది. కందుకూరు సీఐ అన్వర్‌బాషా తెలిపిన వివరాల ప్రకారం.. దురుసు ప్రవర్తన కలిగిన కుమారుడు కృష్ణను తండ్రి రమణయ్య పట్టించుకోవడం లేదు. దీంతో కోపం పెంచుకుని 2022 జనవరి 27వ తేదీన ఇనుపరాడ్‌తో తండ్రి తలపై మోది, కత్తితో గొంతు కోసి కృష్ణ హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పట్లో ఉలవపాడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా.. నాటి సీఐ వి.శ్రీరామ్ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో సోమవారం ఒంగోలు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి నిందితుడికి జీవితఖైదు, రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రత్యేక పీపీ పి.పద్మజ కేసు వాదించారు. సీఐ వి.శ్రీరామ్, లైజన్ అధికారి ఏఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లును ఎస్పీ అజిత అభినందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MSME బ్రాంచ్-21228, 3/265, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్వియస్ రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ : 524002

అధీకృత అధికారి వివరములు : శ్రీ కుంచి అమర్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. : 99498 65463

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చర & స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ పవన్ ఆటోమోటివ్స్ మరియు లాజిస్టిక్స్, 1. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి : ఎం.వెంకటేష్ 2. ప్రొప్రయిటర్: శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జీపీఏ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి : ఎం.వసంత కుమార్, రిజిస్టర్డు కమ్ బిజినెస్ అడ్రస్: ఆర్.యస్.నెం.346-బి, 346-సి, 347-బి, కాకుటూరు గ్రామం, వెంకటాచలం మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా. పిన్ కోడ్-524001. హామీదారు/లు: 1. శ్రీమతి ముప్పనేని గాయత్రి, తండ్రి: ఎం.వెంకటేష్, ఫ్లాట్ నెం.101, అస్సెంట్ అపార్ట్‌మెంట్స్, కావూరి హిల్స్, కాకతీయ హిల్స్, మాదాపూర్, తెలంగాణ. పిన్ కోడ్-500081. 2. శ్రీమతి ముప్పనేని గాయత్రి, ప్రానిధ్యం వహిస్తున్న జీపీఏ హోల్డర్: శ్రీ ముప్పనేని వెంకటేష్, తండ్రి: ఎమ్.వసంత కుమార్, డోర్ నెం.1-98-9-12/ఏ1, ఫ్లాట్ నెం.402, జూబ్లీ సైబర్ గ్రాండ్, మాధాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500081

A/c. No/s. 41462469801 (Cash Credit), 41462508739 (Term Loan), and 42649761557 (EDFS)

డిమాండు నోటీసు తేది: తేది.16.05.2025 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2025 నాటికి రూ.5,16,09,015/- + తేది.17.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (తదుపరి జమలు ఉన్నచో తేదివేయబడును)

స్థిరాస్తి వివరములు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పండరీపురం ఏరియా, గుంటూరు గ్రామంలోని డోర్ నెం.30, మున్సిపల్ పాత వార్డు నెం.2, క్రొత్త వార్డు నెం.5, బ్లాకు నెం.1, టి.యస్.నెం.23/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.5-16117 చ.అ.లలోని 447 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి డోర్ నెం.5-78-31/2, అసెస్‌మెంట్ నెం.1021018076 లతో గల ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు). హద్దులు: తూర్పు: రావూరి శ్రీనివాసాయ గణపల్ల గారికి చెందిన ఆస్తి-75 అడుగులు, పడమర: దేసిరాజు సాంబశివరావు గారికి చెందిన స్థలము-75 అడుగులు, ఉత్తరం: పులిపాక శేషమ్మ గారికి చెందిన గోడ ఆస్తి-63 అడుగులు, దక్షిణం : 24 అడుగులు వెడల్పు రోడ్డు-51-6 అడుగులు.

ఈ హద్దుల మధ్య 477 చ.గ.లు (లేదా) 411-65 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు (ప్రస్తుతం ఖాళీ స్థలము కలదు), సదరు ఆస్థి డాక్యుమెంట్ నెం.9227/2022, తేది.22-07-2022. ప్రకారం శ్రీమతి గాయత్రి, తండ్రి ఎమ్.వెంకటేశ్ గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.3,26,00,000/- ధరావత్తు : రూ.32,60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 12-12-2025 సమయం : మ॥ 03.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.11-11-2025 నుండి 11-12-2025, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

మరిన్ని వివరముల కొరకు 1) శ్రీమతి వి.సత్యలక్ష్మి, మేనేజర్, మొబైల్ నెం. : 89778 31648, 2) శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336

తేది : 10-11-2025, ప్రదేశం: నెల్లూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

తిరుమల లడ్డూ కల్తీ

పాపం పండుతోంది

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఈనాడు, నెల్లూరు: 'కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన పాపాత్ములు ఫలితం అనుభవించక తప్పదు. సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేకే వైకాపా అనుకూల పత్రికలో అడ్డగోలుగా వార్తలు రాయించుకున్నా.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు' అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైకాపా హయాంలో లీటర్‌కు రూ.20 కమీషన్ తీసుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేయించిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఒక్క లీటర్ పాలు కొనుగోలు చేయని బోలే బాబా డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేయడమూ అవినీతిలో భాగమేనన్నారు. జగన్‌కి హిందూ దేవుళ్లంటే నమ్మకం లేదని, వైవీ సుబ్బారెడ్డిదీ అదే పరిస్థితి అని వినిపిస్తోందన్నారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రోజా, చెవిరెడ్డి తదితరులందరూ ధర్మారెడ్డి సహకారంతో వేల దర్శన టికెట్లు అడ్డగోలుగా పొందారని విమర్శించారు.

సరదా.. విషాదంగా మారి..

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సరదాగా ఈతకెళ్లిన నలుగురు స్నేహితుల్లో ఒకరు చెరువులో మునిగి మృతి చెందారు. ఈ విషాద ఘటన నెల్లూరుగ్రామీణ మండలం కొండ్లపూడి చెరువులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వైఎస్సార్ నగర్‌కు చెందిన నలుగురు స్నేహితులు కలిసి ఆదివారం కొండ్లపూడి గ్రామంలో ఉన్న చెరువుకి ఈతకెళ్లారు. నలుగురు చెరువులో దిగగా, షేక్ షాకీర్(15) ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న నెల్లూరుగ్రామీణ పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

వృద్ధురాలిపై అత్యాచార యత్నం

కావలి, న్యూస్‌టుడే: కామంతో మృగాడిగా మారి వృద్ధురాలిపై అఘాయిత్యానికి యత్నించిన వ్యక్తి ఉదంతమిది. మండలంలోని ఓ గ్రామంలో 75 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచార యత్నం జరిగింది. కావలి గ్రామీణ స్టేషన్ ఎస్సై ఎం.బాజీబాబు ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన కథనం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన పురిమిట్ల మనోజ్ ప్రభాకర్ వృద్ధురాలి ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారానికి ప్రయత్నించాడు. ఈపరిణామంతో భీతిల్లిన ఆమె కేకలు వేసింది. ఇరుగుపొరుగు వస్తారని భయపడి అతను పారిపోయాడు. ఈ విషయమై కుమారుడు, ఊరి పెద్దలతో కలిసి పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు.

గంజాయి విక్రేతల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం) : నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. సంతపేట ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య సోమవారం సిబ్బందితో కలిసి నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ఉత్తరం వైపు తనిఖీలు నిర్వహించారు. బైక్‌ల పార్కింగ్ ప్రదేశం వద్ద అనుమానాస్పదంగా ఉన్న పరమేశ్వరి నగర్‌కు చెందిన మహమ్మద్, ఫత్తేఖాన్‌పేటకు చెందిన తేజను అదుపులోకి తీసుకుని వారి బ్యాగులను తనిఖీ చేశారు. వాటిలో ఉన్న రెండు కేజీల గంజాయి, 527 గ్రాముల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. నగరానికి చెందిన సాదు వద్ద గంజాయి రూ. 20 వేలకు, లిక్విడ్ గంజాయిని రూ. 40వేలకు కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీకరించారు. వారిని అరెస్టు చేసి సాదువు కోసం గాలిస్తున్నారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే 94407 00097 నంబరుకు గానీ లేదా డయల్ 112కు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

EENADU Classifieds

TO LET

నెల్లూరు నడిబొడ్డున శివప్రియ లాడ్జి G.V.K. రెసిడెన్సీలకు దగ్గరగా యడ్లవారివీధి మధ్యలో II అంతస్తు, డబుల్ బెడ్‌రూమ్ సరసమైన అద్దెకు కలదు. Contact: 8309390824

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్టుమెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. Contact Number 8555993478

TOURS AND TRAVELS

వైద్యనాథ్, కలకత్తా,కామాఖ్య, మాయాపూర్, శృంఖలాదేవి, తేది 16-1-26, 8 రోజులు, టిక్కెట్ 16,000 రైలు/బస్సు, భో, రూం. K.వాసు, నెల్లూరు. Cont ✆ 9491340504

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes maheshpvcpipes@gmail.com.

Wanted Teachers to Teach 1to7th Hindi, English, Science, English Fluency is must. NGO Colony, B.V.Nagar, Nellore.Contact ✆8074451164

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

పీడియాట్రీషియన్ బాధ్యతల స్వీకరణ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయాసుపత్రిలో చిన్నపిల్లల వైద్యురాలు(పీడియాట్రీషియన్‌)గా ఇంద్రాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రసూతి విభాగంలో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో అత్యవసరమైన వారు ఒంగోలు రిమ్స్‌కు వెళ్లేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. వీటికి స్పందించిన వైద్య శాఖ ఉన్నతాధికారులు కావలి నుంచి డిప్యుటేషన్‌పై గైనకాలజిస్టును నియమించారు. పీడియాట్రీషియన్‌గా డాక్టర్ ఇంద్రాణిని నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఈనెల మూడో తేదీ ఉత్తర్వులు జారీచేయగా.. సోమవారం విధుల్లో చేరారు. బాలింతలు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని ఈమె తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం: భాజపా

దగదర్తి, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని భాజపా రాష్ట్ర కోశాధికారి కందుకూరి వెంకటసత్యనారాయణ అన్నారు. సోమవారం దగదర్తిలో నిర్వహించిన 'జనతా వారధి' కార్యక్రమంలో పాల్గొని సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కోశాధికారి సత్యం, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

? సమస్య: రాచవారిపల్లి నుంచి భైరవరం వెళ్లే మార్గంలో రహదారికిరువైపులా చిల్ల చెట్లు పెరిగాయి. ఆదారిన వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. – కొండారెడ్డి, స్థానికుడు
✓ సమాధానం: చెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – మురళి, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, దుత్తలూరు
? పట్టణంలోని 17వ వార్డు గిరిజన కాలనీకి నీరు సరిగా రావడం లేదు. – పెంచలయ్య, మధుసూదన్, అక్కయ్య, సుశీల, కావలి
✓ వాల్వ్ దృష్టికి రాలేదు. సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. – ఫణిభూషణ్, మేనేజర్, కావలి – న్యూస్‌టుడే, కావలి
? కలిగిరి నుంచి పెదఅన్నలూరు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు విపరీతంగా పెరగడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – కొండయ్య, స్థానికుడు
✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రవీంద్ర, పీఆర్ ఏఈ – న్యూస్‌టుడే, కలిగిరి
? మా గ్రామంలో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. దారిలో వెళ్లే వాహనదారులు, పాదచారులను వెంటపడి దాడులు చేస్తున్నాయి. –కొండలరావు, పలుకూరు
✓ కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. –రత్నజ్యోతి, ఎంపీడీవో – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం
? మా గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. అంధకారంలో రాత్రిళ్లు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నాం. – సుబ్బయ్య, శామీరపాలెం
✓ సర్పంచితో మాట్లాడి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – స్టాన్లీపాల్, పంచాయతీ కార్యదర్శి, –న్యూస్‌టుడే, వలేటివారిపాలెం
? మాగ్రామంలోని పోలేరమ్మ గుడి దగ్గర పందుల సంచారం అధికంగా ఉంది. చర్యలు చేపట్టాలి. – మాల్యాద్రి, లింగసముద్రం
✓ పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, లింగసముద్రం –న్యూస్‌టుడే, లింగసముద్రం
?గ్రామంలోని యాదవబజారు అంకమ్మ మందిరం వద్ద ఎగువ నుంచి మురుగునీరు వస్తుండడంతో భక్తులకు ఇబ్బందిగా మారింది. –ఎం.అజయ్‌కుమార్, గుడ్లూరు
✓ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి ఆ కాలువ బాగు చేయిస్తాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, గుడ్లూరు
? మాగ్రామంలోని రామాలయం వద్ద చేతి పంపు ప్లాట్‌ఫారం పగిలిపోయింది. వృథా నీరు బోరులోకి పోతుంది. –రవి, చింతలదేవి
✓ పరిశీలించి పరిష్కరిస్తాం. – శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ –న్యూస్‌టుడే, కొండాపురం

జాతీయరహదారిపై రాకపోకల నియంత్రణ

జాతీయ రహదారిపై దారి మూసివేయిస్తున్న సీఐ పాపారావు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని ముంగమూరు తోటలు సమీపంలో జాతీయ రహదారి మధ్యలో రాకపోకల దారిని కావలి గ్రామీణ సీఐ పాపారావు, బిట్రగుంట ఎస్సై ప్రభాకర్ సోమవారం మూసివేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇక్కడ జాతీయరహదారిని దాటుతూ వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వీటిని నియంత్రించేందుకు ఈ దారిని మూసివేయించామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా కడనూతల, గౌరవరం వద్ద ఉన్న అండర్‌పాస్‌ల ద్వారా వాహనదారులు రాకపోకలు చేయాలని సూచించారు. ప్రమాదాల కట్టడికి సర్కిల్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

కావలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కావలి తాలుకా యూనిట్ ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీమేధా కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి నెల్లూరు నగర కమిటీ అధ్యక్షులు బి.కిరణ్‌కుమార్ ఎన్నికల అధికారిగా, పఠాన్ బాబు సహాయాధికారిగా వ్యవహరించారు. కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, సహాధ్యక్షుడిగా చైతన్య, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ బాబు, సుకుమార్‌బాబు, సతీష్, రత్నాకర్, హరిబాబు, కార్యదర్శిగా చలపతిరావు, కోశాధికారిగా పద్మజ, సంయుక్త కార్యదర్శిగా రేవతి ఎన్నికయ్యారు. వీరిని ఉద్యోగులు అభినందించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై సంతకాల సేకరణ

దగదర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కౌరుగుంటలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో జరిగే నష్టాలను ప్రజలకు వివరించారు. వైకాపా మండల ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు, సర్పంచి అశోక్, యూత్ అధ్యక్షుడు మాధవరావు, నాయకులు పాల్గొన్నారు.

ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య పరిష్కరిస్తే ఊరట

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతులు

కావలి, న్యూస్‌టుడే

ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య.. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎంతమందికి విన్నవించినా పట్టించుకోవడం లేదు. స్థానిక అధికారుల తీరుకు విసుగు చెందారు. ఆర్డీవో స్థాయిలో అయినా పరిష్కారమవుతుందన్న నమ్మకంతో దూరాభారం నుంచి ఎంతో ఆశగా వచ్చారు. సోమవారం పట్టణంలో జరిగిన ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ తమ బాధలు చెప్పగా.. పరిష్కారానికి సంబంధిత శాఖల సిబ్బందికి ఆయన సూచించారు. భాజపా నాయకులు జనతా వారధి పేరిట సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

రేషన్ డీలర్ తీరు బాగోలేదు

-ఎన్.గంగాధర్, అడవిరాజుపాలెం



మా గ్రామంలోని డీలర్ బియ్యం ఇవ్వకుండా నగదు ఇస్తామంటున్నారు. అలాగైతేనే దుకాణానికి రావాలంటున్నారు. వృద్ధులకు ఇళ్ల దగ్గర సరకులు ఇవ్వాలన్న ప్రభుత్వ ఆదేశాలను పాటించడం లేదు. దీంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. మద్దూరుపాడు, పాతూరు దుకాణాల్లో ఇలాగే జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయి.

పట్టణ ప్రణాళిక విభాగం పనితీరు మార్చండి

– బ్రహ్మానందం, కంచర్ల మురళీనాయుడు, మందా కిరణ్, పరసు వెంకటేశ్వర్లు

కావలి పట్టణ ప్రణాళికా విభాగాన్ని గాడిలో పెట్టండి. రైల్వే రోడ్డు, జనతాపేట, ట్రంకురోడ్డు తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల్లో నిబంధనలు పాటించేలా చూడాలి. డీఎస్పీ కార్యాలయం ముందే ట్రాఫిక్ స్తంభిస్తున్నా ఎవరికీ పట్టడం లేదు. ర.భ అతిథిగృహం ముందు రహదారి అంచున బంకులు ఏర్పాటు చేసి ఇతరులకు అద్దెకు ఇస్తున్నారు.

రీసర్వేతో భూమి కోల్పోయాం

వల్లెపు మహేశ్, కొత్తపల్లి, కావలి మండలం

గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వే కారణంగా మా భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులో అస్పష్టత ఏర్పడింది. నా పొలం వేరొకరి పేరుతో రికార్డుల్లో నమోదు చేశారు. ఆ సమయంలో మరొకరి భూమిని నా పేరుతో మార్చారు. వారి కుటుంబ వివాదాల కారణంగా దానికి సంబంధించిన కేసు పరిష్కరించుకునేందుకు ముందుకు రావడం లేదు. నా భూమిని నాకు దక్కేలా రికార్డుల్లో సరి చేయించాలి.

రేషన్ కార్డు ఇవ్వండి

పరసు వెంకటరమణమ్మ, ఎస్సీ కాలనీ, కావలి

నాకు రేషన్ కార్డును విడిగా ఇవ్వాలని రెండేళ్లుగా అధికారులను వేడుకుంటున్నాను. ఇది లేనందున సంక్షేమ పథకాలు కూడా అందడం లేదు. మీరైనా స్పందించి మంజూరు చేయండి.

ఉద్యోగం ఇప్పించండి సారూ

– షేక్ రసూల్, సాద్‌అహ్మద్, కావలి పురపాలక సంఘం

మా తండ్రి షేక్ రసూల్ పట్టణంలోని ఎస్సీ కాలనీ వార్డు సచివాలయ అడ్మిన్‌గా పనిచేస్తూ రెండున్నర నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఆ ఉద్యోగాన్ని కారుణ్య నియామకం ద్వారా మాకు ఇప్పించండి.

బాలికలను ఆదుకోవాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఇటీవల జ్వరంతో మృతి చెందిన యువకుడు సింహమణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆప్ నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు కోరారు. సోమవారం ఆప్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులు ఇద్దరూ గతేడాది మృతి చెందగా సింహమణి చిరు ఉద్యోగం చేస్తూ తన ఇద్దరు సోదరిలను పోషిస్తున్నాడని తెలిపారు. ప్రస్తుతం ఆ యువకుడు కూడా మృతి చెందగా, బాలికలిద్దరూ అనాథలుగా మిగిలారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మేత భూమిని ఎవరికీ ఇవ్వొద్దు

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

సీతారామపురం, న్యూస్‌టుడే : మా గ్రామానికి చెందిన పశువులు మేత కోసం వినియోగించే భూమిని విశ్రాంత ఆర్మీ ఉద్యోగికి ఇచ్చారని.. దాంతో ఆయన భూమిలో చెట్లు తొలగిస్తున్నారని... దాన్ని ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయతీవాసులు కోరారు. ఈమేరకు సోమవారం తహసీల్దారు ఫాజిహాకు అర్జీ అందజేశారు. విశ్రాంత ఆర్మీ అధికారికి వేరేచోట భూమి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పబ్బులేటిపల్లి సర్పంచి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే : సమ్మెటివ్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంఈవో-1 టి.వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను సోమవారం తనిఖీ చేశారు. బీసీ కాలనీ ఆదర్శ పాఠశాలను ఎంఈవో-2 శ్రీనివాసులు సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు సత్కారం

కావలి, న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకుని కావలి పాతూరు శివాలయం, గత దసరా నవరాత్రుల్లో గ్రామదేవత కళుగోళమ్మ గుడిలో సేవలందించిన నాయీబ్రాహ్మణులను సోమవారం సత్కరించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తాళ్లపాలెం వెంకటకృష్ణ, సత్యం సోదరులను సన్మానించారు. వేదపండితులు శశిధర్, దేవాదాయశాఖ ఈవో అరవ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి

గత వైకాపా ప్రభుత్వం హయాంలో పశుపోషకుల కోసమని పాల వెల్లువ కార్యక్రమాన్ని అమలు చేసింది. గ్రామాల్లో ఒక్కో భవనానికి రూ. 17 లక్షల నిధులను వెచ్చించింది. కొన్నిచోట్ల నిర్మాణాలే జరగకపోగా పూర్తి చేసిన వాటిని ప్రారంభించలేదు. దీంతో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ఈ భవనాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఈవిషయమై పీఆర్ ఏఈ హజరత్‌ను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. –న్యూస్‌టుడే, దుత్తలూరు

వాహనాలకు తుప్పు.. ఎవరిది తప్పు

ఇవి కావలి పట్టణంలోని గ్రామీణ పోలీసుస్టేషన్ ఆవరణలో తుప్పుపట్టిన వాహనాలు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాటిని తీసుకొచ్చి స్టేషన్ ఆవరణలో పెడుతున్నారు. ఏళ్ల తరబడి అలాగే ఉంచడంతో అవి తుప్పు పట్టి ఎందుకూ పనికిరాకుండాపోతున్నాయి. వీటిని సకాలంలో వేలం వేస్తే సర్కారుకు ఆదాయం వస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కావలి

రోడ్డు అధ్వానం.. రాకపోకలకు అంతరాయం

వలేటివారిపాలెం- జంగంరెడ్డిపాలెం మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పెద్దవయ్యాయి. వీటిలో నీరు చేరడంతో ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, లింగసముద్రం

శివాలయ నిర్మాణానికి విరాళం

గుడ్లూరు, న్యూస్‌టుడే: గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి రామాల తిరుపతిరెడ్డి తండ్రి వెంటరమణారెడ్డి రూ.25 వేలు విరాళంగా అందజేశారని కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు సోమానాయుడు, వేణుగోపాల్, రాఘవులు, వెంకట్రామరాజు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న తిరుపతిరెడ్డి దంపతులు

చెరువులో పడి యువకుడి మృతి

లింగసముద్రం : స్నేహితుడితో కలసి మద్యం తాగుతూ ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి యువకుడు మృతి చెందిన ఉదంతమిది. ఎస్సై నారాయణ వివరాల ప్రకారం.. చినపవనికి చెందిన అబ్దుల్ కరీం (25) స్నేహితుడు సుభానితో కలిసి చెరువు కట్టపై కుర్చొని ఆదివారం రాత్రి మద్యం తాగుతున్నారు. ప్రమాదవశాత్తు అబ్దుల్ కరీం చెరువులో పడిపోయాడు. కుటుంబ సభ్యులకు అతని స్నేహితుడు సమాచారం అందించాడు. గ్రామస్థులు వచ్చి నీటి నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం కావలికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతుడి తల్లి ఆసియాబేగం సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

పోలీసుల తనిఖీ

అల్లూరు, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై పెట్టిన ద్విచక్రవాహనాలకు జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీనివాసులురెడ్డి సోమవారం తెలిపారు. రోడ్లపై ద్విచక్రవాహనాలు ఉంచితే చర్యలు తీసుకుంటామన్నారు. అల్లూరులో రెండు లాడ్జీలను తనిఖీ చేశామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆటో ఢీకొని ఇద్దరికి గాయాలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఆత్మకూరు వద్ద ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై అంకమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల ఏడో తేదీ ఉలవపాడు నుంచి ఇద్దరు ద్విచక్రవాహనంపై చుట్టుగుంట నుంచి కందుకూరు వెళుతున్నారు. ఆత్మకూరు సమీపంలో ఆటో చోదకుడు నిర్లక్ష్యంగా నడుపుతూ వీరి వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో మోటారుసైకిల్‌పై ఉన్న కందుకూరుకు చెందిన వంశీ, ఉలవపాడుకు చెందిన అఖిల్‌కుమార్‌రెడ్డికి గాయాలయ్యాయి. వీరు ఆసుపత్రిలో చేరగా అక్కడి నుంచి వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

గుత్తేదారుపై ఫిర్యాదు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: పక్కా ఇళ్లు నిర్మించకుండా నిధులు స్వాహా చేసిన గుత్తేదారు శివచౌదరిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సోమవారం స్థానిక సర్పంచి కొండిపోగు దిలీప్‌కుమార్ ఫిర్యాదు చేశారు. 2022 నుంచి 2024 వరకు వరికుంటపాడులో 34 మంది గృహాల లబ్ధిదారులకు కాంట్రాక్టు విధానంలో ఇళ్లు నిర్మించేలా అగ్రిమెంటు చేశారు. పునాది వరకు నాసిరకంగా కట్టారు. ఇందుకు ఒక్కొక్కరి దగ్గర రూ.70 వేల రూ.90 వేల వరకు వసూలు చేసి మాయమైపోయారని పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. దీంతో ఎంపీడీవో రమణారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

సీతారామపురం : శివలింగానికి ప్రత్యేక అలంకారం.. పూజలు చేస్తున్న మహిళలు

కార్తిక దీపం.. శోభాయమానం

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి: కార్తికమాసం సందర్భంగా సోమవారం కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. వీటి వెలుగులతో ఆలయాలు శోభాయమానంగా మారాయి. అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

వింజమూరు: కార్తిక దీపాలు వెలిగిస్తూ..

ఉదయగిరి: పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆహ్లాదం.. అందనంత దూరం

న్యూస్‌టుడే, అల్లూరు

పాలకులు ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పన్నుల వసూలుపై ఉన్న శ్రద్ధ కనీస వసతుల కల్పనపై చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు నిదర్శనమే నగర పంచాయతీ అల్లూరులోని పార్కుల పరిస్థితి. ఈగ్రామంలో ఆహ్లాదం ఎండమావిగా మారింది. గతంలో ఏర్పాటుచేసిన వాటి నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. గ్రామంలో రెండు పార్కులు ఉన్నాయి. అల్లూరుపేటలో ఉన్న దాంట్లో గత ప్రభుత్వంలో సచివాలయాల భవనాలు నిర్మించాలని పాలకులు నిర్ణయించారు. దీంతో అక్కడ పార్కు లేకుండా పోయింది. ఆప్రాంతవాసులు సరదాగా గడిపేందుకు వీల్లేకుండాపోయింది. అక్కడ పాత భవనాన్ని తొలగించి కొత్త వాటి నిర్మాణాలు చేశారు. ఇవి కూడా అసంపూర్తిగా ఉన్నాయి. ఇందులో గతంలో విద్యార్థులు సేదదీరేవారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు భోజనం చేసేవారు.

ప్రస్తుతం అక్కడకు పోయేందుకు వీల్లేకుండా పోయింది. అల్లూరులో చరిత్ర ఉన్న బాపూజీ పార్కు నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. గాంధీ ఉప్పు సత్యాగ్రహం చేపట్టిన సమయంలో జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడ సభ నిర్వహించారు. ఇందుకు గుర్తుగా ఆయన పేరుతో పార్కును ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ఇది కళావిహీనంగా మారింది. జ్యోతిరావ్ పులే స్వచ్ఛభారత్ కార్యకర్తలు దీని బాగుకు చర్యలు తీసుకున్నారు.

గ్రామంలోని బాపూజీ పార్కు

ఇందులో మొక్కలు నాటి పెంచారు. గ్రంథాలయం ఏర్పాటు చేశారు. భవనం దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. ప్రజలు అక్కడ సేద దీరేందుకు పూర్తి స్థాయిలో బెంచీలు లేవు. లోపల ఉన్న గాంధీ విగ్రహం మరమ్మతులకు గురైంది. భావితరాలకు గుర్తుగా ఏర్పాటుచేసిన విగ్రహం, పార్కు దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. అధ్వానంగా తయారవడంతో ఇందులోకి రావడానికి ప్రజలు వెనుకాడుతున్నారు. దీని చుట్టూ దుకాణాలు ఏర్పాటు చేయడంతో సమస్యగా మారింది. అధికారులు స్పందించి పార్కులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావును వివరణ అడగ్గా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

మిల్లెట్ మేళా నేడు

వింజమూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని గోనుగుంట రామయ్య కల్యాణ మండపంలో మంగళవారం మిల్లెట్ మేళా నిర్వహిస్తున్నట్లు వింజమూరు ఏడీఏ శేషగిరి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల నుంచి 200 మంది రైతులు హాజరవుతారన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, పోషక విలువలు, ఉపయోగాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ మేళాకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాంశు శుక్లా, అధికారులు హాజరవుతారన్నారు.

పచ్చదనం కోసం పోటీపడాలి

పోలేరమ్మ గుడి పరిసరాల్లో మొక్క నాటుతున్న డాక్టర్ రామకృష్ణ

బిట్రగుంట, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని కాపాడేందుకు యువత పోటీపడాల్సిన అవసరం ఉందని కోవూరుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం గ్రామంలోని పోలేరమ్మ ఆలయ పరిసరాల్లో తెలుగుదేశం నాయకులు ఇందుపూరు రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, నాటకరాణి శీనయ్య, ఇందుపూరు భాస్కర్‌రెడ్డి, నాటకరాణి రంగయ్య, బత్తిన నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకరరావు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంఆర్‌సీలు, గ్రీన్ అంబాసిడర్లు, వీఏఏలు, డ్వాక్రా సభ్యులకు ఈ నెల 13,14,15 తేదీల్లో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈతరగతులు జరుగుతాయన్నారు.

అమ్మ పేరుతో మొక్క.. కనిపించదే!

న్యూస్‌టుడే, దుత్తలూరు

పచ్చదనం పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో గ్రీన్ పాస్‌పోర్టు కార్యక్రమం చేపట్టింది. ఇది ఆరంభశూరత్వంగా మారింది. ఇందులో నాటిన మొక్కలు ఎక్కడున్నాయో ఎలా ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదు. ఆరోజు ఆర్భాటంగా మొక్కలు నాటి చేతులు దులుపుకొన్నారు.

జిల్లాలో ఈ విద్యాసంవత్సరం ఆరంభంలో ఆర్భాటంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంగీకారం తెలిపిన విద్యార్థులందరికీ మొక్కలు ఇచ్చారు. వాటి ఎదుగుదలను మూడు నెలలకోసారి నమోదుకు గ్రీన్ పాస్‌పోర్టు పేరుతో కార్డు అందజేశారు. ఆతరువాత ఉపాధ్యాయులు పట్టించుకోలేదు. దీంతో నాటిన మొక్కలు ఆచూకీ లేకుండా పోయాయి. దీంతో రూ. లక్షల నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారడంతోపాటు ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది.

ఉదయగిరి నియోజకవర్గంలో 376 ప్రాథమిక పాఠశాలలతోపాటు 49 ప్రాథమికోన్నత, 51 ఉన్నత పాఠశాలలున్నాయి. నాలుగేసి చొప్పున కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిలో సుమారు 36,189 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీటిలోని విద్యార్థులకు అందించిన మొక్కలను 2025-26 నుంచి 2027-28 వరకు సంరక్షించాలి. బాధ్యత తీసుకున్న ఉపాధ్యాయులు మూడు నెలలకొకసారి గ్రీన్ పాస్‌పోర్టు కార్డులో నమోదు చేయాలి. సెప్టెంబరుతో గడువు తీరినా ప్రక్రియపై ఇప్పటివరకు పురోగతి లేదు. ఒక్కో మొక్కకు రవాణా ఛార్జీలు రూ. 8లతోపాటు గ్రీన్ పాస్‌పోర్టు కార్డు తయారీకి రూ. 25ల చొప్పున ఖర్చు చేసినా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. కొంత మంది పిల్లలు మొక్కలను ఇళ్లకు తీసుకుపోయారు. వాటిని నాటి సంరక్షిస్తున్నారో లేదో కూడా తెలియదు. పాఠశాలల్లో నాటిన వాటిని పట్టించుకోకపోవడంతో ఎండిపోయాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటే ఎంతో బాగుంటుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

దుత్తలూరులో మొక్క నాటుతున్న చిన్నారులు

సక్రమంగా జరిగేలా చర్యలు

బాలాజీరావు, డీఈవో

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ద్వారా ప్రారంభించిన మొక్కల పెంపకం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలిచ్చాం. విద్యార్థులు నాటిన మొక్కలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి సంబంధిత ఉపాధ్యాయులతో గ్రీన్‌పాస్ పోర్టు కార్డులో నమోదు చేయాలని సూచించాం. ఆ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ

వలేటివారిపాలెం: నరసరావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల్లో నలదలపూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండ్లూరి పోతులూరికి బహుమతులు వచ్చినట్లు యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మన్నం మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగిన దేశభక్తి గీతాలాపనలో తృతీయ, పద్యాలు పాడడంలో కన్సొలేషన్ బహుమతిని పొందినట్లు వివరించారు.

CHANGE OF NAME

I, **THANNERU PRIYANKA** D/o. **RAVEENDRA** born on **11-03-2001** residing at 1/25, Kaligiri, Pathuru, Kaligiri Mandalam, Nellore, Andhra Pradesh, Pincode- 524224 have changed my name to **JALAKAM PRIYANKA** vide affidavit date 07-11-2025 at KALIGIRI.

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

సోమశిలకు 10,404 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 10,404 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 77.988కి 71.762 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.182 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. 6వ క్రస్ట్‌గేట్ ద్వారా 5,000, -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 560, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 279 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు అధికారులు వివరించారు.

ఘనంగా గంధోత్సవం

వెంకటాచలం : మండలంలోని కసుమూరులో కొండపైన ఉన్న హజరత్ జిందేషా మదర్ బాబా మూడో గంధోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. తాజుద్దీన్ బాబా దర్గా నుంచి గంధాన్ని దర్గా పీఠాధిపతి సయ్యద్ షబ్బీర్ సాహెబ్ ఆధ్వర్యంలో తీసుకొచ్చారు. అనంతరం సిజరా చదివి చదివింపులు చేశారు. అనంతరం భక్తులకు గంధం పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు సయ్యద్ కాలేషా, పఠాన్ మొహిద్దీన్‌లు పాల్గొన్నారు.

మనుబోలులో కంచి కామకోటి పీఠాధిపతి

మనుబోలు, న్యూస్‌టుడే: కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి సోమవారం మనుబోలుకు విచ్చేశారు. స్థానిక పామాయిల్ కర్మాగారం వద్ద జేఎస్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేఎస్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాపూరులో మాదిగల చైతన్య సదస్సు

రాపూరు : రాపూరు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో సోమవారం సాయంత్రం మాదిగల చైతన్య సదస్సు నిర్వహించారు. ఎమార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రంగయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మాదిగలంతా చైతన్యవంతులు కావాలన్నారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగయ్య, పెంచలయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

శబరిమల యాత్రికులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నెల్లూరు(రవాణా) : శబరిమల యాత్రకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ నెల్లూరు రీజియన్ పరిధిలోని డిపో-1 ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. అలాగే ప్రధాన బస్టాండు ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లను అందుబాటులోకి తెచ్చారు. అందులో భాగంగా ప్రత్యేక బస్సులు, పోస్టర్లకు సంబంధించిన కరపత్రాలను సోమవారం జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి షేక్ షమీమ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శబరిమల యాత్రికుల కోసం ప్రత్యేక బస్సులు ఈనెలలో 17, 22, 23, 27, 30 తేదీల్లో, డిసెంబరులో 1, 2, 5, 6, 7, 11, 14, 15, 17, 22, 26, 27, 31 తేదీల్లో, వచ్చే ఏడాది జనవరి 3, 5, 10 తేదీల్లో నెల్లూరు ప్రధాన బస్టాండు నుంచి బయలుదేరుతాయన్నారు. కార్యక్రమంలో డిపో-1 మేనేజర్ ఎ.వెంకటేశ్వర్లు, రెండో డిపో మేనేజర్ షేక్ కరిముల్లా, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: గిరిజన కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాయకులు బొబ్బేపల్లి సురేశ్ నాయుడు కోరారు. మండలంలోని ఇడిమేపల్లి పంచాయతీ జంగాలపల్లి గిరిజన కాలనీ వాసులతో కలిసి సోమవారం ఎంపీడీవో కల్పనకు వినతిపత్రం అందజేశారు. వైకాపా పాలనలో ఎలాంటి వసతులు, సౌకర్యాలు కల్పించకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వైద్యర్ వాణీభవాని నాయుడు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కార్యరూపం దాల్చేదెన్నడో.. సమస్యలు తీరేదెప్పుడో..?

ఆత్మకూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వానం

న్యూస్‌టుడే, ఆత్మకూరు

రాకపోకలు చేయాలంటే అవస్థ.. వర్షం వస్తే.. అడుగు కూడా వేయలేక చింత.. ఆత్మకూరు నియోజకవర్గంలో పలు రోడ్లు అధ్వానంగా ఉండడంతో ఏటా ఈ దుస్థితి తప్పడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లు ప్రజలు నరకయాతన పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీసీ రోడ్లు, గుంతలు పూడ్చే కార్యక్రమాలు చేపట్టారు. రూ.లక్షలు వెచ్చించి గుత్తేదారులతో పనులు చేపట్టారు. కొన్నిరోజులకే పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. ప్రమాదకరంగా మారాయి. మొంథా తుపాను ధాటికి మరింతగా దెబ్బతిన్నాయి. రహదారుల రూపు మార్చాలని ఏడాదిన్నర క్రితమే ప్రతిపాదనలు పంపినా కార్యరూపం దాల్చలేదు.

ముందుకు కదలని ప్రతిపాదనలు

నియోజకవర్గంలో ఏడాదిన్నర క్రితం 65 రోడ్లు దెబ్బతిన్నట్లు గుర్తించారు. వాటికి రూ.130 కోట్లు అవుతుందని అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపారు. నేటికీ నిధుల మంజూరు కాకపోవడంతో సమస్యలు అలానే ఉన్నాయి. ఆత్మకూరు మండలంలో కనుపూరుపల్లి, మహిమలూరు, వాసిలికి వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. మొంథా తుపాను అనంతరం కొత్తగా 10 గ్రామాలకు సంబంధించి రోడ్లు



గుంతలతో నిండిన మురగళ్ల – కనుపూరుపల్లి రోడ్డు

వేసేందుకు రూ. 22.5కోట్లు వ్యయం అవుతాయని అంచనాలు వేసి మరోమారు ప్రతిపాదనలు పంపారు. ఆత్మకూరు - అప్పారావుపాళెం నుంచి కనుపూరుపల్లి వరకు ఉన్న మార్గాన్ని వైకాపా ప్రభుత్వం ఎన్నికల ముందు మరమ్మతుల కోసం గుల్లగించి వదిలారు. నాటి నుంచి గుంతలు అధికమై అత్యంత దారుణంగా మారింది. నిధులు మంజూరయితే పనులు చేపడతామని పంచాయతీరాజ్ ప్రాజెక్ట్ విభాగం, ఏఈఈ, మవేక్‌రెడ్డి తెలిపారు.

నాసిరకం పనులతో..

అనంతసాగరం: ఆత్మకూరు- సోమశిల ప్రధాన రహదారి సుమారు 41 కి.మీ మేర ఉండగా గుంతలతో దర్శనమిస్తోంది. గత ప్రభుత్వం ఉప్పలపాడు జాతీయ రహదారి కూడలి నుంచి కమ్మవారిపల్లి వరకు మూడు కి.మీ మాత్రమే కొత్తగా రోడ్డు వేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గుంతలు పూడ్చే కార్యక్రమానికి సుమారు రూ. 50 లక్షలు మంజూరు చేసింది. కానీ అధికారులు ఆత్మకూరు నుంచి అనంతసాగరం మండలం వరికుంటపాడు వరకు మాత్రమే మరమ్మతులు చేశారు. అది కూడా గుత్తేదారులు నాసిరకంగా చేయడంతో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై ర.భశాఖ, జేఈఈ, అన్వేష్ మాట్లాడుతూ ఆత్మకూరు-సోమశిల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించిందని త్వరలో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు- అనంతసాగరం మార్గంలో తిరిగి ఏర్పడిన గుంతలు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం మండలం కొరిమెర్ల గ్రామంలో తాగునీటి బావి వద్ద పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉంది. –**రమేష్, కొరిమెర్ల**

సమాధానం: వెంటనే శుభ్రం చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం. – **సుధాకర్ పంచాయతీ కార్యదర్శి**

? అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామంలోని పలు కాలనీల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. – **కృష్ణ, గ్రామస్థుడు**

✓ సిబ్బందిని పంపి దీపాలను ఏర్పాటు చేస్తాం. – **రమణరావు, పంచాయతీ కార్యదర్శి**

? బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డు ఐదో వీధిలో వీధి దీపం వెలగడం లేదు. – **రాజేష్, స్థానికుడు**

✓ సిబ్బందిని పంపి వీధిదీపం ఏర్పాటు చేయిస్తాం. – **బాలకృష్ణ, కమిషనర్**

? కొడవలూరు మండలంలోని దామేగుంటలో దోమల సమస్య ఎక్కువగా ఉంది.– **రామయ్య**

✓ దోమల నివారణ చర్యలు చేపడుతాం. – **ఏ వెంకటసుబ్బారావు, ఎంపీడీవో**

? మర్రిపాడు మండలం, పొంగూరు ఎస్సీ కాలనీలో ఇళ్ల మధ్య మురుగు నిల్వలతో దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి అధికమైంది. – **రమణయ్య, స్థానికుడు**

✓ వెంటనే పారిశుద్ధ్య పనులు చేపడతాం. – **శారద, పంచాయతీ కార్యదర్శి**

? తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాలెం నుంచి తోటపల్లిగూడూరుకు వెళ్లే మార్గంలో పారుదల కాలువ వద్ద గుంత ఏర్పడింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – **చంద్రమోహన్, స్థానికుడు**

✓ పరిశీలించి మరమ్మతులు చేపడతాం. సమస్య పరిష్కరిస్తాం. – **రమేష్, ఏఈ**

? తోటపల్లిగూడూరు మండలం నరుకూరు కూడలి సమీపంలో రోడ్డు పక్కనే వ్యర్థాలు వేస్తున్నారు. – **శ్రీనివాసులు, స్థానికుడు**

✓ రోడ్డుపై ఉన్న చెత్తను వెంటనే తొలగిస్తాం. – **ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి**

? పొదలకూరు రూరల్ పరిధిలోని వరదపురం రహదారి వెంబడి చెత్త పారబోయడంతో రాకపోకల సమయంలో దుర్వాసనతో సతమతమవుతున్నాం. – **లోకేశ్, స్థానికుడు**

✓ శుభ్రం చేయిస్తాం. – **నరసింహారావు, ఎంపీడీవో**

శివాలయాల్లో కార్తిక శోభ



జొన్నవాడలో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శివస్వరూపులు

కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిశాయి. మహిళలు తెల్లవారుజామునే ఆలయాలకు వెళ్లి పూజలు చేసి కార్తిక దీపాలు వెలిగించారు. మనుబోలులోని శివాలయంలో కామాక్షితాయి సమేత బ్రహ్మేశ్వరస్వామి పల్లకీసేవ వైభవంగా జరిగింది. వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు శివాలయంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. పొదలకూరు శివాలయంలో పార్వతీ, పరమేశ్వరుల కల్యాణాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. సోమశిలలోని సోమేశ్వరాలయంలో సాయంత్రం వేళల్లో మహిళలు ఉపవాసాలు ఉన్నారు. సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో వేకువజామునుంచే భక్తుల సందడి ప్రారంభమైంది. సైదాపురం సమీపంలోని సిద్దులకోనలో ఉన్న నవకోటిసిద్దేశ్వరస్వామి, నవనాదసిద్దేశ్వరస్వామి వారి శిష్యులు సొరంగ దరులకు భక్తులు పూజలు నిర్వహించారు.

– కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గ బృందం

కన్నులపండువగా లక్షదీపోత్సవం

బుచ్చిరెడ్డిపాళెం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో కన్నులపండువగా లక్షదీపోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి దీపాలు వెలిగించారు. ఆలయ ఛైర్మన్ అశోక్‌రెడ్డి, ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి, నాయకులు లక్ష్మీనరసారెడ్డి, ట్రస్టీలు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

సంగంలోని సంగమేశ్వరాలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మనుబోలు శివాలయంలో..

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు పీఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఒక జత ఏకరూప దుస్తులను వైస్ ప్రిన్సిపల్ డా.మధు ఆయన సొంత నిధులతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.సుజాత ఆయన్ను అభినందించారు. అనంతరం కళాశాలలో సర్ సీపీ బ్రౌన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అధ్యాపకులు పద్మప్రియ, శ్రీరామమూర్తి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలువ ఇలా.. మురుగు పారేదెలా..?

ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి రామాలయం ఎదురుగా రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువ అధ్వానంగా ఉంది. రోడ్డు సైతం దెబ్బతినడంతో నీరు ముందుకు వెళ్లడం లేదు. సమస్య మారింది. దుర్గంధం వెదజల్లుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై కమిషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ అడ్డంకులు తొలగించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఖాళీ స్థలాలు.. నీటి నిల్వతో ఇక్కట్లు

ఆత్మకూరు పట్టణంలోని టిడ్కో ఇళ్ల సమీపంలో బాలసుబ్రహ్మణ్యం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో వర్షం నీరు నిల్వ చేరింది. మురుగునీరు కలవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై కమిషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ మురుగునీరు లేకుండా చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

పిచ్చి మొక్కలు.. తొలగించరూ!

పొదలకూరు సహాయకులోని వినియోగంలో లేని బెడ్లు, కుర్చీలు, నీటి ట్యాంకు, ఇతర ఇనుప సామగ్రిని ఆసుపత్రి వెనుక భాగంలో పడేశారు. ప్రస్తుతం వస్తువులను పూర్తిగా పిచ్చి మొక్కలు కమ్మేయడంతో విషసర్పాలకు ఆవాసంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి మొక్కలను తొలగించడంతోపాటు ఇనుప వస్తువులకు వేలం నిర్వహించి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

దారి.. కోసుకుపోయింది మరి!

పడమటినాయుడుపల్లి నుంచి చంచులూరు వెళ్లే ప్రధాన రహదారి పి.ఎస్.పల్లి సమీపంలో తారు లేచిపోయి అధ్వానంగా మారింది. వర్షాలకు రోడ్డు కోసుకుపోయి అడుగు మేర గుంత పడింది. ఈ దారిలో వెళ్లే బస్సులు, కార్లు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి గాయాల పాలవుతున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు

శుభ్రత పాటిద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉంటామని, చిన్నపాటి నుంచే అందరూ శుభ్రత నియమాలను పాటించాలని వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సూచించారు. సోమవారం ఎర్రగుంటలో శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, క్రీడల ప్రాధాన్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమన్వయకర్త, ప్రోగ్రాం అధికారి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే వెంకటాచలం

తూ.కొ.శాఖ అధికారుల దాడులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలంలోని హసనాపురం, చిరమన, ఏఎస్‌పేట గ్రామాల్లో సోమవారం తూనికల, కొలతల శాఖ అధికారులు ఇన్‌స్పెక్టర్ షేక్ మొహిసిన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. బస్తాల పైన ఉన్న లేబుళ్లకు వస్తువుల కొలతలకు తేడా ఉన్న 5 దుకాణాలను గుర్తించి వాటి యజమానులకు రూ.25 వేలు చలానాలు విధించారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే తనిఖీలు చేసి అవసరమైతే దుకాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంతో బీచ్‌లో ప్రమాదాలు

ప్రచార కార్యక్రమంలో భాజపా నాయకులు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్యంతోనే బీచ్‌ల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని భాజపా జిల్లా, మండల అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, శ్రీనివాసులు అన్నారు. ఇటీవల మైపాడు బీచ్‌లో ముగ్గురు విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కలెక్టరు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం ఇందుకూరుపేటలో ఇంటింటికీ స్వదేశీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి భగవద్గీత పోటీలకు ఎంపిక

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: జాతీయస్థాయి భగవద్గీత పఠన పోటీలకు ఇందుకూరుపేట మండలం కొత్తూరు జీవీకే విద్యాలయ విద్యార్థి ఇశాంత్ రెడ్డి ఎంపికయ్యారు. చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం కడపలోని శ్రీ లలిత అమ్మవారి ఆలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. జోనల్ డైరెక్టర్ స్వామి సువీరానంద చేతులమీదుగా బహుమతులు అందజేశారు. త్వరలో పుణేలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు నెల్లూరు నుంచి ఇశాంత్ పాల్గొనన్నుట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

విడవలూరు : విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని సున్నపు పాపమ్మ స్కూల్‌గేమ్స్ అండర్-17 అథ్లెటిక్స్ హైజంప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం మాధవిలత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.



పాపమ్మతో హెచ్‌ఎం, పీఈటీ

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న అర్థశాస్త్ర నిపుణులు

విడవలూరు, న్యూస్‌టుడే: జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అర్థశాస్త్ర, పాఠ్యగ్రంథ రచయిత చింతలపూడి సురేష్ అన్నారు. సోమవారం విడవలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 5 రోజుల స్పెషల్ క్యాంపులో భాగంగా మన్నాధరావుపేటలో జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ దీనదయాళ్, ఎన్ఎస్ఎస్ పీవో సునీల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సొంత స్థలం ఉంటే ఇళ్లు మంజూరు చేస్తాం

పొదలకూరు, న్యూస్‌టుడే : సొంత స్థలం ఉంటే పక్కా ఇల్లు మంజూరు చేస్తామని గృహ నిర్మాణశాఖ అధికారులు సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ డీఈఈ జహీరుద్దీన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన పథకం కింద ఇల్లు పొందేందుకు సొంత స్థలం కలిగి ఉండి కుటుంబ సభ్యుల ఆధార్ నకలు, జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్‌కార్డు నకలతోపాటు ప్రస్తుతం నివసిస్తున్న గృహము ఫొటో, నిర్మించబోయే స్థలం అన్నీ సరిగ్గా ఉండాలన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఈ మహేష్ తదితరులు ఉన్నారు.

వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు 15వార్డుకు చెందిన సయ్యద్ ఖాజావలి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీసాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. పదివేలు ఆర్థికసాయం అందజేశారు.

CHANGE OF NAME
I, **MOHAMMED THARUNAM** (Old Name) D/o **MOHAMMED ARIF AHAMED**, Nellore-524001, SPSR Nellore Dt. Resident at Flat No. 304 Sahil Residency, Parameshwari Nagar, Nellore AP. Here by declare that I have changed my name as **SYED THARUNAM** (New Name) W/o **SYED ALLAHBAKSH**

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు ఆదివారం మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరివారికండ్రిగ వద్ద గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనం వెళ్తూ గ్రామానికి చెందిన చెంచయ్య(70)ను ఢీకొట్టడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రైవేటు వైద్యశాలకు స్థానికులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చెందగా సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు.

నియంత్రికల ధ్వంసం.. రాగి తీగల చోరీ

పొదలకూరు, న్యూస్‌టుడే: బత్తులపల్లి, అయ్యగారిపాళెం గ్రామాల్లోని పొలాల్లో రెండు విద్యుత్తు నియంత్రికలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులో ఉన్న రాగితీగలను చోరీ చేశారు. ఆ మేరకు రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహ్మద్ హనీఫ్ తెలిపారు.

భూమి కబ్జా చేశారంటూ ఫిర్యాదు

రాపూరు, న్యూస్‌టుడే: తమ సాగు భూమిని కొందరు కబ్జా చేశారని సిద్ధవరానికి చెందిన వెంకటేశ్వర్లు, రాజేశ్వరి సోమవారం మండల కేంద్రంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల సదస్సులో తహసీల్దార్ లక్ష్మీనరసింహానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

క్రీడలతో మమేకం.. విజయాలు సొంతం

చదువుతోనే కాదు.. క్రీడలతోనూ మమేకమయ్యారు విద్యార్థినులు.. తమకిష్టమైన ఆటల్లో ప్రతిభ చూపుతున్నారు. క్రమం తప్పకుండా సాధన చేస్తూ.. పోటీల్లో పాల్గొంటున్నారు. విజయాలు సొంతం చేసుకుంటున్నారు. భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నారు..

– న్యూస్‌టుడే, మర్రిపాడు(ఆత్మకూరు, గ్రామీణం)

బాస్కెట్ బాల్ ఆటలో వైష్ణవి మేటి

మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న వైష్ణవి జులైలో జరిగిన క్లస్టర్, రీజనల్ స్థాయి బాస్కెల్ బాల్ పోటీల్లో విజేతగా నిలిచి పతకాలు సాధించింది. ఆగస్టులో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. మరెన్నో విజయాలు సాధిస్తానని చెబుతోంది.

హైజంప్‌లో తేజశ్విని ప్రతిభ



నవోదయలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తేజశ్వినికి చిన్ననాటి నుంచి క్రీడలంటే ఇష్టం. జులైలో జరిగిన క్లస్టర్, రీజనల్ స్థాయి హైజంప్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. ఆగస్టులో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం.. లక్నవూలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కాంస్యం పతకం సాధించింది. మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే తన లక్ష్యమంటోంది.

కబడ్డీలో రాణి.. భానుశ్రీ

నవోదయలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న భానుశ్రీ జులైలో జరిగిన క్లస్టర్, రీజనల్ స్థాయి కబడ్డీ పోటీలో గెలుపొంది పతకాలు సాధించింది. ఆగస్టులో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది. 2022-23, 2024లోనూ ప్రతిభ చూపి పతకాలు సాధించింది. ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకుంటానని చెబుతోంది.

బేస్‌బాల్‌లో సంగం బాలికల గురుకుల విద్యార్థినులు

సంగం: వెంకటాచలం మండలం కసుమూరుకు చెందిన పి. అంజలి, బి.ఐశ్వర్యలు సంగం గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఎనిమిదో తరగతి నుంచే బేస్‌బాల్ ఆటలో రాణిస్తున్నారు. జూన్- జులై నెలలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో జూనియర్ విభాగంలో జాతీయస్థాయిలో రాష్ట్రం తరపున ఆడారు. వెంటనే సీనియర్ విభాగంలో మహారాష్ట్రలోని అమరావతి విశ్వవిద్యాలయంలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. గతంలో రెండు సార్లు జూనియర్ విభాగంలోనూ పాల్గొన్నారు. అంజలి మైదానంలో షార్ట్‌స్టాపర్‌గా ఉంటూ ప్రత్యర్థి జట్టులోని బంతి లక్ష్యం చేరకుండా అడ్డుకోవడంలో సిద్ధహస్తురాలిగా ఉన్నారు. ఐశ్వర్య బంతిని చేజిక్కించుకునే క్యాచర్‌గా గుర్తింపు పొందారు. అంతర్జాతీయస్థాయిలో సత్తాచాటాలనేదే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశిస్తానని అంజలి, ఐపీఎస్ అధికారిణి కావాలని ఐశ్వర్య తమ మనోగతాన్ని వెల్లడించారు.

పి.అంజలి



బి.ఐశ్వర్య

దళితులను హింసించింది వైకాపానే: తెదేపా

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నప్పుడు దళితులను ఆర్థికంగా, వ్యక్తిగతంగా వైకాపా నాయకులు హింసించారని తెదేపా మండల అధ్యక్షుడు కొణతం రఘుబాబు ఆరోపించారు. తోటపల్లిగూడూరులో సోమవారం తెదేపా నాయకులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డక్కిలివారిపాలెంలో ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే నోటీసులు జారీ చేసి అధికారులు కూల్చేయగా.. ఈ విషయాన్ని వైకాపా రాజకీయం చేస్తోందన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)
O.S.No.98 of 2022
కనుపర్తి అబ్బిరెడ్డి .... వాది
Vs
1. కొకా రమణయ్య చౌదరి మరియు ఇతరులు .... ప్రతివాదులు
నోటీసు
To:- D8 : మండలపు రాధమ్మ, భర్త లేట్ రామయ్య నాయుడు, భీమవరం గ్రామం, మర్రిపాడు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
పై తెలిపిన వాది మీ మరియు ఇతరుల మీద, పై నెంబరు కేసును Special Performance ఉత్తర్వులు కోరుతూ దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం తేది 20-11-2025 కి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు పై వారి కోర్టు ఎదుట స్వయంగా కానీ వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
S. శ్రీనివాస మూర్తి, B.A., B.L.
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

(c) eenadu

సాంకేతిక బోధన సమగ్ర శిక్షణ

పాల్ ల్యాబ్‌ల ఏర్పాటుకు 11 పీఎంశ్రీ పాఠశాలల ఎంపిక

న్యూస్‌టుడే, దుత్తలూరు

విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న ట్యాబ్‌లు

ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఏఎల్ (పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్) ల్యాబ్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తోంది.

జిల్లాలో 46 పీఎంశ్రీ పాఠశాలలుండగా గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, రాపూరు, ముత్తుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, బోగోలు, చేజర్ల, తోటపల్లిగూడూరు, సంగం, అల్లూరు తదితర మండలాల్లో 11 పీఎంశ్రీ పాఠశాలల్లో పాల్ ల్యాబ్‌ల ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒక్కో పాఠశాలకు 30 వంతున అందించేందుకు 330 ట్యాబ్‌లను సిద్ధం చేస్తున్నారు. వీటిని విద్యార్థులకు ఇచ్చి బోధన చేస్తారు. గణితం, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టుల సంబంధించిన పూర్తి సమాచారాన్ని వాటిలో నిక్షిప్తం చేసి ఉంటుంది. ఆరు నుంచి తొమ్మిది తరగతి వరకు విద్యార్థులకు వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ట్యాబ్‌లలో ఉంచిన సమాచారం మేరకు ఒక్కో విద్యార్థి అందులో ప్రశ్నలకు సమాధానాలను ఇస్తున్న క్రమంలో వారి సామర్థ్యాల స్థాయిని పరిగణనలోకి తీసుకొని బోధన జరుగుతుంది.

అభ్యసన లోపాల నివారణే లక్ష్యం

సుధీర్‌బాబు, జిల్లా మానిటరింగ్ అధికారి, జిల్లా సమగ్ర శిక్షా అభియాన్

విద్యార్థుల్లోని వ్యక్తిగత అభ్యసన లోపాలు నివారించడానికి పాల్ ల్యాబ్‌లు ఉపయోగపడనున్నాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యం మేరకు ముందుకెళ్తూ సంబంధిత సబ్జెక్టులపై పూర్తిగా అవగాహన పెంపొందేలా శిక్షణ తీసుకుంటారు. జిల్లాలో 11 పీఎంశ్రీ పాఠశాలల్లో ట్యాబ్‌లు విద్యార్థులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నాం.

ట్యాబ్‌లు సిద్ధం

11 పీఎంశ్రీ పాఠశాలలకు సంబంధించి జిల్లా కేంద్రానికి వచ్చిన 330 ట్యాబ్‌లను సంబంధిత అధికారులు ఆయా పాఠశాలలకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఒక్కో తరగతికి ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన 30 ట్యాబ్‌ల ఆధారంగా వివిధ స్థాయిల్లో బోధన జరగనుంది. ఆయా సబ్జెక్టుల్లో సులువుగా విద్యార్థులు పాఠ్యాంశాలను నేర్చుకునేలా సాఫ్ట్‌వేర్‌ను తయారుచేశారు.

పండ్ల తోట.. లాభాల బాట

న్యూస్‌టుడే, వరికుంటపాడు

మెట్ట ప్రాంతంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాట పట్టారు మండలంలోని నార్తుకొండాయపాలెం గ్రామానికి చెందిన మజ్జి నరసింహులు. ఆయనకున్న ఒకటిన్నర ఎకరాలో బత్తాయి, అరెకరాలో సన్న నిమ్మ సాగుచేశారు. నిమ్మ మొక్కలు పెరిగే వరకు అంతర సాగుగా పూల తోటలు పెంపకం చేపట్టారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో వీటిని పెంచుతున్నారు. దీంతో నాణ్యమైన ఉత్పత్తులు వస్తున్నాయి. ఎకరంలో ఆరేళ్ల కిందట బత్తాయి మొక్కలు నాటారు. ఏటా రూ. 20 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. ఇవి పోను రూ.లక్ష వరకు లాభాలు సాధిస్తున్నారు. భూమిలో సత్తువకు 30 రకాల విత్తనాలను పంటగా వేసి పెంచి కలియదున్నుతున్నారు. దీంతో మొక్కలకు పోషకాలు సహజసిద్ధంగా అందుతున్నాయి. తెగుళ్ల ఆశించకుండా కషాయాలను సొంతంగా తయారుచేసి పిచికారీ చేస్తున్నారు. నాణ్యమైన ఉత్పత్తులు రావడంతో మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందుతున్నారు. నిమ్మ తోటలో పెంచిన బంతి పూలపై ఏడాదికి రూ. 10 వేలు పెట్టుబడి పెడుతున్నారు. ఇవి పోను రూ. 50 వేల వరకు లాభాలు గడిస్తున్నారు. జీవామృతం సొంతంగా తయారుచేసి 15 రోజులకో సారి పంటలపై పిచికారీ చేస్తున్నారు.

బత్తాయి తోట

సమస్య - సమాధానం

ప్రశ్న: వరి నాట్లు వేశాక జింక్ సల్ఫేట్ వేసి దమ్ము చేశాక ఎన్ని రోజులకు పొటాష్ చల్లాలి? – శీనయ్య, అల్లూరు

జవాబు: కనీసం వారం రోజుల తరువాత ఈ ఎరువు వేసుకుంటే మంచిది.

ప్రశ్న: నారుమడిలో ఎన్ని రోజులకు గుళికలు వేయాలి? – పోలయ్య, అల్లూరు

జవాబు: నాట్లు వేసేందుకు వారం రోజుల ముందుగా వేస్తే మేలు.

ప్రశ్న: జిలకర మసూర నారు 26 రోజుల నాటవచ్చా? – దేవసుజాత, అల్లూరు

జవాబు: ఇబ్బంది లేదు. వేసుకోవచ్చు.

ప్రశ్న: నారుమడిలో మొక్కలు పెరిగేందుకు ఏ మందులు వాడాలి? – రామయ్య, అల్లూరు

జవాబు: నారుమడిలోనే 3జి లేదా 4జి గుళికలు చల్లాలి.

(రైతుల సందేహాలకు అల్లూరు మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అల్లూరు

రైతేరాజు

మిరప.. పండిందిగా..

వింజమూరు, న్యూస్‌టుడే: మండలంలోని చింతలపాలెనికి చెందిన సన్నాల వెంకటేశ్వర్లు పచ్చి మిరప సాగుచేసి అధిక దిగుబడి సాధించి లాభాలు గడించారు. ఎకరా పొలంలో కార్తికేయ 2045 రకం జులై నెలలో సాగుచేసి లాభాలు పొందారు. విత్తనాలు తెప్పించి నారు పెంచి ఎకరాకు సుమారు తొమ్మిది వేలకు పైగా మొక్కలు నాటారు. కలుపు నివారణ, పురుగుల తాకిడిని అడ్డుకునేందుకు అధికారుల సూచనలతో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. నాటిన 60 రోజుల తర్వాత తొలి కోత వచ్చింది. ఎకరాకు నాలుగు కోతల్లో 120 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. మరో నాలుగు కోతలు వచ్చే అవకాశం ఉంది. ఒక్కో కోతకు సగటున 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది కేజీ రూ. 15-35 వరకు అమ్మారు. మొత్తంగా రూ. 2.50 లక్షల రాబడి వచ్చింది. ఖర్చులు రూ. 1.50 లక్షలు పోను ఇప్పటికే రూ. లక్ష నికరాదాయం వచ్చింది. ఇకపై వచ్చే కోతలపై ఆదాయం అదనం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చి మిర్చి సాగు ఈ ఏడాది లాభదాయకంగా ఉందన్నారు. వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడి నుంచే నేరుగా నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి మార్కెట్లకు పంపుతారన్నారు. ఉద్యానాధికారి షహీల్ మాట్లాడుతూ పచ్చిమిర్చి వింజమూరు సబ్ డివిజన్ పరిధిలో సుమారు 50 ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు.

మిరప తోట.. (అంతరచిత్రంలో) వెంకటేశ్వర్లు

మెట్ట రైతులకు చిరుధాన్యం

చేజర్ల, న్యూస్‌టుడే: ప్రతికూల పరిస్థితుల్లో రైతులకు సజ్జ సిరులు కురిపిస్తోంది. భారతీయ చిరుధాన్య పరిశోధన సంస్థ రూపొందించిన ఏబీవీ-04 సజ్జ సాధారణ రకాల కన్నా అధిక దిగుబడినిస్తోంది. వర్షాధారంగా ఎకరానికి సగటున 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడినిస్తోంది. మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామానికి చెందిన దశరథరామిరెడ్డి పదెకరాల్లో తొలకరిలో సజ్జ వేశారు. పంట మధ్యలో తీవ్రమైన బెట్ట పరిస్థితులు ఎదురైనా ఎకరానికి 12 క్వింటాళ్ల వంతున దిగుబడి సాధించారు. క్వింటాల్ రూ. రెండు వేల వంతున విక్రయించారు. ఎకరానికి రూ. 24 వేల రాబడి వచ్చింది. సాగుఖర్చుల రూపేణా రూ.12 వేలు పోగా, 12 వేలు నికరాదాయం వచ్చింది.

తొలకరిలో పొలాన్ని దుక్కి చేసి ఎకరానికి మూడు కిలోల వంతున విత్తనాలను విత్తారు. 54 కిలోల యూరియా 36 కిలోల డీఏపీ, 20 కిలోల పొటాష్ వేశారు. సాధారణంగా సజ్జకు క్రిమిసంహారకాల అవసరం ఉండదు. మూడు నెలల్లో కోతకు వచ్చింది. కంకులు కోసి నూర్పిడి చేయటం లేదా, యంత్రంతో కోయవచ్చు. సమాన సాంద్రతలో మొక్కలు ఉండి ఆరుసార్లు నీటి తడులు ఇవ్వగలిగితే ఎకరానికి 15 క్వింటాళ్లకు పైగా దిగుబడి సాధించవచ్చని దశరథరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ధర తక్కువగా ఉన్నందున ఆదాయం తగ్గిందని మద్దతు ధరకు అమ్మితే మంచి లాభాలు వచ్చేవని రైతు తెలిపారు.

సిరిమల్లె పూసింది

అల్లూరు, న్యూస్‌టుడే: మల్లె పూల తోటపై లాభాలు పొందుతున్నారు నార్తుమోపూరు ప్రాంతానికి చెందిన శీనయ్య. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి మంచి లాభాలు సాధిస్తున్నారు. ఏడాదికి రూ.50 వేల వరకు ఆదాయం గడిస్తున్నారు. 50 సెంట్లలో నాలుగేళ్లుగా పెంచుతున్నారు. సేంద్రియ విధానం ఆచరించడంతో చీడపీడలు తక్కువగా ఉన్నట్లు రైతు శీనయ్య వివరించారు. మొక్కలు నాటడానికి ముందు సారవంతమైన చెరువు మట్టి తీసుకొచ్చి నింపారు. పలమనేరు నుంచి అంటు మొక్కలు తీసుకొచ్చి నాటారు. మొదట్లో పశువుల ఎరువు వారానికి ఒకసారి వేశారు. సహజసిద్ధమైన ఎరువు అందించడంతో పురుగుల బెడద లేదని రైతు వివరించారు. ఆరునెలలకు పూలు వచ్చాయి. రోజుకి ఐదు కేజీల వరకు దిగుబడి వచ్చింది. కేజీ రూ.400 చొప్పున విక్రయించారు. నిత్యం రూ. రెండు వేల వరకు పూల అమ్మకం ద్వారా వచ్చింది. 45 రోజుల పాటు కోతకు రాగా.. రూ.1.12 లక్షల రాబడి సమకూరింది. మొక్కల కొనుగోలు, సేద్యం, మందులు తదితర వాటికి రూ.62 వేల వరకు పెట్టుబడి అయింది. ఇవి పోను రూ.50 వేలు ఆదాయంగా మిగిలాయి.

ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టరుగా వీరేంద్ర

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా రావెళ్ల వీరేంద్ర కుమార్ సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

భూ సమస్యలపైనే అధికంగా అర్జీలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ ఎం. వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవానీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

14 నుంచి సహకార వారోత్సవాలు : నెల్లూరు(టౌన్): జిల్లాలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. సహకారశాఖాధికారి గురప్ప తదితరులు పాల్గొన్నారు.

అరుణ కస్టడీ పిటిషన్ నేటికి వాయిదా

విజయవాడ: ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌ను మంగళవారానికి వాయిదా వేశారు. విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు గత నెల 13న నిడిగుంట అరుణపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పీటీ వారెంట్ వేసి.. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్న అరుణను విజయవాడ న్యాయస్థానంలో హాజరుపరిచారు. మరింత సమాచారం కోసం ఆమెను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సూర్యారావుపేట పోలీసులు నగరంలోని 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 4న పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై 10వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలని డిఫెన్స్ న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసు సోమవారం న్యాయస్థానంలో విచారణకు రాగా.. మరింత గడువు కావాలని డిఫెన్స్ న్యాయవాది కోరడంతో మంగళవారానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు	
గ్రాముధర:	రూ.11,704
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.93,632
వెండి గ్రాము :	రూ.161.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు	
బ్రాయిలర్	128
లేయర్	120
బ్రాయిలర్స్	230
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	254
లేయర్ మాంసం	204

డయల్ యువర్ సీఎండీకి ఏడు సమస్యలు

నెల్లూరు(విద్య) : డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ కార్యక్రమం సోమవారం తిరుపతి విద్యుత్తు కార్యాలయం నుంచి చేపట్టారు. కార్యక్రమానికి జిల్లానుంచి ఏడుగురు వినియోగదారులు తమ సమస్యలను ఫోన్ ద్వారా తెలిపారని సీఎండీ శివశంకర్ వివరించారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరు, గృహాలకు ఆనుకొని ఉన్న తీగల తొలగింపు, పాఠశాల ప్రాంగణంలో ప్రమాదకరంగాఉన్న విద్యుత్తులైన్లు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగించమంటూ వినియోగదారులు విన్నవించారని తెలిపారు. వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలి

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: అటవీశాఖలో విధి నిర్వహణలో అమరులైన వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని డీఎఫ్‌వో మహబూబ్ బాషా పేర్కొన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని సోమవారం నగరంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అడవులు, సమాజంలోని ఇతర వ్యక్తుల నుంచి ఎటువంటి ఆపద ఎదురైనా బెదరక విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రక్తదాన, వైద్య శిబిరాలు చేపట్టారు. వైద్య శిబిరంలో నారాయణ వైద్య కళాశాల వైద్యులు పాల్గొని సేవలు అందించారు. కార్యక్రమంలో కావలి సబ్ డీఎఫ్‌వో, రేంజర్లు, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్లు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డీఎఫ్‌వో మహబూబ్ బాషా తదితరులు

ప్రతి వినతికి పరిష్కారం: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ప్రతి సమస్యను పరిష్కరించి.. అర్జీదారులకు న్యాయం చేస్తామని ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 134 మంది సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, ఆత్మకూరు, ఎస్బీ డీఎస్పీలు వేణుగోపాల్, శ్రీనివాసరావు, న్యాయ సలహాదారుడు శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ సౌజన్య

నగదు తీసుకొని మోసం.. బ్యాంకు ఉద్యోగం ఇప్పిస్తానని నగరానికి చెందిన బెనర్జీ రూ.10లక్షలు తీసుకుని మోసగించాడని, విచారించి న్యాయం చేయాలని వేదాయపాలెంకు చెందిన ఓ వ్యక్తి కోరారు. వేణు అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని చెప్పడంతో నిరాకరించానని, దాంతో తన ఫొటోలను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి వేధిస్తున్నాడని చర్యలు తీసుకోవాలని కావలికి చెందిన ఓ యువతి కోరారు. మనుబోలుకు చెందిన రమణయ్య వేధిస్తున్నాడని, అతని నుంచి రక్షణ కల్పించాలని నెల్లూరుగ్రామీణ మండలానికి చెందిన ఓ దివ్యాంగురాలు కోరారు. రాయితీ రుణాలు ఇప్పిస్తానని కొండాపురానికి చెందిన మాలకొండయ్య నమ్మించి రూ.35వేలు తీసుకుని మోసగించాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఓ మహిళ కోరారు.

ఊళ్లన్నారు.. మట్టి మేశారు!

జగనన్న కాలనీల పేరుతో నిధులు స్వాహా

● మహదేవపురం పంచాయతీ పరిధిలో సుమారు 35 ఎకరాల్లో లేఅవుట్ వేశారు. 1472 మందికి పట్టాలివ్వగా.. 591 ఇళ్లు మంజూరు చేశారు. అందులో 302 పూర్తైనట్లు అధికారులు చెబుతున్నారు. ఇక్కడ సుమారు రూ.3.6 కోట్లు చదునుకు ఖర్చు చేశారు.

● కందుకూరు మండలంలోని మదనగోపాలపురంలో నాలుగెకరాల్లో జగనన్న కాలనీ ఏర్పాటుచేసి మట్టి లెవలింగ్‌కు రూ.33 లక్షలు వెచ్చించారు. పక్కనే ఉన్న సాంబన్న కుంట నుంచి మట్టి తోలి పైన ఒక్క లేయర్ మాత్రం మాచవరం నుంచి తోలారు. మొత్తం 5 కి.మీ దూరం నుంచి తోలినట్లు బిల్లులు చేసుకున్నట్లు సమాచారం.

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టణంలో ఇళ్లు లేని పేదలకు ఆరు కిలోమీటర్ల దూరంలోని కొండికందుకూరులో లేఅవుట్ వేసి 587 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. వారిలో ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోలేదు. 13 ఎకరాల భూమిని రూ.1.7 కోట్లకు కొనుగోలు చేశారు. మట్టి తోలి చదును చేసేందుకు రూ.1.6 కోట్లు ఖర్చు చేశారు. భూమి కొనుగోలు, చదును, సౌకర్యాల పేరుతో రూ.4 కోట్లకు పైగా ఖర్చు చేసినా.. ఒక్కరూ ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై విజిలెన్స్ విచారణ సైతం జరిగింది.

కందుకూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ధరల కంటె అధికంగా పెట్టి భూములు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ స్థలాల్లో వసతుల కల్పన పేరిట రూ. కోట్లు స్వాహా చేశారు. కాలనీల చదునుకు ఉపాధి నిధులు రూ.25 కోట్లు ఖర్చు చేశారు. నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో 9638 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. అందులో సుమారు 7500 మందికి ఇళ్లు మంజూరు చేశారు. వసతుల లేమి, స్థలాలు దూరంగా ఉండడం వంటి సమస్యలతో లబ్ధిదారులు ముందుకు రాక 3500 ఇళ్ల వరకు రద్దు చేశారు. మిగిలిన వారిలో సగం మందికి ఇష్టం లేకపోయినా బలవంతంగా గుత్తేదారులతో నిర్మాణాలు ప్రారంభింపజేశారు.

కొండికందుకూరు అర్బన్ లేఅవుట్

ఉన్నతాధికారులకు నివేదిక

పి.వి.నారాయణరెడ్డి, డీఈ గృహనిర్మాణ శాఖ.. జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ చేపట్టి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశారు. అక్కడి నుంచి మాకు సమాచారం అందలేదు. అలాగే త్వరలో థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల నాణ్యతపై విచారణ జరుగుతుంది.

తండ్రిని చంపిన కుమారుడికి జీవిత ఖైదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఉలవపాడు మండలంలోని చాకిచర్ల గ్రామంలో తండ్రిని చంపిన కుమారుడికి జీవితఖైదు విధిస్తూ ఒంగోలు జిల్లా కోర్టు తీర్పు చెప్పింది. కందుకూరు సీఐ అన్వర్‌బాషా తెలిపిన వివరాల ప్రకారం.. దురుసు ప్రవర్తన కలిగిన కుమారుడు కృష్ణను తండ్రి రమణయ్య పట్టించుకోవడం లేదు. దీంతో కోపం పెంచుకుని 2022 జనవరి 27వ తేదీన ఇనుపరాడ్‌తో తండ్రి తలపై మోది, కత్తితో గొంతు కోసి కృష్ణ హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పట్లో ఉలవపాడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా.. నాటి సీఐ వి.శ్రీరామ్ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో సోమవారం ఒంగోలు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి నిందితుడికి జీవితఖైదు, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రత్యేక పీపీ పి.పద్మజ కేసు వాదించారు. సీఐ వి.శ్రీరామ్, లైజన్ అధికారి ఏఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లును ఎస్పీ అజిత అభినందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MSME బ్రాంచ్-21228, 3/265, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్‌వియస్ రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ : 524002

అధీకృత అధికారి వివరములు : శ్రీ కుంచి అమర్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. : 99498 65463

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ...) [illegible]

A/c. No/s. 41462469801 (Cash Credit), 41462690739 (Term Loan), and 42649761557 (EDFS)

డిమాండ్ నోటీసు తేదీ: 16.05.2025

[illegible]

రిజర్వు ధర: రూ.3,26,00,000/- | ధరావత్తు: రూ.32,60,000/- | బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ: 12-12-2025 | సమయం: ఉ 03.00 గం నుండి సా 04.00 గం వరకు

[illegible]

https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com

తేదీ: 10-11-2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

తిరుమల లడ్డూ కల్తీ

పాపం పండుతోంది

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఈనాడు, నెల్లూరు: 'కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన పాపాత్ములు ఫలితం అనుభవించక తప్పదు. సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేకే వైకాపా అనుకూల పత్రికలో అడ్డగోలుగా వార్తలు రాయించుకున్నా.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు' అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైకాపా హయాంలో లీటర్‌కు రూ.20 కమీషన్ తీసుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేయించిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఒక్క లీటర్ పాలు కొనుగోలు చేయని బోలే బాబా డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేయడమూ అవినీతిలో భాగమేనన్నారు. జగన్‌కి హిందూ దేవుళ్లంటే నమ్మకం లేదని, వైవీ సుబ్బారెడ్డిదీ అదే పరిస్థితి అని వినిపిస్తోందన్నారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రోజా, చెవిరెడ్డి తదితరులందరూ ధర్మారెడ్డి సహకారంతో వేల దర్శన టికెట్లు అడ్డగోలుగా పొందారని విమర్శించారు.

సరదా.. విషాదంగా మారి..

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సరదాగా ఈతకెళ్లిన నలుగురు స్నేహితుల్లో ఒకరు చెరువులో మునిగి మృతి చెందారు. ఈ విషాద ఘటన నెల్లూరుగ్రామీణ మండలం కొండ్లపూడి చెరువులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వైఎస్సార్ నగర్‌కు చెందిన నలుగురు స్నేహితులు కలిసి ఆదివారం కొండ్లపూడి గ్రామంలో ఉన్న చెరువుకి ఈతకెళ్లారు. నలుగురు చెరువులో దిగగా, షేక్ షాకీర్(15) ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న నెల్లూరుగ్రామీణ పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

వృద్ధురాలిపై అత్యాచార యత్నం

కావలి, న్యూస్‌టుడే: కామంతో మృగాడిగా మారి వృద్ధురాలిపై అఘాయిత్యానికి యత్నించిన వ్యక్తి ఉదంతమిది. మండలంలోని ఓ గ్రామంలో 75 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచార యత్నం జరిగింది. కావలి గ్రామీణ స్టేషన్ ఎస్సై ఎం.బాజీబాబు ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన కథనం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన పురిమిట్ల మనోజ్ ప్రభాకర్ వృద్ధురాలి ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారానికి ప్రయత్నించాడు. ఈపరిణామంతో భీతిల్లిన ఆమె కేకలు వేసింది. ఇరుగుపొరుగు వస్తారని భయపడి అతను పారిపోయాడు. ఈ విషయమై కుమారుడు, ఊరి పెద్దలతో కలసి పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు.

గంజాయి విక్రేతల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం) : నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. సంతపేట ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య సోమవారం సిబ్బందితో కలిసి నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ఉత్తరం వైపు తనిఖీలు నిర్వహించారు. బైక్‌ల పార్కింగ్ ప్రదేశం వద్ద అనుమానాస్పదంగా ఉన్న పరమేశ్వరి నగర్‌కు చెందిన మహమ్మద్, ఫత్తేఖాన్‌పేటకు చెందిన తేజను అదుపులోకి తీసుకుని వారి బ్యాగులను తనిఖీ చేశారు. వాటిలో ఉన్న రెండు కేజీల గంజాయి, 527 గ్రాముల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. నగరానికి చెందిన సాదు వద్ద గంజాయి రూ.20 వేలకు, లిక్విడ్ గంజాయిని రూ.40వేలకు కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీకరించారు. వారిని అరెస్టు చేసి సాదువు కోసం గాలిస్తున్నారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే 94407 00097 నంబరుకు గానీ లేదా డయల్ 112కు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

EENADU Classifieds

TO LET

నెల్లూరు నడిబొడ్డున శివప్రియ లాడ్జి G.V.K. రెసిడెన్సీలకు దగ్గరగా యడ్లవారివీధి మధ్యలో II అంతస్తు, డబుల్ బెడ్‌రూమ్ సరసమైన అద్దెకు కలదు. Contact: 8309390824

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes maheshpvcpipes@gmail.com.

Wanted Teachers to Teach 1to7th Hindi, English, Science, English Fluency is must. NGO Colony, B.V.Nagar, Nellore.Contact ✆8074451164

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్టుమెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. Contact Number 8555993478

TOURS AND TRAVELS

వైద్యనాథ్, కలకత్తా,కామాఖ్య, మాయాపూర్, శృంఖలాదేవి, తేది 16-1-26, 8 రోజులు, టిక్కెట్ 16,000 రైలు/బస్సు, భో. రూం. K.వాసు, నెల్లూరు. Cont ✆ 9491340504

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

పతకాలు సాధించిన డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థినులతో అధ్యాపకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో డీకే ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు పలు క్రీడల్లో రాణించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఖోఖోలో ఛాంపియన్‌షిప్ సాధించారని, అలాగే టగ్ ఆఫ్ వార్, యోగాలో ద్వితీయ స్థానంలో నిలిచారని వివరించారు. విద్యార్థినులు మొత్తం 25 మెడల్స్ సాధించారని తెలిపారు.

టిడ్కో గృహాలు కేటాయిస్తాం

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టిడ్కో గృహ సముదాయాల్లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందించనున్నట్లు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. సోమవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాల కోసం అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం 53 వినతులు స్వీకరించామని, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, ఈఈ రహంతుజానీ, డిప్యూటీ సిటీప్లానర్ రఘునాథరావు, మేనేజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తుల వినియోగంపై అవగాహన

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: దేశంలో తయారైన స్వదేశీ ఉత్పత్తులనే ప్రతి ఒక్కరూ వినియోగించాలని, తద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని భాజపా నాయకులు తెలిపారు. సోమవారం నగరంలోని బాలాజీనగర్‌లో ఉన్న సత్యసాయి పాఠశాలలో విద్యార్థులకు స్వదేశీ ఉత్పత్తులను వినియోగంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు సురేంద్ర రెడ్డి, కందికట్ల రాజేశ్వరి, బాలాజీ నగర్ ప్రాంత నాయకులు మింగా కిరణ్, సురేష్, శరత్, చేతన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చంద్రన్న విద్యుత్తు వెలుగులు ప్రారంభిస్తున్న కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యే, స్థానిక రైతు రమణయ్య

నెల్లూరు(జడ్పీ): ఎన్నికలు లేని సమయంలో కూడా చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు గ్రామీణ నియోజక వర్గం కోడూరుపాడు ఎస్.టి.కాలనీలో స్థానిక రైతు రమణయ్య చేతుల మీదుగా ఎమ్మెల్యే చంద్రన్న విద్యుత్ వెలుగులను ప్రారంభించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యేని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 26 ప్రాంతాల్లో 3ఫేజ్ కరెంట్ పనులు జరిగాయని.. 17 ప్రాంతాల్లో పూర్తి చేశామని చెప్పారు. కార్యక్రమంలో జేసీ వెంకటేశ్వర్లుతోపాటు తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజుగౌడ్, స్థానిక నాయకులు కె.చిరంజీవి, టి.శ్రీనివాసులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కనికరించక.. కష్టాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భూ సమస్యలపై రైతులు.. పింఛన్ల కోసం దివ్యాంగులు.. వృద్ధులు.. ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం కలెక్టరేట్‌కు తరలివచ్చారు. క్షేత్రస్థాయిలో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఉన్నతాధికారులైనా న్యాయం చేయాలని వేడుకున్నారు. 464 మంది అర్జీలు అందించగా.. వాటిలో రెవెన్యూకు సంబంధించి 162, పోలీసు 78, పంచాయతీరాజ్ 42 ఉన్నాయి.

కాంట్రాక్ట్ కంపెనీ కింద చేరమంటూ ఒత్తిడి

గుడ్లూరు మండలం చేవూరులో ఇండోసోల్ కంపెనీకి పొలాలు అందించిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగ ధ్రువపత్రాలు అందించారు. కంపెనీ యాజమాన్యం ఎస్‌డీసీ ద్వారా శిక్షణ ఇచ్చి తీసుకున్నారు. నేరుగా జీతం ఇస్తామని చెప్పి, ఇప్పుడు కాంట్రాక్టు కంపెనీ కింద చేరమని ఒత్తిడి చేస్తున్నారని **శరత్‌యాదవ్, సందీప్, అజిత్, కిషోర్, వినోద్, నవీన్** తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

బీటెక్ చేసి అనారోగ్యంతో..

మనుబోలు మండలం ముద్దుమూడికి చెందిన **అంబటి వాణి** బీటెక్ కంప్యూటర్స్ పూర్తి చేసి ఖాళీగా ఉన్నారు. పూర్తిగా దివ్యాంగురాలు కావడంతో పాటు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వం పింఛను వస్తుండగా.. మధ్యలో ఆపేశారు. తిరిగి ఇవ్వాలని కొన్ని నెలలుగా సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు.

ఆస్తి తీసుకొని దౌర్జన్యం

చేజర్ల మండలం మడపల్లికి చెందిన **అన్నం సుబ్బమ్మ** వృద్ధురాలు. భర్త చనిపోయాడు. పిల్లలు లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆస్తులు తీసుకుని తనను కొట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆధార్ కార్డు కూడా తీసుకున్నారని వాపోయింది.

రీ సర్వేలో పేరు మార్చారు

రాపూరు మండలం రామిరెడ్డిపల్లికి చెందిన **మట్టెం ఆదిలక్ష్మయ్య**కు వెలుగోనులో తండ్రి ద్వారా సంక్రమించిన 90 సెంట్ల పొలం 311 సర్వే నంబరులో ఉంది. గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలో భాగంగా 2022లో మరో వ్యక్తి పేరుపై రికార్డులో నమోదు చేశారు. అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ రికార్డులలో మార్పు చేయాలని వేడుకున్నారు.

కార్యాలయానికి స్థలం కేటాయించండి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నగరంలో నూర్‌బాషా సంఘ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలంటూ సోమవారం అమరావతిలో మంత్రి నారాయణను ఆ సంఘ సభ్యులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ సంఘానికి కార్యాలయం లేక ఇబ్బందులు పడుతున్నామని మంత్రి చొరవ తీసుకొని స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాబర్ జాన్, ప్రధాన కార్యదర్శి కాజా మస్తాన్, మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు వినతి పత్రం ఇస్తున్న నూర్‌బాషా సంఘ నాయకులు

చికెన్ దుకాణం నిర్వాహకులకు జరిమానా

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 14వ డివిజన్ వేపదొరువు ప్రాంతంలో వ్యర్థాలను కాలువలో వేస్తున్న రహమత్ చికెన్ షాపు నిర్వాహకులకు రూ. 3వేలు జరిమానా విధించారు. సుబేదారుపేట నక్కలోళ్ల కూడలి ప్రాంతంలో పర్యటించారు. రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి రోడ్డు మార్జిన్ నిర్దేశించేలా టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. 14వ డివిజన్ ఏసీ నగర్ ప్రాంతంలోని ఎంఎస్ఎం పార్కు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

42 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు(టౌన్): నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.. 42 మంది వార్డు సచివాలయ ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు సోమవారం జారీ చేశారు. ఆదివారం కమాండ్ కంట్రోల్ సెంటరులో నిర్వహించిన సమీక్షా సమావేశానికి వీరంతా గైర్హాజరైన కారణంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా దివ్యాంగులు, వృద్ధులు, హిజ్రాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 30 మంది ట్రాన్స్ జెండర్లకు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షు శుక్లా ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ అయూబ్ మాట్లాడుతూ 2019 హిజ్రాల చట్టం ప్రకారం సమాజంలో గౌరవం కల్పించాలనే లక్ష్యంతో అధికారిక గుర్తింపు పత్రాలు, గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా వికలాంగుల తరహాలో హిజ్రాలకు కూడా రూ.6వేల పింఛను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అలాగే నకిలీ హిజ్రాలను గుర్తించవచ్చని తెలిపారు.

ఆలయం.. దీప శోభితం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా నగరంలోని ఆలయాలు కార్తిక దీప వెలుగులతో నిండిపోయాయి. భక్తులు తరలివచ్చి పూజలు చేసి, దీపాలు వెలిగించారు.

రోడ్డు పనులు ప్రారంభం

నెల్లూరు(జడ్పీ): నగరంలోని 4వ డివిజన్ పరిధి దీన్‌దయాల్ నగర్‌లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మంత్రి నారాయణ ఆదేశాలమేరకు ఉపమేయర్ రూప్‌కుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు మామిడాల మధు, ఆదినారాయణరెడ్డి, మాల్యాద్రి, శివయ్య, మంజుల, లక్ష్మి, సుమన్ పాల్గొన్నారు.

8వ రోజుకు ఉద్యోగుల నిరసన

నెల్లూరు(జడ్పీ): జిల్లా ర.భ ఎస్ఈ కార్యాలయం వద్ద ఆ శాఖ ఉద్యోగులు సోమవారం 8వ రోజు కూడా నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో తమ కోరికల సాధన కోసం కార్యక్రమాన్ని చేపట్టారు. జేఏసీ నాయకులు శరత్‌బాబుతో పాటు పలువురు మాట్లాడుతూ అధికారులు తమ డిమాండ్ల విషయంలో ఏమాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సత్రానికి స్థలం కేటాయించాలి

మాట్లాడుతున్న కేసీ పెంచలయ్య

నెల్లూరు(కలెక్టరేట్): రాపూరు మండలం పెంచలకోనలో యానాదుల ఆరాధ్య దైవం పెంచల నరసింహస్వామి, చెంచులక్ష్మి ఆలయ ప్రాంగణంలో యానాదులకు సత్రం కోసం ఎకరా స్థలం కేటాయించాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య కోరారు. సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ రాపూరు కృష్ణయ్య, నాయకులు తిరివీధి సతీష్‌చంద్ర, రమేష్, చెంబేటి ఉషా, కృష్ణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 బాలికల విభాగంలో గౌసియా, రితిక, కామాక్షి, ఇందువర్షిణి, అండర్ 17 విభాగంలో చైతన్యప్రియ, ఇందు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రకాశంబాబు, వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మజలు తెలిపారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

రెడ్‌క్రాస్‌కు ఆధునిక యంత్రం

ఎనర్జి ఇండియా లిమిటెడ్ వారు నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్‌కు రిఫ్రిజిరేటెడ్ సెంట్రిఫ్యూజ్ మిషన్‌ను సోమవారం సెయిల్ కంపెనీ ఛైర్మన్ తారెన్ మహమ్మద్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని, రానున్న రోజుల్లో మరింత సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

మూడునెలలకే మరమ్మతులా?

నగరంలోని స్వర్ణాల చెరువు ఒడ్డున గణేశ్ ఘాట్ రోడ్డును నిత్యం వందలాది మంది నగరవాసులు నడక కోసం ఉపయోగిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆగస్టులో అక్కడ చేసిన ప్యాచ్ పనులు పలుచోట్ల దెబ్బతింటున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

తొలగిన పూడిక సమస్య

నగరంలోని సర్వేపల్లి కాలువ పూడికతీత పనులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. వర్షాకాలం వస్తే కాలువ నీరు ముందుకు కదలక శెట్టిగుంట రోడ్డు నుంచి ముత్తుకూరు రోడ్డు సెంటర్ వరకు దుర్వాసన, దోమలతో సమీప ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూ.45 లక్షలతో పూడిక తీయించింది. –న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

ప్రమాదకరంగా వాల్వు గుంత

నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో తాగు నీటి పథకం వాల్వు గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇరుగాళమ్మ సంఘంతో పాటు సుజాతమ్మకాలనీ, పొదలకూరు రోడ్డు ప్రాంతాల్లో ఇవి దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. రాత్రివేళ ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

హామీలు అమలు చేయాలని కార్మికుల ధర్నా

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థలో పని చేస్తున్న కార్మికుల సమ్మె కాలం జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చి మూడు నెలలవుతున్నా.. ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టి. సలోమి, తాళ్లూరి రమేష్ తెలిపారు. సోమవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరపాలకసంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరం వద్దకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి చేరుకుని సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఫత్తేఖాన్‌పేట మెయిన్‌రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ద్విచక్రవాహన చోదకులు, పాదచారులను వెంటపడి కరుస్తున్నాయి. – రమేష్, స్థానికుడు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? హరనాథపురం రెండో వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – సుచిత్ర, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం – డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

శబరిమల యాత్రికులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నెల్లూరు(రవాణా) : శబరిమల యాత్రకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ నెల్లూరు రీజియన్ పరిధిలోని డిపో-1 ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. అలాగే ప్రధాన బస్టాండు ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లను అందుబాటులోకి తెచ్చారు. అందులో భాగంగా ప్రత్యేక బస్సులు, ప్యాకేజీలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి షేక్ షమీమ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శబరిమల యాత్రికుల కోసం ప్రత్యేక బస్సులు ఈనెలలో 17, 22, 23, 27, 30 తేదీల్లో, డిసెంబరులో 1, 2, 5, 6, 7, 11, 14, 15, 17, 22, 26, 27, 31 తేదీల్లో, వచ్చే ఏడాది జనవరి 3, 5, 10 తేదీల్లో నెల్లూరు ప్రధాన బస్టాండు నుంచి బయలుదేరుతాయన్నారు. కార్యక్రమంలో డిపో-1 మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, రెండో డిపో మేనేజర్ షేక్ కరిమున్నిసా, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై చర్యలకు డిమాండ్

నెల్లూరు(కలెక్టరేట్): కావలిలో రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని నిరసన

నెల్లూరు(కలెక్టరేట్): నెల్లూరునగర నియోజకవర్గంలోని 53, 54 డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సభ్యులు మూలం ప్రసాద్ కోరారు. సోమవారం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

ప్రతి రైతుకు యూరియా అందించాలి

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లాలో వరి పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాలు యూరియా అందించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దామా అంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

ఆరోగ్య కార్డుల పంపిణీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడు గిరిజన కాలనీలో సోమవారం హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. సింహపురి వైద్య సేవా సమితి సహకారంతో జయభారత్ హాస్పిటల్ అందజేసిన కార్డులను తెదేపా నేత గిరిధర్‌రెడ్డి పంపిణీ చేశారు. హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేకంగా 10పడకలు ఏర్పాటు చేశామని చెప్పారు.

సంక్షిప్త సమాచారం

ఆధునిక వ్యవసాయంపై అవగాహన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి సూచించారు. నెల్లూరులోని జిల్లా వనరుల కేంద్రంలో ఛాంపియన్ ఫార్మర్స్‌కు సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహిళకు వేధింపులు.. కేసు నమోదు

నెల్లూరు(నేర విభాగం): మహిళను వేధింపులకు గురిచేస్తున్న భర్త, అత్తింటి వారిపై చిన్నబజారు పోలీసులు వేధింపుల కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. రాజీవ్‌గృహ కల్ప అపార్టుమెంటులో వాణి కుటుంబం నివాసం ఉంటోంది. భర్త మల్లికార్జున, అత్తింటి వారు ఆమెను హింసించి రెండేళ్ల క్రితం ఇంటి నుంచి గెంటేశారు. అప్పటి నుంచి ఆమె తన కుమారుడితో కలిసి ఉంటున్నారు. అయినా భర్త తరచూ ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడు. బాధితురాలు సోమవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం): నెల్లూరుగ్రామీణ మండలం కోడూరుపాడులో అమర్ బాబు (28), ప్రసన్న దంపతులు నివాసం ఉంటున్నారు. అమర్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆర్థిక సమస్యల నేపథ్యంలో మనస్పర్థలు వచ్చాయి. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన అమర్ ఆదివారం సాయంత్రం కోడూరుపాడులోని ఓ లే అవుట్‌లో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్నేహితులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. నెల్లూరుగ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రంలో దొంగతనం

నెల్లూరు(నేర విభాగం): పొదలకూరు రోడ్డు జేవీఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు వస్తువులు దొంగిలించారు. సోమవారం ఉదయం విధులకు వచ్చిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది దొంగతనం జరిగినట్లు గుర్తించి వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో ఉన్న సీసీ కెమెరాలు, సెలైన్ల స్టాండ్లు దొంగిలించారు. ఇదే ప్రాంతంలో ఉన్న ఓ హైరర్ దుకాణంలోనూ దొంగతనం జరిగినట్లు తెలిసింది.

కౌలురైతులపై నిర్లక్ష్యం తగదు

ధర్నాలో కౌలు రైతు సంఘం నాయకులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నూతన కౌలుచట్టం తీసుకురావడంతో పాటు అన్నదాత సుఖీభవ రైతులందరికీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ కోరారు. సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు లక్ష మంది కౌలు రైతులు ఉండగా.. చాలా మందికి గుర్తింపు కార్డులు లేవన్నారు. గత ప్రభుత్వంలో కౌలు చట్టం చాలా దుర్మార్గంగా ఉందని, తాము అధికారంలోకి వస్తే మారుస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, ఖాదర్‌మస్తాన్, బుజ్జయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వనితా.. అన్నింటా ఘనత

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

సాధారణంగా ఉపాధ్యాయులు బోధనకే పరిమితం అవుతుంటాయి. కొందరు పాఠాలు చెప్పడంతోపాటు పలు రంగాల్లో రాణిస్తున్నారు. ఆ కోవకు చెందిన వారే పాల్లపల్లి నాగేశ్వరమ్మ. ఉపాధ్యాయ, సాహితీరంగంలో సేవల ద్వారా గుర్తింపుపొందారు. 2009లో హిందీ ఉపాధ్యాయినిగా చేరి ప్రస్తుతం నెల్లూరు చిన్నబాలయ్యనగర్ మున్సిపల్ స్కూల్‌లో పనిచేస్తున్నారు. ఆమె హిందీ సబ్జెక్టుకే పరిమితం కాలేదు. అవసరమైనప్పుడు సైన్స్, గణితం, సోషల్ పాఠాలు బోధిస్తుంటారు. ఈమె కుటుంబంలో ఏడుగురిలో ఆరుగురు ఉపాధ్యాయులు కావడం విశేషం. ఏసీనగర్‌లోని ఎంఎస్ఎం పాఠశాలలో పనిచేస్తున్న సమయంలో సులభతర బోధనా పద్ధతిలోనే వందశాతం ఫలితాలు సాధించారు. దాంతో ఆమె ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. విద్యార్థులకు ఏటా సొంత నిధులతో జాతీయ హిందీ దివస్‌ను నిర్వహించి, ప్రోత్సాహక బహుమతులిస్తుంటారు. గత సంవత్సరం ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్నారు. తపాలాశాఖ వారు నిర్వహించే పోటీల్లో భాగంగా 500 మంది విద్యార్థులతో ప్రధానికి లేఖలు రాయించడంలో ప్రత్యేకత చాటారు.

భారతీయ సాహిత్య అనువాద సంస్థ నుంచి అవార్డు అందుకుంటున్న నాగేశ్వరమ్మ

అవార్డులు, బిరుదులు

ఇప్పటికే ఆమె సావిత్రీబాయి పులే, మిత్రరత్న, గాయత్రి పరివార్‌శక్తి మహిళ, హైదరాబాద్ ఎన్జీవో సంస్థ ద్వారా జాతీయ ఎక్సలెన్స్ అవార్డులు పొందారు. ఆమె వంద కవితలు రాసినందుకు గతనెలలో కుసుమ ధర్మన్న కళాపీఠం ద్వారా శత కవితా స్రష్ట బిరుదు అందుకున్నారు. అలాగే కలం స్నేహం సాహితీ సేవా సంస్థ వారు కలం విభూషణం బిరుదు ఇచ్చారు.

రచయితగా, సాహితీవేత్తగా..

రచయిత్రి, కవయిత్రిగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, త్యాగరాజగాన సభ, నెల్లూరులోని పలు సాహితీ సంస్థల్లో ఆమె పాల్గొని ప్రత్యేకత చాటారు. జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో ప్రశంసలు అందుకున్నారు. ఆకాశవాణిలో కవితల్ని వినిపిస్తూ ప్రేక్షకుల్ని మెప్పించారు. ఇప్పటివరకు వచన కవితలు 600, సప్తపదులు 300, సమీక్షలు 25, కథలు 15 రాసి గుర్తింపు పొందాం

పెంచిన వేతనం చెల్లించాలని ధర్నా

నెల్లూరు(కలెక్టరేట్): ఎంటీఎస్‌ను అమలు చేయడంతో పాటు జీవో నంబరు 60 ప్రకారం రూ.27వేలు వేతనం చెల్లించాలని ప్రభుత్వ కాంట్రాక్ట్ 2వ ఏఎన్ఎంలు కోరారు. సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యఆరోగ్యశాఖలో సేవలందిస్తున్నామని, కొవిడ్ కాలంలోనూ క్షేత్రస్థాయిలో సేవలు అందించామన్నారు. గతంలో మాదిరిగా యూనిఫాం అలవెన్సులు, ఇన్సెంటివ్‌లు నెలకు రూ.2వేలు చెల్లించడంతో పాటు రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని, 180 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలన్నారు.



ధర్నాలో ఏఎన్ఎంలు

అంతిమ యాత్ర

శ్రీ చింతాల శివప్రసాద్ గారు (శ్రీ మీనాక్షి జ్యూయలరి)
తేది : 10-11-2025 సోమవారం ఉ॥ 10.00 గం॥లకు పరమపదించినారు. వారి
అంతిమయాత్ర తేది 11-11-2025
మంగళవారం ఉదయం 11-00 గం॥లకు, నెల్లూరు పెద్దబజారు, దాడివారివీధిలోని వారి స్వగృహము నుండి బయలుదేరును.
కావున తెలియజేయడమైనది.
శ్రీ చింతాల శివప్రసాద్ గారు
కుటుంబ సభ్యులు

శ్రద్ధాంజలి

శ్రీ దిగదారి వెంకట సుబ్బయ్య గారు
Retd. గ్రామ పంచాయతీ కార్యదర్శి
మనసున్న మంచి మనిషి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన ప్రేమమూర్తి, మా ఇంటి దైవం శ్రీ దిగదారి వెంకట సుబ్బయ్య గారు
తేది: 31-10-2025 శుక్రవారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
పెద్దకర్మ: తేది: 12.11.2025 బుధవారం ఉ॥10.00 గం॥లకు వెంకటగిరి టౌన్, బందెలదొడ్డి వీధిలోని మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది.
ఇట్లు
కుమారుడు: దిగదారి శివ శ్రీనివాసరావు
మరియు కుటుంబ సభ్యులు, వెంకటగిరి
గమనిక: సమయాభావం వలన పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

(c) eenadu

సత్యసాయి పాలియేటివ్ కేర్, క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రార్థించే పెదవుల కన్నా.. సేవ చేసే చేతులు పవిత్రమైనవన్న సత్యసాయి సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని సాయి పూర్వ విద్యార్థులు నిబద్ధతతో పని చేస్తున్నారని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయి పాలియేటివ్ కేర్, క్యాన్సర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ప్రశాంతి నిలయం పడమర రహదారిలో నూతనంగా 24 పడకల ఆసుపత్రి నిర్మించారు. మూడున్నరేళ్ల కిందట పది పడకల పాలియేటివ్ కేర్ యూనిట్‌గా ప్రారంభమై.. ఈ విభాగం నేడు మెడికల్, సర్జికల్ ఆంకాలజీ సేవలను అందించే సమగ్ర పాలియేటివ్, క్యాన్సర్ కేర్ సెంటర్‌గా వికసించిందని రత్నాకర్ అన్నారు. రోగుల ఇంటికే వెళ్లి ప్రేమతో వైద్యం అందిస్తారని తెలిపారు. బెంగళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య మెడికల్ కళాశాల సహకారంతో నెలవారీగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

హోమంలో పాల్గొన్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ తదితరులు

నేడు పరిశ్రమల స్థాపనకు భూమిపూజ

పుట్టపర్తి, పెనుకొండ, న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్రబాబు వర్చువల్ విధానం ద్వారా మంగళవారం భూమి పూజ చేస్తారని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో 30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు-2025లో భాగంగా నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లి పారిశ్రామికవాడలో పీహెచ్‌ఏ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌లో, హిందూపురం సమీపంలోని తూముకుంట పారిశ్రామికవాడ హెచ్‌టీఎల్ మెటల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో భూమి పూజ నిర్వహిస్తారన్నారు. అమ్మవారిపల్లిలో జరిగే కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

రాయల రాజధానిలో రాముడు

ఒక చేతిలో ధనుస్సు.. మరో చేతిలో బాణంతో శ్రీరాముడు నడిచి వస్తున్నట్లు ఉంది కదూ.. సుమారు 45 అడుగుల ఎత్తు ఉన్న ఈ విగ్రహం శ్రీకృష్ణదేవరాయలు రెండో రాజధానిగా పాలించిన పెనుకొండలోని మిట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ఉంది.

మాజీ సర్పంచి శ్రీనివాసులు పట్టణవాసులతో కలిసి ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగానే 2015లో రాముడి విగ్రహాన్ని నిర్మించారు. ఈ విగ్రహం పక్కనే శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన కోట బురుజు ఉంది. దీనిపై ఆజాదీకా అమృతోత్సవంలో భాగంగా అధికారులు జాతీయ జెండాను పాతారు. ఆలయానికి వచ్చే భక్తులను రాముడి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది.

- ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, పెనుకొండ

చెరువునూ వదల్లేదు..

ధర్మవరం మండలంలోని చిక్కవడియార్ చెరువును కబ్జాదారులు చెరబట్టారు. బెంగళూరు హైవే సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో సెంటు భూమి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉంది. చెరువు సర్వేనంబరు 661-1,6,7ల్లో 1,741 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 16 ఎకరాల మేర ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. కబ్జాదారులకు నోటీసులు ఇచ్చిన అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా చెరువు పరివాహక ప్రాంతాన్ని చదును చేయడం, పునాదులు వేసి విక్రయించడం జరుగుతూనే ఉంది. మొదట్లో రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఆక్రమణకు యత్నించారు. ఆ తరువాత అధికారులకు సన్నిహితంగా వారు ఆక్రమించుకుని పునాదులు వేస్తుండటం గమనార్హం.

గుట్టల్లో భూ చోళ్లు

● విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జా ● నోటీసులతో సరిపెడుతున్న అధికారులు

సున్నపుగుట్టతండా వద్ద చదును చేసిన గుట్ట

కదిరి పట్టణం, ధర్మవరంపట్టణం, పుట్టపర్తిపట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. స్థలాలకు విలువ పెరుగుతోంది. దీంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు వాలిపోతున్నారు. గుట్టలు, శ్మశాన వాటికలను సైతం వదలట్లేదు. రాత్రికి రాత్రి చదును చేస్తున్నారు. తెల్లారేసరికి తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నించినా.. అడ్డుకున్నా దాడులకు తెగబడుతున్నారు. వాటికి పట్టాలు సృష్టించి అమ్ముకుంటున్నారు. ఈ దందా జిల్లాలో నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతున్నా.. సంబంధిత అధికారులు కేవలం నోటీసులు, హెచ్చరికలతో సరిపెడుతుండటంపై విమర్శలు వెల్లువెత్తాయి.

ఆక్రమణలు ఎక్కడెక్కడంటే..

✤ నల్లచెరువు మండలం అల్లుగుండు పంచాయతీ సర్వేనంబరు 01లో కదిరికి చెందిన ఓ వ్యక్తి పందికోన వద్ద వాగును చదును చేసి రెండెకరాల్లో మామిడి మొక్కలు నాటారు. అధికారులు నోటీసు ఇచ్చి సరిపెట్టేశారు.

✤ కదిరి మండలం సున్నపుగుట్టతండా వద్ద అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సర్వేనంబరు 148లో ఎకరా భూమిని ఆక్రమించుకుని పండ్ల మొక్కలు, ఉలవ పంట సాగు చేశాడు. ఆయన్ను కార్యాలయానికి పిలిపించి హెచ్చరించి పంపేశారు. ఆ తరువాత అధికారులు అటువైపు తొంగి చూడకపోవడంతో మళ్లీ పంటలు సాగు చేస్తున్నాడు. తాజాగా సర్వేనంబరు 148-2లో దాదాపు మూడెకరాలు ఉన్న గుట్టను ఆదివారం రాత్రి చదును చేసి ప్లాట్లు వేసేందుకు ఓ వ్యక్తి సిద్ధమయ్యాడు. స్థానికులు అడ్డుకోవడంతో పరారయ్యారు. ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోటి రూపాయలకుపైనే పలుకుతోంది.

అన్యాక్రాంతం కాకుండా చర్యలు

ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడాల్సిన బాధ్యత గ్రామరెవెన్యూ అధికారులు, తహసీల్దార్లపై ఉంది. సర్కార్ భూములను గుర్తించి, అవి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల వివరాలు, వాటిని అడ్డుకోవడానికి తీసుకున్న చర్యలపై నివేదిక పంపాలని తహసీల్దార్లను ఆదేశిస్తాం. ఆక్రమణలను అడ్డుకోవడానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచిస్తాం. **- సూర్యనారాయణరెడ్డి, డీఆర్‌ఓ, పుట్టపర్తి**

అయ్యా..

● పీజీఆర్ఎస్‌కు 251 అర్జీలు

సమస్యలు పరిష్కరించండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: అయ్యా.. కొన్నేళ్లుగా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. అధికారులు పట్టించుకోవడం లేదు. మీరైనా పరిష్కరించండి అంటూ పలువురు బాధితులు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులను వేడుకొన్నారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తరలివచ్చి.. వినతులు ఇచ్చారు. జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ 251 అర్జీలు స్వీకరించారు. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు.

సమస్యను వింటున్న జేసీ మౌర్యభరద్వాజ్

న్యాయం చేయండి

మా పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమి గౌడనహళ్లి రెవెన్యూ పరిధిలోని 425-2లో 38 సెంట్లు, 355లో 1.43 ఎకరాలు ఉంది. దానికి కొందరు పాసు పుస్తకం, వన్‌బీ చేసుకున్నారు. తొలగించాలని తహసీల్దార్, పెనుకొండ ఆర్డీవో, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా. అధికారులు స్పందించి న్యాయం చేయాలి. **- ఫక్రుబీ, తురకవాండ్లపల్లి, మడకశిర మండలం**

రెండేళ్లుగా తిరుగుతున్నా..

గొట్లూరు రెవెన్యూ పరిధిలోని 21-3లో 4.40 ఎకరాల్లో నా భర్త రామాంజనేయులుకు 2.20 ఎకరాలు ఉంది. పాసుపుస్తకం, వన్‌బీ ఉన్నాయి. రెండేళ్ల కిందట ఆయన మృతి చెందారు. కొందరు రెవెన్యూ అధికారుల అండతో వన్‌బీ చేసుకున్నారు. మార్పు చేయాలని రెండేళ్లుగా తిరుగుతున్నా అధికారులు కనికరం చూపడం లేదు.

- లక్ష్మీదేవి, గొట్లూరు, ధర్మవరం మండలం

బాధితులపైనే కేసు నమోదు చేస్తావా..

పుట్టపర్తి పట్టణం: న్యాయం చేయాలని పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులపై కేసు నమోదు చేయాలని చూసిన తనకల్లు ఎస్సై గోపిపై ఎస్పీ సతీష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకల్లు మండలం రామ్లానాయక్ తండాకు చెందిన రమణానాయక్, సోనికమ్మకు చెందిన పొలాన్ని అదే గ్రామానికి చెందిన సుధాకర్‌నాయక్ ఆక్రమించుకున్నాడు. బాధితులు న్యాయస్థానాన్ని, రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినా అతడు ఇబ్బంది పెడుతుండటంతో స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. న్యాయం జరగకపోవడంతో కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలు ఇచ్చారు. బాధితులతో ఎస్సై పలుమార్లు సంతకం చేయించుకుని సమస్య పరిష్కారమైనట్లు చూపారు. ఈ నెల 4న ఆక్రమణదారులు బాధిత దంపతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎస్సై స్టేషన్‌కు పిలిపించి కేసు నమోదు చేయడానికి ప్రయత్నించారు. దీంతో బాధితులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ ఎస్సైకి ఫోన్ చేశారు. దాడి చేసిన వారిని వదిలి, బాధితులపై కేసు పెడతావా. న్యాయస్థానం, రెవెన్యూ అధికారుల తీర్పును గౌరవించవా.. నీ పొలాన్ని ఇలా ఎవరైనా ఆక్రమిస్తే ఊరుకుంటావా.. అంటూ ఎస్పీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ఇలా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

బాధితులు రమణానాయక్, సోనికమ్మ

నా బిడ్డను అమ్మేశాడు.. తిరిగి అప్పగించండి

తన నాలుగు రోజుల బిడ్డను భర్త అమ్మేశాడని పావని అనే మహిళ ఎస్పీ సతీష్‌కుమార్‌కు ఫిర్యాదు చేసింది. బాధితురాలి వివరాల మేరకు.. కదిరికి చెందిన పావని భర్త రెండేళ్ల కిందట మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా టిసదుంకు చెందిన శ్రీకాంత్‌ను రెండో వివాహం చేసుకుంది. సెప్టెంబరు 27న ఆమెకు మగబిడ్డ జన్మించాడు. బాబుకు ఆరోగ్యం బాగాలేదని, డాక్టర్‌కు చూపించాలని శ్రీకాంత్ తీసుకెళ్లాడు. ఎన్నిరోజులైనా తీసుకురాలేదు. నిలదీయడంతో రూ.3 లక్షలకు అమ్మేసినట్లు చెప్పాడు. ఆమె బ్యాంకు ఖాతాలో రూ.1.90 లక్షలు జమ చేశాడు. తన కుమారుడ్ని అప్పగించాలని ఆమె కన్నీటి పర్యంతమైంది. ఎస్పీ స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

దిల్లీ పేలుడుతో జిల్లాలో విస్తృత తనిఖీలు

ఈనాడు, పుట్టపర్తి: దిల్లీలో భారీ పేలుడు నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి తనిఖీలు విస్తృతం చేశారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో పోలీసు అధికారులు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. అనుమానం ఉన్న వ్యక్తులను ప్రశ్నించారు. స్థానికులతో మాట్లాడారు. అనుమానిత వ్యక్తులు సంచరించినా.. మీ ప్రాంతాల్లో నివాసముండినా.. తమకు సమాచారం ఇవ్వాలని, లేదా 100కు ఫోన్ చేయాలని సూచించారు. ఎస్పీ సతీశ్‌కుమార్ డీఎస్పీలతో మాట్లాడారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలు చేయాలని ఆదేశించారు.

ధీమా ఇవ్వని వాతావరణ బీమా

✦ పరిహారం కోసం రైతుల ప్రదక్షిణ

ఈనాడు, పుట్టపర్తి: వాతావరణంలో మార్పుల కారణంగా సంభవించే నష్టాల నుంచి ఊరట లభించేందుకు రైతులు ఆధునికీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (రీస్ట్రక్చర్డ్ వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ సిస్టమ్) కింద తమ వంతు వాటా చెల్లించారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికిగాను రబీలో 2,013 హెక్టార్లలో రైతులు మామిడి సాగు చేశారు. బీమా పథకం కింద హెక్టారుకు రూ.4,500, కేంద్రం వాటా రూ.4,000 చొప్పున అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసీ)కి చెల్లించారు. 142 మంది రైతులు రూ.5.82 లక్షలను ఇఫ్కో కంపెనీకి చెల్లించారు. రబీ ముగిసి ఆరునెలలు దాటుతున్నా సదరు కంపెనీల నుంచి పరిహారం ఊసేలేదు. దీంతో రైతులు ఉద్యాన కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

మార్పుల ఆధారంగా..: వాతావరణ ఆధారిత అంశాల ప్రకారం అనగా ఉష్ణోగ్రత, వర్షపాతం, గాలిలో తేమ శాతం, గాలుల వేగం ఆధారంగా వీటిలో వచ్చే వ్యత్యాసాలకు అనుగుణంగా ఒక్కోదానికి హెక్టారుకు గరిష్ఠంగా రూ.22.50 వేలు చొప్పున పరిహారం ఇవ్వాల్సి ఉంది. మొత్తం హెక్టారుకు గరిష్ఠంగా రూ.90 వేలు ఇవ్వాలన్నది నిబంధన.

గణాంకాలు రాలేదన్న కారణంతో..

వాతావరణ బీమాను మామిడి రైతులకు మండలం యూనిట్‌గా తీసుకున్నారు. ఆయా మండలాల్లో పైనాలుగు అంశాల్లో వాతావరణం నమోదైన గణాంకాల ఆధారంగా రైతుకు ఎంత నష్టం వాటిల్లింది.. ఎంత చెల్లించాలి అన్న విషయాలు నిర్ధారిస్తారు. ఈ గణాంకాలు రాష్ట్రవ్యాప్తంగా బీమా కంపెనీ తీసుకుంటుంది. కొంత డేటా తమకు అందకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా హెక్టారుకు రూ.4,000 చొప్పున జిల్లాకు రూ.87.54 లక్షలు చెల్లించకపోవడంతో బీమా ఇవ్వడంలో ఆలస్యమవుతోందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

లేఖలు రాసినా స్పందన కరవు: జిల్లాలో మామిడి పంట స్థితిగతులను పరిశీలించి రైతులకు పరిహారం చెల్లించాలని ఉద్యాన అధికారి చంద్రశేఖర్ ఏఐసీకి ఏప్రిల్‌లో లేఖ రాశారు. ఇదే విషయంపై పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి కూడా లేఖ రాశారు. నేటికీ స్పందన లేదు.

జిల్లా: శ్రీసత్యసాయి
మామిడి రైతులు: 2,353
చెల్లించిన మొత్తం: రూ.89.60 లక్షలు
కేంద్రం చెల్లించిన వాటా: రూ.87.54 లక్షలు

పుట్టపర్తి మండలం కంబాలపర్తిలో మామిడితోటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి నవీన్‌కుమార్

గణాంకాలు అందాల్సి ఉంది

- దాస్, ఏఐసీ జిల్లా కోఆర్డినేటర్

వాతావరణానికి సంబంధించి కొంత డేటా రావాల్సి ఉంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా చెల్లించాల్సి ఉంది. ఇందుకోసం ఉన్నతాధికారులు రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. ప్రభుత్వం డేటా, వాటా సొమ్ము అందించిన వెంటనే రైతులకు పరిహారం చెల్లిస్తాం.

రహదారికి పగుళ్లు.. వెళ్లాలంటే పాట్లు

ధర్మవరం చెరువు మొదటి మరువ వద్ద ప్రధాన రహదారి పగుళ్ల బారి అధ్వానంగా ఉంది. గతేడాది కురిసిన భారీ వర్షాలకు మరువ నీటి ప్రవాహానికి రహదారి దెబ్బ తింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయకపోవడంతో మరింత దెబ్బతింది. వాహనదారులు రాకపోకలకు సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. ధర్మవరం నుంచి దర్శినమలతో పాటు 20 గ్రామాలకు ఈ మార్గంలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. రహదారికి మరమ్మతు చేయించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం

మెగా చేనేత క్లస్టర్‌కు భూ కేటాయింపు

ధర్మవరం, న్యూస్‌టుడే: మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటుకు ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 9.80 ఎకరాల భూమిని కేటాయిస్తూ సోమవారం రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీంతో ధర్మవరంలో భాజపా, చేనేత నాయకులు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని శివానగర్ నేతన్న విగ్రహం వద్ద సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి నెరవేర్చారని పేర్కొన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, జిల్లా ఉపాధ్యక్షుడు జింకా రామాంజినేయులు, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, పట్టణ, గ్రామీణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, గోట్లూరు చంద్ర, చేనేత నాయకుడు గిర్రాజు నగేష్, జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు అడ్డగిరి శ్యామ్‌కుమార్, రాజారెడ్డి పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న భాజపా నాయకులు

కైలాసవాస.. కరుణించవయ్యా

తాడిపత్రి, న్యూస్‌టుడే: పెన్నానది ఒడ్డున వెలిసిన బుగ్గరామలింగేశ్వరుడి ఆలయానికి కార్తిక మాస మూడో సోమవారం భక్తులు పోటెత్తారు. అర్చకులు స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారిని విశేషంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. రాత్రి స్వామివారి సన్నిధిని కైలాసంగా తీర్చిదిద్ది భక్తులకు నేత్రానందాన్ని పంచారు. మహిళా భక్తులు ఆలయ ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

మనసున్న పోలీసు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాంబాబు మంచి మనసు చాటుకున్నారు. జిల్లాలో ఇటీవల రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరిగింది. నగరంలో కాలిబాటలు, వంతెనల కింద ఆశ్రయం పొందుతున్న వారు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఎస్సై దుప్పట్లు పంపిణీ చేయాలనుకున్నారు. తాటిచెర్లకు చెందిన యువత సహకారంతో సుమారు వంద మందికి దుప్పట్లు సమకూర్చారు. నగరంలోని అమరావతి ఆసుపత్రి వద్ద ఫ్లైఓవర్ కింద, జడ్పీ వద్ద కాలిబాటల మీద, తపోవనం, పాతూరు చెరువుకట్ట మీద ఉన్న నిరాశ్రయులకు ఎస్సై నేరుగా వెళ్లి దుప్పట్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఎస్సై చొరవకు నగరవాసులు అభినందించారు.

నిరాశ్రయులకు దుప్పట్లు అందిస్తున్న ఎస్సై రాంబాబు

రైలుబండి.. కష్టాలేనండి

● గుంతకల్లు-తిరుపతి రైళ్లలో ప్రయాణం నరకమే

గుంతకల్లు, న్యూస్‌టుడే: గేజ్‌మార్పిడి పనుల కారణంగా రద్దు చేసిన రైళ్లను తిరిగి పట్టాలెక్కించలేదు. దీంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. గుంతకల్లు నుంచి అనంతపురం, ధర్మవరం మీదుగా తిరుపతికి వెళ్లే భక్తులు సీట్లు చాలక అవస్థలు పడుతున్నారు. చాలా మంది నిలబడి, మరుగుదొడ్ల వద్ద నిల్చొని అతికష్టమ్మీద ప్రయాణం సాగిస్తున్నారు. రద్దీ అధికంగా ఉన్నా అధికారులు అదనంగా రైళ్లను నడపడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

రద్దయినవి ఇవే..: మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా కన్వర్షన్ చేయక ముందు తిరుపతి నుంచి అనంతపురం, గుంతకల్లు మీదుగా సికింద్రాబాదుకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఉండేది. గుంతకల్లు నుంచి తిరుపతికి ఫాస్ట్ ప్యాసింజర్ రైలు నడిచేది. వీటిని గతంలో అధికారులు రద్దు చేశారు. ఈ రెండు రైళ్లు అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు చెందిన ప్రయాణికులు, తిరుమలకు వెళ్లే భక్తులకు చాలా సౌకర్యంగా ఉండేవి. వాటిని తిరిగి పట్టాలెక్కించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు.

● ప్రస్తుతం ముంబయి నుంచి తాడిపత్రి మీదుగా కన్యాకుమారికి వెళుతున్న రైలును ధర్మవరం, కదిరి మీదుగా తిరుపతికి మళ్లించాలని అధికారులు గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు.

గుంతకల్లు నుంచి ఒక్కటే..

✦ గుంతకల్లు నుంచి తిరుపతికి ప్రస్తుతం ఒక్క రైలు మాత్రమే ఉదయం 8 గంటలకు బయలుదేరుతుంది. మరో రైలు సాయంత్రం 6.20కు కదిరిదేవరపల్లి, గుంతకల్లు మీదుగా తిరుపతి వెళుతుంది. ఈరైలు గుంతకల్లు వచ్చేసరికి ప్రయాణికులు నిండుగా ఉంటున్నారు. గుంతకల్లులో ఎక్కేవారు బోగీల్లో స్థలం దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నారు.

✦ సికింద్రాబాద్ నుంచి అనంతపురం మీదుగా తిరుపతికి సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్ ఉంది. ఇది వారంలో రెండు రోజులు మాత్రమే ప్రయాణిస్తుంది. ఈ రైలు గుంతకల్లు మీదుగా రావడం లేదు. రైల్వే అధికారులు తమ కష్టాలను గుర్తించి తిరుపతికి ఎక్కువ సంఖ్యలో రైళ్లను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గుంతకల్లులో ప్రయాణికుల రద్దీ

పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

గుంతకల్లు నుంచి అనంతపురం మీదుగా తిరుపతికి గతంలో వెళ్లే రెండు రైళ్లను రద్దు చేసిన విషయం వాస్తవమే. ప్రస్తుతం తిరుపతికి వెళ్లే ప్రయాణికుల సంఖ్యను పరిశీలించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం.

- శ్రావణ్‌కుమార్, సీనియర్ డీఓఎం

కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అనంతపురం: పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా వెంకట నారాయణ(రాప్తాడు), మైనార్టీ కమిషన్ డైరెక్టర్‌గా షఫీవుల్లా(హిందూపురం), కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా నారపరెడ్డి(పుట్టపర్తి), దాసరి సంక్షేమం, అభివృద్ధి సొసైటీ డైరెక్టర్‌గా ఆనందకృష్ణ(మడకశిర), సగర/ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా మణిప్రియ(హిందూపురం) నియమితులయ్యారు.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు (మంగళవారం) స్వామివారికి ఆర్జిత కల్యాణోత్సవం ఉదయం 10 గంటలకు ఉంటుంది. రాత్రి ఏడున్నర గంటలకు వెండిరథ ప్రాకారోత్సవం చేస్తారు. ఉదయం ఆరుగంటలకు స్వామివారి సాధారణ దర్శనం. ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు అభిషేక, సర్వకవచ సేవలు. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

మూగ రోదన.. నరక యాతన

మూగ జీవాలను ఇరికించి బొలెరో వాహనంలో తీసుకెళ్తు..

మడకశిర, న్యూస్‌టుడే : మూగ జీవాలను వాహనాల్లో ఇరికించి తీసుకెళ్తుండటంతో వాటి రోదన నరకయాతనగా మారింది. మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా పాడి పశువులపై ఆధారపడి జీవిస్తున్నారు. బోర్లలో నీటి మట్టం పడిపోవడం, పశుగ్రాసం కొరత కారణంగా పశువులను సంతలో అమ్మేస్తున్నారు. ప్రధానంగా గుడిబండ సంత కబేళాకు పశువులను తరలించేందుకు అడ్డాగా మారింది. శిరా, బెంగళూరు, తుమకూరు, చిత్రదుర్గ తదితర పట్టణాలకు పశువులను వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించుకుని తీసుకెళ్తుండటంతో నరకయాతన అనుభవిస్తున్నాయి. ఈ మూగరోదన ఎవ్వరికి పట్టడం లేదు. మూగజీవాలను కబేళాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్‌గా సురేష్

గోరంట్ల, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా ఛైర్మన్‌గా గోరంట్లకు చెందిన జీఎం సురేష్‌ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడినట్లు భాజపా నాయకులు తెలిపారు. ఈయన భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎంశేఖర్ సోదరుడు. ఇప్పటివరకు ఆ పదవిలో శేఖర్ కొనసాగారు. సురేష్ ప్రస్తుతం సినీ నిర్మాతగా ఉన్నారు.

పాఠ్యపుస్తకాల రచనలో జిల్లా ఉపాధ్యాయులు

మహేశ్

తయారు చేసిన అంశాలను రాష్ట్ర సంచాలకులకు వివరిస్తున్న గణేశ్

హిందూపురం పట్టణం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: నూతన జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా వచ్చే ఏడాది 1 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠ్యపుస్తకాల్లో సమూల మార్పులు రానున్నాయి. ఇందులో భాగంగా నూతన పాఠ్యపుస్తకాల రచనకు రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి శ్రీకారం చుట్టింది. పుస్తకాల రచనకు నిపుణులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు విజయవాడలో కార్యశాల నిర్వహించారు. ప్రాథమిక తరగతుల పాఠ్య పుస్తకాల రచనకు జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాతినిధ్యం వహించారు. పరిగి మండలం విట్టాపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గణేశ్, బుక్కపట్నం మండలం మాదిరిబైల గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్‌లు తెలుగు పాఠ్య పుస్తకాల రచనలో పాల్గొన్నారు. కార్యశాలను ముగించుకొని వచ్చిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడోత్సవాలకు.. అనంత ఆతిథ్యం అద్భుతం

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా ముగిశాయని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఆరుసార్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పోటీలు జరిగాయి. ఆ పోటీలతో పోల్చితే అనంతపురంలో జరిగిన పోటీలు ఎప్పటికీ మరువలేమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కృష్ణ కళామందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలకు ప్రభుత్వం ఒక పద్దు ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించడంతో అందరిలో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భరోసాతోనే పోటీలు అనుకున్న దానికంటే అద్భుతంగా జరిగాయన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు, అన్ని వర్గాలు పోటీల నిర్వహణకు సహకరించాయన్నారు. అధ్యక్షుడు దివాకర్‌రావు మాట్లాడుతూ పోటీల నిర్వహణకు ఆర్డీటీ అందించిన సహకారం ఎప్పటికీ మరువలేమన్నారు. కలెక్టర్, సంయుక్త కలెక్టర్, మంత్రుల సహకారంతోనే పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ © 7382114647.

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్స్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

JOBS

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

Required ITI/ Diploma in Electricals /Electronics Candidates with without Exp. for UPS & Stabilizer Service Engineers & Marketing Executives At Anantapur, Tirupathi, Kadapa. Cont: Techser Power Solutions Pvt. Ltd., Cell:9849770651

ప్రముఖ Joy Tea పొడి సేల్స్ చేయడానికి కొరకు సేల్స్ బాయ్స్ జిల్లా అంతటా కావలెను. (పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్/ కమిషన్ ఏదైనా) సెల్: 87900 03501

హస్పిటల్ నందు పనిచేయుటకు అమ్మాయిలు, రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి: 7399442222.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రోడ్డు భద్రత పాటించండి.. ప్రాణాలు రక్షించుకోండి

పరిమితికి మించి ప్రయాణిస్తున్న వారిని హెచ్చరిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే : వాహనదారులు రోడ్డు భద్రత పాటించి వారి ప్రాణాలను రక్షించుకోవాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు కోరారు. మడకశిరలో ఓ ద్విచక్రవాహనంపై నలుగురు వ్యక్తులు ప్రయాణించడాన్ని గమనించిన ఆయన వాహనాన్ని ఆపి వారిని కిందకు దించేసి పరిమితికి మించి ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. అంతటితో ఆగకుండా ద్విచక్రవాహనం నుంచి దింపిన ఇద్దరు మహిళలను ఎమ్మెల్యే సొంత కారులోనే వారి గమ్య స్థానానికి చేర్చారు. అనంతరం రోడ్డు నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

జాతీయస్థాయి భగవద్గీత పోటీలకు ఎంపిక

జ్ఞాపిక అందుకొంటున్న సుంకుతారుష్

హిందూపురం, న్యూస్‌టుడే: జాతీయ భగవద్గీత పఠన పోటీలకు పట్టణానికి చెందిన సుంకుతారుష్ (గ్రూప్ ఏ) ఎంపికైనట్లు ప్రసన్న వేణి వేదమాలిక సంస్థ బోధకురాలు నాగవేణి తెలిపారు. త్వరలో పుణెలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. ఈనెల 9న కడపలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రస్థాయిలో 15వ అధ్యాయం భగవద్గీత పఠన(గ్రూప్ ఏ) పోటీల్లో సుంకుతారుష్ పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. తన కుమారుడు జాతీయ స్థాయి భగవద్గీత పఠన పోటీలకు ఎంపిక కావటంపై తల్లిదండ్రులు సుంక అపూర్వ, వెంకటేశ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

ఫిర్యాదులపై అలసత్వం తగదు

బాధితురాలి సమస్య వింటున్న ఎస్పీ సతీష్‌కుమార్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్ స్టేషన్లలో, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకుండా చట్టపరిధిలో విచారించి న్యాయం చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, సైబర్ నేరాలు వంటి సమస్యలపై 66 ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల సమస్యలను ఎస్పీ తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి విచారించి, సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథరెడ్డి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాసులు, ఇస్మాయిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టమాటా.. నష్టాలు గట్టెక్కేలా!

మేలైన పద్ధతులతో అధిక దిగుబడి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బ మండలంలోని మర్తాడు గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి 20 ఏళ్లుగా టమాటా మేలైన పద్ధతులు అనుసరిస్తూ లాభాలు గడిస్తున్నారు. మొత్తం 16 ఎకరాల భూమిలో ఐదు ఎకరాల్లో వేరుసెనగ, ఆరు ఎకరాలు అరటి సాగు చేశారు. ఒకటిన్నర ఎకరాలో గత జులై నెలలో టమాటా పంట సాగు చేశారు. ముందుగా భూమిని ఐదు మడకలతో దున్నించి రోటావేటర్‌తో చదును చేసి బోదులు ఏర్పాటుచేశారు. ముదిగుబ్బ నర్సరీ నుంచి 35 వేల మొక్క రూ.20వేలతో కొనుగోలు చేసి డ్రిప్పు పద్ధతిలో సాగు చేశారు. మొక్క పెరిగిన తర్వాత కట్టె పద్ధతిలో తీగ కట్టడంతో మొక్క ఎదుగుదలతోపాటు దిగుబడి బాగొచ్చింది. వర్షాలకు బోదుల్లో నీరు నిలిచినా కాయ దెబ్బతినలేదు.

తెగుళ్ల నివారణ ఇలా...

టమాటాలో వాతావరణంలో మార్పుల కారణంగా ఆకుదశలో ఎండుతెగులు, కాయ దశలో నల్లమచ్చ అధికంగా వ్యాపించాయి. వాటి నివారణకు ఆక్రోబాట్, ఇన్విటో, కొసైడ్, బ్లైటాక్ మందులను విడతలవారీగా పిచికారీ చేశారు. దీంతోపాటు డ్రిప్పు పద్ధతిలో మందులు వినియోగించి తెగుళ్లను అరికట్టారు. తెగుళ్లు వచ్చిన కాయలను తొలగించి సస్యరక్షణా చర్యలు పాటించారు. మొక్క కొనుగోలు నుంచి సేద్యం, కూలీ, బాడుగ ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం రూ.3 లక్షలు పెట్టుబడికి ఖర్చు చేశారు.

రెండు నెలల తర్వాత కోతకు..

సాగు చేసిన రెండు నెలల తర్వాత ఆగస్టులో పంటకోతకొచ్చింది. మొదటి కోతలో 30 కిలోలవి 240 బాక్సుల దిగుబడి వచ్చింది. ఇలా మొత్తం 20 కోతల్లో 25 బొలెరో వాహనాల దిగుబడి వచ్చింది. కాయలన్నీ ముదిగుబ్బలో వ్యాపారులకు విక్రయించారు. ఐదు బొలెరో వాహనాలు రూ.లక్షకుపైగా, మిగిలిన రూ.70వేలు, రూ.40వేలతో విక్రయించారు. మొత్తం రూ.10 లక్షల దిగుబడిరాగా పెట్టుబడి పోయి రూ.7లక్షలు లాభం మిగిలింది. దీంతోపాటు వేరుసెనగలో రూ.2లక్షలు లాభం వచ్చినట్లు రైతు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

గొర్రెలు, మేకల్లో శ్వాసకోశ వ్యాధులా?

చిట్కా

నార్పల, న్యూస్‌టుడే: చలికాలంలో గొర్రెలు, మేకల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయిస్తే జీవాలు మరణించకుండా కాపాడుకోవచ్చని బుక్కరాయసముద్రం పశువైద్య సహాయ సంచాలకులు రత్నకుమార్ తెలిపారు. చలికాలంలో గొర్రెలు, మేకల్లో న్యూమోనియా వ్యాధి సోకడం వల్ల దగ్గు, ముక్కు నుంచి కారడం, జ్వరం వస్తుందన్నారు. ఈ లక్షణాలను గుర్తించిన వెంటనే గొర్రెల కాపరులు పశువైద్యుల సూచనతో వెంటనే ఎన్రోఫ్లాక్సిసిన్, తైలోసిన్ మందులు వేయాలి. జీవాలకు జ్వరం వస్తుంటే మెలోనెక్స్ మందు రోజుకు రెండు పర్యాయాలు వేసుకుంటే వ్యాధి ఉద్ధృతి తగ్గుతుందని ఆయన తెలిపారు.

సమస్య సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి నంబరు: 62812 84235 ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

నారాయణస్వామి (వ్యవసాయ శాస్త్రవేత్త, రేకులకుంట)

సమస్య : ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు పూర్తిగా పడిపోయింది. గింజల నాణ్యత దెబ్బతినకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి. -నరేష్, కేశవాపురం

సమాధానం: పూర్తిగా ఒరిగిపోయిన వరిపైరును సాధ్యమైనంత వరకూ కూలీల సాయంతో నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాలి. వరి పైరుపై 50 గ్రాముల ఉప్పు ద్రావణం, లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకున్నట్లైతే ధాన్యం నాణ్యతగా ఉంటుంది.

సమస్య : రెండు ఎకరాల్లో మిరప పంట సాగు చేశాం. పంటకు తామర పురుగులు ఆశించి ఆకులపై ముడత వచ్చి కాయల నాణ్యత దెబ్బతింటోంది. ఈ తెగులు ఎలా నివారించాలి. -సుబ్రహ్మణ్యం, సిద్ధరాచెర్ల

సమాధానం: మిరప తోటల్లో తామర పురుగుల నివారణకు రైతులు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ, ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు అదుపులోకి వస్తుంది.

అరటి సంరక్షణతో దిగుబడులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అరటి సాగు సస్యరక్షణ చర్యలు చేపడితే మేలైన దిగుబడులు సాధ్యమవుతాయని ఉద్యాన అధికారి కృష్ణతేజ తెలిపారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించి పంటలో అరటి గెలలను రక్షించుకోవడంతో పాటు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివిగో?

- నల్లమచ్చలు అరటి కాయలపైన ఏర్పడతాయి. ఇవి ఎగుమతి చేయడానికి వీలు లేకుండా నాణ్యత తగ్గే అవకాశం ఉంటుంది. దీనికి కారణం ఫ్లవర్ త్రిప్స్. వీటి నివారణకు బడ్ ఇంజక్షన్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేసిన చెట్టుకు రిబ్బన్లు అమర్చడం, అలాగే రిబ్బన్ల రంగుల ఆధారంగా హార్వెస్టింగ్ చేసుకొనే వేసులుబాటు ఉంటుంది.
- అరటి కాయల పరిమాణం పెరగడానికి గెలలో అడ్డుగా ఉండే చిన్న ఫలాలను తొలగించాలి. అడ్డంగా ఉన్న లేదా చిన్నదైన పండ్లను తొలగిస్తేనే మిగిలిన పండ్లకు పోషకాలు అందుతాయి. దీని వల్ల పండు పరిమాణం పెరిగి నాణ్యత మెరుగు పడుతుంది. ఫలాల మధ్య గాలి ప్రసరణ పెరగడం వల్ల తెగుళ్లు తగ్గుతాయి.
- అరటి గెలలో చివర నున్న మేలిమి పువ్వులను తొలగించడాన్ని డీ-ఫ్లవరింగ్ అంటారు. ఇలా చేయడం వల్ల మొక్క శక్తి పూర్తి స్థాయిలో ఫలానికి అందుతుంది. తెగుళ్లు, చీడపీడల దాడి తగ్గుతుంది. డీ-ఫ్లవరింగ్ పండు ఏర్పడ్డాక 5-7 రోజుల తరువాత చేయాల్సి ఉంటుంది.
- కాయల చుట్టూ తొడుగులు ఏర్పాటు చేయాలి. దీని వల్ల సూర్య కిరణాల కారణంగా మచ్చలు, తెగుళ్లు తగ్గుతాయి. పండు రంగు, నాణ్యత మెరుగ్గా ఉంటుంది. కాయలు పెరిగే దశలో తొడుగులు అమర్చాలి. వీటికి మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది. బంచ్ స్ప్రే చేసినట్లైతే తామర పురుగు సోకకుండా, వాధులు నివారణకు దోహదపడుతుంది.

గోరంట్లలో 1559 నాటి శాసనం గుర్తింపు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని మాధవరాయ ఆలయంలో 15వ శతాబ్దానికి చెందిన శ్రీకృష్ణదేవరాయల అల్లుడు అరవీటి రామరాయల శాసనాన్ని చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి సోమవారం గుర్తించారు. ఆలయ ముఖమండపం దక్షిణ ద్వారం పక్కన తొమ్మిది అడుగుల పొడవు, మూడున్నర అడుగుల వెడల్పుతో ఉన్న తెలుగు దానశాసనంగా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ శాసనం గుర్తింపులో మైలారం మహేష్, నాగభూషణ సహకరించినట్లు వివరించారు.

కటకటాల్లో అంతర్ జిల్లా చోరుడు

రూ.40 లక్షలు విలువ చేసే బంగారు నగలు స్వాధీనం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలో జరిగిన పలు చోరీ కేసుల్లో నిందితుడిని సోమవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. సీఐ కథనం మేరకు.. ఇటీవల మదనపల్లె పట్టణంలోని రామిరెడ్డి లేఅవుట్, నీరుగట్టువారిపల్లెలోని రాజానగర్, రెడ్డీస్ కాలనీలో చోరీలు జరిగాయి. కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం సాయంత్రం అమ్మచెరువు మిట్ట ఆర్‌కే టైల్స్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ యువకుడు పోలీసులను చూసి పరారయ్యేందుకు యత్నించగా పట్టుకుని విచారణ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొక్కంటి క్రాస్‌లోని నందిగానిపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి సాయికుమార్ అలియాస్ సాయి నితిన్ (30)గా విచారణలో గుర్తించారు. అతను మదనపల్లె, అనంతపురం, కర్నూలు శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సీఐ తెలిపారు. అతనిపై తిరుపతిలో పీడీ యాక్ట్ కూడా నమోదై ఏడాది పాటు జైలులో ఉండి వచ్చాడన్నారు. అతను మదనపల్లెలో ఉంటూ పలు చోరీలకు పాల్పడినట్లు నిర్ధారించుకుని అతని వద్ద నుంచి రూ.40 లక్షలు విలువ చేసే 360 గ్రాముల బంగారు నగలు, రాయల్‌ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం, 13 ఆపిల్ ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. అతనిపై పలు స్టేషన్ల పరిధిలో 27 కేసులు ఉన్నాయన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీసీఎస్ సీఐలు చంద్రశేఖర్, ఎస్ఐలు రామకృష్ణారెడ్డి, అన్సర్‌బాషా, శివకుమార్‌లను జిల్లా ఎస్పీతో పాటు డీఎస్పీ అభినందించారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితుడు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో ఆదివారం జరిగిన మలాన్ బాషా హత్యకేసులో అతడి బావమరిది జనార్దన్‌తో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిపై సోమవారం ధర్మవరం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మలాన్‌బాషాను నిందితుడు కుండీతో తలపై బాది హతమార్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మృతదేహానికి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించారు. జనార్దన్‌తో పాటు కేసులో ఉన్న వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని రెండో పట్టణ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

3 కిలోలు, ద్విచక్ర వాహనం స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ శివరాముడు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న 14 మందిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి 3 కిలోల గంజాయి, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. ముదిగుబ్బ అప్‌గ్రేడ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. యువకులు సులభ సంపాదనకు ఆశపడి విక్రేతలుగా మారారని, అరెస్టయిన వారిలో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు తెలిపారు. ఒకరు మినహా మిగిలినవారంతా ముదిగుబ్బకు చెందిన వారేనన్నారు. మండలానికి చెందిన నందకుమార్, సాయికుమార్, సాయితేజ, నవీన్‌కుమార్‌రెడ్డి, గణేష్ అందరూ జల్సాలకు అలవాటుపడి, అనంతపురానికి చెందిన షికారి గోవిందు దగ్గర కిలో గంజాయి రూ.18 వేలతో కొనుగోలు చేశారు. ముదిగుబ్బకు తీసుకొచ్చి ఒక్కో ప్యాకెట్ రూ.200 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నారు. ముదిగుబ్బకు చెందిన దాదాపీర్, నిధికుమార్, నాగేష్, పవన్‌కుమార్, గణేష్, ప్రణవ్‌కుమార్‌నాయుడు ఇందులో ఉన్నారు. గంజాయి విక్రయిస్తున్న 14 మందిని స్థానిక కాకతీయడాబా దగ్గర అరెస్టుచేసి, కదిరి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ శివరాముడు, శిక్షణ ఎస్సై భువనేశ్వరి, ఏఎస్సై నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

మార్గదర్శనం.. భవిష్యత్తుకు సోపానం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఎస్ఏ, ఈడీసీఐఎల్

విద్యార్థినులకు సూచనలిస్తున్న ఎల్విన్, గంగాధర్, కౌముది

జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు	259
మొత్తం విద్యార్థుల సంఖ్య	1,16,788

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తుకు సరైన మార్గదర్శనం ఇవ్వడానికి సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ), కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీసీఐఎల్ భాగస్వామ్యంతో సలహాదారులను నియమించింది. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 8 మందిని నియమించి జిల్లా పరిషత్, కస్తూర్బా, ఎంజేపీలతో కలిపి ఒక్కొక్కరికి 18 పాఠశాలలను కేటాయించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సలహాలు ఇస్తూ ఉత్తమ మార్గంలో నడిచేలా ప్రేరణ కలిగిస్తున్నారు.

సమగ్ర అభివృద్ధికి మూడు అంశాలు

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సలహాదారులు మూడు ప్రధాన అంశాలపై దృష్టి పెడుతున్నారు.

భవిష్యత్తు ప్రణాళిక: విద్యార్థులు పది పూర్తయిన తరువాత ఏ కోర్సులు ఎంచుకోవాలి. ఎలాంటి అవకాశాలు ఉన్నాయో వివరించడం

మానసిక ఆరోగ్యం: ఒత్తిడి, ఆందోళన, అసంతృప్తి వంటి సమస్యలను పరిష్కరించడం

సామర్థ్యం మెరుగుదల: వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి పరచడం

సమస్యలు అధిగమించేలా..

పాఠశాల స్థాయిలో విద్యార్థులు భవిష్యత్తు పట్ల స్పష్టత లేకపోవడం, ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆరోగ్య సమస్యలు, సమాజం, కుటుంబ అంచనాల భారం అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వీటిని అధిగమించేలా విద్యార్థులకు మనోబలాన్ని అందించి తమ బలాలు, ఆసక్తులు, అవకాశాలు గుర్తించేలా చైతన్య పరుస్తున్నాం. విద్యార్థుల్లో మార్పు మొదలైంది.

- రామకృష్ణ, భవిష్యత్ మార్గదర్శకుడు, మానసిక ఆరోగ్య సలహాదారు, మడకశిర

ఆత్మవిశ్వాసం పెరిగింది

నేను బసవనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. మానసిక ఒత్తిడి లేకుండా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించడం ఎలా అనే అంశాలను వివరించారు. పది పూర్తయిన వెంటనే ఏ కోర్సు తీసుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. జీవితంలో స్థిరపడవచ్చనే విషయాలను తెలియజేశారు. నా భవిష్యత్తుపై ఆత్మవిశ్వాసం పెరిగింది. స్పష్టత వచ్చింది.

- యు.సించన, పదోతరగతి, బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరాపురం మండలం

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని నల్లూరు గ్రామంలో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నల్లూరుకే చెందిన బాబురెడ్డి(70) గోపాలమిత్రగా పశువులకు వైద్యం అందించేవారు. దీంతోపాటు ఉన్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల బెంగళూరులో చికిత్సల అనంతరం నయం కాదని తెలుసుకొని మనస్తాపానికి గురయ్యారు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లి ఓ చెట్టుకు ఉరేసుకొన్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో జేఎల్ఎం మృతి

రమేశ్

హిందూపురం, న్యూస్‌టుడే: గ్రామీణ మండలం తూముకుంటలో సోమవారం సాయంత్రం చోటు చేసుకొన్న విద్యుదాఘాతంలో జూనియర్ లైన్‌మెన్ టి.రమేశ్(36) దుర్మరణం చెందారు. విద్యుత్తు స్తంభంలో హెచ్‌జీ ఫ్యూజు వేయటానికి రమేశ్ ఎల్‌సీ తీసుకొన్నాడు. ఫ్యూజు వేసే సమయంలో విద్యుత్తు సరఫరా జరిగి నిప్పురవ్వలు రావటంతో వెంటనే కింద పడి పోయినట్లు విద్యుత్తు గ్రామీణ ఏడీ నాగన్న తెలిపారు. స్థానికులు ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారన్నారు. సంఘటనపై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టీల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఒకరు..

గ్రామీణ మండలం మణేసముద్రం సమీపంలోని ఏ1 స్టీల్ పరిశ్రమలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడి ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కార్మికుడు షాహిద్(21) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శవపరీక్షకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే : కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన మండల కేంద్రానికి సమీపంలోని 44వ జాతీయ రహదారిపై కస్తూర్బా విద్యాలయం వద్ద సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హరియాణా రాష్ట్రం జజ్జార్ జిల్లాకు చెందిన రామానేవర్(42)కు మతిస్థిమితం సరిగా లేదు. ఈమె నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో కస్తూర్బా విద్యాలయ వద్ద దాబా వైపు నుంచి రోడ్డు దాటే క్రమంలో కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. అంబులెన్స్‌లో ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు కృషి చేస్తున్నామని పోలీసులు వివరించారు. ప్రమాదానికి కారణమైన బస్సును చెన్నేకొత్తపల్లి రాణాకు తరలించారు.

(c) eenadu

మైనార్టీ కమిషన్ డైరెక్టర్‌కు అభినందనలు

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర మైనార్టీ కమిషన్ డైరెక్టర్‌గా నియమితులైన పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు షఫీవుల్లాను సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, సీనియర్ నాయకుడు అమర్‌నాథ్, మైనార్టీ నాయకులు సత్కరించారు. అంజనప్ప మాట్లాడుతూ పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసేవారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో తనకు ఈ పదవి దక్కిందని కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ డైరెక్టర్‌ను సత్కరిస్తున్న జిల్లా తెదేపా అధ్యక్షుడు అంజనప్ప, నాయకులు

హిందూపురం

•హిందూపురం •పెనుకొండ •మడకశిర

బాగా చదివి.. మంచిపేరు తీసుకురావాలి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందించడంలో భాగంగా స్థానిక ఎంజీఎం కళాశాలలో ఇంటర్ చదువుతున్న దివ్యాంగుడైన అశ్విన్‌కు జిల్లా కలెక్టర్ ఎలక్ట్రికల్ మోటార్ వీల్ ఛైర్ పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్ ఆ విద్యార్థికి రూ.50వేలు విలువ చేసే వీల్‌ఛైర్ అందించారు.

విద్యార్థికి చక్రాల కుర్చీ పంపిణీ చేస్తున్నపుర ఛైర్మన్ రమేశ్‌కుమార్

చెరువులకు పట్టిన గ్రహణం వీడేనా!

మరమ్మతులకు నోచుకోక.. ఆయకట్టుకు నీరందక

అడవిని తలపించేలా ఎర్రచెరువుకట్టపై కంపచెట్లు

గోరంట్ల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో గోరంట్ల మండలంలోని మూడు పెద్దచెరువుల మరమ్మతుల కోసం నాలుగేళ్ల క్రితం రూ.2.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రెండు చెరువుల పనుల ప్రారంభంపై అప్పటి పాలకులు నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆచెరువులు బాగు పడలేదు. అంతే కాదు అప్పటి నుంచి ఇప్పటివరకు పట్టిన గ్రహణం వీడలేదు. ఎన్నిరోజులైనా పనులు ప్రారంభం కాలేదని టెండర్లు రద్దు చేశారు. దీంతో కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా పనులు ప్రారంభించి చెరువులకు మహర్దశ కల్పించాలని ఆపరిధిలోని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. నిధులు మంజూరు అయి వివరాలు ఇలా..

పది గ్రామాలు, 600 ఎకరాలు : ఈ రెండు చెరువులపై పది గ్రామాలకు చెందిన రైతులు ఆధారపడ్డారు. అధికారికంగా సుమారు 600 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ఈ చెరువులు ఒకసారి మరవపారితే రెండు పంటలు పండించేవారు. అలాంటి పెద్దచెరువులపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకోవడంతో కట్టలపై కంపచెట్లు, పిచ్చిమొక్కలు అడవులను తలపించేలా పెరిగిపోయాయి. పెద్ద చెట్లతో చెరువుకట్ట దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు.

◆ బూదిలి పెద్దచెరువుకు రూ.48 లక్షలు, బూదిదగద్దపల్లి ఎర్రచెరువుకు రూ.59లక్షల ప్రకారం మొత్తం రూ.1.07 కోట్లు మంజూరయ్యాయి. వీటితోపాటు గోరంట్ల పెద్ద చెరువుకు రూ.1.18 కోట్లు మంజూరు కాగా ఎలాగోలా పనులు పూర్తిచేశారు. మిగిలిన రెండుచెరువుల పనులు ప్రారంభించి నోచుకోలేదు. నిధులతో చెరువుకట్టలపై పెరిగిన కంపచెట్లు తొలగించడం, బలోపేతం చేయడం, మరవలు రిపేరీ వంటి పనులు చేపట్టాలి.

రద్దయిన మాట వాస్తవమే..

బూదిలి, ఎర్రచెరువులకు ప్రభుత్వంనుంచి నిధులు మంజూరుకాగా పనుల ప్రారంభానికి టెండర్లు రద్దయిన మాట వాస్తవమే. ప్రక్రియ మళ్లీ మొదటినుంచి జరగాలి. పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తాం.

-లక్ష్మీనారాయణ, నీటిపారుదలశాఖ మండల ఏఈ

జూడో పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

సోమందేపల్లి : జూడో పోటీల్లో సోమందేపల్లికి చెందిన విద్యార్థిని జాహ్నవి చక్కని ప్రతిభను చాటుకొంది. కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది జ్ఞాపిక అందుకొన్నట్లు విద్యార్థిని తండ్రి, తెదేపా నాయకుడు దామోదర్ హర్షం వ్యక్తం చేశారు. పలువురు ఆమెను అభినందించారు.

యూరియా పంపిణీ

గోరంట్ల: బూదిలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు శివశంకరరెడ్డి తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా అవసరాలకు అనుగుణంగా తెప్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: సుబ్బరాయప్పకొట్టాల నుంచి ప్రధాన రోడ్డుకు వెళ్లే మట్టి దారికి మరమ్మతులు చేపట్టాలి. **-అంజనప్ప**
సమాధానం : ప్రతిపాదనలు పంపుతాం.
-వెంకటరమణ, ఇంజినీరు

సమస్య : రొద్దంలో మసీదు వీధిలో దీపాలు వెలగడం లేదు. **-బాషా**
సమాధానం : పరిశీలించి చర్యలు చేపడుతాం.
-గోవిందప్ప, పంచాయతీ కార్యదర్శి, రొద్దం.

సమస్య: మండల పరిషత్తు కాంప్లెక్స్ ఆవరణలోని పలు కార్యాలయాల మట్టిదారి వర్షాలకు కోతకు గురైంది. **- వెంకటేష్**

సమస్య: స్థానిక శిర్డీనగర్‌లో వీధి దీపాలు ప్రధాన రహదారి వైపు ఏర్పాటు చేయడంతో చీకట్లు నెలకొని పాదచారులు అవస్థలు పడుతున్నారు. **-సప్తగిరి, కాలనీవాసులు.**
సమాధానం: నిధులు విడుదలైన వెంటనే సీసీ రోడ్డు వేయిస్తాం. రెండో సమస్యను గ్రామ పంచాయతీ విద్యుత్తు సిబ్బందికి చెప్పి చేయిస్తాం. **-వెంకటలక్ష్మమ్మ, ఎంపీడీవో, సోమందేపల్లి.**
-న్యూస్‌టుడే, రొద్దం, సోమందేపల్లి

సమస్య: కరికెర బీసీ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. **-నాగరాజు**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం.
-గౌరమ్మ, సర్పంచి, కరికెర

సమస్య: బీటీపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-తిప్పేస్వామి**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం.
-రంగస్వామి, సర్పంచి, తాళికెర
-న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: గౌడనకుంట నుంచి చెరువు కట్టపై ఉన్న దారి గుంతలమయమై ప్రయాణానికి ఇబ్బందిగా ఉంది. **-నాగరాజు**
సమాధానం: ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మరమ్మతు చేయిస్తాం. **-గురుసిద్దప్ప, సాగునీటి సంఘం అధ్యక్షుడు, గౌడనకుంట.**

సమస్య: దేవగానపల్లి దళిత కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -కదురప్ప
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. **-గిరిజమ్మ, సర్పంచి, తమ్మడేపల్లి.**
-న్యూస్‌టుడే, అమరాపురం

మాధవ్.. నోరు అదుపులో పెట్టుకో : ఎంపీ బీకే

పెనుకొండ, న్యూస్‌టుడే: కురుబ కులంలో పుట్టి.. ఆ కులస్థుల ప్రతిష్ఠను దిగజార్చేలా ప్రవర్తిస్తున్న మాధవ్.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి హెచ్చరించారు. ఆయన సోమవారం మడకశిర రహదారిలోని తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కళ్యాణదుర్గంలో జరిగిన భక్త కనకదాస జయంతి వేడుకల్లో ఐటీ- విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని కురుబ కులస్థులంతా పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతంగా నిర్వహించడంతో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు మతి భ్రమించినట్లుందని ఎద్దేవా చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో తమ కులానికి చెందిన శంకరనారాయణ, ఉష తదితరులకు ఎమ్మెల్యేలుగా గెలిచాక మంత్రి పదవులు, మాధవ్‌కు హిందూపురం ఎంపీగా అవకాశం కల్పించినా.. కులాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్ల పదవులు అనుభవించారే గాని వారి అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు. అనంతపురంలో రూ.3 కోట్లతో కల్యాణ మండపం నిర్మిస్తామని భూమి పూజ చేసి.. గాలికొదిలేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తెదేపా బీసీలు ముఖ్యంగా కురుబల అభివృద్ధికి ఎంతో అండగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ భవనాల నిర్మాణాలకు, గొర్రెలు, గొర్రెల కాపరులకు బీమా కల్పించేందుకు తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ హామీ ఇచ్చారని, గుడికట్ల పూజారుల సంక్షేమం కోసం ప్రతినెలా రూ.5 వేలు గౌరవ వేతనం మంజూరు కోసం జీవో జారీ చేయడం పట్ల ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. మీ అధినేత జగన్ మెప్పు కోసం కులాన్ని, మా సీఎం, మంత్రి లోకేశ్‌ను ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని, హుందాగా రాజకీయం చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు.

మాట్లాడుతున్న ఎంపీ బీకే పార్థసారథి

విద్యుత్తు అక్రమ వినియోగంపై దాడులు

రొద్దం, న్యూస్‌టుడే : రాగిమేకలపల్లి, తురకలాపట్నం విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని ఉన్న 11 కేవీ విద్యుత్తు లైన్లకు కొందరు పంటల రక్షణ కోసం అక్రమంగా తీగలు వేశారు. సోమవారం సంబంధిత అధికారులు గుర్తించి దాడులు చేసి వాటిని తొలగింపజేశారు. ఏఈ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పంట పొలాల వద్ద ఉన్న 11 కేవీ లైన్‌కు ఎక్కువ శాతం అక్రమంగా తీగలు తగిలించి వినియోగిస్తున్నారని, దీంతో సరఫరా నిలిచిపోయి వినియోగదారులకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. ఇలా చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంట పొలాల వద్ద తీగలను పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాసమూర్తి

ఎంపీడీవో కాంప్లెక్స్ కార్యాలయాలు శుభ్రం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కాంప్లెక్స్ కార్యాలయాల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, బోద గడ్డిని ఎట్టకేలకు అధికారులు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఇక్కడి కార్యాలయాల చుట్టూ పిచ్చిమొక్కలు, గడ్డి భారీగా పెరిగి దోమల బెడద అధికం కావడంతో 'దోమలు బాబోయ్'..! శీర్షికన ఈ నెల 9వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. కథనానికి స్పందించిన ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, సిబ్బంది క్లాప్ మిత్రలతో పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించే పనులను చేపట్టారు. కార్యాలయాల చుట్టూ ఉన్న వాటిని కూడా వెంటనే పొక్లెయిన్‌తో తొలగిస్తామని ఎంపీడీవో తెలియజేశారు.

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో రెవెన్యూ కాంప్లెక్స్ ఆవరణలో వాతావరణ శాఖ ఏర్పాటు చేసిన వెదర్‌స్టేషన్‌లో అల్లుకున్న తీగలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు శుభ్రం చేశారు.

'గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం'

మడకశిర, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని అందుకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అగళి, నర్సాంబూది, గౌడనహళ్లి పంచాయితీల తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు కావాల్సిన పనుల పై నివేదిక తయారు చేసి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెలే ఎం.ఎస్.రాజు 58 మంది లబ్ధిదారులకు రూ.18.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

గ్రామాల అభివృద్ధిపై నాయకులు, కార్యకర్తలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

పెనుకొండ : పెనుకొండలో మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఎంపీపీ గీత అధ్యక్షతన సోమవారం ఉదయం సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యలు, ఇతర అంశంపైన పెద్దగా చర్చ సాగలేదు. కేవలం అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, చంద్రకళ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో నరేష్‌కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని రైతుల ఫిర్యాదు

బూదిలి (గోరంట్ల): బూదిలి సమీపంలోని చిత్రావతి నది నుంచి నిత్యం వంద ట్రాక్టర్లకు పైగా ఇసుక అక్రమంగా వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని తహసీల్దార్ మారుతిప్రసాద్‌కు కార్యాలయంలో సోమవారం రైతులు వినతి అందజేశారు.

గర్భిణులకు సీమంతాలు

చిలమత్తూరు : మండలంలోని వంద మంది గర్భిణులకు సీమంతం వేడుకలను చిలమత్తూరుకు చెందిన కొంత మంది దాతలు సోమవారం ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. భగవాన్ సత్యసాయి బాబా శత వర్ష జయంతి పురస్కరించుకుని సీమంతం వేడుకలను చేపట్టారు.

భక్తులకు అన్నదానం

చిలమత్తూరు : హిందూపురం నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు కొడికొండ గ్రామానికి చెందిన ఫరీద్‌బాబా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదకొండు సంవత్సరాలుగా కాలినడక వెళ్లే భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతి విద్యార్థికి సామాజికసేవ అలవడాలి

పెనుకొండ: విద్యార్థులకు విద్యతోపాటు సామాజికసేవ అలవడాలని ప్రిన్సిపల్ సుదర్శన్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు చేపట్టిన ఏడురోజుల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చివరిరోజు వరకు వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రతిరోజూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు కొనసాగించారని ప్రశంసించారు. చివరిరోజు 130 మొక్కలు నాటినట్లు ప్రత్యేక అధికారులు వివరించారు.

మొక్కలతో విద్యార్థులు

నీరు నింపితేనే దాహం తీరేది

ఆలదపల్లిలో సచివాలయం ఆవరణలో ఆరు నెలల క్రితం పశువుల తాగునీటి కోసం సిమెంటు తొట్టె నిర్మించారు. సమీపంలోనే కుళాయి ఏర్పాటు చేసినా నీరు నింపకపోవడంతో వృథాగా ఉంది. నీరు నింపితే పశువులు, గొర్రెలు, మేకలకు దాహార్తి తీరుతుందని గ్రామస్థులు అంటున్నారు. ఉపాధిహామీ ఏపీవో శివన్నను వివరణ కోరగా తొట్టెకు నీరు అందించేలా చూస్తామన్నారు. -న్యూస్‌టుడే, అమరాపురం

విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవరచుకోవాలి

మడకశిర, న్యూస్‌టుడే : చదువుకునే వయసు నుంచే విద్యార్థులు సేవాభావాన్ని అలవరచుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని చీపులేటి గ్రామంలో ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభించారు. గ్రామంలో పరిసరాలను విద్యార్థులు శుభ్రం చేశారు. 7రోజుల పాటు ఈ శిబిరం నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ నాగసాయి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీపులేటిలో ఎన్ఎస్ఎస్ ప్రదర్శన నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కంచె రాళ్ల తొలగింపుపై ఫిర్యాదు

రొద్దం, న్యూస్‌టుడే : గతంలో కొనుగోలు చేసిన రొద్దం పంచాయతీలో రొద్దకంపల్లి పొలానికి సంబంధించిన కుంట భూమికి కంచె ఏర్పాటు చేసిన రాళ్లను కొందరు వ్యక్తులు తొలగించారని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు రామలింగ, వెంకటనారాయణలు పేర్కొన్నారు. ఎస్సై వీరాంజనేయులు మాట్లాడుతూ కుంట భూమికి సంబంధించిన భూ దస్త్రాల మేరకు విచారణ చేపట్టి చర్యలు చేపడతామన్నారు.

హోమియోపతి వైద్యం.. రోగులకు వరం

50 ఏళ్లుగా సత్యసాయిసేవా సమితి ఉచిత వైద్యసేవలు

హిందూపురం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: హోమియోపతి వైద్యం అనేక రోగ్యాలతో బాధపడేవారికి వరంగా సంక్రమించిందనడానికి నిదర్శనమే హిందూపురంలో పాండురంగనగర్‌లో ఉన్న శ్రీసత్యసాయిసేవాసమితిలోని ఉచిత వైద్యసేవా విభాగం. అనారోగ్య సమస్యలతో సతమతమయ్యే రోగుల కోసం 1976లో సమితిని ఏర్పాటు చేశారు. ప్రజలకు ఏదో రకంగా సేవలు అందించాలని భక్తిరస కార్యక్రమాల్లో వైద్య శిబిరాలను నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. 50 సంవత్సరాలుగా కిడ్నీ, అపెండెక్స్, రక్తపోటు, మధుమేహం, ఇతర త్రా వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రతినెలా 300 మందికి హోమియో మందులను పంపిణీ చేసి వీరి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారు. దాతలు, సాయిభక్తుల ఆర్థిక సహాయ, సహకారాలతో ఉచిత వైద్యశాలను నిర్వహిస్తున్నట్లు సమితి నిర్వాహకులు చెబుతున్నారు. ఇంకెవరైనా ముందుకు వస్తే భవిష్యత్తులో ప్రాణాపదలో ఉన్న పేదలకు సాయం అందివ్వడమే తమ కర్తవ్యంగా వైద్యో నారాయణ అంటున్నారు.

సంజీవయ్యకు హోమియో మందులను అందిస్తున్న సేవకులు

ఆరోగ్యం బాగుంది



ఐదేళ్ల క్రితం యూరిన్, దగ్గు, జలుబుతో బాధపడ్డాను. ఎన్నో ఆస్పత్రులకు వెళ్లి వేలాది ఖర్చుచేసినా తగ్గలేదు. స్నేహితులతో నా సమస్య తెలుపుకోగా సాయిసేవా సమితిలో హోమియో మందు ఇస్తారని చెప్పిన వెంటనే కలిసి పరీక్షించుకొని మందులు వాడుతున్నందున ఇప్పుడు ఆరోగ్యం బాగుంది. ఎలాంటి ఇబ్బంది లేదు. **-శాంతలా, పాండురంగనగర్**

నిత్యం మందులు వాడుతున్నాను

హోమియో వైద్యశాలవారు చెప్పిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు వాడుతున్నందున మలబద్ధకం, యూరిన్ సమస్యలు తగ్గాయి. గతంలో ఎన్ని ఇంగ్లిషు మందులు వాడినా, వైద్య పరీక్షలు చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది.
-సంజీవయ్య, సత్యనారాయణపేట

కాశీ విశ్వేశ్వరాలయంలో కార్తిక దీపోత్సవం

పెనుకొండ, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పెనుకొండ కాశీ విశ్వేశ్వరాలయంలో స్వామివారికి భక్తులు సోమవారం ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు అధిక సంఖ్యలో కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని దీపాలు వెలిగించారు. హిందూపురంలోని అన్ని శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

లేపాక్షి : కార్తిక మాసం మూడో సోమవారం పురస్కరించుకుని స్థానిక దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించారు.

పెనుకొండలో కార్తిక దీపోత్సవంలో మహిళలు, యువతులు

తెదేపా నాయకుడిపై కేసు నమోదు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండల తెదేపా నాయకుడు నాగరాజుయాదవ్‌పై చిలమత్తూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై మునీర్‌అహ్మద్ తెలిపారు. తుమ్మలకుంట గ్రామానికి సిమెంట్ రోడ్డు వేసిన విషయంలో ప్రజాశక్తి విలేకరి శంకర్‌పై నాగరాజుయాదవ్, అతని కుమారుడు హరీష్‌లు దాడి చేశారు. శంకర్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఇదిలాఉంటే శంకర్‌పై నాగరాజుయాదవ్ కూడా ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

చిలమత్తూరు: ప్రజాశక్తి విలేకరిపై దాడిని ఖండిస్తూ సోమవారం ఉపతహసీల్దార్ జగన్నాథ్‌కు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. అవినీతిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. పరిగిలోనూ జైభీం నాయకులు నిరసన తెలిపారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE NO. DRA/CFS.53/2025

BETWEEN: M/s Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **... Disputant**
And
B.Arundhathi and 4 others **... Opponents**

Notice to Opponents No. 5

5. P.Shiva Reddy, S/o H.Prakash Reddy, Hindu, aged about 28 years, Business, R/o D.No.4/96-A, Puttagyrlapalli, Moda, Hindupur (Tq), Sri Sathyasai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 7,73,860/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE NO. DRA/CFS.86/2025

BETWEEN: M/s Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **.. Disputant**
And
M.Manjulua and 2 others **... Opponents**

Notice to Opponents No.3

3. R.N.Gangadhar, S/o M.R.Nagaraj, Hindu, aged about 50 years, Business, R/o D.No.5/5/69, Nanappa Nagar, Hindupur, Sri Sathyasai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 98,950/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration and Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE NO. DRA/CFS.76/2025

BETWEEN: M/s Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **... Disputant**
And
K.S.Chetan Kumar and 2 others **... Opponents**

Notice to Opponents No.1

1. K.S.Chetan Kumar, S/o K.N.Sukumar Reddy, Hindu, aged about 28 years, working as Senior Executive, EMP No.T11224, Clients-SD Department, Teams Lease Services Ltd., Bangalore, Karnataka State. R/o D.No. 2/1, Suddakuntapalli, Somandepalli (M), Sri Sathyasai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 1,03,360/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11:00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE NO. DRA/CFS.59/2025

BETWEEN: M/s Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **... Disputant**
And
G.R.Harinath and 2 others **.. Opponents**

Notice to Opponents No.1, 2

1. G.R.Harinath, S/o.Ramakrishnappa, Hindu, aged about 46 years, Business, R/o D.No.26/4/749, Balaji Nagar, Hindupur, Sri Sathyasai (D).
2. E.Lathamangeswari, W/o G.R.Harinath, Hindu, aged about 41 years, Business, R/o D.No.26/4/749, Balaji Nagar, Hindupur, Sri Sathya Sai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 2,73,000/- and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE NO. DRA/CFS.82/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch ... Disputant
And
P.V. Linga Raju and 4 others ... Opponents

Notice to Opponents No.2

2.Narasimha Reddy, S/o Kenjigobana, Hindu, aged about 60 years, Working as School Assistant (Telugu), CFMS.ID.14259341, Z.P.H. School, Amidalagondi, Madakasira (M), Sri Sathyasai (D). R/o. D.No.2/41, Balepalli, G.Morubagal, Gudibanda, Sri Sathyasai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for **Rs. 16,14,699/-** and the same is posted for your Appearance in the said court on the **26-11-2025** by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134,I st Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE No. DRA/CFS.55/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch ... Disputant
And
Nizamuddin and 2 others ... Opponents

Notice to Opponent No.1

1.Nizamuddin, S/o.Nowshad, Muslim, aged about 33 years, Business, R/o. D.No.18/7/13-A, Azad Nagar, Hindupur, Sri Sathyasai (D). Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for **Rs. 43,170/-** and the same is posted for your Appearance in the said court on the **26-11-2025** by 11.00 am if you failed to attend the Said Court on the said Date, the Matter will be heard and decide as exparte.

By order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS
(O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE NO. DRA/CFS.64/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch, **... Disputant**
And
P.Chinnappaiah and 3 others **... Opponents**

Notice to Opponents No.2, 3, 4

2. D.Dhanalakshmi, W/o B.Ramanjineyulu, Hindu, aged about 52 years, working as Teacher, M.P.U.P.School, Chowdeswari Colony, Hindupur, Sri Sathyasai (D). R/o D.No.26/4/3797, Chowdeswari Colony, Hindupur, Sri Sathyasai (D).
3. P.Asraf Khan, S/o P.Khasim Khan, Muslim, aged about 51 years, working as School Assistant (English), M.P.U.P.School, Herethurpi, Gudibanda(M), Anantapuramu (D). R/o D.No.10/191, Gulzarpeta, Anantapuramu.
4. M.Ameer Beig, S/o M.Anwar Beig, Muslim, aged about 49 years, working as S.G.Teacher, M.P.P.School, Kallur, Lepakshi (M), Sri Sathyasai (D). R/o.D.No.26/4/1752, R.P.G.T.Road Colony, Hindupur, Sri Sathyasai (D).

Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for Rs. 1,84,900/-and the same is posted for your Appearance in the said court on the 26-11-2025 by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE No. DRA/CFS.52/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch **... Disputant**
And
K.Praveen Kumar and 3 others **... Opponents**

Notice to Opponents No.1 and 2

1. K.Praveen Kumar, S/o K.Rajesh Kumar, Hindu, aged about 32 years, working as Branch Postmaster, EMP.ID.50015383, O/o. Head Post Office, Chandakacherla, Hindupur (Tq), Sri Sathyasai (D). R/o. D.No.17/8/108, Bapuji Nagar, Hindupur, Sri Sathya Sai (D).
2.M.Ramakrishna, S/o M.Perumal Shetty, Hindu, aged about 46 years, Working as Multi Tasking Staff, EMP.ID.10280216, O/o. Head Post Office, Madakasira S.O, Hindupur (Tq), Sri Sathyasai (D). R/o. D.No.13/159-1, Gundaiah Shastri Street, Madakasira, Sri Sathyasai (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for **Rs. 4,05,470/-** and the same is posted for your Appearance in the said court on the **26-11-2025** by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration and Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU. DISPUTE NO. DRA/CFS.74/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt Ltd., Hindupur Branch ...Disputant
And
K.Venkata Reddy and 3 others ... Opponents

Notice to Opponents No.1, 3 and 4

1. K.Venkata Reddy, S/o K.Marenna, Hindu, aged about 42 years, Working as Junior Inspector, EMP.ID.1026039, O/o.Sub-Divisional Coop. Officer, Hindupur, Sri Sathyasai (D). R/o. D.No. 26/4/38, Thyagaraja Nagar, Hindupur, Sri Sathyasai (D).
3.K.Kalavathi, W/o. Sainatha Reddy, Hindu, aged about 55 years, working as Office Sub-Ordinate, EMP.ID.1026042, O/o. Sub-Divisional Coop. Officer, Hindupur, Sri Sathyasai (D). R/o. D.No.7/31, Narasimhapalli, Bukkapatnam, Sri Sathyasai (D).
4.C.Ramachandrappa, S/o. C.Subbanna, Hindu, aged about 57 years, Working as Leading Fireman, EMP.Code:1024331, A.P.S.D.R & Fire Service Department, Madakasira, Sri Sathyasai (D). R/o. D.No.14/3/38, Boyapeta, Hindupur, Sri Sathyasai (D).
Whereas the Disputant Chit fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for **Rs. 83,409/-** and the same is posted for your Appearance in the said court on the **26-11-2025** by 11.00 am if you failed to attend the Said court on the said date, the matter will be heard and decide as exparte.

BY order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134,I st Floor, Ram Nagar, Ananthapuramu.

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

చిరుధాన్యాల సాగుపై అవగాహన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య సభ్యులకు చిరుధాన్యాల సాగుపై ఏపీఎం వెంకటనారాయణ అవగాహన కల్పించారు. మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు రాయితీతో అందజేస్తామని తెలిపారు. షెడ్‌నెట్ 13 సెంట్లలో ఏర్పాటు చేసుకుంటే 50 శాతం రాయితీ వస్తుందన్నారు. ఆక్వాకల్చర్ చేపట్టేవారికి రూ.4.40లక్షల బ్యాంకు రుణం మంజూరు చేస్తామన్నారు. అర్హత కలిగిన మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళారైతు సంఘం అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి రామాంజులమ్మ, కోశాధికారి ఈశ్వరమ్మ, సీసీలు రఘునాథరెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ

ఎమ్మెల్యేకు అయ్యప్ప స్వామి పటాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నమిట్ట వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం తెల్లవారుజామున అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు దుశ్శాలువ, పూలమాలలతో సన్మానించి అయ్యప్ప చిత్రపటాన్ని అందజేశారు. ఆలయం నిర్మాణానికి అయ్యే ఖర్చు అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాల ముఖ ద్వారానికి ఐదువేలా నాటిన మొక్కలకు నీరు పోయకపోవడంతో ఎండిపోతున్నాయి. నీరు పోసేలా చర్యలు చేపట్టాలి. **- ఉత్తరకుమార్‌రెడ్డి, స్థానికుడు**

సమాధానం : విద్యార్థులకు అవగాహన కల్పించి నీరందించేలా చర్యలు తీసుకుంటాం. **- ఓబులమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు**

సమస్య : చెన్నేకొత్తపల్లి పంచాయతీ గ్రామాల్లో చెత్త సేకరణ వాహనం నిరుపయోగంగా మారింది. అందువలనే వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. **- రామకృష్ణ, స్థానికుడు**

సమాధానం : పరిశీలించి వాహనంలో లోపం లేకుంటే చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటాం. **- అశోక్ నాయక్, ఈఓఆర్డీ**
– న్యూస్‌టుడే చెన్నేకొత్తపల్లి

స్పందించారు.. నిర్మిస్తున్నారు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 11వ వార్డు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద విద్యుత్ శాఖ కారులు నిర్మించిన విద్యుత్ నియంత్రిక దిమ్మెలోని రాళ్లు ఊడిపోతూ ప్రమాదకరంగా తయారైంది. దీనిపై ఈ నెల 6వ తేదీ 'నియంత్రిక దిమ్మె ప్రమాదకరం' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత శాఖాధికారులు స్పందించి నూతన దిమ్మె నిర్మిస్తున్నారు. రెండు రోజుల నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేసి పనులు జరుగుతున్నాయి. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హక్కులున్నా.. దిక్కులేని మాన్యం

ఆర్‌ఓఆర్‌లో నమోదు చేయక భద్రత కరవు


వందల ఏళ్లనాటి ప్రాచీన సోమేశ్వరస్వామి దేవాలయం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొందరు భక్తులు వ్యవసాయ యోగ్యమైన వారి సొంత భూములు దేవాలయాల నిర్వహణకు దానంగా ఇచ్చారు. కొత్తచెరువు మండలంలో దేవాదాయ శాఖ రికార్డుల మేరకు 381.50 ఎకరాల మెట్ట, మాగాణి మాన్యం భూములున్నాయి. పాతదేవరపల్లిలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయానికి 120 ఎకరాల మాన్యం ఉంది. రికార్డులకు ఎక్కనివి మండలంలో వందల ఎకరాలు ఉన్నట్లు భక్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామాల పరిసరాల్లోని కోట్ల విలువైన భూములను అధికారులు ఇష్టారాజ్యంగా ఇళ్ల స్థలాలు, ఇతర ప్రజోపయోగాలకు కేటాయించారు. మిగిలిన మాగాణి భూములు ఎక్కడున్నాయో? ఎవరి ఆధీనంలో ఉన్నాయో? తెలియని పరిస్థితి నెలకొంది. కొందరు అనధికారికంగా సాగుచేసుకుంటున్నా కనీసం ఆలయానికి కౌలు ఇవ్వడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ భూములు డైగ్లాటులో నమోదైనా రెవెన్యూ రికార్డుల్లో ఆలయాల పేరిట యాజమాన్య హక్కులు (ఆర్‌ఓఆర్) నమోదు కాలేదు. ఇప్పటికే పలు మఠాలకు చెందిన భూములు పలువురు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు ఎక్కించుకుని అనుభవిస్తున్నారు.

రెవెన్యూ రికార్డుల మేరకు భూముల వివరాలు..

- కొత్తచెరువులో కోట్ల విలువైన సోమేశ్వరస్వామి భూమి సర్వే నంబరు 480లో 14.26, 916లో 0.57 ఎకరాలు, కాలువగడ్డ ఆంజనేయస్వామి మాన్యం సర్వే నంబరు 478-1లో 15.46 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు.
- భైరాపురంలో అహోబిలేశ్వర స్వామి మాన్యం సర్వేనంబరు 295, 494, 204, 318, 449ల్లో మొత్తం 14.35 ఎకరాలు, కాలువగడ్డ ఆంజనేయ స్వామి మాన్యం సర్వే నంబర్లు 748-1, 786-2, 918లో మొత్తం 4.13 ఎకరాలు మిగులు భూములుగా ఆర్‌వోఆర్‌లో నమోదు చేశారు.
- సోమేశ్వరస్వామి మాన్యం సర్వే నంబరు 218లో 18.59 ఎకరాలు, తలమర్ల ఆంజనేయస్వామి మాన్యం సర్వే నంబర్లు 642, 694, 772, 774లో మొత్తం 16.30 ఎకరాల భూమి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కాలేదు.
- వీటితో పాటు ఇంకా కొన్ని ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు.

రికార్డుల్లో నమోదు చేయాలి..

- రవిచంద్రారెడ్డి, ఇన్‌ఛార్జి ఈవో, కొత్తచెరువు

రెవెన్యూ డైగ్లాటులో దేవాలయ భూములుగా హక్కు కలిగిన సగానికి పైగా భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఆర్‌ఓఆర్‌లో మాన్యం భూములు మిగులుగా, ప్రభుత్వ భూమిగా, గ్రామకంఠంగా నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు దేవాలయ భూమిగా రికార్డుల్లో నమోదు చేయాలని తహసీల్దార్ బాలాంజినేయులుకు వినతి అందించాం.

వెండిరథంపై మహాశివుని దర్శనం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని సోమవారం బుక్కపట్నంలోని కోటలింగేశ్వరాలయంలో మహాశివుని గ్రామోత్సవాన్ని జరిపారు. సాయంత్రం మహాదేవుని వెండి రథంపై కొలువుదీర్చి గ్రామ వీధుల్లో ఊరేగించారు.

శుభ్రతపై దృష్టి సారించండి

ధర్మవరం: పట్టణంలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ పురపాలక అధికారులకు సూచించారు. సోమవారం ఎన్డీఏ కార్యాలయంలో పురపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. చెత్త సేకరణపై అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.

ఆక్రమణదారులపై చర్యలకు వినతి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలం నుంచి కేశాపురానికి వెళ్లే దారిలో చిత్రావతి వంతెన దగ్గర ఓ రైతు రోడ్డు మట్టిని తవ్వి చదును చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు తహసీల్దార్ బాలాంజినేయులుకు వినతి పత్రం అందించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలనకు ఆర్‌ఐ కిరణ్‌కుమార్, వీఆర్వో వెంకటేసులను పంపించారు. సర్వేచేసి హద్దులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు గ్రామస్థులకు తెలిపారు.

కుష్ఠుపై అపోహలు తొలగించాలి

కుష్ఠు నిర్మూలన ప్రచార గోడపత్రాలను విడుదల చేస్తున్న జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి తదితరులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంతో పాటు రోగులను గుర్తించి చికిత్స అందించాలని జేసీ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కుష్ఠు రోగులను గుర్తించే కార్యక్రమంపై సోమవారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన జరిగింది. ఈ నెల 17వ తేదీ నుంచి 30 వరకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టనున్నారు. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించడం వల్ల పూర్తిగా నయం చేసేందుకు అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. అధికారులతో కలిసి కుష్ఠు వ్యాధి నిర్మూలన ప్రచార గోడపత్రాలను విడుదల చేశారు. డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఫైరోజాబేగం, జిల్లా కుష్ఠు వ్యాధి నివారణ అధికారిణి అనుపమ పాల్గొన్నారు.

తెలుగు భాష పరిరక్షణలో బ్రౌన్ కృషి అమూల్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: తెలుగు భాష, సాహిత్య పరిరక్షణలో సి.పి బ్రౌన్ కృషి అమూల్యమని జేసీ మౌర్యభరద్వాజ్ వ్యాఖ్యానించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన నిఘంటువులు, తెలుగు వ్యాకరణ గ్రంథాలు నేటికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని

ధర్మవరం పట్టణం: పట్టణంలోని బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని వి.సింధు జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైందని పీఈటీలు స్వరూప, సరళ తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సింధు అండర్-14, 32 కేజీల విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించింది.

ఉపాధి బిల్లులు మంజూరు చేయాలి

కనగానపల్లి, న్యూస్‌టుడే: బకాయిపడ్డ ఉపాధి హామీ పథకం బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మహాదేవ, సీపీఎం మండల కార్యదర్శి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ ప్రసాద్‌కు వినతి అందజేశారు.

రామాచార్యుల స్ఫూర్తితో సమాజసేవ

బుక్కపట్నం: శ్రీమాన్ పప్పూరు రామాచార్యుల స్ఫూర్తితో విద్యార్థులు దేశం కోసం, సమాజ సేవకు పాటుపడాలని స్మారక కమిటీ ప్రధాన కార్యదర్శి నాగలింగమయ్య, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్‌లు వ్యాఖ్యానించారు. బుక్కపట్నంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో సోమవారం రామాచార్యుల జయంతిని జరిపారు. డైట్, డిగ్రీ, ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

క్రీడాదుస్తులతో కుంటిమద్ది ఉన్నతపాఠశాల క్రీడాకారులు

రామగిరి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాలలోని 20 మంది క్రీడాకారులకు కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ రూ.10 వేలు వెచ్చించి క్రీడాదుస్తులు అందజేసినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిత్ర ఓబిలేసు తెలిపారు. దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంత పద్మనాభం చేతుల మీదుగా సోమవారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ జగన్నాథ తదితరులు పాల్గొన్నారు.

'హమాలీ యూనియన్ సభ విజయవంతం చేయండి'

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ఈనెల 11వ తేదీన అనంతపురంలో జరిగే హమాలీ యూనియన్ మహా సభను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఓబులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సీపీఎం నాయకులతో కలిసి ముదిగుబ్బలో విలేకరుల సమావేశం నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ స్టాక్ పాయింట్ల దగ్గర హమాలీలకు విశ్రాంత గదుల ఏర్పాటు, పలు డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో సీపీఎం, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శులు పెద్దన్న, బాబ్జాన్, హమాలీలు పక్కీరప్ప, సూరి పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: నిబంధనలు అతిక్రమించి ప్రైవేటు పాఠశాలల వాహనదారులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని కదిరి ఆర్టీఓ శ్రీనివాసులు, ఎంవీఐ వరప్రసాద్ హెచ్చరించారు. సోమవారం కదిరిలో ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. వాహనాల కండిషన్, డ్రైవర్లు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ఎంవీఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెన్నెదల్లిపల్లి పంచాయతీ వడ్డపల్లికి చెందిన తెదేపా కార్యకర్త సోమశేఖర్ గత నెల 13న అప్పుల బాధతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని మండల తెదేపా నాయకులు గంగిరెడ్డి తదితరులు సోమవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మంత్రుల దృష్టికి పరిహారం సమస్య

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: జిల్లేడుబండ జలాశయం ముంపు బాధితుల పరిహారం సమస్యను వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి మండల ప్రజలు తీసుకెళ్లారు. సోమవారం ఎంపీపీ ఆదినారాయణయాదవ్ పొదార్లపల్లి గ్రామస్థులతో కలిసి అమరావతిలో మంత్రి సత్యకుమార్‌ను కలిశారు. ముంపు బాధితులకు పరిహారం చెల్లించాలని కోరడంతో సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు.

దాడిపై కేసు నమోదు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కాళసముద్రం ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి ఇద్దరిపై దాడి ఘటనపై కేసు నమోదు చేసినట్లు కదిరి గ్రామీణ పోలీసులు తెలిపారు. ద్విచక్రవాహనం వేగంగా నడపొద్దు అన్నందుకు బుజ్జి బాబు, మహేష్‌పై దాడి చేసిన ప్రశాంత్, యశ్వంత్‌పై బుజ్జి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

బాలికల కళాశాలలోకి చొరబడిన నిందితుడి అరెస్ట్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలోని బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ దూకి లోనికి చొరబడిన నిందితుడు మహేశ్‌ను అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కుమ్మరోళ్లపల్లికి చెందిన మహేశ్ ఈనెల నాల్గోతేదీ రాత్రి గోడదూకి గురుకుల పాఠశాలలోకి చొరబడిన సంగతి విదితమే.

వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణులకు భోజనం

తలుపుల, న్యూస్‌టుడే: వైద్యపరీక్షల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు గ్రామీణాభివృద్ధి స్నేహితుల సంస్థ సోమవారం భోజన వసతి కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా ఈ కార్యక్రమం చేపడుతున్నారు. కడప జిల్లా పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన వారికి రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు ఆశ్రిత, ఆఫ్తాఫ్, స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మలు నరికి.. కాలువలో వేసి

కదిరి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యుత్‌లైన్ల కింద ఉన్న చెట్లను నరికి పక్కనే ఉన్న మురుగు కాలువలో పడేశారు. దీంతో మురుగు ప్రవాహానికి అడ్డంకిగా మారింది. పాఠశాలలోని చెత్తను కూడా కాలువలో వేయడంతో మురుగు పేరుకుపోతోంది. సమస్యను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నటరాజుబాబు దృష్టికి తీసుకెళ్లగా కొమ్మలు, చెత్త తొలగించి స్థానికుల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

అర్ధాంతరంగా ఆగి.. వృథాగా మారి

తనకల్లు మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బాడుగకు ఇవ్వడానికి పదేళ్ల క్రితం రెండు గదుల నిర్మాణం చేపట్టారు. అధికారులు పట్టించుకోకపోవడంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం పైకప్పు దశలో ఆగింది. భవనం పూర్తి చేసుంటే బాడుగల రూపంలో ఆదాయం వచ్చేది. ఈ విషయంపై ఎంపీడీవో రామానాయక్‌ను వివరణ కోరగా పంచాయతీ లేదా మండల నిధులతో భవనాన్ని పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. **– న్యూస్‌టుడే, తనకల్లు**

వితంతు పింఛను ఇచ్చైనా ఆదుకోండి..

కదిరి, న్యూస్‌టుడే: 'ఆర్టీసీలో ఏడీసీగా విరమణ పొందిన నా భర్త మృతి చెందినా పింఛను ఇవ్వలేదు.. నాకైనా వితంతు పింఛను ఇచ్చి ఆదుకోండి' అంటూ నౌహీరా విన్నవిస్తూ రవాణాశాఖ మంత్రి, పీఎఫ్ అధికారులకు లేఖ పంపారు. ఉద్యోగ విరమణ పొంది ఆరేళ్లయినా పింఛను రాక ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరిగినట్లు తెలిపారు. మనస్తాపంతో భర్త షమీవుల్లా ఈ ఏడాది మార్చిలో మృతి చెందినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వితంతు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని నౌహీరా రవాణాశాఖ మంత్రి, మైనార్టీ ఛైర్మన్, ఆర్టీసీ ఎండీకి లేఖలో విన్నవించారు.

స్థలం కేటాయించాలని ఆందోళన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: దళితులు మరణిస్తే పూడ్చడానికి శ్మశానవాటికలు లేవని, స్థలాలు కేటాయించకపోతే మృతదేహాలతో కలెక్టర్ కార్యాలయాలకు వస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి హెచ్చరించారు. సోమవారం చిలమత్తూరు మండలం కొర్లకుంట గ్రామ దళితులు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని నినాదాలు చేస్తూ జేసీ మౌర్యభరద్వాజ్ వద్దకు చేరుకున్నారు. సమస్య పరిష్కరిస్తానని జేసీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

తప్పుడు సమాచారంపై ఆవేదన

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముత్యాల చెరువు పంచాయతీ గొల్లొల్ల చెరువు బస్టాండ్ ప్రాంతంలోని గ్రామ కంఠానికి చెందిన భూమిలో యశోదమ్మ ఆక్రమణకు పాల్పడుతోందని, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ అక్టోబర్ 6వ తేదీ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును ఉన్నతాధికారులు స్థానిక వీఆర్వో సుధాకర్‌కు పంపగా, యశోదమ్మకు ముత్యాల చెరువు గ్రామ సర్వే నంబరు 598లో ప్రభుత్వ రికార్డుల మేరకు పొజిషన్ సర్టిఫికెట్‌ను 21.04.2022వ తేదీ మంజూరు చేసినట్లు సమాధానం ఇచ్చారు. వీఆర్వో పేర్కొన్న పొజిషన్ సర్టిఫికెట్ నంబర్‌ను 012200182487 ఆన్‌లైన్‌లో పరిశీలించగా పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన మాసవరపు కనకదుర్గకు పేరు చూపించిందన్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా పొజిషన్ సర్టిఫికెట్ నంబరులో పొరపాటు జరిగిందని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

తొమ్మిది మంది బైండోవర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: గంజాయి, ఇతర మత్తుపదార్థాలు తీసుకుని మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించడం, అల్లర్లు సృష్టిస్తున్న కదిరికి చెందిన తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరుపరచనున్నట్లు తెలియజేశారు.

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

గౌస్‌పీరా

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. పులివెందులకు చెందిన గౌస్‌పీరా (50) సోమవారం సాయంత్రం కుమార్తెతో కలిసి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ముదిగుబ్బ బైపాస్‌లోకి రాగానే కదిరి నుంచి అనంతపురానికి వెళ్తున్న కారు రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చి ఢీకొట్టింది. గాయపడిన అతడిని స్థానికులు, పోలీసులు వెంటనే ప్రైవేట్ వాహనంలో అనంతపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

మాన్యం కాపాడాలని విన్నపం

నంబులపూలకుంట: మండల కేంద్రంలోని దేవాదాయ మాన్యం కాపాడాలని అఖిలపక్షాల నాయకులు రాజారెడ్డి, సూర్యానారాయణరెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసులు తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతి అందజేశారు. బస్టాండు కూడలిలో 468 సర్వే నంబర్‌లో ఉన్న 35 సెంట్ల భూమిలో కాంప్లెక్ నిర్మించగా, మిగిలిన భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన తహసీల్దార్ సర్వే చేసి హద్దు గుర్తింపునకు చర్యలు తీసుకుంటామన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR), AT ANANTAPURAMU.
DISPUTE No. DRA/CFS.55/2025

BETWEEN: M/s. Shriram Chits India Pvt. Ltd., Hindupur Branch
. . . Disputant
And
Nizamuddin and 2 others
. . . Opponents

Notice to Opponents No.2

2. Shaik Ameerajan Sadiq, S/o S.A. Amanulla, Muslim, aged about 33 years, Working as Senior Software Engineer, EMP. Code: 20340005, WIPRO, Bangalore, Karnataka State. R/o. D.No.27/300, Durga Nagar, Dharmavaram, Sri Sathyasai (D).
Whereas the Disputant Chit Fund Company in the above Dispute has Instituted the above Dispute for recovery of Money for **Rs. 43,170/-** and the same is posted for your Appearance in the said court on the **26-11-2025** by 11.00 am if you failed to attend the said Court on the said date, the matter will be heard and decide as exparte.

By order of Deputy Register of Chits O/of the District Register, Registration And Stamps Dept., D.No.6-3-134, Ist Floor, Ram Nagar, Ananthapuramu.

జగనన్న కాలనీల్లో.. సౌకర్యాలు మృగ్యం

బుచ్చయ్యగారిపల్లి సమీపంలోని జగనన్న కాలనీ

సమస్యలు గుర్తించినా వసతులు కరవు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బుచ్చయ్యగారిపల్లి సమీపంలో ఏర్పాటైన జగనన్న కాలనీలు అసౌకర్యాల నిలయాలుగా మారాయి. గ్రామానికి సమీపంలోనే మూడు కాలనీలు ఏర్పాటు చేశారు. మూడింటిలో కలిపి 350 గృహాలను మంజూరు చేయగా.. దాదాపు 200 పైగా ఇళ్లు పూర్తయ్యాయి. వాటిల్లో లబ్ధిదారులు జీవనం సాగిస్తున్నారు. అయితే నివాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.

- కనీసం రోడ్డు సదుపాయం, వీధిదీపాల ఏర్పాటును విస్మరించారు. తాగునీటికి కష్టంగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. ఖాళీ స్థలాల్లో ముళ్ల చెట్లు పెరిగి అటవీ ప్రాంతాన్ని తలపిస్తున్నాయి. దీనికి తోడు ఆవాసాలకు దగ్గరలోనే కొండ ఉంది. దీంతో రాత్రిళ్లు చీకటి పడితే విషసర్పాల సంచారంతో అడుగు బయట పెట్టలేక భీతిల్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- అధికారులు పలుమార్లు కాలనీలను సందర్శించి, వసతుల కల్పనపై విచారించి, నమోదు చేసుకున్నా సదుపాయాలు కలగలేదంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించాలని కాలనీల వాసులు కోరుతున్నారు. ఇటీవలె ప్రత్యేకాధికారిగా డీఎఫ్ఓ చక్రపాణి కాలనీని పరిశీలించి బాధితుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా అవసరాలు కల్పించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

బయటకు రాలేని పరిస్థితి


- ఆయేషా, బుచ్చయ్యగారిపల్లి కాలనీ

ఇల్లు నిర్మించుకుని ఏడాదిగా నివసిస్తున్నాం. కనీస సౌకర్యాలు కల్పించలేదు. రాత్రిళ్లు చీకట్లో బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నాం. విషపురుగుల సంచారంతో భీతిల్లుతున్నాం. అధికారులకు విన్నవించినా స్పందన కరవైంది. బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నాం.

నివేదిక పంపాం

- శ్రీనివాసులు, ఎంపీడీవో

ఆయా కాలనీలను ఇప్పటికే పరిశీలించాం. ఏయే వసతులు అవసరమో గుర్తించాం. వాటి కల్పనకు చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలతో ఉన్నతాధికారులు నివేదికలు పంపాం. పది రోజుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. ముళ్లపొదలు తొలగిస్తాం.

క్రైమ్.. కార్నర్

రోటావేటర్ ఎత్తుకెళ్లిన దొంగ అరెస్ట్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురంలో భాస్కర్‌నాయుడుకు చెందిన రోటావేటర్‌ను అదే గ్రామానికి చెందిన లోకేశ్ గత నెలలో ఎత్తుకెళ్లాడు. అతడు యంత్రాన్ని విక్రయిస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు ముష్టూరు వద్ద అతడిని పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

హత్య కేసులో నిందితులు..

బి.కొత్తకోట: అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గుడిసెవారిపల్లెకు చెందిన శ్యామలమ్మకు జయప్రకాశ్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి కుమారులు. భర్త చనిపోవడంతో వ్యవసాయం చేస్తూ కుమారులను చదివిస్తోంది. జయప్రకాశ్‌రెడ్డి మద్యానికి బానిసయ్యాడు. నాలుగు నెలలుగా కళాశాలకు వెళ్లడం లేదు. తన వాటాగా వచ్చే ఆస్తి పంచి ఇవ్వాలని తల్లిని నిత్యం వేధిస్తున్నాడు. హత్యకు పన్నాగం పన్నిన మహేష్ తన స్నేహితులతో ఈ నెల ఆరో తేదీ రాత్రి గుడిసెవారిపల్లె వెళ్లాడు. జయప్రకాశ్‌రెడ్డిని తుమ్మనంగుట్ట వంతెన వద్ద మద్యం తాగేందుకు తన వాహనంలో తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న ములకలచెరువు మండలం రామానాయునికోటకు చెందిన భానుప్రకాశ్, ములకలచెరువుకు చెందిన పసుపులేటి సాయిగణేశ్, చందనమాల ఆకాశ్, తనకల్లు మండలం మార్పురివారిపల్లెకు చెందిన కిరణ్, రాహుల్ ప్రమోద్, చంద్రాయునిపల్లెకు చెందిన హరిప్రసాద్‌తో కలిసి జయప్రకాశ్‌రెడ్డిపై బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. విషయాన్ని శ్యామలమ్మకు చరవాణి ద్వారా తెలిపారు. తన కుమారుడ్ని చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ఆమె సూచించింది. దీంతో మహేష్.. తన వాహనంలో క్షతగాత్రుడిని తీసుకుని గుడిసెవారిపల్లె వద్ద రోడ్డుపై తోసేశాడు. తర్వాత బండరాయితో తలపై కొట్టి.. స్క్రూ డ్రైవర్‌తో పొడిచి ప్రాణాలు తీశాడు. ఈనెల ఏడో తేదీ ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. హతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి.. నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ గోపాల్‌రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమ ఏమనగా మా కక్షిదారుడు ఎ.అన్సర్ అలీ ఖాన్ S/o ఖాదర్ ఖాన్ మీద వై.ఎల్.నరసింహరావు కుమారుడు వై.సుబ్రమణ్యం గారు తమకు కదిరి గ్రామ పొలం సర్వే నెంబరు 960-6లో Ac. 0-96 సెంట్లుకు హక్కు ఉన్నదని కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు OS No. 195/2001 దావా వేసినాడు. కదిరి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు A.S. No. 6/2007 గా అప్పీలు వేయడము జరిగినది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, అమరావతిలో సెకండ్ అప్పీలు నెం. 1060/2009 వేయడము అయినది. సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియాలో స్పెషల్ లీవు పిటీషను 55299/2024 కూడా వేసినారు. అన్ని కోర్టులలో వై.సుబ్రమణ్యం కేసులు ఓడిపోయినారు. మా కక్షిదారుడు ఎ.అన్సర్ అలీ ఖాన్ యొక్క హక్కును మరియు అనుభవమును స్థిరీకరించడము అయినది. ప్రస్తుతము సదరు సర్వే నెంబరు 960-6 లో Ac. 1-48 సెంట్లు మా కక్షిదారుడైన అన్సర్ అలీ ఖాన్ స్వాధీన అనుభవములో సర్వహక్కులతో అనుభవించుకొనుచున్నాడు. సదరు ఆస్తిపై ఎవరికి ఎలాంటి హక్కు అనుభవము లేదు. తదుపరి రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి అన్సర్ అలీ ఖాన్ పేరుతో రెవెన్యూ రికార్డులలో అతని పేరు నమోదు చేయబడి వున్నది. సదరు వై.సుబ్రమణ్యం కోర్టు వారు త్రోసి పుచ్చిన రెవెన్యూ రికార్డులను ప్రజలకు చూపించి మభ్య పెట్టి అమ్మడానికి ప్రయత్నించు చున్నాడు అని తెలియవచ్చినది. సదరు ఆస్తిని ఎవరైన విక్రయించుకొన్న ఎడల మా కక్షిదారుడు చట్ట పరమైన చర్యలు తీసుకోగలడు. అందులకు బాధ్యులుగా వుండగలరు చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడును. అందులకు విక్రయించుకొనువారు బాధ్యులుగా వుండగలరు.
తేది: 10-11-2025, స్థలం: కదిరి

వి.నారాయణ రెడ్డి, B.Sc., LLB., సెల్ : 8500305294
షేక్ అల్లాబకాష్ సాహెబ్, M.Com., LLB., సెల్: 9248655220
అడ్వకేట్స్, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

రైతేరాజు 6లో

విజ్ఞాన వేడుక.. సిద్ధంగా వేదిక..!

20 వరకు సిక్కోలు పుస్తక మహోత్సవం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ప్రదర్శనకు అరల్లో సర్దుతున్న పుస్తకాలు

చదువరులు.. సాహితీ ప్రియులను రారమ్మని ఆహ్వానం పలుకుతోంది 'సిక్కోలు పుస్తక మహోత్సవం'. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వేదికగా జరిగే ఈ పండగకు అంతా సిద్ధమైంది. మంగళవారం నుంచి ఈ నెల 20 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పుస్తకాల ప్రదర్శనతో పాటు సాహిత్యాభిలాషులను ఆకట్టుకునేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రవేశ రుసుం లేదని నిర్వాహకులు తెలిపారు.

రండి.. విజయవంతం చేయండి..

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మూఢ నమ్మకాలపై అవగాహన, టెలిస్కోప్ ప్రదర్శన, శాస్త్రవిజ్ఞాన కార్యక్రమాలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. పది రోజుల పాటు జరిగే మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కేతవరపు శ్రీనివాస్, గొంటి గిరిధర్, కంచరాన భుజంగరావు కోరుతున్నారు.

ఎప్పుడెప్పుడు ఏంటంటే..

★ ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తకాల ప్రదర్శన, అమ్మకాలు

★ సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు కళింగాంధ్ర సాహిత్యాంశాలపై ప్రముఖుల ఉపన్యాసాలు, పుస్తకావిష్కరణలు, పాటలు, కవితా గానం, విజ్ఞాన సదస్సులు

★ రాత్రి 7 నుంచి 9 గంటల వరకు తప్పెటగుళ్లు, గంగిరెడ్ల ఆట, జముకుల పాట, కోలాటం, జానపద గేయాలాపనలు, వివిధ కళా ప్రదర్శనలు

నేటి కార్యక్రమాలిలా..

★ సాయంత్రం 5 గంటల నుంచి కళింగాంధ్ర గేయ సాహిత్యం-పరిణామం అంశంపై సదస్సు

★ 'నదికీ ఓ భాష ఉంది' పుస్తకావిష్కరణ, పరిచయం

★ కవులు, రచయితల కవితాగానం

★ సాంస్కృతిక ప్రదర్శనలు

భోళాశంకరుడికి భక్తనీరాజనం..!

కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా జిల్లా అంతటా శివనామస్మరణ మార్మోగింది. శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శంకరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దీపాలు వెలిగించారు. సాగర, నదీ తీరాలు కళకళలాడాయి. టెక్కలిలోని రావివలస ఎండల మల్లికార్జున ఆలయంలో భక్తుల రద్దీని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అమ్మలా.. ఆకలి తీరుస్తున్నారు..!

ఆదర్శంగా అభయం ఫుడ్ బ్యాంక్ సేవలు

అనాథల పాలిట అక్షయపాత్రగా సేవలందిస్తోంది టెక్కలి పట్టణంలోని అభయం ఫుడ్ బ్యాంక్. ఆకలితో అలమటించే ఎంతో మంది నిరుపేదల కడుపు నింపుతోంది. అభయం యువజన సేవాసంఘం సభ్యులు 2022 ఆగస్టు 15న స్థానిక అంబేడ్కర్ కూడలిలోని మైత్రి పోలీసు స్టేషన్ వద్ద దీన్ని ప్రారంభించారు. రోజూ మధ్యాహ్నం 50 నుంచి 60 మందికి ఆహార

పొట్లాలు అందజేస్తున్నారు. నెలకు రూ.60 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర సందర్భాల్లో అనవసర ఖర్చులను మానుకుని పేదల ఆకలి తీర్చాలంటూ సంఘ ప్రతినిధులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. 30 మందితో ఏర్పాటైన ఈ సంఘం ప్రస్తుతం 340 మంది సభ్యులతో దిగ్విజయంగా సాగుతోంది. 'ఇప్పటి వరకు రూ.24 లక్షలు ఖర్చు పెట్టాం. భవిష్యత్తులో నడవలేని స్థితిలో ఉన్నవారికి ఇంటి వద్దకే భోజనం అందించాలనే ఆలోచనతో ఉన్నాం' అని సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఈరోజు ప్రసాదం.. ఉడకని పప్పు..!

పవిత్ర పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహణ లోపాలు వెలుగు చూస్తున్నాయి. భక్తులకు వడ్డించే అన్నప్రసాదం విషయంలో పర్యవేక్షణ కరవైందనే విషయం తేటతెల్లమైంది. సాంబారులో వినియోగించే పప్పు ఉడకకుండానే భక్తులకు వడ్డించేస్తున్నారు. వేసేది లేక తినేస్తున్నారు. దీనికి తోడు కార్తికమాసం కావడంతో అయ్యప్ప స్వాముల తాకిడి ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో అన్నప్రసాదంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. – ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

నీరు పోతోంది.. మీరే చూడండి..!

ఆమదాలవలసలోని గేదెలవానిపేట కూడలి వద్ద వయోడెక్ట్‌పై నీటి ప్రవాహం పెరిగింది. సోమవారం ఆ దారిలో వెళ్లే ప్రయాణికులపై నీరు పడటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వంశధార కుడి కాలువ నుంచి అధికంగా నీరు విడిచి పెట్టే ప్రతిసారి ఇదే పరిస్థితి తలెత్తుతోందని స్థానికులు చెబుతున్నారు. నీరు వృథాగా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కుడి కాలువలో నీటి విడుదలను తగ్గించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కళ్లెదుటే సాక్ష్యం.. కరుణించని నిర్లక్ష్యం..!

నోరు తెరిచి మాట్లాడలేక.. చుట్టూ జరిగేది తెలియని స్థితిలో ఉన్న దివ్యాంగ బిడ్డను చూసి ఆ తల్లిదండ్రులు అల్లాడిపోతున్నారు. దుఃఖాన్ని దిగమింగుకుని బిడ్డే సర్వస్వంగా బతుకుతున్నారు. ఆర్థిక సమస్యలు వేధిస్తున్నా కుమారుడి భారం మోస్తున్నారు. వీరి దయనీయ పరిస్థితి ఎవరికీ కనిపించట్లేదు. పింఛను అందించాలని వేడుకుంటున్నా నాలుగేళ్ల నుంచి ఎదురుచూపులే మిగులుతున్నాయి. పొందూరు మండలం తండ్యాం పంచాయతీ పరిధిలోని బొట్లపేట గ్రామానికి చెందిన మేకా నవీన్ కుమార్ దివ్యాంగుడు. గతంలో ఈయనకు దివ్యాంగుల పింఛను కింద నెలకు రూ.6 వేలు వచ్చేవి. వైకాపా అధికారంలోకి వచ్చాక సాంకేతిక సమస్యల సాకు చూపి పింఛను దూరం చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఎవరూ కనికరించడం లేదు. ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావును వివరణ కోరగా 'ఇటీవల కొత్త పింఛను మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, రాగానే అందజేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తండ్రిని మార్చాలని తనువు చాలించింది

మద్యానికి బానిసైన తండ్రిని మార్చాలని భయపెట్టేందుకు గడ్డి మందు తాగిన ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసన్నపేట మండలం గడ్డెయ్యపేటకు చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు. కొంతకాలం కిందట పెద్ద కుమార్తె చనిపోవడంతో ఆయన మద్యానికి బానిసయ్యారు. ఎంత చెప్పినా మార్పు రాకపోవడంతో భయపెట్టేందుకు చిన్నమ్మాయి(16) గత నెల 11న గడ్డి మందు తాగింది. వెంటనే గుర్తించి శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. బాలిక ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

ఒకరికి అమ్మే సర్వస్వం.. మరొకరికి నాన్నంటే ప్రాణం.. తల్లిని బాగా చూసుకోవాలని.. ఆ యువకుడు ఆశపడ్డాడు.. తండ్రిలో మార్పురావాలని.. ఆ బాలిక అనుక్షణం కోరుకుంది.. అనుకున్నది జరగకపోవడంతో మానసికంగా కుంగిపోయారు.. కన్నోళ్లను తలచుకుంటూనే.. ఉసురు తీసుకున్నారు..

కన్నోళ్లను తలచి.. కన్నీళ్లు మిగిల్చి..!

● క్షణికావేశంలో వేర్వేరుగా ఇద్దరి బలవన్మరణం



గార, గురుద్వార(విశాఖపట్నం), న్యూస్‌టుడే: 'నేను అనుకున్నది సాధించలేకపోయాను. బతకడానికి నగరానికి వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. చివరి సారి నిన్ను చూడకలేపోతున్నా. క్షమించు అమ్మ' అంటూ లేఖ రాసి జిల్లాకు చెందిన ఓ యువకుడు విశాఖపట్నంలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గార మండలం కొర్లాం గ్రామానికి చెందిన సంపత్‌కుమార్(31) ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలనే ఆశయంతో కొన్నేళ్ల క్రితం విశాఖ వెళ్లాడు. మధురానగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఎంబీఏ చేసినప్పటికీ ఉద్యోగం రాక డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. ఇంటికి తిరిగి వెళ్లలేక బాధల్ని దిగమింగుకొని మానసిక వేదన అనుభవించేవాడు. ఆదివారం మధ్యాహ్నం గదిలో ఉంటున్న మిత్రుడు వెళ్లిపోయాక ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆదివారం అర్ధరాత్రి స్నేహితుడు ఇంటికొచ్చి చూడగా విగతజీవిగా కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ద్వారకా సీఐ డి.వి. రమణ, ఎస్సై ధర్మేంద్ర ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో చనిపోతున్నానంటూ మృతుడు రాసుకున్న సూసైడ్ నోట్‌ను గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంపత్‌కుమార్(పాతచిత్రం)

ప్రారంభం గొప్పగా.. పనులు చప్పగా..!

● ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కానరాని శ్రద్ధ

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) పార్కుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. కూటమి సర్కారు అధికారంలోకి రాగానే నియోజకవర్గానికొక పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అనంతరం ఆగమేఘాలపై ప్రారంభోత్సవాలు చేసినా ఆ దిశగా అడుగులు పడలేదు. ఈ విషయాన్ని పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ(డీఆర్‌సీ) సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి అసంతృప్తి వ్యక్తం చేశారు.

కొన్ని నత్తనడకన..

★ పలాస నియోజకవర్గం రామకృష్ణాపురంలో 60.84 ఎకరాల స్థలం గుర్తించారు. మొదటి దశలో 21.34 ఎకరాల్లో పనులకు శ్రీకారం చుట్టి.. రోడ్లు, డ్రైనేజీ పనులకు రూ.3.50 కోట్లు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదు.

మెళియాపుట్టిలో గుర్తించిన ఎంఎస్ఎంఈ పార్కు దుస్థితి

★ మెళియాపుట్టిలో 17.60 ఎకరాల్లో రూ.2.46 కోట్లతో 118 ప్లాట్లకు ప్రణాళిక రూపొందించినా పట్టా లెక్కలేదు.

★ శ్రీకాకుళం నగరం పాత్రునివలసలో రూ.3.92 కోట్లతో చేపడుతున్న భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి.

★ ఎచ్చెర్లకు సంబంధించి పైడి భీమవరంలో రూ.6.35 కోట్లతో రెండంతస్తుల భవనం నిర్మించారు. కొన్ని పనులు చేయాల్సి ఉంది. దాన్ని ఈ నెలలో సీఎం చంద్రబాబు ప్రారంభించే అవకాశం ఉంది.

మరికొన్ని దయనీయంగా..

★ **టెక్కలి:** అడ్డ కొండ వద్ద 30 ఎకరాలు గుర్తించినా రవాణా, ఇతర సదుపాయాల్లేకపోవడంతో అక్కడ పార్కు ఏర్పాటును విరమించుకున్నారు. మరో ప్రాంతాన్ని గుర్తించాల్సి ఉంది.

పొందూరు: వీఆర్ గూడెంలో ప్రాథమికంగా 20 ఎకరాల్లో పనులు చేపట్టాలనుకున్నా.. కోర్టు వివాదం కారణంగా సాధ్యం కాలేదు.

★ **నరసన్నపేట:** జమ్ము గ్రామంలో ప్రభుత్వ స్థలం లేక 38.18 ఎకరాల్లో ప్రైవేటు భూములు గుర్తించారు. కొందరు రైతులు వాటిని ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో అడుగులు ముందుకు పడట్లేదు.

★ **కవిటి:** రాజపురంలో 29.17 ఎకరాల ప్రైవేటు భూమి ఉన్నా.. ఇచ్చేందుకు రైతులు ఆసక్తి చూపట్లేదు.

వేగవంతం చేస్తాం..

ఎంఎస్ఎంఈ పార్కుల పనులు వేగవంతం చేస్తాం. కొన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో లేదు. ప్రైవేటు భూమి గుర్తించి.. నిర్మాణాలు చేపడతాం. వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం. – కొండపల్లి శ్రీనివాస్, మంత్రి

జిల్లాలోని నియోజకవర్గాలు: 8 ఏర్పాటు చేయనున్న పార్కుల విస్తీర్ణం: సుమారు 160 ఎకరాలు

దిల్లీలో పేలుళ్లు.. జిల్లాలో అప్రమత్తం

దేశ రాజధాని దిల్లీలో అలజడి రేపిన భారీ పేలుళ్ల ఘటనతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. గతంలో ఉగ్రదాడి కుట్ర కేసులో విజయనగరం జిల్లాకు చెందిన వారిని గుర్తించడంతో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, నరసన్నపేట, పర్లాఖెముండి రహదారుల్లో వాహనాలతో పాటు లాడ్జిల్లో సోదాలు చేశారు. జిల్లావ్యాప్తంగా నాకాబందీ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

అయ్యో పాపం అన్నోళ్లే.. అభినందించేలా..!

కూచిపూడిలో ప్రతిభ చూపుతున్న శ్రేయ మిశ్రో

– న్యూస్‌టుడే, పాతపట్నం

ఆ అమ్మాయికి బుద్ధి మాంద్యం అని తెలియగానే అంతా అయ్యో పాపం అన్నారు. ఎంత కష్టమొచ్చిందని చూసి జాలి పడ్డారు. అలాంటి సమయంలో ఆమె తల్లిదండ్రులు కుంగిపోకుండా.. బిడ్డకు అండగా నిలిచారు. అంతులేని ప్రోత్సాహన్ని అందించి.. అద్వితీయ ప్రతిభ చాటేలా చేశారు. ఆ చిన్నారే కూచిపూడి నృత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రేయ మిశ్రా.

పాతపట్నం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన శివప్రసాద్ మిశ్రో, పద్మావతి కుమార్తె శ్రేయ. చిన్నతనంలోనే తమ బిడ్డకు బుద్ధిమాంద్యం ఉందని తల్లిదండ్రులు గుర్తించారు. వైద్యుల్ని సంప్రదిస్తే ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని చెప్పారు. దీంతో నాలుగేళ్ల వయసులో కూచిపూడి నృత్య శిక్షణ ప్రారంభించారు. పర్లాఖెముండి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోని శిక్షకుల వద్ద మెలకువలు నేర్పించారు. ప్రస్తుతం డిగ్రీతో పాటు సంగీత కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు చేస్తోంది.

శ్రేయ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో సుమారు 95 నృత్య ప్రదర్శనలిచ్చి బహుమతులు, సత్కారాలు పొందింది.

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై, కేరళ గవర్నర్ విశ్వనాథ్ రాజేంద్ర, కేరళ సీఎం పినరయి విజయన్ తదితరుల ప్రశంసలు పొందింది.

★ 2022లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా శ్రేష్ఠ దివ్యాంగజన్ బాలిక అవార్డు అందుకుంది.

★ వివిధ సంస్థలు ఈమె ప్రతిభను మెచ్చి శివనంది, నర్తనబాల, నాట్య కళానంది, నాట్య పరిమళ, నాట్య సిరి, కళాశ్రీ జ్యోతి బిరుదులు ప్రదానం చేశాయి.

అక్రమాలు సాగుతున్నాయ్..!

నందిగాం మండలంలో చెరువు గర్భాలను ఆక్రమించేస్తున్నారు. కూర్చున్న కొమ్మనే నరుక్కునే చందంగా కొందరు రైతులే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఆయకట్టు రైతులు సాగునీరందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవట్లేదని మొరపెట్టుకుంటున్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

పద్మనాభసాగరం గర్భంలో సాగు చేస్తున్న పంట పొలాలు

★ కల్లాడ సమీపంలోని పద్మనాభసాగరం 132.29 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. దీని ద్వారా సుమారు 800 ఎకరాలకు సాగునీరందుతోంది. అందులో దాదాపు 30 ఎకరాలు కబ్జా కోరల్లో చిక్కుకోవడంతో ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తప్పట్లేదు.

★ మండలంలో చిన్నా, పెద్దా కలిసి సుమారు 432 చెరువులు ఉండగా.. ఆక్రమణల కారణంగా ఏ చెరువు నుంచి కూడా పూర్తిస్థాయిలో నీరందడం లేదు.

నరేంద్రపురంలో 27.99 ఎకరాల విస్తీర్ణంలోని నల్ల చెరువు ద్వారా 150 ఎకరాలకు నీరందాలి. అందులో పదెకరాలకుపైగా ఆక్రమించేసుకున్నారు.

★ 'పద్మనాభసాగరంలో ఆక్రమణలు కొంత మేర తొలగించాం. మరోసారి ఆర్ఐ, సర్వేయర్లను పంపి పరిశీలన చేయిస్తాం. నరేంద్రపురం నల్లచెరువుపైనా దృష్టి సారిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని తహసీల్దారు పి.సోమేశ్వరరావు తెలిపారు.

ఇంకెప్పుడండీ.. పాలు పొంగించేది..!

– న్యూస్‌టుడే, పలాస

సంవత్సరాలు కరిగిపోతున్నా సొంతింటి కల సాకారం కావట్లేదు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. తెదేపా హయాంలోనే పునాది రాయి పడినా.. వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎక్కడా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ ఇళ్లపై దృష్టి పెట్టింది. గృహాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు ఆరు నెలల సమయం పట్టేలా ఉందని అధికారులు చెబుతున్నారు.

★ లబ్ధిదారులు ఓ వైపు బ్యాంకులకు రుణాలు చెల్లించలేక, మరోవైపు ఇంటి అద్దెలు కట్టుకోలేక ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ పట్టణాల పరిధిలో భవనాల నిర్మాణం పూర్తయినా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. రహదారులు, కాలువలు, విద్యుత్తు, తాగునీటి సదుపాయం కల్పించాల్సి ఉంది.

★ ఇచ్ఛాపురం, పలాస, ఆమదాలవలస, శ్రీకాకుళం-1, 2లో మొత్తం 3,536 టిడ్కో గృహాలు మంజూరయ్యాయి. వాటిల్లో శ్రీకాకుళం-1లోని 1,280 ఇళ్లను మాత్రమే లబ్ధిదారులకు అప్పగించారు.

★ అన్ని చోట్లా నిర్వహణ లేక గృహాల చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి.

★ శ్రీకాకుళం-2లో భవన నిర్మాణం పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.

పలాస సమీపంలోని కోసంగిపురంలో ప్రారంభానికి నోచుకోని టిడ్కో గృహాలు

జిల్లాలో వివరాలిలా..

పురపాలిక	గృహాలు	నిధులు (రూ. కోట్లలో)
ఇచ్ఛాపురం	192	16.10
పలాస-కాశీబుగ్గ	912	65.20
ఆమదాలవలస	528	35.50
శ్రీకాకుళం-1	1,280	78.40
శ్రీకాకుళం-2	624	40.23

మార్చి నాటికి చేస్తాం..

శ్రీకాకుళం-2 తప్ప మిగిలిన చోట్ల టిడ్కో గృహాల పనులు పూర్తయ్యాయి. మౌలిక సదుపాయాలు మాత్రమే కల్పించాల్సి ఉంది. ఆ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. – బి.శ్రీహరి, డీఈఈ, టిడ్కో

వంశధార ప్రాజెక్టు పనుల్లో జాప్యం వద్దు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వంశధార ప్రాజెక్టు పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. సోమవారం వంశధార అధికారులతో సమీక్షించారు. బిల్లుల చెల్లింపు, భూసేకరణ సమస్య ఉంటే తక్షణమే తెలియజేయాలన్నారు. పనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలన్నారు. వివిధ ప్యాకేజీల కింద పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.18.09 కోట్ల విలువైన బిల్లుల చెల్లింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. హిరమండలం లిఫ్ట్ ఇరిగేషన్‌కు పంపులు, మోటార్ల బిగింపు పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. సమావేశంలో ఎస్‌డీసీ జయదేవి, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, జలవనరుల శాఖ ఎస్ఈ సుధాకరరావు, వంశధార ఎస్ఈ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సింగపూర్ పర్యటనకు యశోదలక్ష్మి

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: విద్యావిధానంలో నూతన సంస్కరణలు తీసుకొచ్చే ఉద్దేశంతో మంత్రి నారా లోకేశ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా సింగపూర్ పర్యటనకు కొంత మంది ఉత్తమ ఉపాధ్యాయులను పంపనున్నారు. జిల్లా నుంచి వై.యశోదలక్ష్మి ఎంపికయ్యారు. ప్రస్తుతం ఎస్సీ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్తగా కొనసాగుతున్న ఈమె కృష్ణా జిల్లా గన్నవరం మండలంలోని వీరపనేనిగూడెంలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికయ్యారు.



(c) eenadu

శిక్షణ ప్రారంభించండి..

'మీకోసం'లో 102 వినతులు

విద్యార్థిని ఆదుకోండి..!

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో 102 అర్జీలు అందాయి. పరిశీలించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

❖ బాలికల ఆత్మరక్షణ శిక్షణకు సంబంధించి రాణి రుద్రమదేవి అకాడమీ ప్రతినిధులు జిల్లాలోని శిక్షకులకు అన్యాయం చేస్తున్నారని పలువురు మార్షల్ ఆర్ట్స్ మాస్టార్లు, శిక్షకులు కలెక్టర్ వద్ద వాపోయారు. ఎక్కడ శిక్షణ ఇవ్వాలన్న విషయమై 24 మండలాల జాబితాను ఇవ్వగా, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా చివరి మండలాలను కేటాయించారని, జిల్లా కేంద్రం నుంచి 200 కి.మీల దూరం ఉందని, అంత దూరం వెళ్లలేకపోతున్నామన్నారు.

వినతిపత్రం పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చిత్రంలో సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, ఇన్‌ఛార్జి డీఆర్వో లక్ష్మణమూర్తి

❖ రాష్ట్ర పోలీసు శాఖలో ఎంపికైన కానిస్టేబుల్స్ శిక్షణను తక్షణమే ప్రారంభించాలని ఏఐవైఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. సుమారుగా 6100 మంది యువత ఈ నియామక ప్రక్రియలో విజయవంతమై పోలీసు శాఖలో శిక్షణ ప్రారంభం కావాలనే ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు.

❖ భవనంపై నుంచి దూకిన కేజీబీవీ విద్యార్థిని వందనను ఆదుకోవాలని దళిత సంఘాల జేఏసీ నాయకులు కలెక్టర్‌ను కోరారు. ప్రిన్సిపల్, తప్పుదోవ పట్టిస్తున్న ఏపీసీలపై చర్యలు తీసుకోవాలన్నారు. పాలనాధికారితోపాటు సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, ఇన్‌ఛార్జి డీఆర్వో లక్ష్మణమూర్తి తదితరులు వినతులు స్వీకరించారు.

❖ కామేశ్వరి హోటల్స్ యాజమాన్య హక్కులు కలిగి ఉన్నా.. అందులో ప్రవేశించకుండా అడ్డుకుంటున్నారని వరదా వెంకట గోవిందరాజులు(కొండబాబు) ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు. హిరమండలం మండల కేంద్రంలో ఇంటి స్థలాన్ని ఆక్రమించుకుని.. అడిగితే స్థానికంగా కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని మరో బాధితుడు అర్జీ అందించారు. వీటితోపాటు 53 ఫిర్యాదులు ఎస్పీ గ్రీవెన్స్‌కు అందాయి.

నేడు ఎఫ్ఎఫ్‌సీ నిర్మాణానికి శంకుస్థాపన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పైడిభీమవరంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్(ఎఫ్ఎఫ్‌సీ)ను సీఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడి భీమవరంలోని 1.99 ఎకరాల విస్తీర్ణంలో రూ.14.60 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించొద్దు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రహదారులపై ప్రయాణించే సమయాల్లో వాహనదారులు క్రమశిక్షణ, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు పేర్కొన్నారు. వాహన చట్టం అమలుపై కోర్టు ఆవరణలోని న్యాయసదన్‌లో డీఎల్ఎస్ఏ సమావేశంలో సోమవారం మాట్లాడారు. ప్రయాణ సమయాల్లో భావోద్వేగాలకు గురి కావొద్దని సూచించారు. రిజిస్ట్రేషన్, సామర్థ్య ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్సు వంటి పత్రాలు తప్పక ఉండాలన్నారు. వాహన బీమా తప్పక చెల్లించాలన్నారు. ప్రమాద సమయాల్లో కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు బీమా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, ఆధారాలతో పట్టుబడితే రూ.10వేలు జరిమానా విధించొచ్చన్నారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హరిబాబు

అంగన్‌వాడీ భవనాలకు మహర్దశ

పొందూరు మండలం మలకాంలో అసంపూర్తిగా నిలిచిన నిర్మాణం

– న్యూస్‌టుడే, పొందూరు

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి శ్రీకారం చుట్టింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు తలెత్తకుండా.. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాలను పూర్తి చేయనుంది.

రూ. 15.36 కోట్లతో పూర్తి చేసేందుకు చర్యలు

❈ జిల్లాలో 192 అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్నట్లు అధికారులు గుర్తించగా వీటిని పూర్తి చేసేందుకు రూ.15.36 కోట్లు అవసరమవుతాయని అధికారులు నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

❈ అసంపూర్తి భవన నిర్మాణాలతో జిల్లాలో పలు మండలాల్లో అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. దీనికితోడు సరైన వసతులు లేక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఉచిత భవనాల్లో కూడా సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. భవనాల నిర్మాణం పూర్తి చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

❈ అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కాగానే త్వరితగతిన భవన నిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటాం. అంగన్‌వాడీ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం. – బి.విమల, ఐసీడీఎస్ పీడీ, శ్రీకాకుళం

అండగా మిర్చి పంట..!

రైతేరాజు

పద్మాపురం పొలంలో పెరిగిన మిరప

–న్యూస్‌టుడే, జలుమూరు, సారవకోట: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మిర్చి సాగు చేస్తూ.. సారవకోట మండలం, పద్మాపురం గ్రామానికి చెందిన రైతు రావాడ అప్పలనాయుడు ఆదర్శంగా నిలుస్తున్నారు. తక్కువ నీటి తడులతో పంట చేతికి అందుతోందన్నారు. నారు పోసిన 20 రోజులకు మొక్కలు నాటాలి. నాటిన 30 రోజుల నుంచి పంట చేతికి అందుతుంది. పంట ప్రారంభం నుంచి 2 నెలలపాటు పంట వస్తుందన్న అప్పలనాయుడు 40 సెంట్ల మెట్ట పొలంలో సాగు చేస్తున్నట్లు వెల్లడించారు. విత్తనాలు, కలుపు నివారణ, పంట తీత వరకు సుమారు రూ. 7 వేలు వరకు పెట్టుబడి అవుతుందని, వాతావరణం అనుకూలిస్తే 650 కిలోల దిగుబడి వస్తుందన్నారు. పంట రూ.42,250 వస్తే.. పెట్టుబడి మినహా రూ.35,250 వరకు ఆదాయం వస్తుందన్నారు.

ప్రకృతి వ్యవసాయం విధానంలోనే..

పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పచ్చిమిర్చి, ఆనప, బీర, బెండ, దొండ, ఆకు కూరలు వివిధ రకాల కూరగాయల పంటలు పండిస్తాను. నరసన్నపేట, సారవకోట, అలుదు, తదితర ప్రాంతాల్లో విక్రయిస్తుంటాను. కుటుంబ సభ్యులమంతా కష్టపడి పండిస్తుంటాం. ఏడాది పొడవునా ఆదాయం వస్తుంది. – రావాడ అప్పలనాయుడు, రైతు సారవకోట మండలం

సస్యరక్షణ చర్యలు ఇలా...

నాణ్యమైన విత్తనాలు ఎంచుకుని.. వేరు కుళ్లు తెగులు రాకుండా ఒక కిలో విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి, ఇమిడాక్లోప్రిడ్ ఎనిమిది గ్రాములు మందు ఒక లీటరు నీటిలో కలిపి నానబెట్టాలి. 15 నిమిషాలు తరువాత విత్తనం వేయాలి. కినోశెరా, విల్ట్ తెగులు, తామరపురుగు, ముడత వంటి తెగుళ్లు వస్తాయి. నివారణకు పిప్రోనిల్ 2 మి.లీ ద్రావణం ఒక లీటరు నీరు చొప్పున, శాఫ్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడులు సాధించొచ్చని ఉద్యాన శాఖ అధికారిణి కత్తిరి సునీత తెలిపారు.

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పంటలను ఆశించే పురుగు, తెగుళ్ల నివారణకు ఎలాంటి యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలు పాటిస్తే లాభాలు సాధించ వచ్చో ఆమదాలవలస కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.అనూష తెలిపారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వచ్చే వారం ఉద్యాన పంటల్లో ఎదరయ్యే సమస్యలపై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలుసుకోవాలంటే ఆమదాలవలస కృషివిజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.హరికుమార్ 8281440912 చరవాణి నంబరుకు సంప్రదించ గలరు.

కత్తెర పురుగు తినేస్తోందా.. ఇలా చేయండి..!

ప్రశ్న: మొక్కజొన్నలో కత్తెర పురుగు రాకుండా ఏ విధంగా విత్తన శుద్ధి చేయాలో తెలపండి. –కె.బాలు,ఎచ్చెర్ల.

సమాధానం: క్లోరాంత్రినిలిప్రోల్ +థయోమెతొక్సామ్ సంయుక్తంగా ఉండే మందును కిలో విత్తనానికి నాలుగు మిల్లీ లీటర్ల చొప్పున కలిపి విత్తన శుద్ధి చేస్తే మొదటి 15 నుంచి 20 రోజుల వరకు కత్తెర పురుగు రాకుండా కాపాడుకోవచ్చు.

ప్రశ్న: రబీలో పల్లాకు తెగులు తట్టుకునే మినుముల రకాలను తెలపండి. – కోట మధు, కోటబొమ్మాళి

సమాధానం: ఎల్‌జీబీ 787, 904, 884, జీబీజీ-1 అనేవి పల్లాకు తెగులును తట్టుకునే రకాలు.

ప్రశ్న: వేరుశనగ మొలకెత్తే ముందు తెగులు ఆశించి నష్టపోతున్నాం. నివారణకు చర్యలు తెలపండి. – వెకంట్రావు, టెక్కలి

సమాధానం: భూమిలో ఉండే శిలీంధ్రం ద్వారా వేరుకుళ్లు తెగులు వస్తుంది. ఆఖరి దుక్కిలో 98 కిలోల పశువుల గెత్తానికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడే కలిపి వేసుకోవాలి. విత్తనానికి పెన్ఫ్లూఫెన్ +ట్రైఫ్లోక్సీస్ట్రాబిన్ సంయుక్తంగా దొరికే మందు 8 మి.లీను కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసి నాటుకోవాలి.

నీలి నాలుకతో జాగ్రత్త

సారవకోట, న్యూస్‌టుడే: గొర్రెలు పెంపకంలో జాగ్రత్తలు పాటించకపోతే వ్యాధులు సంక్రమించి మృతి చెందే అవకాశాలు ఉన్నాయి. గొర్రెలకు సోకే వ్యాధుల్లో నీలినాలుక(బ్లూ టంగ్) ఒకటని పశుసంవర్ధకశాఖ ఏడీ లోకనాథం తెలిపారు.

లక్షణాలు: జ్వరం 104-106 డిగ్రీలు ఉంటుంది. నాలుక వాచిపోయి నీలిరంగులోకి మారుతుంది. శ్వాస తీసుకోవడం, నడవడం కష్టంగా ఉంటుంది. ముక్కు నుంచి జిగురులాంటి ద్రవ పదార్థం కారుతుంది. కాలిగిట్టల దగ్గర ఎర్రగా వాచి ఉండటం వల్ల కుంటుతూ నడుస్తాయి. ఆకలి మందగిస్తుంది. నోటిలో పుండ్లు ఏర్పడటంతో తినలేవు. తగినంత విశ్రాంతి, అవసరమైతే విటమిన్స్, మినరల్స్, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు ఇవ్వాలి.

చికిత్స: సులభంగా జీర్ణమయ్యే రాగిజావ, గంజిలాంటి ద్రవ పదార్థాలను కొద్దిగా ఉప్పువేసి పట్టించాలి. ఓఆర్ఎస్ వంటి ద్రావణాలను కలిపి వ్యాధి తగ్గేవరకు ఇస్తే ఫలితం ఉంటుంది. వ్యాధి సంక్రమించే వాటిని మంద నుంచి వేరు చేయాలి. గొర్రెల పాకలోకి దోమలు రాకుండా దోమతెరలు కట్టాలి. పాకలో ఉండే దోమలు బయటకు వెళ్లే విధంగా సాయంత్ర సమయాల్లో పొగపెట్టాలి. పశువైద్యాధికారులు, సహాయకులకు సంప్రదించి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించాలి.

ఖర్చులేకుండా జిల్లేడు ద్రావణం

సారవకోట, న్యూస్‌టుడే: జిల్లేడు ద్రావణాన్ని పైసా ఖర్చులేకుండా తయారు చేయొచ్చని ప్రకృతి వ్యవసాయ నరసన్నపేట నియోజకవర్గ మాస్టర్ శిక్షకుడు టి.రమణ పేర్కొన్నారు. ఒక డ్రమ్ములో 100లీటర్ల నీరు పోసి, 10 కిలోల ఆవుమూత్రం వేసి, అందులో దంచిన 10 కిలోల జిల్లేడు ఆకులు వేయాలి. 5, 6రోజుల పాటు అలాగే ఉంచితే జిల్లేడు ద్రావణం తయారవుతుంది. ద్రావణాన్ని కర్రతో కలిపి వడగట్టాలి. 15 లీటర్ల నీటిలో లీటరు ద్రావణం చొప్పున కలిపి ఎకరాకు 150 లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేయాలి. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు చేయాలి. 10 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. రసం పీల్చే పురుగులు తెగుళ్లు దరిచేరవు. మొక్కలు ఏపుగా పెరిగి నాణ్యమైన దిగుబడి వస్తుంది. అన్ని పంటలకు ఉపయోగించ వచ్చని రమణ తెలిపారు.

ద్రావణం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మాస్టర్ శిక్షకుడు రమణ

కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కార్పొరేషన్ డైరెక్టర్లుగా జిల్లాకు చెందిన పలువురిని ప్రభుత్వం నియమించింది. పదవులు పొందిన వారంతా ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

కార్పొరేషన్	డైరెక్టర్లు
★ ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు:	- విజయరామ్(శ్రీకాకుళం)
★ రాష్ట్ర ఎస్సీ కమిషన్:	- ఎం.ఆదినారాయణ(ఎచ్చెర్ల)
★ ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్:	- సన్యాసిరావు(పాతపట్నం) లలితకుమారి(పాతపట్నం) విజయలక్ష్మి(ఆమదాలవలస)
★ కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి:	- బి.శ్రీకాంత్(ఇచ్ఛాపురం) డి.గోవిందరావు(టెక్కలి), జె.వెంకటరావు(నరసన్నపేట) పి.కృష్ణమూర్తి(శ్రీకాకుళం), పి.రమేష్ (ఆమదాలవలస) రవిశంకర్(పలాస), వి.సంతోష్(ఇచ్ఛాపురం)

అందెశ్రీ మృతి సాహితీ రంగానికి తీరని లోటు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రజాకవి అందెశ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటని పలు సాహితీ సంస్థల నిర్వాహకులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన 2023లో పలాస కాశీబుగ్గలో జరిగిన ఉత్తరాంధ్ర సాహితీ సభల్లో పాల్గొన్నారని, ఆయన కలం నుంచి జాలువారిన పద్యాలు వందలాదిగా, మాయమైపోతున్నాడమ్మ మనిషన్నవాడు, గలగల గజ్జెల బండి, కొమ్మ చెక్కితే బొమ్మరా, జనజాతరలో మనగీతం అనే ప్రసిద్ధ గీతాలతో పాటు జయ జయహే తెలంగాణ గీతం చిరస్మరణీయమన్నారు.

కాశీబుగ్గలో జరిగిన ఉత్తరాంధ్ర రచయితల మహాసభలో ప్రసంగిస్తున్న అందెశ్రీ (పాత చిత్రం)

కొత్తగా 105 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కొత్తగా 105 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న 2,358 కేంద్రాలకు అదనంగా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో అత్యధికంగా 45 కేంద్రాలు, ఇచ్ఛాపురంలో 20, పలాసలో 18, ఆమదాలవలస 11, ఎచ్చెర్ల 7, టెక్కలిలో 4 కొత్తగా పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విచారణకు గడువు కోరిన మాజీ మంత్రి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: తనపై నమోదైన కేసుల విచారణ నిమిత్తం పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు గడువు కోరారు. కల్తీ మద్యం విషయమై గతనెల 13న కాశీబుగ్గలో వైకాపా చేపట్టిన ర్యాలీలో చోటుచేసుకున్న పరిణామాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి సోమవారం విచారణకు హాజరు కావాలని నోటీసు ఇచ్చారు. బెయిల్ పత్రాలు కోర్టుకు సమర్పించాల్సి ఉందని ఈ నెల 13న హాజరవుతానని అప్పలరాజు లేఖ ద్వారా పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. లేఖలో స్పష్టత లేదని. . ఈ రోజే హాజరు కావాలని పోలీసులు ఆయనకు మరో నోటీసు అందజేశారు. సీఐ సూర్యనారాయణ మాట్లాడుతూ 'విచారణకు హాజరు కాకుంటే తదుపరి చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.

చట్టబద్ధంగా పిల్లల దత్తత

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పిల్లలను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల్లో భాగంగా కరపత్రాన్ని విడుదల చేశారు. అర్హులైన దత్తత కోరే తల్లిదండ్రులు 'మిషన్ వాత్సల్య' వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే దత్తత ఇస్తామన్నారు. దివ్యాంగ పిల్లలను కూడా దత్తత తీసుకుని వారికి కుటుంబ ఆప్యాయతను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విమల, బాలల రక్షణ అధికారి కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆ స్థలం ప్రభుత్వానిదే

గార, న్యూస్‌టుడే: గార మండలం అంపోలు రెవెన్యూ పరిధి శ్రీకాకుళం గ్రామీణ మండలం సానివాడ సమీపంలోని బరాటం చెరువులో ఆక్రమణలు గుర్తించిన అధికారులు ప్రభుత్వ భూమిగా నిర్ధారించి బోర్డులు ఏర్పాటు చేశారు. చెరువులో ఉపాధి పనులతోపాటు అభివృద్ధి పనులకు ఆక్రమణలు ఆటంకంగా ఉంటుందని 'మీ కోసం'లో స్థానికులు ఫిర్యాదు చేశారు. మే 25న పరిశీలించిన అధికారులు సుమారు 10.53 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు.

ఇద్దరు సీఐల నియామకం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగర ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐగా వానపల్లి రామారావును నియమిస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఉత్తర్వులిచ్చారు. పాతపట్నం సీఐగా పని చేసిన రామారావును ఇటీవల దిశ పోలీసు స్టేషన్ సీఐగా నియమించారు. సోమవారం ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. మహిళా పోలీసు స్టేషన్ సీఐగా నారీమణి నియమించారు.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం
అరసవల్లి, శ్రీకాకుళం జిల్లా -532401
సీల్డ్ టెండర్-కం-ఈ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన

పై దేవస్థానమునకు చెందిన రసవర్గములు (కిరాణా సామాగ్రి) సప్లై చేయు లైసెన్స్ హక్కునకు ది 25.11.2025వ తేదిన మధ్యాహ్నం. 3.00 గం.లకు సీల్డ్ టెండర్ కం ఈ-ప్రొక్యూర్మెంట్ కోరడమైనది. టెండర్ షెడ్యూల్‌ను ది. 11.11.2025 నుండి ది. 25.11.2025 మధ్యాహ్నం గం.1.00 వరకు తీసుకొనవలెను. అదే రోజున సీల్డ్ టెండర్లను మ. గం. 2.00 ల లోపుల టెండర్ బాక్స్ నందు వేసుకొనవలెను. తదుపరి సదరు సీల్డ్ టెండర్ మ. గం.3.00 లకు తెరవబడును. ఆ తదుపరి ఈ-ప్రొక్యూర్మెంట్ తెరవబడును. టెండర్ షెడ్యూల్ విలువ రూ. 500/-. EMD రూ. 5,00,000/- డి.డి రూపేణ చెల్లించి సీల్డ్ టెండర్ వేసుకొనవలెను. మీ యొక్క ఆధార్ కార్డు మరియు ఇతర ధృవ పత్రములను టెండర్ షెడ్యూల్ నందు ఉన్న ప్రకారముగా సమర్పించి సీల్డ్ టెండర్ వేసుకొనవలెను. టెండర్ షరతులు మరియు వివరములు కొరకు వెబ్‌సైట్ www.tender.apeprocurement.gov.in అడ్రస్‌లో చూడగలరు మరియు ఇతర వివరములు కొరకు కార్యాలయ పని వేళల నందు తెలుసుకొనవచ్చు.

ఫోన్ నెంబర్: 8978914660
వ్యవస్థాపక ధర్మకర్త
ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

వివాహిత బలవన్మరణం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని కాకివీధికి చెందిన రేపాక లలితారాణి (28) సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ద్రావణం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఇటీవల భర్తని పట్టించుకోవడం లేదని తెలుసుకున్న తండ్రి లావేటి వెంకటరమణ ఆమెను మందలించారు. ఆదివారం రాత్రి ఇంట్లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మనస్తాపం చెంది తెల్లవారు జామున ద్రావణం తాగింది. ప్రభుత్వ సర్వజనాసుపత్రికి కుటుంబసభ్యులు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఒకటో పట్టణ ఎస్సై రామారావు కేసు నమోదు చేశారు.

ఆగి ఉన్న కారును ఢీకొట్టిన మరో కారు

మెకానిక్ మృతి.. మరో ముగ్గురికి గాయాలు

కోరాడ వెంకటేష్ (పాతచిత్రం)

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట మండలం కోమర్తి కూడలి వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఆగి ఉన్న కారును వెనక నుంచి మరో కారు ఢీకొంది. ఘటనలో పెద్దపాడు గ్రామానికి చెందిన కోరాడ వెంకటరావు(25) అక్కడికక్కడే మృతి చెందగా, మరో మెకానిక్ సోములు, పాలతలగాం గ్రామానికి చెందిన సంతోష్, సుశీలమ్మ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగిపోయిన కారుకు మరమ్మతులు చేసేందుకు శ్రీకాకుళం కార్ మెకానిక్ షెడ్ నుంచి వెంకటరావు, సోములు ద్విచక్ర వాహనంపై వచ్చారు. బాగు చేస్తుండగా వెనక నుంచి వచ్చిన కారు అదుపుతప్పి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తలకు బలమైన గాయాలు తగిలి వెంకటరావు అక్కడికక్కడే మృతి చెందగా, సోములు, వెనక కారులోని సంతోష్, సుశీలమ్మ గాయపడ్డారు. హుటాహుటిన ఎన్‌హెచ్ అంబులెన్స్ ప్రమాద స్థలికి చేరుకుంది. గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి, శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. వెంకటరావుకు తండ్రి అప్పలసూరి, తల్లి మహాలక్ష్మి, సోదరి వెంకటలక్ష్మి ఉన్నారు. కుటుంబాన్ని పోషిస్తున్న కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య కేసులో ఇద్దరి అరెస్టు

నందిగాం, న్యూస్‌టుడే: దేవుపురం పంచాయతీ తురకలకోట గ్రామానికి చెందిన మేఘవరపు వెంకటరావు ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ కేసుకు సంబంధించి ఇద్దరిని ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ షేక్ మహ్మద్ ఆలీ తెలిపారు. వెంకటరావును బెదిరించిన పెట్రోల్ బంక్ యజమానితో పాటు ఆయనకు సహకరించిన వజ్రపుకొత్తూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సీ కోరాడ ఈశ్వరరావును అదుపులోకి తీసుకుని టెక్కలి కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించడంతో నరసన్నపేట సబ్ జైలుకి తరలించామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఏడేళ్ల బాలికపై 70 ఏళ్ల వృద్ధుడి లైంగిక వేధింపులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట మండలంలోని ఓ ప్రాంతానికి చెందిన ఏడేళ్ల బాలికపై 70 ఏళ్ల వృద్ధుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తించడంతో 2వ తరగతి చదువుతున్న సదరు బాలిక సోమవారం ఉదయం కుటుంబీకులకు తెలిపింది. వారు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సాయంత్రం వరకు పోలీసులు గాలించారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు సమాచారం. బాలికను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామని ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని, టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

దాబాలో ఘర్షణ: ముగ్గురికి గాయాలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రా సరిహద్దు ఒడిశా గ్రామం సుమండి వద్ద జాతీయ రహదారి పక్కన దాబాలో చోటుచేసుకున్న ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు. ఇచ్ఛాపురం పట్టణ పరిధి ఉప్పాడ వీధికి చెందిన ముగ్గురు, ఏఎస్‌పేటకు చెందిన కొందరు ఆదివారం అర్ధరాత్రి దాటాక అక్కడికి వెళ్లారు. అప్పటికే ఆహార పదార్థాలు లేకపోవడంతో ఏఎస్‌పేటకు చెందిన వారు గొడవ పడ్డారు. వారికి సర్ది చెప్పడానికి ఉప్పాడ వీధి వాసులు వెళ్లగా దాడి జరిగింది. ఉప్పాడ రాజారెడ్డి, సుధారెడ్డి, దుర్గాశి భీమారెడ్డికి గాయాలు కాగా ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళంలోని సర్వజనాసుపత్రికి తరలించారు. ఒడిశాలోని గొలంత్రా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుతో మృత్యువాత



వాడ సింహాచలం (పాత చిత్రం)

జలుమూరు, న్యూస్‌టుడే: పాముకాటుకు గురై జలుమూరు మండలం పర్లాం పంచాయతీ యాతపేట గ్రామానికి చెందిన వాడ సింహాచలం (48) మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింహాచలం ఎప్పటిలాగే వ్యవసాయ పనులకు సోమవారం తోటివారితో కలసి వెళ్లారు. పనులు చేస్తున్న సమయంలో పాము కాటేసింది. గుర్తించిన వెంటనే సైరిగాం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి నరసన్నపేట సీహెచ్‌సీకి తీసుకెళ్తుండగా మృతి చెందారు. భార్య పుణ్యవతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌బాబు తెలిపారు.

EENADU Classifieds

AUTO

AUTO FINANCE

JOBS

FACULTY/ TEACHERS

ప్రకటన చిన్నదైనా స్పందన అతిపెద్దం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

హ్యాండ్‌బాల్ రన్నరప్‌గా బాలికల జట్టు

ఎన్టీఆర్ కృష్ణా జిల్లా పడమట కేబీసీ జడ్పీ హైస్కూల్లో సోమవారం జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో శ్రీకాకుళం జట్టు ఆతిథ్య జట్టుతో తుది పోటీలో తలపడి రన్నరప్‌గా నిలిచింది. జట్టులో నుంచి ముగ్గురు విద్యార్థినులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కోచ్ సతీష్ రాయుడు తెలిపారు. - న్యూస్‌టుడే, పాతబస్టాండ్



గురుకుల విద్యార్థికి విష కీటకం కాటు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి ఎల్.సంజయ్ సోమవారం రాత్రి భోజనం చేయడానికి తోటి బాలురతో కలిసి వస్తుండగా ఆవరణలో విషపు కీటకం కాటు వేసింది. ఈ విషయం ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడంతో బాధితుడిని సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి ప్రమాదం లేదని తెలిపారని.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ప్రిన్సిపల్ చెప్పారు.

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

ప్రభుం ప్రాణనాథం.. విభుం విశ్వనాథం

బెల్లుపడలో ఉమామహేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

పలాస, ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మూడో సోమవారం సందర్భంగా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే శివనామస్మరణతో పరిసరాలు మారుమోగాయి. అభిషేకాలు, పూజలతో మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. సాయంత్రం మహిళలు సామూహిక దీపారాధనలు, భజనలు, ఆకాశ దీపార్చన వైభవంగా చేపట్టారు. పలాసలో అయ్యప్ప స్వాములు ఘనంగా పూజ నిర్వహించారు. ★ ఇచ్ఛాపురంలోని అన్ని శివాలయాల నుంచి నంది రథాలు తిరువీధిగా సాగాయి. మేళతాళాలు, కళాకారుల నృత్యాలతో యాత్ర సాగింది. పాతాళహరసిద్ధేశ్వరాలయంలో బాహుదా జలాలతో అభిషేకం చేశారు. ★ కవిటి మండలం బొరివంకలో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన భోజనం అనంతరం ప్రారంభమైన తీరువీధిలో స్థానిక కళాకారులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది.

పలాసలో పూజ చేస్తున్న అయ్యప్ప స్వాములు

కవిటి మండలం బొరివంకలో కోలాటం ఆడుతున్న మహిళలు

ఉపాధి పనుల గుర్తింపు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.85 లక్షల అంచనా నిధులతో పనులు గుర్తించినట్లు సర్పంచి పి.లక్ష్మణరావు తెలిపారు. కవిటి గ్రామ సచివాలయంలో సోమవారం ఉపాధి హామీ పథకం భవిష్యత్తు ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది అవసరమైన పనులు గుర్తించినట్లు తెలిపారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బి.రమేష్, ఎంపీటీసీ సభ్యుడు ధర్మారావు, మాజీ సర్పంచి మధు, రంగారావు, ఏపీవో మోహనరావు, ఈసీ నీలాంబర్, క్షేత్ర సహాయకులు, వేతనదారులు పాల్గొన్నారు.

వైద్యానికి సాయం.. వజ్రపుకొత్తూరు, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: డోకులపాడుకు చెందిన చిన్నారి శాన్విక కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్యం నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు సోమవారం సైనిక సేవా దళ్ ప్రతినిధులు రూ.40 వేలు, అండమాన్ గంగాధర సేవా సంఘ సభ్యులు రూ.20 వేలు సమకూర్చారు. గంగాధర సేవా సంఘం (కాండ్లా) ప్రతినిధులు సొమ్ము అందజేసి చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంఘం ప్రతినిధులు ధనరాజు, దుర్వాసులు, జానకిరావు, తులసీరావు, శ్రీనివాస్, దుర్గారావు, కామరాజు, తాతారావు పాల్గొన్నారు.

బాలిక కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ప్రతినిధులు

ఆటల్లో అదుర్స్..!

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

చదువుతో పాటు ఆటల్లోనూ మేం తీసిపోమంటూ దూసుకెళ్లారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఇటీవల వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించింది. 572 మందిలో ప్రత్యేకత చాటుతూ విశేష ప్రతిభతో వ్యాయామోపాధ్యాయుల ప్రశంసలందుకున్నారు. విజేతల్లో కొందర్ని 'న్యూస్‌టుడే' పలకరించగా వారి లక్ష్యాలను పంచుకున్నారు.

ప్రతిభ కనబరుస్తా..

నందిగాం మండలం కవిటి అగ్రహారానికి చెందిన రొంగల పవిత్ర స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకుంది. ఆమె తల్లిదండ్రులు మీనా, సింహాచలం వ్యవసాయ కూలీలు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతానని తెలిపింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహం..

విశాఖపట్నానికి చెందిన ఇషాణా బొమ్మారెడ్డి హార్డిల్స్, హైజంప్‌లో బంగారు పతకం సాధించింది. ఆమె క్రీడా స్ఫూర్తిని గుర్తించిన తల్లిదండ్రులు సందీప్, సుశీ రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకొచ్చారు. కోచ్ వైకుంఠరావు, శ్రీనివాస్‌సింగ్ ప్రోత్సాహంతో వ్యక్తిగత విభాగంలో ఛాంపియన్‌షిప్‌గా నిలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇండోర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యమని చెప్పింది.

ఆనందంగా ఉంది..

పాతపట్నానికి చెందిన కె.కార్తిక్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు. తల్లిదండ్రులు బాలరాజు, లక్ష్మి వ్యవసాయ కూలీలు. జిల్లా స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించానని తెలిపాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం ఆనందంగా ఉందని చెప్పాడు. జాతీయ స్థాయిలో రాణిస్తానని స్పష్టం చేశాడు. అతని ప్రతిభను పలువురు ప్రశంసించారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పలాస : 80085 74279 ఇచ్ఛాపురం : 90631 44707

సమస్య: ఇచ్ఛాపురం పట్టణ పరిధి బెల్లుపడ రోడ్డులో ఇంటి నిర్మాణ సామగ్రి రోడ్డుపై ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **-డి.చలపతి బెహరా, ఇచ్ఛాపురం**

సమాధానం: వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **-ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం**

సమస్య: వజ్రపుకొత్తూరు మండలం రెయ్యిపాడు పంచాయతీ పరిధి బచ్చలవానిపేట ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పిల్లలు రోడ్డు పైకి వెళ్తున్నారు. **-బి.వైకుంఠరావు, బచ్చలవానిపేట**

సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తాం. **-వెంకటరమణ, ఎంఈవో-2, వజ్రపుకొత్తూరు**

సమస్య: కంచిలి మండలం మకరాంపురం కూడలి వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. **- ఎస్.జగ్గారావు, దుకాణదారు**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- తులసయ్య, పంచాయతీ కార్యదర్శి**

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, కంచిలి గ్రామీణం

రూ.లక్షలు వ్యయం.. కానరాని పరిష్కారం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సిందూర జల సిరి పేరిట ఇంటింటికీ కుళాయి నీరు సరఫరా చేయడానికి 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ప్రధాన పైపులైన్‌కు అనుసంధానం చేస్తూ పనులు చేపట్టారు. కాశీబుగ్గలో ఎంపీడీవో కార్యాలయం నుంచి శ్రీనివాసనగర్ కూడలి వరకు 150 మీటర్ల పొడవునా రూ.5 లక్షల వ్యయంతో పలుచోట్ల పైపులైన్ వేశారు. పథకం ప్రారంభించిన 5 నెలల్లో దెబ్బతింది. ప్రస్తుతం మూడు చోట్ల మరమ్మతులు చేస్తుండటంతో ప్రధాన ట్యాంకుల్లో నీటి నిల్వకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై పురపాలక డీఈ కనకరాజును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్యపై నివేదిక రూపొందిస్తున్నామని తెలిపారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఆదమరిస్తే ఆసుపత్రికే..

వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి రహదారి కూడలి నుంచి గల్లీ మధ్య ఉన్న గెడ్డ వంతెన రహదారి ప్రమాదకరంగా మారింది. వంతెన నుంచి సుమారు 50 మీటర్ల వరకు ఒకవైపు రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రేడియం స్టిక్కర్లతో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మురుగు పారక..బయటకు రాలేక

ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధి మూడో వార్డు కాలనీలో కచ్చా కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై, ఇళ్ల ముందు నిలిచిపోతోంది. వర్షం పడితే ఇళ్లలోకి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన వ్యాపిస్తుండటంతో బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ విషయమై పుర కమిషనర్ నల్లి రమేష్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రహరీ లేదు..మొక్కలు ఉండవు

కంచిలి మండలం బాసుబంజీరి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేదు. ఆవరణలో చిన్న మొక్కల పెంపకానికి అవకాశం లేకపోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. పశువులు నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో-2 చిట్టిబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ప్రయాణం.. అవస్థలమయం

వజ్రపుకొత్తూరు మండలంలో ఎన్‌పీ రోడ్డు నుంచి పాతటెక్కలి మీదుగా ఉద్దానం రామకృష్ణాపురం మధ్య, ఎన్‌పీ రోడ్డు నుంచి మడేవానిపేట మీదుగా అమలపాడు వరకు, ఎన్‌పీ రోడ్డు-యూకేపురం మీదుగా కొల్లిపాడు మధ్య రోడ్లు వాహనదారులను పరీక్షిస్తున్నాయి. ప్రయాణం కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పీఆర్ జేఈ నాగభూషణ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

విద్యార్థినికి అభినందన

కవిటిలోని బీవీకే పాఠశాలకు చెందిన బల్లెడ శ్రీదీక్ష తిరుపతిలో నిర్వహించిన అన్నమయ్య శత సంకీర్తనలో సత్తా చాటింది. ఈ సందర్భంగా ఆమెకు వచ్చిన బహుమతి, ధ్రువపత్రం, పారితోషకాన్ని సంగీత ఉపాధ్యాయుడు ఆరంగి వెంకటరావు, హెచ్‌ఎం అనిల్‌కుమార్ సోమవారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా విజేతను ఉపాధ్యాయులు అభినందించారు. –న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పదవులకు సేవలే కొలమానం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో సోమవారం కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాలకు చెందిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పరిశీలకుడిగా వచ్చిన బాబురావు మాట్లాడుతూ తెదేపా బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు మరింత కృషి చేయాలని కోరారు. ప్రతి పదవికి చేసిన సేవలే కొలమానం అని స్పష్టం చేశారు. రెండు, మూడు రోజుల్లో మండల, వార్డు, గ్రామ స్థాయి కమిటీల ఎన్నికలు పూర్తి చేయాలని కోరారు.

ప్రభుత్వ విప్ అశోక్‌తో మాట్లాడుతున్న టీపీసీ ఛైర్మన్ బాబూరావు

సొంత స్థలం ఉందా.. ఇల్లు కట్టుకోండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: సొంతింటి కల నెరవేర్చుకోవడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ ఆవాస్ ప్లస్ పథకాల కింద ఇల్లు కట్టుకోవచ్చని సామాజిక చైతన్య నిపుణుడు చెన్నూరు మల్లేశ్వరరావు తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాల పరిధిలో ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సొంత స్థలానికి సంబంధించిన హక్కు పత్రాలు, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలు, ఫోన్ నంబరును సచివాలయంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్ వద్ద నమోదు చేసుకోవాలి. ఇప్పటి వరకు గృహ రుణాల్లో దరఖాస్తుదారు పేరు ఉండకూడదు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ అవకాశం ఉందని.. ఈ నెలాఖరు లోగా పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99492 56501కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట మండలం మామిడిపల్లి గ్రామస్థులు సోమవారం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ కాలనీలో రేషన్ డిపో, లోవోల్టేజీ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అశోక్ విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెయ్యి కోదండకృష్ణ, తిమ్మల వీరాస్వామి, సోమేష్, దున్న వీరాస్వామి, గేదెల జనార్దన, కూర్మారావు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అవసరం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలని వక్తలు పేర్కొన్నారు. నెలవంక, దూగానపుట్టుగలో సోమవారం ఎస్‌వీజే డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 విభాగాల విద్యార్థులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. విలువలతో కూడిన విద్య అవసరమని.. అలాంటి విద్యార్థులే సమాజంలో గుర్తింపు పొందుతారన్నారు. ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఆర్.మహేశ్, ఆయా గ్రామాల పెద్దలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్‌కు నివాళి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : కవిటి మండల పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం సీపీ బ్రౌన్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో ఎల్.త్రినాథ్ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి బ్రౌన్ చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో వై.వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యప్రకాశరావు సేవలు ఎనలేనివి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జ్ఞానభారతి విద్యాసంస్థ ఆవిర్భావానికి కృషి చేసిన ఆ ట్రస్ట్ సభ్యుడు దివంగత కాపల సూర్యప్రకాశరావు సేవలు ఎనలేనివని సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ వ్యాఖ్యానించారు. దాసన్నపేటలోని ఆయన ఇంటి వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం సంస్థ ఆవరణలోనూ సూర్యప్రకాశరావు సేవలను స్మరించుకున్నారు.

పడకేసిన స్వచ్ఛ సంకల్పం

స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మందస మండలం హరిపురంలో చెత్త సేకరణకు సమకూర్చిన వాహనం మరమ్మతులకు గురై మూలకు చేరింది. ఏడాది గడిచినా బాగు చేయలేదు. గ్రామ శివారులో పొదల వద్ద వదిలేయడంతో తుప్పు పడుతోంది. మరమ్మతులకు శ్రీకాకుళం తీసుకెళ్లలేక మినీ ట్రాక్టర్‌ను వినియోగిస్తున్నామని సర్పంచి జె.పురుషోత్తం తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రదర్శనగా వెళ్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో తేలుకుంచిలో సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. శివాలయం తదితర ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రం చేసి చెత్త తొలగించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ పీవో సంతోష్ కుమార్, దుర్యోధన, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

19న సాధారణ సర్వసభ్య సమావేశం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండల పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 19న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వసంతకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలని ఆయన కోరారు.

పనికిరాని మొక్కల తొలగించారు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండల పరిధి టి.బరంపురం గ్రామ వీధుల్లో రహదారికి ఇరువైపులా పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ సర్పాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గత నెల 27న 'విష సర్పాల భయం' శీర్షికతో ప్రచురితమైన వార్తపై పంచాయతీ కార్యదర్శి కృష్ణ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ● కొఠారి, తులసిగాం, ధర్మపురం, ఇన్నేసుపేట గ్రామాల్లో సోమవారం పంచాయతీ కార్యదర్శి కామేష్ ఆధ్వర్యంలో పొదల తొలగింపు పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా పనికి రాని మొక్కల్ని పొక్లెయిన్‌తో తొలగించారు. రాకపోకలకు ఇబ్బందులు తప్పాయని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండ పరిశీలన

స్పందనకు వందనం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండలం కేదారిపురం, ఈదురాపల్లి మధ్య కొండను అక్రమార్కులు ఇష్టానుసారం తవ్వేసి గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని 'ఈనాడు'లో ఈ నెల 10న 'దందా.. ఆపేదుందా'..? శీర్షికతో ప్రచురితమైన కథనంపై రెవెన్యూ అధికారులు స్పందించారు. తవ్వకాలు జరిగిన చోటును పరిశీలించారు. అనంతరం అక్రమంగా రవాణా చేసిన గ్రావెల్‌తో గంగువాడలో ఆలయానికి వెళ్లడానికి వేసిన రోడ్డును పరిశీలించారు. గుర్తించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి ఆర్ఐ ప్రసాద్ తెలిపారు.

అక్రమ రవాణా సాగదిక..!

★ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీగా చర్యలు

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు తెర పడేలా కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. తనిఖీల్లో పక్కాగా గుర్తించడానికి అవసరమైన ర్యాపిడ్ కిట్లను అధికారులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. క్యూఆర్ కోడ్‌తో రేషన్ కార్డులు, అధునాతన ఈపోస్ యంత్రాలు, ఈ-పౌర సరఫరాల యాప్ ఇప్పటికే ప్రవేశపెట్టింది. లబ్ధిదారులకు ఇస్తున్న రసీదులో రాయితీ వివరాలను పొందుపరుస్తోంది. ర్యాపిడ్ కిట్లతో బియ్యం అక్రమ రవాణా గుట్టు రట్టు చేసేందుకు సిద్ధంగా ఉంది.

ప్రభుత్వం సరఫరా చేసిన ర్యాపిడ్ కిట్

మండలం	రేషన్ కార్డులు	డిపోలు
కవిటి	22,252	43
ఇచ్ఛాపురం	26,250	49
కంచిలి	19,956	45
సోంపేట	22,156	55

రంగు మారితే పట్టేస్తారు..

★ రేషన్ బియ్యంలో ప్రతి 100 బియ్యపు గింజలకు (ఐరన్, బీ12, ఫోలిక్ యాసిడ్ పోషకాలు ఉన్న) ఒక బియ్యపు గింజను కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. నల్లబజారులో పట్టుబడిన బియ్యం చిన్న పాటి ట్రేలోకి 50 గ్రాములు తీసుకుంటారు. కిట్‌లోని రసాయన ద్రావణాలను కలుపుతారు. తడిసిన బియ్యం ముదురు ఎరుపు రంగులోకి మారితే రేషన్ బియ్యంగా గుర్తిస్తారు.

రసీదుపై వివరాలు

★ స్మార్ట్ రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే లబ్ధిదారుల వివరాలు ప్రత్యక్షమవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్న రాయితీ వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. రైస్ మిల్లర్లకు కిలో బియ్యానికి ప్రభుత్వం రూ.41.73 చెల్లిస్తోంది.

నిమిషాల్లో తెలిసిపోతుంది..

నల్లబజారులో స్వాధీనం చేసుకున్న బియ్యం నమూనాలను గతంలో డీఎం కార్యాలయంలోని ప్రయోగశాలకు పంపాల్సి వచ్చేది. పరీక్షల అనంతరం నివేదికల జారీలో జాప్యం చోటుచేసుకునేది. ఈక్రమంలో కొందరు అక్రమార్కులు తప్పించుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ర్యాపిడ్ కిట్ వినియోగంతో చౌక బియ్యమని గుర్తిస్తే నిమిషాల్లో కేసు నమోదు చేస్తాం.
– సంతోష్‌కుమార్, సీఎస్‌డీటీ, ఇచ్ఛాపురం, కవిటి మండలాలు

6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వెంకటక్రిష్ణ ఆర్థో కేర్ సెంటర్
శ్రీనివాస లాడ్జి ఎదురుగా, S.B.S.Y.M డిగ్రీ కాలేజ్ రోడ్ - కాశీబుగ్గ
పలాస- కాశీబుగ్గ పట్టణ మరియు ఉద్దానం గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి అందరి ప్రజల మన్ననలు పొంది నేడు 6వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా డాక్టర్ గారికి మరియు హాస్పిటల్ సిబ్బందికి శుభాకాంక్షలు.
డా॥ శ్రీ కూన పవన్‌కుమార్ గారు ఎముకలు, కీళ్లు మరియు వెన్నెముక శస్త్రచికిత్స వైద్య నిపుణులు, కాశీబుగ్గ
నంబాళ్ళ కోదండరామయ్య ప్రిన్సిపాల్ హరగోపాల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, పోలాకి స్వగ్రామం: కాశీబుగ్గ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలాస 107
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి నేటికి 107 సంవత్సరాలు అయిన సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
తంగుడు సాంబమూర్తి & కో
హోల్‌సేల్ డీలర్, అప్పయ్యదొరగారి రోడ్డు
ATM అపార్ట్‌మెంట్ దగ్గర, కాశీబుగ్గ, సెల్ నెంబర్: 9848045150
తంగుడు హరికుమార్ తంగుడు ఉదయభాస్కర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలాస బ్రాంచ్
తేది: 11-11-1919న ప్రారంభించబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు, ఖాతాదారులకు విశిష్టసేవలందిస్తూ.. నేటితో 107 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బ్రాంచి మేనేజర్ మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
జై సంతోషిమాత కిరాణా & జనరల్ స్టోర్స్
మెయిన్ రోడ్డు - కాశీబుగ్గ
Cell: 9440255308, 9533352580, 9493909084
తంగుడు శ్రీనివాసరావు కాశీబుగ్గ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలాస బ్రాంచ్ 107
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి నేటికి 107 సంవత్సరాలు అయిన సందర్భంగా కాశీబుగ్గ బ్రాంచి మేనేజర్‌గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.. ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు అందించాలని కోరుకుంటూ...
SRI VENKATESWARA ENGINEERING WORKS
Near Mogilipadu, NH-16 Road, Palasa
Cell : 94402 84088
ప్రొ॥ ఉపేంద్ర చౌదరి పలాస

Union Bank of India Palasa Branch 107
ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతులకు అమూల్యమైన సేవలందిస్తూ... నేటికి 107 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా పలాస బ్రాంచ్ మేనేజర్ గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
నేషనల్ ఆడియో & వీడియో సెంటర్
ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, డా॥ మంజుల హాస్పిటల్ ప్రక్కన, మహేశ్వరమ్మ గుడి దగ్గర, కాశీబుగ్గ
ప్రొ॥ బోయిన జగన్నాధరావు (జగన్)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలాస బ్రాంచ్ 107
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి నేటితో 107 సం॥లు అయిన సందర్భంగా బ్రాంచి మేనేజర్ గారికి మరియు సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
TANGUDU MURALI MOHANA RAO & SON
హోల్ సేల్ & కిరాణా మర్చంట్స్
బంకినమ్మవారిగుడి ప్రక్కన OLD NH-5 రోడ్డు, కాశీబుగ్గ, ఫోన్: 9030207710
ప్రొ॥ తంగుడు తవిటిరాజు Cell: 9440436710

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

రాళ్ల దారిలో రాకపోకలు

ఎల్ఎన్‌పేట మండలంలోని సిద్ధాంతం గ్రామానికి వెళ్లే రహదారి పనులు 2024లో మార్చిలో ప్రారంభించారు. ఇంతవరకు పూర్తి కాలేదు. రాళ్లు వేసి వదిలేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎంపీడీవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా.. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాతామని తెలిపారు. - న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పూజలందుకుంటున్న శ్రీముఖలింగేశ్వరస్వామి

కొత్తూరు: కృష్ణాపురం శివాలయంలో దీపారాధనలో పాల్గొన్న భక్తులు

గరళ కంఠా నమో నమః

పవిత్ర కార్తిక మాస మూడో సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. స్వామి దర్శనానికి భక్తులు వేకువ జాము నుంచే పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. దాతల సహకారంతో దేవాదాయ శాఖ సిబ్బంది ఉచిత ప్రసాదం, మజ్జిగ, మంచి నీళ్లు అందజేశారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే బృందం

పాతపట్నం: అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

రావివలస మల్లన్న క్షేత్రంలో రద్దీ

శ్రీముఖలింగంలో బారికేడ్లలో వేచి ఉన్న భక్తులు

వైభవంగా తిరువీధి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: నౌపడ గ్రామంలో ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మందిరం ఏర్పాటు చేసి 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం తిరువీధి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. దీపారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

చీకటి రాజ్యమేలుతోంది...!

బూడిదలో పోసిన పన్నీరులా రూ.లక్షల నిధులు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట

పల్లెల్లో చీకట్లు తొలగించి విద్యుత్తు వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తోంది. గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ పాలకుల నిర్లక్ష్యంతో మండల కేంద్రాలు, గ్రామాల్లో రాత్రి పూట అంధకారం రాజ్యమేలుతోంది. వాన పడితే అవస్థలు మరింత పెరుగుతున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు			
మండలం	సచివాలయాలు	పంచాయతీలు	గ్రామాలు
నరసన్నపేట	24	34	82
పోలాకి	23	31	133
జలుమూరు	24	40	102
సారవకోట	20	35	107

ఇదీ పరిస్థితి..

• నరసన్నపేట మండలానికి సంబంధించి ఏడాదికి రూ.8 నుంచి 10 లక్షల వరకు వీధి దీపాల నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు కుమ్మరిపేట, చోడవరం గ్రామాల్లో బల్బులు మరమ్మతులకు గురయ్యాయి. మరి కొన్ని చోట్ల నిరంతరం వెలుగుతున్నాయి. ఉర్లాంలో రాత్రి సమయంలో చీకట్లతో కుక్కలు దాడి చేస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

• పోలాకి మండల కేంద్రంతో పాటు ప్రియాగ్రహారం, పిరువాడ, జడూరు, రెహమాన్‌పురం, బార్జిపాడులో వీధి దీపాలు పాడైనప్పటికీ కొత్తవి అమర్చలేదు.

ఉర్లాంలో వీధి దీపాలు పాడవటంతో అంధకారం

• జలుమూరు మండలానికి సంబంధించి సంవత్సరానికి సుమారుగా రూ.10 లక్షల వరకు వీధి దీపాల నిర్వహణకు ఖర్చు చేస్తుండగా మండల కేంద్రంతో పాటు అల్లాడ, గొటివాడ గ్రామాల్లో వీధి దీపాలు మరమ్మతులు గురయ్యాయి.

• సారవకోట మండలంలో నిర్వహణకు ఏడాదికి సుమారుగా రూ.15 లక్షలు వ్యయం చేస్తున్నా.. మండల కేంద్రంతో పాటు గొర్రిబంద, తొగిరి, కిన్నెరవాడ, అవలంగి, బుడితి, చీడిపూడి, లక్ష్మీపురం గ్రామాల్లో రాత్రి సమయంలో చీకట్లతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. విష పురుగులు, పాముల భయంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం

పలు గ్రామాల్లోని వీధి దీపాల సమస్య మా దృష్టికి వచ్చింది. సాయంత్రం ఆరు గంటలకు వేసి, తిరిగి ఉదయం ఆరు గంటలకు దీపాలు ఆర్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. నిధుల లభ్యత బట్టి అవసరమైన చోట్ల కొత్త బల్బులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – భారతీ సౌజన్య, జిల్లా పంచాయతీ అధికారి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో ‘ఈనాడు’ మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నరసన్నపేట పట్టణంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సరిగా రాకపోవడంతో అంతర్జాల సేవలకు ఇబ్బందిగా ఉంది. ఫోన్లు సరిగా వినిపించడం లేదు. **- ఊన్న అనీల్, స్థానికుడు**

★ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. **- పి.రమేష్, ఎస్‌డీవోటీ, బీఎస్ఎన్ఎల్**

– న్యూస్‌టుడే, నరసన్నపేట

?: గత ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వేలో వివరాలు తప్పుగా నమోదయ్యాయి. దీంతో బ్యాంకులో రుణాలు ఇవ్వడం లేదు. **- ముదిలి బాలకృష్ణ, అంగూరు**

★ రీసర్వే సమస్య రాష్ట్రస్థాయిలో పరిష్కరించాలి. కార్యాలయంలో సంప్రదిస్తే బ్యాంకులో పంట రుణం పొందడానికి వీలుగా అవసరమైన ధ్రువపత్రం అందిస్తాం. **-విజయలక్ష్మి,తహసీల్దార్, సారవకోట** – న్యూస్‌టుడే, సారవకోట

?: నందిగాంలోని గణేశ్ కాలనీకి చెందిన విద్యార్థులు సీతాసాగరం చప్టా మీదుగా పాఠశాలకు వెళ్తున్నారు. నీరు పారుతుండటంతో జారి పడుతున్నారు. **- విద్యార్థుల తల్లిదండ్రులు**

★ సమస్యను సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. **- శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి, నందిగాం** – న్యూస్‌టుడే, నందిగాం

?: శ్రీముఖలింగంలో కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా భక్తులకు దాతలు ఉచితంగా తాగునీటి ప్యాకెట్లు అందించారు. చెత్త డబ్బాలు ఏర్పాటు చేయక పోవడంతో ఎక్కడపడితే అక్కడే పడేస్తున్నారు. **- భక్తులు**

★ ఆలయ సిబ్బందికి తెలియజేసి, చెత్త డబ్బాలు ఏర్పాటు చేయిస్తాం. **- మీసాల గోవింద, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జలుమూరు

అవస్థ దాటితే పాఠశాల వస్తుంది

నరసన్నపేట మండలం లుకలాం ఉన్నత పాఠశాలలో నిత్యం నీటి నిల్వతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవస్థలు తప్పడం లేదు. వర్షాకాలం వచ్చిందంటే నెలల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గుండ రాజు వద్ద మాట్లాడుతూ.. జలీవల జంక్షన్‌లో నీటిని కొంతమేర తొలగించామని, కాలువల నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

అయిదేళ్లుగా.. అసంపూర్తిగా

కోటబొమ్మాళిలో రెండు రైతుసేవా కేంద్రాల నిర్మాణాలు సుమారు అయిదేళ్లుగా అసంపూర్తిగా ఉండిపోయాయి. దీంతో పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీటి నిర్మాణాలకు రూ.43 లక్షలు కేటాయించగా.. గుత్తేదారుకు రూ.19 లక్షలు మాత్రమే చెల్లింపులు జరిగాయి. అధికారులు స్పందించి, పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఉన్నతాధికారులకు నివేదించామని, వారి ఆదేశాల మేరకు ముందుకెళ్తామని పీఆర్ జేఈ అంజిత్‌కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

బాగు చేయిస్తే సాఫీగా సాగు

కొత్తూరు మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి సమీపంలో ఊర చెరువులో పూడిక, పనికిరాని మొక్కలు పేరుకుపోయాయి. దీంతో కాసారంలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. దీంతో ఆయకట్టు దిగువన వ్యవసాయం చేస్తున్న రైతులు ఏటా సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. నీటి పారుదల శాఖ ఏఈ కృష్ణప్రసాద్‌ను వివరణ కోరగా మాట్లాడుతూ.. పరిశీలించి, తక్షణమే సిబ్బందికి తెలియజేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

సారూ.. ఎన్ని రోజులు వదిలేస్తారు

సారవకోట మండలం చిన్నకిట్టాలపాడు పంచాయతీ సవర బొంతలో చేతిపంపు రెండు నెలలుగా పనిచేయడం లేదు. స్థానికులు సచివాలయ అధికారులకు తెలియజేయడంతో నెల రోజుల కిందట మెకానిక్‌తో హెడ్, పైపులు తొలగించి గుడ్డ కట్టి వదిలేశారు. అనంతరం పట్టించుకోకపోవడంతో 30 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి జి.ప్రవీణ వద్ద ప్రస్తావించగా.. సామగ్రి లేక మరమ్మతులు చేపట్టడం ఆలస్యమైందని, సత్వరమే పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

దాటే వరకు దడే..!

జర్జంగి- పిండ్రువాడ రహదారిలో జలుమూరు మోడల్ ప్రైమరీ పాఠశాల వద్ద వేగ నియంత్రికలు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు పాఠశాలకు వచ్చినపుడు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. సమస్యను రహదారుల భవనాల శాఖ డీఈ తిరుపతిరావు వద్ద ప్రస్తావించగా.. స్థానికులతో మాట్లాడి, చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, జలుమూరు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విజేతలతో జూనియర్ సివిల్ జడ్జి రోషిణి, న్యాయవాదులు

పాతపట్నం, న్యూస్‌టుడే: లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా సోమవారం పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థిని బి.శ్రుతి, బ్రిడ్జి స్కూల్ విద్యార్థిని కె.నిసోరి, కేజీబీవీకి చెందిన టి.హర్షిత మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి బహుమతులు అందించారు.

పాఠశాలల రూపు రేఖలు మారాలి

జలుమూరు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకం కింద పాఠశాలల రూపురేఖలు మారాలని పథకం రాష్ట్ర సభ్యులు ఎస్.ప్రసాదరావు, పి.రమేష్ అన్నారు. కరవంజ ఆదర్శ పాఠశాలలో సోమవారం వారు తనిఖీలు నిర్వహించారు. గతంలో ఆట స్థలం అభివృద్ధికి రూ.3 లక్షలు మంజూరవగా.. పనులు జరిగిన తీరు, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈనెల చివరి వారంలో కేంద్రబృందం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎంఈవోలు మాధవరావు, ప్రసాదరావు, ప్రిన్సిపల్ రఘుపాత్రుని శివకుమార్ పాల్గొన్నారు.

కరవంజ ఆదర్శ పాఠశాలలో సిబ్బందికి సూచనలిస్తున్న పీఎంశ్రీ పథక రాష్ట్ర సభ్యులు ప్రసాదరావు, రమేష్

కొనుగోళ్లు ప్రారంభించాలి

టెక్కలి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని రైతు సంఘం డిమాండు చేసింది. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విధానాల వల్ల ఎరువుల కొరతతో రైతులు అల్లాడి పోయారని విమర్శించారు. ధాన్యం కొనుగోలును సక్రమంగా నిర్వహించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో బగాది వాసుదేవరావు, నంబూరు షణ్ముఖరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హిరమండలం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కాళీప్రసాదరావు, తహసీల్దారు జోగారావు నిర్వహించిన ఫిర్యాదుల విభాగంలో పలువురు అర్జీలు అందించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆర్.ఆర్.కాలనీకి చెందిన రహదారి స్థలాన్ని కొంతమంది తప్పుడు ధ్రువపత్రాలతో ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తొలగించాలని స్థానికులు కోరారు. హిరమండలం పీహెచ్‌సీ ఆవరణలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఐ.నారాయణరావు నాటిన 210 మొక్కలను సంరక్షించాలని జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు వినతిపత్రం అందజేశారు. హిరమండలం మేజర్ పంచాయతీ కుమ్మర, తెలకల వీధుల్లో ఆరు నెలలుగా కుళాయిల ద్వారా నీరు సరఫరా కావడం లేదని గ్రామానికి చెందిన చంద్రరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.



కొండరాగోలు కాలనీ సమీపంలో గట్లపై పెరిగిన కంది మొక్కలు

పొలం గట్లపై సాగుతో అదనపు ఆదాయం

హిరమండలం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొండరాగోలు, కల్లట, కిట్టాలపాడు, గులుమూరు, చొర్లంగి గ్రామాల్లో రైతులు వరి సాగు చేసే పంట పొలాలు గట్లపై కంది, బంతి పూలు ఇతర మొక్కలు అదనంగా సాగుచేస్తున్నారు. దీనిపై వ్యవసాయాధికారి బి.సంధ్య మాట్లాడుతూ.. పొలం గట్లపై మొక్కలు సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేశామని, దీంతో విత్తనాలు నాటారన్నారు. ఇలా పెరిగిన మొక్కలు వరి పైరును నాశనం చేసే పురుగులు, దోమలను ఆకర్షించేందుకు ఉపయోగపడతాయన్నారు. దీంతో పాటు రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని చెప్పారు.

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దు

పోలాకి: శిక్షణ ఇస్తున్న పౌర సరఫరాల శాఖ సిబ్బంది

నరసన్నపేట, పోలాకి, హిరమండలం, న్యూస్‌టుడే: ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దని, రైతులకు అందుబాటులో ఉండాలని అధికారులు సూచించారు. నరసన్నపేట, పోలాకి, హిరమండలం ఎంపీడీవో కార్యాలయాల్లో సోమవారం ధాన్యం సేకరణ చేపట్టే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ధాన్యం ఎంపిక, తడి, రంగు మార్పు వంటి విషయాల గురించి వివరించారు. తహసీల్దార్లు సత్యనారాయణ, శ్రీనివాసరావు, జోగారావు, ఏవోలు సూర్యకుమారి, చిరంజీవి, సంధ్య, డీటీ రామకృష్ణ పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్ సేవలు చిరస్మరణీయం

హిరమండలం, పోలాకి, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యాభివృద్ధికి సీపీ బ్రౌన్ చేసిన సేవలు చిరస్మరణీయమని హిరమండలం తహసీల్దార్ జోగారావు, హిరమండలం, పోలాకి ఎంపీడీవోలు కాళీప్రసాదరావు, జి.రవికుమార్ అన్నారు. సోమవారం ఆయా మండల పరిషత్తు సమావేశ మందిరాల్లో బ్రౌన్ జయంతి సందర్భంగా, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు, కార్యనిర్వహణాధికారి ప్రకాశ్‌రావు పాల్గొన్నారు. కోడూరు, పోలాకి, ప్రియాగ్రహారం, మబగాం ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఆక్రమణలపై కలెక్టర్‌కు వైకాపా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో ఎంపీపీ ఆరంగి మురళితో పాటు జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఇతర నాయకులు వినతిపత్రం అందించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.

సైబర్ మోసాల బారిన పడొద్దు

పోలాకి, న్యూస్‌టుడే: కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సైబర్ మోసాలకు గురి కావొద్దని పోలాకి ఎస్బీఐ అధికారి షణ్ముఖరావు అన్నారు. సోమవారం పోలాకి బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చరవాణుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి ఆయన వివరించారు. కళాజాత బృందం ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.

పైపులు తొలగించారు

స్పందనకు వందనం

సారవకోట, న్యూస్‌టుడే: గోవర్ధనపురం, అర్లి గ్రామాల మధ్య రోడ్డుపై ఉన్న పైపులను గుత్తేదారు తొలగించారు. కనపల చెరువు నీరు దిగువకు వెళ్లే మార్గంలో పైపు కల్వర్టు నిర్మించి, మార్గాన్ని అనుసంధానించడానికి గుత్తేదారు పైపులు తెచ్చారు. వీటిని రాకపోకలు సాగించే మార్గంలో వేయడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పలేదు. దీనిపై ‘ఈనాడు’లో ఈనెల 10న ‘అడ్డంకులు తొలగించాలి’ శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో ఏఈ భార్గవి చర్యలు తీసుకున్నారు.

టేకు చెట్ల నరికివేత

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: హీరాపురం పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో అనుమతుల్లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు 4 టేకు చెట్లను నరికేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై స్థానికులు అటవీ శాఖాధికారులకు సమాచారం అందించినా.. చర్యలకు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పశు సంవర్ధక కార్యాలయం తలుపులు పాడవటంతో మరమ్మతులు చేయించేందుకు ఈ చెట్లు నరికి విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని అటవీ అధికారి ఈశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా చెట్లు నరికివేతకు అనుమతులు ఇవ్వలేదని, కలప సిబ్బంది పర్యవేక్షణలోనే ఉందని చెప్పారు.

అధిక బిల్లులు రద్దు చేయాలి

కొత్తూరు విద్యుత్తు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు, సీపీఎం నాయకులు

కొత్తూరు, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో ప్రజలపై మోపుతున్న అధిక విద్యుత్తు బిల్లులను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాదరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట సోమవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇరపాడుగూడ గిరిజన గ్రామంలో వినియోగదారులకు ఎక్కువ బిల్లులు వచ్చాయన్నారు. ఈమేరకు విద్యుత్తు అధికారులకు వినతిపత్రం అందించారు. చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో డీఈ ప్రసాదరావు తెలిపారు.

తైక్వాండోలో విద్యార్థి ప్రతిభ

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నంకు చెందిన కుంచపు సాయి ప్రణీత్ తైక్వాండోలో ప్రతిభ కనబరిచాడు. ఒడిశాలోని బ్రహ్మపుర నిస్ట్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో ఈనెల 8, 9 తేదీల్లో ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. 45 కిలోల విభాగంలో తలపడిన ప్రణీత్ రజత పతకం సాధించాడు. సదరు బాలుడు స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నట్లు శిక్షకుడు రాజు, తల్లిదండ్రులు శ్రీనివాస్, మీర తెలిపారు.

పాఠమే పాటగా.. చదువే ఆటగా

న్యూస్‌టుడే, సారవకోట, జలుమూరు, నరసన్నపేట గ్రామీణం, పోలాకి

భావి భారత పౌరులైన చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆట పాటల ద్వారా విద్య నేర్పించాలనే ఆలోచనతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 3 నుంచి 6 ఏళ్ల వరకు కేంద్రాల్లోనే రుచికరమైన ఆహారం, పాలు, గుడ్లు అందిస్తోంది. అక్షర జ్ఞానం కోసం ఆట వస్తువులు, కథల పుస్తకాలు, బొమ్మలు సరఫరా చేస్తోంది. పరిశుభ్రత, మంచి అలవాట్ల గురించి బొమ్మలు ద్వారా సిబ్బంది కథలు చెబుతున్నారు. కృత్యాధార పద్ధతిలో పాఠాలు నేర్పిస్తున్నారు.

ఆదర్శంగా నిర్వహణ

చీడిపూడి- 1, 2 కేంద్రాలు సారవకోట మండలానికే ఆదర్శంగా ఉన్నాయి. ఎటుచూసినా అక్షర మాలలు, కథల పుస్తకాలు కనిపిస్తాయి. కేంద్రానికి వచ్చే చిన్నారులే హాజరు వేసుకుంటారు. దీని కోసం వారి ఫొటోలను కార్యకర్తలు ఏర్పాటు చేశారు. సారవకోట- 2, అలుదు- 2, చిన్నగుజ్జువాడ, జలుమూరు మండలం చల్లవానిపేట, పోలాకి పరిధిలో తోటాడ, రాళ్లపాడు, చిన్నజడూరు, సుసరాం-1, పోలాకి, నరసన్నపేట మండలంలో రావులవలస, లుకలాం-2, దశుమంతుపురం, పెద్దబొరిగివలస కేంద్రాల సిబ్బంది ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. సొంత నిధులు కొంత ఖర్చుచేసి సర్వాంగ సుందరంగా అంగన్‌వాడీలను తీర్చిదిద్దారు. పోషణ వాటికలు సక్రమంగా అమలు చేసి కూరగాయలు పండించి చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందిస్తున్నారు.

ఆహ్లాదకరంగా చీడిపూడి- 2 అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రాలు	
మండలం	సంఖ్య
సారవకోట	95
జలుమూరు	98
నరసన్నపేట	115
పోలాకి	123

కొన్ని చోట్ల ఇబ్బందులు

సొంత భవనాలు లేక ఇరుకు గదుల్లో కొన్ని చోట్ల కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక పాఠశాల మాదిరిగా అంగన్‌వాడీ కేంద్రాలు సైతం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు పనిచేయాలి. చాలా కేంద్రాలు పౌష్టికాహారం అందించడం, మధ్యాహ్న సమయాల్లో చిన్నారులను నిద్ర పుచ్చడానికే పరిమితమవుతున్నాయి. ప్రభుత్వం సరఫరా చేసిన కథల పుస్తకాలు, ఇతర సామగ్రి అందుబాటులో ఉంచడం లేదు. సారవకోట మండలం వడ్డినవలస, అవలంగి కేంద్రాల్లో చిన్నారులున్నప్పటికీ కార్యకర్తలు లేక పోవడంతో సహాయకులే విధులు నిర్వహిస్తున్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

కేంద్రాల్లోనే చిన్నారుల సామర్థ్యాలు పెరగాలి. ఆ దిశగా కార్యకర్తలందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి. ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు ఎక్కువ సమయాన్ని చిన్నారులకు అక్షర జ్ఞానం అందించడానికి వినియోగించాలి. ప్రభుత్వం అందజేస్తున్న వస్తువులు, పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.

- వంశీప్రియ, శోభారాణి ప్రాజెక్టు అధికారిణులు, సారవకోట, నరసన్నపేట

పుస్తక మహోత్సవాన్ని విజయవంతం చేయండి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం మున్సిపల్ మైదానంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న సిక్కోలు పుస్తక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు కోరారు. టెక్కలిలో సోమవారం కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు, వైద్యాధికారులు లక్ష్మణరావు, రాజేష్ పాల్గొన్నారు.

యలమంచిలిలో కోటి సంతకాల సేకరణ

గోడప్రతులు విడుదల చేస్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సోమవారం యలమంచిలిలో వైకాపా నాయకులు, కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్, ఇతర నాయకులు గోడప్రతులు ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు సంపతిరావు రాజు, సర్పంచి అమ్ములమ్మ, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరావు, నాయకులు నూక సత్యరాజ్, అన్నెపు రామారావు పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

● శ్రీకాకుళం ● ఆమదాలవలస ● ఎచ్చెర్ల

ఘనంగా వీరభద్రస్వామి తిరువీధి

వీరభద్రస్వామి తిరువీధి జి.సిగడాం మండలం పెంట గ్రామ పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. కార్తికమాసం మూడో సోమవారం కావడంతో వీరభద్రస్వామికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

ప్రపంచ ప్రగతికి శాస్త్ర విజ్ఞానం కీలకం

ప్రభుత్వ పురుషుల డిగ్రీకళాశాల ఆవరణలో ఇస్కఫ్ సభ్యుల ప్రదర్శన

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ శాంతి, ప్రగతికి శాస్త్ర విజ్ఞానం కీలక పాత్ర వహిస్తుందని భారత సాంస్కృతిక సహకార సేవా సంఘం(ఇస్కఫ్) జిల్లా శాఖ అధ్యక్షుడు బి.వి.ఎస్.ఎన్.రాజు అన్నారు. నగరంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం ప్రపంచ సైన్సు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ పురోగతిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. యునెస్కో 2001 సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ఇస్కఫ్ గౌరవ అధ్యక్షుడు ఈశ్వరప్రసాద్, బుడుమూరు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

వాకలవలసలో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామల్లో అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్ఎస్ఎస్ పీవో హరిమానస అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం కళ్లేపల్లిలోని కాకినాడ ఆదిత్య మహిళా కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో అక్షరాస్యత, ఆవశ్యకతను సోమవారం వివరించారు. ప్రస్తుతం సాంకేతికతపై అవగాహన కల్పించారు. ★ వాకలవలసలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని కలుగుతోందని తెలిపారు.

వేతనాలు చెల్లించండి

సర్వజన ఆసుపత్రి వద్ద భద్రతా సిబ్బంది ఆందోళన

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఒప్పంద, పొరుగుసేవల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆసుపత్రి గేటు వద్ద ధర్నా చేశారు. 15 ఏళ్లుగా సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న సిబ్బందికి కార్తికేయ ఏజెన్సీ కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించలేదన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలి

లావేరు, న్యూస్‌టుడే: దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తహసీల్దారు జీఎల్ఈ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వీఆర్వోలు, ఆలయాల ధర్మకర్తలు, చర్చి పాస్టర్లు, మసీదుల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో జనం ఎక్కువగా వస్తే ముందుగా సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరాజు, ఎస్సై లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రణాళిక లేని పట్టణం..!

● నిబంధనలు పాటించని నిర్మాణదారులు ● ఆమదాలవలసలో పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలస పురపాలికగా మార్పు జరిగిన నాటి నుంచి నేటి వరకూ పట్టణంలో అస్తవ్యస్త నిర్మాణాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని వీధుల్లో రహదారుల ఇరుకుగా మారడంతో రాకపోకలు సాగించే పరిస్థితి కూడా ఉండటం లేదు. ఉన్న స్థలాన్ని సైతం వాహనాల పార్కింగ్‌గా, ఇంటి మెట్లు, గోడలు వంటి నిర్మాణాలు చేపట్టి సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. వీటిని పరిష్కరించాల్సిన, పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రమత్తులో జోగుతోంది.

★ పట్టణం అభివృద్ధి చెందాలంటే విశాలమైన రహదారులు, కాలువలు, విద్యుత్తు దీపాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి. కానీ ఆమదాలవలస మున్సిపాలిటీలో అటువంటివి ఎక్కడా కనిపించవు. ఇల్లు నిర్మించాలంటే నిబంధనల ప్రకారం 20 నుంచి 40 అడుగుల వెడల్పు రహదారి ఉండాలి. కానీ ఇష్టానుసార నిర్మాణాలు చేపడుతున్నారు. కనీస ప్రమాణాలు పాటించడం లేదు. క్షేత్రస్థాయిలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పరిశీలించి అన్నీ సరిపోయాయంటే అనుమతులివ్వాలి. ఇందుకు విరుద్ధంగా చేతులు తడిపితే అనుమతులిచ్చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొత్తకోటవారివీధిలో రహదారిపై వాహనాల పార్కింగ్



సమస్య ఉన్న ప్రాంతాలు..

కొత్తకోట, డాబాలవారివీధి, మోనింగివారి వీధి, గణేష్‌నగర్, నాయుడు మాస్టర్ వీధి, సాయినగర్, ప్రశాంతినగర్, మెట్టక్కివలస, పుట్టవీధి, ప్రధాన రహదారి, కొత్తచంద్రపేట, వొబ్బిలిశెట్టివారివీధి, పార్వతీశంపేట, ఊసవానిపేట, గేదెలవానిపేట, కృష్ణాపురం, ఐజేనాయుడుకాలనీ, వెంగళరావుకాలనీ.

పర్యవేక్షణ ఎక్కడ..?

టౌన్‌ప్లానింగ్ విభాగంలో శాశ్వత ఉద్యోగులు లేకపోవడం, డిప్యుటేషన్‌పైనే కొందరు కాలం గడుపుతున్నారు. ఇద్దరు వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు, ప్రైవేటు వ్యక్తులు ఈ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విభాగం పర్యవేక్షణ కొరవడం నచ్చినట్లుగా నిర్మాణాలు సాగిపోతున్నాయి. 'వార్డు సచివాలయ ఉద్యోగులో కమిటీలు ఏర్పాటు చేస్తాం. వారి పరిధిలో ఉన్న వార్డుల్లో తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం' అని పురపాలక కమిషనరు **టి.రవి** పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: పట్టణ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చేపల మార్కెట్‌లో వ్యర్థాలు పక్కనే వేయడంతో దుర్వాసన వస్తోంది. – రవికిరణ్, స్థానికుడు.

సమాధానం: సకాలంలో వ్యర్థాలు తొలగించే ఏర్పాటు చేస్తాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

సమస్య: కృష్ణాపురం నుంచి గేటు ఇందిరాగాంధీ విగ్రహం వరకూ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమించడంతో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నాం. – జ్యోతి, స్థానికురాలు

సమాధానం: త్వరలోనే ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించే ఏర్పాట్లు చేస్తాం. – జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస ప్రధాన రహదారి, ప్రధాన కూడళ్లలో ప్రైవేటు బస్సులు నిలపడంతో పాటు బండ్లు, ద్విచక్ర వాహనాలు రహదారిపై పెట్టడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఈనెల ఒకటో తేదీన 'ఆమదాలవలసలో ప్రధాన అవస్థల రహదారి' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి సీఐ సత్యనారాయణ స్పందించి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకున్నారు.

స్పందనకు వందనం

గార ఎంపీడీవోగా శ్రీనివాసులు

గార, న్యూస్‌టుడే: గార మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని ఎచ్చెర్ల పీహెచ్‌సీ వైద్యులు జి.ప్రియదర్శిని, ఎం.ఉషశ్రీ అన్నారు. పీహెచ్‌సీలో సోమవారం హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఉచిత స్కానింగ్ పరీక్షలు చేశారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు: కూన

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధి పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఉద్యోగులు, గుత్తేదారులకు ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ హెచ్చరించారు. సోమవారం 17వ వార్డు సాయన్న క్వార్టర్స్‌లో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. పనుల పురోగతిని మున్సిపల్ ఏఈ జాన్సన్‌ను అడిగి తెలుసుకున్నారు.

కబడ్డీ క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులతో ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సిక్కోలు గెలవడం అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. తన కార్యాలయంలో సోమవారం కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. కడప జిల్లా పులివెందులలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి సబ్‌జూనియర్ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు.

కోనేరు నిండా వ్యర్థాలు..

జేఆర్‌పురం కోనేరులో పూజా సామగ్రి వ్యర్థాలతో నిండిపోయింది. నీరంతా కలుషితమైంది. శివాలయం పక్కనే కోనేరు ఉండడంతో భక్తులు చెరువులో తెప్పలు వదలడం, ఇళ్లల్లో పూజలు చేసిన వ్యర్థాలు చెరువులో పడేస్తున్నారు. ప్లాస్టిక్ సంచులతో నిండిపోతుంది. భక్తులు వ్యర్థాల వేయొద్దని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా కార్తిక మాసానంతరం సిబ్బందితో శుభ్రం చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, రణస్థలం

కుక్కల స్వైరవిహారం..

జి.సిగడాం మండలం టంకాలదుగ్గివలస గ్రామంలో కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. గతంలో గ్రామంలో కుక్కలు కాటువేసిన ఘటనలు ఉన్నాయంటున్నారు. రహదారిపై వెళ్తున్న వాహనదారులు, పాదచారులపై దాడులు చేస్తున్నాయి. ఇళ్ల నుంచి బయటకు వృద్ధులు, చిన్నారులు రావాలంటే భయపడుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణతో ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

మురుగు వెళ్లే దారిలేదు..

పొందూరు మండలం బానాం పంచాయతీ పరిధిలోని తానేం గ్రామంలో మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోతుంది. కాలువలు లేకపోవడంతో ఈ సమస్య నెలకొందని గ్రామస్థులు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

దుర్వాసన.. దోమల బెడద

పొందూరు మండలం పెనుబర్తి గ్రామంలో ప్రధాన కాలువలో పనికిరాని మొక్కలు పెరిగి దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని గ్రామస్థులు వాపోయారు. అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వివరణ కోరగా పనులు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

సీపీ బ్రౌన్ జయంతి

బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉప కులపతి రజని, ఇతర అధికారులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిఘంటువు, వ్యాకరణ కర్తగా, తెలుగు భాషా అభ్యున్నతికి కృషిచేసిన సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.ఆర్.రజని, అధికారులు బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య, అకాడమిక్ అఫైర్స్ డీన్ కె.స్వప్నవాహిని, ప్రధానాచార్యులు అనురాధ, సీహెచ్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

★ విద్యా, పరిశోధన రంగానికి నాలుగు దశాబ్దాలుగా చేసిన సేవలను గుర్తిస్తూ వీసీ ఆచార్య కె.ఆర్.రజనికి ఐ.ఈ.ఎఫ్. జీవితకాల సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా వర్సిటీలో ఫోరం ప్రతినిధులు అవార్డును వీసీకి ప్రదానం చేశారు.

సైన్స్ కళాశాల ప్రధానాచార్యులుగా స్వప్నవాహిని

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రధానాచార్యులుగా బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.స్వప్నవాహిని నియమితులయ్యారు. ఈమె బయోటెక్నాలజీ విభాగాధిపతిగా, కాన్ఫిడెన్షియల్ డీన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తించగా ప్రస్తుతం వర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్‌గా వ్యవహరిస్తున్నారు.

పేద విద్యార్థులకు అన్యాయం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: చంద్రబాబు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ దుంపల లక్ష్మణరావు ఆరోపించారు. సోమవారం నగరంలోని ప్రైవేటు హోటల్‌లో మాట్లాడారు. పీపీపీ విధానం పేరిట వైద్య విద్యను పేద విద్యార్థులకు అందకుండా చేస్తున్నారన్నారు.

రెజ్లింగ్‌లో ఓవీపేట విద్యార్థిని సత్తా

బూర్జ, న్యూస్‌టుడే: ఓవీపేట ఉన్నత పాఠశాల్లో ఏడో తరగతికి చెందిన గిరడ మాధురి ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో మూడో స్థానంలో నిలిచి కాంస్యం పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని డి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించారు.

వైద్యాన్ని ప్రైవేటుపరం చేస్తే ఊరుకోం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వైద్యాన్ని ప్రైవేటుపరం చేస్తే ఊరుకునేది లేదని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. సోమవారం మెట్టక్కివలసలో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి మాట్లాడారు. వైకాపా ప్రజలకు అండగా నిలిచి ఉద్యమాలు చేస్తుందన్నారు.

రాజ్య పరిరక్షణే తక్షణ కర్తవ్యం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్య పరిరక్షణే తక్షణ కర్తవ్యమని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాంబాబు అన్నారు. సోమవారం ఆమదాలవలస మండలం బెలమాం గ్రామంలో కులనిర్మూలన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 16న శ్రీకాకుళం అంబేడ్కర్ మందిరం వద్ద జరగనున్న సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బయోగ్యాస్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం సంతవురిటి సమీపంలో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ యూనిట్ స్థలాన్ని సోమవారం ఆర్డీవో ప్రత్యూష పరిశీలించారు. అవసరమైన సౌకర్యాల గురించి మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. సుమారు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయనున్న యూనిట్‌పై మండల అధికారులకు పలు సూచనలు చేశారు.

హరహర మహాదేవ..

ఆమదాలవలస: గురుగుబిల్లి శివాలయంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు

కార్తికమాసం మూడో సోమవారం శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. దారులన్నీ ఆ శివయ్య వైపే సాగాయి.. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాల ముందు బారులుదీరారు. శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల పరిధిలోని శివాలయాలన్నీ రద్దీగా కనిపించాయి. ప్రత్యేక అభిషేకాలు, పూజలతో భక్తులు కొలిచారు. నదుల్లో కార్తిక దీపాలు విడిచిపెట్టారు. శ్రీకాకుళం ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

– న్యూస్‌టుడే, బృందం

శ్రీకాకుళం కొన్నావీధిలో భీమేశ్వరాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పూజలు

లావేరు : మురపాకలోని తిరువీధి..



రణస్థలం: కంబాలపేట ఎండల మల్లికార్జున స్వామికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఈశ్వరరావు పూజలు

ప్రథమ వర్ధంతి

ఆప్యాయతానురాగాలు పంచిన ఆదర్శమూర్తిగా, సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి కృషిచేసి అందరి మన్ననలు పొంది కుటుంబ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన మీరు మమ్మలను వీడి నేటికి ఒక వసంతం గడిచినప్పటికీ మీ అనురాగ స్మృతులు మా మనస్సులలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గట్టెం రాములు గారు
మాజీ సర్పంచ్, అరిణాం అక్కివలస
ఎచ్చెర్ల నియోజకవర్గ టి.డి.పి. సీనియర్ నాయకులు

భార్య: గట్టెం జయలక్ష్మి

కుమారులు - కోడలు - మనుమరాలు/మనుమడు
గట్టెం వెంకటసత్యశివరాం - హేమలత - షాలిని, హేమంత్
గట్టెం హరిబాబు -

కుమార్తెలు - అల్లుళ్లు - మనుమలు/మనుమరాలు
పోలం జ్యోతి - వెంకటరావు - శార్వాణి, విజయక్రిష్ణ
రొక్కం గుణాదేవి - శ్రీధర్ - జ్యోత్స్న, సిద్ధార్థ

అన్నయ్యలు - వదినలు
గట్టెం సత్యనారాయణ (లేట్) మాజీ సర్పంచ్ - రమణమ్మ
గట్టెం అప్పారావు - తవిటమ్మ

మరియు అక్కాచెల్లెళ్లు, మేనల్లుళ్లు, తోటి అల్లుళ్లు మరియు బంధుమిత్రులు

తృతీయ వర్ధంతి

మమ్మల్ని అనురాగ, ఆప్యాయతలతో అత్యంత క్రమ శిక్షణగా పెంచి అనునిత్యం కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన ఆదర్శ గృహిణిగా మీ మహోన్నత వ్యక్తిత్వం, మధుర జ్ఞాపకాలు అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ మరువలేనివి. నీవు మా నుండి దూరమై నేటికి 3 సం॥లు గడిచినను, మీ మధుర స్మృతులు మా మనస్సులలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ చెన్నమళ్ళ మహాలక్ష్మి
W/o. లేటు అప్పారావు
బలిజేపల్లి వారి వీధి, శ్రీకాకుళం

కుమారులు - కోడళ్లు
Ch. కోటేశ్వరరావు, MA.,MA.,CAIIB, PGDPM, MBA, Manager (Rtd) State Bank of India - కళ్యాణి
Ch. జగదీశ్వరరావు, B.Sc., B.L, CAIIB, MBA, Asst. General Manager (Rtd), UCO Bank - ఈశ్వరి
Ch. గోవిందరాజులు, APSRTC - కుసుమకుమారి
Ch. మధుసూదనరావు, Prop: Sri Sai Advertisement Agency, SKLM - వందన
Ch. శివప్రసాదరావు, Divisional Forest Office - ప్రమీల
Ch. హేమసుందరరావు, MBA, Chief Manager, Bank of Maharashtra - సుజాత

కుమార్తెలు - అల్లుళ్లు
బొంతుల పార్వతి - స్వర్గీయ విశ్వేశ్వరరావు
వైదా లక్ష్మీకుమారి - శ్రీనివాసరావు, Sub Registrar (Rtd), VSP

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు

Union Bank of India – 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అరసవల్లి రోడ్ జంక్షన్, కళింగరోడ్, శ్రీకాకుళం

UBI Branch Staff

ఖాతాదారులకు విశిష్టమైన సేవలందిస్తూ.. దశదిశలా విస్తరిస్తూ.. నేడు 107వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న శుభవేళ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎం.భాస్కరరావు గారికి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు.

Raja Jewellers – స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ దగ్గర, జి.టి.రోడ్, శ్రీకాకుళం, సెల్: 8143677916

Union Bank of India – 107వ వ్యవస్థాపక దినోత్సవం శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / అరసవల్లి రోడ్ జంక్షన్, కళింగ రోడ్, శ్రీకాకుళం

శ్రీ ముద్దాడ భాస్కరరావు గారు, బ్రాంచ్ మేనేజర్, UBI, శ్రీకాకుళం

ఖాతాదారులకు విశిష్టమైన సేవలందిస్తూ... దశదిశలా విస్తరిస్తూ... నేడు 107వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు జరుపుకొంటున్న శుభసందర్భంగా శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్ శ్రీ ముద్దాడ భాస్కరరావు గారికి మరియు సిబ్బందికి మా హార్దిక శుభాకాంక్షలు

పి.చక్రపాణి – ఓం శివశక్తి ఎంటర్‌ప్రైజెస్, పాలకొండ రోడ్డు, శ్రీకాకుళం
చైతన్య మెడికల్స్ – కస్పావీధి, శ్రీకాకుళం
ఎం.కేశవరావు – శివజ్యోతి ట్రేడర్స్, మార్కెట్, శ్రీకాకుళం

Union Bank of India – 107వ వ్యవస్థాపక దినోత్సవం శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / అరసవల్లి రోడ్ జంక్షన్, కళింగ రోడ్, శ్రీకాకుళం

శ్రీ ముద్దాడ భాస్కరరావు గారు, బ్రాంచ్ మేనేజర్, UBI, శ్రీకాకుళం

ఖాతాదారులకు విశిష్టమైన సేవలందిస్తూ... దశదిశలా విస్తరిస్తూ... నేడు 107వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు జరుపుకొంటున్న శుభసందర్భంగా శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్ శ్రీ ముద్దాడ భాస్కరరావు గారికి మరియు సిబ్బందికి మా హార్దిక శుభాకాంక్షలు

గాయత్రి ఇంజినీరింగ్ కార్పొరేషన్ – జాతీయ మహిళా షాపింగ్ కాంప్లెక్స్, G.T. రోడ్, శ్రీకాకుళం
శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ – పట్నపగలు కామరాజు & సన్స్, చిన్నబరాటం వీధి, శ్రీకాకుళం
శ్రీవెంకటదుర్గ ఏజెన్సీస్ – అక్షయ ట్రేడర్, మార్కెట్ రోడ్, శ్రీకాకుళం

వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పొందూరు
శ్రీహంస అప్పలనాయుడు కాంప్లెక్స్, పాతబస్టాండ్, పొందూరు

శ్రీ CH. ప్రసాదరావు గారు, బ్రాంచ్ మేనేజర్, SBI, పొందూరు

ఖాతాదారులకు, వ్యాపారస్తులకు, రైతు సోదరులకు విశిష్ట సేవలందిస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీ CH. ప్రసాదరావు గారికి మరియు సిబ్బందికి మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు

జామి వెంకటరమణ (JVR) – ప్రొ॥ JVR గ్రూప్స్, పొందూరు
SHRI RAAJYALAKSHMI POWER INFRA PVT.LTD – Ponduru (Village & MDL), Srikakulam (Dist.), N.Vishwanath Rao, Managing Director
రత్నం మెడికల్ & జనరల్ స్టోర్స్ – మార్కెట్, పొందూరు
SRI SRINIVASA FUELS-Indian Oil – రైల్వే స్టేషన్ రోడ్, రాపాక జం॥, పొందూరు, ప్రొ॥ వండాన నాగేశ్వరరావు
శ్రీ వెంకట పాపినాయుడు ఫిల్లింగ్ స్టేషన్ (Bharat Petrol Bunk) – చిలకపాలెం - రాజాం రోడ్, రాపాక జం॥, పొందూరు, సెల్: 9908743207
సింహాద్రి ఇండేన్ గ్యాస్ – ఎరుకులపేట, పొందూరు
శ్రీ సాయి గణేష్ పైప్ ఇండస్ట్రీస్, S.S. స్టార్ పైప్స్ – రాపాక జం॥, పొందూరు, ప్రొ॥ బస్వా శ్యాంసుందరరావు (శ్యామ్)
శ్రీ రంగమాంబ స్టోర్స్ – పాతబస్టాండ్ దరి, పొందూరు, ప్రొ॥ చందనాల పార్వతీశం
శ్రీ లక్ష్మీగణపతి ట్రేడర్స్ – పాతబస్టాండ్ రోడ్ దగ్గర, యర్రావారి మిల్లు, పొందూరు, ప్రొ॥ యర్రా కిషోర్‌కుమార్
సిస్టం జూనియర్, డిగ్రీ, పారామెడికల్ సైన్సెస్ కాలేజెస్, పొందూరు – కరస్పాండెంట్: మొదలవలస మోహనరావు

(c) eenadu

నేడు చిత్తూరులో 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

చిత్తూరు నగరం: కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్ర వచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదో మార్గమని భక్తుల విశ్వాసం. జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆతిథ్యంలో జరుగనుంది.

వేద పఠనం: వెంకట రాకేశ శర్మ, సుబ్బారావు

వైదిక నిర్వహణ: బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్‌శర్మ బృందం

ప్రవచనకర్త: శ్రీ ఉప్పల దడియం భరత్ శర్మ

అష్టోత్తరం: వినాయక అష్టోత్తరం

ప్రారంభ సమయం: మంగళవారం సాయంత్రం 5గంటలకు

వేదిక: పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణం, చిత్తూరు

ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం 6-8

ఈ కార్యక్రమంలో మహిళలకు మాత్రమే దీపారాధన అవకాశం ఉంది. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

హై అలర్ట్

దిల్లీ పేలుడు నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక నిఘా, బందోబస్తు, భద్రత ఏర్పాటు చేశారు. భక్తుల రక్షణే ధ్యేయంగా ప్రత్యేక కమాండో పార్టీలను ఏర్పాటు చేసినట్లు సీవీఎస్‌వో మురళీకృష్ణ తెలిపారు. శ్రీవారి సన్నిధితోపాటు తిరుపతి, జిల్లాలోని ఇతర ఆలయాలు, ప్రయాణ ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

తవ్వకాలు ఈ వంతున.. నిలిచేనా వంతెన

నాయుడుపేట పట్టణం : స్వర్ణముఖిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. అన్నమేడు వద్ద వంతెన పక్కనే ప్రమాదకరంగా గోతులు తీస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. రెండునెలలుగా యంత్రాలతో ఎడాపెడా తవ్వడంతో నది ఎడారిని తలపిస్తోంది. వంతెన భద్రతకు ప్రమాదం పొంచి ఉంది.

- నాయుడుపేట నుంచి తూర్పుకనుపూరు వరకు సాగరమాల పనుల్లో భాగంగా రూ.936 కోట్లతో 32 కి.మీ. ఆరువరుసల రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ పనులకు మట్టి, ఇసుకను నది నుంచే తరలిస్తున్నారు.
- నదిలో తవ్వకాలు అడ్డుకుంటామని తహసీల్దారు రాజేంద్ర తెలిపారు.

కృష్ణా.. తరువాత మనోళ్లే

- చరవాణుల మ్యాపింగ్ తప్పుల్లో రెండోస్థానం
- కార్యదర్శుల నిర్వాకం

సత్యవేడు మండలం మల్లవారిపాలెం ఈస్ట్ గ్రామ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్నుకు సంబంధించి 287 ఆస్తులకుగాను 273 వాటికి ఒకే చరవాణి నమోదు చేశారు. అలాగే 287 ఆస్తులకుగాను 242 ఆస్తులకు ఒకే ఆధార్ నమోదు చేయడంతో కార్యదర్శి పి.హరీష్‌పై వేటువేశారు.

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల ఆస్తులతో కొందరు పంచాయతీ కార్యదర్శులు చెలగాటమాడుతున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఒకరి ఆస్తులకు మరొకరి ఫోన్ నంబర్లు జోడించారు. తప్పుల శాతంలో కృష్ణా (67.18%) జిల్లా మొదటి స్థానంలో ఉండగా 2.32 లక్షలకు (64.68%) పైగా ఆస్తులకు తప్పుడు చరవాణి నంబర్లు మ్యాపింగ్ చేసి జిల్లాలోని కార్యదర్శులు రాష్ట్రస్థాయిలో రెండోస్థానంలో నిలిచారు. యజమానితో మాట్లాడి ఫోన్ నంబరు, ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉండగా వారు ఇష్టం వచ్చినట్లు మ్యాపింగ్ చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

వివరాలిలా..

జిల్లాలోని పంచాయతీలు : 774

గుర్తించిన ఆస్తులు: 3.59 లక్షలు

చరవాణి తప్పులు: 2.32 లక్షలు

వారం గడువు

తప్పుల దిద్దుబాటుకు పంచాయత్‌రాజ్ కమిషనర్ వారం గడువు ఇచ్చారు. ఈలోపు సరిదిద్దకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యదర్శులు తప్పుడు నంబర్లు నమోదు చేసిన విషయం వాస్తవమేనని, బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టి తప్పులు సరిచేస్తున్నట్లు డీపీవో సుశీలాదేవి తెలిపారు.

వడివడిగా.. పారిశ్రామిక ప్రగతి

- నేడు ఐదు ఎంఎస్‌ఎంఈ పార్కులకు భూమిపూజ
- ఆరు నుంచి ఎనిమిది నెలల్లో మౌలిక సదుపాయాల కల్పన

కుప్పం మండలం పలార్లపల్లిలో పారిశ్రామిక పార్కుకు కేటాయించిన స్థలం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మెగా, భారీ పరిశ్రమలతో పాటు ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు లభించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లపైనా అంతే దృష్టి సారించింది. ఇందుకోసం ప్రత్యేకంగా పార్కులు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో భూమి కేటాయించగా పనులు జరుగుతున్నాయి. రెండో విడతలో సూళ్లూరుపేట, గూడూరు, పుంగనూరు, చిత్తూరు, నగరి నియోజకవర్గాల్లోని ఎంఎస్‌ఎంఈలకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా భూమిపూజ చేయనున్నారు.

పెళ్లకూరు మండలం శిరసనంబేడులో

- సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలం శిరసనంబేడులో భూములు గుర్తించారు.
- సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరులో స్థలవివాదం నెలకొంది. దాంతో నేడు అక్కడ కార్యక్రమం ఉండకపోవచ్చు.
- గూడూరు మండలం కొమ్మనెట్టూరులోనూ ఇదే పరిస్థితి.
- తదుపరి దశలో చంద్రగిరి, వెంకటగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కులు స్థాపించనున్నారు. తిరుపతిలో సరిపడా భూమి లేనందున ఇక్కడ ఏర్పాటు చేయకపోవచ్చు.

అడ్డంకులు లేకపోలేదు..

తిరుపతి జిల్లాలో స్థల సేకరణ ప్రధాన సమస్యగా ఉంది. ప్రభుత్వ భూముల లభ్యత తక్కువగా ఉండటం, అసైన్డ్, పట్టా భూములున్న వ్యక్తులు జీవనోపాధి కోల్పోతున్నందున పరిహారం ఎక్కువ ఇవ్వాలని అడుగుతున్నారు. అయినా ఇక్కడి మూడు నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల స్థాపనకు అడుగులు పడ్డాయి.

చిత్తూరులో 68 ఎకరాల్లో

- చిత్తూరు జిల్లాలో పలమనేరులోనే ఇప్పటివరకు పార్కు ఉంది.
- చిత్తూరు మండలం 5.వెంకటాపురంలో 68 ఎకరాల్లో స్థాపించనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలో అతిపెద్ద పార్కు కానుంది.
- పుంగనూరులో వైకాపా హయాంలో భూములు కేటాయించినా పనులు జరగడం లేదు. పుంగనూరు మండలం చదళ్లలో 21.80 ఎకరాల్లో మౌలిక వసతులు కల్పించనున్నారు.
- టెక్స్‌టైల్ పరిశ్రమలు అధికంగా ఉన్న నగరి నియోజకవర్గం మాంగాడులో 20 ఎకరాలు గుర్తించారు. పనులు పూర్తయి కార్యకలాపాలు మొదలైతే నగరిలో నెలకొన్న జల కాలుష్యానికి కొంతవరకైనా అడ్డుకట్ట పడుతుంది.
- సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మరో పార్కు నిర్మాణానికి ఆమోదం లభించింది. కుప్పం మండలం పలార్లపల్లిలో భూమి కేటాయించారు.

మౌలిక వసతులకు నిధులు

కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం పొగురుపల్లెలో 38.57 ఎకరాల్లోని పార్కులో చకచకా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పలమనేరు, శ్రీకాళహస్తిలో సరిపడా భూమి లేనందున ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ సముదాయాలు (ఎఫ్‌ఎఫ్‌సీ) నిర్మిస్తున్నారు. రెండుచోట్ల రూ.33 కోట్ల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, నీరు, విద్యుత్తు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్‌ఎఫ్‌సీలలో అసెంబ్లింగ్, సర్వీసింగ్ వంటి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

- గంగాధర నెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో తదుపరి దశలో స్థలాలు గుర్తించనున్నారు.

'డయల్ యువర్ సీఎండీ'కి 76 సమస్యలు

అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 76 సమస్యలు వచ్చాయి. డిస్కం పరిధిలోని జిల్లాల నుంచి వినియోగదారులు సీఎండీ శివశంకర్ లోతేటికి ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లాల ప్రత్యేక అధికారులను సీఎండీ ఆదేశించారు. సంస్థ డైరెక్టర్లు ఆయూబ్ ఖాన్, గురవయ్య, రామ్మోహన్‌రావు, సీజీఎంలు రమణాదేవి, ఆదిశేషయ్య, సురేంద్రనాయుడు, మురళీకుమార్, జీఎంలు పాల్గొన్నారు.

శెభాష్.. సిరి

- డ్యాష్ బోర్డు, గేర్‌బాక్స్, టైర్ స్టెప్నీలో గంజాయి
- 31 కిలోల సరకును గుర్తించిన పోలీసు జాగిలం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డ్యాష్‌బోర్డు.. గేర్‌బాక్స్.. వెనుక టైర్ స్టెప్నీలో గంజాయి దాచి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సినీఫక్కీలో అక్రమంగా తరలుతున్న గంజాయి గుట్టును పోలీసు జాగిలం 'సిరి' బయట పెట్టిందని సోమవారం డీపీవోలో జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల నిరంతర నిఘాలో భాగంగా జాతీయ రహదారిలో పనపాకం సమీపంలోని తువ్వ చేనుపల్లి గ్రామం వద్ద చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, చంద్రగిరి సీఐ సురేష్‌కుమార్, పాకాల సీఐ సుదర్శన్ పర్యవేక్షణలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో తమిళనాడు రాష్ట్రం శివగంగై జిల్లా కలనివాసల్ గ్రామానికి చెందిన పొన్నుస్వామి సెల్వరాజ్ ఒంటరిగా కారులో వచ్చాడు. అందులో ఎలాంటి నిషేధిత పదార్థాలు కనిపించలేదు. అయినా ఉత్తరాంధ్ర సరిహద్దు నుంచి వస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అనుమానించారు. కారు దిగువ భాగంలో పరిశీలించే పరిస్థితి లేనందున గంజాయిని పసిగట్టే 'సిరి' శునకాన్ని పిలిపించారు. దాని సాయంతో కారులోని మూడు ప్రదేశాల్లో 27 ప్యాకెట్లలో ఉన్న 32 కిలోల గంజాయిని గుర్తించారు.

గంజాయి ప్యాకెట్లు పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

రెండు చరవాణులు, కారు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు ఒడిశాలో విద్య అభ్యసించే సమయంలో ఏర్పడ్డ పరిచయాలతో అక్కడ గంజాయి కొనుగోలు చేసి తమిళనాడులోని శివకాశీ పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అతనితోపాటు అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై పీడీ యాక్టు కేసు పెడతామని ఎస్పీ తెలిపారు. డీఎస్పీ, సీఐలతోపాటు ఎస్‌ఐలు భక్తవత్సలం, అనిత, తరుణ్, మంజులకు రివార్డు ప్రకటించారు.

కట్టు దాటితే కటకటాలే

- సామాజిక మాధ్యమాల్లో తరచూ అసత్య ప్రచారం
- ఎక్కడి నుంచైనా ఎవరైనా ఫిర్యాదు చేసే అవకాశం



తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: భావప్రకటన స్వేచ్ఛ సామాజిక మాధ్యమాల్లో శ్రుతి మించుతోంది. ప్రభుత్వ పనితీరును.. రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని దురుద్దేశంతో పెట్టే అసభ్యకర సందేశాలను నిలువరించేందుకు పోలీసుశాఖ గట్టి చర్యలు చేపడుతోంది.

- కదిరికి చెందిన అంజాద్‌ఖాన్ తప్పుడు పేర్లతో రెండు 'ఎక్స్' ఖాతాలు సృష్టించి ప్రభుత్వ పనితీరు, ప్రముఖ నాయకులపై అసత్య సమాచారాన్ని పోస్టు చేశారు. తిరుపతికి చెందిన ఇద్దరి ఫిర్యాదుతో ఈ నెల 9న అరెస్టు చేశారు.
- తాజాగా వైకాపా ఎమ్మెల్సీ వీపీ చంద్రశేఖర్ వెంకటేశ్ తాగి పడిపోయిన ఓ వ్యక్తి ఫొటోతీసి వైకాపా నగర నాయకుడు నవీన్‌కు పంపగా 'తిరుపతిలో కల్తీ మద్యం కలకలం - ప్రజల భద్రత ఎక్కడ' అంటూ ఆ ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి వైరల్ చేశారు. ఎక్సైజ్ సీఐ రామచంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు.

ఇలా ఫిర్యాదు చేయాలి

సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ. https://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయవచ్చు.

ఇతరులకు పంపినా నిందితులే

స్వార్థ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేసేవారితో పాటు ఆ పోస్టులను ఇతరులకు పంపినా నిందితులవుతారు. - **సుబ్బరాయుడు, ఎస్పీ, తిరుపతి**

గమ్యం చేరేలా.. అవసరం తీరేలా

- దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు
- 25 వరకూ దరఖాస్తుల స్వీకరణ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకల్యాన్ని తలచుకుని కుమిలిపోవడం కంటే స్వతహాగా తమంతట తాము బతికేందుకు ఇష్టపడుతున్నారు దివ్యాంగులు.. పలువురు విద్యావంతులుగా, కొందరు ప్రైవేటు ఉద్యోగులుగా రాణిస్తున్నారు. ఈ క్రమంలో ఒక చోటు నుంచి మరోచోటకు వెళ్లాలంటే వారు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి విభిన్న ప్రతిభావంతులకు చేదోడుగా వారు గమ్యం చేరే వీలుగా త్రిచక్ర వాహనాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

అర్హులు వీరే... రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై కోర్సులు చదువుతున్న విద్యార్థులు, స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలు లేదా పదో తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులకు వంద శాతం రాయితీతో అందించనున్నారు. 70 శాతం ఆపై వైకల్యం ఉన్నవారికి ఈ వాహనాలు ఎంతో ఉపయుక్తం కానున్నాయి.

- ఈ నెల 25వ తేదీ లోగా https://apdascas.ap.gov.in లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలి.
- 18-45 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 70 శాతం పైగా వైకల్యంతో, కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షల లోపు ఉండాలి.
- ఎంపిక చేసిన తేదీ నుంచి వాహనం నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

అర్హత పత్రాలు.. దివ్యాంగుల ధ్రువపత్రం, ఆధార్, పదో తరగతి, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో, గతంలో ప్రభుత్వం నుంచి వాహనం పొందలేదని స్వీయ ధ్రువీకరణ జత చేయాలి.

సద్వినియోగం చేసుకోవాలి

త్రిచక్ర వాహనాలు కావాలనుకునే దివ్యాంగులు ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాల వారీగా ఎన్ని వాహనాలు మంజూరు చేస్తారనేది దరఖాస్తుల స్వీకరణ అనంతరం స్పష్టత వస్తుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అర్హులైన వారు గడువులోగా నమోదు చేసుకోవాలి. **-విక్రమ్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఏడీ, దివ్యాంగుల సంక్షేమశాఖ**

కాళ్లు లేవు కనికరించరూ!

ఈనాడు, తిరుపతి: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తరలివచ్చారు. తమ సమస్యలు విన్నవించి పరిష్కరించాలని అధికారులను వేడుకున్నారు. భూ సమస్యల పరిష్కారంతో పాటు తమకు పింఛన్లు ఇప్పించాలని ఎక్కువమంది అర్జీలిచ్చారు.

రైతేరాజు 6లో

ప్రచార రథం (VAN) అమ్మకం

శ్రీ శుకబ్రహ్మాశ్రమ ప్రచార రథం AP16G9118, 1994 మోడల్, TATA 609/38, OWN, డీజల్ వ్యాను అమ్మబడును. కొనదలిచినవారు నేరుగా పరిశీలించి ఆశ్రమ కార్యదర్శిని సంప్రదించగలరు.

ఇట్లు
శ్రీ శుకబ్రహ్మాశ్రమము కమిటీ
ఫోన్: 95057 18452

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. ఆదివారం శ్రీవారిని 78,217 భక్తులు దర్శించుకున్నారు.

17,500 టోకెన్ల జారీ.. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద ఆదివారం 17,500 టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువ జాము నుంచి దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట

ముఖాముఖి

- ఖనిజాల వెలికితీతతో నెలకు రూ.7 కోట్ల రాబడి
- 'న్యూస్‌టుడే'తో భూగర్భ గనులశాఖ గూడూరు ఏడీ

చిల్లకూరు, న్యూస్‌టుడే: 'కూటమి ప్రభుత్వం కొలువుదీరాక అక్రమ మైనింగ్‌కు దాదాపుగా అడ్డుకట్ట పడింది. గూడూరు భూగర్భ గనులశాఖ పరిధిలోని చిల్లకూరు, కోట మండలాల్లో సిలికా గనులు విస్తరించి ఉన్నాయి. గూడూరు మండలంలో కొన్ని ప్రాంతాల్లో రోడ్డు మెటల్ దొరుకుతుంది. సాగరమాల, ఇతర రహదారి పనుల నిర్మాణం కోసం స్థానికంగా లభించే గులకను వినియోగిస్తున్నారు. వీటి ద్వారా నెలకు రూ.7 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది' అని భూగర్భ గనులశాఖ గూడూరు ఏడీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆ శాఖ పరిధిలోని కార్యకలాపాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన వివరించారు.

తగ్గిన సిలికా అక్రమ రవాణా

చిల్లకూరు, కోట మండలాల్లో 6 వేల హెక్టార్ల ప్రభుత్వ భూముల్లో ఖనిజం నిక్షిప్తమై ఉంది. లీజులు పొందిన సిలికా గనులు 84 వరకు ఉన్నాయి. గత వైకాపా హయాంలో ఎడాపెడా తవ్వకాలు జరిపి తరలించేవారు. అప్పట్లో నెలకు 3 లక్షల టన్నుల ఖనిజం ఇతర రాష్ట్రాలకు రవాణా అయ్యేది. ప్రస్తుతం తవ్వకాల బాధ్యతను సర్కారు ఓ సంస్థకు అప్పజెప్పింది. ఈ క్రమంలో నెలకు రూ.లక్ష టన్నులు మాత్రమే ఎగుమతి అవుతోంది. తద్వారా రూ.3.50 కోట్ల రాయల్టీ రూపేణా ఆదాయం సమకూరుతుంది.

రోడ్డు మెటల్‌కు గిరాకీ

గూడూరు మండల పరిధిలో లభించే రోడ్డు మెటల్‌కు గిరాకీ ఉంది. ప్రభుత్వం అభివృద్ధి పనులపై దృష్టి సారించడంతో మెటల్ వినియోగం ఎక్కువైంది. దీని ద్వారా నెలకు రూ.3.50 కోట్ల రాబడి వస్తుంది. గులక వినియోగంపై జాతీయ రహదారుల అధీకృత సంస్థ అధికారులు లెక్కకట్టి సంబంధిత గుత్తేదారుల వద్ద నుంచి సీనరేజ్ రూపేణా ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారు.

సీనరేజ్ లేకుండా ఇసుక

నాయుడుపేట, కోట, వాకాడు మండలాల పరిధిలో లభించే ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. దీనికి సీనరేజ్ లేదు. లోడింగ్, ఇతర ఖర్చుల రూపేణా టన్నుకి కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు.

టిడ్కో ఇళ్లకు 32.21 ఎకరాల కేటాయింపు

ఈనాడు- తిరుపతి: పట్టణాల్లోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమైంది. కేవీబీపురం మండలం కోవనూరులో 32.21 ఎకరాలను టిడ్కోకు కేటాయిస్తూ మంత్రివర్గం సోమవారం ఆమోదం చేసింది. అవిలాలలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తెదేపా కార్యాలయానికి లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు.

దొంగను ఎదిరించి.. ప్రాణం విడిచి

- బంగారు నగల కోసం పట్టపగలే చొరబాటు
- పెనుగులాటలో మహిళ మృతి

టి.విమల (పాతచిత్రం)

గాయపడిన కళావతి

కల్లూరు, తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బంగారు నగల కోసం మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లె బీసీకాలనీలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానిక బీసీకాలనీలో అరుణాచలం అనే వ్యక్తి నివసిస్తున్నారు. ఈయన మరదలైన కళావతి (70) నగలు ధరించి ఉండటాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడ్డాడు. కళావతి మెడలో ఉన్న గొలుసును లాక్కునేందుకు యత్నించాడు. పైన అద్దెకు ఉంటున్న టి.విమల (59) కిందికి వచ్చి.. దుండగుడితో చాలాసేపు పోరాడింది. ఈ తోపులాటలో గొలుసు తెగిపోయింది. కళావతమ్మ చెవి కమ్మలు లాక్కున్నేందుకు దుండగుడు యత్నించడంతో విమల అడ్డుకుంది. దీంతో దుండగుడు వెంట తెచ్చుకున్న ఆయుధంతో విమల తలపై మోదడంతో ఆమెకు రక్తస్రావమై మృతిచెందారు. అంతటితో ఆగని దుండగుడు కత్తితో కళావతి మెడ కింద పొడిచి పరారయ్యాడు. కాసేపటికి మృతురాలి కుమార్తె కోమల మిద్దె పైనుంచి వచ్చిచూడగా ఘటన వెలుగుచూసింది. చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, సీఐ జయరామయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కళావతిని 108లో పీలేరు ఆసుపత్రికి తరలించారు.

- తుమ్మలగుంట పంచాయతీ నలందనగర్‌కు చెందిన దుద్దుకూరు అనసూయ(67) పక్కసందులో ఉన్న చిన్న కుమారుడు ఇంటికి వెళ్లి వస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆరు సవర్ల బంగారు గొలుసు లాక్కుని మాయమయ్యారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు

ఈనాడు క్లాసిఫైడ్స్

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

పదవీ విరమణ శుభాకాంక్షలు

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

లేఖ రాయండి.. పతకం గెలవండి

తపాలా శాఖ ఆధ్వర్యంలో పోటీలు

విద్యార్థులు, పౌరుల్లో దాగున్న లేఖా రచన నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తపాలా శాఖ కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఫిలాటెలీ(తపాలా బిళ్లల సేకరణ) ప్రమోషన్‌లో భాగంగా ఈ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లు పైబడిన విభాగాల్లో లేఖ రచన పోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు బహుమతులు అందించనున్నట్లు తపాలా శాఖ పేర్కొంది.

- న్యూస్‌టుడే, చిత్తూరు (క్రీడలు)

అంశాలిలా..

■ ప్రచార కార్యకలాపాల్లో ఒకటిగా ధాయి అఖర్ లెటర్ రైటింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని తపాలా శాఖ ప్రతిపాదించింది. దీని కోసం “letter to my role model” అంశంపై ఆంగ్లం/హిందీ/తెలుగు భాషల్లో లేఖ రాయాలి.

■ ఇన్‌ల్యాండ్ లెటర్ కార్డ్ కేటగిరీ, ఎన్వలప్ కేటగిరీలో లేఖలు రాయొచ్చు. ఈ విభాగంగా రచన వెయ్యి పదాల కన్నా ఎక్కువ ఉండకూడదు. ఇన్‌ల్యాండ్ లెటర్ కార్డు (ఐఎల్‌సీ)లో 500 పదాల కన్నా ఎక్కువ ఉండరాదు. చేతితో రాసిన లేఖలు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ..

లేఖల్ని డిసెంబరు 8వ తేదీ లోగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, చిత్తూరు డివిజన్, చిత్తూరు-517001 చిరునామాకు పంపాలి. ఐఎల్‌సీ/ఎన్వలప్‌పై ‘ఎంట్రీ ఫర్ ధాయి అఖర్ 2025-26’ అని రాసి స్పీడ్ పోస్ట్‌లో పంపాలి.

బహుమతులిలా..

బహుమతి	సర్కిల్ స్థాయిలో	జాతీయ స్థాయిలో
ప్రథమ	రూ.25 వేలు	రూ.50 వేలు
ద్వితీయ	రూ.10 వేలు	రూ.25 వేలు
తృతీయ	రూ.5 వేలు	రూ.10 వేలు

పోటీల్ని సద్వినియోగం చేసుకోవాలి..

లేఖా రచన పోటీలను సద్వినియోగం చేసుకోవాలి. వివరాల కోసం సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించండి.

- లక్ష్మన్న, తపాలా సూపరింటెండెంట్, చిత్తూరు తపాలా డివిజన్

లక్ష దీప కాంతుల్లో భరద్వాజ తీర్థం

తీర్థం.. కార్తిక సోయగం

కార్తిక మాసం.. మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ముక్కంటి ఆలయం తరపున భరద్వాజతీర్థం వద్ద లక్ష దీపోత్సవం అద్భుతం వైభవంగా సాగింది. శివలింగాకృతిలో జ్యోతులు వెలిగించి జ్యోతిర్లింగార్చన చేపట్టారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

జ్యోతిర్లింగార్చనలో ఎమ్మెల్యే, ట్రస్టుబోర్డు సభ్యులు, అధికారులు

వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్ వద్ద తొట్టంబేడు మండలం శ్రీకృష్ణపురానికి చెందిన వృద్ధ దంపతులు సద్దికూటి వీరస్వామి, సతీమణి అమరావతి ఆత్మహత్యకు యత్నించేందుకు పెట్రోలు తీసుకుని రాగా పోలీసులు అడ్డుకున్నారు. తమ భూమి వివాదం పరిష్కరించాలని వీరు కొన్ని రోజులుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. అది కుటుంబ సభ్యుల మధ్య వివాదమని, అధికారులు పలు దఫాలు వీరస్వామికి తెలిపారు. తమకు అన్యాయం జరిగిందని దంపతులు కలెక్టరేట్ వద్దకు క్యాన్‌లో పెట్రోలు తెచ్చారు. ఎస్సై అరుణ సిబ్బందితో కలిసి పెట్రోలు స్వాధీనం చేసుకున్నారు. ఇలా బెదిరింపు ధోరణితో వ్యవహరించే వారిపై పోలీసు కేసు నమోదు చేస్తామని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పీజీఆర్‌ఎస్‌లో 14 సార్లకు పైగా ఫిర్యాదు చేశారని, భూమి డీకేటీ, కుటుంబ వివాదం కావడంతో అధికారులు జోక్యం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. వివాదస్పద భూమిలోకి ఇరువర్గాలు ప్రవేశించకుండా అధికారులు ఆంక్షలు విధించారన్నారు. ● కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 266 వినతులు వచ్చాయి.

నిరసన వ్యక్తం చేస్తున్న వీరస్వామి దంపతులు

రాష్ట్రపతి పర్యటనలో పొరబాట్లకు తావివ్వొద్దు

తిరుపతి (కలెక్టరేట్): తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి వస్తున్నారని, పర్యటనలో చిన్నపాటి పొరబాటుకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి పర్యటనపై సమీక్షించారు.

షెడ్యూల్ ఇలా.. 20న మ.3.25: రేణిగుంట విమానాశ్రయానికి రాక. ఆపై తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయానికి వస్తారు. సా.5.20: తిరుమలలోని శ్రీపద్మావతీ అతిథిగృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 21న ఉ.9.20: శ్రీవరాహస్వామి దర్శనం, 10.00: శ్రీవారి దర్శనం. 11.50: రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుగు ప్రయాణం.

‘మనోబంధు’ గోడప్రతుల ఆవిష్కరణ

కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు దగ్గుమాటి శ్రీహరిరావు, జిల్లా కార్యదర్శి ప్రధీత్, డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్‌తో కలిసి మనోబంధు కార్యక్రమ గోడపత్రులను కలెక్టర్ ఆవిష్కరించారు. నిమోనియా నివారణపై అవగాహన కార్యక్రమాలు, కుష్ఠు బాధితుల గుర్తింపు కార్యక్రమ గోడపత్రులను కూడా ఆవిష్కరించారు.

పీజీఆర్‌ఎస్ ఫిర్యాదులకు సత్వర న్యాయం

తిరుపతి (నేరవిభాగం): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులకు సత్వర న్యాయం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశించారు. సోమవారం డీపీవోలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌కు 70 ఫిర్యాదులు అందాయి.

అరుణ కస్టడీ పిటిషన్ నేటికి వాయిదా

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌ను మంగళవారానికి వాయిదా వేశారు. మరింత గడువు కావాలని డిఫెన్స్ న్యాయవాది కోరడంతో మంగళవారానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our *TIRUPATI* BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT D	40	50,000	20,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT VD	40	1,50,000	60,00,000

Please Contact Branch Manager **Mr. C.KESAVULU NAIDU,** for further details. **Mobile No's. 80080-01815, 91549-87874, Landline: 0877-2224700.**

మాగాణిలో యాజమాన్య పద్ధతులు



నాగార్జునసాగర్ ఏడీఏ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నారుమడుల్లో చెత్తా చెదారం చేరడం, మట్టి పేరుకోవడం, నీటిలో నానడం వంటి సమస్యల నుంచి బయట పడేందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలని నాయుడుపేట ఏడీఏ నాగార్జునసాగర్ కొన్ని సూచనలు చేశారు. నారుమడులు, నాట్ల సమయంలో తీసుకునే యాజమాన్య పద్ధతులతో పెట్టుబడి తగ్గి దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు.

■ నాణ్యమైన విత్తనం ఎంపిక చేసుకుని మడి కట్టి మొలక శాతం చూసుకుని నారుమడి తయారు చేసుకోవాలి. ■ విత్తనాలకు సంబంధించిన బిల్లులు తమ వద్ద రైతులు జాగ్రత్తగా ఉంచుకోవాలి. ■ విత్తన శుద్ధిలో భాగంగా కిలో విత్తనానికి గ్రాము కార్బెండిజమ్ మందును నీళ్లలో కలిపి నానబెట్టి మడి కట్టాలి. ■ చలికాలంలో గోరువెచ్చని నీరు పోయాలి. ■ నారుమడి వర్షాలకు తట్టుకుని ఏపుగా వచ్చేందుకు ఎక్జాకొనజోల్ లీటరు నీటికి 2ఎంఎల్, ట్రైసైక్లోజోల్ 0.6గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ■ నాట్లకు వారం రోజుల ముందు కార్బోఫిరాన్ గుళికలను వేయాలి. ■ నారుమడుల్లో ఊదర, గడ్డి జాతి కలుపు నివారణకు ఒక లీటరు నీటికి రెండు మిల్లీలీటర్లు క్లించర్ మందు పిచికారీ చేయాలి. 20 లీటర్లు నీటికి 20 మిల్లీలీటర్లు కలపాలి. ■ చదరపు మీటరుకు 44 కుదుళ్లు నాటాలి. ■ 40వ రోజు వరకూ ఆరుతడులుగా పెట్టాలి. నీరు ఇంకిపోయి నేలకనిపిస్తూ ఉండాలి. నీరు ఎక్కువగా పెట్టడంతో భూమిలోకి గాలి చొరబడక నాట్లు తొందరగా బతకవు. పిలకలు విస్తరించవు.

ప్రశ్న జవాబు

ప్రశ్న: వరిలో గడ్డి ఎక్కువగా వస్తోంది. తగ్గించుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి? **- రమేష్, రైతు, కరకంబాడి, రేణిగుంట మండలం**

జవాబు: వడ్లు కొన్న తరవాత నీటిలో నానబెట్టి, కర్రతో తిప్పి నీటిపై తేలిన తాలు గింజలు అన్నీ వేరు చేసుకోవాలి. నారు తొలగించేటప్పుడు గడ్డి మొక్కలను వేరు చేసుకోవాలి. ప్రధాన పొలంలో నాటిన తరువాత కలుపు మందు 15 రోజులలోపుగా పిచికారీ చేసుకోవాలి. ఈ చర్యలు పాటిస్తే గడ్డి తీవ్రత బాగా తగ్గించుకోవచ్చు.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట మండలం

ఆలోచన అదిరింది.. ఆదాయం పెరిగింది

రైతేరాజు

పుత్తూరు, న్యూస్‌టుడే: మామిడి పూత మొదలు కాయలు పక్వానికి వచ్చి కోత దశ వరకు రైతులకు కష్టాలే. ప్రకృతి అనుకూలించక పోవడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. గత 30 సంవత్సరాల క్రితం ఒక దఫా మామిడికి సస్యరక్షణ చర్యలు చేపడితే విపరీతమైన దిగుబడి వచ్చేది. ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు. రాను రాను మామిడి రైతులకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. తీరా బహిరంగ మార్కెట్‌లో మామిడి సీజన్‌లో వ్యాపారులు సిండికేట్ కారణంగా ఆశించిన ధరలు రావడంలేదు. కాయ రంగులేదని, కాయలపై మచ్చలున్నాయని, మరక అధికంగా ఉందని ధరలు తగ్గించేస్తున్నారు.

వినూత్న ప్రయత్నం

పుత్తూరు మండలం కేబీఆర్‌పురం గ్రామానికి చెందిన రైతు కేశవులు తనకున్న పొలంలో బేనీషా, తోతాపురి సాగు చేస్తున్నాడు. గతంలో యేటా సాధారణంలో మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టి మార్కెట్‌కు తరలించేవారు. దీంతో ఆశించిన ధరలు దక్కేదికాదు. గత రెండేళ్లు ఆ రైతు వినూత్నంగా ఆలోచించాడు. నాణ్యమైన పంటను మార్కెట్‌కు తరలిస్తే ఎందుకు ధర పలకదో చూద్దామని పంట సంరక్షణకు ఉపక్రమించాడు. గత రెండేళ్లుగా సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్నాడు. దీంతో నాణ్యమైన పంట దిగుబడులు వస్తున్నాయి. మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. ఖర్చులు పోను ఆదాయం బాగానే వస్తున్నట్లు ఆ రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే చాలా మంది మామిడి రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపుతున్నారు.

మంచి దిగుబడి

సేంద్రియ వ్యవసాయంతో మామిడి సాగు చేయడం వల్ల మంచి దిగుబడులు వస్తున్నాయి. రైతులందరూ సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి. తద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు. ప్రధానంగా మామిడిలో ఏటా పచ్చరొట్ట పంటను సాగు చేసి కలియదున్నడం ద్వారా రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు. సస్యరక్షణకు సైతం సేంద్రియ పద్ధతులు పాటిస్తే మేలు. తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.

- కేశవులు, మామిడి రైతు, కేబీఆర్‌పురం

శీతాకాలంలో పశుసంరక్షణ

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి: రానున్న మూడు నెలల్లో మంచు, చలిగాలులు ఎక్కువగా ఉండే అవకాశముంది. వర్షాలు పడటం, పచ్చగడ్డి పుష్కలంగా లభించడం, సకాలంలో ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరగడంవల్ల పాడి పశువులకు మంచి రోజులని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎన్.వి.శ్రీకాంత్‌బాబు తెలిపారు. ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

● పశువుల కొట్టం చుట్టూ తెరలు, గోనె పట్టలు, దుప్పట్లు కప్పి ఉంచాలి. అలాగని పూర్తిగా మూత వేయడంవల్ల అమ్మోనియా గాఢత పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశముంది.

● కొట్టంలో వరి గడ్డిని నేలపై పరుపులా వేయాలి. తడి లేకుండా జాగ్రత్త పడాలి.

● చెట్ల కింద పశువులను కట్టే పశుపోషకులు ఎండ తగిలేటట్లు కొమ్మలు కత్తిరించాలి.

● ఉదయం మంచు తగ్గిన తరువాతే మేతకు వదలాలి. ● రోజూ పెట్టే దాణా కంటే 20 శాతం ఎక్కువగా అందించాలి. రాత్రి వేళ పెట్టకూడదు.

● పచ్చిగడ్డి మాత్రమే కాకుండా ఎండుగడ్డిని అందించడం ద్వారా పశువులకు అవసరమైన పీచు పదార్థం అంది వాటి శరీర ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో ఉంటాయి.

● పాలల్లో వెన్న శాతం పెరుగుతుంది. ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వాలి.

● పశువులు తాగడానికి గోరువెచ్చని నీరు అందుబాటులో ఉంచాలి.

● పేడ పరీక్షలు చేయించడంతో పాటు నట్టల నివారణ మందులు వేయాలి.

● పాలుపితికే ముందు, తరవాత పొడివస్త్రం తప్పనిసరిగా తుడవాలి.

● దూడలను కాపాడుకోవాలంటే గోరువెచ్చని నీటితో స్నానం చేయించడం, వాటిపై గోనె పట్టలు కప్పి ఉంచాలి.

శాస్త్రలో రాష్ట్రస్థాయి హెచ్‌ఆర్ సమావేశం

చెన్నై (వడపళని), న్యూస్‌టుడే: తంజావూర్‌లోని ‘శాస్త్ర స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్’లోని ‘ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్’లో హెచ్‌ఆర్ 5.0 థీమ్‌తో రాష్ట్రస్థాయి హెచ్‌ఆర్ సమావేశం జరిగింది. హెచ్‌ఆర్ నిర్వహణలో అధునాతన సాంకేతికత, వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడంపై చర్చలు జరిగాయి. అహ్మదాబాద్ మురుగప్పా గ్రూప్ సీహెచ్‌ఆర్ఓ, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్(హెచ్‌ఆర్) జోసఫ్ ప్రేమ్‌రాజ్ సమావేశాన్ని ప్రారంభించారు. డిజిటల్ శూన్యాన్ని తగ్గించడంపై ఆయన మాట్లాడారు. ‘హ్యూమన్ సెంట్రిక్ వర్క్‌ఫోర్స్ ట్రాన్స్‌ఫార్మేషన్’పై సీఆర్‌ఈఏ, ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ తంజావూర్ విభాగ అధ్యక్షుడు డాక్టర్ వి.బద్రీనాథ్ ప్రసంగించారు.

ప్రసంగిస్తున్న వి.బద్రీనాథ్

14న తితిదే కార్తిక దీపోత్సవం

తిరుపతి(తితిదే): తితిదే ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన తిరుపతిలోని స్థానిక తితిదే పరిపాలనా భవనం మైదానంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

కుటుంబ సభ్యులతో జస్టిస్ రజని తదితరులు

శ్రీవారిని దర్శించుకున్న ఏపీ ఉప లోకాయుక్త

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఏపీ ఉప లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ పి.రజని సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తులను మోసగిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు

తిరుమల: శ్రీవారి దర్శనం పేరుతో భక్తులను మోసగించడంతోపాటు ఏఆర్ కానిస్టేబుల్ హోదాను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విజయ్ కుమార్, విజిలెన్స్ వింగ్ ఏవీఎస్‌వో నగేష్ తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి ఆర్మ్‌డ్ రిజర్వ్(ఏఆర్)లో కానిస్టేబుల్ ప్రసాద్ ఆదివారం కర్ణాటకకు చెందిన నలుగురు భక్తులకు శ్రీవారి బ్రేక్ దర్శనం చేయిస్తానని చెప్పి రూ.12 వేలు వసూలు చేశాడు. తిరుపతిలో ఎస్ఎస్‌డీ టోకెన్లు వేయించి వారిని తిరుమల తెచ్చాడు. నిబంధనలకు విరుద్ధంగా వీఐజీ జనరల్ బ్రేక్ దర్శనం అయిపోగానే వారిని క్యూలైన్‌లో ఆలయంలోకి తీసుకెళ్లాడు. అతనిపై నిఘా ఉంచిన తితిదే విజిలెన్స్ వింగ్ ఏవీఎస్‌వో నరేష్ బృందం అతడిని పట్టుకుంది. వన్‌టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఇలా ఎన్ని రోజులుగా చేస్తు న్నాడని విచారిస్తున్నట్లు సమాచారం.

EENADU Classifieds

TO LET

తుమ్మలగుంట - ఉప్పరపల్లి రోడ్ నందు 70x52=3640 sft, 37x46 = 1702 sft గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 90306 66269.

JOBS

శ్రీరామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 93904 14081

శారీస్ & ఫ్యాబ్రిక్స్ షాపుకు అనుభవజ్ఞులైన ఇద్దరు Salesman కావలెను. జీతం 15,000 to 24,000/-. శ్రీ వెంకటరమణ కట్‌పీసెస్ 8-3287, కొత్తవీధి, తిరుపతి ✆ 9440397253

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం అభివృద్ధికి చర్యలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అభివృద్ధికి పటిష్ఠ చర్యలు చేపట్టాలని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి సూచించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సమావేశమందిరంలో తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి అదనపు ఈవో సమీక్షించారు.

అలిపిరి మెట్ల మార్గంలో అపచారం

తిరుమల : అలిపిరి-తిరుమల మెట్ల మార్గంలో తితిదే ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు తితిదే నిబంధనలకు విరుద్ధంగా మాంసాహారం తింటూ అపచారానికి పాల్పడ్డారు. తిరుమల మార్గంలో మాంసాహారం తినడం తగదని భక్తులు వీరికి సూచించినా వినకపోవడంతో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. విచారణ చేపట్టిన తితిదే ఆరోగ్యశాఖ మాంసాహారం తింటున్న వారిని రామస్వామి, సరసమ్మగా గుర్తించారు. వారిపై తిరుమల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో తితిదే ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు.

నదీ తీరం.. ఆలయాల సమీరం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం తిమ్మాజీకండ్రిగ సమీపంలోని స్వర్ణముఖినది ఒడ్డున ఒకే చోట పలు దేవాలయాలు దర్శనమిస్తున్నాయి. స్థానికులు ఐకమత్యంతో ప్రసిద్ధి చెందిన ఆలయాలను నిర్మించారు. అభయానుగ్రహం వేంకటేశ్వరస్వామి ఆలయానికి తిరుమల తరహాలో మాడవీధులు, ఇతర వసతులు కల్పించారు. రహదారి పొడవునా ప్రజలను ఆశీర్వదిస్తున్నట్లుగా 50 అడుగుల ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం భక్తులను ఇట్టే కట్టిపడేస్తుంది. దుర్గామల్లేశ్వరస్వామి, దత్తాత్రేయ, త్యాగరాజస్వామి, బ్రహ్మంగారి ఆలయం, ఉమామహేశ్వరిస్వామి, పద్మావతి ఆలయాలను పూర్తి చేశారు. పూజల నిమిత్తం పుష్పవనాన్ని పెంచుతున్నారు.

కక్ష పెంచుకుని హత్య

కేసు ఛేదించిన పోలీసులు

రేణిగుంట, న్యూస్‌టుడే: కేవలం కక్షతో వ్యక్తిని హత్య చేసినట్లు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి తెలిపారు. సోమవారం గాజులమండ్యం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 6వ తేదీన స్థానిక లక్ష్మీనగర్‌లోని అసంపూర్తి అపార్ట్‌మెంట్ సంపులో మృతదేహాన్ని గుర్తించామని, వివరాలు ఆరాతీయగా మృతుడు మనోజ్(44)గా గుర్తించినట్లు తెలిపారు. రేణిగుంట సీబీఐడీ కాలనీకి చెందిన మనోజ్ పెయింటింగ్ పనులు చేస్తూ ఉప్పరపాలెం వద్ద నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మనోజ్‌కు, హరిప్రసాద్‌లు కలిసి పలు చోరీల్లో జైలుకు వెళ్లినట్లు తెలిపారు. మనోజ్ కొన్ని చోరీలు చేసి హరిప్రసాద్ పేరు చెప్పి ఇబ్బంది పెట్టేవాడని, దీంతోపాటు హరిప్రసాద్ నడవలేని స్థితికి రావడంతో మనోజ్ అతన్ని ఎగతాళి చేసేవాడన్నారు. హరిప్రసాద్ భార్య గురించి మృతుడు తప్పుడు వ్యాఖ్యలు చేయడంతో కక్ష పెంచుకున్న హరిప్రసాద్ తన సోదరుడు సుధాకర్, మరో వ్యక్తి శ్యామ్‌సన్‌తో కలిసి మనోజ్ హత్యకు ప్రణాళిక చేసినట్లు తెలిపారు. ఈనెల 2వ తేదీ హరిప్రసాద్, మనోజ్‌ను లక్ష్మీనగర్‌లోని తన ఇంటికి పిలిపించుకుని కాళ్లు, చేతులు కట్టి హత్యచేసి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి అసంపూర్తి భవనంలోని సంపులో పడేసినట్లు విచారణలో తేలిందన్నారు. సోమవారం హంతకులు ముగ్గురినీ రిమాండ్ తరలించినట్లు తెలిపారు. నాలుగు రోజుల్లో కేసును ఛేదించినందుకు పోలీసులను ఎస్పీ సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ మంజునాథ్, పట్టణ సీఐ జయచంద్ర, ఎస్సై సుధాకర్, పీఎస్ఐ ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, డీఎస్పీ శ్రీనివాసరావు, సిబ్బంది

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम / A Government of India Undertaking

అసెట్ రికవరీ బ్రాంచి- తిరుపతి (86730)
1వ అంతస్తు, ఎస్‌వి క్యాంపస్ శాఖ, ఎస్‌వి విశ్వవిద్యాలయ పాలనా భవనం వెనుక, ఎస్‌వి విశ్వవిద్యాలయం, ఆం.ప్ర - 517501.
ఇ-మెయిల్: arb.tirupathi@unionbankofindia.bank, ఫోన్: 9704207797.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద హామీగల స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జిచేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే భౌతిక/ సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన దిగువ తెలుపబడిన విధంగా బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన “ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే” స్థితిలో విక్రయించబడును. రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదలలు దిగువ తెలుపబడినవి:

ఇ వేలం తేది & సమయం: 28-11-2025 మ. 12.00 గం. నుండి సా. 5.00 గం. వరకు. (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

1) రుణగ్రహీతలు/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్లు: 1. శ్రీ యుగంధర్ సింగమ తండ్రి సింగము నారాయణ రెడ్డి, డి.నెం.13-1-220, పెద్దకాపు వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. 2. శ్రీ నిరంజన్ తడికల తండ్రి స్వర్గీయ మునిరత్నం రెడ్డి, డి.నెం.6-103, పిల్లపాలెం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా-517520.
హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీగల రుణం: 30-09-2025 నాటికి రూ.36,48,364.46/-తోపాటు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు.
విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ అసెట్స్ వివరం: తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి గ్రామ పరిధిలో నెం.29, 6వ వార్డు, ఇందిరానగర్ రెసిడెన్షియల్ ఏరియా, ప్లాట్ నెం.351లో డి.నెం.లు 1-6-636/సి మరియు డి.నెం.1-6-636/డి, టి.ఎస్ నెం.968/2బి, విస్తీర్ణం: 330 చ.అడుగులు లేదా 36.66 గజాలు (ఇంటి డి.నెం.1-6-636/సి), విస్తీర్ణం: 255.75 చ.అడుగులు లేదా 28.41చ. గజాలు (ఇంటి డి.నెం.1-6-636/డి) గల సింగం యుగంధర్‌కి చెందిన నివాస భూమి మరియు భవనం యావత్తు, సరిహద్దులు: తూర్పు: పి.సురేష్ కుమార్ ఇంటి డి.నెం.1-6-636/ఇ, పడమర: రోడ్, ఉత్తరం: లేన్, దక్షిణం: నూర్ బాషా ఇల్లు.
రిజర్వు ధర: రూ. 49,00,000/-, ఇఎండి: రూ. 4,90,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

3) రుణగ్రహీతలు/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటర్లు: 1. శ్రీ రాజేష్ రెడ్డిపల్లి తండ్రి కాటయ్య రెడ్డిపల్లి, ఓబులపల్లి గ్రామం మరియు పోస్ట్, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.
హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీగల రుణం: 30-09-2025 నాటికి రూ.38,93,243.00/-తోపాటు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు.
విక్రయించబడే హామీగల స్థిరాస్తుల వివరం: తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలం, ఎదులగుంట చిలుకవారి కండ్రిక గ్రామం, 4వ వార్డు సర్వే నెం.లు 32/2, 32/3, 32/4 Et 33/4, ప్లాట్ నెం. 35, 36, 37 (భాగం), 38, 39, 40, 41, 42 Et 43లో మయూరి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో 1303.33 చ.గజాల విస్తీర్ణంలో 32.58 చ.గజాల అవిభాజ్య వాటా భూమితోపాటు 1005 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియా, 2వ అంతస్తులో రాజేష్ రెడ్డిపల్లికి చెందిన నివాస ఫ్లాట్ నెం.204 యావత్తు, అపార్ట్‌మెంట్‌కి సరిహద్దులు: తూర్పు: 16 అడుగుల సెట్ బ్యాక్, పడమర: 10 అడుగుల సెట్ బ్యాక్ మరియు 30 అడుగుల లేఅవుట్ రోడ్, ఉత్తరం: 16 అడుగుల సెట్ బ్యాక్, దక్షిణం: 16 అడుగుల సెట్ బ్యాక్. ఫ్లాట్‌కి సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ.
రిజర్వు ధర: రూ. 22,10,000/- ఇఎండి: రూ. 2,21,000/- బిడ్ పెంపుదల సొమ్ము: రూ. 25,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెల్సిన ఏవేని ఎన్కంబ్రెన్సుల వివరాలు: లేవు/ తెలియదు.
కోర్టులు/ ట్రిబ్యునల్స్ వగైరాలలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెల్సిన, సదరు ఆస్తిమీద పెండింగ్‌లో ఉన్న ఏవేని స్టే, స్టేటస్‌కో/ లిటిగేషన్ వివరాలు.: లేవు.
ఇఎండి దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ముగింపులోపు. ఏదేని సాంకేతిక లోపాన్ని అధిగమించుటకు తగినంత ముందుగా ఆస్తి ఐడితో ఇఎండి సొమ్మును డిపాజిట్ మరియు లింక్/ మ్యాప్ చేయవలెను.

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు ఈ క్రింది సైట్లను చూడగలరు:
ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్/ వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పైనతెలిపిన తేదీన, సమయానికి నిర్వహించబడును. https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజిలో ఇవ్వబడిన బయర్ రిజిస్ట్రేషన్ లింక్) ద్వారా ఔత్సాహిక బిడ్డర్లు/ కొనుగోలుదార్లు తమ మొబైల్ నెంబరు మరియు చెల్లుబాటగు ఇమెయిల్‌ఐడిని ఉపయోగించడం ద్వారా రిజిస్టర్ కావల్సి ఉంటుంది. ఔత్సాహిక బిడ్డర్లు/ కొనుగోలుదార్లు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవల్సి ఉంటుంది. వెబ్‌సైట్ యొక్క హోమ్‌పేజిలో ఇవ్వబడిన బయర్ మ్యాన్యువల్‌చే ఔత్సాహిక బిడ్డర్లు /కొనుగోలుదార్లు మార్గదర్శనం చేయబడవచ్చును. ● సందేహనివృత్తి కొరకు సంప్రదించవల్సిన నెంబరు: 8291220220 మరియు ఇమెయిల్ ఐడి support.baanknet@psballiance.com. ● వేలం సంబంధిత సందేహాల కొరకు arb.tirupathi@unionbankofindia.bank ఇమెయిల్ చేయండి లేదా ఆస్తి తనిఖీ మరియు వేలం వివరాలు పొందుటకు అధీకృత అధికారి (9704207797)పై సంప్రదించండి. ● బిడ్డర్లు వారి బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx చూడవల్సిందిగా సూచించడమైనది. ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ ముగిసిన తర్వాత కృతార్థుడైన బిడ్డరుకు పిఎస్‌బి అలయెన్స్ ప్రై.లి., చే ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును.

తేది: 07-11-2025, ప్రదేశం: తిరుపతి సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, అసెట్ రికవరి బ్రాంచి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

తిరుపతి
● తిరుపతి ● చంద్రగిరి

గంగమ్మ గుడికి రూ.32 లక్షల ఆదాయం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఏడాది కాలానికి సోమవారం పలు అంశాలకు సంబంధించి వేలం నిర్వహించారు. అమ్మవారికి సమర్పించే వస్త్రాలకు రూ.26 లక్షలు, కొబ్బరి చిప్పల సేకరణకు రూ.6.05 లక్షలు ఖరారు చేసినట్లు ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ సోమవారం తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: నగరంలోని సప్తగిరినగర్, ప్రశాంతినగర్, ఖాదీకాలనీలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు.

విధులకు న్యాయవాదులు దూరం

పాకాల: పుత్తూరు కోర్టు ఆవరణలో తిరుపతికి చెందిన సహ న్యాయవాది ఎ.రాజశేఖర్‌పై వ్యతిరేక కక్షిదారుడు హత్యాయత్నానికి పాల్పడటాన్ని నిరసిస్తూ పాకాలలో న్యాయవాదులు సోమవారం నుంచి రెండ్రోజులపాటు విధులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు స్థానిక బార్ అసోసియేషన్ తెలియజేసింది. ఈ మేరకు స్థానిక న్యాయమూర్తికి వినతిపత్రాన్ని సమర్పించింది.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** చెన్నారెడ్డి కాలనీ ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త ఎక్కువగా వేస్తున్నారు. **- మునస్వామి, చెన్నారెడ్డి కాలనీ**
సమాధానం: నియంత్రణ చర్యలు చేపడతాం.
- యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక

మంచినీటి పైపుల మరమ్మతు

స్పందనకు వందనం

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: చిగురువాడ గ్రామం ఎగువపల్లికి మంచినీళ్లు సరఫరా చేసే పైపులైన్ మరమ్మతు చేశారు. ఇటీవల ఈనాడులో వచ్చిన వార్తకు ఈ మేరకు అధికారులు స్పందించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

చంద్రగిరి గ్రామీణ: కందులవారిపల్లి పంచాయతీ శేషాపురంలో సోమవారం రాత్రి పడిపూజ ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

వైభవంగా కార్తిక కోటి దీపోత్సవం

దీపం వెలిగిస్తున్న విజయేంద్ర సరస్వతి స్వామి. చిత్రంలో సుగుణమ్మ, భానుప్రకాష్‌రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, సుబ్రహ్మణ్యం, ఫిలిం సొసైటీ సభ్యులు

దీపాలు వెలిగించిన భక్తులు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: దీపం మనసులోని అజ్ఞానాన్ని పారదోలి, ప్రతి వ్యక్తిలో జ్ఞాన జ్యోతులు వెలిగిస్తుందని కంచి కామకోటి పీఠాధిపతి, జగద్గురు శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామి పేర్కొన్నారు. స్థానిక రామచంద్ర పుష్కరిణిలో సోమవారం రాత్రి తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుపతి ఫిలిం సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 11వ కార్తిక కోటి దీపోత్సవం నిర్వహించారు. స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. తిరుపతి ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రెసిడెంట్ బాబు, కార్యదర్శి శేషగిరిరావు, తితిదే మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తాగునీటికి బోరుమంటున్నారు

20 రోజులు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చిగురువాడ ఎగువపల్లిలోని బోరులో మోటార్ పడిపోయి 20 రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్న వైనమిది. బోరు మోటారు సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామంలో ట్యాంకర్‌తో నీటి సరఫరా

చాలీచాలని ట్యాంకర్ నీటితో అవస్థలు

తిరుపతి గ్రామీణ మండలం చిగురువాడ ఎగువపల్లిలో సుమారు 130 కుటుంబాలు నివశిస్తున్నాయి. స్థానికులకు మంచినీళ్లు సరఫరా చేయడానికి రెండు బోర్లు ఉన్నాయి. ఇటీవల ఒక బోరు మోటారు లోపల పడిపోయింది. ఉన్న బోరు మోటారులో నీళ్లు సరిగా రాకపోవడంతో గ్రామస్థులు మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్నారు. స్థానికులు పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులు అదిగో ఇదిగో అంటూ 20 రోజులు గడిపేశారు. వారం రోజులకు ముందు స్థానికులు కనీసం ట్యాంకర్లతో అయినా నీళ్ల సరఫరా చేయాలని విన్నవించగా, ట్యాంకర్లతో నీళ్లు పంపిణీ చేస్తున్నారు. ఆ నీళ్లు కూడా చాలీచాలకుండా, మురికిగా ఉన్నాయని, శుభ్రంగా లేవని స్థానికులు వాపోతున్నారు.

బోరు మోటారు తీయకనే కొత్త బోరు

బోరులో పడిపోయిన బోరు మోటారును ఇంతవరకు బయటికి తీసే ప్రయత్నం చేయలేదు. అందులో కొత్త బోరు మోటారు అమర్చడానికి సన్నాహాలు చేస్తున్నారు. బోరులో మోటారు బయటికి తీయకుండానే మరో కొత్త బోరు మోటారు ఏర్పాటుకు యత్నించడం ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో బోరులో నీళ్లు తగ్గిపోతే పైపులు లోతుకు దించాలంటే అప్పుడు ఎలా దిగుతాయని ప్రశ్నిస్తున్నారు. ముందు బోరు మోటారును బయటికి తీసి పాత బోరు మోటారు అమర్చడమా? లేక కొత్త బోరు మోటారు అమర్చాలో ఇంజినీరింగ్ అధికారుల సూచనలతో సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరతున్నారు.

కొత్త బోరు మోటారు వేస్తాం

బోరు మోటారు 300 అడుగుల లోతులో పడిపోయింది. అది బయటికి తీయడం కష్టం. కొత్త మోటారు తీసుకొచ్చి బోరుకు అమర్చి మంచినీటి సమస్య పరిష్కరిస్తాం.
-లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, తిరుపతి గ్రామీణ మండలం

ఎస్వీయూ ఉద్యోగి తాళపత్ర గ్రంథాల రచన

తిరుపతి(ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో లీగల్ సెల్ ఏవోగా పనిచేస్తున్న వి.రాఘవేంద్ర రావు అరుదైన ఓ రెండు అమూల్య తాళపత్ర గ్రంథాలను స్వయంగా రాశారు. వాటిని ఎస్వీయూ ఓఆర్ఐకి బహూకరించారు. సంస్థ సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లుకు కార్యాలయంలో వాటిని సోమవారం అందజేశారు.

తితిదే ఉద్యోగిపై చర్యలు తీసుకోండి

తిరుపతి(తితిదే): తిరుమలలో తితిదే పంచాయతీ, రెవెన్యూ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రామయ్య ముఖ్యమంత్రి చంద్రబాబుపై రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం, తాను నక్సలైట్ అని ప్రకటించుకోవడంపై సోమవారం స్థానిక తితిదే పరిపాలన భవనంలో తిరు క్షేత్రాల అధ్యక్షుడు ఓంకార్ ఫిర్యాదు చేశారు. రామయ్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంబీయేలో విదేశీ యూనివర్సిటీ ప్రతినిధులు

చంద్రగిరి (గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యారంగంలో పెను మార్పులు తీసుకురావడానికి అమెరికన్ పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం సోమవారం మోహన్‌బాబు యూనివర్సిటీని సందర్శించింది. విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంబీయేలో చేసి మిగిలిన మూడు సంవత్సరాలు అమెరికా పెన్ స్టేట్ యూనివర్సిటీలో కొనసాగేలా ఒప్పందం చేసుకున్నట్లు వర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఉపకులపతి నాగరాజు రామారావు, రిజిస్ట్రార్ కె.సారథి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ వైద్యశాలలో బర్డ్ వైద్య శిబిరం

దివ్యాంగ చిన్నారి కాళ్లు పరిశీలిస్తున్న డాక్టర్ జగదీష్

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాలలో బర్డ్ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. బర్డ్ సంచాలకులుగా డాక్టర్ గుడారు జగదీష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ఉచిత వైద్య శిబిరం జరిపారు. ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సుమారు 300 మంది చిన్నారులు, దివ్యాంగులను పరీక్షించారు. తక్షణం శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించేందుకు ఆహ్వానించారు. ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. వైద్యులు మునిశంకర్ రెడ్డి, హర్ష, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటా

కలెక్టర్ వెంకటేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుబ్రహ్మణ్యంరాజు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమం తనకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని.. జిల్లాలోని బంగారు కుటుంబాలను దత్తతకు తీసుకుంటానని ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యంరాజు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి తన ఆసక్తిని వివరించారు.

రోడ్డుపై గుంత.. పడితే చింత

ముత్యాలరెడ్డి పల్లి కూడలి వద్ద మునీశ్వరాలయం ఎదురుగా రోడ్డుపై గుంత పడింది. ఈ రోడ్డు పది అడుగుల వెడల్పుతో ఉంది. సాయంత్రం వేళ స్థానికులు ద్విచక్రవాహనాల్లో రాకపోకలు సాగించేటపుడు ఆదమరిచి పక్కకు వెళితే గుంతలో పడి ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. ఈ గుంతలో విద్యుత్తు కేబుల్ ఉంది. **-న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణ)**

ఇండోర్ మైదానం పనుల పరిశీలన

గుత్తేదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ ఛైర్మన్ రవినాయుడు

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో నిర్మాణ దశలో ఉన్న ఇన్‌డోర్ స్టేడియం పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడు పరిశీలించారు. ఇండోర్ స్టేడియంకు 'నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస్ కేంద్రం' పేరు పెట్టి ఆయనకు గౌరవప్రదంగా నివాళి అర్పిస్తామన్నారు. పాకాల, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండల కేంద్రాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మినీ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. నాగాలమ్మ మలుపు ప్రాంతంలో స్ట్రీట్ ఫుడ్, పిల్లలు ఆటవిడుపు, పెద్దవారు సేదతీరేందుకు సదుపాయాలు ఏర్పాటు చేసే క్రమంలో స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

త్వరితగతిన అందుబాటులోకి రావాలి

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: గొల్లవానిగుంటలో ఉన్న క్రికెట్ స్టేడియంలోని క్రికెట్ స్టేడియంను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆదేశించారు. సోమవారం ఆయన క్రికెట్ మైదానాన్ని పరిశీలించారు.

నగరపాలిక కమిషనర్‌కు 36 వినతులు

అర్జీదారుల సమస్య తెలుసుకుంటున్న ఉప కమిషనర్ అమరయ్య

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు అందాయి. నగరపాలిక ఉప కమిషనర్ అమరయ్య అన్ని విభాగాధిపతుల సమక్షంలో సోమవారం వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉప కమిషనర్ ఆదేశించారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE, (JUNIOR DIVISION) CUM, JFCM, PUTTUR
E.P.NO. 30/2025, O.S.NO. 360/2022
Between
Siripuram Venkata Reddy ...Decree Holder
And,
K.Parandamudu ...Judgement Debtor
To,
K.Parandamudu S/o late Kamma Samudram Krishnaiah, Business, Hindu, aged about 29 years, residing at Nemallagunta Palle Village, Bopparaju Palli Post, Rama Chandra Puram Mandalam, Chittoor District. Now Tirupati District. A.P.,
Hearing Date: 25.11.2025
వేలం ప్రకటన
పై డిక్రీలో డిక్రీ హోల్డరు అయిన ఎస్.వెంకటరెడ్డి రావలసిన సొమ్ముకు గాను క్రింద కనబరచిన షెడ్యూలు దాకల సొత్తుకు 25.11.2025 తేదీన ఉదయం 10.30 గం॥లకు వేలం వేయబడును. కావున సదరు వేలంలో పాడుటకు పై కోర్టు నందు 25.11.2025 తేదీను ఉదయం 10.30 గం॥లకు హాజరై వేలంలో కింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పాడుకొనవచ్చును.
ఇది కోర్టువారి ఉత్తర్వులు
SCHEDULE: Previously Chittoor District-Now Tirupati District-Sri.Balaji Registered District-Chandragiri Sub District, R.C. Puram Mandalam-Anupalli Village accounts. In that there is a RCC house, East to West 23.7 feets and North to south 19.2 feets, within the fallowing boundaries. 1. Sy.No.165/3 an extent of Ac.0-07 cents out of Ac.0-13 cents. **East:** Vacant site of K. Doraswamy Reddy, **West:** House of B. Peddabba Reddy, K. Raghunadha Reddy, **North:** R & B Road, **South:** House of S. Nadipi Reddy. D.Hr Value of Rs.1,50,000/-, Field Assistant Value of Rs.3,50,000/-
V.M. NARENDRA KUMAR, B.A., B.L.,
V.M.N. KUMAR, B.Com., B.L.,
G. GURUNATH, LLB.,
Door No.11/107, N.G.O. Colony,
ADVOCATE FOR DECRREE HOLDER,
PUTTUR.

'పవన్ పర్యటన హాస్యాస్పదం'

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తిరుపతి, చిత్తూరు జిల్లాల పర్యటన ఆద్యంతం హాస్యాస్పదంగా సాగిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అన్నారు. మామండూరు అడవిలో మొక్కలు నాటడం, నల్ల అద్దాలు పెట్టుకుని పుస్తకాలు చదవడాన్ని చూసి జనం నవ్వుకుంటున్నారని తెలిపారు.

మామిడి రైతులకు కిలోకు రూ.8 చెల్లించాలి

వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘ నాయకులు

పాకాల, న్యూస్‌టుడే: తోతాపురి మామిళ్లకు గుజ్జు పరిశ్రమలు కిలోకు రూ.8 వంతున చెల్లించాలని జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనందనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మామిడి రైతులతో కలిసి మండలంలోని ఊట్లవారిపల్లి పంచాయతీ రామిరెడ్డిగారిఇండ్లు వద్ద సుప్రీం క్వాలిటీ ఫుడ్ ప్రొడక్ట్స్ గుజ్జు పరిశ్రమ వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ మేనేజరు బాలాజీనాయుడుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం

వాసుదేవ్, శ్రీధర్‌ను సత్కరిస్తున్న రవినాయుడు, మహేష్‌యాదవ్

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: నగరానికి చెందిన తోట వాసుదేవ్‌ను కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎస్వీఎం శ్రీధర్‌ను ప్రభుత్వం సోమవారం నియమించింది. వీరిని శాప్ ఛైర్మన్ రవినాయుడు, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్‌యాదవ్, నాయకులు రంజిత్, హరికృష్ణ, సునీల్ ఘనంగా సత్కరించారు.

వరప్రసాద్

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా తిరుపతికి చెందిన భాజపా నేత టి.డి.వరప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో కూటమిలో భాగంగా భాజపా తరపున వరప్రసాద్‌కు చోటు లభించింది.

శరవణ

పాకాల, న్యూస్‌టుడే: రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టరుగా పాకాలకు చెందిన ఎస్.శరవణ నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన జాబితాలో ఈ మేరకు ఆయన చోటు దక్కించుకున్నారు.

చినబాబు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా కమ్మపల్లెకి చెందిన నలపనేని చినబాబును నియమించారు.

పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

శ్రావణ సంధ్య

తిరుపతి(మహిళా వర్సిటీ): శ్రీపద్మావతి మహిళా వర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధక విద్యార్థిని యస్.బి.శ్రావణ సంధ్యకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య టి.శోభారాణి మార్గదర్శకత్వంలో 'ఎ స్టడీ ఆన్ ట్రైబల్ ఉమెన్ పర్సెప్షన్స్ ఆన్ ఎనీమియా అండ్ న్యూట్రిషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అంశంపై సంధ్య పరిశోధన గ్రంథం సమర్పించించారు.

వరద బాధితులకు ఎస్వీయూ చేయూత

తిరుపతి (ఎస్వీయూ): కేవీబీపురం మండలంలోని కళత్తూరు గ్రామంలోని వరద బాధితులకు చేయూతనిచ్చే నిమిత్తం ఎస్వీయూ నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పంపాలని ఎస్ఎఫ్ఐ నేతలు సోమవారం వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు వినతిపత్రం అందజేశారు. పరిపాలన భవనంలోని ఉద్యోగుల నుంచి రూ.14,050 వర్సిటీ విద్యార్థులు సేకరించిన మొత్తాన్ని అందజేశారు.

డ్రైవింగ్‌లో ఓపిక ఎంతో అవసరం

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: డ్రైవింగ్ చేస్తున్న సమయంలో డ్రైవర్‌కు ఓపిక ఎంతో అవసరమని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులానికి చెందిన పది మందికి ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని అలిపిరి డిపోలోని హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో ఆయన ప్రారంభించారు.



మాట్లాడుతున్న చింతామోహన్. చిత్రంలో నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రతిపక్షాలను తప్పు పట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, పర్యటనల పేర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెలికాప్టర్లలో చక్కర్లు కొడుతున్నారే గాని, కళత్తూరు దుర్ఘటన నేపథ్యంలో సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించడానికి ఒక్క మంత్రి కూడా రాలేదని ఆయన మండిపడ్డారు. నాయకులు యార్లపల్లి గోపిగౌడ్, రవి, తేజోవతి, శాంతియాదవ్, మునిశోభ, సమీఉల్లా, రావణ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులను ఆదర్శంగా తీసుకోవాలి

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: అటవీ అమరవీరులను ఆదర్శంగా తీసుకుని అధికారులు విధులను నిర్వర్తించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్‌దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు అన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలకు సమీపంలోని జూలో సోమవారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎర్రచందనం కాపాడే క్రమంలో స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్.ఆర్.శ్రీధర్ సతీమణి ఎన్.ఇందిర, ఏబీవో డేవిడ్ కరుణాకర్ సతీమణి ఎన్.స్రవంతి, ఏబీవో శ్రీనివాసులు సతీమణి సి.గంగాదేవిని సత్కరించారు. తిరుపతి సర్కిల్ సీఎఫ్ సి.సెల్వం, డీఎఫ్‌వో వి.సాయిబాబ, అధికారులు బబిత, ఎస్.రవిశంకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలో జరిగిన పలు చోరీ కేసుల్లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన సాయికుమార్‌ని సోమవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఇతనిపై తిరుపతిలో పీడీ యాక్ట్ నమోదై ఏడాది పాటు జైలులో ఉండి వచ్చాడన్నారు.

అదుపులోకి ముగ్గురు మద్యం విక్రేతలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలించి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన ఏసుబాబు, కుమార్, అనంతపురానికి చెందిన హాజీవల్లి కొంత కాలంగా తిరుపతిలో ఉంటున్నారు. వీరు కర్ణాటక రాష్ట్రం నుంచి టెట్రా ప్యాకెట్లు తీసుకొచ్చి పాత తిరుచానూరు రోడ్డులో విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.

పెట్రోలు చోరీ

చంద్రగిరి, న్యూస్‌టుడే: రెడ్డివారిపల్లి లేఅవుట్స్‌లో ఆదివారం రాత్రి మూడు గృహాల ఇంటి బయట ఉంచిన ద్విచక్రవాహనాల్లో గుర్తుతెలియని ఇద్దరు యువకులు పెట్రోల్ చోరీ చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అయ్యాయి. రాత్రివేళ లేఅవుట్, శివారు ప్రాంతాల్లో పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

వరకట్న వేధింపులపై కేసు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరం వడ్డిండ్లుకు చెందిన యామిని.. భర్త, అత్తమామ వరకట్న వేధింపులకు పాల్పడుతున్నట్లు సోమవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు. గ్రామానికి చెందిన యామినికి తిరుపతిలోని జీవకోనకు చెందిన గోవన్‌కుమార్‌తో రెండేళ్ల కిందట వివాహమైంది. కొంత కాలంగా అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నట్లు యామిని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు

మృత్యుంజయుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమృత్యుంజయస్వామికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. ధూప, దీప, నివేదనలు సమర్పించారు. ఈ విశేషోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఏర్పేడు: శ్రీపరశు రామేశ్వరస్వామి

నారాయణవనం: శ్రీకైలాసనాథేశ్వర స్వామి

● కార్తిక మాసం, అందులోనూ మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజన సంద్రంగా మారింది. వాయులింగేశ్వరుని దర్శనార్థం ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. ఆలయం తెరిచే సమయానికి క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. రంగుల గోపురానికి సమీపంలో కార్తిక దీపాలు వెలిగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన దీపోత్సవ మండపంలో భక్తులు పెద్ద ఎత్తున కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **ఏర్పేడు:** గుడిమల్లంలో వెలిసిన శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణలో స్వామి వారికి క్షీరం, నారికేళం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో రామచంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ గిరినాయుడు భక్తులకు అవసరమైన ఏర్పాట్లతో పాటు అన్నదానం చేశారు. **నారాయణవనం:** కైలాసకోనలోని శ్రీకామాక్షాంబిక సమేత కైలాసనాథేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతంలో పవిత్ర స్నానాలాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళా భక్తులు నేతి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

శ్రీకాళహస్తి: అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం

రేణిగుంట: గాజులమండ్యంలోని శ్రీకామాక్షి సమేత శ్రీమూలస్థానేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం నిర్వహించారు. సోమవారం ఇక్కడ స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు 108 కలశాలతో జలాభిషేకం నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

తొట్టంబేడు: వ్యాసరచనలో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ముత్యాలమ్మ వీధిలోని శ్రీసత్యసాయి మందిరంలో సోమవారం కార్యక్రమాన్ని చేపట్టారు. పాండురంగయ్య, చెంగయ్య, నాగభూషణం, లలితమ్మ, భక్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లు.. తూట్లు

● వర్షాలకు దెబ్బతిన్న సర్వీసు రోడ్లు
● ఇబ్బందులు పడుతున్న చోదకులు

ఎ.ఎం.పుత్తూరు సర్వీసు రోడ్డుపై ఏర్పడ్డ గుంత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంతో రోడ్లకు తూట్లు పడ్డాయి. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలో పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి (ఎన్‌హెచ్-71) ఆరు వరుసల రహదారికి అనుసంధానంగా వేసిన పలు సర్వీసు రోడ్లు అక్కడక్కడా గుంతలు పడటం, వర్షపునీటి ఉద్ధృతికి కోతకు గురయ్యాయి.

వీడని వర్షాలతో నష్టం

విడవని వర్షాల కారణంగా బాగున్న రోడ్లు అక్కడక్కడ ఛిద్రమయ్యాయి. వరుసగా వర్షాలు, వెంటవెంటనే అల్పపీడనం, మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు పడ్డాయి. వర్షాల ధాటికి పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దుస్థితికి చేరిన రోడ్లను పరిశీలిస్తే..

శ్రీకాళహస్తి: పట్టణానికి సమీపంలోని ఎ.ఎం.పుత్తూరు వద్ద సర్వీసు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అలాగే ఊరందూరు, తొండమనాడు, చెర్లోపల్లి వద్ద రోడ్లు కొంత మేర దుస్థితికి చేరాయి. **ఏర్పేడు:** ఏర్పేడులోని సీతారామపేట, ఏర్పేడు రోడ్లపై రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. అయితే వర్షాల ఉద్ధృతికి రోడ్లు గుంతలతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. **తొట్టంబేడు:** బసవయ్యపాళెం, పెద్దకన్నలి, పొయ్య, లింగమనాయుడుపల్లి గ్రామాల వద్ద ఉన్న రోడ్లు ఇటీవల వర్షాలకు దెబ్బతిన్నాయి. వీటిపై రాకపోకలతో వాహన చోదకులు ఇబ్బందులు తప్పడం లేదు **రేణిగుంట:** గుత్తివారిపల్లె, మల్లవరం, కేఎల్ఎం ఆస్పత్రి కూడలి వద్ద ఉన్న సర్వీసు రోడ్డు దుస్థితికి చేరింది.

వాహన దారులకు ఇక్కట్లు

జాతీయ రహదారికి అనుసంధానంగా వేసిన సర్వీసు రోడ్లు కావడంతో వాహన చోదకులు వాహనాలను వేగంగానే నడుపుతున్నారు. అక్కడక్కడ ఏర్పడ్డ గుంతల కారణంగా వేగంగా రావడం, హఠాత్తుగా బ్రేకులు వేయాల్సి రావడంతో వాహనాలు జారి ప్రమాదాలకు గురవుతున్నారు. దుస్థితికి చేరిన సర్వీసు రోడ్లను బాగు చేయించే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) శ్రీకాళహస్తి: 80085 74555 నాగలాపురం: 98854 43308

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని సంతవేలూరు ఎస్సీకాలనీలో స్తంభాల నుంచి విద్యుత్తు తీగలు వేలాడుతూ ఎత్తులో వేలాడుతున్నాయి. పలుచోట్ల స్తంభాలు లేక పోవడంతో వీధిదీపాలు లేక అంధకారంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- సురేంద్ర**

సమాధానం: విద్యుత్తు తీగలను సరిచేయాలని సిబ్బందిని ఆదేశించాం. త్వరలోనే స్తంభాలను ఏర్పాటు చేస్తాం. **- విజయరాజశేఖర్, ఏఈ, విద్యుత్‌శాఖ**

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: రేణిగుంట పంచాయతీలోని వివేకానంద కాలనీ కాలువల్లో చెత్త పేరుకుపోయి సమస్యగా మారింది. వెంటనే శుభ్రం చేయాలి. **- మూర్తి**

సమాధానం: రెండు రోజుల్లో శుభ్రత చర్యలు చేపడతాం. **- నాగేశం, సర్పంచి**

నారాయణవనం, న్యూస్‌టుడే: వీకేపాలెంలో మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా మారింది. దోమలకు ఆవాసంగా మారి ఇబ్బందులు పడుతున్నారు. **- రమేష్**

సమాధానం: మురుగు తొలగించి కాలువలను బాగు చేస్తాం. **- అరుణ, ఎంపీడీవో**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండల కేంద్రంలోని ఓం శక్తి దేవాలయ సమీపంలోని మురుగు కాలువలో వ్యర్థాల కారణంగా ఇబ్బంది పడుతున్నాం. **- సుధాకర్**

సమాధానం: ఓం శక్తి దేవాలయం మురుగు కాలువలో వ్యర్థాలను తొలగించి మురుగు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం. **- మునిరవికుమార్, పంచాయతీ కార్యదర్శి**

వీధి దీపాల పునరుద్ధరణ

నాగలాపురం : నాగలాపురంలోని సాయినగర్‌లో సర్పంచి చిన్నదురైసుధ సోమవారం వీధి దీపాలను పునరుద్ధరించారు. దీపాలు వెలగక పోవడంతో రాత్రుళ్లు అంధకారంలో అవస్థలపై ఈనెల 9వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించి సిబ్బందితో దెబ్బతిన్న దీపాల స్థానంలో నూతన దీపాలను వేయించారు.

సత్యవేడులో...

స్పందనకు వందనం

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని పీవీపురం వీధుల్లోని విద్యుత్తు స్తంభాలకు కొత్త లైట్లు బిగించారు. ఈనెల 5వ తేదీ 'ఈనాడు'లో మేమున్నాం..మీకు తోడుగా శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి పోలమ్మ మరమ్మతులకు గురైన లైట్లు స్థానంలో కొత్తలైట్లు బిగించారు.

కుళాయిలకు మరమ్మతులు

సత్యవేడు: అల్లప్పగుంటలో తాగునీటి కుళాయిల లీకేజీలను అరికట్టారు. పలు వీధుల్లో తాగునీటి కుళాయిల మరమ్మతుల కారణంగా ఈనెల 2వతేదీ 'ఈనాడు'లో మేమున్నాం..మీకు తోడుగా శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి మునస్వామి కుళాయిలకు మరమ్మతులు చేయించారు.

ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ రూపాదేవి

చిత్రం.. ఆకట్టుకునేట్టు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు ఆనవాళ్లుగా వస్తున్న పండుగల ప్రాభవాన్ని ఆకట్టుకునే అందంతో చక్కటి రూపునిచ్చారు పట్టణంలోని బాబులాగ్రహారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగ' అన్న అంశంలో పాఠశాల ఆవరణలో సోమవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన యశ్విత, జస్వితహర్ష, మునిశేఖర్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ రూపాదేవి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి త్రివేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆక్రమణలు తొలగించాలి

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్మశాన దారి ఆక్రమణను తొలగించాలని శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లి మహిళలు సోమవారం నిరసన తెలిపారు. దశాబ్దాల తరబడి అందుబాటులోని దారిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని గోడ నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనాదీన భూములను వారి ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారని వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏళ్ల తరబడి కాపాడుకుంటూ వస్తున్న విలువైన భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

సహచరుని ఆస్తికి హిజ్రాల పోరుబాట

తహసీల్దారుతో మాట్లాడుతున్న హిజ్రాలు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: సహచర హిజ్రా హక్కుల సాధనకు తోటి హిజ్రాలు తీవ్ర నిరసన తెలిపిన సంఘటన పిచ్చాటూరులో సోమవారం చోటు చేసుకుంది. పిచ్చాటూరు టీచర్స్ కాలనీకి చెందిన సుబ్బమ్మ మనుమడు నేతాజీ హిజ్రాగా మారి పేరుమార్చుకుని సాయిప్రియగా ఉంటున్నాడు. సుబ్బమ్మకు చెందిన టీచర్స్ కాలనీలోని ఇంటిని అప్పంబట్టుకు చెందిన విజయన్ ఇటీవల చదునుచేశాడని తన అవ్వ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించి తనకు అప్పగించాలని అతను తోటి హిజ్రాలతో కలసి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నేతాజీ స్థలాన్ని అతనికి అప్పగించే వరకు తాము వెళ్లబోమంటూ జిల్లాలోని సుమారు 150 మంది హిజ్రాలు తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగి ఎస్సై వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఇంటి స్థలాన్ని సర్వే చేయించి న్యాయం చేస్తానని తహసీల్దారు సుబ్రహ్మణ్యం హామీ ఇవ్వడంతో వెనుదిరిగారు.

ఇళ్లస్థలాలకు నిరసన

రేణిగుంట: సీబీసీఐడీ కాలనీ సమీపంలోని ఇస్మాయిల్ గుంత వద్ద భూమిని పేదలకు అందించాలని నాలుగు గ్రామాలకు చెందిన మహిళలు కోరారు. సర్పంచి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నరసింహులు తదితరులు మద్దతు తెలిపారు.

అభిషేక సేవలో పాల్గొన్న ఉప లోకాయుక్త రజని

ముక్కంటి సేవలో ఉప లోకాయుక్త

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఆమె సోమవారం మృత్యుంజయ స్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తికి చెందిన స్వర్ణలత పేరుతో వారి కుటుంబీకులు రూ. లక్ష నగదు చెక్కును, తిరుపతికి చెందిన అమ్మాణీతో పాటు వారి కుటుంబీకులు రూ. 50 వేలు నగదును విరాళంగా ఇచ్చారు. ఇటలీ దేశానికి చెందిన పలువురు భక్తులు ఇక్కడి ఆలయానికి వచ్చారు. దాదాపు పాతిక మంది భక్తులు ఆలయంలో రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

ముక్కంటి దర్శనార్థం వచ్చిన విదేశీయులు

భక్తుల శ్రేయస్సు ప్రథమ కర్తవ్యం

● మండలి సమావేశంలో పలు తీర్మానాలు

కాలమాన పట్టికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు, అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు అందుబాటులోకి తీసుకురావడం ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలో సోమవారం ధర్మకర్తల మండలి తొలి సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. నూతన కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. మండలి సమావేశంలో చర్చించిన అంశాలు..

● రంగుల గోపురం వద్ద 9 కౌంటర్లల్లో డిజిటల్ చెల్లింపులతో ఆర్జిత సేవా కౌంటర్లు ఏర్పాటు.

● దర్శనార్థం వచ్చే పిల్లలకు ఆలయం తరపున పాలు పంపిణీ. ● ముక్కంటి ఆలయం మొత్తం దాతల సహకారంతో సెంట్రలైజ్డ్ ఏసీ ఏర్పాటు.

● సువర్ణముఖి అభివృద్ధి, భోజన శాలలు మెరుగు పరచడం, అవసరమైన నిర్మాణాలు చేపట్టడం. ● దళారుల నియంత్రణ, దుకాణదారుల మోసాలకు భక్తులు గురికాకుండా ఉండేలా పకడ్బందీ చర్యలు. ● భక్తులకు తగ్గట్టుగా క్యూలైన్ల ఏర్పాటు. ● క్యూఆర్ కోడ్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, నగదు వితరణలు ఇలాంటి అధునాతన వసతులు అందుబాటులోకి తీసుకురావడం.

ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

మరదవాడలో వేసిఉన్న రైతులు

యూరియాకు నిరీక్షణ

వరదయ్యపాళెం: యూరియా పంపిణీ జరుగుతుందని అధికారుల సమాచారం సోమవారం మరదవాడకు సచివాలయ పరిధిలోని రైతులు చేరుకున్నారు. రైతుల అవస్థలపై సింగిల్‌విండో ఛైర్మన్ ఆణిముత్యం నందకిషోర్‌రెడ్డి స్పందించి ఈ విషయాన్ని ఏవో దృష్టికి తీసుకెళ్లారు. ఏవో తక్షణమే సిబ్బందిని పంపడంతో సమస్య పరిష్కారమైంది. నాగలాపురం: రాజులకండ్రిగ సచివాలయ పరిధిలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. సోమవారం రాత్రి 8 గంటలు దాటినా డెబ్భై మందికి పైగా రైతులు సచివాలయం వద్దనే నిరీక్షించారు. దీంతో సచివాలయ సిబ్బంది రైతులందరికీ రాత్రి అక్కడే ఉండి పంపిణీ చేశారు.

విగ్రహానికి కరపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు

ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం సరికాదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కూడలి వద్ద సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిద్ధం చేసిన కరపత్రాన్ని అందజేశారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నేతలు వాసునాయుడు, సిరాజ్‌బాషా, ఫరీద్, వెంకటేశ్వర్లు, ఫజల్, ఎతిరాజులు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పీఠంపై ఉత్కంఠ

నేడే సర్వసభ్య సమావేశం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే సమావేశానికి అధ్యక్షత వహించాల్సిన ఎంపీపీ సీటులో ఎవరు ఆసీనులవుతారో అటు ఎంపీటీసీ సభ్యులు, ఇటు ప్రజల్లో, అధికారుల్లో సైతం అయోమయం నెలకొంది. వైకాపాలో ఎంపీపీ పదవిపై ఏర్పడిన రాజకీయ, నాటకీయ పరిణామాల నడుమ ఎంపీపీ పద్మప్రియ రాజీనామాను నియోజకవర్గ వైకాపా కన్వీనరు ద్వారా అందుకున్న జడ్పీ సీఈవో ఎంపీపీ సంతకాలను నిర్ధారించి రాజీనామాను ఆమోదిస్తూ కలెక్టరుకు సిఫార్సు చేశారు. దీంతో కలెక్టరు ఇన్‌ఛార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ పద్మావతికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వైస్ ఎంపీపీ పద్మావతి ఇన్‌ఛార్జి ఎంపీపీ బాధ్యతలు స్వీకరించారు. దీనిపై ఎంపీపీ పద్మప్రియ హైకోర్టును ఆశ్రయించారు. తాను రాజీనామా చేయలేదని, రెండో వ్యక్తి ద్వారా రాజీనామాను అందుకున్న జడ్పీ సీఈవో తనను విచారించకనే కనీసం నోటీసులు ఇవ్వకనే రాజీనామా ఆమోదించడంపై హైకోర్టులో దావా వేశారు. విచారణకు స్వీకరించిన హైకోర్టు కలెక్టరు ఉత్తర్వులపై స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎంపీపీగా పద్మప్రియ కొనసాగడానికి అవకాశం ఏర్పడింది. అయితే దీనిపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు అందకపోవడంతో ఎంపీపీగా ఎవరి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించాలో అధికారుల్లో అయోమయం నెలకొంది. హైకోర్టు స్టే మేరకు తానే ఎంపీపీగా సమావేశానికి అధ్యక్షతన వహిస్తానని ఎంపీపీ పద్మప్రియ తెలిపారు. దీన్ని అధికారులు ఉల్లంఘిస్తే కోర్టు ఉల్లంఘన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. దీనిపై ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

తూకంలో మోసం.. నిందితుల అరెస్టు

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో చిప్‌ను ఉపయోగించి తూకంలో తేడా చూపించి మోసం చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీసిటీ డీఎస్పీ బీవీశ్రీనివాసులు తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు.. శ్రీసిటీలో డేనియల్ కంపెనీ ఎదురుగా ఉన్న డిజిటెడ్ ప్రాంతంలోని వేబ్రిడ్జి వద్దకు ఇటీవల కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి వేబ్రిడ్జికి చిప్‌ను అమర్చి తూకంలో తేడా వచ్చేలా మోసానికి పాల్పడ్డారు. మోసానికి పాల్పడిన బెంగళూరునకు చెందిన ఇమ్రాన్‌బాషా, బాబాసాహెబ్, ఇషాద్ బాషా, మనోజ్ నాయక్, మహమ్మద్ అబ్బాస్, తమిళనాడు గుమ్మిడిపూండికి చెందిన జాకీర్‌హుస్సేన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఎస్సై అరుణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియామకం

కె.నమశ్శివాయం



ఎన్.భాస్కరన్

లోకయ్య

నాగలాపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో పది కార్పొరేషన్‌లకు ప్రకటించిన బోర్డు డైరెక్టర్లలో సత్యవేడు నియోజకవర్గ తెదేపా నేతలకు సముచిత స్థానం దక్కింది. మొదలియార్ సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా నాగలాపురం మండలం వేంబాకం గ్రామానికి చెందిన కె.నమశ్శివాయం, నారాయణవనం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఎన్.భాస్కరన్‌లకు చోటు లభించింది. దాసరి సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరుగా నారాయణవనం మండలం అరణ్యంకండ్రిగ పంచాయతీ దాసరిఇండ్లుకు చెందిన కోల లోకయ్యకు దక్కింది. పార్టీ నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి సహకారంతో అందిన ఈ పదవులతో కార్పొరేషన్‌ల ప్రగతితో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నేతలు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

పార్టీలో చేరిన నేతలతో డీసీసీ అధ్యక్షుడు బాలగురవంబాబు

నాగలాపురం, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌తోనే దేశంలో సుస్థిరమైన పాలన సాధ్యమవుతుందని డీసీసీ అధ్యక్షుడు బాలగురవంబాబు పేర్కొన్నారు. సోమవారం నాగలాపురంలో జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 20 మంది యువకులకు ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక బస్టాండు వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో తెదేపా పాలనతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షుడు మణి, మండలాధ్యక్షుడు షణ్ముగం, నేతలు తిరుమల, ఆల్విన్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.. సత్యవేడు: పొలం తమదని తమపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని మోటుపాళెంకు చెందిన బాధితురాలు శైలజ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామస్వామి తెలిపారు.

చెట్టుపై నుంచి పడి కూలీ మృతి



కన్నయ్య (పాత చిత్రం)

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు)): చెట్టుపై నుంచి జారిపడి కూలీ మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి మండలంలోని ముళ్లపూడి ఎస్టీ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కాలనీకి చెందిన కన్నయ్య(50) నారాయణపురానికి చెందిన ఓ రైతు పొలంలో చెట్లు కొమ్మలు నరికేందుకు ఆదివారం కూలి పనులకు వెళ్లాడు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం కన్నయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పలు ప్రదేశాల్లో తనిఖీలు.. రేణిగుంట: దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు దాడి ఘటనతో రేణిగుంట పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి రేణిగుంట రైల్వే స్టేషన్, ప్లాట్ ఫారాలు, పలు రైళ్లల్లో జీఆర్‌పీ పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. జాగిలాలతో అణువణువు గాలించారు. పట్టణ సీఐ జయచంద్ర పాల్గొన్నారు. **నాగలాపురం:** రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పిచ్చాటూరు, సరుటుపల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాలను ఎస్సైలు వెంకటేష్, సునీల్, ప్రసాదులు తనిఖీ చేశారు. **శ్రీకాళహస్తి:** పట్టణంలోని రైల్వేస్టేషనల్, బస్టాండ్, పలు ప్రదేశాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీ చేపట్టారు.

చీకట్లు.. రోగులకు ఇక్కట్లు

శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో అంధకారం నెలకొంది. గత కొద్ది రోజుల నుంచి ఆసుపత్రి ఆవరణలోని ఓ విద్యుత్తు దీపం వెలగక పోవడంతో ఆరు దాటితే అంధకారంలో ఉంటుంది. అసలే ఆసుపత్రిలోని అంతర్గత రోడ్లు గుంతలు పడి రాళ్లుతేలి ఉండటంతో రాత్రి వేళలో విధులు నిర్వహించే నర్సులు, సిబ్బంది, చికిత్స నిమిత్తం వచ్చే రోగులు కాలు బయట పెట్టాలంటే భయపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తొట్టంబేడు



చినుకు పడితే మడుగులే

మండల కేంద్రంలో మురుగు కాలువలు లేక పోవడంతో చిన్నపాటి వర్షాలకే రహదారి మడుగులను తలపిస్తోంది. సీసీరోడ్డు ఉన్నప్పటికీ ఫలితం లేదు. వర్షం పడితే చాలు వర్షపునీరు ప్రవహించే మార్గం లేక రహదారులపై నీరు నిలిచి మురికి కూపాలుగా మారుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తప్పడంలేదు. రహదారిపై నీరు నిలవడం పక్కనే గుంతలు ఏర్పడుతున్నాయి.

- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం

మలుపులో పొంచిఉన్న ప్రమాదాలు

మండలంలోని రహదారుల మలుపుల వద్ద ఇరువైపులా పొదలు ఏపుగా పెరగడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలోని పాలమంగళం దక్షిణం నుంచి పాలమంగళం ఉత్తరం మార్గం, ఎగువపుత్తూరు-కోటమంగాపురం మార్గంలో రహదారులకు ఇరువైపులా ఏపుగా పిచ్చిమొక్కలు, చెట్లు గుబురుగా పెరిగాయి. దీంతో మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు.

- న్యూస్‌టుడే, నారాయణవనం



వెలుగులుంటే మరింత అందం

సువర్ణముఖి నదీ తీరంలో గతేడాది బ్రహ్మోత్సవాలకు సెల్ఫీపాయింట్ కట్టడాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి ముక్కంటి ఆలయ అందాలు ఎంతో సుందరంగా కన్పిస్తుంటాయి. అయితే కట్టడానికి విద్యుత్తు వెలుగులు లేక పోవడంతో భక్తులను ఆకట్టుకోవడం లేదు. వెలుగులు అందుబాటులోనికి తీసుకువస్తే మరింత అందంగా కన్పించే అవకాశముంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

రాకపోకలకు ఏర్పాటు

ఎంఏరాజులకండ్రిగ-ఎగువపూడి మధ్య కాజ్‌వేను గ్రావెల్‌తో తాత్కాలికంగా నిర్మించారు. ప్రతి ఏడాది వరదలతో కొట్టుకుపోయి సుమారు 10 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది మొంథా తుపానుకు కొట్టుకు పోవడంతో నిర్మించారు. కానీ ఈనెల ఆరో తేదీన రాయలచెరువు తెగిపోవడంతో మళ్లీ ఈకాజ్‌వే కొట్టుకు పోయింది. బాధిత గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మళ్లీ తాత్కాలికంగా నిర్మించారు.

- న్యూస్‌టుడే, కేవీబీపురం

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

కేంద్రం నిధులతో మౌలిక సదుపాయాలు

తడ, న్యూస్‌టుడే: గ్రద్దగుంట పంచాయతీ కాసింఖాన్ కండ్రిగ గ్రామంలోని గిరిజన విద్యా వికాస కేంద్రం(జీవీవీకే)లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్రం ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద రూ.3 లక్షల నిధులు విడుదల చేసినట్లు ఎంఈవో మల్లికార్జున్‌రావు సోమవారం తెలిపారు. ఈ నిధులతో భవనం తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లకు మరమ్మతులు, రంగులు వంటి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

మూలస్థానేశ్వరస్వామి ఛైర్మన్‌గా భాజపా నేత

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా భాజపా నాయకుడు ఆరికట్ల బాలకృష్ణంనాయుడు ఎంపిక కావడం అభినందనీయమని పట్టణ అధ్యక్షుడు కె.దయాకర్ తెలిపారు. పట్టణంలోని భాజపా కార్యాలయంలో సోమవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కి కృతజ్ఞతలు చెప్పారు. నాయకులు బాలకృష్ణగౌడ్, నిరంజన్, శివకుమార్, శ్రీను పాల్గొన్నారు.

బాలకృష్ణంనాయుడును అభినందిస్తున్న భాజపా నాయకులు

ఉపాధి పనులపై సమాచారమేదీ..?

సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ ప్రమీలను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ నిర్మల

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పనులు ఎక్కడ చేస్తున్నారో సక్రమంగా నమోదు చేయకనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్నారని జడ్పీటీసీ రౌతు రామకృష్ణ ఆరోపించారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాలమేడు పంచాయతీలో ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగాయని అధికారులు విచారించాలని జడ్పీటీసీ డిమాండ్ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ మర్రి ప్రమీల మాట్లాడుతూ ఏఎంసీ ద్వారా నూతన దుకాణాల సముదాయాల నిర్మాణాలకు ప్రభుత్వానికి విన్నవించామన్నారు. ఉన్న గోదాములను మరమ్మతు చేపడుతున్నట్లు చెప్పారు. తొలిసారిగా ఆమె సమావేశానికి రావడంతో సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిర్మల, తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, ఇతర శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నేడు ఏంఎస్‌ఏంఈ పార్కుకు శంకుస్థాపన

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: శిరసనంబేడు గ్రామ పరిధిలో ఏపీఐఐసీ 22 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న ఏఎస్‌ఏంఈ పారిశ్రామిక పార్కుకు మంగళవారం ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. పాలచ్చూరు గ్రామం సమీపంలో 3 ఎక్స్‌పీర్ పరిశ్రమను ప్రారంభిస్తారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న దమ్ము బయో ఫ్యూయెల్స్ ఇథనాల్ పరిశ్రమకు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొననున్నారు.

పోలేరమ్మ ఆర్చికి భూమిపూజ

నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో దాతలు, భక్తులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ ముఖ ద్వారం నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేపట్టారు. పాల కేంద్రం నుంచి పట్టణంలోకి వచ్చే మార్గంలో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. దాతలు కోన వెంకటేశ్వరరావు, సర్వేపల్లి విజయశేఖర్ కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణ సూచనలతో ఈ నిర్మాణం చేస్తున్నట్లు దాతలు వివరించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం సభ్యురాలు కోసల్యమ్మ, ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, నేతలు రాజేశ్వరరావు, ఆనంద్, శ్రీనివాసులు, జనసేన నేతలు తోటకృష్ణయ్య, అనిల్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంతెనలు.. ఉత్తుత్తే

✦ దశాబ్దాలుగా తప్పని ఇక్కట్లు

వెంకటగిరి గ్రామీణం(బాలాయపల్లి), న్యూస్‌టుడే: దశాబ్దాలుగా రభ రహదారులు అభివృద్ధిని నోచుకోవడంలేదు. ఫలితంగా ప్రజలకు రవాణా కష్టాలు తప్పడంలేదు. వెంకటగిరి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లన్నీ ఏకవరుస రహదారులే. నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన కాజ్‌వేలు నేడు శిథిలావస్థకు చేరి కొద్దిపాటి వర్షాలకే పొంగి రాకపోకల ఇబ్బందిగా మారుతోంది. వైకాపా ఐదేళ్ల పాలనలో వంతెనల కోసం ప్రతిపాదనలు మినహా నిధుల కేటాయింపులకు నోచుకోలేదు.

❖ వెంకటగిరి సబ్ డివిజన్‌లో 255 కిమీ రహదారుల ఉన్నాయి. ప్రధానంగా వెంకటగిరి నుంచి గూడూరు, నాయుడుపేట, రాపూరు మార్గాలు కాకుండా వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో అనేక గ్రామాలను కలుపుతూ వివిధ రహదారులు కలిసి 200 కిమీ దూరం తారు రోడ్లు ఉన్నాయి. అవన్నీ ఏక వరుస రహదారులు కావడంతో నేటి అవసరాలకు తగ్గట్లు లేకపోవడంతో వాహన రాకపోకలకు సమస్యగా మారాయి. మరో వైపు నాటి కాజ్‌వేల స్థానంలో వంతెనల నిర్మాణం కలగానే మిగిలి పోతున్నాయి.

వెంకటగిరి కాంపాలెంలో గొడ్డేరుపై శిథిలావస్థలో..

కైవల్య నదిపై వంతెనేదీ..

1980వ దశకంలో వెంకటగిరి-రాపూరు రహదారి నుంచి వెంకటగిరి-గూడూరు రహదారిని కలిపేలా లింగసముద్రం, దగ్గవోలు, నిండలి మీదుగా 21 కిమీ తారు రోడ్డు నిర్మించారు. ఈ మార్గంలో అప్పట్లో నిండలి సమీపంలో కైవల్య నదిపై నిర్మించిన కాజ్‌వే నేడు కొద్దిపాటి వర్షాలకే పొంగి ప్రవహిస్తూ డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో రాకపోకలు స్తంభిస్తున్నాయి. నిమ్మ రైతులు ఎక్కువ ఉండే ఈ గ్రామాల్లో వాటిని మార్కెట్లకు తరలించలేని పరిస్థితి నెలకొంది.

❖ బంగారుపేట నుంచి నిడిగల్లు మీదుగా హస్తకావేరి మధ్య 17 కిమీ తారు రోడ్డు. ఈ మార్గం నిడిగల్లు రైల్వే ట్రాక్ వద్ద స్థానిక వాగుపై ఉండే కాజ్‌వే 2015 వరదలకు కొంత కొట్టుకుపోగా మట్టితో పూడ్చించి వదిలేశారు. రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న కారణంగా ఇక్కడ రెండు వరుసల వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లతో ప్రతిపాదించినా పురోగతి లేదు.

బాలాయపల్లి మండలం నిండలి వద్ద కైవల్య నదిపై పురాతన కాజ్‌వే

❖ వెంకటగిరి పట్టణంలోని పాతకోట-కాంపాళెం మధ్యలో గొడ్డేరుపై ఉన్న కాజ్‌వే శిథిలావస్థకు చేరుకుంది. అప్రోచ్ రోడ్లు కోతకు గురికావడంతో మట్టితో పూడ్చి మమ అనిపించారు. వెలంపాళెం నుంచి చింతగుంటకు వెళ్లే రహదారిలోని గొడ్డేటి కాజ్‌వే పరిస్థితి ఇంతే. పాళెంకోట రహదారిలోని చప్టా స్థానంలో వంతెన నిర్మాణం ఆచరణలోకి రావడం లేదు.

ప్రతిపాదనలు పంపాం

గతంలో నిండలి కాజ్‌వే స్థానంలో వంతెన కోసం రూ.7 కోట్లతో ప్రతిపాదించాం. కాంపాళెం వద్ద వంతెనకు మరో రూ. 5 కోట్లు, నిడిగల్లు రైల్వేట్రాక్ దగ్గర రెండు వరుసల వంతెనకు రూ.3 కోట్లు, పాళెంకోట చప్టా స్థానంలో వంతెన అవసరమని నివేదికలు పంపాం. **- డాక్టర్ బాబు, రభ ఏఈ**

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046		సమయం
నాయుడుపేట: 80085 73970		10 AM
సూళ్లూరుపేట: 88979 08890		TO
వెంకటగిరి: 80085 73966		1 PM

కోట, న్యూస్‌టుడే: సమస్య: గూడలి సంగమేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ర.భ రోడ్డు మలుపు ఎల్ ఆకారంలో ప్రమాదకరంగా ఉంది. ప్రమాదాలు జరగకుండా ఉండేలా మలుపునకు ఇరువైపుల రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **- బాలయ్య, వాహన చోదకుడు**

సమాధానం: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.
- మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

పొర్లుకట్టల గాడులు పూడ్చివేత

స్పందనకు వందనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: చిగురుపాడు గ్రామంలో స్వర్ణముఖిలో ఇసుక తవ్వకాలు కోసం పొర్లుకట్టలకు తీసిన గాడులను సోమవారం జలవనరులు శాఖ అధికారులు స్థానికులతో కలిసి పూడ్చేశారు. ఈనాడులో కథనాలు రావడంతో స్పందించిన అధికారులు ఎట్టకేలకు తాత్కాలికంగా మట్టి నింపి వాహనాలు నదిలోకి వెళ్లకుండా చేశారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

నాయుడుపేట పట్టణం: నాయుడుపేట తహసీల్దారు, పురపాలక సంఘం వద్ద సోమవారం స్థానిక మహాలక్ష్మీనగర్ గిరిజనులు నిరసన తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కాలనీవాసులు కార్యాలయాల వద్దకు చేరుకుని తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. అధికారులకు వినతిపత్రాలు అందించారు. సీఐటీయూ నాయకులు అబ్దుల్ హఫీజ్, ముకుంద పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ఓజిలి, న్యూస్‌టుడే: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అరుణమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి అధికారులు శాఖల వారిగా సమీక్షించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, మురికి నీటి కాల్వలు పురోగతిపై చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు పట్ల పంచాయతీ కార్యదర్శులు దృష్టిపెట్టాలని ఎంపీడీవో తెలిపారు. శాఖల వారిగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

చేనేత బాధితులకు నిత్యావసరాల పంపిణీ

డక్కిలి, న్యూస్‌టుడే: తుపాన్‌తో మగ్గం గుంతల్లో తేమ చేరి పనులు సాగని చేనేత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం గుర్తించుకోవాలని తెదేపా సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు అన్నారు. డక్కిలి మండలం మార్గంగుంటలో 132, మోపూరు క్రాస్‌లో 20 చేనేత కుటుంబాలకు 50 కిలోల బియ్యం, కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు, ఉల్లగడ్డలు, కిలో చక్కెర చొప్పున తహసీల్దారు మోపూరు శ్రీనివాసులు తదితరులతో కలసి పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించండయ్యా!

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జగనన్న కాలనీ వాసులు సోమవారం జరిగిన పీజీఆర్‌ఎస్‌లో సమస్యలు విన్నవించారు. కాలనీలో మురికి కాలువలు, రోడ్లు లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే రోడ్లు జలమయంగా మారుతున్నాయని వివరించారు. క్రిమి కీటకాలు ఇళ్లలోకి వస్తున్నాయని వాపోయారు. కమిషనర్ చిన్నయ్య మాట్లాడుతూ ఆ ప్రాంతాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడిగా శ్రీపతిబాబు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో అగ్రహారపేటకు చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శ్రీపతిబాబు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యారు. తెదేపాలో తెలుగు యువత నాయకుడిగా, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకుడిగా పార్టీలో సేవలు అందించారు. సూళ్లూరుపేట నియోజకవర్గం పార్టీ టికెట్ ఆశించినా చివరిలో అవకాశం చేజారింది. దీంతో ఆయన సేవలకు గుర్తింపుగా పార్టీ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించింది.

శివపార్వతుల కల్యాణం

డక్కిలి: స్తంభాలగిరి ఈశ్వరయ్య దేవస్థానంలో కార్తిక నెలను పురస్కరించి సోమవారం రాత్రి పార్వతీ పరమేశ్వరులకు కల్యాణం నిర్వహించారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

సిబ్బంది వేధింపులపై ఫిర్యాదు

నాయుడుపేట పట్టణం: స్థానిక ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయం సిబ్బంది పాలసీదారులు, ఏజెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం ఏజెంట్ల సంఘం తరుపున సీనియర్ బ్రాంచి మేనేజరు సుధీర్‌కు వినతిపత్రం అందించారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్ నాయకులు, నాయుడుపేట, వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రాంతాల ఏజెంట్లు పాల్గొన్నారు.

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 28/2018
O.S.No.82/2016

చిట్టమూరు సురేష్ రెడ్డి ... డి.హెచ్.ఆర్.
VS
మోరంరెడ్డి ఆదిరెడ్డి ... జె.డి.ఆర్.
తండ్రి: బక్కా రెడ్డి, దేవులపల్లి గ్రామం, డక్కిలి మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ప్రస్తుతం తిరుపతి జిల్లా.

వేలం ప్రకటన

డిక్రీ హోల్డరుకు పై E.Pలో బాకీ రాబట్టుకొనుటకు జడ్జిమెంట్ డెటరుకు చెందిన కింద కనబరచిన షెడ్యూలుని కనబరచిన ఆస్తిని 28-11-2025 తేదీ పై కోర్టులో ఉదయం 10.30 గంటల నుండి బహిరంగ వేలము వేయబడును. షెడ్యూలు దాఖల ఆస్తిని కొనదలచిన వారు ఈ వేలంపాటలో పాల్గొని సదరు ఆస్తిని కొనవచ్చును.

షెడ్యూలు

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా (పూర్వం) రిజిస్ట్రేషన్ (ప్రస్తుతం తిరుపతి జిల్లా, వెంకటగిరి సబ్-రి - వెంకటగిరి మున్సిపాలిటీ - వెలంపురం గ్రామ రెవిన్యూ - సర్వేనెం.109/10 లో య.1.18 సెంట్లులో క్రాస్ రోడ్డు. అర్.యస్.రోడ్ డోర్ నెం.5-112 అర్.సి.సి. మిద్దెఇల్లు మరియు స్థలమునకు హద్దులు

హద్దులు

తూర్పు : వెంకటగిరి రోడ్, ఉత్తరం : వడ్డపూడు కిష్టయ్య భూమి, పడమర : శ్రీమంతుల ఈశ్వరా అనార్ ఖాళీ స్థలం, దక్షణం : పెనల రంగనాథ శెట్టి ఖాళీ స్థలం

విస్తీర్ణం

తూర్పు 66 అడుగులు వెడల్పు, ఉండు 8.5 అడుగులు వెడల్పు, విస్తీర్ణం 544.5 చ.అ.లు లేక 60.5 చ.గ.లు (50.62 చ.మీ.) స్థలములో నిర్మించిన 650 చ.అ.లు ఆర్.సి.సి. క్రింది అంతస్తు మిద్దె ఇల్లు, మరియు 500 చ.అ.లు ఆర్.సి.సి. మొదటి అంతస్తు మిద్దె ఇల్లు మరియు 120 చ.అ.లు ఆర్.సి.సి. రెండవ అంతస్తు మిద్దె ఇల్లు మరియు దోడి, మోటారు, కరెంటు మీటర్లు సర్వీసు నెం. ... నెం.539 మరియు 331 తో సహా.

.. డి.హెచ్. ఆర్. విలువ రూ.12,00,000/-
అమీనా విలువ రూ. 15,00,000/-
ఇట్లు
జి.హరనాథ రెడ్డి, బి.కాం, బి.యల్
డిక్రీ హోల్డరు అడ్వకేట్,
వెంకటగిరి, సెల్ నెం. 9440726775

చెట్టు కొమ్మలు విరిగి.. ప్రమాదకరంగా మారి

నాయుడుపేట తుమ్మూరు వద్ద జాతీయ రహదారిపై చెట్ల కొమ్మలు విరిగి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు రోడ్డుపైకి చొచ్చుకొచ్చి విరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. నిత్యం కోట, వాకాడు, చిట్టమూరు, ఓజిలి, గూడూరు మార్గాల నుంచి బస్సులు, ద్విచక్ర వాహనాలు ఈ మార్గంలోనే నడుస్తుంటాయి. జాతీయ రహదారి నిర్వహణ అధికారులు కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

కాలువ ఇలా... నీరు సాగేదెలా?

గూడలి మీదుగా వెళ్తున్న తెలుగు గంగ ఐదో బ్రాంచీ కాలువ పూర్తిగా చెట్లతో నిండి మూసుకుపోయింది. దీంతో గంగ నీరు పారే అవకాశం లేకుండా పోయింది. ఆయకట్టు రైతులు వినతి చేస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. గతంలో తప్పని పరిస్థితుల్లో అన్నదాతలే సొంత నిధులతో చెట్లను తొలగించుకున్నారు. అయినప్పటికీ మళ్లీ యథావిధిగా చెట్లు మొలిచాయి. అధికారులు స్పందించి చెట్లను తొలగించాల్సి ఉంది. ఈ విషయమై గంగ అధికారులు మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. **- కోట, న్యూస్‌టుడే**

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

విద్యార్థినులను జ్ఞాపికలతో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరగలి ఉన్నత పాఠశాల విద్యార్థినులు తిరుపతిలో వృత్తి విద్యా విభాగంలో ఇటీవల నిర్వహించిన నైపుణ్య పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సోమవారం తెలిపారు. ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ విభాగంలో పదో తరగతి విద్యార్థినులు ఎస్‌కే సమీరతేజ, ఎ.భూమిక వైర్‌లెస్ ఈవీ ఛార్జింగ్ ప్రాజెక్టును ప్రదర్శించి మొదటి బహుమతిని పొందారని చెప్పారు. విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.

విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: 69వ స్కూల్ గేమ్స్ పోటీల్లో గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎ.బి.భారతి తెలిపారు. పాఠశాలలో సోమవారం విద్యార్థులను పీడీ పి.భాస్కర్‌తో కలిసి అభినందించారు. నెల్లూరులో జరిగిన హాకీ పోటీల్లో అండర్-17 విభాగంలో బి.మహేంద్ర, యు.సంతోష్, కె.వెంకటేశ్వర్లు, అండర్-14 విభాగంలో హరిహరన్ ప్రతిభ చాటారు. అండర్-17 కబడ్డీలో పి.జాషువా, అండర్-14 వాలీబాల్‌లో జె.ప్రణీత్ సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన M/s. Union Bank of India, Chillakuru Branch, rep. by its Branch Manager వారు ఇచ్చిన వివరముల మేరకు అందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కి కస్టమర్ అయిన శ్రీ లింగారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తండ్రి జయరామిరెడ్డి, శ్రీ వెంకటరమణ కాంప్లెక్స్, 5/8/178, ఓల్డ్ బి.ఎం.ఆర్.నగర్, ఎల్.ఎ.సాగరం, నాయుడుపేట-524126 అనువారికి హక్కు అనుభవములో ఉన్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా వుంచి ఋణ సౌకర్యం పొందుటకు నా క్లయింట్‌ను సంప్రదించినారు. సదరు లింగారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని జేష్టాది నాగేంద్రనాథ్ తండ్రి వెంకటరమణ అనువారివద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 19-10-2020 డాక్యుమెంటు నెం. 2562/2020 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు లింగారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు అనగా రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 26-03-2014 డాక్యుమెంటు నెం. 567/2014 మరియు డీసియొక్క రద్దు పత్రం తేది: 21-07-2014 డాక్యుమెంటు నెం. 1185/2014 మరియు స్థిరాస్తి అస్వాధీన ఆడమానం అప్పు పత్రం తేది: 13-10-2005 డాక్యుమెంటు నెం. 2116/2005 మరియు డీసియొక్క చెల్లు రశీదు తేది: 20-03-2014 డాక్యుమెంటు నెం. 777/2014లను జిరాక్స్ తీసుకొను నిమిత్తం తేది: 07-11-2025న తన నివాసం నుండి నాయుడుపేట సెంటర్‌లో వున్న జిరాక్స్ షాపునకు పోవుచుండగా మార్గమధ్యములో ఒరిజినల్ రిజిష్టర్డు విక్రయపత్రం నెం. 567/2014 మరియు చెల్లు రశీదు పత్రం నెం. 777/2014లు పోయినవని, చుట్టుపక్కల ఎంత వెతికిన డాక్యుమెంట్లు దొరకలేదని తెలియజేయుచున్నాడు. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లు నెం. 567/2014 మరియు నెం. 777/2014లు ఎవరికైనను దొరికిన యెడల సదరు లింగారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అప్పగించవలసినదిగా కోరడమైనది. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి హక్కులుగానీ, ఆడమానములు గాని మరియు ఏ ఇతరములైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. లేనిచో నా క్లయింట్ M/s. Union Bank of India, Chillakuru బ్రాంచి వారు సదరు లింగారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి గారికి ఋణము మంజూరు చేసెదరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రెవెన్యూ డిస్ట్రిక్టు, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, నాయుడుపేట సబ్ డిస్ట్రిక్టు, నాయుడుపేట మండలం, నాయుడుపేట మునిసిపాలిటీ, 6వ వార్డు, 8వ బ్లాకు, ఎల్.ఎ.సాగరం పూర్వం అగ్రహారపేట గ్రామ పొలములోని సర్వే నెం. 67-6బిరు పూరా య. 0.39లులోని డోర్ నెం. 6-8-48/1కు గల మిద్దెను తీసివేసి ఖాళీ స్థలమును నేను కొనుగోలు చేసి, నా స్వార్జితమై, నాకు హక్కు, అనుభవం కలిగి నీకు నేను విక్రయించే 1వ ఐటం ఖాళీ స్థలమునకు హద్దులు, కొలతలు: **తూర్పు:** గుజ్జం వెంగమ్మ స్థలం. ఈ దిశ కొలత 117 అ.లు. **దక్షిణం:** సర్వే నెం. 111కు లోని భూమి. ఈ దిశ కొలత 67 1/2 అ.లు. **పడమర:** కొండూరు కృష్ణమరాజు స్థలం. ఈ దిశ కొలత 117 అ.లు. **ఉత్తరం:** 2వ ఐటం స్థలం. ఈ దిశ కొలత 62 అ.లు. ఈ హద్దులు, ఈ కొలతలు గల 7576 చ.అ.లు లేక 105 అంకణములా 16 చ.అ.లు లేక 841.77 చ.గ.లుకు మూర్చు 707.09 చ.మీ.లు గల స్థలమున్నూ.

1వ ఐటం ఖాళీ స్థలమునకు ఉత్తరం వైపున నుండి 2వ ఐటం మూక్కోణాకార ఖాళీ స్థలమునకు హద్దులు, కొలతలు. **తూర్పు:** గుజ్జం వెంగమ్మ స్థలం. ఈ దిశ కొలత 34 1/2 అ.లు. **దక్షిణం:** 1వ ఐటం స్థలం. ఈ దిశ కొలత 62 అ.లు. **ఉత్తరం:** శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు. ఈ దిశ కొలత 74 అ.లు. ఈ హద్దులు, ఈ కొలతలు గల 1069 చ.అ.లు లేక 14 అంకణములా 61 చ.అ.లు లేక 118.77 చ.గ.లుకు మూర్చు 99.77 చ.మీ.లు గల స్థలమున్నూ.

చల్లా సాయికృష్ణారెడ్డి, B.Com., LL.M.,
అడ్వకేట్, డోరు నెం. 15-6-69, 1వ అంతస్తు, మహాత్మా జ్యోతిరావ్‌పూలే బొమ్మ దగ్గర, మినీ బైపాస్, వెంకటరామాపురం, నెల్లూరు సిటీ-1. సెల్: 99890 49947

తైక్వాండో విజేతలకు బహుమతులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట అంబేడ్కర్ భవనంలో ఆదివారం రాత్రి జిల్లా స్థాయి తైక్వాండో కొరికి, పూమ్సే పోటీలను స్థానిక డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబి ప్రారంభించారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాత్రి ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నిర్వాహకులు బహుమతులు అందించారు. రాష్ట్ర స్థాయి పోటీలు కాకినాడలో ఈనెల 14, 15వ తేదీల్లో జరుగనున్నాయి. తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మనీష, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షుడు ముఖేష్, కోశాధికారి శ్రీకాంత్, కోచ్ ఉయ్యాల ప్రవీణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న డీఎస్పీ చెంచుబాబు, తదితరులు

వేగంగా జలాశయం పనులు

• వేసవిలో తీరనున్న సమస్య

నాయుడుపేట న్యూస్‌టుడే: మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలిలో ఉన్న పారిశ్రామిక వాడల్లో నీటి సమస్య ఈ వేసవిలో తీరనుంది. తెలుగుగంగ నుంచి నీటి సరఫరా కోసం చేపట్టిన ఏడీబీ పనులు కొలిక్కి వచ్చాయి. ఇప్పటి వరకు నీటి సమస్య ఎదుర్కొంటున్న మేనకూరు, అత్తివరం పారిశ్రామివాడల్లోని పరిశ్రమలు యాజమాన్యాలకు ఊరట కలగనుంది.

● రెండు పారిశ్రామిక వాడల్లో 120 వరకు భారీ, మధ్య చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఉత్పత్తులకు అవసరమైన నీటి లభ్యతకు సంబంధించి జలవనరులు స్థానికంగా లేకపోవడంతో కొన్నేళ్లగా పరిశ్రమలు నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు నుంచి నీటిని ట్యాంకర్లు ద్వారా కొనుగోలు చేయాల్సివచ్చేది. వేసవిలో నీటి సమస్య అధికంగా ఉంటుంది.

ద్వారకాపురం వద్ద రిజర్వాయర్ పనులు

వైకాపా కక్ష సాధింపుతో ఆగిన పనులు

పరిశ్రమలకు శాశ్వత నీటి వసతి కల్పించే ప్రయత్నాల్లో 2017లో తెదేపా ప్రభుత్వం ఏడీబీ నిధులతో బాలాయపల్లి మండలం ఊట్లపల్లి సమీపంలో తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీటి సరఫరా చేసేందుకు ఊట్లపల్లి వద్ద స్లూయిస్, సంపు, షెడ్డు, ద్వారకాపురం సమీపంలో ఎలివేటెడ్ స్టోరేజీ రిజర్వాయర్, పంపింగ్ స్టేషన్, తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి పైపు లైను పారిశ్రామిక వాడల్లో అంతర్గత పైపు లైన్లు, ట్యాంకుల నిర్మాణ పనులు చేపట్టారు. 70 శాతం వరకు అప్పట్లో పనులు పూర్తి చేశారు. చివరి దశలో 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజకీయ కక్ష సాధింపుతో ఎక్కడ పనులు అక్కడే నిలిపేశారు. దీంతో ఐదేళ్లపాటు పారిశ్రామికవేత్తలు నీటి కోసం ఇబ్బందులు పడ్డారు.

మళ్లీ ఏడీబీ పనులు ప్రారంభం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఏడీబీ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. సంపు, సమ్మర్ స్టోరేజీ నిర్మాణం పనులన్నీ దాదాపు పూర్తి కావచ్చాయి. వచ్చే వేసవి నాటికి పరిశ్రమలకు నీటిసరఫరా చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లా పరిధిలో ఉన్న పరిశ్రమలకు తెలుగు గంగ నుంచి ఒక టీఎంసీ నీటిని వాడుకునే విధంగా కొన్ని నెలల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో భాగంగా మేనకూరు అత్తివరం పారిశ్రామికవాడలకు 0.27 టీఎంసీలు నీటి సరఫరా చేయనున్నారు. వారం రోజుల క్రితం పైపులైను ద్వారా పారిశ్రామిక వాడకు పరిశీలనలో భాగంగా మొదటిసారి నీటి విడుదల చేసినట్లు ఏపీఐఐసీ డీజెడ్ఎం రాంబాబు తెలిపారు.

కొలిక్కి వచ్చిన పంపింగ్ స్టేషన్ పనులు

నీటి పథకాలు వివరాలు	పారిశ్రామిక వాడలు: మేనకూరు, అత్తివరం	ఉద్దేశం: తెలుగు గంగ నుంచి నీటి సరఫరా
ఎన్ని టీఎంసీలు: 0.27	నిధులు: ఏడీబీ	అంచనా వ్యయం: రూ119.4 కోట్లు

వన మహోత్సవం

పాల్గొన్న గురుకుల బాలురు కళాశాల విద్యార్థులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: నగరవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలుర కళాశాలకు చెందిన విద్యార్థులు వన మహోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో ఉసిరి మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చెన్నకేశవులు, డిప్యూటీ రేంజర్ అధికారి విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నాయుడుపేట పట్టణం: నాయుడుపేట సప్తగిరి మిల్లు వద్ద శ్రీకాళహస్తి రోడ్డుపై సోమవారం ప్రైవేటు బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో శివ(35) అనే యువకుడు మృతిచెందగా.. శ్రావణి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పెళ్లకూరు మండలం అర్దమాలకు చెందిన శివ తన ద్విచక్ర వాహనంపై శ్రావణి అనే మహిళను ఎక్కించుకుని నాయుడుపేటకు వస్తుండగా ఎదురుగా ప్రైవేటు బస్సు ఢీకొంది. శివ అక్కడికక్కడే మృతిచెందాడు. మహిళను నెల్లూరుకు తరలించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి.. పూతలపట్టు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి ఢీకొనడంతో మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. దొరవారిసత్రం మండలం టి.కండ్రిగకు చెందిన ప్రభాకర్(42) సోమవారం వేలూరుకు మోటారు సైకిల్‌పై వెళ్తూ.. రంగంపేటక్రాస్ పైవంతెన వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్నారు. దీంతో అక్కడికక్కడే ప్రభాకర్ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం.. గూడూరు పట్టణం: గూడూరు మండలం పాలిచెర్ల గ్రామానికి చెందిన ఏలేషా ఈ నెల 6వ తేదీ నుంచి కనిపించడం లేదని భార్య మస్తానమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 6న పింఛను వెరిఫికేషన్‌కి తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాడని, అప్పటి నుంచి కనిపించడం లేదన్నారు.

శ్రద్ధాంజలి

శ్రీ దిగదారి వెంకట సుబ్బయ్య గారు
Retd. గ్రామ పంచాయతీ కార్యదర్శి
మనసున్న మంచి మనిషి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన ప్రేమమూర్తి, మా ఇంటి దైవం శ్రీ దిగదారి వెంకట సుబ్బయ్య గారు
తేది: 31-10-2025 శుక్రవారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
పెద్దకర్మ: తేది: 12.11.2025 బుధవారం
ఉ॥10.00 గం॥లకు వెంకటగిరి టౌన్, బందెలదొడ్డి వీధిలోని మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది.
ఇట్లు
కుమారుడు: దిగదారి శివ శ్రీనివాసరావు
మరియు కుటుంబ సభ్యులు, వెంకటగిరి
గమనిక: సమయాభావం వలన పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

దశ తిరగనున్న పర్యాటకం

విశాఖ అందాలు... ప్రకృతి సొబగులే ప్రధాన ఆకర్షణ | **భాగస్వామ్య సదస్సుపై ఆశాభావం**

పెట్టుబడులు వచ్చే ప్రాజెక్టులు ఇవీ
- టూరిజం రిసార్టులు, హోటళ్లు
- ఎకో ప్రాజెక్టులు
- అడ్వెంచర్ టూరిజం
- వాటర్ స్పోర్ట్స్
- వెల్‌నెస్ టూరిజం
- అడ్వెంచర్ స్పోర్ట్స్

విశాఖలో ప్రస్తుతం ఇలా

హోటళ్లు	సంఖ్య	వాటిల్లో గదులు
స్టార్	24	2056
నాన్‌స్టార్	124	3626
ఏపీటీడీసీ	1	41

★ భవిష్యత్తులో ఇవి రెట్టింపు అవుతాయనేది అంచనా.

ఈనాడు, విశాఖపట్నం: గూగుల్ సిటీగా, ఏఐ నగరంగా విశాఖ రూపుమారనుంది. ఇదే తరుణంలో పర్యాటకంగానూ ఎన్నో సౌకర్యాలు పెరగనున్నాయి. విశాఖలో ఈ నెల 14, 15న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'లో ఆతిథ్య, పర్యాటక రంగంలో భారీ పెట్టుబడుల వస్తాయని అంచనా. విశాఖ కేంద్రంగా రూ.పది వేల కోట్ల ప్రాజెక్టులు ఆరంభించాలన్నది లక్ష్యం. జిల్లాలో పెట్టుబడులకు అనువైన అంశాలపై పర్యాటకశాఖ ప్రధాన కార్యాలయంలో పెట్టుబడిదారులు సంప్రదిస్తున్నారు. ఎక్కువగా భీమిలి నియోజకవర్గం, ఆర్కే బీచ్ ప్రాంతాలపై దృష్టిసారించారు.

▸▸ గమ్య నగరం విశాఖ సహజసిద్ధ వనరులకు పెట్టింది పేరు. చుట్టూ కొండలు, అనువైన సముద్ర తీరం పర్యాటకానికి ఊతమిస్తుంది. నగరీకరణ పోకడల నేపథ్యంలో ఆ తరహా ప్రాజెక్టుల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. పర్యాటకశాఖ అధికారులు అందుకు అనువైన స్థలాలు ఎంపిక చేసి నివేదికలను కలెక్టరుకు అందించారు. ప్రస్తుతం 300 ఎకరాలుండగా.. మరో 300 ఎకరాలు అదనంగా అవసరమంటున్నారు.

ఆయా సంవత్సరాల్లో సందర్శకుల రాక ఇలా..

సంవత్సరం	పర్యాటకులు
2023	2,01,74,264
2024	2,04,88,259
2025 ఇప్పటివరకు	1,38,54,048

▸▸ భీమిలి మండలం అన్నవరంలో రూ.వందల కోట్లతో ఇప్పటికే ఒబెరాయ్, మేఫెయిర్ ప్రాజెక్టులు సాగుతున్నాయి. వీటితో పాటు మరికొన్ని రిసార్టులు రానున్నాయి. భీమిలి మండలం కొత్తవలస కొండపై రూ.1000 కోట్ల పెట్టుబడితో భారీ పర్యాటక ప్రాజెక్టు రానుంది. దీనికి సీఐఐ సదస్సులో ఒప్పందం జరగనుంది.

ఉజ్వల భవిష్యత్తు: విశాఖ కేంద్రంగా గూగుల్ డేటా సెంటర్, ఏఐ సెంటర్లు, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల కార్యకలాపాలు విస్తరిస్తే పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. పర్యాటక, ఆతిథ్యరంగంలో భారీ పెట్టుబడులను ఆశించొచ్చు. ఆ దిశగానే ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తుంది. అందుకు తగ్గ వనరులు విశాఖలో ఉన్నాయి.

– ఎంవీ పవన్‌కార్తిక్, కార్యదర్శి, ఏపీ టూరిజం ఫోరం

ఉత్సాహంగా కేక్ మిక్సింగ్

కార్యక్రమంలో పాల్గొన్న డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సిబ్బంది

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సూర్యబాగ్ వద్ద గల 'హోటల్ డాల్ఫిన్'లో సోమవారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఇందుకోసం 16 రకాల డ్రైఫ్రూట్స్, డ్రైనట్స్‌ను 250 కిలోలు సిద్ధం చేసి వైన్‌తో మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ మిక్సింగ్ చేసిన కేకును నెల రోజుల పాటు నిల్వ ఉంచి ప్లమ్ కేకు తయారు చేస్తామన్నారు. తర్వాత హోటల్‌కు వచ్చే కస్టమర్లకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందిస్తామని పేర్కొన్నారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ డి.వి.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్వామ్ తీరంలో ఐఎన్ఎస్ సహ్యాద్రి నౌక

బహుళపక్ష విన్యాసాల్లో ఐఎన్ఎస్ సహ్యాద్రి

సింధియా, న్యూస్‌టుడే : బహుళపక్ష సముద్ర విన్యాసాల్లో పాల్గొనేందుకు ఈనెల 9న భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక 'ఐఎన్ఎస్ సహ్యాద్రి' వెళ్లిందని సోమవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఉత్తర పసిఫిక్‌లోని గ్వామ్ తీరానికి చేరుకున్న సహ్యాద్రి నౌక 'మలబార్' పేరిట హార్బర్, సీ ఫేజ్‌ల్లో జరగనున్న విన్యాసాల్లో తన రక్షణ సంపత్తితో కూడిన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించబోతుందని నేవీ వర్గాలు పేర్కొన్నాయి. సహ్యాద్రి నౌక ఇప్పటికే పలు ద్వైపాక్షిక, బహుళపక్ష విన్యాసాల్లో పాల్గొనడంలో చురుకైన పాత్రను పోషించినట్టు వివరించాయి.

ఐటీకి 'కూటమి' దన్ను

రాయితీలు, ప్రోత్సాహక బకాయిలు రూ.125 కోట్లు విడుదల

ఈనాడు–విశాఖపట్నం: ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించి కొన్నేళ్లుగా వివిధ రకాల రాయితీలు, ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం స్పందించి బకాయిల్లో రూ.125 కోట్లు తాజాగా విడుదల చేసింది. రాయితీలు, ప్రోత్సాహకాలను గత వైకాపా ప్రభుత్వంలో సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్ పెట్టారు. ఈ పెండింగ్‌లో ఉన్న వాటిలో 50 శాతం బకాయిలను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చింది.

ఐటీకే రూ.60 కోట్లకుపైగా: కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ప్రోత్సాహకాల్లో ఐటీ కంపెనీలకు సంబంధించినవే రూ.60 కోట్లకుపైగా ఉన్నాయి. విశాఖ ఐటీ హిల్స్‌పై చిన్నపెద్దా కంపెనీలు 150 వరకు ఉన్నాయి. గతంలో తెదేపా హయాంలో డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్కు (డీటీపీ) పాలసీని ప్రవేశపెట్టింది. వైకాపా అధికారంలోకి రాగానే రద్దు చేసింది.

▸▸ **చొరవకు కృతజ్ఞతలు:** దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావడం, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాల బకాయిలు చెల్లించడం ఐటీ పరిశ్రమల్లో విశ్వాసాన్ని పెంచుతుంది. ఇలాంటి నిర్ణయాలు విశాఖను భారత సిలికాన్ కోస్ట్‌గా నిలబెట్టడానికి ఉపయోగపడతాయి. రాయితీలు, ప్రోత్సాహకాల విడుదలకు చొరవ చూపిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ కార్యదర్శి కాటంనేని భాస్కర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

– కొసరాజు శ్రీధర్, ఏపీడీటీఐ నెట్‌వర్క్ ఛైర్మన్

విశాఖ ఐటీ పార్కులో దరఖాస్తు చేసుకునే కంపెనీలకు సగం అద్దెకే భవనాలు ఇవ్వడంతోపాటు, ఇంటర్నెట్, నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించేవారు. ఏడాది పాటు ఒకరి ఉద్యోగం కల్పిస్తే రూ.లక్ష ఆ కంపెనీలకు ప్రోత్సాహకంగా ఇచ్చేవారు. కొవిడ్ సమయంలో కంపెనీలకు విద్యుత్ ఎండీ ఛార్జీలు (హెచ్‌పీకి రూ.450), ప్రాపర్టీ ఛార్జీలు రద్దు చేస్తామని స్వయాన అప్పట్లో జగన్ హామీ ఇచ్చి వదిలేశారు. ఇప్పుడు ఈ వర్గాల వారందరికీ కూటమి ప్రభుత్వం నిర్ణయంతో ఊరట కలుగుతోంది.

కట్టు కథలతో నెట్టుకొచ్చిన వైకాపా

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుషికొండ ఐటీ పార్కును నిర్లక్ష్యం చేసింది. ఐటీ హిల్స్‌పై ఉన్న 86 కంపెనీలకు సంబంధించి రూ.22కోట్లు బకాయిలు పెట్టింది. 'ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల విడుదల చేయలేకపోతున్నాం, ఎన్నికలవగానే చెల్లిస్తాం' అంటూ అప్పట్లో మంత్రిగా ఉన్న అమర్‌నాథ్ వాగ్దానాలు చేసి చేతులెత్తేశారు. ఏటా సీఎఫ్ఎంఎస్ నెంబరు మార్చడమే తప్ప రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా కట్టు కథలతో నెట్టుకొచ్చారు. ఐటీ కంపెనీల్లో పనిచేసే పరోక్ష సిబ్బందికి ఒక బస్సు ఏర్పాటు చేయమని కోరినా నాడు వైకాపా ప్రభుత్వం దృష్టిసారించలేదు.

'అమ్మా క్షమించు.. అనుకున్నది సాధించలేకపోయాను'

లేఖ రాసి యువకుడి బలవన్మరణం

సంపత్‌కుమార్ (పాతచిత్రం)

గురుద్వారా, న్యూస్‌టుడే: నేను అనుకున్నది సాధించలేకపోయాను. బతకడానికి నగరానికి వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. చివరి సారి నిన్ను చూడకలేపోతున్నా. క్షమించు అమ్మ' అంటూ లేఖ రాసి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ద్వారకా పోలీస్‌స్టేషన్ ఎస్సై ధర్మేంద్ర తెలిపిన వివరాలివి. ఎంబీయే చేసిన శ్రీకాకుళం జిల్లా కొర్లాం గ్రామానికి చెందిన సంపత్‌కుమార్(31) ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలనే ఆశయంతో కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి మధురానగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు దిగాడు. ఉద్యోగం రాక డబ్బులు లేక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం తన గదిలో ఉంటున్న మిత్రుడు వెళ్లిపోయాక ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆదివారం అర్ధరాత్రి తన స్నేహితుడు తిరిగి ఇంటికొచ్చి చూడగా వేలాడుతూ విగతజీవిగా కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ద్వారకా సీఐ డి.వి.రమణ, ఎస్సై ధర్మేంద్ర ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో చనిపోతున్నానంటూ సంపత్‌కుమార్ రాసిన సూసైడ్ నోట్‌ను గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

బ్యాంకింగ్ రంగం.. అవకాశాల గని!

★ యువత దృష్టిసారిస్తే ఉజ్వల భవిష్యత్తు
★ కరూర్ వైశ్యా బ్యాంకు ఎండీ రమేష్‌బాబు

ఈనాడు, విశాఖపట్నం: 'బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలను యువత కెరియర్‌గా ఎంచుకోవచ్చు. వీటిలో మంచి భవిష్యత్తు, విస్తృత అవకాశాలుంటాయి' అని కరూర్ వైశ్యా బ్యాంకు (కేవీబీ) ఎండీ, సీఈవో **రమేష్ బాబు** పేర్కొన్నారు. జాబ్ అంటే కేవలం క్లరికల్ ఉద్యోగమన్న ధోరణి నుంచి బయటకు రావాలని, ఎన్నో ఉన్నత పదవులు బ్యాంకింగ్ రంగంలో అధిరోహించొచ్చని చెప్పారు. రమేష్ బాబు స్వస్థలం విశాఖ. సోమవారం నగరంలోని ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయనేమన్నారంటే...

క్లర్క్‌గా చేరి.. ఉన్నత స్థాయికి ఎదిగి

నాన్న ఎస్‌బీఐలో పనిచేసేవారు. దీంతో ఆయనకు బదిలీ అయిన పలు ప్రాంతాల్లో నా చదువు సాగింది. ఇంటర్, డిగ్రీ విశాఖ బుల్లయ్య, ఏవీఎన్ కళాశాలల్లో పూర్తి చేశా. తొలుత ఎస్‌బీఐలో క్లర్క్‌గా చేరా. ప్రతిభతో అదే బ్యాంకులో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగా. అనంతరం కరూర్ వైశ్యా బ్యాంకు ఎండీగా ఎంపికయ్యా. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకొని, చక్కని సామర్థ్యంతో పనిచేస్తే ఎన్నో అవకాశాలు మన వద్దకే వస్తాయనేది ప్రతి ఒక్కరు గుర్తించాలి.

నేర్చుకోవాల్సిందే: ప్రస్తుతం యువత ముందు ఎన్నో రకాల అవకాశాలున్నాయి. ఒక్క క్లిక్‌తో ఎంతో సమాచారం కళ్లముందుకొస్తుంది. దాన్ని సమర్థంగా వినియోగించుకోవడంలోనే అంతా ఆధారపడి ఉంది. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధించే దిశగా ప్రయత్నించాలి. యువత నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు, పొదుపు అలవరచుకోవాలి. బ్యాంకింగ్ రంగంలో ఎన్నో విభాగాలున్నాయి. నచ్చిన విభాగంపై దృష్టిసారించి సబ్జెక్టు పెంచుకోవాలి. కొత్తగా బ్యాంకు సర్వీసులోకి వచ్చే వారు ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలి. ఈ సెక్టారులో ఎప్పటికప్పుడు వచ్చే మార్పులను గమనించాలి. కొత్త విషయాల మీద అవగాహన పెరగాలి. లేదంటే మన స్థానంలోకి వేరొకరు వస్తారు.

విశాఖలో: కేవీబీ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద విశాఖ నగర ప్రజల కోసం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. నాలుగు చోట్ల అందుకు అవసరమైన స్థలాలను గుర్తించాం. త్వరలో ఏర్పాటు చేస్తాం. అలాగే యువతకు అవసరమైన నైపుణ్యాల పెంపునకు శిక్షణిప్పిస్తాం. గంబీరం వద్ద ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు సేవలందిస్తున్న ఆసుపత్రిలో 16 ఇన్‌పేషెంటు గదులు, రెండు నర్సింగ్ విభాగాలు నిర్మించాం.

నృత్య సమ్మోహనం నగరంలోని ఎంజీఎం మైదానంలో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవం కనుల పండువగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది(చిత్రంలో). –న్యూస్‌టుడే, పెదవాల్తేరు

నేడు మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఈనెల 11వ తేదీన విశాఖ రానున్నారు. 12న ఉదయం 10 గంటలకు ఎంవీపీ కాలనీలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఆమె ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనున్నారు.

ఎంత పనిచేశావ్ శ్యామలా..

తండ్రి చేతిలో కొడుకు హతం 6లో

డబ్బులివ్వాలని వేధిస్తుండటంతో కర్రతో దాడి

మధురవాడకు మణిహారంగా వంతెన నిర్మాణం 6లో

'మినీరత్న' హోదా పత్రం అందుకున్న హెచ్ఎస్ఎల్

కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నుంచి మినీరత్న హోదా పత్రాన్ని అందుకుంటున్న కమొడోర్ గిరిదీప్‌సింగ్

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్‌కు 'మినీ రత్న' హోదా దక్కగా.. ఆ పత్రాన్ని సోమవారం సంస్థ సీఎండీ కమొడోర్ గిరిదీప్‌సింగ్ అందుకున్నారు. ఈ మేరకు దిల్లీలో జరిగిన 'డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ యూనిట్' సమావేశంలో కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా మినీరత్న హోదా ధ్రువీకరణ అందుకున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో కేంద్రమంత్రి 2025 ఏడాదిని 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించారు.

సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయులుగా గౌరవాన్ని దక్కించుకున్న వారు త్వరలో సింగపూర్ వెళ్లనున్నారు. విద్యా విధానాన్ని అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం అక్కడికి పంపనుంది. నగరం నుంచి గోపాలపట్నం మండలం లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మెట్టా మోహనరావు, గాజువాక మండలం అక్కిరెడ్డిపాలెం జెడ్పీస్కూల్ ఉపాధ్యాయుడు గుడిమెట్ల కుమార స్వామి సింగపూర్ వెళ్లనున్నారు. ఈనెల 27 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఇప్పటికే తత్కాల్‌లో పాస్‌పోర్టులు చేయించుకుని సిద్ధంగా ఉండాలని విద్యాశాఖ సూచించింది.

మెట్టా మోహనరావు

గుడిమెట్ల కుమార స్వామి

18 నుంచి మిల్లెట్లతో వంటల తయారీపై కార్యశాల

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: భారత మహిళా పారిశ్రామికవేత్తల సంఘం (ఎలిప్) ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు 'హ్యాండ్స్- ఆన్ మిల్లెట్' అంశంపై కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఎలిప్ అధ్యక్షురాలు కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సీతమ్మధార ఎలిప్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆరోగ్యకరమైన వంట పద్ధతులను ప్రోత్సహించడం, చిరుధాన్యాలు(మిల్లెట్ల)ను ఉపయోగించి పోషక విలువలతో కూడిన రుచికరమైన వంటకాలను తయారు చేయడంలో శిక్షణ ఇస్తామన్నారు. మిల్లెట్ కుకీలు, మఫిన్లు, పిజ్జాలు, కేక్స్ తయారీ నేర్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు 63014 41183 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

'పది' పరీక్ష ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు నవంబరు 13వ తేదీ నుంచి 25వ తేదీలోగా ఫీజు చెల్లించాలని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 26 నుంచి డిసెంబర్ 3లోగా రూ.50 అపరాధ రుసుముతో, డిసెంబరు 10 వరకు రూ.200తో, డిసెంబరు 15 వరకు రూ.500 అపరాధ రుసుంతో చెల్లించవచ్చన్నారు.



(c) eenadu

40వ అఖిల భారత టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీల ప్రారంభోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి.. సర్కిళ్ల వారీ పాల్గొన్న క్రీడాకారులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక వికాసానికి, దేహ దారుఢ్యానికి దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి అన్నారు. 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం విశాఖ ఎంవీపీకాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 14 తేదీ వరకు పోటీలు జరుగుతున్నాయన్నారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ఆవిష్కరించారు. అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మీ మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా దేహదారుఢ్యం అవసరమన్నారు. విశాఖ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ మాట్లాడుతూ దేశంలోని 14 తపాలా సర్కిళ్లకు చెందిన 129 మంది క్రీడాకారులు పోటీల్లో తలపడుతున్నారని చెప్పారు. మొదటిరోజు పురుషుల విభాగంలో పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ సర్కిళ్ల మధ్య, మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ సర్కిళ్ల మధ్య పోటీలు జరుగుతున్నాయి.

పురుషుల విభాగంలో తలపడుతున్న క్రీడాకారులు

భాగస్వామ్య సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు

★ 12న సీఎం చంద్రబాబు రాక ★ కలెక్టర్ హరేంధిరప్రసాద్ వెల్లడి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ కేంద్రంగా ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు ఈనెల 12వ తేదీ సాయంత్రానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సదస్సు సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 12వ తేదీ రాత్రికి విశాఖ చేరుకుని 13న సీఐఐ రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. అదేరోజు రాత్రి అతిథులకు సీఎం డిన్నర్ ఇస్తారని చెప్పారు. కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు విభాగాల అధికారులు భద్రతా పరమైన చర్యల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో డీజీపీ గోపినాథ్‌జెట్టి, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, డీసీపీలు మేరీప్రశాంతి, మణికంఠ చందోలు, సత్తిబాబు, లతా మాధురి, వెంకటరత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీజీపీ గోపీనాథ్‌జెట్టి, జేసీ మయూర్ అశోక్, కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు

మధురవాడకు మణిహారంగా వంతెన నిర్మాణం

శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తదితరులు

ఈనాడు కథనానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: ఆనందపురం- విశాఖపట్నం జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్లుగా నడక వంతెన నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న మధురవాడ, చంద్రంపాలెం ప్రాంతాల ప్రజల ఆకాంక్ష నెరవేరనుంది. 'ఈనాడు'లో ప్రచురించిన వరుస కథనాలకు యంత్రాంగం కదిలింది. సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వద్ద పై వంతెన కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.3.23 కోట్ల వ్యయంతో ప్రజల రాకపోకల కోసం నిర్మిస్తున్న వంతెన మధురవాడ ప్రాంతానికి మణిహారంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. చంద్రంపాలెం పాఠశాలలో చదువుతున్న సుమారు 3 వేల మంది చిన్నారులను దృష్టిలో పెట్టుకుని త్వరలో రానున్న మెట్రో ప్రాజెక్టు డిజైన్‌కు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో వంతెన నిర్మిస్తున్నామన్నారు. వంతెన నిర్మాణాన్ని అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. కార్యక్రమంలో చిక్కాల విజయబాబు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గౌరవ దివస్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో సోమవారం సాయంత్రం గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ గౌరవ దివస్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టి.సి.ఆర్. అండ్ టి.ఎం.) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణి మంద ప్రారంభించారు. అనంతరం రంపచోడవరం, పాడేరు బాలికలు థింసా నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. రంపచోడవరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా గిరిజన ఉత్పత్తులతో సంత ఏర్పాటు చేశారు. నగరవాసులు అధిక సంఖ్యలో సంతను సందర్శించారు.

థింసా నృత్యం ప్రదర్శిస్తున్న పాడేరు గిరిజన మహిళలు

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) న్యాయస్థానము, గాజువాక

E.P.No.41/2023 IN O.S.No. 133/2018

Between:
Sri Cheekati Mahalakshmi Naidu ...Decree Holder
And
Sri Sandrana Chinna Appa Rao ...Judgement Debtor

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తేది. 27.11.2025 ఉదయం గం.10.30 ని.లకు బహిరంగంగా వేలం వేయుటకు జారీచేసినందున వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి ముందు తేది. 27.11.2025 ఉదయం గం.10.30 ని.లకు మొదలుకొని సాయంత్రం గం.5.00ని.ల మధ్యకాలంలో వేలం జరుగును. కావున ఆసక్తి గలవారు స్వయంగా హాజరై వేలంలో పాల్గొనవచ్చునని మనవి.

క్రయాస్తి వివరము:

All that part and parcel of an RCC slabbed house bearing D.No. 32-4-44, Asst. No. 1088036100, water Tax Asst. No. 109956224 consisting of ground and first floor covered by S.No. 145/4-A of Tunglam village measuring an extent of 183.5 Sq yards or 153.430 Sq meters with Gajuwaka Mandal, Visakhapatnam District and bounded by: a plinth area of 1000 Sft situated at Tunglam village, Natayyapalem:
East: Property of Sandrana Sanyasi
South: Property of Sirasapalli Archana
West: Property of Sandrana Appa Rao
North: 6 feet road
Eastern edge: 33.0 feet or 10.82 meters;
Western edge: 48.6 feet or 14.78 meters;
Southern edge: 33.9 feet or 10.28 meters;
Northern edge: 50.6 feet or 15.39 meters.

❖కోర్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ గారి ఉజ్జాయింపు విలువ : Rs. 52,16,000/-
❖డిక్రీ హోల్డర్ గారి ఉజ్జాయింపు విలువ: Rs. 30,00,000/-
❖జెడీఆర్ గారి ఉజ్జాయింపు విలువ: Nill
❖వేలం తేది : 27.11.2025
❖తదుపరి వాయిదా: 05.12.2025

ఇంకను వివరములు తెలియవలసిఉన్న క్రింద తెలిపిన డిక్రీ హోల్డర్ గారి న్యాయవాది గారిని కలిసి పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

MALLA TULASI RAM
ADVOCATE AP/749/2008
Visakhapatnam. Cell: 93484 22444, 9490002727

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి, గాజువాక వారి కోర్టులో..

E.P. 98/2019 in O.S. No.73/2018

Between:
ఐయ్యప్పు అప్పారావు S/o అప్పన్న, D.No. 21-24-10, సీతానగరం, పెదగంట్యాడ పోస్ట్, విశాఖపట్నం-44. ...DHr
And
(1) జెర్రిపోతుల వెంకట రామారావు (Died)
(2) జెర్రిపోతుల ధనుంజయరావు S/o (లేటు) జెర్రిపోతుల వెంకట రామారావు, Door No. 20-29-6/5, సీతానగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం-44,
(3) జెర్రిపోతుల శారద W/o (లేటు) జెర్రిపోతుల వెంకట రామారావు,
-- rest do -- ...JDr

వేలం ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు డిక్రీ అమలుకై JDr యొక్క ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ ఆస్తిని, పై కోర్టుముందు తేది 05-12-2025న ఉదయం గం॥ 10.30 నిమిషములు మొదలుకొని బహిరంగ వేలం వేయుదురు. వేలంపాటలో పాల్గొన దల్చుకున్నవారు పై కోర్టులోగానీ, DHr గారి అడ్వకేట్ ఆఫీసులోగానీ భోగట్టా తెలుసుకొనవలెను. కాగా సదరు బహిరంగ వేలం పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం జరుపబడును. కావున ఆసక్తి కలవారు బహిరంగ వేలంలో పై తెలుపబడిన తేది మరియు సమయంలో పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాము.

వేలం వేయబడు షెడ్యూలు ఆస్తి:
విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ మండలం, GVMC పరిధి, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ వారి లిమిట్స్, S.No.53, ప్లాట్ నెం. 3704, R.No. 838, సంబంధించిన 107 చదరపు గజముల స్థలంలో G+2 అంతస్తులు గల ఇల్లు Door No. 20-29-6/5 కు గల హద్దులు: తూర్పు: 12 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 3705, పడమర: 100 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 3703.
డిక్రీ హోల్డర్ ఆస్తి విలువ: రూ. 45,00,000/-
ఆస్తి అమీను విలువ: రూ. 40,00,000/-
పై హద్దులు మధ్యస్థమైన ఆస్తి ఈ అమలు వేలం ఆస్తి అయ్యివున్నది.

BY ORDER
డి.వి. రామారావు, అడ్వకేట్
డో.నెం.24-08-13/3, ఉడా కాలనీ జంక్షన్, గాజువాక, విశాఖపట్నం-26.
సెల్: 9849595933, 9000996774, 8886881242
తేది. 10-11-2025 గాజువాక

12న ఆర్కే బీచ్‌లో, 17న గాజువాకలో ఐక్యతా మార్చ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 12న ఆర్కే బీచ్ రోడ్డులో, 17న గాజువాకలో ఐక్యతా మార్చ్ నిర్వహిస్తున్నట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. సోమవారం ఆయన బీచ్ రోడ్డులోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 14, 15 తేదీల్లో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో చేపట్టనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో సుమారు 400పైగా ఒప్పందాలు కుదురుతాయని, రూ.9లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు.

★ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైకాపాకు ఇష్టంలేదని విమర్శించారు. విశాఖలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో ర్యాలీలు నిర్వహించడం దీనికి ఉదాహరణ అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సీఎం పర్యటనకు రూ.7కోట్లు ఖర్చు చేసేవారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం రూ.25లక్షలు మాత్రమే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. బూతులు తిట్టిన వారికి నామినేటెడ్ పదవులు, హత్యలు చేసిన వారికి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత వైకాపాకే దక్కిందన్నారు. తెదేపాలో ఒకరిద్దరు చెడ్డవారు ఉంటే, వైకాపాలో ఒకరిద్దరు మాత్రమే మంచివారు ఉన్నారని పేర్కొన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్, చిత్రంలో పరశురామరాజు, గండి బాబ్జీ తదితరులు

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.ఎస్.నాయుడు

విశాఖ లీగల్, పటమట, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది పి.ఎస్. నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో దాఖలయ్యే అన్ని క్రిమినల్ కేసుల్లో ప్రభుత్వం తరపున ఆయన వాదిస్తారు. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందిస్తున్నారు. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, సభ్యులు హర్షం ప్రకటించారు.

కార్తిక దీపం.. దేదీప్యం..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం పుడా పార్కు ఎదురు ఎంజీఎం మైదానంలో కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలి రావడంతో మైదానం కిటకిటలాడింది. ముందుగా వేదపండితులు వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ కార్తిక మాసం దీపోత్సవానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. శివుడి స్మరణతో సకల శుభాలు కలుగుతాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వేలాది మంది మహిళలు పక్కపక్కనే కూర్చుని దీపాలు వెలిగిస్తుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బ్యాచ్‌ల వారీగా కూర్చోబెట్టి.. మధ్యలో తాళ్లు కట్టి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దీపోత్సవం చేయించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన శ్రీనివాసుడి కల్యాణం నృత్య రూపకం ఆకట్టుకుంది.

హాజరైన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

తండ్రి చేతిలో కొడుకు హతం

డబ్బులివ్వాలని వేధిస్తుండటంతో కర్రతో దాడి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని వేధించిన కుమారుడిని తండ్రి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. విశాలాక్షినగర్ పరిధి చలపతినగర్‌లో నివాసం ఉంటున్న ఎలుదూటి లక్ష్మణరావు(60) ధోబీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఆయన కుమారుడు ఎలుదూటి ప్రసాద్ (36) కూలి పనులు చేసేవాడు. 2019 నుంచి భార్య రాజీ, ఇద్దరు పిల్లలతో కలిసి విజయవాడలోని కృష్ణలంకలో నివాసం ఉండేవాడు. కొంతకాలంగా పనులకు వెళ్లకుండా మద్యం తాగుతూ భార్యతో గొడవలు పడుతుండేవాడు. 2024 డిసెంబరులో భార్య పిల్లల్ని వదిలేసి తండ్రి దగ్గరకు వచ్చేశాడు. అప్పటి నుంచి సరిగా పనులకు వెళ్లకుండా మద్యం కోసం తండ్రిని డబ్బులు అడిగేవాడు. ఇటీవల పూర్తిగా పనులు మానేసి మద్యం ఖర్చులకు తండ్రిని వేధించటం ప్రారంభించాడు. దీనిపై ఈనెల 6న తండ్రి, కొడుకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశానికి గురైన తండ్రి లక్ష్మణరావు కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు. కోడలు రాజీకి సమాచారం ఇవ్వడంతో ఆమె వచ్చింది. కుటుంబసభ్యుల సమక్షంలో ఈ నెల 7న ప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించారు. తరువాత ఈ ఘటనకు సంబంధించి కుటుంబసభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో సోమవారం మృతుడి భార్య ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు లక్ష్మణరావును అదుపులోకి తీసుకుని, మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ప్రసాద్ (పాతచిత్రం)

THE CHODAVARAM COOPERATIVE SUGARS LIMITED, GOVADA-531 023
Chodavaram(M), Anakapalli Railway Station, Anakapalli Dist., (A.P)

E-AUCTION SHORT TENDER NOTICE

E-auction for sale of Sugar and Molasses of the Chodavaram Cooperative Sugars Limited, Govada will be conducted through AP e-procurement (Konugulu Portal). The details are as follows.

	Tender ID	Tender Date and Time
1. Sugar	25376	26-11-2025 11.00 hrs. to 14.00 hrs.
2. Molasses	25377	26-11-2025 14.05 hrs. to 17.05 hrs.

The bidders can go through AP-eprocument (Konugolu Portal) konugolu.ap.gov.in for terms & condition for e-auction details. Contact: 9908952222.

Place: Govada, Date: 10-11-2025 MANAGING DIRECTOR

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our *VISAKHAPATNAM* BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000
TT B	30	5000	1,50,000

Please Contact Branch Manager Mr. Y.B.R.PRASAD, for further details. Mobile No: 80087-71321, Landline: 0891-2706424, 2569210, 2525738

ఎంత పనిచేశావ్ శ్యామలా..

వివాహిత ఆత్మహత్యతో మిన్నంటిన కుటుంబీకుల రోదన

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పెళ్లై ఏడాది తిరగక ముందే ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చోడవరం మండలం గోవాడ పంచాయతీకి చెందిన వేపాడ దిలీప్ శివకుమార్‌తో గతేడాది డిసెంబరు 6న అచ్యుతాపురానికి చెందిన బి.విజయశ్యామల(25)కు వివాహమైంది. కట్నకానుకలు భారీగానే ఇచ్చారు. ఉద్యోగరీత్యా గత కొన్ని నెలల నుంచి జీవీఎంసీ 91వ వార్డు రామకృష్ణనగర్‌లో వీరు ఉంటున్నారు. దిలీప్ గత కొద్ది నెలలుగా అదనపు కట్నం కోసం ఆమెను వేధిస్తున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్యామల భర్త లేని సమయం చూసి ఆదివారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పశ్చిమ ఏసీపీ పృథ్వీతేజ్, స్థానిక సీఐ లెంక సన్యాసినాయుడు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహం పక్కన ఆమె రాసిన ఆత్మహత్య లేఖతో పాటే చిన్నారి చిత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి ముఖంపై గాయాలు ఉన్నాయని.. తన కుమార్తెను చంపేసి ఆత్మహత్యగా అల్లుడు చిత్రీకరించాడని తల్లిదండ్రులు ఆరోపించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. 'ఎంత పనిచేశావ్ శ్యామలా..' అంటూ తల్లి రోజారమణి, కుటుంబీకులు రోదించిన తీరు కంటతడిపెట్టించింది.

విజయశ్యామల (పాతచిత్రం)

పలు రైళ్ల రీ షెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: పలు రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 11వ తేదీ ఎస్ఎంవి బెంగళూరు- న్యూటిన్‌సుఖియా (22501) రైలు ఉదయం 5 గంటలకు బయలుదేరేలా మార్పు చేసినట్లు తెలిపారు. ఎస్ఎంవి బెంగళూరులో బయలుదేరాల్సిన ఎస్ఎంవి బెంగళూరు-అగర్తలా ఎక్స్‌ప్రెస్(12503) మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరేలా మార్పు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల విజేతలు ప.గో., చిత్తూరు జట్లు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా విశాలాక్షినగర్ బీవీకే పాఠశాల, సీతమ్మధార శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ టోర్నీలో బాలికల విభాగంలో పశ్చిమగోదావరి(ప.గో) జట్టు ప్రథమ, విశాఖ జట్టు ద్వితీయస్థానాల్లో గెలుపొందాయి. పురుషుల విభాగంలో చిత్తూరు జట్టు ప్రథమ, తూర్పుగోదావరి జట్టు ద్వితీయస్థానాలను కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు శాప్ వైస్‌ఛైర్మన్ ఎస్.భరణి ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ముగింపోత్సవంలో జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఛైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, అధ్యక్షుడు సునీల్‌మహంతి, వీడీసీఏ వైస్‌ప్రెసిడెంట్ డి.ఎస్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శాప్ వైస్‌ఛైర్మన్ ఎస్.భరణి తదితరులు

చిత్తూరు జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

EENADU eClassifieds

AUTO

AUTO FINANCE

కార్ లోన్స్ 2014 నుండి ఏ ప్రైవేట్ & టాక్సీబోర్డ్ అయినా వేరే ఫైనాన్స్ నుండి టేకోవర్ కేవలం రెండు రోజులలో తక్కువ వడ్డీతో, వివరాలకు: 9059572277.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకా, గడసాం విలేజ్‌లో 7.19 ఎకరాలు మామిడితోట ఎకరం 35 లక్షలకు అమ్మబడును. ✆ 9346304680.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం NH-16 400మీ॥లో భూమి & ఎర్రచందనం మొక్కలు రెండింటి మీద ఆదాయం సంపాదించుకొనే గొప్ప అవకాశం తక్కువ ధరలో. 8374373299.

TO LET

COMMERCIAL

GENERAL

Looking for a individual House of 2000 Sft around Yendada for a Play School of Educational Institution. ✆ 8143143750.

JOBS

Wanted Urgently STP Operator (Tech Skills) : 15K, Marketing Executive (comm. Skills reqd) : 10K. Contact: 79935 30802

WALK IN INTERVIEW ON TUESDAY & WEDNESDAY
A well estd. Org., successfully completed 2 decades and opened New Branches in Vizag. wanted the below candidates.
❖CHIEF MANAGERS
Qlf: Retd. / VRS - Banking / Insurance Sector. Monthly Package: 1.20 - 1.5 Lkhs (Negotiable)
❖BACKEND MANAGERS (Only Female)
Age: 30+, Any Degree with 1 year exp in and sector. Monthly Package: 50K to 80K (Negotiable)
Interviews on 11th & 12th Nov. 25
Cont: C. RAMAKRISHNA (DGM) SEETHAMMADHARA, VIZAG
✆ 9676811666

ఫ్యాబ్రికేటర్-1 & డ్రాయింగ్ ఫిట్టర్-1, 4-6 సం అనుభవం కలిగిన వారు కావలెను సంప్రదించండి ఫోన్: 9963198351, 9515917372

విశాఖపట్నం డిపోలో మెకానిక్స్‌గా పనిచేయుటకు ఐటీఐ చదివి 1,2 సం॥ అనుభవంగల అభ్యర్థులు కావలెను. 15000/- జీతం PF, ESI. ✆ 98480 78290.

శ్రీతిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. వర్క్ లొకేషన్: పాయకరావుపేట. Ph: 9100960677.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సీనియర్ న్యాయవాది కన్నుమూత

చీమలపాటి శ్రీరామమూర్తి (పాతచిత్రం)

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది చీమలపాటి శ్రీరామమూర్తి (94) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు జస్టిస్ రవి ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండో కుమారుడు శేఖర్ నగరంలోనే సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ ఆరున్నర దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగిన శ్రీరామమూర్తి మృతి చాలా దురదృష్టకరమని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆయన మృతి పట్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు కె.రాధారత్నం, పి.రాజారామ్, విశాఖ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పి.నాయుడు, బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, సభ్యులు పి.నరసింగరావు, కె.రామజోగేశ్వరరావు, బైపా అరుణ్‌కుమార్ సహా పలువురు న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది సంతాపం తెలిపారు.

దిల్లీ పేలుడు ఘటనతో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే: దిల్లీ పేలుడు ఘటనతో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించింది. దీంతో కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీసులు ఆధ్వర్యంలో జాతీయ రహదారి విమానాశ్రయం నుంచి తాటిచెట్లపాలెం వరకు ఉన్న ప్రధాన కూడళ్లతో పాటు, రైల్వేస్టేషన్, బస్టాప్‌ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పలు వాహనాలను నిలిపి డిక్కీలో ఏఏ వస్తువులు ఉన్నాయో పరిశీలించారు. వాహనాలు నడుపుతున్న వారి లైసెన్సులు, ఆర్సీలు, ఐడీ కార్డులు, ఎక్కడికి వెళ్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కారును పరిశీలిస్తున్న సీఐ కె.రవికుమార్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 27-11-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-11-2025, మధ్యాహ్నం 3 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్ (అకౌంట్ నెం. 10567121000038, 10564021000144 & 10566015006828) (ప్రొప్రయిటర్ : శ్రీ వేప వెంకట సత్య సుందరం, తండ్రి : రాజారావు), డి.నెం. 14-33-26, "ఆశిష్ విల్లాస్", కెవిఎల్ రావు నగర్, బీసి రోడ్డు, గాజువాక, విశాఖపట్నం. శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వి.వి. పద్మజ, డి.నెం.55-7-42, ప్లాట్ నెం.22, వార్డు నెం.9, సంజయ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. బ్రాంచ్ ఆఫీస్: అశీల్‌మెట్ట, విశాఖపట్నం. డిమాండ్ నోటీసు తేది.28-04-2023, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.31.03.2023 నాటికి బకాయి రూ.1,27,45,286.87 పై (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + తేది.01-04-2023 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 01-08-2023.

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
తేది.16.02.2008 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.565/2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం (తండ్రి: లేటు వి. రాజారావు) గారి పేరున గల స్థిరాస్తి: సమాన తనఖాలో గల విశాఖపట్నం మరియు జివిఎమ్‌సి పరిధి, రామ్ నగర్, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.1194, బ్లాక్ నెం.55 లోని 1440 చ॥గ॥లు లేదా 1204.027 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 201 చ॥గ॥లు లేదా 168.062 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.05 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో జ్యోతి ఎన్‌క్లేవ్ 3వ అంతస్తు నందు 860 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.10-40-17/11తో గల ఫ్లాట్ నెం.309 (డి-9) ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు: మెట్లు & లిఫ్ట్, పడమర : ఫ్లాట్ నెం.డి-8, ఉత్తరం: సైడ్ ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : కామన్ కారిడార్.	రూ. 42.45 లక్షలు	రూ. 4.25 లక్షలు
తేది.13.06.2006 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3000/2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం (తండ్రి: లేటు వి. రాజారావు) గారి పేరున గల స్థిరాస్తి: సమాన తనఖాలో గల గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గాజువాక మున్సిపాలిటీ పరిధి, పెద గంట్యాడ గ్రామం, వుడా లే అవుట్ సర్వే నెం.64/పి, ప్లాట్ నెం.హెచ్ఐజి-15 లోని 580.42 చ॥గ॥లు లేదా 485.92 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25.70 చ॥గ॥లు లేదా 21.488 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో గల స్థలం యావత్తు ఆస్తి దీనితో కలిపి విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధిలోని, గాజువాక నందు ఆశిష్ విల్లాస్, 3వ అంతస్తు నందు అనుపాత కామన్ ఏరియాలు మరియు 900 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో గల బాల్కనీలు, యూనిట్ నెం.ఎటి/2తో గల ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.హెచ్ఐజి-16, పడమర : మెట్లు & ఫ్లాట్ నెం.ఎటి/3 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం : ప్లాట్ నెం.హెచ్ఐజి-18.	రూ. 22.68 లక్షలు	రూ. 2.27 లక్షలు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27.11.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 10-11-2025, ప్రదేశం : విశాఖపట్నం   సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 మాస్ జాతర
స్క్రీన్-2 ది గర్ల్‌ఫ్రెండ్

నిత్యావసరాల వితరణ

పిట్టవానిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అండిబోయిన రాజు కుటుంబానికి స్థానిక నాయకుడు బట్టు పైడిరెడ్డి తన సొంత నిధుల వెచ్చించి నిత్యావసరాలను పంపిణీ చేశారు. బియ్యం, నూనె, పప్పులు తదితర వస్తువులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పలరెడ్డి, తాతారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పద్మనాభపురంలో పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ సమీపంలోని కాలువ శుభ్రతకు నోచుకోలేదు. -రామారావు ✓: సిబ్బందితో కాలువ శుభ్రం చేయిస్తాం. - ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: అమృతపురం బీసీ కాలనీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపో యాయి. దుర్వాసన వస్తోంది. -బి.అప్పలనాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్‌డీ, సబ్బవరం

?: సబ్బవరం బుడగ జంగాల కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి.దేముడు బాబు ✓: చెత్త తొలగింపు చర్యలు చేపడతాం. - వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గ్రామంలో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. వాహన దారులను వెంబడిస్తున్నాయి. - గోపి ✓: నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

ప్రహరీ నిర్మించక.. ఆక్రమణలు ఆగక

❑ పాఠశాల ప్రాంగణాల్లో పెరుగుతున్న అనధికార నిర్మాణాలు ❑ పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: పాఠశాలల ప్రాంగణాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. చుట్టూ ప్రహరీలు నిర్మించకపోవడంతో ఆక్రమణలకు గురవుతున్నాయి. చిన్నారుల చదువులు, క్రీడల అనుకూలంగా అప్పట్లో భారీ స్థలాల్లో పాఠశాలలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం భూముల ధరలకు రెక్కలు రావడంతో ఆయా పాఠశాలలకు చుట్టుపక్కల వారు ఆ స్థలాల్లో పాఠశాల ప్రాంగణాలను కలిపేసుకుంటున్నారు. కొందరు రాజకీయ పలుకుబడితో పాఠశాల స్థలాల్లో ఇళ్లను సైతం నిర్మించేస్తున్నారు. పాఠశాలల స్థలాలను కాపాడేందుకు ప్రత్యేక సర్వే చేయించి ప్రహరీ నిర్మాణానికి విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

■ పలు పాఠశాలల పరిస్థితి..: చీమలాపల్లి మండల పరిషత్ పాఠశాలకు 30 ఏళ్ల క్రితం సర్వే నెంబర్ 50లో సుమారు 80 సెంట్ల నుంచి ఎకరం స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. పాఠశాల భవనం ఒక్కటే ఉంది. చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడంతో ఆక్రమణకు గురి కాలేదు. రామరాయ భూములకు ధరలు పెరగడంతో పాఠశాల స్థలంలో కొందరు పాకలు, రేకుల షెడ్లు వేసుకున్నారు. గతంలో ఈ పాఠశాలకు ప్రహరీ నిర్మించేందుకు పలువురు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. కానీ ప్రహరీ నిర్మాణానికి మాత్రం నోచుకోలేదు. దీంతో వాటా వరకు పాఠశాల స్థలం ఆక్రమణకు గురైంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తే సమస్య ఇంకా తీవ్రమై పాఠశాల ప్రాంగణం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అప్పన్నపాలెం, గంగిరెడ్లకాలనీ పాఠశాలల పరిస్థితి ఇలానే ఉంది. పూర్తిస్థాయిలో ప్రహరీలు లేకపోవడంతో స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్వే చేసి పాఠశాల ప్రాంగణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

చీమలాపల్లి పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన పాకలు

■ పరిశీలించి చర్యలు తీసుకుంటాం: పరిశీలించి ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. విద్యాశాఖ, జీవీఎంసీ, జిల్లాపరిషత్ అధికారులతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుని ఆక్రమణలు అడ్డుకట్ట వేస్తాం. చీమలాపల్లి పాఠశాల ప్రహరీ నిర్మాణంలో ఎక్కడ జాప్యం జరిగిందని వివరాలు సేకరిస్తాం. ప్రహరీ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటాం. - పంచకర్ల రమేశ్‌బాబు, పెందుర్తి ఎమ్మెల్యే

బాలికలకు ఎమ్మెల్యే అభినందన

ప్రదర్శనలో పాల్గొన్న బాలికలతో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా జీవీఎంసీ 77వ వార్డు అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం వద్ద సంప్రదాయ భరతనాట్యం, పలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి సుమారు 50మందికి పైగా బాలికలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో చేసిన భరతనాట్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బాలికలను అభినందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, నాయకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

అర్జీలను స్వీకరిస్తున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని అధికారులతో కలిసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను సూచించారు. పార్టీ కార్యాలయం, రెవెన్యూ, రోడ్లు, ఉపాధి హామీ తదితర సమస్యలపై 20 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, నాయకులు కన్నూరు వెంకటరమణ, బియ్యపు చిన్నా, అధికారులు పాల్గొన్నారు.

చీమలాపల్లిలో పరిశుభ్రతపై అవగాహన

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలాపల్లి కాలనీల్లో ఆదిత్య కళాశాల విద్యార్థులు సోమవారం పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి చెత్త వాహనాల్లో తరలించారు. అనంతరం ఆయా కాలనీల్లోని నివాసితులకు అపరిశుభ్రంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి గణపతిరావు, కూటమి నాయకులు ఎర్రిబాబు, ప్రకాశ్, రాపర్తి కిశోర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మొగలిపురంలో..: సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి గండి అరుణ, కూటమి నేతలు తమరాన బంగారునాయుడు, సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి రజని, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

చెత్తను తొలగిస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయం వెనుక సూర్యచంద్రనగర్ కాలనీలో ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్ శంకర్రావు సోమవారం పర్యటించారు. ఈ మేరకు స్థానిక సమస్యలను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గాలికి పడిపోయిన భారీ వృక్షాన్ని తొలగించిన స్థానంలో కొండవాలు ప్రాంత ప్రజలు వాహనాలను నిలుపుదల చేసి కోవేలా పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. కాలువల అడుగు భాగాలు పూర్తిగా పాడైపోయి పునాదుల లోపలికి నీరు వెళ్లిపోతుందని.. కల్వర్టులు ఎత్తు లేకపోవడంతో చెత్త పేరుకుపోయి కాలువలను దాటి చెత్త, మురుగు పొంగిపొర్లుతుందని తెలిపారు. ఈ మేరకు ఆయన స్పందిస్తూ కాలనీలోని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

నిర్మాణాన్ని అడ్డుకోవద్దంటూ వ్యక్తి హల్‌చల్

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే: ప్రహ్లాదపురంలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు వచ్చిన పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, అధికారుల ముందు నిర్మాణదారుడు భయంతో హల్‌చల్ చేశారు. నిర్మాణ పనులను అడ్డుకోవద్దంటూ చేతిపై కోసుకుని భయాందోళన సృష్టించాడు. దీంతో సిబ్బంది, అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిర్మాణదారుడి నుంచి వివరాలు సేకరించారు. గతంలో రేకుల షెడ్డు ఉండేదని.. అది పాడైపోవడంతో శాశ్వత ఇల్లు నిర్మించుకునేందుకు జీవీఎంసీ అనుమతి కోరినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇంటి ప్లానింగ్ కొంత సొమ్ము చెల్లించినట్లు పోలీసులకు తెలిపారు. సాంకేతిక సమస్య కారణంగా అనుమతుల్లో జాప్యం ఏర్పడిందన్నారు. దీంతో అప్పులు తెచ్చుకున్న నిర్మాణ సామగ్రి పాడైపోతుందని, అందుకే పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కొంత మంది కావాలనే తనపై తప్పుగా ఫిర్యాదు చేయడంతో జీవీఎంసీ అధికారులు నిర్మాణాన్ని తొలగించేందుకు సిద్ధపడ్డారని వాపోయారు. అనుమతులు వచ్చేంత వరకు నిర్మాణ పనులు కొనసాగించవద్దని నిర్మాణదారుడుకి పోలీసులు సూచించారు.

వివాదం జరుగుతున్న ప్రాంతంలో పోలీసులు, జీవీఎంసీ అధికారులు

అందెశ్రీ మరణం తీరనిలోటు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి సమాజానికి తీరని లోటని జీవీఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు పేర్కొన్నారు. అందెశ్రీ మృతి నేపథ్యంలో ఆయనతో ఉన్న పరిచయాన్ని నారాయణరావు స్మరించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్ల నియామకం

ఈనాడు-విశాఖపట్నం: పలు కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందులో విశాఖ జిల్లాకు చెందిన పలువురికి అవకాశం దక్కింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో నీలపు విజయానందరెడ్డి (భాజపా), ముగడ రాజారావు (తెదేపా); ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి/ కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డులో పొట్నూరి అప్పారావు (భాజపా), కోరాడ శ్రీనివాసరావు(తెదేపా), తంగుడు సంతోష్‌కుమార్ (తెదేపా); దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీలో పడాల రామకృష్ణ (తెదేపా); ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో గాడు అప్పలనాయుడు (తెదేపా), గాడు సన్యాసినాయుడు(తెదేపా) అప్పికొండ అనంతకుమార్ (జనసేన), డి. రమణ (తెదేపా), ఎస్. సత్యవరప్రసాద్; ఉప్పర/సగర కార్పొరేషన్‌కు గంటా సత్యనారాయణ (భాజపా), గుర్రం నూకరాజు (తెదేపా) నియమితులయ్యారు.

ఆలయ సముదాయానికి బల్లల పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరంలోని శ్రీరామలింగేశ్వర స్వామి, రామాలయం, సాయిబాబా ఆలయాల సముదాయానికి సబ్బవరం శ్రీ దుర్గా స్టీల్, అల్యూమినియం వర్క్స్‌కు చెందిన సంగ్రాన అప్పారావు, బలిరెడ్డి అప్పారావు సోదరులు రూ.12వేల విలువ చేసే మూడు స్టీల్ బల్లలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బర్ల రమణ, దంగేటి ప్రకాశ్, కోరాడ శ్రీనివాసరావు, గెడ్డ కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు బల్లలు అందిస్తున్న దాతలు

ఐఐపీఈలో గృహ ప్రవేశం

కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, డైరెక్టర్ శాలివాన్

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలిలో నిర్మించిన ఐఐపీఈలో (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో ఎనర్జీ) సోమవారం గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ శాలివాన్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో రిజిస్ట్రార్ రాంపాల్ ద్వివేది దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ ఐఐపీఈ ఇంజినీర్ శివకుమార్, కేపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పునీత్‌కుమార్, జనరల్ మేనేజర్ రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలో ఉపాధ్యాయుడి ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: పల్నాడు బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాల్లో పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాపర్తి ప్రసాద్ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు. ముఖాభినయం అంశంపై రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

జ్ఞాపిక అందుకుంటున్న ఉపాధ్యాయుడు రాపర్తి ప్రసాద్

21 నుంచి మార్గశిర మాసోత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెంలోని తన కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈనెల 21 నుంచి డిసెంబరు 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీల్లో గురువారాలు వచ్చాయని, ఆయా రోజుల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఈఓ శోభారాణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో కొత్తగా ఎలాంటి పద్ధతులు ప్రవేశపెట్టవద్దని, స్థానికులు, భక్తుల మనోభావాలకు తగ్గట్టు పాత సంప్రదాయాలను మాత్రమే కొనసాగించి ఈ వేడుకలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈఈ సీహెచ్.వి.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, డీఈఈ హరిరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ నరసింహనాయుడు పొన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తినగర్‌లో..

నరవలోని స్వయంభూదేవాలయంలో..

సబ్బవరం రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

లింగాలతిరుగుడులో..

దేవీపురం దక్షవాటిలో..

పార్వతీ సమేత.. హరహర మహాదేవ

అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం వద్ద భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, వేపగుంట, సబ్బవరం, పరవాడ న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడవ వారాన్ని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గంలోని శివ క్షేత్రాలు భక్తజన కోలాహలంగా మారాయి. అర్చకులు విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. పలు దేవాలయాల్లో అన్న సమారాధనలు ఘనంగా జరిగాయి. ★ జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రుద్రాభిషేకాలు, పూజలు చేశారు. ★ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కేదారేశ్వర స్వామికి విశేష పంచామృతాభిషేకం జరిగింది. ★ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని స్వయంభూ లింగాల మల్లికార్జున స్వామి దేవాలయంలో వేకువజాము నుంచే మహిళలు ఆలయ ప్రాంగణంలో పూజలు మొదలుపెట్టారు. ★ పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలోని స్వయంభూమల్లీశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన జరిగింది. పినగాడి చోడేశ్వర స్వామి, దువ్వపాలెం భీమేశ్వర స్వామి, పాత పెందుర్తి శివాలయాల్లో పూజలు ఘనంగా జరిగాయి.

తాడి గ్రామంలో...

వేపగుంటలో... శివాలయం మెట్టపై ఉన్న ముత్యమాంబ ఆలయంలో, ప్రహ్లాదపురం, వెంకటసాయినగర్, కృష్ణానగర్, పురుషోత్తపురం, కృష్ణరాయపురం, చీమలాపల్లి, చింతలగ్రహారం, నరవ పరిసర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. నరవ ఉమానాగలింగేశ్వరస్వామి స్వయంభూదేవాలయంలో ఆలయ కార్యనిర్వాహకులు గండ్రెడ్డి మహాలక్ష్మీనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

సబ్బవరం మండలంలో.... దేవీపురంలో స్ఫటికలింగానికి భక్తులు స్వహస్తాలతో పూజలు చేసుకున్నారు. దక్షవాటిలో పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించారు. పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాల యంలో అన్న సంతర్పణ జరిగింది. లింగాల తిరుగుడు సోమలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పరవాడలో.. పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామిని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పరవాడ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద జరిగిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి ప్రారంభించారు. తాడి ఉమానీలకంఠేశ్వరస్వామి, స్వయంభూవరం స్వయంభూలింగేశ్వరస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి, భరణికం సోమేశ్వరస్వామి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

పెందుర్తి ప్రశాంతినగర్‌లో..

కృష్ణానగర్ ఆలయంలో..

శానాతివానిపాలెంలో..

పరవాడలోని మల్లికార్జునస్వామి

దేశపాత్రునిపాలెంలో..

స్వయంభూవరంలో..

అయ్యప్ప స్వామి నిత్య పారాయణ పుస్తకావిష్కరణ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌లోని శ్రీపూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం 'శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి' నిత్య పారాయణ పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి రచించిన ఈ గ్రంథాన్ని తొలుత విశాఖ విమానాశ్రయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సుజాతనగర్‌లోని ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. అయ్యప్ప దీక్షాపరులు మండల దీక్షలో నిత్య పారాయణంకు ఉపయోగపడేలా రూపొందించిన ఈ పుస్తకాన్ని రచించిన చంద్రశేఖర్‌రెడ్డిని అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 97వ వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు, 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, పైలా ఆదిమోహన్ రెడ్డి, శబరిమల మేల్‌శాంతి రేజ్‌కుమార్ నంబూద్రి, ఉత్తరాంధ్ర శబరిమల మేల్‌శాంతి ప్రవీణ్ నంబూద్రి, భక్తులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ చేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తదితరులు

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో పూజలందుకున్న అయ్యప్పస్వామి

పూజలో పాల్గొన్న దీక్షధారులు

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో విశేష పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో సోమవారం రాత్రి విశేష పూజలు జరిగాయి. గురుస్వామి రాము స్వామి ఆధ్వర్యంలో ఆలయంలోని పీఠంలో మణికంఠుడికి విశేష ఆరాధనలు చేశారు. శోడషోపచార పూజలు చేసి అష్టోత్తర శతనామార్చన జరిపారు. దీక్షధారులు శరణుఘోషతో అయ్యప్పను కీర్తించారు. భజనలు చేసి, విశేష హారతులిచ్చారు. పూజల అనంతరం భక్తులకు అల్పాహారం వితరణ జరిగింది.


13వ వర్ధంతి
దివికేగిన పవిత్రమైన మీ ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉంటాయి. శోకతప్త హృదయాలతో..
కీ.శే. కిల్లి చినదేముడు గారు
జననం: 01-07-1959 మరణం: 11-11-2012
భార్య: వరలక్ష్మి
కుమారులు: నిదేష్ కుమార్ MDS, Associate Professor, Pediatric Dentistry; మురళీకృష్ణ Ph.D. Professor Maharaja College; హరికృష్ణ, Masters UK
కోడళ్లు: మాధవి; సాయి; -
కుమార్తె: ఝాన్సీ అల్లుడు: రాము మనుమడు: లవిత్ కార్తికేయ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గార్కి మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ APPALARAJU ROUTU గారు సీనియర్ మేనేజర్ UBI, దేశపాత్రునిపాలెం పరవాడ (మం)

మేఘన ఫ్యాబ్రికేషన్ వర్క్స్ పరవాడ Ph: 9492986717
ప్రొ. వి. శ్రీను

స్టేడియం పునర్నిర్మాణ పనుల్లో జాప్యంపై ఆగ్రహం

పనులను పరిశీలిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విశాఖ వేదికగా గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు జరగడమే కాకుండా ఎంతో మంది క్రీడాకారులు విశాఖ నగరానికి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అందుకే ఈ స్టేడియాన్ని సుమారు రూ. 10కోట్లతో నవీకరిస్తున్నట్లు చెప్పారు. అయితే పనులు నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేడియాన్ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్ గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజేశ్- డిగ్రీ ఫ్రెండ్

రామయ్య- ది గ్రేట్ [illegible]

తాతా- జటాధర

సప్తగిరి- మాస్ జాతర

పీఆర్ ఇంజినీర్ల సంఘం ఎన్నిక

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజినీర్ల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నగరంలోని జిల్లా పరిషత్తులోని సూపరింటెండెంట్ ఇంజినీర్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షునిగా భీమిలి డివిజన్ పీఆర్ డీఈ బి.జగదీశ్‌బాబు, ఉపాధ్యక్షునిగా టి.రమణ, ప్రధాన కార్యదర్శిగా జి.రవికుమార్, కోశాధికారిగా కె.జ్యోతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎల్.శైలజ ఎన్నికయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వివేకానందనగర్ (ఎండాడ) పొట్లూరు అపార్ట్‌మెంట్ పరిసరాల్లో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. - అపార్ట్‌మెంట్‌వాసులు ✓: చెత్త నిల్వలు లేకుండా చూస్తాం. - ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: మిథిలాపురి వుడాకాలనీ (మధురవాడ) సిరిపోలీస్ పరిసరాల్లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - రాజు, స్థానికుడు ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: సాంకేతిక కళాశాల (పీఎంపాలెం) దారిలో స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పీఎంపాలెం, ట్రాఫిక్ పోలీసులు

కంచేసుకో.. స్థలాన్ని దోచేసుకో

కొండలనూ వదలని అక్రమార్కులు

ఆనందపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ స్థలం ఎక్కడ కనిపించినా అక్రమార్కులు కబ్జాకు తెరతీస్తున్నారు. ఇప్పుడు తర్లువాడలో గూగుల్ ఏఐ, డేటాసెంటర్ రానుండటంతో అక్కడ రూ.కోట్ల విలువ చేసే స్థలాలపై వాలిపోతున్నారు. ఆఖరికి కొండలనూ వదలని స్థితి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం కబ్జాకు గంతలు కట్టుకునేలా వ్యవహరించడంతో పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

★ కణమాం సచివాలయం పరిధిలోని యర్రవానిపాలెం గ్రామ సమీపంలోని గొలుసు రెవెన్యూ సర్వే నంబరులోని కొండపై ఓ వ్యక్తి కన్ను పడింది. విశాఖ నగరానికి చెందిన ఆ వ్యక్తి కొన్నేళ్ల కిందట అక్కడే ఆనుకొని ఉన్న కొంత భూమిని కొనుగోలు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే కొనుగోలు చేసిన భూమికి ఆనుకుని ఉన్న కొండ పోరంబోకు స్థలంలోకి ప్రవేశించి చెట్లు నరికారు. ఇప్పుడు ఇదే అదనుగా మరికొంత ముందుకొచ్చి సుమారు 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని కలుపుతూ దర్జాగా కంచె వేసేశారు. ఎవరైనా అటుగా వెళ్తే అడ్డంగా ఎవరినీ రానివ్వకుండా అడ్డుపడుతున్నారు.

యర్రవానిపాలెం కొండవాలు భూమిలో వేసిన కంచె

ఇతరులు రాకుండా గేటు

ఆక్రమిత భూమిలోకి ఇతరులు ప్రవేశించకుండా పెద్ద గేటు సైతం ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్థులు, పశువుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనిపై రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చినా స్పందించలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై ఆనందపురం తహసీల్దార్ శ్రీనుబాబు వద్ద ప్రస్తావించగా ఇంత వరకు తన దృష్టికి రాలేదని, క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వృద్ధుల సహాయార్థం కేవీబీ ముందడుగు

మధురవాడ, ఆనందపురం, న్యూస్‌టుడే: వృద్ధులు, నయం కాని రోగాలతో ఇబ్బందులు పడుతున్న రోగుల సంరక్షణ కోసం పాటుపడుతున్న 'స్నేహ సంధ్య ఏకేటిక్ ఫౌండేషన్'కు ఆర్థికంగా సేవా సహకారం అందించేందుకు కరూర్‌వైశ్యాబ్యాంక్ ముందడుగు వేసిందని ఎండీ, సీఈవో రమేష్‌బాబు అన్నారు. ఆనందపురం మండలం గంభీరం వద్ద సంబంధిత ఫౌండేషన్ ప్రాంగణంలోని బ్లాక్-సీలో వృద్ధులు, రోగుల సహాయార్థం కరూర్ వైశ్యాబ్యాంక్ సొంత నిధులతో నిర్మించిన 16 గదులు, రెండు చికిత్స కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ఒకటైన కేవీబీ సామాజిక సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. 'స్నేహసంధ్య' ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 'స్నేహసంధ్య ఏకేటిక్ ఫౌండేషన్' మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎస్.ఎస్.రాజు, చైర్మన్ జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా నిర్మించిన గదులను ప్రారంభిస్తున్న కేవీబీ ఎండీ, సీఈవో రమేష్‌బాబు

జాబ్‌మేళాలో 107 మందికి కొలువులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 107 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం (జేకేసీ) తోడ్పాటుతో కళాశాల ప్రధానాచార్యులు డా.పి.సురేఖ, ప్లేస్‌మెంట్ అధికారి డా.వెంకటరావు ఆధ్వర్యంలో 15 కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులు విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. 250 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా 107 మంది ఎంపికయ్యారు. ఇందులో కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఉన్నారని ప్రధానాచార్యులు సురేఖ తెలిపారు. వీరికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఉప ప్రధానాచార్యులు డా.సి.హెచ్.విష్ణుమూర్తి, జేకేసీ కోఆర్డినేటర్ డి.మాధురి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

అప్పన్న సన్నిధిలో కథానాయకుడు రాజ్‌తరుణ్

సింహాచలం, న్యూస్‌టుడే: తెలుగు సినీ కథానాయకుడు రాజ్‌తరుణ్, సహాయ నటుడు అభి సోమవారం సింహాద్రినాథుని దర్శించుకున్నారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

ఆలయ ప్రాంగణంలో రాజ్‌తరుణ్, సహాయ నటుడు అభి

రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలు ప్రారంభం

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి వారిలో ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని ఏపీ ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎం) డైరెక్టర్ ఎం.రాణి అన్నారు. గీతం మెడికల్ కళాశాల ప్రాంగణంలో 'జన జాతీయ గౌరవ దివస్(జేజీజీడీ)-2025'లో భాగంగా సోమవారం టీసీఆర్ అండ్ టీఎం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన యువతీ, యువకులు విద్యతో పాటు పలు క్రీడల్లో రాణించి విరివిగా పతకాలు సాధిస్తున్నారన్నారు. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, కేఆర్‌పురం, చింతూరు, శ్రీశైలం, నెల్లూరు తదితర ఐటీడీఏల పరిధికి సంబంధించి క్రీడల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, విలువిద్య తదితర పోటీల్లో ప్రతిభ చాటారు. సంప్రదాయ గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న టీసీఆర్ అండ్ టీఎం డైరెక్టర్ ఎం.రాణి తదితరులు

కూల్చేందుకు వెళ్లి.. రంధ్రంతో సరిపెట్టారు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-2 పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల తీరుపై ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. అనుమతులు లేకుండా కట్టడాలు నిర్మిస్తున్న వారిని ప్రోత్సహించే విధంగా వారి వ్యవహారాలు సాగుతున్నాయి. మధురవాడ మార్కెట్ సమీపంలో జీవీఎంసీకి ఖాళీ స్థలం పన్ను (వీఎల్‌టీ) చెల్లించకుండా, ప్లాన్ అనుమతి లేకుండా సుమారు 300 గజాల స్థలంలో భారీ రేకుల షెడ్డు నిర్మాణం జరుగుతోంది. నెల రోజుల క్రితం ఇక్కడ పనులు ప్రారంభించిన నాటి నుంచి అనధికార నిర్మాణమంటూ పలువురు ప్రణాళిక విభాగం అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. కానీ అధికారులు నిర్మాణ పనులు అడ్డుకునేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. దీంతో షెడ్డు నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా జరుగుతూ తుది దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో సోమవారం ప్రణాళిక అధికారులు షెడ్డును తొలగించేందుకు సిబ్బందితో హడావుడిగా వెళ్లి ఓ గోడకు మూడు అడుగుల మేర కన్నం పెట్టి మమా అనిపించారు. అనుమతి నిర్మాణం విషయంలో జీవీఎంసీ అధికారుల తీరుపై పలువురు పెదవి విరుస్తున్నారు. అదే పేదల నిర్మాణమైతే జేసీబీలతో నేలమట్టం చేసేందుకు ఏమాత్రం వెనుకాడరని ఆరోపణలు గుప్పిస్తున్నారు.

మధురవాడలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న భారీ రేకుల షెడ్డు

కూల్చకుండా రంధ్ర పెట్టి వచ్చిన ప్రణాళిక విభాగం అధికారులు

రహదారిపై గుంతలతో అవస్థలు

నమ్మివానిపేట - సంగివలస జాతీయరహదారికి వెళ్లే మార్గంలో ఇలా..

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జీవీఎంసీ రెండో వార్డు నమ్మివానిపేట పాఠశాల నుంచి జాతీయ రహదారి వలందపేట, సంగివలస ప్రాంతాలకు వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. భీమిలి నుంచి సంగివలస, వలందపేట ప్రాంతాలకు వెళ్లే వందలాది మంది ఇలా రాకపోకలు సాగిస్తుంటారు. క్రికెట్ మైదానం, ఎన్నారై ఆస్పత్రి, సుఖీభవ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్, పరిసర ప్రాంతాలు అటుగా ఉన్నాయి. పెద్ద పెద్ద గుంతలు ప్రమాదకరంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డును బాగు చేయాలని స్థానికులు వాపోతున్నారు.

అంధకారంలో శంఖు చక్రాలు

సింహాచలం, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల భక్తులకు సైతం సింహాద్రినాథుడి అనుగ్రహం కలగాలన్న లక్ష్యంతో సింహగిరిపై వైంకుఠవాసుల మెట్ట దరి కొండ శిఖరంపై ఏర్పాటు చేసిన శంఖు చక్ర తిరునామాల విద్యుద్దీపాలంకరణ గత కొద్ది రోజులుగా కళ తప్పింది. ఎల్ఈడీ దీపాలతో ఏర్పాటు చేసిన ఈ భారీ కట్టడం వెలుగు ప్రసరించకపోవడంతో వెలవెలబోయింది. అప్పన్న కొండ ఉనికిని స్పష్టంగా తెలియజేసేలా ఉండే వెలుగులు రాత్రివేళ కనిపించకపోవడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే దేవస్థానం అధికారులు దృష్టిసారించి శంఖు చక్రాల వెలుగులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సింహగిరి కొండ శిఖరంపై వెలగని శంఖు చక్ర తిరునామాల విద్యుద్దీపాలు

పార్కుల్లో యథేచ్ఛగా పశువులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో పార్కుల నిర్వహణను ఉద్యానవన విభాగం పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా పశువులు చొరబడి అక్కడ పెరిగే మొక్కలను తినేస్తున్నాయి. భీమిలిలో సముద్ర తీరం వద్ద బాపూజీ పార్కు, పావురాల పార్కు, గౌతమ బుద్ధుని పార్కు, అమరజీవి పార్కులతో పాటు చిన్నబజారు వద్ద జమ్మిచెరువు పార్కులు ఉన్నాయి. ఇటీవల వాటిలో పచ్చదనం పెంపుదల కోసం జీవీఎంసీతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు మొక్కలు నాటాయి. అయితే కాపలాదారులు లేకపోవడంతో పశువులు ప్రవేశించి మొక్కలను తినేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

భీమిలి జమ్మిచెరువు పార్కులో ఇలా..

పవిత్ర ప్రదేశంలో అపరిశుభ్రం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తొలిపావంచా సమీపంలో తీవ్ర అపరిశుభ్రత వేధిస్తోంది. ఇక్కడ విద్యుత్తు ఉప కేంద్రం వద్దకు వెళ్లే మార్గం రాళ్లు తేలి నడవడానికి వీలులేని విధంగా మారింది. భైరవుడి వద్ద భక్తులు కొట్టిన కొబ్బరికాయల నీరంతా ఈ దారిలోకి ప్రవహిస్తోంది. దీంతో తీవ్రమైన దుర్వాసన వస్తోంది. ఇక్కడికి సమీపంలో ఉన్న తాగునీటి కుళాయి వద్ద సైతం అపరిశుభ్రత నెలకొంది. ఇప్పటికైనా మురుగు నీటిని మళ్లించడంతో పాటు రాళ్లు తేలిన దారి బాగు చేయాలని భక్తులు కోరారు.

తొలిపావంచా వద్ద రాళ్లు తేలడంతో పాటు అపరిశుభ్రంగా మారిన దృశ్యం

రోడ్డెక్కిన మురుగు

మురుగునీరు కాలువలోకి వెళ్లకుండా వేసిన గ్రావెల్

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని శొంఠ్యాం ప్రధాన రోడ్డుపై మురుగునీరు ప్రవహించడంతో గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. సుమారు రూ.20 లక్షలతో మురుగునీటి కాలువ నిర్మించినా రోడ్డుపైకి రావడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు తమ భూముల్లోకి వెళ్లడానికి కాలువను మూసివేయడంతో ఈ దుస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. దాదాపు మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తారురోడ్డు శిథిలం కాకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్ల నియామకం

ఈనాడు-విశాఖపట్నం: పలు కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందులో విశాఖ జిల్లాకు చెందిన పలువురికి అవకాశం దక్కింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో నీలపు విజయానందరెడ్డి (భాజపా), ముగడ రాజారావు (తెదేపా); ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి/కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డులో పొట్నూరి అప్పారావు (భాజపా), కోరాడ శ్రీనివాసరావు(తెదేపా), తంగుడు సంతోష్‌కుమార్ (తెదేపా); దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీలో పడాల రామకృష్ణ (తెదేపా); ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో గాడు అప్పలనాయుడు (తెదేపా), గాడు సన్యాసినాయుడు(తెదేపా) అప్పికొండ అనంతకుమార్ (జనసేన), డి.రమణ (తెదేపా), ఎస్.సత్య వరప్రసాద్; ఉప్పర/సగర కార్పొరేషన్‌కు గంటా సత్యనారాయణ (భాజపా), గుర్రం నూకరాజు (తెదేపా) నియమితులయ్యారు.

12న వాణిజ్య దుకాణాలకు వేలం పాటలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రధాన రహదారిలో జీవీఎంసీ నిర్మించిన వాణిజ్య దుకాణ సముదాయానికి ఈనెల 12న బహిరంగ వేలంపాటలు నిర్వహించి వ్యాపారులకు కేటాయించనున్నారు. ఇక్కడ గత 50 ఏళ్ల క్రితం మున్సిపాలిటీ నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరడంతో నాలుగేళ్ల క్రితం కూల్చివేశారు. దీని స్థానే రూ.2 కోట్ల వ్యయంతో జీవీఎంసీ 11 దుకాణాలను నిర్మించింది. ఎట్టకేలకు భీమిలి జోనల్ కార్యాలయంలో ఈనెల 12న ఉదయం 10 గంటలకు వేలంపాటలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జెడ్సీ వి.అయ్యప్పనాయుడు మాట్లాడుతూ ఆసక్తి కల్గిన వ్యాపారులు రూ.48 వేల డిమాండ్ డ్రాఫ్టును ధరావత్తుగా జమచేసి ఆధార్‌కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటలో పాల్గొనాలన్నారు. ప్రతీ దుకాణానికి రూ.12 వేల సొమ్ముతో పాటను ప్రారంభించి ఎక్కువ మొత్తానికి పాడిన వారికి మూడేళ్ల లీజుకు కేటాయిస్తామని పేర్కొన్నారు.

శివుడి విగ్రహం ఆవిష్కరణ

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలోని శివాలయం ఆవరణలో భారీ శివుడి విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచామృతాభిషేకం, మంత్ర పుష్పార్చన, బిల్వపత్రార్చన, అష్టోత్తర శతనామావళి జరిగాయి. సర్పంచి జీవీ నారాయణ, గురుస్వామి తాతినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరావు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అధ్వానంగా నాడు.. అద్దంలా నేడు

భీమునిపట్నం, న్యూస్‌టుడే

నాడు రాళ్లు తేలి గుంతలమయంగా ఉండే భీమిలి గొల్లల పాలెం కేజీబీవీ రోడ్డు ప్రస్తుతం తళతళా మెరిసిపోతోంది. వైకాపా హయాంలో ఎక్కడికక్కడ గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా ఉండేది. స్థానికులు గతేడాది కేజీబీవీని సందర్శించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు జీవీఎంసీ రూ.1.90 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం తారురోడ్డుగా అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావడంతో రాకపోకలు సాఫీగా సాగిపోతున్నాయి.

తారురోడ్డుగా అభివృద్ధి చేసిన కేజీబీవీ మార్గం

★ వైకాపా హయాంలో అంతా నిర్లక్ష్యమే.
: భీమిలి గొల్లలపాలెం నుంచి ఆర్జీకేకు కిలోమీటరు పొడవుగా ఉండే ఈ రోడ్డు నాలుగేళ్ల క్రితం గోతులమయంగా మారింది. అటుగా వెళ్తే వాహనాలు పాడవడంతో పాటు చోదకులు నడుం నొప్పికి గురై ఇబ్బంది పడేవారు. ఈ రోడ్డును పునర్నిర్మించాలని ఎన్నిమార్లు విన్నవించినా అప్పటి వైకాపా హయాంలో పట్టించుకోకపోవడంతో స్థానికులు విస్మయానికి గురయ్యేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చొరవతో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మార్గంలో ముఖ్యమైన ప్రాంతాలు..: కేజీబీవీ బాలికల విద్యాలయం, ★ ఉగ్రనరసింహ స్వామి దేవాలయం ★ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవాలయం * వీఎంఆర్‌డీఏ లేఅవుట్ ★ ప్రైవేటు లేఅవుట్లు ★రాజీవ్ గృహకల్ప(ఆర్జీకే) కాలనీ

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..



భీమిలి జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా చర్యలు తీసుకుంటున్నాం. వార్డులవారీగా చేపట్టాల్సిన పనులకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తున్నాం. పీజీఆర్ఎస్‌లో వినతుల మేరకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. ప్రధానంగా రోడ్లు, కాలువల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నాం.

– వి.అయ్యప్పనాయుడు, జోనల్ కమిషనర్, భీమునిపట్నం

ఆకర్షణీయంగా మత్స్యకారుడి విగ్రహం

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని కె.నగరపాలెం కూడలిలో సంప్రదాయ మత్స్యకారుడి విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో చేపట్టిన సుందరీకరణ పనుల్లో భాగంగా దీన్ని సిద్ధం చేస్తున్నారు. కూడలిలో ఖాళీగా ఉన్న స్థలాన్ని పార్కు మాదిరిగా తీర్చిదిద్దారు. అందులో సిమెంటు దిమ్మె కట్టి దానిపై విగ్రహాన్ని ఏర్పాటు చేసి కూడలిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

కె.నగరపాలెం కూడలిలో ఏర్పాటు చేయనున్న మత్స్యకారుడి విగ్రహం

దుక్కవానిపాలెంలో..

మహా కామేశ్వరస్వామి

సింహగిరిపై కాశీవిశ్వేశ్వరుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

శివుడికి ప్రత్యేక పూజలు

కార్తికమాసం మూడో సోమవారం పురస్కరించుకుని శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ ద్విగుణీకృతమైంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని పరమేశ్వరుడి అర్చనలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. మహిళలు ధ్వజస్తంభాలు, రావిచెట్ల వద్ద దీపారాధనలు చేశారు.

– న్యూస్‌టుడే బృందం

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం అంతర్జాతీయ క్రికెట్ సమీపంలో ఉన్న ఆళ్వార్‌దాస్ టెక్నికల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఇటీవల ఏయూ, బుల్లయ్య కళాశాలలో జరిగిన ఇంటర్ కళాశాలల క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు దక్కించుకున్నారని వ్యాయామ విభాగం సంచాలకులు సురేష్, కిరణ్, రోహందాస్, వెంకట్‌కుమార్, రిఫరీ శివకుమార్ తెలిపారు. సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల, శ్రీనివాసరావు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు వెయిట్, పవర్ లిఫ్టింగ్, శరీర దేహదారుఢ్య పోటీల్లో పాల్గొన్నారన్నారు. విజేతలను ఆళ్వార్‌దాస్ గ్రూపు కార్యదర్శి, కరస్పాండెంట్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.రాహుల్‌ఆళ్వార్‌దాస్, తదితరులు అభినందించారు.

విజేతలతో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాళ్లు

గణితంలో మెలకువలపై అవగాహన

తగరపువలస: తగరపువలస-భీమిలి రోడ్డులోని కేథరిన్ పబ్లిక్ స్కూలులో సోమవారం గణితంపై అవగాహన సదస్సు జరిగింది. వేద గణిత నిపుణుడు, జ్ఞాపకశక్తి శిక్షకుడు డా.బి.సాయికిరణ్ హాజరై విద్యార్థులకు గణితంలో మెలకువలను నేర్పారు. కేథరిన్ విద్యా సంస్థల ఛైర్మన్ అలీవర్‌రాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గ్రామీణభీమిలి: బీచ్‌రోడ్డులోని చేపలుప్పాడ పరిధి చిన ఉప్పాడకు చెందిన మైలపల్లి ఈశ్వరరావు (45)సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలిలా.. రాడ్ బైండింగ్, తదితర ప్రైవేటు పనులకు వెళ్లే ఈయన కొద్దికాలంగా ఆర్థిక సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో ఇంట్లోని గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యార్థిని అక్షయను అభినందిస్తున్న ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు

బోస అక్షయకు అభినందన

వన్‌టౌన్: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'మాక్ అసెంబ్లీ'కి భీమిలి నియోజకవర్గం నుంచి ఎంపికైన విద్యార్థిని బోస అక్షయ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, విప్ వేపాడ చిరంజీవిరావు అభినందించారు. ఈ మేరకు సోమవారం బోయపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కొండబాబు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు అప్పలనాయుడులతో కలిసి అక్షయ ఎమ్మెల్సీని కలవగా.. ఆమెను అభినందించి విద్యలో సైతం రాణించాలని ప్రోత్సహించారు.

కార్తిక వన సమారాధన

చిట్టివలస (తగరపువలస) న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్తిక వన సమారాధన సోమవారం జరిగింది. ప్రిన్సిపల్ డా.పి.శ్రీవాణి విద్యార్థులతో కలిసి ఉసిరి, బిల్వ, గోరింటాకు, ఔషధ, పూల మొక్కలను నాటారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ శ్రీవాణి, విద్యార్థులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయిన విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం బస్తీ, P&T Colony, చైతన్యనగర్, మద్దిలపాలెం, డోర్ నెం.53-19-2/1రు కాపురస్తులు అంపోలు సత్యనారాయణ గారి కుమారుడు అంపోలు వెంకట రామకృష్ణ గారు నాకిచ్చిన భోగట్టాపై ఈక్రింది బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

ఈదిగువ షెడ్యూల్ ఆస్తి భీమునిపట్నం S.R.Oలో రిజిస్ట్రీ కాబడిన Sale deed Nos 2524/2004, 2525/2004, 3758/2004, 2520/2004, 2521/2004, 2523/2004, 2522/2004రుగా Sri PENMETSA ARUN VARMA, S/o Sri Penmetsa Venkata Subba Raju, 2). Sri CHEREDDI CHANDRAKANTH, S/o Dr. C.Ramachandra Naidu, 3). Smt. CHEREDDI VENKATA SURYA SASIKALA, W/o Dr. Chereddi Ramachandra Naidu 4). Smt. KUSUM SINGH, W/o R. P. Singh గార్లకు దఖలు పడినటువంటి ఆస్తిని M/s HARMONY VENTURES represented by its Partner, Sri. MAKENA VENKATA PAPAYYA PATRUDU, S/o Late M.L.N. Patrudu, వీరికి Doc No.2065/2016, 2006/2016, 2002/2016 and 2001/2016గా Development Agreements coupled with General Power of Attorney ద్వారా దఖలు పడినటువంటి ఆస్తిని Visakhapatnam Urban Development Authority (VUDA) వారిచే L.P. No. 159/2016రు గల అనుమతి పొంది HARMONY TOWN EAST (Sector - 3) వెంచెర్‌గా ప్లాట్లు వేయగా మరియు యావత్తు రెవెన్యూ రికార్డుపై వారి పేరుపై ఉన్న ఈ క్రింది షెడ్యూలు గల ఆస్తిని వీరివద్ద నుండి నా క్లయింటు కొనుగోలు చేసుకొనుటకు నిశ్చయించుకుని ఉన్నారు.

సదరు ఆస్తిపై ఎవరికైనను ఎట్టి క్లయిములు, అభ్యంతరములు వగైరాలు ఉన్నచో ఈ దినము నుండి 7 రోజులలోగా ఈ క్రింది ఎడ్రసుకు లిఖితపూర్వకముగా, సంబంధించిన రికార్డులతో వచ్చి కలియవలెను. అట్లు కానియెడల సదరు ఆస్తి నిర్వివాద ఆస్తిగా పరిగణించి పైవ్యక్తి నుండి సదరాస్తిని నా క్లయింటు కొనుగోలు చేసి క్రయ దస్తావేజు వ్రాయించుకోగలరు. తరువాత వచ్చే ఎట్టి అభ్యంతరములైనా పరిగణించబడవనియు అవి ఏవియు నా క్లయింటును బంధింపజాలవనియు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

All that site measuring an extent of 50 Sq.yds or 41.80 Sq.Mts being Plot No.71 Part in the VUDA approved layout vide L.P. No. 159/2016 under the name and style of which is known as "HARMONY TOWN EAST (Sector - 3)" layout covered by S.Nos. 98/2A Part and 99/1B Part and 250 Sq.yds or 209.031 Sq. Mts being Plot No.5 in the VUDA approved layout vide L.P. No. 160/2016 under the name and style of which is known as "HARMONY TOWN EAST (Sector - 4)" layout covered by S.No.98/2B Part in total 300sq.yds or 250.838 Sq. Mts of Tallavalasa Village, BheemunipatnamMandal,Visakhapatnam District and Anandapuram Sub Registration District and bounded by:
EAST : 40 feet Wide Road; SOUTH : Plot No. 72 in Sector-3 and Plot No.4 in Sector-4; WEST : Remaining extent of Plot No. 71 in Sector-3; NORTH : Plot No. 70 in Sector-3 and Plot No.6 in Sector-4

ముమ్మిడి శెట్టి సునీల్, న్యాయవాది,
ప్లాటు నెం.304, బ్లు జే మెజెస్టిక్ అపార్ట్‌మెంటు, ఫుట్‌బాల్ గ్రౌండ్ వెనుక, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా.531163, సెల్. 9849668442.
భీమునిపట్నం, తేది. 10.11.2025

(c) eenadu

విశాఖ తూర్పు

అధికారుల తీరుపై చిరువ్యాపారుల ఆగ్రహం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డులో చిరు వ్యాపారులపై సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య అధికారులు అపరాధ రుసుములు విధించడం ఎంత వరకు సమంజసమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పిఠాపురంకాలనీ కళాభారతి మార్గంలో చిరు వర్తకులు రోడ్డు మార్జిన్ దాటి వచ్చారని, టైల్స్ పోతున్నాయని, ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారని పారిశుద్ధ్య, సచివాలయ అధికారులు అపరాధ రుసుములు విధించారు. కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నామని వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. టైల్స్ పనులు జరుగుతున్నాయని, దుకాణాలు పెట్టవద్దని ముందుగానే చెప్పామన్నారు.

కామర్స్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో కామర్స్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని డాక్టర్ వీవీఎస్ కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ కామర్స్ దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వాణిజ్యశాస్త్ర పితామహుడు లూకా పాసియోలిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. కామర్స్ అధ్యాపకులు ఎస్.పద్మావతి, ఎన్ఎస్ఎస్ అధికారి బి.సన్యాసిరావు, అధ్యాపకులు పి.వి.రమణ, వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ రోటరీ నుంచి బుద్ధ విగ్రహం ఆరోగ్య నగరం వరకు చెత్తకుండీలు నిండిపోయి ఉన్నాయి. వ్యర్థాలు రోడ్డుపైకి చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - ఆర్. రఘురామారావు, నడక సంఘం ప్రతినిధి ✓: సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - బోయిన శ్రీనివాస్, మలేరియా అధికారి.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లలో జీవీఎంసీ కుళాయిల నుంచి నీటి సరఫరా చాలా తక్కువగా వస్తోంది. అదీ తక్కువ సమయం ఇస్తున్నారు. - హిమబిందు, స్థానికులు ✓: కుళాయిలు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - శ్రీనివాస్, ఏఈ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు బాలాజీనగర్, ముస్తఫాకాలనీల్లో పది వీధి దీపాలు 15 రోజుల నుంచి వెలగడం లేదు. - రాజారావు, బాలాజీనగర్ ✓: పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే ?: 19వ వార్డు లాసన్స్‌బేకాలనీలో [illegible] చెత్త పేరుకుపోతోంది. - మహేశ్వరరావు, లాసన్స్ బేకాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. - శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే ?: జీవీఎంసీ కార్యాలయం గేటుకు ఎదురుగా గల వీధిలో ద్విచక్రవాహనాలు, కార్లను రహదారులపైన పార్కింగ్ చేస్తున్నారు. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. - ప్రసాద్, స్థానికులు ✓: మీ ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - అమ్మినాయుడు, ట్రాఫిక్ సీఐ

చక్కటి ఆలోచనలు.. మెరిసిన ఆవిష్కరణలు..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

సైన్సు ప్రాధాన్యత, సైన్స్‌తో సమాజానికి కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేసే ఉద్దేశంతో యునెస్కో ఇచ్చిన పిలుపు మేరకు నవంబరు 10న ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం విశాఖవ్యాలీ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ అణుశక్తి సంస్థ అధికారులు జీవీ గిరిధర్, మహేష్ తడక్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూటన్, ఐన్‌స్టీన్, సీవీరామన్, ఎడిసన్, హోమీ బాబా, స్వామి వివేకానంద వేషధారణల్లో వచ్చి ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పలు నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

వేషధారణల్లో ఉన్న చిన్నారులతో అతిథులు, అధ్యాపకులు

ఆహారంపైనే ప్రవర్తన తీరు..

కేంద్ర నాడీమండలం శరీరంలో ప్రతి అవయవానికి అనుసంధానమై ఉంటుంది. కాళ్లు, నడుము, చేతులు, గుండె, కళ్లు, ముక్కు, చెవులు, ముఖ కవళికలు ఇలా ప్రతి అవయవం పనిచేయడానికి కేంద్ర నాడీమండలం నుంచే సంకేతాలు వస్తాయి. మనం తినే ఆహారం నేరుగా మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. సాత్వికాహారం తింటే చక్కని ఆలోచనలు వస్తాయి. లేదంటే ప్రవర్తనలో తేడాలు వస్తాయి. - సీహెచ్ వేద, పి.మోహిత్ కల్యాణ్

ఒత్తిడిని తగ్గించే యంత్రం

ఉరుకుల పరుగుల జీవితంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధికారులు, గృహిణులు ఇలా అందరూ ఒత్తిడికి గురవుతున్నారు. గుండె, ఊపిరితిత్తులపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీని నివారణకు ఒక యంత్రం తయారు చేశాం. చేతిలోని నరాల ద్వారా మెదడులోకి అయస్కాంత తరంగాలను పంపించి న్యూరాన్లను స్వస్థత పర్చవచ్చు. ఈ పరికరం తయారీకి కేవలం రూ.700 ఖర్చయింది. - సీహెచ్ శుభం వర్మ (పదకొండో తరగతి), ఆర్.యశిక (పదో తరగతి)

స్మార్ట్ వ్యవసాయంతో ప్రయోజనాలెన్నో....

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత ఉపయోగిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. మట్టి సాంద్రత, వాతావరణ పరిస్థితులను బట్టి వ్యవసాయం చేయాలి. స్మార్ట్ ట్రాక్టర్లు, డ్రోన్లు, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా పంటలు సాగు చేస్తే దిగుబడి పెరుగుతుంది. కర్బన ఉద్గారాలు విడుదల కాకుండా, మట్టిలేకుండా పంటలు పండించడం, కచ్చితమైన సమయంలో నాట్లు వేయడం, కలుపు నియంత్రణ, ఎరువు, పంటల కోతలో సలహాలు అందించడం ఈ నమూనా ప్రత్యేకత. - రుత్విక్, ఆరో తరగతి

జనవరి 2 నుంచి అంతర్జాతీయ నాట్య సమ్మేళనం

కార్యక్రమంలో విక్రమ్‌కుమార్ గౌడ్, కన్నం వెంకటరమణారావు తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జనవరి 2 నుంచి పిఠాపురంకాలనీ కళాభారతిలో అంతర్జాతీయ నాట్య సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు బత్తిన విక్రమ్‌కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన బాబు భవన్‌లో ఉత్సవాల [illegible] కె.వి. సత్యనారాయణ, నృత్య కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కన్నం వెంకట రమణారావుతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ సమ్మేళనంలో భాగంగా నాట్య దుస్తులు, అలంకరణ సామగ్రి, తదితర వస్తువులతో ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు [illegible] ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆసక్తిగల వారు 98481 37445 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు. నాట్యాచారులు వి.వి.ఎస్.జగన్నాధరావు, పసుమర్తి వెంకటరమణ, పబ్బి, అరుణ్ సాయికుమార్, ఎ.భారతి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇండియన్ బాక్సింగ్ ఛాంపియన్ పోటీలు

తాటిచెట్లపాలెం, ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని జిమ్నాస్టిక్ స్టేడియంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్(ఐబీసీ) 9వ ప్రొఫెషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా విజిలెన్స్ ఓఎస్‌డీ కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడాకారులు పోటీతత్వాన్ని అలవర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులను తగిన విధంగా ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న షిప్ డైరెక్టర్ [illegible] మని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఐబీసీ కమిటీ అధ్యక్షుడు యల్లపు రఘురాం, కార్యదర్శి వాసుపల్లి అమ్మోరు, పోర్టు యూనియన్ నాయకుడు గొర్లె చందు, కోచ్ ఆర్. అనిల్‌కుమార్, విశాఖ ప్రొ బాక్సింగ్ కౌన్సిల్ అడ్వయిజర్ సుగుణ కుమార్, సతీశ్ పాల్గొన్నారు.

రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూమి పూజలో పాల్గొన్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 28వ వార్డు రామ్‌నగర్‌లో సుమారు రూ. 20 లక్షలు, భానోజీనగర్‌లో రూ. 19.64 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి సోమవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భూమిపూజ చేశారు. మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో రూ.కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జోన్-4 జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, తెదేపా నాయకులు నడిగట్ల శంకరరావు, పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ భద్రత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సుకు భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకూడదని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు నేపథ్యంలో భద్రతా చర్యలపై సోమవారం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర ప్రవేశమార్గాల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టాలని, ప్రతినిధులు బస చేసే అన్ని ప్రదేశాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, నగరంలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, ఏడీసీపీలు, ఏపీపీలు, సీఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఐజీ గోపీనాథ్‌జెట్టి

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు రాధాకృష్ణ కల్యాణ మండపంలో జరుగుతున్న ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా సోమవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. తోటగరువు, బీఎన్ఆర్‌నగర్, శాంతినగర్, గాంధీనగర్ ప్రాంతాల నుంచి స్థానికులు రాగా మ్యాక్సివిజన్ ఆసుపత్రి వైద్యుల బృందం కంటి పరీక్షలు చేసి వైద్య సలహాలు అందించారు. ప్రిన్సిపల్ మూర్తి నూకల, రీజనల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎన్వీ బాబ్జీ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎస్.భాస్కర్, ఏపీఓ వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వ వార్డు మద్దిలపాలెం ఆర్టీసీ సిటీడిపో వెనుక భాగంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

ముడసర్లోవ పార్కు అభివృద్ధికి చర్యలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ ఉద్యానవనాన్ని సోమవారం జెడ్సీ కనకమహాలక్ష్మి, వార్డు కార్పొరేటర్ కె.సునీత సందర్శించారు. గత నెల 22న 'ఘనత కనుమరుగై..మిగిలే శిథిలమై..' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. విరిగిన పిల్లల ఆట పరికరాలు, తెగిన ఊయల, మరుగుదొడ్లకు మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ప్రతి రోజు జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందితో పార్కును శుభ్రం చేయిస్తామన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సహకారంతో పార్కును అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ముడసర్లోవ పార్కును పరిశీలిస్తున్న జెడ్సీ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్ సునీత

భవాయ.. భక్తవత్సలాయ..

చినగదిలి అమృత మృత్యుంజయేశ్వర స్వామి..

ఆరిలోవ మల్లేశ్వర స్వామి ఆలయంలో..

ఆరిలోవ, న్యూస్‌టుడే: కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా నియోజకవర్గంలోని శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. ఆరిలోవ ముస్తఫాకాలనీలోని శ్రీ బాలా త్రిపురసుందరి సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం వరకు సామూహిక ఏకవార అభిషేకాలు జరిగాయి. సాయంత్రం సహస్ర దీపారాధన నిర్వహించినట్లు ఆలయ ప్రధాన ధర్మకర్త ఎం.కృష్ణంరాజు తెలిపారు. పెదగదిలి అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకాలు జరిపామని ఆలయ అర్చకులు దార్లమూడి లక్ష్మణశాస్త్రి తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చినగదిలి నార్త్ శిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఉన్న అంబికాసమేత అమృత మృత్యుంజయేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించామని ఆలయ కమిటీ అధ్యక్షులు వానపల్లి అప్పారావు తెలిపారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ పార్వతీముక్తేశ్వర ఆలయం ఇసుకతోట శివాలయం, మద్దిలపాలెం ఉమామహేశ్వర పంచాయతన ఆలయంలో భక్తులు అభిషేకాలు చేశారు. 22వ వార్డు పీతలవానిపాలెం శివాలయంలో, కొత్తవెంకోజీపాలెం శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం పూజలు, క్షీర, రుద్రాభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్తు దీపాలతో తీర్చిదిద్దారు.

పెదగదిలి శివాలయంలో అభిషేకం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకాలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపారాధన ఏర్పాటు చేశారు.

పాలన తెలుగులోనే ఉండాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే ఉండాలని తెలుగు దండు వ్యవస్థాపకుడు ఫణిశయన సూరి అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద తెలుగు భాష పరిరక్షణ కోసం సోమవారం ఆయన టిట్టిభా సత్యాగ్రహం పేరిట నిరశన దీక్ష చేపట్టారు. కవులు, కళాకారులను జాతి సొత్తుగా ప్రభుత్వం ప్రకటించి, యుద్ధప్రాతిపదికన తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలన్నింటిలోనూ తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంబలం పూజ

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పాతవెంకోజీపాలెంలోని కనకమాంబ ఆలయంలో శ్రీరాధాకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప అంబలం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అరటి దొప్పలతో పడిమెట్లను తయారు చేశారు. అనంతరం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. గురుస్వామి పల్లా చిన్నారావు నేతృత్వంలో జరిగిన భజన కార్యక్రమంలో సుమారు 500మంది అయ్యప్ప, భవానీ భక్తులు పాల్గొన్నారు. సంఘం సభ్యులు ఒమ్మి ముత్యాలరాజు, పల్లా శ్రీను, పల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలు

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పాతనగరంలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఈనెల 21 నుంచి డిసెంబరు 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ సోమవారం శివాజీపాలెంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈవో శోభారాణి, ఏఈవో ఆనంద్‌కుమార్, ఈఈ రమణ, తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం పునర్నిర్మాణ పనుల్లో జాప్యంపై ఆగ్రహం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విశాఖ వేదికగా గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు జరగడమే కాకుండా ఎంతో మంది క్రీడాకారులు విశాఖ నగరానికి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అందుకే ఈ స్టేడియాన్ని సుమారు రూ.10కోట్లతో నవీకరిస్తున్నట్లు చెప్పారు. అయితే పనులు నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేడియాన్ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్ గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు

పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా ముగడ రాజారావు

ఆరిలోవ, న్యూస్‌టుడే: రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా 11వ వార్డు తెదేపా అధ్యక్షుడు ముగడ రాజారావును నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆయనకు అభినందనలు తెలిపారు. అంకిత భావంతో కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. తనకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర కళింగ కోమటి డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా సంతోష్‌కుమార్

★ రాష్ట్ర కళింగ కోమటి/ కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్ పదవి తూర్పు నియోజకవర్గానికి చెందిన తంగుడు సంతోష్‌కుమార్ (తెదేపా)ను వరించింది. ఈ మేరకు తెదేపా అధిష్ఠానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్‌గా గాడు అప్పలనాయుడు



విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదో వార్డు తెదేపా అధ్యక్షుడు, వివేకానంద నగర్‌కు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు గాడు అప్పలనాయుడుకు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించించి. తనకు పదవి వచ్చేలా సహకరించిన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులను కలుపుకొని పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని చెప్పారు.

ఏయూ సమాచారం

ఏయూను సందర్శించిన ఐఐజీ సంచాలకులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మ్యాగ్నటిజం(ఐఐజీ) సంస్థ సంచాలకులు ఆచార్య ఎ.పి. డిమ్రి సోమవారం ఏయూని సందర్శించారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వీసీ ఆయనకు వివరించారు. గతంలో ఏయూతో ఐఐజీ చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించడంపై చర్చించారు. అనంతరం వర్సిటీ తరపున ఆయన్ను సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

ఎ.పి. డిమ్రికి జ్ఞాపిక అందిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

సోషల్ వర్క్ విద్యార్థులకు విస్తృత అవకాశాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో 'కనెక్టింగ్ ద డాట్స్ ఫ్రమ్ సోషల్ సైన్సెస్ స్టడీస్ టు కెరీర్ సక్సెస్' అంశంపై సోమవారం అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. హెల్ప్ ఏజ్ ఇంటర్నేషనల్ సంస్థ నుంచి వచ్చిన డాక్టర్ మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ వర్క్ చదివిన విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయన్నారు. తాను ఏయూ పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం డెన్మార్క్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు రిపోర్ట్ రైటింగ్, కంప్యూటర్, డాక్యుమెంటేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని సూచించారు. విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య ఆర్.స్వామిదాసు, కోమలి సలోమి, ముట్లూరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మురళీమోహన్‌రెడ్డి

వాలీబాల్ పోటీల విజేత.. ప్రభుత్వ మహిళా కళాశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర కళాశాలల మహిళల వాలీబాల్ పోటీలు సోమవారం ఏయూ సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల జట్టు ప్రథమ, గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, ఏయూ ఆర్ట్స్ కళాశాల జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్ జ్ఞాపికలు, బహుమతులు ప్రదానం చేశారు. ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం, వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు జ్ఞాపిక అందజేస్తున్న ఆచార్య కింగ్

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ శతాబ్ది ఉత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి సోమవారం స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య ఎస్.హరనాథ్ వివిధ విద్యార్థి క్లబ్‌లతో సమావేశమయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, పూర్తి స్థాయిలో విద్యార్థులు భాగస్వామ్యమయ్యేలా చూడాలని సూచించారు. అసోసియేట్ డీన్ ఆచార్య మేరీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో అక్రమాలపై విచారణకు డిమాండ్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో భారీగా అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై ఉపకులపతి స్పందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సి.ఎన్.క్షేత్రపాల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో అక్రమాలకు తావు ఉండకూడదన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో గోప్యత ఎందుకని ప్రశ్నించారు. నియామకాల విషయంలో ఉన్నతాధికారుల తీరు అనుమానం కలిగించేలా ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ వివరాలు, పోస్టుల సంఖ్య, దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, మెరిట్ లిస్టును తక్షణమే బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు.

తెలుగు వెలుగుకు సీపీ బ్రౌన్ ఎనలేని సేవలు

సీపీ బ్రౌన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆచార్య నరసింహారావు తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తెలుగు భాషకు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూ తెలుగు విభాగంలో సోమవారం సీపీ బ్రౌన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విభాగాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాల్గొని బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఆచార్య గజ్జా యోహాను బాబు, సాహితీ వేత్త డాక్టర్ దామెర వెంకట సూర్యారావు, ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ పులపర్తి శ్రీనివాసరావు, డాక్టర్ మురారి తదితరులు పాల్గొన్నారు.

తీరంలో సుందరీకరణకు పెద్దపీట

తీరంలో పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, అధికారులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖ తీరంలో చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులు కేవలం భాగస్వామ్య సదస్సు కోసమే కాదని, శాశ్వతంగా ఉండేలా చూడాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం ప్రాంతంలో సోమవారం ఆయన పర్యటించారు. పార్కుహోటల్, సిరిపురం కూడలి, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వరకు రహదారులు, కాలిబాటల్లో పెయింటింగ్, దీపాలు, పచ్చదనం, సుందరీకరణ, తదితర పనులను పరిశీలించారు. గత మూడు నెలల్లో 9.5 కి.మీ. మేర తారు రోడ్డు, 26 కి.మీ. మేర ఫుట్‌పాత్ పనులు, గ్రిల్స్‌కు మరమ్మతులు, బస్సుబేల అభివృద్ధి చేపట్టామన్నారు. భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటి వరకు 95 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. తీరంలో 24 గంటలూ శుభ్రత, మురుగు సముద్రంలో కలవకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రజాకవి అందెశ్రీ మృతి తీరని లోటు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దళిత, బడుగు, బలహీన వర్గాలకు గొంతునిచ్చిన ప్రజాకవి అందెశ్రీ మృతి బాధాకరమని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ ఏడాది జనవరి 18న విశాఖపట్నంలో అందెశ్రీకి లోక్ నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారం ప్రదానం చేయడం ఎంతో ఉత్తేజాన్ని కలిగించిందన్నారు. ఆయన మృతి తెలుగు సాహితీ ప్రపంచానికి తీరని లోటని పేర్కొన్నారు.

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం
D. GOWTHAM KUMAR
SR. BRANCH MANAGER, L.B. COLONY BRANCH
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ డి. గౌతమ్‌కుమార్ గార్కి మరియు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
SSR ENTERPRISES SEETHAAMMADHARA VISAKHAPATANAM

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

రెవెన్యూ క్రీడల్లో రాణించిన జిల్లా జట్టు

అనంతపురం వేదికగా జరిగిన 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీల్లో విశాఖ జిల్లా రెవెన్యూ జట్టు ప్రతిభ చాటి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి ట్రోఫీ అందుకుంటున్న జట్టు సభ్యులను చిత్రంలో చూడవచ్చు. -న్యూస్‌టుడే, వన్‌టౌన్

భాజపా కార్యాలయంలో వినతుల స్వీకరణ

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార భాజపా కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వినతులు సమర్పించారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, పింఛను, సీఎం సహాయ నిధి వంటి పలు రకాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 36వ వార్డు పరిధి పోస్టాఫీసు వెళ్లే రహదారిలోని చెత్తకుండీల్లో ఉన్న వ్యర్థాలను సకాలంలో తరలించడం లేదు. -స్రవంతి, స్థానిక మహిళ ✓: తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో వ్యర్థాలు తరలిస్తాం. -బి.అప్పలరాజు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడాకాలనీ ప్రధాన రహదారిలోని చెత్త కుండీలు వ్యర్థాలతో నిండిపోయాయి. కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. - ఎం.వి.కృష్ణ ✓: సిబ్బందిని పంపించి శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 వర్మ కాంప్లెక్సు కూడలిలోని కాలువల్లో పూడికలు తీయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోతోంది. సాయంత్రం దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. - ప్రకాశరావు ✓: సిబ్బందిని పంపి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. - త్రిమూర్తులు, 49వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

రైతుబజారు కల తీరేదెన్నడో..?

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార రైతుబజారు ప్రతిపాదన అటకెక్కింది. ఈ ప్రాంత నివాసితులు చిరు వ్యాపారులపై ఆధార పడాల్సివస్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో రైతుబజారు ఏర్పాటు కోసం ప్రతిపాదించినా అనువైన స్థలాన్ని కేటాయించడంలో అధికారులు, నాయకులు పూర్తిగా విఫలమయ్యారు. కూటమి ప్రభుత్వంలోనైనా కచ్చితంగా రైతుబజారును నిర్మించి తమ కష్టాలను గట్టెక్కిస్తారని ఆశించిన ప్రజలకు అడియాశలే మిగిలాయి. 18 నెలలు అవుతున్నా అతీగతీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రోజురోజుకీ కూరగాయలు ధరలు పెరుగుతున్నాయి. బయట దుకాణాల్లో రెండింతల ధరలకు విక్రయించడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజారు లేకపోవడంతో స్థానిక అసోసియేషన్ సభ్యులు వారానికి ఒక రోజు మా ప్రాంతంలో సంత ఏర్పాటు చేయాలని చిరు వ్యాపారులకు విన్నవించడంతో ప్రతి గురువారం ఈ ప్రాంతంలో సంత నిర్వహిస్తున్నారు.

వుడాకాలనీ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సంత

5 వార్డులు.. 2 లక్షల కుటుంబాలకు నిరాశ: జీవీఎంసీ 49, 50, 51, 53, 54వ వార్డులైన మాధవధార, మురళీనగర్, మర్రిపాలెం, కైలాసపురం నుంచి మాధవధార వుడాకాలనీ వరకు రూ.2 లక్షల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ప్రస్తుతం వీరంతా జాతీయ రహదారి దాటి మూడు కిలోమీటర్ల దూరంలోని మర్రిపాలెం, కంచరపాలెం రైతు బజారుకు వెళ్తున్నారు. ఈ ప్రాంతంలో రైతు బజారు నిర్మిస్తే ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి ఈ ప్రాంతంలో రైతుబజారు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

✦ **వైకాపా హయాంలో రెండు సార్లు టెండర్లు రద్దు:** ఈ ప్రాంతంలో రైతుబజారు ఏర్పాటుకు 2019 వైకాపా ప్రభుత్వంలో వుడా కాలనీలో స్థలం కేటాయించారు. రెండు సార్లు టెండర్లు వేసి గుత్తేదార్లకు పనులను ప్రారంభించాలని అప్పగించారు. అధికారులు కేటాయించిన స్థలం కాలనీకి సంబంధించిన పార్కు స్థలమని చెప్పి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ప్రతిపాదనను రద్దు చేశారు.

రైల్వే విద్యార్థులకు ఉపకార వేతనాలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వాల్తేర్ రైల్వేలోని రైల్వే ఉద్యోగుల పిల్లలకు తూ.కో. రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేశారు. ఈ మేరకు పోర్టు స్టేడియంలోని సాగరమాల కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా వీటిని అందించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల్లో విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి సంస్థ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ పరీక్షల్లో మంచి మార్కులు, ర్యాంకులు సాధించిన 340 మందికి వీటిని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థ ఉపాధ్యక్షురాలు గాయత్రి, కార్యదర్శి అంకితా శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు పొందిన వారితో తూ.కో రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ప్రతినిధులు

సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

మురళీనగర్, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి భజన మండలి మురళీనగర్ శాఖ ఆధ్వర్యంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలను కాలనీల్లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మురళీనగర్ సెక్టార్-11లో ఉన్న సత్యసాయి ధ్యాన మందిరంలో సోమవారం గర్భిణులకు సీమంతాలు చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే గోశాలలో ఉంటున్న ఆవులకు గ్రాసం అందజేశారు. ఈ నెల 23 వరకు ప్రతిరోజు భక్తుల ఇళ్లల్లో అఖండ భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు భజన మండలి ప్రతినిధి జనార్దన్ తెలిపారు.

స్పందనకు వందనం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: వైజాగ్ చేపలరేవు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాల్లో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ పెట్రోల్ దొంగిలిస్తున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఒకటో పట్టణ సీఐ స్పందించి రాత్రి వేళ సంబంధిత ప్రాంతంలో గస్తీ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

వీధి దీపాలకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా వెలగని వీధి దీపాలకు ఎట్టకేలకు మరమ్మతులు చేసి వెలిగేలా చర్యలు తీసుకున్నారు. సోమవారం 'ఈనాడు'లో 'వీధుల్లో చీకట్లు.. తప్పని ఇక్కట్లు' శీర్షికతో సోమవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహకులు, ఈపీడీసీఎల్ అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయిలో విద్యుత్తు నిలిపివేసి పలుచోట్ల మరమ్మతులకు గురైన వీధి దీపాలను బాగు చేసి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న డీఐజీ గోపినాథ్‌జెట్టి

సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ భద్రతా చర్యలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సీఐఐ భాగస్వామ్య సదస్సుకు భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకూడదని రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి అన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు నేపథ్యంలో భద్రతా చర్యలపై సోమవారం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర ప్రవేశమార్గాల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టాలని, ప్రతినిధులు బస చేసే అన్ని ప్రదేశాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, నగరంలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, ఏడీసీపీలు, ఏపీపీలు, సీఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

21 నుంచి మార్గశిర మాసోత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెంలోని తన కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈనెల 21 నుంచి డిసెంబరు 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీల్లో గురువారాలు వచ్చాయని, ఆయా రోజుల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఈఓ శోభారాణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత సంప్రదాయాలను మాత్రమే కొనసాగించి ఈ వేడుకలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈఈ సీహెచ్.వి. రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్, డీఈఈ హరిరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ నరసింహనాయుడు పొన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఈఓ శోభారాణి, తదితరులు

పౌర గ్రంథాలయంలో సమావేశమైన సాహితీ వేత్తలు

ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖ పౌర గ్రంథాలయంలో సీపీ బ్రౌన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'తెలుగు భాషా భానుడు బ్రౌన్' అనే అంశంపై చర్చించారు. గ్రంథాలయ సహ కార్యదర్శి డి.వి.సూర్యారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రౌన్ కుటుంబ నేపథ్యాన్ని, అధికారిగా వివిధ ప్రాంతాల్లో ఆయన చేసిన సేవలను వివరించారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ తెలుగు వ్యాకరణ నిఘంటువు నిర్మాణంలోనూ ఆయన కృషి నిరుపమానమని చెప్పారు. రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు బ్రౌన్ సాహిత్య సేవను వివరించారు. కార్యక్రమంలో పి.వి.రమణమూర్తి, అరసం అధ్యక్షులు ఉప్పల అప్పలరాజు, కేఎస్ఎన్ మూర్తి, పరవస్తు సూరి, ఎస్.విజయకుమార్, అడపా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ కవి అందెశ్రీ మృతికి సంతాపం ప్రకటించారు.

అంబేడ్కర్ గురుకులానికి ఫ్యాన్లు బహూకరణ

కంచరపాలెం, న్యూస్‌టుడే: కృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులానికి కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ విభాగాధిపతి ఎస్.వి.రమణ, ఎస్‌బీఐ అధికారిణి వసంతకుమారి సోమవారం ఫ్యాన్లు అందజేశారు. పాఠశాల వసతి భవనంలో ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పాఠశాల ప్రతినిధులు రమణ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రూ.16 వేల సొంత నిధులతో ఫ్యాన్లు కొనుగోలు చేసి అందజేశారు. అంబేడ్కర్ ఆశయాలను తెలుసుకుని అత్యున్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

ఫ్యాన్లు అందుకున్న విద్యార్థులతో ఎస్.వి. రమణ, ఎస్‌బీఐ అధికారిణి వసంతకుమారి ◄ తదితరులు

విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని వినతి

కంచరపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 48వ వార్డులో విద్యుత్తు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు గంకల కవిత సోమవారం ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డులో కొండవాలు ప్రాంతాలు అధికంగా ఉండడంతో రాత్రి వేళల్లో చీకట్లు అలముకుని దొంగతనాల బెడదతో ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. పలు కాలనీల్లో దశాబ్దాల క్రితం వేసిన ఇనుప స్తంభాలు తుప్పుపట్టి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని మార్చాలని కోరారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు పాల్గొన్నారు.

కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్ల నియామకం

ఈనాడు-విశాఖపట్నం: పలు కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందులో విశాఖ జిల్లాకు చెందిన పలువురికి అవకాశం దక్కింది. ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డి.రమణ (తెదేపా) నియమితులయ్యారు.

సమన్వయంతో ఉత్సవాల నిర్వహణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ఈఓ కె.శోభారాణి అధ్యక్షతన సోమవారం ఆలయ ఆవరణలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఏసీపీ ఎస్.కాళిదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో దేవాలయాల వద్ద జరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు మాట్లాడుతూ జీవీఎంసీ తరఫున పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సౌకర్యం, వాహన పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తామని, రద్దీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈఓ శోభారాణి మాట్లాడుతూ టౌన్‌కొత్తరోడ్డు నుంచి క్యూలైన్లు ప్రారంభమవుతాయని చెప్పారు. సమావేశంలో ఈపీడీసీఎల్ డీఈఈ శిరీషా గాయత్రి, ఏఈ నారాయణ, పోలీసు ఇన్‌స్పెక్టర్లు షణ్ముఖరావు, పి.వరప్రసాద్, సిహెచ్.సింహాద్రినాయుడు, ఆర్టీసీ డిపో మేనేజరు సుధాకరరావు, అగ్నిమాపక అధికారి ఏవీ రమణ, ఆలయ ఈఈ సీహెచ్.వి.రమణ, ఏఈఓ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో భారీగా చేరికలు

సీతంపేట, న్యూస్‌టుడే: దక్షిణం నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జీవీఎంసీ 38వ వార్డుకు చెందిన పలువురు కార్యకర్తలు బుక్క వీధికి చెందిన జోగి సంధ్య ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నారన్నారు.

పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ముగిసిన ఇండియన్ బాక్సింగ్ పోటీలు

తాటిచెట్లపాలెం, ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని జిమ్నాస్టిక్ స్టేడియంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ (ఐబీసీ) 3వ ప్రొఫెషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా విజిలెన్స్ ఓఎస్‌డీ కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడాకారులు పోటీతత్వాన్ని అలవర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న శాప్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ విశాఖలో వచ్చే ఏడాది పోటీలను రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులతో జరిపేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఐబీసీ కమిటీ అధ్యక్షుడు యల్లపు రఘురాం, కార్యదర్శి వాసుపల్లి అమ్మోరు, పోర్టు యూనియన్ నాయకుడు గొర్లె చందు, కోచ్ ఆర్.అనిల్‌కుమార్, విశాఖ ప్రొ బాక్సింగ్ కౌన్సిల్ అడ్వయిజర్ సుగుణ కుమార్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కింజరాపు ప్రభాకర్, రమేశ్ తదితరులు

ముక్కంటి శివుడా.. కరుణించు దేవుడా..

మాధవధార మల్లికార్జున స్వామి ఆలయంలో..

నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరుడు

మురళీనగర్ ఉమారామలింగేశ్వరుడు

రెడ్డికంచరపాలెంలో ఉమారామలింగేశ్వరుడు

మాధవధార, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా శివాలయాలకు భక్తులకు పోటెత్తారు. మాధవధారలోని మల్లికార్జున స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. జలధార వద్ద స్నానమాచరించి ప్రదక్షిణలు చేశారు. మర్రిపాలెం సాయినగర్‌లోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి భక్తులు బారులు తీరారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిపి సుందరంగా అలంకరించారు. సాయంత్రం కార్తిక దీపాలు వెలిగించారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వరుడిని ఎంపీ శ్రీభరత్, తెదేపా జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ దర్శించుకున్నారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, వార్డు తెదేపా అధ్యక్షుడు కిశోర్‌కుమార్, ఈవో సురేష్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వే న్యూకాలనీలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో భక్తి గీతాలాపన ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని దీపాలు వెలిగించారు. తాటిచెట్లపాలెం ధర్మానగర్‌లోని హేరంబ కోదండేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

కంచరపాలెం, న్యూస్‌టుడే: రెడ్డికంచరపాలెం విఘ్నేశ్వర ఉమారామలింగేశ్వరుడికి క్షీరాభిషేకం చేసి పుష్పాలతో అలంకరించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక ఉమారామలింగేశ్వర ఆలయంలో ఏకవార అభిషేకాలు చేశారు. ఆకాశ దీపారాధనలో భాగంగా సాయంత్రం మహిళలు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో ఎంపీ శ్రీభరత్, గండి బాబ్జీ, ముక్కా శ్రావణి తదితరులు

రైల్వేన్యూకాలనీలోని ఉమానీలకంఠేశ్వర ఆలయంలో దీపారాధన

26న సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఇందిరానగర్ కొండపైనున్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఈనెల 26న సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలను వైభవంగా జరపనున్నట్లు ఆలయ గౌరవాధ్యక్షుడు గొండు సీతారాం పేర్కొన్నారు. పూజలకు సంబంధించిన గోడపత్రికను సోమవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజున స్వామివారికి ఊంజల్ సేవ, తిరువీధి మహోత్సవం ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చిరంజీవి, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రంగారావు, సంయుక్త కార్యదర్శి హరీష్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

చిత్ర బృందం సందడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' నవ్వులు పూయిస్తుందని చిత్ర కథానాయకుడు తిరువీర్ అన్నారు. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా నగరంలోని వెంకటేశ్వర, శారద, సంగీత థియేటర్లలో చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు తిరువీర్ మాట్లాడుతూ ఇటీవల అన్ని వర్గాల ప్రజలు వివాహానికి ముందు 'ప్రీ వెడ్డింగ్' లేకుండా పెళ్లిళ్లు చేసుకోవడం లేదని, ఈ నేపథ్యంలో తమ 'ప్రీ వెడ్డింగ్' ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని అన్నారు. ఈ సినిమాను మరింతగా ఆదరించి గొప్ప విజయాన్ని అందించాలని కోరారు. కథానాయిక టీనా శ్రావ్య, దర్శకుడు రాహుల్ శ్రీనివాస్, నిర్మాత బాపిరాజు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న కథానాయకుడు తిరువీర్

పాలన తెలుగులోనే ఉండాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే ఉండాలని తెలుగు దండు వ్యవస్థాపకుడు ఫణిశయన సూరి అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద తెలుగు భాష పరిరక్షణ కోసం సోమవారం ఆయన టిట్టిభా సత్యాగ్రహం పేరిట నిరశన దీక్ష చేపట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని, విద్య, వైద్యం ఉచితంగా అందించాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరారు. కవులు, కళాకారులను జాతి సొత్తుగా ప్రభుత్వం ప్రకటించి, యుద్ధప్రాతిపదికన తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలన్నింటిలోనూ తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఆయనకు మద్దతుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎన్.ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న ఫణిశయన సూరి తదితరులు

జాతీయ టార్గెట్‌బాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి టార్గెట్‌బాల్ పోటీల్లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల క్రీడాకారులు పతకాలు గెలుపొందినట్లు కళాశాల వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఇటీవల భోపాల్‌లో ముగిశాయన్నారు. నిఖిల్, జి.దీపక్ కాంస్య పతకాలు గెలుపొందారన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ వారిని అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.కె.చక్రవర్తి, పీడీ లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న మధుకుమార్ తదితరులు

అందెశ్రీ మృతి సాహిత్య రంగానికి తీరని లోటు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: తెలంగాణ కవి అందెశ్రీ మృతి సాహిత్య రంగానికి పెద్ద లోటు అని విశ్వసాహితి కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఓ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు.

గంజాయి అక్రమ రవాణా నిందితుడి అరెస్ట్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహారాణిపేట సీఐ దివాకర్‌యాదవ్ తెలిపారు. ఆ వివరాలిలా.. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సోమవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అనిస్(32)ను పోలీసులు తనిఖీలు చేపట్టగా.. అతని వద్ద 20కిలోల గంజాయి లభించింది. దాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

13వ వర్ధంతి

మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచిన మీరు భౌతికంగా మానుండి దూరమై నేటికి 13 సం॥లు గడిచిననూ... మీ మధురస్మృతులు, జ్ఞాపకాలు మా మదిలో సదా చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... మీ జ్ఞాపకాలతో...

కీ॥శే॥ ముత్తుర్తి పైడిరాజు గారు

జననం: 07-09-1975

మరణం: 11-11-2012

భార్య: ముత్తుర్తి అనురాధ

107th FORMATION DAY GREETINGS

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

UNION BANK OF INDIA, DABAGARDENS BRANCH

Union Bank of India 107th Formation Day సందర్భంగా బ్రాంచ్ Chief Manager G. RAVI TEJA గార్కి మరియు బ్యాంకు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

M/s. RAVI KRISHNA AGENCIES

M/s. RAVI KRISHNA HEALTH CARE

VISAKHAPATNAM

107th FORMATION DAY GREETINGS

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

UNION BANK OF INDIA, DABAGARDENS BRANCH

Union Bank of India 107th Formation Day సందర్భంగా బ్రాంచ్ Chief Manager G. RAVI TEJA గార్కి మరియు బ్యాంకు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

M/s. SRI SAI AGENCIES

M/s. SAMVIN MEDICORP

VISAKHAPATNAM

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం

D. GOWTHAM KUMAR

SR. BRANCH MANAGER, L.B. COLONY BRANCH

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ డి. గౌతమ్‌కుమార్ గార్కి మరియు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

SSR ENTERPRISES SEETHAAMMADHARA VISAKHAPATANAM

(c) eenadu

40వ అఖిల భారత టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీల ప్రారంభోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి.. సర్కిళ్ల వారీ పాల్గొన్న క్రీడాకారులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక వికాసానికి, దేహ దారుఢ్యానికి దోహద పడతాయని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి. శ్రీదేవి అన్నారు. 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం ఎంవీపీకాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో ప్రారంభమైంది. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ఆవిష్కరించారు. అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మీ మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా దేహదారుఢ్యం అవసరమన్నారు. పోస్టుమాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ మాట్లాడుతూ 14 తపాలా సర్కిళ్లకు చెందిన 129 మంది క్రీడాకారులు పోటీల్లో తలపడుతున్నారని చెప్పారు.

భాగస్వామ్య సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు

★ 12న సీఎం చంద్రబాబు రాక
★ కలెక్టర్ హరేంధిరప్రసాద్ వెల్లడి

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీజీపీ గోపీనాథ్‌జెట్టి, జేసీ మయూర్ అశోక్, కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ కేంద్రంగా ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు ఈనెల 12వ తేదీ సాయంత్రానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సదస్సు సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 12వ తేదీ రాత్రికి విశాఖ చేరుకుని 13న సీఐఐ రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. అదేరోజు రాత్రి అతిథులకు సీఎం డిన్నర్ ఇస్తారని చెప్పారు. ట్రాఫిక్, ఇమ్మిగ్రేషన్, పోలీసు విభాగాల అధికారులు భద్రతా పరమైన చర్యల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో డీజీపీ గోపీనాథ్‌జెట్టి, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, డీసీపీలు మేరీప్రశాంతి, మణికంఠ చందోలు, సత్తిబాబు, లతా మాధురి, వెంకటరత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మధురవాడకు మణిహారంగా వంతెన నిర్మాణం

శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తదితరులు

కొమ్మాది న్యూస్‌టుడే: ఆనందపురం- విశాఖపట్నం జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్లుగా నడక వంతెన నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న మధురవాడ, చంద్రంపాలెం ప్రాంతాల ప్రజల ఆకాంక్ష నెరవేరనుంది. 'ఈనాడు'లో ప్రచురించిన వరుస కథనాలకు యంత్రాంగం కదిలింది. సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వద్ద పై వంతెన కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.3.23 కోట్ల వ్యయంతో ప్రజా రవాణా కోసం నిర్మిస్తున్న వంతెన మధురవాడ ప్రాంతానికి మణిహారంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. చంద్రంపాలెం పాఠశాలలో చదువుతున్న సుమారు 3 వేల మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని త్వరలో రానున్న మెట్రో ప్రాజెక్టు డిజైన్‌కు ఆటంకం లేకుండా ఆధునిక సాంకేతికతతో వంతెన నిర్మిస్తున్నామన్నారు. వంతెన నిర్మాణాన్ని అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. కార్యక్రమంలో చిట్టాల విజయబాబు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిళ్లా మంగమ్మ, లొడగల అప్పారావు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిళ్లా వెంకట్రావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా వసతులపై ఆరా..

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాలోని శాప్ క్రీడా వసతులను సోమవారం శాప్ వైస్ ఛైర్మన్ ఎస్.భరణి పరిశీలించారు. రుషికొండ వాటర్ స్పోర్ట్స్, గోపాలపట్నం ఇండోర్ స్టేడియం, కొమ్మాది స్టేడియంతోపాటు పాండురంగాపురం జిమ్నాస్టిక్స్ సెంటర్‌ను పరిశీలించారు. నిర్వహిస్తున్న ఆటలు, సౌకర్యాలపై ఆరా తీశారు. అంతకు ముందు ఆమె జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌తో సమావేశమై క్రీడాభివృద్ధి, మౌలిక వసతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయిట్ తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ వాటర్ స్పోర్ట్స్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న శాప్ వైస్ ఛైర్మన్ ఎస్.భరణి, తదితరులు

బోస అక్షయకు అభినందన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'మాక్ అసెంబ్లీ'కి భీమిలి నియోజకవర్గం నుంచి ఎంపికైన విద్యార్థిని బోస అక్షయ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, విప్ వేపాడ చిరంజీవిరావు అభినందించారు. ఈ మేరకు సోమవారం బోయపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కొండబాబు, సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు అప్పలనాయుడులతో కలిసి అక్షయ ఎమ్మెల్సీని కలవగా.. ఆమెను అభినందించి విద్యలో సైతం రాణించాలని ప్రోత్సహించారు.

విద్యార్థిని అక్షయను అభినందిస్తున్న ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు

మహారాణిపేట సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) న్యాయస్థానము, గాజువాక

E.P.No.41/2023 IN O.S.No. 133/2018

Between:
Sri Cheekati Mahalakshmi Naidu ...Decree Holder
And
Sri Sandrana Chinna Appa Rao ...Judgement Debtor

బహిరంగ వేలం ప్రకటన

All that part and parcel of an RCC slabbed house bearing D.No. 32-4-44, Asst. No. 1088036100, water Tax Asst. No. 109956224 consisting of ground and first floor covered by S.No. 145/4-A of Tunglam village measuring an extent of 183.5 Sq yards or 153.430 Sq meters with Gajuwaka Mandal, Visakhapatnam District and bounded by: a plinth area of 1000 Sft situated at Tunglam village, Natayyapalem:
East: Property of Sandrana Sanyasi
South: Property of Sirasapalli Archana
West: Property of Sandrana Appa Rao
North: 6 feet road
Eastern edge: 33.0 feet or 10.82 meters;
Western edge: 48.6 feet or 14.78 meters;
Southern edge: 33.9 feet or 10.33 meters;
Northern edge: 50.6 feet or 15.39 meters.

❖తదుపరి వాయిదా: 05.12.2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

MALLA TULASI RAM
ADVOCATE AP/749/2008
Visakhapatnam. Cell: 93484 22444, 9490002727

E.P. 98/2019 in O.S. No. 73/2018

వేలం ప్రకటన

BY ORDER
డి.వి. రామారావు, అడ్వకేట్
డో.నెం.24-08-13/3, ఉడా కాలనీ జంక్షన్, గాజువాక, విశాఖపట్నం-26.
సెల్: 9849595933, 9000996774, 8886881242
తేది. 10-11-2025 గాజువాక

కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: దువ్వాడ సెజ్‌లోని సినర్జీస్ కార్మికులకు బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కెఎస్‌వి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికుల కుటుంబాలతో కలిసి ఆందోళన చేపట్టారు. సంఘం నాయకులు దాస్, లోకేశ్, రాజు, లక్ష్మి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

రైల్వేలో పర్యావరణ పరిరక్షణ

కాలనీలో మొక్క నాటుతున్న డీఆర్ఎం లలిత్ బోహ్రా

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: 'వందేమాతరం' గుర్తుగా వాల్తేర్ రైల్వేలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. డాల్ఫిన్ నోస్ రైల్వే కాలనీలో వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా ఓ మొక్క నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జాతీయ సమైక్యత పట్ల డివిజన్ అంకితభావాన్ని ఈ కార్యక్రమం సూచిస్తుందన్నారు. ఏడీఆర్ఎంలు శాంతారామ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.ఎస్.నాయుడు

విశాఖ లీగల్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో దాఖలయ్యే అన్ని క్రిమినల్ కేసుల్లో ప్రభుత్వం తరఫున ఆయన వాదిస్తారు. మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందిస్తున్నారు. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, సభ్యులు హర్షం ప్రకటించారు.

కార్తిక దీపం.. దేదీప్యం..

హాజరైన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

పెదవాల్తేరు న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో సోమవారం పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం వుడా పార్కు దరి ఎంజీఎం మైదానంలో కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలి రావడంతో మైదానం కిటకిటలాడింది. ముందుగా వేదపండితులు వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ కార్తిక మాసం దీపోత్సవానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. శివుడి నామ స్మరణతో సకల శుభాలు కలుగుతాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వేలాది మంది రావడం.. మహిళలు పట్టుచీరలు ధరించి కూర్చుని దీపాలు వెలిగిస్తుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బ్యాచ్‌ల వారీగా కూర్చోబెట్టి.. మధ్యలో తాళ్లు కట్టి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దీపోత్సవం చేయించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన శ్రీనివాసుడి కల్యాణం నృత్య రూపం ఆకట్టుకుంది.

దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

తండ్రి చేతిలో కొడుకు హతం

డబ్బులివ్వాలని వేధిస్తుండటంతో కర్రతో దాడి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని వేధించిన కుమారుడ్ని తండ్రి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. విశాలాక్షినగర్ పరిధి చలపతినగర్‌లో నివాసం ఉంటున్న ఎలుదూటి లక్ష్మణరావు(60) ధోబీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఆయన కుమారుడు ఎలుదూటి ప్రసాద్ (36) కూలి పనులు చేసేవాడు. 2019 నుంచి భార్య రాజీ, ఇద్దరు పిల్లలతో కలిసి విజయవాడలోని కృష్ణలంకలో నివాసం ఉండేవాడు. కొంతకాలంగా పనులకు వెళ్లకుండా మద్యం తాగుతూ భార్యతో గొడవలు పడుతుండేవాడు. 2024 డిసెంబరులో భార్యా పిల్లల్ని వదిలేసి తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు. అప్పటి నుంచి సరిగా పనులకు వెళ్లకుండా మద్యం కోసం తండ్రిని డబ్బులు అడిగేవాడు. ఇటీవల పూర్తిగా పనులు మానేసి మద్యం ఖర్చులకు తండ్రిని వేధించటం ప్రారంభించాడు. దీనిపై ఈనెల 6న తండ్రి, కొడుకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశానికి గురైన తండ్రి లక్ష్మణరావు కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు. కోడలు రాజీకి సమాచారం ఇవ్వడంతో ఆమె వచ్చింది. కుటుంబసభ్యుల సమక్షంలో ఈనెల 7న ప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించారు. తరువాత ఈ ఘటనకు సంబంధించి కుటుంబసభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో సోమవారం మృతుడి భార్య ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు లక్ష్మణరావును అదుపులోకి తీసుకుని, మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ప్రసాద్ (పాతచిత్రం)

THE CHODAVARAM COOPERATIVE SUGARS LIMITED, GOVADA-531 023
Chodavaram(M), Anakapalli Railway Station, Anakapalli Dist., (A.P)

E-AUCTION SHORT TENDER NOTICE

E-auction for sale of Sugar and Molasses of the Chodavaram Cooperative Sugars Limited, Govada will be conducted through AP e-procurement (Konugulu Portal). The details are as follows.

	Tender ID	Tender Date and Time
1. Sugar	25376	26-11-2025 11.00 hrs. to 14.00 hrs.
2. Molasses	25377	26-11-2025 14.05 hrs. to 17.05 hrs.

The bidders can go through AP-eprocurement (Konugolu Portal) konugolu.ap.gov.in for terms & condition for e-auction details. Contact: 9908952222.
Place: Govada, Date: 10-11-2025 MANAGING DIRECTOR

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our VISAKHAPATNAM BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000
TT B	30	5000	1,50,000

Please Contact Branch Manager Mr. Y.B.R.PRASAD, for further details. Mobile No: 80087-71321, Landline: 0891-2706424, 2569210, 2525738

ఎంత పనిచేశావ్ శ్యామలా..

వివాహిత ఆత్మహత్యతో మిన్నంటిన కుటుంబీకుల రోదన

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పెళ్లై ఏడాది తిరగక ముందే ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చోడవరం మండలం గోవాడ పంచాయతీకి చెందిన వేపాడ దిలీప్ శివకుమార్‌తో గతేడాది డిసెంబరు 6న అచ్యుతాపురానికి చెందిన బి.విజయశ్యామల(25)కు వివాహమైంది. కట్నకానుకలు భారీగానే ఇచ్చారు. ఉద్యోగరీత్యా గత కొన్ని నెలల నుంచి జీవీఎంసీ 91వ వార్డు రామకృష్ణనగర్‌లో వీరు ఉంటున్నారు. దిలీప్ గత కొద్ది నెలలుగా అదనపు కట్నం కోసం ఆమెను వేధిస్తున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్యామల భర్త లేని సమయం చూసి ఆదివారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పశ్చిమ ఏసీపీ పృథ్వీతేజ్, స్థానిక సీఐ లెంక సన్యాసినాయుడు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహం పక్కన ఆమె రాసిన ఆత్మహత్య లేఖతో పాటే చిన్నారి చిత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి ముఖంపై గాయాలు ఉన్నాయని.. తన కుమార్తెను చంపేసి ఆత్మహత్యగా అల్లుడు చిత్రీకరించాడని తల్లిదండ్రులు ఆరోపించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. 'ఎంత పనిచేశావ్ శ్యామలా..' అంటూ తల్లి రోజారమణి, కుటుంబీకులు రోదించిన తీరు కంటతడి పెట్టించింది.

విజయశ్యామల (పాతచిత్రం)

పలు రైళ్ల రీ షెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: పలు రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 11వ తేదీ ఎస్ఎంవి బెంగళూరు- న్యూటిన్‌సుకియా (22501) రైలు ఉదయం 5 గంటలకు బయలుదేరేలా మార్పు చేసినట్లు తెలిపారు. ఎస్ఎంవి బెంగళూరులో బయలుదేరాల్సిన ఎస్ఎంవి బెంగళూరు-అగర్తలా ఎక్స్‌ప్రెస్(12503) మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరేలా మార్పు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల విజేతలు ప.గో., చిత్తూరు జట్లు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా విశాలాక్షినగర్ బీవీకే పాఠశాల, సీతమ్మధార శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ టోర్నీలో బాలికల విభాగంలో పశ్చిమగోదావరి(ప.గో) జట్టు ప్రథమ, విశాఖ జట్టు ద్వితీయస్థానాల్లో గెలుపొందాయి. పురుషుల విభాగంలో చిత్తూరు జట్టు ప్రథమ, తూర్పుగోదావరి జట్టు ద్వితీయస్థానాలను కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు శాప్ వైస్‌ఛైర్మన్ ఎస్.భరణి ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ముగింపోత్సవంలో జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఛైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, అధ్యక్షుడు సునీల్‌మహంతి, వీడీసీఏ వైస్‌ప్రెసిడెంట్ డి.ఎస్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శాప్ వైస్‌ఛైర్మన్ ఎస్.భరణి తదితరులు

చిత్తూరు జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

AUTO
AUTO FINANCE

కార్ లోన్స్ 2014 నుండి ఏ ప్రైవేట్ & టాక్సీబోర్డ్ అయినా వేరే ఫైనాన్స్ నుండి టేకోవర్ కేవలం రెండు రోజులలో తక్కువ వడ్డీతో, వివరాలకు: 9059572277.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

EENADU Classifieds

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE
ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

LAND FOR SALE
GENERAL

విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకా, గడసాం విలేజ్‌లో 7.19 ఎకరాలు మామిడితోట ఎకరం 35 లక్షలకు అమ్మబడును. ✆ 9346304680.

PLOT FOR SALE
BHOGAPURAM

భోగాపురం NH-16 400మీ॥లో భూమి & ఎర్రచందనం మొక్కలు రెండింటి మీద ఆదాయం సంపాదించుకొనే గొప్ప అవకాశం తక్కువ ధరలో. 8374373299.

TO LET
COMMERCIAL
GENERAL

Looking for a individual House of 2000 Sft around Yendada for a Play School of Educational Institution. ✆ 8143143750.

JOBS

Wanted Urgently STP Operator (Tech Skills) : 15K, Marketing Executive (comm. Skills reqd) : 10K. Contact: 79935 30802

WALK IN INTERVIEW ON TUESDAY & WEDNESDAY
A well estd. Org., successfully completed 2 decades and opened New Branches in Vizag. wanted the below candidates.
❖CHIEF MANAGERS
Qlf: Retd. / VRS - Banking / Insurance Sector. Monthly Package: 1.20 - 1.5 Lkhs (Negotiable)
❖BACKEND MANAGERS (Only Female)
Age: 30+, Any Degree with 1 year exp in and sector. Monthly Package: 50K to 80K (Negotiable)
Interviews on 11th & 12th Nov. 25
Cont: C. RAMAKRISHNA (DGM)
SEETHAMMADHARA, VIZAG
✆9676811666

ఫ్యాబ్రికేటర్-1 & డ్రాయింగ్ ఫిట్టర్-1, 4-6 సం అనుభవం కలిగిన వారు కావలెను సంప్రదించండి ఫోన్: 9963198351, 9515917372

విశాఖపట్నం డిపోలో మెకానిక్స్‌గా పనిచేయుటకు ఐటిఐ చదివి 1,2 సం॥ అనుభవంగల అభ్యర్థులు కావలెను. 15000/- జీతం PF, ESI. ✆ 98480 78290.

శ్రీతిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. వర్క్ లొకేషన్: పాయకరావుపేట. Ph: 9100960677.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సీనియర్ న్యాయవాది కన్నుమూత



చీమలపాటి శ్రీరామమూర్తి (పాతచిత్రం)

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది చీమలపాటి శ్రీరామమూర్తి (94) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు జస్టిస్ రవి ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండో కుమారుడు శేఖర్ నగరంలోనే సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ ఆరున్నర దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగిన శ్రీరామమూర్తి మృతి చాలా దురదృష్టకరమని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆయన మృతి పట్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు కె.రాధారత్నం, పి.రాజారామ్, విశాఖ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పి.నాయుడు, బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, సభ్యులు పి.నరసింగరావు, కె.రామజోగేశ్వరరావు, బైపా అరుణ్‌కుమార్ సహా పలువురు న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది సంతాపం తెలిపారు.

దిల్లీ పేలుడు ఘటనతో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే: దిల్లీ పేలుడు ఘటనతో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించింది. దీంతో కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీసులు ఆధ్వర్యంలో జాతీయ రహదారి విమానాశ్రయం నుంచి తాటిచెట్లపాలెం వరకు ఉన్న ప్రధాన కూడళ్లతో పాటు, రైల్వేస్టేషన్, బస్టాప్‌ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పలు వాహనాలను నిలిపి డిక్కీలో ఏఏ వస్తువులు ఉన్నాయో పరిశీలించారు. వాహనాలు నడుపుతున్న వారి లైసెన్సులు, ఆర్సీలు, ఐడీ కార్డులు, ఎక్కడికి వెళ్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కారును పరిశీలిస్తున్న సీఐ కె.రవికుమార్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వీఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-11-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-11-2025, మధ్యాహ్నం 3 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్ (అకౌంట్ నెం. 10567121000038, 10564021000144 & 10566015006828) (ప్రొప్రయిటర్ : శ్రీ వేప వెంకట సత్య సుందరం, తండ్రి : రాజారావు), డి.నెం. 14-33-26, "ఆశిష్ విల్లాస్", కెఎల్ రావు నగర్, బీసి రోడ్డు, గాజువాక, విశాఖపట్నం. శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వి.వి. పద్మజ, డి.నెం.55-7-42, ప్లాట్ నెం.22, వార్డు నెం.9, సంజయ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. బ్రాంచ్ ఆఫీస్: అశీల్‌మెట్ట, విశాఖపట్నం. డిమాండ్ నోటీసు తేది.28-04-2023, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.31.03.2023 నాటికి బకాయి రూ.1,27,45,286.87 పై (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + తేది.01-04-2023 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 01-08-2023.

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
తేది.16.02.2008 నాటి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.565/2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం (తండ్రి: లేటు వి. రాజారావు) గారి పేరున గల స్థిరాస్తి: సమాన తనఖాలో గల విశాఖపట్నం మరియు జివిఎమ్‌సి పరిధి, రామ్ నగర్, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.1194, బ్లాక్ నెం.55 లోని 1440 చ॥గ॥లు లేదా 1204.027 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 201 చ॥గ॥లు లేదా 168.062 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.05 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో జ్యోతి ఎన్‌క్లేవ్ 3వ అంతస్తు నందు 860 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.10-40-17/11తో గల ఫ్లాట్ నెం.309 (డి-9) ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు: మెట్లు & లిఫ్ట్, పడమర : ఫ్లాట్ నెం.డి-8, ఉత్తరం: సైడ్ ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : కామన్ కారిడార్.	రూ. 42.45 లక్షలు	రూ. 4.25 లక్షలు
తేది.13.06.2006 నాటి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3000/2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం (తండ్రి: లేటు వి. రాజారావు) గారి పేరున గల స్థిరాస్తి: సమాన తనఖాలో గల గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గాజువాక మున్సిపాలిటీ పరిధి, పెద గంట్యాడ గ్రామం, వుడా లే అవుట్ సర్వే నెం.64/పి, ప్లాట్ నెం.హెచ్‌ఐజి-15 లోని 580.42 చ॥గ॥లు లేదా 485.92 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25.70 చ॥గ॥లు లేదా 21.488 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో గల స్థలం యావత్తు ఆస్తి దీనితో కలిపి విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధిలోని, గాజువాక నందు ఆశిష్ విల్లాస్, 3వ అంతస్తు నందు అనుపాత కామన్ ఏరియాలు మరియు 900 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో గల బాల్కానీలు, యూనిట్ నెం.ఎటి/2తో గల ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.హెచ్‌ఐజి-16, పడమర : మెట్లు & ఫ్లాట్ నెం.ఎటి/3 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం : ప్లాట్ నెం.హెచ్‌ఐజి-18.	రూ. 22.68 లక్షలు	రూ. 2.27 లక్షలు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27.11.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల పరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 10-11-2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

స్లాబ్ నిర్మాణాన్ని తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

అనధికార కట్టడాలపై చర్యలు

గాజువాక, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా గాజువాక జోన్‌లో పలుచోట్ల చేపట్టిన అక్రమ నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక సిబ్బంది సోమవారం చర్యలు చేపట్టారు. ఏసీపీ వెంకటరావు, టీపీఓ జి.బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్ రంగంలోకి దిగి మెహర్‌నగర్, పాతగాజువాకలో అదనపు కట్టడాల స్లాబ్‌లను తొలగించారు.

సిమెంటు యూనిట్‌కు వ్యతిరేకంగా వెలిసిన ఫ్లెక్సీ

ఉద్యమానికి కదిలిరండి అంటూ ఫ్లెక్సీలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో సిమెంటు యూనిట్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితకాలనీల్లో వాడవాడలా ప్రచార బోర్డులు వెలిశాయి. 'కళ్లు మూసుకుని కూర్చుంటే ఎలా ఉద్యమానికి కదలండి' అంటూ శీకువానిపాలెం, సీతానగరం, పెదగంట్యాడ, నెల్లిముక్కు కాలనీ కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక 75వ వార్డు జీవీఎంసీ పబ్లిక్ పార్కులోకి సమీప కల్యాణ మండపం నుంచి మురుగునీరు వదులుతున్నారు. దీని వల్ల మైదానంలో తిరగలేకపోతున్నాం. –చిట్టిబోయిన లక్ష్మణుడు, పెదకోరాడ **సమాధానం:** శానిటరీ సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

?: పెదగంట్యాడ విమల విద్యాలయం రోడ్డు మలుపులో గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. భారీ వాహనాల వల్ల రహదారి ధ్వంసమైంది. –మధునాయుడు, ఉపాధ్యాయుడు ✔: ఇంజినీరింగ్ సిబ్బందిని పంపి పరిశీలిస్తాం. –శేషాద్రి, జెడీ

దీపాలను వెలిగించారు — స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 64వ వార్డులో పడకేసిన వీధి దీపాలను జీఈఎంసీ సిబ్బంది ఎట్టకేలకు పునరుద్ధరించారు. 'ఈనాడు'లో వీధి దీపాల సమస్యపై వచ్చిన వార్తలకు విద్యుత్తు సిబ్బంది స్పందించి గొడ్డువానిపాలెం, వెంకన్నపాలెం, గంగవరంలో ఎల్ఈడీ దీపాలను మార్చడం పట్ల నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కొలిక్కి వచ్చేనా? స్థలాలు దక్కేనా?

భూములు కోల్పోయిన నిర్వాసితుల నిరీక్షణ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే

గాజువాకలో ఆటోనగర్ స్థాపన కోసం భూములు కోల్పోయిన రైతులు అటు ఉద్యోగాలు రాక... ఇటు భూములు కోల్పోయి ఇప్పటికీ న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నా అది ఎంత మేర ఫలిస్తుందో చూడాలి. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

గాజువాకలో ఆటోనగర్ కోసం ఏపీఐఐసీ యాదవజగ్గరాజుపేట, ఫకీరుతక్యా, తుంగ్లాం, వడ్లపూడి, చినగంట్యాడ ప్రాంతాల రైతుల నుంచి సుమారు 2వేల ఎకరాల భూములు తీసుకుంది. ఆటోనగర్‌లో పరిశ్రమలు వస్తాయని.. స్థానికులకు ఉపాధి కూడా దొరుకుతుందని అప్పుడు చెప్పారు. అయితే ఉపాధి అందని ద్రాక్షలా మారింది. దీంతో భూమిని కోల్పోయినందుకు తమకు కనీసం నివేశన స్థలాలైనా కేటాయించాలని నిర్వాసితులు ఎప్పటి నుంచో కోరుతున్నారు.

యాదవజగ్గరాజుపేటవద్ద ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూములు

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేమి..

నివేశన స్థలాల కేటాయింపునకు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టి జాబితా రూపొందించినా.. కొందరు కొర్రీలు పెట్టడంతో అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకోలేని పరిస్థితి తలెత్తింది. తక్కువ భూమి కోల్పోయిన వారికి ఎక్కువ స్థలాలు రావడం.. కొందరు నాయకులు తమ అనుచరులను జాబితాల్లో చేర్చడంతో కొందరు అభ్యంతరాలు తెలిపారు. దీంతో అడుగు ముందుకు పడలేదు. జాబితా తయారీలో పారదర్శకత లోపించడం వల్లే సమస్య కొలిక్కిరావడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎటూ తేలక..

» గతంలో యాదవజగ్గరాజుపేట నిర్వాసితులకు గ్రామానికి ఆనుకొని ఉన్న భూమిని కేటాయించారు. కొందరు నిర్వాసితులు ఆ భూమిని ఖాళీ చేయకుండా కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఏపీఐఐసీ అధికారులు పోలీసుల సాయంతో వారిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నించినా ఇళ్ల స్థలాలు కేటాయిస్తేనే ఖాళీ చేస్తామని వాగ్వాదానికి దిగడంతో మిన్నకుండిపోయారు.

» వడ్లపూడి, ఫకీరుతక్యా, చినగంట్యాడ నిర్వాసితుల కోసం ఫకీరుతక్యా దర్గా దగ్గర, తుంగ్లాం నిర్వాసితులకు వడ్లపూడి రైల్వేగేటు సమీపంలో భూమి కేటాయించారు. భూములు ఖాళీగా ఉండడంతో అవి పిచ్చి మొక్కలు, ముళ్ల తుప్పలు, పొదలు ఏపుగా పెరిగి నిరుపయోగంగా పడిఉన్నాయి.

ఎమ్మెల్యే ప్రయత్నం ఫలించేనా?: ఏపీఐఐసీ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మళ్లీ తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. గతంలో తెదేపా హయాంలో కూడా నిర్వాసితులకు స్థలాలు మంజూరు చేయాలని విఫల యత్నం చేశారు. లబ్ధిదారులు ఎంపిక కత్తిమీద సాములా మారడంతో పాటు ఎన్నికలు రావడంతో కార్యరూపం దాల్చలేదు. ఈసారైనా సమస్య కొలిక్కి వస్తుందేమో చూడాలి.

నేడు గరిడీ ఉత్సవం

గోపాలపట్నం: పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆధ్వర్యంలో సోమవారం గరిడీ ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు గోపాలపట్నంలోని ఆయన నివాసం నుంచి సింహాచలం ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లనున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన శ్రీమతి నెట్టం మాధవి, W/o. నెట్టం రవిశంకర్ మరియు శ్రీమతి కన్నం అనిత, W/o. కన్నం తిరుపతిరావు జన ఇరువురు కలిసి 1) శ్రీ పప్పల పాదరక్షలు, S/o. లేటు చిన్నదొర, 2) శ్రీ పప్పల వెంకట గణేష్, S/o. పాదరక్షలు మరియు 3) శ్రీ మడగల వెంకటరమణ, S/o. ముత్యాల నాయుడు ఆనువారిపైన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిపైన శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, గాజువాక నందు OS:41/2022 అను దావా వేసినారు. సదరు దావా ప్రస్తుతం విచారణ నిమిత్తం పెండింగ్‌లో ఉన్నది. సదరు ఆస్తిని ఎవరైనా అమ్మకాలు, కొనుగోలు, తనఖా వగైరా చేసిన యెడల నా క్లయింట్లు తీసుకొనే చట్టపరమైన చర్యలకు బాధ్యులు ఆగుదురు.

షెడ్యూల్ ఆస్తి వివరములు

విశాఖపట్టణం జిల్లా, గాజువాక మండలం, కణితి పోస్టు, కొత్తదిబ్బపాలెం కాలనీ సర్వే నెంబర్లు: 216, 186/1, 186/3, 186/4A, 186/5, 186/15, 210/1, 210/2, 210/3B, 210/4, 210/20, 212/2, 212/4, 212/20, 153, 154, 155, 574P, 121P, 129P, 188P, 210P, 211P, 212P మరియు 214Pలో చేరిన కొత్తదిబ్బపాలెం కాలనీలో గల ప్లాటు నెంబరు 637 గల 160 చ॥గజములు లేక 133.780 చ॥మీటర్ల విస్తీర్ణంలో ఉన్న (G+2 స్లాబు ఇల్లు) డోరు నెంబరు: 27-13-247/1, అసెస్మెంటు నెంబరు: 1086553712. హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 638, దక్షిణం: చీకటి సైదిరాజు ఖాళీ స్థలం, పడమర: సనపరెడ్డి గారి ఖాళీ స్థలం మరియు ఉత్తరం: 40 అడుగుల రోడ్డు.

J. SRINU, M.A., LL.B.
Advocate
R/o. Plot No.: 101, NAD Layout, Near Sujathanagar, Visakhapatnam-51.
Cell: 9441515768

అధ్యాపకులకు పురస్కారాలు అందజేత

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన, విద్యా రంగాల్లో విశిష్టమైన సేవలు అందించినందుకు బ్రెయిన్ ఓ విజన్ సంస్థ భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు-2025ను విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు ఎం.శిరీషారాణి, దాసరి మనేంద్రసాయి, పి.విజయభారతి, కాండ్రేగుల స్వర్ణలత, గండి నేతాజీలకు అందించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ బి.అరుంధతి అభినందించారు.

అవార్డు అందుకుంటున్న విజ్ఞాన్ మహిళా కళాశాల అధ్యాపకులు

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ

అగనంపూడి, న్యూస్‌టుడే : గర్భిణులు తప్పనిసరిగా వైద్యుల సూచనలు పాటిస్తూ పోషకాహారం తీసుకోవాలని అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ కోరారు. సోమవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దీనిపై అవగాహన కల్పించారు. ఆసుపత్రి కమిటీ సభ్యులు దాసరి త్రినాథరావు, డొక్కా రమేష్, కె.తాతారావు, నూకరాజుల సహకారంతో గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. వైద్యులు ప్రసన్నలక్ష్మి, దుర్గాకల్యాణి, ఏఓ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్ వ్యాధిపై అలసత్వం తగదు

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: ఫిట్స్ వ్యాధి పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని, ఇందుకు ఆరోగ్య కార్యకర్తలు శ్రద్ధ చూపాలని ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ నిత్య ఐశ్వర్య అన్నారు. సోమవారం గాజువాక పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నిత్య ఐశ్వర్య

● కుడో పోటీల్లో ప్రతిభ

అగనంపూడి, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి కుడో పోటీల్లో జీవీఎంసీ 85వ వార్డు గొన్నవానిపాలెంలోని ఏబీసీ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గత నెల 24 నుంచి 30వ తేదీ వరకూ గుజరాత్‌లో 16వ జాతీయ స్థాయి కుడో టోర్నమెంట్ జరిగింది. తిప్పల షణ్ముఖ అండర్-12 విభాగంలో బంగారు పతకం సాధించగా, తిప్పల తనూజశ్రీ అండర్ 15 విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకొంది. వీరిని ప్రిన్సిపల్ పద్మజ, డైరెక్టర్ దీపక్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఈశ్వరరావులు అభినందించారు.

● 13న ఉక్కులో పారిశ్రామిక వేత్తల సదస్సు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారం పరిధిలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు ఈనెల 13వ తేదీన సదస్సు నిర్వహించనున్నట్టు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.తౌడన్న, బయ్యే మల్లయ్య తెలిపారు. గురువారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఎల్అండ్‌డీసీ ఆడిటోరియంలో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్(హైదరాబాద్)ఆధ్వర్యంలో నిర్వహించే స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

● వివాహిత అదృశ్యం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : భర్తతో వివాదాల కారణంగా సోదరిని ఇంటిలో ఉంటున్న వివాహిత అదృశ్యమైంది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 87వ వార్డు పరిధిలోని శ్రీగణేష్‌నగర్‌కు చెందిన వివాహిత (30) భర్తతో వివాదం కారణంగా సోదరి ఇంటికి వచ్చి ఉంటుంది. ఇటీవల టైలరింగ్ నేర్చుకుంటానని చెప్పి ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. సోదరి ఎంతకీ రాకపోవడంతో సోదరుడు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● కల్వర్టుల నిర్మాణానికి చర్యలు

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు పరిధిలోని పాత అగనంపూడి ప్రధాన మార్గం, ప్రాంతీయ ఆసుపత్రి రహదారుల పక్కన కల్వర్టుల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ కోరారు. సోమవారం ఆయన జీవీఎంసీ అధికారులతో కలిసి ఆయా కాలనీల్లో పర్యటించారు. స్థానికులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ఏఈ విష్ణువర్ధన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఆర్ఎస్ఎస్ కరపత్ర ప్రచారం

గాజువాక, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గాజువాక పట్టణంలో ఇంటింట కరపత్ర, స్టిక్కర్ల, సావనీర్ల పంపిణీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత కార్యదర్శి జనార్ధన్, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఇన్‌ఛార్జి డాక్టర్ శేషప్రసాద్, వెంకటరమణ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, మాజీమంత్రి అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల నాగిరెడ్డి, ధర్మశ్రీలకు అందజేసి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను వివరించారు.

● కూడలిలో ఫ్రీలెఫ్ట్ పనులు పూర్తి చేయాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి హనుమాన్ కూడలిలో వాహనాల సాఫీ ప్రయాణానికి వీలుగా ఫ్రీలెఫ్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక తెదేపా నాయకులు జీవీఎంసీ ఈఈ ఎం.ఆర్.ఎస్ అప్పారావును కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. తెదేపా నాయకులు బండారు రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

● సమస్యలపై మేయర్‌కు వినతి

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డులోని పలు సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ గుడివాడ అనూష మేయర్ పీలా శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. వార్డులోని పలు అభివృద్ధి పనులు.. వాటికి అవసరమైన నిధుల గురించి ఆయనకు వివరించారు. వార్డు నాయకులు గుడివాడ లతీశ్ పాల్గొన్నారు.

తెన్నేటి విశ్వనాథంకు ఘన నివాళి

తెన్నేటి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టార్-3)న్యూస్‌టుడే : ఉక్కునగరం సెక్టారు-9లోని తెన్నేటి పార్కులో సోమవారం తెన్నేటి విశ్వనాథం 46వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పి.వి.రమణమూర్తి, సిటూ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యారామ్, హెచ్ఎంఎస్, టీఎన్‌టీయూసీ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వేతన సవరణ హామీ అమలుకు డిమాండ్

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డుకి మినీరత్న హోదా దక్కితే రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం 61వ వార్డు వెంకన్నపాలెం సిటూ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల సంఘ సమావేశంలో అధ్యక్షత వహించి నూకరాజు, ఎస్కే హుస్సేన్‌లు మాట్లాడారు. ఈనెల 17న పీఎఫ్ ఆఫీసు వద్ద విద్రోహ దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 9, 10 తేదీల్లో సదస్సు, ధర్నా ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

హైస్కూలురోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దంటూ గాజువాక ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం హైస్కూలు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, గాజువాక హైస్కూలు హెచ్ఎం విజయప్రశాంతి ర్యాలీని ప్రారంభించారు. కళాశాల నార్త్ రీజనల్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్స్ ఎం.సత్యప్రకాశ్, ప్రదీప్‌కుమార్, పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఆదిత్య కళాశాల విద్యార్థులు

అదనపు సామాజిక భవనం ప్రారంభం

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ 90వ వార్డు విమాన్‌నగర్‌లో సుమారు రూ.41.50 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన అదనపు (పైఅంతస్తు) సామాజిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, కాలనీ అధ్యక్షులు సురేశ్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

బార్‌లో సర్వర్ ఆత్మహత్య

గాజువాక, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై తాను పనిచేస్తున్న బార్ ఆవరణలోనే ఉరేసుకుని ఓ సర్వర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు గాజువాక పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. సీఐ అళహరి పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భీమునిపట్నం కోటవీధికి చెందిన డి.చంద్రమోహన్(52) ఆరేళ్ల క్రితం నుంచి కుటుంబానికి దూరంగా ఉంటూ గాజువాక వై.జంక్షన్ వద్ద ఒక బారులో సర్వర్‌గా పని చేస్తున్నారు. తరచూ మద్యం తాగి పని విధులకు రాకపోవడంతో యాజమాన్యం పనిలోంచి తీసేసింది. అయినా అక్కడే ఉంటూ చంద్రమోహన్ గత ఆదివారం రాత్రి బార్ గోడదూకి లోనికి వెళ్లి షెడ్డు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. మద్యం మత్తులో ఈ పని చేసినట్లు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైమాస్టు దీపాలు ప్రారంభం

దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్ రమేశ్

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డులోని ఎల్లపువానిపాలెం, ఖారవేలనగర్, కొత్తపాలెం, చంద్రనగర్, మేహాద్రినగర్ పరిసర ప్రాంతాల కూడళ్లలో 10 విద్యుత్తు హైమాస్టు దీపాలను సోమవారం స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ ప్రారంభించారు. కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్, వీధిదీపాల నిర్వాహకులు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో సోమవారం గాజువాక ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం విద్యార్థులు మొక్కలు నాటి వీధులు శుభ్రం చేశారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రిన్సిపల్స్ ప్రదీప్‌కుమార్, సత్యప్రకాశ్, కళాశాల సిబ్బంది శ్రీనివాసు, పాత్రుడు, తిరుపతిరావు, మోహన్‌రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్ల నియామకం

ఈనాడు-విశాఖపట్నం: పలు కార్పొరేషన్లకు బోర్డు డైరెక్టర్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందులో విశాఖ జిల్లాకు చెందిన పలువురికి అవకాశం దక్కింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో నీలపు విజయానందరెడ్డి (భాజపా), ముగడ రాజారావు (తెదేపా); ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి/ కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డులో పొట్నూరి అప్పారావు (భాజపా), కోరాడ శ్రీనివాసరావు(తెదేపా), తంగుడు సంతోష్‌కుమార్ (తెదేపా); దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీలో పడాల రామకృష్ణ (తెదేపా); ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో గాడు అప్పలనాయుడు (తెదేపా), గాడు సన్యాసినాయుడు(తెదేపా) అప్పికొండ అనంతకుమార్ (జనసేన), డి.రమణ (తెదేపా), ఎస్.సత్యవరప్రసాద్; ఉప్పర/సగర కార్పొరేషన్‌కు గంటా సత్యనారాయణ (భాజపా), గుర్రం నూకరాజు (తెదేపా) నియమితులయ్యారు.

ప్రత్యేక అవసరాల పిల్లలు యుద్ధనౌకల సందర్శన

సింధియా, న్యూస్‌టుడే : భారతీయ నౌకాదళ దినోత్సవం సందర్భంగా దేశ సముద్ర తీర ప్రాంతాల్లో ముఖ్యమైన నేవల్ బేస్‌ల వద్ద ఉన్న యుద్ధ నౌకలపై ప్రత్యేక అవసరాల పిల్లలకు సందర్శనకు అనుమతిచ్చారు. ముందుగా ఎంపిక చేసిన పిల్లలను ఉపాధ్యాయుల సహాయంతో సదరన్ నేవల్ కమాండ్ (కొచ్చి) ఆధ్వర్యంలో ఈ సందర్శన జరిగినట్టు నేవీ వర్గాలు వెల్లడించాయి. ఐఎన్ఎస్ శార్దూల్ ఆన్ బోర్డుపై ఆయుధాల వినియోగాన్ని సైతం ప్రత్యేక అవసరాల పిల్లలకు నేవీ సిబ్బంది ప్రదర్శించి చూపించారు.

ఐఎన్ఎస్ శార్దూల్ నౌకపై ప్రత్యేక అవసరాల పిల్లలు

ఫార్మా కాలనీలో భారీ అంబలం పూజ



పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో సోమవారం సాయంత్రం భారీ అంబలం పూజ నిర్వహించారు. స్థానిక గురుస్వామి కరణం శంకరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అనంతరం స్వాములకు, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

చిత్తడిగా బజారు ప్రాంగణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ రైతు బజారు ఆవరణలో కొద్దిపాటి వర్షాలకే చిత్తడిగా మారుతోంది. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థలేక వాడుక నీరు ఎటూ వెళ్లడం లేదు. రోజూ స్టాళ్ల వద్ద మురుగునీరు నిలిచిపోతూ కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తోంది. లోతట్టు ప్రదేశంలోని బజారు ప్రాంగణాన్ని ఎత్తు పెంచి మురుగుకష్టాల నుంచి గట్టెక్కించాలని పలువురు కోరుతున్నారు.

బజారులో బురదనీరు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India భారత ప్రభుత్వ సంస్థ
UBI 107 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కూర్మన్నపాలెంలో గల దువ్వాడ బ్రాంచి మేనేజర్ శ్రీ జి. అప్పారావు గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి మా శుభాకాంక్షలు.
కరీమ్ ఎంటర్‌ప్రైజెస్
హోల్‌సేల్ కిరాణా & జనరల్ స్టోర్స్
అపోలో ఫార్మసీ ఎదురుగా, దువ్వాడ రోడ్, కూర్మన్నపాలెం, VSP-46
ప్రొ॥ Sk. అబ్దుల్ కరీమ్
Sri G.APPARAO Garu
Sr. BRANCH MANAGER

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India భారత ప్రభుత్వ సంస్థ
UBI 107 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కూర్మనపాలెంలో గల దువ్వాడ బ్రాంచి మేనేజర్ శ్రీ జి. అప్పారావు గార్కి మరియు బ్యాంక్ ఉన్నతాధికారులకు, సిబ్బందికి మా శుభాకాంక్షలు.
N. SUVARNA RAJU
MA, B.Sc., B.Ed.,LLB, PGDHRM, DAST
Advocate
D.No. 40-55-8, సంజీవయ్య కాలనీ, తాటిచెట్లపాలెం, విశాఖపట్నం - 530004. Ph: 9848550336
Sri G.APPARAO Garu
Sr. BRANCH MANAGER

यूनियन बैंक Union Bank of India
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దువ్వాడ బ్రాంచ్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-46
యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా Sr. బ్రాంచ్ మేనేజర్ శ్రీ జి.అప్పారావు గార్కి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
KOYA RAMESH BABU 9246617242
Sasthra Hospitality Services
Near Santhi Talent School, Lankelapalem, Visakhapatnam - 531021, A.P. India. koyarameshbabu@gmail.com
Sri G. APPARAO
Sr. Branch Manager

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India భారత ప్రభుత్వ సంస్థ
UBI 107 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దువ్వాడ బ్రాంచ్ మేనేజర్ శ్రీ జి. అప్పారావు గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి మా శుభాకాంక్షలు.
VIGNAN BOOK CENTRE
WHOLESALE & RETAIL
OLD GAJUWAKA
M. BAPUJI NAIDU
Sri G.APPARAO Garu
Sr. BRANCH MANAGER

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ Union Bank of India భారత ప్రభుత్వ సంస్థ
UBI 107 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దువ్వాడ బ్రాంచ్ మేనేజర్ శ్రీ జి. అప్పారావు గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి మా శుభాకాంక్షలు.
M/s SRI VENKATESWARA ENTERPRISES
Prop. A. APPALARAJU
Class-II Civil Contractor. Cell: 9290549791
Sri G.APPARAO Garu
Sr. BRANCH MANAGER
దువ్వాడ బ్రాంచ్, కూర్మన్నపాలెం

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
షీలానగర్ బ్రాంచ్, విశాఖపట్నం-12
MANIKANTA CEMENT TRADERS
SANTHI ENTERPRISES
SHEELANAGAR, GAVARA JAGGAYYAPALEM.
CELL: 8985196034, 9491600366
Sri N. SHYAM PRASAD Garu
Branch Manager

यूनियन बैंक Union Bank of India
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చల్లవానితోట బ్రాంచ్, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి నేటికి 107 వసంతాలు పూర్తయిన సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ పల్లా ప్రసాద్ గార్కి, మరియు సిబ్బందికి మా హృదయపూర్వక వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
PALLA PRASAD
Sr. Branch Manager
Mahalakshmi Travels
Workshop: Plot # 179, D-Block, Autonagar, Vizag- 530 012. Cell: 9885313333.
E-mail : mahalakshmitravels@hotmail.com

(c) eenadu

విజయనగరంలోని రింగ్‌రోడ్డు వద్ద పశుపతినాథేశ్వరాలయంలో స్ఫటిక లింగాన్ని పూలతో అలంకరించి పూజలు చేశారు. - న్యూస్‌టుడే కంటోన్మెంటు

విస్తృత తనిఖీలు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: దిల్లీలో పేలుడు ఘటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా హైఅలెర్ట్ ప్రకటించారు. జాతీయ, ఇతర ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎస్పీ దామోదర్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి డీఎస్పీ గోవిందరావు ఆధ్వర్యంలో సీఐలు చౌదరి, సూరినాయుడు, శ్రీనివాసరావు తమ బృందాలతో వాహనాలను పరిశీలించారు.

కొత్త పుస్తకాలు కావాలి సార్!!

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు.. తదితర రంగాల్లో కొలువులు సాధించాలంటే సాధన తప్పనిసరి. ప్రస్తుత పోటీ నేపథ్యంలో మంచి మెటీరియల్, పుస్తకాల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. వారికి అండగా నిలవడంలో గ్రంథాలయాలు వెనకబడుతున్నాయి. ఇంకా ఏళ్ల నాటి పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం గ్రూప్స్, రైల్వే, టెట్, డీఎస్సీ పరీక్షల కోసం యువత సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తవి అందించాలని కోరుతున్నారు.



కేంద్ర గ్రంథాలయంలోని అరల్లో పాత పుస్తకాలు

కొనాలని భావించినా..

గత ప్రభుత్వ హయాంలో రూ.2.60 లక్షలతో వివిధ పుస్తకాల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపగా అధికారులు స్పందించలేదు. కూటమి వచ్చాక సమకూర్చింది. ఆధ్యాత్మికత, చరిత్రకు సంబంధించినవే ఎక్కువగా వచ్చాయి. దీంతో రూ.3.50 లక్షలతో మరోసారి బడ్జెట్ రూపొందించారు. కానీ నేటికీ స్పందన లేదు. సెస్ వసూళ్లు తగ్గిపోవడమే కారణమని అధికారులు తెలిపారు.

రోజూ వందల్లోనే..

కేంద్ర గ్రంథాలయానికి నిత్యం 600 నుంచి 750 మంది వస్తుంటారు. ఉమ్మడి జిల్లాలోని మరో 40 శాఖలకు 50 నుంచి 150 మంది చొప్పున వెళ్తుంటారు. ఆ స్థాయిలో పుస్తకాలు లేవు. నగరంలోని ప్రధాన శాఖలో 52 వేల పుస్తకాలకు సంబంధించి టైటిల్స్ డిజిటలైజేషన్ పూర్తయింది. వీటిల్లో చాలావరకు పాతవే. ఇక్కడ 8 కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా ఏ అరలో ఉన్నాయో చూసుకోవచ్చు.

గ్రంథాలయాల్లో కొరత

పేరుకుపోయిన బకాయిలు..

స్థానిక సంస్థలు విధిగా గ్రంథాలయాలకు సెస్ చెల్లించాలి. 2014-15 నుంచి ఆయా సంస్థల ద్వారా రూ.4 కోట్ల వరకు రావాల్సి ఉంది. సిబ్బంది జీతాలు, పుస్తకాల కొనుగోళ్లు, ఇతరత్రా ఖర్చులకు ఈ సొమ్మే కీలకం. అవి అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయనగరం, నెల్లిమర్ల, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి పట్టణాల నుంచి ఎక్కువగా రావాల్సి ఉందని, నిధులు లేకపోవడంతోనే కొనుగోలు చేయలేకపోతున్నట్లు గ్రంథాలయాల కార్యదర్శి బి.లక్ష్మి తెలిపారు.

బాలాలయంలో పైడితల్లి కలశ ప్రతిష్ఠ

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా చదురుగుడి ప్రాంగణంలో నిర్మించిన బాలాలయంలో సోమవారం కలశ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా సాగింది. ముందుగా అంతరాలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, మండపారాధన తదితర పూజలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు, ఈవో శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు తదితరులు కలశాలతో బయలుదేరారు. బాలాలయంలో ప్రతిష్ఠించిన తరువాత దర్శనాలకు భక్తులు బారులు దీరారు.

పైడితల్లి చదురుగుడిలో పూజలు

కలశాలతో ఎమ్మెల్యే అదితి, ఈవో, పూజారి

రాజాం: బాలకవివలస వద్ద నూర్పులు చేస్తున్న రైతులు

ఇవ్వండి ప్రాధాన్యం

నెల	కొనుగోలు లక్ష్యం (టన్నుల్లో)
నవంబరు	30,314
డిసెంబరు	2,36,198
జనవరి	97,821
ఫిబ్రవరి	30,709
మార్చి	4,958

న్యూస్‌టుడే- రాజాం

ఖరీఫ్‌లో వరి పంట చేతికందుతోంది. తేలిక రకాలు కోతకు వచ్చేశాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో కోతలు జరిగినట్లు అంచనా. ఇంతవరకు ఒక్కచోట కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. ఇదే అదునుగా దళారులు రంగంలోకి దిగుతున్నారు. వర్షాల వల్ల తేమ శాతాన్ని సాకుగా చూపి దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారు. ఈనెల 10 నుంచీ కొనుగోళ్లు ప్రారంభిస్తామని చెప్పినా.. ఇంకా చాలా మండలాల్లో యంత్రాంగానికి శిక్షణే పూర్తి కాలేదు.

పక్కాగా పర్యవేక్షణ..

జిల్లా, మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేస్తున్నారు. టోల్ ఫ్రీ నంబరు 1967, జిల్లాస్థాయి కంట్రోల్ రూం నంబరు 89789 75284 అందుబాటులో ఉంటాయి. 159 ధాన్యం మిల్లులు నుంచి బ్యాంకు గ్యారెంటీలు తీసుకుంటున్నారు. విజిలెన్స్ బృందాలు రాష్ట్ర సరిహద్దులు, తనిఖీ కేంద్రాలు వద్ద గట్టి నిఘా ఉంచుతాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మద్దతు ధర అందిస్తామని, రైతులు దళారులకు విక్రయించొద్దని పౌరసరఫరాల సంస్థ డీఎం బి.శాంతి అన్నారు.

261 క్లస్టర్ల ఏర్పాటు..

382 ఆర్‌ఎస్‌కేలను 261 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. 2 వేల టన్నులకు పైబడి దిగుబడి 138, వెయ్యి నుంచి 2 వేల టన్నుల దిగుబడి 114, వెయ్యి లోపు దిగుబడి 9 క్లస్టర్లలో వస్తుందని తేల్చారు. సాంకేతిక సహాయకులు, డీఈఓలు, సహాయకులు 783 మంది, క్వాలిటీ యన్ అధికారులు 159 మందిని సిద్ధం చేశారు. తేమ యంత్రాలు, విశ్లేషణ కిట్లు, పొట్టు తొలగింపు యంత్రాలు, ఎనామిల్ ప్లేట్లు, జల్లెడలు 261 చొప్పున 1,305 అందుబాటులో ఉంచారు. రవాణాకు 4,038 వాహనాలు అవసరం కాగా.. 2,258 మంది యజమానులు నమోదు చేసుకున్నారు. అన్నింటికీ జీపీఎస్ అనుసంధానిస్తారు.

కొట్టుకుపోయిన దారి..
నెట్టుకురాని గాడీ!

9 కి.మీ. దూరం.. రోజుకు 2,500 వాహనాలు.. రాకపోకలకు పట్టే సమయం 2 గంటలకు పైగానే.. ఇదీ జిల్లాలో బొబ్బిలి-రామభద్రపురం మార్గంలో వేల మంది ప్రయాణికులకు ఎదురవుతున్న సమస్య.

కారణం.. ఈ దారిలో వేగావతి నదిపై పారాది వద్ద వంతెన కుంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా నిర్మించిన కాజ్‌వే జలవేగానికి కొట్టుకుపోవడంతో మళ్లీ తిరిగి 35 కి.మీ. దూరం గుంతల రోడ్డులో ప్రయాణిస్తున్నారు.

న్యూస్‌టుడే, బొబ్బిలి

వేగావతిపై ధ్వంసమైన కాజ్‌వే

ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలకు చోదకుల అవస్థలు

వేగావతి నదిపై కొట్టుకుపోయిన కాజ్‌వే

విజయనగరం అంతర్రాష్ట్ర రహదారి ఉమ్మడి జిల్లాతోపాటు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు ప్రధాన మార్గం. ఈ రోడ్డులో వేగావతిపై రామభద్రపురం-బొబ్బిలి మధ్య పురాతన వంతెన గతంలో కుంగిపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గతంలో కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అంతవరకూ ప్రత్యామ్నాయంగా నదిలో పారాది వద్ద తాత్కాలిక కాజ్‌వే నిర్మించారు. మొంథా తుపానుకు నదిలో వరద ఉద్ధృతికి ఈ కాజ్‌వే కొట్టుకుపోయింది.

నిధులు మంజూరైనా..

కూటమి ప్రభుత్వం వచ్చాక వంతెన నిర్మాణం, రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. బొబ్బిలి- తెర్లాం రోడ్డుకు రూ.4.50 కోట్లు, రామభద్రపురం- బొబ్బిలి రహదారికి రూ.4.50 కోట్లు, ఆకుల కట్ట- పినపెంకి రోడ్డుకు రూ.2.50 కోట్లు మంజూరుచేసింది. మధ్యలోని కల్వర్టులకు నిధులివ్వక సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

కల్వర్టులకు ప్రతిపాదనలు: బొబ్బిలి-తెర్లాం, రామభద్రపురం-బొబ్బిలి రోడ్లలో కల్వర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. వంతెన గుత్తేదారుతో మాట్లాడి, తాత్కాలిక కాజ్‌వే బాగు చేయిస్తాం. నిధులు మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తాం.

- అప్పలరాజు, ఏఈ, ర.భ. శాఖ, బొబ్బిలి

వైకాపా పాపం.. తప్పని శాపం

తాత్కాలిక వంతెనపై రోజుకు 2వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్లు వంతెన నిర్మాణానికి నిర్లక్ష్యం చూపడంతో భారీ వాహనాలను బొబ్బిలి- తెర్లాం, ఆకుల కట్ట- పినపెంకి మార్గాల్లో బొబ్బిలి మీదుగా మళ్లిస్తున్నారు. దీంతో నాలుగురెట్ల దూరం చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. భారీ వాహనాల రాకపోకలతో బైపాస్ రహదారి, బొబ్బిలి- పాతబొబ్బిలి, తెర్లాం రోడ్లలో కల్వర్టులు పాడై, గుంతలు ఏర్పడ్డాయి. ట్రాఫిక్ నిలిచిపోతోంది.

10 రోజుల్లో రూ.3.75 కోట్ల నష్టం

సాలూరు, మక్కువ: పారాది కాజ్‌వే కొట్టుకుపోవడంతో సాలూరుకు 20 కి.మీ. దూరమున్న బొబ్బిలికి 60 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోంది. సాలూరు నుంచి మక్కువ, చినబోగిలి మీదుగా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో లోడింగ్‌కు వాహనాలు వెళ్తున్నాయి. మరోవైపు విశాఖ నుంచి రాయపూర్, ఒడిశాకు వెళ్లేందుకు రామభద్రపురం, రాజాం, పాలకొండ, పార్వతీపురం మీదుగా వెళ్తున్నాయి. దీంతో ఒక్కో లారీకి రూ. 4వేలు అదనపు భారం పడుతోంది. రోజుకు సుమారు 1500 లారీలు రాకపోకలు సాగిస్తాయి. అంటే పదిరోజుల్లో రూ.6 కోట్లను పరిశ్రమ నష్టపోయిందని యాజమాన్యాలు చెబుతున్నాయి.

మక్కువ దారిలో గుంతలో దిగబడిన లారీ

హామీల అమలుకు డిమాండు

చినరావుపల్లి గ్రామస్థులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గతంలో ఇచ్చిన హామీ మేరకు తమకు భూములు కేటాయించాలని కొత్తవలస మండలం చినరావుపల్లి గ్రామస్థులు డిమాండు చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. 2017-18లో పతంజలి సంస్థ కోసం ఏపీఐఐసీకి 15 మంది భూములిచ్చామని పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రత్యామ్నాయ భూమి, కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఉపాధి కల్పిస్తామని చెప్పారని, ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. న్యాయం చేయాలని కోరారు.

178 అర్జీలు..

కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్‌ఎస్‌కు 178 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు అత్యధికంగా 63, డీఆర్డీఏ- 29, పురపాలక- 08, గృహ నిర్మాణం- 09, పంచాయతీ- 14, సచివాలయాలు- 20, మిగిలినవి ఇతర విభాగాలకు అందాయి. కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తొలగిన ఆటంకాలు..
ఊపందుకున్న పనులు

న్యూస్‌టుడే- చీపురుపల్లి

విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో చీపురుపల్లి వద్ద ఆర్వోబీ నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోవడంతో పనులు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యే కళా వెంకటరావు దృష్టిసారించి సమస్య పరిష్కరించడంతో పనులు వేగవంతమయ్యాయి. డిసెంబరు నెలాఖరుకు లేదా జనవరి మొదటి వారంలో వంతెన అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో మూడున్నరేళ్ల కిందట భారీ వాహనాల రాకపోకలను నిలిపేశారు. విజయనగరం నుంచి చీపురుపల్లి మీదుగా పాలకొండ, ఒడిశా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులతో పాటు లారీలు, ఇతర భారీ వాహనాలన్నీ చుట్టూ తిరిగి గర్భాం వైపుగా వెళ్తున్నాయి. దీంతో ఆర్టీసీకి రోజుకు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లుతోంది.

తుది దశకు చేరుకున్న వంతెన

శరవేగంగా నిర్మాణాలు..

వంతెనకు చీపురుపల్లి వైపు కాంక్రీటు గోడ నిర్మిస్తే కొత్తఅగ్రహారం, రిక్షాకాలనీ ప్రాంతాలకు రాకపోకలకు అవకాశం ఉండదంటూ స్థానికులు కొన్నాళ్ల పాటు పనులను అడ్డుకున్నారు.

చీపురుపల్లి వైపు చురుగ్గా జరుగుతున్న కాంక్రీటు గోడ నిర్మాణం

సర్వీసు రహదారి సదుపాయం కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆటంకం ఏర్పడింది. దీనిపై ర.భ.శాఖ, రైల్వే అధికారులు పలుమార్లు స్థానికులతో చర్చలు జరిపారు. చివరకు ఎమ్మెల్యే చొరవతో ఆటంకాలు తీరాయి. ప్రస్తుతం సర్వీసు రోడ్డు నిర్మిస్తున్నారు. పెండింగ్ ఉన్న కాంక్రీటు గోడ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాంక్రీటు పనులన్నీ ఈ నెలాఖరునాటికి పూర్తికానున్నాయి. డిసెంబరు నెలలో తుది హంగులద్దుతారు. వంతెన అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర, ఒడిశావాసుల కష్టాలు తీరుతాయి.

రైతేరాజు 6లో

రూ.102 కోట్లతో బయోగ్యాస్ ప్లాంట్

నేడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం అరసాడ గ్రామంలో పీవీఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో సుమారు రూ.102 కోట్ల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం ఉదయం 10.30 గంటలకు కనిగిరి నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని రాజాం తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అరసాడలో ప్లాంట్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. రోజుకు 20 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంగల ప్రాజెక్టు ద్వారా సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, ఆర్డీవో సత్యవాణి, తహసీల్దారు పి.రామారావు, పీవీఎస్ ప్రతినిధి రామ్మోహన్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

పశువైద్య కళాశాలలో వీసీఐ బృందం పరిశీలన

కళాశాలలో వీసీఐ బృందం, విద్యార్థులు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) నిర్వహణలోని గరివిడి పశువైద్య కళాశాలను పరిశీలించేందుకు భారత పశువైద్య మండలి (వీసీఐ) బృందం సోమవారం చేరుకుంది. వైద్యులు కులార్కర్ (మహారాష్ట్ర), మేకల (తమిళనాడు), సునీల్ ఆరోరా (రాజస్థాన్)ల బృందం మూడు రోజులపాటు పలు అంశాలను పరిశీలిస్తుంది. ప్రస్తుతం కళాశాలలో అన్ని బ్యాచ్‌లకు పూర్తి స్థాయిలో అనుమతులిచ్చేందుకు సరిపడా సదుపాయాలు, మౌలిక వసతులు చూడనున్నారు. కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను ఉన్నారు.

సారూ.. మాకో దారి చూపండి!

'సారూ.. మా గ్రామానికి కనీసం నడిచి వెళ్లడానికి కూడా సరైన దారి లేదు.. బురద రహదారిలో రాకపోకలు చేయలేక నిత్యం నరకం అనుభవిస్తున్నాం.. రోడ్డు నిర్మించరూ..' అంటూ బొండపల్లి మండలంలోని చినగూడెం గ్రామస్థులు వేడుకుంటున్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు బురద రోడ్డులో నిల్చుని నిరసన తెలిపారు. గ్రామం నుంచి గొల్లుపాలెం వెళ్లి అక్కడి నుంచి మండల కేంద్రానికి వెళ్లాలి. గొల్లుపాలెం వరకూ బురద రోడ్డులో పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో గిరిబాల చెప్పారు.

- న్యూస్‌టుడే, బొండపల్లి

రక్తనిధి కేంద్రం ప్రారంభానికి చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సురేష్

చీపురుపల్లి: ప్రాంతీయాసుపత్రి ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం ప్రారంభోత్సవానికి చర్యలు చేపడతున్నారు. గత ప్రభుత్వం హయాంలో రక్తనిధి కేంద్రం నిర్మించి, అందుబాటులోకి తేకుండా వదిలేశారు. దీనిపై 'ఈనాడు'లో ఇటీవల "హతవిధీ.. రక్తనిధి" శీర్షికతో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. మండల పరిషత్తు నిధులతో మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించారు. తాగునీటి సదుపాయాన్ని కల్పించనున్నారు. పనులు పూర్తయ్యాక కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పనులను ఎంపీడీవో ఐ.సురేష్ పరిశీలించారు.

దిల్లీ పర్యటన విజ్ఞానాన్ని అందించింది

కొత్తవలస, న్యూస్‌టుడే: దిల్లీ ఎడ్యుకేషన్ టూర్ గొప్ప అనుభవాన్ని, ఎంతో విజ్ఞానాన్ని కలిగించిందని వియ్యంపేటలోని అంబేడ్కర్ బాలికల గురుకులం విద్యార్థిని టి.సంజన పేర్కొంది. ప్రభుత్వం ఈ అవకాశం కల్పించడంపై ఆనందం వ్యక్తం చేసింది. గ్రామీణ ప్రాంత ప్రతిభావంత విద్యార్థులను ఎంపిక చేసి సైన్స్, సాంకేతికతపై అధ్యయనానికి ఏపీ సైన్స్ సిటీ, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 52 మందిని ప్రత్యేక విమానంలో దిల్లీకి పంపారు. ఇందులో జిల్లా నుంచి ఈ బాలిక పాల్గొంది. 2024లో సదరన్ ఇండియా నేషనల్ సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రస్థాయిలో, ఈ ఏడాది జిల్లాస్థాయిలో ప్రతిభ చూపి అవకాశాన్ని దక్కించుకుంది.

సంజనను అభినందిసున్న ఎంఈవో-2 శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ లక్ష్మి

అభినందనలు

ఈ సందర్భంగా సంజనను కొత్తవలస ఎంఈవో-2 బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ లక్ష్మి సోమవారం అభినందించారు. కొత్తవలసకు చెందిన ఈమె తండ్రి టి.శంకరరావు బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగి కాగా, తల్లి జి.నిర్మలాదేవి ఈఎస్ఐ డిస్పెన్సరీలో పనిచేస్తున్నారు. వైద్యురాలు కావాలన్నది తన లక్ష్యమని చెప్పింది.

ఎన్నో నేర్చుకున్నాం..

మొదటిరోజు క్రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో రాకెట్ తయారీ, లాంచింగ్ గురించి తెలుసుకుని, మోడల్ తయారు చేశాం. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు నివాసానికి వెళ్లాం. బహుమతులు, జాతీయ చిహ్నం, రాత్రి విందు ఇచ్చి అభినందించారు. ● రెండోరోజు రష్యన్ హౌస్‌లో ఇండో-రష్యా స్పేస్ కొలాబరేషన్ గురించి తెలుసుకున్నాం. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నాం. రాష్ట్రపతి భవన్, ఇండియా గేట్ సందర్శించాం. ● మూడోరోజు నెహ్రూ ప్లానిటోరియానికి వెళ్లాం. ప్రధాని సంగ్రహాలయంలో మన దేశ ప్రధానమంత్రుల జీవిత చరిత్రను తెలుసుకున్నాం.



(c) eenadu

వైభవంగా లక్ష దీపోత్సవం

చీపురుపల్లిలోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మూడో సోమవారం సందర్భంగా లక్ష దీపోత్సవం ఘనంగా జరిగింది. ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, చీపురుపల్లి

మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి, చిత్రంలో స్వామీజీలు, నిర్వాహకులు

చీపురుపల్లిలోని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఫలితాల విడుదల.. విద్యావిభాగం: డీఎల్‌ఈడీ రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రీవెరిఫికేషన్‌కు ఈనెల 20లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

IN THE HONOURABLE COURT OF THE FAMILY COURT JUDGE AT VIZIANAGARAM
EP 151/2021 IN AA 599/2019

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam, rep. By its GPA Holder Vaddadi Vijay, S/o Venkata Raju ...Dhr
And:
Golagani Bhagya Lakshmi and Others ...JDrs

SALE OF IMMOVABLE PROPERTY
The General Public / Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on 01-12-2025 in the premises of Family Court Judge At Vizianagaram. Vizianagaram District at 10:30 Am.

SCHEDULE OF THE PROPERTY
Vizianagaram District, Bhogapuram SRO, Pusapatirega Mandal, Rellivalasa Village Survey No : 155/6, 155/7, 155/15, 155/16, 155/20, Plot NO. 27, Extent : 100 Sq Yards Boundires :East : Plot No.28, South : Plot No.50, West : Plot No.26, North : 30 Feet wide Layout Road.
DHR VALUE Rs. 2,00,000 AMEENA VALUE 3,00,000
JDR VALUE - NOT FURNISHED MARKET VALUE 1,80,000
(BY ORDER OF THE COURT)
MATURU SRINIVAS RAO, ADVOCATE
Flat No. 201, Subhadra Apts, Kothagraharam, 1st Lane, Vizianagaram District.Ph: 9490898234

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్పాన్సర్ చేయబడిన ప్రభుత్వ సంస్థ)
కంటోన్మెంట్ బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, విజయనగరం

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల అమ్మకం ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
HL A/c No.73181465241 & HL A/c No.73181465354

వీరికి:
ఋణగ్రహీత: శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి & సహ-ఋణగ్రహీత: శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు & తనఖాదారు/లు: శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు. కెవైసి చిరునామా: ఇ.నెం.4-191, తులసీ నగర్, యలమంచిలి గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531055. మరియు ప్రస్తుత చిరునామా: ప్లాట్ నెం.319, ఫేజ్-3, ఎమ్ఐజి-2, వుడా కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం - 535003. మరియు ఆస్తి చిరునామా: ప్లాట్ నెం.104 & 105, అక్షిత లే అవుట్, జొన్నాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం - 533233. శాశ్వత చిరునామా: డి.నెం.19-161, స్వతంత్ర నగర్, రేషన్ డిపో దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530048.

విషయము: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం కంటోన్మెంట్ బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్ 2002 క్రింద శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : కొప్పాక శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి విక్రయించుట

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం కంటోన్మెంట్ బ్రాంచ్, వారికి మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.05-06-2025న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని తేది.18.09.2025న స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం కంటోన్మెంట్ బ్రాంచ్, వారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

స్థిరాస్తి వివరములు
విజయనగరం, డెంకాడ మండలం, జొన్నాడ గ్రామం, జొన్నాడ గ్రామ సర్వే నెం. 24/26, 24/26పి లోని అక్షిత లే అవుట్ (ఎల్.పి. నెం.101/2015) వద్ద ప్లాట్ నెం.104, 105 లోని 180 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రూఫ్‌డ్ ఇంటి యావత్తు ఆస్తి శ్రీమతి కొప్పాక సంతోషి గారి పేరున కలదు. (సేల్ డీడ్ నెం.9027/2015, తేది.21.11.2015 మరియు గిఫ్ట్ డీడ్ నెం.6025/2019, తేది.14.10.2019 ప్రకారం). ప్లాట్ నెం.105 (విస్తీర్ణం : 90 చ॥గ॥లు) నకు కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు : 45 అ॥లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపు : 45 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు: 18 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపు : 18 అ॥లు., ప్లాట్ నెం.104 (విస్తీర్ణం: 90 చ॥గ॥లు) నకు కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు : 45 అ॥లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపు : 45 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు: 18 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపు : 18 అ॥లు., ఆస్తికి హద్దులు (విస్తీర్ణం : 180 చ॥గ॥లు): తూర్పు : 30 అ॥ల బిటి రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.103, పడమర : ఇతరుల భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.106.

తేది : 23.10.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరపున

సాంకేతికతకు తాళం.. పాడైనా తీయం

గిరిజన విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో మన్యం జిల్లాలోని పలు ఆశ్రమ పాఠశాలలకు ల్యాప్‌టాప్‌లను అందించారు. పాచిపెంట మండలంలోని వేటగానివలస, పాచిపెంట, సరాయివలసలోని విద్యాలయాలకు 30 నుంచి గరిష్ఠంగా 42 వరకు సమకూర్చారు. అప్పట్లో బోధనకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. గత ప్రభుత్వ హయాంలో వారిని తొలగించడంతో విలువైన పరికరాలన్నీ మూలకు చేరాయి. వీటిల్లో చాలావరకు పాడయ్యాయి. పాచిపెంటలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలోని బీరువాలో ఇలా మూలుగుతున్నాయి. దాచిన వాటిల్లో కొన్ని చిన్నపాటి మరమ్మతులకు గురయ్యాయని, వినియోగించేలా చూస్తామని ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్మూర్తి తెలిపారు. - న్యూస్‌టుడే, పాచిపెంట

పాచిపెంటలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల బీరువాలో నిరుపయోగంగా ల్యాప్‌టాప్‌లు

స్కూల్‌గేమ్స్‌లో మనోళ్ల సత్తా

ద్వితీయ స్థానంలో నిలిచిన విజయనగరం జట్లు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం వేదికగా మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 స్కూల్‌గేమ్స్ ఖోఖో పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రథమస్థానాన్ని ప్రకాశం బాల, బాలికల జట్లు కైవసం చేసుకోగా, రన్నర్‌గా విజయనగరం జట్లు నిలిచారు. విశాఖ(బాలురు), చిత్తూరు(బాలికలు) బృందాలు మూడో స్థానాన్ని సాధించాయి. సోమవారం సాయంత్రం నగరంలోని విజ్జీ మైదానంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, విద్యాశాఖ అధికారి తవిటి నాయుడు హాజరై విజేతలకు ట్రోఫీలను అందించారు.

నాటిక పోటీల విజేతలకు బహుమతులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి బాలల ఆహ్వాన నాటిక పోటీల విజేతలకు సోమవారం విజయనగరంలోని గురజాడ పబ్లిక్ పాఠశాలలో బహుమతులను ప్రదానం చేశారు. బొండపల్లి జడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన 'ఒక చుక్క జాగ్రత్త' నాటిక ప్రథమస్థానం సాధించింది. జొన్నవలస జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల 'మార్పు', గురజాడ పాఠశాల విద్యార్థుల 'జాగృతి' నాటికలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు రూ.5 వేల నగదు బహుమతులు అందజేసినట్లు గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ తెలిపారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, చిత్రంలో నిర్వాహకులు

కోతల సమయం.. జాగ్రత్తలు అవసరం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే

ఖరీఫ్ వరి పంట మరికొన్నిరోజుల్లో కోతకు రానుంది. చులకన రకాలు ఇప్పటికే కోత దశకు వచ్చాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పటిష్ఠ చర్యలు చేపడుతోంది. కోతలు, నూర్పులు, నిల్వల్లో సరైన జాగ్రత్తలు పాటిస్తే.. మద్దతు ధర పొందవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు వివరించారు.

ఇవి తప్పనిసరి..

వరి పూర్తిగా ఎండిన తర్వాత కోస్తే గింజ పొలంలో రాలిపోయే ప్రమాదం ఉంది. 90 శాతం కంకులు పక్వానికి వచ్చి గడ్డి రంగులోకి మారినప్పుడు కోత కోయాలి. తుపాను, వర్షసూచన ఉన్న నేపథ్యంలో పంట కోయొద్దు. కూలీలతో పంట మొదళ్లు వరకు తీయించడం వల్ల పురుగులు, తెగుళ్ల ఉద్ధృతిని తగ్గించుకోవచ్చు. మరీ పచ్చి గింజ కోస్తే నూక ఎక్కువవుతుంది. గింజ నాణ్యత తగ్గుతుంది. ఆ తర్వాత ధాన్యం నూర్పిడి జాగ్రత్తగా చేయాలి. కోసిన వరి కనీసం నాలుగు రోజులు ఆరిన తర్వాతే నూర్పిడి చేయడం మంచిది. కోసిన వెంటనే నూర్పిడి చేస్తే తేమ ఎక్కువగా ఉంటుంది. గింజ కూడా పచ్చిగా ఉంటుంది. నూర్పిడి సమయాల్లో ఇతర రకాల గింజలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోత, నూర్పిడి యంత్రాలను వాడినప్పుడు ముందుగా యంత్రాలను బ్లోవర్, ఇతర పరికరాలతో శుభ్రం చేసుకోవడం మంచిది. నూర్పిడి వద్ద దూళి దుమ్ము పోయేలా ఫ్యాన్లు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. కవ్వలు పూర్తిగా పోయేలా, మట్టి పెల్లలు రాకుండా చూడాలి.

ధాన్యం నిల్వ ఇలా.. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు తెచ్చే పాత గోనె సంచులకు చిరుగులు లేకుండా చూడాలి. మలాథియాన్ 50 ఇ.సి.ని 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 10 నిమిషాలు ముంచి ఆరబెట్టిన తర్వాత మాత్రమే ఉపయోగించాలి. గోదాములను ముందుగా శుభ్రం చేసి పైకప్పు, గోడలు, నేలలో పగుళ్లు, రంధ్రాలు లేకుండా సిమెంటుతో పూడ్చాలి. నేల, గోడలు, పైకప్పు, గోనెసంచులపై మలాథియాన్ 50 ఇ.సిని 10 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 2.5 డబ్ల్యూ.పి. 40 గ్రా. లీటరు నీటికి కలిపి 100 చదరపు మీటర్లు విస్తీర్ణానికి 3 లీటర్ల చొప్పున వేయాలి.

తేమ శాతం ఇలా..

- రైతులు పండించిన ధాన్యం అమ్మకాలు చేపట్టేందుకు తేమ శాతం 17 శాతం కన్నా ఎక్కువ ఉండకూడదు.
- తేమ శాతంతో పాటు దుమ్ము, తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- చెత్తాచెదారం 1శాతం, మట్టి, రాళ్లు 1శాతం, పాడైన రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5శాతం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం 3శాతం, తక్కువ రకానికి చెందిన ధాన్యం 6శాతం కన్నా తక్కువ ఉండాలి.

అప్రమత్తతం ఉండాలి

పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలంటే సరైన జాగ్రత్తలు పాటించాలి. 90శాతం పక్వానికి వచ్చినప్పుడు కోయడం మంచిది. నూర్పిడి చేసిన మూడు, నాలుగు రోజుల పాటు ధాన్యం ఎండలో ఆరబోయాలి. కోసిన తర్వాత వర్షాలు పడితే ధాన్యం రంగు మారకుండా చర్యలు చేపట్టాలి.
- తేజేశ్వరరావు, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త

యంత్రాలతో నూర్పులు చేస్తున్న వరి పంట

రైతేరాజు

చలికాలంలో జీవాల సంరక్షణ తప్పనిసరి

డా.అను, పశువిభాగం శాస్త్రవేత్త, కేవీకే

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని, లేగ దూడలు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకంలో జాగ్రత్తలు అవసరమని రస్తాకుంటుబాయి కేవీకే పశువిభాగం శాస్త్రవేత్త డా.అను సూచించారు. పాడి రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: చలికాలంలో లేగ దూడల రక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? - రవి, కురుపాం

సమాధానం: పైకప్పు ఉన్న షెడ్లలో రాత్రి, తెల్లవారుజామున వెచ్చని ప్రదేశాల్లో ఉంచాలి. దుప్పట్లు లేదా గోనె సంచులతో వెచ్చదనం అందించాలి. ముఖ్యంగా షెడ్లలో తడి లేకుండా చూడాలి. పోషణలో అదనంగా పాలు తాగించాలి. దూడలకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. ఆరు నెలలు పైబడితే జబ్బ, గొంతు వాపు నివారణ మందు వేయించాలి.

ప్రశ్న: దూడ పుట్టినప్పుడు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి. - ఆదినారాయణ, పాచిపెంట

సమాధానం: దూడ పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలు, నోటి నుంచి వచ్చే జిగురు తుడిచి శుభ్రం చేయాలి. దూడ బొడ్డును కత్తిరించిన తర్వాత అయోడిన్ ద్రావణాన్ని పూయాలి. దూడకు అరగంట లోపు జున్నుపాలను తాగించడంతో రోగనిరోధకశక్తి కలిగి మలబద్ధకం సమస్యను అరికట్టవచ్చు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వరి, మొక్కజొన్న, పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, ఉద్యాన, కూరగాయ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాల కోసం 9493084826 నంబరును సంప్రదించాలని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు తెలిపారు.

శీతాకాలం.. మామిడితోటల్లో యాజమాన్యం

చలికాలం ఆరంభంలో మామిడి సాగులో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య విధానాలను రైతులు పాటిస్తే మామిడి తోటలు ఆరోగ్యంగా ఉంటూ నాణ్యమైన దిగుబడులు అందిస్తాయని రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరాజు తెలిపారు. ★ ఈ దశలో తోటలను నీటి ఎద్దడికి గురి చేయడం ద్వారా త్వరగా పూతకు వచ్చేలా చేయవచ్చు. ★ కొమ్మల పెరుగుదల నిలువరించేందుకు లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల సికోసిల్ కలిపి వేయాలి. ★ చెద పురుగుల నుంచి చెట్లను కాపాడుకునేందుకు లీటరు క్లోరిపైరిఫాస్ 7సి(20శాతం ఈసీ) మందును 19 లీటర్ల నీటితో కలిపి మొదళ్లలో మట్టి తడిచేలా పోయాలి. ★ చెట్టు మొదలులో ఒక పాలిథీన్ షీట్ చుట్టి, దానికి గ్రీజు రాయటం ద్వారా పురుగులు చెట్లపైకి పాకకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

జొన్నలో కత్తెర పురుగు నివారణ

జొన్న పంటకు రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గి పొడి వాతావరణం ఉన్న పరిస్థితుల్లో కత్తెర పురుగు వ్యాపిస్తుంది. మొక్క దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.జి.అమృతవీణ తెలిపారు. నెల రోజుల వ్యవధిలో ఎకరా పొలంలో మోనోక్రొటోఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. మందు, లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనెను కలిపి పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుంది.
- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కత్తెర పురుగుతో జొన్న పంట

EENADU Classifieds

AUTO

AUTO FINANCE

కార్ లోన్స్ 2014 నుండి ఏ ప్రైవేట్ & టాక్సీబోర్డ్ అయినా వేరే ఫైనాన్స్ నుండి టేకోవర్ కేవలం రెండు రోజులలో తక్కువ వడ్డీతో, వివరాలకు: 9059572277.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu
M.D.(Gen.Med) DM (Neuro) JIPMER
Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం|| 9441749727.

TO LET

Fully Furnished Double Roomed portion with Car Parking available Nataraj Colony, Ring rd, VZM. C: 8328442639.

SECOND SALE

VZMలో GYM అమ్మకంనకు కలదు Cost:10 లక్షలు మాత్రమే ✆ 7075546232.

JOBS

VZM 90 రోజులు ఉచితంగా ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టారులో ట్రైనింగ్‌తోపాటు ఉద్యోగం కల్పించబడును. SSC (పాస్) ఇంటర్, డిగ్రీ, ITI (పాస్/ ఫెయిల్) Age:18 to 35 ✆ 7036406699, 9493359472.

VZM టౌన్‌లో డాక్యుమెంటేషన్ ఆఫీసులో తెలుగు టైపింగ్‌లో అనుభవం ఉన్న పురుషులు కావలెను. మీసేవలో పనిచేసిన వారికి ప్రాధాన్యత. ✆ 7075696666.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

VZM టౌన్‌లో ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో క్యాషియర్ (M/F) పార్ట్‌టైం పనిచేయుటకు ఆసక్తిగలవారు కావలెను. ✆ 9390086863.

విజయనగరం జిల్లాలో గల రాజాం, పాలకొండ, వీరఘట్టం రూరల్ & అర్బన్ ప్రాంతాల నందు శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు BDES, రెన్యువల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, డిపాజిట్ Exe. ETS కావలెను. మీ ఊర్లోనే మంచి ఉద్యోగం ఇది పూర్తిగా ఆన్ రోల్ జాబ్, మినిమం శాలరీ 18,000/- PF, ESI, గ్రూప్ Ins, సం||కు బోనస్ 28500/- ఏదైనా డిగ్రీ చదివి 35 సం||లోపు ఉండి అనుభవాన్ని బట్టి మంచి జీతం కలదు. Salaried Do'sకు 10th పాసై KYC కలిగి ఉంటే ప్రతి నెల శాలరీ & ORCలో రాయల్టీ కమీషన్ వస్తుంది. RMP, ఇన్సురెన్స్, చిట్‌ఫండ్ ఏజెంట్స్, లోన్స్ ఇతరులు ✆ 9849824071

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

జాతీయ భాగ్యం.. ఇంకెంత దూరం!

నెరవేరని విజయనగరం-పాలకొండ రోడ్డు ఉన్నతీకరణ

- న్యూస్‌టుడే, గరివిడి

జిల్లాలో కీలకమైన విజయనగరం-పాలకొండ ఆర్‌అండ్‌బీ ప్రధాన మార్గాన్ని జాతీయ రహదారిగా ఉన్నతీకరించాలనే ప్రతిపాదనకు ఎప్పటికి మోక్షం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. గత ప్రభుత్వం అయిదేళ్ల పాటు ఈ రోడ్డును పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడే గుంతలు పడ్డాయి. రద్దీకి అనుగుణంగా విస్తరణ లేకపోవడంతో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ పట్టణాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది.

పీపీపీపై నిరాశే..

సుమారు 70 కి.మీ పొడవున్న ఈ రహదారిని పీపీపీ విధానంలో నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని మరో ప్రతిపాదనను కేంద్రానికి పంపింది. పీపీపీ విధానంలో రూ.642 కోట్ల అంచనాతో ర.భ.శాఖ రూపొందించిన ప్రతిపాదనపై ప్రభుత్వం ఒక ఏజెన్సీతో సాంకేతిక, ఆర్థిక అధ్యయనం చేయించింది. వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఎక్కువగా చెల్లించాల్సి రావడంతో గిట్టుబాటు కాదని సదరు ఏజెన్సీ నివేదిక ఇచ్చింది. దీంతో పీపీపీ విధానంలో రోడ్డు విస్తరణకు అవకాశం లేనట్టే.

విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారి

ఏళ్లుగా ఎదురుచూపులు..

విజయనగరం- పాలకొండ మీదుగా ఒడిశా రాష్ట్రం హద్దుబంగి వరకు రోడ్డును అభివృద్ధి చేయాలనే డిమాండు చాలా కాలంగా ఉంది. ఈ మార్గంలో విజయనగరం, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాలకొండ వంటి ప్రాంతాలన్నీ పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్నాయి. మార్గం విస్తరణకు నోచుకోక పోగా గోతులతో నిండింది. ప్రస్తుతం 5.50 మీటర్ల నుంచి 14 మీటర్లు వరకే వెడల్పు ఉంది.

ప్రతిపాదన అమలుకు కృషి..

విజయనగరం- పాలకొండ మార్గాన్ని జాతీయ రహదారిగా ఉన్నతీకరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరాను. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. కేంద్రం ఆమోదించేలా ప్రయత్నం చేస్తున్నా. విషయాన్ని మరోసారి సీఎం కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకెళ్తాను. - కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ

వైద్య కళాశాలకు శరీర దానం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తన మరణానంతరం కుటుంబ సభ్యులు నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాలకు శరీర దానం చేసేలా అంగీకార పత్రం అందించినట్లు మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ.గోవిందరాజులు తెలిపారు. ఈ మేరకు సోమవారం డీన్ లక్ష్మీకుమార్‌కు అంగీకార పత్రం అందజేశానన్నారు. వైద్య విద్యార్థుల ప్రయోగాలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ముందుకొచ్చినట్లు చెప్పారు.

పరీక్షలు ప్రారంభం

విద్యావిభాగం: జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లో 1- 10 వరకు చదువుతున్న పాఠశాల విద్యార్థులకు సోమవారం నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 8, 9, 10 తరగతుల వారు రాశారని డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

సీటీయూలో నిరసన!

విద్యావిభాగం: విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం(సీటీయూ)లో డీఎస్‌డబ్ల్యూ(డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్‌ఫేర్)ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం సాయంత్రం విద్యార్థులు ఆందోళనకు దిగినట్లు తెలిసింది. ఫెస్ట్(ఈవెంట్) నిర్వహించే విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో వారంతా నిరసన తెలిపినట్లు సమాచారం. అతని ప్రమేయం లేకుండా చూస్తామని విద్యాలయ అధికారులు హామీ ఇవ్వడంతో విరమించామని కొందరు విద్యార్థులు తెలిపారు.

పాలకొండ గ్రామీణం: పాలకొండలోని మృత్యుంజయేశ్వరి ఆలయంలో 21 కిలోల చందనంతో శివయ్యకు అభిషేకం

వెండి నాగాభరణం అందజేత

నెల్లిమర్ల, గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం కొత్తవెలగాడ గ్రామంలో దక్షిణకాశీ శివ గణేష్ ఆలయంలో శివలింగానికి రూ.1.60 లక్షల విలువైన వెండి నాగాభరణాన్ని జరజాపుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శివకు బంగారయ్య సోమవారం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచి రామసూర్యం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆలయ అర్చకస్వామికి ఆభరణం ఇస్తున్న బంగారయ్య తదితరులు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు నగరంలోని వైఎస్‌ఆర్ నగర్ సమీపంలోని రైల్వే పట్టాల వద్ద మృత్యువాత పడ్డారు. జీఆర్పీ పోలీసుల వివరాల ప్రకారం..

వి.గౌరి (పాతచిత్రం)

నగరంలోని కొణిసి వీధికి చెందిన వి.గౌరి(56) దర్జీ వృత్తిలో కొనసాగేవారు. ఆయన భార్య కల్యాణి సమీపంలో చిన్న అల్పాహారం దుకాణం నడుపుతోంది. వీరికి సంతానం లేకపోవడంతో ఓ బాలికను దత్తత తీసుకొని పెంచుకుంటున్నారు. పాప ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. కుమ్మరివీధిలో ఉంటున్న అత్తమామలకు అల్పాహారం ఇచ్చేందుకు గౌరి ఆదివారం ఉదయం బయలుదేరారు. తిరిగి వచ్చే క్రమంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వైఎస్‌ఆర్‌నగర్ సమీపంలోని రైల్వే పట్టాల వైపు వెళ్లారు. ఈ క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొని మృత్యువాత పడ్డారు. చనిపోయిన విషయం సోమవారం ఉదయం తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహారాజా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై మధుసూదనరావు తెలిపారు.



కె.మురళి (పాతచిత్రం)

నగరపాలిక పరిధిలోని వైఎస్‌ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న కె.మురళి(34) తహసీల్దారు కార్యాలయ సమీపంలో సెలూన్ దుకాణం నడిపేవారు. భార్య, ఇద్దరు చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం సమీపంలోని పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. బయటకు వెళ్లిన వ్యక్తి ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా పట్టాలపై విగతజీవిగా కనిపించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెచ్‌సీ మధు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

వీరఘట్టం, పాలకొండ, గ్రామీణం: వీరఘట్టం మండలం కంబరవలస గ్రామానికి చెందిన కె.శ్రీధర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం గరుగుబిల్లి పోలీసులు కౌన్సెలింగ్‌కు శ్రీధర్‌ను రమ్మన్నారు. స్టేషన్‌కు వెళ్లిన తనను దుస్తులు విప్పించి గుంజీలు తీయించారని, పలు విధాలుగా హింసకు గురిచేశారని బాధితుడు తెలిపాడు. ఈ వేధింపులు భరించలేక పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పాడు. ప్రస్తుతం పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై కళాధర్ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? రాజాం పట్టణంలోని పాత బస్టాండ్ వెనుక కాలువలో చెత్త నిండి ఉంది. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? కలవరాయి, పిరిడి గ్రామాల్లో కాలువల్లో పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. - **స్థానికులు** ★ శుభ్రం చేయిస్తాం. - **భాస్కరరావు, డిప్యూటీ ఎంపీడీవో** – బొబ్బిలి గ్రామీణం

? రామభద్రపురం మేజర్ పంచాయతీలో పెద్దపల్లి వీధి బైపాస్ రహదారి మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. - **యువత** ★ సూచికలు ఏర్పాటు చేస్తాం. - **ప్రసాదరావు, ఎస్సై** – న్యూస్‌టుడే, రామభద్రపురం

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా.. గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి శ్రీరాం జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.రాజేష్ విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టు తరఫున పాల్గొన్నాడు. జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ★ **మెరకముడిదాం:** గర్భాం ఆదర్శ కళాశాల విద్యార్థిని ఆర్.జాహ్నవి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు డీవీ అరుణకుమారి తెలిపారు. ★ **మెంటాడ:** పోరాం గ్రామానికి చెందిన కె.చంద్రకళ జాతీయస్థాయి లాంగ్‌జంప్ పోటీలకు అర్హత పొందింది. ★ **రేగిడి:** లింగాలవలస ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎల్.రజని ఈత పోటీల్లో కాంస్య పతకం సాధించింది.

కొండను ఆక్రమిస్తే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

గుర్ల: కొండగండ్రేడు కొండను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు పి.ఆదిలక్ష్మి హెచ్చరించారు. మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన మేర మాత్రమే చదును చేసుకోవాలన్నారు. 'కొండ.. ఆక్రమణలే నిండా' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి స్పందించారు. సర్వేయరు శివ, రెవెన్యూ సిబ్బంది సోమవారం కొండను పరిశీలించారు. సమీపంలోని ప్రభుత్వం భూమిని ఆక్రమించిన చోట హెచ్చరిక బోర్డు పెట్టారు.

ప్రత్యేకావసరాల పిల్లలకు సహకారం

చిన్నారులతో హాజరైన తల్లిదండ్రులు

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని డిప్యూటీ డీఈవో కె.మోహనరావు అన్నారు. సోమవారం గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, మెంటాడ మండలాలకు చెందిన పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు గజపతినగరంలో శిబిరం నిర్వహించారు. 146 మంది హాజరుకాగా.. 105 మంది పరికరాలకు ఎంపికయ్యారన్నారు. జిల్లాలో 4,999 మంది ప్రత్యేకావసరాల పిల్లలు ఉన్నారని, మిగతా చోట్ల శిబిరాలు నిర్వహిస్తామని జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎస్.సూర్యారావు తెలిపారు.

ఆర్భాటం చేశారు.. పూర్తికాని పాలవెల్లువ కేంద్రాలు
అసంపూర్తిగా వదిలారు

న్యూస్‌టుడే– రాజాం గ్రామీణం

బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాలతో పాడి రైతులను లక్షాధికారులను చేస్తామని గత పాలకులు ప్రగల్భాలు పలికారు. పాలను నిల్వ చేసేందుకు పంచాయతీల్లో ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని చెప్పారు. హడావుడి చేసి, నిర్మాణాలు ప్రారంభించారు. పూర్తిచేయకుండానే వదిలేశారు. కొన్నిచోట్ల పునాదుల స్థాయిలో.. మరికొన్ని చోట్ల స్లాబు దశలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా నిర్మాణాలు మొదలుపెట్టలేదు.

అప్పట్లో భవన నిర్మాణాలకు పంచాయతీల్లో స్థలాలు గుర్తించి, జియో ట్యాగింగ్ కూడా చేశారు. ఒక్కో భవనానికి రూ.15.70 లక్షలు కేటాయించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సకాలంలో బిల్లులు అందకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. రాజాం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ ఇదే పరిస్థితి.

అరసాడలో అసంపూర్తిగా ఉన్న బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రం

మండలం	మంజూరైనవి	అసంపూర్తిగా ఉన్నవి	పనులు ప్రారంభంకానివి
రేగిడి	14	4	10
సంతకవిటి	4	3	1
వంగర	17	1	16
రాజాం	6	0	6

ఇదీ పరిస్థితి..

రేగిడి మండలంలో పారాంపేట, నాయురాలవలస, కందిశ, దేవుదళ గ్రామాల్లో బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్మాణాలు ప్రారంభించారు. స్లాబు వరకు పనులు చేసి, అసంపూర్తిగా వదిలేశారు. మిగతచోట్ల పనులు మొదలు పెట్టలేదు. ❖ సంతకవిటి మండలంలో మండవకురిటి, చిత్తారపురం గ్రామాల్లో కొంతమేర జరిగాయి. హొంజరాంలో పునాదులకే పరిమితం చేశారు. మరోచోట నిర్మాణం ప్రారంభించలేదు. ❖ వంగర మండలం అరసాడ గ్రామంలో ఒక్కచోట మాత్రమే పనులు మొదలుపెట్టి, స్లాబ్ వేశారు. పనులు చివరి దశలో ఆపేశారు. ❖ రాజాం మండలంలో ఆరు చోట్లా.. ప్రారంభం కాలేదు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాల నిర్మాణాలు నిలిచిపోయాయి. చాలాచోట్ల పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే పూర్తిచేయిస్తాం. – **జయప్రకాష్, పంచాయతీరాజ్ డీఈఈ, రాజాం**

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

మెంటాడ: మహిళా పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

బొబ్బిలి, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ దామోదర్ అన్నారు. సోమవారం బొబ్బిలి పట్టణ, గ్రామీణ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. దస్త్రాలు, కంప్యూటర్, లాకప్ గదులను పరిశీలించారు. డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐలు సతీష్‌కుమార్, నారాయణరావు పాల్గొన్నారు. ★ **దత్తిరాజేరు:** ఎస్.బూర్జవలస, పెదమానాపురం స్టేషన్లను సందర్శించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గజపతినగరం సీఐ రమణ, ఎస్సైలు రాజేష్, జయంతి పాల్గొన్నారు. ★ **మెంటాడ:** మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలపై గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకు ఎస్పీ ఆదేశించారు. ఆండ్ర స్టేషన్‌లో మాట్లాడారు. ఎస్సై సీతారాం ఉన్నారు. ★ **గజపతినగరం:** పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను యజమానులకు అప్పగించేందుకు నూతన చట్టాలను అనుసరించాలని ఎస్పీ దామోదర్ గజపతినగరంలో అన్నారు. సీఐ జీఏవీ రమణ, ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు పాల్గొన్నారు.

కాలువల్లేక.. మురుగు కదలక

రాజాం పట్టణంలోని జీఎంఆర్ నగర్‌లో జీసీఎస్ఆర్ కళాశాల ప్రధాన గేటు సమీపంలో ఆర్అండ్‌బీ రహదారిపై మురుగునీరు నిల్వ ఉంది. ఇక్కడ నుంచి తెర్లాం మండలం సుందరాడ, రేగిడి మండలం కాగితాపల్లి వెళ్లే రెండు రహదారులు ఉన్నాయి. కాలువలు లేకపోవడంతోనే మురుగు రోడ్డుపైకి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. రెండు మండలాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రూ.50 లక్షల వ్యయం.. నిరుపయోగం

సంతకవిటి మండలం మందరాడ పంచాయతీలో రూ.50 లక్షలతో రైతుసేవా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మించారు. భవనాలు పూర్తయి నాలుగేళ్లవుతున్నా.. సేవలు ప్రారంభించలేదు. వృథాగా వదిలేయడంతో కార్యాలయాల చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగాయి. పరిసరాలు అధ్వానంగా మారాయి. భవనాలు ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. విషయం ఏఈ రియాజ్ వద్ద ప్రస్తావించగా.. భవనాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

యంత్రం మూలకి.. దోమలు ఇంట్లోకి

బొబ్బిలి మండలం ఎం.బూర్జివలస, రంగరాయపురం, జగన్నాథపురం, చింతాడ, దిబ్బగుడివలస, పిరిడి గ్రామాల్లో దోమల నివారణకు అందించిన ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురై మూలకుచేరాయి. ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎం.బూర్జివలసలో ఏడాదిగా పనిచేయడంలేదు. కొత్తపెంట పంచాయతీలో ఇటీవల ఫాగింగ్ చేశామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. పాడైన యంత్రాలు బాగుచేయడానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

తోండ్రంగి విద్యార్థుల ప్రతిభ

గరివిడి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు గరివిడి మండలం తోండ్రంగి ఉన్నత పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు కె.లక్ష్మణ్ తెలిపారు. సైక్లింగ్ పోటీలకు ఎస్.అవినాష్, వై.రవికుమార్, ఎన్.జగదీష్, సీహెచ్.నారాయణరావు, పి.రాకేష్, ఎస్.తరుణ్, ఎన్.జ్యోషిత, కె.మాధురి, డి.అనురాధ, ఆర్.భార్గవి, ఆర్.జ్యోతిశ్రీ, సీహెచ్.మాళవిక.. ఖోఖో పోటీలకు ఎన్.జగదీష్, ఎన్.ఆంజనేయులు, ఎన్.జ్యోషిత, ఎస్.హారిక, కె.రేఖ, ఆర్.భార్గవి ఎంపికయ్యారు. బి.వర్షిణిప్రియ (కబడ్డీ), పి.రాకేష్ (ఈత) పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. గోషాడకు చెందిన దాసరి పద్మ, టొంపల చిరంజీవి, పెనుబర్తికి చెందిన పిసిని రాంబాబు, గూడెంకు చెందిన జమ్ము ముసలినాయుడు, గరిడకు చెందిన రఘుమండ రేవతి, భూపాలపురానికి చెందిన కోరాడ అభినాష్, కోరాడ రామారావు తదితరులకు రూ.7,15,872 మంజూరయ్యాయన్నారు. నేతలు సన్యాసినాయుడు, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాల ఎంపిక శిబిరం

గరివిడి, న్యూస్‌టుడే: చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతూ.. 18 ఏళ్లలోపు వయసున్న ప్రత్యేకావసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు అందించనున్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈనెల 13న కొండపాలెం ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈవో పి.రామారావు సోమవారం తెలిపారు. విద్యార్థులు సదరం, యూడీఐడీ, ఆధార్, రేషన్ కార్డు, ధ్రువపత్రాలు తీసుకురావాలన్నారు. వివరాలకు 93980 43117 నంబరును సంప్రదించాలన్నారు. ★ **రాజాం:** 12న రాజాంలో శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లోని ప్రత్యేకావసరాలు గల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బొబ్బిలిలో పడి పూజకు హాజరైన అయ్యప్ప భక్తులు

హరహర మహాదేవ

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలికలోని డోలపేట ఉమామహేశ్వర లక్ష్మీనారాయణ ఆలయంలో సోమవారం రాత్రి అఖండ దీపారాధన నిర్వహించారు. శివలింగం, త్రిశూల, ఓం ఆకృతుల్లో దీపాలు వెలిగించారు. ★ **బొబ్బిలి:** బొబ్బిలి కోటలో అయ్యప్పస్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు హాజరయ్యారు.

రాజాంలో ఓం, త్రిశూల ఆకృతుల్లో దీపాలు

మత్స్య సహకార సంఘానికి ఎన్నిక.. గజపతినగరం: అగ్ని గంగమ్మ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి మంగళవారం ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి శేషమ్మ తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.

సమయపాలనలేని సిబ్బంది.. ప్రజలకు ఇబ్బంది

కె.కృష్ణాపురం సచివాలయంలో వేచిఉన్న స్థానికులు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని పలు సచివాలయాల సిబ్బంది నచ్చిన సమయాల్లో వచ్చి వెళ్తున్నారు. దీంతో ప్రజలు గంటల పాటు వేచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో రోజుల తరబడి సచివాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. సోమవారం కె.కృష్ణాపురంలో సచివాలయంలో ఉదయం 10.20 గంటలకు డిజిటల్ సహాయకురాలు మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగతావారు రాలేదు. ప్రజలు నిరీక్షించారు. కె.కొత్తవలసలో ఈనెల 10 వరకు హాజరు పట్టికలో ఒక్కరూ సంతకం చేయలేదు. విషయం ఎంపీడీవో కిశోర్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. సమస్య పరిష్కరిస్తామన్నారు.

స్వామిత్వ గ్రామసభ.. బాడంగి: గజరాయునివలసలో సోమవారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణ ప్రజలందరికీ పత్రాలు ఇచ్చారు. ఆస్తి వివరాలు సరిపోయాయో.. లేదో చూసుకోవాలని, తప్పులు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా సాయిరమేష్



బొబ్బిలి, న్యూస్‌టుడే: కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొబ్బిలికి చెందిన వ్యాపారవేత్త సుంకరి సాయిరమేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం విజయనగరం తెదేపా పార్లమెంటరీ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే బేబినాయన అభినందనలు తెలిపారు. కళింగ వైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సచివాలయ ఉద్యోగులకు మెమోలు

రాజాం గ్రామీణం: సకాలంలో విధులకు హాజరుకాకపోవడం, అలసత్వం వహిస్తున్నారనే కారణంతో రాజాం మండలం కంచరాంలోని నలుగురు సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీచేసినట్లు ఎంపీడీవో ఆనందరావు తెలిపారు. కంచరాం- 1 సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఎ.మోనికా, మహిళా పోలీసు డి.హేమలత, వీఆర్‌ఏ ఎ.సాయికృష్ణ, కంచరాం-2 సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి.స్వాతికు మెమోలు ఇచ్చామన్నారు. నలుగురూ రెండురోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

రేగిడి: పాలకొండ సత్యసాయి సేవాసమితి ఈనెల 9న ప్రతిభా పరీక్ష నిర్వహించింది. మండలంలోని పలువురు విద్యార్థులకు నగదు బహుమతులు దక్కాయి. అంబకండి విద్యార్థి ఎం.వంశీకృష్ణకు ద్వితీయ బహుమతి కింద రూ.3 వేలు ఇచ్చారు. మొదటి పదిస్థానాల్లో ఆరు ర్యాంకులు మండలానికి చెందిన విద్యార్థులకు వచ్చాయి.

మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

బొండపల్లి: బొండపల్లిలో త్వరలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం కానుంది. దీనిలో భాగంగా మహిళల కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎంపీడీవో గిరిబాల, వెలుగు ఏపీఎం కె.పెంటంనాయుడు, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ జేఈ అలేఖ్య సోమవారం స్థల సేకరణ చేసి, ప్రతిపాదనలు పంపించారు.

చదరంగం పోటీలకు నమోదు

చీపురుపల్లి: బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు ఏడీఎన్ఎస్వీ ప్రసాద్ సోమవారం తెలిపారు. అండర్- 8, 12, 16 విభాగాల్లో కళాశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు పేర్లను ఈనెల 13లోగా నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 96425 46955 నంబర్‌ను సంప్రదించాలన్నారు. పోటీల తేదీని తరువాత ప్రకటిస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రేగిడి: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వీఆర్‌ఏల సంఘం సభ్యులు తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఉద్యోగోన్నతి, జీతం పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు.



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీడీవో కిరణ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలన్నారు. రక్షిత మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయాలన్నారు. ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పురస్కారం ప్రదానం

బొబ్బిలి, న్యూస్‌టుడే: కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న ఉపాధ్యాయుడు జేసీ రాజుకు కమ్యూనిటీ సెంటర్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.అన్నపూర్ణమ్మ నేషనల్ గ్లోరీ అవార్డు అందజేశారు. ఆదివారం రాత్రి విశాఖలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందజేశారని ఆయన తెలిపారు. ★ **గజపతినగరం:** జీటీపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బి.శంకరరావును గ్లోరీ అవార్డుతో సత్కరించారు.

విద్యార్థిని అదృశ్యంపై ఏఎస్పీ దర్యాప్తు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని ఓ కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయుడి కుమార్తె ఈనెల 5 నుంచి కనిపించడం లేదు. ఓ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతోంది. కళాశాలకు వెళ్లిన కుమార్తె ఇంటికి రాకపోవడంతో రెండు రోజుల క్రితం తండ్రి బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి స్వగ్రామం బలిజిపేట మండలంలోని ఓ గ్రామం కావడంతో కేసును బలిజిపేట పోలీసుస్టేషన్‌కు రిఫర్ చేశారు. సోమవారం పార్వతీపురం ఏఎస్పీ మనీషా బొబ్బిలిలోని బాధితుల ఇంటికి వచ్చి సమాచారం సేకరించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం.. చీపురుపల్లి గ్రామీణం: అలజంగిలో బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికి పరీక్షలు చేశారు. ★ **తెర్లాం:** పెరుమాళి పీహెచ్‌సీలో 35 మంది పరీక్షలు చేయించుకున్నారు.

లక్ష దీపోత్సవం

కార్తిక మాసం సందర్భంగా సోమవారం రాత్రి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. సంస్థ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డీఎన్.రావు, పద్మ దంపతులు ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని దీపాలు వెలిగించారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

తెరపై ఈనాడు

• ఎన్సీఎస్: జటాధర • శ్రీకృష్ణ: ప్రిడేటర్ • ఆదిత్య: కె- ర్యాంప్ • లీలామహల్: ది గర్ల్‌ఫ్రెండ్ • రంజనీ స్క్రీన్–1: ది గర్ల్‌ఫ్రెండ్ • శివరంజనీ స్క్రీన్–2: ఆర్యన్, ప్రిడేటర్ • హిమగిరి: మాస్ జాతర • సప్తగిరి: ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? పద్మావతినగర్-4లో చెట్టు కొమ్మలను విద్యుత్తు తీగలు తాకుతున్నాయి. సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. - **లక్ష్మీపతి**

● సిబ్బందిని పంపించి సరిచేయిస్తాం. - **పి.త్రినాథ్, ఈఈ**

? రంగిరీజువీధిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **స్థానికులు**

● పారిశుద్ధ్యం పనులు చేయిస్తాం. - **పి.నల్లనయ్య, కమిషనరు**

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కొత్త ఓటర్ల నమోదుకు సహకరించాలి

పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో కీర్తి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం నియోజకవర్గం పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఏజెంట్ల నియామకంపై సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఓటరు నమోదు అధికారిణి, ఆర్డీవో కీర్తి సమావేశమయ్యారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు కోసం నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈడీటీ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

35 శాతం రాయితీతో రుణాలు

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజరు మూర్తి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్ ద్వారా 35 శాతం రాయితీతో రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు జీవనోపాధుల జిల్లా ప్రాజెక్టు మేనేజరు బీవీఎస్ మూర్తి తెలిపారు. సోమవారం మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడారు. అవసరాలను బట్టి రుణాలు ఇస్తామన్నారు. సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ పథకం ద్వారా కొరమీను చేపల పెంపకం కోసం జిల్లాలో 40 యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఆరు నిర్మాణంలో ఉన్నాయన్నారు. పశువుల యూనిట్ల ఏర్పాటుకు 11,671 మందిని ఎంపిక చేశామని, ఒకరికి రూ.1లక్ష వరకు రుణం ఇస్తారన్నారు. దీనికోసం రూ.605 కోట్లు కేటాయించామన్నారు. మండల అధ్యక్షురాలు ఇ.వెంకటలక్ష్మి, ఏపీఎం సింహాచలం ఉన్నారు.

కాలుష్యాన్ని తరిమేలా స్వచ్ఛంగా మారేలా

విజయనగరం నగరపాలక సంస్థ స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తోంది. స్థానికంగా ఉండే గుణుపూరుపేట డంపింగ్ యార్డు ఒకప్పుడు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో దర్శనమిచ్చేది. పందులు, కుక్కల సంచారం ఎక్కువగా ఉండేది. అంతర్గత రహదారులు అధ్వానంగా దర్శనమిచ్చేవి. అటుగా వెళ్లలేని పరిస్థితి. దీంతో బయోమైనింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ప్రాసెసింగ్ చేసి వ్యర్థాలను మట్టిగా మార్చుతున్నారు. 2023 నుంచి 24 గంటల పాటు ఈ పనులు సాగుతున్నాయి. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో..

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్త టెండర్ల ప్రక్రియలో భాగంగా ఇక్కడ తరుణీ ఏజెన్సీ పనులు చేస్తోంది. తొలి విడతలో 2.06 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయోమైనింగ్ చేపట్టారు. రెండో విడతలో 30,600 మెట్రిక్ టన్నులను మట్టిగా మార్చారు. ఈమేరకు రూ.2.42 కోట్లు ఖర్చు చేశారు. మూడో విడత కింద మరో 28 వేల టన్నులను ప్రాసెసింగ్ చేస్తున్నారు. దీనికి గానూ రూ.2 కోట్లు వెచ్చిస్తున్నారు. ఇంకా మిగిలిపోతే మరోసారి నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల్లో చాలావరకు విశాఖలోని జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నారు.

గుణుపూరుపేట సమీపంలో చెత్తను మట్టిగా మారుస్తున్న యంత్రం

ప్రయోజనాలివీ..

● బయోమైనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యార్డులో వ్యర్థాలు ఉండవు ● కాలుష్యం దూరమవుతుంది ● పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకోవచ్చు ● కొత్తగా చెత్త వేయొచ్చు ● ఇతర అవసరాలకు వాడుకోవచ్చు ● చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఇబ్బంది ఉండదు

పరిస్థితి ఇదీ...

డంపింగ్ యార్డు విస్తీర్ణం: 18.25 ఎకరాలు

బయోమైనింగ్ నిర్వహిస్తున్న పరిధి: 17.50 ఎకరాలు

రోజు ఉత్పత్తి అవుతున్న చెత్త: 124 మెట్రిక్ టన్నులు

పనులు జరుగుతున్నాయి

గుణుపూరుపేట డంపింగ్ యార్డు వద్ద 24 గంటలు పనులు జరుగుతున్నాయి. నాలుగో విడత ప్రక్రియ టెండర్ల దశలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తాం. నెల్లిమర్ల నుంచి సైతం వ్యర్థాలను తీసుకొచ్చి, ఇక్కడ ప్రాసెసింగ్ చేయనున్నాం.– ఎస్.జ్యోతి, ఈఈ, ప్రజారోగ్య సాంకేతిక శాఖ

పారిశుద్ధ్యం పనులు

విజయనగరం పట్టణం: నగరంలోని వుడాకాలనీ నుంచి పాల్‌నగర్‌కు వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోవడంపై ఈనెల 10న 'ఈనాడు'లో 'దారి పొడవునా వ్యర్థాలు' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై నగరపాలిక అధికారులు స్పందించి, సోమవారం పారిశుద్ధ్య పనులు చేయించారు.

మురుగు తొలగింది

డెంకాడ, న్యూస్‌టుడే: అక్కివరం యాతపేటలో కాలువలు లేక మురుగు తిష్ఠ వేస్తోంది. దీనిపై 'కాలువల వ్యవస్థ అస్తవ్యస్తం' శీర్షికతో ఈనాడులో వెలువడిన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. ఉప ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మురుగు తొలగించారు.

దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: నగరంలోని బొండాడవీధిలోని వీధి దీపాలు వెలగకపోవడంపై ఈనెల 7న 'ఈనాడు'లో 'వీధుల్లో చీకట్లు.. జనానికి ఇక్కట్లు..' శీర్షికన ప్రచురితమైన కథానికి అధికారులు స్పందించారు. అక్కడ దీపాలను ఏర్పాటు చేశారు.

రోడ్డుపై మురుగు పరుగు

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి థామస్‌పేట ప్రాంతంలో మురుగు నీరు రహదారిపై పారుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన భరించలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు పక్కన ఉన్న బుగ్గరు డ్రెయిన్‌లో పూడిక, చెత్త పేరుకుపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ చెత్త తొలగించి, సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

కానరాని మూత.. నీరంతా వృథా

తుమ్మికాపల్లి, చాకలిపేట పరిసర ప్రాంతాల్లో వీధి కుళాయిలకు మూతలు లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. ఎత్తయిన ప్రదేశాలకు సక్రమంగా నీరందడం లేదని మూతలు తీసి వదిలేస్తున్నారు. దీంతో దిగువ ప్రాంతాల వారికి అందడం లేదు. ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కొన్నిచోట్ల కుళాయిలకు కర్రలు అడ్డు పెట్టుకుంటున్నారు. పరిశీలించి మూతలు వేయిస్తామని సర్పంచి వి.కొండలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

ప్రహరీ లేక ఇబ్బందులు

నగరపాలక సంస్థ పరిధిలోని పలు పాఠశాలలకు ప్రహరీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కుక్కలు, పందులు, పశువులు వస్తున్నాయని చెబుతున్నారు. స్థానిక 44వ డివిజన్ పరిధిలోని అయ్యన్నపేట ఎంపీయూపీ విద్యాలయానికి ఏళ్ల నుంచి రక్షణ కరవైంది. అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో టి.లలితకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

గీత కార్మికులను ఆదుకోవాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి అన్ని విధాలా ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.రామానాయుడు కోరారు. కలెక్టరేట్ వద్ద సోమవారం జరిగిన ధర్నాలో మాట్లాడారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బీమా పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాలన్నారు. కె.అప్పారావు, కె.కోటారావు తదితరులు పాల్గొన్నారు. ● ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఆ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు జి.కళావతి కోరారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ● అలమండలోని హుద్‌హుద్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు నినాదాలు చేశారు.

అభివృద్ధి చేయాలని వినతి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పూల్‌బాగ్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం అభివృద్ధికి సహకరించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కోరారు. జిల్లా ప్రతినిధులు వాక చిన్నంనాయుడు, మజ్జి భాస్కరరావు, పసాది సూర్యనారాయణ, ఎస్ఎస్.దొరతో కలిసి సోమవారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు వినతిపత్రం అందజేశారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ

సీపీ బ్రౌన్‌కు నివాళులు

విజయనగరం అర్బన్: తెలుగు భాషను పరిరక్షించేందుకు సీపీ బ్రౌన్ ఎంతో కృషి చేశారని రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. సీపీవో బాలాజీ, సెట్విజ్ సీఈవో వి.విశ్వేశ్వరరావు, డీఈవో యు.మాణిక్యం నాయుడు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద అధికారులు

వైభవంగా పడిపూజ

విజయనగరంలోని 50వ డివిజన్ వైఎస్ఆర్ నగర్‌లో ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామికి పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. సుమారు 3 వేల మంది భక్తులు, స్వాములు తరలివచ్చారు. కొత్తవలస పట్టణంలోని నూకాలమ్మ గుడి వద్ద శ్రీధర్మ శాస్త్ర సేవా పీఠం ఆధ్వర్యంలో, మంగళపాలెంలోనూ అంబలం పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, రింగురోడ్డు, కొత్తవలస

పొదుపు మహిళలకు సదావకాశం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: స్త్రీనిధి పథకం మంజూరులో మహిళల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మార్పులు, చేర్పులు చేస్తున్నట్లు ఏజీఎం చిట్టిబాబు తెలిపారు. సోమవారం ఎల్.కోటలో మాట్లాడారు. ఈ ఏడాది 28,298 మంది సంఘాల మహిళలకు రూ.282.87 కోట్లు రుణాలు ఇచ్చేందుకు లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు 18,252 మందికి రూ.165.17 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. గతంలో ఏ గ్రేడు సంఘానికి రూ.75 లక్షలు ఇచ్చేవారని నేడు రూ.కోటి వరకు ఇస్తోందన్నారు. బి-గ్రేడుకు రూ.90 లక్షలు, సీ గ్రేడుకు రూ.80 లక్షలు, డీ గ్రేడుకు రూ.45 లక్షల నుంచి రూ.70 లక్షలు ఇవ్వనున్నామన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హర హర గంగాధర

రెల్లిగైరమ్మపేట శివాలయంలో..

రింగురోడ్డులోని స్ఫటిక లింగానికి పూజలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత

అయ్యన్నపేటలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో..

రామనారాయణంలో శాంతి కల్యాణం

డెంకాడలో..

కార్తిక మాసం సోమవారం సందర్భంగా జిల్లాలోని శివాలయాలు కిటకిటలాడాయి. గంగాధరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. శివ నామస్మరణ మార్మోగింది. ఎస్.కోట శివారు పుణ్యగిరిలో బారులు తీరారు. – న్యూస్‌టుడే బృందం

ఎస్.కోట: సన్యాసయ్యపాలెంలో భక్తుల బారులు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస ఆర్టీసీ సముదాయం సమీపంలో 15 రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు గాయాలపాలైన విషయం తెలిసిందే. స్థానికులు ఆయనను కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు సీఐ సీహెచ్.షణ్ముఖరావు తెలిపారు. ఎస్సై జోగారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

జామి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. విశాఖ జిల్లా పద్మనాభం మండలం రౌతుపాలెం గ్రామానికి చెందిన రమేష్, ఎర్నాయుడు సోమవారం ద్విచక్రవాహనంపై ఎస్.కోటలోని పుణ్యగిరి యాత్రకు వెళ్తున్నారు. జామి నుంచి ఎదురుగా వస్తున్న కొట్టాంకు చెందిన సత్యనారాయణ భీమసింగి వద్ద వీరిని ఢీకొట్టాడు. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సత్యనారాయణకు తీవ్ర గాయాలు కావడంతో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

డైరెక్టర్ల నియామకం

నెల్లిమర్ల: జరజాపుపేటకు చెందిన కె.సత్యవతిని నాగవంశం రాష్ట్ర డైరెక్టర్‌గా నియామకమయ్యారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ ఉత్తర పరిశీలకుడు రవిశేఖర్, మండలాధ్యక్షుడు కె.ఆనంద్‌కుమార్, నాయకులు రాజారావు, అప్పలనాయుడు, శ్రీధర్ ఆమెను అభినందించారు. ● కళింగ కోమటి/కళింగ వైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంటు బోర్డు డైరెక్టరుగా వి.మల్లేశ్వరరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లుగా బి.కుమారస్వామి, కె.శ్రీనివాస్ నియమితులయ్యారు. ● ఎస్.కోట: తెదేపా మండలాధ్యక్షుడిగా సీతారాంపురానికి చెందిన డి.అచ్చెన్నాయుడు, ● దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు సొసైటీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా ఎస్.కోటకు చెందిన నానిగిరి రమణాజీ, గనివాడ బంగారునాయుడును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఊరికే పోకుండా.. ఒడిసి పట్టేద్దాం

ఇంకుడు గుంతల నిర్మాణాలపై ప్రచారం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోపాటు భూగర్భ జలాలు పెంచి భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసింది. దీనికోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వీటిపై అవగాహన లేక పలు చోట్ల లక్ష్యాలు చేరని పరిస్థితి. దీంతో అధికారులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

ఇప్పటివరకు 829 నిర్మాణాలు

ఎస్.కోట నియోజకవర్గంలో 2,359 ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా, 2008 మంజూరు చేశారు. ఇప్పటి వరకు 829 నిర్మించారు. 1.2 మీటర్ల పొడవు, వెడల్పులు, 1.2 మీటర్ల లోతున ఏర్పాటు చేస్తున్నారు. సిమెంటు నందలు, వాడుక, వర్షం నీరు పోయేందుకు పైపు అనుసంధానిస్తున్నారు. వీటిన్నింటికీ ప్రభుత్వం రూ.3,500 చెల్లిస్తోంది. జనవరిలో నిర్మించిన గుంతలకు నేటికీ చెల్లింపులు జరగకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

ముషిడిపల్లిలో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న సిబ్బంది

నియోజకవర్గంలో పరిస్థితి ఇదీ..

మండలం	లక్ష్యం	మంజూరు	పూర్తయినవి
1. జామి	330	134	112
2. కొత్తవలస	557	404	91
3. ఎల్.కోట	350	312	148
4. వేపాడ	922	973	357
5. ఎస్.కోట	200	185	121
	2359	2008	829

మార్చికల్లా పూర్తి చేస్తాం..

వర్షాల వల్ల నిర్మాణాలు మందగించాయి. తగ్గిన వెంటనే ప్రారంభిస్తాం. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించాలని అవగాహన కల్పిస్తున్నాం. మార్చిలోపు లక్ష్యాలు పూర్తి చేస్తాం. – రమ్య, ఉపాధి ఏపీవో

నేడు జేఎన్‌టీయూలో కార్యశాల

విద్యావిభాగం: జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో మంగళవారం 'సాంకేతిక ఆవిష్కరణల ద్వారా ఎంఎస్‌ఎంఈల బలోపేతం- మేధో సంపత్తి హక్కులు, సాంకేతిక బదిలీ- వాణిజ్యీకరణ' అంశంపై కార్యశాల నిర్వహించనున్నట్లు ఉపకులపతి డా.వి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

అక్రమ నిర్మాణం అడ్డగింత

విజయనగరం పట్టణం: అయ్యన్నపేటలోని 53వ సచివాలయం పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది అడ్డుకోవడంతో పాటు నిర్మాణ సామగ్రిని తరలించినట్లు కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. అనుమతి లేని నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు.

పదోన్నతిపై బదిలీ

వేపాడ: ముగ్గురు ఏఎన్ఎంలకు గ్రేడ్-3 పదోన్నతి లభించినట్లు ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. సింగరాయి ఏఎన్ఎం భాను ఎస్.కోట మండలం ఆలుగుబిల్లి, నల్లబిల్లి ఏఎన్ఎం పి.వెంకటలక్ష్మి వేపాడ సచివాలయానికి, వావిలపాడు ఏఎన్ఎం పి.హిమబిందు కొత్తవలసకు బదిలీ అయ్యారు. వీరికి రిలీవింగ్ ఆర్డర్లు అందజేశారు.

పరిహారం చెల్లించాలని ధర్నా

కొత్తవలస: రాయపూర్-విశాఖ పట్నం రహదారి నిర్మాణంలో భాగంగా సేకరించిన భూములకు పరిహారం చెల్లించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, అప్పారావు తహసీల్దారు పి.అప్పలరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ● అప్పన్నదొరపాలెంలో ఓవర్ హెడ్ ట్యాంకు, సామాజిక భవనం నిర్మించాలని జనసేన నాయకులు ఎమ్మెల్యే లలితకుమారికి వినతిపత్రం ఇచ్చారు.

బహిరంగ వేలం వేయాలి

ఎస్.కోట: మేజరు పంచాయతీలో దుకాణాలకు బహిరంగ నిర్వహించాలని ఆప్ నియోజకవర్గ కన్వీనరు పి.ప్రతాప్‌వర్మ సోమవారం పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. గాంధీ పార్కులో చెట్లు నరికేశారని, పాతబస్టాండు ప్రాంతంలోని తారకరామ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

సేవలకు సత్కారం

విజయనగరం పట్టణం: విద్యుత్తుశాఖలో సీనియర్ సహాయకుడిగా 26 ఏళ్ల పాటు పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రాజమహంతి వెంకట రమణను ఎస్ఈ ఎం.లక్ష్మణరావు తదితరులు సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.

పీజీఆర్‌ఎస్‌కు 42 వినతులు

అర్జీదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్‌ఎస్‌కు 42 ఫిర్యాదులు వచ్చాయి. భూ తగదాలపై 13, కుటుంబ కలహాలపై 5, మోసాలపై 4, ఇతర సమస్యలపై 20 అర్జీలు అందినట్లు ఏఎస్పీ పి.సౌమ్యలత తెలిపారు.

సీఐల బదిలీ: విజయనగరం డీసీఆర్‌బీ సీఐ బి.సుధాకర్ అల్లూరు సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు. వీఆర్‌లో ఉన్న కె.కుమారస్వామి ఇక్కడకు రానున్నారు.

క్రీడల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

కొత్తవలస, న్యూస్‌టుడే: ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడల్లో వియ్యంపేట డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఆయా జిల్లాల్లో జరిగిన అథ్లెటిక్స్, ఇతర పోటీల్లో జి.శ్రీజ, కె.శరణ్య, ఎం.విజయ, ఎం.దివ్య, కె.పావని, బి.లహరి, ఎ.ధనలక్ష్మి, ఎ.అపర్ణ, డి.అరుణ, ఎ.గాయత్రి, ఎ.శ్రీలత, సీహెచ్.తెజేశ్వరి, ఎ.ధనలక్ష్మి సత్తా చాటారని ప్రిన్సిపల్ ఎన్.వి.ఎస్.లక్ష్మి, పీడీ ఎన్.శేషకుమారి, పీఈటీ కె.పాప సోమవారం తెలిపారు. కె.శరణ్య, జి.శ్రీజ దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ పాల్గొన్నారని చెప్పారు. పరుగులో ఎస్.పావని జాతీయ స్థాయికి ఎంపికైందని వివరించారు. ప్రిన్సిపల్, ఎంఈఓ-2 బి.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

విద్యార్థులతో ఎంఈవో, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

కనీస గౌరవం ఇవ్వడం లేదు

సుబ్బలక్ష్మిని కలిసిన నాయకులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు పార్టీలో చేరి విజయానికి కృషి చేసిన తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అన్నారు. సోమవారం రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ ఇ.సుబ్బలక్ష్మి, ఎంపీపీ సోమేశ్వరరావుతో సమావేశమయ్యారు. కార్యక్రమాల సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ పార్టీ పెద్దలు, పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లానని, మంత్రి లోకేశ్‌తో మాట్లాడిస్తామన్నారని తెలిపారు. న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: అలుగోలు ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు జి.ధర్మారావు, బి.మహేశ్వరరావు సోమవారం తెలిపారు. సాఫ్ట్ టెన్నిస్‌కు ప్రభాష్, ప్రసాద్, లోకేష్, రాజేశ్వరి, దేవి, సెపక్‌తక్రాకు అండర్-14లో జాక సాయి, అండర్-17లో డి.పవన్, అండర్-14 ఈతలో జి.పవన్, టెబుల్ టెన్నిస్‌కు డి.పవన్, ఎల్.విక్రమ్, బి.పవన్‌కల్యాణ్, నెట్‌బాల్‌కు జి.యోగేష్ ఎంపికయ్యారన్నారు. వారిని ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

గంతలు కట్టుకుని నిరసన

శృంగవరపుకోట: జిందాల్ నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్ల జగన్ కోరారు. సోమవారం బొడ్డవరలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ప్రభుత్వం తమను నిరుపేదలుగా గుర్తించి జీవనోపాధి కోసం డి.పట్టా భూములిస్తే, కంపెనీ నిర్మించి ఉద్యోగాలిస్తామని తీసుకున్నారన్నారు. ఇప్పటికీ నిర్మించకుండా మోసం చేసిందన్నారు.

కలప తరలింపు అడ్డగింత.. ఎస్.కోట: తాటిపూడి గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో చెట్లు నరికి తరలిస్తుండగా స్థానికులు సోమవారం అడ్డుకున్నారు. చెట్లు కొమ్మలు భవనాలపై పడి పాడవుతున్నాయని నరికించామని ప్రిన్సిపల్ భారతి తెలిపారు. పరిశీలిస్తామని డీఆర్వో రవికుమార్, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

(c) eenadu

ఆసక్తి.. పట్టుదలతోనే విజయం

లక్కీడిప్ విజేతలు, టాపర్లతో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ జె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎస్.ఆర్ మూర్తి, శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఈనాడు తాడేపల్లిగూడెం యూనిట్ మేనేజరు ఎన్.శ్రీనివాసులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా విద్యార్థులు వారికి ఉన్న అంశాలపై పట్టు సాధించడంతోపాటు నైపుణ్యాలు పెంచుకుంటే విజయాలను అందుకోగలరని వక్తలు సూచించారు. భీమవరం చినఅమిరంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా దశ-దిశ పేరుతో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ జె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎస్.ఆర్ మూర్తి, శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఈనాడు తాడేపల్లిగూడెం యూనిట్ మేనేజరు ఎన్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్నన్నా.. ఎంత పనిచేశావ్!

కోపం.. కోపం..
అది వస్తే..
మనిషి ఏం చేస్తాడో..
ఎలా ప్రవర్తిస్తాడో..
అతనికే తెలియదు..
ఆ క్షణంలో..
బంధాలు ఉండవు..
నా అన్న వారు ఉండరు
అన్నీ మరిచిపోతాడు..
కర్కశంగా మారిపోతాడు..
చివరికి ఒంటరైపోతాడు..

జిల్లా కేంద్రం భీమవరంలో సోమవారం అదే జరిగింది. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే పట్టణం ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసింది. ఒకటో పట్టణం లోని సుంకరపద్దయ్యవీధిలో జన్మనిచ్చిన తల్లిని, రక్తం పంచుకుని పుట్టిన తమ్ముడిని అతి కిరాతకంగా చంపేశాడు ఓ అన్న. కారణం ఏదైనా కావొచ్చు.. ఒక నిమిషం ఆలోచిస్తే.. ఇంత ఘోరం జరిగేది కాదు..

సమగ్ర వార్త ప్రధాన సంచికలో..

మనసునే కాదు.. మనిషినీ చంపేస్తోంది

- అనుమానంతో భార్యలపై దాడులు
- కలవరపెడుతున్న ఘటనలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వివాహ సంబంధాలు గాడి తప్పుతున్నాయి.. అనుమానాలే పెనుభూతాలు అవుతున్నాయి. పచ్చటి సంసారాలను కూల్చేస్తున్నాయి. మూడు ముళ్లు వేసి.. ఏడడుగులు నడిచి... నిండు నూరేళ్లు కలిసి ఉంటానని బాసచేసిన కొందరు భర్తలు ఉన్మాదుల్లా మారి కట్టుకున్న భార్యనే కడతేరుస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇలాంటి కేసులు ఇటీవల పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

భార్యాభర్తల అనుబంధాలు రానురానూ కనుమరుగవుతున్నాయి.

కొందరు చిన్న చిన్న కారణాలకే భార్యపై అనుమానాలు పెంచుకుంటున్నారు. వారి మధ్య గొడవలు చెలరేగితే ఆ స్థాయిని బట్టి బంధువులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. ఒక్కోసారి పెద్దలు జోక్యం చేసుకోవటం వల్ల గొడవలు పెద్దవి అవుతున్న సందర్భాలున్నాయి. మొదట సున్నితంగానే పరిష్కరించాలి. అప్పటికీ సర్దుకాకపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. భార్యాభర్తలిద్దరికీ తగిన కౌన్సెలింగ్ ఇచ్చి వారి మధ్య మనస్పర్థలను తొలగిస్తారు. భర్త మానసిక పరిస్థితిని అంచనా వేస్తారు. తగిన విధంగా హెచ్చరిస్తారు. అందుకే నాన్చకుండా సత్వరమే చర్యలు చేపడితే పరిష్కార మార్గాలు దొరుకుతాయని పోలీసు అధికారులు చెపుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

భార్యలను వేధింపులకు గురిచేసినా.. దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. బాధిత మహిళలు సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, అత్యవసరమైతే 112కు ఫోను చేసినా పోలీసులు స్పందిస్తారు. మహిళల కోసం ప్రత్యేకంగా జిల్లా కేంద్రంలో మహిళా పోలీసుస్టేషన్ ఉంది. అక్కడికి వచ్చినా న్యాయం దొరుకుతుంది.

- ప్రతాప్ శివకిశోర్, ఎస్పీ, ఏలూరు జిల్లా

కత్తి దూసిన అనుమానం

- భార్యను పొడిచిన భర్త
- అడ్డుకున్న మామ, బావమరిదికి తీవ్ర గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీలక్ష్మి



రాజేష్

సత్యనారాయణ

పాలకోడేరు, న్యూస్‌టుడే: భర్తకు భార్యపై అనుమానం ప్రాణాలు తీసే వరకు వెళ్లింది. పుట్టింటికి వెళ్లిపోయిన ఆమెపై చాకుతో దాడికి పాల్పడటంతోపాటు అడ్డుకున్న మామ, బావమరిదిని తీవ్రంగా గాయపర్చిన ఘటన పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో సోమవారం కలకలం రేపింది. నిందితుడికి సహకరించిన మేనమామ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని భీమవరం డీఎస్పీ జయసూర్య పరిశీలించి వివరాలు సేకరించారు.



పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లలకోడేరు శివారు తుమ్మలగుంటపాలేనికి చెందిన కడలి సత్యనారాయణ కుమార్తె శ్రీలక్ష్మికి, అత్తిలి మండలం మంచిలికి చెందిన వీరవల్లి రామచంద్రరావుకు 17 సంవత్సరాల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఉపాధి నిమిత్తం ఖతార్‌లో ఉంటున్న రామచంద్రరావు భార్యపై అనుమానం పెంచుకుని.. స్వగ్రామం వచ్చినప్పుడల్లా హింసించి, కొట్టడంతో పలుమార్లు పుట్టింటికి వెళ్లిపోయింది. పాలకోడేరు, అత్తిలి పోలీస్‌స్టేషన్లలో ఆమె ఫిర్యాదు చేయగా రెండుసార్లు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా అతనిలో మార్పు రాకపోగా కుమార్తె మహేశ్వరికి కత్తులు చూపించి మీ అమ్మను చంపేస్తానని బెదిరించడంతో నెల రోజుల కిందట శ్రీలక్ష్మి మళ్లీ పుట్టింటికి వెళ్లిపోయింది.

సోమవారం ఉదయం నిందితుడు రామచంద్రరావు తన మేనమామ కృష్ణతో కలిసి తుమ్మలగుంటపాలెం వచ్చాడు. సమీప రోడ్డుపై వాకింగ్ చేస్తున్న భార్య శ్రీలక్ష్మిపై రామచంద్రరావు చాకుతో దాడి చేసి ఐదు చోట్ల పొడిచాడు. అడ్డుకున్న బామ్మర్ది రాజేష్, మామ సత్యనారాయణను గాయపరిచాడు. రాజేష్ చేతి నాలుగు వేళ్లు తెగిపడినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ముగ్గురిని భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. శ్రీలక్ష్మి, రాజేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. నిందితుడి మేనమామ కృష్ణ అత్తిలి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోగా, నిందితుడు కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సోమేశ్వరాయ.. సదాశివాయ



కార్తికమాసం మూడో సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం 8 గంటల వరకు రద్దీ తక్కువగా ఉండగా 11 గంటల నుంచి 3 గంటల వరకు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఎండలో సైతం బారులు తీరారు. ఉచిత దర్శనం కంటే రూ.50, 100, 200 టిక్కెట్ల క్యూలైన్లలో తాకిడి ఎక్కువగా ఉంది. సాయంత్రం వరకు స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఆర్టీసీ పంచారామ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 24 వేల మంది వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. ది భీమవరం మోటార్ లారీ ఓనర్స్ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. **- న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

కమనీయం.. కాళహస్తీశ్వరుని కల్యాణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా దేవాదాయశాఖ, ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆనంద ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో సోమవారం రాత్రి జ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి కల్యాణోత్సవం, కార్తిక దీపోత్సవం మనోహరంగా నిర్వహించారు. మధ్యాహ్నం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం నుంచి కాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులతో ప్రధాన రహదారుల మీదుగా ఆనంద ఫంక్షన్ హాల్ వరకు శోభాయాత్ర జరిగింది. రాత్రి స్వామివార్ల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఎంపీ పాకా వెంకటసత్యనారాయణ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కార్తిక దీపోత్సవం ప్రారంభించారు. ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఛైర్మన్ విశ్వనాథరాజు, కంతేటి వెంకట్రాజు పాల్గొన్నారు.

స్వామివార్లకు కల్యాణం నిర్వహిస్తున్న పండితులు ★ దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా పరిషత్తు 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాలు, సర్వసభ్య సమావేశాలను వాయిదా వేసినట్లు సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలోని రెండు ఆహార శుద్ధి పరిశ్రమలకు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్న నేపథ్యంలో.. సమావేశాలను వాయిదా వేసినట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై నిఘా!

వేలాది బ్యాంకు ఖాతాల స్తంభన

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: సాధారణ ప్రజల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లు, బెట్టింగ్ నిర్వాహకులు వినియోగిస్తున్న ఘటనలు ఇటీవల వెలుగు చూడటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. అత్యధికంగా నగదు బదిలీ లావాదేవీలు జరుగుతున్న పొదుపు ఖాతాలపై సంబంధిత శాఖల అధికారులు నిఘా పెట్టారు. అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఖాతాలను ఇటీవల స్తంభింపచేశారు. దాదాపు ప్రతి బ్యాంకు శాఖలో పదుల సంఖ్యలో.. జిల్లా వ్యాప్తంగా వేలల్లో ఇలాంటి ఖాతాలు ఉన్నట్లు సమాచారం. బ్యాంకు అధికారులు ఖాతాదారులకు ఫోన్ చేసి ఈ వివరాలు తెలియజేస్తున్నారు. పలువురు చిరు వ్యాపారుల ఖాతాలు ఈ జాబితాలో ఉండటంతో వారు బ్యాంకులకు పరుగులు పెడుతున్నారు. ఇలాంటి ఖాతాల ద్వారా జరిగిన లావాదేవీలు సరైనవేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఖాతాదారులపైనే ఉందని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఇలాంటి వారి పేరిట నూతన ఖాతా ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నా సాధ్యం కావడం లేదు. దీంతో వ్యాపారులు ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు.

సక్రమమైతే ఇబ్బంది ఉండదు.. ప్రజలు తమ పేరిట ఉన్న ఖాతాలను ఇతరులు వినియోగించేలా అవకాశం కల్పించకూడదు. అలా చేస్తే ఇబ్బందులు తప్పవు. జిల్లాలో ఎన్ని ఖాతాలను స్తంభింపజేశారో లెక్క తేలాల్సి ఉంది. వీటి ద్వారా జరిగిన లావాదేవీలు సక్రమమైతే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

- ఎ.నాగేంద్రప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు

వైద్యాధికారి చరవాణి హ్యాక్

సొమ్ము పంపాలంటూ ఉద్యోగులు, బంధువులకు సందేశాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులోని ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకురాలు వై.మాధురి చరవాణిని సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. అత్యవసరంగా డబ్బు పంపాలంటూ ఆమె వాట్సాప్ నంబరు నుంచి సోమవారం ఆ శాఖ ఉద్యోగులు, ఆమె బంధువులు, స్నేహితులకు సందేశాలు వెళ్లాయి. ఈ విషయం ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించి అందరినీ అప్రమత్తం చేశారు. ఈ లోపుగానే స్టాఫ్ నర్సు ఒకరు రూ.29 వేలను సైబర్ నేరగాడు చెప్పిన నంబరుకు ఆన్‌లైన్లో పంపారు. ఈ ఘటనపై మాధురి పోలీసులను ఆశ్రయించి చరవాణి సంఖ్యను బ్లాక్ చేయించడంతో పాటు సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేశారు.

సాగర వేట.. కొత్త బాట

- రాయితీపై అధునాతన బోట్లు
- పరిధి 200 నాటికల్ మైళ్లకు పెంపు

నరసాపురం, గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: కొన్నేళ్ల కిందట మత్స్యకారులు సంప్రదాయ వలలతో సముద్ర అలల్లోకి వెళ్లి చేపల వేట సాగిస్తే జీవనోపాధికి సరిపడా ఆదాయం వచ్చేది. రానురాను చేపల లభ్యత తగ్గిపోవడంతో మత్స్యకారులకు రోజువారీ కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. దీంతో మత్స్యకారులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఎక్కువ శాతం మంది చేపల వేటను వదిలి వ్యవసాయ పనులు, ఇతర వృత్తులవైపు మళ్లుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి. ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో సముద్ర లోతుల్లో చేపల వేట సాగించేందుకు అనువుగా ఆధునిక మెకనైజ్డ్ బోట్లను రాయితీపై ఇస్తున్నారు. నిబంధనలు సవరించి మత్స్యకారులు తీరం నుంచి సముద్రంలో 200 నాటికల్ మైళ్ల దూరం వరకు వెళ్లే అవకాశం కల్పించింది. గతంలో ఈ పరిధి కేవలం 12 నాటికల్ మైళ్లుగా ఉండేది.

మత్స్య సంపద యోజనతో..

- అర్హులైన మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా రాయితీపై రూ.1.2 కోట్ల విలువైన అధునాతన బోట్లను అందిస్తారు. దీనిలో రాయితీ 40 శాతం కాగా లబ్ధిదారు వాటా 10 శాతం. మిగిలిన మొత్తానికి బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో జిల్లాలో లబ్ధిదారులకు ఎనిమిది బోట్లు మంజూరయ్యాయి.
- మెకనైజ్డ్ బోటు పొడవు 36- 50 అడుగులు, వెడల్పు 10-12 అడుగుల మధ్య ఉంటుంది. ఒక్కో బోటుపై 10-12 మంది చేపలు వేట సాగిస్తారు. ఒక పర్యాయం సముద్రంలోకి వెళ్తే నెల రోజుల వరకు వేట సాగించవచ్చు. ఒక విడతలో 15 నుంచి 25 టన్నుల మత్స్య సంపద లభ్యమయ్యే అవకాశం ఉంటుంది.

అధునాతన పద్ధతుల్లో.. సవరించిన నిబంధనలతో మత్స్యకారులకు ప్రయోజనం చేకూరనుంది. ఆధునిక పద్ధతుల్లో హుక్ అండ్ లైన్ (వరుస గేలాలు) ద్వారా డిమాండు ఉండే ట్యూనా, నెమలి కోనం, వంజరం తదితర రకాల చేపలను వేటాడవచ్చు. బోట్లకు ప్రభుత్వం ద్వారా ట్రాన్స్‌పాండర్లను అమరుస్తారు. వీటి ద్వారా అంతర్జాతీయ జలాల సరిహద్దులు, ప్రకృతి విపత్తుల సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుంది. **- ఎల్ఎల్ఎన్ రాజు, మత్స్యశాఖ సహాయ సంచాలకుడు**

జిల్లాలో ఇలా	సముద్రంలో వేటాడే	మోటారు	గతేడాది
సముద్ర తీరం: 19 కిలోమీటర్లు	మత్స్యకారులు 1800	బోట్లు 150	చేపల లభ్యత 2,255 టన్నులు

సింగపూర్‌కు ఇద్దరు గురువులు

పంపన సాయిబాబు, జీపీసీ శేఖర్‌రాజు

పాలకోడేరు, న్యూస్‌టుడే: సింగపూర్‌లో అమలు చేస్తున్న అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇందులో ఈ ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరించిన వేంద్ర జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పంపన సాయిబాబు, భీమవరం చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జీపీసీ శేఖర్‌బాబు అవకాశం దక్కింది. వీరు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 27న సింగపూర్ వెళ్లనున్నారు. డిసెంబరు 2 వరకు అక్కడ పర్యటించి బోధన విధానాలను పరిశీలిస్తారు.

పోలవరం ప్రాజెక్టు వద్ద తనిఖీలు

పోలవరం, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన కారు పేలుడు ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పై అధికారుల ఆదేశాలతో పోలవరం ప్రాజెక్టులో ఎస్పీఎఫ్ పోలీసులను అప్రమత్తం చేయడంతో పాటు సమీపంలో ఆగి ఉన్న వాహనాల వివరాలు సేకరించాలని సూచించినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి ఎస్పీఎఫ్ పోలీస్ చెక్‌పోస్ట్ ఆయన సందర్శించారు. తాజా పరిస్థితిని అక్కడి సిబ్బందికి వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

DHARANI MOTORS PIAGGIO

ప్రముఖ 3 వీలర్ కంపెనీ పియాజియో ఆటో వారి అథరైజ్డ్ డీలర్ ధరణి మోటార్స్ కొరకు భీమవరంలో

కావలెను

అకౌంటెంట్: కంప్యూటర్ పరిజ్ఞానం మరియు Tally లో 2-3 సంవత్సరాలు అనుభవం కావలెను. CA కి ప్రాధాన్యత. జీతం: రూ.40,000 వరకు

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్: మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఆటోమొబైల్ రంగంలో అనుభవం మరియు సొంత 2 వీలర్ కలిగి ఉన్నవారు కావలెను.

ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్

ఆసక్తి గలవారు ఇంటర్వ్యూ కొరకు నవంబర్ 11,12 తేదీలలో ఉ.10 గం. నుండి సా.5 గం. లోపు సంప్రదించగలరు.

ధరణి మోటార్స్

భీమవరం ✆ 94916 52246, 99494 52666

అర్జీలకు సత్వర పరిష్కారం చూపండి

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు (పీజీఆర్ఎస్) వచ్చే అర్జీకి సత్వరం పరిష్కారం చూపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి 182 ఫిర్యాదులు స్వీకరించారు. డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై. దోసిరెడ్డి, డీపీవో ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి, ఏవో వెంకటేశ్వరరావు, వయోవృద్ధుల ట్రైబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

తిరిగి తిరిగి.. కాళ్లు అరిగి..

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌లో అర్జీ అందజేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని దూర ప్రాంతాల నుంచి వస్తున్నామని, అవి పరిష్కారం కాకపోవడంతో మళ్లీ మళ్లీ రావాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

ఫిర్యాదు క్లోజ్ చేయించారు.. మా గ్రామంలో సిమెంటు రహదారిపై మళ్లీ కొత్తది వేయవద్దని, దాని బదులు అవసరమైన ప్రాంతాల్లో నిర్మించాలని గతంలో పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశా. అయినా రోడ్డు వేసేశారు. కొందరు నాయకుల ప్రోత్సాహంతో అధికారులు నా ప్రమేయం లేకుండా ఫిర్యాదును క్లోజ్ చేయించారు. **- వి.రంగారావు, ఉనికిలి**

గృహ ప్రవేశానికి వస్తానన్నారు.. నాకు సంతానం లేకపోవడంతో అక్క కొడుకుని పెంచుకున్నా. నేను, అక్క ప్రస్తుతం భీమవరంలో అద్దెకు ఉంటున్నాం. గత ప్రభుత్వం భీమవరం పైపుల చెరువు సమీపంలో స్థలం మంజూరు చేసి ఆప్షన్ 3 కింద ఇంటి నిర్మాణం చేపట్టింది. ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాలేదు. కొన్నాళ్లుగా అద్దె ఇల్లు ఖాళీ చేయాలంటున్నారు. దీంతో కలెక్టర్‌కు అర్జీ పెట్టుకోగా నెలల వ్యవధిలో పూర్తి చేయించి గృహ ప్రవేశానికి వస్తానన్నారు. ఇప్పటికీ కాలేదు. **- శోడిపల్లి భాగ్యలక్ష్మి, భీమవరం**

సీఎం, డిప్యూటీ సీఎంలకు లేఖ రాశా.. ఆస్తి తగాదా విషయంలో పీజీఆర్ఎస్‌లో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా న్యాయం చేయడం లేదు. నా తండ్రి ద్వారా సంక్రమించిన 1.50 ఎకరాల భూమిని ముగ్గురు అన్నదమ్ములం పెద్దల సమక్షంలో పంచుకున్నాం. ఒక వీఆర్వో సహాయంతో నా తమ్ముళ్లు అడ్డం తిరిగి నా వాటాపై హక్కులు ఉన్నాయంటూ నన్ను ఇబ్బందులకు గురిచేసి బెదిరిస్తున్నారు. సోమవారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశాను. **- ఆర్.రాంబాబు, నవుడూరు**

ఫీల్డ్ ఎఫెక్ట్ ట్రాన్సిస్టర్లలో సెమీ కండక్టర్లు కీలకం

కార్యక్రమంలో సురేష్ కుమార్, నిట్ ఆచార్యులు, సిబ్బంది

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఫీల్డ్ ఎఫెక్ట్ ట్రాన్సిస్టర్లలో సెమీ కండక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని హైదరాబాద్ ఐఐటీ ఆచార్యుడు సురేష్ కుమార్ గార్లపాటి తెలిపారు. ఏపీ నిట్‌లోని మెకానికల్ ఇంజినీరింగ్, మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏఎన్ఆర్ఎఫ్, పీఏఐఆర్ అంశంపై సోమవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ పరికరాలను విద్యా సంస్థలు, పరిశ్రమలు ఎక్కువగా వినియోగిస్తున్నాయన్నారు. మరో ముఖ్యఅతిథి హైదరాబాద్ ఐఐటీ ఆచార్యుడు డాక్టర్ నరేంద్ర కుర్రా మాట్లాడుతూ విద్యుత్తును సరఫరా చేయడంలో బ్యాటరీలు సూపర్ కెపాసిటర్లు ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. పరిశోధక విద్యార్థుల సందేహాలను వారు నివృత్తి చేశారు. అనంతరం అతిథులను ఆచార్యులు జ్ఞాపికలతో సత్కరించారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ జి.రవికిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆచార్యులు కార్తికేయ శర్మ, సంతోష్, బెహ్రాకో సమన్వయకర్తలుగా వ్యవహరించారు. డీన్ వీరేష్ కుమార్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సంతోష్ కుమార్, ఆచార్యులు పెద్దపాటి శంకర్, అల్లంశెట్టి శ్రీకాంత్, అమరేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, తపస్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా ఆపద్బాంధవి

మృతికి అదే కారణమన్న కుటుంబ సభ్యులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: 108 వాహనాల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే..వాహనాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆగిరిపల్లికి చెందిన రాముకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనం కోసం ప్రయత్నించారు. ఆగిరిపల్లి వాహనం లేకపోవడంతో గంట తర్వాత మరో వాహనం వచ్చింది. అప్పటికే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. సమయానికి వాహనం వచ్చి ఉంటే ప్రాణాలు దక్కేవని కుటుంబ సభ్యులు రోదించారు. ఆగిరిపల్లి 108 వాహనం మరమ్మతులకు గురవ్వడంతో నెల రోజులుగా అందుబాటులో లేదు. మండలంలోని 25 గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఇదే ఆధారం. దీనిపై 108 జిల్లా సమన్వయకర్త దాసరి రాజు స్పందిస్తూ వాహనం రీ బ్రాండింగ్‌కు వెళ్లిందని, మరో నాలుగు రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామని చెప్పారు.

(c) eenadu

డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

సమీక్షలో పాల్గొన్న న్యాయమూర్తులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశమున్న కేసులను కోర్టు దృష్టిలో పెట్టాలని భీమవరం మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌పై పోలీసు అధికారులతో సోమవారం సమీక్షించారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న రాజీపడదగిన క్రిమినల్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్‌బాబు, ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష, రెండో అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి, బెంచ్ కోర్టు మేజిస్ట్రేట్ నాగరాజు, అదనపు ఎస్పీ వి.భీమారావు, ఏపీపీ ఉండపల్లి రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ఈత పోటీలో పతకాల పంట

ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఈత పోటీలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పోలీసులు నాలుగు పతకాలు సాధించడం అభినందనీయమని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుంటూరులో అక్టోబరు 11, 12 తేదీల్లో జరిగిన 7వ నేషనల్ మాస్టర్స్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి.సత్యనారాయణ 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో రెండో స్థానంలో నిలిచి రజతం సాధించారు. కానిస్టేబుల్ డి.అనిల్‌కుమార్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీల్లో తృతీయ స్థానాల్లో నిలిచారు. వారిని ఎస్పీ అభినందించారు.

రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం

పుస్తకావిష్కరణలో నాయకులు

తణుకు,న్యూస్‌టుడే: జిల్లాలో రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం ఒక ఉద్యమంగా సాగించాలని రాజ్యాంగ ప్రచార వేదిక జిల్లా సదస్సు పిలుపునిచ్చింది. సోమవారం తణుకు సురాజ్య భవనంలో రాజ్యాంగ పీఠిక పఠనం పేరుతో జిల్లా ప్రచార వేదిక కన్వీనర్ డి.వి.వి.ఎస్.వర్మ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. జిల్లా వేదిక సభ్యుడు మంతెన సీతారాం మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తక్షణ అవసరమని.. రాజకీయాలకతీతంగా సాగిస్తున్న ప్రచార ఉద్యమంలో అన్ని సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.ప్రతాప్ తమ సంఘాల సహకారం ప్రకటించారు. సదస్సులో రమేష్ చంద్రబాబు, కొవ్వలి ఆంజనేయశర్మ, సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పి.మురళీకుమార్, విశ్రాంత ప్రిన్సిపల్ సంకు మనోరమ, అడ్డాల సత్యనారాయణ, అధ్యాపకుడు విష్ణువర్ధన్ మాట్లాడారు. అనంతరం భారత రాజ్యాంగం సంక్షిప్త పరిచయం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సూర్యనారాయణరాజుకు నివాళి


చిత్రపటం వద్ద శ్రీనివాసవర్మ, నాగరాణి తదితరులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రి సూర్యనారాయణరాజు సంవత్సరీకం కార్యక్రమాన్ని భీమవరంలో సోమవారం నిర్వహించారు. ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాసు, ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని నివాళులర్పించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా
బ్యాంక్ ఉన్నతాధికారులకు, మేనేజర్లకు మరియు సిబ్బందికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
JHVA ప్రసాద్, వాల్యుయర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్ : ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

[illegible]

మెగా ఇ-వేలం తేదీ & సమయం : 28-11-2025, ఉ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)
బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ : 27-11-2025

తిరుమలంపాలెం బ్రాంచ్ (02521), ఫోన్ నెం. 7006916571, ఇ-మెయిల్ : ubin0802522@unionbankofindia.bank

1. [illegible] శ్రీమతి కల్లా సావిత్రి, భర్త : లేటు శ్రీ కల్లా వీర్రాజు (శ్రీ కల్లా వీర్రాజు గారికి చట్టపరమైన వారసులు) ... ఏలూరు జిల్లా - 534426. ... [illegible]
రిజర్వు ధర: రూ. 21,00,000/- | ధరావత్తు (10%) రూ. 2,10,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 025211980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ... IFSC Code - UBIN0802522

ఐ.పంగిడి బ్రాంచ్ (35450), ఫోన్ నెం. 9133113532, ఇ-మెయిల్ : ubin0535451@unionbankofindia.bank

2. [illegible] ... ఏలూరు జిల్లా - 534342 ... బకాయి మొత్తం : దీ. 05-04-2024 నాటికి రూ. 5,57,046.78 ... [illegible]
రిజర్వు ధర: రూ. 14,50,000/- | ధరావత్తు (10%) రూ. 1,45,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 354501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.పంగిడి బ్రాంచ్, IFSC Code - UBIN0535451

[illegible] https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx [illegible]

తేదీ : 10-11-2025
ప్రదేశం : ఏలూరు
అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దశ మారాలంటే.. నిర్దిష్ట దిశ అవసరం

'ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' అవగాహన సదస్సులో వక్తలు

పాల్గొన్న విద్యార్థులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ఇంటర్ తర్వాత సరైన నిర్ణయం తీసుకోవాలని వక్తలు సూచించారు. భీమవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా దశ- దిశ పేరుతో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యా నిపుణులు మాట్లాడారు. పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా నైపుణ్యాలు పెంచుకుని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్కీడిప్ ద్వారా విజేతలుగా ఎంపికైన విద్యార్థులు వై.అవినాష్, కె.కావ్యలకు బహుమతులు అందజేశారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు..



విద్యార్థి దశ ఎంతో కీలకం. ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి. ప్రణాళిక ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా కష్టపడితే విజయం సాధించగలం. ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా దశ- దిశ పేరుతో నిర్వహించిన ఇలాంటి అవగాహన సదస్సుతో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. **- ఎం.హరిప్రసాద్, ఎ.జి.ఎం చైతన్య కళాశాల**

నమ్మకాన్ని నిలబెట్టండి

మీ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్య ఎంతో అవసరం. మంచి మార్గాన్ని ఎంచుకుని ముందుకెళ్లాలి. ఏదైనా సాధించాలంటే లక్ష్యం ఉండాలి. దాన్ని చేరుకునేలా ధైర్యంతో ప్రయత్నం చేయాలి. **- సుధాకరరెడ్డి, ప్రిన్సిపల్, శ్రీచైతన్య కళాశాల, భీమవరం**

నైపుణ్యాలతో ఉన్నత అవకాశాలు

మారుతున్న పోటీ ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి. నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే రాణించగలం. విద్యార్థుల ఆలోచనా విధానం మారాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తు ఏఐ (కృత్రిమ మేధ), ప్రాంప్ట్ పరిజ్ఞానానిదే. ఆయా కోర్సులపై అవగాహన కలిగి ఉండాలి. అన్ని కోర్ కోర్సుల్లో ఎన్నో అవకాశాలున్నాయి. భవిష్యత్తుకు మీరే నాయకులు అన్న విషయం గుర్తించుకోండి. ఉపకార వేతనాలు మంజూరు చేస్తూ ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేలా కేఎల్ విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. వందశాతం ప్లేస్‌మెంట్స్ చూపిస్తుంది. **- కె.వి షణ్ముఖకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం**

ఉపాధి కల్పించడమే లక్ష్యం

ఇంటర్ తర్వాత ఎంచుకునే కోర్సుపై పూర్తి అవగాహన లేకపోవడంతో చాలా మంది ఉన్న చోటనే ఆగిపోతున్నారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం. ఇంజినీరింగ్ చదువుతూనే డ్యూయల్ డిగ్రీ కోర్సులపై పట్టు సాధించవచ్చు. జాతీయస్థాయి ర్యాంకుల్లో 26వ స్థానంలో నిలిచిన కేఎల్ విశ్వవిద్యాలయంలో చదవడం ఒక గొప్ప అవకాశం లాంటిది. విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షలో మెరిట్ సాధిస్తే రాయితీ ఇస్తున్నాం. గత కొన్నేళ్లుగా లక్షలాది యువతకు ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాం. **- హెచ్.ఎస్.ఆర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం**

పెద్దలకు విరాళం అందజేస్తున్న దాత వెంకటేశ్వర్లు

ఆలయ పునర్నిర్మాణానికి
రూ.6 లక్షలు విరాళం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలం పెన్నాడ అగ్రహారం పంచాయతీ పరిధి కునుకువారి వీధిలో రామాలయం పునర్నిర్మాణానికి స్థానికులు కునుకు పెద్ద అప్పారావు కుమారుడు వెంకటేశ్వర్లు (వెంకన్న), విజయలక్ష్మి దంపతులు రూ.6 లక్షల విరాళం ప్రకటించారు. సోమవారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ, పెద్దలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు దంపతులను గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

13న మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: నరసాపురం శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్‌ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ సుమారు 13 సంస్థలు పాల్గొంటున్నాయని, వారు 500లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని చెప్పారు. 18-35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ముఖాముఖీలకు హాజరు కావాలన్నారు. వివరాలకు 95020 24765, 94408 38388 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

గోదారి తీరాన కొలువైన కేదారేశ్వరుడు

దక్షిణ కాశీగా వెలుగొందుతున్న సిద్ధాంతం

కార్తికం.. దర్శనీయం



అలంకరణలో స్వామివారు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో వశిష్ఠ గోదావరి తీరాన ఉన్న కేదారేశ్వరస్వామి దేవస్థానం దక్షిణ కాశీ క్షేత్రంగా గుర్తింపు పొందింది. ఇక్కడ స్వయంభువుగా వెలసిన స్వామివారు బ్రహ్మసూత్ర శివలింగ రూపంలో దర్శనమిస్తారు. ఆలయానికి దక్షిణం వైపు వశిష్ఠ గోదావరి నది, ఆగ్నేయ దిశలో శ్మశాన వాటిక ఉండటంతో ఈ క్షేత్రానికి దక్షిణ కాశీగా గుర్తింపు వచ్చింది. ★ ఈ ఆలయం వద్ద ఉన్న పుష్కర రేవులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలివస్తారు. కార్తికమాసంలో, పర్వదినాల్లో ఈ ఆలయంలో శాలిగ్రామ, దీప, స్వయంపాక దానాలు చేస్తే కోర్కెలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ★ ఈ ఆలయంతో పాటు అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఒకే తరహా రాళ్లను వినియోగించినట్లు పురావస్తు శాఖ అధికారులు నిర్ధారించారని స్థానిక అర్చకులు తెలిపారు.

ఇలా చేరుకోవచ్చు..

తణుకు, రావులపాలెం ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా బస్సులు, ప్రైవేటు వాహనాల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. పాలకొల్లు నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉన్నాయి.

ట్రోఫీ అందుకుంటున్న మహిళా జట్టు

బాస్కెట్‌బాల్ విజేత ఉమ్మడి పశ్చిమ జట్టు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించిన రాష్ట్ర అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి జిల్లా మహిళా జట్టు విజేతగా నిలిచింది. తుది పోరులో 54-52 పాయింట్ల తేడాతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జట్టుపై విజయదుందుభి మోగించింది. మంగళవారం హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు క్రీడాకారిణులు సమష్టిగా రాణించి గెలుపొందారు. విజేత ట్రోఫీ అందుకున్న జట్టును పలువురు అభినందించారు.

క్రీడలతో ఒత్తిడి దూరం

సీనియర్స్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం

ప్రారంభిస్తున్న ఆర్డీవో దాసి రాజు, క్లబ్ ప్రతినిధులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీహెచ్ బుద్ధావతారం రాజు స్మారక జాతీయ స్థాయి సీనియర్స్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీని ఆయన సోమవారం పాలకొల్లులో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆదాయపు పన్నుల శాఖ కమిషనర్ (విశాఖ) నారాయణమూర్తి నాయకర్, విజయవాడ అదనపు ఎస్పీ కె.కోటేశ్వరరావు, క్లబ్ సభ్యులు సీహెచ్ వెంకటేశ్వరవర్మ, సీహెచ్ సూర్యనారాయణ రాజు, రుద్రరాజు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు. ★ తొలి రోజు పోటీల వివరాలను క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు వెల్లడించారు. పాలకొల్లులో కాస్మో స్పోర్ట్స్ క్లబ్, టౌన్ హాలు, నరసాపురం ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణాల్లో సింగిల్స్ పోటీలు పూర్తయ్యాయన్నారు. 55 ఏళ్ల విభాగంలో విశ్వనాథ్ రాము, శంకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, బాబూరాజా, కుమార్, 65 ఏళ్ల విభాగంలో వి.శ్రీనివాస్‌రెడ్డి, వి.పార్థసారథి, సి.శ్రీనివాస్, 70 ఏళ్లు పైబడిన విభాగంలో ఎస్.సేతు, సత్యనారాయణ సింగ్, ఎన్‌సీ అశోక్‌రెడ్డి, వి.గజపతి, జీవీ సన్యాసిరాజు, డీఎస్ఎన్ రాజు, ఎం.సాయిరాం బాబు, 45 ఏళ్ల విభాగంలో ఎంవీఎల్ఎన్ రాజు, పి.వర్మ, ఎంఎస్ కిరణ్, టి.రామారావు, ఎన్.శ్రీనివాస్ విజయం సాధించినట్లు పేర్కొన్నారు.

ఎలుకల దాడి ఘటనలో ముగ్గురికి తాకీదులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థినులపై ఎలుకల దాడి ఘటనలో వసతి గృహ అధికారులకు సోమవారం సంజాయిషీ తాకీదులు జారీ చేశారు. సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వసతిగృహంలో రెండ్రోజుల కిందట ఆరుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచిన విషయం విదితమే. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. తదనుగుణంగా బాలికల వసతి గృహాధికారి, ఇద్దరు సహాయ వసతి గృహాధికారులకు తాకీదులు ఇచ్చామని వైద్య కళాశాల ప్రధానాచార్యురాలు సావిత్రి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తిగా పర్యవేక్షించాలని ఆదేశించామన్నారు. ఎలుకల కట్టడికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

దొంగల్ని పట్టించిన చెప్పులు..!

హైదరాబాద్‌లో వరుస దొంగతనాలతో హల్‌చల్

అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటకట్టు.. ఐదుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సౌత్‌ఈస్ట్‌జోన్ ఇన్‌ఛార్జి డీసీపీ స్నేహామెహ్రా

ఈనాడు, హైదరాబాద్ మాదన్నపేట, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన నిందితులు హైదరాబాద్ వెళ్లి వరుస దొంగతనాలతో బీభత్సం సృష్టించారు. చివరకు దొంగల ముఠాలో ఒకరు ధరించిన చెప్పుల ఆధారంతో పోలీసులు అంతర్రాష్ట్ర ముఠా ఆటకట్టించారు. భీమవరం ప్రాంతానికి చెందిన జె.తరుణ్‌కుమార్ రాజు(21), డి.ఎలెయ్‌రాజు(22), ఎం.మావుళ్లు(19), జి.లోకేశ్(19), కె.రాజి(18)లను అరెస్టు చేశారు. బాలికను జువెనైల్ గృహానికి తరలించారు. సోమవారం ఐఎస్‌సదన్ ఠాణాలో సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు, సౌత్‌ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ కె.శ్రీకాంత్, ఏసీపీ సంతోష్, ఇన్‌స్పెక్టర్లు సైదాబాబు, నాగరాజుతో కలిసి ఇన్‌ఛార్జి డీసీపీ స్నేహామెహ్రా మీడియాకు వివరాలు వెల్లడించారు.

అంతా స్నేహితులు

భీమవరం చిన్నపేటకు చెందిన వారంతా స్నేహితులు. బాల్యంలోనే చెడు అలవాట్లతో చోరీల బాట పట్టారు. ప్రధాన నిందితుడు తరుణ్‌కుమార్‌పై 41, ఎలెయారాజుపై 30 కేసులున్నాయి. ముఠాగా ఏర్పడి ఉభయగోదావరి జిల్లాల్లో వందల సంఖ్యలో దొంగతనాలకు పాల్పడ్డారు. కొట్టేసిన సొమ్మును లోకేశ్, బాలికకు అప్పగించేవారు. ఈ ఏడాది మేలో అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అక్టోబరులో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఉభయ జిల్లాల్లో దొంగతనాలు చేస్తే పోలీసులు తేలికగా గుర్తిస్తున్నారని ఆలోచించి, హైదరాబాద్‌కు మకాం మార్చారు.

కొట్టేసిన బైక్‌లతో చోరీలు

ఈ నెల 4న ఐదుగురు నిందితులు, బాలిక బస్సులో హైదరాబాద్ బయల్దేరారు. మార్గమధ్యంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఠాణా పరిధిలో ప్రధాన నిందితుడు, బాలిక ద్విచక్ర వాహనం చోరీ చేశారు. వీరంతా మరుసటిరోజు(5న) ఉదయం నాదర్‌గుల్‌లోని కమ్మగూడ చేరారు. అక్కడే ఒక ఇంట్లో గది అద్దెకు తీసుకున్నారు. అదేరోజు హయత్‌నగర్ సమీపంలో మరో ద్విచక్రవాహనం చోరీ చేశారు. రెండు బైక్‌లపై ఆరుగురు సభ్యులు బయల్దేరారు. అనువుగా ఉన్న గుడులు, దుకాణాలు, గృహాలను ఏదీ వదలకుండా వరుసగా 12 చోట్ల చోరీలు చేశారు. కొట్టేసిన సొత్తుతో తిరిగి కమ్మగూడలోని గదికి చేరుకున్నారు. విందు చేసుకొని సరదాగా గడిపారు. బైక్‌లపై నగరంలో చక్కర్లు కొట్టారు. అదే రోజు తిరిగి భీమవరం వెళ్లిపోయారు. మరో చోట దొంగతనం చేసేందుకు పథక రచన చేశారు. అమలు చేసేందుకు ఈ నెల 7న అద్దెకు తీసుకున్న గదికి చేరారు.

వింతగా పాదరక్షలు

వరుస దొంగతనాలతో సౌత్‌ఈస్ట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అప్రమత్తమయ్యారు. వేలిముద్రలు, సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించినా చోరుల ఆనవాళ్లను గుర్తించలేకపోయారు. ఐఎస్ సదన్ పరిసరాల్లో నమోదైన సీసీ టీవీ ఫుటేజ్‌లో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు ధరించిన బూట్లు, చెప్పులు వింతగా కనిపించాయి. వాటి ఆధారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు చంపాపేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. సీసీ టీవీ ఫుటేజ్‌లో చూసిన చెప్పులు ధరించిన యువకుడు బైక్‌పై వస్తున్నట్లు గమనించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో 3 దేవాలయాలు, 6 దుకాణాలు, 3 నివాసాల్లో చోరీ చేసినట్లు అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రూ.17,104 నగదు, 4 ఫోన్లు, ఐరన్‌రాడ్, స్క్రూడ్రైవర్, స్పానర్, బ్యాక్‌ప్యాక్ స్వాధీనం చేసుకున్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

రాజోలు, న్యూస్‌టుడే: తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాక మఠానికి చెందిన గణపతి నాగదుర్గ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ సోమవారం తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం పెదలంకకు చెందిన నాగదుర్గకు పాశర్లపూడి బాడవకు చెందిన అంకాని దుర్గాప్రసాద్‌తో 2011లో పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగింది. అనంతరం తాటిపాక మఠంలో నివాసం ఉంటున్నారు. కొంత కాలానికి కట్నం తేవాలంటూ భర్త వేధిస్తుండటంతో పుట్టింటి నుంచి పలు దఫాలుగా రూ.15 లక్షలు తీసుకు వచ్చి ఇచ్చారు. ఈ నెల 7న తన భర్త వేరే మహిళతో ఉండగా ప్రశ్నించడంతో తాటిపాక మఠంలోని ఇంటికి వచ్చి తనపై దాడి చేసి గాయపరిచాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న తనకు న్యాయం చేయాలని కోరారు.

పట్టుబడిన మద్యం విక్రేతలు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలించి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల ప్రకారం... ఆకివీడుకు చెందిన ఏసుబాబు, కుమార్, అనంతపురానికి చెందిన హాజీవల్లి కొంతకాలంగా తిరుపతిలో ఉంటున్నారు. వీరు కర్ణాటక రాష్ట్రం నుంచి టెట్రా ప్యాకెట్లు తీసుకొచ్చి పాత తిరుచానూరు రోడ్డులో విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.

చిక్కిన చోరీల ముఠా

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని వారి మెడల నుంచి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్తున్న చోరీ ముఠాను సోమవారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. నిందితుల నుంచి రూ.5 లక్షల విలువైన బంగారు, రూ.50 వేల విలువైన వెండి ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు చరవాణిలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోలవరం మండలం ఎదురులంక గ్రామానికి చెందిన ఓలేటి మహాలక్షాలరావు అలియాస్ మహా, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం చిన్నమల్ల గ్రామానికి చెందిన గద్దెడ సురేంద్ర, తణుకు మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన అల్లేటి రాజేశ్, వేదులూరు గ్రామానికి చెందిన వెంద్ర రాఘవేంద్రరావు కొంతకాలంగా ఒక ముఠాగా ఏర్పడ్డారు. సూర్యాపేట, నల్గొండ, జనగామ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ ఆరుబయట నిద్రిస్తున్న వారి మెడలోని వస్తువులు ఎత్తుకెళ్తున్నారు. ఈ ఏడాది అక్టోబరు నెల చివరి వారంలో అర్వపల్లి మండలంలో రెండు వరుస చోరీలు ఇదే తరహాలో జరిగాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ★ ప్రధాన నిందితుడు ఓలేటి మహాలక్షాలరావుపై గతంలో 37 కేసులు ఉన్నాయని, ఇతను కాకినాడ జైలు నుంచి తప్పించుకొని తిరుగుతున్నట్లు తమకు సమాచారం ఉందని ఎస్పీ వివరించారు. ఈ ముఠాను అరెస్టు చేసిన సిబ్బందిని ఆయన అభినందించి, రివార్డులు అందజేశారు. సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, అర్వపల్లి సీఐ నాగేశ్వరరావు, సీసీఎస్ ఎస్సై హరికృష్ణ, అర్వపల్లి ఎస్సై సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

16 అర్జీలు స్వీకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖకు మీ కోసంలో అందుతున్న అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో 16 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, సీఐలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
రామకృష్ణ గ్రూప్ Hyd. [illegible] 16- 18K ✆ 9705297788, 9515108830.
బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (క్యాష్ వెంటనే) Ph: 81422 92071.

JOBS
Kakatiya Constructions Hiring now! Inviting Applications for Project Manager (Min 8-10 Yrs Exp.) and Junior Engineers (0-3yrs Exp.) Qualification Polytechnic/ B.Tech Civil / Degree. Mail: hrkakatiyacon-shyd@gmail.com. ✆ 79813 18373.
శ్రీనివాస గ్రూప్ VJA ఇంట్లో వృద్ధులు, పేషంట్ సేవకు ఇంటి వద్ద బేబీ కేర్ పనివారు కావలెను. భోజనం+వసతి. 92814 52843, 92814 52827

గమనిక
[illegible]

నెక్ సూచించిన కోర్సులు ధర
[illegible]

23న ఆత్మీయ సమ్మేళనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 23న అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలో నిర్వహిస్తామని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.సుబ్బయ్య సోమవారం తెలిపారు.

డిసెంబరు 12, 13న బాలోత్సవం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరు 12, 13 తేదీల్లో భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బాలోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు ప్రసాదరాజు తెలిపారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బాలోత్సవ కమిటీ సమావేశంలో సీహెచ్. పట్టాభిరామయ్య, గాతల జేమ్స్, చైతన్య ప్రసాద్, పి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

భీమవరం

• భీమవరం • ఉండి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి నెట్‌బాల్, కబడ్డీ పోటీలకు కొణితివాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ముండా రామకృష్ణ తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కె.నాగేంద్ర, ఆర్.అవినాష్, బి.విన్సెంబాబులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు లీలాదుర్గ, కె.ప్రసాద్, బి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రూ.కోట్లు.. మురుగులో పోస్తున్నట్లే

రెండో పట్టణంలోని శ్రీరామపురంలో ఓ వైపు దారిని సిమెంటుతో నిర్మించారు. ప్రధాన రహదారిని రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఇళ్ల అంతర్గత రహదారి పల్లంగా మారి నీరు ఉండిపోతోంది.

భీమవరం రైల్వే కూడలి ఇది. ఓవైపు సిమెంటు రహదారి నిర్మించారు. మరోవైపు తారుతో అభివృద్ధి చేసి మధ్యలో పల్లంగా వదిలేయడంతో నీరు నిలుస్తుంది.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం భీమవరంలో పలు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తారు. రహదారులు, డ్రెయిన్లు నిర్మిస్తారు. అంతా చేసి చిన్నపాటి సమస్యను వదిలేస్తున్నారు. దీంతో రూ.కోట్లు మురుగులో పోసినట్లు అవుతోంది. రహదారైనా, డ్రెయినేజీ పనులైనా అధికారులు పరిశీలించాలి. అలా కాకుండా చేపడుతున్నారు. గతంలో పూర్తి చేసిన దాంతో ఇప్పుడు చేస్తున్న పనికి అనుసంధానం చేయకపోవడంతో ఇబ్బందులకు దారితీస్తుంది. నిత్యం రద్దీగా ఉండే దారుల్లో అసంపూర్తి పనులతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. వేగంగా వచ్చిన వాహన చోదకులు గుంతల్లో పడిపోతున్నారు. పైగా వాటిలో నిత్యం మురుగు ఉంటుంది. వానొస్తే ఆ ప్రాంతాల్లో లోతు ఎంతో తెలియక గాయాల పాలవుతున్నారు.

భీమవరం పైవంతెన కింద మూడు వైపులా రహదారులు నిర్మించారు. రూ.17 లక్షలతో డ్రెయిన్ నిర్మించి మురుగు వెళ్లే దారి చూపలేదు. దాంతో పల్లంగా ఉన్నచోటకు మురుగు చేరి నిత్యం ఇబ్బందిగా ఉంటుంది

ఈ విషయాన్ని ఎంఇ పి.త్రినాథరావు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

రూ.47.50 కోట్లున్నా.. ఇంత దరిద్రమా

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు, ఉండి, నిడమర్రు, కాళ్ల మండలాలను కలుపుతూ సరిహద్దు గ్రామాలు పాములపర్రు, పెదకాపవరం నుంచి క్రోవిడి, చెరుకుమిల్లి నుంచి ఏలూరుపాడు గ్రామాల మధ్యన ఉన్న రహదారుల అభివృద్ధికి 2023లో కేంద్ర ప్రభుత్వం రూ.47.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. తొలుత ఈ రహదారులకు సంబంధించిన రక్షణ గోడలు, కల్వర్టుల తదితర నిర్మాణ పనులు శరవేగంగా సాగాయి. అయితే కేంద్రం విడుదల చేసిన నిధులను గత వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు చెల్లించకపోవడంతో సుమారు రెండేళ్ల క్రితం పనులు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని ర.భ శాఖ ఏఈ కె.శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా త్వరలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయించేలా కృషి చేస్తామన్నారు.

ఇది ఆకివీడు మండలం పెదకాపవరం నుంచి నిడమర్రు మండలం క్రోవిడి వెళ్లే రహదారి. మూడు కిలోమీటర్ల పొడవునా ఉన్న ఈ మార్గంలో పలు చోట్ల కుంగిపోయింది. అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురకపోయినా రహదారి వెంబడి ఉన్న ఆక్వా చెరువుల్లోని నీరు ఊరి ఎక్కువ భాగం బురదమయంగా ఉంటుంది. దీంతో వాహనాలు తరచు దిగబడిపోతున్నాయి. ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.

ఈ చిత్రం ఆకివీడు మండలం పెదకాపవరం నుంచి ఉండి మండలం పాములపర్రు వెళ్లే రహదారి. 7 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు ప్రస్తుతం భారీ గోతులతో నిండిపోయింది. అందులో నీరు నిల్వ ఉండి చెరువుల్లా మారాయి. దీంతో నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగించే పెదకాపవరం, పాములపర్రు, చినకాపవరం, అప్పారావుపేట, గుమ్ములూరు తదితర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు.

కుష్ఠు నిర్మూలనే ధ్యేయం

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి, అధికారులు

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: సకాలంలో చికిత్స చేయిస్తే కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 17 నుంచి 30 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే రోగుల గుర్తింపు కార్యక్రమంపై రూపొందించిన అవగాహన గోడపత్రికను ఆమె సోమవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వేకు వచ్చినప్పుడు ప్రజలంతా సహకరించాలని, వ్యాధి లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 2027 నాటికి కుష్ఠు నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి. శివన్నారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి జి.గీతాబాయి, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి హెచ్.రవిబాబు, డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి, డీఎస్‌డీవో వై.దోసిరెడ్డి ఉన్నారు.

శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయండి

మాట్లాడుతున్న డీఈఈ శ్రీనివాసరావు

ఉండి, న్యూస్‌టుడే: శుద్ధి చేసిన నీటినే కుళాయిలకు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ భీమవరం డీఈఈ శ్రీనివాసరావు సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంపు ఆపరేటర్లకు తాగునీటి సరఫరాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య కమిటీల సభ్యులతో ప్రతి నెలా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నాణ్యతా పరీక్ష కిట్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు, ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథరాజు, డిప్యూటీ ఎంపీడీవో సీఎస్వీ రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

ఐక్యతతో అభివృద్ధి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ఐక్యతగా అన్నీ రంగాల్లో అభివృద్ధి బాట పట్టాలని ఎంపీ పాకా సత్యనారాయణ అన్నారు. సోమవారం పాలకోడేరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన, సామాజిక భవన ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ పాకా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ శేషుబాబు, డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ మురళీకృష్ణంరాజు, సొసైటీ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు తదితరులను నిర్వాహకులు సత్కరించారు.

డైరెక్టర్‌గా సంతోష్ బాధ్యతల స్వీకరణ

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు చెరుకుపల్లి సంతోష్ సోమవారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఛైర్మన్ బుచ్చి రామప్రసాద్ పాల్గొన్నారు. బ్రాహ్మణుల ఉన్నతికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సెకండ్ ఏఎన్ఎంలకు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఏఎన్ఎంల సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన ఏఎన్ఎంలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి గీతాబాయికి అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి. వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించకపోగా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. సంఘ నాయకులు లక్ష్మీ ప్రసన్న, నైటింగేల్, ఎం.విజయలక్ష్మి, ప్రియదర్శిని, పద్మావతి, శశికళ పాల్గొన్నారు.

ఇదండీ మా గోడు..

భీమవరం వన్ టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు తమ ఆవేదన వినిపించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణికి అర్జీలు అందజేసి న్యాయం చేయాలని కోరారు.

● భర్త చనిపోయారు. 10 ఏళ్లలోపు ఉన్న ఇద్దరు చిన్న పిల్లలతో జీవిస్తున్న తనకు ఉపాధి కల్పించాలని పోడూరు మండలం పండితవల్లూరు గ్రామానికి చెందిన ఇందుర్తి దుర్గాభవాని కోరారు. ● ఐదు నెలలుగా రేషన్ బియ్యం రావడం లేదని అత్తిలి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన పార్వతి వాపోయారు. ● నవుడూరు కూడలిలో ఇటీవల గ్రామ పంచాయతీ అధికారులు ఆక్రమణలు తొలగించారు. మళ్లీ ఆక్రమణదారులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే తొలగించాలని వీరవాసరం మండలం కొణితివాడ గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు చల్లారావు అర్జీ అందజేశారు. ● వృద్ధుడనని చూడకుండా తన కుమారుడు దౌర్జన్యం చేసి ఉంటున్న ఇల్లు, నగదు కాజేసి చిత్రహింసలు పెడుతున్నాడంటూ తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లికి చెందిన చంటియ్య కన్నీరు పెట్టుకున్నారు. ● 90 శాతం వైకల్యం ఉన్నా పింఛను మంజూరు చేయడం లేదంటూ తణుకు మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన చదలవాడ శేఖర్‌బాబు విన్నవించారు.

ఆకివీడులో..

ఆకివీడు, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో ఆరు అర్జీలు అందాయని ఎంపీడీవో బాబూరావు తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? రెండో పట్టణ పరిధి శ్రీరామపురం, బలుసుమూడి ప్రాంతాల్లో చెత్త సేకరణ సరిగ్గా లేదు. ఇంటింటికి వచ్చి సేకరించకపోవడంతో దారులపై వేస్తున్నారు. - **రమాకాంత్, ప్రైవేటు ఉద్యోగి**

✔ ఆయా ప్రాంతాలకు సిబ్బందితో వెళ్లి పరిశీలిస్తాను. చెత్తను ఎప్పటికప్పుడు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాను. - **ఎ.రాంబాబు, సహాయ కమిషనర్**

? ఒకటో పట్టణంలో కుళాయి మరమ్మతులకు తవ్విన చోట్ల రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలి. అవి లేకపోగా పైన వేసిన మట్టి గుట్టలపై వాహన చోదకులు పడిపోతున్నారు. - **బి.సత్యనారాయణ, స్థానికుడు**

✔ తవ్విన చోట లీకేజీ సమస్య లేకపోతే పూడ్చివేస్తున్నాం. ప్రమాదాలు జరగకుండా చూస్తాం. - **పి.త్రినాథరావు, ఎం.ఇ**

ఉండి, న్యూస్‌టుడే: ? వెంకట్రాజుపురానికి సమీపంలో పెదకాపవరం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారికి చేర్చి విద్యుత్తు స్తంభం ఒరిగిపోతోంది. - **స్థానికుడు**

✔ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసరావు, ఏఈ, విద్యుత్తు శాఖ**

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ దీక్ష

ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న బాధితులు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద గణపవరానికి చెందిన క్రొవ్విడి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణ శివారు చినరంగనిపాలెంలో తన తల్లి కమలాదేవికి, తనకు 39 సెంట్ల స్థలం ఉందన్నారు. 2009లో ఆ భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. మూడేళ్ల కిందట ఓ మహిళ అన్ రిజిస్టర్ వీలునామా సృష్టించి నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన ఒక ఉద్యోగి సహాయంతో కొందరు వ్యక్తులకు తమ భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఆ ఉద్యోగి ఉండిలో ప్రస్తుతం పనిచేస్తున్నారన్నారు. గత మూడేళ్లుగా ఈ అంశంపై రెండు జిల్లాల అధికారులకు విజ్ఞాపనలు అందిస్తూ, పోరాడుతూనే ఉన్నానని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలు.. ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణపై ఉన్నతాధికారులు నియమించిన ప్రత్యేక అధికారుల బృందం చేపట్టిన తనిఖీలు సోమవారం కొనసాగాయి. నిబంధనలు అతిక్రమించి ఏమైనా రిజిస్ట్రేషన్లు జరిగాయా.. అనే అంశంపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేస్తున్నారని తెలుస్తోంది.

● కొణితివాడలో పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించిన లేఅవుట్‌లో ఇంటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో ఐదేళ్లుగా ఆ స్థలాలు ఖాళీగా ఉండి పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా నిధులు మంజూరు చేస్తే గూడు కట్టుకుంటామని లబ్ధిదారులు అంటున్నారు.

● వీరవాసరంలోని జగనన్న లేఅవుట్ ఊరికి కాస్త దగ్గరగా ఉండటంతో ఇక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు వస్తున్నారు. కానీ విద్యుత్తు, నీటి సదుపాయం లేదు. అధికారులు ఆ దిశగా కృషి చేయాలి.

ఇల్లెక్కడ... ఇంకెన్నాళ్లక్కడ

వీరవాసరం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రూ.కోట్లు ఖర్చు చేసి ఊరికి దూరంగా, నివాస యోగ్యం కానీ చోట్ల భూములు కొనుగోలు చేసింది. వాటి చదును పేరుతో ఆ పార్టీ నాయకులు రూ.లక్షలు కొల్లగొట్టినా పనులు సరిగా చేయలేదు. విద్యుత్తు లైన్లు, తాగునీటి పైపులైన్లు లేవు. కొన్ని చోట్ల లబ్ధిదారులకు వారి స్థలాలు ఎక్కడున్నాయో కూడా చూపించలేదు. స్థలాలు ఇచ్చి ఏళ్లు గడుస్తుండటంతో అద్దెల భారం భరించలేక కొందరు ఇప్పుడు ఇళ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. అయితే లేఅవుట్లలో సౌకర్యాలు లేకపోవడంతో నిర్మాణం భారంగా మారిందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఊరికి దూరంగా ఉన్న లేఅవుట్లలో పట్టాలు రద్దు చేసి నివాసయోగ్యంగా ఉన్న చోట ఇంటి స్థలాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఇంటి నిర్మాణానికి అనువుగా ఉన్న లేఅవుట్లలో మౌలిక సౌకర్యాలు కల్పించి

వీరవాసరంలో సౌకర్యాలు లేని చోట ఇంటి నిర్మాణాలు

నియోజకవర్గంలో ఇలా..	
మంజూరు చేసిన ఇళ్లు: 1,498	పేదల కాలనీలు: 48
పూర్తయినవి: 456	

ప్రభుత్వ లేఅవుట్లలో సదుపాయాలు కరవు

రుణం మంజూరు చేయాలని మరికొందరు వేడుకుంటున్నారు.

ఇదీ పరిస్థితి.. భీమవరం నియోజకవర్గంలోని రెండు గ్రామీణ మండలాల్లో పదుల సంఖ్యలో లేఅవుట్లు నిరుపయోగంగా ఉన్నాయి. వీరవాసరం, బాలేపల్లి, నందమూరుగరువు, కొణితివాడ, గొల్లవానితిప్ప గ్రామాల్లో రూ.కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను రూ.లక్షలతో లేఅవుట్లుగా అభివృద్ధి చేశారు. కొన్నింట్లో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించినా విద్యుత్తు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో వ్యయం పెరిగిపోతుందని వాపోతున్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన లేఅవుట్లలో స్థలాలు ఉన్నవారు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మిగిలిన వాటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ సోమవారం తెలిపారు. బైపాస్ రోడ్డులోని శ్రీకృష్ణ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఎన్నికకు ఆయన అధ్యక్షత వహించారు. అధ్యక్షుడిగా కొండ్రు శ్రీనివాస్, కార్యదర్శులుగా గోరిపర్తి త్రినాథ్, కిలారి శ్రీనివాస్, పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవీ అప్పాజీ, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సోషలిజం ఒక్కటే మార్గం

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజలు సంతోషంగా ఉండాలంటే సోషలిజం ఒక్కటే మార్గమని సీఐటీయూ జిల్లా నాయకుడు జేఎన్‌వీ గోపాలం అన్నారు. అక్టోబర్ విప్లవం 108 ఏళ్లు పూరైన సందర్భంగా సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొడ్డుపల్లి రాంబాబు, కె.తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

లింకు డాక్యుమెంట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ల మండలం, కోపల్లె నివాసి **అన్నం వెంకట సాయిగురు సింహ నాగభూషణం**, S/o సీతారామయ్య గార్కి Sale Deed No.1910/2008 (SRO, భీమవరం) ద్వారా దఖలు పడిన ఆస్తి (డోర్ నెం. 3-15-28/1, భీమవరం)నకు **లింకు డాక్యుమెంట్ నెం.722/1989** (ఒరిజినల్) తేదీ 28-10-2025న జిరాక్స్ నిమిత్తం తీసుకెళ్లే మార్గము ద్రోణంరాజు వీధి, భీమవరంలో జారిపడిపోయినది అని తెలిపిరి. కావున సదరు 722/1989 లింకు ఒరిజినల్, డీడు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు ఫోన్ ద్వారా తెలియపరిచినచో తగు బహుమతి ఇవ్వబడును మరియు తను బ్యాంకు లోన్ తీసుకునే నిమిత్తం దీనిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న క్రింది నెంబర్లకు వారం రోజులలో తెలియపరచవచ్చును.

రాజమండ్రి, **బి.రమేష్**, అడ్వకేట్
తేదీ: 10-11-2025. రాజమండ్రి-533101
ఫోన్: 98480 96082, 95429 00007

సోమేశ్వరాయ.. నమఃశివాయ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. భీమేశ్వర స్వామికి, కొత్తబస్టాండ్ సమీపాన ఉన్న బ్రహ్మసూత్ర సోమేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, రాత్రి విశేష పుష్పాలంకరణ, సహస్రనామ పూజలు చేశారు.

పుష్పాలంకరణలో భీమేశ్వరస్వామి

బ్రహ్మసూత్ర సోమేశ్వరస్వామి

శివలింగాకారంలో సోమేశ్వరస్వామి

రికార్డు స్థాయిలో ఆదాయం.. భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. కార్తికమాసంలో తొలిసారిగా మూడో సోమవారం భక్తులు బాగా రావడంతో దర్శనం, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.7,33,950, అన్నప్రసాదానికి విరాళాల రూపంలో రూ.1,34,262 సమకూరిందని ఈవో డి.రామకృష్ణ తెలిపారు.

శైవక్షేత్రాల్లో కార్తిక అభిషేకాలు

కలిసిపూడి (ఉండి), న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో సోమవారం పురస్కరించుకొని కలిసిపూడిలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పాందువ్వలోని విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సహస్ర సంఖ్యాక బిల్వ పత్ర పూజ కార్యక్రమాలు వేద పండితుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు, విస్సాకోడేరు, శృంగవృక్షం, గొల్లలకోడేరు, గరగపర్రు ఆలయాల్లో వేకువజామునే మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. అర్చకులు స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

ఆకివీడు, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని స్థానిక మాదివాడలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆడ లేక కాదు.. ఆడే చోటు లేక

విస్సాకోడేరులో అరకొరగా మైదానం

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించే సత్తా ఉన్నా.. సాధన చేసేందుకు మైదానాలు లేకపోవడంతో విద్యార్థులు తరగతి గదులకే పరిమితం అవుతున్నారు. అయినా... ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో మోగల్లు, గొరగనమూడి, శృంగవృక్షం విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మండలంలో 10 ఉన్నత పాఠశాలలు ఉండగా పాలకోడేరు, మోగల్లు, శృంగవృక్షంలో మాత్రమే మైదానాలు ఉన్నాయి. మిగతా చోట్ల అరకొర స్థలాల్లో అవసరమైన క్రీడా కోర్టులు లేకుండానే సాధన చేయాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా గొరగనమూడి, పెన్నాడ, వేండ్ర, గరగపర్రు, విస్సాకోడేరు, మైపలో మైదానాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం శాసన సభ్యుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు పిలుపుతో పాలకోడేరులో పలువురు దాతలు ముందుకు రావడంతో సుమారు రూ.15 లక్షలతో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడా కోర్టులు నిర్మించారు. మోగల్లులో ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, ఈసీఐఎల్ సంస్థ, పలువురు దాతలు ఆటలకు అనువుగా తీర్చిదిద్దారు.

దీంతో రాష్ట్రస్థాయి పోటీలను ఇక్కడ నిర్వహిస్తున్నారు. గొల్లలకోడేరులో పాఠశాల పూర్వ విద్యార్థులు, శృంగవృక్షంలో దాతలు సహకరించారు. మైదానాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేస్తామని మండల విద్యాశాఖాధికారి పీవీఎస్ నాగరాజు తెలిపారు.

గొరగనమూడిలో ఇదీ పరిస్థితి

1న అంతర్జాతీయ స్థాయి వెబినార్

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులోని దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిసెంబరు 1న అంతర్జాతీయ స్థాయి వెబినార్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.శోభారాణి తెలిపారు. గణితం, కంప్యూటర్ సైన్సు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'ట్రెండ్స్ ఆఫ్ గ్రాఫ్ థియరీ ఇన్ కంప్యూటర్ సైన్సు' అంశంపై వెబినార్ జరుగుతుందన్నారు. ఇథియోపియాలోని వలేగా విశ్వవిద్యాలయం ఆచార్యుడు రేపల్లె వీఎన్ శ్రీనివాసరావు ప్రసంగిస్తారని చెప్పారు. దీనికి సంబంధించిన గోడ పత్రాలను ప్రిన్సిపల్, కళాశాల కమిటీ ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. కళాశాల కార్యదర్శి గాదె జనార్దనగుప్తా, వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, సత్యనారాయణ, శైలజ, మమత పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా.. మా ఖాతాదారులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, రైతు సోదరులకు వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.

Y. నాగ రమేష్
సీనియర్ బ్రాంచి మేనేజర్, ఆకివీడు
మరియు సిబ్బంది

Union Bank
107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
ఇండస్ట్రియల్ ఎస్టేట్ శాఖ, భీమవరం



ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ అధికారులందరికీ మరియు ఇండస్ట్రియల్ ఎస్టేట్ శాఖ బ్రాంచి మేనేజర్ శ్రీ జుజ్జవరపు నాగరాజు గార్కి మరియు సిబ్బందికి వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.

జయదేవ్ సీఫుడ్స్
ఆకన వీరవెంకట సత్యనారాయణ
సెల్: 99495 58944, భీమవరం

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

పురావస్తుశాఖ అధికారి పరిశీలన

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మండపం వద్ద ప్రహరీలో కొంత భాగం ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతింది. దీనిపై ఆలయ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పురావస్తు శాఖ అధికారి తిమ్మరాజు ఆ ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. వెంటనే పాత గోడ తొలగించి కొత్త నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు.

వన సమారాధన..!

మొక్కలతో విద్యార్థులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: వన సమారాధనంటే ఉసిరిచెట్టుకు పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేయడంతో పాటు వనాలను పెంచాల్సిన బాధ్యతను చేపట్టాలని చాటి చెప్పారు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు. సోమవారం ఏర్పాటు చేసుకున్న వనసమారాధన సందర్భంగా పరిసర ప్రాంతాల్లో లభించిన వివిధ మొక్కలను సేకరించి కళాశాల ప్రాంగణంలో నాటారు. పంచారామ క్షేత్రానికి కార్తిక సోమవారం సందర్భంగా తరలివచ్చిన భక్తులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఆచంట: ఆలయ ప్రాంగణంలో దీపారాధన పూజలు

ఆచంటేశ్వరుడికి ఆస్థాన సేవ

ఆచంట, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా ఆచంట ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆస్థాన సేవను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి మహిళా భక్తులు తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో అరటి డొప్పల్లో కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం వాటిని రామగుండం చెరువులో వదిలారు. దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అఖండ దీపాన్ని దర్శించుకుని ఆవు నెయ్యి సమర్పించారు.

శివయ్యకు పంచామృతాభిషేకాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం చింతపర్రులో మల్లేశ్వస్వామి, దిగమర్రులో ఉమాసోమేశ్వర స్వామి, శివదేవుని చిక్కాల శివదేవస్వామి ఆలయాల్లో సోమవారం ఉదయం పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని పుష్పాలు, రుద్రాక్షలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరులో కొలువైన రాజేశ్వర స్వామి, కేశవస్వామి, మురళేశ్వరస్వామి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు.

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: క్షీరారామలింగేశ్వర స్వామిని వెంకటవిశ్వనాథ స్వామీజీ (గుమ్మలూరు), సినీ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ దర్శించుకున్నారు.

కొమ్ముచిక్కాలలో గణపతి హోమం.. మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం నార్త్ పరిధి కడలిబాపనమెరకలో ఉన్న ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు. ఉభయ బాణాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సృజనాత్మకతతో ఉజ్వల భవిష్యత్తు

నమూనాలను పరిశీలిస్తున్న నాయకర్

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనను పదును పెడితే ఉజ్వల భవిత బాటలు వేసుకోవచ్చని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో సోమవారం నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకించారు.

సఖి సురక్ష ఆరోగ్య శిబిరం

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు 22వ వార్డులో 'సఖి సురక్ష' ఆరోగ్య శిబిరాన్ని మెప్మా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పురపాలక కమిషనర్ బి.విజయసారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు కర్నేని రోజారమణి, మెప్మా అధికారి రత్నాకర్ పాల్గొన్నారు.

గడువు ముగుస్తున్నా.. కొలిక్కిరాక!

డంపింగ్ యార్డుకు దొరకని జాగా

నరసాపురంలో ఏటిగట్టుపై పేరుకుపోయిన వ్యర్థాలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురంలో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం లభించలేదు. పట్టణంలో సేకరించిన చెత్తను నదీ తీరం (సీఆర్‌జడ్ పరిధి)లో వేయొద్దని, ఇప్పటికే వేసిన వ్యర్థాలను మూడు నెలల్లో తొలగించాలని హరిత ట్రైబ్యునల్ సదరన్ బెంచ్(మద్రాసు) గతంలో ఆదేశాలు ఇచ్చింది. ఈ గడువు మరో 20 రోజుల్లో ముగియనుండగా సమస్య మాత్రం కొలిక్కి రాలేదు.

పట్టణంలో సేకరించిన చెత్తను గత పదేళ్లుగా హిందూశ్మశాన వాటిక సమీపాన వశిష్ఠ గోదావరి గట్టుపై వేస్తున్నారు. దీనిపై పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది ఓసూరి దేవేంద్రఫణికర్ రెండేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. దీనిపై జాతీయ హరిత ట్రైబ్యునల్ విచారణ జరిపి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, రెవెన్యూ, పర్యావరణ శాస్త్రవేత్తలతో బృందాన్ని నియమించింది. ఆ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన నివేదిక ఆధారంగా సీఆర్‌జడ్ పరిధిలో 200 మీటర్ల వరకు చెత్తవేయొద్దని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హరిత ట్రైబ్యునల్ న్యాయమూర్తి సెప్టెంబరు 3న ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏటి గట్టుపై వ్యర్థాలను కొంతమేర తొలగించారు.

స్థల సమస్య.. గతంలో పురపాలక సంఘం కొనుగోలు చేసిన జాగాల్లో చెత్త వేసేందుకు యత్నించగా స్థానిక ప్రజలు అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏటిగట్టుకు వెలుపల వైపు ఉన్న పురపాలక స్థలంలో చెత్త దిగుమతి చేస్తున్నారు. అది కూడా సీఆర్‌జడ్ పరిధిలో ఉండటంతో దేవేంద్ర ఫణికర్ మరోసారి హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీనిపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పురపాలక కమిషనర్‌కు నోటీసులు జారీ చేశారు. ట్రైబ్యునల్ ఆదేశాలను వచ్చే నెల 3వ తేదీలోపు అమలు చేయకుంటే అధికారులపై చర్యలతో పాటు పురపాలక సంఘానికి అపరాధ రుసుము విధించే అవకాశం ఉందని న్యాయనిపుణులు చెబుతున్నారు.

ఉరుకులు.. పరుగులు.. సమస్య నుంచి గట్టెక్కేందుకు పురపాలక అధికారులు ఉరుకులు.. పరుగులు పెడుతున్నారు. పురపాలక కమిషనర్ గుంటూరు వెళ్లి గతంలో చెత్త శుద్ధి చేసి ప్లాస్టిక్ వ్యర్థాలు తరలించిన జిందాల్ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. పట్టణంలో సేకరించిన చెత్తను పురపాలక నిధులతో అక్కడకు రవాణా చేసి అప్పగించేలా ఒప్పందం జరిగే అవకాశం ఉందని కమిషనర్ అంజయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం: 80085 74504	ఆచంట : 90631 44737
పాలకొల్లు : 80085 74510	పెనుగొండ : 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పాలకొల్లు పాతబ్యాంకు కాలనీలో కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ కుక్కల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- శివ, స్థానికుడు**

✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- రాజ్‌కుమార్, పురపాలక డీఈ**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి చిత్రాయి చెరువు గట్టు ప్రాంతంలో వీధి కొద్ది రోజులుగా దీపాలు వెలగడంలేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- లక్ష్మణరావు, స్థానికుడు.**

✔ మరమ్మతులు చేయిస్తాం. **- సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని బాపుఘాట్‌రోడ్డులో డ్రెయిను పూడిపోయింది. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- పి. శ్రీకాంత్, నరసాపురం**

✔ డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. **- ఎం. అంజయ్య, పురపాలక కమిషనర్**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండలో వంతెన వీధి రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారటంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. **- స్థానికులు**

✔ ఆ ప్రాంతంలో సీసీ రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు చేపడతాం. **- యు.నవీన్, పంచాయతీరాజ్ ఏఈ**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కాళీపట్నంతూర్పులో జాతీయ రహదారి పక్కన డ్రెయినుకు పైపుల ఏర్పాటు నిమిత్తం తవ్విన గుంతను పూడ్చకుండా వదిలేశారు. అది ప్రమాదకరంగా మారింది. **- నాగరాజు, స్థానికుడు**

✔ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- వెంకటరమణ, ఎన్‌హెచ్ ఏఈ**

మురుగు మళ్లింపునకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: బియ్యపుతిప్ప గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు చుట్టూ మురుగు నిలిచి పక్కనే ఉన్న రహదారిపైకి చేరుతోంది. ఈ సమస్యపై 'చుట్టు ముట్టిన మురుగు' శీర్షికతో ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్, కార్యదర్శి కల్యాణ్‌బాబు స్పందించారు. ఆ ప్రాంతంలో మురుగు నిలిచిపోకుండా కచ్చాడ్రెయిన్లను తవ్వించారు.

1న అంతర్జాతీయ స్థాయి వెబినార్

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, కమిటీ ప్రతినిధులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులోని దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిసెంబరు 1న అంతర్జాతీయ స్థాయి వెబినార్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.శోభారాణి తెలిపారు. గణితం, కంప్యూటర్ సైన్సు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'ట్రెండ్స్ ఆఫ్ గ్రాఫ్ థియరీ ఇన్ కంప్యూటర్ సైన్స్' అంశంపై వెబినార్ జరుగుతుందన్నారు. ఇథియోపియాలోని వలేగా విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ వీఎస్ శ్రీనివాసరావు ప్రసంగిస్తారని చెప్పారు. దీనికి సంబంధించిన గోడ పత్రాలను ప్రిన్సిపల్, కళాశాల కమిటీ ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. కళాశాల కార్యదర్శి గాదె జనార్దనరావు, వైస్ ప్రిన్సిపల్ రవికిరణ్, సత్యనారాయణ, శైలజ, మమత పాల్గొన్నారు.

పంచాయతీ సొమ్ము దుర్వినియోగంపై చర్యలేవీ: తెదేపా

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నడిపూడి పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని తెదేపా గ్రామ అధ్యక్షుడు కాండ్రేకుల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయనతో పాటు పలువురు నాయకులు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ సొమ్మును స్థానిక ప్రజాప్రతినిధి తన కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లించుకున్నారని, ఇసుక సీనరేజ్ సొమ్ము రూ.30 లక్షలతో ఎలాంటి పనులు చేయకుండా స్వాహా చేశారని ఆరోపించారు. తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నె రమేశ్, కూటమి నాయకులు నెక్కంటి సురేశ్ బాబు, పై రామకృష్ణ, ఎ.మురళీకృష్ణ, ఎన్.విజయభాస్కర్ పాల్గొన్నారు.

12 నుంచి సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: 'వన్ సోర్స్ రెవెన్యూ' అంశంపై పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీకే వీరభద్రరావు సోమవారం తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఈ తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు.

పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడిగా ఎంపిక

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడిగా పాలకొల్లు మండలం వరిధనం గ్రామానికి చెందిన పి.వి.వి.సత్యనారాయణ మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయనను మాజీ ఎమ్మెల్యే బంగార రామమోహన్, పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాబ్జి.. నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక సంఘం పాలకమండలి సభ్యుడు (31వ వార్డు) పొలారి బాబ్జిని కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 15 ఏళ్లుగా తెదేపాలో కొనసాగుతున్నారు. 2021లో జరిగిన నరసాపురం పురపాలక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల్లో ఒక్కరే విజయం సాధించారు.

నిధుల వినియోగంలో నిబంధనలు పాటించండి

ఉపాధ్యాయులకు సూచలిస్తున్న శ్యామ్‌సుందర్

మార్టేరు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ ద్వారా పాఠశాలలకు వచ్చిన నిధులను మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా వెచ్చించాలని సమగ్ర శిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యామ్‌సుందర్ సూచించారు. మార్టేరులోని శ్రీవేణుగోపాలఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి అర్ధ సంవత్సర పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. దస్త్రాలు పరిశీలించి పలు అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల విద్యా ప్రగతిని హెచ్‌ఎం ఆయనకు వివరించారు. అనంతరం పదో తరగతి ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు.

అడుగడుగునా గుంతలే!

పోడూరు, న్యూస్‌టుడే: ఉల్లంపర్రులో సత్యసాయి కాలనీ నుంచి జిన్నూరుకు వచ్చే రహదారి పొడవునా ఇలా గుంతలు ఏర్పడ్డాయి. పాలకొల్లు- మార్టేరు రహదారికి సమాంతరంగా నరసాపురం - నిడదవోలు కాలువ వెంబడి ఈ మార్గం ఉంది. నిత్యం ద్విచక్ర వాహనదారులు, ఆటోలతో పాటు పాఠశాల బస్సులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవల ఈ రహదారిని విస్తరించి అభివృద్ధి చేయగా కొద్దికాలానికే గుంతలు ఏర్పడ్డాయి. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ మూర్తి స్పందిస్తూ గుంతలు పూడ్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

గట్టు.. కుప్ప కూలేట్టు!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో చినమైనవానిలంకలో నల్లీ క్రీక్ (సముద్రపాయ) వద్ద కుడివైపు గట్టు చాలా మేరకు దిగబడి ప్రమాదకరంగా మారింది. దీని వల్ల సమీప ఆక్వా చెరువులు ముంపు బారిన పడే ప్రమాదముందని సాగుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గట్టును పటిష్ఠం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హోంగార్డుపై దాడి.. 9 మంది అరెస్టు

యలమంచిలి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దాడికి పాల్పడిన తొమ్మిది మందిని యలమంచిలి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నరసాపురం డీఎస్పీ శ్రీవేద సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. యలమంచిలి మండలం ఆర్యపేటలో శనివారం రాత్రి రహదారిపై కొందరు మద్యం తాగుతూ హల్‌చల్ చేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు హోంగార్డు దిగమర్తి సత్యనారాయణ అక్కడికి వెళ్లి మందుబాబులను హెచ్చరించారు. ఈ క్రమంలో వారు హోంగార్డుపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు యలమంచిలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పాలకొల్లు గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్ నేతృత్వంలో దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన 9 మందిని గుర్తించి అరెస్టు చేశారు.

మరో ఘటనలో ఇద్దరిపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: మహిళను దూషించి దాడికి పాల్పడిన ఇద్దరిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. ఎన్టీఆర్ కాలనీకి చెందిన మజ్జి ఏసుకు స్థానికులు చల్లా పృథ్వీసాయి, చంద్రశేఖర్‌లతో పాతగొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పృథ్వీసాయి, చంద్రశేఖర్‌లు ఏసు భార్యను దూషించడంతో పాటు దాడిచేసి గాయపరిచారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ముందే కూస్తున్న సంక్రాంతి కోళ్లు!

రోడ్డు పక్కన పుంజుల విక్రయాలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంక్రాంతికి ఇంకా రెండు నెలలకు పైగా సమయం ఉన్నా పందెం కోళ్లు మాత్రం ముందే కూస్తున్నాయి. పందెం పుంజులను కొనుగోలు చేసి ఇప్పటి నుంచి శిక్షణ ఇవ్వడానికి అనువుగా వ్యాపారులు ప్రధాన కూడళ్లలో వాటిని విక్రయిస్తున్నారు. కొందరు ఔత్సాహికులు వాటిని బేరమాడి మరీ తీసుకెళ్తున్నారు. పాలకొల్లు పట్టణ పరిధిలో భీమవరం బైపాస్ వద్ద సోమవారం కనిపించిన దృశ్యమిది.

అవి ఇవి అన్నీ

గ్రంథాలయాభివృద్ధికి చేయూత

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరులో సీతారామరాజు విజ్ఞాన ప్రభ శాఖా గ్రంథాలయం 58వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాభివృద్ధికి విరాళాలు అందజేసిన పలువురు దాతలకు గ్రంథాలయాధికారి బత్తుల జోగారత్నం ధన్యవాదాలు తెలిపారు. గొడవర్తి జానకీ రామచంద్రం రూ.15 వేల విలువైన నీటి శుద్ధి పరికరం, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, నల్లి నాగేశ్వరరావు, నల్లి సాయిబాబా, కట్టా సత్యనారాయణలు 35 కుర్చీలు అందజేశారన్నారు.

దివ్యాంగులకు మరో అవకాశం కల్పించండి

ఆచంట, న్యూస్‌టుడే: దివ్యాంగులకు వైకల్య నిర్ధారణకు మరో అవకాశం కల్పించాలని జడ్పీటీసీ సభ్యుడు యు.సురేశ్‌బాబు కోరారు. ఆచంటలో సమగ్రశిక్షా ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ స్థాయి వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు దివ్యాంగులకు పరీక్షలు చేసి అవసరమైన ఉపకరణాలు అందించే ప్రక్రియ చేపట్టారు. గతంలో గుర్తించిన దివ్యాంగులకు ఉపకరణాలు అందించారు.

అదృశ్యంపై కేసు నమోదు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం చందపర్రు గ్రామానికి చెందిన వడ్లపాటి విజయరత్నానికి కొద్దికాలం నుంచి మానసిక స్థితిసరిగా లేదు. ఆయన ఈ నెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. దీనిపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపారు.

వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు

సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో రాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆర్డీవో దాసి రాజు అధికారులకు సూచించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 45 మంది వినతులు అందించారని కార్యాలయ ఉద్యోగి పి.అనిల్ తెలిపారు. పలువురు పింఛన్ల మంజూరు, భూముల సర్వే తదితర అంశాలపై వినతిపత్రాలు అందించారు.

శ్రీ రాజగోపాల స్వామి వారి దేవస్థానం, స్టీమర్ రోడ్, నరసాపురం
దేవాలయ ప్రాంగణంలో వివాహ మండపములు వేయుటకు మరియు విద్యుత్ డెకరేషన్ లైసెన్సు కొరకు
టెండరు - కం - బహిరంగ వేలం ప్రకటన

దేవాలయ ప్రాంగణంలో వివాహ మండపములు మరియు జనరేటర్‌తో సహా విద్యుత్ డెకరేషన్ వేసుకొనుటకు గాను సంవత్సరం కాలపరిమితికి ది. 25-11-2025 ఉ.గం. 10.00లకు శ్రీ రాజగోపాల స్వామి వారి కార్యాలయం వద్ద టెండర్ - కం - బహిరంగ వేలం నిర్వహించబడును. పాటకు ముందుగా రూ. 25,000/-లు ధరావతు చెల్లించవలెను. పాట అనంతరం 1/3 వంతు మొత్తం చెల్లించవలెను. ఇతర నిబంధనలు దేవాలయ కార్యాలయంలో అడిగి తెలుసుకొనవలెను.
నరసాపురం ది. 9-11-2025

చినమామిడిపల్లి గ్రామంలో రి.సర్వే నెం. 205/7లో య. 0.17 సెంట్లు మెరక భూమిలోని 5 కొబ్బరి చెట్లు ఫలసాయము అనుభవించే హక్కునకు రూ. 1000/- ధరావతు, అదే విధంగా రి.సర్వే నెం. 282/1లో య. 0.01 సెంట్లులో పచ్చగడి పెంచుకొనుటకు గాను ధరావతు రూ. 500/-లు చెల్లించి ఆసక్తి గలవారు బహిరంగ వేలం నందు పాల్గొనగలరు.
నరసాపురం, సం/- కొండవేటి రామచంద్రరావు, బి.ఎస్.సి.,
ది. 9-11-2025 కార్యనిర్వహణాధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసాపురం శాఖ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 107 సంవత్సరాలు అయిన సందర్భంగా నరసాపురం శాఖ చీఫ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ శీలం రవితేజ గార్కి మరియు బ్రాంచ్ సిబ్బందికి మా హృదయపూర్వక వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ శీలం రవితేజ గారు, చీఫ్ మేనేజర్, నరసాపురం
లోకం వెంకటేశ్వరరావు (నాని)
క్లాస్-I కాంట్రాక్టర్, నరసాపురం
శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, మొగల్తూరు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇలపకుర్రు బ్రాంచ్ అభివృద్ధికై మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.
★ అతి తక్కువ వడ్డీకే హౌసింగ్ & వెహికల్ లోన్స్
★ అత్యధిక వడ్డీ డిపాజిట్లపై
P.రతన్ కిషోర్
బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
ఇలపకుర్రు బ్రాంచ్, సెల్: 85005 75717

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ స్ట్రీట్, పాలకొల్లు బ్రాంచ్ అభివృద్ధికై మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.
★ అతి తక్కువ వడ్డీకే గోల్డ్‌లోన్స్
★ అత్యధిక వడ్డీ డిపాజిట్లపై
K.రాజశేఖర్ నాయక్
సీనియర్ బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
బ్యాంక్ స్ట్రీట్, పాలకొల్లు, సెల్: 90528 84454

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసాపురం శాఖ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 107 సంవత్సరాలు అయిన సందర్భంగా నరసాపురం శాఖ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ శీలం రవితేజ గార్కి మరియు బ్రాంచి సిబ్బందికి మా హృదయపూర్వక వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ శీలం రవితేజ గారు, చీఫ్ మేనేజర్, నరసాపురం
షిరిడి ఐస్ ఇండస్ట్రీస్, నరసాపురం
హనుమాన్ ఐస్ ఇండస్ట్రీస్, నరసాపురం
శ్రీ సాయి రామ్ ఐస్ ఇండస్ట్రీస్, పాలకొల్లు
హనుమాన్ ఐస్ ఫ్యాక్టరీ, రాజమండ్రి
హనుమాన్ ఐస్ లింక్స్, అమలాపురం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలకొల్లు యడ్లబజార్ బ్రాంచ్ అభివృద్ధికై మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.
★ అతి తక్కువ వడ్డీకే గోల్డ్‌లోన్స్
★ అత్యధిక వడ్డీ డిపాజిట్లపై
K.L.చంద్రశేఖర్
బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
యడ్లబజార్ బ్రాంచ్, పాలకొల్లు,
సెల్: 98665 63736

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆచంట బ్రాంచ్ అభివృద్ధికై మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.
★ అతి తక్కువ వడ్డీకే గోల్డ్‌లోన్స్
★ అత్యధిక వడ్డీ డిపాజిట్లపై
K.సుధాకరరావు
సీనియర్ బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
ఆచంట, సెల్: 94917 70991

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గులూరు బ్రాంచ్ అభివృద్ధికై మా వెన్నంటి ఉండి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, వ్యాపారస్తులకు, మా శ్రేయోభిలాషులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.
★ అతి తక్కువ వడ్డీకే హౌసింగ్ & వెహికల్ లోన్స్
★ అత్యధిక వడ్డీ డిపాజిట్లపై
శ్రీమతి N.మేరీ సంధ్య
బ్రాంచ్ మేనేజర్ & సిబ్బంది
దగ్గులూరు బ్రాంచ్

(c) eenadu

విలువ ఆధారిత ఉత్పత్తులతో ఉపాధి

శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం ద్వారా గ్రామీణ మహిళలు ఉపాధి పొందొచ్చని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఆర్య (అట్రాక్టింగ్ అండ్ రిటెయినింగ్ యూత్ ఇన్ అగ్రికల్చర్)లో భాగంగా కేవీకేలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై సోమవారం మహిళలకు శిక్షణ ఇచ్చారు. పూలతో ఫొటో ఫ్రేమ్‌లు, చిరు ధాన్యాలతో బిస్కెట్లు తయారీపై శాస్త్రవేత్తలు రేఖ, అర్చన, పెదబాబు అవగాహన కల్పించారు.

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

వీరభద్రుడికి పల్లకి సేవ

తణుకు, న్యూస్‌టుడే: పైడిపర్రు భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు బృంద భజనతో శివుడు, పార్వతి వేషధారణతో పైడిపర్రు వీధులలో స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. నక్షత్ర హారతి ఇచ్చి భక్తులకు దర్శనమిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో మురుగు బోదెల గోడలు పగిలి నీరు రహదారులపైకి వస్తోంది. - హరీశ్
✔ సమస్య పరిష్కరిస్తాం - బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి
? పెంటపాడు మండలం మీనవల్లూరులో రహదారులు ఎత్తు పల్లంగా ఉండడంతో వర్షం నీటితోపాటు మురుగు రహదారుల పైకి వచ్చి రాకపోకలకు ఇబ్బందిగా మారింది - రామకృష్ణ
✔ మురుగు బోదెలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం - బాలకృష్ణ, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

తెలుగు భాష ఉన్నతికి ఎనలేని కృషి

నివాళులర్పిస్తున్న గోవిందరాజులు తదితరులు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తెలుగు భాష ఉన్నతికి సీపీ బ్రౌన్ చేసిన కృషి ఎనలేనిదని వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకుడు బి.గోవిందరాజులు కొనియాడారు. బ్రౌన్ జయంతి సందర్భంగా వర్సిటీ పరిపాలనా భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ఆంగ్లేయుడు అయినప్పటికీ తెలుగు మీద మమకారంతో ఎన్నో సాహితీ గ్రంథాలను సేకరించి వాటిని తెలుగులోకి అనువాదం చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలకు గౌరవంగా బ్రౌన్ జయంతిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. డీన్‌లు మాధవి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: చిట్టూరి ఇంద్రయ్య స్వాతంత్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపల్ సీహెచ్.ఏడుకొండలు అధ్యక్షతన తెలుగు, ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు డి.కనక మహలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషా సంరక్షణ, వ్యాకరణ నిర్మాణం, నిఘంటువు రచనల ద్వారా భాషను ప్రజల ముందు బ్రౌన్ నిలబెట్టారన్నారు. ఆంగ్ల అధ్యాపకులు బి.సుందర్రాజు మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ ఆంగ్ల, తెలుగు భాషా వారధిగా పోషించిన పాత్ర అపారమన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలు, తెలుగు భాషకు ఆయన చేసిన సేవలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

అన్నసమారాధన

జగన్నాథపురం, మాధవరం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని బాలాత్రిపుర సుందరీసమేత మల్లేశ్వరస్వామి, మాధవరంలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో భారీగా అన్నసమారాధన నిర్వహించారు. సమీప గ్రామాల వారు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధనలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయాల కమిటీ అధ్యక్షులు సతీష్, నరాల శ్రీనివాస్, సభ్యులు బండారు నాగరాజు, బండారు వీర నాగేశ్వరరావు, ప్రత్తి రామారావు, దేవిభక్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భళా..బాల

వివిధ అంశాల్లో రాణిస్తున్న విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా వివిధ అంశాల్లో ప్రతిభ చాటుతున్నారు. విజ్ఞాన ప్రదర్శనలు, సాంకేతిక ఆవిష్కరణలు, సామాజిక సేవ. ఇలా తమకు నచ్చిన వాటిలో వారి అభిరుచి మేరకు ఉపాధ్యాయులిచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ తణుకులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందుకెళ్తున్నారు. ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి ప్రత్యేక శ్రద్ధ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బాలలు పలు అంశాల్లో సత్తా చాటుతున్నారు.

ప్రభుత్వ కొలువే లక్ష్యం..

తొమ్మిదో తరగతి చదువుతున్నా. బీఐఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రెజర్ హంట్ కార్యక్రమంలో పట్టణంలోని పలు గృహాలను సందర్శించి వస్తు ప్రామాణికాల గురించి వివరించాను. క్విజ్ పోటీల్లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచి రూ.7,500 నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రం అందుకున్నా. ప్రభుత్వ కొలువే నా లక్ష్యం. - సరెళ్ల బేబీ శ్వాసిత

శాస్త్రవేత్త కావాలని..

నాన్న ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పదో తరగతి చదువుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కౌశల్‌లో రెండు సార్లు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోస్టర్ ప్రజెంటేషన్ ఇచ్చా. జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించా. రెండేళ్లుగా రూ.12 వేలు చొప్పున ఉపకార వేతనం వస్తోంది. గత ఏడాది సైన్స్ ఎక్స్‌ప్లోర్ టూర్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో పాలీ హౌస్ ఫార్మింగ్‌పై ప్రదర్శన ఇచ్చా. దిల్లీ సైన్స్‌టూర్‌కు అవకాశం రావడంతో పలు విషయాలు తెలుసుకున్నా. ఇటీవల బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిర్వహించే పరీక్షలో 800 ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించడంతోపాటు వ్యాస రచన పోటీల్లో బహుమతి అందుకున్నా. శాస్త్రవేత్త కావడమే నా ఆశయం. - సాసుపల్లి ధన భార్గవి

ఉన్నత స్థాయిలో స్థిరపడాలని..

మాది నిరుపేద కుటుంబం. పదో తరగతి చదువుతున్నా. అమ్మ, నాన్న రోజూ పనికెళ్తే గానీ ఇల్లు గడవదు. ఉపాధ్యాయులు నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ కోర్సు ద్వారా జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో పర్యావరణహిత వ్యాల్యూ స్టేషన్‌పై ఇచ్చిన ప్రదర్శనకు ద్వితీయ బహుమతి పొందాను. వాలీబాల్‌లో సైతం రాణిస్తున్నా. బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడి కుటుంబాన్ని బాగా చూసుకుంటా. - తిరే మణిదీప్

కార్యక్రమంలో భక్తులు

రుద్రేశ్వరుడికి విశేష పూజలు

తణుకు (గ్రామీణం), న్యూస్‌టుడే: వేల్పూరులోని రుద్రేశ్వర వీరభద్ర మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు కార్తిక మాస సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, పార్వతీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, సూర్య నమస్కారాలు, జ్యోతిర్లింగార్చన, రుద్రహోమాలు వైభవంగా నిర్వహించారు.

శ్రమకు తగ్గ ఆహారం తీసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

తణుకు, న్యూస్‌టుడే: జీవనశైలి ఆరోగ్యకరంగా ఉండాలంటే, శారీరక శ్రమ ఆధారంగా ఆహారం తీసుకోవాలని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని పైడిపర్రు, సొసైటీ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, రోజూ వ్యాయామం, ధ్యానం చేయాలన్నారు. దోమలకు వికర్షకాలైన బంతి, పుదీన వంటి మొక్కలను ఇంటి ఆవరణలో నాటాలని, వాయు కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటాలని సూచించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో విద్యార్థుల సత్తా

తణుకు, న్యూస్‌టుడే: ఇంటర్ డిస్ట్రిక్ట్ 37వ స్టేట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పట్టణంలోని మాంటిస్సోరీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఆ సంస్థ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2, 5 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన ఈ పోటీల్లో రోలర్ హాకీ జూనియర్ విభాగంలో గూడూరి వేణుగోపాల్, ఇన్‌లైన్ హాకీ విభాగంలో జశ్వంత రజత పతకాలు సాధించగా, అండ్-12 క్యాడెట్ విభాగంలో భోగా మోక్షిత, మోయిత్రీ దాస్, అండర్-15 సబ్ జూనియర్‌లో పొట్ల అమూల్య, అండర్-12 రోలర్ హాకీలో ఆరుగురు, అండర్-15 సబ్ జూనియర్‌లో ఏడుగురు విద్యార్థులకు కాంస్య పతకాలు సాధించనట్లు తెలిపారు. అనంతరం విజేతలను, శిక్షణ ఇచ్చిన కోచ్ అరెకపూడి భార్గవ్‌ను అభినందించారు.

వీరేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలంలోని శివాలయాల్లో తెల్లవారు జాము నుంచే భక్తులు పూజలు చేసి కార్తిక దీపం వెలిగించారు. కె.ఇల్లింద్రపర్రు చోడేశ్వర ఆలయం, రేలంగి తోటకేశ్వరస్వామి, ఇరగవరం పాలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

కవి ప్రసాద్‌కు అరుదైన గౌరవం

ప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: హైదరాబాద్ త్యాగరాయ గాన సభ, జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ నెల 6న నిర్వహించిన కార్యక్రమంలో తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ కవి వీఎస్‌వీ ప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారగ్రహీత పొత్తూరు సుబ్బారావు రచించిన ప్రకాశ కిరణాలు సంపాదకీయాల సంపుటిని ఈ వేదికపై ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు కేవీ రమణాచారి చేతుల మీదుగా ఈ సంపుటిని ఆవిష్కరించగా కవి ప్రసాద్‌కు అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు పి.విజయబాబు, పొత్తూరు సుబ్బారావు, జయలక్ష్మి, త్యాగరాయగాన సభ అధ్యక్షుడు వీఎస్ జనార్దన్ మూర్తి, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంశీ రామరాజు తదితరులు కవి ప్రసాద్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా తణుకు పట్టణానికి చెందిన పలువురు కవులు, రచయితలు ఆయనను అభినందించారు.

సోషలిజం ఒక్కటే మార్గం

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజలు సంతోషంగా ఉండాలంటే సోషలిజం ఒక్కటే మార్గమని సీఐటీయూ జిల్లా నాయకుడు జేఎన్‌వీ గోపాలన్ అన్నారు. అక్టోబర్ విప్లవం 108 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొడ్డుపల్లి రాంబాబు, కె.తవిటినాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపాలన్

వనరుల పెంపుదలపై శిక్షణ

ఇరగవరం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో సొంత వనరుల పెంపుదలకు చేపట్టబోయే అంశాలపై ఈ నెల 11, 12 తేదీల్లో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో రంగమ్మరెడ్డి సోమవారం తెలిపారు. సర్పంచులు, కార్యదర్శులు హాజరు కావాలని సూచించారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

ఆకివీడు, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని స్థానిక మాదివాడలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదకరం

రెయిలింగ్ లేకుండా ఇలా..

కస్పాపెంటపాడు నుంచి పడమరవిప్పర్రు వెళ్లే ప్రధాన రహదారి వంతెన రెయిలింగ్ లేకపోవడంతో వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. పరిమెళ్ల, పెంటపాడు, పడమరవిప్పర్రు గ్రామాల ప్రజలు ఇటుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వాహన చోదకులు ఏ మాత్రం అప్రమత్తంగా లేకున్నా కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్

'చెత్త'లో సేకరణ యంత్రాలు..

పెంటపాడు మండలం పరిధిలోని ముదునూరులో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సమకూర్చిన వాహనాలు మూలకు చేరాయి. పొడి, తడి చెత్త సేకరించిన తర్వాత తరలింపునకు ఉపయోగించే వాహనాలు నిర్వహణ లోపంతో దెబ్బతిన్నాయి. దీంతో పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వాహనాలను అందుబాటులోకి తీసుకు రావాలని సిబ్బంది, గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే,తాడేపల్లిగూడెం టూటౌన్

గుంత.. వాహనదారుల చింత

తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రధానమైన కేఎన్‌రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. నందిబొమ్మ నుంచి పాలబుచ్చియ్య రహదారి మధ్యలో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ఆయా మార్గంలో రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి గుంతలు పూడ్చేలా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చొరవతో త్వరలో రహదారి నిర్మించేలా కృషి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, కేఎన్‌రోడ్డు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్)

చదరంగంలో ప్రతిభ

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన చేదూరి పోసి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావును పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్ అరిగెల వెంకట కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది అభినందించారు.

ఆక్రమణల తొలగింపు

ఇనుప బోర్డులు తొలగిస్తున్న సిబ్బంది

కేఎన్‌రోడ్డు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కలెక్టర్ సి.నాగరాణి ఆదేశాల మేరకు పట్టణంలోని కేఎన్ రోడ్డులో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద రహదారి వెంబడి ఆక్రమణలను పురపాలక కమిషనర్ పర్యవేక్షణలో తొలగించారు. సోమవారం ఇనుప బోర్డులు, పాఠశాల ప్రహరీ వెంట గల అదనపు పరికరాలు తొలగించారు. దీర్ఘ కాలంగా ఉన్న ఆక్రమణలు తొలగించి పాఠశాలకు కొత్త రూపు తీసుకొచ్చారు.

పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్యదర్శులు

డిప్యూటీ ఎంపీడీవోగా నరసింహమూర్తి

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: ఇరగవరం పంచాయతీ కార్యదర్శి నరసింహమూర్తి ఉద్యోగోన్నతి పొంది తణుకు మండల డిప్యూటీ ఎంపీడీవోగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో లోహిత్ సాగర్ ఆయనను అభినందించి పలు సూచనలు చేశారు. మండలంలోని కార్యదర్శులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

యూరియా కొరత సృష్టించొద్దు

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీలో యూరియా కొరత సృష్టించవద్దని మార్టేరు ఏడీఏ ఎంవీ రమేశ్ అన్నారు. సోమవారం కంతేరు, కొత్తపాడు సొసైటీల్లో ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆధార్ నంబర్, వేలిముద్ర లేకుండా యూరియా అమ్మకాలు చేయకూడదన్నారు. వ్యాపారులంతా స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయాధికారి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: తేతలిలో సోమవారం 13 అనధికార లే అవుట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి లేఅవుట్ దారులకు నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) గడువును వచ్చే ఏడాది జనవరి 01 వరకు ప్రభుత్వం పొడిగించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ దీక్ష

ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న బాధితులు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద గణపవరానికి చెందిన క్రొవ్విడి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణ శివారు చినరంగనిపాలెంలో తన తల్లి కమలాదేవికి, తనకు 39 సెంట్ల స్థలం ఉందన్నారు. 2009లో ఆ భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. మూడేళ్ల కిందట ఓ మహిళ అన్‌రిజిస్టర్ వీలునామా సృష్టించి నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన ఒక ఉద్యోగి సహాయంతో కొందరు వ్యక్తులకు తమ భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఆ ఉద్యోగి ఉండిలో ప్రస్తుతం పనిచేస్తున్నారన్నారు. గత మూడేళ్లుగా ఈ అంశంపై రెండు జిల్లాల అధికారులకు విజ్ఞాపనలు అందిస్తూ, పోరాడుతూనే ఉన్నానని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న తనిఖీలు

ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణపై ఉన్నతాధికారులు నియమించిన ప్రత్యేక అధికారుల బృందం చేపట్టిన తనిఖీలు సోమవారం కొనసాగాయి. నిబంధనలు అతిక్రమించి ఏమైనా రిజిస్ట్రేషన్లు జరిగాయా.. అనే అంశంపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేస్తున్నారని తెలుస్తోంది.

వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సెకండ్ ఏఎన్ఎంలకు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఏఎన్ఎంల సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన ఏఎన్ఎంలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి గీతాబాయికి అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించకపోగా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. సంఘ నాయకులు లక్ష్మీ ప్రసన్న, నైటింగేల్, ఎం.విజయలక్ష్మి, ప్రియదర్శిని, పద్మావతి, శశికళ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శివ

48 గంటల్లో ఖాతాలో సొమ్ము జమ

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, మిల్లుకు చేరిన 48 గంటల్లో ఖాతాలో సొమ్ము జమవుతుందని ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ అన్నారు. సోమవారం కోనాల, దువ్వ గ్రామాలలో ఖరీఫ్ 2025-26 సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ వల్లూరి మోహన్ మాట్లాడుతూ.. గతంలో రైతులకు రూ.17 వేలుగా ఉన్న నష్టపరిహారాన్ని ప్రభుత్వం రూ.25 వేలకు పెంచిందన్నారు. తణుకు సహాయ వ్యవసాయ సంచాలకులు నరేంద్ర, తహసీల్దార్ డీవీఎస్ఎస్ అశోక్ వర్మ, బూరుగుపల్లి రమేశ్, గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మహారెడ్డి సత్యనారాయణ, తెదేపా జిల్లా కన్వీనర్ పితాని మోహన్, తెదేపా మండల అధ్యక్షుడు రామకృష్ణ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అలరించిన హరికథాగానం

మహాలక్ష్మీనగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం మహాలక్ష్మీ నగర్‌లో కర్రి ప్రభాకర బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహం అలరిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం నేమాని నాగలక్ష్మి సీతా కల్యాణం హరికథను ఆలపించారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ సోమవారం తెలిపారు. బైపాస్ రోడ్డులోని శ్రీకృష్ణ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఎన్నికకు ఆయన అధ్యక్షత వహించారు. అధ్యక్షుడిగా కొండ్రు శ్రీనివాస్, కార్యదర్శులుగా గోరిపర్తి త్రినాథ్, కిలారి శ్రీనివాస్, పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవీ అప్పాజీ, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

IA No : 1363/2025 IN OS No : 124/2024

బిట్వీన్ :
శ్రీ అద్దంకి పెదవెంకటరత్నం (డైడ్) మరియు 4 ఇతరులు ... పిటీషనర్లు / వాదులు
మరియు
శ్రీ వడ్డి వీరాంజినేయులు ... రెస్పాండెంట్ / ప్రతివాది
ప్రతివాది చిరునామా : శ్రీ వడ్డి వీరాంజినేయులు, S/o. రామారావు, పురుషుడు, వయస్సు 45 సం॥లు, ఆకు తీగపాడు గ్రామం, పెంటపాడు మండలం, ప॥గో॥జిల్లా, TPGPJCJ సెల్ నెం. 9010533869, ఇ-మెయిల్ : తెలియదు.

పై గ్రంథములో శ్రీ కోర్టు వారి ద్వారా ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ప్రతివాది ది.21.11.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం కోర్టు వారి ఎదుట హాజరయి స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తప్పనిసరిగా తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

తాడేపల్లిగూడెం 10-11-2025
పి. ప్రవీణ్ ప్రకాష్, అడ్వకేట్, తాడేపల్లిగూడెం. సెల్ : 83096 19225

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించే అన్నదాతకు అడుగడుగునా ఆటంకాలే. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి దిగుబడులు సాధించినా వర్షార్పణమవుతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు వినియోగించే టార్పాలిన్ల రాయితీలను గత వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ధాన్యం తడిచి, మొలకలొచ్చి రైతులు నష్టపోయారు. ఈ సమస్య నుంచి అన్నదాతలను గట్టెక్కించడానికి కూటమి ప్రభుత్వం బరకాలు ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.

చినుకు పడితే చింతే..

టార్పాలిన్ల కోసం అన్నదాత నిరీక్షణ

గత వైకాపా ప్రభుత్వంలో మొండిచేయి

మండలం	ఎకరాలు	రైతులు	అవసరమైన టార్పాలిన్లు
అత్తిలి	15018	9010	6000
ఇరగవరం	13904	7262	4800
తణుకు	12507	7020	5000

గతంలో పంట చేతికందే సమయానికి భారీ వర్షాలొచ్చి రైతులు నష్టపోయారు. అప్పటి వైకాపా ప్రభుత్వం రాయితీపై టార్పాలిన్లు ఇస్తే నష్ట తీవ్రత తగ్గేదని అన్నదాతలు వాపోయారు. గత ప్రభుత్వం మొండిచేయి చూపడంతో ధాన్యం తడిచి రైతులు భారీ స్థాయిలో నష్టపోయారు. 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రాయితీపై టార్పాలిన్లు అందించేవారు. దీని వల్ల సన్న, చిన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేది.

పాత బరకాలతో ధాన్యం భద్రపరుచుకున్నారిలా..

మొదలైన కసరత్తు .. నియోజకవర్గంలో పంట మరికొన్ని రోజుల్లో చేతికొచ్చే నేపథ్యంలో అన్నదాతలకు ఎన్ని టార్పాలిన్లు అవసరమవుతాయనే దానిపై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. మండలాల వారీగా ప్రతిపాదనలు పంపారు. నియోజకవర్గంలో 41,429 ఎకరాలు ఉండగా, 23,282 మంది రైతులు వరిసాగు చేస్తున్నారు. అన్నదాతలకు 15800 టార్పాలిన్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

పోటీతత్వం అవసరం

గణపవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు సూచించారు. ఇటీవల ఏలూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో అర్ధవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.సందీప్, బి.లావణ్య ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వారిని సోమవారం రామాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వ్యవస్థాపక దినోత్సవం
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దువ్వ బ్రాంచ్ అభివృద్ధికి సహకరిస్తున్న ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు, మా శ్రేయోభిలాషులకు UBI వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మా శుభాకాంక్షలు.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దువ్వ బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బంది

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప

మంగళవారం నవంబరు 11, 2025

రామా.. కనవేమిరా!

ఒంటిమిట్ట కోదండ రామాలయం దర్శనానికి వచ్చే భక్తులు మండుటెండలో నిరీక్షిస్తే అన్న ప్రసాదం దక్కుతుంది. ఈ విషయమై విమర్శలు వెల్లువెత్తుతున్నా తితిదే అధికారులు, సిబ్బంది తీరు మారడం లేదు. యాత్రికుల వెతలు తీరడం లేదు. గతంలో ఉదయం 11.30 గంటల నుంచి భోజనం అందుబాటులో ఉండేది. కొన్నిరోజులుగా మధ్యాహ్నం 12 గంటల తర్వాత తలుపులు తెరుస్తున్నారు. ముందుగా వచ్చిన వారంతా భవనం బయట ఎదురుచూడాల్సి వస్తోంది. నీడ వసతి లేకపోవడంతో వృద్ధులు, అనారోగ్య బాధితులు, చంటి బిడ్డలతో వచ్చిన తల్లులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తితిదే జేఈవో వీరబ్రహ్మం, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ చొరవ తీసుకొని అన్నప్రసాద కేంద్రంలో కావాల్సిన వసతులు కల్పించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

శాసనం.. పరిరక్షించుకుందాం

ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్లలోని తొలి తెలుగు శాసనాలను సినీ నటుడు సుమన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ రూపురేఖలు కోల్పోతున్న శాసనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట తొలి తెలుగు దివ్వె సంఘం వ్యవస్థాపకుడు పి.వి.ఎల్.ఎన్ రాజు, అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి తదితరులున్నారు. - న్యూస్‌టుడే, ఎర్రగుంట్ల

కైలాస వాసికి కార్తిక దీప శోభితం

పవిత్ర కార్తిక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాయి. వేకువజామునే భక్తులు స్నానాలు ఆచరించి ఆలయాలకు తరలి వెళ్లి దీపాలు వెలిగించారు. దీంతో ముక్కంటి దివ్యాలయాలు తేజోవంతంగా కాంతులీనాయి. ఇష్ట దైవానికి కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు. శివయ్యను దర్శించి దివ్యానుభూతి పొందారు. పలుచోట్ల ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

- న్యూస్‌టుడే, మారుతీనగర్ (కడప), ఒంటిమిట్ట

ప్రొద్దుటూరు: ముక్తిలింగేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన

కడప: మృత్యుంజయకుంట శివాలయంలో కార్తిక పూజలు

దోచిపెట్టడంలో అతను ఘనాపాటి

- వైకాపా ఎమ్మెల్యేకు భూముల పందేరం
- రాజంపేట గత తహసీల్దార్ నిర్వాకం

రవిశంకర్‌రెడ్డి

ఈనాడు, కడప: రాజంపేట మండల నాటి తహసీల్దార్, అనంతపురం జిల్లా యువజన సంక్షేమ అధికారి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)గా పని చేస్తున్న ఎన్. రవిశంకర్‌రెడ్డిపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్ జయలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇదీ విషయం

రాజంపేట మండలం మండపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్లు 814/3, 814/4, 815/2, ఆకేపాడులో 56/8, 56/9లో ప్రభుత్వ భూములున్నాయి. వీటికి సరైన ఆధారాలు లేకుండానే వైకాపా రాజంపేట ఎమ్మెల్యే, జడ్పీ మాజీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో రవిశంకర్‌రెడ్డి నమోదు చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ ప్రభుత్వానికి నివేదించింది. ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. పది రోజుల్లో రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని.. లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇదీ ప్రభుత్వ అభ్యంతరం

- రాజంపేట గత తహసీల్దార్‌గా పని చేసిన సమయంలో మండపల్లి, ఆకేపాడు గ్రామాల్లో ప్రభుత్వ భూములను జిరాయితీ పట్టా పేరుతో ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు రవిశంకర్‌రెడ్డి బదిలీ చేశారు. ఈ భూములు ప్రభుత్వ రికార్డుల్లో యూఏడబ్ల్యూగా ఉన్నప్పటికీ అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో నమోదు చేశారు.
- తన పరిధిలోని వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వాటిని సరి చూసే బాధ్యతను విస్మరించారు. సరైన ధ్రువీకరణ లేకుండా భూముల వివరాలు మార్చినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. రికార్డుల్లో ఎటువంటి అసైన్‌మెంట్ ఆర్డర్లు లేకపోయినా వాటిని రద్దు చేయకపోవడం/ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం ద్వారా పరిపాలనా నిర్లక్ష్యానికి పాల్పడ్డారు.
- ప్రభుత్వ భూముల వర్గీకరణ మార్చేందుకు సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా, నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీ నష్టం కలిగించారు.
- డీకేటీ రిజిస్టర్లు, అసైన్‌మెంట్ కమిటీల్లో రికార్డుల్లో ఎలాంటి వివరాలు లేకపోయినా, తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో నమోదు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ మరిచి అధికార దుర్వినియోగం, అవినీతి, పరిపాలనా నిర్లక్ష్యం ప్రదర్శించారు.

ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే

ముగిసిన పెద్ద దర్గా ఉరుసు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప అమీన్ పీర్(పెద్ద దర్గా) ఉరుసు ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఉత్సవం చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పీఠాధిపతి ఆశీస్సులకు బారులు తీరారు. ఉత్సవం నిర్వహించిన అయిదు రోజులూ పలువురు ప్రముఖులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముషాయిరాను పురస్కరించుకుని దర్గా పీఠాధిపతిని ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. పండితులు, విద్వాంసులు, యాత్రికులు, భక్తులు.. పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టివుల్ ఖాదరి ఆశీస్సులు పొంది తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారు.

ముషాయిరా సందర్భంగా బాణసంచా కాంతులు

కాయ పిరం.. కాసు భారం!

కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయ్. గత కొన్ని రోజులుగా పెరగడమే తప్ప తగ్గడం లేదు. రూ. వంద జేబు నుంచి తీస్తే రెండు రకాలే ఇళ్లకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి. అన్ని రకాలు కిలో రూ.50, అంతకు పైచిలుకే పలుకుతున్నాయి. జిల్లాలో పండిన పంటలకు తోడు బెంగుళూరు నుంచి వచ్చే రకాలూ బెంబేలెత్తిస్తున్నాయి. టమాటా, మిరప, బెండ వంటి కొన్ని రకాలు మినహా అన్నింటికీ అర్ధ శతకం నోటు తీయాల్సి వస్తోంది. క్యారెట్ ఏకంగా కిలో రూ.78 పలుకుతోంది.

- న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

తెలుగు భాషా సూర్యుడికి నివాళులు

జిల్లా సచివాలయం, కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: తెలుగు భాషోద్ధారణకు, సాహితీ లోకానికి వెలుగునిచ్చిన సూరీడు సీపీబ్రౌన్ అని డీఆర్వో విశ్వేశ్వరనాయుడు కొనియాడారు. సీపీ బ్రౌన్ జయంతి వేడుకలను కడప కలెక్టరేట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బ్రౌన్ చిత్రపటానికి డీఆర్వో, ఇతర అధికారులు, సాహితీప్రియులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యుడు జానుమద్ది విజయభాస్కర్, పర్యాటక శాఖాధికారి సురేష్, మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకుడు గానుగపెంట హనుమంతరావు, నగర ప్రముఖులు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు. ● తెలుగు భాషా అభివృద్ధికి సీపీ.బ్రౌన్ చేసిన సేవలను మరువలేమని ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య అన్నారు. బ్రౌన్ జయంతిని కడప జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

సీపీబ్రౌన్ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, అధికారులు

కలల గూటికి ఆహ్వానం

- టిడ్కో గృహాలు కేటాయించనున్న ప్రభుత్వం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: పీఎంఏవై(అర్బన్) ఎన్టీఆర్ నగర్ పేదలందరికీ ఇళ్ల పథకం కింద టిడ్కో ద్వారా వివిధ విభాగాల్లో నిర్మించిన జీప్లస్ 3 గృహాలను అర్హులకు కేటాయిస్తామని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి తెలిపారు.

● **ఎక్కడెక్కడ.. ఎంతెంత అంటే!:** టిడ్కో ఫేజ్-1 శ్రీ లక్ష్మీనగర్, ఫేజ్ 2 చలమారెడ్డిపల్లిలో నిర్మించిన సముదాయాల్లో 300, 365,430 చదరపు అడుగుల్లో నిర్మించిన ఇళ్లను అర్హులకు ఇస్తారు. ● 300 చ.అ నివాసాలు ఉచితంగా ఇవ్వనుండగా.. 365 చ.అలకు రూ. 7.55 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తంలో కేంద్రం రూ.1.5 లక్షలు, రాష్ట్రం 2.65 లక్షలు చెల్లిస్తుండగా రూ. 3.15 లక్షలు బ్యాంకు ద్వారా రుణం ఇప్పిస్తారు. లబ్ధిదారు రూ. 25 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ● 430 చ.అ ఇంటి ధర రూ. 8.55 లక్షలు. ఇందులో కేంద్రం రూ. 1.5 లక్షలు, రాష్ట్రం రూ. 2.90 లక్షలు, రూ. 3.65 లక్షలు బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారు. లబ్ధిదారు రూ. 50 వేలు చెల్లించాలి. రెండింటికీ బ్యాంకు రుణం అవసరం లేని వారు స్వీయ చెల్లింపుల ద్వారా పొందచ్చు.

● **ఎవరు అర్హులంటే!:** 18 సంవత్సరాలు దాటిన మహిళలు ఈ నెల 25వ తేదీలోపు కేఎంసీ ప్రణాళికా విభాగంలో దరఖాస్తులు అందజేయాలి. కేఎంసీ పరిధిలో నివసిస్తూ ఉండాలి. సొంత భూమి, ఇల్లు, పట్టా ఉండకూడదు. వార్షిక ఆదాయం రూ. 3 లక్షల్లోపు ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటికే గృహ నిర్మాణానికి సాయం పొందిన వారు అనర్హులు. సగటున నెలకు 300 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగించినవారై ఉండాలి.

భౌ బోయ్.. ఏగలేం!

- పట్టణాల్లో గుంపులుగా శునకాల సంచారం
- సుప్రీం ఆదేశాలతోనైనా చర్యలతోనే అభయం

● కడప నగరం రామరాజుపల్లిలో ఇటీవల ముగ్గురు చిన్నారులపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి.

● బయటకు వెళ్లాలంటే భయం: రాత్రి వేళలో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. కొన్నిసార్లు అకస్మాత్తుగా దాడి చేస్తుండటం.. రహదారి పైకి అడ్డుగా వస్తుండటంతో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నవారు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. బయటకు వెళ్లాలంటే భయంగా ఉంటోంది' ఇవీ కడప నగరం శంకరాపురానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి మాటలు.

పురపాలకలోని ఓ వీధిలో సంచరిస్తున్న కుక్కల గుంపు

కుక్క కాటు ఘటనలు నానాటికీ పెరిగిపోతున్నందున ప్రజల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా సుప్రీంకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసమ్మర్ద బహిరంగ ప్రదేశాల్లో వీధి శునకాలు సంచరించకుండా చేయాలని ఆదేశించింది. క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని సూచించింది. వీధి కుక్కలను తక్షణమే షెల్టర్లకు తరలించి, సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని ఆదేశించింది. శునకాల దాడులతో అంతర్జాతీయంగా దేశానికి అప్రతిష్ఠ కలుగుతోందని పేర్కొంది. రహదారులపై తిరిగే ఆలనా పాలనాలేని పశువుల విషయంలోనూ అదే విధంగా స్పందించింది. జాతీయ, రాష్ట్ర రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేస్‌పై పశువులు, జంతువులు వాహనదారులకు అడ్డురాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత సంస్థలకు సూచించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులు చర్చనీయాంశంగా మారాయి.

- న్యూస్‌టుడే, బిల్టప్(కడప), ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు, కమలాపురం

● **ఇలా నియంత్రించొచ్చు...:** ● వీధి కుక్కలను నియంత్రించే బాధ్యత పురపాలక, గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించింది. వీధుల్లో తిరిగే శునకాలను పట్టుకెళ్లి సమీపంలోని పశువైద్యశాలల్లో యాంటీ రేబీస్ టీకాలు వేయించాలి. ● సంతతిని తగ్గించడానికి శస్త్ర చికిత్సలు చేయించాలి. ● కొన్నింటినైనా అటవీ ప్రాంతాల్లో వదిలేయాలి. ● సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించాలి. ● పెంపకందారులకు అవగాహన కల్పించాలి. ● ముఖ్యంగా కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంలో శాఖల మధ్య సమన్వయం అవసరం.

● **చర్యలు చేపడుతున్నాం:** కుక్కల విషయంపై కడప నగర పాలక సంస్థ ఎంహెచ్‌వో రమేష్ మాట్లాడుతూ.. వర్షాల నేపథ్యంలో శునకాలు గుంపులుగా విహరిస్తున్నాయన్నారు. పట్టుకోవడానికి సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. నగరంలో ఎక్కడెక్కడ ఎక్కువగా సంచరిస్తున్నాయో గుర్తించి నియంత్రణ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

నగరం	జనాభా	కుక్కల సంఖ్య	కుక్క కాటు బాధితులు	ఎక్కడెక్కడ ఎక్కువ
కడప	4,50,000	6,000	150 (సగటున నెలకు)	శంకరాపురం, మరియాపురం, అక్కాయపల్లి, అశోక్‌నగర్. గుర్రలగడ్డ, కోండాయపల్లి, మోచంపేట ప్రాంతాలు.
పులివెందుల	79,805	1,500	1,218 (సంవత్సర కాలం)	రోటరీపురం, నగరిగుట్ట, రాజీవ్‌నగర్ కాలనీ, యర్రగుడిపల్లె, బాకరాపురం ప్రాంతాలు.
ప్రొద్దుటూరు	2,50,000	2,473	3,200 (ఒక్క ఏడాది వ్యవధిలో)	బొల్లవరం, శ్రీనివాసనగర్, సంజీవనగర్, దస్తగిరిపేట, మోడంపల్లి వీధి, ఆర్ట్స్ కళాశాల రోడ్డు వీధి, ఈశ్వర్‌రెడ్డినగర్, పెన్నానగర్, దొరసానిపల్లె, అమృతనగర్, శ్రీనివాసపురం ప్రాంతాలు.

ప్రొద్దుటూరు: కుక్క కాటు గురైన శ్రీనివాసనగర్ చెందిన చిన్నారి సాయిగణేష్‌కు సూదిమందు వేస్తున్న నర్సు

విత్తనం.. ప్రయోగాత్మకం

- జిల్లా రైతులకు విత్తన మినీ కిట్లు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో పప్పుధాన్యాల పంటలు సాగు చేస్తున్న రైతులకు నూతన వంగడాలను ఉచితంగా పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్(ఎన్ఎఫ్ఎస్ఎన్ఎం) కార్యక్రమం అమలులో భాగంగా నాలుగు మండలాలకు శనగలు ఎన్‌బీఈజీ-452 రకం నాలుగు మండలాలకు 600 చిరు సంచులు కేటాయించింది. మరో 12 మండలాలకు మినుములు పండించే వారికి కోట రకం 1,650, వీబీఎన్-10 రకం రెండు వేలు, వీబీఎన్-8 రకం మూడు వేల మినీ కిట్లు వంద శాతం రాయితీతో అందజేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో సరఫరా, సేకరణ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన హిల్ సంస్థకు అప్పగించారు.

● **తెగుళ్లను తట్టుకునేలా...:** పప్పు ధాన్యాల పంటల్లో గతంలో ఎక్కువగా ఒకే రకాన్ని రైతులు పండిస్తున్నారు. తెగుళ్లు ఆశించి అన్నదాత ఆశలను మింగేస్తున్నాయి. ఈ క్రమంలో పరిశోధనలు విజయవంతమైన నూతన వంగడాలను అధికారులు విడుదల చేశారు. ఇక్కడి నేలలు, వాతావరణం, ఉష్ణోగ్రతలు, చీడలను తట్టుకుంటాయో లేదోనని ప్రయోగాత్మకంగా పండించడానికి ఉచితంగా కిట్లు ఇవ్వనున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రానాయక్ మాట్లాడుతూ. . మినీ కిట్లు రైతులకు ఉచితంగా ఇస్తామన్నారు. జిల్లాలో దిగుబడి బాగా వస్తే రానున్న రోజుల్లో రైతుల కోసం తెప్పించి రాయితీపై అందజేస్తామని తెలిపారు.

మంత్రి మెచ్చిన మాస్టారు

కలశపాడు, కడప విద్య, న్యూస్‌టుడే: 'ఏకోపాధ్యాయుడిగా రమణారెడ్డి బడిలోకి అడుగు పెట్టేటప్పటికి నలుగురు విద్యార్థులు ఉండగా.. ఇప్పుడు 26 మందికి చేరడం అభినందనీయం. పూర్వ విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకారంతో బడిని అందమైన గుడిలా మార్చారు. ప్రతి బడీ ఇలాగే అందరి సహకారంతో కార్పొరేట్‌కు దీటుగా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నాను. దాతల సహకారంతో పాఠశాలకు స్మార్ట్ టీవీ, ప్రింటర్, కంప్యూటర్, సౌండ్ సిస్టం, రూ.లక్ష విలువ చేసే గ్రంథాలయ పుస్తకాలు, బోధన, అభ్యసన మెటీరియల్ సమకూర్చారు. బడిని బాగు చేసి, పిల్లలకు బంగారు భవిష్యత్తు చూపే సమగ్ర విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుడు రమణారెడ్డి కృషి ప్రశంసనీయం..' ఇవీ కలశపాడు మండలం కరణంవారిపల్లి ఉపాధ్యాయుడు గానుగపెంట రమణారెడ్డిని ఉద్దేశించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్న మాటలు.



ట్విట్టర్‌లో నారా లోకేశ్ ప్రశంస

గానుగపెంట రమణారెడ్డి, ఉపాధ్యాయుడు

● **ఎక్కడ పనిచేసినా అదే తపన:** రమణారెడ్డి 1998లో కవలకుంట్ల ఎంపీయూపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. ఎక్కడ విధులు నిర్వహించినా.. ఆ పాఠశాల, అక్కడి విద్యార్థుల ఉన్నతికి పరితపిస్తారు. వసతుల కల్పనకు దాతలు, తల్లిదండ్రుల తోడ్పాటు తీసుకుంటారు. కరోనా సమయంలోనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించారు. కాశినాయన మండలం పిట్టిగుంట ప్రాథమిక పాఠశాలలో ముగ్గురుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను వందకు పైగా చేర్చారు. గణితానికి సంబంధించి వర్క్‌షీట్లు సొంతంగా రూపొందించి విద్యార్థులకు అందించారు. ప్రస్తుతం పనిచేస్తున్న కరణంవారిపల్లెలో విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు మోడల్ స్కూల్, సైనిక్ స్కూల్‌కి పలువురు ఎంపికయ్యేలా శిక్షణ ఇచ్చారు. 2016లో జిల్లాస్థాయి, 2022లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాలు అందుకున్నారు.

మహిళలూ.. చేస్తారా పరిశోధనలు!

ఐఐఎంలో అయిదు రోజుల శిక్షణ

కమలాపురం, న్యూస్‌టుడే: మహిళలు అవని సగం. పలు రంగాల్లో వారే కీలకం. ఎదురవుతున్న అడ్డంకులు అధిగమిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. అదే సమయంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కొన్ని అవరోధాలు, వ్యక్తిగత సమస్యలతో ఇప్పటికీ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అధిగమించేందుకు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆవిష్కరణల రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ(డీఎస్టీ) తనవంతు కృషి చేస్తోంది. అందుకు విశాఖ శివారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది.

● **అర్హులు ఎవరంటే!:** పీహెచ్‌డీ లేదా ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి(ఆర్‌అండ్‌బీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్స్‌లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శిక్షణకు అర్హులు.

● **ఏం చెబుతారంటే?:** ● మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాలలో సన్నద్ధం చేయడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించడం ద్వారా వారికి సాధికారిత కల్పిస్తారు. వీటిపై బృంద చర్చలు నిర్వహిస్తారు. ● సవాళ్లతో కూడిన పరిస్థితులు, పరిపాలనా బాధ్యతలు, వృత్తిపరమైన అడ్డంకులను అధిగమించి అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవచ్చో నేర్పుతారు. ● లింగ బేధాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలను అందిస్తారు. పరిశోధనల్లో రాణించేలా నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు. ● శిక్షణ ఖర్చులను డీఎస్టీ భరిస్తుంది. పాల్గొనేవారికి ఐఐఎం విశాఖ ప్రాంగణంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు.

ఎప్పుడంటే: డిసెంబరు 8 నుంచి 12 వరకు

వేదిక ఎక్కడంటే: ఐఐఎం విశాఖపట్నం, గంభీరం

దరఖాస్తు ఎలా.?: training.dst.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

కడప మీదుగా అజ్మీర్‌కు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నుంచి అజ్మీర్‌కు కడప మీదుగా ప్రత్యేక రైలు(నంబర్ 06181) నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. రద్దీని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ రైలును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ● **ఎప్పుడెప్పుడు:** 13, 20, 27, డిసెంబరు 4 తేదీల్లో.., రైలు(నంబర్ 06182) 16, 23, 30, డిసెంబరు 7వ తేదీల్లో(తిరుగు ప్రయాణం) ● **నిలుచు స్థలాలు:** కోయంబత్తూరులో బయలుదేరి ఈరోడ్, సేలం, కాట్పాడి, రేణిగుంట మీదుగా గురువారం మధ్యాహ్నం 12.58 గంటలకు కడప, 1.23కు ఎర్రగుంట్లకు చేరుకుంటుంది. గుత్తి, కర్నూలు సిటీ, కాచిగూడ, నాందేడ్, సూరత్, వడోదర మీదుగా శనివారం ఉదయం 10.40 అజ్మీర్‌కు, 11.20 మదార్‌కు వెళ్తుంది. మదార్ నుంచి రాత్రి 11.50 గంటలకు బయలుదేరి అజ్మీర్‌కు అదేరోజు అర్ధరాత్రి 12.15 గంటలకు చేరుకుని.. మంగళవారం సాయంత్రం 5.23 గంటలకు ఎర్రగుంట్ల, కడపకు 6.05 గంటలకు చేరుకుంటుంది.

రైతేరాజు 6లో

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

రబీలో సాగు చేస్తే వేరుసెనగ

కడప, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో రబీలో వేరుసెనగ ప్రధానంగా సాగు చేస్తారు. సాగునీటి వనరుల కింద ఈ పంట సాగు చేసి నీటి యాజమాన్యంలో శాస్త్రీయ విధానాలు పాటించాలని ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్.కృష్ణప్రియ సూచించారు. నాణ్యమైన అధిక దిగుబడులు పొందాలంటే విత్తనం రకాలు, ఎంపిక, విత్తనశుద్ధి, కలుపుతీతలో మెలకువలు పాటించాలన్నారు.



అనువైన రకాలు : జె.ఎల్-24, ట్యాగ్-24, కదిరి-9, కదిరి-6

నేలలు : ఎర్ర నేలలు, ఇసుకతో కూడిన నీరు నిల్వని భూములు అనుకూలం. **సాగు సమయం:** నవంబరు, డిసెంబర్‌తో పాటు వచ్చే ఏడాది జనవరిలో సాగు చేసుకోవచ్చు. **దుక్కులు:** భూమిని రెండుసార్లు మెత్తగా కలియదున్నాలి. చివర్లో కల్టివేటర్‌తో యంత్రంతో సమతల పరచాలి. వర్షపు నీరు బయటకు వెళ్లడానికి మార్గాలను ఏర్పాటు చేయాలి. వాన నీరు పొలంలో నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

కలుపు నివారణ : భూమిలో విత్తనం వేసిన వెంటనే లేదా ఒకటి, రెండు రోజుల్లోపు ఎకరాకు లీటరు నీటిలో పెండిమిథాలిన్ 30 శాతం ద్రావణం లేదా అలాక్లోర్ 50 శాతం ద్రావణం ఏదో ఒక రకాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేయాలి. విత్తిన 20-25 రోజుల లోపల గొర్రుతో అంతర కృషి చేసి మొక్కల మొదళ్లకు మట్టిని ఎగదోసి కలుపు నిర్మూలనతో పాటు ఊడలు భూమిలోకి దిగి బాగా వృద్ధి చెందుతాయి.

విత్తన మోతాదు : ఎకరాకు 65-70 కిలోలు కావాలి.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజెబ్ 50 శాతం 3 గ్రాములు+కార్బెండిజమ్ 25 శాతం 3 గ్రాములు లేదా మాంకోజెబ్ 3 గ్రాములు, ట్రైకోడెర్మావిరిడి పొడి మందును 8 గ్రాములు పట్టించాలి. కాండం కుళ్లు, వైరస్ తెగుళ్లు, వేరు పురుగు ప్రాంతంలో కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్.ఎల్ 2 మి.లీ చొప్పున కలిపి శుద్ధి చేసుకోవాలి. కొత్తగా సాగు చేసినప్పుడు విత్తనానికి రైజోబియం మిశ్రమాన్ని పట్టించాలి. మొదలు, వేరు, కాండం కుళ్లు ఎక్కువగా ఆశించే భూముల్లో కిలో విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి 10 గ్రాములతో మిశ్రమం చేయాలి.

విత్తే విధానం : విత్తనాన్ని గొర్రుతో లేదా నాగలి చాళ్లలో లేదా ట్రాక్టర్‌తో నడిచే విత్తు యంత్రంతో విత్తాలి. విత్తే సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి. విత్తనాన్ని 5 సెం.మీ లోతు మించకుండా వేసుకుంటే ఎంతో మేలు.

ఎరువులు : భూసార పరీక్షలను అనుసరించి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలి. దుక్కిలో ఎకరాకు 4-5 టన్నుల సేంద్రియ ఎరువులు వేయాలి. భాస్వరం 100 కిలోలు, పొటాష్ 33 కిలోలను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. వర్షాధారపు పంటకు ఎకరాకు 18 కిలోలు యూరియాను విత్తే సమయంలో వేయాలి. నీటిపారుదల కింద యూరియా 18 కిలోలు, పైరు 30 రోజుల వయసులో ఉన్నప్పుడు తొలి పూత దశలో తొమ్మిది కిలోలు వేసుకోవాలి. జిప్సంను 200 కిలోలను 40-45 రోజుల్లో వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో 8-9 తడులు పెడితే సరిపోతుంది. విత్తే ముందు నేల బాగా తడిచేటట్లు నీరు పెట్టి తగినంత చెమ్మ ఉన్నప్పుడు విత్తనం వేయాలి. రెండో తడి విత్తిన 20-25 రోజులకు (మొదటి పూత దశకు) ఇవ్వాలి. తద్వారా నేల లక్షణం, బంక మట్టి శాతాన్ని అనుసరించి 7-10 రోజుల వ్యవధితో ఉంచాలి. విత్తిన 45-50 రోజుల నుంచి 85-90 రోజుల వరకు సున్నితమైన దశ నుంచి కాయలు ఊడల దిగే దశ వరకు నీటిని తుంపర పరికరాల ద్వారా ఇవ్వడం ఉత్తమం. ఈ పద్ధతిలో సాగు చేసే వారు 25 శాతం సాగునీటిని ఆదా చేసుకోవచ్చు.

పిడుగుల వేళ.. పశువులు జాగ్రత్త

మినీ గోకులంలో పాడి పశువులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: వర్షాల సమయంలో పాడి పశువులు, సన్న జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ కె.గుణశేఖర్ పిళ్లై తెలిపారు. వాతావరణ, విపత్తుల శాఖ నుంచి ముందస్తుగా వాటి సమాచారాన్ని ప్రజలకు పత్రికలు, టీవీలు, చరవాణుల ద్వారా చేరవేస్తున్నారు. ఈ విషయాన్ని పాడి, జీవాల పోషకులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పిడుగులు నుంచి పశువులను కాపాడుకొనేందుకు పోషకులు వర్షం కురుస్తున్న సమయంలో మేతకు తోలుకెళ్లకూడదు. పశువులను షెడ్లు, పాకల్లో ఉంచాలి. ఇలా చేయడంతో పిడుగులు పడే ప్రాంతాల్లో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు. వరదలు వచ్చే సమయంలో వాగులు, వంకలు పారుతున్నప్పుడు తీసుకెళ్లకూడదు. షెడ్లలోనే ఉంచుకొని శుభ్రమైన నీటిని పశువులకు అందించాలి. లోతట్టు ప్రాంతాల్లో ఉంచకుండా మిట్ట ప్రాంతాలకు తరలించాలి. వర్షాలకు ఎక్కువగా తడవకుండా చూసుకోవాలని జేడీ సూచించారు.

చిట్కా

కీర దోస.. లాభాలు పండంగ

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం దాసిరెడ్డిపల్లెకు చెందిన రైతు సుధాకర్‌రెడ్డి కీరదోస సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. తనకున్న 1.5 ఎకరాలో పంట సాగు చేశారు. పొలాన్ని బాగా దుక్కి చేసి పశు ట్రాక్టర్ పశువుల ఎరువు కలిపారు. దుక్కిన 20 రోజుల పాటు మగ్గబెట్టి 4x4 అడుగుల వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. బెడ్లపై బిందు సేద్యం ఏర్పాటు చేశారు. అందులో హైబ్రిడ్ రకం కీరదోస మొక్కలు నాటారు. వాటి ఎదుగుదలకు 50 కిలోల పోషక ఎరువులను రెండు దఫాలుగా అందించారు. నెల రోజుల వ్యవధిలోనే మొక్కల్లో తీగలు పారాయి. తీగలను వేలాడదీసేందుకు కట్టెలను ఊతంగా అమర్చారు. 45 రోజులకే తోట పూత, పిందె దశకు చేరింది. వాటి క్రిమి, కీట కాలు ఆశించకుండా రెండు దఫాలుగా క్రిమిసంహారక మందులు పిచికారీ చేశారు. సాగుకు రూ. లక్ష ఖర్చు చేశారు. రెండు నెలలకే దిగుబడి ప్రారంభమయింది. ఇప్పటికి తోట నుంచి 150 బస్తాల దిగుబడి వచ్చింది. పంట కాలానికి మరో 300 బస్తాల వరకు దిగుబడి వస్తుందని చెబుతున్నారు. సాగు వ్యయం పోనూ రైతుకు రూ.2. 5లక్షల వరకు ఆదాయం వస్తున్నట్లు రైతు చెప్పారు.

రైతు సాగు చేసిన కీరదోస తోట



కీరదోస కాయలు

రైతేరాజు

ప్రశ్న: చిక్కుడు ఆకుల్లో అడుగు భాగాన పేనుబంక ఆశించింది, నివారణ తెలపగలరు. - రామచంద్రరావు, రైతు

సమాధానం: చిక్కుడులో పేనుబంక నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయడంతో నివారించవచ్చు.

- నాగ లక్ష్మి, ఏవో రాజంపేట.

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

ఆద్యంతం.. ఆసక్తికరం!

● నేటితో ముగియనున్న బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ స్టేట్ మినీ (అండర్-11) ఛాంపియన్‌షిప్ పోటీలు కడప ఇండోర్ స్టేడియంలో సోమవారం ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రీ క్వార్టర్స్, క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరిగాయి. చిన్నారులు పోటాపోటీగా ఆడారు. మంగళవారం సెమీ ఫైనల్స్, ఫైనల్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ షేక్ జిలానీబాషా మాట్లాడుతూ.. ఈ నెల 8న క్వాలిఫైయింగ్ రౌండ్లను చేపట్టి అందులో ప్రతిభ కనబరచిన వారిని మెయిన్‌డ్రాకు ఎంపిక చేశామన్నారు. 9న లీగ్ మ్యాచ్‌లను నిర్వహించి.. 10న ప్రీ క్వార్టర్స్, క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను చేపట్టామన్నారు. చివరి రోజైనా మంగళవారం (నేడు) సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయన్నారు. ఈ విభాగంలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేయడం అభినందనీయమన్నారు. అనంతరం క్వార్టర్స్ పోరులో గెలుపొంది సెమీ ఫైనల్స్‌కు చేరిన జాబితాను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రకటించింది.

సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో సెమీస్‌కు చేరిన నిఖేష్ (విశాఖపట్నం)

బాలుర సింగిల్స్ విభాగంలో సెమీస్‌కు చేరిన కార్తిక్ (అనంతపురం)

పోరాడి ఓడిన కడప

డబుల్స్ బాలుర విభాగంలో కడప జట్టు క్వార్టర్స్ ఫైనల్స్‌లో పోరాడి ఓడింది. కడపకు చెందిన గౌతమ్, సాత్విక్ రెడ్డి.. డబుల్స్ విభాగంలో విశాఖపట్నానికి చెందిన నిఖేష్, సత్విన్ ఇషాన్‌తో పోటీ పడ్డారు. హోరాహోరీగా జరిగిన ఈ పోరులో మొదటి సెట్‌ను(12-15)తో గెలుపొందినప్పటికీ రెండు సెట్లను (17-15, 15-11) ఓడిపోవడంతో విశాఖ డబుల్స్ విభాగంలో సెమీస్‌కు చేరింది.

క్వార్టర్ ఫైనల్స్‌లో డబుల్స్ విభాగంలో పోటీపడుతున్న జట్లు

సెమీస్‌కు చేరిన క్రీడాకారులు

★ **బాలికల సింగిల్స్ విభాగం :** ఏవిలిన్ ప్రియాంక్ (విశాఖపట్నం), శాన్వి (శ్రీకాకుళం), ఆద్యారెడ్డి (తూర్పుగోదావరి), అద్విత (కర్నూలు) ★ **బాలుర సింగిల్స్ విభాగం :** సాత్విన్ ఇషాన్ (విశాఖపట్నం), వృద్ధి మణికంఠ (విశాఖపట్నం), నిఖేష్ (విశాఖపట్నం), కార్తిక్ (అనంతపురం) ★ **బాలికల డబుల్స్ విభాగం :** ఏవిలిన్ ప్రియాంక్-శాన్వి (విశాఖపట్నం), అద్విత-పూనమ్ రేతు (గుంటూరు), శ్రీఆద్యారెడ్డి-మధులిక (చిత్తూరు), భావన్య-సాయిఅక్షర (గుంటూరు) ★ **బాలుర డబుల్స్ విభాగం :** దేవాన్ష్ రుషి-షాహిర్ (చిత్తూరు), కార్తీక్-అబ్బాస్ (అనంతపురం), నిఖేష్, సత్విన్ ఇషాన్ (విశాఖపట్నం), వరుణ్‌తేజ్-శ్రీరామ్ (తూర్పుగోదావరి)

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే : చింతకొమ్మదిన్నె మండలం అంగడివీధి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి యువరాజ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు అగ్గిరప్ప తెలిపారు. ఈ మేరకు యువరాజ్‌ను వారు సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కాకినాడలోని డీఎస్‌ఏ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

యువరాజ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు అగ్గిరప్ప

షూటింగ్ క్రీడాకారులకు అభినందనలు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు విద్యార్థులు ముగ్గురు ఎస్‌జీఎఫ్‌ఐ జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని కోచ్ అమరావతి రాఘవేంద్రకుమార్ తెలిపారు. ఈ నెల 8, 9, 10న ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి బాలుర విభాగంలో డి.తౌఫిక్, పి.వీరవినీత్, బాలికల విభాగంలో ఎం.జాగృతి ఉత్తమ ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జార్జి క్లబ్ కార్యదర్శి మార్తల సుధాకర్‌రెడ్డి, ప్రెసిడెంట్ బాలగంగిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో జార్జిక్లబ్ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోచ్ రాఘవ

బాధితులకు సత్వర న్యాయం అందిస్తాం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌లకు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందజేయాలని జిల్లా పోలీసు అధికారి నచికేత్ విశ్వనాథ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల-పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 179 మంది బాధితులు వచ్చి వారి సమస్యలను ఎస్పీకి తెలియజేశారు. ఠాణాలకు వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. సివిల్ విషయాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని సూచించారు. బాధితులను ఠాణాల చుట్టూ తిప్పించుకోకుండా సకాలంలో కేసులు పరిష్కరించాలన్నారు. మహిళా కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎస్‌బీ డీఎస్పీ సుధాకర్, సీఐలు ఈశ్వర్‌రెడ్డి, మధుమల్లేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కార్పొరేషన్ల డైరెక్టర్ల నియామకం

అరవిందనగర్ (కడప), ఖాజీపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రొద్దుటూరుకు చెందిన చంద్రశేఖర్ పెట్ట, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా కడపకు చెందిన లోమడ చంద్రమోహన్‌రెడ్డి, ఏపీ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్లుగా మైదుకూరు నియోజకవర్గానికి చెందిన సుబ్బయ్య గోవిందు, అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఆనంద్ చెన్నూరిని నియమించింది.

నేడు ఇన్‌ఛార్జి మంత్రి రాక

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత మంగళవారం కడప రానున్నారు. అందులో భాగంగా విజయవాడ నుంచి రైల్లో కడప నగరానికి చేరుకుని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బస చేస్తారు. విశ్రాంతి అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడిగా సంగమేశ్వర్‌రెడ్డి



సంగమేశ్వర్‌రెడ్డి

కడప విద్య, వేంపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడిగా నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు సురేష్‌బాబు నూతన జిల్లా కార్యవర్గ సభ్యుల వివరాలను ప్రకటించారు. వేంపల్లెలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రాబోయే రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లుగా 24 మందిని, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఏడుగురిని.. అదనపు జనరల్ సెక్రటరీలుగా ఎనిమిది మందిని.. ఉపాధ్యక్షులుగా 12 మందిని.. జిల్లా సెక్రటరీలుగా అయిదుగురిని నియమించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

Cell: 7382114647.

REAL ESTATE

WANTED

Cell: 9490048347, 9248006645.

Cell: 9688889179.

Required ITI/ Diploma Electricals/ Electronics Candidates with without Exp. for UPS & Stabilizer Service Engineers & Marketing Executives At Anantapur, Tirupathi, Kadapa. Cont: Techser Power Solutions Pvt. Ltd., Cell: 9849770651

Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact: ✆ 89857 17076

FACULTY/ TEACHERS

Wanted Local Teachers Lower Section. TKR High School, Jammalamadugu. Cell : 9603737014

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

గమనిక

అనుమానాస్పద స్థితిలో

తొమ్మిదో తరగతి విద్యార్థిని మృతి

● రిమ్స్‌లోని శవాగారం వద్ద తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన

కడప నేరవార్తలు, చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థిని అక్కడే ఉన్న వసతి గృహంలో ఉరేసుకుని మృతి చెందడం ఉద్రిక్తతకు దారి తీసింది. బాలిక తల్లిదండ్రులు, బంధువులు తమ బిడ్డ మృతిపై అనుమానాలున్నాయని ఆరోపించారు. విద్యాబుద్ధులు నేర్పిస్తారనుకుని పంపిస్తే ఇలా శవంగా ఇస్తారా అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండూరు మండలానికి చెందిన దంపతులకు ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా మృతురాలు (14) పెద్దమ్మాయి. ఎనిమిదో తరగతి వరకు పులివెందులలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివింది. ఈ క్రమంలో చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని మరో ప్రైవేట్ పాఠశాలలో ఈ ఏడాది చేర్పించారు. అక్కడే వసతి గృహంలో ఉంటూ చదువుకుంటోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం తాను ఉంటున్న గదిలోకి వెళ్లి ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో ఓ ఉపాధ్యాయిని వెళ్లి చూడగా చున్నీతో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. వెంటనే పాఠశాల సిబ్బంది ఆమెను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా బాలిక తల్లిదండ్రులు, బంధువులు అక్కడికి వెళ్లారు. మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ బిడ్డ మృతిపై అనుమానాలున్నాయంటూ పాఠశాల యాజమాన్యం సమాధానం ఇవ్వాలంటూ మృతదేహాన్ని మార్చురీ నుంచి బయటికి తీసుకొచ్చారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ వారంతా క్రీడా పాఠశాల వద్దకు తీసుకెళ్లారు. న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో తిరిగి మృతదేహాన్ని శవాలగదికి తరలించారు. తమ బిడ్డ మృతిపై అనుమానాలున్నాయని ఆ దిశగా విచారించాలని బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని మృతి ఘటనపై డీఈవో షంషుద్దీన్ ఆరా తీశారు. వెంటనే పాఠశాల వద్దకు వెళ్లి 15 నిమిషాల పాటు బయటే నిల్చుని ఉన్నారు. ఎవరూ తలుపులు తీయకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులను ఆయన విచారించారు. విద్యార్థి మృతికి పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యముందని తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

న్యాయం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా వారి కడుపు కొట్టొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి కోరారు. కడప కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేపట్టారు. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల అవస్థలు తమకు తెలుసని వారిని ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని.. అయితే సెంట్రల్ కిచెన్ పేరుతో వారి ఉపాధిపై దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తుండటం బాధాకరమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సెంట్రల్ కిచెన్ వ్యవస్థను రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేసి బీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు చాంద్‌బాషా, సులోచన, కామాక్షమ్మ, మేరి, శంకర్, లక్ష్మీదేవి, సుబ్బయ్య, లింగన్న పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక

కడప విద్య, నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని ఓ విద్యా సంస్థలో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పద మృతి ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. ఘటనకు సంబంధించిన పలు అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా అధికారులు విద్యా సంస్థ ఆవరణలో పర్యటించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విచారించిన అనంతరం ప్రాథమిక నివేదికను కలెక్టర్‌తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించినట్లు సమాచారం. విద్యార్థుల చదువుపై తీవ్ర ఒత్తిడి.. ఉద్యోగుల బాధ్యతారాహిత్య ప్రవర్తన.. అనుమతులు లేకుండానే హాస్టల్ నిర్వహణ వంటి కీలక అంశాలను అందులో పేర్కొన్నట్లు తెలిసింది.

ఇకనైనా జాగ్రత్తగా ఉండండి!

నాటి ప్రొద్దుటూరు ఈఆర్వోను హెచ్చరించిన ప్రభుత్వం

ఈనాడు, కడప: గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ మాజీ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో)గా పని చేసిన ఎం.రామ్మోహన్‌పై ప్రభుత్వం చేపట్టిన శాఖాపరమైన విచారణను ముగించింది. ప్రస్తుతం జీఎన్‌ఎస్‌ఎస్ భూసేకరణ ప్రత్యేక కలెక్టర్(కడప)గా ఉన్న అధికారి అక్రమ ఓట్లను తొలగించడంలో ఆలస్యం చేశారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. వైకాపాతో అంటకాగుతూ తాత్సారం చేశారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు, నకిలీ ఓటర్లు ఉన్నాయనే ఫిర్యాదులో వాస్తవాలున్నాయని విచారణలో తేలినట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది. విచారణాధికారిగా జేసీతో పాటు డీఆర్వోను ప్రభుత్వం నియమించింది. ఎన్నికల సంఘం కూడా రాష్ట్ర సీఈవో సిఫారసులపై సమ్మతిస్తూ భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యాలు చేయరాదని హెచ్చరిక ద్వారా చర్యలు నిలిపివేయాలని సూచించినట్లు వివరించింది. అక్రమాలు, నిర్లక్ష్యం కారణంగా ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం రామ్మోహన్‌పై సస్పెన్షన్ వేటేసిన విషయం తెలిసిందే.

దక్షిణ కొరియాలో వైవీయూ అధ్యాపకుడి శాస్త్రీయ ఉపన్యాసం

వై వీయూ, న్యూస్ టుడే: దక్షిణ కొరియా బూసాన్‌లో యోగివేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం శాఖ ప్రొఫెసర్ కేఎస్‌వీ కృష్ణారావు క్యాన్సర్ చికిత్సకు సస్టైనబుల్ నానో-పాలిమర్ మెటీరియల్స్‌లో కొత్త అవకాశాలు అనే అంశంపై శాస్త్రీయ ప్రసంగం అందించారు. బూసాన్ తొమ్మిదో ఆసియన్ సింపోజియం ఆన్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోమెడిసిన్ ఆఫ్ ఫంక్షనల్ అండ్ సస్టైనబుల్ మెటీరియల్స్‌కు కృష్ణారావుకు ఇటీవల ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆయన అక్కడికి వెళ్లి తన ఉపన్యాసంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కోసం పోర్టబుల్ ఇన్హేలర్లలో స్మార్ట్ పాలిమెరిక్ నానోథెరపీటిక్స్ అనే అంశంపై శాస్త్రీయ ప్రసంగం చేసినట్లు ఆయన సోమవారం ఓ ప్రకటనలో వివరించారు.

విదేశీ శాస్త్రవేత్తలతో వైవీయూ రసాయన శాస్త్రం శాఖ ప్రొఫెసర్ కృష్ణారావు

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

యోగ హర్షిత

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కాసనగరం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కె.యోగ వర్షిత రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు ఎస్‌వో శ్రీలత సోమవారం తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటి రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26వ తేదీ అమరావతిలో నిర్వహించే చిల్డ్రన్స్ మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపికైంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంఈవోలు రాజశేఖర్‌రెడ్డి, సునీల్ కుమార్ విద్యార్థినిని అభినందించారు.

కమలాపురం: రాష్ట్ర మాక్ అసెంబ్లీకి కమలాపురం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి వడ్ల తేజనరసింహాచారి అర్హత సాధించాడని ఎంఈవో సుభాషిణి సోమవారం తెలిపారు. ప్రొద్దుటూరులోని జార్జి క్లబ్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు.

తేజనరసింహాచారి

రేషన్ బియ్యం తరలిస్తున్న అక్రమార్కుల అరెస్ట్

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో సోమవారం ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సీఐ తిమ్మారెడ్డి కథనం మేరకు.. మినీ వ్యాన్‌లో అక్రమంగా 20 రేషన్ బియ్యం బస్తాలను తీసుకెళుతుండగా పట్టుకున్నారు. రోడ్డు పక్కన నిలుపుతానని పోలీసులపైకి వాహనం ఎక్కించేందుకు యత్నించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ వ్యవహారంలో బియ్యం అక్రమార్కుడు సుబ్బయ్యతో పాటు డ్రైవర్ జయన్నను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న సుబ్బయ్య కుమారుడు సృజన్‌ను కూడా అరెస్టు చేస్తామన్నారు. నిందితులపై సస్పెక్ట్ సీట్లు నమోదు చేస్తామన్నారు.

మట్టిమిద్దె కూలి మహిళ మృతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మట్టి మిద్దె కూలి మహిళ మృతి చెందిన ఘటన ఎర్రగుంట్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వలసపల్లె గ్రామానికి చెందిన ఎన్.వీరమ్మ (64) భర్త కొన్నేళ్ల కిందట మృతి చెందారు. కుమారుడికి వివాహం కావడంతో వేరే గృహంలో నివాసం ఉంటున్నారు. వీరమ్మ తన మట్టి మిద్దెలో నిద్రిస్తుండగా ఆదివారం రాత్రి కూలిపోయింది. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు, స్థానికులు గుర్తించి మట్టిని తొలగించగా అప్పటికే వీరమ్మ మృతి చెందారు. సమీపంలోని సిమెంటు పరిశ్రమ క్వారీలో జరుగుతున్న పేలుళ్లతో గ్రామంలోని నివాసాలు దెబ్బతిన్నాయని, దీంతో మిద్దెకూలి మహిళ మృతి చెందినట్లు గ్రామస్థులు వివరించారు. ఈ మేరకు ఆమె కుమారుడు వీరాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్సై నాగమురళీ పరిశీలించారు. సిమెంటు పరిశ్రమ అధికారి నాగమల్లేశ్వరరావు గ్రామానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఈ విషయాన్ని పరిశ్రమ ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

ఎన్.వీరమ్మ (పాత చిత్రం)

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని..

ప్రియుడితో కలిసి తండ్రిపై కుమార్తె హత్యాయత్నం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధానికి తండ్రి అడ్డొస్తున్నాడన్న కారణంతో తండ్రిని ప్రియుడితో కలిసి హత్య చేసేందుకు కుమార్తె యత్నించింది. ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేశారు. కొన ఊపిరితో ఉన్న తండ్రి ఆసుపత్రిలో చేరి ప్రాణాలతో బయటపడ్డారు. అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం మేరకు.. చాపాడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన సత్యాబాబుకు ముగ్గురు సంతానం. గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమార్తె కీర్తిని అదే గ్రామంలోని బంధువుకు ఇచ్చి వివాహం జరిపించారు. ఆమెకు ముగ్గురు సంతానం. వారి ఇంటి వద్ద ఉన్న పీటర్ అనే వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. అతనికి కూడా వివాహమై పిల్లలున్నారు. విషయం సత్యాబాబుకు తెలియడంతో ఆమెను మందలించారు. దీన్ని మనసులో పెట్టుకుని సత్యాబాబును హత్య చేసి అడ్డు తొలగించుకోవాలని కీర్తి, ఆమె ప్రియుడు పీటర్ ప్రణాళిక వేశారు. గత నెల 20వ తేదీ తెల్లవారుజామున సత్యాబాబు అన్నవరం నుంచి ప్రొద్దుటూరుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ప్రొద్దుటూరు మండలం మడూరు రోడ్డు వద్దకు రాగానే పీటర్ బైక్‌తో ఢీకొట్టడంతో సత్యాబాబు కిందపడ్డారు. అతనిని తలపై రాడ్డుతో బలంగా కొట్టారు. కొన ఊపిరితో ఉన్న ఆయన్ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అతను కోలుకున్న తర్వాత తనకు రోడ్డు ప్రమాదం జరగలేదని గుర్తు తెలియని వ్యక్తి రాడ్డుతో తలపై కొట్టినట్లు ఈ నెల 7న సత్యాబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేయగా వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న కారణంతోనే పీటర్, కీర్తి హత్యాయత్నానికి పాల్పడినట్లు నిర్ధారించారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

(c) eenadu

నేరాల కట్టడికి కృషి చేయండి

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: నేరాల కట్టడికి చర్యలు తీసుకోవాలని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బి.మఠం ఠాణాను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ దస్త్రాల నిర్వహణపై సమీక్షించారు. గ్రామాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్సై శివప్రసాద్‌కు సూచించారు. గ్రామాల్లోని పరిస్థితులను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. సీఐ శివశంకర్, ఎస్సై శివప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోలీసుస్టేషన్‌లో దస్త్రాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ఆరా

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండలం పరిధి కొత్తపల్లె గ్రామంలో సోమవారం జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీడీవో రామాంజనేయులు, ఎంపీడీవో రాధా కృష్ణవేణి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో ఓబులమ్మ ఇంటింటి చెత్త సేకరణ హరిత రాయబారులు వస్తున్నారా లేదా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువ, పాఠశాల వద్ద వర్షపు నీటిని తొలగించాలని కార్యదర్శులకు సూచించారు. పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు కాలువను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ, అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

స్పందనకు వందనం

◆ ముద్దనూరు మండల పరిధి చిందకుంటలో ఇళ్ల ముందు ఉన్న చెట్టుకొమ్మలకు విద్యుత్ తీగలు తగులుతున్నాయని ఈ నెల 7న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

◆ ముద్దనూరులోని ఎస్వీగిరి కాలనీలో మురుగు రోడ్డు ప్రవహిస్తోందని ఈ నెల 7న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మురుగు, చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

◆ ముద్దనూరు పంచాయితీ డియన్‌పల్లెలో పగలే వీధిదీపాలు వెలుగుతున్నాయని మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా ఈ నెల 7న సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వీధి దీపాలకు స్విచ్‌ను అమర్చేలా చర్యలు తీసుకున్నారు.

◆ ముద్దనూరు మండలం చెన్నారెడ్డిపల్లెలో మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండటంపై మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా ఈ నెల 7న సమస్య ప్రచురితమైంది. అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించారు. - న్యూస్‌టుడే, ముద్దనూరు

?: స్థానిక పొట్టిపాడు నుంచి ఉప్పాగు రోడ్డుపై గుంతలున్నాయి. రాకపోకలకు నరకప్రాయమవుతోంది. అదుపు తప్పితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. - సుబ్బారెడ్డి, ఉప్పాగు
✓: రూ.3.50 కోట్లతో బీటీ రహదారి ఏర్పాటుకు అనుమతి వచ్చింది. టెండరు ప్రక్రియ ముగిసిన వెంటనే తారు రోడ్డు పనులు చేయిస్తాం. - రమణ, ఆర్అండ్‌బీ ఏఈ, ప్రొద్దుటూరు
?: స్థానిక అమృతానగర్-1లోని పలు వీధులకు నీరు సరఫరా కాకపోవడంతో బిందెల్లో నీరు తెచ్చుకుంటున్నాం. సమస్య పరిష్కరించండి. - శంకర్, అమృతానగర్-I
✓: సాంకేతికపరంగా లోపాలను గుర్తించాం. ఆయా వీధుల్లో నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం. - నాగభరత్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ప్రొద్దుటూరు
?: స్థానిక ఆంధ్రకేసరిరోడ్డు నుంచి మడూరు రహదారి కూడలి వరకు ఇరువైపులా ముళ్ల పొదలున్నాయి. రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. - తాటి సుధాకర్ యాదవ్, వివేకానందనగర్
✓: ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - రామంజనేయులు, ఆర్అండ్‌బీ ఈఈ, ప్రొద్దుటూరు
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ప్రొద్దుటూరులో రాజరాజేశ్వరిదేవి అమ్మవారు

కన్యతీర్థంలో సుందరేశ్వరస్వామి

మైలవరం: అగస్త్యేశ్వరస్వామి కోనలో రాజరాజేశ్వరి

మైదుకూరు భీమేశ్వర స్వామి ఆలయంలో మరకతలింగం

కొండాపురం: లావనూరులో భోగేశ్వరస్వామి

కార్తిక శోభ... ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ప్రొద్దుటూరు ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తిక మాసం సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం మహిళలు కుంకుమార్చన చేసి కార్తిక దీపాలు వెలిగించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం

జమ్మలమడుగు సోమేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

బద్వేలులో శివపార్వతుల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఊరేగింపులో కోలాట ప్రదర్శన

భక్తిశ్రద్ధలతో జ్యోతుల మహోత్సవం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మోరగుడిలో జ్యోతుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి సోమవారం రాత్రి శ్రీరాములపేట జమ్మిచెట్టు వద్ద కొలువైన చౌడేశ్వరీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు స్థానిక నాయకులు, గ్రామస్థులు భూపేశ్‌రెడ్డిని ఆహ్వానించి సత్కరించారు.

పూజలు చేస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి

అటవీ శాఖ అమరవీరులకు నివాళి

పోరుమామిళ్లలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న అటవీ ఉద్యోగులు

పోరుమామిళ్ల: అటవీ శాఖ అమరవీరుల సేవలు మరువలేనివని పోరుమామిళ్ల అటవీ అధికారి రమణారెడ్డి అన్నారు. స్థానిక అటవీ అధికారి కార్యాలయంలో సోమవారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి సేవలను కొనియాడారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సెక్షన్ అధికారులు, అటవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

సందడిగా బండ లాగుడు ప్రదర్శన

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నాగనాథేశ్వర స్వామి ఆలయంలో కార్తిక సోమవారం సందర్భంగా ఎద్దులతో బండ లాగుడు ప్రదర్శన నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ గంగవరం వెంకట సూర్య సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. సీఐ వంశీధర్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందించారు.

బండలాగుడు ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

శ్రీచరణికి అభినందనల వెల్లువ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మహిళా ప్రపంచకప్ విజేత జట్టు సభ్యురాలు శ్రీచరణికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీలోని ఆమె నివాసం వద్ద ఎంపీటీసీ మాజీ సభ్యురాలు నాగమణి, ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ రమణయ్య సన్మానించారు.

శ్రీచరణిని సన్మానిస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యురాలు నాగమణి, రమణయ్య

ఎగ్జిబిషన్ బకాయిల వసూలుపై రగడ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ఏటా నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ బకాయిల వసూలు రగడను సృష్టిస్తోంది. దసరా నుంచి 45 రోజుల పాటు ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పుర ఖజానాకు రావాల్సిన ఆదాయం కన్నా కాంట్రాక్టర్లకే ఆదాయ వనరుగా మారిందని ఆరోపణలున్నాయి. ఈ ఏడాది రూ.1,91,44,000తో పాటు 18శాతం జీఎస్టీపన్నును కాంట్రాక్టర్ పురపాలకకు చెల్లించాలి. కొంత మొత్తం గుత్తేదారుడు చెల్లించాడు. అయితే బకాయి, జీఎస్టీ మొత్తం రూ.66.94 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఎగ్జిబిషన్ ఈ నెల 9న ముగిసినా కాంట్రాక్టర్ బకాయి చెల్లించకపోవడంతో వినోద పరికరాలు బయటకు వెళ్లకుండా సచివాలయ వార్డు కార్యదర్శులకు విధులను పుర కమిషనర్ అప్పగించారు. మంగళవారం పూర్తిస్థాయి బకాయిలు చెల్లిస్తానని కాంట్రాక్టర్ చెప్పినట్లు రెవెన్యూ అధికారి తెలిపారు.

ఎగ్జిబిషన్‌లో వినోదపరికరాలు

పి.పి.కుంటలో గ్రామసభ

గోపవరం: గోపవరం మండల పరిధిలోని పి.పి.కుంటలో ఆర్డీవో చంద్రమోహన్ సోమవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. మండల పరిధిలో రిలయన్స్ ఓఎఫ్‌సీ కేబుల్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు, గ్రామస్థులతో సమావేశమయ్యారు. తహసీల్దార్ త్రిభువన్‌రెడ్డి, అటవీ అధికారులు పాల్గొన్నారు.

ఈ దారిపై నడిచేదెలా?

జమ్మలమడుగు వడియార్ వీధిలో మురుగు సమస్య వేధిస్తోంది. రోడ్డు మధ్యలో వాన నీరు నిలిచి, పాచి పట్టడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్య చాలా రోజులుగా ఉన్నా శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలు ఎత్తులో ఉన్నందున వాననీరు వెళ్లేందుకు మార్గం లేక మధ్యలో నిలిచి పోతున్నాయని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోహన్ తెలిపారు. నిలిచి ఉన్న నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు

ఖాళీ స్థలం... మురుగు కూపం

జిల్లాలో కళకళలాడుతున్న ఈ చిత్రం చెరువు అనుకుంటే పొరబడినట్లే. మైదుకూరు పట్టణం సాయినాథపురంలోని సర్వారాయసాగర్ రోడ్డు చివరిలో ఖాళీ స్థలంలో వర్షపునీటితో పాటు పట్టణం నుంచి వచ్చిన మురుగు నీరు. సమీపంలో కల్లేల వంక ఉన్నా అందులోకి వెళ్లే మార్గం లేక. దీనివల్ల ప్రవహించక నిల్వ చేరి తమకు తలనొప్పిగా తలెత్తుతోంది. కమిషనర్ వై. రంగస్వామిని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు

ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం దూరం

అట్లూరు: రాష్ట్రంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అన్నారు. ఈ మేరకు వైకాపా చేపట్టే ప్రజా ఉద్యమ గోడ పత్రాలను ఎమ్మెల్సీ సోమవారం అట్లూరు మండలంలో ఆవిష్కరించారు. బద్వేలులో ఈ నెల 12న చేపట్టే ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఇటీవల కంటిశస్త్రచికిత్స చేయించుకున్న కొండూరు వైకాపా నాయకుడు రాజారెడ్డిని పరామర్శించారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ప్రొద్దుటూరు గ్రామీణ: అభివృద్ధి పనులు చేపట్టకుండా అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్ బాషా విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పరస్పరం వ్యక్తిగత ఆరోపణలు చేసుకోవడం తగదన్నారు.

బ్రహ్మంసాగర్‌కు జలకళ

బ్రహ్మంగారి మఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంసాగర్‌లో 17.05 టీఎంసీల నిల్వ ఉందని ఏఈ నాగేశ్వర్ రావు తెలిపారు. బ్రహ్మంసాగర్‌లోకి 1000 క్యూసెక్కుల నీరు వస్తుండగా కుడి, ఎడమ కాలువల ద్వారా బయటికి 360 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తోంది. లీకేజీలపై నిఘా ఉంచి ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నామన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P. No.93/2023
O.S. No. 436/2021

సొరెడ్డి పుల్లారెడ్డి, 35 సంవత్సరములు, తండ్రి ఓబులరెడ్డి, హిందూ, వ్యవసాయం, సాకిన్, పోట్లదుర్తి గ్రామము, యర్రగుంట్ల మండలం, కడప జిల్లా. - పిటీషనరు/D.Hr.
Vs
పోతుబోయిన చెన్నయ్య, 49 సంవత్సరాలు, తండ్రి పోతుబోయిన నడిపి చెన్నయ్య, వ్యాపారం, సాకిన్, డోర్ నెంబరు : 2/204, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం, కడప జిల్లా. - రెస్పాండెంట్/J.Dr.

వేలం ప్రకటన
పై నెంబరు E.P లో పిటీషనరు/D.Hr. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని రాజశ్రీ పైకోర్టు వారు ఇస్తేయార్ జారీ చేయించి ఉన్నారు. సదరు రెస్పాండెంట్/J.Dr. పైకం చెల్లించనందున దిగువ షెడ్యూల్డు ఆస్తిని రాజశ్రీ పైకోర్టులో 28.11.2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం గం॥ 5.00 ని॥లోపు పబ్లిక్ వేలం జరుపబడును. రాజశ్రీ కోర్టు వారి షరతుల మేరకు వేలం జరుగును.

Schedule
The open site is situated in YSR Kadapa District, Proddatur Registration District and Sub District, Proddatur Mandal, Kothapalli Panchayath, ward No.3, ACM quarters, area, Kothapalli Village fields, bearing Sy.No.252/3 and 252/4 pyki an extent of Ac.0-03 cents or 0-012 hectors open site, bounded as follows
East : 12 feet width rastha, **West** : Site of Kypa Srinivasulu, **North** : S.T Colony, **South** : site of P.Chandrayudu.
D.Hr. Value: Rs. 2,50,000-00
Ameena value : Rs.3,00,000-00
Market value : Rs.2,17,800-00
రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
పి.చంద్రశేఖర్, ఎం.శ్వేత
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం శివరామ్, సిబ్బంది

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు సోమవారం ప్రధానోపాధ్యాయుడు శివరామ్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు ధరణి, అనుపమ, వైష్ణవి, సునంద, వెంకట సూర్య, అమర్‌నాథ్, నందకుమార్ కడపలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటారన్నారు. నవంబర్ 21 నుంచి 23 తేదీ వరకు అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మి, సిబ్బంది అభినందించారు.

చాపాడు, న్యూస్‌టుడే: దిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఆరోతరగతి విద్యార్థిని చార్విరెడ్డి ఎస్‌జీఎఫ్ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. విద్యార్థిని ఎంపికపై డైరెక్టర్ లోహిత్‌రెడ్డి, ప్రిన్సిపల్ రవీంద్ర, ఉపాధ్యాయులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత

మౌలాలికి సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఖాజీపేట, న్యూస్‌టుడే: ఖాజీపేట బాలుర ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్‌లో పదోతరగతి చదివిన విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ మిత్రుడు మౌలాలి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకుని రూ.98,000 సొమ్ము సేకరించి అందజేశారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. విద్యార్థి భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఏబీవీపీ నాయకులు పవన్ కుమార్, నాగిరెడ్డి, విజయ్, షరీఫ్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లికార్జున

పోలీసుల అదుపులో నిందితులు

కొండాపురం, న్యూస్‌టుడే: టి.కోడూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న సోలార్ సంస్థలో చోరీ జరిగినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు. రూ.3,98,125 లక్షల విలువైన 9,100 మీటర్ల రాగితీగల వైర్లు చోరీకి గురైనట్లు సంస్థ సెక్యూరిటీ అధికారి మహేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్సై శివనాగిరెడ్డి ఇద్దరిని అదుపులోకి తీసుకుని 1000 మీటర్లు రాగి తీగను స్వాధీనం చేసుకున్నారు. ● సోలార్ సంస్థలో రెండు నెలల కిందట జరిగిన చోరీలకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు.

ఉన్నతాధికారుల ఆదేశాల అమలుకు వినతి

కాశినాయన, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఆర్ ప్రకారం ఉన్న భూమి కంటే ఏడింతలు ఎక్కువ సృష్టించి అక్రమార్కులకు ఆన్‌లైన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు రవింద్రారెడ్డి వాపోయారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడారు. నాయనపల్లె రెవెన్యూ పొలంలో సర్వేనంబరు 131లో ఆర్ఎస్ఆర్ ప్రకారం 6.56 ఎకరాలుండగా దానికి 17 ఖాతాలు సృష్టించి 43 ఎకరాలు 2019 సంవత్సరంలో అప్పటి రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేశారు. న్యాయం చేయాలని అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని, బెదిరించారని బాధితుడు ఆరోపించారు. అప్పటి నుంచి ఆర్డీవో చుట్టూ తిరుగుతూ ప్రతి వాయిదాకు హాజరై అన్ని ఆధారాలు చూపించగా గత నెల 3న సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. అయినా వారిపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు వెనుకడుగు వేయడంపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆదాయం ఘనం.. కార్యాలయం శిథిలం

• వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం దుస్థితి


పెచ్చులూడిన భవనం పైకప్పు

తుప్పు పట్టిన ఇనుప కడ్డీలు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. వర్షానికి తడిసి గోడలన్నీ దెబ్బతిన్నాయి. పైకప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయి. పిల్లర్లలోని ఇనుప కడ్డీలు బయట పడి తుప్పుపడుతున్నాయి. రక్షణ గోడ అక్కడక్కడ కూలిపోయింది. ఆవరణలోని ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. ధాన్యం ఆరబోసే ప్రాంతం బండలు తొలగిపోయి అధ్వానంగా మారింది. భవనం స్లాబ్‌లు పెచ్చులూడి తలలపై పడుతున్నాయని ఇక్కడ పని చేసే అధికారులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. మార్కెట్ యార్డు భవనాన్ని 1979లో నిర్మించారు. పాత భవనం కావడం, పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది.

● మార్కెట్‌యార్డు పరిధిలో 13 గోదాంలు, 10 వ్యాపార గదులున్నాయి. వీటిని అద్దెకు ఇచ్చారు. నెలకు రూ.3.83 లక్షలు, వస్తోంది. ట్రేడ్ లైసెన్స్ కల్గిన 206 మంది వ్యాపారులున్నారు. అన్ని రకాలుగా ఏడాదికి రూ.1.99 కోట్ల ఆదాయం వస్తోంది. ఇంత ప్రాధాన్యత కల్గిన ప్రొద్దుటూరు ఏఎంసీ కార్యాలయం భవనం కూలే స్థితిలో ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారు.

ప్రతిపాదనలు పంపాం

బలహీన పడిన భవనంలో సిబ్బంది భయంగా విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టణం నడిబొడ్డున 7.89 ఎకరాల యార్డు స్థలంలో 49 మంది కమీషన్ ఏజెంట్లకు 2.70 ఎకరాలు ప్లాట్లు వేసి విక్రయించారు. మిగతా 5.19 ఎకరాల్లో ఉన్న యార్డును విక్రయించి, 10 ఎకరాల భూమి కొనుగోలు చేసి అందులో వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించేందుకు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. అంతవరకు తాత్కాలిక భవనాల్లో యార్డును నిర్వహిస్తాం. - రత్నరాజు, ప్రొద్దుటూరు ఏఎంసీ కార్యదర్శి

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, కడప

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర/స్థిరాస్తుల అమ్మకం కొరకు)
విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల 15 రోజుల అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేదీ:11-12-2025, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

మైదుకూరు బ్రాంచ్ (10401), డోర్.నెం.12/16-1డి, కృష్ణ కాంప్లెక్స్, సాయిబాబా క్లాత్ మార్కెట్ స్ట్రీట్, మైదుకూరు, - 516172, ఫోన్ : 9372510401, 9494210042

ఋణగ్రహీత/(లు) : 1) శ్రీ పసుపులేటి వెంకట సుబ్బయ్య, తండ్రి : వెంకట సుబ్బయ్య, డి.నెం. 10-32-2 వద్ద, కడిమల్లాయపల్లి (గ్రామం), బ్రహ్మంగారి మఠం (మండలం), వైయస్ఆర్ కడప జిల్లా.-516503. 2) శ్రీమతి కొమ్మిశెట్టి నాగేశ్వర్ రావు, తండ్రి : బ్రహ్మయ్య, డి.నెం. 8-32-2 వద్ద, ప్రభు నగర్, కడిమల్లాయపల్లి (గ్రామం), బ్రహ్మంగారి మఠం (మండలం), వైయస్ఆర్ కడప జిల్లా.-516503.
బకాయి మొత్తం : రూ.11,75,458.78 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు: వైఎస్ఆర్ జిల్లా, బి.మఠం మండలం, సోమిరెడ్డిపల్లి, సర్వే నెం.450/1లో 4.00 సెంట్లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి మరియు భవనము యాపదాస్థి పి. వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : నొస్సం వీరభద్ర స్వామి గారి ఆస్తి, పడమర : నొస్సం వీరభద్ర స్వామి గారి ఆస్తి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం : నొస్సం వీరభద్ర స్వామి గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ.29,00,000.00	ధరావతు : రిజర్వు ధరలో 10%	బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 11-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది : 07.11.2025, ప్రదేశం : కడప సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

12న కమిషనర్‌తో వాక్ విత్ ఈనాడు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు బుధవారం తొమ్మిదో వార్డులో పర్యటించనున్నారు. వార్డు సచివాలయ పరిధిలోని గుంతబజారు, బలిజసంఘం కల్యాణ మండపం, స్వామి వివేకానంద హైస్కూలు వీధి, శివాలయం వీధుల్లో ఆయన పర్యటిస్తారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు రావచ్చు.

బుధవారం 12-11-2025 ఉదయం 07.00 గంటల నుంచి 09.00 గంటల వరకు

అక్రమ కట్టడాల పరిశీలన

సిద్దవటం, న్యూస్‌టుడే: ఉప్పరపల్లెలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను సోమవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పరిశీలించారు. సర్వే సంఖ్య 936లో స్థానిక వ్యక్తి ఇంటి స్థలం పట్టా పొంది వ్యాపారం కోసం నిర్మాణాలు పనులు చేపట్టారన్నారు. దీనిపై ఫిర్యాదు రాగా కట్టడలను పరిశీలించామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

విద్యార్థుల రక్తదానం

రక్తదాన శిబిరంలో అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని మను యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఖున్ కా రిష్తా ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మౌలానా ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైద్యుడు షేక్ రబ్బానీ బాషా హాజరై రక్తదాన ప్రాముఖ్యతను వివరించారు. ట్రస్టు ఛైర్మన్ తారిక్‌అలీ, ప్రిన్సిపల్ అబ్దుల్ ముక్సిత్‌ఖాన్, కోఆర్డినేటర్ హకీముద్దీన్, కన్వీనర్ మొహమ్మద్ సికిందర్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఒమర్‌ఫరూక్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: అటవీ ప్రాంతంలో విధులు నిర్వర్తించేటపుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖాధికారి వినీత్‌కుమార్ అన్నారు. జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో వినీత్‌కుమార్ మాట్లాడుతూ... ప్రకృతి సంరక్షణలో పచ్చని అడవులను కాపాడే క్రమంలో ప్రాణాలు అర్పించిన అటవీ సిబ్బందిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. అటవీ సిబ్బంది అడవుల్లోకి వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా బృందంగా వెళ్లాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించేందుకు పుష్పగుచ్ఛంతో వెళుతున్న డీఎఫ్‌వో వినీత్‌కుమార్

ఆరనికుమా కార్తిక దీపం

పులివెందుల: వేదికపై ఆశీనులైన శివపార్వతులు

కడప: మోక్షంపేట శివాలయంలో శివయ్య

కడప: రాజరాజేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

మృత్యుంజయకుంటలో శివుడికి ప్రత్యేక అలంకరణ

రవీంద్రనగర్‌లోని వెండి ముఖ కవచం బహూకరించిన దాతలు

కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లో కార్తిక మాసం మూడో సోమవారం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని స్వామి వారి సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఆయా ఆలయాల్లోని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

పలు చోట్ల శివపార్వతులకు కల్యాణం జరిపి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. -న్యూస్‌టుడే, బృందం

మహిళా రెవెన్యూ ఉద్యోగులకు ట్రోఫీ

టేబుల్ టెన్నిస్ విభాగంలో బహుమతులు అందుకుంటున్న మహిళా ఉద్యోగులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీల్లో కడప మహిళల జట్టు టేబుల్ టెన్నిస్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అనంతపురం ఆర్డీటీ మైదానంలో రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడలు, సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఈ నేపథ్యంలో టేబుల్ టెన్నిస్ విభాగంలో కడప మహిళల జట్టు ఫైనల్‌లో కర్నూలు చేతిలో ఓటమి చవి చూసి రన్నరప్‌గా నిలిచింది. కలెక్టర్ ఆనంద్ చేతులమీదుగా టేబుల్ టెన్నిస్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన సింహాద్రిపురంలో ఆర్ఐగా పనిచేస్తున్న లక్ష్మీ ప్రియాంక, కడప కలెక్టరేట్‌లో పనిచేస్తున్న శివాంజన జ్ఞాపికలు అందుకున్నారు. రన్నింగ్ పోటీల్లో కలెక్టరేట్‌లో పని చేస్తున్న పి. పద్మజ మూడోస్థానంలో నిలిచారు.

ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలి

బోర్డుపై ఇంక్ పోసి కార్యశాలను ప్రారంభిస్తున్న వైవీయూ వీసీ రాజశేఖర్

వైవీయూ, న్యూస్‌టుడే: తుప్పుతో మెప్పు పొందేలా చిత్రాలు గీసి. . సమాజాన్ని చైతన్యవంతం చేయాలని వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగంలో వారం రోజుల ఇంక్ ఏ ప్రింట్ మేకింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. సమాజానికి ఉపయుక్తమయ్యే, సమాజాన్ని సంస్కరించే పెయింటింగ్స్ రావాలని.. ప్రతి చిత్ర కళాకారుడు తన బ్రాండ్‌ను బిల్డ్ చేసుకున్నప్పుడే తన ప్రతిభను నిరూపించుకోవచ్చన్నారు. ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ గంగయ్య మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్ఠలు ఈ విభాగం పెంచుతోందని ఇందుకు తార్కాణం ఏటా జాతీయ స్థాయిలో బహుమతులు అందుకోవడమేనన్నారు. వర్క్‌షాపు కన్వీనర్, విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు, తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు కృష్ణారెడ్డి, ప్రింట్ మేకింగ్ నిపుణులు కళాకారులు చలపాక అప్పలాచారి, శాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోరుతూ సీపీఐ ఆందోళన 18న

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథరెడ్డి, పక్కన నాయకులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనార్టీలపై జరిగే దాడులను ఖండిస్తూ జనగణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ ఈ నెల 18న సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు రామయ్య, నాగసుబ్బారెడ్డి, వీరశేఖర్, వెంకటశివ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కారు ఢీకొని దుర్మరణం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ పరిధిలోని బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. పులివెందులకు చెందిన **గౌస్‌పీరా** (50) ఈనెల 7వ తేదీన ధర్మవరంలోని అత్తగారింటికి వచ్చారు. సోమవారం సాయంత్రం కుమార్తెతో కలిసి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ముదిగుబ్బ బైపాస్‌లోకి రాగానే కదిరి నుంచి అనంతపురానికి వెళ్తున్న కారు రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో గౌస్‌పీరా తలకు తీవ్రగాయాలుకాగా స్థానికులు, పోలీసులు వెంటనే ప్రైవేట్ వాహనంలో అనంతపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుమార్తెకు కారులో వెళ్తున్న మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి.

విష ప్రచారం.. వైకాపా నైజం

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా నేతలు విష ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కడపలోని తన నివాసంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఏడాదిన్నర కూటమి పాలనపై వైకాపా దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు సంపద సృష్టించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గూగుల్ డేటా సెంటర్, కందుకూరులో బీపీసీఎల్ పెట్టుబడులతో వస్తున్నాయన్నారు. మొంథా తుపాను ప్రభావాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకుంటే వైకాపా నేతలు అనవసర రాద్ధాంతం చేశారన్నారు. వైద్య కళాశాలల కోసం సంతకాల సేకరణ ఆ పార్టీ నేతలే చేస్తున్నారన్నారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని చూసి చేయూతనివ్వాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా కడప ఎంఈవో

కడప విద్య, న్యూస్‌టుడే: కడప మండల ఎంఈవో-1 రఫీక్‌అహ్మద్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. స్థానిక ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాల హెచ్ఎంగా ఉన్న ఈయన ఎంఈవో-1గా ఎఫ్ఏసీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న వేడుకల్లో ఈయన పాల్గొని పురస్కారం అందుకోనున్నారు.

సందడిగా వన భోజనాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ వేదిక ప్రాంగణంలో తితిదే యాత్రికుల విడిది భవన సముదాయంలో కొత్తమాధవరం పద్మశాలీయ సంఘం, భద్రావతి, భావనారాయణస్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో కార్తిక మాసం మూడో సోమవారం నిర్వహించిన వన భోజన కార్యక్రమం సందడిగా సాగింది. చేనేత కార్మికులు, పద్మశాలి ప్రతినిధులు బంధుమిత్రులతో కలిసి ఇక్కడికి చేరుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

తెలుగు భాషకు వన్నె తెచ్చిన సీపీ బ్రౌన్

సీపీ బ్రౌన్ విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న వైవీయూ వీసీ ఆచార్య రాజశేఖర్, అధికారులు, సిబ్బంది

వైవీయూ, న్యూస్‌టుడే: తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం తెలుగు సూర్యుడు సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రాజీవ్‌మార్గ్‌లో ఉన్న బ్రౌన్ విగ్రహానికి, సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పరిమి రామనరసింహం, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ పద్మ, బ్రౌన్ కేంద్రం సంచాలకులు పార్వతి, సాహితీవేత్త ప్రతాపరెడ్డి, భాషా సరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు చింతకుంట శివారెడ్డి, డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, జానమద్ది విజయభాస్కర్, తెలుగు శాఖ ఆచార్యులు ఈశ్వర్‌రెడ్డి, ఎంఎం వినోదిని పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

వేంపల్లె: తెలుగు భాషోద్ధారకుడు సీపీబ్రౌన్ అని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీపీబ్రౌన్ జయంతి వేడుకలను నిర్వహించారు. బ్రౌన్ దొర ఆంగ్లేయుడు అయినప్పటికీ తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలు

వేముల, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఇద్దరు గాయపడ్డ ఘటన పెండ్లూరులో ఆదివారం చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన గణేష్, వంశీ ఇటీవల శనగపంట సాగుచేస్తున్నారు. పంటకు పందులతాకిడి ఎక్కువగా ఉండటంతో నిత్యం పంటకు విద్యుత్తు తీగలను అమర్చుతున్నారు. ఈ క్రమంలో వారికి ప్రమాదవశాత్తు గాయాలయ్యాయి.

గోడ పత్రాల ఆవిష్కరణ

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐఎఫ్‌బీ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 23, 24 తేదీలలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరగనున్నాయని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుందరరామరాజు అన్నారు. స్థానిక కాగితాలపెంటలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ప్లీనరీ కి సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆల్‌ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు అఖిల్, సుమన్ పాల్గొన్నారు.

ఎయిర్ కండీషనర్ల ఏర్పాటుకు చర్యలు

మారుతీనగర్: నగరంలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయానికి రూ. 8.5 లక్షల అంచనా వ్యయంతో ఎయిర్ కండీషనర్ల ఏర్పాటుకు యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుంచి అనుమతులు వచ్చాయని.. ముందస్తుగా రూ.6 లక్షలు విడుదల చేసినట్లు ఉత్తర్వులు జారీ అయినట్లు సీపీ బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యుడు జానమద్ది విజయభాస్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెస్సర్స్ శ్రీశివ ఏజెన్సీస్ ద్వారా పని పూర్తి చేయడానికి అనుమతితో ఏపీఈడబ్ల్యుఐడీసీ కడప ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుకు అప్పగించినట్లు ఆయన వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి...

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లార్రీని ఢీకొట్టడంతో ఒకరు తీవ్ర గాయపడ్డ ఘటన సోమవారం మండలంలోని లింగారెడ్డిపల్లెలో చోటుచేసుకుంది. ఆంజనేయులు అనే వ్యక్తి కడప నుంచి రాయచోటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన బాధితుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

ఒడిశా ఆదివాసీలకు బాసట

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: సోమశిల వెనుకజలాల్లో చేపలు పట్టేందుకు ఆంధ్ర ఒడిశా సరిహద్దులో ఉన్న ఆదివాసీలను తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేసిన వారి నుంచి విముక్తి కల్పించేలా భాజపా నాయకులు చర్యలు తీసుకున్నారు. ఒంటిమిట్ట మండలంలో చేపలు పట్టేందుకు ఓ ఏజెన్సీ సంస్థ ఆదివాసీ గిరిజన తెగలకు చెందిన కొంతమందిని కొద్ది రోజుల కిందట ఇక్కడికి తీసుకువచ్చారు. వారికి ఎలాంటి వసతి కల్పించకుండా సోమశిల వెనుకజలాల వద్దే ఉంచారు. సమాచారం అందుకున్న రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు రాజారావు.. భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, గిరిజన మోర్చా నాయకుడు డాక్టర్ శివానాయక్‌లతో మాట్లాడి వారిని విశాఖపట్నానికి రైలులో పంపించేశారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న రెండో ఏఎన్ఎంలు కొన్నేళ్లుగా సేవలందిస్తున్నా వారి సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి, రెండో ఏఎన్ఎంల సంఘం కార్యదర్శి నారాయణమ్మ ఆరోపించారు. కడప కలెక్టరేట్ ఎదుట రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సంఘం ప్రతినిధులు నిర్మల, సరళ, జాస్మిన్, రాధా, చెన్నమ్మ, సుజాతలక్ష్మీ, జ్యోతి, లలితగౌరి తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్ఎంలు

రాయితీ రుణాలు మంజూరు చేయాలంటూ నిరసన

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బీసీ సంఘాల నేతలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: బీసీ కులాలకు మంజూరైన రుణాలకు సంబంధించి రాయితీలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ కడప కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేపట్టింది. రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనకు పలు కుల, ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు. జిల్లాలో 1550 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరై పది నెలలు గడుస్తున్నా ఇంత వరకు రాయితీ మంజూరు కాలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వో విశ్వేశ్వర నాయుడుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు అవ్వారు మల్లికార్జున, కారు ఆంజనేయులు, సంగటి మనోహర్, జేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓబులేసుకోనలో ప్రభుత్వ భూముల్లో వైకాపా పాలనలో జరిగిన ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని జేసీ అదితిసింగ్‌కు తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా సాగిన భూ దందాపై సోమవారం 'భూతాల రాజ్యం.. చర్యలు పూజ్యం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో ఇబ్రహీంపేటకు చెందిన తెదేపా నాయకులు జయసింహారెడ్డి, కొండారెడ్డి, వాసుదేవరెడ్డిలు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో జేసీకి ఫిర్యాదు చేయడంతో విచారించి చర్యలు తీసుకోవాలని ఆమె ఆర్డీవో జాన్ ఇర్విన్‌ను ఆదేశించారు.

అవకతవకలు జరగలేదు

వైవీయూ: వేతన చెల్లింపుల్లో అవకతవకలు జరగలేదని వైవీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భోధన, భోధనేతర సిబ్బంది వేతనాల చెల్లింపు ప్రక్రియ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రారంభించి అది మొదట్లో ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయం ద్వారా ప్రభుత్వ ఆర్థిక శాఖకు వెళుతుందన్నారు. అక్కడి నుంచి రిజర్వ్ బ్యాంకుకు.. దాని నుంచి విశ్వవిద్యాలయ ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాల్లోకి జమ అవుతుందని తెలిపారు.

రైతుబజారులో కూరగాయల ధరలు



కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజీ-25, క్యారెట్-78, బీన్స్-55, బీట్‌రూట్-55, కీర-35, దోస-40, దొండకాయలు-58, ముల్లంగి-50, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-15, 18, మిరపకాయలు 35, వంకాయలు-50, బెండకాయలు-35, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-50, అలసందకాయలు-50, అనపకాయలు-60, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఈ చిత్రంలో పోలీసు సాయంతో వస్తున్న వృద్ధుడి పేరు నారి చిన్నయ్య. అట్లూరు మండలం కోనరాజుపల్లె గ్రామం. సర్వే నంబరు 997లో సుమారు అయిదెకరాల భూమిని కుమారుడిపల్లెకు చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడంటూ జేసీకి ఫిర్యాదు చేశారు. స్థానిక తహసీల్దారుకు పలు దఫాలుగా వినతి పత్రాలు ఇస్తున్నా పట్టించుకోవడంలేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

వినతులు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జేసీ అదితి సింగ్

వినతులు స్వీకరిస్తున్న జేసీ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: తామిచ్చిన అర్జీలకు పరిష్కారం చూపి న్యాయం చేసేలా చూడాలని కోరుతూ పలువురు అర్జీదారులు కడప కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాలు అందించి వేడుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎన్ని అర్జీలు ఇచ్చినా పట్టించుకోవడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్నంగా పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ రాజ్యలక్ష్మీ, ఎస్డీసీలు వెంకటపతి, శిరీషా పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి వెడల్పు చేయాలి

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని లింగాలదిన్నె సమీపంలో బెంగుళూరు-విజయవాడ రహదారిలో నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జీ వెడల్పుగా నిర్మించాలి. పలు గ్రామాలకు చెందిన ఉద్యాన, వ్యవసాయపంటలు మార్కెట్‌కు తీసుకువచ్చేందుకు రైతులకు మేలుగా బ్రిడ్జీ వెడల్పు చేసి ఎత్తు పెంచాలి.
- మాచునూరు సుబ్బరాయుడు

నా భూమిని ఆక్రమించుకున్నారు

నేను దివ్యాంగుడను. నా సోదరుడు మరో వ్యక్తి కలిసి ప్రభుత్వం నాకు మంజూరు చేసిన భూమిని కాజేశారు. వారించినా వినకుండా సాగు చేసుకుంటున్నారు. అధికారులు నా సమస్యను ఆలకించి న్యాయం చేసేలా చూడాలి.
- మీసాల నాగరాజు, పుల్లూరు

పింఛన్ పునరుద్ధరించండి

దివ్యాంగురాలినైన తనకు గతంలో పింఛను వచ్చేది. ప్రస్తుతం రావడం లేదు. కారణాలు తెలియట్లేదు. మొన్నటి వరకు నాకు 50 శాతం వికలత్వం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఉంది. ప్రస్తుతం మానసిక వైకల్య శాతం ఎక్కువగానే ఉంటుందని వైద్యులు నిర్ధారించారు. ప్రభుత్వం స్పందించి జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా పింఛను మంజూరు చేసి ఆదుకోవాలి.
- బోయగురు శ్రావణి, ఖాదరాబాద్

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు-కడప

S.O.P. No. 14/2025

1. మీసరగండ లక్ష్మీదేవి, వయసు 51 సంగలు, భర్త యం.జయరామరాజు, డోర్ నెం. 3/146, గుంతబజార్, ఖాన్ సైకిల్ మార్టు వీధి, క్రిస్టియన్ లైన్, కడప సిటీ, వై.యస్.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. మీసరగండ నాగరాజు, అలియాస్ నాగమహేశ్వరరాజు, అలియాస్ నాగమహేశ్వరరెడ్డి, వయసు 32 సంగలు, తండ్రి యం. జయరామరాజు, డోర్ నెం.38/171-47, రాయల్ గార్డెన్, ఆపోజిట్ నిర్మల నర్సింగ్ కళాశాల, చిన్నచౌకు, కడప సిటీ, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3. మందపల్లి దాక్షాయణి, వయసు 30 సంగలు తండ్రి యం.జయరామ రాజు, డోర్ నెం.2/103, చౌడేశ్వరీ వీధి, రామనపల్లి, చెన్నూరు. .....పిటీషనర్లు

Vs

1. రాజేశ్వరి, వయసు 45 సంగలు, భర్త పేరు తెలియదు, డోర్ నెం. 1/39, ఖాజీపేట, వెంకటరామాపురం, ఖాజీపేట మండలం, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. సురేష్ బాబు, వయసు 28 సంగలు, తండ్రి పేరు తెలియదు, డోర్ నెం. 1/39, ఖాజీపేట, వెంకటరామాపురం, ఖాజీపేట మండలం, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. ఇండియన్ ఆయిల్ గ్యాస్ ఏజెన్సీ, శ్రీ వెంకట శివ దుర్గా గ్రామి, యస్.నెం. 728/3, బీచువారిపల్లి రోడ్డు, ఖాజీపేట మండలం, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్.
4. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ డివిజనల్ ఆఫీసు, జి.వి.ఆర్. టవర్స్, 2వ అంతస్తు, భారతి నగర్, ఆపోజిట్ నెవోటల్ హోటల్, విజయవాడ - 520008 ...రెస్పాండెంట్లు

పబ్లిక్ నోటీసు

పైన కనపరచిన పిటీషనర్లు 09-10-2024వ తేదీన చనిపోయిన మీసరగండ జయరామరాజు గారు మొదటి పిటీషనర్‌కు భర్త అనియూ మరియు రెండవ, మూడవ పిటీషనర్లకు తండ్రి అనియూ అతను 04-10-2024వ తేదీన జరిగిన సిలిండరు గ్యాస్ లీకేజి వలన జరిగిన ప్రమాదములో కోలుకోలేని కాలిన గాయములు సంభవించడం వలన చనిపోయాడని మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, డివిజనల్ ఆఫీసు, విజయవాడ వారిచే నష్టపరిహారముగా ప్రకటించబడిన రూ.6,00,000/-లకు వారే వారసులని రాజశ్రీ వారి కోర్టులో వారిని Successorsగా పరిగణించి Succession సర్టిఫికెట్ పొందుటకు పిటీషను దాఖలు చేసియున్నారు. ఆ పిటీషనులో పిటీషనర్లు పైన కనపరచిన మిమ్ములను అందరినీ రెస్పాండెంట్లుగా చేర్చి మీ నలుగురి మీద దావా వేయడం జరిగినది. కావున మీకు గానీ, ఇతరులకు గానీ ఏవైనా అభ్యంతరాలు వున్నచో పైన కనపరచిన రాజశ్రీ వారి కోర్టులో 19-11-2025వ తేదీన ఉదయం 10.30 గంగలకు మీరు స్వయంగా గానీ, లేదా అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలసినదిగా కోరడమైనది. మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున, కోర్టు వారు తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
బాషా బందే, అడ్వకేటు, కడప, సెల్ : 9573538932

107వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
106 సంవత్సరాలు పూర్తి చేసుకుని 107వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా N.G.O. కాలనీ బ్రాంచ్ మేనేజర్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు
కార్తికేయ మినరల్స్
కడప